7975

భాషా ప్రశంస

1. భాషయనఁగా శబ్దరూపమై భాషించుటకు సాధనమైనది. ఆ శబ్దము ధ్వనిరూపముగాను వర్ణరూపముగాను ఉండును. అది యుచ్చరించునపుడు మొదట ధ్వనిరూపమై యాభ్యంతర ప్రయత్నములచే నుద్గమించి కంఠతాల్వాది స్థానములయం దుఁదగిలి కకారాది వర్ణరూపముగాఁ బరిణమించుచున్నది. ఆ వర్ణములు కొన్ని స్వతంత్రించియుం గొన్ని యనేకములు చేరియు నాయాయి యర్థములను బోధించుచున్నవి. భాషణము పరస్పరాభిప్రాయసూచకంబయి లోకప్రవర్తనమునకు మూలకారణముగా నున్నయది.

2. ఆ భాష సంస్కృతాది భేదంబులచే బహుభంగులం బ్రవర్తిల్లెడు.

సంస్కృతము దేవతలు భాషించెడు భాషగావున దేవభాషనాఁబడు. అపభ్రంశాది దోషంబులులేక సంస్కరింపఁబడిన దగుటంజేసి సంస్కృతంబని దానికభిధానంబుగలిగె. అది యనాదియగు వేదంబునకాధారమై భాషలన్నింటి కాది యగుటం బట్టి యాదిభాషయనంబడు. "ఆద్యామహోర్ఘ్యాసా మూలాసర్వస్యేతిని గద్యతే" అని వికృతి వివేకకారుఁడు. సంస్కృతభాష యిప్పుడు కావ్యనాటకాదులయం దుపయోగపడుచున్నది.

3. ఇట్టిభాషయే వివేకవర్ధనములగు విద్యలుగాను కళలుగాను తంత్రములుగాను మఱియు ననేకములుగాను నేర్పడియున్నది.

విద్యలు.—ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము, శిక్ష, వ్యాకరణము, ఛందము, నిరుక్తము, జ్యోతిషము, కల్పము, మీమాంసాశాస్త్రము, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము అని ఇవి పదునాలుగు.

కళలు. — ఇతిహాసము, ఆగమము, కావ్యాలంకారనాటకములు, గాయకత్వము, కవిత్వము, కామశాస్త్రము, దురోదరము, దేశభాషాలిపిజ్ఞానము, లిపికర్మము, వాచనము, అవధానము, సర్వశాస్త్రము, శాకునము, సాముద్రికము, రత్నశాస్త్రము, రథాశ్వగజకౌశలము, మల్లశాస్త్రము, సూదకర్మము, దోహదము, గంధవాదము, ధాతువాదము, ఖనివాదము, రసవాదము, జలవాదము, అగ్నిస్తంభము, జలస్తంభము, ఖడ్గస్తంభము, వాచస్తంభము, వయస్తంభము, వశ్యము, ఆకర్షణము, మోహనము, విద్వేషణము, ఉచ్చాటనము, మారణము, కాలవంచనము, పరకాయప్రవేశము, పాదుకాసిద్ధి, వాక్సిద్ధి, ఘుటికాసిద్ధి, ఐంద్రజాలికము, అంజనము, దృష్టివంచనము, స్వరవంచనము, మణిసిద్ధి, మంత్రసిద్ధి, ఔషధసిద్ధి, చోరకర్మము, చిత్రకర్మము, లోహకర్మము, అశ్మకర్మము, మృత్కర్మము, దారుకర్మము, వేణుకర్మము, చర్మకర్మము, వస్త్రకర్మము, లావకుక్కుటమేషాది యుద్ధకారక కౌశలము, అదృశ్యకరణము, దూతీకరణము, మృగయావిధి, వాణిజ్యము, పాశుపాల్యము, కృషి, ఆసవకర్మము అని ఇవి యఱువదినాలుగు.

తంత్రములు.—ఆవ్యాజపాలినీతంత్రము, రాజ్యలక్ష్మిప్రసాదకతంత్రము, సర్వసామ్రాజ్యతంత్రము, అంగారగమనతంత్రము, రాజ్యోపాంగతంత్రము, స్త్రీబాలరాజతంత్రము, చామరద్వంద్వతంత్రము, ప్రహర్షరాజతంత్రము, ధీరతంత్రము, గ్రామపాలనతంత్రము, మిత్రలక్ష్మిప్రయోగతంత్రము, దుర్గపాలనతంత్రము, ప్రాణలక్ష్మిప్రయోగతంత్రము, ప్రభాలక్ష్మిప్రయోగతంత్రము, తోయలక్ష్మిప్రయోగతంత్రము, గంధలక్ష్మిప్రయోగతంత్రము, పుష్పలక్ష్మిప్రయోగతంత్రము, కామరూపతంత్రము, కలజీవనికాతంత్రము, కుంజకంబళతంత్రము, కనకప్రయోగతంత్రము, బోధినీ తంత్రము, సత్యలక్ష్మిప్రయోగతంత్రము, పాదుకాతంత్రము, ప్రజ్ఞాప్రయోగతంత్రము, ఖేటకతంత్రము, చాపతంత్రము, శేషతంత్రము, శల్యతంత్రము, భీమలక్ష్మిప్రయోగతంత్రము, మణిస్థానప్రయోగతంత్రము, పాతాళగమనతంత్రము, మర్దినీతంత్రము, స్ఫులింగలక్ష్మితంత్రము, శంఖమర్దళతంత్రము, చక్రాయుధ ప్రయోగతంత్రము, భైరవాదిప్రయోగతంత్రము, రూపతంత్రము, లేఖతంత్రము, పృథివీతంత్రము, అశ్వతంత్రము, గజతంత్రము, గోరక్షతంత్రము, ఐశ్వర్యలక్ష్మితంత్రము, కుల్యతంత్రము, మిశ్రలక్ష్మిప్రయోగతంత్రము, జీవనీతంత్రము, గిరితంత్రము,

వనతంత్రము, స్థానాపత్య ప్రయోగతంత్రము, శ్రీ సర్వదండినీతంత్రము, విష్ణువిచ్ఛేదతంత్రము, భరత తంత్రము, శృంగవాద్య ప్రయోగతంత్రము, నరవాహనతంత్రము, స్తంభినీతంత్రము, దాహినీతంత్రము, మారిణీతంత్రము, ద్వేషిణీతంత్రము, ఆకర్షణతంత్రము, ఉచ్చాటనతంత్రము, తోషిణీతంత్రము, మృతసంజీవనీతంత్రము, హరమేఖలికాతంత్రము అని ఇవి యఱువదినాలుగు. ఇవి చతుష్షష్టికళలకును విద్యలకును మూలభూతములయినవి.

4. సంస్కృతము తక్కఁ దక్కిన భాషలు స్వస్వజన్మదేశనామపూర్వకంబులుగ ఆంధ్రభాష, ద్రవిడభాష, కర్ణాటభాష, ఘూర్జరభాష, మహారాష్ట్రభాష, తురుష్కభాష అని యిట్లు పెక్కులు పేర్కొనఁబడుచున్నవి. అందుఁ గొన్ని ఆంధ్ర, ద్రావిడము, కన్నడము, తురకము, మహారాష్ట్రము అని యీరూపములుగాను బేర్కొనఁబడియెడి. కనుకనే యాంధ్రములోనగు భాషలు దేశభాషలనంబడు. అవి సాధారణములు అసాధారణములు అని ద్వివిధములుగా నేర్పడుచున్నవి. సాధారణములు జనులు వ్యవహారమునం దుపయోగించునవి. అసాధారణములు కవులు గ్రంథములయందుఁ దఱచుగఁ బ్రయోగించునవి. సాధారణము లశుద్ధములుగానుండును. అసాధారణములు శుద్ధములుగానుండును. సాధారణభాషలు అనేక నీచజాతుల నోళ్లఁబడి యశుద్ధములైనవి. వానినే గ్రామ్యమందురు. ఒక్కొక్క కారణంబున లోకంబులోని వానికన్నింటికిని రాజ్యవిభేదకారణంబున భాషలకును వృద్ధిక్షయంబులు సహజంబులని యూహింపవలయును

5. భాషలు ప్రపంచసృష్టికి వెంబడిన నానావిధ జనసహజ సంకేతితములై యేర్పడినవి. అవి తొలుదొల్తఁ గేవలము దోషయుక్తములై యల్పములై వ్యవహారమాత్రోపయుక్తములైయుండి యవులఁ గ్రమక్రమంబున వృద్ధిఁబొంది ఋషిప్రభృతులచేఁ బరిష్కృతంబులై కావ్యరచనలకును నుపయుక్తములయినట్లు తెలియబడుచున్నది. మొదట నేదేనియొకటి సామాన్యరూపముగా నేర్పడి మీఁదమీఁద నది యుక్తివిశేషముచేఁ జక్కఁబడుచు వచ్చునుగాని మొట్టమొదటనే యేదియు నిర్దుష్టముగా నేర్పడదు. అది యనుభవవేద్యము.

6. ఆ భాషలు లక్ష్యలక్షణరూపములుగానుండును. లక్ష్యములు కావ్యనాటకాదులు. లక్షణములు ఛందోవ్యాకరణాదులు. అన్ని భాషలయందును లక్ష్యములు ముందుగలిగి లక్షణములు వెనుకఁగలిగినవి. లక్ష్యమనఁగా లక్షణమునకు విషయమైనది. లక్ష్యానుభవముచేఁ గలుగు లక్షణజ్ఞానము లక్షణాభ్యాసముచేఁ గలుగు లక్షణజ్ఞానముకంటె దృఢముగానుండును. భాషబాల్యముఁదొట్టి జనులచే భాషింపఁబడునదిగాన భాషాముఖ్యమగు లక్ష్యము ముందు పుట్టినదనుటయు నట్లుకాని లక్షణము తదనుసారి యగుటచే వెనుకఁబుట్టిన దనుటయు నిర్వివాదము. ఇప్పటికిని గొన్నిభాషలు లక్షణములు లేకయే ప్రవర్తిల్లుచున్నవి. లక్షణాభ్యాసము లక్ష్యపరిజ్ఞానమునకు సాధనముగాని స్వతఃప్రయోజనము కాదు. అయిన నొక్కవిశేషము. కేవల లక్ష్యము నభ్యసించి పదిసంవత్సరములకు గట్టెక్కఁగలవాఁడు లక్షణాభ్యాసముతో లక్ష్యము నభ్యసించి యెనిమిది సంవత్సరములకుఁ గడతేఱఁగలఁడు. అనేకులు లక్షణములయందు విశేషపరిచితిగలిగి లక్ష్యములయందంతటి పరిచయములేకయున్నారు. అది నేత్రవిహీనమయిన సురూపతవంటిది. అట్టి లక్ష్యములయందుఁ బరిజ్ఞానము చిరకాలానుసేవము చేతఁ గలుగవలయుఁ గాని కేవల బుద్ధికౌశలముచే శీఘ్రకాలమునఁ గలుగునది కాదు. ఆ యనుభవము ప్రాచీనకావ్యాదుల పరిశీలనచేతను బ్రాజ్ఞులగోష్ఠీపరిచితిచేతనుం గలుగును. మనుష్యానందములలోపలఁ గావ్యామృతరసపానానందము ముఖ్యమని పెద్దలు చెప్పుచున్నారు గాన దాన నభిరుచి భాగ్యవంతులకుఁ గాక భాగ్యహీనులకుఁ గలుగఁబోదు.

7. దేవభాష యొకదేశభాష కాదు. "అమరోక్తులు సకలభూములందును వెలయుఁగాక." అన్నట్టులది యీయాదేశమనక సమస్తదేశములయందును వ్యాపించియుండుటవలన నందలిపదంబులు కొన్ని దేశములయందు స్వస్వరూప వికృతరూపములతోడను గొన్నిటఁ గేవల వికృతరూపములతోడను నయ్యాయి దేశభాషాపదంబులతోఁ దఱచుగఁ గూడిమాడి వ్యవహరింపఁబడుచున్నవి.

ఉదాహరణము

"తగునిది తగదని యెదలోఁ
వగవక సాదులకుఁ బేదవారికి నెగ్గుల్,
మొగిఁ జేయు దుర్వినీతుల,
కగు ననిమిత్తాగమంబు లైనభయంబుల్."

"தவத்தனவேயாருமாங் தான்பெற்ற செல்வம்,
குலத்தனவே யாருங் குணம்."

"చిన్నదిరన్నవబిగిదడే,
సన్నుతభూషణమదక్కు."

ఈ క్రిందటి వాక్యములయందు 'సుర్విసీతులు' ఇత్యాదులు స్వస్వరూపయుక్తములు. 'ఎద' ఇత్యాదులు వికృతరూపయుక్తములు. ఇట్లితరభాషల యందు ఇతరంబు నెఱుంగవలయును. మఱియు నొక్క విశేషంబు దేశసన్నికృష్టత్వ హేతువుచే ఒక్క పదమే యుచ్చారణభేదంబించుక గలిగి యనేకభాషలయందు వ్యవహరింపఁబడుచున్నది. చూడుఁడు క్రిందివాక్యములయందుఁ గల అకుజ్, అకుమ్, అక్కు అను నీ మూడును సమానార్థకమగు నొకపదము. ఇట్లనేకములు గలవు.

అన్న-அண்ணன்-అణ్ణ, ఒండు-ஒன்று-ఒందు, కన్ను-கண்-కణ్ణు, కాయ-காய்-కాయి, నాలిక-நாக்கு-నాలిగె, పాలు-பால்-పాలు, ముక్కు-மூக்கு-మూగు, వ్రేలు-விரல்-బెరళు, అది-அது-అదు, నీవు-நீ-నీను, నేను-நான்-నాను మొదలగునవి. ఇవి దిక్ప్రదర్శనములుగాఁ జూపఁబడినవి.

సంస్కృతపదంబులు వికారముం బొంది కొన్ని మొదలఁ బ్రాకృతముం జొచ్చి యందుండియుఁ గొన్ని ప్రాకృతముం జొరకయ సరిగాను నాంధ్రంబునం బ్రవేశించెడి.

సంస్కృతభాషను నాయాయి దేశప్రజలు దమ తమ దేశలిపులతో వ్రాసి చదివెదరు. అయినను దేవనాగరము లిపి దీని కసాధారణమైనదని చెప్పుచున్నారు. ఈ భాషయందుఁ గావ్యాలంకార నాటకకర్త లసంఖ్యాకులు వ్యాకరణకర్తలు ననేకు లుండినను వారిలోఁ బాణిని కాత్యాయన పతంజలులు ముగ్గురు ప్రశస్తులు. వారి లక్షణంబులకు లోపడని లౌకిక ప్రయోగములు మృగ్యములుగా నుండును.

8. ఇట్టి సంస్కృతభాషకు రెండవదిగాఁ బ్రాకృతమని యొకభాష కలదు.

ప్రాకృతము ప్రకృతియగు సంస్కృతము యొక్క వికృతియగుటంజేసి యీనామంబుంబడసె. ఇది తత్సమము, తద్భవము, దేశ్యమునని త్రివిధము. రామో, హరీ, గురూ ఇత్యాదులు తత్సమములు. వచ్ఛో, వణం ఇత్యాదులు తద్భవములు. ఉరల్లీ, కండోట్టం ఇత్యాదులు దేశ్యములు. ఇయ్యది ప్రాకృతము, శౌరసేని, మాగధి, పైశాచి, చూళికాపైశాచి, అపభ్రంశము అని యాఱుభేదములుగలది. అందు మహారాష్ట్ర దేశమునందు వ్యవహరింపఁబడుచుండిన భాష ప్రాకృతము. శూరసేనదేశమునందుఁ బుట్టినది శౌరసేని. మగధదేశమునందుఁ గలిగినది మాగధి. పిశాచదేశంబులయందు వ్యాపించియుండినది పైశాచియుఁ జూళికాపైశాచియు. (పాండ్యము, కేకయము, నేపాళము, బాహ్లికము, కుంతులము, చోళము మొదలగు కొన్ని దేశంబులు పిశాచదేశంబులని చెప్పుదురు.) గొల్లలు మొదలగు వారిభాష యపభ్రంశము. షడ్విధంబగు నీభాషకు సంస్కృత నాటకాదులయం దాయాయి పాత్రముల కనురూపముగాఁ బ్రయోగములు చూపట్టెడు. పాత్రములనఁగా వేషములు. నాటకాదులయందు స్త్రీపాత్రములకును హాస్యకారులు మొదలగువారికిని బ్రాకృతభాష యుపయోగింపఁబడును. అధమపాత్రములకు శౌరసేని యుపయోగింపఁబడును. అత్యధమపా కు మాగధి వినియోగింపఁబడును. రాక్షసపిశాచాది నీచపాత్రములకుఁ బైశాచియుఁ జూళికాపైశాచియు వినియోగింపఁబడును. చండాలయవనాది పాత్రములకపభ్రంశమగును. ఈ పాత్రంబులకెల్ల నొక్కొక్క కారణమునుబట్టి భాషావ్యత్యాసంబును గలదు. ఇట్టి యీ భాషకు వాల్మీకివరరుచి మొదలగువారు వ్యాకరణములు చేసియున్నారు. ప్రాకృతభాషయందుఁ గాళిదాసుఁడు సేతుబంధమని యొక కావ్యము నొనర్చియున్నాఁడు. శాలివాహనుఁ డీభాషయందే సప్తశతియని యొక గ్రంథమును, వరరుచి పైశాచియందు బృహత్కథ యను నొక గొప్పగ్రంథమును జేసియున్నారనుట వినుకలకుమాత్రము విషయముగానున్నది. జైనుల వేదంబులు పురాణంబులు మొదలగునవి ప్రాకృతభాషయందేయున్నట్టును దెలియవచ్చుచున్నది.

ఈ భాష యిప్పటికిఁ బ్రస్తావానర్హమైయుండినను సంస్కృతంబట్లయ్యుదియు నాంధ్రభాషకు మూలముగా నుండుటంబట్టి యింత చెప్పవలసివచ్చెను. "ఆద్యప్రకృతిగ ప్రకృతిశ్చాద్యే" అని శబ్దశాసనుఁడు. కాఁబట్టి యాంధ్రభాషా పరిజ్ఞానము కోరువారికి సంస్కృత ప్రాకృతభాషాపరిజ్ఞానము నవ

శ్యము కావలయు. తుదకు సంస్కృతభాషాపరిజ్ఞానమేని పరిపాటిలేకున్నఁ గేవలాంధ్రభాషాపరిజ్ఞాన మంత శ్లాఘ్యముగనుండ నేరదు. ఆంధ్రభాషక కాదు. అన్నిభాషలకును దత్సాహాయ్య మత్యావశ్యకము.

9. ఇప్పటికిఁ బ్రస్తావార్హమైనది యాంధ్రభాష.

ఆంధ్రము గొప్పదిగాని క్రొలఁదిది కాదు. “భాషేయమమితాత్రత్ర దేశ్యాచిత్రస్వభావయుక్, తచ్చిత్రతాతు ద్రష్టవ్యా పూజ్యపాద సుభాషితే” అని వికృతి వివేకకారుఁడు. ఇది ఆంధ్రదేశ వ్యవహారసిద్ధమగుటంజేసి ఆంధ్రమనియు, త్రిలింగక్షేత్ర మధ్యవర్తియగుటంజేసి తెలుఁగు తెనుఁగు అనియు, తఱచుగ సంస్కృతప్రాకృతముల వికారమగుటంజేసి వికృతియనియుఁ జెప్పఁబడును. “ఏషాతయో ర్వికృతిః” అని శబ్దశాసనుఁడు శ్రీశైల దాక్షారామ కాళేశ్వరములనెడు త్రిలింగక్షేత్రముల మధ్యదేశము ఆంధ్రము. “క. శ్రీక్షితిధర కాళేశ్వర, దాక్షారామంబులనఁగఁ దనరారెడు నీ, త్రిక్షేత్రంబుల లింగము, లీక్షితిని త్రిలింగసంజ్ఞ నెన్నికకెక్కెన్” అని అప్పకవి. “శ్రీశైల దాక్షారామ కాళేశ్వర మధ్యవర్తిత్వే నాంధ్రదేశస్య త్రిలింగదేశ ఇతి ప్రసిద్ధిః” అని అహోబలపతి పండితుఁడు దాక్షారామమును ద్రాక్షారామమందురు. అది ప్రౌఢోక్తి. “దక్షస్యారామభూమిత్వా ద్దాక్షారామఇతీర్యతే” అని స్కాందమున భీమేశ్వరఖండమునందు. (శ్రీశైలము కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకా ఆత్మకూరు హెడ్క్వార్టరుకు నీశాన్యపుదిక్కున నిరువదినాలుగు మైళ్లదూరముననున్నది. దాక్షారామము గోదావరి జిల్లా రామచంద్రపురము తాలూకా రామచంద్రపురము హెడ్క్వార్టరుకు దక్షిణమున నాలుగు మైళ్లదూరముననున్నది. కాళేశ్వరము (అనఁగా కాళహస్తి.) చిత్తూరుజిల్లా కాళహస్తి జమీనులోఁదిరుమలకు నీశాన్యపుదిక్కునఁ పదునేను మైళ్లదూరమునన్నది.) ఈ భాషకును మొదట లక్షణము లేకయుండి పిదప హేమచంద్రుఁడు మొదలగు మునులచే లక్షణము కల్పింపఁబడినట్లు చెప్పఁబడియున్నది. “శ్లో. హేమచన్ద్రాదిమునిభిః కథితఞ్చాన్ధ్రలక్షణమ్” అని త్రిలింగశబ్దానుశాసనమునందు.

ఈ యాంధ్రభాష తత్సమము, తద్భవము, దేశ్యము, గ్రామ్యము అని నాలుగు భేదములు గలది. ప్రకృతికి విశేషవికారములు లేక ప్రత్యయాది వికారములుగలిగి ప్రయోగింపఁబడునది తత్సమము. ప్రకృతియందు వర్ణలోపాగమాది వికారములనుబొంది వ్యవహరింపఁబడునది తద్భవము. దేశవ్యవహారసిద్ధమయినది దేశ్యము. దేశవ్యవహారసిద్ధమయి లక్షణవిరుద్ధమయినది గ్రామ్యము. అందు తత్సమము సంస్కృతసమము ప్రాకృతసమము అని ద్వివిధము. సంస్కృతసమము.—రాముఁడు, హరి, పోషించు, రంజించులోనగునది. ప్రాకృతసమము.—జేముఁడు, రాణిలోనగునది షడ్విధంబగు, ప్రాకృతము ప్రత్యేకము తత్సమ తద్భవదేశ్య భేదములచేఁద్రివిధమగుటవలనఁ బ్రాకృతసమము పదునెనిమిది భేదంబులు గలదియగు. ఎట్లనిన:— సంస్కృత సమ ప్రాకృతసమము, సంస్కృతభవ ప్రాకృతసమము, ప్రాకృత దేశ్యసమము, సంస్కృతసమ శౌరసేనసమము, సంస్కృతభవ శౌరసేనసమము, శౌరసేన దేశ్యసమము; సంస్కృతసమ మాగధసమము, సంస్కృతభవ మాగధసమము, మాగధదేశ్యసమము; సంస్కృతసమ పైశాచసమము, సంస్కృతభవపైశాచసమము, పైశాచదేశ్యసమము, సంస్కృతసమ చూళికాపైశాచసమము, సంస్కృతభవ చూళికాపైశాచసమము, చూళికా పైశాచదేశ్యసమము; సంస్కృతసమాపభ్రంశసమము, సంస్కృతభవాపభ్రంశసమము, అపభ్రంశదేశ్యసమము అని. తద్భవమును సంస్కృతభవము, ప్రాకృతభవమని ద్వివిధము సంస్కృతభవము:— చందురుఁడు, తామరలోనగునది ప్రాకృతభవము:— వెన్నుఁడు, లచ్చిలోనగునది. ప్రాకృతభవము ప్రాకృతసమముపలె పదునెనిమిది భేదంబులు గలదియగు ప్రాకృతసమంబులును సంస్కృత ప్రాకృతభవంబులునగు పదములను తద్విశేషంబులతోడ సప్రపంచముగ వైకృతదీపికయందుఁ దెలియునగు. దేశ్యము ఆంధ్రదేశ్యము, అన్యదేశ్యమని ద్వివిధము. ఆంధ్రదేశ్యము—తల్లి, తండ్రిలోనగునది. అన్యదేశ్యము.—తావి, మోవిలోనగునది గ్రామ్యము నింద్యగ్రామ్యము, అనింద్యగ్రామ్యమని ద్వివిధము. నింద్యగ్రామ్యము లక్షణవిరుద్ధమయిన పామరజన వ్యవహారము.—వస్తాఁడు, తెస్తాఁడులోనగునది. అనింద్యగ్రామ్యము లక్షణవిరుద్ధమయినపండితజన వ్యవహారము.—కఱకంఠుఁడు,

జీవగఱ్ఱలోనగునది. లక్షణములక్ష్యానుసారిగానుండ లక్షణవిరుద్ధమగు లక్ష్యము నింద్యమనుట యెట్లని శంకింపఁబనిలేదు. లక్ష్యములు పండితజన వ్యవహారములు గాని పామరజన వ్యవహారములు కావు. ఎక్కడనే నొక్కచో నసాధారణలక్షణ విరుద్ధంబగు పండితజన వ్యవహారంబు ప్రయోగరూఢంబై యనింద్యంబగు.

10. ఈ భాష ప్రయోగమే శరణముగాఁ గలది. ఆ ప్రయోగంబులకెల్లఁ గవిత్రయమువారి సమ్మతి యుండవలయును. వారు నన్నయభట్టు, తిక్కనసోమయాజి, ఎఱ్ఱాప్రెగ్గడ అను వీరు మువ్వురు. వీరిప్పు డాంధ్రలక్ష్యములకెల్ల ముఖ్యముగా నుండు భారతమును తెనిఁగించినవారు. వ్యాకరణములయందుఁ గనఁబడని లక్షణంబు లందుఁ బెక్కులు గానఁబడుటంజేసి యది ముఖ్యలక్ష్యమగుటయేగాక లక్షణముగాను బరిగ్రహింపఁబడుచున్నది. అందు,

నన్నయభట్టారకుఁడు అను ప్రాథమిక కవి రాజరాజనరేంద్రుఁడు రాజ్యమేలుకాలంబున రాజమహేంద్రపురమునందు సర్వజనస్తుత్యముగ భారతమునఁ గొంతకొంతగా మొదటి మూడు పర్వములను తెనిఁగించి నన్నయభట్టారకుండనియు, సంస్కృతమునం దార్యాశ్లోకములతో నాంధ్రశబ్దచింతామణియను నొక తెనుఁగు వ్యాకరణమును వ్రాసి శబ్దశాసనుండనియు బిరుదు వహించెను. ఆంధ్రశబ్దచింతామణికి ప్రక్రియాకౌముది యని నామాంతరము. దీనిని నన్నయభట్టు రచించెఁగావున నిది నన్నయభట్టీయము శబ్దశాసనీయము అను పేళ్లం బ్రవర్తిల్లుచున్నది. ఈ యాంధ్రశబ్దచింతామణికి బాలసరస్వతియను పండితుఁడు టీకయొకటి వ్రాసెను. అది బాలసరస్వతీయమను పేరం బరఁగెడును. తరువాతి వాసుదేవుఁడను పండితుఁడు దానికి వృత్తి యొకటి వ్రాసెను. దానిని వాసుదేవవృత్తియందురు. తదనంతరము అప్పకవి దానిం దెనిఁగించెను. అది యప్పకవీయమను పేరనొప్పుచున్నది ఇటీవల అహోబలపతి పండితుఁడును, నృసింహపండితుఁడును విరివిగా దానికి వ్యాఖ్యానములు వ్రాసిరి. అవి క్రమంబుగ అహోబలపతి పండితీయము, నృసింహపండితీయము అను నామంబులం బ్రసిద్ధిఁ జెందియున్నవి. అహోబలపతి పండితునకు అభినవనన్నయభట్టు అనియు, తద్గ్రంథమునకుఁ గవిశిరోభూషణమనియు నామాంతరములు గలవు. మఱియు నన్నయభట్టు తెనుఁగు పద్యములతో నొక ఛందస్సును వ్రాసినట్టు తెలియఁబడుచున్నది. ఇట్లు నన్నయభట్టారకుని కాలము మొదలు తెనుఁగభివృద్ధికి వచ్చుటంజేసి తిక్కనాదులును వారికి వెనుకటి కవులందఱు నాతనినే యాదికవిగా స్తుతించుచు వచ్చెదరు. అయిన నింతమాత్రముచేతనే యతనికి ముందుగాని యతని కాలమందుఁగాని యితరకవులును నితరగ్రంథములును లేవనఁగూడదు. నన్నయభట్టారకుఁడే “టాదిః శిథిల్యానిర్ణేత్యేకే నామస్త్రేడుజేత్యన్యే, డుజతౌతు సప్లుతస్యాత్సమ్బుద్ధావిత్యతాం విదుర్గకేచిత్, కవిభల్లైస్త్యైర్గక్రియాణాం నామ్నా ఇచ్ఛల్లోప ఇష్యతే” అని యాంధ్రశబ్దచింతామణియందు సూత్రించెంగాద. అంతియకాదు. కాశీఖండంబున “సీ. వచియింతు వేములవాడభీమనభంగి నుద్దండలీల నొక్కొక్కమాటు, భాషింతు నన్నయభట్టు మార్గంబున నుభయవాక్ప్రౌఢి నొక్కొక్కమాటు. వాక్రుత్తు తిక్కయజ్వప్రకారము రసాభ్యుచితబంధముగ నొక్కొక్కమాటు, పరిఢవింతు ప్రబంధపరమేశ్వరుని తోవ సూక్తివైచిత్రి నొక్కొక్కమాటు” అని కృతిపతియగు వీరభద్రభూపాలుఁడు శ్రీనాధునిఁజూచి చెప్పినట్టు చెప్పఁబడియున్నది అట్లు చెప్పఁబడిన క్రమముఁబట్టి యాలోచింప భీమన నన్నయభట్టుకు ముందటివాఁడని తోఁచుచున్నది. అట్లుగాక “భీమన రాఘవ పాండవీయమను కావ్యమును నొక ఛందస్సును వ్రాయ నన్నయభట్టు స్వగ్రంథప్రాశస్త్యముకై యా కావ్యమును నా ఛందస్సునందలి వ్యాకరణాంశమును మూలనడఁగఁద్రొక్కను. అట్లడఁగఁద్రొక్క నన్నయభట్టు వ్రాసిన యాంధ్రశబ్దచింతామణిని భీమన గోదావరిలోఁ గలిపి వేసెననియు, అది యట్లు గోదావరిలోఁ గలసిపోఁగా శబ్దశాసనుఁ డావ్యాకృతిని వ్రాయుతటి నాతనిలోఁడం దానిం బఠించిన సారంగధరుఁడు తాను సిద్ధుఁడయినపిమ్మట నా పాఠమును బాలసరస్వతి కుపదేశింప నా బ్రాహ్మణోత్తమునిచే నది భూమియందు వెలయంగలదనియు నారాయణమూర్తి చెప్పినట్లు కలగంటిని” అని అప్పకవి వ్రాసినది కలదేగాక నిజమయినపక్షమున భీమన నన్నయభట్టుకు సమకాలికుండయి కొంతముందు ప్రసిద్ధికెక్కినవాఁడుగానైన నుండవచ్చును. అదియునుంగాక తిక్కనచే నిర్వచనోత్తరరామాయణంబునఁ గవి

ఇతఁడు భాగవతమును దెనిఁగించినపిమ్మట వీరభద్ర విజయమను నొక కావ్యమును వ్రాసెను. చంద్రుని యందుఁ గళంకమువలె నీతిని కవిత్వమునందు లఘ్వలఘు రేఫములకు మైత్రి గలుగఁజెప్పుటయను నొక యొచ్చెంబు గానంబడియెడి. ఈ యొచ్చెము మఱికొందఱుకవుల కవిత్వములయందును జూపట్టెడి. లఘ్వలఘు రేఫములకు మైత్రి కలుగఁజెప్పుట తెలియక కాదు. అది యొక మతముగా వారు గ్రహించినారు. ద్రావిడమునందువలె నాంధ్రమునందును లఘ్వలఘు భేదంబుచే రేఫంబు ద్వివిధంబు. అవి పండిత ప్రయోగసంకేతితము లయినవి వానికి యతిప్రాసములయందు మైత్రి కలుగఁజెప్పుట యాదికవి సమ్మతము కాదు. "నాన్యేషాం వైధర్మ్యంఘ్వలఘూనాం రయోస్తు. నిత్యంస్యాత్" అని శబ్దానుశాసనుఁడు. "అనయోస్సంగతిం యస్తు కరోతికవితాకృతౌ, అస్యాఅత్యంతదోషత్వా ద్దుష్కవిస్సహి కథ్యతే" అని వికృతివివేకకారుఁడు. మఱియు నిందర్థాను స్వారంబొక్కండు విశేషంబుగఁ గలదు. అదియుఁ బండితప్రయోగ సంకేతితమే. అది ఈ భాషకు సహజమయిన లక్షణమనుట యాంధ్రదేశీయుల వ్యవహారములందుఁ దెల్లంబుగఁ దెలియఁబడు. ఈ రెంటిచేతనే యాంధ్రభాష మిగుల మహిమం బొంది యున్నది. వానిభేదంబులను గుర్తెఱుఁగుట పండితుల కత్యావశ్యకము.

శ్రీనాథుఁడు.—ఇతఁడొక ప్రశస్తకవి. ఇతఁడు బాల్యమున మరుత్తునిచరిత్రమును, పండితారాధ్య చరిత్రమును, ప్రథమయౌవనమున శాలివాహనసప్తశతిని, పూర్ణయౌవనమున నైషధమును, కౌమారదశయందు భీమేశ్వరపురాణమును, కౌమారదశకుఁ గడపట కాశీఖండమును రచియించెను. ఇతఁడు వ్రాసిన కావ్యములయందు నైషధము శృంగార ప్రధానమై యుండుటగాక యీతని యితరకావ్యములకంటె నిది సంస్కృతపదభూయిష్ఠమై ప్రౌఢమై యున్నయది. మఱియు నితఁడు వీధినాటకమను నొక గ్రంథమును వ్రాసినట్లు చెప్పుచున్నారు.

పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.—ఇతఁడు గొప్పకవి. ఇతని కవిత్వము మిక్కిలి శ్లాఘ్యము గానే యున్నది. అయిన నితఁడు బమ్మెరపోతన మతము నవలంబించినవాఁడు.

కేతన.—ఇతనికి అభినవదండియని బిరుదు పేరు. ఇతఁడు విజ్ఞానేశ్వరీయమను ధర్మశాస్త్రమును దెనిఁగించి, ఆంధ్రభాషాభూషణమను నొక లక్షణ గ్రంథమును వ్రాసినాఁడు.

అనంతామాత్యుఁడు.—ఇతం డొక లక్షణ గ్రంథమును వ్రాసినాఁడు. భోజరాజీయమను కావ్యమును వ్రాసినాతఁడు నితఁడని తోఁచు చున్నది. అది మంచికావ్యము. అందు వింత వింత కథలుగలవు.

తాతంభట్లు.—ఇతఁడు కవిచింతామణియను నొక లక్షణగ్రంథమును వ్రాసినాఁడు.

ముద్దరాజురామన.—ఇతఁడు కవిలోకసంజీవినియను నొక లక్షణగ్రంథమును వ్రాసెను. రాఘవపాండవీయములో నగువాని వ్యాఖ్యానములచే నాంధ్రశబ్దచింతామణి బాలసరస్వతివలన బయటికి రాకముందు కేతనాదికవులు వ్రాసిన యాంధ్ర భాషాభూషణాది లక్షణ గ్రంథములే యుపయోగపడుచువచ్చినట్లు తెల్లమగుచున్నది.

పింగళిసూరన.—ఇతఁడు మిక్కిలి దొడ్డకవి. వెన్నెలగంటిసూరన యీయనకు ముంగలివాఁడు గనుక ఈయనకు పింగళిసూరనయని పేరువచ్చినది. ఇతఁడు క్రమముగా గరుడపురాణమును, రాఘవపాండవీయమును, కళాపూర్ణోదయమును, ప్రభావతీ ప్రద్యుమ్నమును, మఱికొన్ని కావ్యములను రచించినవాఁడు. ఇందు రెండవది రాఘవపాండవుల చరిత్రములను శ్లేషభంగిం దెలుపుచు సులభశైలిచే శోభిల్లుచున్నది. మూడవది అతి విచిత్రమగు నొకానొక కల్పితకథచేఁ గొనియాడఁదగి మృదుశైలియుంగలిగి వఱలుచున్నది. కడపటిది మృదుశైలియుఁ జక్కని స్వభావోక్తులునుగలిగి విను వారి వీనులకుఁ దేనియ లొలుకుచున్నది భాషా శ్లేషగాఁ గావ్యము చెప్పు విధమునకు నితఁడు మార్గదర్శిగా నున్నాఁడు. వెనుకటికవులలోపల నితఁడు సర్వతోముఖచాతుర్యుఁడని చెప్పనొప్పును

అలసానిపెద్దన.—కృష్ణదేవరాయల కాలమందలి పండితులలో ముఖ్యుఁడుగానుండెను. ఇతఁడు స్వారోచిషమను సంభవమను నొక కావ్యమును వ్రాసెను. దానిని మనుచరిత్రమనియుం జెప్పుదురు. అది మృదుశైలియు "అల్లసానివాని యల్లిక

బిగియును" అన్నట్లు కవిత్వ గాంభీర్యమును గలిగి శృంగార రసప్రధానమై యున్నయది అందు నాలవ యాశ్వాసము కేవలాంధ్ర పదభూయిష్ఠమై యుండును. పూర్వ కవితాధోరణి ననుసరించి యుండుటంజేసి కొన్నియెడల నైషధమార్కండేయ పురాణములయందలి వాక్యములకును నిందలి వాక్యములకును నంతయేనియు భేదమగపడక యుండును. ఇతఁడే విష్ణుచిత్తీయమని ప్రసిద్ధిఁబొందిన ఆముక్తమాల్యదయను కావ్యమును వ్రాసినవాఁడని చెప్పుదురు. శైలిభేదిల్లి వ్యాకరణదోషయుక్తమయి యుండుటంజేసి యందుఁ జెప్పఁబడినయట్లు యది కృష్ణదేవరాయని చేతనో మఱియేకవిచేతనో వ్రాయఁబడినదిగాని పెద్దనచే వ్రాయఁబడినదికాదని తోఁచుచున్నది. స్వారోచిషమను సంభవములోని పద్యములు కొన్నియందుండుటచేతనే యట్టిదానిఁ బెద్దనరచితముగాఁ జెప్పుట యుక్తముకాదు. పెద్దన తదాస్థాన ముఖ్యపండితుఁ డగుటంజేసి స్వారోచిషమను సంభవమునందలి పద్యము లిందుండుటకుఁ గావలసియుండినఁ గారణాంతరములను వలసినన్ని కల్పించుకొనవచ్చును.

ముక్కుతిమ్మన.—ఇతనికి నందితిమ్మనయని నామాంతరము కలదు. ఇతఁడు పారిజాతాపహరణమను నొక కావ్యమును రచియించెను. అది "ముక్కు తిమ్మనార్యు ముద్దుఁబలుకు" అన్నది నిజముగా మృదుపదసందర్భము గలిగి మధురముగా నున్నయది.

తెనాలిరామకృష్ణుఁడు.—ఇతనిని మహాకవియని చెప్పవలెను. ఇతఁడు పాండురంగవిజయమను నొక కావ్యమును రచియించెను. దానిని పాండురంగమాహాత్మ్యమనియుం జెప్పుదురు. ఇతనికిఁ బదసందర్భము కుదిరినట్టు లేకవికిం గుదిరినదికాదు. ఇందు నిరర్థకపదము మందునకైన నొక్కండు దొరకదు. "పాండురంగగు కవి పద్యంబుహారువును" అన్నది సార్థకముగా వర్ణనావైలక్షణ్యము గలిగి శ్లాఘ్యతరమైన కవిత్వశైలిగలదై యున్నది. ఇతఁడు నిరోష్ఠ్యరామాయణాది చిత్రకావ్యములను గొన్ని చెప్పినట్లు వినఁబడుటయేకాని యవి కనఁబడవు.

రామభద్రుఁడు.—ఇతఁడొక దిట్టకవి. ఈతనిని రామకృష్ణకవికి రెండవవానిఁగా నుగ్గడింపవచ్చును. ఇతని కవిత్వమునందు యమకములును ప్రాసములును మెండుకొని పండితులకు హృదయంగమములయి యున్నయవి

భట్టుమూర్తి.—ఇతనికి రామరాజభూషణుఁడని నామాంతరము రామభూషణుఁడనియే గ్రంథనిబద్ధనామము. ఇతఁడు వసుచరిత్రమును, హరిశ్చంద్ర నళోపాఖ్యానమును వ్రాసినవాఁడు. వసుచరిత్రముతోఁ దులదూఁగఁదగిన శ్లేషకావ్యము తెనుఁగున మఱియొండు లేదు. అయిన నిందు నాదికవుల ననుసరింపని పదప్రయోగములు కొన్ని గలవు. ఈతఁడే కావ్యాలంకార సంగ్రహమును రచించినట్లు నానుడి కలదుగాని వసుచరిత్ర హరిశ్చంద్ర నళోపాఖ్యానముల యాశ్వాసాంతగద్యప్రవృత్తియును, కావ్యాలంకార సంగ్రహము యొక్క యాశ్వాసాంత గద్యప్రవృత్తియును భిన్నప్రకారములుగా నుండుటంజేసి యది సందిగ్ధంబుగా నున్నయది.

అడిదము సూరన.—ఇతఁడొక సుకుమారకవి. ఈతఁడు శుద్ధాంధ్రరామాయణమును, కవిజనరంజనమను నొకచిన్నకావ్యమును రచియించినవాఁడు. ఇం... మొదటిది వెనుకటికవులచే మూలనడఁగఁ ద్రొక్కఁబడి రెండవదిమాత్రము కనఁబడుచున్నది. దానిని పిల్లవసుచరిత్రమని చెప్పుదురు. అది తన పడసిననామము నన్వర్థము చేయుచున్నది. మఱియు నితఁడు కవిసంశయవిచ్ఛేదమని యొక చిన్న లక్షణగ్రంథమును వ్రాసినాఁడు. అది తద్భవపదములు కలిగిన విధమును గొంత యెఱిఁగించుచున్నది.

పుష్పగిరి తిమ్మన.—ఇతఁడు సమీరకుమారవిజయమను నొక కావ్యమును వ్రాసెను. మఱియు నితఁడు కంకంటిపాపరాజు వ్రాసినట్టు ఉత్తరరామాయణ మొకటియు, కంకంటి నారసింహరాజు వ్రాసినట్టు విష్ణుమాయావిలాస ద్విపదకావ్య మొకటియు రచించినాఁడని చెప్పుచున్నారు. దశావతారచరిత్రంబును నితనిచే వ్రాయఁబడినదనియుఁ గొందఱు చెప్పెదరు. ఇతని కవిత్వమునందు లక్షణవిరుద్ధములగు ప్రయోగములు కొన్ని కానఁబడుచున్నవి.

తెలగనార్యుఁడు.—ఇతఁడు యయాతిచరిత్రమను నొకకావ్యమును అచ్చతెనుఁగుతో

వ్రాసినాఁడు. అది శ్రుతికటువుగాక మృదువుగాను పొందికగాను నున్నయది. ఇది యచ్చతెనుఁగు గ్రంథములలో మేలైనదని తోఁచెడి.

లింగముగుంట తిమ్మన సులక్షణ సారమను నొక లక్షణగ్రంథమును వ్రాసెను.

కూచిమంచి తిమ్మన రసికజనమనోభిరామమును, రాజశేఖరవిలాసమును, రుక్మిణీపరిణయమును, అచ్చ తెనుఁగు రామాయణమును, అచ్చ తెనుఁగు నీలాసుందరీపరిణయమును, లక్షణసారసంగ్రహమను నొక శబ్దలక్షణమును విరచించెను. ఈతని కవితా ధోరణి యనర్గళప్రవాహమువంటిదని తెలియవచ్చెడిని.

చెఱుకునూరి రామయ కువలయానందమను నలంకారగ్రంథమును దెనిఁగించినవాఁడు

అప్పకవి.—ఇతఁడు మిక్కిలి యోపికతో ననేక గ్రంథములను శోధించి యప్పకవీయమను గ్రంథమును వ్రాసినాఁడు. అంతటిశోధనము మఱియొక్కరి కుండదని తోఁచెడి. ఇతఁడు కవికల్పకమను లక్షణగ్రంథములోనుగాఁ గొన్నికృతులు చేసినట్లు చెప్పఁబడియున్నది అని గానఁబడవు.

అప్పయ వేంకటపతి.—ఇతఁడు ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసమను నొక పెద్దలక్షణగ్రంథమును వ్రాసినవాఁడు.

ప్రౌఢకవిమల్లన, మారన, జక్కన, వెన్నెలగంటి సూరన, కాకమానిమూర్తి. వీరు లాక్షణికులయిన గొప్పకవులు. వీరు రచించిన గ్రంథములు తొల్లింటికవుల గ్రంథములవలె మిక్కిలి కొనియాడదగినవిగా నుండును. ఆ గ్రంథముల నామములును, తదితరగ్రంథముల నామములును, వాని రచించినవారి నామములును నిందు గ్రంథసంకేతాది వివేచనపట్టికఁ జూడ విశదములు కాఁగలవు. ఇందుఁ బురాతనకృతులు పెక్కులు స్వకర్తలు తమ్ముంబాసి మేనుదొఱంగినం దాము పతివిహీనలునయి పరిపంథి పరిభవ పరిపీడనంబున మూలల నడంగిపోయె "బోద్ధారో మత్సరగ్రస్తాః" అన్న భర్తృహరి సుభాషితం బేల పొల్లపోవు.

12. మఱియుఁ జాటుప్రబంధకవులు లెక్కకు మీఱియున్నారు వారు.—బడబానలభట్టు, మేధావిభట్టు, కల్లూరి తిరుమలయ్య, ఎడపల్లి పర్వతన్న, పెద్దిరాజు రామరాజు, పింగళిరామరాజు, రంగరాజు లింగయ, రావిపాటి తిప్పరాజు, మైలము భీమన, పొట్టూరి గోపన, పలకలూరి గోపన, రా[illegible]పూడి వెంకయ్యలో నగువారు.

అందు, మేధావిభట్టు చాటుధార

"క. సాళువ పెదతిమ్మమహీ, పాలవరుఁ డుపేఁడె వచ్చెఁ బద్యము వ్రాయక్, గేలను లేదా కోటియుఁ, దాళమముత్తునియలగుచు ధరపైఁబడుమా."

13. ఇంకను లక్ష్యలక్షణ గ్రంథముల నామంబులనేకంబులుగనఁబడుచున్నవి కాని యా గ్రంథములును, అందుఁ గొన్నిగ్రంథములు వ్రాసినవారి నామంబులును గనఁబడవు.

అందు, లక్ష్యగ్రంథములు

అష్టమహిషీకల్యాణము, కూర్మపురాణము, చంద్రికాపరిణయము, చమత్కారరామాయణము, చారుదేష్ణచరిత్రము, చిత్రభారతము, త్రైశంకవోపాఖ్యానము, దేవీవిజయము, మధుసేవనము, రాజశేఖరచరిత్రము, వసంతవిలాసము, విజయసేనము, శశిబిందుచరిత్రము, శృంగారషష్ఠము, సాంబోపాఖ్యానము, సుదక్షిణాపరిణయములోనగునవి.

లక్షణగ్రంథములు

కవిభల్లటఘక్కి, అధోక్షజఘక్కి కవికంఠపాశము, కవిమూషకమార్జాలము, కవిగజాంకుశము, కవిజనాశ్రయము, కవికంఠాభరణము, కావ్యచింతామణి, కావ్యాలంకారచూడామణి, అథర్వణచ్ఛందము, గోకర్ణచ్ఛందము, శ్రీధరచ్ఛందము, ఛందోదర్పణము, అలంకారసంగ్రహము, అలంకారరత్నావళి, లక్షణవిలాసము, లక్షణదీపిక, శారదాదీపిక, శారదామకుటము, శారదాతిలకము, శారదాదర్పణము, వాగీంద్రచూడామణి, వైకృతచంద్రిక, (ఈ గ్రంథము కొంతమట్టుకు దొరకినదిగాని అందు దాని వ్రాసినవానిపేరు గనఁబడదు.) సర్వలక్షణసారసంగ్రహము మొదలగునవి.

14. ఈ కవులు భావవిస్ఫూర్తిగ రసంబులు చిప్పిలునట్లును, తత్తద్రసానుకూలంబుగఁ బదంబులు పొంకపడునట్లును, అకలంకమార్గంబుగ నలంకారంబులు విలసిల్లునట్లును ఏవిధమయిన లక్షణలోపం

లు లేకుండఁ గవితలో సర్వ న సదృశులైయున్నారు సంస్కృతభాషయందు పాండిత్యము లేక వీరి కింతటి నైపుణ్యము కలుగఁబోదు. అయినను వీరు కవిత్వంబుఁ జెప్పఁ బ్రారంభించుచో "గతానుగతికో లోకః" అన్నట్లు పలువు రొక్క మార్గం బవలంబించియున్నారు. అయ్యది హాస్యాస్పదంబుగ నున్నయది. అది యెట్లనఁగా స్వప్నంబుం గాంచుటలో నగునది. వారిభక్తితాత్పర్య మెట్టిదో యది యటుండనిండు. మఱియొక్క విశేషంబు వినుండు. వీరు వర్ణనలు సేయ మొదలుపెట్టిరా మీరు నమ్మినగో నమ్మరో తల్లి నేని కేశాది నఖపర్యంత మొక్కయంగ మైనఁ దక్కక సిగ్గుమాలినట్లు వర్ణింపక మానరు. అది యెట్టి పాపకార్యమో యెఱుఁగరాదు. మతస్థాపకుల మన యీ వాఙ్మయంలో యుండు నాచార్యులే. ఇది యిప్పుడు వచ్చినదికాదు. పూర్వము సంస్కృతభాషా మహాపండితుల సన్నిధానమునుండి వచ్చిన సంప్రదాయముగా నున్నయది.

వీరు మున్ను నియమములుగా వృత్తినిరత లై స్తోత్ర పరాయణుల యభేదబుద్ధితో నుండిరి. "తెల్లనివన్నియుఁ బాలు నల్లనివన్నియు నీళ్లు" అని యెంచియున్న యీ కాలమునందు శ్లాఘనీయం బయియుండెంగాని యిప్పటికాలమునం దది యట్లుండునని తోఁచినదికాదు.

15. ముత్తెలకవుల శైలికిని ఆధునికకవుల శైలికిని జాల నంతరములు. అదిగాక వారి కవిత్వముల యందు లేనియన్ని దోషములును, వైకృతములును నీ కవిత్వములయందు మెండుగాఁ గానఁబడుచున్నవి

ఆదికవికవిత్వము.

"సీ. లలితంబులగు పట్టుపుట్టములచప్పుడింపార సంగ కైవడినడనల్లనచ్చి, యెడ వేసినవెత్తావి మడిపాంగఁ బయ్యెద సగముదూలించిప్పై ముసుఁగుదిగిచి, సోలెడు నెలదీఁగ లీలఁ గ్రాలుచు వింతచెలువంబు దలకొనఁ జేర నిలిచి, తెలిగన్నుఁగవకు నెచ్చెలియైనలేఁతన వ్వొల యంగసరసంపుఁ బలుకుపలికి, మెఱయు రాగంపుఁ జెయ్యులు మేకొనంగ, నెడఁదసాగయించు మాటల నెలమిమిగుల, నిన్ను ననుఁ గిఁగొలు మనన్నెలఁతలుండ, నీరసాకారవైరం ధ్రిఁగోరఁడగునె."

మధ్యకవికవిత్వము.

"స్రగ్ధర. సేవించెన్ రంగధాముణ్ శ్రితనివహపయస్సింధుసంపూర్ణసోమున్, గావేరీమధ్యసీమున్ ఘనకలుషమహాకాల కూటోగ్రభీమున్, దేవారిశ్రీవిరామున్ దివిజవినుత సందీప్తితానంతనామున్, భిక్షునాభిరామున్ త్రిభువనవిలసద్వైభవా సార్వభౌమున్."

అంత్యకవికవిత్వము.

"శా. ఓ రండీ నాపనను గ్రహింపఁగ వైద్యంబంచుఁ బ్రార్థించినన్, గండ్రల్లానటులాడికక్క్రొ త్తులఁబోకార్చుటవోహామదిన్, దండ్రల్లిసవారి కేకఁబెట్టినన్ విగ్రాకింపుదునే, గుండ్రాడాఁచినఁ బెండ్లియేమిటికిఁ జిక్కంగ్రుమ్మిపటా."

ఆధునికకవికవిత్వము.

"మ. తలిరుంజొంపపుటాలు పూజపుర ద్రాక్షాలు బరేటిగం, టలచాలు న్వికితేనెపేలు తరులంటం గ్రాలులేఁడివచే, రాలనాలు జగాచొకాయలరు జాగామాటి లొప్పఁగా, వలరాచంతులకైవడిన్ వనము త్రోవంద్రిమ్మఁదమ్మెన్."

ఇవి దిక్ప్రదర్శనముగఁ జూపఁబడినవి.

16. "మ మహిమన్ వాగనుశాసనుండు సృజియింపంగుండలింద్రుండువు, న్మహనీయస్థితమూలమై కలువ శ్రీనాథుండు ప్రోవఁ మహా, మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపు వాటించనీ, బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ దెల్పగల్భ మూహించెదన్" అన్నపద్యార్థము చొప్పున నన్నయభట్టారకునికాలముఁ బొట్టి క్రమక్రమంబున వృద్ధిఁబొంది సొంపుఁజెందియున్న యయ్యాంధ్రవాణి కృష్ణదేవరాయలవారికాలంబున నయ్యంబవలు సరసగోష్ఠివినోదక్రీడలం బ్రొద్దుపుచ్చి తిదనంతరంబాశ్రమంబు పరిహారంబుగాఁ గొంతకాలంబు సుఖనిద్రం జెందియుండి యిప్పుడు మహాప్రభువులగు నింగ్లీషువారి కొలతినంబున శ్రద్ధాళువులయిన విద్యార్థుల విద్యాపరిపక్వరూపంబుల మేల్కాంచి శుచిర్భూతియయి యుత్సాహంబులో మరల నలంకరణంబుచేసికొను నవసరంబున నున్నయది.

నియమవిధానక్రమము

1. నన్నయభట్టారకుఁ డాంధ్రవ్యాకరణంబునఁ బఠించిన వర్ణసమామ్నాయమందలి వర్ణక్రమము ననుసరించుటం జేసి యీ నిఘంటువునందు శకారయుక్త పదములు కడపట వ్రాయఁబడెను.

2. ఇందుఁ గ్రియాపదములకు ధాతురూపములు మాత్రమును, నామపదములకుఁ బ్రథమైకవచన రూపములుమాత్రమును వ్రాయఁబడును.

3 ఇందు సామాన్యములైన సమాసపదములు ప్రత్యేకముగా నెత్తి వ్రాయఁబడవు. అవి.— కట్టలుక, కట్టెంప, కెంగేలు, కెమ్మోవి, క్రొంజాయ, క్రొమ్ముడి, నెత్తావి, నెమ్మోము, పూఁదోఁట, పూరెమ్మ, ప్రాఁగెంపు, ప్రాయిల్లు, లేఁగొమ్మ, లేమావి మొ. (చూ. కడు, క, క్రొ, నె, పూ, ప్రా, లే మొ.)

4 సంస్కృతము, వైకృతము, దేశ్యము, గ్రామ్యము వీని కాయాయి సంజ్ఞ లిడఁబడును. అన్యదేశ్యము దేశ్యములోఁ జేర్పఁబడినది గాన దానికిఁ బ్రత్యేకముగా సంజ్ఞ యిడఁబడదు.

5. ద్వయమునకు అవయవములైన పదముల యొక్క సంజ్ఞలను అయ్యయి శబ్దముకడఁ జూచునది. అనఁగా "ఇంచుఁబోఁడి" అనుచో ఇంచు శబ్దముయొక్క సంజ్ఞను ఇంచుకడను, బోఁడిశబ్దము యొక్క సంజ్ఞను బోఁడికడను జూడవలయునని యర్థము. ఇట్లు తక్కినచోట్లను దెలియవలయును. (చూ. ద్వ. సంజ్ఞావివరణపట్టిక యందు.)

6. ఇందు సంస్కృతశబ్దమొకటి యర్థభేదముచే మూఁడు లింగములయందును వర్తించునపుడు ముందు స్త్రీలింగరూపార్థమును వెనుక నపుంసకలింగరూపార్థమును నావెనుక పుంలింగరూపార్థమును వ్రాయఁబడును. పుంలింగమయ్యును స్త్రీలింగతుల్యరూపమయ్యేనేని యా పుంలింగరూపార్థము నపుంసకలింగరూపార్థమునకు ముందు వ్రాయఁబడును. (చూ. నందన, బ్రహ్మ మొ.)

7. "మువర్ణాంతము" అనుచో నాపదమునకు మువర్ణమును చేర్పవలెనని యర్థము. చేర్చుచో నా పదము డువర్ణకాంతముగా నుండదేని యా డువర్ణకమును నాము [illegible] దొలఁగింపవలయును (చూ. అంగజ, మధుసూదనుఁడు మొ) (చూ. ము సంజ్ఞా... పట్టికయందు.)

8. "డువర్ణకాంతము" అనుచో నా పదమునకు డువర్ణకమును జేర్పవలయునని యర్థము. చేర్చుచో నా పదము ఉదంతముగాఁ జేసికొనవలయును. అది యితర ప్రత్యయాంతముగా నుండదేని యా ప్రత్యయమును దొలఁగించి పిమ్మట ఉదంతముగాఁ జేసికొనవలయును. (చూ. నంద, అంగారము మొ.) (చూ. డు సంజ్ఞా... పట్టికయందు)

9 ఒక్కొకచో నించుక రూపభేదముగల శబ్దము దాని మొదటిరూపము కడనే రూపాంతరమని వ్రాయఁబడును (చూ. అకటకటము మొ.)

10 ఒక్కొకచోటి ముకారాంతరూపము మువర్ణములేని శబ్దరూపము కడనే రూపాంతరమని వ్రాయఁబడును. (చూ. అగ్గలిక మొ.)

11 కొన్నిచోట్ల తెనుఁగుపదముల ఇయాంతరూపము ఏదంతరూపము రెండును వ్రాయఁబడును. కొన్నియెడల ఇయాంతరూపముకడ ఏదంతరూపమును, ఏదంతరూపముకడ ఇయాంతరూపమును వ్రాయఁబడును. (చూ. ఉంపిలితము, మొక్కెము)

12 తెనుఁగున అయి అవులు మొదటఁగల పదములు వేఱువేఱుగా వ్రాయఁబడవు వానిని ఐకారౌకారాది పదములకడఁ జూచునది (చూ. అయితిని ఐతికడ, అవుఁగును ఔఁగుకడ మొ.)

13. ఉకారలోపముగల అల్గునగు వాడుకలోని పదములు ప్రత్యేకముగా వ్రాయఁబడవు. ఆ మొదటిరూపముకడనే రూపాంతరమని వ్రాయఁబడును. (చూ. అలుగు మొ.)

14. తన ప్రత్యయాంతశబ్దములు వేఱుగా నెత్తఁబడవు. కాఁబట్టి మొదటిపదముఁగొని యా యర్థమును దెలిసికొనవలెను. అనఁగా అల్లఁదనములోని

వానికి అల్లశబ్దములోనగువానిఁగొని అర్థము నెఱుంగ వలెననుట.

15. దేశ్యక్రియలయందు ఇంచుక్కవచ్చెడు సామాన్య ప్రేరణరూపములు ప్రత్యేకముగా వ్రాయఁబడవు. (అడఁగించు, ఇప్పించు మొ.)

16. తేటగాఁ దెలియఁదగువోట్ల తెలుఁగు దెనుఁగు పదములకు సంస్కృతపదములతోడను సంస్కృతపదములకుఁ దెనుఁగు పదములతోడను అర్థము వ్రాయఁబడును.

17. ఒకపదమున కర్థము స్పష్టముగాఁ దెలియనిచో అర్థముగా వ్రాయఁబడిన పదమునఁ జూచి ఆ యర్థమును చక్కఁగాఁ దెలిసికొన వలయును అక్కడ చూ. అని వ్రాయఁబడి యుండును.

18. ఒకపదము దేశ్యముగాను వైకృతముగాను సంస్కృతముగాను నున్నయెడ ముందు దేశ్యార్థమును వెనుక వైకృతార్థమును నా వెనుక సంస్కృతార్థమును గ్రమముగా వ్రాయఁబడును. (చూ కిలము, నారి మొ.)

19. ఒకపదము క్రియాద్యర్థభేదములచే ననేకవిధార్థక మగుటవలన అర్థము వ్రాయఁబడుచో ముందు క్రియార్థమును, వెనుక అపదార్థమును, అటువెనుక విశేష్యార్థమును, ఆవెనుక విశేషణార్థమును, దానివెనుక సర్వనామార్థమును, కడపట అవ్యయార్థమును వ్రాయఁబడును. ముందు ముందటి యర్థములు లేనివేని వెనుక వెనుకటియర్థములు మొదలుచేసి యావలియర్థములన్నియుఁ గ్రమముగా వ్రాయఁబడును. (చూ. ఎత్తు, ఒత్తు, అంచు, కయి, అలఁతి, ఈరు, అంతె, కోలె మొ.) (చూ. అపసంజ్ఞా. పట్టికయందు.) ఈ నియమ మొకానొకచో దీనికి ముందటి నియమముచే బాధింపఁబడును. (చూ. నీరు, నే, కరము మొ.) క్రియార్థము ముందు వ్రాయఁబడునను నియమాంశము మాత్రము బాధింపఁబడదు. (చూ. మెలపు)

20. ఒకక్రియ అకర్మకముగాను సకర్మకముగాను నున్నచో ముందు అకర్మకార్థమును వెనుక సకర్మకార్థమును వ్రాయఁబడును. (చూ. అగు మొ.)

21. వైకృతపదముల కర్థము వ్రాయఁబడుచో నక్షత్రచిహ్నములేనియర్థము ముందును అడిగలయర్థము వెనుకను వ్రాయఁబడును. (చూ. అంకియము) ఈ నియమ మొకానొకచో పందొమ్మిద ఇరువదవ నియమములచేత బాధింపఁబడును. (చూ. బంటు మొ.)

22. పదము లేకవచనాంతములైనప్పటి యర్థములు ముందు వ్రాయఁబడి బహువచనాంతములైనప్పటియర్థములు వెనుక వ్రాయఁబడును. ఈ నియమము పదునెనిమిదవ నియమముచే బాధము మున్నది. (చూ. మల్లె మొ.)

23. ఇంకఁ గొన్నిటికి గ్రంథవిస్తరభీతిచే ప్రయోగములు సంగ్రహముగా వ్రాయఁబడి యుండుటవలన అర్థములు విశదములు కానియెడ ఆ యుదాహరణములకు ముందు వెనుకలను ఆ గ్రంథములయందు విశదములుగాఁ జూచుకొనవలయును. కొన్నియెడల ముందు వెనుకలను జూడుమని వ్రాయఁబడియు నున్నది.

24. ప్రయోగములు కొన్నిటికియు లెస్సలుగా నుండుటవలన అవి కొన్నిపదముల కతి వ్రాయఁబడవు కొన్ని కొంతమట్టుకు వ్రాయఁబడును.

25. ఇందు వ్యాకరణవిషయములయిన విధులు కొన్ని అక్కడక్కడ వ్రాయఁబడియుండును. మఱియు నొకొక్కపదమునకడ నొకొక్కవిధి వ్రాయఁబడి ఆవిధికి విషయములయిన తక్కినపదములకడ విధి వ్రాయఁబడిన పదమును జూచునట్లు తెలుపఁబడియుండును. (చూ. అలుక్కట్లు, అలయఁగోఁడు, ఆరగింపు మొ.)

26. చదివెడివారికిఁ జక్కఁగాఁ దెలియుటకై యిందు అర్థములోనగునది తెలుఁగు సంధిలేక వ్రాయఁబడియుండును.

నియమబాహుళ్యముచే నీ క్రమము కొన్నియెడలఁ దప్పినను దప్పియుండును.

27 తెలుఁగున వాడుకలోనికి వచ్చిన యన్యదేశీయ శబ్దములు కొన్ని యీ క్రొత్త కూర్పునందుఁ జేర్పఁబడినవి. గ్రామ్యనిఘంటువులోనుండి యిట్టి శబ్దములు గొన్ని చేర్పఁబడినవి. ఇట్టి శబ్దములకు గ్రంథదృష్టాంతములు దొరకుట దుస్సాధ్యముగాన నట్టివాని నిందుఁ జేర్పలేదు.

సంజ్ఞావివరణపట్టిక

సంకేతములు.	వాని స్వరూపార్థములు.
అ.	అకారాంతము. (ఇట్లు ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ఎ, ఒ, ఔ, చ్, జ్, త్, ద్, ధ్, న్, ప్, భ్, ర్, వ్, శ్, ష్, స్, హ్ అను వర్ణములు కలచో ఆయా అంతములుగా చెప్పుకొనవలెను. ఉదా. ఆకారాంతము, ఇకారాంతము, ఈకారాంతము, చకారాంతము, జకారాంతము, తకారాంతము అని)
(అ ఆ, ఈ. అ)	(పుంలింగవిశేషణమైనప్పుడు) అకారాంతము. (స్త్రీలింగవిశేషణమైనప్పుడు) ఆకారాంతము, లేక ఈకారాంతము (నపుంసకలింగవిశేషణమైనప్పుడు) అకారాంతము.
అం, ప్రే.	అంతర్భావితప్రేరణము.
అ. క్రి.	అకర్మకక్రియ.
అప	అ[illegible]ము (ప్రత్యయములోనగునది.)
అప్ర	అప్రసిద్ధము.
అర	అరవము
అవ్య	అవ్యయము
ఆం	ఆంగ్లేయభాష.
ఉప	(తెనుగుపదములకు ముందున్నచో) ఉపపదము. (ఉద్ద, ఎగ మొ) (సంస్కృతపదములకు ముందున్నచో) ఉపసర్గము. (ప్ర మొ)
ఉదా	ఉదాహరణము
ఉభ	ఉభయము. (కొన్ని యర్థములయందు అచ్చతెనుగును కొన్ని యర్థములయందు సంస్కృతమునైనపదము.)
ఏ.	ఏకవచనాంతము.
కన్న.	కన్నడము.
క్రి.	క్రియ.
క్రి, విశ.	క్రియావిశేషణము
గ్రా.	గ్రామ్యము. (అనింద్యము.)
చూ	చూడుము.
దు.	దువర్ణకాంతము.
త్రి	మూడు లింగములయందును వచ్చెడు విశేష్యపదము.
దే.	దేశ్యము
ద్రు	ద్రుతాంతావ్యయము.
ద్వ	ద్వయము. (వైకృతమును దేశ్యమును మిశ్రమైనపదము.)
ద్వి.	ద్వివచనాంతము.
న.	నపుంసకలింగము.
ని	నిపాతము
పుం.	పుంలింగము.
పుం, న	పుంనపుంసకలింగము
పుం, స్త్రీ.	పుంస్త్రీలింగము.
పై	పై[illegible].
ప్రా	ప్రాకృతము
ప్రే.	ప్రేరణము
బ	బహువచనాంతము
మి.	మిశ్రము (సంస్కృతాంధ్రములు కలిసినపదము)
ము.	మువర్ణకాంతము
మొ.	మొదలైనవి.
యౌ.	యౌగికము. (కొన్ని యర్థములయందు దేశ్యమును కొన్ని యర్థములయందు వైకృతమునైనపదము.)
వి.	విశేష్యము.
విశ	విశేషణము.
వు	వువర్ణకాంతము.
వై.	వైకృతము. (ప్రాకృతభవమును సంస్కృతప్రాకృతభవమునైనపదము)
సం.	సంస్కృతసమము.
స.	సర్వనామము
స. క్రి.	సకర్మకక్రియ.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం	హిందుస్తానీభాష.
*.	ఇది పద్యోదాహృతార్థముకంటె భిన్నమగు నర్థమును దెలుపునది
†.	ఇది వృక్షలతాదివాచకమగుటను తెలియఁజేయునది
. . .	ఈ గురుతు నడుమ కొన్ని యక్షరములుండుటను దెలుపును.

గ్రంథసంకేతాదివివేచనపట్టిక

	గ్రంథసంకేతములు	గ్రంథముల నామములు	గ్రంథము లందలి ఆశ్వాసాదులు	గ్రంథకర్తల నామములు	[illegible] (అం ౬)
1	అ. పా.	[illegible] పారిజాతము (తె[illegible] [illegible] ప్రతి [illegible])	కాం ౧	మల్లినాథుడు	౦
2	అధ్యా.	అధ్యా. తె. ([illegible] రామాయణము) ౧ [illegible] బాలకాండము ౨. అ[illegible] అయోధ్యాకాండము ౩. [illegible] అరణ్యకాండము ౪ కిష్కిం కిష్కింధాకాండము ౫ సుం. సుందరకాండము ౬. [illegible] యుద్ధకాండము	కాం ౬	[illegible]	౪
3	ఉ. రా.	ఉత్తర రామాయణము ౭ ఉత్తరకాండము ([illegible] రామాయణము [illegible] తో ఉత్తరకాండమును [illegible] [illegible] కాండములు)	కాం [illegible]	నాగయామాత్యుడు...	౫
4.	అని	అనిరుద్ధచరిత్రము	ఆ ౫	అబ్బయ..	౪
5	అప్ప	అప్పకవీయము. (లక్షణగ్రంథము)	ఆ ౫	అప్పకవి. ...	౦
6	అభి	అభిధానరత్నమాల. (తెలుగు [illegible] సంస్కృత నిఘంటువు) దీనికి ప్రత్యస నిఘంటువనియు పేరు)	స్కం ౬	(ఈ గ్రంథకర్త పేరు [లేదు])	౦
7	ఆం. స.	ఆంధ్రనామసంగ్రహము (నిఘంటువు.) ౧. దేవ. దేవవర్గు ౨ మాన. మానవవర్గు. ౩ స్థా. స్థావరవర్గు ౪ తి. తిర్యగ్వర్గు. ౫. నా. నానార్థవర్గు	వర్గులు ౫	పైడిపాటి లక్ష్మణకవి..	౦

	గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు	గ్రంథకర్తల శతకములు. (క్రీ. శ.)
8.	ఆం, భా.	ఆంధ్రభాషార్ణవము. (నిఘంటువు) ౧. ప్ర. ప్రథమకాండము. ౨. ద్వి. ద్వితీయకాండము. ౩. తృ తృతీయకాండము. (ఇందలి వర్గములను అంకములక్రింద తెలిసికొనునది.)	కాం ౩.	వెంకనార్యుఁడు	౦
9.	ఆం, శే.	ఆంధ్రనామశేషము. (నిఘంటువు.)	౦	అడిదముసూరన్న	౧
10	ఆము.	ఆముక్తమాల్యద. (విష్ణుచిత్తీయము.)	ఆ ౬.	కృష్ణరాయలు	౪
11.	ఉ, రా.	ఉత్తరరామాయణము.	ఆ. ౮.	పాపరాజు	౪
12.	ఉ, హరి	ఉత్తరహరివంశము	ఆ. ౫ (దొరకినవి)	సోమనాథుఁడు (నాచనసోమన)	౧.
13.	ఉ, హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౪	తెక్కళ్లపాటిలింగన .	౬
14	కవి.	కవిజనరంజనము.	ఆ ౩	అడిదముసూరన్న	౩.
15.	కవిక.	కవికర్ణరసాయనము. (మాంధాతచరిత్రము.)	ఆ ౬	నృసింహకవి	౩.
16.	కవిస	కవిసర్పగారుడము. (లక్షణగ్రంథము)	అధికారములు ౨.(దొరకినవి)	బసవన	
17.	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. ౮	పింగళిసూరన్న	౨.
18.	కా.	కావ్యాలంకారసంగ్రహము. (నరసరాజీయము.)	ఆ. ౫	మూర్తి	౩.
19.	కాశీ.	కాశీఖండము	ఆ. ౭.	శ్రీనాథుఁడు	౨
20	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము.	ఆ ౪	ధూర్జటి	౩
21.	కుచే.	కుచేలోపాఖ్యానము.	ఆ ౩	గట్టుప్రభు	౫.
22	కృష్ణ	కృష్ణరాయవిజయము	ఆ ౪.	కుమారధూర్జటి	౫
23.	కృష్ణా.	కృష్ణాభ్యుదయము.	ఆ. ౫.	గోణేటిమూరన్న	౫.
24.	చంద్ర	చంద్రభానుచరిత్రము	ఆ. ౫	మల్లన	౪.
25	చంద్రా.	చంద్రాంగదచరిత్రము	ఆ. ౬	వేంకటపతి	౪.
26	చమ.	చమత్కారమంజరి.	ఆ ౩	వేంకటకవి	౪
27	చెన్న	చెన్నబసవపురాణము.	ఆ ౫	పాపయామాత్యుఁడు	౫
28.	జైమి.	జైమినిభారతము అశ్వమేధపర్వము.	ఆ ౮	పినవీరభద్రుఁడు	౩
29	దశా.	దశావతారచరిత్రము.	ఆ. ౧౦.	ధరణిదేవులనాగయ . . .	౪.
30.	ద్వా	ద్వాత్రింశత్సాలభంజికాకథలు.	ఆ. ౧౨.	కొండమీఁది గోప్పరాజు	౪.

	గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల కాలములు ([illegible])
31.	నవ.	నవనాథోపాఖ్యానము ద్విపద.	భా. ౫	గౌరన...........	౫.
32.	నల	నలచరిత్రము. ద్విపద.	భా. ౫.	రాఘవార్యుఁడు.....	౬.
33.	నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము.	ఆ ౧౦	తిక్కనసోమయాజి ..	౧
34	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. ౩	కూచిమంచితిమ్మకవి	౪.
35.	నై.	నైషధము.(శృంగారనైషధము)	ఆ ౮.	శ్రీనాథుఁడు......	౨.
36	పంచ.	పంచతంత్రము.	ఆ. ౫.	నారాయణకవి....	౪
37	పంచ.	పంచతంత్రము.	ఆ. ౫	వేంకటనాథుఁడు. .	౫
38.	పండి.	పండితారాధ్యచరిత్రము. ద్విపద.	ప్రకరణములు ౫.	పాలకురికిసోమన....	౫
39.	పద్మ.	పద్మపురాణము. ఉత్తరఖండము	ఆ ౧౧.	సింగనార్యుఁడు	౫.
40.	పర.	పరమయోగివిలాసము.	ఆ ౫.	[illegible]మ్మభూపాలుఁడు	౪.
41.	పా	పారిజాతాపహరణము.	ఆ. ౫	ముక్కుతిమ్మన......	౩.
42	పాంచా.	పాంచాలీపరిణయము	ఆ ౫.	కాకిమానిమూర్తి. ...	౪.
43	పాండు	పాండురంగమాహాత్మ్యము.	ఆ ౫	రామకృష్ణకవి ...	౨
44	పు	పురూరవశ్చరిత్రము (కవిరాజమనోరంజనము)	ఆ ౫	అప్పయ.........	౪.
45.	ప్రభా	ప్రభావతీప్రద్యుమ్నము	ఆ ౫.	పింగళిసూరన్న. ...	౨.
46.	ప్రభు.	ప్రభులింగలీల.	ఆ. ౫.	బసవప్ప........	౫
47.	ప్రభు.	ప్రభులింగలీల ద్విపద	ఆ ౨౫.	పిడుపర్తిసోమన...	౫
48.	బస	బసవపురాణము. ద్విపద	ఆ ౭	పాలకురికిసోమన ...	౫.
49.	బహు.	బహులాశ్వచరిత్రము	ఆ ౫	వేంగళనాయకుఁడు .	౫.
50	బ్ర	బ్రహ్మోత్తరఖండము.	ఆ. ౫.	వేంకటరామార్యుఁడు.	౫.
51.	భ.	భర్తృహరి.(సుభాషితరత్నావళి)	శతకములు. ౩	ఏనుఁగులక్ష్మణకవి. ...	౪
52	భద్రా.	భద్రాపరిణయము. (ముకుందవిలాసము.)	ఆ. ౩.	పెద్దన..........	౫.
53.	భల్లా.	భల్లాణచరిత్రము.	ఆ ౫.	వాణేశ్వరుఁడు....	౪.
54	భాగ.	భాగవతము.	స్కం. ౧౨ స్కంధములు	బమ్మెరపోతన	
55	భాగ.	భాగవతము. ద్విపద.	స్కం. ౧౨ ప్రథమాదులు.	కోనేరునాథుఁడు ...	౫
56.	భాను.	భానుమతీపరిణయము.	ఆ. ౪.	చెట్టూరి రంగరాజు. .	౪
57.	భార.	భారతము. ౧. ఆది. ఆదిపర్వము. ఆ. ౮. ౨. సభా. సభాపర్వము. ఆ. ౨ ౩. ఆర. ఆరణ్యపర్వము ఆ. ౭ ౪. విరా. విరాటపర్వము ఆ ౫	పర్వములు. ౧౮.	నన్నయభట్టాదులు ...	౧.

గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదులు	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల శతకములు. (అవి. ఈ.)
	౫. ఉద్యో. ఉద్యోగపర్వము. ఆ ౪.			
	౬ భీష్మ. భీష్మపర్వము. ఆ. ౩.			
	౭ ద్రో. ద్రోణపర్వము ఆ ౫.			
	౮. కర్ణ. కర్ణపర్వము. ఆ. ౩			
	౯ శల్య. శల్యపర్వము ఆ. ౨			
	౧౦ సౌ సౌప్తికపర్వము. ఆ. ౨			
	౧౧ స్త్రీ స్త్రీపర్వము ఆ ౨			
	౧౨ శాం శాంతిపర్వము ఆ ౬			
	౧౩. అను. ఆనుశాసనికపర్వము ఆ. ౫			
	౧౪. అశ్వ అశ్వమేధపర్వము ఆ. ౪.			
	౧౫. ఆశ్ర ఆశ్రమవాసపర్వము ఆ ౨			
	౧౬ మౌ. మౌసలపర్వము ఆ ౧			
	౧౭. మహా. మహాప్రస్థానికపర్వము. ఆ ౧			
	౧౮. స్వ. స్వర్గారోహణపర్వము. ఆ. ౧.			
58. భీ.	భీమేశ్వరపురాణము. (భీమఖండము.)	ఆ ౬	శ్రీనాథుఁడు	౨
59. భో.	భోజరాజీయము.	ఆ ౮	అనంతుఁడు	౩
60. మార్క.	మార్కండేయపురాణము.	ఆ. ౮	మారన.	౨
61. మై.	మైరావణచరిత్రము.	ఆ ౩.	మాదయ....... ..	౫.
62 యా.	యయాతిచరిత్రము.	ఆ ౫.	తెలగనార్యుఁడు ...	౪
63. రత్న.	రత్నపరీక్ష. (లక్షణగ్రంథము)	౧	భైరవుఁడు	౧
64. రస	రసమంజరి.	గుచ్ఛములు ౩	కోదండపతి	౫.
65 రసి.	రసికజనమనోభిరామము.	ఆ ౭	తిమ్మయ	౪
66. రా.	రామాయణము. (అచ్చ తెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికి కాండము తెలియంగవలది.)	కాం ౬	భాస్కరుఁడులోనగు వారు.	౩.
67. రా	రామాయణము ద్విపద. (అచ్చ తెనుఁగు రామాయణము	కాం. ౬.	రంగనాథుఁడు ...	౩.

	గ్రంథసంజ్ఞలు	గ్రంథముల నామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదులు.	గ్రంథకర్తల నామములు	గ్రంథకర్తల తరగతులు (అం. ౬.)
		కడనున్నట్లు దీనికిని కాండము లెఱుంగునది.)			
68.	రా, వి.	రాజవాహనవిజయము.	ఆ. ౫	కాకమాని మూర్తి	౪.
69.	రాఘ.	రాఘవపాండవీయము.	ఆ. ౪.	పింగళి సూరన్న.	౨
70.	రాజ.	రాజశేఖరవిలాసము.	ఆ. ౬	తిమ్మయ.	౪.
71.	రామా.	రామాభ్యుదయము	ఆ. ౮.	అయ్యలరాజు రామభ	౩.
72.	రుక్మాం	రుక్మాంగదచరిత్రము.	ఆ. ౫	మల్లన. ...... [ద్రుడు	౪
73	రుక్మి	రుక్మిణీపరిణయము.	ఆ. ౫	తిమ్మయ.	౪.
74.	లక్ష	లక్షణసారసంగ్రహము	ఆ. ౫.	కూచిమంచి తిమ్మయ. ...	౪
75.	లక్ష్మీ	లక్ష్మీనృసింహావతారము. (నృసింహపురాణము.)	ఆ. ౫	ఎఱ్ఱాప్రెగ్గడ.	౧.
76	వసు	వసుచరిత్రము.	ఆ. ౬	రామరాజభూషణుడు (భట్టుమూర్తి)	౩
77.	వా.	వాసిష్ఠరామాయణము.	ఆ. ౫.	సింగనార్యుడు.	౫
78.	వి, పు.	విష్ణుపురాణము.	ఆ. ౮	వెన్నెలకంటిసూరన్న ...	౩.
79.	విక్ర	విక్రమార్కచరిత్రము	ఆ. ౮.	జక్కన	౩.
80	విజ	విజయవిలాసము (సుభద్రాపరిణయము)	ఆ. ౩	చేమకూర వేంకటనాథు-[డు.	౪
81	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము. ౧. ఆ. ఆచారకాండము ౨. ప్రా. ప్రాయశ్చిత్తకాండము. ౩. వ్య. వ్యవహారకాండము.	కాం. ౩.	కేతన (అభినవదండి.) ...	౩.
82	విష్ణు	విష్ణుమాయావిలాసము. ద్విపద. ౧ పూ. పూర్వభాగము. ఆ. ౩ ౨ ఉ. ఉత్తరభాగము. ఆ ౫	భా. —	సంకంటి. నారసింహరాజు	౫
83.	వీర	వీరభద్రవిజయము.	ఆ. ౬.	బమ్మెరపోతన .. .	౨
84.	వేం.	వేంకటేశనిఘంటువు.	౬	(ఇందు గ్రంథకర్తపేరులేదు.)	౦
85	వై.	వైజయంతీవిలాసము. (విప్రనారాయణచరిత్రము)	౦	తమ్మయ.	౫
86.	శశాం	శశాంకవిజయము. (తారాశశాంకము)	ఆ. ౫.	శేషము వేంకటపతి	౫
87.	శివ.	శివయోగసారము. ఉత్తరార్ధము.	ఆ. ౪	గణపతిదేవుడు	౪
88	శుక.	శుకసప్తతి.	ఆ. ౨ (వారినవి)	కదిరీపతి	౫
89	శృం.	శృంగారరసాలవాలము.	ఆ. ౩.	ఒడ్డికవి.	౫

	గ్రంథసంకేతము	గ్రంథముల నామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదులు	గ్రంథకర్తల నామములు.	గ్రంథకర్తల తరగతులు. (అ. ఉ.)
90	శేష.	శేషధర్మము.	ఆ. ౬	శ్రీనివాసకవి.	౮.
91.	షో.	షోడశకుమారచరిత్రము.	ఆ. ౭.	ఎల్లన.............	౮.
92.	సకల.	సకలకథాసారసంగ్రహము	ఆ ౯.	రామభద్రుఁడు.	౫.
93.	సత్య	సత్యభామాసాంత్వనము.	ఆ. ౮.	కామేశ్వరుఁడు.......	౫.
94.	సమీ.	సమీరకుమారవిజయము.	ఆ. ౨	పుష్పగిరితిమ్మన........	౮.
95	సా.	సారంగధరచరిత్రము.	ఆ ౩	* చేమకూర వేంకటనాయఁ	౮.
96.	సా.	సారంగధరచరిత్రము. ద్విపద	భా. ౨.	శంభుకవి. ......[డు	౬.
97.	సాం	సాంబనిఘంటువు (నానార్థసర్గాకసర్గులు. ౮)	సర్గులు. ౮.	రంగకవి...........	౦.
98.	సురా.	సురాభాండేశ్వరము.	ఆ ౧	గట్టుప్రభు	౫.
99.	స్వా.	స్వారోచిషమనుసంభవము. (మనుచరిత్రము.)	ఆ. ౬	అల్లసాని పెద్దన.... .	౩.
100.	హంస.	హంసవింశతి.	ఆ ౫.	అయ్యలరాజు, నారాయణామాత్యుఁడు...	౫.
101.	హ, న.	హరిశ్చంద్రనలోపాఖ్యానము	ఆ. ౫	రామరాజభూషణుఁడు (భట్టుమూర్తి)	౩
102	హరి	హరివంశము. పూర్వభాగము. ఆ. ౯. ఉత్తరభాగము ఆ. ౧౦	భా. ౨	ఎఱ్ఱాప్రగ్గడ	౧
103.	హరిశ్చ	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౫	శంకరకవి...........	౮
104.	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము. ద్విపద.	భా. ౨.	గౌరన.............	౫.

(ఆ. ఆశ్వాసము. కాం. కాండము. భా. భాగము. స్కం. స్కంధము.)

నిఘంటువులయందును, లక్షణగ్రంథములయందును శైలిని కనిపట్ట ననువుగాదు గాన వానికి తరగతులు ఏర్పఱుపఁబడలేదు.

* చేమకూర వేంకటనాయఁడు విజయవిలాసరచన నైపుణ్యముఁబట్టి నాల్గవతరగతియందుఁ జేర్పఁబడెను. సారంగధరచరిత్రరచనను బట్టి అయిదవతరగతియందుఁ జేర్పఁబడవలసిన వాఁడు గానున్నాఁడు.

శబ్దరత్నాకరము

అ. ఒక యక్షరము. ఉభ. వై. అవ్య. 1. మఱియొకదాని లేమిని తెలిపెడిని, "కులప్రయుక్తమగుచున్న సనాతనధర్మమిష్టము, గ." భార. విరా. ౧, ఆ. ("గీ. ఎవ్వరికేనియుఁ గలదె ధరణియు నెల్లకులములకు, గౌరవమువారలందఱు గురువచ్చి." ఇక్కడ గురువచ్చి అనియుండుట యుక్తమని తోఁచెడి. చూ, ఎ. భార. భీష్మ. ౧, ఆ.)– 2 తనంతట అనుసర్థమును దెలిపెడి*, "ఉ. ఇమ్ముగ సర్వధర్మములు నీవయెఱుంగుదు." కళా. ౪, ఆ.–3. పొత్తిగా అనుసర్థమును దెలిపెడి*. "ఎ, గీ కులముపాడిసడపఁదలఁపఁడపతి" (తలఁపఁడె = తలఁచెనే యనుట.) భార. ఉద్యో. 3, ఆ.–సం. వి. పుం 1. విష్ణువు, 2. బ్రహ్మ, 3. శివుఁడు. (అ ఇత్యాద్యేకాక్షరశబ్దములు తెనుఁగున వ్యస్తములుగాఁ బ్రయోగింపఁబడవు. అధాము, అస్త్రము, ఇత్యాదులయందుండెడి అకారము అభావార్థకమైన నఞ్ సందు నకారము లోపింపఁగా శేషించినది) 4. కాలవికంబను నెఱిఁగి తెలిపెడి "కి వసిజల్లు దివిగ మొగను ముదావతములుఁ దోన రూపణేన యాధోరణులును." కై. ౫, ఆ.

అంకె. దే వి. 1. ప్రక్క, పార్శ్వము. "ఉ. అంతంతఁ బసివిడ్డ లడంబు మసిసిన జంకించి మిన్నంటఁ జొక్కెంచు" భో. ౬, ఆ - 2 అంకయొక్క రూపాంతరము.

అంకకాఁడు. దే విశే. (అంకము + కాఁడు.) బలముపట్టువాఁడు, బలపాటి. "గీ. ఎలమిఁ యేప్రొద్దుఁగనుగొంద నీకమరుఁడు, కలహమునకంకకాఁడయిగాలు ద్రవ్వ." అము. ౫, ఆ. (అంకశబ్దమునకు వ్యుత్పత్తియందు బలమర్థమని యెఱుఁగవలెను. ఇది యొకానొకచో శ్లేషయందు గుఱుతుగలవాఁడనునర్థమునఁ బ్రయోగింపఁబడియున్నది. "చ. హిమకరుఁడంకకాఁడు మసివెన్నుడు జాతివిరోధి." కవి. 3, ఆ)

అంకణము. వై. వి. 1 నలుదరపుచోటు*; 2. తొట్టికట్టు, కక్ష్య. (అది యిన్నియంకణములయిల్లు?)

అంకపాళి. సం. వి. ఈ. స్త్రీ. 1. కవుఁగిలి; 2 తిన్నె, 3. దాది.

అంకపొంకములు. దే. వి. బ. (అంకము + పొంకములు) 1. కోపము; 2. విరోధము. విశే. ఉగ్రము. (చూ, అంకాపొంకములు.)

అంకము. ఉభ. దే. వి. అకేతము. "ఉ. పొంకపుఁ గావ్యలక్షణముపోక దెఱుంగక దిట్టకోళ్లై, కొంకక వంకరర్థములు కూర్చి సభాస్థలిఁ బ్రౌఢులట్లుని, క్రొంకఁజరించుచు కాముకవిసంఘములల్లుల మెచ్చుకారకే, యంకమునేయవచ్చునలయయ్యలమున్నగఁ బ్రస్తుతించెదన్." పై. ౧, అం.–సం. వి. పుం. 1. అంకె; 2. ఒడి, 3. గుఱుతు; 4. చోటు; 5 తప్పు; 6. నాటకపరిచ్ఛేదము; 7. నాటకభేదము; 8. భూషణము; 9. యుద్ధము; 10. సమీపము.

అంకమ్మ. దే. వి. (అంకు + అమ్మ.) ఒక గ్రామదేవత.

అంకవిద్య. సం. వి. అ. స్త్రీ. గణితము.

అంకాపొంకములు. దే. వి. బ. (అంకము + పొంకములు.) 1. కోపము; "క. కింకరులచేతనంతట, అంకువేగంబడివినన్ వినియుండా, పొంకాలుదరికొనంగని, రంకుకపాపనవసూర్యుఁడగుదళము, 'చున్." రామా. 2, ఆ.–2. విరోధము. "శ. చిడిదవా శృంగార బీభత్సములకునంకాపొంకములు" కవిస. ౧, ఆ –విశే. ఉగ్రము (బిడ్డకు జ్వరము అంకాపొంకములుగా కాయుచున్నది.)

అంకారింపు. హిం. క్రి. ఓడదాప యెత్తిపోఁకల.

అంకించు. ఉభ. దే. అ. క్రి. "క. ఉల్లసిల్లు. పంకజాక్షుఁడంది మంచిపంబు సంకుచేసి పొంకంబుసనంకించుచు." వసు ౪, ఆ –స. క్రి. 1 అడించు, కోపించు, "ఎ, గీ. ...దమంకింప వైష్ణవికరముఁబట్టి, ... తరము సనిన." కై ౫, ఆ.–2. త్రిప్పు, "సెమ్మెగమద్దమంకించి" పరవ ౫, ఆ "ఘన గదాదండమంకించి." కై ౩, ఆ –3 అపహరించు. "క. నంగ లంచబడ్డవారే, ముంకించురు కెడఁగాఢ్యమర్థము నమ్మల్." క్రీడా. ౩, ఆ.-సం. స్తుతించు. "వ అని మఱియు సముచితసంభావనంబుల సంకించుచున్న ..." భాగ. ౮, స్కం.

అంకితము సం. విశే. (అ. ఆ. అ.) 1 ఎంచబడినది, 2. గుఱుతు వేయఁబడినది (పుంలింగమై అకారాంతమైనప్పుడు మహార్థమందు అంకితుఁడు అనియు ఆకారాంతమైనప్పుడు అంకిత యనియు రూపములు. స్త్రీ తక్కినచోట్లను తెలియునది.)

అంకియ. వై. వి. 1. ఒకటిమొదలగు సంఖ్యలను తెలుపురేఖ, 2 వశము*. (చూ, అంకె.)

అంకియము. దే. వి ఎద్దు మొదలగువానిపై యొక పార్శ్వపు భాగము.

అంకిలి. దే. వి. 1. కలఁత; "క. ...నియూఅడిలఁగఁబలికిన, విని యంకిలిలేనిచిత్తవృత్తిగలుగుచుం, గనయేన్ను..." భార. ఉద్యో 3, ఆ - 2. అడ్డగింత, అడ్డి, "ఎ, గీ మహీధరముసేయు నంకిలియానులయున." కాశీ. 3, ఆ –3. ఆపద "క. ...ములుగలిగిన, యింకొక్కయగాధనదిని డిసంబాలున్, నంకోచింపకు సుమీ, యంకిలిఁబాపులకు నివయస్థ్యఁ..." ... నా. ౧, ఆ.

అంకిలిపడు. దే. అ క్రి. అడ్డపడు. "క. దైవకమై, యంకిలి పడియే పనులు, ..." భో. ౬, ఆ.

అంకిలిపెట్టు. దే. స. క్రి. అడ్డగించు. "వాఁ, దాయగాత్తి నన్ను నిట నంకిలిపెట్టినయప్పు." రా మం, కాం.

అంకిళ్లు. దే. వి. బ. (అంకిలి + కిళ్లు.) దవుడక్రిందికిళ్లు.

అంకు. దే. వి. అంకమ్మ గ్రామదేవత.

అంకుటము. సం. వి. అ. పుం. గడియప్రాకెడిపడి వంకర యినుపకడ్డి, బంచెకోల.

అంకుఁడు. దే. వి. దేవుఁడు. (నా. వియ్యంకుఁడు.)

అంకురము. సం. వి. అ. పుం. 1. మొలక; 2. నీళ్లు; 3. నెత్తురు, 4. వెంట్రుక.

అంకురించు. సం. అ. క్రి. మొలచు, మొలకెత్తు.

అంకురితము. సం. విణ. (అ. అ. అ.) మొలకెత్తినది.

అంకుశము. సం. వి. అ. పుం, న. ఏనుగులనదలించుటకు కొనయందు బొడిచెడియాయుధము, అంకుసము.

అంకుసంబుమాద్రి. దృ. వి. మూలానక్షత్రము.

అంకుసము. వై. వి. అంకుశము.

అంకూరము. సం వి అ. పుం. అంకురము, మొలక.

అంకె. వై. 1. ఒకటిమొదలగు సంఖ్యలను దెలుపుట్టిన రేఖ, అంకము, 2. వశము*. "ఉ. అంగనసమ్మూరుడు తనయంకెకుగాని మహాబలాఢ్యుఁడై, ధంకుడమాను [illegible] దలపెట్టు" భాస్కరశతకము.

అంకెగొను. దృ. స. క్రి. (అంకె+కొను) కప్పకొను "గీ. మబ్బు, లదరి స్రాలిక్కానిరవి మధ్యమంకెగొనఁగ, చక్కఁవదకుదిరిందు శకొక్కకంటి." రా, వి [illegible], అ

అంకెన. దే. వి. ఒకానొక ఫలవృక్షము.

అంకెము. దే వి. ఎద్దు మొదలగువానిపై యొకపార్శ్వపు భారము.

అంకెవన్నియ. దృ వి (అంకము+వన్నియ.) గుఱ్ఱము నెక్కుట కిరు ప్రక్కలనమర్చిన యినపమెట్టు. (అంక శబ్దమున కిక్కడ పార్శ్వము మాత్రమర్థము) ". గోమేధికంబులఁ గొమరొందఁ గ్రాలంబు వజ్రాలమేలంకెవన్నియలును." ఉ, రా 2, అ. (చూ అంకవన్నె)

అంకోలము. సం వి. అ. పుం. ఊడుగు చెట్టు. (చూ, అంకోడము.)

అంక్యము. సం వి. అ. పుం కరక్కాయవంటి మృదంగము విణ. ఎంచఁదగినది.

అంగ. దే. వి. కాలుచాఁచిపెట్టిన యడుగు

అంగజ సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు. ఇ. వ. ము. నెత్తురు పుం 1. మదము, 2. పెంట్రుక. విణ దేహముఁబుట్టినది. (యువకాంతమైనప్పుడు అంగజము అని రూపము ఉపలక్షణముగా నుండును.)

అంగజాఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు, 2. మన్మథుఁడు.

అంగజాల. దే. వి రాజునాసపుకావలివాఁడు, సొవిదల్లుఁడు. "వ. పాదపాదమని సొవిదల్లులు హస్తపల్లవంబులు పట్టి తిరిచి సప్పంకజాక్షికంకణక్వణత్కారంబుగాఁ గంకెలుగుదిరిచి యిచ్చి కొని విరటకుటిల భ్రుకుటి నటన భీషణ ఫాల లకల్లోలంబుగఁ గటికినగళ్ళునగి కన్నలనిప్పులురుల పలుంగరంబునేసిన అంగజాలలు కాలుకాలఁ జెనఁచుకొని దాఁపకట్టు వడంగూలిన." కాశీ. ౬, అ.

అంగడి. దే. వి 1. వలువసరకులుంచుకొనియమ్ముచోటు, అంగడము, 2. ఉపాలలో నగుండు రుపని చేయుచోటు "మ. [illegible] న్నారి తెలుంగునందనకెవన్నావేకమిన్నంగడిన్." చంద్రా. ౪, ఆ.—3. కొలువుకూటము, సభ, "క. భవసజగదయునుభిగాం, శివమున నటఁబోయునంగడికిఁబోంచాంగ, దివిచిరాసివచ్చు నెడ." భాగ. ఉద్యో ౪, అ.—4. గ్రామములుచేరి వ్యవహారము చేయుచోటు, రచ్చ "గీ. గ్రామకార్యంబు దీర్పనంగడికివచ్చి." పాండు 3, అ. 5. న్యాయాధిపతి న్యాయముపలికించుచోటు, దివానము. "ఉ. అంగడి ముందుమాడలున నప్పుగదంపుక వానిపైఁబడుడ." విజ్ఞా. ప్రా, కాం

అంగణము. సం. వి. అ. న. అజిరము, ముంగిలి.

అంగద. ఉభ. దే. వి. 1. అంకిలి, "ద. అనుగునియుక్కంగుందు కనుసంగదమిఱంగిన." రా అర, కాం ౨, ఆ.–2. ఆపద, "ద్వి. అంగరు [illegible] రాజ్యమునందునవిచి, యంగదలేని సౌఖ్యములొందుమీ" రా. కిష్కిం, కాం.–3. ఉత్సాహము. "ఉ [illegible] అంగదఁదత్పదయంతరము హాముర నైషధశీలివాలికిన్, గ్రాంగనగంటపైఁగొడుపు వ్రాలుటయున్న మునాఁటనుండియున్, గంగరము గరంబు గనుసంబున ఖానసేయ శ్రీరియూ, ముంగళఁకార్యసిద్ధులయి మధ్యముకాకముగన్ మహీపతుల్." వై. 3, అ 4. ఉపద్రవము. "గీ అకుదోఁటలు నగ్గాడి యనఁటితోఁట, లరిమల్లడిగొనఁ [illegible] క్కి యుల్లికంద, పసుపుఁగొటలు జంగడకసపు బీళ్లు; చెఱకుఁదోఁటలు పండినచేలు విర్చె. "క ఓరాయఁడియాయంగద, కోరువలేకిటకువచ్చె [illegible] ల్లినియు." సలా. ౨, అ 5. కోపము, "క. [illegible] యన్నమినవాడు బట్టుకొని యంగదపుత్రు [illegible] మిం గి." సం "అపాత్యపేక్షీపదిప [illegible] త్రంకోపనమన్వితః." భార. ఉద్యో. ౧ అ 6. దుఃఖము. "ద. పాలకవాంపు చేసిన కఁ బూసఁగుబాల నటఁచమనేలతో, యగ్గలికంజేల్లుహాసుబడి యంగదతోఁచఁ చందమునయుఁ, [illegible] లంపుగ దిక్కుకుం మొగ్గఁ [illegible] గోయికోనమబ్బు [illegible] నకం, బులపగఁగ మ్రొగ్గి మ్రొగి పాఱపడిన సురగాముఁ పంపునన్" వ. కిష్కిం, కాం.—సం. ఆ. స్త్రీ. దక్షిణదిక్కునందలి [illegible] సం. [illegible] [illegible] భా [illegible].

అంగట్టము దే వి. (అంగము+పట్టము.) పావడ [illegible] విరించాభోగ ధనకోంతుకమునకుఁ యంగపట్టువులు రంగవలన, శకకాంతమునిఖితకాజావాలఁగ." పావ. ౨, అ. (దీని అర్థము పావడయని అర్థము [illegible] గుండె రూముగానున్నది;

అంగముఁడు. సం. వి [illegible] ఒకానొకకోతి

అంగన సం. వి ఆ. స్త్రీ. 1 ఆఁడుది, 2. ఉత్తరదిక్కు ఏనుఁగు [illegible] దేవుఁడు అ న. ము. 1 పొడ, 2 ముంగిలి.

అంగిపిల్ల. దే వి. (అంగము+పిల్ల.) అంగపడుములు మొలవ కటకి [illegible] డెలంగావిములపిల్ల.

అంగముచ్చము దే. వి (అంగము మచ్చము.) ఆదిమానము [illegible] ఫ్లానము.

అంగమర్దుఁడు. సం. వి. అ. పుం. కాళ్లుపిసికెడువాఁడు, సంవాహకుఁడు.

అంగము. ఉభ. దే. వి. 1. అందము, (చూ, అంగు.) 2. విధము. "[illegible] గము బాళి వాటపడిన మంగము." వి. ౧, అ. (దీని వ్యుత్పత్తి యుండ అంగ్యవర్గలోపము అంగదటము ఇత్యాదులు)—సం. వి. 1. అవయవము. 2. ఉపాయము, 3. దేహము, 4 [illegible] అప్రధానము పుం. ఒకానొకదేశము. విణ. 1, అవయవముగలది, 2. సమపించినది (చతురంగములు=రథము, గజము, తురగము, పదాతి.—పంచాంగములు=ఉపాయము, సహాయము, దేశకాలవిభజనము, అపదుకుఁ ప్రతిక్రియ, కార్యసిద్ధి.—పంచాంగములు=తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము—షడంగములు=శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము.—సప్తాంగములు=స్వామి, అమాత్యుఁడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము. (ఇవి ప్రకృతులనియుఁజెప్పఁబడును.)—అష్టాంగములు=యమము, నియమము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధ్యానము, ధారణ మననము, సమాధి.)

అంగిమొల. దే. వి. (అంగము మొల.) వస్త్రహీనమైన మొల. (ఇక్కడ అంగశబ్దమునకు వస్త్రలక్షణయని యూహింపఁబడెను.)

అంగిమొలవేల్పు. దే. వి. కుక్కుంటి, శివుడు.

అంగిరకా. హిం. వి. పైన ధరించు రొక్కాయి.

అంగరాగము. సం. వి. అ. పుం. చందనాది లభ్యాంగ.

అంగరుహము. సం. వి. అ. న. రోమము, కె రుక్మ.

అంగరేకు. వై. వి. రొక్కాయి. "పాటకవస్త్రంబులంగరేకులు ... " షో. 3, అ.

అంగిరొల్లెలు. దే. ఏ. బ. భక్ష్యవిశేషము. పాంక. ౧, అ.

అంగలారుచే. దే. అ. క్రి. 1. దుఃఖించు; 2. ప్రీతిచేయుట. (రూ, అంగలార్చు. "ఉ. ఆ, ... వాడువాలభగాని కని గండ్రనియంగలార్చుచుండ," అను. 3, అ.)

అంగలారుపు. దే. వి. దుఃఖము (రూ, అంగలార్పు.)

అంగవస్త్రము. సం. వి. అ. న. ఉత్తరీయము.

అంగపించు. దే. అ. క్రి. ఉప్పొంగు "ఎ, గీ. సింగిరిలయం దాటింపనంగవించు, సరిది" వై. 2, అ.–స. క్రి. అంగీక రించు. "2. ఈశ్వరాతపద్మునితనికి క్రమమున నిమతపద్మములంగి కింపంజాలు" వై. ౫, అ. (అంగలించు అని కొన్ని ప్రతులయం దున్నది. ఆ పాఠము యతికి విరుద్ధము. అకారనకారములకు మైత్రి ప్రశస్తముకాదు. చింతనీయము.)

అంగహారము. సం. వి. అ. పుం. అవయవములుకదల్క.

తామసము. ఉభ. దే. వి. ఆలస్యము. "ఉ. నాథుడుపద్మభామనిజనాథునకిల్లను నేలతామసం, బిలుభాధినాయకమహీరుహాముం జాలించిలోకసం, భావితమైననీవలుకువంతముపెల్లమదీయగేహాళి, శీవనవాటివేడుకదలిర్పఁగనిల్పుముజీవితేశ్వరా." పా. ౪, ఆ—సం. అ పుం. పాము. విశే. తమోగుణముగలది.

తామసి. సం. వి. ఈ. స్త్రీ. 1. చీఁకటి, 2. పార్వతి.

తామసించు. దే. అ. క్రి. ఆలస్యముచేయు. "గీ. చెల్లదొక్కింతయునుదామసింపనిచట." జై. 3, ఆ.

తామసుఁడు. సం. విశే. (అ. ఈ. అ) 1. తమోగుణముగలవాఁడు; 2 దుష్టుఁడు

తామిస్రము. సం. వి. అ. న. 1. చీఁకటి; 2. చీఁకటిమయమయిన నరకము.

తామేలు. దే. వి. తాఁబేలుయొక్కరూపాంతరము. (చూ. ఇంచు.)

తామ్రకుట్టకుఁడు. సం వి అ పుం. రాగిపనివాఁడు, కాల్పికుఁడు

తామ్రచూడము. సం. వి అ పుం. 1. కోడి; 2. అభినయ హస్తవిశేషము.

తామ్రపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకయేఱు; 2. దక్షిణదిక్కునందుండెడు ఆఁడేనుఁగు

తామ్రము. సం. వి. అ. న. రాగి. పుం. ఎఱుపు. విశే. ఎఱ్ఱనిది.

తామ్రాక్షము. సం. వి. అ. పుం. కోయిల. విశే. ఎఱ్ఱనికన్నులు గలది.

తాయము. దే. వి. అరుదగువస్తువు.

తాయి. వై. వి. తల్లి*. "సీ. కన్నబిడ్డలతేవఁగాంచితిమలఁ బ్రోవ బంగారుతాయిమారంగళాయి." పాంచా. ౧, ఆ.

తాయెతు. ద్వి. వి. తాయెత్తుయొక్కరూపాంతరము. "ఎ, గీ. ఇత్తుగామేల్పసిండితాయెతులుమొల్ల, విరిసరుల్దట్టముఁగఁజుట్టివేసి సటి, యోరసిగమీఁదఁదైదెంగులుచిఁటి, నట్టిబురుసారుమాల్ పోయలిబిటుదసర." రసి. ౧, ఆ.

తాయెత్తు. ద్వి. వి. (తాయి+ఎత్తు.) తల్లి బిడ్డలకుఁగట్టెడు రక్షాబంధము.

తార. ఉభ. దే. వి. సుషిరవాద్యవిశేషము. సం. అ. స్త్రీ. 1. బృహస్పతిభార్య; 2. వాలిభార్య అ. స్త్రీ. అ. న. పు. 1. కనుగ్రుడ్డు; 2. నక్షత్రము.

తారక. సం వి. అ. స్త్రీ. అ. న. పు. 1 కంటి నల్లగ్రుడ్డు, 2. నక్షత్రము. అ. న. పు. కన్ను.

తారకజిత్తు. సం. వి. త్. పుం. తారకాసురుని జయించినవాఁడు, కుమారస్వామి.

తారకాణ. దే. వి. దృష్టాంతము. (రూ. తారకాణము.)

తారకాణించు. దే. స. క్రి. 1. దృష్టాంతపఱచు; 2. నిరూపించు. "గీ. అనఘులకులార నన్నుఁజక్రాంగిరించుట, మనిచి తారకాణించంగఁగనుకనిట్టి, కల్లనాపల్లగోరంతగలిగెనేని, యాజ్ఞకే నర్హుఁడనుబామీయనియమమునుడును." శా. ౨, ఆ.

తారకుఁడు. సం. వి. అ. పుం. 1. మాలిమిగాఁడు; 2. ఒకా

తారణ. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.) విణ. తరింపఁజేయునది.

తారతమ్యము. సం. వి. అ. న. తరతమభావము, న్యూనాధిక్యము.

తారము. ఉభ. దే. వి. నాలుగుకాళులజాగెము. "సీ. అమరశైలముఁజిన్నమంతగాఁదలపోసియాకాశతలముఁదార మెత్తఁజేసి." కా. ౫, ఆ.—సం. అ. న. వెండి. పుం. 1. వృత్తఁగడిగినముత్తెము; 2. ముత్తెముప్రతిఁగడుగుట. విణ. గట్టి. (మ్రోఁత.)

తారసము. దే. వి. 1. సమీపము; 2. తప్పాటు. "క. తరిరి నుభయబలములుఁ దారసమునఁబోరునెడ." జై. ౫, ఆ.—విణ. సమీపించినది. "చ. కటకవరంబుపోరుకలఁగఁగారమునింల్ వెరచీర వంచినఁగా, దటుకునరాజామోమెదుటఁ దారసమైన." పాం. ౫, ఆ.

తారసించు. దే. అ. క్రి. తారసిల్లు.

తారసిల్లు. దే. అ. క్రి. సమీపించు; 2. వ్యాపించు. (రూ. తారసిలు. సమీపించుటకు.—"ఉ. అత్తఱిరెండుసేనలుభయంబునఁ దారసిలెంగడంకమై, సుత్తరడమీగార్జవములొండొకటిఁగవడిఁదాఁకి నోయనఁగా." కళా. ౮, ఆ.—వ్యాపించుటకు.—"సీ. తనకరారు గరుచుల్ఘనతలతొడుఁదారసిలినవక్షికనయావరులనింప." ఉ. రా. ౧, ఆ.)

తారాడు. దే. అ. క్రి. (తారి+ఆడు.) 1. తిరుగులాడు; 2. తిరాడు. "మ. అలవిర్జన్యుఁడుకోశిపాత్రములగుంపాడించు చోమేఘమం, దలపుఁగామద్దెలగ్రుంగలేవసుమరుజ్ఝర్ధంగికుందర్పినె, త్తలికొసేలకుప్రాలుచుఁగా వెగయుచుందారాడుచత్తెల్లబి, ల్లులుఁ గెంగుచ్చులునయ్యెధారలుసుదల్లాలేంద్రగోపంబులుఁగా." అను. ౪, ఆ. చూ. తూఁగాడు.

తారాపథము. సం. వి. అ. పుం. ఆకాశము, మిన్ను.

తారాపీఁట. దృ. వి. ఎద్దువెన్నుమీఁదవేయుడుపీట.

తారి. వై. వి. అటాడించెడు సూత్రధారి*.

తారీఖు. హిం. వి. ఆంగ్లేయమాసములో దినము.

తారు. దే. అ. క్రి. 1. సంచరించు; "సీ. కానలోఁదారుమృగంబులకైవడిఁగైకొనియసమాస్త్రకర్తకలన." రాఘు. ౧, ఆ.—2. పోవు, "అతనిజీవరేఖ సొదాకునిలోలెనెప్పటికిఁదారెడిసో." వా. ౨, ఆ.—3. కదియు. "సీ. ఏవిధంగముఁగన్న నెలుఁగులిచ్చుచుపారకునునైకతంబులఁగూడిఁదారు." పాం. ౩, ఆ.

తారుకొను. దే. స. క్రి. కదియు. (ప్రే. తారుకొలుపు. చూ. తార్కొను.)

తారుచు. దే. ప్రే. తారఁజేయు, కదియించు. (రూ. తార్చు.)

తారుపు. దే. వి. 1. తార్పుట; 2. బరణి. (రూ. తార్పు.)

తారుణ్యము. సం. వి. అ. న. యౌవనము, జవ్వనము.

తారేయుఁడు. సం. వి. అ. పుం. 1. అంగదుఁడు; 2. బుధుఁడు

తార్కాణ. దే. వి. తారకాణయొక్క రూపాంతరము. "నీకిచ్చినదేవివాక్యములనేఁ దార్కాణగానామత్సమలకాబింటిగదమ్మ." ప్రభా. ౩, ఆ. (రూ. తార్కాణము)

తార్కాణించు. దే. స. క్రి. తారకాణించుయొక్క రూపాంతరము. (దృష్టాంతపఱచుటకు.—"వ. తనతలంపుయథార్థంబగుట తార్కాణించె." ప్రభా. ౪, ఆ.)

తార్కికుఁడు. సం. వి. అ. పుం. తర్కశాస్త్రము తెలిసినవాఁడు.

తార్కొను. దే. స. క్రి. తారుకొనుయొక్క రూపాంతరము. (ప్రే. తార్కొలుపు. "తదీయమూర్తివిధవధ్యానంబుగావించిచిత్తము సర్వాంగవిమర్శనక్రియలకుఁ దార్కొల్పి." భాగ. ౪, స్కం.)

తార్క్ష్యుఁడు. సం. వి. అ. పుం. 1. గరుత్మంతుఁడు; 2. అనూరుఁడు.

తార్పు. దే. వి. తారుపుయొక్క రూపాంతరము. (బరణికి.—"గీ. కలువచెలిదొంగరాయిడికలుగునింక, ననుచుమనుమనువ్వద్దినిలన వికాస, ధనమునిచినీటనిడురాగికార్పుఁబోలెఁ, బడిమఁబడమటి కడలిలోఁబద్మహితుఁడు." రామా. ౨, ఆ.)

తార్పులాడు. దే. అ. క్రి. (తార్పులు+ఆడు.) (పెంపుడు పొట్టేలు కోడి మొదలగునవి) జగడమాడు. "గొఱ్ఱెపోతులఁగా దిడఁగుగఁదార్పులాడఁగనుచిట్టు." భల్లా. ౩, ఆ.

తార్యము. సం. విణ. (అ. అ. అ.) తరింపఁదగినది.

తాలు. దే. అ. క్రి. 1 అడఁగు; "కలభప్రకరంబుమహీరుహంబుపైఁదాలుతెలంగునేపు." ఉ, హరి. ౩, ఆ.—2. మఱుఁగుపడు. "సీ. వడనేర్పలేదాయెననుచురాయంచకుఁ దడవయ్యె ననుచుఁదాఁదాలెనొకతె." య. ౫, ఆ.

తాలుమాలు. దే. వి. క్రమము తప్పుట, వ్యత్యాసము. విణ. క్రమముతప్పినది, వ్యత్యస్తము.

తాలుమాలువడు. దృ. అ. క్రి. (తాలుమాలు+పడు.) వ్యత్యస్తమగు.

తాలకి. సం. వి. ఈ. స్త్రీ. తాటికల్లు.

తాలధ్వజుఁడు. సం. వి. అ. పుం. 1. బలరాముఁడు. 2. భీష్ముఁడు.

తాలపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. మురయనెడు గ్రంథద్రవ్యము?.

తాలము. సం. వి. అ. న. హరిదళము. పుం. చాఁపఁబడినది పొటన వ్రేలి నడిమివ్రేలి నడిమికొలఁత.

తాలాంకుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

తాలి. ఉభ. దే. వి. మంగళసూత్రము. "తాలిబంధంబుగట్టిన మొదల్." పాండు. ౪, ఆ.—సం. ఈ. స్త్రీ. నేలయుసిరిక?.

తాలించు. దే. స. క్రి. (కూరమొదలగువాని) తిరుగఁబోయు.

తాలింపు. దే. వి. 1. తిరుగఁబోఁత; "వ. తాలింపులకమ్మని కంపు." కాశీ. ౨, ఆ.—2. తాలించినకూర. "మ. తిరుగువారాధనమిల్లావర్పిభరనీదేవావ్యయశ్రేష్ఠుఁడా; హరికర్పింపఁజేయునపుడు నంబులగుకాయన్నంబులుఁగాసేతులుఁగా, వరుగుల్ చేరులుపప్పులప్పుడములుఁగా దాలింపులుఁగా యూరముల్, పరమాన్నంబులుఁ దెట్టుపెట్టిన భుజింపఁగాదల్లికాడంఢ్రికఁగా." పాండు. ౨, ఆ. (చూ. అరగింపు.)

తాలిక. దే. వి. మెలిక. "సీ. నడినెత్తిమట్టిపాలిడితాలికలొనర్చి కదలఁగాల్పినగొప్ప జడలద్రిండు." శుక. ౨, ఆ.

తాలిబొట్టు. దృ. వి. మంగళసూత్రపుబొట్టు.

తాలిమి. దే. వి. 1. క్షమ; 2. ధైర్యము. "క. పడఁతియుట్టుప్రాణము, విడిచిటఁబెట్టుకొని నేడుప్రియుఁబోయె, వృడుబతిఁబలుకయించుక, తనక్రుంచుము మాకుఁగాను దాలిమిఁ దగఁగా." కళా. ౭, ఆ.

తాలిమికత్తె. దృ. విణ. క్షమావంతురాలు.

తాలిమికాఁడు. దే. విణ. క్షమావంతుఁడు.

తాలీశ. సం. వి. అ. స్త్రీ. నేలయుసిరిక?.

తాలీసపత్త్రము. సం. వి. అ. న. 1. తాళిసపత్త్రి; 2. నేలయుసిరిక.

తాలు. దే. వి. ఎన్నుతోడి ఎండిపోయినపైరు.

తాలుచు. దే. స. క్రి. 1. ధరించు; 2. (నూలు) పిరిపెట్టు; 3. తిరికలుచేయు; 4. దారములోనగువానిపేను; 5. పిండిలోనగువానియందు మెలికలులోనగువానిని చేతితో కట్టియిచ్చు. (రూ. తాల్చు. తిరికలుచేయుటకు.—"సీ. అనుపమవెన్నెలఁ దాల్చి తునిచిసేవలుచేసి వెన్నెలపాలనుజాన్పొనర్చి." య. ౨, అ.—దారములోనగువానిని పేనుటకు.—"గీ. ఎనఁగుసంతానధరమున నిట్టునట్టుఁ, బొరలుకయ్యాగతంబునఁబుత్రవ్రేఁగోఁడి, తిప్పరుదిర పోసలంబునదివ్యయిత్తుఁ జిత్తజాతుండువత్తిఁ దాల్చినవిధమున." ఉ, హరి. ౫, అ.)

తాలువు. సం. వి. ఉ. న. దవుడ, కాకుదము.

తాలూకా. హిం. వి. జిల్లాలో నొకభాగము.

తాల్మి. దే. వి. తాలిమియొక్క రూపాంతరము.

తావకాల్లు. దే. వి. బ. (తావలము+కాల్లు) తలమెత్తువాఁడు కాల్లుంచుకొనుటకు నమర్చినపట్టెలు. (తావకోల్లు. అని కొంద ఱందురు)

తావకీనము. సం. విశ. (అ ఆ అ.) నీది, త్వదీయము.

తావడము. దే. వి. రుద్రాక్షలులోనగునవి గ్రుచ్చినహారము. "ముత్తియంబులఁ దావడముల్ గ్రుచ్చి చినవిధంబున." నై. ౮, ఆ.

తావరము. వై. విశ. స్థిరమైనది.

తావలము. దే. వి. 1. స్థానము; "సీ. తావలంబైయుర్వ నేర్పడు కల్పపాదపకామధేనుచింతామణులకు." పు. ౧, ఆ. "ఉ. వానిని యింక నేమియునిరాకరణోవిధిలేకపోతయుత్, దావలమెద్ది." (ఇక్కడ స్థానమనఁగా అవకాశమని యర్థము.) కళా. ౬, అ.— 2. ఆధారము. "క. క్రమమున శిష్టాచార, క్రమమెఱుఁగఁగ ధర్మమునకుఁ గడువాటంబై విమలంబగుచిత్తమున, తత్వమునుసహింపయును దనకుఁ దావలములగుచ్." భార. అర. ౫, అ.

తావళము. దే. వి. తావడముయొక్క రూపాంతరము. "మ. చైత్రుండిచ్చు బిరుసాదటక్ట్యలనుత్యాలతో, వళముల్ వోలెఁ దగుం జగుల్గఁగలికావారమ్ములిరమ్ములన్." చంద్ర.

తావి. దే. వి. పరిమళము.

తావిగట్టు. త్వ. వి. మలయపర్వతము. "తావిగట్టుకడ నంద్రము లోపలిదివి." య. ౨, అ. (ఇట్లు తావిగుబ్బలి మొ.)

తావినూనె. దే. వి. తావిగలనూనె, అత్తరు.

తావిమోపరి. దే. వి. గాలి, గంధవహుఁడు.

తావివిలుకాఁడు. దే. వి. మన్మథుఁడు.

తావు. దే. వి. తావలము, స్థానము, గేహము.

తావుకొను. దే. అ. క్రి. నెలకొను, నిలుచు. "ఉ. ఇద్దరన్, దానుసహించియుం జగతిఁ దావుకొనన్ మెయిఁ బ్రాణమర్థునా." భార. శా. ౧, అ.

తావేలువేయుట. హిం. క్రి. పోల్చిచూచుట, సంప్రతించుట.

తాహతు. హిం. వి. శక్తి, బలము.

తాళకము. సం. వి. అ. న. 1. పర్వతధాతువిశేషము; 2. హరితాళము; 3. తొగరిమన్ను; 4. చిన్నబీగము.

తాళగించు. వై. అ. క్రి. తాళమువేయు. "గీ. ఓర్తుకతాళమిడ తిండ నోర్తునమద, గీతిఁ బరిరించుఁదాళగించుటోర్తు, మధుర మదిరారసోల్లాసమత్తయగుచు, నాడెనొక్క తెలితొంగి హారి గతుల." రసి. ౨, అ.

తాళగిరి. వై. వి. తాళమువేయువాఁడు.

తాళపత్త్రము. సం. వి. అ. న. 1. తాటాకు, 2. చెవాకు.

తాళము. ఉభ. దే. వి. మల్లబంధవిశేషము. "క. పెలుచునుతాళం బిడుదిఁ, దలఁచియనున్నగాక ధరణీతలముఁగరపులం, బులసప్పిం చెవాఁడ, క్కాలునాక్రఁగవిడిచిమెలఁగుకుంతి మతుఁడుగా" భార. విరా. ౨, అ.—సం. అ. న. బీగము. పుం. 1. పాడునపుడు చేతులతో చఱచెడి చఱపు, 2. తాటిచెట్టు, 3. పదుఁజా; 4. పాడునపుడు జరగదు కాలపరిమాణము; 5. తాళమువేసెడు కంచువాద్యము.

తాళమూలిక. సం. వి. అ. స్త్రీ. నేలతాడి.

తాళవృంతము. సం. వి. అ. న. విసనకఱ్ఱ, వ్యజనము.

తాళి. ఉభ. దే. వి. 1. పతకము, "వ. హృదయసదనుండిగుమద నసకిఁబోదముభిధస్వరసంబురుచిరవక్షస్స్థలంబున దోఁచిన విధంబున నీలంపుతాళికముకుసంఘటించు" చంద్ర.—౪. హారవిశేషము. "మ. రఘురామపాదమునగ్రీవఁబో, యనినైజా ర్యపుఁదాళిగ్గానికదియఁగ్రీవసుంచెన్ గ్రపన్." ఉ, రా. ౫, అ. (రూ. తాళీ.)—సం. ఉ. స్త్రీ. శ్రీతాళముచెట్టు.

తాళించు. దే. స. క్రి. పోదమూడునపుడు క్రిందవేయుటకు పాచికలను కలకుంచమని యిటునటు త్రిప్పు. "వ. తాళించు పాచికలపోలిక." ఉ, హరి. 3, అ.

తాళిక. దే. వి. ఓర్పు, క్షమ. విశ. తాలినది, క్షమము.

తాళిసపత్తిరి. వై. వి. ఒకానొకమందుదినుసు. (రూ. తాళిసపత్త్రి)

తాళీ. దే. వి. తాళియొక్క రూపాంతరము. (హారవిశేషమునకు.—"సీ. పులుఁగురావచ్చుబల్ చిలుకతాళీయొక్కమదతి పేరుకమును గుదురుపఱప." రసి. ౧, అ. "ఎ, గీ. గొలుసులుం గడియలు మురుగులును బతకములు సదాళులుసేవకంబులును." అచ్చ. సుం. కాం.)

తాళీకుఁడు. దే. విశ. కార్యమును ముగించువాఁడు

తాళు. దే. అ. క్రి. 1. తాళికయగు; (అది నాకంటికి తాళియుండలేదు. ఆ సొమ్ము నూఱు రూపాయలు తాళును.) 2. సహించు "ద్వి. కరుణ, దాళిపోచుటయుచితమైయుండు." రా. కిష్కిం.; కాం.—3. విదానించు. (నీవు రెండు దినములు తాళిరా.)

తాళుకొను. దే. అ. క్రి. తాళు. (స్వార్థమున కొను.)

తి.

తింట. దే. వి. తినుట, భుజించుట. "తరల. కులగురుండు వసిష్ఠుఁ డంతవిభుకు శుభంబులుదింటలో, వలనొలింగె." భాగ. ౯, స్కం.

తిండి. దే. వి. 1. భోజనము; 2. ఆహారము. "సీ. ఉపవాసములఁ దద్దయునుగ్రతింపక మేనుతిండిచేఁ బోషించుచుండెనేని." నై. 3, ఆ.

తిండికత్తియ. త్వ. విశ. మిక్కిలి తినునట్టి స్వభావముగలది, భక్షకురాలు. (రూ. తిండికత్తె.)

తిండికాఁడు. దే. విశ. మిక్కిలి తినునట్టి స్వభావముగలవాఁడు, భక్షకుఁడు.

తిండిపోతు. దే. విశే. తిండిగాఁడు, తిండికత్తె.

తిండీఁడు. దే. విశే. (తిండి + ఈఁడు.) తిండిగాఁడు.

తింత్రిణి. సం. వి. ఈ. స్త్రీ. చింతచెట్టు. (రూ. తింతిడి.)

తింత్రిణీకము. సం. వి. అ. న. చింతపండు. (రూ. తింతిడీకము.)

తిందుకము. సం. వి. అ. పుం. తుమ్మికి.

తికమక. దే. వి. 1 కలత, "చ. తికమకగాఁగఁజేసిఁకలదిక్కుల నార్పటిసేయుపారమే, యికము లంజెల్లికొటికలుకూడుచునొక్క వరాహమేగె." పా. ౧, అ.–2. తొట్రుపాటు, (చూ. తికమ గొను.)–3 అంగములయొక్క అపస్వ్థితి. "ఎ, కి. ఉదరపిండ కొడవలిబుజము తోడఁ, దవడ విన్యతో దిధరణిఁ ద్రెళ్లి, తికిరేక లేకతిమ గుదువంక." భాగ ౬, స్క.౦.

తికమకగొను. దే అ. క్రి. (తికమక + కొను.) తొట్రుపడు "క. ఒకమొకటిదిడిలు, తికమకగొనిదైకులల్లకీలికలుకా జకపకగవకపట్టి, లుకలుకఁదరువెత్తికోడిరాఁగొనధీతిలా." భాగ ౬, స్క౦–8 (అగములయొక్క) అపస్వ్థీనగను పొందు. (చూ. తికమక)

తికమకలాడు. దే. అ క్రి. (తికమకలు : ఆడు.) 1 తొట్రు పడు. (చూ. తికమకగొను)–2. (అంగములయొక్క) అపస్వ్థీనతను పొందు. (చూ. తికమక.)

తిక్క. దే. వి. పిచ్చి, ఉన్మాదము. (త్రిక్కయొక్క రూపాంతరము.)

తిక్కగొను. దే. అ. క్రి. (తిక్క + కొను. పెత్తిత్తు.)

తిక్కటమక్కట. దే. వి. కలత, క్షోభము.

తిక్కడి. దే వి. నూలువడికెడు చిప్పకదురు.

తిక్కణిక. సం వి అ స్త్రీ. ఇటికపగడము.

తిక. సం వి. అ. స్త్రీ కటుకరోహిణికి అ. న. ము. చేఁదిపొట్లి. పుం. చేఁదు. విశే. చేఁదైనది.

తికశాకము సం. వి. అ. పుం. 1. ఉలిమిరికి, 2. వేంద్రకి

తిగ. వై. న. మూడు, త్రికము

తిగకంటి. వ్యు వి. (తిగ + కన్ను.) శివుఁడు, త్ర్యంబకుఁడు "సీ. పగలంటికడవాడుతిగకంటిమిూకిమినికడిరంపునిమువాలుజడ లసరం." ఆశ్వ. అ, కాం.

తిగనంచే. ద్వ్య న. వాలుగు, పతుమ్మముు.

తిగియు. దే. స క్రి. తివియు, ఆకర్షించు.

తిగుచే. దే న. క్రి.——వై.——"క. ప్రాకోపేగను చటులగతి, కిరిలలందిగుచునట్లునివయమువిధ్యుకా, తీకోపలనంభృతియో గాతిశయుఁడుగాఁకవానిసంచితచరితా." భార, శాం. ౫, అ.

తిగ్మము. సం. వి. అ. న. వేఁడిమి. విశే. వేఁడిమికలది

తిట్ట. దే. వి రాశి. "మ. తెలలంతికులఁగాఘ్నలకాదనుపులకా ధాత్రి స్థలికా దెక్కటితి, ట్లలుగావించి." భార. ద్రో. ౫, అ ("సీ. అవ్వరేపడంగియన్నిసేనలుభీమ, రథముపొంతికాదిగరొంద్రతనవి, నోదిద్దెంపయర్జునఁడు ధనుర్బాణవ, దీపమూర్తిమనుచుఁదిట్టబుతిక." (ఇక్కడ తిట్ట అనఁగా బలములు తిట్ట అని యిందుంగునది.) భార విరా. ౫, అ.)

తిట్టాట. దే. వి. తిట్టాడుట. "క. తిట్టాటలంపుమ్రుచ్చిమి, యిట్టి వివాదములచోటపెద్దరికైదికా, నెట్టనసాక్షిగఁగొనఁజను, దట్టియుడక సాక్షిసుగుణములరయరుపెద్దల్." విజ్ఞా. వక్షి, కాం

తిట్టాడు. దే. స. క్రి. (తిట్టు + ఆడు.) తిట్టు. (స్వార్థము ఆడు.) (చూ. తిట్టాట.)

తిట్టు. దే. స. క్రి. 1. శపించు; "ఉ. అవిధికుండుఁనంతటన వ్వడునిత్యమజూచుకోమణి, గ్రీష్మునిపేరుదోఁచె మదికిఁగా కంధర యేఁకదేశపు, మ్యావకునంబుచేసకనిపాతనియన్నను త చెట్లుగా, దైవతజానితిట్టినవిధంబుమనంబుకఁబాతెనంతటకా కవా. క, అ.–2. నిందించు. చుట్టంబులుంతెలుయుండిట్టెర. భార. ఉద్యో. 3, అ –వి. 1. శాపము; "సీ అతండు, తపస్వియత్నద వ్వమునకుచందనమొనర్చి, తపసితిట్టుసఁబ్లకమయ్యెఁదక్షణంబ. పాండు. ౫, అ.–2. నింద. "ఎ, సీ. జగము, రేతఁదిట్టు పడునట్లుచేసిపోయితేల." భార. ఉద్యో. ౧, అ.

తిట్టుపడు. వ్యు. అ. క్రి. (తిట్టు + పడు.) నిందింపఁబడు.

తిట్టువాటు. వ్యు. వి. (తిట్టుపడుట.) నింద. "ద్వి. అ గోల్పడిపోయియక్కటామగుడ, దేలేఁడితండనతిట్టువాటునవ వెఱతెచ్చితిఁగానివెలఁదిరొన్నాళ్ల." రా. యు, కాం.

తిడిమ్మి. దే. వి. రథముపాటునప్పటి మ్రోఁతయందగు ధ్వన్యనుకరణము. (రూ. తిమిడి.) "క. పాదర్పలకునింగిచాలని, కదక బలెఁబదమిఁడిఁదిటంబడునెమ్మల్, పిడుగులు ద్రవ్వఁగఁపెడతెఁ దిడిమిఁతిడిములు పెలంగఁదేఱులువాఱకా." రామా. ౨, అ.

తితఉవు. సం. వి. ఉ. పుం., న. జల్లెడ.

తితిక్ష. సం. వి. అ స్త్రీ. శాంతి, ఓర్పు.

తితిక్షువు. సం. విశే. ఉ. క్షమించునట్టి స్వభావముగలవాఁడు ఓర్పరి.

తిత్తి. వై. వి. 1. ఒలిచిఁకొలిమియూఁదుటకు అనువుగా నేర్పఱచి మేఁకతోలు; (కొలిమితిత్తి.) 2. మృగములతోలు*; "వ. వాఁడ లకు కత్తులందిత్తులొలిచి." పా. క, అ.–3. ఒలిచినతిపోయిన కేర్పఱచినతోలు*. (తిత్తిపోయుము.) 4. ఒలిచిపొగాయిక్కా పోతలకు అనువుగానేర్పఱచిన మేఁకతోలు*; (పొగాయితిత్తి 5. తోలుసంచి*. (కత్తులతిత్తి) 6. సంచి*. (వక్కలతిత్తి.

తిత్తికాఁడు వై విశే. తిత్తిపోయువాఁడు.

తిత్తిరి. సం. వి. ఇ. పుం. కిఱుపిట్ట.

తిథి. సం. వి. ఇ. పుం. స్త్రీ. 1. పాడ్యమిలోనగునది, (శు పక్షము మొదలునుండి క్రమముగా ఐదేసి తిథులు నంద, భద్ర జయ, రిక్త, పూర్ణయను నామములు కలిగియుండును.) 2. ఏ దినము.

తినాసము. వై వి. నెమి, తినికముకి.

తినికము సం. వి. అ. తినాసముకి

తిను. దే. స. క్రి. భుజించు.

తినుకు. దే. అ. క్రి. ముక్కుముక్కు విక్కించు. వి. ముక్కుముక్కు విక్కించుట.

తిన్న. దే. విశే. 1. మనోజ్ఞము; "సీ. కస్తూరికాతిలకంబుసెన్నొ సిపై దిన్నగాఁ గొనకోట దిద్దిదిద్ది" శేవ. క, అ.–2. యుక్తము "అధరకట్టితిన్నగాయానువారు." పాండు. ౨, అ.–3. స మము, "ద్వి. కన్నులు తెలవకగ్రసమాధియీవి, తిన్ననౌకంబ వేలదివ్యతరములు, తపముగావించె." విష్ణు. పూ. 3, అ. 4. ఋజువు; (నీవు ఈ దారిని తిన్నగాపొమ్ము ఊరు అగపడును. 5. సామ్యము. "క. నావలుకఁదొట్టి యాగ్రహా, దీపితుఁడగుచు డిగిమదికిఁదిన్నఁదనముఁ, నాపాదింపుముదలఁను, గోమము ర్యంబువిధుపుగుణతన్నిధి." భార. సౌ. ౧, అ.

తిన్నన. దే. వి. 1 మనోజ్ఞత; 2. యుక్త; 3. స్వస్థత; 4. సాఫల్యత, 5. ఋజుభావము. (విశేషణముగా "తిన్నని యొల్లు." పాండు. 3, ఆ. "తిన్ననియుపాయము." భార. విరా. ౨, ఆ. మొ. చూ. తిన్న, అలకన.)

తిన్నియ. దే వి తిన్నె. "సీ. తిన్నియలలితముత్తియపు ముగ్గులు వెట్టి పసిఁడిగోడలఁ గంబములఁ బ్రాసి." అచ్చ. అ, కాం.

తిన్నె. దే. వి. అరుగు, వేదిక, (తిన్నియయొక్క రూపాంతరము.)

తిప్పఁగట్టు. దే. అ. క్రి. వ్యాపించు. "ద్వి. కాటుకవర్ణంపు ఘనాళిదర్శయులు, కోటచెక్కులఁ దిప్పఁగట్టఁగను." విష్ణు. ౪. ౪, ఆ.

తిప్ప. వై. వి. 1. చిన్నకొండ*; 2. కొండ*; "తిప్పలిడారుం ద్రిప్పనికేరుగా." య. ౨, ఆ.—3. దిబ్బ*. "బలుమ్రంపులు నంటికప్పరపుఁదిప్పల్." వసు. ౧, ఆ.

తిప్పకాయ. దే. విశే. ఆకాయ.

తిప్పఁతీగ. దే. వి గుడూచి*.

తిప్పత్రిమ్మరి. దృ. వి. కోఁతి, అగచరము. "గీ. తిప్పత్రిమ్మరి వాడల్లఁదిపరిప్రోక్షము." అచ్చ. కిష్కిం. కాం.

తిప్పతెల్లు. దృ. వి. ఇక్షుకము*.

తిబిరి. దే. వి. మాటుపాటు. (వాఁడు ఈ పనిలో కొంచెము తిబిరి చేసినాఁడు.) విశే. అల్పము. "సీ. మత్స్యోదరశుక్తియు మూళ్ళపెన్నె అకఁగుట్టినయోటితిబిరిదండెయును మెఱయ." ఆము. ౬, ఆ.

తిబ్బి. దే. వి. ముందటికి కట్టుపోనిచ్చుచు వెనుకకు మరలించి మరలించికట్టెడు గట్టికట్టు. (దీనికి డిబ్బియనికూడ వాడుకకలదు.)

తిమి. సం. వి. ఇ. పుం. నూఱుయోజనముల పొడుగుగలచేప.

తిమింగిలము. సం. వి. అ. పుం. తిమిని మ్రింగెడుచేప.

తిమితము. సం. విశే. (అ. ఆ. అ.) ఆర్ద్రము, తడిసినది.

తిమిరము. సం. వి. అ. న. 1. చీఁకటి; 2. నేత్రరోగవిశేషము.

తిమిరి. దే. వి. తిమ్మిరియొక్క రూపాంతరము.

తిమిరిమీను. దృ. వి. ఒకదినుసుచేప.

తిమురు. దే. అ. క్రి. 1. తప్పరపడు; "క. రమణీజనంబుకల్యా,

[illegible]

యుల్లఁదీర్చికమ ప్రియ, తమ్ముఁదగురాజస్తమింపఁదతిఁగోవివచ్చెన్, దిమురునఁ జండప్రభుఁడని, కుముదంబులుమోముమోడ్చికుముదము లయ్యెన్." రసి. ౫, ఆ.

తిమురుకొను. దే. అ. క్రి. అగ్రహముతో పెనఁగులాడి వదలించుకొను. (నేను పట్టితిని వాఁడు తిమురుకొనిపోయినాఁడు.)

తిమ్మ. దే విశే స్వస్థము. (చూ. తిమ్మవడు.)

తిమ్మఁడు దే. వి. (తిరుమల+ఁడు.) కోఁతి, వానరము.

తిమ్మదియ్యము. దే. వి. (తిమ్మ+తియ్యము.) రత్యకృప్తి.

తిమ్మన. దే. వి. స్వస్థత. (చూ. తిమ్మవడు, అలకన.)

తిమ్మనము. వై. వి. మజ్జిగపులుసు.

తిమ్మప్పఁడు. దృ వి (తిరుమల+అప్పఁడు.) వెంకటేశ్వరస్వామి. "కొండమీఁదితిమ్మప్పనివంటికొడుకు పతియయ్యెటయయ్యె నను." గా. వి. ౧, ఆ. (చూ తిమ్మప్ప.)

తిమ్మవడు. దృ. అ క్రి. (తిమ్మ+పడు.) స్వస్థపడు, సేదదేఱు. "ద్వి. ఇనవంశమణితమ్ముఁడును దానఁ బడలికల్ దీఱఁ గూర్చుండిరి తిమ్మ వడియు, బలమెల్ల." రామా. ౮, ఆ.

తిమ్మిరి. దే. వి. స్పర్శమువిడియుని వ్యాధివిశేషము.

తిమ్ము. దే. స. క్రి. దీవించు. (నేను వానిని తిట్టలేదు, తిమ్మలేదు.) (దీనికి ప్రత్యేక ప్రయోగములేదు.)

తియ్య. దే విశే. మధురము. ("సీ. తమతియ్యపలుకులు మ్రుమ్మదరాగాంబుధిఁదవరారుమవ్వంపుఁదరఁగలనఁగ. (ఇక్కడ మధురము అనఁగా వినఁదగినది అని యర్థము.) లక్ష్మీ. ౧, ఆ. "సీ. కలికి పల్లులతియ్యకప్పురంపుఁబలుకులుపొలఁతితూపులనిల్చిపొదలు మెఱపులు." (ఇక్కడ మధురమనఁగా వాసనగలది అని యర్థము.) చంద్ర.)

తియ్యఁబోఁడి. దే. వి. (తియ్య+పోఁడి.) 1. చెఱుకువలెమనోజ్ఞాంగములు గలది; "శా. ద్రోవదగా, తియ్యంబోఁడివరింపఁగా వసుధకేఁజూమనాదిత్యులౌ." పాంచా 3, ఆ.—2. ఆఁడుది. (చూ. అలరుఁబోఁడి.)

తియ్యకంద. మి. వి. కసరులేనికంద*.

తియ్యగూర. దృ. వి (తియ్య+కూర) పులుసుచేరని కమ్మకూర. "క. చేరుచుఁదియ్యకూరలుఁ బచ్చడులు బజ్జులు." కాశీ. ౭, ఆ.

తియ్యదానిమ్మ. దృ. వి. తియ్యనివిత్తులుగల దానిమ్మ*.

తియ్యన. దే. వి. తియ్యఁదనము, మాధుర్యము. (విశేషణముగా తియ్యనిపలుకులు మొ. చూ. అలకన.)

తియ్యనిమ్మ. దే. వి. కమ్మనిమ్మ, శర్కరాంకము*.

తియ్యమామిడి. దే. వి. సహకారము*.

తియ్యము. దే. వి. 1. ప్రియవచనము, సాంత్వనము, "తియ్యములేనిదాగమును." హ. హరి. ౫, ఆ.—2. ప్రియము. "గీ. నా మనికి, దెలపనేలపలుకుఁ దియ్యములు." భార. అశ. ౬, ఆ.

తియ్యమునగ. దృ. వి. ఎఱ్ఱమునగ, మధుశిగ్రువు*.

తియ్యమ్రాను. దే. వి. చెఱకు, ఇక్షువు*.

[illegible]

[illegible] వై. అ. క్రి. [illegible]

...ను. "క. గరుడునిడిగ్గి ... దిరపడిదారకుంబనిచి దిరలపాటుగఁదిరనెక్కె." హ. హరి. 3, ఆ.

తిరము. వై. విశే. స్థిరము. "క. అతిగరిమనసేఁదాల్చిన, నతిగరిమన గెంత్రధిరుఁడైనంతఁడేఁ, యరిదిరమైనన్నడుగుల, యరిదిరమై కాభిలాషలగున్నవతులకున్." హ. హరి ౪, ఆ.

తిరశ్చీనము. సం. విశే. (అ. ఆ. అ.) అడ్డముగాఁ బోవునది.

తిరస్కరించు. సం. స. క్రి. అనాదరముచేయు, తెగడు.

తిరస్కరిణి. సం. వి. ఈ. స్త్రీ. తెరచీర, ప్రతిసీర.

తిరస్కారము. సం. వి. అ. పుం. అనాదరము, తెగడిక.

తిరస్కృతము. సం. విశే. (అ. ఆ. అ.) తిరస్కరింపఁబడినది, తెగడఁబడినది.

తిరస్క్రియ. సం. వి. ఆ. స్త్రీ. తిరస్కారము.

తిరస్సు. త. వి. సప్తాంగములలో నొకటి, రాష్ట్రము.

తిరి. దే. వి. 1. జట; "ఉ. ఉలుపుమంబుకర్పూరపొంపూతిరివేసిన పట్టుచీరలే, యాచిరుప్లైనవల్కలము లీరనమిష్టమునో ల్గభోగమే." ఉ, రా. 3, ఆ.—2. మడి. "నిర్ఘనాథులతిరుఁ బయ్యె." కవిక. ర, ఆ.

తిరిక. దే. వి. మెలిక.

తిరిగివచ్చు. దే. అ. క్రి. ప్రదక్షిణముసు. "గీ. తంత్రిపనుపున నందఱుధరణియెల్లఁ, దిరిగిరాఁ బ్రవిష్ట." హరి. పూ. ౫, అ.—స. క్రి. పరివేష్టించు. "క. కనియక్కులానలం, బునపురుఁబు తనువిరూపములుడిగిజనా, ర్దనుఁదిరిగివచ్చిగొలువఁగఁ, గనువిచ్చె నతండునియమగతిపెల్లుటయుఁన్." ఉ, హరి. ౫, ఆ.

తిరితీపులాడు. దే అ. క్రి. (తిరితీపులు+ఆడు.) పెనఁగులా డు. "ద్వి. తిట్టివారుకుదానుఁదిరితీపులాడి." హరిశ్చ. ౫, ఖా.

తిరిపగాఁడు. దే వి. (తిరిపము+కాఁడు.) భిక్షకుఁడు.

తిరిపగొట్టు. దే. విశే. (తిరిపము+గొట్టు.) విరక్తుఁడుగాక భిక్ష మెత్తువాఁడు.

తిరిపము. దే. వి. భిక్షము. "క. సరినెలఁతలెన్నియేనియుఁ, దిరు ఫలధనమునుగడించి తెచ్చుగావఁగనో, గరళాక్షియుక్కదాసరి, తిరిపపుబాఁపనికిపలదితిరుగఁటకుసే." పర. 3, ఆ.—విశే. భిక్షు కుఁడు. "సీ. కడఁదిరిపంబనైగాంతయునీభృకుటీశంబులందెల్లఁదిరిగి తిరిగి." కవిక. ౫, ఆ. (వృత్తియందు మువర్ణలోపము. "ఎ, గీ. తిరిపలోగిఁదగునెదేశ్వఁడునఁగ." శిర. ౧, ఆ. మొ.)

తిరిపరి. దే. విశే. (తిరిపము+అరి.) తిరిపగాఁడు. "క. ఇదిధర్మం బకులీనుల, కిదివిధిమాతాపితృప్రహీనులకవాహా, యిదిట్టడతిరి పరులకు, నెదిరిందకునెఱుఁగకునికికేలామాటల్." కాశీ. 2, ఆ.

తిరియు. దే. స. క్రి. భిక్షమెత్తు, భిక్షించు. "బంధులురాజాదేశ్రు లుగాదిరియుదురింక." సం "హతపుత్రాకుశోచామిగాంధారీం పితరంచతే, భిక్షుకావిచరిష్యతోచంతౌ పృథివీమిమామ్." భార. శా. ౧, ఆ.

తిరివడు. ద్వి. అ క్రి. (తిరి+పడు.) కలఁతపడు.

తిరివెట్టు. దే. స. క్రి. (తిరి+పెట్టు.) కలఁతపఱచు. "పనటతిరి వెట్టఁగా." భార. స్త్రీ. ౫, ఆ.

తిరిటము. సం. వి. అ. న. కిరీటము. పుం. లొద్దుగుచె.

తిరు. దే. విశే. శ్రీప్రదము. (తిరునామము, తిరుమేను మొ.)

తిరుఁడు. వై. విశే. స్థిరుఁడు.

తిరికాపు. దే. వి. భగవంతునియొక్క అలంకారము. "వ. రంగ నాయకునికమూరాధకులుతదారాధనంబునకువచ్చి తిరుకాపులుపుచ్చి క్రమంబునంబంధపాత్రవిమర్శనంబుసేయుచు." పర. 3, ఆ.

తిరుకోలను. దే. వి. పుష్కరిణి. "క. తిరుకోలనునాయిరోల యుఁ, జెలువుమడుపు." హంస. ర, ఆ.

తిరుగఁబడు. ద్వి. అ. క్రి. (తిరుగన్+పడు.) 1. ఎదిరించు, (వాఁడు వాఁడు తిరుగఁబడ్డాఁడు.) 2. తిరుగు; "క. కడుసంభ్రమ ముఁదిరుగం, బడియెదరిదియెఁడుదెలఁగుపండువు." హరి. పూ. 2, ఆ.—3. మరలు; "గీ. దానివినియుసనపుడువాధామకుండు, తిరుగఁబడనిమతంబుతోధీరవృత్తిఁ, బల్లెల్లను." భార.ఉద్యో.ర, ఆ.—4. విపరీతము. "క. ఏవిధిమభవమునుకుభవ, మైపెనదుఃభ వమునుభవమైతిరుగఁబడుఁన్." ఒక్కి.ర,ఆ. (శాబ్దమునందు.)

తిరుగఁబోఁత. త. వి. తిరుగఁబోయుట, తొలింపు. "క. క్రొం బోగపుఁగూరవగతిరు, గంబోఁతల." రా. వి. 3, ఆ.

తిరుగఁబోయు. దే. అ. క్రి. (తిరుగన్+పోయు.) తొలించు.

తిరుగడ. ద్వి. వి. (తిరుగు+గడ.) మలపెట్టినగొట్టము.

తిరుగలి. దే. వి. (తిరుగు+కలు.) 1. పిండిమొదలైనవి విసరెడు శిలాయంత్రము, ఘరట్టము; 2. (తిరుగు+కలి.) భ్రమము. "క. అనిగతదళంశంబున, వివిపించినఁ గుంభి తాను విశవినను మన్, గనుతిరుగలిగాగానతి, మునపెట్టినచోటలేక మతి యుండరి గన్." భో. ౫, ఆ. (ఈ యర్థమునందు 'కలి' భావార్థమునందు వచ్చిన ప్రత్యయము.

తిరుగాడు. దే. అ. క్రి. (తిరుగు+అడు.) తిరుగు, సంచరించు. "అనిలువరాట్పుతుంమతిరుగాడెదుసేవలతోడ." హై ర, ఆ. (రూ. తిరుగులాడు.)

తిరుగు. దే. అ. క్రి. 1. సంచరించు; "సీ. శివగణములితో సేవానికొర్యంబుమెచ్చుకతిరిగెదుమేటులార." ఉ. హరి. ౬, ఆ.—2. పరిభ్రమించు; "నేలదిద్దిరందిరిగె." భార. అర. ర, ఆ.—3. వెనుకకుమరలు; "క. మతులునమరమునఁదిరుగక, మృతు లైనధ్రతికిఁజనిరమేలిమియక్క, నతిఁదలఁచివరముక్షత్ర, రితమని యమ్మునికవఁ బ్రతియాకలుగున్." భార. అశ్ర. ౧, ఆ.—4. మరలవచ్చు. "వ. తృతీయంబైనదావ్రరయుగంబు తిరుగు నమయంబున." భాగ. ౧, స్కం. (వానికి వయసుతిరిగినది.)—స. క్రి. పరివేష్టించు. "క. చుట్టంబులుఁజెలులుందఱుఁ, జుట్టుఁ దిరిగియుండ." హై. ౫, ఆ.—౫. తిరుగుట. "క. తలుచుచ్చు ట్టులుదిరిగినఁ, దలపోయఁగనోరిలోనిదయకదియున్న, జ్ఞలనేతిరు గుటతిరిగినఁ, గలుగదుగతివిష్ణుసేవఁగానించుకయున్." పాండు ర, ఆ.

తిరుగుఁబోతు. దే. విశే. (తిరుగు+పోతు.) తిరుగునట్టి స్వభా వముగలవాఁడు, తిరుగునట్టి స్వభావముగలది.

తిరుగుడు. దే. వి. 1. తిరుగుట, భ్రమణము; 2. మొలుపాటు; (అందులో ఒక తిరుగుడు ఉన్నది చూచినారా.) 3. మలు; 4. చక్రము. "ఎ, గీ. సరకుసేయదుతిరుగుళ్లఁజోమపిలుఁడు." హంస. ర, ఆ.

తిరుగుడుచీల. దే. వి. తిరుగుడుపొక్కలుగలచీల, మల.

తిరుగుడుత్రాడు. దే. వి. పశువులనుబట్టెడుసాధనవిశేషము. "ద్వి. తిరుగుడుత్రాళ్లనుదెలఁగొప్పఁగట్టి." పర. 3, ఖా.

తిరుగుడునొక్కు. దే. వి. తిరుగుడు, మల.

తిరుగుడుపడు. ద్వి. అ. క్రి. పరిభ్రమించు.

తిరుగుడుపాటు. ద్వి. వి. తిరుగుడుపడుట. "నాకమువెగ్గలం బునఁదిరుగుడుపాటుఁజెప్పిన." నిర్వ. 3, ఆ.

తిరుగుడుబిల్ల. దే. వి. స్త్రీల శిరోభూషణవిశేషము.

తిరుగుదల. దే. వి. మరలుట, నివర్తనము.

తిరుగుమొగము. ద్వి. విశే. 1. అభిముఖము; (వ్యాధికొంచెము తిరుగుమొగముగానున్నది.) 2. విముఖము. "గీ. ఉచితవేదుష్యము కలయుర్వురగవతులు, నిమ్నవిలవాలినులేప్పటిమిన్నులన్ని, పథిక సంకేతములుఁబలేరితిరిగియరిగి, తిరుగుమొగమైనదిక్కులతెరువులిడిరి." పాండు. ౫, ఆ.

తిరుగువాఱు. దే. స. క్రి. (తిరుగు+పాఱు.) పరివేష్టించు. "ఎ, గీ. నరభసంబునవాళ్లఁదిరుగువాఱి." పంచ. నా. ౧, ఆ.

తిరుచిన్నము. ద్వి. వి. చిన్నగాళె.

తిరుచూర్ణము. మి. వి. పసుపులోసున్నముచేర్చి చేసి వైష్ణవులు నామమునడుమఁబెట్టుకొను పొడి. "ధవళోర్ధ్వపుండ్రములయందుఁగ నడుమ దిరుచూర్ణమొప్ప." పర. 3, అ.

తిరుచే. దే. స. క్రి. తిరుగుమయొక్క రూపాంతరము.

తిరునాళ్ల. దే. వి. ఉత్సవము. "తెప్పతిరునాళ్లగా." అము. ౨, అ.

తిరునీఱు. దే. వి. శైవులు నొసట నుంచుకొనెడు గోమయపిండ భస్మము.

తిరుపగూడ. దే. వి. (తిరు + గూడ) వైష్ణవులు తిరుమణిపెట్టె మొదలైనవి యుంచి చంకను దగిలించుకొనెడు తాటాకుబుట్ట "ఒకచంకఁదిరుపగూడ." పాంచా. ౧, అ. (ఇది తామరపాకు వంటిది)

తిరుపతి. దే. వి. విష్ణుక్షేత్రము "గీ. వినుము తల్లి నూటయెనిమిదితిరుపతు, లందు నెన్న వేంకటాచలంబు, రంగధామము రుగిరింబు నన్న తిరుగాంచు, గ్రహములందు శశియుఁ బ్రియుఁబోలె." పర ౪, అ.

తిరుపు. దే. వి. తిరుగుట. (చూ. తిరుపులుగట్టు. ఇది విఱుపు వంటిది)

తిరుపులుగట్టు. దే. అ. క్రి. (తిరుపులు + కట్టు.) వ్యాపించు. "ఉ. మరువిరిదూపుపూపుపవమానపునాయరపుచూపునారెలన్, దిరుపులుగట్టు." పంచ. వేం. ౪, అ.

తిరుమజ్జనము. మి. వి. భగవంతుని యభిషేకము. "తనుఁబ్రత్యహమున్ దిరుమజ్జనంపుసేవనలరఁజేయువాని." పర 3, అ.

తిరుమణి. ద్వ. వి. (తిరు + మన్ను.) వైష్ణవులు నొసటనుంచుకొనెడు ధవళమృత్తిక. "క. నడుమున్కమోవఁదీర్చిన, కడుఁదోరపుఁదిరుమణియును గావిపలువ్రున్, వ్రేడఁగంఠంబునఁదిరుమణి, పడములుధరియించివైష్ణవపువేషమునన్." పర. 3, అ.

తిరుమణిపడము. మి. వి. తామరపూసలదండ (చూ. తిరుమణి)

తిరుమన్ను. ద్వ. వి. తిరుమణి "ఎ, గీ పరెతిరుమన్నదిదరుకంపుట్టుచూపు." అము. ౬, అ.

తిరుమల. ద్వ. వి. వేంకటాచలము. "క. ధరఁగలతిరుపతులొక్కెడ, వరుసగొనిముకుందమూర్తివర్గమునటఁడ, చ్చెరువుగనుతించెనెడ నెడఁ, దిరుమలదేవరనుదిరిగితిరిగిపొగడుచున్." పర. ౨, అ.

తిరుమాళిగ. ద్వ. వి. (వైష్ణవపరిభాషయందు) గృహము. "క. జనవాయకుఁడంతటనతి, వినతయుఁదిరుమాళిగలకు వేంచెసెదరో, యని శ్లాఘించుచువైష్ణవ, జనులన్ బిడ్డాలిపించనియెజలకంబునకున్." పర. 3, అ.

తిరుముడి. దే. వి. వైష్ణవుఁడు. "గీ. అట్లుపెండ్లియాడి యాత్మపురికినేగి, మామయిచ్చినటిమాటపట్టు, తప్పకనుదినంబుఁ దనిపె వైష్ణవతతి, క్రమనభీష్టభోజనములచేత. క. అనుదినమువేయ తిరుముడి, కినిమృష్టాన్నముల నారగింపులిడకయా, యనఘుడయిం పడుచునున్నగఁ, దనవనితయుఁ దానునెట్టి తాత్పర్యంబో." పర ౪, అ.

తిరువడికోల. దే. వి. దాసరివాని దీపస్తంభము. "వ. కేరంపుఁదిరువడికోలల రంధ్రగోళంబుల" అము. ౪, అ.

తిరువరంగములు. దే. వి. బ. శాలిధాన్యవిశేషము.

తిరువారాధనము. మి. వి. (తిరు + ఆరాధనము.) (వైష్ణవపరిభాషయందు) దేవతార్చన. (చూ. తాలింపు.)

తిరువు. దే. అ. క్రి. స. క్రి. వి. తిరుగుమయొక్క రూపాంతరము.

తిరోధానము. సం. వి. అ. న. మఱుఁగుపాటు.

తిరోభావము. సం. వి. అ. పుం. మఱుఁగుపడుట.

తిరోహితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మఱుఁగుపడినవాఁడు.

తిర్గు. ద్వ. అ. క్రి. స. క్రి. వి. తిరుగుమయొక్క రూపాంతరము. (చూ. దిరదిర)

తిర్యక్కు. సం. విశే. (చ. స. చ.) అడ్డముగాఁబోవునది.

తిలికి. దే. వి. మత్స్యవిశేషము.

తిట్టి. దే. వి. ఱెక్కల తాటియాకులతోఁగల్లిన మగ్గ్యమగవారి పాదరక్షవిశేషము. (చూ. అడ్డాకొడము)

తిట్టిగొట్టు. దే. విశే. (చూ.) తిరిపగాటు.

తిలకము. సం. వి. అ. న. 1. సౌవర్చలమనెడియుప్పు; 2. కనుబొమల నడిమి ప్రక్కనుఁడెడు ఎఱ్ఱనిచూర్ణము, బొట్టు (అగుకొండటు.) పుం, న బొట్టు. పుం. 1. నల్లగుఱ్ఱము, 2. పుట్టుమచ్చ, 3. బొట్టుగుచెట్టు, (దీనికి దోహదక్రియ వీక్షణము.) 4. పాట్లపూవు. విశే. శ్రేష్ఠము.

తిలకాలకము. సం. వి. అ. పుం. పుట్టుమచ్చ.

తిలకించు. దే. అ. క్రి. 1. ప్రకాశించు; "వ. మరుచిరపానపాత్రమున సుందరిచూక్కతిలకింపడుచుఁ, దురుఁడు ప్రకటితొంగకముతోఁదిలకించెదదానవాఁబుజ, మృగీశవికాసవైభవము పాంపులదంతవర్ణముచ్చికింపఁగ, చ్చెరఁజనుదెంచిపట్టునడిచేడ్పదభిశతడంబుదాడ్వనన్." లక్ష్మి. 3, అ.—2. ప్రసన్నత నొందు. "క. అరిలకుమొక్కరక్కటి, క్రొత్తదులందఱకుఁ బ్రియముగానలునిగడుఁగా, నతఁడుఁ దిలకించె." హరి. ఉ. ౪, అ. "తిలకించిచూడడుతిలకతరుడ." విక్ర. ౧, అ.—స. క్రి. చూచు. "క. పొనఁగన్, బలుకఁగనేర్చుగదాయని, చిలుకందిలకించిప్రియముచిలుకఁబలికెన్." విక్ర. 2, అ. (ఈ యర్థము ఆధునికుల ప్రయోగమునందు కానఁబడదు.)

తిలఘాతుకుఁడు. సం. వి. అ. పుం. గాండ్లవాఁడు.

తిలతండులన్యాయము. సం. వి. అ. పుం. నువ్వులును, బియ్యమును గలసినవిధము.

తిలతండులము. సం. వి. అ. న, ఆలింగనవిశేషము.

తిలపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. న. పుం. రక్తచందనము.

తిలపేజము. సం. వి. అ. పుం. పొల్లునువ్వులు (రూ. తిలపింజము.)

తిలయంత్రము. సం. వి. అ. న. గానుఁగ.

తిలలు. సం. వి. అ. పుం. బ. నువ్వులు. (ఇది సంస్కృతముగ, నిత్యబహువచనాంతముకాదు.)

తిలిత్సము. సం. వి. అ. పుం. కొండచిలువ. (రూ. తిలిత్సము.)

తిల్యము. సం. విశే. (అ. ఆ. అ.) తిలలుపండునది. (పొలము.)

తిల్వము. సం. వి. అ. పుం. లొద్దుగు, లోధ్రముచెట్టు.

తివ. వై. న. తిగయొక్క రూపాంతరము. "క. తివిరికరవాలుసేకొని, అవలవలెనఁగంగనత్తైఅవపైఁబనుచోఁ, దివజదలరేయిద్రిమ్మరి, పుల్కఁబోఁడియొక్కర్తునెయ్యమునసద్దంబై." అశ్వ. ౯, ౫౦.

తివాసి. వై. న. మేలైన చిత్రాసనము. "వ. విరిలోగడందువాతెగల పేడుతయాడియంకనంబులోఁ బఱచినరత్నకంబళీని బాగగుమూరెపుటంపుగద్దియన్, వలలుమెఱుంగుబంగరపువన్నెలగాబరు పాతివాసిపై, ధరణిలోఁ నదించెఁబతిరుక్కతలాదలఁదివాలూను

చుఁడా." భా, రా. ౬, ఆ. (చూ. తివాసీ.) ("తగడ. గొప్పలకు చొక్కట్లనిచేకొంటిమి వెక్కాటితిప్పాకలు, చెప్పఁజూపఁగరాదుమక్కువసీమకుఁగుణకారితివాసులు." కు. ౧, ఆ. ఈ ప్రయోగముచేత తకారాంతముగాను నేర్పడుచున్నది.)

తివిరియు. దే. స. క్రి. తిగియుయొక్కరూపాంతరము. (చూ. అలవి.)

తివుచు. దే. స. క్రి. తిగుచుయొక్కరూపాంతరము. "క. రవిసృజియించినవర్ణము, రవియనుగుడఁగిరణతతులఁ దనమంతయుఁదాఁ, దివుచును." భార. శాం. ౬, ఆ.

తివుట. దే. వి. కోరిక. "తాళలచేయుచుఁ లందివురులూరఁగ." పారి. ౩. ౭ ఆ.

తివురు. యు. దే. స. క్రి. కోరు "గీ. వీమికారణమునఁ నింద్రు ఖాండవమగ్ని, దీవుఁడట్లుకాల్పఁదివిరె." సం "కిమర్థంభగవానగ్నిఃఖాండవందగ్ధుమిచ్ఛతి" భార. ఆది. ౮, ఆ.—౭. అ. క్రి. 1. తత్తరపడు*, "క. తివిరియభోజ్యంబగుమా, సవరూంసము తోడభోజనముపెట్టినవాఁడతు." భార. ఆది. ౭, ఆ.—2. కుతూహలపడు*, "క తివిరిమతజన్మమెన్నం, దవునొకొదేవరునికరుణనుచుసనవప, ల్లవకోమలాంగియంబిక, ధవరేక్షణవిమలకియన తెలకునను న్నా" భార అది ౮, ఆ.—3. యత్నించు*, "సీ. తివిరిసరస్వతీతీరంబునందు నిశ్చింతుఁడైనవసువు ప్పఁజేయుచున్న, యాదధీచిఁదకుఁదరిగివేఁడుండు." భార. అర 3, ఆ.—4. మోఁగు*, "దేవదుందుభిమ్రాతింబుదివిరె" భా. ఉద్యో ౪, ఆ.—5. కోపపడు*. "తివిరితిత్తిక్రుల్లధూతనివహములు." పారిజ. 3, ఆ. (కడపటి యర్థమునకు ఆ ప్రయోగ మొక్కటే కానఁబడుచున్నది.)

తిష్యఫల. సం. వి. ఆ. స్త్రీ ఉసిరికీ.

తిష్యము. సం. వి. అ. పుం. 1. పుష్యనక్షత్రము; 2. పుష్యమాసము; 3. కలియుగము.

తీ.

తీ. వై. వ. వృత్తియందు తిగశబ్దమునకగు ఆదేశము. (తీఁగ.)

తీంట్రము. దే. వి. తీఁట, దురద, కండూయ.

తీండ్ర. దే. వి. 1. ప్రకాశము; (చూ. తీండ్రించు.)—2. వేఁడిమి; "గీ. అతివఘ్రాణందుభీతిఁదదక్షకాలఁ, దండియుతడందు నిరుమడితీండ్రఁదోఁప, మింటిపైనుండకాదనియొంటిపైఁ, దెమ్ము గొంటినటంచుఁదగఁజివ్వవెడలు" అను. ౫, ఆ.—3. తేజము; "ఎ, గీ. అరుణకిరణసహస్రభద్రగంబు, వసుధమానంబుపై నెక్కనిగమతక్క, తీండ్రఁబుంకెత్తుకోదండుతండ్రిఁబోలి, వరవధామంబునకుఁబోవుపథమునందు." పాండు. 3, ఆ.—4. యుక్తి, చొరవ "నా మదిఁగాదిండ్రల్‌గల్గినవారికెకరణిసేనఁగాబిద్యరాసుందునే." పాన్ఫ. ౫, ఆ. "సీ. మురఖుబింతులుపాఁగిసుధమథనప్పువాఁద్రాతతీండ్రఁదేఁటులుబ్రూత్తదీసెలాన." పాండు. ౨, ఆ.

తీండ్రము. దే. విశే. తీక్ష్ణము, ప్రచండము. "క. తీండ్రముగు రోషమునమీ, తండ్రినిమిత్తమునఁబక్రీధారుణమూర్తిగా, తీండ్రము విడువఁడుమెల్లనఁ, దండ్రీశరఅంగఁజేసిదయసేయఁగదే." భాగ ౭, స్కం

తీండ్రించు. దే. అ. క్రి. 1. ప్రకాశించు; "వ. తీండ్రించు తేజమండలంబునవెడలుతీవ్రకిరణప్రణాళికామిళదమృతరసగ్రాసంబునంతెవి." పాన్ఫ. ౬, ఆ.—2. జ్వలించు. "సీ. చంద్రునివల్లఁబోతేఁదీండ్రించుమకుమంచు తెలఁగనొండొంటిపైనెక్కఁబాఱు" పాన్ఫ. ౪, ఆ (తీఁడిరించుయొక్కరూపాంతరము.)

తీఁగ. వై. వి. 1. లత; "ఎ, గీ. కన్నెక్రొక్కారుమెఱుఁగు దీఁగయునఁబోతె" వై. 3, ఆ.—2. స్త్రీలుమెడనుధరించెడు బంగారుపట్టెడ*, "ఉ. క్షోణితలేంద్రుఁజూడ నొకకొమ్మవడింబుతెంచెనల్లన, దేవ్యశిధరంబుతోమొగపుతీఁగవజ్రమునందమర్చియు, ప్రాణముతీఁగఁగానిడి మెడఁగావలగో నదిచాలమిఁగాగొనల్, పాయులనండఁగొను మణిబాగుఁగఁగానుతపట్టుకొవడిఁగా." కళా. ౮, ఆ.—3. మొలనూలు*. "ఉ కటిరిసన్నపుందనుపుఁగానిఁ గటితటిమేటితీఁగపై, నొట్టిరి." విక్ర. ౪, ఆ.—4. విదముపలకు వానితంతి*.

తీఁగఁబోఁడి. దృ. వి. (తీఁగ+పోఁడి.) 1. తీఁగవలె మనోజ్ఞరాలగు ఆఁడుది, 2. ఆఁడుది (చూ. తీవఁబోఁడి) (చూ. అలరుఁబోఁడి.)

తీఁగకానుగు. దృ. వి. మర్కటికీ

తీఁగగలిక. దృ. వి. నిడుపుగలిక, గండాలికీ.

తీఁగజాజి. వై. వి. ఒకదినుసుజాజికీ.

తీఁగతుమడి. దృ. వి. దీర్ఘతుంబీ.

తీఁగపాల. దృ. వి. క్షీరాలికీ.

తీఁగబచ్చలి. దృ. వి. కలంబికీ.

తీఁగమల్లియ. వై. వి. 1. మల్లికావిశేషము; 2. బ. ధాన్యవిశేషము. (చూ. కుసుమ.)

తీఁగమల్లె. వై. వి. తీఁగమల్లియయొక్కరూపాంతరము. (ధాన్యవిశేషమునకు.—"సీ. బలుతీఁగమల్లెలుపారించితిమి రాలఁగుములముల్ చులకగాఁగూర్పలేమె." కవి. ౧, ఆ.)

తీఁగమెఱుఁగు. దృ. వి. 1. ఉఱుములేని మెఱపు, 2. ప్రొద్దుతిరుగుడుచెట్టు

తీఁగమోడి. దృ. వి. బ్రాఁతవది

తీఁగయిల్లు. దృ. వి. (తీఁగ+ఇల్లు.) పొదరిల్లు, నికుంజము.

తీఁగయెలుఁగు. దృ. వి. (తీఁగ+ఎలుఁగు.) హీనస్వరము. "ద్వి. అనితీఁగయెలుఁగుననాకోమలాంగి, తనునాథుఁజేరొక్కనితానేడ్పు గొనుచు." నళ. ౪, భా.

తీఁగలువాఱు. దృ. అ. క్రి. (తీఁగలు+పాఱు.) వ్యాపించు "ఉ తీఁగలువాఱుపార్శ్వగతదృష్టిఁదగఁగాఁగలయంగఁజూచిరా." కవి. ౬, ఆ.

తీఁగవిలుకాఁడు. దృ. వి. మన్మథుఁడు (ఇట్లు తీఁగవిలుతుఁడు.)

తీఁగసరులు. వై. వి. బ. ధాన్యవిశేషము. (చూ. తీవసరులు. "ఎ, గీ. తెల్లనల్లచెన్నంగుబుఁదీవసరులు" హంస. ౪, ఆ.)

తీఁగసాఁగు. దృ. వి. (తీఁగ+సాఁగు.) వర్ధిల్లు. "తీఁగసాఁగ నవ్వు. (ఇక్కడ తీఁగసాఁగఁగా అనఁగా దీర్ఘముగాననుట.) వి. పు. ౬, ఆ.

తీఁగియ. వై. వి. 1. తీఁగయొక్కరూపాంతరము. (లతకు.—"ఎ, గీ. అలరుఁదీఁగియతోఁనుద్దియయినయట్టి, కొమ్మనెమ్మేనుతలపులుగొలుపులరుద." కవి. ౧, ఆ.) (చూ. తీఁగ.)

తీఁగె వై. వి. తీఁగియయొక్కరూపాంతరము. (లతకు.—"ద. కలువలపేరుపేరుకొనఁగాఁగుసుమదమ్ములు మన్మథాంబకం, బులుగను తీండఁగాఁగములములకమలంబులపుట్టుపూర్వములు, తెలియఁగఁ

బంకజాతములుకేళీకనుంగొనఁగామెఱుంగుఁదీఁ, గెలుతవలమ్ములిన్ని యుంకభేదములకన్నులఁబోలనేర్చునే." ఆని. ౫, ఆ.)

తీఁట. దే. వి. 1. ఒకవిధమైన గజ్జి; 2 దురద. "చేతులతీఁట వోవమైతీఁటలుతృచ్చి." రా. యు, కాం

తీఁటకసింద. దే. వి. తీఁటకసివెందయొక్క రూపాంతరము.

తీఁటకసివెంద. దే. వి కేఁగడిమూల, కచ్చురీ.

తీఁటకోవెల. దే. వి ——సై.——

తీఁడిరించు. దే. అ. క్రి. ప్రకాశించు. "ఎ, గీ. త్రిభువనస్థాన వతిర్దైవదివసకరుని, ప్రాక్ప్రతీహారపాలుండు ప్రాచినొంపలి, ఘుృణలీలాలలామంబు విపరుహాప్త, తేరిసారథియొప్పనైతీఁడిరించె." కాశీ. 3, అ. (చూ. తీద్రించు.)

తీఁపురము. దే. వి. అగడము. "క. దాఁపురముచేఁ నీక్రియఁ, గాఁపురములు సేయుచున్నగరితలలోనీ, తీఁపురములువా క్రుక్తురె, కాఁపులనీవంటివారిఁగానవెతులువా." పంచ. వేం. ర, అ.

తీక్ష్ణకంటక. సం. వి. అ. స్త్రీ. కంథారికీ.

తీక్ష్ణగంధ. సం. వి. అ. స్త్రీ. 1. ఓమము; 2. నల్లావలు. అ. పుం. ము. 1. మునగకీ; 2. పెద్దతుమ్మికీ; 3 నెరవెందకీ.

తీక్ష్ణతుండము. సం. వి. అ. పుం. మశకము, దోమ.

తీక్ష్ణము. సం. వి. అ. న. 1. వేఁడిమి; 2. విషము; 3. పోరు; 4. ఇందుప్పు; 5. ఇనుము. పుం. గాజొప్పు. విశే. 1. చేవకలది; 2. వాఁడియైనది.

తీడు. దే. స. క్రి. వాఁడిచేయు. "గీ. బరుసుకరహానఁదీడినవంది పోట్లు, భూరి భుజపీఠములయందుఁ జొందుపఱచి." పంచ. వేం. ౨, అ.

తీతువు. వై. వి. తిత్తిరిపక్షి.

తీన్‌తేరగా. హిం. క్రి. విశే. తారుమారుగా, అరుమూడు.

తీనియ. దే. వి. తిన్నియయొక్క మొదటిరూపము. "సీ. ప్రాణి పాఁపజగంబు బోరియపొచ్చివెడందతీనియ యలవర్చిదానియందు." అర్హ. యు, కాం.

తీనె. దే. వి. తీనియయొక్క రూపాంతరము.

తీపారు. దే. అ. క్రి. (తీపు+అరు.) మనోజ్ఞమగు. "తెలి నల్లపూల్ వెలిదమ్మినెమ్మొగములజా దీపార." హరి. పూ. ౭, అ.

తీపి. దే. వి. 1. ఒక రసము, మాధుర్యము; (చూ. రసము.) 2. ఇచ్ఛ. "క. ముదియునివిరెండుదిక్కులను, బ్రదికెడి తీపియును విషయవిపత్సృహాయును." భాగ. ౯, స్కం —విశే. మధురము.

తీపు. దే. వి. 1. మాధుర్యము; 2. యాతన. "సీ. తెల్లగ్రుడ్డులు తేలగిల్లితీపులుపుట్టి దోషముల్ పొందుగఁదొట్టగిల్ల." కవిక. ౫, అ.—విశే. మధురము. (చూ. తీపి.)

తీపుఁద్రాడు. దే.వి.(తీపు+త్రాడు.) వేఁటాడుటకుఁదగినసాధన విశేషము. "వ. ఉరులునురిగోలలుజోనులుఁజిక్కంటులునగురుఁ గండెలుఁదీపుఁద్రాళ్లునాడిత్రాళ్లుఁ బలముల్లునుగొని." కాశీ.3,అ.

తీయ. దే. విశే. తియ్యయొక్క మొదటిరూపము.

తీయన. దే. వి. తియ్యనయొక్క మొదటిరూపము. "ఉ. అయమ రాచలంబుభుజమై విలసిల్లఁగ విష్ణువమ్ముగా, వేయువిధంబులంబరిధ విల్లెడుశింజినిఁగూర్చికట్టితా, లాయుధుఁడొక్కసూత్రమున సంగమువ్రయ్యఁగజేటిమించితో, దీయనివింటనేజనుఁ దీయనివిర మునకా మనోభవా." చిత్రభారతము. (చూ. తియ్యన.)

తీయము. దే. వి. తియ్యముయొక్క మొదటిరూపము. (ప్రియము నకు.— "క. ప్రియమువారికినిట్లును, ప్రియముగానుండి వచ్చువిపుల క్రమముల్, దీయమందంటొనరిచిరదుఁ, దీయముగనుతించఁగా యుధిష్ఠిరుఁడనియును." విజ. 3, ఆ.)

తీయు. దే. అ. క్రి. 1. తొలఁగు; (చూ. తీయము.) 2. స్రవించు (నొప్పిచేత వాని దేహము మిక్కిలి తీసినది) 3. తగ్గు. (చెఱువులో నీళ్లు తీసినవి.) స. క్రి. 1. ఈడ్చు; "సీ. కవిసితో మని గాలుగలచివెంబడిఁదీయుఁదీసితో డనెలేశఁదిరుఘట్టు." చంద్రా. ౨, అ.—2. కొను; (వానివద్ద కోఁడు లంచము తీసినాఁడు.) 3. వెలయిచ్చికొను; (ఈ గుఱ్ఱమును కోఁడు ఇన్నూఱురూపాయలకు తీసినాఁడు.) (ఇది తెనుఁగుదేశమునందీయర్థమున వాడఁబడదు.) 4. వేయు. "క. గాదిలియప్పలవారలు, తీసినగాలులునుగలరె." పారిజ. ౪, అ.

తీరము. సం. వి. అ. న. 1. దరి; 2. తగరము

తీరు. దే. అ. క్రి. 1. తెక్కఁబడు; "ఉ. తీరినతత్తడిన్ జవగతిన్ బటముల్ దుమికించుచాడ్పునన్, దీరనితత్తడిన్ జవగతిన్ బటముల్ దుమికించువాఁడెం, పారచించిపైకురికియుబ్బరమంది వయాళిఁవేళన, య్యారెబలంబుధాటిబళియాలివయంచువఁజేరులెంతఁగన్." చంద్రా. ౨, అ. ("దివ్వె. ఓరిసీగర్వోక్తులుబ్బున మదముఁ, దీరనేయనుదుగడ్డంచివాఁడపుడు." (ఇందు సకించు అనునర్థమున లఘురేఫముగాఁబడుచున్నది. ఈ గ్రంథమునందు ప్రక్షిప్తవాక్యములు అనేకములుండుటవలన ఇదియా కవిప్రయుక్తమనియు, సాధువనియు నమ్ముటకు అవకాశములేదు.) రా. అర, కాం.) 2. శక్యమగు. "శా. ఆ, నాకేరప్రియనందనుంజెనకి మాన ప్రాణముల్ గావఁగా, నీకుండీరునె." నిర్వ. ౭, అ.—వి. 1. చక్కన; 2. విధము.

తీరుకు. దే. వి, నాట్యగతివిశేషము.

తీరుచు. దే. ప్రే. 1. తీర్పుచేయు; 2. చక్కఁబఱచు, దిద్దు; "తీరిచినట్టులున్నవికచీనలొత్తులు." విజ. ౧, అ.—3. నృత్తగీత వాద్యములు సమముగానించు. (చూ. తీర్చు.)

తీరుపరి. దే.వి.(తీరుపు+అరి.) 1. న్యాయాధిపతి, 2. చారుఁడు. విశే. 1. అధికారి; 2. కార్యనిర్వాహకుఁడు. (రూ. తీర్పరి. చారునకు. – "వంచినఁదీర్పరుల్ నచిత్రపాలికనేగిక్రుత్రన్యాములై." సై. ౮, అ.– అధికారికి.—"ఎ, గీ. తప్పుకంటుతీర్పరిఁ దనదుమర్నాటిపయన, మునకుఁదోడడిగె." పర. ౫, అ.—కార్యనిర్వాహకునకు.—"సీ. రాజగ్రసేనుఁడై రాజిల్లఁదాను దీర్పరితనంబెంతయుఁ బ్రభుతతోడ, నడపువాఁడయ్యె." హరి. ఉ. ౨, అ.)

తీరుపు. దే. వి. 1. న్యాయము; 2. చక్కఁబాటు; 3. నృత్తగీత వాద్యములు సమమగుట. "సీ. అభినయంబులకొప్పులరుదైనతీరుపుల్ వెలయఁగాఁబదచాలివిధమొకర్తు." ఉ, రా. ౬, అ. (రూ. తీర్పు. చక్కఁబాటునకు,—"ఉ. ఇత్తెఱఁగొకచాలువాని బలుతీర్పునఁగాకపోఁగంగనేర్చునే." భార. ఉద్యో. ౪, అ.)

తీరువ. దే. వి. కాఁపులు ధాన్యములోనగునవి పంటపెట్టి తీసికొనిపోవునపుడు నేలయొక్క స్వాతంత్ర్యమునుబట్టి రాజునకు చేరవలసిన భాగమునకిచ్చెడు ధనము.

తీర్చు. దే. ప్రే. (తీరుచుయొక్క రూపాంతరము.) 1. తీర్పుచేయు; 2. చక్కఁబఱచు, దిద్దు. "తెత్రులుగొంటులనైనఁదీర్చి." భార. విరా. ౧, అ.—3. నృత్తగీతవాద్యములు సమముగానించు. "సీ. తీవఁబోడము లుగ్గడించుచోఁదీర్చుచో వింత గాఁజెరగువిధమొకర్తు. ఉ, రా. ౬, అ.—(తీరుచుయొక్క రూపాంతరము.) 1. నాశము చేయు; "తీర్పవలయువానినెల్లఁదీర్చు." భార. ఉద్యో, ౨, అ.—

2. పాఱు. "ఎ, గీ. తీర్చుకునావద, గోర్పిభంగష్టాటుతీర్చిగాను ము." భార. విరా. ౧, అ.

తీర్ణము. సం. విణ. (త. ఆ. అ.) దాటఁబడినది.

తీర్థమాట. వి. వి. తీర్థమాడుట, స్నానము. "చ. తెరలుకాశికా నగరి దేవతరంగిణిఁ దీర్థమాటకైయరుగుచు." కాశీ. ౫, అ.

తీర్థమాడు. వి. అ. క్రి. (తీర్థము+ఆడు.) స్నానముచేయు (తీర్థములాడు అనియు. "గోదావరిందీర్థములాడి." భీ. ౪, అ.) (ప్రే. తీర్థమార్చు. ఉ. "సంధ్యకర్థిభావనఁద్రిసంధ్యములందుసు దాతరంగిణుల్, శంభుఁడ్రిప్ప వేశ్వరునిఁజంద్రశేఖరుఁదీర్థమార్చురి, బ్రంథముకాగరాంబురువాసంగతతుంగశీకరబంధురం, భోంధితగంధసారరసయోగసుగంధినవాంబు ధారలన్." కాశీ. ౬, అ.)

తీర్థము. సం. వి. అ. న. 1. మహర్షులుస్నానముచేసిన పుణ్యోదకము; 2 పుణ్యనది; 3. రేవు; 4. నూతియొద్దితొట్టి; 5. పుణ్యక్షేత్రము; 6. యజ్ఞము; 7. శాస్త్రము, 8. ఉపాయము; 9. పాత్రము; 10 స్త్రీరజస్సు; 11 ఉపాధ్యాయుఁడు; 12. మంత్రి.

తీర్థవాసి. సం. విణ. (ఇ. ఈ. ని.) తీర్థసేవచేయువాఁడు.

తీఱమి. దే. వి. అక్కఱ, పోరామి. "క. నేఁటికిఁదెలియఁగుననోరు ఱుకు, యూజాదకయునికిఁదెవ్వ మనుజేంద్రు నకున్, దీఱమిగలదోటు లేదా, తీఱినఁదఁగివచ్చి పెంపుమెయిఁగొనవలయున్." భార. విరా. ౧, అ.

తీఱిక. దే. వి. తీఱుబడి, అవకాశము.

తీఱు. దే. అ. క్రి. 1. నశించు; "అల్పకాలంబుననతఁడుఁ దీఱె." భార. ఉద్యో. ౪, అ.—2. పాయు. "క. ఎదఁబరితాపము, తీఱఁగఁజైరిచెనన్నదీపవనంబుల్." భార. ఆది. ౪, అ.—3. అవకాశపడు. (నాకు తెల్పు తీరుసుగాని నేఁడు తీఱదు.)—వి. సంధి. "రాజ్యముపాలురేఁ తీఱునకాదఁజాటుఁగల్గినసెఱ్ఱంగను పెట్టరె." భార. ఉద్యో. 3, అ.

తీఱుగడ. దే. వి. 1. ముగియుట; "నేఁడుసంగ్రామమునకుఁ దీఱుగడయగుఁగాకని." భార. భీష్మ. ౨, అ.—2. తీఱిక.

తీఱుచు. దే. ప్రే. 1. నశింపఁజేయు; 2. పాపు. (చూ. తీర్చు.)

తీఱుదల. దే. వి. ముగియుట. "ఎ, గీ. మోముమోమునఁగదియించి ముద్దుగొనుట, యదియమోహాంధునిచ్చి తీఱుదలయేమొ." ఉ, రా. ౬, అ.

తీఱుపడు. దే. అ. క్రి. నశించు. "గీ. దేశకాలాంతరంబుల దీఱుపడని, బుద్ధిసౌందర్యమెక్కుడద్భుతముగాఁగ." పంచ. వేం. ౧, అ. (ఈ పదప్రయోగ మీ గ్రంథమునందే కానఁబడుచున్నది.)

తీఱుపాటు. దే. వి. తీఱిక, అవకాశము.

తీఱుపు. దే. ప్రే. తీఱుచు. (రూ. తీర్పు "సీ. పెకరులబుణముఁ దీర్పుడుసూనుఁడెండనిదార్ఢ్యగత్యశీలుఁగోత్రమ్ము త్రమ్ము." రాఘ. ౧, అ.) (ఈ పదప్రయోగము విచారణీయము.)

తీఱుబడి. దే. వి. తీఱుపాటు, అవకాశము.

తీలగు దే. అ. క్రి. (తీలు+అగు.) అడఁగు. "ఉ. తీలగుకంతు వెంబడిని తెమ్మెరలన్ దక్షిణపల్కుపా, కోకిలములట్టుచుండి." అము. ౨, అ. (చూ. తీలపడు.)

తీలు. దే. వి. అడఁకువ. (చూ. తీలగు.)

తీలుపడు. దే. అ. క్రి. తీలగు. "గీ. ఇట్టులత్యుగ్రమగు గ్రీష్మ మునరేఁగి, కాలవశమునఁ దనుడానతీలుపడియుఁ, జెమ్మవెరిగట్టి దియు పొద్దుపేర్చువెళ్ల, ప్రస్ఫుటకొయనిలోకోత్తిదాటఁగాది." పాండు. ౪, అ.

తీవ. వై. వి. తీఁగయొక్కరూపాంతరము. "గీ. అవశితమ్ముయపుడుస యాసతీవఁ, బోఁడికూరిమిమదిలోనఁజూనివేగ, దానవారినిదెత్తు." రుక్మి. ౨, అ.

తీవంచ. ద్వ. స. (తిగ+వంచ.) వాలుగు.

తీవరపడు. వై. అ. క్రి. (తీవరము+పడు.) త్వరితపడు.

తీవరపాటు. వై. వి. తీవరపడుట.

తీవరము. వై. వి. త్వరితము*. "క. అవనజాక్షినిడగ్గఱి, తీవరమునఁ గొంగుఁబట్టి తిగిచెంగినుకన్." కళా. 3, అ.

తీవరించు. వై. స. క్రి. త్వరితపఱచు*. "చ. మేలొదవెడుఁబో యరమునుచు నొజ్జలువేమఱుఁదీవరింపఁగాన్." కాం. ౪, అ.

తీవరుఁడు. సం. వి. అ. పుం. 1. వేఁటలఁబట్టువాఁడు, కైవర్తుఁడు; 2. సముద్రుఁడు.

తీవియ. వై. వి. తీఁగియయొక్కరూపాంతరము. "ఎ, గీ. పారుశ్రు మెఱయంగఁబాతరలాడుగడన, వెలఁదుకలుపవడంపుఁదీవియలు గాఁగ." అచ్చ. బాల. కాం.

తీవిరము. దే. వి. ఈఁట, కండూయ.

తీవె. వై. వి. తీవియయొక్కరూపాంతరము

తీవ్ర. సం. వి. అ. స్త్రీ. 1. నల్లావలు, 2. కటుకరోహిణి; 3. పెఁగగఱికె.

తీవ్రగంధ. సం. వి. అ. స్త్రీ. ఓమము. అ. పుం. ము. కారుబడుకు.

తీవ్రము. సం. క్రి. విణ. అ. న. వెల్లు. విణ. 1. అధికము; 2. మిక్కిలివేఁడిమిగలది; 3. కారముగలది.

తీసివేయు. దే. స. క్రి. 1. ఖండించు; (వీళ్ళ నా తల తీసివేయుదురు.) 2. ఎత్తివేయు. (వానిని ఉద్యోగమునుండి తీసివేసిరి.)

తు.

తుంగ. ఉభ. దే. వి. తృణవిశేషము, ముస్త. సం. అ. స్త్రీ. జమ్మి.

తుంగభద్ర. సం. వి. అ. స్త్రీ. ఒకానొకయేఱు. అ. పుం. ము. మదపుటేనుఁగు.

తుంగము. సం. వి. అ. పుం. 1. కొండ; 2. పొన్న. విణ. పొడవైనది.

తుంగి. సం. వి. ఈ. స్త్రీ. వాయింటె.

తుంట. యు. దే. వి. 1. తునుక; 2. చెఱకు. "ఉ. గల్వవె మొత్తగంబును, దండెత నొక్కతుంటవిలుదాలిచియుంటివిఁగందుమాపులన్." వసు. 3, అ.—వై. విణ. దుష్టుఁడు.

తుంటరి ద్వ. విణ. (తుంట+అరి.) దుష్టుఁడు. "ద్వి. తుంటరి జోగి." హరిశ్చ. ౨, భా. (స్వార్థమున అరి.)

తుంటవిలుతుఁడు. దే. వి. మన్మథుఁడు, ఇక్షుధన్వుఁడు. (రూ. తుంటవిల్తుఁడు. "గీ. చెలునపెండితుంటవిల్తునిచిందముకయు." య. ౪, అ) (ఇట్లు తుంటవిలుకాఁడు.)

తుంటి. దే. వి. కటిపార్శ్వభాగము, రొండి. "సీ. కండూతిఁగ్రోయుఁగర్కశలుగుతుంటీఁటిఁబెట్టిన మ్రాకుపెల్లగిల్ల." పాన్డ. ౪, అ.

తుంటికూర. ద్వ. వి. తూఁటికూరయొక్కరూపాంతరము. "గీ. తుంటికూరపొన్నగంటికూర." వి, పు. ౪, అ.

తుండము. ఉభ. వై. వి. ఖండము. "వ. పాంతవాగ్రఖండితని గోతండంబుతుండంబులుచేసిన" భార. ద్రో. ౨, ఆ.—సం. వి. న. 1. పక్షిముక్కు, 2. నోరు. 3. మొగము.

తుండి సం. వి. ఇ. స్త్రీ. ఉబుకుబొడ్డు. పుం 1. పక్షిముక్కు; 2 మొగము. 3 పక్షి.

తుండించు వై స. క్రి. ఖండించు, ఛేదించు. "వ. శరంబులు ఖండించియు శిరంబులుతుండించియు." ఉ. హరి. ౬, ఆ.

తుండికేరి. సం. వి. ఈ. స్త్రీ. 1. దొండతీగ; 2. ప్రత్తిచెట్టు.

తుండిభుఁడు. సం విశే. (అ. ఆ. అ) ఉబుకుబొడ్డువాఁడు.

తుండిలుఁడు. సం. విశే. (అ. ఆ అ)——వై.——

తుండు వై. వి. తుండెము, ఖండము.

తుండెము. వై. వి.——వై.——(రూ.) తుండి.

తుంతుర్వము. సం. వి అ. పుం. తుంబురు

తుందపరిమృజుఁడు. సం. వి. అ. పుం. సోమరి

తుందము. సం. వి. అ. న. కడుపు, ఉదరము, కుక్షి.

తుంది. సం. వి. ఇ. న. కడుపు. పుం. ఉబుకుబొడ్డు, విశే. (ఇ. ఈ. ఇ.) బొజ్జకడుపువాఁడు.

తుందిభుఁడు. సం విశే (అ. ఆ. అ) 1. బొజ్జకడుపువాఁడు, 2. ఉబుకుబొడ్డువాఁడు.

తుందిలుఁడు. సం విశే. (అ. ఆ. అ)——వై.——

తుందుడుకు. దే వి. (తుడుకు + తుడుకు) 1. సంతాపము; "వ. చెలువకనన్నుఁగన్నుమనముగా ఐయమందగఁజేసినన్నదుగా, గెలవఁగఁబూనియున్నమనికీటముల౯ విరవాదిమొగపే, దలఁగుల పాలుచేసి అయిమందుదుడుకుండ డుగాఅనట్లుగాఁ, గొలదగదీర్చు కొనిగాడుకుం గొడుకే మదిరాఁదలంపఁగ౯." చం ద్రా. 3, ఆ — 2. విచారము; "వ. బుద్ధిలేనిజనులానుకొనమడ్డుకొన్నికడ్డ యుఁడగపుతో వొద్దనున్నకములకెఱఁగించియుడ్డకరముని పెద్దగాడుకు తుందుడుకుమెంనుకొనపెండియులత్ముదుంగరుంగొని" ఉ. భా ౬. ఆ.—3. కలఁత, క్షోభము. "ద్వి. తమునిమాటలెంతేవింత లగుచుఁ, దోచుచున్నదియని తుందుడుకొంది." విష్ణు. ఉ. ౫, ఆ.—విశే. తొందింపకత్వరపడిచేయువాఁడు (ఇది ద్విరుక్తముగానే ప్రయోగములందుఁబడియెడు.)

తుందుడుకలు. దే. వి. బ (తునుకలు + తునుకలు.) చిన్నచిన్న ఖండములు. "వ. భరిభూఘూతంబులఁబలకలతోదనపునుకలు తుం దుడుకలైపూపుచెడిమడిసినవోట్లును." కవి. ౨, ఆ

తుందుభము. సం. వి. అ. పుం. వర్షము, అవలు.

తుంపర. వై వి. గాలిచేఁదచెదరినను నీరులొసగువానిబొట్టు. శీక రము. "ద్వి. ధవళపిచ్ఛములపరలఁదుంపరల." విష్ణు. ఉ ౪, ఆ.

తుంపిల్లు దే. వి. బ. కూరవాన.

తుంపురు వై. వి. తుంపర. "సీ. కరుకులైతమ్మిపైఁగ్రమ్ముమంచుతు బోలె మొగముపఁజెమటతుంపురులెలర్ప" య 3, ఆ.

తుంపెసలాడు దే. అ. క్రి. (తుంపెసలు + ఆడు.) 1. చలిం చు, "వ. కొలకొలనులబుగానొకలదుంపెసలాడెదుమంగరంపు పెం, దుర్యలునుశుద్ధిగాయులుగడుగా గడలాడఁగముద్దుగారుపాం, దిలఁగిపాలుత్రాగలును." ప్ర. ౨, ఆ - 2. తిఁగాడు; "సీ. విక థుశ్రీఁగ్రివ్వితుంపెసలాముగాయంచుకొదచుపెట్టినలెలి స్రుద్ధిసరిగ." చంద్రి.—3. నర్తించు. "పొరలతొనుకుత్సముల్ తుంపెసలాడ." పా. ౨, ఆ.

తుంపెసలు. దే. వి. చలనము. (రూ. తుంపెసలాడు.)

తుంపెసలుగునియు. దే. అ. క్రి. తుంపెసలాడు, చలించు. "సీ. కొలనిలపైఁదోఁచునిరులునాఁడెలుఁగొందినొనట్టిపైఁగురులు తుంపెసలుగునియ." భాగ. ౧౦, స్కం. ఉ

తుంబకము. సం. విశే. (అ ఆ. అ.) (రూ.) సంగి.

తుంబి. సం. వి ఈ. స్త్రీ. 1 తుమ్మిగ, 2. సొరకాయ

తుంబిక. సం. వి. అ. స్త్రీ. 1 ఐండిరక్రము వడియుగంధము; తూము, 2. సొరకాయ.

తుకతుక దే. వి 1. సంతాపము; "ద్వి. తుకతుకలేకీర్దులుడిన్న కుట్ట, కనలరాజ్యమనోకసంయముకిచ్చి." పారిజా. ౧, భా - 2. కోపము; "ద్వి. తోచిపోనిమింతఁదుఃకతుకపూని." పారిజా. ౧, భా - 3. ఉడుకుటయందగు ధ్వన్యనుకరణము, "క. కనచేతన తనలబులుల౯ దునిమించుచుటకేంద్ర జత్తుతుకతుకదికగా." రామా. ౬, ఆ.—4. కాఁగుటయందగు ధ్వన్యనుకరణము. "తుకతుకగ్రాఁగ నటిక." చంద్రా. ౨, ఆ.

తుకము. దే. వి. విత్తనాలవల్లకపు కాఁచన.

తుకాటము. దే వి మిక్కిలి ప్రాఁకరి.

తుక్కు. దే. విశే. అల్పము (అది చెడిపో తుక్కు.)

తుక్కుడు దే. విశే. పనికిమాలినది.

తుక్ఖారము. సం వి. అ. పుం గుఱ్ఱము, ఘోటకము.

తుచ్ఛ. సం. వి. అ స్త్రీ. చిట్టిలిక.

తుచ్ఛము. సం. వి. అ. న. దుఃఖము. విశే. కూన్యము

తుజాలకము. సం. వి. అ. పుం. అరుదొండకాయ

తుజోగు. దే. విశే. త్వరపడువాఁడు.

తుటాయించు. దే. స. క్రి. అలక్ష్యపరచు.

తుటారము. దే. వి. 1. దిట్టతనము; "ఉ. మాటికిమాటికింజలము మానకజక్కవపెంట్లఁదమ్మిలే, దోటులఁజేచె దాఁకగను చుటుచు దాటఁగ వచ్చి నింగివై యూలలుడించి వేఁడినుమించునదెన్నెల తేటికత్తఁడగ౯, జాబునసంగగూఁడలిదుఁజాఁగెదుటారపుల్గాన్గ ముల్." అర్థ. అ, ౧౦.—2. పరుషపరసము. (రూ. గొడుసు.)

తుటారి. దే. విశే (తుటారము + ఇ.) 1. దిట్టతనముగలది; (రూ. తుటారికత్తియ.) 2. పారుపక్షముగలది. "కేవలముఁదుటారికొ రి." చంద్ర.

తుటారించు. దే. స. క్రి. తిరస్కరించు. "తూరుంటిగొప్ప దూఱుకంధరనుఁ విల్లాతుఁదుటారించు." కు ౧, ఆ.

తుటారికత్తియ ద్వి. విశే. 1. దిట్టతనముగలది; "ఉ. గాఁజలు గలుగల్లనా జాఱుచుఁజాపులచేఁదిరుపక్షలందముల్, కలఁపు దుకందుల౯ బొలముగాఁదరిగాఁపుదుటారికత్తియల్." నీలా. ౧, ఆ.—2. పారుపక్షముగలది. (రూ. తుటారికత్తె. పారుపక్షముగల దాని.—"ఉ. కంతుఁడురాచతొపవాతిఁగ్రాఁగుచునజ్జకవన్నెగాఁదుఁగ, న్నెంతతుటారికత్తెయవియాగులువల్కెనా." కవి. ౪, ఆ.) (ప్రాన్థ ము కత్తియ.)

తుటారికాఁడు. దే. విశే. 1. దిట్టతనముగలవాఁడు; 2 పారు పక్షముగలవాఁడు. (ప్రాన్థముకాఁడు.)

తుటుక్కు. దే. వి. సుందిలు అదురుటయందగు ధ్వన్యనుకర ణము. (ఆమ్రేడితమునందు తుటుకుతుటుక్కు. "వ. తటుకున సుంచెడిగ్గుడా తటిట్టిదింగఁతుగఁజూమరాజాడు, స్ఫుటకీటలగట్టుపారి

ఘుఁడు ప్రజ్ఞలువల్కుచుఁగార్ముకంబుచెం, గటకరుదించిరాంచి విలుత్రైఁగదలింపఁగనోడికుండియల్, తుటుముతుటుమ్ముకకాదిగులు దొట్టినభూభుజాఁదయ్యెనయ్యెడన్." పాంచా. ౨, అ) (చూ గల్లు.)

తుటుము. దే. వి. సమూహము. "క. అటులేగినతోలువేలుపుఁ, దుటుము లఁటొడగాంచి." అచ్చ యు, కాం.

తుట్టతుద. దే. వి. (తుద+తుద.) కేవలము తుద

తుట్టమర. దే. అవ్య. క్రి. విణ బొత్తిగా. (పిల్లవాఁడు తుట్టమర చదువఁడు.)

తుట్టియ. దే. వి. తుటె. (త్రుట్టియయొక్క రూపాంతరము.)

తుట్టు. దే వి నష్టి. (ఈ వ్యాపారములో నాచేతిసొమ్ముతుట్టుపెట్టు కొన్నాను.) విణ. నాశకుఁడు. "జలజంబులతుటు." గా, వి. 3, అ. (చూ. తడకట్టు.)

తుట్టె. దే వి. సమూహము. "సీ. దొవదోనమునుకేఁగతుట్టెలరూప ఋవదశ్రంవలనువ్రేలెపుగరుసుల" ఆము. ౬, అ. (తుటియ యొక్క రూపాంతరము)

తుట్టెగట్టు. దే అ. క్రి (తుట్టె+కట్టు) (పురుగులుపట్టి) ఉండగట్టు.

తుట్టెపురుగు. దృ. వి సామాన్యసర్పము "క. ఈతుట్టెపురుగు లేమగు, నీతేజీవచ్చినపుడు" రామా. ౯, అ.

తుట్ర. దే. వి. పంచెవంటిదూరవాన, తుద్పినకుప్ప. (అనికొం డలు.)

తుడుచే. దే స. క్రి. 1 తడిపోవనొత్తు; 2. తుడ్చు. "క. వర పుష్పఁగలపితనయిలు, పసువడేఁడుసువంగఁగ్నప్తఁబనుచువగదా, మరరాజ్యవిభవమొప్పుడి, దురుఁ జెచ్చెరఁబంచెదానిఁ దోడ్కొని తేరన్." సం. "అపహిత్య ద్రౌపదీమానయుక్త శ్రియాంభార్యాం సమతాంపాండవానామ్, నష్టారతాంపేశవరైతుశి ప్రుంతత్రుద్దానీ ధిరపుణ్యశీలా." భార. సభా. ౨, అ

తుడుపు. దే. వి 1. తుడుచుట, మార్జనము, 2. తప్పు వ్రాలను గలికివగియుట.

తుడుము. దే వి. 1. వాద్యవిశేషము, మద్దుళ్ళ, "సీ. శైదుశ్రుల్ విండ్లునుగత్తిగంబులుఁదీర్చి బూరలుఁదుడుములుబుగ్గఁగలిసి." అచ్చ. యుం, కాం. -2. తుటుముయొక్క రూపాంతరము. "ఉ. నదుమొందిమదియునతవితి, కదలికాసగమువడిమొనగంబిలఁబ దనం, దరిత్రుజుఁగొండలుఁగ్రోఁతుల, తుడుములుఁదొక్కుక్క పరియతుత్తుమురయ్యెన్." రామా. ౯, అ.

తుడ్చు. దే. స. క్రి. తుడుచేయొక్క రూపాంతరము. "తురమున నుంచుఁదుడ్చు." భో. ౫, అ.

తుత్తినాగము. దే. వి లోహవిశేషము

తుత్తి. దే. వి. తుత్తిరియొక్క రూపాంతరము.

తుత్తిరి. దే. వి. బంగునీవ్రకమ్మి.

తుత్తుంభిక. సం. వి. అ. స్త్రీ. వాద్యవిశేషము. (చూ. తమ్మటము.)

తుత్తునియలు. దే. వి. బ. (తునియలు + తునియలు.) చిన్నచిన్న తునకలు.

తుత్తుమురు. దే. వి. (తుమురు + తుమురు.) మిక్కిలి తుమురు. (తుమురుజూడి.)

తుత్థ. సం. వి. అ. స్త్రీ. 1. చిట్టేలికి; 2. నీలిచెట్టు. అ. న. ము. తూనిపమువునవండిన అంజనవిశేషము. పుం. అగ్ని.

తుత్థాంజనము. సం. వి. అ. న. మయిలుతుత్తము.

తుద. దే. వి. 1. చివర, అగ్రము; 2. కడ, అంతము.

తుది. దే. వి. కడ, అంతము

తుదిముట్టు. దే అ. క్రి. తీర్చు. "క. ఇదిమొదలువాలియిచటి కిఁ బదపడిదనుదించెననిభగ్నశిరుండై, తుదిముట్టును." అధ్యా. కిష్కిం, కాం.

తుదిరేయి. దే. వి. కల్పాంతము.

తుదివాఁడు. దే. విణ. కడపటివాఁడు, కనిష్ఠుఁడు. "తుదివాఁడు వలపిపెట్టఁగఁగొనువాఁడు." భార. అను. ౨, అ.

తునికోల. దే వి (తూనిక+కోల.) తూఁచుపట్టికోల "క. పున వెండికొండఁదూఁచిన, తునికోలగదామదీయదోర్దండము." రామా. ౯, అ.

తునికోలముద్దు దే. వి. గవ్వండ్లవాఁడు కల్లుబుడ్డి తగిలించుకొని పోయెడు తునికోలవంటి దుడ్డుకోల.

తునియ. దే వి. తునక, ఖండము.

తునియు. దే అ. క్రి. తునుఁగు, ఖండితమగు.

తునుఁగు. దే. అ క్రి ——పై—— "క. ప్రుక్కతునింగిన కాళ్లున, తెక్కలునైపక్షిపక్కతేఁగని." అచ్చ. అర, కాం.

తునుక. దే వి. తునిక, ఖండము.

తునుమాడు. దే స. క్రి. (తునుము+ఆడు.) 1. ఖండించే, "గీ. విరథుఁడయ్యెనమురఘుంపు విపులచాప, హస్తుఁడైతూణమున బాణమందుకొనఁగ, నలుకరెట్టింపనర్ధచంద్రాకుగమునఁ, గ్రీడితు నముడినతనిదక్షిణభుజంబు. అట్లుఖండితబాహుఁడయ్యెను." జై. ౫, అ.—2. చేంపు. (చూ. తునుము)

తునుము. దే స. క్రి. 1. ఖండించే; "క మూఘునిఁదొంద్రా, వనిబిధునివీళ్ళనూడఁగఁ, దునుముదునేఁడెల్లిరోనఁదుత్తునియలు గాన్." ఉ, హరి. 3, అ.—2. చేంపు (రూ. తున్ను. చేంపు. టక.- "మ. వినుఁడీ సర్వజనంబులుంగడఁగియా విప్రుకాదురా లాపుడు, ద్విజునికాదుసైదనమ్మదియాకమహాచాపాగ్రనిర్ముక్తరా, గని పాతచ్ఛిదుఁగాఁగరక్త జలశోణస్రోతనంసిక్తుఁగాఁ, గనుఁడీ యీదురి తాత్మునంచునతిక్రమ ప్రాప్తకోదండుఁడై" భార. ఉర, ౪, అ.)

తున్నకము. సం. వి. అ. పుం. నందివృక్షము.

తున్నవాయుఁడు. సం వి అ. పుం. కుట్రపువాఁడు, సాలి

తున్నాడు. దే. స క్రి తునుమాడుయొక్క రూపాంతరము.

తుపాకి. దే వి (సిపాయులు మందుగుండువేసి గట్టించికాల్చె డు) ఇనుపగ్రోవి. (చూ. జబరజంగి.)

తుపాను. దే. వి. గాలివాన.

తుపాసి. హై. వి. ఒక భాషను మఱియొక భాషతో చెప్పెడు వాఁడు.

తుప్పుక్కు. దే. వి. ఉమియుటయందగు ధ్వన్యనుకరణము. (తమ్మ తుప్పుక్కని యుమిసినాఁడు.)

తుప్ప. దే. వి చిన్నపొద. "క. తుమ్మెదనీత్రుప్పలపెద్దతుప్పలఁ బట్టన్." నీలా. 3, అ.

తుప్పటిల్లు. హై. అ. క్రి. తనియు. "ఎ, గీ. అప్పుటప్పటికినిజ హృత్తుప్పటిల్ల, నామెతలతెంగనీతుపారాద్రికతన." (వ్రాఁతప్రతులయందు ఆహ్వత్రుప్పడుల్ల అని యున్నది.) హాస్య. ౨, అ.

తుప్పర. వై. వి. తుంపర, శీకరము.

తుప్పలుదూలు. దే. అ. క్రి. (తూలు+తూలు.) మిక్కిలి చలించు. "గీ. అతఁడు వెఱచి చాల, దూరముగఁబోయి తుప్పలు దూలియుండె." భార. శాం. ౫, ఆ.

తుప్పు. దే. వి. ఉమియుటయందగు ధ్వన్యనుకరణము. "ఎ, గీ. ఉమిసెఁదుప్పన మొగము పైనొక్కరుఁడు." పారిజా. ౪, ఆ. (ఆమ్రేడితమునందు తుప్పుతుప్పు. "వ. విలాసభ్రూలతాలోకంబైనా తెఱుచు వచ్చు నెత్తురు తుప్పుతుప్పున నుమియుచు." రామా. ౭, ఆ.)

తుభము. సం. వి. అ. పుం. మేఁకపోతు, ఛాగము.

తుమికి. దే. వి. తుమ్మికి, తిందుకము.

తుమురు. దే వి. సూక్ష్మఖండము. "వ. పలుదెఱఁగులైన గదాప్రహారంబులనియలు పటియలు తుమురులైనసీసకంబులు కర్ణంబులు ధరాతలంబునం దొరంగె." భార. శల్య. ౨, ఆ.

తుములము. సం. వి. అ. న. దొమ్మియుద్ధము, పుం. తాండ్రి.

తుమ్మ. దే. వి. అరిమేదము.

తుమ్మి. వై. వి. ఒకదినుసు కూరాకు.

తుమ్మికి. దే వి. తుమికియొక్క రూపాంతరము.

తుమ్ము. దే. అ. క్రి. క్షుతముచేయు. వి. క్షుతము.

తుమ్మెద. దే. వి. పూఁదేనెఁద్రావెడి యొకదినుసు నల్లటెక్కలపురుగు, భ్రమరము.

తుమ్మెదకంటు. దేశ్య. వి. సంపెఁగ. (చూ. మొగడ.)

తుమ్మెదమామిడి. దే. వి. కోశామ్రము.

తురంగమము. సం. వి. అ. పుం. గుఱ్ఱము, అశ్వము.

తురంగము. సం. వి. అ. పుం. ——పై.——

తురక. వై. వి. తురకవాఁడు, మ్లేచ్ఛుఁడు.

తురకదొగ్గలి. దేశ్య. వి. ఒకదినుసు దొగ్గలి.

తురకపికిలి. దేశ్య. వి. ఒకదినుసు పికిలిపిట్ట.

తురకజాయి. దేశ్య. వి. బొంతజాయి.

తురకవేము. దేశ్య. వి. తృణనింబము.

తురకాణ్యము. గ్రా. వి. తురకజనము, తురకప్రభుత్వము.

తురగము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము; 2. హృదయము.

తురా. దే. వి. తురాయియొక్క రూపాంతరము. "నిద్దా పెలుఁగుందు రాగులు." శశాం. ౫, ఆ.

తురాయి. దే. వి. 1. నిడుపుగాఁదపెట్టికట్టిన పూబంతి; 2. తల నుంచెడు భూషావిశేషము.

తురాషాహుఁడు. సం. వి. హ. పుం. ఇంద్రుఁడు.

తురి. సం. వి. ఈ. స్త్రీ. కండెలుంచి నేసెడు యంత్రము, నాడె.

నఱకుడుపడు. దస్. అ. క్రి. (నఱకుడు+పడు.) ఖండితమగు. "క. పడుతలలఁదఱచునఱకుడు, పడుచేతులుజడిసిబెండుపడు గుండెలుఁజ్; ద్పడుమేనులుఁగడుఁద్రొక్కుడు, పడునడుగులుఁ బఱ్ఱిక్కముఖుని భటులకుఁగలిగెన్." ఉ, రా. ౪, ఆ.

నఱప. దే. వి. అఱవకు మొదటిరూపము. "సీ. నఱవలనైనను నలుపైన వెరవున మట్టి యంటఁగఁబట్టికట్టివిడువ." (ఇట్లొకపాఠము.) భార. విరా. ౧, ఆ.

నఱుకు. దే. స. క్రి. నఱకుయొక్క రూపాంతరము. "వ. వాజుల కుఱికియువాలంబులనఱికియు." భాగ. ౬, స్కం.—వి. నఱుకుడు.

నఱుకుడు. దే. వి. నఱకుడుయొక్క రూపాంతరము.

నఱుకుపరువడి. దే. వి. శస్త్రవిద్యావిశేషము.

నఱుకుబియ్యము. దే. వి. (చూ.) నసుఁద్రాయి.

నఱుకులాడు. దే. స. క్రి. (నఱుకులు+ఆడు.) ఒకరినొకరు నఱుకుకొను.

నఱుక్కు. దే. వి. దిగులుపడుటయందగు ననుకరణము. "క. అవ్వాడుపురనాయకుఁడుక, కువ్వలియుతుఁడగుచుహరునిఁగొలువఁ గఁజనుచున్, ఘుక్కురిగొనియెదుపగతో, నప్పాఱునిఁ జూచెగుండి యనఱుక్కనఁగన్." చంద్రా. 3, ఆ.

నఱుజు. దే. వి. అణువు. "క. నఱుజు మెయిళ్ళూనియాడ, బ్బఱ పొలఁతుకలోనదూఱి." అచ్చ. కిష్కిం, కాం.

నఱుమాడు. దే. స. క్రి. (నఱుము+ఆడు.) పొడిచేయు. "క. పెఱవారలధికభీతిన్, విఱిగిరనిరిభీష్ముఁడేచిరథికులం, దఱఁ జూచిరాచకొడుకుల, నఱుమాడెడుభీముఁడిట్లునదుఁకందగునే." భార. భీష్మ. ౨, ఆ.

నఱుము. దే. స. క్రి. పొడిచేయు. వి. పొడి. "చ. భటులు లెక్కకు మిక్కిలిసేనపాంసుగా, నఱుముయురవ్వకృష్ణుఁడునినాదము భూగగనాంతరంబునన్, దఱచుగనొత్తెనిర్ఘాతధానవసైన్యముఁదాం చనిన్యమున్." భార. ద్రో. 3, ఆ.

నల్లి. దే. వి. 1. ప్రయాణముచేత పిదుకఁదగినయాళ్ళ. (చూ. అల్లి.) 2. ప్రయాణముచేత బండిలోనగువానికి పూన్పఁదగినయెద్దు. "క. గుజ్జులపరువమెచ్చని, నల్లులఁగట్టినరథముల నందప్రజముల్, కుజ్జలయార్పులుచెలఁగఁగ, దొజ్జులగమిపెంటనంటఁ దోలిరి లేశా." భాగ. ౧౦, స్కం. పూ.

నల. పై విణ. నల్లయొక్క రూపాంతరము. (చూ. నలమేనిదొర.)

నలఁక. దే. వి. నలఁకువ.

నలఁకువ. దే. వి. 1. వ్యాధి; 2. శ్రమము; 3. బాధ. "ఎ. గీ. నెమిఁదళ్కరములుమృణాళమ్మలనుచుఁ, బొడిచిపొడిచి నోటికిఁ దగుల్పడకయున్న, విడిచివిడిచినలంకువనడలుపట్టి, బడుగుటం చలఁగాంచియప్పార్థిపుండు." చంద్ర.

నలఁగు. దే. అ. క్రి. 1. నలియగు; 2. పీడితమగు; "చ. పాది విసభోవిహారమునఁబూవునుబోలెనలంగకుండన, మదనమానుఁబట్టి కొని." ఉ, హరి. ౫, ఆ.—3. చెడు, "సీ. తూపుకంటఁజెలంగ రూపుమంటనలంగఁబంచబాణుఁడుపిరిపాలఁగనియె." ఉ, హరి. ౨, ఆ.—4. శ్రమపడు. "చ. ఇడుమపాట్లకుఁజొచ్చి నలంగి తంచునె, కుడుతమకంబుతోడఁదల గ్రుచ్చికట్టంగిటఁగూర్చెనంతి టన్." కళా. ౪, ఆ.

నలఁగుడు. దే. వి. పీడనము.

నలఁగుడువడు. దస్. అ. క్రి. (నలఁగుడు+పడు.) పీడితమగు.

నలఁగుడువెట్టు. దే. స. క్రి. (నలఁగుడు+పెట్టు.) పీడించు. "అర్ధశకంధరుఁడూర్ధ్వలోకముల్ నఁగుడువెట్టనెంచి." ఉ, రా. ౫, ఆ.

నలఁచు. దే. ప్రే. నలఁగఁజేయు. "ఘనాలిచండకాండవృష్టిన్ నలంప వచ్చు." రాఘ. ౨, ఆ.

నలకూబరుఁడు. సం వి. అ. పుం. కుబేరునికొడుకు.

నలదము. సం. వి. అ. న. 1. వట్టివేరు; 2. పూఁదేనె.

నలమేనిదొర. దస్. వి. విష్ణువు, కృష్ణుఁడు. "సీ. లీలమైపూలం బుఁగేలఁబూనినవాఁడు నలమేనిదురతూపుగలుగువాఁడు." కృష్ణ. ౧, ఆ.

నలి. ఉభ. దే. వి. 1. రోగము; 2. పొడి. విణ. 1. నలఁగినది; "సీ. మఱికొండవిరెక్కఁడూర్కొనినలినైనయలకనవాపాత్రునంటి రాఁజ." సావి. ౧, ఆ. (అత్రుడితమునందునలినలి, "గీ. నలిన

లించుచునలినలిగావించు." విజ. ౧, ఆ.)—2. సన్నము. "గీ. నరులలావినలిగానుబలిసినిలువ." లక్ష్మీ. ౨, ఆ.—క్రి. అన్యోన్యము. "ద్వి. నలిరేఁగిచిత్రాంగిపగరికిఁబోయె." పా. ౨, భా.—క్రి. విశే. యోగ్యముగా. "గీ. నాదుప్రశ్నములకునలినుత్తరములిచ్చి, వారిగొనుమునీవుకలసినట్లు." భార. అర. 2, ఆ. "ఎ, గీ. పురుషులుఁగాంతలుఁగామహార్ష, లలితనఁగఁగ్రోధాదులు లేకరుజయు, జరయునెఱుఁగకనలిఁజరింతురుదివంబు, నందునంతతనిర్భరానందమొంద." భార. అను. ౫, ఆ.—సం. వి. ఈ. స్త్రీ. సువర్ణసుత్తికి.

నలికండ్లపాము. దే. వి. నలికేఁచు, రక్తపుచ్ఛిక.

నలికము. దే. వి. సన్నఁదనము, తనుత్వము.

నలికిరి. దే. వి. నలికండ్లపాము.

నలికించే. దే. వి.———పై.—

నలిగులి. దే. విశే. మిక్కిలి నలఁగినది. "సీ. లోరంపుగొరిజల త్రొక్కునఁబొడలెల్ల నలిగులియైనసర్పనాథుఁడోడుఁగ." హరి. పూ. ౪,

నలిగొట్టు. దే. విశే. సన్నమగునది. "ద్వి. నన్నురమ్మనిపిల్చునలి హరిశ్చ. ౨, భా.

నలితిండి. దే. వి. చిఱుదిండి.

నలినము. సం. వి. అ. న. 1. తామర; 2. నీరు.

నలిని. సం. వి. ఈ. స్త్రీ. 1. తామర; 2. తామరకొలను, 3. తామరతీఁగ; 4. తామరతంపర, 5. మిన్నేఱు.

నలియు. దే. అ. క్రి. నలఁగు. "వ. ప్రక్కలునలిసియుడొక్కలు సులిసియు." ఉ. హరి. 3, ఆ.

నలు. దే. వి. వృత్తియందు హల్లుపరమగుచో నాలుగున కాదేశముగా వచ్చురూపము. (ఉదా. నలుగడ, నలుమూల మొ)

నలుఁగు. దే. అ. క్రి. నలియుగు (నలఁగుయొక్క రూపాంతరము.) వి. 1. స్నానమునకు మేనఁబూచుకొనుటకు కొన్నిగంధద్రవ్యములు చేర్చి నూఱెడుపిండి; ఉద్వర్తనము; "నన్నఁదనంబుగా నలుఁగు నూఱియు." భార. విరా. ౨, ఆ.—2. స్నానమప్పుడు పెండ్లికూఁతునకును, పెండ్లికొడుకునకును మేనలుఁగుపిండిపెట్టినలఁగుట. "క. అంతటన్నపుఁడంతఃపుర, కాంతలుఁగుంకుమహిమాంబుకస్తూరికలన్, వింతగనలుంగులిడుదుని, కుంతీనందనులఁబెండ్లికొడుకులఁజేసిరి." పాంచా. ౪, ఆ.

నలుఁగుడు. దే. వి. నలఁగుడుయొక్క రూపాంతరము.

నలుఁడు. సం. వి. అ. పుం. 1. ఒక రాజు; 2. ఒక వానరుఁడు; 3. పితృదేవత.

నలుకువ. దే. వి. 1. రోగము; 2. బాధ, "వ. కావునవలుకనలుకువకునిలుకడయగుటందానివిడువవలయు." య. 3, ఆ.

నలుగురు. దే. స. నాలుగునకు మహన్మహతీవాచకబహువచనాంతాదేశము.

నలుచే. దే. ప్ర. నలియఁజేయు.

నలుతుము. ద్వ. వి. (నాలుగు+తూము) నాలుగుతూములు, ద్రోణము.

నలుపు. యు. దే. ప్ర. నలుచేయొక్క రూపాంతరము. వై. వి. నీలవర్ణము. విశే. నీలవర్ణముగలది. "గీ. జ్యోత్స్నగాఁగదమిశ్రనాముభయభాగ్య, బడుపతికందునలోలెలొప్పెద్దునలుపు." వై.

నలువ. ద్వ. వి. (నాలుగు+వా.) బ్రహ్మ, చతుర్ముఖుఁడు.

నలువంద్రు. ద్వ. స. నలువదిమంది. (నలువదికి మహన్మహతీవాచకరూపము.)

నలువది. ద్వ. స (నాలుగు+పది.) నాలుగుపదులు.

నలువు. దే. వి. 1. ఒప్పిదము; "ఎ, గీ. నకలవిధంబైనహరిభక్తి నలువుమెఱసి." (ఇక్కడ నలువుమెఱసి అనఁగా నలువై అని యర్థము.) పర. ౨, ఆ.—2. సామర్థ్యము. "వ. వలచుట్టునం జెట్టుడుండగొని నిలువనలువుగలపులింద్రులఁగొందఱనిలిపి." సా. ౪, ఆ.—విశే. ఒప్పిదమైనది.

నలువురు. దే. స. నలుగురుయొక్క రూపాంతరము.

నలుసాల. ద్వ. వి. (నాలుగు+సాల.) చుట్టుకొల్లారు.

నలుసు. దే. వి. తృణాదిలేశము, రేణువు. "చ. మరలకుగుండెరల్ల దము కూరులజెందములోని కొట్టు ఖీ, చరతలికంటిలోనలుసు సాధ్యులకొంగునన్నదిచ్చి భూ, మరులకునెల్లనాఁడుమెడఁ జట్టినపాము ముకుంద్రకోటపెఁ, బొరిఁబడనున్నయావిడుగుఁ బొల్పఱఁజేసితిసత్యరాఘవా." రా. యు, కాం.

నల్లురు. దే. స. నలుగురుయొక్క రూపాంతరము.

నల్తుము. ద్వ వి. నలుతుముయొక్క రూపాంతరము.

నల్ల. యు. దే. వి నెత్తురు. "నల్ల ద్రావుడుదోశ." అచ్చ. యుం, కాం.—వై. 1. నలుపు; "గీ. అమృతాశ్వంబుధవళదేహంబునందు నల్లగలిగినవిద్ఛునాకుచ సి, వగను." భార. ఆది. ౨, ఆ.—2. బాగు*. విశే. నలుపైనది. "ఈ నల్లతిరునామమిచటదొరక." వై. 3, ఆ.—[నల్ల అను విశేషణము ముందుగల సంజ్ఞావాచకశబ్దములు —నల్లకచోరము, (చోరము కీ.) నల్లగగ్గెర, (కరంజకము కీ.) నల్లగజిక, (బాలతృణము కీ.) నల్లగలువ, (ఇందసరము.) నల్లగింజెన, (నీలపుష్పి కీ.) నల్లగినియ, (గినియ కీ) (గినియనే నల్లగినియయందురు.) నల్లగినియ, (అతసి కీ.) నల్లగురిగింజ, (కృష్ణపాకి.) నల్లగురిజే, (కృష్ణగుంజ కీ.) నల్లగూబ, (కృతమాలకము.) నల్లగొలమిడి, (నీలదూర్వ కీ.) నల్లగోరంట, ఆర్తగళము కీ.) నల్లచీమ, (మర్కటపిపీలిక. నల్లచెఱకు, (అసిత్పుండ్ర కీ.) నల్లచేమ, (కృష్ణాలుకము కీ) నల్లజీలకఱ్ఱ, (కారవి.) నల్లతుమికి, (కాకతిందుకము కీ.) నల్లతెగడ, (కాలమేషిక కీ.) నల్లతోఁటకూర, (కాలమారిషము కీ.) నల్లదిరిసెనము, (ఇరుగుడు కీ.) నల్లదోమ, (తీక్ష్ణతుండము.) నల్లనేలగుమ్ముడు, (క్షీరవిదారి కీ) నల్లపిచ్చుక, (పోతకి.) నల్లపులుగుడు, (కృష్ణకాంభోజి కీ.) నల్లపెసలు, (శింబికము.) నల్లబుడుసర, (కాకమాచి కీ.) నల్లమద్ది, (అశ్వకర్ణము కీ.) నల్లయిరుగుడు, (కృష్ణశింశప కీ.) నల్లయుప్పి, (దుర్నామ కీ.) నల్లయుమ్మెత్త, (హిమిక కీ.) నల్లరఁటి, (కృష్ణరంభ కీ.) నల్లవావిలి, (శేఫాలి కీ.) నల్లవెదురు, (కృష్ణసారకము కీ.) నల్లావలు, (రాజిక.)]

నల్లగ్రుడ్డు. ద్వ. వి. కంటిలోని నల్లనిగ్రుడ్డు, కనీనిక.

నల్లచ్చిగాఁడు. ద్వ. వి. (నల్ల+అచ్చెనము+కాఁడు.) వతివిశేషము, భవద్వారము.

నల్లతీఁగ. వై. వి. కస్మిరాతీఁగ, కృష్ణవల్లి.

నల్లదాసరిగాఁడు. ద్వ. వి. (నల్లదాసరి+కాఁడు.) కాఁకిలు, కమతము. (చూ. గండె.)

నల్లద్రావుడు. దే. వి. (నల్ల+త్రావుడు.) రాక్షసుఁడు, అస్రపుఁడు. "ఎ, గీ. అల్లనల్లద్రావుడుమూఁకలఁద్రెళ్లఁజేసి." అచ్చ. అర, కాం.

నల్లన. వై. వి. నలుపు, కృష్ణవర్ణము. (విశేషణముగుంటో. "ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు కృపారసంబుపైఁ, జల్లెడు వాఁడుమౌళిపరిసర్పితపింఛములవాఁడు నవ్వురా, జెల్లెడుమోమువాఁ డొకఁడు చెల్వలమానధనంబుఁదెచ్చెనో, మల్లియలారమీపొదల మాటున లేఁడుగదమ్మచెప్పరే." భాగ. ౧౦, స్కం. పూ. చూ. అలకన.)

నల్లనయ్య. వై. వి. (నల్లని+అయ్య) కటివేల్పు, కృష్ణుఁడు. "ద్వి. అన్న నీవిపుడునన్నడిగినవెల్ల, నన్నల్లనయ్యమాయాసాల కంబు." విష్ణు. పూ. ౧, అ.

నల్లపూస. దవ్. వి. కొందఱు ముత్తయిదువలు గ్రుచ్చిమెడను గట్టుకొనెడు చిన్న నల్లగాజుపూస.

నల్లమందు. దవ్. వి. అభిని.

నల్లమదుఁగు. దవ్. వి. మిక్కిలి లోతుఁగల మడువు.

నల్లవడు. వై. అ. క్రి. (నల్ల+పడు.) నల్లనగు.

నల్లవలువతాలుపు. దవ్. వి. బలరాముఁడు, నీలాంబరుఁడు.

నల్లవో. వే. అవ్య. ఔరా. "ఉ. నల్లవోసిక్కమాడెన్నృపసందన ముందట ద్రోణుఁడొక్కడుఁగా." భార. విరా. ౪, అ. (రూ. నల్లవో, "గీ. ఇంత ప్రౌఢకిరీటికెదురనిలువ, వెఱవకున్నప్డు ద్రోణుండవింటివాఁడు, నల్లవోకనయున్నసేనకునోకండ్ల, బలిమిఁ దలమిఱునేయట్లునిలువవలదె." భార. వి. ౫, అ.)

నల్లి. దే. వి. (నల్ల+ఇ.) పఱుపులయందుండి నెత్తురుత్రాగెడు పురుగు, మత్కుణాలు.

నల్లిండ్లు. దే. వి. బ. (నల్ల+ఇండ్లు.) అగ్రహారము. "క. మతుఁ డునుగుశినిధిచెఱువున, గృతియునునల్లిండ్లువనముకీఁ తిలోపల నం, తతులిందులోనన్నెనఁగఁ, గృతివలనఁగలుగుసంద్రు కీర్తియు గతియుఁగా." మై. ౧, అ. (హోమానధూమముచే నల్లనివని యిఱుంగునది.)

నల్లిక. దే. వి. నలికండ్లపాము.

నల్లె. దే. వి. జేన. (చూ. అంటసిల్లు.)

నల్లెరు. దే. వి. నల్లేరుయొక్కరూపాంతరము

నల్లేరు. దే. వి. ఒకదినుసు తీఁగ, వజ్రవల్లి.

నల్వది. దవ్. స. నలుబదియొక్కరూపాంతరము.

నల్వము. సం. వి. అ. పుం. నన్నూరుమూరలదూరము.

నల్వురు. దే. స. నలుపురుయొక్కరూపాంతరము.

నవ. దే. వి. జిల, దురద, కండూతి.

నవటాకు. హిం. వి. సేరులో ఎనిమిదవవంతు.

నవఁత. దే. వి. 1. నవయుట; "ద్వి. తెవులునుమదిమియుఁదీవ్ర వేదనయు, నవఁతయులేనిప్రాణంబులుగాన." రా. కిష్కిం, కాం.—2. దుఃఖము. "ద్వి. నారచీరజడల్ నవఁతమైఁదాల్చి, నారాకఁగోరుచున్నమహామహుఁడు." రా. అర, కాం. (అలఁత వంటిది.)

నవకము. ఉభ. దే. వి. మృదుత్వము. "గీ. నవకిరీటమంబుల నవకమునకు, నన్నదమ్ములువోనినీయడుగుఁదమ్ము లెంతదూరిమ్ము నడిపింపనిచ్చగించె, నొక్కనిర్దయమైననీయుల్లమిపుడు." వై. 3, అ.—సం. అ. స. తొమ్మిది.

నవక్షారము. సం. వి. అ. పుం. నవాసారము.

నవగోజె. దే. వి. పెద్దగుడారము.

నవతి. సం. స. ఇ. స్త్రీ. తొంబది.

నవనము. సం. వి. అ. న. స్తోత్రము, పొగడ్త.

నవనీతము. సం. వి. అ న. అప్పుడు చిలికియెత్తినవెన్న.

నవమము. సం. విశే. (అ. ఆ. అ.) తొమ్మిదవది.

నవమాలిక సం వి. ఆ. స్త్రీ. విరజాజి.

నవమి. సం. వి. ఈ. స్త్రీ. పక్షమునందు తొమ్మిదవతిథి. విశే. తొమ్మిదవది.

నవము. సం. వి. అ. పుం. స్తోత్రము. విశే. క్రొత్త.

నవయు. దే. అ. క్రి. 1. (రోగాదులచేత) కృశించు, "క. అనిల నందనుఁడు మహో, దేవగాత్రుఁడగుచుదప్పిన, నాగముక్రియ నుండకున్నె నవసివనముగఁగా." భార. అర. ౫, అ.— 2. కుపించు. "సీ. వెడలునిట్టూర్పులవేఁడిమినవసినయధర పల్లవముకారాకుఁబోల." భార. అర. 2, అ.

నవరంగము. సం. వి. అ. స. గృహవిశేషము. "మ. విదపదపద నాంతరాళనవరంగక్షోణిరాణించును, జ్వల వజ్ర ప్రజాళంఖసంఘ నిభ భాషామోవజిహ్వస్థలిన్." పాండు. ౫, అ.

నవరు. దే. వి నగరుయొక్కరూపాంతరము. "క. వివిధోత్సవంబు లతఁగా, నవర్లలోఁదోఁచుకీడనకుఁదోడ్తోఁగాం, తివిధానంబుననిర వన, మునుబురోహితుఁచేయనవరతంబుగా." భార. శాం. ౨,అ.

నవల. దే. వి. ఆఁడుది, ఇంతి. "క. అన్నవలముద్దుమోమును, దిన్ననినెన్నడుము నగవు దేఱెడుకన్నల్" విక్ర. ౫, అ. (రూ. నవలా. "మ. నతనాభిగానవలానొకానోకమరున్నారీ శిరోరత్న ముగా." పాన్. ౨, అ.)

నవాతు. దే. వి. మిక్కిలి తెల్లనిగడ్డ చక్కెర. (చూ. కవర.)

నవారు. హిం. వి. మంచమునకల్లునూలుపట్టె.

నవాసారము. వై. వి. ఒకదినుసు ఉప్పు.

నవి. దే. వి. కరగోడపెట్టుటకు నిడుపున త్రవ్వియెత్తినమట్టిపల్లము.

నవీనము. సం. విశే. (అ. ఆ. అ.) నూతనము, క్రొత్త.

నవుకరి. హిం. వి. కొలువు.

నవుకరు హిం. వి. కొలువుకాఁడు.

నవ్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. నవీనము; 2. నుతింపఁ దగినది.

నవ్వు. దే. అ. క్రి. 1. హసించు; 2. వికసించు. "ఎ, గీ. చూత పున్నాగకురవకాశోకతరులు, నసెన్నవ్వులు పువ్వులైనివ్వటిల్ల." రామా. ౨, అ. (ఇది పై రెండర్థములకు నుదాహరణము.)—స. క్రి. 1. పరిహసించు; "ఉ. అవ్వలనెన్నిలేవిట మహాగహనం బునఁగుంజవృక్షముల్, దవ్వులెయిప్పుడున్నయది దామనకుందగు కాణయాచియే, యివ్విధిమున్నయే నెఱిఁగి యెంతయుఁజెప్పననాద రంబుతో, నవ్వితిగానిపుడుమనంబునమీఁదటిహానిదీనిధి." పంచ. నా. ౧, అ.—2. అపహసించు. "గీ నువ్వుఁబువ్వునవ్వజవ్వని నాసిక." విజ. ౧, అ.—వి. 1. హాసము; 2. వికాసము; (చూ. హసించు, వికసించు అను నర్థముల యుదాహరణము) 3. పరి హాసము; "క. అస్మృతముపాతకముగునై, ననువనితలయెడను దెండ్లి నవ్వునమృతివ, చ్చినపరధనముచెడుచో, వినుమదిపాపంబుగాదు విమలచరిత్రా." సం. "ననర్మయుక్తమన్నృతంహినస్తి నస్త్రీషురాజన్న వివాహకాలే, సగురవ్యర్థేనాత్మనోజీవితార్థే పంచాన్నృతాన్యాహురపాతకాని." భార. శాం. 3, అ.—4. అపహాసము (వాని ప్రకృతి నవ్వులపాలైనది.)

నవ్వుఁబాటు. దు. వి. (నవ్వు+పాటు.) నగుఁబాటు, అవహాసము. "ఎ, గీ. నాకతంబునవచ్చిననవ్వుఁబాటు, మాటునడఁచినీకీర్తిచుగనిఁదత్తు." ఉ, హరి. ౫, అ.

నవ్వుటాల. దే. వి. నవ్వులాటయొక్క మాఱురూపము. "ఉ. నావుడునవ్వుటాలకనిన ల్బవవాత్మజయింతయేటికిఁ." భార. ఉద్యో. 3, అ. "రామసామిశానవ్వుటాలటులొక్కమ్మునఁదక్కరద్వయముప్రయ్యంజేసి." (నవ్వుటాల—నవ్వుటాలగా.) అధ్యా. అర, కాం.

నవ్వులబండి. దే. విణ. నవ్వుచు స్వభావముకలది.

నవ్వులాట. దే. వి. (నవ్వులు+ఆట) పరిహాసము.

నశించే. సం. అ. క్రి. నాశముగు.

నశ్వరము. సం. విణ. (అ. ఆ. అ.) నశించునది.

నష్టము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నాశమునొందినది; 2. మఱుఁగువడినది.

నష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. నాశము.

నస. ఉభ. దే. వి. 1. దురద; 2. ఉపద్రవము. (ప్రొద్దున లేచిన నీ నస నాకు పెద్దదిగానున్నది.) సం. అ. స్త్రీ. నాసిక.

నసగూఁటి. దే. విణ. (నసగూఁడు+ఇ) కామోద్రేకముకలది, జారిణి, "సీ. వినవెఱ్ఱికనరెత్తియెనరేఁగునసగూఁటి పూఁబోండ్లు తమయిండ్లపొంతకరుగ." హంస. ౧, అ

నసగూఁడు. దే. వి. కామోద్రేకము. "నసగూఁటఁగదుర్ణి చపల స్వభావలై." పంచ. నా. ౨, అ.

నసిమిరి. దే. వి. దురద, కండూతి.

నసుకు. దే. వి. అసత్యపుమాట. విణ. అసత్యము.

నస్తితము. సం. వి. అ. పుం. ముక్కుత్రాడుకుట్టినయెద్దు.

నస్యోతము. సం. వి. అ. పుం.——పై.——

నళ. సం. వి. అ. పుం. సంవత్సరవిశేషము. (చూ. సంవత్సరము.)

నా.

నా. దే. స. నేను అనుదానికి ప్రాతిపదికము.

నాంచారు. అర. వి. ఒకదేవత

నాంది. సం. వి. ఈ. స్త్రీ. 1. దేవతలు బ్రాహ్మణులు లోనగువారు చేయునట్టి ఆశీర్వాదము; 2. నాటకప్రారంభమునందు జరపెడు మంగళము; 3. భేరి.

నాందీకరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆశీర్వాదము చేయువాఁడు; 2. భేరివాయించువాఁడు.

నాందీవాది. సం. విణ. (న. ఈ. న.)

నాఁగటిచాలుకూర. తద్భ. వి. కఱిగొట్టు, లాంగలికి.

నాఁగటిచాలు పేరియతివ. దు. వి. సీత. "క. కన్నియతల మానికముగు, నన్నాఁగటిచాలు పేరియతివను పిరికిం, దెన్నుద్దినిత్తు కానిదని, యిన్నీచుఁడురథముమీఁదనిడుకొనికడిమిన్." రామా. ౫, అ.

నాఁగటి-చిప్ప. దు. వి. (నాఁగలి+చిప్ప.) (నాఁగటి) పలక.

నాఁగటిజోదు. వై. వి. (నాఁగలి+జోదు.) బలరాముఁడు, హలాయుధుఁడు. "ఉ. లాలనరీగజాంతకుఁడులాతృననాఁగటిజోదు నైనఁగం, గెలనెగిటదంచిబలుగల్పుఁబయిండి నెలంతసేలుకోఁ, జాలినవాఁడు." య. ౧, అ.

నాఁగటిదుంప. దు. వి. (నాఁగలి+దుంప.) (చూ నాఁగటి చిప్ప.)

నాఁగలి. వై. వి. దున్నెడుపాధనము, లాంగలము. "గీ సక్రంధ పీఠంబుమీఁదనాఁగలిదగిల్చి." పారి. ఉ. ౧, అ.

నాఁగు. దే. వి. ధాన్యమునకు వడ్డిగానిచ్చు ధాన్యము. "సీ. అదటి రెడ్డికామాళ్ల నలపాలాయుధపాణినాఁగునకడుగుధాన్యంబుకొంత." పాండా. ౧, అ.

నాఁగురు. వై. వి. నాగిని కి.

నాఁగెలు. వై. వి. నాఁగలియొక్కరూపాంతరము.

నాఁగేలు. వై. వి. నాఁగెలుయొక్కరూపాంతరము.

నాఁచికోలు. దే. వి. (నాఁచికొనుట.) అపహరించుకొనుట. "ఉ. ఫల్గునుఁడందఱమీఱిసైంధవ, ప్రాణమునాఁచికోలునకపాలకలంపఁగమర్త్యకృత్యమే." భార. శల్య. ౧, అ.

నాఁచే. దే స క్రి అపహరించే. "ఉ. ఏఁచుగదమ్మునాహృదయవిత్తమునాఁచినవాఁడుచుగ్గలి." అని. ౨, అ.—వి. పిఁగపాఁచి, కుంభిక.

నాఁడు. దే. వి. 1 అకాలము, "ఉ. వేఁడినవేఁడిమాటన్పరు పిరుఁడుసైఁపకకర్ణరంధ్రముల్, చూఁడినభంగిఁదాఁకినటయుత్రుక్కి మనంబున నొచ్చినిన్ను నే, నాఁడునృపాలపుత్రివని నమ్మివరించితిఁగాకయిట్లయిన్, నేఁడొకకాలనప్పమయినీవిటుసేయుటనాకుఁదోఁచునే." రా. అ, కాం —2. ఆదినము. "క. నాఁటికయిదేండ్లవాఁడవ, మాటలనిక్కృలింబుదలఁచి మానసమునన, త్తోఁటులమీఁదనుబందులు, గీఁటుకొనచు దుష్టబుద్ధిక్కృత్రిమబుద్ధిన్." జై. ౭, అ. [నాఁడు అనుటకు అనాఁడు అనియు నొకానొకచోట ప్రయోగము కానఁబడుచున్నది. "క. ఏనాఁడుబ్రహ్మసృష్టినో, యేనాఁడుప్రజానమృద్ధినిర్ధరగనెనో, యానాఁడెనిలువనీడని, యానీడముఁగటికిఁ నరేశ్వరయనిన్." ఉ, రా. 2, అ వృత్తియందు కేవల కాలవాచకమును దినావాచకమునగు. "చిన్ననాఁడు." "వానాఁడు" మొ. ప్రామాణిక కవిప్రయోగములందిది నిర్బంధపుగానునుగానంబడియెడి. "క. మీటుగలరథికులనుజొక, నాటికివేఫురవధింతునరుకరములునో, నాటిపడవైచునంతకు, వేఁటాడదఁబ్రతిబలంబు విరులనెల్లన్" ("మీటుగలరాజరథికుల, నాటికివేఫురవధిఁతు." అని వ్రాఁతప్రతులయందు పాఠము కనఁబడుచున్నది.) భార. ఉద్యో. ౪, అ. "ఉ. నాటికి నెట్టిదైవఘటనంబుననో నినునొల్లకింతయున్, గాటపుఁగోపమున్ వినుమఁగాఁదనునమ్మెయినంటిఁగాకభూఁ, దోఁటకుజీవకాంద్రుమునలొల్లిటివారలులేరేనీవిధుం, డేటికిఁబోవఁగావలయునీవటుపోవఁగనేలకూఁతురా." కాశీ. ౪, అ. మఱియు చూ. రెన్నాళ్లు, మూన్నాళ్లు మొ.] 3. కాలము. (అనాఁడు, ఏనాఁడు, ఎల్లనాఁడు.)

నాఁడెము. వై వి నాణెమునకు మొదటిరూపము. (చూ. నాణెకత్తె. నాణెకాఁడు.)

నాఁపతాయి. దే. వి. (నాఁము+తాయి.) విపశిల. (దీనిని త్రొక్కినను ఆ చోట నొప్పికలుగును.)

నాకబలి. సం. వి. ఇ. పుం. (చూ.) నాగబల్లి. "పొలుపుమీఱఁగనాకబలిక్కృత్యములుఁబల్లి." కాశీ. 2, అ.

నాకము. సం. వి. అ. పుం. 1. స్వర్గము; 2. ఆకాశము.

నాకిని. సం. వి. ఈ. స్త్రీ. దేవతాస్త్రీ.

నాకు. దే. స. క్రి. లేహనముచేయు

నాకులి. సం. వి. ఈ. స్త్రీ. సర్పాక్షీ.

నాకువు. సం. వి. ఉ. పుం. 1. పుట్ట; 2. కొండ; 3. ముని.

నాకేశుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

నాక్రము. సం. వి. అ. పుం. నక్రముయొక్క ముఖమువంటి ముఖముగల నక్క.

నాగ. వై. విశ. 1. పూజ్యము*; (నాగబెత్తము మొ.) 2. పెద్ద*. (నాగగన్నేరు మొ.)

నాగఁడు. వై. వి. శేషుఁడు

నాగకేసరము. సం. వి. అ పుం. ఒకానొకచెట్టు.

నాగకేసరులు. దన్. వి. బ. ధాన్యవిశేషము.

నాగగన్నేరు. దన్. వి. ఒకదినుసుగన్నేరు. "నాగగన్నేగులు మూనాళ్లశోభగు." భల్లా 3, ఆ

నాగజిహ్విక. సం. వి. ఆ స్త్రీ. మణిశిల.

నాగదంతకము. సం. వి. అ. పుం. గొంజ్లనుతగిలించెడు నాగవాసము

నాగదాళి. దే. వి. ఒకదినుసు ముండ్లచెట్టు.

నాగనేరెడు. దన్. వి. ఒకదినుసు నేరెడుకే.

నాగపడగలదండ. మి గ్రా. వి స్త్రీకంఠభూషావిశేషము. "ద్వి. భామురంబగునాగపడగలదండ, యామహఁజేరె నయ్యగ్నిశిఖ నీదండ." భాగ. ౧౦, స్కం. (చూ. నాగపడగలు.)

నాగపడగలు. మి. గ్రా వి. బ పాఁవపడగవలె నేర్పడియుండు కర్ణభూషావిశేషము.

నాగపసాని. వై. వి నాగవల్లినడపెడు ముత్తయిదువ.

నాగపాశము. సం వి. అ పుం. 1. వరుణునియాయుధము; 2. రతబంధవిశేషము

నాగపెంజెర. దన్. వి ఒకదినుసు పెంజెర.

నాగప్పసాని. వై. వి నాగపసానియొక్క రూపాంతరము.

నాగబంధము. వై. వి. సర్పాకారరచన. (చూ. ఎగవు.)

నాగబల. సం. వి. ఆ. స్త్రీ బిఱ*.

నాగబెత్తము. వై. వి. పొన్నుతోడి మంత్రపూతమైన చిన్నపేము. "ఉ. లలితవుబాదిపూఁతయును లాతపుఁగోలయుఁ గక్షపాలయుఁ, మలఁగొనుచిన్నికెంజడలు మంతులపొత్తము నాగబెత్తముఁ, బలిగనుపట్టుకన్నెరయు బాహిరిమోదము సింగినాదముఁ, జెలువలరంగనొవ్వనొకసిద్ధుఁడుడెంగపువారువంబుతోఁ." కళా. ౨, ఆ.

నాగమల్లె. వై. వి. ఒకదినుసు మల్లె, అప్పవత్రిక.

నాగము. సం. వి. అ. న. 1. తత్తు; 2, తగరము; 3. రతబంధ విశేషము. పుం. 1. పాము; 2. ఏనుఁగు; 3. కొండ; 4. గ్రహము; 5. గొంజ్లతగిలించెడునాగవాసము; 6. మబ్బు; 7. ఒక ఉపవాయువు; (చూ. వాయువు.) 8. ముస్తె; 9. నాగకేసరముకే; 10. పొన్నకే; 11. (ఉత్తరపదమైనపుడు) శ్రేష్ఠము. (అష్టనాగములు. అనంతుఁడు, వాసుకి, తక్షకుఁడు, శంఖపాలుఁడు, కులికుఁడు, పద్మఁడు, మహాపద్మఁడు, కర్కోటకుఁడు.)

నాగముస్తె. వై. వి. భద్రముస్తకముకే.

నాగరంగము. సం. వి. అ. పుం. నారంగము, నారింజకే.

నాగరము. సం. వి. అ. న. 1. శొంఠి; 2. ముస్తెకే; 3. నాగర దేశీయాక్షరము. పుం. గోరంటకే. విశ. నగరమునఁబుట్టినది.

నాగరికత. సం. వి. ఆ. స్త్రీ. నాగరము.

నాగరికము. సం. విశ (అ. ఆ. అ.) నాగరమైనది.

నాగలోకము. సం. వి. అ. పుం. పాతాళము.

నాగవము సం. వి అ. న. ఒక కరణము. (చూ. కరణము.)

నాగవలి. వై వి. నాగవల్లియొక్కరూపాంతరము.

నాగవల్లి. ఉభ. వై. వి. పెండ్లిలో నాలవనాఁడు జరుగు శుభ కార్యము. "సీ. నాగవల్లిమించెనానామనీషివు, న్నాగవల్లికర్ప బాగుదీర్చి, లొన్నాగమెల్లియను చుఁదక్కువారలొసఁగు, నాగవల్లి మాత్రనాఁడలంప." పాంచా. ర, ఆ.—సం. ఈ. స్త్రీ. తమలపాకుఁదీఁగ. (దీని తొడిమవ్యాధికరము.)

నాగవాసము. ఉభ. దే. వి. గొంజ్లముతగిలించెడు రెండు కొన లువంచిన యినుపకమ్మి. వై. 1. వేశ్యానర్తనము*; "సీ. ననుపుఁగాఁడయివేల్పునాగవాసముఁగూడిమహిమగోల్పడియనేమాం డజర్ల." పాన్. ౨, ఆ —2 ఆటమేళము*. "సీ. నాఁడెంపుఁ గోటలనాగవాసంబులఁగొమ్ములుఁగొమ్ములుగొనబునూప" అచ్చ. బాల, కాం —సం అ. పుం. నాగలోకము.

నాగసంభవము. సం. వి. అ న. సిందూరము.

నాగసరము. వై. వి. 1. పాములవాఁడు, ఊఁదెడుబుర్ర. 2. సన్నాయి*. "ద్వి. కంచుకొమ్ములుబూరగలునాగసరము, లంచితపటహకాహళములుసరుసు." నల. ౨, భా.

నాగసుగంధ. సం. వి. ఆ. స్త్రీ. సర్పాక్షీకే.

నాగస్వరము. సం. వి. అ. పుం. పాములవాఁడు ఊఁదెడుబుర్ర.

నాగా. హిం. వి. శూన్యము, సున్న, విడిచిపెట్టఁబడినది.

నాగాంతకుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు

నాగిని. ఉభ. వై. వి. లోకాంతరముపొంది దేవతాత్వమువహించిన ముత్తయిదువ. సం. ఈ స్త్రీ. గొల్లజిడ్డుకే.

నాగుఁబాము. దన్. వి. (నాగు+పాము.) నాగము.

నాగులు. వై. వి. బ. నాగుఁబాము. "నాగులచవితివ్రతము." క్షేత్రయ.

నాగువు. వై. వి. నాగుఁబాము "గీ. పాతకముచేసియైనను బరిత పించి, ధరణిదానంబుచేసినధన్యుఁడనుచు, నయ్యగుముఁదక్కమింది నిర్గరాధినాథ, ఋబునమూఢ్విచమేటినాగువునుబోలె." భీ. ౫, ఆ.

నాగోదము. సం. వి. అ. న. ఉదరత్రాణము.

నాజూకు. హిం. విశ సున్నితమైన, నాణ్యమైన.

నాటం. సం. వి అ. పుం. రాగవిశేషము.

నాటకము. ఉభ. వై. వి. 1. నర్తనము; "దండకము. పెన్నాట కంబైనగ్రాల్లన్నులజ." పాండు. ౪, ఆ.—2. ప్రవర్తనము*. "సీ. పుండరీకాక్షునకుకొరిపూజలిచ్చె, నయముమలుచూడబడరి కాత్రముమునందు, నాఁగవిందుమయ్యరుఁరుపనాటకంబుఁ, జెప్పి చెవులకుఁబండువుగనేయుమనఘ" ఉ. హరి. ౨, ఆ.—స. అ. న. నాట్యప్రధానమైనదృశ్యకావ్యభేదమైనగ్రంథవిశేషము (ఇవి.—౧౦. నాటకము, ప్రకరణము, భాణము, ప్రహసనము, డిమము వ్యాయోగము, సమవాకారము, వీథి, అంకము, ఈహామృగము,)' పుం, న. నాటకగ్రంథముయొక్క నాటక్రియ.

నాటకసాల. వై. వి. నాట్యశాల. "చ. చిలుకలకొల్కి-కల్కి-యొక చేడియనాటకసాలమేడపై, నిలుచునవాడుమండి." పాం. ౫, ఆ.

నాటు. దే. అ. క్రి. గ్రుచ్చుకొను. "క. మీటుగలరథికులను శౌర, నాటికి వేళ్ళురవధింతునరుశరములునో, నాటిపడనైచునంతకు, వేటా డదబ్రతిబలంబువిరులనెల్లన్." భార. ఉద్యో. ౪, ఆ.—అం. ప్రే. గ్రుచ్చు. "శక్తిదళకంబకర్వరుపైనాటినన్." ఉ. హరి. 3 ఆ.—స. క్రి. (నేలను) నాటుకొనునట్లుగ్రుచ్చు. "ఎ, గీ. నాటె మందారతరువులతోటలందు." భీ. ౫, ఆ.—వి. 1. నాట్నము; (ఆచేనియందు నాటు ముగిసినది.) 2. నాటుట. "వఱ్ఱడినయ హార్యకూటములునాటినవాటులవెంబడిన్." చంద్రా. ౯, ఆ.

నాటుకొను. దే. అ. క్రి. నెలకొను. "గీ. నాటనుండియుఁగం మందునాటుకొన్న, దిగులుపెంపునవమదేవదేశకులను, దిగులఁ బదిలంబుగాఁబించిమెదలనీక, యొక్కకారాగృహంబునఁనునిచియుం డె." వి. పు 2, ఆ. (ప్రే. నాటుకొలుపు.) "క. అమూల మునిచెట్లకు, నామేఁదంగనికరంబు నాటుకొలుపుచున్, వేమొనలు తెచ్చిరక్కసి,గానిడిఁగడపుమనియతనికడఁగడుఁజెపుమా." అచ్చ. యు. కాం.

నాటుపురము. అర. వి. పల్లెటూరు

నాట్నము. దే. వి. నాటునట్లుగువాని నాటుట. (దీనికి మొదటి రూపము నాటనము)

నాట్యము. సం. వి. అ. న. 1. నృత్యము; 2. నృత్తగీతవాద్య ములకూడిక.

నాడా. హిం. వి. సన్ననినూలుపట్టె.

నాడి. సం. వి. ఈ. స్త్రీ. 1. నరము; 2. గడియకాలము; 3. నారి కుఱుపు; 4. ఈనె, 5. కాఁడ; 6. తెల్లగలిక; 7. మోసగాని వరిక. (ప్రాణాయామవిషయమున నాడులుమూఁడు. ఇడ, పింగళ, సుషుమ్న.)

నాడింధముఁడు. సం వి. అ. పుం. అగసాలెవాఁడు.

నాడిక. ఉభ. దే. వి. దేశము. "క. అన్నాతియునోడయఁడునటు, లన్నారనినీకృకోన కరుదెంచినదో, నన్నాయన్నాడికనా, యన్నా పొకిగొనఁజాలునట్టిదిచెపుమా." అచ్చ. అ, కాం. (నాడు యొక్క రూపాంతరము.)—సం. ఆ. స్త్రీ గడియకాలము.

నాడీవ్రణము. సం. వి. అ. పుం. నారికురుపు.

నాడు. దే. అ. క్రి. నాటు. "క. తోడనహాయనూతులనో, నాడఁగ నేయుటయు నకఁడునలిగికడఁకవిల్, క్రీడయపోలెఁగొనిమెయి, నాడఁగనిగిడించెఁద్రిదశ నారాచంబుల్." భార. కర్ణ ౨, ఆ.—వి. 1. దేశము; 2. జనపదము. "వ. ఇవ్విశ్వంభరనేద్వీపంబున నేదేశంబున నేనాటనేపలనేగ్రామనేక్షేత్రనేవేళనెవ్వండెద్దిసేయఁ దలంచె." అను. ౪, ఆ.

నాడె. దే. వి. పరుసునూలికండెనుంచి నేసెడు సాలెవాని సాధన విశేషము. (చూ. క్రొవిరి అనుపోసెడుగొట్టము అనునర్థము నుదాహరణము)

నాణకము. సం. వి. అ. న. రూపాయలోనగునాణెము.

నాణెకత్తె. వై. విశే. (నాణెము+కత్తె.) నాణెముగలది. (మొదటి రూపము నాఁడెకత్తె)

నాణెకాఁడు. వై. విశే.(నాణెము+కాఁడు.) నాణెముగలవాఁడు. (మొదటిరూపము నాఁడెకాఁడు.)

నాణెము. వై. వి. 1. ముద్రింపఁబడిన రాగి, వెండి, బంగారముల బిల్ల; 2. ఇచ్చిపుచ్చుకొనుటయందలి యోగ్యత*; 3. నాగరికత*. (నాఁడెముయొక్కరూపాంతరము.)

నాతము. దే. వి. బత్తెము. "ఉ. కొల్చిరవేదపాదలన్, దప్పని జీతనాతములఁదప్పట భూపగణ మ్ము యిత్రున్." రా, వి. ౨, ఆ.

నాతి. దే. వి. ఆఁడుది, ఇంతి

నాతుక. దే. వి. (నాతి+ఉక.) నాతియొక్కరూపాంతరము. (స్వార్థమున ఉక)

నాదము. సం. వి. అ పుం. ధ్వని, మ్రోఁత.

నాదారు. హిం. విశే లేమిడిగల, చిక్కిన.

నాదించు. సం. అ. క్రి మ్రోఁగు. "గీ. గంటనాదించిఁనితాన గంగ తేఁటి, మొరయుచుఁదనాసఁలధరముఱుమురీతి, నురుముగీచిన భాతి నయ్యుగ్గపులాప్త, నారిఁగమునఁ మ్రోసెనాదారకపుడు." శశాం. ౫, ఆ.

నాదు. వై వి. ధ్వని. "ఎ. గీ నాడమొలనూలిగంటలనాదువినక." పా. ౨, ఆ.

నాదేయము. సం. వి. అ. పుం. కైవడిముస్తె*. విశే. నదీసంబంధ మైనది.

నాదేయి. సం. వి. ఈ. స్త్రీ 1. కత్తలి*, 2. నారదము*; 3. తక్కలి*, 4. దాసనము*; 5 నీరుప్రల్ల*, 6. గాలి నేరేము*, 7. నేలనేరేడు*.

నాధము. సం. వి. అ. పుం. మఱుత్రాడు.

నాధవంతుఁడు. సం. విశే. (త్ ఈ త్.) పరాధీనుఁడు.

నాధుఁడు. సం. వి. అ. పుం. 1. పెనిమిటి; 2. తేఁడు; 3. ఇంద్రుండు.

నాన. వై. వి. సిగ్గు*. "క. మాయయ్యకుఁబాయకవని, సేయుచు దీవించి ప్రియము సేయుచునుండెన్, మీయయ్యయేటిమహిమలు, నాయొద్దనెపలుకనీకుఁనయులేదె." భార. ఆది. 3, ఆ.

నానఁబ్రాలు దే. వి. (నానన్+ప్రాలు.) నానబియ్యము.

నానగఁడ. వై. విశే. సిగ్గుమాలినవాఁడు. "చ. చిలుకలు గప్పు దప్పిరలు కీలమయూఖుఁటు దేఁటులాదిగాఁ, గలసినవిల్తుపాధనని కాయములేలకుపటులంగనా, కిలముటఁగానదానివిడఁగొట్టుకల్పట్టక దొట్టసెగరా, గులమని యిట్టిఁగదరు కొండలు బోడలునానగం డర్రి." పాండు. ౫, ఆ.

నానబియ్యము దే. వి. (నానన్+బియ్యము.) నానఁబెట్టిన క్రొత్తచేరుసుబియ్యము, లాజము.

నానారూపము. సం. విశే. (అ. ఈ. అ.) పలుదెఱఁగులు గలది,

నాను. దే. అ. క్రి. ద్రవద్రవ్యముసోఁకుట బదులుగాఁడుండు, వి. నాను క్రొవి.

నానుక్రొవి. దే వి. కంఠాభరణవిశేషము.

నానుచు. దే. ప్రే. నానఁజేయు. "గీ. అలరుదేనియనానిచిమొలక గట్టి." పాండు 3, ఆ. (రూ. నాన్చు. చూ. కొరి.)

నానుడి. దే. వి. (నాను+నుడి.) 1. (రూ.) కింవదంతి; 2. సామెత. "చ. వింటలేదెయుం, టగరిచిరచ్చగఱువ్వనుసనానుడి నానుడి నిక్కమయ్యెంబగున్." శా. ౨, ఆ.

నానుడు. దే. విశే. తడిసినది. (నానుడుసేల.)

నానుడుపాన. దే. వి. విడువక పలికెడు పాడిపాడి చిలుక మాటల వర్ణము.

నానుపు. దే. క్రి. దేలునచేయు.

నానుబోర. దే. వి. మాంసముగల తొడ్డు.

నాన్తెల. దే. వి. ధాన్యవిశేషము. (చూ. కంటిక.)

నాపసాని. వై. వి. నాగవసానియొక్క రూపాంతరము. "ఉ. అప్పుడు నాపసాని తరుగత్రికమండలి హేమకుంభికల్, మువ్వది మూటిఁ జాట్టుని డిమిత్తియము ల్ఘటియించి కంతులం, దొవ్వగఁజాట్ దేవతలిన తక్కట భక్తిని బాడుకొంచుఁదాఁ, జెప్పినరీతి దంపతుల జేయఁగఁజేసెఁ దదర్హకృత్యముల్." భిల్లా. ౪, ఆ.

నాపితుఁడు. సం. వి. అ. పుం. మంగలవాఁడు.

నాభి. సం. వి. ఇ. స్త్రీ. కస్తూరి. పుం, స్త్రీ. బొడ్డు. పుం. 1. వసనాభి; 2. బండికంటినడిమి తూము; 3. తిలకము; 4. క్షత్రియుఁడు, 5. చక్రవర్తి.

నాభిజన్ముఁడు. సం. వి. న్. పుం. బ్రహ్మ, పొక్కిలిచూలి.

నామకరణము. సం. వి. అ. న. బిడ్డలకు పేరుపెట్టుట. (చూ. కర్మము.)

నామకా, నాముకా. గ్రా. క్రి. విశే. పేరుకు.

నామగుంట. దఏ. వి. (నామము+గుంట.) గళగర్తము

నామధేయము. సం. వి. అ. న. అభిధానము, పేరు.

నామమడఁచు. మి. స. క్రి. (నామము+అడఁచు.) చంపు. "క. జననియుఁ దండ్రియుఁ దొలుత, మునఁ జేసిన పాపకర్మమున గాక మయో, ధనుఁడు మొదలైన నూర్వుర, ననఘుఁడు ధర్మజుఁడు నామ మడఁపఁగఁ దగునే." భార. స్త్రీ. ౨, ఆ.

నామము. ఉభ. దే. వి. నొసలపెట్టుకొనెడు బొట్టు. "ఎ, గీ. మంచికపురంపుఁగీఱునామములు దీర్చి." (ఇక్కడ స్త్రీ ప్రకరణ.) చంద్ర. "మ. నొసలన్ నామము లెంతదాల్చిన నుజాలున్ నీకు సేవాపరులై, వసుధాజ్యల్." (ఇక్కడ పురుషప్రకరణ.) మత్స. 3, ఆ.—సం. న్. న. నామధేయము.

నామరులు. దే. వి. (నాము+మరులు.) పాచికలు. "చ. బలిఁ పుఁ బద్మజాండ మనుపాళి ఘటించటమేఁ దలఁబడ్డజీ, ఫులనెడుపారలుంచి తహిపుట్టఁగ సమ్మిహిరేందు నామముల్, కలిగిన నామరుల్గా నియలోకచిత్రదురోదరంబుగా, నలరమితోడ నాడుకములాత్మఁడు మైకొనెఁగంటె జూదముల్." దమ. ౧, ఆ.

నామర్దా. హిం. విశే. పుంస్త్వములేనివాఁడు, పిరికివాఁడు.

నామా. హిం. వి. వ్రాఁతపూర్వకమైనది. (కరారునామా, రాజీనామా, వాకాలతునామా మొ.)

నాము. దే. వి. జొన్నలోనగువానికొయ్యగా ఱునచిగిరించిన మొలక. (దీనిని పశులుతిన్నను మృతినొందును.)

నాముషీ, నామూషీ. హిం. వి. అవమానము.

నాయంకరము. దఏ. వి. (నాయఁకుఁడు+కరము.) అధిపత్యము. "భళిరా యీనాయఁకరపుఁబట్టమునఁ నిలిచి." పాండు. ౧, ఆ.

నాయఁకవాడి. దఏ. వి. సేద్యపుపనులకు పరామరికచేసెడు తిరాణపుబంటు. (చూ. నాయఁకవాళి.)

నాయఁకుఁడు. వై. వి. 1. అధిపతి; "ఎ, గీ. ఎఱుకునాయఁకుఁ డొక్కరుఁడు వచ్చి, పుడమి రాచెల్వు రాయని కడనునిల్చి." చంద్రా. ౨, ఆ.—2. పన్నిద్దఱు భటులకధిపతి*. "దివ్య పిలుపఁ, బిచ్చెనాయకులనప్పుడపుడవాళ్ల." రా. యు, ౪౦.

నాయఁడు. వై. వి. 1. ప్రభువు; "గొల్లలనాయఁడైపరఁగుచుం భకమండ." నీలా. ౨, ఆ.—2. బలిజెలులోనగువారి పట్టపుపేరు*.

నాయకము. సం. వి. అ. పుం. పతకమునడిమిరత్నము.

నాయకుఁడు. సం. వి. అ. పుం. 1. అధిపతి; (సాధారణనాయకులు నలుగురు.—ధీరోదాత్తుఁడు, ధీరోద్ధతుఁడు, ధీరలలితుఁడు, ధీరశాంతుఁడు.)—2. శృంగారరసాలంబనపురుషుఁడు. (వీరు నలుగురు —అనుకూలుఁడు, దక్షిణుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు.)—విశే. శ్రేష్ఠుఁడు.

నాయన. దే. వి. (నా+అన.) తండ్రి, జనకుఁడు (ఇది వాత్సల్య సంబోధనమునందు సంబోధ్యశబ్దము పకు మాఱుగాను ప్రయోగింపఁబడును.)

నాయము. ఉభ. వై. విశే. న్యాయయుక్తము. (ఇది నీకు నాయము కాదు)—సం. వి. అ. పుం. 1. ప్రాపణము; 2. నీతి.

నాయిక. సం. వి. అ. స్త్రీ. శృంగారరసాలంబనస్త్రీ. (త్రివిధ నాయికలు.—స్వీయ, పరకీయ, సామాన్య. అష్టవిధనాయికలు.—స్వాధీనపతిక, వాసకసజ్జిక, విరహోత్కంఠిత, విప్రలబ్ధ, ఖండిత, కలహాంతరిత, ప్రోషితభర్తృక, అభిసారిక.)

నార. దే. వి. 1. చీల్చిన తాటిమట్టలోనగునది; 2. కేసములోనగువానిపీఁచే; 3. మాకమీఁదిపీఁచే, కదంబము; 4. తాడులోనగువానిపీఁచే, 5. బ. చెట్టుమీఁదిపట, వల్కలము "ఉ, నారలు గట్టికూతలకనంబుగను గ్రవనంబులోఁదపో, భారమునంగృశుండయిన త్రాణుఁడు." భార. అర. ౨, ఆ.

నారంగము. సం. వి. అ. పుం. 1. నారింజ; 2. ఆముదపిచ్చి; 3. పిప్పలిరసము. దు. విటుఁడు.

నారకము. సం. వి. అ. పుం. నరకము, నిరయము.

నారట్టము. సం. వి. అ. పుం. పిటికనేల.

నారణపక్కి. వై. వి. నారాయణపక్షి.

నారదబ్బ. దే. వి. ఒకదినుసుదబ్బకాయ.

నారదము. సం. వి. అ. పుం. నారంగము, నారింజ.

నారదుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకదేవముని.

నారమడి. దే. వి. ఒకదినుసునారతో నేసిన మడివస్త్రము.

నారము. సం. అ. వి. న. నరులసమూహము. పుం. 1. అప్పుడు పుట్టినదూడ; 2. బ. నీళ్లు.

నారసము. వై. వి. (చూ.) నారాచము. "క. చేరికర్ణునికరి నొక, నారసమునఁగూల్చి కదిసినరపతినొంచెన్." భార. విరా. ౫, ఆ.

నారాచము. సం. వి. అ. పుం. 1. అచ్చము ఇనుపబాణము; "సర్వలోహాస్తు యేబాణానారాచాస్తేప్రకీర్తితాః" అని ప్రమాణము.—2. నీటియేనుఁగు.

నారాచి. సం. వి. ఈ. స్త్రీ. బంగారునఱకెడు కొలముట్టు, సానము. అగసాలెవాని యినుపత్రాసు (అనికొందఱు.)

నారాజి. దే. వి. నరాజియొక్క రూపాంతరము. "ఎ, గీ. రకపుఁ జిలిపిరాజనారాజిఁబన్ని." చంద్రా. ౨, ఆ. (చూ. నారాజీ.)

నారాయణపక్షి. సం. వి. న్. పుం. పక్షివిశేషము.

నారాయణము. సం. వి. అ. న. తైత్తిరీయమునుతేదభాగములం దొకపన్నము.

నారాయణి. సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి; 2. లక్ష్మి; 3. పిల్లపీచేరకు.

నారాయణుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2. సూర్యుఁడు; 3. చంద్రుఁడు; 4. బ్రహ్మ; 5. శివుఁడు; 6. అగ్ని.

నారి. ఉభ. దే. వి. వింటియల్లెత్రాడు. "గీ. అప్పుడువిల్లెక్కపెట్టి వాలారుతూపు, నారిఁగూర్చినికాచరనారిఁగూర్చి, కాఁడనేసెఁదదీయ వక్షస్స్థలంబు, రాఘవుఁడమోఘ శరశరలాఘవుండు." రా. శ, అ.—వై. నరము (నారికుఱుపు.)–సం. ఈ. స్త్రీ. ఆఁడుది.

నారింజ. వై. వి. నారంగముకు.

నారికడము. వై. వి. నారికేళముకు.

నారికాయ. దే. వి. అల్లెత్రాటితాఁకుడువలన చేతఁగలిగిన కిణము.

నారికుఱుపు ద్వి. వి. నెలపుండు, నాడీవ్రణము.

నారికేళము. సం. వి. అ. పుం. టెంకాయచెట్టు.

నారుచే. దే. ప్ర. నాడఁజేయు. (చూ. నార్చు. "మరుఁడువెద వెడననార్చ" ఆము. ౭, అ.)

నాఱు. దే. వి. నాట్లు మునకుఁగాను దట్టముగా విత్తులుపోసిమొలచిన మొలకలు.

నాలము. హిం. వి. గుఱ్ఱపుగిట్టలకువేయు ఇనుపబిళ్ల, లాడము.

నాలాయకు. హిం. విశే. తగని, లాయకుకాని.

నాలి. దే. వి. కుత్సితవృత్తి. (వాఁడు కూలినాలిచేసి జీవనము చేయుచున్నాఁడు.) విశే. 1. కుత్సితము; "క. నాలుకలురెండు నిన్నుం, గ్రోలనెకల్పించెనలువఘోరాహికిన, న్నాలిగ్రహమపు డుతెగఁదినఁ, జాలదమృదుపవనవిరహిజనదురితమునన్." పావ్వ. 3, అ.—2. మందము; "నాలిగాలి."—3. వంచకము. "వ. నాలియేఱ్పులేడ్చు ప్రియలననుసరింప." పావ్వ. 3, అ.

నాలిక. దే. వి. నాలుకయొక్క రూపాంతరము. "వ. నాలికలు పలికలవిధంబునందూల." జై. 2, అ.

నాలికచేఱు. ద్వి. వి. 1. తృణవిశేషము; 2. నాలికచేర్లు తినుటవలన పసులకు నాలుకయందు ముండ్లవలెఁ గలిగెడు వ్యాధి విశేషము.

నాలికి. హిం. వి. పల్లకి. (నాలకి, నాల్కి. రూపాంతరములు.)

నాలిబూతము. ద్వి. విశే. కుత్సితుండు, కుత్సితురాలు.

నాలిముచ్చు. దే. విశే. కుత్సితుఁడు. "గీ. తెలివిగలుగువారికెలన నుండెదుమీకు, నాలిముచ్చునడకనడకగాదు." చంద్ర.

నాలుక. దే. వి. 1. జిహ్వ; "క. విశదముఖుఁడగుమహాత్రపు, లకు హితులగునట్టివారలంగని భూపా, లకుఁడెదకత్తెరయునునా, లుకబెల్లమునైకలయఁబలుకఁగావలయున్." భార. శాం. 3, అ.—2. బ. తర్పజిహ్వకలు; "గీ. అప్రమత్తుండవగుచుఁబద్మాక్ష నీవు, బ్రింగుదువుచాలనాఁకటమెఱసియపుడు, నాలుకలు గ్రోయుభూరిపన్నగమువాఁతఁ, బడినయెలుకను భక్షించుమగిదినతఁడు." భాగ. ౮, స్కం.—3. జ్వాలలు. "ఉ. అఘోరశక్తినాలుకలు గ్రోయుచుమిణుంగురుల్ప్రజ్వరిల్లఁగం, టాశమప్రవిధినిరుద్ధగ గడఁగేలసమర్చి." భార. ద్రో. ౫, అ. "నాలుకలొలిఁగ్రోయుచు." (ఈ ప్రయోగములవలన నాలుకలు గ్రోయు అని ఏకక్రియగా ఎక్కువగా అనుకుంటాడు.) రా. యు. కాం.

నాలుగు. దే. వ. మూడుమీఁదటి. (చూ. నాల్గు.) (వృత్తియందు హల్లుపరకముగుచో లువర్ణముమీఁది ఉకారములోపించును, గువర్ణంబులోపించు రొపంబగు. "నాల్గాలు, నాల్నాళ్లు" మొ.)

నాలువు. దే. వ. నాలుగుయొక్కరూపాంతరము.

నాల్క. దే. వి. నాలుకయొక్కరూపాంతరము. "గీ. నాసికాగ్రం బువంగుటలాల్కసల్ల, నగుటవదనంబుకదునెఱసనుటయుమ్మ, రాశ భంబులుభూనివరథమునెక్కి, యమునిదెసఁజనఁగలగంటయునాయు వదఁచు." కూర్మ. 3, అ.

నాల్గుకన్నులవేల్పు. దే. వి. అగ్ని. "సీ. నాలుకన్నులవేల్పు నకువేల్పులెన్నినిచేసిమేలేదియుఁ జెందకున్న." అర్థ. బాల. కాం.

నావ. సం. వి. ఆ. స్త్రీ. ఓడ, తరణి.

నావి దే. వి. సస్యరోగము.

నావికుఁడు. సం. వి. అ. పుం. ఓడనడపువాఁడు, కర్ణధారుఁడు.

నావురు. వై. వి. నాఁగురుయొక్కరూపాంతరము.

నావ్యము సం. విశే. (అ ఆ అ) నావచేదాఁటఁదగినది.

నాశము. సం. వి. అ. పుం. 1. చేటు; 2. కనఁబడమి, 3. అనుభవములేమి.

నాశిల్లు. సం. అ. క్రి. నశియు. (చూ. నాశిలు. "క. ఈసరణిఁ గామతంత్రా, భ్యాసపరిశ్రాంతిమిగులఁబరవశమైనన్, నాశిలి ధాతుక్షయమై, మాసములోపలనవాఁడుమరణమునొందున్." శై. ౫, అ.)

నాస. సం. వి. ఆ. స్త్రీ. 1. ముక్కు; 2. (చూ. అడ్డకమ్మి.)

నాసత్యులు. సం. వి. అ. పుం. ద్వి. అశ్వినీదేవతలు.

నాసామణి. సం. వి. ఇ. పుం. ముక్కెర.

నాసి. దే. వి. పిల్లి, మార్జాలము

నాసిక. సం. వి. అ. స్త్రీ. ముక్కు, ఘ్రాణము.

నాసిరిల్లు. వై. అ. క్రి. నశించే.

నాసీరము. సం. వి. అ. న. 1. సేనాముఖము; 2. దర్పము.

నాస్త. హిం. వి. చల్దిభోజనము, ఫలాహారము.

నాస్తికత. పుం. వి. అ. స్త్రీ. పరలోకములేదనెడుబుద్ధి.

నాస్తికుఁడు. సం. వి. అ. పుం. పరలోకములేదనువాఁడు.

నాస్తిక్యము. సం. వి. అ. న. నాస్తికత.

నాళము. ఉభ. దే. వి. లాడము. సం. అ. పుం, న. 1. తామర లోపగువానికాఁడ, 2. గ్రోవి; 3. చిమ్మనఁగ్రోవి; 4. అగపాలి వాని తూఁడుఁగ్రోవి (ఇది అకారాంత స్త్రీలింగమునగును.)

నాళి. సం. వి. ఈ. స్త్రీ. కూరయొక్క నార.

నాళికేరము. సం. వి. అ. పుం. నారికేళముయొక్క రూపాంతరము.

నాళీకము. సం. వి. అ. న. 1. తామర; 2. తామరతంపర. పుం. 1. బాణము; 2. బాణపుములికి.

నాళీకాసనుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, నలువ.

ని.

ని. దే. అవ. ద్వితీయావిభక్తియందువచ్చెడు ఒక ప్రత్యయము. (రాముని, సోముని, హరిని, గిరిని మొ.)

నింకెల. దే. అవ్య. క్రి. విశే. శీఘ్రము.

నింగి. దే. వి. ఆకాశము. "క. నింగియుఁ బుడమియు మింటనుండుచు, సంగోయని యార్పఁ బెల్లు సంధానించి గాడ్పుల్ రింగని మ్రోయఁ గుజాగ్రము, గొంగలనోలసుడు దిగ్గజంబు లిల బడఁగ." పాం. ౪, ఆ.

నింగిచూలి. దే. వి. వాయువు, పవనపుత్రుఁడు.

నింగిమిరి. దే. వి. మువర్పులకి.

నింగిపడు. దృ. అ. క్రి. (నింగి+పడు.) అస్తమించు. "శా. అద్రి లేయతమాకనింగిపడంగా పార్శ్వంబుపైనొక్కఁ డా, లేదిటుక్కంబెలి పిండు మెండు కొనఁగా నేలాంతని ద్రాకలిచె, మోదింపఁగ." ఉ. హరి. ౫, ఆ.

నింగిసిగ. దృ. వి. శివుఁడు, వ్యోమకేశుఁడు. "ఉ. క్రొన్నెలఁ దాల్చు నింగిసిగకుం గనుఁగొందని పూలదండయా, వెన్నెనిమించు గాలిబాట వ్రేలిఁ గూఁతురు" రామా. ౫, ఆ.

నించు. దే. ప్రే. నిను యొక్క రూపాంతరము. నిండఁజేయు, నిండించు.

నింట. దే. వి. జలపూరము "క. కంటిమిక్కన్నులపండువు, మంటి మనుచు దగ్గ నొప్పు మధువాహినిపై, న్నింటఁ దేలుచు నమ్మ, కంటిల తొంగులయి యేగిలాంచిరి వరుసన్" హరి. ఉ, ౬, ఆ.

నిండఁబడు. దృ. అ. క్రి. (నిండన్ + పడు.) నిండు. "గీ. ఎన్నఁ జిక్కులకుచు నెక్కడఁ జూచిన, నడచువారు నడవఁగడఁగు వారు, విడియువారు మఱియు విడత్తువారునై, నేలయీనినట్లు నిండఁ బడిరి." రా. యు, కాం. (పూర్వార్థమున పడు.)

నిండారు. దే. అ. క్రి. (నిండు+ఆరు.) నిండు. "క. అనిమిషని సింహాలము, ర్థమునవలోకించి ద్రుపదరాజతనయయు, ట్లనుదత మనమున నిండా, రిన సమ్మోదంబు వెలివిరిసి చెరయంగాన్." భార. విరా. ౨, ఆ.

నిండు. దే. అ. క్రి. పూర్ణమగు. వి. పూర్ణత. విశే. పూర్ణము. "ఉ. నిండుమనంబు నవ్యనవనీతసమానము." భార. ఆది. ౧, ఆ.

నిండుకొను. దే. అ. క్రి. నిండు. "క. గుండియ జల్లనమదిలో, నిండుకొనిన భీతి నాతని ర్లలచిత్తుం, డుండక నలుగడలకున, య్యండ విడిచి పఱవఁదలఁచు నానమయమునన్." శివ. ౨, ఆ. (ప్రే. నిండుకొలుపు. పూర్వార్థమున కొను.) (బియ్యము నిండుకొన్నవి, పప్పు నిండుకొన్నది; ఇట్టిచోట్ల నిండుకొనుట యనఁగా అయి పోయినవని యర్థము.)

నింద. సం. వి. ఆ. స్త్రీ. 1. దూఱు; 2. అపదూఱు.

నిందించు. సం. స. క్రి. దూఱు.

నిందితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) దూఱఁబడినవాఁడు.

నింద్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) దూఱఁదగినవాఁడు.

నింపాది. దే. విశే. (నింపు+అది.) సమృద్ధము. (కొలనిలో నీళ్లు నింపాదిగానున్నవి.)

నింపారు. దే. అ. క్రి. నిను పారుయొక్క రూపాంతరము

నింపిరి. దే. వి. మంజిరి, మలము.

నింపు. దే. ప్రే. నించుయొక్క రూపాంతరము వి. సమృద్ధి. "సిద్ధపుఁ జిక్కుటద్దముల నింపులుగాఁ బులకల్ జనింప." కళా. ౬, ఆ. (నినుపుయొక్క రూపాంతరము.)

నింబతరువు. సం. వి. ఉ. పుం. పారిజేముచెట్టు.

నింబము. సం. వి. అ. పుం. వేముచెట్టు.

నికటము. ఉభ. దే. వి. నిర్బంధము. సం. అ. న. సమీపము. విశే. సమీపమైనది.

నికము. దే. వి. నిక్కము యొక్క రూపాంతరము. "గీ. శీతకంకల్పజాలుఁ డొకిఁ డొంద, నికము బ్రహ్మత్వమును." అధ్యా. ఉ, కాం.

నికరము. ఉభ. దే. విశే. తప్పుడుపోఁగా మిగిలినది.—సం. అ. పుం. 1. సమూహము; 2. నిధి విశే. శ్రేష్ఠము.

నికర్షణము. సం. వి. అ. న. ఇల్లులోనగువానివెనుకటిభాగము. పట్టణముచుట్టు వాడెసలయందు. (అనికొందఱు.)

నికష. సం. వి. ఆ. స్త్రీ. రాక్షసులతల్లి. అ. పుం. న. 1. ఒరగల్లు; 2. సాన

నికషాత్మజుఁడు. సం. వి. అ. పుం. నిరృతి.

నికామము. సం. క్రి. విశే. అ. న. యథేచ్ఛము.

నికాయము. సం. వి. అ. పుం. 1. ఇల్లు; 2. తెగ; 3. లక్ష్యము; 4. ప్రోగు; 5. పరమాత్మ.

నికాయ్యము. సం. వి. అ. పుం. గృహము, ఇల్లు. (రూ. నికాయ్యము.)

నికారణము. సం. వి. అ. న. వధము, కొల.

నికారము. సం. వి. అ. పుం. 1. వంచన; 2. ధాన్యము ప్రోగు చేయుట; 3. దంతనిష్పీడనము వలనఁ గలిగిన ముఖవికారములో నగునది.

నికాశము. సం. వి. అ. పుం. నిశ్చయము. విశే. తుల్యము.

నికుంచకము. సం. వి. అ. పుం. పోల.

నికుంజము. సం. వి. అ. పుం, న. పొదరిల్లు.

నికుంభము. సం. వి. అ. పుం. దంతిచెట్టు. డు. కుంభకర్ణుని కొడుకు

నికురుంబము. సం. వి. అ. న. సమూహము, గుంపు.

నికృంతనము. సం. వి. అ. న. ఖండనము, నఱుకుడు.

నికృతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. దూఱఁబడినది; 2. వంచింపఁబడినది; 3. త్రోపుడు చేయఁబడినది.

నికృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. చెదరుమాట; 2. వంచన; 3. త్రోపుడు

నికృత్తము. సం. విశే. (అ. ఆ. అ.) నఱకఁబడినది.

నికృష్టము. సం. విశే. (అ. ఆ. ఇ.) అధమము.

నికేతనము. సం. వి. అ. న. గృహము, ఇల్లు. (రూ. నికేతనము.)

నికోచకము. సం. వి. అ. పుం. ఊడుగచెట్టు

నిక్కచ్చి. దే. వి. నిర్బంధము, నికటము. (వాఁడాయప్పునకైనన్ను చాల నిక్కచ్చి చేయుచున్నాఁడు)

నిక్కము దే. వి. 1. నిశ్చయము; "క. మేనులకెల్లను జీవుఁడు, తానే గోవిందుఁడొకఁడు తంత్రీయన్నాఁ, డా నిక్కము తనకబ్బెను." లక్ష్మీ. ౪, ఆ.—2. యథార్థము; "వ. మానముఁ జలముందెగం దొలఁగ నామగుడంబురికొంటలేదని, నిక్కము సెప్పుము." భార. కర్ణ. ౧, ఆ.—3. సత్యము; "నిక్కము రూపగు వానిభక్తిగమ్యుఁ దలఁతున్." భార. శాం ౨, ఆ.- విశే. 1. సత్యమైనది; "గీ. ఒరునినింక నేను వరియింపనిది నిక్క, మనిన." మార్క. ౭, ఆ.—2. అసహ్యము. "వ. అతనిఁ బరజిత్తుని నిక్కంపు పేరి వాఁడు పుట్టె." హరి. పూ. 3, ఆ.

నిక్కాలు. దే. వి. (నిక్కు+కాలు.) కన్నది యనుభవమునకు తెచ్చెడు కాలు. "క. కాకులనిక్కాలయయ్యెడు, శోధింపకుమన్న." భార. అర. ౬, అ.

నిక్కువ్రుడు. వై. వి. నిష్కపటుడు.

నిక్కవోడుచు. దే. అ. క్రి. (నిక్క+అవపోడుచు.) నిక్కన నిలుచు. (మేనవెంద్రుకలు నిక్కవోడిచె.)

నిక్కాకు. దే. వి. (నిండు+కాకు.) ముక్కిరికాకు. (దేహము నిక్కాకగానున్నది.)

నిక్కు. దే. అ. క్రి. 1. ఉన్నతమగు; 2. గర్వించు; 3. అతిశయించు; "వ. అనేకంబు లనేకంబులు పాదపదంగిరినిక్కు... బునందక్కినదయంబు గలబలంబులుగశ్వసించిమిగిడినిగిడినగరం బుచొచ్చిన." ఉ, హరి. ౬, అ.-4. వర్ధిల్లు. "గీ. మింగి వృశ్చికాదిపంచమాసములనో, క్కొక్కకడియరాత్రినిక్కెడుచు." భాగ. ౫, స్కం. ౨, అ.-౫ 1. ఉన్నతి; "చ. ఎనిమిది కాళులందొడరియేపునెప్పుడునామువాలుఁగా, నెనయుచుఁగొంకు రేకలువయింబొలుపొందఁగనందునేనుఁగుల్, దనరుచుమింటనుకా నముఁదాఁకెడునిక్కునఁజూపరబ్బురం, బునపెలయేల్లకోర నీ యాడెడుకేకులుఁగొండలోయనన్." య, ౧, అ - 2. గర్వము.

నిక్కుఁబోతు. దే. వి. (నిక్కు+పోతు.) గర్వస్వభావముగలవాఁడు.

నిక్కుడు. దే. వి. ఉన్నతి. హరిశ్చ ౪, అ.

నిక్కువము. దే. వి. నిక్కముయొక్కరూపాంతరము. (యథార్థమునకు. — "ద్వి. నెఱయావానికిఁగలదీరికార్యములు, గాఱియాలి యుండు నిక్కువమిద్ధంబు." రా. యు, కాం.)

నిక్కువీనుల జెక్కు. దే. వి (చూ. ఉచ్చైశ్శ్రవము.) (చూ. తలఁపుమిన్న)

నిక్వణము. సం. వి. అ. పుం. వీణలోనగువానిమ్రోఁత.

నిక్వాణము. సం. వి. అ. పుం.——వై.——

నిక్షేపము. సం వి. అ. పుం. 1. చెప్పిదాఁపియుంచినయిల్లడ; 2. నిధి.

నిక్షేపించు. సం. స. క్రి. పాఁతు, పూడ్చు.

నిఖాతము. సం. విం. (అ. ఆ. అ) త్రవ్వఁబడినది.

నిఖిలము. సం. విం. (అ. ఆ. అ.) సర్వము, ఎల్ల.

నిగణము. సం. వి. అ. పుం. హోమధూమము.

నిగదము. సం. వి. అ. పుం. స్పష్టముగాచెప్పుట.

నిగదించు. సం. స. క్రి. స్పష్టముగాచెప్పు. "క. మానుషజన్మము నొందిన, మానవులకులభ్యమానమరణులకుమహా, జ్ఞానులకుఁజేయ వలయుని, ధానము నిగదింపఁబడియెధరణీనాథా." భాగ. ౨, స్కం.

నిగనిగ. దే. వి. మెఱయుటయందగు నను కరణము. "నిగనిగయను క్రొమ్మెఱుంగు" కళా. ౨, అ. (విశేషణముగుచో నిగనిగని=నిగనిగయను కాంతిగలది. "ఎ, గీ. నిగనిగనిసంజకెంజాయ పొంగ దుఁడెగడు." వసు. ౬, అ.)

నిగమము. సం. వి. అ. పుం. 1. వేదము; 2. అంగడివాడ; 3. మార్గము; 4. పట్టణము.

నిగముఁడు. సం. వి. అ. పుం. వేపారి, వర్తకుఁడు.

నిగరణము. సం. వి. అ. న. మ్రింగుట. పుం. కంఠము.

నిగరము. తద. వై. విం. శ్రేష్ఠము. "నిగరంపుఁబగడంపుఁబగ దొట్టుమొగముట్టు." ఉ, రా. 2, అ.—సం. వి. అ. పుం. మ్రింగుట.

నిగళము. సం. వి. అ. పుం, న. 1. ఏనుఁగుకాలిసంకెల; 2. సంకెల. (చూ. నిగడము.)

నిగా. హిం. వి. దృష్టి, విచారణ. (చూ. నిఘా.)

నిగాదము. సం. వి. అ. పుం. నిగదముయొక్కరూపాంతరము.

నిగారము. తద. వై. విం. శ్రేష్ఠము. "ఉ. బంధనమొందుమం డౌతమొగ్గనిగారపు మేనిదాయకున్." నీలా. ౧, అ. "క. అట్టినిగారపుగొనములు, దిట్టలఁగనికరముమాలితిఁపొదవంగాఁ, గట్ట దప్రలబుంబసుమఁగఁ,గట్టాయిమ్ముదకఁడెంతకట్టేఁడిచెపుఁడా." అశ్వ. ౫, కాం. (నిగరముయొక్కరూపాంతరము.)-సం. వి. అ. పుం.. మ్రింగుట.

నిగాళము. సం. వి. అ. పుం, న. గుఱ్ఱపుమెడ నడిమిచోటు.

నిగిడారు. దే. అ. క్రి. (నిగిడి+ఆరు.) వ్యాపించు. "ఉ. నవ్వకనవ్వనెమ్మొగమునన్నిగిడారెడువింతకాంతియున్." ఉ,హరి. ౫, అ (చూ. తూఁగాడు.)

నిగుడు. దే. అ. క్రి. 1. వ్యాపించు; "సీ. సమధికదర్పదుర్జయమత్తై నిగిడెడు నింద్రియంబులకుదియించితెచ్చి" భార. అర. ౪, అ.- 2. నిక్కు; "వ తోలూక్పుమహానాగంబునుంబోలెఁ గరవాలంబు తొడయొఱవెలికి నిగుడుచున్నయది." భార. ఉద్యో. ౨, అ.—3. చాఁచు, "క మొగిచినచేతులుమందట,నిగిడించి." భార విరా. 3, అ - 4. పఱచు, "వ. విచ్చలవిడిఁదనమయంబుగాగగనంబుననిగుడుచక్రంబుంగనుంగొని." ఉ, హరి 3. అ. "పాతక్కకడిథకుపైపాయకదశకంబునిగిడింప." ఉ, హరి. ౪, అ.—5. విజృంభించు, "సీ. నెత్తుటఁదోఁగియునిగిడిపోరెను విరులలరినవడమోదుగులవిధంబు" భార. శల్య. ౧, అ.— 6. వేగిరపడు; "ఉ. గరుడునిడిగ్గి విక్కలివి కంపవిరోధిపురంబులోపలన్, దిరపడిదారకుఁబనిచి తేరలవాటుగఁదేరనెక్కినం,గర కుశకంబుతో వెడలిగర్వితులెల్లనుతల్లడల్లని, మ్మరరథపాంచజన్యదుగుడున్ నిగిడన్ గనిపొంద్రుఁడత్తఱిన్." (చూ.దీవిసెను.) ఉ, హరి. 3, అ.—7. కవియు, "క. భగదత్తునినాకవ్వడి, నెగడొందఁగఁజేసిసుతనివెలియేనఁగుఁగొం, పుగఁజేసినవాఁడందఱు, నిగిడన్ దాంచాలమేదినీపతిమీఁదన్." భార. భీష్మ. 3, అ.— 8. దక్కఁబడు, "క. చెడిదముగఁగత్తిగొడ్డటఁ, బొడువఁదెగిన మ్రానఁజిగురు పొడమును బలుతులన్, జెడఁ దునిసినకార్యంబని, గుడునేరదుపిదపనెట్టుఁగుడువంకనిధీ." భార. ఉద్యో. ౨, అ.— 9. చిప్పిల్లు. (చూ. నిక్కుడు.)

నిగుడుచు. దే. ప్రే. నిగుడఁజేయు. (చూ. నిగుడ్చు.)

నిగుడుదెంచు. దే. అ. క్రి. (నిగుడు+తెంచు.) నిక్కు. ("గీ. నగవుమొలకమొగంబుననిగుడుదేర." ఇక్కడనిగుడుదేరన్ అనఁగా మొలవఁగానని యర్థము. రామా. ౭, అ.) (పార్శ్వమున తెంచు.)

నిగులు. దే. వి. కట్టెవిప్పమీఁదిభస్మము. "ఎ, గీ. నిగులులోనివిత్తు తరుపనీదరిత్రి, మెఱుఁగఁబడదు." ఉ, రా, ౫, అ.

నిగూఢము. సం. విం. (అ. ఆ. అ.) మఱుఁగుపుచ్చినది.

నిగూహనము. సం. వి. అ. న. మఱుఁగుపుచ్చుట.

నిగ్గడి. దే. విం. కఠినము. "అరయఁగనిగ్గడిపురుషుమునకుమనుజేయుదు." భార. స్త్రీ. ౨, అ.

నిగ్గు. దే. అ. క్రి. నిర్వహిల్లు. (నాతో సరిగా వాఁడు నిగ్గలేఁడు.)— వి. 1. ఉత్కృష్టకాంతి; 2. వర్ణలేపము. (చూ. ఇంటినిగ్గు.)— విశే. క్రొవ్వుడుపోఁగా మిగిలినది.

నిగ్రహము. సం. వి. అ. పుం. 1. క్రోపాటు; 2. ఎదురు కూటు; 3. చెఱ; 4. మేర.

నిగ్రహించు. సం. స. క్రి. క్రోపాడు.

నిఘంటువు. సం. వి. ఉ. పుం. పదపదార్థములను తెలియఁజేసెడు గ్రంథము.

నిఘము. సం. వి. అ. పుం. చదరపువస్తువు.

నిఘసము. సం. వి. అ. పుం. భోజనము, కుడుపు.

నిఘాతిక. సం. వి. అ. స్త్రీ. ఇనుమును పెట్టికొట్టెడి యినుపముద్ద, దాఁగలి.

నిఘ్నుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) లోఁకువైనవాఁడు, అధీనుఁడు.

నిచయము. సం. వి. అ. పుం. సమూహము, కుప్ప.

నిచితము. సం. విశే. (అ. ఆ. అ.) కప్పఁబడినది.

నిచులము. సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱగన్నేరుచెట్టు, 2. కప్పడు దుప్పటి.

నిచోళము. సం. వి. అ. పుం. 1. గవుసెన; 2. కప్పడు దుప్పటి.

నిచ్చెన. వై. వి. పైకెక్కఁదగినసాధనము, నిశ్రేణి.

నిచ్చెనపంజా. దే. వి. దివిటీలకమ్ములమర్చిన నిచ్చెనవంటిసాధనము. "నిచ్చెనపంజాలారతులు నగ్నిజ్యోతులు వెల్గఁగన్." పాండు. 3, అ. (నిచ్చెనదివ్వెపంజా అనియు. "ఉ. అప్పుడు శ్రేమమీఅధరకోంకుఁడుయామవతిన్ వరింపఁగా, వచ్చునటంచు మున్నెసలువంకలఁదర్పమయాధిరాదా, నెచ్చెలికాబవాప్రధిత నింపులుగుల్కఁగఁదీర్చినటియా, నిచ్చెనదివ్వెపంజాలన నిండెదవానలరేఖలద్రుతన్." భాస. 3, అ.)

నిచ్చ. వై. అవ్య. 1. సదా; "శా. అవర్మోద్భవనోలగంబునను దివ్యదీప్తిపిసల్ నిచ్చరా, రోపారో." వసు. ౨, అ.—2. ప్రతిదినము "సీ. నిచ్చయొక్కమృగంబు నీకుఁ గట్టడిగాఁగఁద్రిప్పి తినారంబు పెట్టఁగలము." పంచ. నా. ౧, అ. "మ. దివసంబుల్ పడిఁజొచ్చునిచ్చనిభదీప్తి శ్రేణిదంభంబునన్." చంద్ర.

నిచ్చయము. వై. వి. నిశ్చయము. "క. మెచ్చుగునేనరసానకు, వచ్చినఁదుదినంధి మనలవారలగోలఁదల్, నిచ్చయముచేసియుట వలెఁ జొచ్చితిమనిరింకనొండుచొప్పులుగలవే." రా. యు, కాం.

నిచ్చలము. వై. వి. నిశ్చలము*. "ఉ. నిచ్చలమమ్మహామహుఁ నేత్రములబ్దకులేలవానవా." కవి. ౬, అ (చూ. నిచ్చేలు.)— విశే. 1. నిశ్చలము; "క వచ్చినంగుబేరనూనుఁడు, వచ్చెలుపదెదురుగాఁగనరిగియతనికిన్, నిశ్చలమగుతొత్పోత్సవం, బచ్చపడఁ బ్రొక్కెరతఁడు నల్లనగుచున్." కళా 3, అ.—2. నిర్దోషము*. "ఉ. నిచ్చలమైనకెంపులున నీలముఁగుల్ పరకాత్తికంబులన్." కళాం. ౨, అ.—3. నిరంతరము*. "సీ. నిశ్చలంబైనతేనియ వానజడిపొంపులాలితదానధారాళిగాఁగ." రాఘ. ౨, అ.

నిచ్చలు. వై. వి. నిశ్చయము*. "ఎ. గీ నీకుఁజేయలంతిగానిచ్చలు చలియయిత్తు." పారి. ౪, 2, అ.—అవ్య. సదా. "ఉ. నిచ్చలు నిచ్చలోఁబొదలునీనిస్పృహత్వరక్షణాసక్తిన్, మెచ్చితి." పాండు ౨, అ. "మ. అమరద్విపవతియానివారణప్రాంతచ్ఛురత్త్రీలన, ప్రమదాభ్రమవమండపాగ్రములనిచ్చల్ శ్రీడాగావించుచ ప్రమదోదారసుదేవవేశ్యలను సర్వాంగారాధంచుగాదిక్కురా, అమృతపానీనదప్పిచూలి యనిమేషత్వంబుగావించుచున్." కవి. ౧, అ.

నిజము. సం. వి. అ. న. స్వభావము. విశే. 1. తనది; 2. సత్యమైనది.

నిజాయితీ. గ్రా. విశే. న్యాయమైన, సత్యమైన.

నిజేమరి. దే. విశే. (నిజేము+అరి) సత్యశీలుఁడు. "క. నానాకృతినిజమరినరెన్, బూనిపలికి." భో. ౬, అ.

నిజేము. వై. వి. 1. సత్యవచనము*; (నిజేము చెప్పను.)—2. నిశ్చయము*. "చ. మునుపునిజేమునర్థపతిముద్దుఁగుమారుఁడటంచు నానితం, బినిపలుకంగవింటిననుబేరకమూతనికింగరంబుమా, హీనియగుకాంతరతిభయనియాడుకొనంగ వినంబడుకొమనం, బునవిత్తుదెన్నవామెఱుఁగుఁ బోఁడియకావలయున్ నిజంబుగన్." "క. ఇప్పుడిదినిశ్చితంబుగ, నప్పరమమునీంద్రుఁడేరియడుగఁగవలయున్." కళా, ౧, అ—విశే. సత్యము*. "చ. ఒకటఁగొంతలేదుగురునోద్దనృపాలనయోపచారముల్, సకలమునభ్యసించితి నిజం బని మంచిరికాళ్ళ." (నిజేంబు+నిజేముగాననుట.) లక్ష్మీ. ౪, అ. "క. వినుమప్పలుకులపాటిఁగఁ, గొనిదుర్యోధనుని తోడఁ గొంటినిలగము, న్నవిజముగానెఱుఁగనఁటిఁ, దనరాధేయునకు తెలుపననియేసిన్నన్." భార. కర్ణ. 3, అ.

నిటలము. సం. వి. అ. పుం. న. నుదురు, ఫాలము.

నిటలాక్షుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, ముక్కంటి.

నిటాలము. సం. వి. అ. పుం, న నిటలముయొక్క రూపాంతరము.

నిట్ట. దే. వి. 1. ప్రవాహము; "సౌఖ్యంపునిట్ట." భార. విరా. ౨, అ.—2. స్తంభము; "అనఁటినిట్టలపైపొరలూడిరాలుకమ్మెరపుదీవి." కవి. 3, అ—3. స్థానము; "సీ. నిట్టలఁద్రోచుచునెలవులకలమేరలెల్లనడగియొక్కయేర్పడంగ." భార. విరా. ౧, అ. "ద్వి. మూడుమూర్తులనిట మొక్కులుగట్ట, వేడివేలుపుప్రభవించెదూర్పునను." హరిశ్చ. ౧, భా.—4. నిక్కు. "గీ. భక్తి సంయుక్తియనుపోఁతపాలనోయ్య, తెటుకట్టుచునునిగాభనిట్ట చూపి, నిజమునోమార్గసంగతిన్నిలవగ్గ, కైతవంబునరాఁజేగగలయనూరి." పాండు 3, అ.—విశే 1. నిక్కినది, "గీ. కన్నమూత్రనతఁడుకలషంబులఁబాసి, విమలచిత్తుఁడగుచు నెకదభక్తి, నిట్టరోమములకుఁబట్టగుచానంద, బాష్పనేత్రుఁడగుచు మ్రొక్కెనపు." భాగ. ౬, స్కం—2 పరిపూర్ణనది. "ఎ, గీ. నిటతొడసఁటోడిప్ప చేసిక్కినాఁడు." స్వా. ౪, అ. (చూ. నిట్టనిలుచు ము.)

నిట్టకనిలుచు. దే. అ. క్రి నిట్టనిలుచు. "క ఇలుగాలికాలినిట్టక, నిలిచిననిద్రాడుహోలెనిజరథమటులై, పాలియన్ నిలఁబడిరాకా, మలతేఁడుఁడులకునగుచుఁజూచిరివేల్పుల్." (ఇక్కడ స్వార్థమున కాగమమనియుఁజెప్పఁగనది) రామా. ౮, అ.

నిట్టకనిలువు. దే. వి సరినిలువు (రూ నిట్టకనిలువు.) "ఉ. నిట్టనిలువునంగలఁగినేత్రయుగంబున బాష్పపూరముల్, దొట్టఁగఖుర్తతోయములతోఁబులకాంకురజాలమెల్లెడన్, బిట్టుగఁదొల్లియుల్లమునఁ బూనియొనర్చినమంటిమద్దఁదాఁ, దిట్టెదరీయపాత్ర నదిభిక్షయుకాఁగొనిపోయెసిద్ధుఁడున్." హో. 3, అ. (చూ. నిట్టనిలుచు.)

నిట్టగ్రుచ్చు. దే. అ. క్రి. (నిట్ట+గ్రుచ్చు.) నిట్టపొడుచు. "సీ. దామలనకుమోముఁజందురుపోడుపునరాగాంబుధులనిట్టగ్రుచ్చునుట." లక్ష్మీ. ౨, అ.

నిట్టనిలుచు. దే. అ. క్రి. సరిగానిలుచు. "ఎ. గీ. ధనధనటనమొదలికంబమునుబోలె, ధవనములకెల్ల నీవాదిభూతుఁడనుచు, నిట్టనిలుచునిక్కదేఁగాదెనెట్టుకొనియు, గంటుగుంటునులేకలక్ష్మీకళత్ర." పాండు. ౨, అ.

నిట్టనిలుచుండు. దే. అ. క్రి. సరిగా నిలుచుండు "సీ. మొదిక ధరమిబ్బంగిమిన్నుముట్టి, నిటనిలుచుండిచూచి నిర్నిమిషదృష్టిఁ, ధనయుగ స్థానకాలంబుదప్పకుండు, బ్రాహ్మణుఁడురేపకడఁబోలె భానపాదుపు." కాశి ౧, ఆ.

నిట్టరాడు. దే వి దూలములేని యింటిపడిమి పొడుపుకంబము, కపోతము

నిట్టలము. దే. విశ ఐటలమునకు మొదటిరూపము. "నింగికినేలకుం బొడవునిట్టలమై." భాగ. ౬, స్కం

నిట్టవొడుచు. దే. అ. క్రి. (నిట్ట + పొడుచు.) 1 ఉప్పొంగు; 2 రోమాంచితమగు. 3. విజృంభించు "వ గీ. భూనభోంతర దిక్పరిపూరమైన, నిఖిలరూపులుతెల్లనైవిశ్వటిల్ల, నిండిగండోప కండమైనిట్టవొడిచెఁ, బండువెన్నెలకన్నులపండువగుచు" భాను, 3, ఆ.

నిట్టు. దే. వి. 1. ఉపవాసము. "శ్రీ కంటగుడారుక్రిందంటి వెల్లువనీరు ప్రాయిపోఁగఁదొట్టినపూఁటనిట్టు." రా, వి. ౨, ఆ – 2. క్షామము. "క. దున్నకవెదపెట్టకయు, వృష్ణములైనట్టివిపుల బహుసస్యంబుల్, నన్నశనఁబండుఁబ్రాణుల, కున్నిట్టనుమాటలేదు గోరంతైనన్." మార్క. ౪, ఆ – విశ కుపథ్యము (చూ నిట్టుపాసము.)

నిట్టుపాసము. దవ్. వి. (నిట్టు + ఉపాసము.) కుపథ్యవాసము. కాశి. ౭, ఆ.

నిట్టూరుచు. దే. అ. క్రి (నిడుద + ఉరుచు) నిట్టూర్పు విడుచు. (చూ. నిట్టూర్పు.)

నిట్టూరుపు. దవ్ వి. (నిడుద + ఊరుపు) దీర్ఘనిశ్వాసము, (చూ. నిట్టూర్పు.)

నిట్ర. దే. వి. నిలువు. (చూ నిట్రము. కలము అంతనిట్రముగా పట్టుకొనకుము.)

నిట్రాడు. దే వి. నిట్టరాడుయొక్కరూపాంతరము. (చూ. నిట్టనిలుచు)

నిట్రాయి. దే. వి. (నిట్ట + ఱాయి.) పాతుఱాయి. "వ. అయ్యవదగాక అంతటాలింగాలంగేలంబొడిచిపెదమరలందిగిచినిట్రాసనేఁతవర్గంబునబంధించికాలికుండనిద్రించె." వంచ. వేం ౧, ఆ

నిట్రించు. దే. స క్రి. నిలువుగానుంచు.

నిట్రిల్లు. దే. అ. క్రి. ఉపవాసముండు.

నిట్రు. దే. వి ఉపవాసము "సీ దశమినాఁడేకభుక్తమునేకియవశినాఁడొర్చి జాగరముతోనుండనిట్రు." అము. ౪, ఆ.–విశ. కుపథ్యము. (చూ. నిట్రుపాసము.) (నిట్టుయొక్కరూపాంతరము.)

నిట్రుపాసము. దవ్. వి. (నిట్రు + ఉపాసము.) కుపథ్యవాసము.

నిడివి. దే వి. దైర్ఘ్యము. విశ. దీర్ఘము. "గీ ఇట్లివేవవికటించఁగలిట్ట నిడివి, యైనమయిరించునేదివిజారియనుచు." లక్ష్మీ. 3, ఆ.

నిడు. దే. విశ. వృత్తియందు నిడుదశబ్దమునకు మీఁదివర్ణములోపించఁగా మిగిలినరూపము. (ఉదా. నిడుమోము, నిడువాలు మొ.)

నిడుచేసు. దే. అ. క్రి. (నిడుద + చేసు.) చాఁచు. "క. పడి సాదుకలుచివలకోల్, నిడుచవఁగనయము సఁచెనఁచి గిల్లిబలంబే, కృపణల్లుకంప నోపక, యుడిగిరిన్నపడుకుఁబుకొండలోయ్యన్ల" భార. ఆది. ౭, ఆ.

నిడుంద. దే. విశ. నిడుపు, దీర్ఘము.

నిడుదవెన్ను. దే. వి సర్పము, దీర్ఘపృష్ఠము. "సీ. నిడుదవెన్నుగయాళితో బకుళలనో రయుంచుకుండుగందెనఁగైచెండుచేసి." అచ్చ. యుం, ౫ం

నిడుపఁడు. దే. వి (నిడుపు + అఁడు) సర్పము

నిడుపకమ్ములు. దవ్ వి. (నిడుపు + కమ్ములు.) కడపకునిరుప్రక్కలనుండు నిలువులు

నిడుపు. దే. వి. నిడివి. విశ. నిడివియైనది

నిడుముస్తె. దవ్. వి. (నిడుద + ముస్తె.) తుంగకి

నిడువెండ్రుక. దే. వి. (నిడుద + వెండ్రుక.) రోమాంచము. "క. జడనుండాపమునిద్రయు, నిడువెండ్రుకతోడనెగయునిట్టూర్పులుకం, దడిగానివడిగొన." ఉ, హరి ౬, ఆ.

నిడువెండ్రుకవెట్టు దే. అ. క్రి. (నిడువెండ్రుక + పెట్టు.) (చూ. నిట్టవొడుచు.) "చ నగపిజసాభబంధుజనసంతతిఁగయ్యపునేలఁజూడఁగా, విరవిరవోయిమేననిడు వెండ్రుకవెట్టుచుఁ గంపమొందె." భార. భీష్మ ౧, ఆ.

నితంబము. సం. వి అ పుం. 1. పిఱుఁదు; 2. మొల, 3 కొండనడుము, 4. మూఁపు. 5. దరి.

నితంబిని. సం. వి. ఈ స్త్రీ. 1. గొప్పపిఱుఁదులుగల ఆఁడుది. 2. ఆఁడుది.

నితాంతము. సం. క్రి. విశ అ న. పెల్లు. విశ. అధికము.

నిత్తెమల్లె. వై వి. మల్లికావిశేషము. "సీ. నీలాంబరంబులునిత్తెమల్లెలుకొండగోఁగులుమల్లెలుగోరఁటలును" భల్లా. 3, ఆ.

నిత్యము. సం క్రి. విశ. అ. న. ఎల్లప్పుడు. విశ. ఎడతెగనిది.

నిదర్శనము. సం. వి. అ. న. దృష్టాంతము. పుం ఒక యర్థాలంకారము. (చూ. అలంకారము)

నిదాఘము. సం. వి అ. పుం 1. వేసఁగి; 2. వేఁడిమి, 3. చెమట

నిదానము. ఉభ. వై. వి. అత్రపడక విచారించుట*. (వానియోగ్యత నిదానముమీఁద తెలియును.)–సం అ. న. 1. ఆదికారణము; 2. పెయ్యపలుపు; 3. రోగనిర్ణయము (చూ. స్కంధము)

నిదానించు వై. అ. క్రి. అత్రపడకవిచారించు. (నిదానించక కాని గుణాగుణములుతెలియవు.)

నిదిగ్ధము. సం. విశ. (అ. ఆ. అ.) పెంపంబడినది.

నిదిగ్ధిక. సం. వి అ. స్త్రీ. వాఁకుడుకి.

నిదిధ్యాసనము. సం. వి. అ. న. మఱిమఱితలఁచుట.

నిదుర. వై. వి. నిద్ర. "క. పురరక్షణముదృఢంబుగ, నరవరుచే యంగవలయునమ్మఁగలుగున, తప్పరుషులయొడఁదగుఁగుడుపుని, డురమొదలగులోనివనులదోషంబులుగన్." భార. అశ్వ. ౧, ఆ.

నిదురపోతు. దవ్. విశ. నిదురపోవుస్వభావముకలవాఁడు, నిద్రాళువు. "క. వినియుమినపురణభీరుధ, మనుజాధమునిదురపోతు మందునిసకటా, నినుఁజక్రవర్తిఁజేసిన, వనజానసుకంటె వెఱ్ఱివాఁడునుగలఁడే." భాగ. ౯, స్కం.

నిదురవోవు. దవ్. అ. క్రి. (నిదుర + పోవు.) నిదురించు.

నిదురించు. వై. అ. క్రి. నిద్రించు. "క. నిదురించినశిశువాఁకాని, కదుకుచు." భాగ. ౧౦, స్కం. పూ.

నిదేశము. సం. వి. అ. పుం. 1. పనుపు; 2. చెప్పుట; 3. దాపు

నిదేష్ట. సం. విశే. (ఋ. ఈ. ఋ.) ఆజ్ఞాపించువాఁడు.

నిద్దము. వై. విశే. 1. నునుపుగలది; "నిద్దపుఁజెక్కులు" కాశీ. ౨, ఆ.—2. స్నేహముగలది. "సీ. తల్లిదండ్రులకునిద్దపుభక్తితవ దిల్ల కుశూ్రషచేసినశుద్ధమతులు." కాశీ. ౨, ఆ.

నిద్దా. వై. విశే. నునుపుగలది. "మ. తళుకుం బ్రొద్దువెలుంగు క్రొంబసిఁడినిద్దాచో పుడుంగట్టియుఁ." చంద్రా. ౧, ఆ. (నిద్ద ముయొక్క రూపాంతరము.)

నిద్దుర. వై. వి. నిదురయొక్క రూపాంతరము. "ఏమిచెప్పనిద్దుర మునుముర్న్నగాఁదెలిపి." (రామాయణార్థమునందు ఇద్దుర మును మున్నగానవియు, భారతార్థమునందు ఇద్దురమును మున్నగానవియు భేదములు.) రాఘ ౪, ఆ.

నిద్దురపోతు. ద్వి. విశే. నిదురపోతుయొక్క రూపాంతరము. "సీ అతిధనాపేక్షచేసలఁకనిద్దురపోతునగాక పెంపుదునుగాక." భల్లా. ౪, ఆ.

నిద్దురవోవు. ద్వి. అ. క్రి. నిదురవోవుయొక్క రూపాంతరము.

నిద్ర. సం. వి. ఆ. స్త్రీ. నిదుర.

నిద్రపోవు. మి. అ క్రి. నిద్రచేయు

నిద్రాణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నిదురపోతు.

నిద్రాళువు. సం. విశే. ఉ.——వై.——

నిద్రించు. సం అ. క్రి. నిద్రపోవు.

నిద్రిల్లు. సం. అ. క్రి. నిద్రించు. (రూ సిద్రిలు. చూ. త్రుళ్లు.)

నిఘనము. సం. వి. అ. న. కులము. పుం, న.1, దాపు; 2. దేటు.

నిధానము. సం. వి. అ. న. 1. ఉంచుట; 2. పాఁతర.

నిధి. సం. వి. ఇ. పుం. పాఁతర. (నవనిధులు.—పద్మము, మహా పద్మము, శంఖము, మకరము, కచ్ఛపము, ముకుందము, కుందము, నీలము, వరము.)

నిధువనము. సం. వి. అ. న 1. కలయిక; 2. వడఁకు.

నిధ్యానము. సం. వి. అ. న. దర్శనము, చూపు.

నినదము. సం. వి. అ. పుం. ధ్వని, మ్రోఁత.

నినాదము. సం. వి అ. పుం. నినదముయొక్క రూపాంతరము.

నినుచు. దే. ప్రే నించుయొక్క రూపాంతరము. "క. అనుటయు రసలింగమునిడు, తనపత్రుకప్రేఁపనభేదంతపు లరణిఁ, నినిచిన యొకపసరిదియది, యనిచెప్పకయూనెఁదల్పదాంబుజయుగళిఁ." పా. ౧, ఆ.

నినుపారు. దే. అ. క్రి. (నినుపు + అరు.) పూర్ణమగు. "క. నిను పారెడిచూడ్కి వారినెమ్మొగములపైఁ, దనుపారుచుఁటొలయ." భార. అశ్వ. 3, ఆ.

నినుపు. దే. వి. నింపుయొక్క రూపాంతరము. "కన్నులఁ నిను పులుగాఁగభాష్పములు నివ్వటిలంగ." భో. ౭, ఆ. (వృత్తి యందు అంత్యవర్ణమునకు లోపము. "నినువల్కు." య.౧,ఆ.)

నిన్న. దే. వి. (నిరు + నాడు.) కడచినదినము.

నిపతము. సం. వి. అ. పుం. పాతము, ఉదుటు.

నిపతించు. సం. స. క్రి. నిపాతముచేయు.

నిపము. సం. వి. అ. పుం. కుండ, కలశము.

నిపాతము. సం. వి. అ. పుం. నిపతముయొక్క రూపాంతరము.

నిపాతనము. సం. వి. అ. న. దిగద్రొబ్బుట.

నిపాతము. సం. వి. అ. పుం. 1. పడుట; 2. (వ్యాకరణము నందు) సాధారణవిధికిసంబంధింపకవిధింపఁబడినశబ్దము, 3.అవ్య యము.

నిపాతించు. సం. స. క్రి. పడఁద్రోయు.

నిపానము. సం. వి. అ న. పసులులోనగునవి నీళ్లుత్రాగుటకై నూతివద్ద తాయిలోనగువానితో నేర్పఱచినతొట్టి.

నిపుణుఁడు. సం విశే. (అ. ఆ. అ.) నేర్పరి, కుశలుఁడు.

నిష్పచ్చ. ద్వి. వి. (నిఱు ! పచ్చ.) నాశము.

నిష్పచ్చరము. వై. వి. దారిద్ర్యము*. "ఎ, గీ. మెలఁతుకల మిన్ననిద్దంపుమేల్పసిండి, కలుగకుండిన మదిలోనగాటమగుచు, నిచ్చలునహెచ్చుకలఁకనిష్పచ్చరంబు, విడుచుకొఁ లింకఁబరికిం పఁబుడమివేల్ప." సిలా. ౨, ఆ —విశే. శూన్యము. "గీ. బోధ మల్పంబుగర్వమభ్యున్నతంబు, శాంతినిష్పచ్చరంబుమత్సరము ఘనము, కోపమండూకములుఁబోలెఁగొంచెమెఱిఁగి, పండితం మన్యలైనవేదండికులకు." భీ. ౧, ఆ.

నిప్పటి. దే. వి. నిప్పట్టుయొక్క రూపాంతరము. "భానుమండలము మూఁడి నిప్పటివోలెనుండు" రామా. ౭, ఆ.

నిప్పట్టు. దే. వి. (నిప్పు + అట్టు) అకులుమీఁదకప్పి నిప్పులోవసి కాల్చెడి భక్ష్యవిశేషము.

నిప్పస్తు. దే. వి. (నిఱు + పస్తు.) పుర్కొ్ఉపవాసము.

నిప్పు. దే వి. 1. అగ్ని; 2. బ. అగ్నికణము. "క అవ్వడుక్రోధ ముగన్నుల, నిప్పులురాల్పంగ." భార. భీష్మ. 3, ఆ.

నిప్పుఁదిండి. దే. వి. (నిప్పు + తిండి.) పక్షివిశేషము.

నిప్పుక. దే. వి. 1. అగ్ని; "ద్వి. మఱువద్దనిప్పుకమాడ్కి నున్నాఁడు." హరిశ్చ. ౨, భా.—2. బ. అగ్నికణము. "క. కురిసెఁ, గనగనగనమనుచు నిప్పుకలుకుప్పలుగఁ." పాండు. ౫, ఆ.

నిప్పువన్నెగుత్తులకానుగు. ద్వి వి. అంగారవల్లరికీ.

నిబంధనము. సం. వి. అ. న. 1. ఏర్పాటు; 2. బంధము; 3. (చూ.) ఉపనాహము; 4. హేతువు. విశే. కూర్పఁబడ్డది.

నిబంధము. సం. వి. అ. పుం. 1. మలమూత్రబంధము. 2. బంధము; 3. వర్షాశనము మొదలైనది.

నిబంధించు. సం. స. క్రి. 1. బంధించు, 2. అడ్డగించు.

నిబద్ది. వై. విశే. నిజము, సత్యము*. (వానిమాటనిబద్దిగా ఎంచఁ గూడదు.)

నిబద్దించు. వై. స. క్రి. నిజపఱచు*. "క. లేదన్ననిబద్దించుచు జూడకున్నఁబరితాపించుఁ." రాధామాధవసంవాదము.

నిబద్దిలించు. వై. స. క్రి. నిబద్దించుయొక్క రూపాంతరము. "మ. పాండుగని మద్దినిబద్దిలించుజవభద్రుండాగ్రహంబందుచోఁ." ఉత్తరహరిశ్చంద్రకావ్యము.

నిబద్ధము. సం. విశే. (అ. ఆ. అ.) 1. బంధింపఁబడినది; 2. అడ్డ గింపఁబడినది.

నిబర్హణము. సం. వి. అ. న. వధము, చేంపుట.

నిబర్హితము సం. విశే. (అ. అ. అ.) చంపఁబడినది.

నిబిడము. సం. విశే. (అ. అ. అ.) సాంద్రము, దట్టము.

నిబిడీకరించు. సం. అ. క్రి. దట్టముచేయు.

నిబిడీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) నిబిడముగాఁ జేయఁబడినది.

నిబిరీసము. సం. విణ. (అ. ఆ. అ.) నిబిడము.

నిబోధనము. సం. వి. అ. న. చూపు, అలోకనము.

నిబ్బద్ది. వై. విణ. నిలద్దియొక్క రూపాంతరము.

నిబ్బరము. వై. వి. అశ్వగతివిశేషము. (చూ.) ధౌరితము*. "సీ. బలునిబ్బరమునకుఁ బ్రతిగాకగరుడియఁ బాముభేయునివాహనంబు[illegible] దగు." ఉ, రా ౧, ఆ.—క్రి. విణ. పెల్లు. "క. వారిదా[illegible] గుశదన, వ్వరుపత్రిహారణమువచ్చి వడి శచీంద్రునిని, బ్బరముగఁ దాఁకినవడఁకిఁక, బోరి వాఁడు సత్రిహిపాతభూధరము క్రియన్." పారి. పూ. ౪, ఆ.—విణ. అధికము. (చూ. గొబ.)

నిబ్బరించు. వై. అ. క్రి. 1. అతిశయించు; "ఉ. కుథాంబుజంబునఁ, గవ్వులు వ్రాలఁగాఁదిశ్రుకశైవడియుబ్బునఁ నిబ్బరించుచున్." చంద్ర.—2. నిదానించు*.

నిబ్బరికము. దే. వి. కరుణ. "గీ. నిబ్బరిక మేదియును మేదినీవరేణ్య, వనమునకు నీవు వేగఁ బోవంగఁ బ్రొద్దు, గడపలేనందు చేతఁ జిల్కఁగొని దాని, చేతఁగొంతయుఁ బుచ్చుపోఁకఁ జెలఁగు సంత." పా. ౨, ఆ.

నిబ్బరికించు. య దే. అ. క్రి. కరుణించు. "ఉ. విన్నవెనన్ని యున్నయెడ నిబ్బరికింపక చోరవృత్తి నా, కన్నియఁ దెచ్చుటింతయు న గానివిధంబని కాకుదూఱుటల్." పర. ౪, ఆ.—వై. ఉప్పొంగు. "వ. అగ్గుబ్బలిబోయ గంధుటుబ్బునకు మైనిబ్బరికింపనబ్బురపడియబ్బలియుండు తనలోన." య. ౨, ఆ.

నిభము. సం. వి. అ. పుం. నెపము. విణ. సమానము.

నిభాయించు. హిం. క్రి. సహించు, తాళు.

నిభృతము. సం. విణ. (అ. ఆ. అ.) తీర్పఁబడినది.

నిమంత్రణము. సం. వి. అ. న. శ్రాద్ధభోజనాదులయందు తగిన వారిని నియమించుట.

నిమంత్రించు. సం. స. క్రి. శ్రాద్ధభోజనాదులయందు తగిన వారిని నియమించు.

నిమంత్రితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నిమంత్రింపఁబడిన వాఁడు.

నిమజ్జనము. సం. వి. అ. న. మజ్జనము, స్నానము.

నిమటాయి. దే. వి. ఒకదినుసుతీఁగె.

నిమాజు. హిం. వి. ప్రార్థన, పూజ. (రూ. నమాజు.)

నిమయము. సం. వి. అ. పుం. (వస్తువుల) మార్పు.

నిమితకాఁడు. వ్య. వి. (నిమితము+కాఁడు.) జరుగబోయెడు దనివాఁడు. (చూ. కామాటము.)

నిమితము. వై. వి. నియమనము. (చూ. నిమితకాఁడు.)

నిమిత్తము. సం. వి. అ. న. 1. కారణము; 2. శకునము; 3. గుఱి, 4. గుఱుతు.

నిమిషము. సం. వి. అ. పుం. 1. ఱెప్పవేయుట; 2. ఱెప్ప వేయునంతకాలము.

నిమీలనము. సం. వి. అ. న. 1. కనుమూయుట; 2. చావు.

నిముకళా. దే. వి. (నిముసు+కళ్లు.) 1. [illegible]; 2. [illegible].

నిముడు. దే. స. క్రి. వ్యాపనముచేయు, జడుచు. "ఉత్ప. నది గూడిచూచియక్కటదాదిరన్న నిముడిచిరనిచిన్ని చిత్తరువుగంటు." పారిజా. ౨, ఆ.

నిమురు. దే. స. క్రి. (ప్రేమమున శరీరమును) అల్లనతడవు. "గీ. నిద్రపోవంగ మెల్లన నిమిరియిత్తి." వి. పు. ౭, ఆ. "అక్కమూరు మైనిమిరి." రామా. ౪, ఆ.

నిముసము. వై. వి. (చూ.) నిమిషము.

నిమేషము. సం. వి. అ. పుం. నిమిషముయొక్క రూపాంతరము.

నిమ్నగ. సం. వి. ఆ. స్త్రీ. ఏఱు, నది.

నిమ్నము. సం. విణ. (అ. ఆ. అ.) లోఁతు, గభీరము.

నిమ్మ. దే. వి. జంబీరము ‡

నిమ్మళము. వై. విణ. 1. నిశ్చింతము*; 2. స్వస్థము*.

నిమ్మళించు. వై. అ. క్రి. 1. నిశ్చింతమగు*; 2. స్వస్థమగు*.

నియంత. సం. వి. ఋ. పుం. తేరునడపువాఁడు. విణ. నడపు వాఁడు.

నియంతవ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁదగిన వాఁడు; 2. ఆజ్ఞాపింపఁదగినవాఁడు.

నియంత్రణ. సం. వి. ఆ. స్త్రీ. అడ్డగింత.

నియంత్రితము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డగింపఁబడినది

నియతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నియమముగలది, 2. నిత్యమయినది.

నియతి. సం. వి. ఇ. స్త్రీ. 1. నియమము; 2. భాగ్యము.

నియమనము. సం. వి. అ. న. నియమించుట, ఏర్పాటు.

నియమము. సం. వి. అ. పుం. 1. ఏర్పాటు; 2. కట్టు; 3. పనుపు, 4. ప్రతిజ్ఞ, 5 శరీరముకంటె భిన్నములైన మృత్తులాదులు సాధనముగాఁగలిగి నిత్యముగా నాచరింపఁదగిన యోగ యోగాంగము. (ఇది దశవిధము.—తపము, సంతోషము, ఆస్తిక్యము, దానము, భగవదర్చన, వేదాంతశ్రవణము, లజ్జ, మతి, జపము, వ్రతము. చూ. అంగము.)

నియమించు. సం. స. క్రి. ఆజ్ఞాపించు, పనుచు.

నియమితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నియమింపఁబడినది; 2. కట్టఁబడినది.

నియమ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నియమింపఁదగినది.

నియాతనము. సం. వి. అ. న. దిగద్రొబ్బుట.

నియామకుఁడు. సం. వి. అ. పుం. 1. (చూ.) అరకాటి; 2 (చూ.) తండేలు. విణ. నియమించువాఁడు.

నియామము. సం. వి. అ. పుం. నియమముయొక్క రూపాంతరము.

నియుక్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నియోగింపఁబడినవాఁడు.

నియుతము. సం. వి. అ. న. సంఖ్యావిశేషము, లక్ష.

నియుద్ధము. సం. వి. అ. న. బాహుయుద్ధము.

నియోక్తవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నియోగింపఁదగినది.

నియోగము. సం. వి. అ. పుం. ఆజ్ఞ, పనుపు.

నియోగి. సం. విణ. (ఇ. ఈ. ఇ.) నియోగముకలవాఁడు

నియోగించు. సం. స. క్రి. ఆజ్ఞాపించు, పనుచు.

నియోగ్యుఁడు. సం. విణ. (అ. అ. అ.) నియోగింపఁదగినవాఁడు.

నియోజనము. సం. వి. అ. న. ఆజ్ఞాపనము, పనుపు.

నియోజ్యుఁడు. సం. వి. అ. పుం. పనివాఁడు, భృత్యుఁడు.

నియోద్ధ. సం. వి. ఋ. పుం. బాహుయుద్ధముచేయువాఁడు.

నియోగి. వై. వి. 1. మంత్రి; 2. ఒకతెగ బ్రాహ్మణుఁడు.*

నిరంకుశ. సం. వి. అ. స్త్రీ. జిలిబిలికీ. విణ. అడ్డములేనిది.

నిరంజన. సం. వి. అ. స్త్రీ. పున్నమ. అ. పుం. ము. యజ్ఞమునకుఁదగిన చిత్రవర్ణహరిణము విణ. 1. కాటుకలేనిది; 2. దోషములేనిది.

నిరంతరము. సం. విణ. (అ. అ. అ.) 1. దట్టము; 2. ఎడతెగనిది.

నిరకు. హిం. వి. అంగడివెల.

నిరతము. సం. విణ. (అ. అ. అ.) మిక్కిలి ఆసక్తిగొన్నది.

నిరతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి ఆసక్తి.

నిరత్యయము. సం. విణ. (అ. అ. అ.) నాశములేనిది.

నిరపరాధుఁడు. సం. విణ. (అ. అ. అ.) అపరాధములేనివాఁడు.

నిరపాయము. సం. విణ. (అ. అ. అ.) అపాయములేనిది.

నిరపేక్షము. సం. విణ. (అ. అ. అ.) అపేక్షలేనిది.

నిరయము. సం. వి. అ. పుం. దుర్గతి, నరకము.

నిరర్గళము. సం. విణ. (అ. అ. అ.) అడ్డములేనిది.

నిరర్థకము. సం. విణ. (అ. అ. అ.) ప్రయోజనములేనిది.

నిరవగ్రహుఁడు. సం. విణ. (అ. అ. అ.) అడ్డుపాటులేనివాఁడు, స్వతంత్రుఁడు.

నిరవధికము. సం. విణ. (అ. అ. అ.) మేరలేనిది.

నిరసనము. సం. వి. అ. న. 1. తిరస్కారము; 2. ఆక్షేపము; 3. వధము, 4. ఉమియుట.

నిరసించు. సం. స. క్రి. 1. తిరస్కరించు; 2. విడుచు.

నిరస్తము. సం. విణ. (అ. అ. అ.) 1. త్వరితముగాఁ జెప్పఁబడినది; (మాట.) 2. తిరస్కరింపఁబడినది; 3. వెడలఁగొట్టఁబడినది; 4. న్యాయముచే త్రోయఁబడినది; 5. ప్రయోగింపఁబడినది. (బాణము.)

నిరాకరణము. సం. వి. అ. న. తిరస్కారము.

నిరాకరిష్ణువు. సం. విణ. ఉ. తిరస్కరించువాఁడు.

నిరాకారము. సం. వి. అ. పుం. 1. తిరస్కారము; 2. ఆకాశము.

నిరాకారుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2. శివుఁడు, 3. పరమాత్ముఁడు. విణ. ఆకారములేనివాఁడు.

నిరాకృతము. సం. విణ. (అ. అ. అ.) న్యాయముచే త్రోయఁబడినది, నిరస్తము.

నిరాకృతి. సం. వి. ఇ. స్త్రీ. తిరస్కారము. విణ. 1. రూపములేనివాఁడు; 2. వేదముచదువనివాఁడు.

నిరాఘాటము. సం. విణ. (అ. అ. అ.) 1. కొలఁదిలేనిది; 2. మేరలేనిది.

నిరాతంకము. సం. విణ. (అ. అ. అ.) 1. భయములేనిది; 2. వ్యాధిలేనిది.

నిరాపనింద. మి. గ్రా. వి. అపదూఱు. "క. పినతల్లిని పెనుభ్రమగనో, పినతల్లి విగాసవచ్చి పిలిచిననయ్యో, గనికరములేకపావిం, గనికరమునిరాపనిందగల్గందగునే." పా. 3, ఆ.

నిరాబారి. వై. వి. ముని*. (చూ. తబసి.)

నిరామయము. సం. వి. అ. పుం. రోగములేమి. విణ. రోగములేనిది.

నిరాయాసము. సం. విణ. (అ. అ. అ.) ఆయాసములేనిది.

నిరాయుధము. సం. విణ. (అ. అ. అ.) ఆయుధములేనిది.

నిరాలంబము. సం. విణ. (అ. అ. అ.) అవలంబములేనిది.

నిరాశము. సం. విణ. (అ. అ. అ.) ఆశలేనిది.

నిరాసకము. సం. విణ. (అ. అ. అ.) నిరసించునది.

నిరాసనము. సం. వి. అ. న. నిరసనముయొక్క రూపాంతరము.

నిరాహారము. సం. విణ. (అ. అ. అ.) ఆహారములేనిది.

నిరీక్షణము. సం. వి. అ. న. దర్శనము, చూపు.

నిరీక్షించు. సం. స. క్రి. దర్శించు, చూచు.

నిరీక్షితము. సం. విణ. (అ. అ. అ.) చూడఁబడినది.

నిరీషము. సం. వి. అ. న. (చూ.) గొడగ.

నిరు. వై. అవ్య. గతార్థకము. (నిరుడు, నిన్న, నివ్వర్ప మొ.)

నిరుకిడము. దే. వి. ఒకానొకచెట్టు.

నిరుకిళము. వై. విణ. నిరర్గళము. "ఎ. గీ. నిగమమూర్ధకములు మ్రోయ నిరుకిళముగ." పాండు. ౨, ఆ.

నిరుకు. దే. వి. 1. నిర్ణయము; 2. నిర్ణయముచేసినవెల.

నిరుక్తము. సం. వి. అ. న. ఒక వేదాంగము. (చూ. అంగము.) విణ. చెప్పఁబడినది.

నిరుక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. అర్థనిర్వచనము; 2. అలంకారవిశేషము.

నిరుడిమూలియావు. దే. వి. (నిరుడిమూలి+ఆవు.) ఒకమారి యీనిన ఆవు, గృష్టి.

నిరుడు. దే. వి. (నిరు+ఏఁడు.) కడచినసంవత్సరము.

నిరుద్ధము. సం. విణ. (అ. అ. అ.) నిరోధింపఁబడినది.

నిరుపద్రవము. సం. విణ. (అ. అ. అ.) ఉపద్రవములేనిది.

నిరుపమము. సం. విణ. (అ. అ. అ.) ఉపమలేనిది.

నిరూఢము. సం. విణ. (అ. అ. అ.) ప్రసిద్ధికెక్కినది.

నిరూఢి. సం. వి. ఇ. స్త్రీ. ప్రసిద్ధి.

నిరూపణము. సం. వి. అ. న. 1. అరయుట; 2. చూపు; 3. తార్కాణ.

నిరూపించు. సం. స. క్రి. నిరూపణముచేయు.

నిరూపితము. సం. విణ. (అ. అ. అ.) నిరూపింపఁబడినది.

నిరూప్యము. సం. విణ. (అ. అ. అ.) నిరూపింపఁదగినది.

నిరూహము. సం. వి. అ. పుం. ముగిసినవాక్యము. విణ. 1. ఊహలేనిది; 2. నిశ్చయింపఁబడినది.

నిరృతి. సం. వి. ఇ. స్త్రీ. పెద్దమ్మ. పుం. 1. దిక్పాలకవిశేషము; 2. దినముయొక్క పంద్రెండవభాగము. (చూ. దినము.) విణ. ఉపద్రవములేనిది

నిరోధము. సం. వి. అ. పుం. 1. అడ్డు; 2. చేటు.

నిరోధించు. సం. స. క్రి. అడ్డగించు

నిర్గంధము. సం. విణ. (అ. ఆ. అ.) గంధములేనిది.

నిర్గతము. సం. విణ. (అ. ఆ. అ.) వెడలఁబడినది.

నిర్గతి. సం. వి. ఇ. స్త్రీ. వెడలఁబాటు, నిర్గమనము

నిర్గమనము. సం. వి. అ. న.——పై.——

నిర్గమము. సం. వి. అ. పుం.——పై.——

నిర్గమించు. సం. అ. క్రి. వెడలఁబడు.

నిర్గళనము. సం. వి. అ. న. వెలికిజాఱుట

నిర్గళితము. సం. విణ. (అ. ఆ. అ.) వెలికిజాఱినది.

నిర్గుండి. సం. వి. ఈ. స్త్రీ. 1. వావిలి, 2. నల్లవావిలి.

నిర్గుణుఁడు. సం. వి. అ. పుం. భగవంతుఁడు. విణ. గుణరహితుఁడు.

నిర్గ్రంథనము. సం. వి. అ. న. వధము, చంపుట.

నిర్గ్రంథుఁడు. సం. వి. అ. పుం. 1. దిగమొలవాఁడు, 2. బీదవాఁడు, 3. మూర్ఖుఁడు.

నిర్ఘట్టము. సం. వి. అ. న. బహుజనసమ్మర్దముగల అంగడి. విణ. ఘట్టములేనిది.

నిర్ఘాతము. సం. వి. అ. పుం. 1. పిడుగు; 2. వజ్రము.

నిర్ఘృణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కనికరములేనివాఁడు.

నిర్ఘోషము. సం. వి. అ. పుం. ధ్వని, మ్రోఁత.

నిర్జనము. సం. విణ. (అ. ఆ. అ.) జనములేనిది.

నిర్జర. సం. వి. అ. స్త్రీ. 1. తిప్పతీఁగ; 2. మురళి.

నిర్జరుఁడు. సం. వి. అ. పుం. దేవత, వేలుపు. విణ. ముదిమిలేనివాఁడు.

నిర్జలము. సం. విణ. (అ. ఆ. అ.) జలములేనిది.

నిర్జించు. సం. స. క్రి. జయించు, గెలుచు.

నిర్జితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) గెలువఁబడినవాఁడు.

నిర్జీవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) జీవములేనివాఁడు,

నిర్ఝరము. సం. వి. అ. పుం. సెలయేఱు, ఝరము.

నిర్ఝరిణి. సం. వి. ఈ. స్త్రీ. ఏఱు, నది, సరిత్తు.

నిర్ణయము. సం. వి. అ. పుం. ఏర్పాటు.

నిర్ణయించు. సం. స. క్రి. ఏర్పాటుచేయు.

నిర్ణాయకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ణయముచేయువాఁడు.

నిర్ణిక్తము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగుటలోనగువానిచేత గరగరికైనది, మృష్టము.

నిర్ణీతము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ణయింపఁబడినది.

నిర్ణేజకుఁడు. సం. వి. అ. పుం. చాకలవాఁడు, రజకుఁడు.

నిర్ణేత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) నిర్ణయముచేయువాఁడు.

నిర్ణేయము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ణయముచేయఁదగినది.

నిర్దగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా కాలినది.

నిర్దయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దయలేనివాఁడు.

నిర్దళనము. సం. వి. అ. న. చక్కఁగా భేదించుట.

నిర్దళితము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా భేదింపఁబడినది.

నిర్దహనము. సం. వి. అ. న. చక్కఁగా కాలుట.

నిర్దహించు. సం. స. క్రి. చక్కఁగా కాలుచు.

నిర్దారణము. సం. వి. అ. న. చక్కఁగా చీల్చుట

నిర్దారితము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా చీల్పఁబడినది.

నిర్దిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్దేశింపఁబడినది.

నిర్దేశము. సం. వి. అ. పుం. 1. ఆజ్ఞ, 2. చెప్పుట, 3. సమీపము.

నిర్దేశించు. సం. అ. క్రి. ఆజ్ఞాపించు, వచించు.

నిర్దేశ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్దేశింపఁదగినది

నిర్దేష్ట. సం. విణ. (ఋ. ఈ. ఋ.) నిర్దేశించువాఁడు.

నిర్దోషము. సం. విణ. (అ. ఆ. అ.) దోషములేనిది

నిర్ధనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధనములేనివాఁడు

నిర్ధరించు. సం. స. క్రి. నిర్ధారణచేయు, కా. శే. ౫, అ.

నిర్ధారణ. సం. వి. ఆ. స్త్రీ. అ. న. ము. నిశ్చయము.

నిర్ధారణీయము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ధరింపఁదగినది.

నిర్ధారితము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ధరింపఁబడినది.

నిర్ధార్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ధారణీయము.

నిర్ధార్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దుఃఖాదులు కలిగినను మనోవికారమునుచెందక పూనినపని విడువక చేయువాఁడు.

నిర్ధూతము. సం. విణ. (అ. ఆ. అ.) విడువఁబడినది.

నిర్నిద్రము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నిద్రలేనిది; 2. జాగరూకతగలది.

నిర్బంధము. సం. వి. అ. పుం. 1. బలాత్కారము; 2. కదలమెదలఁగూడనికట్టు.

నిర్బంధించు. సం. స. క్రి. నిర్బంధముచేయు.

నిర్భయము. సం. విణ. (అ. ఆ. అ.) భయములేనిది.

నిర్భరము. సం. క్రి. విణ. అ. న. పెల్లు. విణ. అధికము.

నిర్భర్త్సనము. సం. వి. అ. న. 1. అదలుపు; 2. లత్తుక.

నిర్భర్త్సించు. సం. స. క్రి. అదలించు.

నిర్భర్త్సితము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్భర్త్సింపఁబడినది.

నిర్భాగ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) భాగ్యములేనివాఁడు.

నిర్భిన్నము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా భేదింపఁబడినది.

నిర్మదము. సం. వి. అ. పుం. మదము ఉడిగిన యేనుఁగు. విణ. మదములేనిది.

నిర్మలము. సం. వి. అ. న. 1. నిర్మాల్యము; 2. అభ్రకము. విణ. మయిలలేనిది.

నిర్మాణము. సం. వి. అ. న. 1. నిర్మితి; 2. యోగ్యత; 3. సారము.

నిర్మాత. సం. విశ. (బు. ఈ. బు.) నిర్మించువాఁడు.

నిర్మాయి. సం. విశ. (న. ఈ. న.) —పై—

నిర్మాల్యము. సం. వి. అ. న. ధరించి విడిచివేసినది.

నిర్మించు. సం. స. క్రి. నిర్మాణముచేయు, కలుగఁజేయు.

నిర్మితము. సం. విశ. (అ. అ, అ.) నిర్మింపఁబడినది.

నిర్మితి. సం. వి. ఇ. స్త్రీ. నిర్మించుట, నిర్మాణము.

నిర్మిమీష. సం. వి. అ. స్త్రీ. నిర్మింపనిచ్ఛ.

నిర్ముక్తము. సం. వి. అ. పుం. కుబుసము విడిచినపాము.

నిర్ముక్తుఁడు. సం. వి. అ. పుం. సంగము విడిచిన సన్యాసి. విశ. సంగము విడిచినవాఁడు.

నిర్మూలము. సం. విశ. (అ. అ. అ.) వేరులేనిది.

నిర్మూలించు. సం. స. క్రి. 1. వేరులేనిదిగాఁజేయు, 2. నాశము చేయు.

నిర్మృష్టము. సం. విశ. (అ. అ. అ.) తుడువఁబడినది.

నిర్మోకము. సం. వి. అ. పుం. 1. పాముకుబుసము, 2. కుబుసము; 3. విడుపు; 4. ఆకాశము.

నిర్యంత్రణము. సం. విశ. (అ. అ. అ.) అడ్డములేనిది.

నిర్యంత్రితము. సం. విశ. (అ. అ. అ.) అడ్డములేనిదిగా చేయఁబడినది.

నిర్యాణము. సం. వి. అ. న. 1. ఏనుఁగుకడకన్ను, 2. చావు 3. ముక్తి; 4. వెడలుబాటు.

నిర్యాతనము. సం. వి. అ. న. 1. పగతీర్చుట; 2. చంపుట 3. అప్పులోనగువానిఁదీర్చుట; 4. దాఁచఁబెట్టినసొమ్ము మరల నప్పగించుట; 5. ఈవి.

నిర్యాతము. సం. విశ. (అ. అ. అ.) వెడలఁబడినది.

నిర్యాసము. సం. వి. అ. పుం. మ్రానిబంక.

నిర్యూహము. సం. వి. అ. పుం. 1. శిగబంతి, 2. నాగవాసము, గృహదారువిశేషము; (అనేకాంధము.) 3. మ్రాఁబంక; 4. వాకిలి.

నిర్లజ్జము. సం. విశ. (అ. అ. అ.) లజ్జలేనిది.

నిర్వచనము. సం. వి. అ. న. అర్థవివరణముచేసి చెప్పుట. విశ. మాటలేనిది.

నిర్వచనీయము. సం. విశ. (అ. అ. అ.) నిర్వచింపఁదగినది.

నిర్వచించు. సం. స. క్రి. నిర్వచనముచేసి చెప్పు.

నిర్వపణము. సం. వి. అ. న. దానము, ఈవి.

నిర్వర్ణనము. సం. వి. అ. న. చూపు, ఆలోకనము

నిర్వర్తించు. సం. ప్రే. నిర్వర్తిల్లఁజేయు.

నిర్వర్తిల్లు. సం. అ. క్రి. నెఱవేఱు.

నిర్వహణము. సం. వి. అ. న. 1. ప్రస్తుతకథానంబారరూపమైన యొక నాటకసంధి; (చూ. సంధి.) 2. నిష్ఠ.

నిర్వహించు. సం. ప్రే. నిర్వహిల్లఁజేయు.

నిర్వహిల్లు. సం. స. క్రి. 1. జరగు; 2. నెఱవేఱు.

నిర్వాణము. సం. వి. అ. న. 1. ముక్తి; 2 నాశము; 3. సుఖము; 4 ఏనుఁగు నీళ్లలో మునుఁగుట. విశ. 1. చల్లారినది; (దీపము నిప్పులోనగునది) 2. నీళ్లమునిఁగినది. (ఏనుఁగు.)

నిర్వాణుఁడు. సం. వి. అ. పుం. 1. చనివాఁడు; 2. బరువు మోసెడివాఁడు విశ. 1. ముక్తినొందినవాఁడు; (ముని మొ.) 2. శాంతిఁబొందినది. (వహ్ని మొ.)

నిర్వాతము. సం. వి. అ. పుం. కదలింపనిగాలి. విశ. గాలిలేనిది (చోటు మొ.)

నిర్వాదము. సం. వి. అ. పుం. 1. అపవాదము; 2. వాదము లేమి, 3. నిశ్చితవాదము.

నిర్వాపణము. సం. వి. అ. న. 1 కొల; 2 ఈవి.

నిర్వాసనము. సం. వి. అ. న. 1 చంపుట; 2. వెళ్లఁగొట్టుట.

నిర్వాసితము. సం. విశ. (అ. అ, అ.) వెళ్లగొట్టఁబడినది.

నిర్వాస్యము. సం. విశ. (అ. అ. అ.) వెళ్లగొట్టఁదగినది.

నిర్వాహకుఁడు. సం. విశ. (అ. అ. అ.) నిర్వహించువాఁడు

నిర్వాహము. సం. వి. అ. పుం. 1. శక్తి, 2. జరగుబాటు.

నిర్వికారుఁడు. సం. విశ. (అ. అ. అ.) వికారములేనివాఁడు.

నిర్విఘ్నము. సం. విశ. (అ. అ. అ.) విఘ్నములేనిది

నిర్విణ్ణుఁడు. సం. విశ. (అ. అ. అ.) నిర్వేదముపొందినవాఁడు

నిర్విశేషము. సం. విశ. (అ. అ. అ.) విశేషములేనిది.

నిర్విష. సం. వి. అ. స్త్రీ. అతివసకి. విశ. విషములేనిది.

నిర్విష్టము. సం. విశ. (అ. అ. అ.) 1. పొరఁబడినది; 2. పొందఁబడినది, 3. నిలిచినది.

నిర్వీర్యము. సం. విశ. (అ. అ. అ.) వీర్యములేనిది.

నిర్వృతము. సం. వి. అ. న. ఇల్లు. విశ. 1. సుఖించినది; 2 నశించినది.

నిర్వృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. సుఖము, 2 చావు; 3. నాశము.

నిర్వృత్తము. సం. విశ. (అ. అ. అ.) నెఱవేఱినది.

నిర్వృత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. సంతోషము, 2. మోక్షము; 3 నెఱవేఱుట. విశ. వృత్తిలేనిది

నిర్వేదము. సం. వి. అ. పుం. తత్వజ్ఞానదుఃఖేర్ష్యాదులచేతఁ గలుగు హేయత్వబుద్ధి.

నిర్వేదించు. సం. అ. క్రి. నిర్వేదపడు.

నిర్వేశము. సం. వి. అ. పుం. 1. కూలి; 2. జీతము; 3. భోగము; 4. మూర్ఛపోవుట.

నిర్వైరము. సం. విశ. (అ. అ. అ.) వైరములేనిది.

నిర్వ్యథనము. సం. వి. అ. న. రంధ్రము, బెజ్జము.

నిర్వ్యాజము. సం. విశ. (అ. అ. అ.) నెపములేనిది.

నిర్హరణము. సం. వి. అ. న. 1. నిశ్శేషముగాహరించుట; 2. పీనుఁగును కాల్చుట.

నిర్హ్రాదము. సం. వి. అ. పుం. ధ్వని, మ్రోఁత

నిర్హారము. సం. వి. అ. పుం. నాటినములికలోనగువాని మూడిఁ బెఱుకుట. పైరునకు విఘాతమైనగాదము మొదలైనవానిఁబెఱుకుట. (అనేకాంధము.)

నిర్హారి. సం. విశే. (స. ఈ. స.) దూరము వ్యాపించునట్టిది. (పరిమళము.)

నిర్హ్రాతము. సం. విశే. (అ. ఆ. అ.) ఉడుకబెట్టినది. (నాటిన ముల్లులోనగునది.)

నిర్హ్రాతి సం. వి. ఇ. స్త్రీ. (చూ.) నిర్హారము.

నిఱు. వై. ఉప. మిక్కిలి. (నిఱుపేద, నిఱుపేదరాలు మొ.)

నిట్టనీలుగు. దే. అ. క్రి. (నీలుగు+నీలుగు.) 1. మిక్కిలి నీలుగు; 2. గర్వించు.

నిలఁబడు. ద్వి. అ. క్రి. నిలువఁబడుయొక్క రూపాంతరము (చూ. నిట్టనిలుచు.)

నిలకడ. దే. వి. నిలుపు. (ఇది నాకు నిలకయయ్యలేదు.)

నిలయనము. సం. వి. అ. న. (చూ.) కనుమూసికంతలు.

నిలయము. సం. వి. అ. పుం. గృహము, ఇల్లు.

నిలింపుఁడు సం. వి. అ. పుం. 1. వేలుపు; 2. బోయ.

నిలీనము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి అడఁగినది.

నిలుకడ. దే. వి. 1. ఉనికి, 2. స్థైర్యము, 3 విరామము. "సీ. అందందఁగదిసి చెనకొందలపాటు దేదలఁకుచు పనికినిలుకడయును." భార. విరా. ౨, ఆ. (రూ. నిల్కడ.)

నిలుగు. దే. అ. క్రి. ఒళ్లువిఱుచుకొను. "చ. నిలుగు మనాపృలిం చుచు వదింపగోత్కర మెట్లువలుక్క, బ్బలుకు లెయఱ్ఱులెత్తి విని పల్కుమరింటి వెకిర గారికల్" పాన్థ. 3, అ.—వి. నిలుగుట (నిలుగుయొక్క రూపాంతరము)

నిలుచు. దే. అ. క్రి. 1. నిలఁబడు; 2. ప్రతిష్ఠితమగు. 3. ఉండు, 4. శేషించు; 5. అడ్డపడు (వచ్చెదరా నిలువకు.) (రూ. నిల్చు. చూ. నిలుపు.)

నిలుచుండు. దే. అ. క్రి. (నిలిచి+ఉండు) నిలఁబడియుండు. (రూ. నిల్చుండు.)

నిలుచేకొను. దే. అ. క్రి ——పై ——(స్వార్థమునకొను.)

నిలుపు. దే. ప్రే. (నిలువఁజేయు.) 1. నిలువఁబెట్టు; (వానిని పదిమందిలోనిలిపివిచారణచేసిరి.) 2. ప్రతిష్ఠించు, 3. అడ్డగించు; (నన్నుపోవలదని నిలిపినాఁడు.) 4. స్థిరపఱచు వి. 1. నిలుచుట, ఉండుట; "ఎ, గీ నిశనముంబొందు నొకొన్ని నిలుపులేక." శివ. 3, అ.—2. నిష్ఠ; "అక్షరతఁ నిలుపిచ్చు మోక్షముఁ." భార. శాం. ౪, అ.—3. నిలుపుట; ప్రతిష్ఠ; "క. తనప్రాణమునిలుపుకన్నధర్మముగలదే." పాండు. ౪, అ.— 4. స్థైర్యము "చ. నీనిలుపునకు బార్థుఁడాలుటయునేఁడు గదా ధువనంబెఱింగెడుఁ." భార. ద్రో. ౨, అ.—విశే. 1. నిలుపునది; "క. నీరక్షయనినిల్లనిలుపైయుండుఁ." భార. భీష్మ. ౨, అ.— 2. స్థిరమైనది. (రూ. నిల్పు. ప్రతిష్ఠించుటకు. "మ. మీరలెన మంద్రుఁ నిల్పినారంబికా, విధునిఁ తత్యమనేను జెప్పితివ భోవిధి నిలంకంబునఁ." భీ. ౪, అ.—స్థిరమునకు. "బలుభూనిక్కనిల్పార విప్రసూతి." హన. ౪, అ.)

నిలుపోపు. దే అ. క్రి. (నిలుపు+ఓపు.) ఓర్చు, సహించు. "క. నిలిచినకపివరుఁడోడుకొని, నిలుపోపక మొనలిపలికినేఁడు మిత్రుఁడ, బలముఁగొనితంపవలసెను, గలఁడేశనవంటిపాపకర్ముఁడు జగతిఁ." పంచ. నా. ౪, అ.

నిలువ. దే. వి. నిలిచినవస్తువు, శేషము. (రూ. నిల్వ.)

నిలువఁబడు. ద్వి. అ. క్రి (నిలువఁ+పడు.) 1. నిలుచు; 2. అడ్డపడు, "అటపిక్కటిందవిభులునిలువఁబడనోపు." కూర్మ. ౧, అ.—3. ప్రతిష్ఠితమగు. "క. మెరెట్టిదట్టిలోధన, కాలముకరి కడచెనెనికాదనికంలే, కాలుఁడుకారుణ్యమున, స్థితికమతిఁదనకుఁదానెనిలువఁబడియెఁ." భీ ౪, అ. (రూ. నిల్వఁబడు.—నిలుచుటకు.—"మూర్ఛావశుండైనిల్వంబడిలోచనంబులరమూయఁ." జై. ౭, అ. (స్వార్థమున పడు.)

నిలువరము. దే. విశే. స్థిరమైనది. (రూ. నిల్వరము.)

నిలువరించు. దే. అ. క్రి. చలింపకనిలుచు. "గీ. తఁడడవచ్చుచున్నవాఁడుపార్థుఁడుమన, మేదినీశులు వారిముందఱికి, నొకరు నిలువరింపనోపకువారలే, యొటలేకతాఁకియోర్వవలదె." భార. విరా. ౫, అ.—అం. ప్రే. 1. చలింపకనిలుపు; "వ. కలఁగి పాఱునిజబలంబులనిలువరించుచు." కళా. ౧, అ.—2. నిలుపు. (చూ. నిల్వరించు.)

నిలువు దే వి. 1. నిలుచుట, నిలుపు; "నిలిచిననిలువునను." రామా. ౧, అ. "నిలువుఁపుజాఁజాచి." కవి ౪, అ.— 2 చేయిమీఁదికెత్తుకొని నిలుచున్నపురుషునిచేయిపొడవుకొలఁది, (ఆ నూతిలోరెండునిలువులనీళ్లున్నవి.)—3. మీఁదియంతస్తు, "చ. ఇదికలయోజనోన్నతము హేమగిరిప్రతిమంబు పార్శ్వమీ, తది నిలువెక్కిచూచి దిగఁద్రోపుఁడు." లక్ష్మీ. ౪, అ.—4. ఆకృతి, "నిలువుదయామయంబు." రామా. ౧, అ.—5 చేనిలోనికంత కోసినతరువాతకోయఁగలభాగము; 6 బ. అరిగాళ్లు

నిలువుఁగొలువు దే వి. (నిలువు+కొలువు) నిలుచుండిచేయు సేవ.

నిలువుగాళ్లు. దే వి బ (నిలువు+కాళ్లు) తావళ్లకుపెట్టు టానుమొదలైనవాని కాధారముగానాటిన స్తంభములు.

నిలువుజీతము. ద్వి. వి. నిలుచుండి సేవచేయునట్లు ఏర్పాటుచేసికొనియిచ్చెడుజీతము.

నిలువోపు. దే. అ. క్రి. (నిలువు+ఓపు) నిలుపోపుయొక్క రూపాంతరము.

నిల్కడ. దే. వి. నిలుకడయొక్క రూపాంతరము.

నిల్వ దే. వి. నిలువయొక్క రూపాంతరము.

నిల్వరము. దే విశే నిలువరముయొక్క రూపాంతరము.

నిల్వరించు. దే. అ. క్రి. అం ప్రే నిలువరించుయొక్క రూపాంతరము (చలింపకనిలుచుటకు—"క. పాండవయోధులునిల్వరించుటకుఁజాలకటే, చ్చటడిన." భార. భీష. ౨, అ—నిలుపుటకు.—"విషాదాస్పదమైనసంసృతిపాయ గ్రక్కుండనైనిల్వరింతు." భో ౧, అ)

నివరి వై. వి. నివ్వరియొక్క రూపాంతరము

నివర్తనము. సం. వి. అ, న మరలఁబాటు.

నివర్తించు. సం. ప్రే. నివర్తిల్లఁజేయు.

నివర్తిల్లు. సం. అ. క్రి. మరలఁబడు. (రూ. నివర్తిలు)

నివసతి. సం. వి. ఇ. స్త్రీ గృహము, ఇల్లు.

నివసథము. సం. వి. అ. పుం. గ్రామము, ఊరు.

నివసనము. సం. వి. అ. న. నిలయము, ఇల్లు.

నివసించు. సం. అ. క్రి. వాసముచేయు, ఉండు.

నివహము. సం. వి. అ. పుం. సమూహము, గుంపు

నివాకము. సం. వి. అ. పుం. జయఘంటమొదలగువానిగుండ ధాన్యాదులవెల ప్రసిద్ధపఱచుట. వ్యవహారాదులయందున్యూనాధిక్యములులేకకలిగియుండదీపలుకుట (అనికొందఱు.) మహార్ఘములైన ధాన్యాదులయందలి జనులయాదరాతిశయము. (అనికొందఱు.)

నివాతము. సం. వి. అ. పుం. ప్రా. పు. విణ. 1. బాణములచే భేదింపరానిది; (కవచము) 2. గాలిలేనిది. (చోటు.)

నివాపము. సం. వి. అ. పుం. పితౄనుద్దేశించి నువ్వులునీళ్లువిడుచుటలోనుగాఁగల కర్మము.

నివారణము. సం. వి. అ. న. అడ్డగింత, నిరోధము.

నివారణీయము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డగింపఁదగినది.

నివారించు. సం. స. క్రి. నివారణచేయు, అడ్డగించు.

నివారితము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డగింపఁబడినది.

నివాసము. సం. వి. అ. పుం. ఇల్లు, నివసనము.

నివాసి. సం. విణ. (న్. ఈ. ని.) వాసముచేయువాఁడు.

నివాళి. వై. వి. నివాళియొక్క రూపాంతరము. "నివాళిపళ్లెము." భాను. ౪, ఆ.

నివాళించు. వై. అ. క్రి. ఆరతి*. "సీ. పాండ్యకేరళ...బహువిధములఁ, బలుకుబడియ్యకొనిరత్నదర్పణము చూపి, శోభన...వాళించి మణిదీపసందరయమున, శేషశయనునిఁ బట్టాభిషేకవేళ." కాశీ. ౪, ఆ.

నివాళిక. వై. వి. నివాళియొక్క రూపాంతరము. "ద్వి. వనజలోచనలు నివాళికలొసఁగ." రా. బాల, కాం. (సాధ్వముకప్రయోగము)

నివాళితము. సం. విణ. (అ. ఆ. అ.) చుట్టఁబడినది. "వ. ప్రతిగృహాంగణప్రకీర్ణనివాళితనీరాజనంబులుగైకొనుచు" ర్రు. ౫, ఆ.

నివిష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. కూర్చున్నవాఁడు, 2. ప్రవేశించినవాఁడు.

నివీతము. సం. వి. అ. న. మెడనుదండవలెవ్రేలఁ వేయబడిన జన్నిదము. విణ. కప్పఁబడినది. (వస్త్రము.)

నివీతి. సం. వి. న్. పుం. నివీతముగలవాఁడు.

నివుడు. దే. అ. క్రి. నిగుడుయొక్క రూపాంతరము. (చిప్పిలు టకు —"గీ. అనిమరంతశోకముకుఁబొందిపెజ్జపై, మేనువైచికన్నుఁగోనలందు, నివురునశ్రువారిచెప్పలకొలంకుల, నిండనిట్టులరవిభుండుమతియు." నిర్వ. ౯, ఆ.)

నివుడుచు. దే. ప్రే. నిగుడుయొక్క రూపాంతరము (చూ. నివ్వచ్చు.)

నివురు. దే. స. క్రి. నిమురు. "క. కరమునరక్తినిమోముసివరి." భాగ. ౪, స్కం.

నివులు. దే. వి. నిగులుయొక్క రూపాంతరము.

నివృతము. సం. విణ. (అ. ఆ. అ.) నలుప్రక్కల చుట్టఁబడినది, పరివేష్టితము.

నివృతి. సం. వి. ఇ. స్త్రీ. నలుప్రక్కల చుట్టుట.

నివృత్తము. సం. విణ. (అ. ఆ. అ.) మరలఁబడినది.

నివృత్తి. సం. వి. ఇ. స్త్రీ. మరలఁబాటు, అప్రవృత్తి.

నివేదనము. సం. వి. అ. న. 1. ఎఱుక; 2. సమర్పణము.

నివేదించు. సం. స. క్రి. 1. ఎఱిఁగించు; 2. సమర్పించు.

నివేదితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎఱిఁగింపఁబడినది; 2. సమర్పింపఁబడినది.

నివేద్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎఱిఁగింపఁదగినది 2. సమర్పింపఁదగినది.

నివేశము. సం. వి. అ. పుం. 1. ఇల్లు, 2. డేరా, 3. ఎత్తిన దండుదిగిన పాళెము; 4. పెండ్లి, 5 ఇల్లరి.

నివ్వటించు. వై. ప్రే. నివ్వటిల్లఁజేయు.

నివ్వటిల్లు. వై. అ. క్రి. 1. నెలకొను, "ద్వి. అనఘునిచేతఁగార్యమునివ్వటిల్లు" రా. యు, కాం.—2 అతిశయించు; 3. కలుగు, 4 వ్యాపించు. (చూ. నివ్వటిలు అతిశయించుటకు.—"తద్వి యోగసంతాపములఁ దలఁకుమనంబునివ్వటిలఁగ." వి, పు. ౭, ఆ —కలుగుటకు — క. ఎవ్వఁడునవరాదఁగురుఁ, డెవ్వని నాభిసరోజమునెవిధాత, నివ్వటిలుజగములన్నియు, నెవ్వనిచే నున్కిఁ దనెవ్వఁడుగొలతుఁ." భార. శాం ౪, ఆ —వ్యాపించుటకు. "క. ఇవ్విధమునఁ జేసినిని, క్రొవ్వెఱిచి పాండుపుత్రకులబాణంబుల్, నివ్వటిలఁ గలుషరు, నఖ్వురుఁడు నొవ్వనేసి సద్యుతవిరించె." భార. శల్య ౧, ఆ.)

నివ్వతి వై. వి. తృణధాన్యవిశేషము (నివ్వరియొక్క రూపాంతరము.)

నివ్వళి. వై. వి. ఆరతి*. "నివ్వళిపళ్లెము." పల్నా. చ్వ. ౧, భా.

నివ్వళిక వై. వి. నివ్వళియొక్క రూపాంతరము. (సాధ్వముకప్రయోగము.)

నివ్వెర. దే. వి. నివ్వెఱయొక్క రూపాంతరము. "వెడందనెఱ తూపుల్ సింగిణిఁగూర్చి నివ్వెరఁ దోఁపఁగ నొడంగ లోకమరుపై వేచిమ్మి నొప్పింప" అచ్చ. యు, కాం (దీనికి మిక్కిలి భయము. అర్థమగునేమో)

నివ్వెఱ. దే. వి. 1. పారవశ్యము, "చ. పరవశమైన్యమూఁడుకొను ప్రాధఃగానదు ఘనవారిచేఁ గనఁగిపడిమ చిత్తరమునన దంద్యాత్మపాలలా, ధరమున మున్నుమఁటినకధఁబునుగాఁదు నప్పటాలకా, చిరనముగొన్న గాన దోకబాలప్రపాలునిఁజూచి నివ్వెఱఁ" పాం. ౫, ఆ —2. నిశ్చేష్టత; (చూ. నివ్వెఱపడు.) (నివ్వెఱఁగుయొక్క రూపాంతరము.) 3. భ్రాంతి, (చూ. నివ్వెఱఁగు) 4. (సంపు - వెఱ.) మిక్కిలి భయము (చూ. నివ్వెఱపడు.)

నివ్వెఱఁగు. దే. వి. (నిండు + వెఱఁగు.) 1. పారవశ్యము, "చ. పులిఁబొడ కన్నతోళ్లగమిఁబోలను బోధనగ్రసైనికుల్, దలఁకకలంకనివ్వెఱఁ గుదనక్కఁ జేష్టలు దక్కచిత్రమా, పులకితయుధం డిరి." భార. భీష్మ ౨, ఆ.—2. నిశ్చేష్టత, (చూ. నివ్వెఱపడు) 3. భ్రాంతి, "ద్వి. నలుకడనప్పు నివ్వెఱఁగంది." (చూ. మీఁది పద్యము) కష్ట. పూ. 3, ఆ.

నివ్వెఱపడు దే. అ. క్రి. 1. పరవశమగు; (చూ. నివ్వెఱ.) 2. చేష్టలుదక్కు, "గీ. తీవ్రముమ్ముఁబోధింపఁగానేర్చుగాక, యిట్టు పోనలమ్మఁగాంచునిట్టిదనఁగ, నేమునేర్తుమెయ్యదియో యొఱుఁగకునికి, గాదెనివ్వెఱపడితిమికమలనాభ." భార. అను. ౪, ఆ (చూ. నివ్వెఱపాటు)—3. భ్రాంతిపడు; (చూ. నివ్వెఱఁగు.) 4. మిక్కిలి భయపడు. "వ. కౌరవసైనికులకలంగినమనంబుల తోడనివ్వెఱపడియుండ." సం. "విత్రస్తమనసస్సర్వే ధనంజయకృతాద్భయాత్." భార. విరా. ౪, ఆ.

నివ్వెఱపాటు. దే. వి. 1. పారవశ్యము; "వ. ఒక్కింతదడవు నివ్వెఱపాటున నిశ్చలుండగుచునుండెదదనంతరంబ." కళా. ౫, ఆ.—2. నిశ్చేష్ట; "సీ. చిత్రరూపంబునఁ జెలువులవలోకింపఁ బలి

మూర్తినిశ్చేష్టపాటునొందె." నిర్వ. ౘ, అ.—3. భ్రాంతి. (చూ. నిశ్చేష్టగు) 4 మిక్కిలి భయము "గీ. ఇట్లుపాండవ సైన్యంబులెల్లఁగలిగి, యెక్కడక్కడఁబడుచుండనక్కజంబు కడి మిఁజెచ్చెరుపడితొక్కటకువచ్చి, పాండుసూనులునిశ్చేష్టపాటు నొంద." భార. భీష్మ. ౧, అ

నిశ. సం. వి. అ. స్త్రీ. 1. రేయి; 2. పసుపు; 3. మ్రాని పసుపు.

నిశాంకుశ. సం. వి. ఆ. స్త్రీ. అరిబోకి.

నిశాంతము. సం. వి. అ. న. 1. ఇల్లు, 2. వేకువ. విశే. మిక్కిలి అడఁగినది.

నిశాకరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, రేయేఁడు

నిశాఖ్య. సం. వి. ఆ. స్త్రీ. పసుపు, హరిద్ర.

నిశాచరి. సం. వి. ఈ. స్త్రీ. 1. రాక్షసి; 2. అంకుటాలు, 3. పయిఁడికంటి అను పక్షి.

నిశాచరుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు, రేద్రిమ్మరి.

నిశాటుఁడు. సం. వి. అ. పుం.——పై ——

నిశాతము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి వాఁడిచేయఁబడినది.

నిశాన్. హిం. వి. జెండా, గుఱుతు, చేవ్రాలు.

నిశానుదారు. హిం. వి. గుఱుతుమాత్రము పెట్టఁగలవాఁడు.

నిశాపతి. సం. వి. ఇ. పుం. 1. చంద్రుఁడు, రేయేఁడు, 2. కర్పూరము.

నిశారణము. సం. వి. అ. న. మారణము, చంపుట.

నిశారము. సం. వి. అ. పుం. చలికప్పుకొనుదుప్పటి. (రూ. నీశారము.)

నిశితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి వాఁడిచేయఁబడినది, 2. సానఁబెట్టఁబడినది.

నిశీథము. సం. వి. అ. పుం. 1. నడురేయి, 2. రేయి.

నిశీథిని. సం. వి. ఈ. స్త్రీ. రేయి, రాత్రి, నిశ.

నిశ్చయము. సం. వి. అ. పుం. నిర్ణయము.

నిశ్చయించు. సం. స. క్రి. నిర్ణయించు.

నిశ్చల. సం. వి. ఆ. స్త్రీ. నేల. విశే. కదలనిది.

నిశ్చాయకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నిశ్చయించువాఁడు.

నిశ్చింతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) చింతలేనివాఁడు.

నిశ్చితము. సం. విశే. (అ. ఆ. అ.) నిశ్చయింపఁబడినది.

నిశ్చిష్టాకరణము. సం. వి. అ. న. మన్మథబాణములలోనొకటి (చూ. బాణము.)

నిశ్చేష్టితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) చేష్టలు తక్కినవాఁడు

నిశ్శ్రేణి. సం. వి. ఇ. స్త్రీ. 1. నిచ్చెన; 2. ఈఁతచెట్టు.

నిశ్శ్రేయసము. సం. వి. అ. న. 1. ముక్తి; 2. మేలు. పుం. డు. శివుఁడు.

నిశ్వసనము. సం. వి. అ. న. నిట్టూర్చుట.

నిశ్వసించు. సం. అ. క్రి. నిట్టూర్పువిడుచు, నిట్టూర్చు.

నిశ్వాసము. సం. వి. అ. పుం. నిట్టూర్పు.

నిశ్వాసించు. సం. అ. క్రి. నిశ్వసించు. (చూ. నస.)

నిశ్శబ్దము. సం. వి. అ. పుం. తొలుకుసలఘురతుష్టయకాలము. విశే. శబ్దములేనిది. (అకారాంత స్త్రీలింగమైనప్పుడు రాత్రి అర్థము.)

నిశ్శలాకము. సం. విశే. (అ. ఆ. అ.) ఏకాంతము. (చోటు.)

నిశ్శేషము. సం. విశే. (అ. ఆ. అ.) సర్వము, అంతయు.

నిశ్శోధ్యము. సం. విశే. (అ. ఆ. అ.) కడుగుటలోనగువానిచేత గంగరిల్లినది, శోధితము.

నిషంగము. సం. వి. అ. పుం. 1. అమ్ములపొది, 2. మిక్కిలిసంగము

నిషంగి. సం. విశే. (న్ ఈ. న్.) విలుకాఁడు.

నిషణ్ణము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉండినది, 2. కూర్చుండినది. "తీరనిషణ్ణయై." పాన్వ 3, అ.

నిషద్య. సం. వి. ఆ. స్త్రీ. 1. అంగడి; 2. కూర్చుండుట.

నిషద్వర. సం. వి. ఆ. స్త్రీ. రేయి. అ. పుం. ము అడుసు.

నిషధము. సం. వి. అ. పుం. 1. ఒకానొకకొండ, 2. ఒకానొక దేశము. విశే. కఠినము.

నిషా. హిం. వి. మత్తు.

నిషాదము. సం. వి. అ. పుం. ఒక స్వరము. (రూ.) నిషధము (చూ. స్వరము.)

నిషాది. సం. వి. న్. పుం. మావటివాఁడు

నిషాదుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకతెగ బోయవాఁడు, 2. మాలవాఁడు.

నిషిద్ధము. సం. విశే. (అ. ఆ. అ.) నిషేధింపఁబడినది

నిషూదనము. సం. వి. అ. న. వధము, చంపుట.

నిషేకము. సం. వి. అ. పుం. గర్భాధానము.

నిషేధము. సం. వి. అ. పుం. త్రోపుడు.

నిషేధించు. సం. స. క్రి. త్రోపుడుచేయు.

నిషేవణము. సం. వి. అ. న. 1. చక్కఁగా సేవించుట; 2 పొను పానము.

నిషేవితము. సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా సేవింపఁబడినది.

నిషేవ్యము. సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా సేవింపఁదగినది.

నిష్కము. సం. వి. అ. పుం, న. 1. మాడ; 2. టంకము; నూటయెనిమిదిమాడలు; 4. పతకము; 5. పలము; 6. బంగారు; 7. వెండి

నిష్కర్ష. సం. వి. అ. పుం. నిశ్చయము.

నిష్కర్షించు. సం. స. క్రి. నిశ్చయించు.

నిష్కళ. సం. వి. ఆ. స్త్రీ. ముట్టుడిగిన ఆఁడుది. విశే. 1. కళ లేనిది; 2. అవయవములేనిది.

నిష్కాసితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉనుపఁబడినది; 2. వెడలింపఁబడినది.

నిష్కుటము. సం. వి. అ. పుం. 1. తోఁట; (రూ. నిష్కూటము.) 2. అంతిపురము; 3. ఇంటితోఁట; 4. తలుపు; 5. మడి.

నిష్కుటి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దయేలకులు.

నిష్కుహము. సం. వి. అ. పుం. తొఱ్ఱ. (రూ. నిష్కూహము.)

నిష్కృతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రాయశ్చిత్తము చేయఁబడినది, 2. చేయఁబడినది

నిష్కృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రాయశ్చిత్తము; 2. చేయుట.

నిష్క్రమము. సం. వి. అ. పుం. 1. చెడుకులము; 2. బుద్ధిసంపత్తి (శుశ్రూష, శ్రవణము, గ్రహణము, ధారణము, ఊహ, అపోహము, అర్థవిజ్ఞానము, తత్త్వజ్ఞానము అనునెనిమిది) 3. వెడలఁబాటు.

నిష్క్రాంతము. సం. విణ. (అ. ఆ. అ.) బయలువెడలినది.

నిష్క్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. బయలువెడలుట.

నిష్ఠ. సం. వి. అ. స్త్రీ. 1. ఉనికి; 2. చేటు, 3. తుది, 4. మ[illegible]యిక, 5. వేఁడికోలు, 6. ప్రస్తావకథా సంహారరూపమయిన యొకనాటకసంధి. (చూ. సంధి.)

నిష్ఠానము. సం. వి. అ. న. మజ్జిగపులుసు, తేమనము.

నిష్ఠించు. సం. అ. క్రి. స్థిరపడు. "అనినిష్ఠించిపలుక." భా. అశ్వ. ౨, ౮

నిష్ఠితము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా నుంచఁబడినది.

నిష్ఠీవనము. సం. వి. అ. న. ఉమియుట.

నిష్ఠురము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కఠినము; 2. పరుషమైనది (మాట)

నిష్ఠూతము. సం. విణ. (అ. ఆ. అ.) త్రోయఁబడినది

నిష్ఠేవము. సం. వి. అ. స్త్రీ. అ. పుం. ఉమియుట.

నిష్ఠ్యూతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉమియఁబడినది, 2. త్రోయఁబడినది

నిష్ఠ్యూతి. సం. వి. ఇ. స్త్రీ. ఉమియుట, నిష్ఠీవనము.

నిష్ణాతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నేర్పరి.

నిష్పక్వము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగాఁగాఁగినది, క్వథితము.

నిష్పత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. సిద్ధి, 2. పరిసమాప్తి

నిష్పన్నము. సం. విణ. (అ. ఆ. అ.) సిద్ధించినది.

నిష్పాదనము. సం. వి. అ. న. నిష్పత్తి, సిద్ధి

నిష్పాదించు. సం. స. క్రి. సిద్ధింపఁజేయు.

నిష్పాదితము. సం. విణ. (అ. ఆ. అ.) సిద్ధించినది.

నిష్పాద్యము. సం. విణ. (అ. ఆ. అ.) సిద్ధింప దగినది.

నిష్పావము. సం. వి. అ. పుం. 1. అనుములు; 2. చేటగాలి. 3. తూర్పెత్తుట, 4. పెసలులోనగువానిపొట్టు, 5. పొల్లు. విణ. నిర్మలమైనది.

నిష్పిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా నూరఁబడినది.

నిష్పేషణము. సం. వి. అ. న. చక్కఁగా నూరుట.

నిష్ప్రయోజనము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రయోజనములేనిది.

నిష్ప్రవాణి. సం. విణ. ఇ. క్రొత్తది. (వస్త్రము)

నిష్ఫలము. సం. విణ. (అ. ఆ. అ.) ఫలములేనిది.

నిసర్గము. సం. వి. అ. పుం. 1. స్వభావము; 2. కలిగించుట, 3. ఈవి.

నిసి. వై. వి. 1. రాత్రి; 2. అర్ధరాత్రము*.

నిసిందా. హిం. వి. వ్రాయువాఁడు. (నిసిందాఁ వ్రాఁత.)

నిసివెలుఁగు. దశ్. వి. చంద్రుఁడు.

నిసుఁగు. వై. వి. శిశువు. "గీ. అందులకునాలకందియుంబందితేఁడు, ఎరిఁదిగటార్చిరండనివేగఁగాఁడు, బుధపథుఁడింగదుఁడీఁడ యత్తిలినిసుంగు, సలుఁదుమొదలగుబలియురఁబిలిచిబనిచె." అధ్యా. యు., కాం.

నిసువు. వై. వి. నిసుఁగుయొక్క రూపాంతరము.

నిస్సృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. దాఁచఁబెట్టినది; 2. మధ్యస్థము.

నిస్తంద్రము. సం. విణ. (అ. ఆ. అ.) చొరవగలది.

నిస్తరణము. సం. వి. అ. న. 1 దాఁటుట; 2. వెడలఁబాటు; 3. తెఱువు.

నిస్తరించు. సం. స. క్రి. చక్కఁగాదాఁటు

నిస్తర్హణము. సం. వి. అ. న. వధము, చంపుట.

నిస్తలము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కదలునది, 2. వర్తులమైనది.

నిస్తారకము. సం. విణ. (అ. ఆ. అ.) నిస్తరింపఁజేయునది.

నిస్తారము. సం. వి. అ. పుం. నిస్తరణము, దాఁటుట.

నిస్తుషితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తేలికగా చేయఁబడినది; 2. పొట్టుపోఁగొట్టినది, 3. విడువఁబడినది.

నిస్త్రింశము. సం. వి. అ. పుం. కత్తి విణ. కనికరములేనిది.

నిస్పందము. సం. వి. అ. పుం. మిక్కిలి చలనము.

నిస్పృహము. సం. విణ. (అ. ఆ. అ.) ఆశలేనిది.

నిస్రావము. సం. వి. అ. పుం. గంజి, ఆచామము

నిస్వనము. సం. వి. అ. పుం. ధ్వని, మ్రోఁత.

నిస్వానము. సం. వి. అ. పుం ——వై.——

నిస్సంతు. వై. విణ. సంతానములేనిది. (అనఁగ సంతు నిశ్శంకయై పోయినది.)

నిస్సత్త్వ. వై. వి. శక్తిలేమి, అశక్తి.

నిస్సరణము. సం. వి. అ. న. 1 ఇల్లుచొరఁగువాని ముందటి భాగము; 2. దోవ 3. ముక్తి; 4. వెడలఁబాటు; 5. వెరవు.

నిస్సాణము. వై. వి. భేరీవాద్యవిశేషము "ఉ. భేరులుఁదమ్మటంబులును నిస్సాణంబులుశంఖకాహళుల్." (ఇందు భకారము ద్రుతపూర్వము.) రుక్మాం. ౧, ౮.

నిస్సాణము. సం. వి. అ. పుం ——వై.—— "శంఖనాదనిస్సాణధణంధణల్ చెలఁగ." అని ౫, ౮.

నిస్సానము. వై. వి ——వై.—— ఉ. ౪, ౮. (దీనికి ప్రయోగాంతరము కనఁబడలేదు.)

నిస్సారము. సం. విణ. (అ. ఆ. అ.) సారములేనిది.

నిస్స్యందము. సం. వి. అ. పుం. కాఱుట.

నిస్స్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) బీదవాఁడు.

నిహంత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) చంపువాఁడు.

నిహతము. సం. వి. అ. న. గుణకారము పుం. అనుదాత్తస్వరము. విణ. 1. చంపఁబడినది; 2. గుణింపఁబడినది.

నిహతి. సం. వి. ఇ. స్త్రీ. చావు, మరణము

నిహననము. సం. వి. అ. న. వధము, చంపుట.

నిహాక. సం. వి. ఆ. స్త్రీ. 1 ఉడుము; 2. నీటియుడుము.

నిహింసనము. సం. వి. అ. న. వధము; చంపుట.

నిహితము. సం. విణ. (అ. ఆ. అ.) ఉంచఁబడినది.

నిహీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నీచుఁడు.

నిహ్నవము. సం. వి. అ. పుం. 1. అపనమ్మిక, 2. కపటము. 3. తిరస్కారము; 4 దాఁపఱికము; 5 నమ్మిక; 6. మఱుఁగుమాట.

నిహ్నవించు. సం. స. క్రి. మఱుఁగుపుచ్చు.

నిహ్నుతి. సం. వి. ఇ. స్త్రీ. మఱుఁగుపుచ్చుట.

నీ.

నీ. దే. స. నీవు అనుదానికి ప్రాతిపదికము.

నీఁగు. దే. స. క్రి. నివర్తించు. "ఉ. ఇక్కతభక్తితోఁ బనిచి నవ్వసు కీర్తనచేసి కాజనుల్ నిక్కము నవ్వదోషముల నీఁగి ధరింతురు భద్రముల్." భార. అర. ౫, ఆ.

నీఁడు. వై. వి. కమ్మవారిబిరుదుపేరు. (అబ్బినీఁడు, పాపినీఁడు మొ.) (నాయఁడు యొక్క మాఱురూపము.)

నీకాశము. సం. వి. అ. పుం. 1. ప్రకాశము, 2 నిశ్చయము. విణ. తుల్యము.

నీచుఁడు. సం. విణ. (అ. ఆ. అ) 1. అధముఁడు; (చూ. నీచ.) 2. వామనుఁడు.

నీటికానుపు. దృ. వి. (నీరు+కానుపు) అగ్ని, కృపీటయోని "ఎ, గీ. దారకునీటికానుపుపావకాఖ్య." అప్ప. బాల, ౫౦.

నీటికుప్ప. దృ. వి. (నీరు+కుప్ప) సముద్రము, జలరాశి. "సీ. తవకుందనపుఁజాయపెనునీటికుప్పకు ప్పొంగినవనుఁబవరక్కునఁగ." వసు. ౫, ఆ (మొదటిరూపము నీరుకుప్ప.)

నీటిచూలి. దృ. వి. (నీరు+చూలి) అగ్ని, కృపీటయోని

నీటితాత. దృ. వి (నీరు+తాత) వాయువు.

నీటిదయ్యము. వై. వి. (నీరు+దయ్యము) జలగ్రహము, నెగడు.

నీటిపుట్టుగు. దృ. వి. (నీరు+పుట్టుగు) తామర, అబ్జము. "సమస్తగోళ. నీటిపుట్టుగుపట్టియున్నఁడు నెమ్మిగాఁ గలేనియు, స్మితి "బఫురాయఁడామరుమేఘుకంటికిమామగా, నేటినీటు కబంబు చేసనౌయాపదంబులంచు." య. ౨, ఆ (మొదటిరూపము నీరుపుట్టుగు.)

నీటియిక్క. దృ. వి. (నీరు+ఇక్క.) విష్ణువక్షస్థలమునందలి మణి, కౌస్తుభము. "నీ తొలుకరిజడలిరోఁదిలకంచు సిరిగేస్తునకు కవదగునీటియిక్కయునఁగ." య. ౨, ఆ.

నీటిరిక్క. వై. వి (నీరు+రిక్క.) పూర్వాషాఢానక్షత్రము.

నీటిఱేఁడు. దృ. వి. (నీరు+ఱేఁడు) 1. వరుణుఁడు అప్పతి; "తెగినీటిఱేనిపెంపు కురఁజేసి." య. ౨. ఆ—2 సముద్రుఁడు, అపాంపతి. (ఇట్లు నీటిరాయఁడు.)

నీటిఱేనిరిక్క. దృ. వి శతభిషఙ్నక్షత్రము.

నీటు. దే. వి. శృంగారగర్వము, గారవము.

నీటుకత్తియ. దృ. విణ. నీటుగలది. (చూ నీటుకత్తె)

నీటుకాఁడు. దే. విణ. నీటుగలవాఁడు.

నీడ. దే. వి. 1. ఛాయ, 2 ఎండమఱుఁగు.

నీడము. సం. వి. అ. న. చోటు, పుం, న. పక్షిగూఁడు.

నీడోద్భవము. సం. వి. అ. పుం. పక్షి, గూఁడుకానుపు.

నీతకము. వై. వి. నీతమయొక్క రూపాంతరము.

నీతము. ఉభ. వై. వి. నియమము. శాం. 3, అ.—సం. వి. అ. న. 1. ధనము; 2. ధాన్యము. విణ. 1. పొందింపఁబడినది, 2. శిక్షింపఁబడినది; 3. తేఁబడినది.

నీతి. సం. వి. ఇ. స్త్రీ. 1. న్యాయము; 2 పొందించుట.

నీపము. సం. వి. అ. పుం. 1. కడిమి; 2. మంకెన; 3. నల్లయిరుగుడు.

నీయంచు. దే. వి. కంకాఁడ.

నీరంధ్రము. సం. వి. అ. న. ఆకాశము. విణ. సందులేనిది.

నీరజము. సం. వి. అ. న. 1 తామర; 2. ముత్యము; 3. చెంగల్వకోష్ఠు. విణ. నీటఁబుట్టినది.

నీరదము. సం. వి. అ. పుం. 1 మబ్బు; 2. తుంగ.

నీరధి. సం. వి. ఇ. పుం. సముద్రము, కడలి.

నీరము. సం. వి. అ. న. జలము, నీరు

నీరసము. సం. వి. అ. పుం. దానిమ్మ. విణ. రసములేనిది.

నీరాకు. దృ. వి. (నీరు+ఆకు) పాచి, వారిపర్ణి.

నీరాజనము. సం. వి. అ. న. ఆరతి.

నీరాట. దృ. వి. (నీరు+ఆట.) 1. స్నానము; 2. జలక్రీడ. "గీ. చల్లులాడంగ నవ్వాసుదదలనెగసి, ముగుదదలి నీటితుంపురుల్ దగిలియుండ, వారినీరాటకును మెచ్చి వలపు రాయఁ, దానికరిగించు పుష్పశరవాసయనఁగ." య. 3, ఆ. (రూ నీరాటము. స్నానమునకు.—"క. నీరాటమొనర్చియు శ్రీం, గారించిరి." బిల్హణీయము. 3, ఆ.)

నీరాటము. సం. వి. అ. పుం. నీళ్లయందు చరించు జంతువు. "క. నీరాటవనాటములకుఁ, బోరాటం బెట్లుకలిగె." భాగ. ౮, స్కం.

నీరాడు. దృ. అ. క్రి. (నీరు+ఆడు.) స్నానముచేయు, క్రుంకు. "నీరాడితనదుమందిరమునకేతెంచుగ్గడి." శివ. ౬, ఆ.—వి. మరాటిలోఁ బోసెడు పన్నీళ్లు.

నీరామని. దృ. వి. (నీరు+ఆమని) వర్షఋతువు. "క. ధారిణిఁ గలమేలెల్లను, ధారాకరాళపరుషధారలచేతన్, నీరామనిఁ గలదని, పూరాల్చినభంగి మురుమురు పాఱిఁబోఱిఁబోఱిఁగన్." విక్ర. ౪, ఆ.

నీరారుచు. దే. ప్రే. క్రి. నీరాడఁజేయు (రూ. నీరార్చు.)

నీరిజె. దే. వి. ఒకానొక అడవిచెట్టు.

నీరిప్ప. దృ. వి. (నీరు+ఇప్ప.) మధూలకము.

నీరు. యు. దే. విణ. అల్పము. (నీరుగావి మొ.) (సల్లుపరమునకు దీని ఉకారము వికల్పముగా లోపించును. నీర్కావి మొ.)—వై. వి. 1. ఉదకము, 2. కన్నీరు*, "నిరంతరశోకంబున నీరుగన్నులవిడన్." భాగ. ౧, స్కం.—3. మూత్రము*.

నీరుకట్టియ. వై. వి. నీరుకట్టె.

నీరుకట్టు. ద్వ వి మూత్రబంధరోగము, అశ్మరి.

నీరుకట్టె. వై వి నీరుపాము, అలగర్దము. (నీరుకట్టె యొక్క రూపాంతరము.) (చూ. వరుజ.)

నీరుకడిమి. ద్వ. వి. ధారాకదంబము.

నీరుకాకి. ద్వ. వి జలకాకము, మద్గువు.

నీరుకాయ. ద్వ. వి నీటిబుగ్గ, బుద్బుదము.

నీరుకాయవాఁడు. ద్వ వి నీటిమనుష్యుఁడు

నీరుకాలు. ద్వ వి కమఠాలివాని యొక్కదిగువు కాలమటు

నీరుకావి. దే వి. కాంచెమెఱుపు. (చూ. నీర్కావి)

నీరుకాళ్లు. ద్వ వి బ. కోఁగవారికవర్షము లైయుద్ధయసంధ్యలయందుఁదోఁచెడుసూర్యకిరణములు. "నమస్కరైతిలకించెనీరుకాళ్ల." హరి. పూ 2, అ. (ఇది వర్షసూచకము.)

నీరుకుక్క. వై వి జలశునకము

నీరుకుప్ప. ద్వ వి సముద్రము, జలరాశి

నీరుకోఁతి. ద్వ వి జలమర్కటము, శింశుమారము.

నీరుకోడి. ద్వ. వి. జలకుక్కుటము, పరిప్లవము.

నీరుగండి. ద్వ వి తూముకాలువ, వాహము.

నీరుగన్నేరు. ద్వ వి హింతాలము

నీరుగొబ్బి. ద్వ వి ఒకానొకచెట్టు, ఇక్షురము.

నీరుచిచ్చు వై వి. బడబాగ్ని, బాడబము.

నీరుచెంచలి ద్వ వి ఒకవిధముచెంచలి, వితున్నము.

నీరుచేటుకు. ద్వ వి నీరుదిగునపుడు వుంటయొత్తెడు రోగవిశేషము.

నీరుటెంకి. ద్వ. వి. జలాశయము.

నీరుడి. ద్వ. వి. (నీరు+ఊడు) నీరు అధికముగాదిగు రోగవిశేషము.

నీరుడుము. ద్వ వి. (నీరు+ఉడుము.) నీటియుడుము, గోధిక

నీరుతాలుపు. ద్వ వి. మబ్బు, జలధరము. "మించిరక్కసినీరుతాలుపులఁగాడ్పు." అచ్చ అ, కాం. (చూ. నీటితాల్పు.)

నీరుతిట్ట. ద్వ వి. సముద్రము, జలరాశి "నీరుతిట్టలక్ష్మికనఁజేరుబలిప్ఫులుదునిమినవేఁటరినొసల." అచ్చ. అ, కాం.

నీరుత్రిత్తి. వై. వి. మూత్రకోశము, క్లోమము.

నీరుతుట్ర. ద్వ. వి నీరుకట్టె, అలగర్దము.

నీరుదొత్త. ద్వ. వి ——వై ——"గీ. నిక్కమొకయాఁటదియు నొకనీరుదొత్త, యొక్కగాడిదయొకకోడియొక్కగుడ్డ, మనితలంపకు నను విలుప్తారిగంధుఁ, దగుజరాసంధునీఁగ నింక నరసికొనుము." హరి. ఉ. ౧, అ.

నీరుదోమ. ద్వ. వి. జలమశకము, కషాయిక.

నీరుద్రిమ్మరి. ద్వ. వి. (నీరు+ద్రిమ్మరి) జలజంతువు. "గీ. మీలు గప్పలుతాఁబేళ్లుగాలిదిండ్లు, మొసలులెండ్రులునెగడులుమొసలు గలుగు, నీరుద్రిమ్మరిపదువులు." అచ్చ. యు కాం.

నీరుపంది. ద్వ. వి. జలసూకరము, అలగర్దము.

నీరుపదును. దే. వి. కాంచెపుపదును. "సీ. ఘుమఘుమాధికరుతాటంకితాంభోరాశివిజృంభమాయకమునకునీరుపదును." చం. ద్రా. ౧, అ.

నీరుపాది. ద్వ వి ఒకానొకచెట్టు.

నీరుపాప. ద్వ. వి 1 అగ్ని; 2. నీటిమనుష్యుఁడు.

నీరుపాము ద్వ వి. జలసర్పము, నీరుకట్టె

నీరుపాయము ద్వ వి. జీవనము, యౌవనము.

నీరుపిప్పలి. వై. వి. పిప్పలివిశేషము, తోయపిప్పలి.

నీరుపిల్లి. వై. వి జలమార్జాలము, ఉద్రము.

నీరుపుట్టువు. ద్వ. వి. 1. తామర; 2. శంఖము, 3. కౌస్తుభము. (దీనికి సంస్కృతమునందు సరియైనపదము అబ్జము.) "సీ. నీరు పుట్టువయురనీరుపుట్టువయును బూరయుచోడకసై పొలుపు నెఱప." (ఇది పెనుకటి రెండర్థములకు నుదాహరణము.) అచ్చ. బాల, కాం.

నీరుప్రబ్బ ద్వ. వి. జలవేతసము, నిదులము.

నీరుబొద్ది. ద్వ వి వృద్ధదారువిశేషము.

నీరుమజ్జిగ. వై వి. మూడుపాళ్లు నీళ్లుగలసినమజ్జిగ. (ఇట్లు నీరుచల్ల, నీరుమోరు ను.)

నీరుమట్టము. ద్వ. వి జలవ్యాప్తిగల భూభాగము.

నీరుమానిసి. వై వి. నీటిమనుష్యుఁడు "క. వినుఁగులాగు పందికి, మానిసిదండంబునీరుమానిసికిఁగుక్క, గానిగుణంబులుగలుగవు" ఉ, హరి. 3, అ

నీరుముంపు. ద్వ. విశ జలప్రాయము, అనూపము.

నీరుముట్టు. ద్వ. అ క్రి జలస్పర్శముచేయు. "గీ. రచ్చతెను పురగృహావాటిమచ్చుమీఁద, నీటిచేరువఁ గాంగాదు నీరుముట్టు." వి, పు ౪, అ.

నీరుమోపరి. ద్వ వి. 1. కుంభము హన. ౪, అ—2. మేఘము. విశ. నీరుమోపునది.

నీరుల్లి. ద్వ. వి. (నీరు+ఉల్లి) ఎఱ్ఱగడ్డ, పలాండువు.

నీరువంగ. వై. వి. వార్తాకవిశేషము, వృంతాకము.

నీరువట్టివేరు. ద్వ వి. ఉశీరవిశేషము, లామజ్జకము.

నీరువట్టు. ద్వ. అ. క్రి. దప్పిగొను. "గీ. గాత్రితాగరణధర శ్రాంతులైవారు, నిద్రఁబొందియుండనీరువట్టి, ధారణీశ్వరుండు తన్మంత్రిలకోద, కంబులెల్లద్రావెఁగదుపునిండ." భార. అర. 3, అ.—వి దప్పి, పిపాస. "ఎ, గీ ఆఁకలియును, నీరువట్టును దగిమెడునెలిసడంచి, దేవతాతిథిశేషపవిత్రకమము." భార. శాం. ౬, అ.

నీరువత్తిగ. వై. వి ధత్తూరవిశేషము. హంస. ౧, అ.

నీరువరి. ద్వ. వి. నీవారధాన్యము.

నీరువామి. ద్వ. వి సముద్రము, జలరాశి "చ. కలువలదాయ వంగడపుగామిడిదాముసు దెచ్చివట్టిమొ, క్కలవ్రేలిపాలికక్కసుని గట్టిగలానిడుకొంటిదింకగా, నెలగడిమిగాఁగలంచుఁగదసిన్నను చూడ దమజేసికర్పడఁగా, దెలుపఁగనేగనాఁబలచెదెల్లగనేయులునీరువామిఁగా." అచ్చ. కిష్కిం, కాం.

నీరెత్తువంగ. ద్వ వి. నీరువంగ, వృంతాకము.

నీరేనుఁగు ద్వ. వి. (నీరు+ఏనుఁగు.) నీటిగుఱ్ఱ

నీరొట్టు. ద్వ. వి. ధత్తూరవిశేషము.

నీర్కావి. దే. వి. నీరుకావియొక్క రూపాంతరము. "సీ. కర్ల మైనవదుంగ నీర్కావికోవతిరకకమ్ముల కొదంగి తీరుటంచి." కాశీ ౧, ఆ.

నీర్చిచ్చు. వై. వి. నీరుచిచ్చుయొక్క రూపాంతరము.

నీర్వట్టు. దే. అ. క్రి. వి. నీరువట్టుయొక్క రూపాంతరము (దప్పికి.—"అలికిలియు నీర్వట్టుఁ గాగణింపక." పాండు. ౫. ఆ.)

నీర్వామి. దే వి నీరువామియొక్క రూపాంతరము. "గీ ముచ్చుఁదనమున రాకొమ్ముఁ దెచ్చినట్టి, యుజీయ తక్కుముఁడిడి దాఁగి యున్నవాఁడు, రండనుచుఁ దమ్ము నిమిఁజేరంగ విలుచు, కంఠి గడుత్రోయు నీర్వామిఁ గనిరి మోల." అన్న. కిష్కిం, కాం

నీఱు. వై. వి. భస్మము. "గీ. మాఱుగాన్నవారి నీఱుచేయును." భార. శాం. ౧. ఆ (నిగుఱుయొక్క రూపాంతరము)

నీలంగువు. సం. వి. ఉ స్త్రీ ఈఁగ. పుం. 1. పక్షి, 2 పురుగు.

నీలఁడు. వై. వి. నీలాద్రికము*.

నీలకంఠము. సం. వి. అ. న. ముల్లంగికి. పుం. 1. నెమలి 2 ఊరఁబిచ్చుక; 3. బంగారుపిచ్చుక, 4. కాటుకపిట్ట; 5. పాము.

నీలకంఠుఁడు. సం. వి. అ. పుం శ్రీకంఠుఁడు.

నీలకము. సం. వి అ. పుం. నల్లకోఁతి, కొండెంగ.

నీలగంధి. సం. వి. ఇ. పుం. మాణిక్యవిశేషము. (ఇది తుంబురమునఁ బుట్టినది, నల్లదాళుగలది, అధమజాతిరత్నము. చూ. మాణిక్యము.)

నీలదూర్వ. సం. వి. ఆ స్త్రీ. నల్లగఱిమిడికి.

నీలపుష్పి. సం. వి ఈ స్త్రీ. నల్లగింటెన.

నీలము. సం. వి. అ. న. 1. నల్లకాయి, 2. నీలిచెట్టు. పుం 1. నలుపు, 2 ఒకకొండ, 3. ఒకనిధి. (చూ. నిధి) విశే. నల్లనిది.

నీలలోహితుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, ముక్కంటి

నీలాంబరుఁడు. సం. వి. అ. పుం. 1. బలరాముఁడు; 2 నైరృతి; 3 శని

నీలాబ్జము సం. వి. అ. న. నల్లకలువ, నీలోత్పలము.

నీలాలి. దే. వి. రెండుముక్కులపొరాత్రికపుపిట్ట.

నీలి. ఉభ. దే. విశే. గారడముగలది. "జగనీలిపిపొంజితయమ్ముద్దియ." పాండు. 3, ఆ. (చూ. కోలము)—వై. వి. నల్లపూలు* విశే. నల్లనిది. (ఒకనాఁటిచో దీని ఇత్వమునకు లోపమువచ్చును "నీలట్టెలు." హరిశ్చ. ౨, ఆ.)—సం. వి. ఈ. స్త్రీ. 1. నల్లగోరంటకు; 2. నీలిచెట్టు.

నీలిమ. సం. వి న్. పుం. నలుపు. (చూ. నీలిమము.)

నీలిమబ్బు. దే వి. వేఁటపాత్రవిశేషము "ద్వి. తొగనీలిమబ్బులు త్రిప్పుదు త్రాళ్లు." పల 3, భా. (ఇది విచార్యము)

నీలీరాగము. సం. వి. అ. పుం. బయటి విశేషముగా కనఁబడక లోపల నెప్పటికి చెడకుండెడుగాఢానురాగము. (చూ. పూర్వరాగము.)

నీలుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక వానరుఁడు.

నీలుగు. దే అ. క్రి. 1. ఒళ్లువిఱుచుకొను, 2. చచ్చు. "క. బలి నవ్వుటలరిగాయుంబున, నిలుచుటయారక్తనేత్రనీలిగితుల్, తొలిచనిముఖులగుచుర, నవ్వలనెఱుఁగరు పడుదు రందు నవ్వదురా క్తుల్." భార. శాం. ౪, ఆ. (ఈలుగునకు మొదటిరూపము చూ. నీల్గు)

నీవరి. వై. వి. నివ్వరికి మొదటిరూపము.

నీవాకము. సం. వి. అ పుం అర్థోత్కర్షహేతువైన జనాదరము.

నీవారము. సం వి అ పుం విత్తకుండనే దుబ్బగా మొలచు తృణధాన్యము నివ్వరి

నీవి. సం వి. ఈ. స్త్రీ. 1. కంచిముడి; 2. పోఁకముడి, 3. చెఱఁగు, 4. పండెపుసొమ్ము.

నీవు. దే స. నీశబ్దమునకు ప్రథమైకవచనము.

నీవృత్తు. సం. వి త్. పుం. 1 గ్రామము, 2. దేశము.

నీవము. సం. వి. అ. న. 1 చూరు, 2. బండికంటికమ్మి; 3 అడవి; 4 రేవతీనక్షత్రము.

నీహారము. సం వి అ పుం. మంచు (చూ. నిహారము.)

నీళి. సం వి. అ. స్త్రీ. విష్ణుభార్యలలో నొకతె (చూ పట్టికశిల.)

నీళ్లవరుగు. దే. వి. ఉప్పు, లవణము.

నీళ్లాడు. దే అ క్రి (నీళ్లు + ఆడు) 1. ప్రసవించు, 2. స్నానముచేయు "ఓర్తునికుపుగట్టకనీళ్లాడఁగా" భార శల్య. ౨ ఆ.

ను.

ను. దే అవ. 1. నాశబ్దమునకు ప్రథమైకవచనముందు వచ్చెడు ప్రత్యయము, (నేను) 2 తుమ్మఁగ ఉకారాంతములైన శబ్దములకు ద్వితీయైకవచనముందువచ్చెడు ప్రత్యయము, (వనమును, గోవును, పనిను, రాజును మొ.) 3. క్రియలలో తద్ధర్మార్థక ప్రథమపురుషైకవచనమునందును, తద్ధర్మవర్తమానభవిష్యద్వ్యతిరేకార్థకోత్తమపురుషైకవచనములయందును వచ్చెడు ప్రత్యయము. (కొట్టును, కొట్టుదును, కొట్టుచున్నాను, కొట్టఁగలను, కొట్టను మొ.)—అవ్య. 1. సముచ్చయార్థమును తెలుపును. (ఇది ఉకారేతరముల మీఁద యుకారాగమముగావచ్చును.) "చ ఇదియెకా నతతంబు నాయుదఁ గరంబిష్టంబుల్లయన్ నా, యుష్మద్భూదేవకులాభితర్పణమహోయకీర్తియుఁ భారత, శ్రవణాసక్తియుఁ బాంగ్వశివపదధ్యానసద్భాజామహిమా, న్వయమున్ సంతతిదానశీలతయు శశ్వత్ప్రాప్తిం గాంచుటకున్." భార ఆది. ౧, ఆ. మొ. అయువర్ణము ఒకానొకచో లోపించును) "సీ, ఎంతయు సంయమవంతుఁడు నరాధీశ్వరుఁ దధ్యస్థతివిద్య నారాధ్యుఁడాని" భార. సభా. ౨, ఆ. "సీ సిమప్రాణదుర్వ్యను డమరనై రెండుదిక్కుల భోగించి యుండు." భార భీష్మ. ౧, ఆ "బలుమేరుకాపిడనించ లేఁడు గురుఁ గొమ్ముం జేవ గాముఁడునే" (కాముక్—కామమునని యర్థము. ఇక్కడ చేవయనఁగా చేవగలది యనుట. ఇట్లుగాక చేవయనునది ధర్మపరమని యభిప్రాయమేని "చేవలేకుఁడునే" అని ప్రయోగింపఁబడియుండును. "గీ. అచటఁ బుట్టినచిగురు గొమ్మయును జేవ." అని పెద్దనగారును ప్రయోగించియున్నారు) వసు. 3, ఆ. "వాలింగిలియు వాయుపుత్రుఁ గరియే." నిర్వ. 2, ఆ.—2. అవధారణార్థమును దెలుపును; "క. ఒకండును మధ్యరాత్రమునఁ గడుంగుతుకమునన్." హరి ఉ ౫, ఆ.—3. సహితార్థమును తెలుపును; "వ. మేనంబులకలివ్వడుఁ బొడమెడు" సావి. ౧, ఆ.—4. వ్యతిరేకార్థద్యోతకమైన ప్రశ్నమునందు నభీతార్థమును తెలుపును; "గీ. వాసుదేవునికృపగలవారికెందు, నరయ దుర్లభమైన కార్యమును గలదె." జై. ౧, ఆ.—5. ఏని, ఐనఁ అనువానివలె వ్యతిరేకార్థద్యోతకమైన ప్రశ్నమునందు వచ్చును; "ఇట్లు చేసినవారెవ్వరుఁ గలరె." భార. ఆది. 2, ఆ. "క. ధీయార్థు పరణము న,

నేమగలునుమ్రతియు." భార. ఉద్యో. ౧, ఆ. "క. గాంగేయు గెలువనెవ్వరి, కిం గోలఁదిను" (ఇకారముమీఁదిదిగాననిక్కడ వకార మువచ్చినది.) భార. ఉద్యో. ౪, ఆ. "క. దినకరుని బాపి తత్ప్రభఁ, గొనిపచ్చెదననునెయిట్టికుమతియు." రా. అర, కాం ౨, ఆ.–6. ఎటులు, ఎట్లు, ఎట్లు అనుశబ్దములకడపటఁజేరి నప్పుడు వివిధముచేతనైన అవస్థను తెలుపును; "మదీయశక్తి యెటులుకాఁడిందుకా." భార. అను. ౭, ఆ "గీ పనుజెప్పితిఁ దొల్లియు నీచేత, నెట్టుఁగొరవులకునెగ్గు పుట్టుననియు" భార అర. ౧, ఆ. "క. పోవఁగనిత్తునెవిరోధిఁబోరిగొనకట్లుకా." పారి. ఉ ౦, ఆ –7. కొన్నిచోట్ల అర్థవిశేషములను తెలుపును; "చ. పాండవోత్తములవరిత్రవాక్యవగతంబువినంగనభీష్టమెంతయుకా." భార. ఆది ౧, ఆ.–8. వ్యతిరేక క్రియలమీఁదవికల్పార్థమున తెలుపును, "మున్నిట్టివిమాడనుకానిసరునెవ్వరుకా." భార ద్రో. 3, ఆ.–9 పాదపూరణమందు అంతలోనసుశబ్దముమీఁద వచ్చును. (అంతకును, అందఱును, ఎప్పుడును, తద్దయును, నిచ్చలును వాలాయమును, మఱియును, వెండియును మొ "ఇవియేనకా." అనుచో నసుశబ్దముమీఁదిద్వియు పాదపూరణమునకుఁ దుపచ్చినదని యెఱుంగునది ఇట్లు ఇతరస్థలములయందును తెలిసి కొనవలయును. ఇదియు ద్రుతమునుబసు. దీనియుపమునకు తఱు చుగలోపంబగు)

నుంకు. దే. వి. పను, ఉరవాతము

నుక్రిటు దే. వి చలనము. "ద్వి. నడుము, నుక్కటనొక్కంత నూఁగారుదోఁప" పారిశ్చ. ౨, భా.

నుగ్గాడు. దే. స. క్రి. (నుగ్గు+ఆడు.) ఖండించు. "ద్వి. నీత లల్ నుగ్గాడి నిను ఖంపారించి." రా. యుం, కాం.

నుగ్గు దే. అ. క్రి. నలఁగు. "తోలునునుగదేరియుకా." లక్ష్మీ ౪, ఆ (చూ. కాటు)–వి. 1. చూర్ణము, 2. ఖండము; 3. బం డితి.

నుగ్గులువాఱు. దే. అ. క్రి (నగులు+పాఱు.) నుగ్గు "ద్వి. కులగిరులైనను నుగ్గువాఱఁగాలు." పారిశ్చ ౨, భా.

నుచ్చిళ్లు. దే. వి. బ. నురుఁగు, ఫేనము.

నుచ్చు. దే. స క్రి. నుచ్చుపాఁతలుచుట్టు. వి. గొత్తెలమీఁదల పెంట్రుక (పెంట్రుకనేపింటకయందురు.) "వ నెల్లికాయ్యలు త్రచ్చినుచ్చులంటించినం దిచ్చువెరుగుచిచ్చు లాత్రంపులం దవిలించి" పాన్. ౪, ఆ.

నుచ్చుపాఁత. ద్వ. వి. గొత్తెలమీఁదిలచన్నులకుఁడాఁచెడు గుడ్డ.

నుజ్జు. దే. విశే. క్షతినొందినది. య. ౨, ఆ. ఉ, రా. ౭, ఆ

నుడి. దే. వి. 1. మాట; "దశకంఠుండనుఁదాతనీనుడియథార్థం బైనచో" ఉ, రా. ౨, ఆ –2. అపప్రథ. "క. పుడమినప్రథయగునెడఁ, బడఁతికిదేహంబువిడుపఁ బాడియకాదే, నుడి కంటెఁజావుమేలను, నడుపుపుగాననుగాదె నూతనపదమే." భో. ౭, ఆ.

నుడికారము. దే వి మాటచమత్కారము. "నుడికారముపొంప కలారథారకంబొప్పరచించితివి." కాశీ. ౭, ఆ.

నుడుగు దే. స. క్రి. చెప్పు "వ. అప్పులుకమునవరుండు నుడుగ." రామా. ౬, ఆ.–వి. మాట. (చూ. తొడుసు. చూ నుడువు.)

నుడుగుఱేఁడు. దే. వి. బృహస్పతి, గీష్పతి. "సీ. అరయ వేల్పులకెల్లనయగారనందగు నుడుగుఱేనికిఁగూర్మిగాడుబులుగు" య. ౩, ఆ.

నుడువరి. దే విశే. (నుడువు+అరి.) మాటలమారి, వాచాలుండు. "ద్వి సమనుచేసిన భక్తికట్టిపాటగుణ, నుడువరితనమునఁగడవనా దంపు" ఒన ౧, ఆ

నుడువు. దే. స క్రి వి. నుడుగుయొక్కరూపాంతరము.

నుతము. సం. విశే (అ. ఆ. అ.) నుతింపఁబడినది.

నుతి సం వి ఇ స్త్రీ స్తోత్రము, పొగడిక.

నుతించు. సం. స క్రి. స్తోత్రముచేయు, పొగడు.

నుతిక. దే. వి. తెగ, మొత్తము.

నుత్తము. సం. విశే (అ ఆ. అ) త్రోయఁబడినది.

నుదురు. దే. వి సొసలు, లలాటము. "సీ. తరుణులబద్దములపొక్క లసొక్క చెక్కులు హేమంపుఁబట్టికనెదురునుదురు." శివ. ౫, ఆ.

నును. దే. విశే వృత్తియందు నునుపుశబ్దమునకు మీఁదివర్ణములోపించఁగా మిగిలినరూపము (వృత్తియందిది అల్పార్థకమునగును. ఉదా. నునుఁజెక్కిలి, నునుసిగ్గు మొ) (హల్లుపరమగుచో కడపటి ఉకారము కల్పముగ లోపించును. నునులాడి మొ.)

నునుపరి. దే విశే. (నునుపు+అరి.) నునుపుగలది.

నునుపు. దే వి. నున్నన, స్నిగ్ధత విశే నున్న, స్నిగ్ధము. (చూ. దింపుకడ నాలుగవ అర్థము.)

నున్న దే వి నున్ననిఉముక విశే. నునుపైనది, స్నిగ్ధమైనది. (నున్నకాలి, నున్నకొఁగు, నున్నచేల, నున్నత్రొక్కింబట్లు, నున్న గఱితనుపులు, నున్నమెఱుఁగుగట్లు మొ.)

నున్నన. దే వి నున్నఁదనము, నునుపు. (విశేషణముగుచో నున్నని కవ్వ, నున్ననిపలుక్క మొ చూ అలక్ష.)

నున్నము. దే విశే (అ. ఆ. అ) త్రోయఁబడినది.

నుయి. దే. వి నుయ్యియొక్కరూపాంతరము. "శా అంతర్గ్వితు కోశయుద్ధమణిఁ లద్ధాష్కుకామదిరానిల్చెదు, గ్రాంతొసంకభవాం థకూప తరణప్రాఢికాదృఢస్థేమఁబా, టింతుర్పెద్దలుకద్దనమ్మిరు యిదాఁటేవానికాజంతయా, కంతైనంగదమేనియుకా గడుకదా యంచునూహించుచుకా." పాండు. ౪, ఆ.

నుయ్యి. దే. వి. నూయియొక్కరూపాంతరము. "గీ ఒకనిపాలకు లొసనొకఁడుధర్మార్థంబు, గొలనువానినుయ్యిగ్రచ్చుచోట నడిగి చేయవలయునాడయందుఁజేనికి, హనిఁజేయునన్నవాఁగఁదగదు." విజ్ఞా వ్య. కాం.

నురుఁగు. దే వి. ఫేనము. "సీ కలకంఠిలోచనంబులుగండుమీలు కుచములుగంధిపియులపోనమునురుంగు." రాజ. ౧, ఆ.

నురుఁగుదబ్బ. దే. వి. కొరివేము, కాలఖండము.

నురువు. దే. వి. నురుఁగుయొక్కరూపాంతరము.

నుఱిచియాడు. దే. స. క్రి. (నుఱిచి+ఆడు.) నాశముచేయు. "సీ. అమేటికనదుసైన్యము నుబద్ధప్రాగ్వాహ భంగిఁజాపట్టంగఁలన్నిహా తిక, రక్తపూరప్రవర్తనలచేఁ జేకాలుమచుచుఁగడుఁజొచ్చినుఱి చియాడు." రాఘ. ౪, ఆ.

నుఱిపిడి. దే వి. ధాన్యమును కాళ్లతో త్రొక్కనుఱుచుట. "వ. నుఱిపిడికింజొచ్చినప్రబలహాలికునిలీలనేలంబట్టికొలంబడిరి." భార, ద్రో. 3, ఆ.

నుఱుచు. దే. స. క్రి. ధాన్యాదికము కాళ్లతో త్రొక్కనలుపు. "గీ. కాఁచియుక్కనిఁజేరికోలైచియుకని, గ్రుద్దియుక్కనిమోఁదేతఁ

ప్రమియుకని, నుఱిచియుక్కఁ మెదకొక్కఁబిఱిచియుకని, నాతు నంబునఁదెగటార్పనాఱుగుఁన." రామా. ౬, ఆ.

నుఱుపు. దే. స. క్రి. 1. నుఱుచు; 2 చంపు. "తఱిమిపెయ్య లంబట్టినఱిపెనేదు." హరి. పూ, ౬, ఆ.

నుఱుమాడు. దే. స. క్రి. (నుఱుము+ఆడు.) 1. చూర్ణము చేయు; 2. చంపు. "క. తతిమితనను నుకుసైన్యము, నుఱుమం దఁగఁగనిపుయోధనుఁడుము న్నగనే, దైఱనీయోధులుమార్కొని, యఱిముఱినొప్పించిపట్ట నఱిపాడిరనా." భార. కర్ణ ౨, ఆ.

నూఱుము. దే స క్రి. 1. చూర్ణముచేయు; "దైత్యులఁ గొన నుఱుము." రా. యు, కాం - 2. చంపు. వి. చూర్ణము. "పదఘట్ట నంబులఁబడివిఱాలునఱుముగాఁగ." భార. ఆది. ౬, ఆ.

నుఱుముచేయు. దృ స. క్రి. 1. చూర్ణముచేయు; 2. చంపు

నులక. దే వి మంచములల్లెడునన్నపుదారము. (చూ. నుల్క.)

నులి. దే. వి 1 ప్రేగులలోనొప్పి, 2 చిక్కు. "సీ. కౌస్తుభ జ్వలదరంబునఁదనఁగొన్న దామహారముపులిచిక్కఁజేసి" హరి పూ. ౫, ఆ "ఎ, గీ ఈఁకసులిదీర్చికొంచునొక్కఁంతదడప" ప్రభా. ౨, ఆ. "ఎ, గీ. తలుకుఁగొనగొంచుసులసులియుదల్పు." కళా. ౫, ఆ.- విణ. అల్పము. (నలివెర్ప, నలివేఁడి మొ.)

నులించు. దే. ప్రే. నులియఁజేయు, నలుచు, "ఉ తానసురైన్య లాప్రసకుఁ దడయుమెచ్చుచుఁజేర్చిదేవకీ, నూనుఁడుకొమలూఁ మెడప్రుక్కఁగనెత్తినలించిత్రెంచివే,వేనెఱిదప్పఁద్రోచులయు" హరి. పూ. ౯, ఆ.

నులిగొను. దే. అ. క్రి. (నులి+కొను.) చిక్కుపడు. (చూ చెలఁది)

నులితప. దే. వి. మహాబలకీ.

నులిపురుగులు దృ. వి బ. కడుపులోని సన్నపుయిడికలు.

నులియు దే అ క్రి 1. ఏదైననొకటి తాఁకుటచే స్థానముతప్పి యిట్టటుతొలఁగు, "వ వెరళ్ళుసనంగముల్ నులియుప్రేటులఁబిస్పుఁగ దాఁకినప్పు." భార కల్య ౧, ఆ -2. పాడియగు (చూ నలియు)

నులివాల్గు. దే వి. బ. కొంచెమువాడుటలు. (చూ వసివాళ్లు.)

నులివాల్గువాడు. దే. అ క్రి కొంచెమువాడు "క నులి వాల్గువాడుచున్నవి, లలితమహాతరుణదివాలతికలు." విక్ర, ౫,ఆ

నులివు. దే వి నలిముట. (ఉలివువంటిది.)

నులిపెట్టు. దే. స క్రి (నులి+పెట్టు.) నులుచు

నులుచు. దే. ప్రే నలియఁజేయు "గీ. కోఁకనులు చుఁగదియఁ దొడఁగుఁదొలఁగు." పంచ నా ౨, ఆ.

నులుపు. దే. ప్రే నులుచుయొక్కరూపాంతరము

నులుము. దే. స క్రి 1. రెండుప్రేళ్లతోఁ బడఁగట్టిగాఁబట్టియటు నిటుత్రిప్పు; "సీ. నిజకేశిగా బుద్ధినిలకడనప్పరముబుఁసలికి బుగ్గలు నులిమినలిమి" కళా. ౪, ఆ.—2. ఉన్మూలించు, పెల్ల గించు "విభీషణుఁడు భీష్ముఁడనుశంకనులిమినైచి." రాఘ. ౪ ఆ. "సీ. బలిమివానకుచెట్టునులిమివాకిట, చెట్టుకలిమివాలుగకంటి చెలిమివాని" చంద్రా. ౧, ఆ.

నులుసు. దే వి. న్యూనత. "తరల నుఱుమలేకఫలించునోఁచిన నోములిల్లనునీవత్తు." భాగ. ౧౦, స్కం. పూ.

నుల్క. దే, వి. నులకయొక్కరూపాంతరము. "భద్రగజేంద్రము నులుకతో నచేనోమునివాఘకట్టుకడియుండునె." భో. ౪, ఆ.

నువు. దే. వి నువ్వుయొక్కరూపాంతరము. "నువ్వుగింజంతబోటి దదుకనుక్రు" గా, వి. 3, ఆ.

నువ్వు. దే. వి. నస్యవిశేషము బ. ధాన్యవిశేషము (దీనిభేదములు. అడవినువ్వు, వెఱ్ఱినువ్వు.)

నుసము. దే వి. "ద్వి. కమనీయ సగిసిబినముల నముఖ." హరిశ్చ. ౧, భా.

నుసలు. దే అ. క్రి. 1. ఆలస్యముచేయు, "గీ. నడిపినంత వ్యాపకుల కయిమ్పుచో, నెలకట్టుదిద్దుఁజేటికు ట." భాగ. ౯, స్కం ౧ —2. పూను "క. మగవలమగలనియెఱుఁగఁడ, మృగ ములకొనసిలఁజేవమిడిమేలవితఁ,దవపనిగలఁచితిమే,నుఁగుఁ గఁగంబునఁడివియ నవలిరిమినుమీ" రామా. ౨, ఆ.- స క్రి. (పల్లి) విఱుచుకొను. "ద్వి. వెవనిద్రనొంది, నసలిన వినటఁనొకిఁజెప్పినను" హరిశ్. ౨ భా. "మైనసలుచు." కళా౦ ౯, ఆ.

నుసి దే వి పుగకుఁతొలువఁగాలుమ్రాఁపపాకి "ఉ ముది వకముస్టి నూగు మగువాధ్యముగొనెలవఁకట్టిఁవఁ, గ్రుడఁకుక ప్రూఁగొధర ప్రకటిమనోచప్రఁజించనఁదియ గా. విమచనకాని దూఁగఁడిదిఁకక్కఁడును బ్బదికీటణాష్టమై, యుడుగఁకమ్మహాళినుబి యొలుక్కఁచునన్న పురాణదాకముగా" నై ౫, ఆ - విణ. అల్పము "ఈనసిపిల్లకపెద్దకొండగాఁజూచెదరెల్లవారు." రామా. ౪, ఆ

నుసిపురుగు. దృ వి మ్రానతొలిచి నసిరాల్చెడు పురుగు, ఘుణము

నుసుఁగు. దే. స క్రి. తిరస్కరించు. "ఎ. గీ. అన్యకంటుండును నఁగ నైపుణనుఁడ, వాడురాష్ట్రుండుశ్రోత్రియునవహించు, వాఘలుఁడు దమయాఁకిరాకరించు, నక్కరాతుఁడసుష్ఠాతథిక్కరించు." నై. 2 ఆ

నుసుమ. దే. వి. ఎండకాలమునకన్నులయందు మునరెడు చిన్న దోమ.

నుసుము దే స క్రి. ఆకర్షించు "వ. తనుఁదాసముడినడలు సిద్ధంపుకలుకలందరిపాటునంజరగాంగుఁయదంకికలబట్టినవి మిన" వసు. ౪, ఆ.

నుసులు దే. అ క్రి మెదలు. "ఎ, గీ. కదులపాఁతలఁరెండును మలనీయరు." పా. ౨, ఆ - వి లాఘవము "వ. ఆతఁడవి మేనినుముసుపదప్పంచ" నం. "తంత్రకారమునంత్రాంతో లాఘవేనమహాల, మోఘుండురోగ్యధనక్త్రీ" భార. కల్య. ౨, ఆ. "వ నుసులులేకమానంబుమసంబునకుధనంబుగా." ఉ, హరి 3, ఆ.

నూ.

నూ. దే. విణ వృత్తియందు నూతుశబ్దమునకు అంతస్థవర్ణములోవిం పఁగా మిగిలినరూపము (ఉదా. నూఁబిఁడి, నూఁబుడ్డి మొ.)

నూఁక. దే వి. కృతవిశేషము.

నూఁగు. దే. వి. 1 కొన్నియాకులమీఁదను, కాయలమీఁదను పర్పడి యుండు చినచిన్నముండ్లు. "నూఁగునూఁగులేఁగొమ్ములు." విర్ర. ౬, ఆ - 2. వక్షులోనగువానిరేణువు; 3, లేంతదనము. "సీ. వెదవెద నూఁగారివింతమైయుర్వడఁదారనిచకులలో నారునిగుడ." భార.విరా. ౧, ఆ.—విణ లేఁత. (నూఁగారు, నూఁగుమీసము మొ)

నూఁగుడు. దే. వి. వద్లులోనగువానిరేణువు. "క. త్రిదివదునంత కుఁబురుషుఁడు, త్రిదులకనిలువెల్లవగలఁబెనఁగొనియుండుగా,

కుదురుకొనియూదినూఁగుడు, పాదిఁగినకార్యాసక్తికమునమంత్రిత యై." కవి. ౫, ఆ.

నూఁగుదోస. దే. వి (చూ.) కూఁతురుబుడమకీ.

నూక. దే. వి. తండులకణము, తంబూకము.

నూకు. దే. స. క్రి. 1. త్రోచు, 2 త్రోలు. "పటులబికా వాహంబుసష్టంబునూకరపావల్లభుఁడేసె." పాఌ. ౫, ఆ.

నూకుడు దే. వి. త్రోపుడు.

నూగు. దే. వి. నూవునకు మొదటిరూపము

నూచే. దే. వి. పాడి. "ఉ. కొన్నిటిహస్తముల్ దవిఁ గొన్నిటి గొప్పలుదుముఖూళిగాఁ, గొన్నిటి కుంభముల్ పగులఁ గొన్నిటి గాత్రులునుగనూచగఁ, గొన్నిటిఁబార్శ్వముల్ నఱకఁ గొన్నిటిఁ బుచ్ఛ పిండిపిండిగా, నన్నిటిభీముఁడుద్భటగదాహతినేసెఁగువేఁటలాడఁగన్." భార. భీష్మ ౨, ఆ. (చూ. నూచము "క. అరదములుపాడిపాడియై, హరులగము ఖడ్గనూచమై మొత్తపుఁగా. ల్బవరుచిదురుపలైపడవి, ఘురగతివిహరించె వాయునూనుఁడు కడకన్." భార. భీష్మ ౨, ఆ.) నగ్గునూచ అని యొకానొకనిఘంటువునందు ఏకపదముగా వ్రాయఁబడియున్నది అట్లు చెప్పుచో నూచశబ్దము నిరర్థకమగును. నుగ్గుశబ్దము ప్రత్యేకముగాను ప్రయోగింపఁబడుచున్నది కనుక నుగునూచశబ్దములు రెండుచేరినప్పుడు మిక్కిలి పాడియనియర్థముచెప్పవచ్చును. దీనికి పైయుదాహరణమునందు దుమ్ముధూళిగా అని చెప్పియుండుటయే ప్రమాణముగా గ్రహింపవలెను.

నూతనము. సం. విశే. (అ. ఆ. అ.) క్రొత్త, నవీనము

నూత్నము. సం. విశే. (అ. ఆ. అ.) ——పై.——

నూదోస. దే. వి. నూఁగుదోసయొక్క రూపాంతరము.

నూనియ. దే. వి. నూనెయొక్క రూపాంతరము. "సీ. కమనీయగతిఁదిలోత్తమనేర్పుఁగాక నూనియయుంటనెవ్వరునేర్తురనఁగ" వసు. ౫, ఆ.

నూనె. దే. వి. (నూవు + నేయి) తైలము. (ఇది చముఱుకలుగఁజేయుచు విత్తులుగలచెట్లపేరులకు చేర్చినప్పుడు ఆయాయిచముఱు అర్థమగును ఉదా. ఇప్పనూనె, వేఁపనూనె మొ)

నూనెముంత. దే. వి. కుప్పెలకీ.

నూనెముడి. దే. వి. కీలుగంటు. "సీ. వికుడవేనలి నూనెముడి జాఱఁజగురాకుపాదఁదూఱుగాఁగ్రుచ్చుఁగదియకరణి." పాఌ. 3, ఆ

నూనెయగిసె. దే. వి. నల్లగిసె అవిసెకీ.

నూపురము. సం. వి. అ. పుం, న. అందె మంజీరము.

నూయి. దే. వి. చేఁదబావి, కూపము. (నుయ్యికి మొదటిరూపము.)

నూర్చు. దే. స. క్రి. నూఱుచుయొక్క రూపాంతరము. "క. కంటకంబులఁగాళ్లన్, వివరీతమనూర్చుచునే, రుపునంబల్లేఁగుఁ లూడ్చి త్రోయుచుఁజనుచున్." అను. ౬, ఆ.

నూడ్పిరి. దే. వి. నూలిపిడియొక్క రూపాంతరము.

నూర్పు. దే. వి. నూఱుపుయొక్క రూపాంతరము.

నూఱంచేలకైదువు. దే. వి. వజ్రాయుధము, శతకోటి. "ఉ. మించినపెద్దినీయుదలవిన్నుఁజుట్టి వెలుంగుచట్టినా, ఱంచులకైదువల్." లక్ష్మీ. ౨, ఆ.

నూఱిపిడి. దే. వి. నూలిపిడియొక్క రూపాంతరము.

నూఱు. దే. స. క్రి. 1. ఆయుధము వాఁడిచేయు; 2. సన్నకంట మర్దించు. వి. శతము. "దానవుల్ నూఱునకాఁచి." హరి. పూ. ౪, ఆ

నూఱుచు. దే. స. క్రి. నఱుచుయొక్క రూపాంతరము.

నూఱుపు. దే. వి, నలిపిడి.

నూలిగిరసు. దే. వి. బట్టతల.

నూలు. దే. వి. ప్రత్తిపడికినపోఁగు, తంతువు. "తానదీఁగలేనూలు ను" పా. ౨, ఆ

నూలుకొను. దే. అ. క్రి. 1. ఒప్పుకొను; 2. కుదురుకొను; 3 చిక్కఁబడు, 4. పురికొను (చూ. నూల్కొను.) (ప్రే. నూలుకొలుపు, నూలుకొల్పు. ఒప్పుకొనఁజేయుటకు.—"ఉ. మిక్కిలి మిక్కుటంబుగ తమిన్ రతికిన్ నలినూలుకొల్పుచున్" కళా. 2. అ —కుదురుపఱచుటకు.— "మనములునూలుకొల్పి." భార. విరా. ౪, ఆ —చక్కఁబఱచుటకు.—"వ. అలికదేశంబునం గలయఁబడినయలకంబులునూలుకొలిపి."—ఉ, హరి. ౫, ఆ)

నూలుకోలు. దే. వి. నూలుకొనుట.

నూల్కొను. దే. అ. క్రి. నూలుకొనుయొక్క రూపాంతరము. (ఒప్పుకొనుటకు — "కనకకింపుభాగ్యబంధురవసుజారుణత్వముని నూల్కొనవాడితిఁ." కా ౨, ఆ.—కుదురుకొనుటకు —"పెద్దవడి కక్కటనీమదికార్యవృత్తినూల్కొనియె." భార. ఉద్యో. ౨, ఆ —చిక్కఁబడుటకు.—"తత్తనువులు నూల్కొనన్ నిబిరి." భార. విరా. ౪, ఆ —పురికొనుటకు. — "క. అప్పలుకులకలుకలుమది, నుప్పరమెగయఁగనెవఁగనల్లానమై, నొప్పారఁగబరిగోలల, నొప్పించిసభద్రగజము నూల్కొన్నగతిన్." ఉ, హరి. ౫, ఆ.) (ప్రే నూల్కొలుపు, నూల్కొల్పు.—పురికొల్పుటకు.—"కావెలుఁగిచ్చిరీటికినూల్కొలిపెన్." భార. ద్రో. ౪, ఆ.)

నూవు. దే. వి. నువ్వునకు మొదటిరూపము. "క. నూవుంబువ్వును సంపెఁగ, పూవుగలిచి విరుదుముత్తెపుంజల్లికగన్, దానైచెనసఁగ ముంగర, తోవనరుహాక్షి త్రావు తులలేకొప్పున్." శశిబిందు చరిత్రము.

నృ.

నృత్తము. సం. వి. అ. న. నర్తనము. (చూ.) నృత్యము.

నృత్యము. సం. వి. అ. న. శరీరహస్తనేత్రాభినయములచేత భావమును తెలుపుచు ఆడు ఆట.

నృపతి. సం. వి. ఇ. పుం. 1. రాజు; 2. కుబేరుఁడు.

నృపలక్ష్మము. సం. వి. న్. న. రాజునకుఁబట్టుతెల్లగొడుగు.

నృపాలుఁడు. సం. వి. అ. పుం. రాజు, ఱేఁడు.

నృపుఁడు. సం. వి. అ. పుం.——పై ——

నృశంసుఁడు. సం. విశే (అ ఆ అ) క్రూరుఁడు

నృసింహుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2. నరశ్రేష్ఠుఁడు.

నృహరి. సం. వి. ఇ. పుం.——పై ——

నె.

నె. దే. విశే. నెఱనెఱిశబ్దములకువృత్తియందు అంత్యవర్ణము లోపింపఁగామిగిలినరూపము. (వృత్తియందు దీనిమీఁదిహల్లునకు ద్విత్వము వచ్చుడి. ఉదా. నెఱశబ్దమునకు.—నెచ్చెలి, నెత్తమ్మి, నెత్తవి, నెత్తా

మున, నెత్తాలి, నెమ్మది, నెవ్వగ, నెవ్వడి మొ. నెటిశబ్దమునకు,— నెన్నడ, నెన్నడుము, నెన్నుదురు, నెన్నొసలు, నెమ్మేయి, నెమ్మేను, నెమ్మొగము, నెమ్మోము మొ. నెన్నడ, నెన్నడుము, నెమ్మేను ఇత్యాది స్థలము లయందు నెటిశబ్దపూర్వకమై అర్థము పొసగియుండుసట్లు నెఱశబ్దపూర్వకమైపొసగియుండదని యెఱుంగవలయును. కొన్ని యెడల తత్సమపదము పరమగునపుడును ద్విత్వముగానబడు చున్నది. "నీలనెమ్మనము నీరంత చిల్లుదు నమస్తజగంబులుగాంతిఁ బొందు" భార. అర. ౪, అ.)

నెంజలి. దే. వి. మనోవ్యధ, అధి. "క. అనిదొంగిలిచిఱ్ఱగాఁదొ చ్చినిఁదండనెంజలింగృతించు మఱచెత్తం, బునఁబట్టలేకగోల్లా, లునఁ జేప్పగ బావ్వకరను లగాదుపెదలగా." పర. ౪, అ.

నెక్కరు. దే. వి. ఒకానొకచెట్టు.

నెకొ్కను. దే. అ. క్రి. పాదుకొను. "అత్తలగా నెకొ్కనిమోము లం బొడము నెవ్వగతోడ." భార. ఉద్యో. ౧, అ. (ప్రే. నెక్కొలుపు, నెకొ్కల్పు. "క. అక్కటబదికము రాజ్యమునఁ, దక్కొనియ లిండనూఁజదోనమ్మంగా, నెకొ్కలిపి దరిత్రిం ద్రుపి, ఏక్కడఁగా ద్యుతిచెఱుగ సెకలింబోదుగా." మార్క. ౧, అ. "ఇంతులం దగిలినీక్తైఁ జూడ్కినెకొ్కల్పి నెమ్మనములీ బిక్షయముంచఁజూచె దరు." భార. విరా. ౧, అ.) (నెలకొనుయొక్కరూపాంతరము.)

నెకొ్కలు. దే. వి. నెక్కనట.

నెగడి. దే. వి. దుష్టమృగములు చెదరుటకును, చలికాఁచుకొనుటకును వేసెడుమంట. "సీ. నెగడికేఁబొదనమున, కింధనములిచ్చిధనమూ నెనరుమెఱఁగు." భార. అను. ౨, అ.

నెగడు. దే. అ. క్రి. 1 బయలుమెఱయు; "సీ. అవధ, నిక రించిపిదపనెగడవలయు." భార. విరా ౧, అ. 2. వర్ధిల్లు వి. (యా.) తంతువాదము. "ద్వి. ఒద్దనములునెగడ్లు." రా యణ, కాం. (కొందఱుజలగ్రహమని యర్థము వ్రాసియున్నారు.)

నెగపు. దే. వి. ఎగపునకు మొదటిరూపము.

నెగయు. దే. అ. క్రి. ఎగయునకు మొదటిరూపము. (ఎగురుటకు.—"క. నెఱకొనఁద్రోచియెత్తినెగయంగన్పా," భార. ఉద్యో 3, అ.—పయికిలేచుటకు.—"సీ. నెరిసికొలేచినిగియఁ తంతకు నక్షలఁద్రోపఁదరాయుదాని" భార. విరా. ౧, అ.)

నెగయుదెంచు. దే. అ. క్రి. (నెగయు+ఎంచు.) పైకిలేచు, నెగయు. "సీ. బంధనంబులెల్లఁబాయుడుఁధీసుడు, నీరిలొన నుండి నెగయుదెంచె." భార. ఆది. ౫, అ. (పాప్దథమున తెంచు)

నెగవు. దే. వి. ఎగవునకు మొదటిరూపము "సీ. నిపులాండములు నొక్కనెగవునదాటంగగల యదృశ్య గ్రహంబువాని." హరి. పూ. ౪, అ. (ఇది కెరటమంటిది.)

నెగులు. దే. వి. 1. బాధ; "గీ. నిజముచెప్పనీకునెనెగులు లేదు." కాశీ. ౪, అ—2. దుఃఖరూపమైనవికారము. "ఎ, గీ. అఁడఁగుఁజెలినిబో తెలరుదీటియగూడ, నిరిడిమనముత్రోవి నెగులు చేత, జప్పదేమిట్టఁగరగనాలింపుమ, నన్నదానినోక్క యుబిడఁ గాంచి." యు. 3, అ.

నెగ్గడము. వై. వి. త్రొక్కిడి, నమ్మర్దము.

నెగ్గు. దే. అ. క్రి. నిర్వహిల్లు (నిగ్గుయొక్క రూపాంతరము.)

నెగ్గురు. దే. వి. కుంచెయదరుటయందఁగునకుకరణము. "ఉ. అశ్నీర జకందిఁజూచి యెదనెగ్గురనగా గడుభన్నచిత్తుఁడై." కుమా. ౧, అ.

నెచ్చు. దే. వి. మిక్కిలిభన్నమైననూకలనుగూడము.

నెటిక. దే. వి. వ్రేళ్లుమొదలగువాని శీళ్లకదలికవచ్చుడు.

నెటుకురు. దే. వి. నెటిగుటయుగుటయందగు నసుకిరణము. "సీ. అపాసర శతవ్రణాద్యక్షుండగు రాజ పిటకునకు పేర్పునెటుకురని యె." జై. ౮, అ.

నెట్టన. దే. అవ్య. క్రి. విం. అనివార్యముగ. "క. ఎట్టిపిష్టకులం బునఁ, బుట్టిన నదనద్వేషములుగలియఁగా, గట్టికర్మఫలం బులు, నెటనభోగింపకుండ నెర్వరికమన జాల్." భార. ఆది. ౫, అ. (యా. నెట్టనము. "ఎ, గీ. పాత్రమెఱుఁగనిచెరఁటిధూపకుల యిండ్ల, నెట్టనియుతెత్తులనైననేఁజేయు, దావ నిలయులువారింప వారినదల, నిలువఁబెట్టుచునాముంబునెట్టనము." శివ. ఉ. ౨, అ.) (దీనిని ద్రుతప్రకృతికముగా వాడుచున్నారుగాని దానికి తగి యైనప్రయోగములేదు. అదిగాక యది దు లాంతమైనయవ్యయ మేం తరమున మున్గాంగవలదు)

నెట్టపంట. దే. అవ్య. క్రి. విం. నిష్కారణముగ.

నెట్టిక. దే. వి. నెటికయొక్క రూపాంతరము.

నెట్టికసీల వి. విం. సదాచారసంపన్నమగు స్వభావముగలవాఁడు, సదాచారసంపన్నమగు స్వభావముగలది. "పట్టినదఁ ముసనీతి. మటమూగెఁదెచ్చిబుద్ధిమూర్ఖుదలిరా, నెట్టికసీలలు మదిరాఁ, బుట్టిన ధ్యానము దమతపోవనములకుగా." జై. ౬, అ. "ఉ. నెట్టన యల్లఁబచ్చియఁల కెలఁగూనతియుఁ దనిర్నసి, నెటికసీలపై మునడు. నిల్పుటకేమనవచ్చు" ఆము. ౬, అ.

నెట్టియము. దే. వి. 1. చుటకుదురు; 2. గుండుపాగ. "క కంఠజడముడి బిగియించినెట్టియంబు చుట్టినజగజెట్టి." ధీ. ౫, అ.

నెట్టు. దే. స. క్రి. త్రోయు "క. పెటిరిఁజనిన్నముంటం, గటియుమనపాళము లనుగంగాసదిలో, నెటియు రాశ్యముపెదలం, గొట్టిరిద్దంబులడిచి కుటిలాత్మకులై." భాగ. 3, స్కం. [ద్వి. త్రోతిగంధంబులఁబొరలింతుడు గ్రైతరేనివనినెట్టి త్రోతురు" (ఇక్కడనెట్టియనఁగా త్రోయియనియర్థము.)నల ౪, భా.]— వి. 1. త్రోవి; "ఎ, గీ. అంజనాయాచేపమునొసనాగ్రదేశ, ముఖరధూరిద్విజావళి మ్రోలనెట్టు, గాలిలువనేరుపాగ్యముగఁబు దొలఁగి, వనదుగాకనితాల్పెరూను ప్రతిజ్ఞ" వసు. ౧, అ.—2 బ. బాలత్రిదాదికేపము. (యా. నెట్టు) (యా. చిమ్మబిల్లలు.)

నెట్టుకొను. దే అ. క్రి. 1. త్రోసుకొను; "వ. నేనును గాఢాతోత్తరీయంబు నడుమం జుటుక నినెట్టుకొ నియుంటిని." భో. 2, అ—2. నెలకొను; "ద్వి. నెటుకొనినతోలుకరిమించె." విష్ణు. ఉ. ౪, అ.—3. అతిశయించు. "గీ వటగూడనిదిమకుంబు నెట్టుకొనఁగ." శశాం. 3, అ.—స. క్రి. బలాత్కరించు. "గీ. నృప కులాధిదంద్రదీవింతనెట్టుగా, నంగఁ ద్రోచిపోవ నాకుఁదగదు." భో. 2, అ.

నెట్టె. దే. వి ఉద్ధి. "ద్వి. నిండారుప్రేమతోనెట్టెలుగట్టి, చెందు నదండంబుఁ జెలువొప్పఁబట్టి." రా. బాల, కాం.

నెట్టెము. దే. వి. నెట్టియముయొక్కరూపాంతరము. (గుండు పాగట, "సీ. తనయదుగుండచుట్టులనురాదనెట్టెంపుఁబులుదిండిగా తుప్పెదలుమెఱగ." యు. ౧, అ.)

నెడిమె. దే వి. ద్వీపము. (అప్ర.)

నెత్తకమ్మ. దే వి. (నెత్తము+కమ్మ.) పాచికలపందెము. "సీ. నిజ ముహిూతాలంగలనెత్తకమ్మయటం చుఁబుష్పులశ్కిదునొయ్యఁబల్కు మనుచు." శకు. ౬, అ.

నెత్తపలక. దన్య. వి. (నెత్తము+పలక.) నెత్తమాడుపలక, అష్టాపదము. (యా. కటుక.)

నెత్తము. దే. వి. 1. పాచికలాట; "శా. పాలాడొప్పియు నెత్తమున్ మొదలుగా జూదంబు నీవాడుచున్, దవ్వలన్." జై 3, ఆ.— 2. పందెము, "సీ. తనకులాగైన నెత్తంబు గైకొనకున్న పాచికల్ తాలించి పాటెఱింగి." ఉ, హరి. 3, ఆ.—3. కొండమీఁది విశాలమగు ప్రదేశము. "సీ. నెత్తమ్ములేకొండ నెత్తమ్ములందాడు విద్యాధరీకోటి విటులతోడ." కాశీ. ౪, ఆ. (వృత్తియందు అంత్యవర్ణలోపము. నెత్తపలక మొ.)

నెత్తఱులు. దే. వి. బ. (నెఱ + తఱులు.) పెద్దయలలు, కల్లోలము. "చదలేటి నెటనెత్తఱులజనించు క్రొన్నురుపురందముల్లై." లక్ష్మీ. ౨, ఆ.

నెత్తి. దే. వి. తల, శిరము. "ఎ, గీ. కాకియైన గ్రద్దయైన నలుకమైన నెత్తిపొడిచి వాలకుండ నిలుపఁగడయు." జై. ౬, ఆ. (రూ నెత్తికాయ.)

నెత్తురు. దే. వి. రక్తము. (రూ. నెత్రు.)

నెత్తురుఁబ్రొద్దు. దే. వి (నెత్తురు + ప్రొద్దు.) సంధ్యాకాలము. "వ. అస్తమింపఁగడంగె నెత్తురుం బ్రొద్దగుట." కాశీ. ౪, ఆ.

నెత్తురుకందు దే. వి (చూ) జొత్తుపాప (రూ. నెత్రుకందు. "ఎ, గీ. నెత్రుము ... నెత్రుకందు." పాండు 3, ఆ)

నెత్తురుద్రావుఁడు. దే. వి. (నెత్తురు + త్రావుడు) రాక్షసుఁడు, అస్రపుఁడు. "క. కాల్పనమీరా నెత్తురు, ద్రావుడు ... వేవేగఁ బెంచి ... " అచ్చ యు, కాం.

నెత్తురుపాడ. దే. వి (చూ.) ముట్టుఁబాము.

నెత్తురుబంక. దే. వి. మలముతో నెత్తురు బంకయును పడు వ్యాధి విశేషము.

నెత్తురువాఱు. దే. అ. క్రి. (నెత్తురు + పాఱు.) ఎఱ్ఱవడు, కొత్తిల్లు. "... కదలు నెత్తురువాఱఁగ, దొడఁగెన్." హరి. ఉ. ౬, ఆ.

నెత్రు. దే. వి. నెత్తురు యొక్క రూపాంతరము. 'నెత్రుటేర్లు' కా. 3, ఆ.

నెనడు. దే. వి. ఎముకలలోని క్రొవ్వు, మజ్జ. "వ నెత్తురున్ నెనడును క్రొలి ధాతువులు నిక్కుచుండఁగన్" భార. ద్రో. ౨, ఆ. "గీ. నెనడు మెదడు మేను నెత్తురు తుల్లంబు, మూత్రము ... మొదలుగాఁగ, కులిలి చెమట పురుగులు ... శ్లేష్మంబ త్రు, ... శరీరమలములయ్యె." విజ్ఞా. ఆచా, కాం

నెనరు. దే. వి 1. కృతజ్ఞత; 2. ప్రేమము. "గీ. వనితనాకన్న నెనరైనవారు నీకుఁ, గలుగ నేర్తురె." భాగ. ౧౦, స్కం. ఉ.

నెపము. వై. వి. 1. వ్యాజము; "వ. అక్షవతి నెపంబున." భార అర. ౧, ఆ —2. కారణము*, "క. విపరీతగతి నిటుండుం, దుప ... చిరొండొరులు ... నెపమున దృఢముష్టి ఘాతనిర్ఘాతముల్." భార ఆది. ౬, ఆ. — 3. తప్పు*. "చ. తిరిరిము ... నెపంబు ... " భార. అర ౫, ఆ

నెప్పరము. దే. వి. వేగము. "చ. అత్తఱిఁ దత్తఱంబునఁ దత్తఱులం బల్లించి ... నెప్పరంబున ... ." పా. ౪, ఆ. (రూ. నెప్పురము.)

నెప్పరి. దే విశే. (నెప్పు + అరి) ఉపాయమెఱిఁగినవాఁడు, ఉపాయమెఱిఁగినది. "క. అప్పరిఁగలయుప్పరిగల, నెప్పరులగు ... గొప్పల ... గొప్పమునుములేరి కోరికోయు దురదనన్." భద్రా. ౧, ఆ.

నెప్పరించు. దే. స క్రి. మూదలించు. (దానినాతడు నెప్పరించి పొమ్మ.)

నెప్పు. దే. వి. 1. స్థానము; 2 స్థైర్యము; (చూ. టెను.) 3. ఉపాయము. రస. 3, గుచ్ఛము.

నెప్పుకొను. దే అ. క్రి పాదుకొను. "సీ నెలనెప్పుకొనిరొప్పు పులిసైన ... " కాశీ. ౪, ఆ.

నెమకు. దే. స క్రి. వెదకు, అన్వేషించు. "సీ తనమణిపడిపోవ ధరణీతలంబున నెమకంగ వచ్చిన సింగియనఁగ." పా. ౪, ఆ.

నెమకుడు. దే. వి. నెమకుట, అన్వేషణము.

నెమరు. దే. వి. పశువులు కొంచెము నమలి తిన్నదాని నోటికి తెచ్చుకొని మరల చక్కఁగా నమలుట, రోమంథము.

నెమరుచే. దే. స. క్రి. నెమరువేయు (రూ నెమర్చు. "చ. ప్రమదము లుల్లసిల్లఁ ... నెమర్చిమేపఱుగఁగాఁ బోరిఁబెండలు వెట్టిలేచిన, తృణములఁదలంచి ... గోమురుగఁ జారు హుంకృతులఁ గోవులు చెన్నువహించె ముందలన్." హరి. భూ. ౬, ఆ.)

నెమిలి. దే. వి. 1. మయూరము, "ఎ, గీ. పక్షములు గప్పి పెఱుఁ బాఁపపాపలకును, మేఘరొమ్ముఁ గిరకించు నెమిళ్లు." జై. ౪, ఆ.— 2. నెమిలియడుగు చెట్టు. (నెమలి యనివాడుచున్నారుగాని దానికిఁ దగిన ప్రయోగము కనఁబడలేదు)

నెమిలియడుగు. దే. వి. 1 భూతికరజము?; 2. బ. కురనఖ క్షతములు.

నెమిలిసద్దు. దే. వి. బ. శాలిధాన్యవిశేషము. "సీ. క్రొత్తగోసియ లబియ్యముట్లు నెమిలిసద్దు, నొడిపిరి ప్రాలు ... బాఁపలు మంచము ... " హరి. భూ. ౬, ఆ.

నెమ్మి. యు. దే. వి 1. ప్రేమము, 'క. నెమ్మిఁగలవాని నాచి, తమ్మిరి పెనుప నిసకలధర్మ ప్రియువా, తమ్మునిఁ ... ." సం. "భ్రాతా మమ ... ." భార. అర. ౧, ఆ.—2. నెమ్మది; "క. ఇమ్మణిమతి ... నెమ్మనిల్వ ... ." భార. అర. ౨, ఆ.— 3. సంతోషము; "క. త్రిణయన ... దనుజాధిపయానుజ ... నెమ్మిన్" ఉ, హరి. ౬, ఆ.— 4. క్షేమము, "గీ. అన్నగాదిలి చుట్టమవగుచు తేని, నెమ్మియొసఁగించియు ... బుడి నెదురెందుల నలేక ... ." అచ్చ. సుం, కాం.— 5. నెమిలి. "సీ. నెఱివేణి మెఱయించి నెమ్మిలో ... వేయించె కనితయొక తె." చంద్రా. 3, ఆ.—వై. కంజకము?. "రగడ. నెమ్మి యుండియు నెమ్మి కదరెదు, కొమ్మ ... కొమ్మా వదరెదు." య. ౪, ఆ.

నెమ్మిక. దే. వి నెమ్మి, ప్రేమము. "ఉ. నేయము ... నెమ్మిక ... ." రస 3, గుచ్ఛము. (సాహిత్యమున ప్రత్యయము)

నెమ్మిజుట్టు. ద్వి. వి. బర్హిచూడము*.

నెమ్మిరవుతు. ద్వి. వి. కుమారస్వామి, శిఖివాహనుఁడు.

నెమ్మిరేఁడు. దే. వి ——పై.——

నెమ్మిలి. దే. వి. నెమలియొక్క రూపాంతరము

నెమ్మిలిపురుఁజో. దే. వి. శక్తిపురుఁజా.

నెమ్ము. దే. వి. 1. తడి; 2. బ. పలకలులోనగునవి యంటవేయ రాపలఁజొప్పించెడుమేకులు బండిచక్రముల రంధ్రముల యందు చొప్పించెడు ఇరుసుగొట్టములు (అనిగొందరు.)

నెమ్ముకొను. దే. అ క్రి చెమ్మగిల్లు. (వానచేఁనేలనెమ్ముకొన్నది.)

నెయి. వై వి నెయ్యియొక్కరూపాంతరము.

నెయ్యపుటలుక. ద్వి. వి. (నెయ్యము+అలుక.) ప్రణయకోపము.

నెయ్యపుఱేఁడు ద్వి. వి (నెయ్యము+ఱేఁడు.) మన్మథుఁడు, రతిపతి.

నెయ్యమాడు. ద్వి. అ క్రి (నెయ్యము+ఆడు.) స్నేహించు.

నెయ్యమి. వై. వి. నెయ్యముయొక్కరూపాంతరము. (ఇ. వు నకు —“క. అయ్యాకలదోకవిన్నప, మియ్యెడవవనిమనిపఁ నెయ్యంగలిగ, నెయ్యమినొక్కఁడుపల్కె, మొయ్యనరచియించికొని నయమున్నజలధరంగిన్.” రసు. ౨, ఆ.)

నెయ్యము. వై. వి 1. స్నేహము, “క. రమణినిజభ్రాతృనిమి, గముందలఁపక యపుడు భీముఁగలసెఁబలిస్నే, హమునామినులకు బలవం, తముపెఱనెయ్యములువేయుఁదన్పనృశములే.” భార ఆది ౬, ఆ.—2. ఇంపు. “అమ్మహాస్వనమునెయ్యమునఁజూడంగ దివిరి.” భార, ఆది ౭, ఆ.

నెయ్యరి. ద్వి విశే (నెయ్యము+అరి.) స్నేహితుఁడు, స్నేహితురాలు, “సీ. నేస్తులేకచెడునిండవేగురుకుండియనసోఁకువారు నెయ్యరులుగారు.” రామా. ౭, ఆ.

నెయ్యి. వై. వి. 1. తైలము; (చూ. నేయి.) 2. ఘృతము*. (నేయియొక్కరూపాంతరము.)

నెయ్యుఁడు. వై విశే స్నేహితుఁడు “వానికినెయ్యుఁడై” భార. సభా. ౧, ఆ.

నెయ్యురాలు. ద్వి విశే (నెయ్యము+ఆలు.) స్నేహితురాలు.

నెర. దే. విశే. వృత్తియందు నెరపుశబ్దమునకుమీఁదివర్ణములోపింపఁగా మిగిలినరూపము. “నెరవిల్కాఁడక్కటినెరామ.” రామా. ౭, ఆ.

నెరడు. దే. విశే గొగ్గి, విషమము. (అకోటునెరడుగానున్నది.)

నెరపు. దే. ప్రే. (నెరయఁజేయు.) 1. నించు; 2. నెఱవేర్చు. “వ. అప్పటినంతసమయంబునంబురందరాదేశంబునెరపంబూని చనుదెంచినపనజలోదరులు.” లక్ష్మీ. ౨, ఆ — 3. వఱచు; “విక్రయార్థమైనెరపినమాణిక్యంబులన.” భల్లా. ౫, ఆ. — 4. వ్యాపింపఁజేయు (చూ. నెఱపు.)—వి. వ్యాపనము “క. తోరపునెరపుల్, దుఃఖించునాటలమిచే.” య. ౪, ఆ—విశే. అధికము. “అలాపముల్ నెరపయ్యెన్.” ఉ, హరి. ౫, ఆ.

నెరయిక. దే. వి. నెరయుట. (చూ. నెరయు.)

నెరయు. దే. అ. క్రి. 1. నిండు; “క. తరళనయనాబ్జతతు, ములు, నెరయఁగనై కుమ్మ చల్లినృపసుతులుఁబూజించిరి.” భార. ఆది. 3, ఆ.—2. నెఱవేఱు; (చూ. నెఱవు.)—3. వ్యాపించు. “మ. ధరణిమండలినిందునుంబరఁగి పాతాళంబునంబర్విని, ధ్వర నాథప్రముఖామరాళిలనివాసక్షోణులందోలిమై, నెరసెన్.” లక్ష్మీ. 3, ఆ

నెరవంజి. దే. వి ఒకానొకచెట్టు. (దీనిని వైద్యనిఘంటువులయందు నెంచెందయని వాడుచున్నారు.)

నెరవు. దే. వి. 1. పూర్తి; 2. వ్యాపనము; “క. తమనాటి పెటికలాంగల, ధరుఁడుద్ధతిఁ బూఁచి పాయరథద్విపముభటో, త్కరముల మ్రగ్గఁగఁగ, నెరవులు విమ్ములయు మేదినీధరుఁ డలరెన్.” హరి ఉ. 3, ఆ—మార్గము; “ద్వి. ఆ నెరవున మిఱ్ఱుపల్లమెఱుఁగ, నాపైనిగారుడంబైనమార్గంబు” రా. కిష్కింధాకాం—4. ఒకానొకచెట్టు విశే. 1. పూర్ణము, 2. అధికము; 3. యుక్తము, . విశాలము; 5. వ్యాపకము; “నెరవకఁడుం డదగవలయునిందుఁడ.” ఆము ౪, ఆ.—6. వ్యాప్తము. “మహాప్రగ్రహరుచినిదామోదరీయావరకుహర దరీస్థానమునిశ్వధాత్రీ, శ్వసుకీర్తుల్ ముంచిపాఱంజటులగటిజగద్గోలముల్ దేలియాడన్, మురదమ్నాధిప్రణాశముకముక ధరణీభోజమున్ పేరువాఁడా, నెరవైనతూర్యగమంతర్నివిడమయి బహిర్నిగ్రమంబున్ ఘటించెన్.” వై ౫, ఆ. (చూ. నెఱవు.) (వృత్తియందు అంత్యవర్ణలోపము. చూ నెర.)

నెరవెంప. దే. వి. తిక్తగంధము*.

నెరసు. దే. వి. 1 తప్పు, “చ మకపులనూత్తలందు నరముల్ నరముల్ నెరసింగఁబోరు.” అని. ౧. ఆ.—2. కళంకము; “సీ. ని హారుచందురు నెరసుతొక్కపడఁబెలించు ముద్దుమోములచెదంగు” హరి ౭, ఆ.—3. దోషము, “మ. అసికారిపకించియూ దాక్ష్యయే, నెరసుపొందకయుండవచ్చునుముందునెమ్మిన్ మహా భాగ్యము, దరుఁడ కూర్గుఁడుచూపుఁగాక” హరి పూ. ౮, ఆ.—4. నలుసు, “సీ. అనిమిషులగుండెలోగాలమభిలారోక, నక్షత్రములనాటివేధించునెరసుగాలి, గాలిముల్లు ఉధృత్యాపాలి పిసుగు, రావణుఁడుదించెభువనముల్ రక్తి జెంద.” ఉ, రా. ౧, ఆ.—5. గర్భాంధ్లవాఁడుకత్తులుదూటనాపాటి

నెరి దే. వి వక్రత. “సీ. మొలకచీఁకటిబలఁజాఁదరాల్పఁగరాద నెరులుబుమించినపరిమళులయందు.” పాండు. ౧, ఆ

నెరుము. దే. స. క్రి. రాచు “ద్వి. నెరిమిడాకాలఁబెంకెంబుఁ జటి” పా ౨, భా.

నెఱ. దే. విశే వృత్తియందు నెఱపుశబ్దమునకు మీఁదివర్ణములోపింపఁగా మిగిలినరూపము. (నెఱగాఁడ, నెఱజాణ నెఱజోదు, నెఱతనము, నెఱవడి మొ) [“క కరువలికొమరు డుమదిన, బ్బుర మందుమఁగల్లకపసివుఁడుఁజనిసన్, గరమరుదందుచువాఁడున్, వెరపొప్పఁగఁ గొమ్మమెకపునెఱక్లనియున్.” (అని యాగ్రంథకర్త ప్రయోగించినాఁడు ఇతఁడుతప్ప దీని నిట్లు భిన్నముగాఁ బ్రయోగించినవారులేరు) అర్చ. యు, కాం.] (చూ. నెఱా, నేఱా.)

నెఱఁకు. దే. వి నెఱసుయొక్కరూపాంతరము (ఇది. తఱచుగా బహువచనాంతమయినప్పుడేకఁబడుచున్నది.)

నెఱిక. దే. వి. చెండ్రుక, కేశము.

నెఱకాఁడు. దే విశే. (నెఱపు+కాఁడు) పూర్ణుఁడు.

నెఱను. దే వి. 1. మర్మము; “క. మఱదిలిగాకలతొంగి, కఱకంటునితోదవాను కాత్యాయనినీ, నెఱనెఱిఁగినాడచెప్పిన, తెఱఁగిదెన ముకూలినిఁకదిగులేమిటికిన్.” ఉ, హరి. ౫, ఆ —2. జీవస్థానము. (చూ, దట్టము.)

నెఱపు. దే. ప్రే. (నెఱయఁజేయు.) 1. నించు; “నిండుమనంబుకోనెఱపుము చెలిమి.” అభిమన్యుదిగ్విజయ - 2. నెఱవేర్చు; “సీ.

ప్రతిన నెఱపుమవశ్యంబు పాత్రునొసంగి." మార్క. ౮, ఆ.—3. వలపు; 4. వ్యాపింపఁజేయు. "కర్మజవ్యాధివలపు నెఱపెడి మరంటిలగణులగాడ్పులు పోకే." కాశీ. 3, ఆ.—వి. వశ్యాసము. విణ. అధికము. (చూ. నెరపు)

నెఱయు. దే. అ. క్రి. 1 నిండు, 2. నెఱవేఱు, (చూ. నెఱపు.) 3. వ్యాపించు "ద్వి పాండవన్నవగరులు భుజశక్తిమంఱసి, నెఱసి బ్రహ్మాండంబునిండగర్జించి." రా. బాల, కాం.

నెఱవాది. దే. విణ. (నెఱవు+ఆది.) నేర్పరి. "క. అఱువదినాలు గువిద్యలు, నఱువదినాలుగుదినంబులంతనవారల్, నెఱవాదులైన కతమున, నెఱినొక్కొకవాటివిని నేర్చిరిలేశా" భాగ. ౧౦, స్కం. పూ.

నెఱవిద్దె. ద్వ. వి. (నెఱవు+విద్దె.) హస్తలాఘవము గల బాణవిద్య

నెఱవు. దే. వి. 1. పూర్తి, "ద్వి. నెఱవారసందఱనిర్జించె." ర. యు, కాం.—2. వ్యాపకము, 3 మార్గము 1 విణ పూర్ణము, "ద్వి కఱకైనయాబంధుర్గునియందు, నెఱవైనకడిమికినిలువకపులు." రా. యు, కాం.—2. అధికము, సీ. పుడమితేజీతోఁ దోడరనీలవేణి, ఖరునికంటెను గల్లగల్లనూడు, కొడుకుకంటెనుగుఁ డ్రా గొడ్డలితాలుపు, నేలవేల్పుకంటెనెఱవచెప్రను." అచ్చ. యు కాం.—3. యుక్తము, "వ. అందుకుఁదుమ వేటకు నెఱయైన నేర్పుగించి తెచ్చుటకున దరుణకీర్తనిగనియమించి" హావ ౯, ఆ.—4. విశాలము, "క. ముడిముడిచీఁకటిలోనం, దఱుగాడ సమరముడికిగనెల్లిటికిన్, గొఱగల్లకనుసమ్ముఁడు, నెఱవ గోవర్ధనాద్రిసెలకునుమన్" ఉ, హరి. ౪, ఆ.—5 వ్యాకము; 6. వ్యాప్తము. (చూ. నెరవు.)

నెఱవేఱు. దే అ. క్రి ముగియు, సిద్ధించు.

నెఱసరి. ద్వ వి. శూరుఁడు. "క. చలిచండితోలఁగకుటికను, నెఱసరిసింగంబుఁబోలెనిబ్బరముగఁ గ్రొ, ళ్లుటికండోలఁగన్ లగమ యుటకుచండిభువిమీఁదికొల్పలియుంచెన్," హరి. పూ. ౭, ఆ

నెఱా. దే. విణ. నెఱయొక్కరూపాంతరము "నెఱాతెలి." ఆ పానిపెద్దవగారిశృంగమాలిక.

నెఱి. దే. వి. 1 అందము; "క. వసివాళ్లువాసియప్పుడు, వస నమయంపుటెండ వలవన్ నెఱివోఁ, గనుగొండుల కొండసవవ, కమలికవోలెమిగులఁగోమలియొప్పెన్." కళా. ౪, ఆ.—2. ఆచారము; "క. ఈనెఱి గైకొనియూద్రుం, డైననుగ్రమవృత్తిఁదక్కయు బగువవముగ్, గానఁగఁబడియుటకలును, వానికినియమములతోన వలవకయుండెన్" భార అను. 3, ఆ.—3 వక్రపుటిచ్చు; "2. నెఱిపెట్టికటిసనిండు చెంగావిపైఁగాంచికామఁటోకల్కవలంబ" పాండు. ౨, ఆ—4 క్రమము, "క నెఱిదప్పంబడిపెల్లు. సొలసిడిసరవాడకరులయులివభిమన్యుం, డఱెను ఘలుఁటులకు గదిఁ, బలిగొనలిలపెలువసఱమభంగిఁజిల గన్." భార. ద్రో ౨, ఆ—5 వకీయూఁకలచిక్క; "సీ అలంతఁజిఱిఁయిఱల నెఱిఁదిద్దుచక్కవలుచెండోవలోకటయొ-ర్ప." భార. ఉద్యో ౨, ఆ—6. న్యాయము; "క. నిఱివిలఁజెప్పుటనెఱియగాడ" భార. ఉద్యో 3, ఆ.—7. పరాక్రమము; "క. నెఱిచరకష్టైరి పిమల, నెఱకులుతూలంగనేయునృపపుంగవునం, బఱకొనఁ బిఱుఁదఁజనిరి, నెఱదివిదిగ్గులయినకలవిషయాధిపతుల్." భా. అది. ౪, ఆ—8. పూర్తి, "మీఁదఁబురోదనుకృతినెఱి నేర్పు నంతకును" భార. అది. ౬, ఆ.—9 తెక్క; "ఎ, గీ. కరుకు నెఱినెఱిఁగోలెమ్ముకయుకువిఱుగ, విఱిచె." హావ. ౪, ఆ.—10. వక్రత; "ఎ, గీ. ఇంతికరములునెఱిగలయింద్రకీలలు." చంద్ర. — 11. విధము; "మీరినెఱికిన్ సహాయపడుటిప్పిరమేఁ గడంగుఁడు." హరి. ఉ. 3, ఆ.—12. భ్రష్ట; "వ. అసక్కలు నరఁబులు ద్రవ్యంగఱచినెఱిదప్పిరయ్యుద్ధంబునిర్గతప్రాణం బయ్యె" భార. కాం. 3, ఆ.—13. బ. వెంద్రుకలు "ఎ, గీ. నెఱులునేర్పునఁదడియార్చినెలఁతయొర్చు." యు ౪, ఆ.—14. చట్టెంద్రుకలు. "సీ నెఱులనన్ననికప్పు తుఱఁగలిగొన, కూడి పొదలువెంద్రుకలు కొప్పునకనెఱుర" హరి. పూ. ౬, ఆ.—విణ. వక్రము. "నెఱులైన యుప్పవిసీలకేశములు." హరి. పూ. ౫, ఆ.

నెఱిక. దే వి. 1. కన్నపుకుచ్చు; "సీ బంగారుసరిగలపట్టంచువలి పంపు నెఱి మీఁగాళ్లపైనొఱసియాడ." మరా.—2. పైఁటపొవడ. "సీ. అచ్చవెన్నెలబాయనవఘంపఁగఁజాలునిద్దంపువెలిపట్టునెఱి కగట్టి" ౬, ఆ

నెఱిచెడు. ద్వ. అ. క్రి. అగు, సిద్ధించు. "క. కానియటులుండి నెఱిపను నైనతెఱఁగదోఁచిన యమకు." భాగ. కాం .3, ఆ.

నెఱియ దే వి. 1. చీలిక, 2 నెఱపగులు

నెఱె. దే వి నెఱియయొక్కరూపాంతరము

నెఱ్ఱియ. దే వి ——— .———

నెఱ్ఱె. దే. వి నెఱ్ఱియయొక్కరూపాంతరము.

నెల. దే వి. 1, మాసము, (బహువచనమునందు నెల్లు అని యొకానొకవి ప్రయోగించినాఁడు "నాటికిఁదొమ్మిది నెల్లునిండఁగన్." గౌ. ౫, ఆ.)—2. చంద్రుఁడు, "క. నెలలన్నియునిండఁగన, న్నెలఁతకుఁజనియించెనందునెలవున్నమకున్, నెలకొనియుదయించుపగిది, నెలమిఁగొమరునికలికివలయొబ్బాకునఁగ్రై." హరి. పూ. ౫, ఆ.—3. పున్నమ, "సీ. నెలచందురునికాంతినమోమునృళి యించియకలంకవిలసనంబలవరించి." శో ౬, ఆ —4. స్థానము, "క. అనిపలుకకలశిధవముఖ, మనిజనముల ప్రశ్నవాక్యములఁ కని పుడ్ధి, స్తనయుఁడుశత్రిరథమునొ, క్క నెలనగుమిగూడియునికి గనఁజాలనికిన్" (చూ. ముందుపద్యము.) పాండు. ౧, ఆ.—5 కప్పారము; (చూ. నెఃవత్తి) 6. ఆఁడుదానికిశోభాపాదకపము

నెలఁత. దే. వి ఆఁడుది, చెలిఁడి, వనిత.

నెలఁతుక. దే వి. (నెలఁత+ఉక.)——పై ——(స్వార్థమున ఉక)

నెలకట్టు. దే వి. జాతికట్టడపునేల, కిట్టిమము. "సీ. అనఁగులను నిఁగాంతినయ్యెడపద్మరాగంబులనెలకట్టుకరణిఁగొప్ప" భార, విరా. ౪, ఆ.

నెలకువ. దే వి. స్థానము. "క. వినను రావణుఁడుఁటగీపుఁ, డానెలకి వ.జొచ్చి పొదివిపేఁటకయ్యమునన్, దేనెత్తురుగాఁకుఁడిఁగ, వానిం జంపితఁటగదివత్తననేయన్." నిర్వ ౨, ఆ (ఇది పొలఁకువ వంటిదని తోఁచెడి)

నెలమూన. ద్వ. వి. 1 బాలచంద్రుఁడు, 2. నఖక్షతము వసు. ౬, ఆ.

నెలకొను. దే. అ. క్రి నెలవుకొనయొక్కరూపాంతరము (నిలుకడయగుటకు.—"క. మర్త్యులోకాంతికవృత్తిని, నెలకొనఁగానెట్లు వచ్చు." భాగ, కాం. ౬, ఆ.—నిలుచుండుటకు.—"గీ. నేరుపున నిఁజలుద్ధుల నెఱవఱచి, రామకృష్ణాదులొకట శ్రీదామముఖ్య, లొకటనెలకొని" భగవదవతారచరిత్రము ౬, ఆ.)

నెలగ. దే. వి. ధనము. "క. కలిమికినిదగినకొలఁదిని, నెలగలవెలి వినువకున్న నిలుపెక్కడిదా, కలయఁగనింకిసచెఱువున, కలుఁ గించుకవినుచున్నవాఁగనిభంగిన్," ద్వా ౨, ఆ.

నెలమౌళి. దే. వి. బుధుఁడు, సౌమ్యుఁడు.

నెలతాలుపు. దే. వి. శివుఁడు, చంద్రశేఖరుఁడు. (రూ. నెలతాల్పు. "సీ. నెలతాల్పుదేవరయలిగినఁబనిగాదు వెండికుబ్బలి దేఁయుండనిండు" య, 3, ఆ) (ఇట్లు జాబిలితాలుపు మొ.)

నెలత్రావడము. దే. వి. చకోరపక్షి. "తరుణిచూపులు నెలత్రావడంబులఁ బ్రోచు" పాన. ౪, ఆ.

నెలపట్టి. దే. వి. బుధుఁడు, సౌమ్యుఁడు.

నెలపాలు. దే. వి. చంద్రికా, వెన్నెల.

నెలపులుఁగు. దే. వి. చకోరపక్షి. (రూ. నెలపుల్గు "వాకట్టి నెల్లపుల్గుకూఁతకు." చంద్ర)

నెలమేపరి. దే. వి రావులు, విదంతుడుఁడు.

నెలటాయి. దే. వి. చంద్రకాంతపుశిల "సీ. నెలటాతిదాలు నిగ్గులకానిమిన్నేటి రాయంచగములయారభటికలన." రామా. ౧. ఆ. (రూ. నెలటా. "నెలటాదొక్కపుమేడలోన." చంద్రా, ౨, ఆ) (ఇట్లు నెలకేట్లు, నెలచేలువ మొ)

నెలవంక. దవ్. వి. 1. బాలచంద్రుఁడు, 2. నఖక్షతము. "సీ. బింకంపుపానులపంఁరాపడినెలవంక పైఁబూనినవానిమసి." వసు ౧, ఆ

నెలవంకకోల. దవ్. వి అర్ధచంద్రబాణము. "నెలవంకోలలఁ ద్రుంచివైచి." రా. యు, ౫౦.

నెలవత్తి దవ్ దే పచ్చకప్పురపుపలుకు "సీ. మంచివానసల వాటించినెలవత్తి బాగాలురాసులు పడఁగఁబోసి." కళా ౭, ఆ.

నెలవరి. వి విశే. నెళవరియొక్క రూపాంతరము. "క. తిలవరులకా నెలవరులకా, లోలపరులకా వచ్చి." పా. 3, ఆ.

నెలవీసము. దే. వి. చంద్రికా, నెలపాలు.

నెలవు. దే. వి. 1. వాసస్థానము, "వానినెలవుగంటి." భో. ౫, ఆ.–2. స్థానము, "ఈనెలవుకు బృందారకాధీనము." భాగ. స్క. ౧, ఆ –3. పరిచయము.

నెలవుకొను. దే. అ. క్రి. 1. నిలుకడయగు, 2 నిలుచుండు. (చూ. నెలకొను.)

నెలవెలుఁగు దే. వి. వెన్నెల, చంద్రిక.

నెల్లి. దే. వి ఒకదినుసు కూరాకుచెట్టు, అగ్నిమంథము.

నెవడు. దే. అ. క్రి. వి నెగడుయొక్క రూపాంతరము. (బయలు మెఱయుటకు. – "గీ. కువలయశ్రీతికాముఁడైనెవడురాజు, గాఢరూఢప్రసన్నతఁగానిపించిరుగ, పాకుబుద్ధిబిక్షాటైతీతంబరారి, వేమునకు జోయుపాలయ్యె వృద్ధసేవ." పంచ. వేం. ౪, ఆ.)

నెవము వై. వి. నెపముయొక్క రూపాంతరము. (కారణమునకు.– "గీ. చిపురు.గమోవి చిఱుగాటునెవముగాఁగఁ, దామరపకేత్రకోపింపఁదగదుకుమ్ము" వై. ౮, ఆ.)

నెవయు. దే. అ. క్రి. నెగయుయొక్క రూపాంతరము. (ఎగురుటకు.– "క. అవమానదుఃఖతుండయి, పొవయుచుఁగోపానలంబు పొడమివెలుంగన్, బవననఖుఁడగ్నికణములు, నెవయఁగఁదనపాదభుహూపెనిమధుని మ్రోలన్." కళా. ౧, ఆ.)

నెవిలి. దే. వి నెమిలియొక్క రూపాంతరము. (అప్ర)

నెవులు. దే వి నెగులుయొక్క రూపాంతరము.

నెవ్వ. దే వి. 1. దారిద్ర్యము; "వర్షంపునెవ్వన్." అను. ౪, ఆ. 2. అపద, "కా, నిన్నుంబొమ్మనుచేరనేమునిరికూనెవ్వల్ విచారింతురే." భాగ, ౧౦, పూ, ౫౦.—3. వలపు, వగ్రహము. "సీ. వానలురేఁ నెవ్వనుచైరులన్నియువాడఁదోడంగిన నోడిపజలు." అచ్చ. బాల, ౫౦.

నెళవరి. దే, విశే. 1. పరిచయముగలవాఁడు, 2. మర్మము నెఱిఁగినవాఁడు.

నెళవు. దే. వి. 1. పరిచయము, 2. మర్మము.

నెళినెళి. దే. వి. విఱుగుటయందగుధ్వన్యనుకరణము. "ద్వి. నిజచాపంబంతయు నెళినెళివిఱుగ." రా. యు, ౫౦.

నే.

నే దే. స. నాశబ్దప్రథమైకవచనమునకు సరేఫ్రిరవర్ణము లుపరములగుచో ద్రుతములోపించినరూపము. (నేగలిచితిని, నేవింటిని మొ)–వై. వి. నేయియొక్క రూపాంతరము. "ప్రజ్వలితాత్యుగ్రదవాగ్ని నేమిడిచినంజల్లారునే" ఉ, రా. ౨, ఆ.

నేఁజెల్ల. దే. అవ్య (నేను+చెల్లె.) సంతాపమును దెలుపును. "గీ. అకటనేఁజెల్ల నేఁజెల్లపోకుమార, పాతమూర్చనపోవత్సయనుచు ర్తిరిఁ దల్లిమును దండ్రియునువచ్చితనజఁబోదిరి." పారి. పూ. ౫, ఆ.

నేఁడు దే వి ఈదినము.

నేఁత. దే. వి. 1. నేయుట, వయనము; 2 వి. వస్త్రబారుపులు. కవి. 3, ఆ.

నేఁతకాఁడు. దే. వి. నేఁతనేయువాఁడు, తంతువాయుఁడు.

నేఁతపలక. దే. వి. నేఁతకాఁడు నేయునపుడు పడుగుపేకలను ఉగ్గించునట్టిపలక.

నేఁతపురుగు. దవ్. వి. సాలెపురుగు, తంతువాయము.

నేఁతరి. దే. వి. (నేఁత+అరి) నేఁతకాఁడు.

నేజ. దే. వి చిల్లకోల "సీ అనఁగుఁజాల్గంటైనయలపనంతునిరాకవిరవాజిబలునేజఁబుఱగఁజూచి." చంద్రా. 3, ఆ. (రూ. నేజము. "క. నేజముగొనియుప్పోటున, నేఁజము నించేరుసనుచునికచరబిరుల్, జెజెలిడపాహనముక, జెజెలగజంబుకుంభసీమంగ్రుమ్మెన్." శశాం. ౫, ఆ.)

నేజా. దే. వి. నేజయొక్క రూపాంతరము. "కల్వమొగ్గనేజానటు చిమ్మి" భాగు, 3. ఆ.

నేటించు. దే. అ. క్రి. దృఢపడు. "అ. నిన్నుఁబన్నతించినేటించిమ్రొక్కుదు, హరిము రారికొరియవధరింపు." భద్రరాజపుత్రచరిత్రము 3, ఆ.

నేటు. దే. వి. నిశ్చయము. "ద్వి. నేటుగానీకల్లనిజములురెండుఁ దేటగానివ్వడుతెలుపక్రయున్న" పా. ౭, భా.–విశే. దృఢము. "ఎ. గీ. మహిళాదరుతోడనేటుగనుపేఁడు, దునుమిహపాపుకోడరాముసియనుంగుఁ. దోడఁబుట్టువునేర్తుఁదోడరి" అచ్చ. యు, ౫౦.

నేటుకొను. దే అ. క్రి నేటించు. (చూ. గోటావన)

నేటుసేయు. దవ్, స. క్రి. (నేటు+చేయు.) నిశ్చయపఱచు. "ద్వి. పాటితప్పిలినయోపాపపుణ్యముల, నేటునేయఁగలేక." పా. ౭, భా (చూ. ఓటుసేయు.)

నేత. సం. విశే. (బు. ఈ. ఋ.) ప్రభువు, పలిక.

నేతిబీర. దవ్. వి. (నేయి+బీర.) ఒకదినుసుబీర, ఘృతకోశాతకి.

నేత్రము. సం. వి. అ. న. 1. కన్ను; 2. కవ్వపుత్రాడు; 3. [illegible] 4. వలిపము; 5. వేరు. 6. వెరు, విణ. డు. ఒడయఁడు.

నేదిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి సమీపము.

నేను. దే. స. నాశబ్దమునకు ప్రథమైకవచనము.

నేపథ్యము. సం. వి. అ. న. 1. వస్త్రాద్యలంకారము; 2. నాట్యస్థానము. (కొన్ని నిఘంటువులయందిపాఠము.)

నేపాళము. ఉభ. వై. వి. వృక్షవిశేషము. సం. వి. అ. పుం. 1. దేశవిశేషము; 2. ఇక్షువిశేషము.

నేపాళిక. సం. వి. ఆ. స్త్రీ. నేపాళపుచెట్టు.

నేబు. దే. వి. చంద్రుండుగానుండునాగము.

నేమకము. వై. వి. నేమము, నియమము.

నేమము. ఉభ. వై. వి. నియమము. "ఉ. గట్టిగనిశ్చయించినా, భామలఁజెట్టియిచ్చి తనపట్టినయట్టికడింది నేమమున్, దామదిఁగొన్ని నాళ్లవిహారంబుగనిల్పికొనఁజూమనంబులోన్." కళా. ౬, అ.- సం. అ. పుం. 1. కాలము; 2. మేర, 3. ఖండము; 4. ప్రాకారము; 5. కపటము.

నేమి. సం. వి. ఇ. స్త్రీ. 1. బండికంటికమ్మి, 2. గిలక. పుం. తివాసము.

నేమించు. వై. స. క్రి. నియమించు. "ఎ, గీ. మతికముఁగమఁ బేరుగలిగినమఁ బనరసి, యున్నతావృలఁగదలింపకనిచిరంబు, మీరలంచును చెలిచినేమించిపనుప." య. 3, అ.

నేము. దే. స. క్రి. ధాన్యము చేటలోఁ బోసికొని యిటునటుఁ ద్రిప్పు. స. నాశబ్ద ప్రథమాబహువచనమునకు రూపాంతరము.

నేయము. వై. వి. 1. స్నేహము; (నెయ్యమునకు మొదటిరూపము. చూ. నెమ్మి.)-2. వ్యాయము. "నేయముగాదువద్దంటే నిలిచేది మేరగాదు." క్షేత్రయ.

నేయి. వై. వి. నెయ్యికి మొదటిరూపము. (శైలమునకు —"క. నేయి పాలువడినదియు, మాయుకరణిఁగ్రహసిద్ధిమలిగినహీన, శాఖయత్తం చైతాసును, మాయమనుదైవానకులమ్మునహిమమహీశా." భార. అను. ౧, అ.)

నేయు. దే. స. క్రి. 1. నేఁతచేయు; 2. చాఁపలులోనగువానిని అల్లు.

నేరఁబోతు. దే. విణ. (నేరమి+పోతు.) తెలియనివాఁడు, అనభిజ్ఞుఁడు.

నేరమి. దే. వి. 1. అజ్ఞానము "క. ఏనెఱుఁగమినిట్లడిగితి, నానేరమిసైంపవలయు." భార. అర. ౫, అ.-2. దోషము. "సీ. వరులచేవిడువంగఁబడివిధుండు, కడఁగక విముఖుండుగాఁజనదని కులధర్మంబులోకంబులందు, నిలిచెఁదానిదివతినేరమియు." భార. సభా. ౨, అ.

నేరము. దే. వి. తప్పు, అపరాధము. "చ. మిముమునువేటలాడి కడిమిగాఁగాఁగిలించు మహాపరాధముల్, రమణినికాశదీర్ఘతర రంగదపాంగములంచరించునే, రమునుసహించిచూపుఁదుమిరంగములార లతాంగిరన్నమూ, [illegible] మనుల్." రామా. ౫, అ.

నేరాజు. దే. విణ. సరిగతో నేసినది, జరబాఁ. (వస్త్రము.)

నేరిమి. దే. వి. నేరుపు, సామర్థ్యము.

నేరుచు. దే. అ. క్రి. ఓపు. స. క్రి. అభ్యసించు. (రూ. నేర్చు.) [illegible] "[illegible] నేర్తు [illegible]." (రూ. తెలియు.)

నేరుపరి. దే. విణ. (నేరుపు+అరి.) సామర్థ్యముకలవాఁడు సమర్థుఁడు. (రూ. నేర్పరి.)

నేరుపు. దే. ప్ర. నేరుచుఁజేయు. వి. సామర్థ్యము. (రూ. నేర్పు.)

నేరుపుకాఁడు. దే. విణ. నేర్పరి. (రూ. నేర్పుకాఁడు.)

నేరుపులాఁడు. దే, విణ. (నేరుపులు+ఆఁడు.) నేరుపుకాఁడు. "పెనుబొజ్జనిడ్డపల్ విడుచునేరుపులాఁడు." అచ్చ. బాల, కాం.

నేరెడు. దే. వి. నేరేడుయొక్క రూపాంతరము. "ఉ అరయఁగనీయ జంబువనయందనికంబును భూరిసింధుర. స్ఫారధరంబులన్నగము పైఁబడి ప్రయ్యఁగఁద్రసంబుపొం, పారము పొంపవాహనదియై దివిజాద్రిఁ బ్రదక్షిణించియు, స్వైరమరూత్రానియూలము నెగ్గి నియుండు జగత్ప్రకీర్తయై." మార్క. 3, అ.

నేరేడు. దే. వి. జంబువృక్షము.

నేలా. దే. విణ. నెలాయొక్క రూపాంతరము. "మ. కవిఁదీప్త ద్యుతియంద్రు పావకునినేలాయంటమారంద్రువా, రివిధంబుల్ పెనువంకత్రిందిదివియల్ కేరాజనిన్నెన్నకో, నక్రసాఁజావకేల మోరక్రోచుమియద్రాక్షుఁదర్భిఁగాఁడుఁగా, భవనంబుల్ వడిఁజొచ్చు నిర్ఫళిత దీపశ్రేణిదంభంబునన్." చంద్ర,

నేల. దే. వి. 1. భూమి. "సీ. నేలనీరనలంబుగాలినభంబనునేనిటఁ బొడమైనయాశరీరము." మార్క. 3, అ.-2. ప్రదేశము; "క. భక్తకోటులలోన, అంద్రిమ్మరువాక్కర్మవిరవి, చంద్రవిలోచనవిశేషదైవ న్యసిధి." ఉ. హరి. ౨, అ. (ఈ. యుదాహరణమునకు ముందు భాగము త్రోవకడ ప్రాయఁబడియున్నది.)-3. దేశము. "అ. నేల ప్రాద్దిజులఁగిరాలులమానిసిరనో, ద్యమమొనర్చుఁగాక." సం. "దేశ కాలౌతునం ప్రత్యయోద్యమ్య మితిమేమతిః" భార విరా. ౪, అ.

నేలఁగలుపు. దే అ. క్రి. (నేలన్+కలుపు) చంపు.

నేలకడిమి. ద్వ. వి. భూకదంబము.

నేలకలిగొట్టు. దే. వి. భూపాటలి.

నేలకుఁగోలకుఁదెచ్చు. దే. స. క్రి. [illegible] దుమీఁదుచేయు.

నేలగుమ్మడి. దే వి. భూమికూశ్మాండము.

నేలగుమ్ముడు. ద్వ. వి. విదారి. (ఇది ద్వివిధము.-తెల్లనేలగుమ్మడు, నల్లనేలగుమ్ముడు అని. ఇదియె [illegible] నేలగుమ్ముడు.)

నేలగొలిమిడి. దే. వి. గోలోమి.

నేలచూలి. దే. వి సీత, భూమిజ. "ఆ. [illegible]చూలి జెడుగాలిలిద్దుఁ దులోను, గానుగలిగినట్టికడిఁదికొమ్మ, మేక[illegible]ముల ననుప విందియందఱలోన, ననుమఁదుచ్చగడలియువ[illegible]." య. 3, అ.

నేలజెమ్మి. ద్వ. వి. పిన్నజెమ్మి. [illegible]

నేలతంగెడు. దే. వి. చిన్నతంగెడు, అటల్యము.

నేలతాడు. ద్వ. వి. తాళమూలి.

నేలతామర. ద్వ. వి. మెట్టదామర, స్థలపద్మిని.

నేలతాలుపు. దే. వి. 1. పర్వతము, భూధరము; "నేలతాలుపు రాచచూలిగాదిలికొను." అచ్చ, బాల, కాం.-2. రాజు, భూధరుఁడు. "క. నలినపుమానినియనిన్, తలఁపునవిపుడల్ల నేలతాలుపు మిన్నక, చాలుగఁజూచెదవతనిన్. గెలువఁగనీకంటివారి[illegible] మగునే." అచ్చ. యు, కాం. (ఇట్లు పుడమితాలుపు, మనుతాలుపు మొ)

నేలతోఁగిని. ద్వ. వి. భూతులసి.

నేలనమిలి. దే. వి. పక్షివిశేషము. "సీ. నేలనమిల్లపైనేలాగు పొగలవిడిచి యేపునఁబేఁదమరఁచెఁజేసి." దశ. ౧, అ.

నేలనేరేడు. దే. వి. కాకినేరేడు, భూమిజంబూవృక్షము.

నేలపట్టి. దే. వి. 1. అంగారకుఁడు, భౌముఁడు; 2. నరకాసురుఁడు; 3. సీత భూపుత్రి.

నేలపల్లటీ. దే. వి. పారావతవిశేషము.

నేలపొన్న. దే. వి. కొండపొన్న, అంఘ్రిపర్ణి వృక్షము.

నేలమాలె. దే. వి భూమికోవరిచుల్లు. "క. అపాత్రకుండు నేలమాలెనున్నట్టికాలవేది పాలిశింఁజను చెంది." వి త్ర. 3, అ (మొదటిరూపము నేలమాలియ.)

నేలములక. దే. వి వాఁకుడు; వార్తాకీ.

నేలయునిరిక. దే. వి. (నేల+ఉసిరిక.) భూమ్యామలకీ.

నేలరేను. దే వి. భూబదరీ.

నేలఱేఁడు. దే. వి. రాజు, భూపతి, "శా. మనకోదనయన మాటమిథ్యగాక, యుండునప్లాగనొక్క వేదండయాన, దండదీయఁ నిలిచియుద్దండలీల, తెప్పవేయకయన్నేలఱేనిఁజూచె." దశ. ౧, అ.

నేలవేము దే. వి భూనింబము.

నేలవేలుపు. దే. వి. బ్రాహ్మణుఁడు, భూసురుఁడు "ఎ గీ. నేలవేలుపుమేలిటిసేమములకు, నెలవు." య. 3, అ.

నేలసంపెఁగ. దే. వి. భూమిచంపకము.

నేలాఁకు. దే. వి. (నేల+ఆఁకు.) శ్యామవిశేషము (చూ. నేలనమిలి.).

నేవడము. దే వి. నేవళము నకు మొదటిరూపము.

నేవము. వై వి. నెపముయొక్క రూపాంతరము.

నేవళము. దే. వి. మణులు గ్రుచ్చినహారము "సీ. మొలనూలు నొడ్డాణమును నేవళంబుఁ బంజాలదండ ముబన్న సరము మొగప, తీఁగయు." కళా. 2, అ

నేస్తకత్తె. వై. విణ. (నేస్తము+కత్తె) స్నేహితురాలు. (మొదటి రూపము. నేస్తకత్తియ).

నేస్తకాఁడు. వై. విణ. (స్నేహము+కాఁడు) స్నేహితుఁడు. "శే. కటకటీవేఁకటినెఱనేస్తకాఁడు: బోలె, ధృతి యతుఁ బంగఁగదానిమందిరము చేరి." కుమా. ౨, అ.

నేస్తము వై. వి. మైత్రి, చెలిమి, స్నేహము.

నేస్తురాలు. దే. విణ. (నేస్తము+ఆలు.) స్నేహితురాలు.

నేహారము. దే. వి. నేవళముయొక్క రూపాంతరము. "ద్వి. రాజాతతంబులైరాజిలుచుండు, నేహారంబులుగొన్నిరీలాలనమర" హరిశ్చ. ౨, భా. (దీని గ్రంథాంతరమందు ప్రయోగము కనఁబడలేదు.)

నైకభేదము. సం. విణ. (అ. ఆ. అ.) అనేకభేదములుకలది.

నైగనిగ్యము. సం. వి, అ. న. నిగనిగలాడుట.

నైగమము. సం. వి. అ. న. వేదాంతము విణ. పట్టణముది.

నైగముఁడు. సం. వి. అ పుం. 1. నాగరుఁడు; 2. వణిజుఁడు.

నైచికము. సం. వి. అ. న. ఆవుయొక్క శిరఃప్రదేశము.

నైచికి. సం. వి. ఈ. స్త్రీ. దక్కానికారకము, మంచిప్రాయము గలిగి సమృద్ధిగ పాలిచ్చెడియావు.

నైచ్యము. సం. వి. అ. న. (ధర్మ్యాదులచేఁగలుగు)అధమభావము.

నైజము సం. విణ (అ. ఈ. అ) 1. తనది; 2. స్వాభావికము.

నైపథ్యము. సం. వి. అ. న. 1. వస్త్రాద్యలంకారము; 2. నాట్యస్థానము.

నైపుణము. సం. వి. అ. న. నేర్పరితనము. నిపుణత్వము

నైపుణి. సం. వి. ఈ. స్త్రీ.——పై——

నైపుణ్యము. సం. వి. అ న ——పై.——

నైమిత్తికము. సం. విణ (అ ఈ. అ.) నిమిత్తమువలనఁగలిగినది.

నైమేయము. సం. వి. అ. పుం. సరకులమాఱుపు, వినిమయము.

నైయగ్రోధము. సం వి అ. న. మఱ్ఱిపండు.

నైయాయికుఁడు సం వి. అ. పుం న్యాయశాస్త్రము తెలిసినవాఁడు.

ము సం. వి. అ న. అకలేనితనము.

నైరృతి. సం. వి ఇ స్త్రీ. పెద్దమ్మ పు. నైరృతుఁడు.

నైరృతుఁడు సం వి అ పుం. చతుర్థదిక్పాలకుఁడు, మూలకేఁడు

నైర్ఘృణ్యము సం వి అ న. దయలేనిదనము, నిర్ఘృణత్వము

నైశ్చల్యము. సం వి అ. న. నిశ్చలత, నిశ్చలత్వము

నైల్యము. సం వి. అ న నల్లదనము, నీలత్వము.

నైవేద్యము. సం. వి. అ. న నివేదింపఁదగినవస్తువు

నైష్కికుఁడు. సం. వి. అ పుం. టంకశాలాధికారి.

నైష్ఠికుఁడు. సం. విణ (అ ఈ అ.) నిష్ఠగలవాఁడు.

నైష్ఠుర్యము. సం. వి. అ. న. నిష్ఠురత, నిష్ఠురత్వము.

నైసర్గికము. సం. విణ. (అ. ఈ. అ.) స్వాభావికము

నైస్త్రింశికుఁడు. సం. విణ. (అ ఈ అ.) కత్తియాయుధముగాఁ గలవాఁడు.

నైస్పృహ్యము. సం. వి. అ న. ఇచ్ఛలేనితనము, నిస్పృహత, నిస్పృహత్వము.

నొ.

నొంచు. దే. ప్ర. నొవ్వఁజేయు. "ఎ, గీ. ధర్మనందనుండు, నొంచెనికతివిశిఖపంచకమ్మునమ్ము, హీకమురము దవ్వు మెసకమెసఁగ." భార. కర్ణ. ౧, అ.

నొక్కము. దే. వి. పెద్దనగారు, కఠారాప్రాయ.

నొక్కు. దే. స. క్రి. అదుము. వి. 1. అదుముటవలనఁగలిగిన పల్లము; 2. ముడుత. "ప్రతిదిక్కైరవదళ శ్రేణినొక్కుచెందెను." కావ్య. 3, అ.

నొక్కుడు. దే. వి. నొక్కు. "సీ. తలిరుపైఁగెంపులుదాఁచిన ఠంచాన మునిపండ్లనొక్కుల్ల మోముఅలర." యు. ౫, అ.

నొగ. దే. వి. గాఁడిమానికి ఆధారమై బండిలోనగువాని మొదట నుండెడు నిడుపాటిగ్రాను, కాడరము.

నొగులు. దే. అ. క్రి. 1. ఎడలు, దిగులుపడు; "క. మిక్కిలి నగిలిదమయంతీపులుసొగిలిదము." ఉ, హరి. 3, అ.—2. నొచ్చు.

వి. 1. విఱుగుట, 2. నొప్పి. "క. తనువునొగిలించుకొంచును మనమునొగుల్పుటయుహింసమదిఁదలఁచిరి, దనువునొగులుటపుడ తీఱును, మనమునొగులుటమునిఁదనుకరూనదు నర్మి."

నొగులుచు. దే. ప్ర. (నొగులఁజేయు.) 1. ఎదలించు, 2. నొప్పించు. (చూ. నొగుల్చు. ఎదలించుటకు.—"శేరుబది బాణములనొగిల్చె." ఉ, హరి. 8, ఆ.—నొప్పించుటకు.—"భోజ పరుకంటనొగిల్చిన." జై. 2. ఆ,)

నొచ్చిల్లు. దే. వి. బ. చొంగ.

నొచ్చు. దే. అ. క్రి. 1. నొప్పిఁగొందు; (నాకుగాలునొచ్చుచున్నది.)—2. దారిద్ర్యాదులచేబీడనొందు. (వాఁడిప్పుడు మిక్కిలి నొచ్చియున్నాఁడు.)

నొచ్చుకొను. దే. అ. క్రి. పశ్చాత్తాపపడు. (వాఁడు మాటమీఁది చెప్పినవాఁడుగాని అవలదాలనొచ్చుకొన్నాఁడు.)

నొచ్చుకోలు. దే. వి నొచ్చుకొనుట, పశ్చాత్తాపపడుట.

నొడలబొంతి. దే. వి. సంకటము. (అప్ర.)

నొడి. దే. వి. నుడియొక్కరూపాంతరము.

నొడికాఁడు. దే. విశే. మాటలకూరి. "ఇంకిందనుఁగన్న దివ్య నొడికాఁడనికాంతిఁగాని." భార. అశ్వ. 3, ఆ.

నొడికారము. దే వి. నుడికారముయొక్కరూపాంతరము. "వ. కలాపతిరీతినొడికారపుమాటలంబ్రోదిపఱచెను." జై. ౫, ఆ.

నొడికారి. దే. విశే. (నొడికారము+ఇ.) మాటనేర్పుకలవాఁడు. "ఉ. ఇప్పుడు పేరనేఁడునొడికారితనంబునమోహపుర్వుగా. నవ్వులునిత్తురే." ఉ. హరి. ౪, ఆ.

నొడుగు. దే. స. క్రి. వి. నుడుగుయొక్కరూపాంతరము.

నొడుచు. దే. స. క్రి. తప్పులుపట్టు.

నొడుపు. దే. వి. తప్పులుపట్టుట.

నొడువు. దే. స. క్రి. వి. నుడువుయొక్కరూపాంతరము.

నొప్పి. దే. వి. 1. బాధ; 2. ఒప్పమి, అవద. "క. అప్పాండవ మధ్యమునకు, నొప్పిపుట్టఁగవలయుఁ గ్లమగలఁగెన్, దప్పుదు నాకలనీనఖు, నొప్పఁదరిచారించిదయఁగనుంగొనుమునిన." జై. 2, ఆ.

నొప్పిగుంటి దే. విశే. (నొప్పి+కుంటి.) వ్యాధిగ్రస్తుఁడు.

నొల్లు. దే. స. క్రి. ఇష్టములేక త్రోసివేయు. "సీ. త్రగులుకలవంగపెరవల్లరించిరోనోరఁజేతులుగ్రుక్కినొల్లు వాఁడ." నిరో. ౧, ఆ.

నొవ్వి. దే. వి. 1. వేదన: "క. ఎవ్వరులేనిదనొక్కఁడు, నొవ్వం గానడిచెనేనినొప్పిగాఁదియున్, జక్కనిమునరయందగు, నొవ్విగాఁదిగ్గులాడుమత్తమునయునన్." విజ్ఞా. ప్రా, కాం. 2. వ్యాధి. "క. ఎవ్వరునేటికినామెయిఁ, గ్రొవ్విసమాంసంబు గలదు కొనుమాఁదియున్, నొవ్వియునుదీఱినంతట, నవ్వల నారోగ్యము లప్పుగాధివరిన్." పంచ. నా. ౧, ఆ. (నొవ్వు యొక్కరూపాంతరము.)

నొవ్వు. దే. వి. 1. వేదన; "సీ. వాయువంగంబులందు దురావ్య త్తిఁగదిరి; నొవ్వుఁదేర్పులనుఁబుట్టించుఁగ్రొవ్వుచెఱుచు, నందు శిథిలించుఁగ్రముమునందుఁబరఁగి తనువు మ్రానుగఁజేసిశీర్ణుని జేయు." భార. అశ్వ. ౧, ఆ.—2. వ్యాధి. (చూ. నొవ్వి.)

నొసలు. దే. వి. నుదురు, ఫాలము.

నొష్టు. గ్రా. వి. (నొసటి గ్రాసము.)

నో.

నోఁచు. దే. స. క్రి. వ్రతమాచరించు. "మహోగ్రవ్రతనోములు నోఁచుచున్నయయోగ్యకరేట్యనేమముల నల్లమువెన్నతలెం గరంగ." పాండు. ౨, ఆ.

నోఁత. దే. వి. నోఁచుట. "త. వెలిదవిఁగోరుదుండగనునేదుక కైతలనోమునోఁత." శశి. ౪, ఆ.

నోటిబీగము. దే. వి. దేవతాప్రార్థనకై దౌదయందుకట్టుకొనెడు చెక్కు లోహపుకమ్మి.

నోటు. ఆం. వి. చిన్నచీటి, విలువగలకాగితము. (బ్యాంకునోటు, ప్రామిసరీనోటు.)

నోము. దే. స. క్రి. 1 వ్రతముచేయు; "ఉ. మున్నెన్నిలనోమి కాంచిరో సమిద్ధతపఃఫలపారమ్మైనయు, దక్షిన్నయశీలునిన్నుఁగలిదం డ్రులు." రామా. ౨, ఆ.—2. పోఁగొట్టు. వి వ్రతము.

నోయు. దే. అ. క్రి నొచ్చు. "క. నోసినదెందమువగులఁగ." రా. మం, కాం.

నోరు. దే. వి. ముఖద్వారము, వక్త్రము.

నోరుమెంగ. దే. విశే. మూఁగ. "క తన్నుట్టువలికిఁద్రొబ్బఁగ, మిన్నకవదనంబునోరుమెంగయియుండియా, మున్నాడినమాటలఁబిరు, పెన్నఁగనిదికనియుయత.దు పేక్షయొనర్చెన్." శశా. 3, ఆ.

నోరూరు. దే. అ. క్రి. (నోరు+ఊరు.) 1. రుచిగలవస్తువులు తినఁగోరికచేనోటనీళ్లూరు, 2. అపేక్షించు. "సీ. సంపెంగపొద రింటి చక్కఁగోరఁటఁగాంచియుమురంచుమగఁడనోరూరునదియు." పా 3, ఆ.

నోరెత్తు. దే. అ. క్రి. (నోరు+ఎత్తు.) మాటాడయత్నించు.

నోవరి. దే. విశే. (నోవు+అరి.) వ్యాధిగలవాఁడు.

నోవి. దే. వి. నోవుయొక్కరూపాంతరము.

నోవు. దే. వి. నొవ్వుయొక్కరూపాంతరము. "క. కౌరవపాండవు లందె, వ్వారలకుంజాలునోవువచ్చినమేలు, దీర్ఘరమణచిత్తముకని, గ్లారయుమాసికుదుఃఖముగునబ్లైనన్." భార. ఉద్యో. 3, ఆ.

నౌ.

నౌ. దే వి, నవ్వు. (మొదటిరూపము నవ్వు.)

నౌక. సం. వి. ఆ. స్త్రీ. నావ, ఓడ.

నౌకాదండము. సం. వి. అ. పుం. ఓడనడపుగడ.

నౌకు. దే. వి. మొత్తి. "ద్వి. నల్లమల్పుకుఁగ్రిందనౌకదాఁపునను, దల్లనివాల్పుక్కతెగిపట్టరీతిఁ, గనిపించె." పా. ౨, భా. (మొదటి రూపము నవుకు.)

నౌడుకొట్టు. దే. అ. క్రి. మిణుకరించు. (మొదటిరూపము నవు డుకొట్టు. "ద్వి. అనియిట్లుపేవేంద్రుఁడాడినమాట, కనియును వినకట్లు విస్మయంబంది, చ్యవనుఁడూరకయుండె శార్గ్యత్యుండు, నవ్వడుకొట్టెనుతీర్థ్యసమలిఁగళ్యపుఁడు." హరిశ్చ. ౧, భా.)

నౌబతు. హిం. వి. చర్మవాద్యవిశేషము.

నౌరు. దే. విశే. మృదువు. (మొదటిరూపము నవురు.)

న్య.

న్యంకువు. సం వి. ఉ. పుం. 1. జింక; 2. ముని

న్యక్కారము. సం. వి. అ. పుం. తిరస్కారము.

న్యక్కృతి. సం. వి. ఇ. స్త్రీ. న్యక్కారము.

న్యక్షము. సం. విణ. (అ. అ. అ.) 1. అధమము; 2. సమస్తము.

న్యగ్రోధము. సం. వి. అ. పుం. 1. మఱ్ఱి; 2. జమ్మి; 3. బార.

న్యగ్రోధి. సం. వి. ఈ. స్త్రీ. ఎలుకచెవి.

న్యర్బుదము. సం. వి. అ. న. పదియర్బుదముల సంఖ్య. విణ. పదియర్బుదముల సంఖ్యగలది.

న్యస్తము. సం. విణ. (అ. అ. అ.) ఉంచఁబడినది.

న్యా.

న్యాదము. సం. వి. అ. పుం. భోజనము, కుడుపు.

న్యాయము. సం. వి. అ. పుం. 1. తగవు; 2. స్వధర్మమువలన చలింపకుండుట; 3. తర్కశాస్త్రము.

న్యాయ్యము. సం. విణ. (అ. అ. అ.) న్యాయముతోఁగూడినది.

న్యాసము. సం. వి. అ. పుం. 1. ఉంచుట; 2. ఇల్లడ. 3. పాడిక.

న్యు.

న్యుబ్జము. సం. వి. అ. న. కర్మరంగమను త్రానిపండు. పుం. దర్భతోఁజేసిన స్రుక్కు.

న్యుబ్జుఁడు. సం. విణ. (అ. అ. అ.) 1. క్రిందుమొగమువాఁడు; 2. నెవ్వులుచే వంకరైనవాఁడు.

న్యూ.

న్యూనము. సం. విణ. (అ. అ. అ.) 1. తక్కువైనది; 2. నిందింపఁదగినది.

ప.

ప. ఒక యక్షరము.

పంకజము. సం. వి. అ. న. తామర, అసలుఁబుట్టువు.

పంకము. ఉభ. దే. వి. పాలు. "సీ. లేడిపిల్లలకురాలెంతచివ్వం గులుపంకంబులిచ్చుచుఁబంచితిల్లు." వై. ర, అ.—సం. అ. పుం, న. 1. బురద, 2. పాపము.

పంకరుహము. సం వి. అ. న. తామర, అసలుఁబుట్టువు.

పంకా. హిం. వి. పెద్ద విసరుఁగఱ్ఱ.

పంకి. వై. వి. బురద. "చ. పొగదలపాదరాచిలుకపుక్తడిపాపలు తావిదూపపుం, బోగలజనాదిపంకిలెలివుత్యపుఁజప్పదనిండిగిం డియుఁగా, బగదపుఁగోళ్లమందకు అపరోవణపుం గపురంపుఁ జన్నికెం, పుగములజాలవల్లికయుఁ బుష్పఁజమించుకనిలుప్వట ద్దసఁగా." య. ౫, అ.

పంకించు. ఉభ. దే. స. క్రి. పట్టించు. "సీ. కలదు. లేదనుపాటి గారనూనెయిుంకింత పంకించితలచిక్కవాపికుడిచి." వై. ౬, అ "క. చింకపుత్రకలవాతెల, ముంకెనపుఁదెనెకటమూనకపైకై, నింకఁగనిఁకఁగ బలుకుఁ, బంకించుటఁబోలెమోవిఁ బర్వన కూర్పుగా." పాండు. ౨, అ.—వై. అ. క్రి. చలించు. "సీ. బాంధవపితృమాతృభర్తృలెందినవాఁడు కిల్బిషంబులకుఁబంకించువాఁడు," వై. 3, అ.

పంకిలము. సం. విణ. (అ. అ. అ.) బురదగలది. (దేశము.)

పంకెన. దే. వి. తడి, పదను. "సీ. పావటయుడినూనె పంకెనతో నున్నగా దువ్వనెఱులుగ్గ్లెంటునైది." హంస. ౨, అ.

పంకేజము. సం. వి. అ. న. పంకజముయొక్క రూపాంతరము.

పంకేరుహము. సం. వి. అ. న. పంకరుహముయొక్క రూపాంతరము.

పంగ. వై. వి ఎడముగాదాఁగినకాళ్లు*. "క. పొడచెదరిఊదిచలిచిన, యుదిక్కలోవాల్లురెండు కొలిచియుఁబంగల్, వెదలినకొమ్ముల బరువున, నడుగిడఁగాలేకపులిబియందుఁబడువ్వల్." పా. ౪, అ

పంగటి. వై. విణ. ఎడముగలది. (పంగటికాళ్లు.)

పంగటించు. వై. స. క్రి. ఎడముగాదాఁచు.

పంగటికాళ్లవాఁడు. దే. వి. దొడ్డికాళ్లవాఁడు, ప్రగతజానుకుఁడు.

పంగనామము. దే. వి. నడుమ ఎడముగలుగపంగపరితీర్చిన తిరుమణి. (ఎడములేకతీర్చిన తిరుమణియేకనామము.)

పంగము. వై. వి. దేవబ్రాహ్మణవృత్తులచేత దొరతనమువారు తీసెడు చతుర్థాంశమైన కప్పము.

పంగిడి. దే. వి ఓటము. (చూ.) అవపాతము

పంగు దే. వి. భయము.

పంగువు. సం. వి. ఉ. పుం. శని. విణ. ఊఁతఁబోయిన కాలుగలవాఁడు.

పంగెన. దే. వి (చూ.) పంగిడి.

పంచకము. సం. వి. అ. న. యుద్ధభూమి. వి. అయిదు

పంచగవ్యము. సం. వి. అ. న. అయిదువిధములైన గోసంబంధ వస్తువులు. (అవి ఆవుపేడ, పంచితము, పాలు, పెరుఁగు, నెయ్యి.)

పంచగూఢము. సం. వి. అ. పుం. తాఁబేలు. (ఇట్లు పంచగుప్తము.)

పంచజనుఁడు. సం వి. అ. పుం, మనుష్యుఁడు, మానిసి.

పంచత్వము. సం. వి. అ. న. 1. చావు, 2. పంచభావము.

పంచదశి. సం. వి. ఈ. స్త్రీ. 1. అమావాస్య; 2. పున్నమ.

పంచనఖము. సం వి. అ. పుం. పులి, వ్యాఘ్రము.

పంచనఖి. సం. వి. ఈ స్త్రీ. ఉడుము.

పంచపాత్రము. సం. వి. అ న. పంచపాత్రముల సమాహారము. (వాడుకయందు లోహపాత్రవిశేషము.)

పంచభద్రము. సం. వి. అ. పుం. అయిదుచోట్లమంచిమచ్చలుగల గుఱ్ఱము.

పంచమంగళము. సం. వి. అ. పుం. స్తనశిరస్కంధచూళికా వక్షోమధ్యములయందు మంచిమచ్చలుగల గజము.

పంచమము. సం. వి. అ. పుం. 1. కోయిల, 2. రాగవిశేషము; 3. ఒక. స్వరము. (చూ. స్వరము.) విణ. 1. అయిదవది; 2. ఇంపైనది.

పంచమి. సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షమునందు అయిదవతిథి; 2. ద్రౌపది.

పంచముఁడు. సం. వి. అ. పుం. మాలవాఁడు. విణ. [illegible]

పంచలక్షణము. సం. వి. అ. న. పురాణము. (పంచలక్షణములు.—సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరిత్రము.)

పంచవట్టె. వై. గ్రా. వి. అయిదువట్టెలు: "సీ. కన్నువ్వువిధుం వక్త్రముమజ్జనపులిందిపంచపాయకుమేను పంచవట్టె." రుక్మి. ౫, అ.

పంచవన్నియ. వై. గ్రా. వి. పంచవన్నె. "సీ. పంచవన్నియ కోడెత్రిశరవారామునివెలిదిచ్చుటకంటజాటినాఁడు." శ్రీ. ౧, అ.

పంచవన్నె. వై. గ్రా. వి. అయిదువర్ణములు.

పంచశరుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

పంచశాఖము. సం. వి. అ. పుం. చెయ్యి, కరము.

పంచసారము. సం. వి. అ. పుం. పంచదార.

పంచాంగము. సం. వి. అ. న. తిథివారనక్షత్రయోగకరణములను తెలియఁజేసెడు జ్యోతిషగ్రంథభాగము. పుం. 1. కూర్మము, 2. అశ్వవిశేషము, 3. ప్రణామవిశేషము.

పంచాంగులము. సం. వి. అ. పుం. ఆముదపుఁజెట్టు.

పంచాణుఁడు. సం. వి. అ. పుం శిల్పి.

పంచాననుఁడు. సం. వి. అ. పుం శివుఁడు, అయిదుమోములవేలుపు. (ఇట్లు పంచాస్యుఁడు, పంచముఖుఁడు మొ.)

పంచాయతి. సం. వి. ఇ. స్త్రీ. న్యాయముతీర్చుటకై మధ్యస్థముగా నేర్పడిన అయిదుగురికూటమి.

పంచాలి. సం. వి. ఈ. స్త్రీ. గీతవిశేషము, పంకేశము.

పంచాస్యము. సం. వి. అ పుం. సింహము, తెలినోటిమెకము. (ఇట్లు పంచాననము, పంచముఖము మొ.)

పంచితము. దే. వి. గోమూత్రము.

పంచితిల్లు. దే. అ. క్రి. గోవుమూత్రమువిడుచు. (రూ. పంచితిలు.) (చూ. సెమర్చు.)

పంచివేఁత. దే. వి. ఒక్కొక్కఁడింతింతయుయ్యవలసినదని భాగములువేసికొనుట, చందా.

పంచె. దే. వి. 1. వడుచువాఁడును, వడుచుదియును కట్టుకొనెడు చిన్నవస్త్రము, 2. అంగవస్త్రము. (మొదటిరూపము పంచియ.)

పంచే. వై. వి. 1. గృహాదిపార్శ్వప్రదేశము; "క. వికలగతినున్న రాక్షసు, లాకనొకనిమొగంబుఁగానకూరకదనిరం, తరుదరుణకిరణకిరణము, లకుఁబడమటికొండపంచలంబడవలసెగా." ఉ, హరి. ౪, అ.—2. పంచేపాళ*. విణ. అధికము*. (చూ. పంచేకరపాటులు.)

పంచేకము. యు. వి. ది. అశ్వముయొక్క పశ్చాత్ప్రదేశము. "ఎ, గీ. పంచకముతోడ్తమిరివిద్యాపరిధవిల్ల." పా. ౧, అ.—వై. అయిదుకూరములు*.

పంచేకరపాటులు. ద్వ. వి. బ. (పంచే కరము+పాటులు.) అత్యధికదుఃఖములు. "వ. అప్పుడుహారివిరించులు నక్తంచరులచేతఁ బంచకరపాట్లుపడియుంతకరణంబులంటతించి." శ్రీ. ౪, అ. "పంచకరపాట్లుపడితన్నుఁజెంది." కాశీ. ౪, అ.

పంచేదార. వై వి. శర్కర.

పంచేపాళ. ద్వ. వి. ఇంటిప్రక్కపంచికట్టినకట్టడము.

పంచేబంగాళేము. వై. విణ. దూరము. "సీ. ప్రబలాంధకారధారాద్భుతావటలంబుపంచబంగాళమైపాటిపోవ." కాశీ. ౧, అ.

పంచోణము. వై. వి. శిల్పము*. (చూ. పంచోణంబువాఁడు.)

పంచోణంబువాఁడు. ద్వ. వి. శిల్పి. "వ. అచ్చటిపంచాణంబువారువిసునట్టుగా నప్పటప్పటికినాగిపట్టణప్రసిద్ధబుద్ధాయతనంబు కన్నపోయెనని వలుకుచుండ." పర. ౫, అ. (రూ. పంచోణమువాఁడు, పంచోణపువాఁడు, పంచోణంపువాఁడు.)

పంచోది. ద్వ. వి. (పంచే+అది.) 1. పంచే; 2. పంచేపాళ. "సీ పంచాదియరుఁగుపైఁబంచాస్త్రశాణమూకులమూనసుండగుచునుండె." పర. 3, అ. (చూ. పడాది.)

పంచోరము. వై. వి. 1. వ్యాపనము; 2. అతిశయము*. (చూ. పంచోరించే.)

పంచోరించే. వై. అ. క్రి. 1. వ్యాపించు, "వ. కమలకోరకకనకకలశకరికుంభప్రముఖంబులగునప్రమాద్రవ్యంబులక్రొవ్వడంచి పంచారించిపిక్కటిల్లి." పాండు. 3, అ.—2, అతిశయించు* "నగడ. పంచారించిశైవల్యశుభ్రప్రచయంబులకునుఖనిమణికిగ్గి." కాశీ. ౬, అ.

పంచు. దే. స. క్రి. 1. ఆజ్ఞాపించు, "వ. తనశిష్యులైనపైలజైమినిపాయనసుమంతవైమినులం బంచిక్రమంబునఁజతుర్వేదసూత్రంబులఁజేయించివేదవ్యాసుండై." భార. ఆది. ౧, అ.—2. పుచ్చు. "ఈతనిం బంచితిసైన్యయుక్తునిగ." భార. శాం. ౨, అ. (పనుచుయొక్క రూపాంతరము. చూ. పనుచు.)—3. భాగించు.

పంజరము. సం వి. అ. న. 1. పంజరము; 2. గత్రమెన. పుం. 1. శరీరము; 2 శరీరముయొక్క యెముకలగూడు.

పంజి. దే వి. కప్పము, కరము.

పంజె. వై వి. సారంగి*. (మొదటిరూపము పంజియ)

పంజె. వై. వి. అడవి*. "గీ. కొండలకునన్నలిడుభంగిఁగోపులాంగి, వయ్యెదమొరంగిచనదోయిఁబంజెఁదార్చె." రామా. ౪, అ. (ఇది విచార్యము.)

పంజెన. దే. వి. నిగనిగమైనది (అప్ర.)

పంజెరము. వై. వి. పక్షినిపెట్టి పెంచెడుగూఁడు. "పంజరంపుచిలుకాయను." అచ్చ. అ, కాం.

పంజెళము. వై. వి. (చూ.) పంచాలి. "శే. పాడిమెచ్చించెనాకయింతిపంజళమున." కాశీ. ౬, అ.

పంజోయి. దే. వి. ఒకదివియుదివటీ. "జగతిజ్యోతులుగాగడాలు

పంజో. దే. వి. 1. దివటీ, (చూ. సేవా.) 2. ఒకదివియుదివటీ; "దివటీయుఁదిరవ్విశలుం బంజాల్ మహాజ్యోతులుగా." హంస. 3, అ.—3. విడవలిలోనగువానికట్ల, (చూ. కల్లి.)—4. విడవలిలోనగువానికంట. "సీ పంజాజాడలనేనువడవిరోషించఁగల్గెఁబంజాజాడలనేగువడవియిరట." రామా. ౫, అ.

పంజోలకమ్మలు. దే. వి. బ. రత్నములుచెక్కినకమ్మలు. "ఉ. బంగరుకట్టుచెక్కులనుబంజాలకమ్మలడాలుచిందడ్రొక్కంగ." ఉ, రా. 3, అ.

పంట. దే. వి. 1. పండుట; 2. కృషి; 3. ఫలము. (చూ. పెరుఁగు మొదటియర్థము నుదాహరణము.)

పంటకాఁపు. దే. వి. 1. పంటచేయించువాఁడు, కృషీవలుఁడు; 2. రెడ్లలో ఒకతెగవాఁడు.

పంటరెడ్లు. దే. వి. బ. రెడ్లలో ఒకతెగవారు

పంటవలంతి. దే. వి. భూమి. "సీ. కాపులసొత్రితకె బరగు పంటవలంతికొయ్యలినిదుద కస్తూరిబొట్టు." పా. ౧, ఆ. (ఇట్లు పంటచెలి, పంటపొలంతి మొ.)

పంటసాల. ద్వ. వి. 1. ఉగ్రాణము; 2. కణజము.

పంటి. దే, వి. పనంటియొక్క రూపాంతరము. "సీ. వీటినీటికటం చుంబాటిపంటెత్తు పలుమాఱుదిరుగునిబ్బరముతోడ." శాంఖ. ౧, ఆ.

పంటించు. దే. అ. క్రి. 1. జోకుచేయు; "శా. మింటన్ ప్రోడి ప్రోంకతాలిమినితో మొండ్రింపమున్నిత్రునా, యింటంబెట్టెదనం చుంగంపుండుకొడిగా హింపించెనీయన్నలన్, గంటంగూరుకుదేడు నీయుదయ మీరాజానుల్ చెప్పంగా, బంటింపం దెదురేగుదెంచు వడినీపైనేడునన్నద్ధుండై." భాగ. ౧౦, స్క-౦. పూ.—2. వడం బడు. "అలంతనూర్పువలపుల్ పొలంగంబంటింపంగా." భాగ. ౪, అ

పంటె. దే. వి. పాలివాండు నూలుచుట్టెడు సాధనవిశేషము (మొదటిసూపము పంటియ. దీనినే పంటెకళ్లు, పంటెకోల అందురు.)

పంట్ర. దే. వి. చిల్లులుగల అలుంగులు మూడునాలుగుగలకఱ్ఱ. (దీనినేపంట్రకోల అందురు. "శే. కంపసొడుగీడ్చిపట్లేదుకానం జన్న, తెరువెఱుంగుచునొకంటేగిపరుపుగ్రన్న. సైడియడంగియుండం గాంచి పటపముంగ్లు, గాలింగదలుటగనిపంట్రకోలంబొడిచె" హంస. ౪, ఆ.)

పంట్రించు. దే. స. క్రి. పంట్రకోలంబొడుచు.

పండ. సం. వి. అ. స్త్రీ. యథార్థమునెఱింగెడుబుద్ధి.

పండావారు. వి. దే. బ. జగన్నాథాదిదేశములందుండుజనులు.

పండితుండు. సం. వి. అ. పుం. చదువరి.

పండు. దే. అ. క్రి. 1 ఫలించు; 2. శయనించు. "శే. స్నాన మొనరించునప్పుడుంపనుసేయు, నపుడుంగరపాత్రమునభిక్ష యడుగునపుడుం, బండునప్పుడు శాంతనైపండుమనను, లీద గలిచినబారెయుద్భిక్షుననెను." పంచ. తం. ౧, అ. — ౩. ఫలము. విశ. పండినది. (పండుటాకు మొ.)

పండుండు. సం. వి. అ. పుం. నపుంసకుండు, పేడి.

పండుకొను. దే. అ. క్రి. శయనించు (స్వార్థమునకొను.)

పండుగ. దే. వి. 1. ఉత్సవము; "ద్వి. పొలికానిజపద్వసంబునం గన్నపండు, గలుసేయువానిచక్కందనంబెక్కు." విష్ణు. పూ. 3, అ.—2. సంక్రాంతిలోనగునది.

పండుగు. దే. వి. పండుగయొక్క రూపాంతరము. (ఇది దండుగు వంటిది.)

పండుచేప. దే. వి. మత్స్యవిశేషము.

పండువ. దే. వి. పండుగయొక్క రూపాంతరము.

పండువు. దే. వి. పండుగుయొక్క రూపాంతరము. (చూ. దండుగు.)

పండువెన్నెల. ద్వ. వి. పూర్ణచంద్రిక.

పండేరము. సై. వి. భక్ష్యము: "ఉ. చేరిస్వపాలుంజిప్పలముచేరి సంజక్కరలుప్పతిల్లుపం, జేరములారగించుచుపటింపండొడంగ మహోత్సుండింపుచుర్." హా, ౧, ఆ.

పండ్రెండు. ద్వ. స (పది+రెండు.) ద్వాదశసంఖ్య. (చూ. పండ్రాటము.)

పండ్లమాను. దే. వి. చేలలో పైరులోనిగాదములపోవునట్లు దున్నెడు సాధనవిశేషము.

పంతకాండు. ద్వ. విశ. (పంతము+కాండు.) 1. పోటిచేయువాండు; 2. ప్రతిజ్ఞకలవాండు; 3. పౌరుషముకలవాండు.

పసను. దే. వి. ఎఱుపుమించినపచ్చపువన్నె. (చూ. పసుపు.) విశే. 1. ఎఱుపుమించినపచ్చపువన్నెగలది; 2. బాగు. "ద్వి. పసదృపనిమ్ములగిరిశ్రేణుమపేరఁ,బసనుగానిర్మించెఁబట్టణంబొకటి." రా. బాల, కాం. "ద్వి. వాఁడీలకముచ్చె, మఁగలకెప్పించిముందుఁ బోయించి, పసనుగానొనరింపుప్రాణదానంబు." పారిజా. ౨, ఆ. (విశేషణముగులో కదవటి యుత్పత్తులను ఉదాహరించెడి.— ఎఱుపుమించినపచ్చపువన్నెకలదియనుట. "పసని ప్రపాపసి." కళా.3, ఆ —బాగైనదనుటకు.—"పసనిచేలవ." శాఁగ. 3, శుం.)

పసపస. దే. వి. వాసనయొక్కముకము.

పసరము. వై. వి గోమహిషాదిజాతి*.

పసరించే. వై. అ. క్రి. వ్యాపించే. "శ. అనమువిరక్తులయందుం, బసరింపుదురేలాకొకథలఁగొందఱుబా, రసమాత్మఁదాఁకఁడు దగ్గఁగఁ, గుమామాత్రుసకెత్తరిదుతగుదుమాహింపన్." శివ. ౫, ౨, ఆ.

పసరు. యు. దే. వి. 1. అంకురము; "శే. తరుణశైవాలజాలజపత్త్రములు వోదిరి, మరకతచ్ఛాయఁ బొల్పుఁబచ్చరిభూములను, కోటబంగారుగాఁ జేయుఁగాక నుమున్న, త్రస్థపడి దినమంటాక పసరసంగ." అము. ౨, ఆ.—2. ఆకుపచ్చని. "మ. పసరొందెడు దరి రాజిలఁగ మరకతప్రశస్య గ్రావాగ్రద్యుతిఁగ." ఉ, రా. ౬, ఆ.—విశే. ఆకుపచ్చనిది. వై. వి. వ్యాధివసము. "ఒకింతబుద్ధిలోఁ బసరిడి చూడుము." (ఇక్కడ పసరిడి అనఁగా ఆలోచించియనుట.) పారి. ౪. ౫, ఆ.

పసరుగాయ. దే. వి. (పసరు+కాయ.) ముదిరినపిందె. (చూ. కసిగాయ.)

పసరుమొగ్గ. దవ్. వి. లేఁతమొగ్గ, జాలకము.

పసలము. వై. వి. పసరముయొక్క రూపాంతరము.

పసాదము. వై. వి. వంటకము, అన్నము. "క. జాకుఁ ద్రియముయ్యెడుము, బంతిఁ బసాదముఁ గొనఁగా." భో. 3, ఆ.

పసాపడు. వై. స. క్రి. (పసాదము+పడు.) భుజించు. "క. తడయక తేఁడదిగొనితన, పచేఁతుకలకుఁ బంచియిడినఁ జాలొప్ప లపా, వడి పుష్పజుంగుఁ బోఁడులు, కడుపులతో నండి రెలమి గడలుకొనంగన్." అచ్చ. బాల, కాం.

పసారము. వై. వి. అంగడి*. "క. అప్పురవీథిని జనుచోఁ, గప్పరముజవాదియగు రుఁగస్తురియును దెసన్, గప్పలుగనించియమ్మెడు, గొప్పపసారములుగాంచె గురుఁడొకచోటన్." రాజ. ౨, ఆ.

పసారు. వై. వి. పసరముయొక్క రూపాంతరము. "ఎ. గీ. తేకులా కొమ్ము దేవుఁగు బారులావ, సారులా చొక్కటపు రాదదారులాగ, టారులాతిరులాగొనబారుసౌర, ప్రోలి యెయ్యెడ మేలికి బొంగడసరిది." అచ్చ. బాల, కాం.

పసి. యు. దే. వి. పశ్వాదులమీఁదిగాలి. "వ. కొనపోఁగిపోగలైమిం గిసమోరలంబో నిమోరలు పారిపారెకు నెత్తి బయలు పసివట్టుచు." (దీనికి వెనుకటి పద్యములు. "క. జాగిలములు మొఱగడములు, పోఁగలపి చాపముగ్గురగలిసందా, జాగిలముచెదిరెఁబందుల, కైగోధాదికముగాలిఁ దరెని తరముగ్." "శే. మున్ను జాగిలములఁ గూడి చన్న యట్టి, యుడుపకుక్కలు కుందేళ్లనుందురుపుల, నడుముల గ్రహింప బుట్టలకడలఁ బోదల, గిరుల నరియలఁ బసిఁ బట్టితిరుగుచోట.") పాస్. ౪, ఆ. (ఆదిపదము చేతఁ బువ్వుమీఁదిగాలియనుపర్థము. "చ. కుసుమపుగుత్తి దాచి యొక కోమలి దగ్గఱ కోయఁ బోయినన్, పసిపడినందు నున్న మధుపంబులు వచ్చి ముఖంబు తావికిన్, ముసరఁగఁ జోపి చోపి వెను మ్రోఁతలతో వదిపట్ట మైపవెక్కడవసి పాఱు తెంచెఁ జెలికత్తె యులిద్దఱు సూచి నవ్వఁగన్." భో. 3, ఆ.)—విశే. లేఁత. (పసిబిడ్డ మొ.)—వై. వి. 1. గోగణము; "క. వానిదిభవమునవలి, క్రీడనమొనరించియిట్లు శ్రీదులఁదలఁచెదా, వాణుపసినొసఁగ కూరక, ప్రాణత్రాణంబు నీకుఁ బడయఁగవశమే." పారి. ౪. ౫, ఆ.—2. బ. గోవులు. "పరుపుపాలనున్న విభాణువిపసులు." పారి. ౪. ౫, ఆ.

పసిఁడి. దే. వి. 1. బంగారు; "క. మండూకముకరకచ్ఛప, గండూపదములికుళీకలహంసకాగ, రండపలుములవెండిఁ బసిఁడిని గాబించిగంగఁ బదుపుదురుత్త్రతుల్." కాశీ. ౫, ఆ.—2. ధనము. "ఎ. గీ. చతురచతురవిలాసాంగసాధనముల బసిఁడి దానిచ్చినట్టి యప్పుడే లిమజెఁ, బతికిఁ గైదుపులందిచ్చె తలివిధమున, నిటువలెత్తురు మజివారువిరుబు పురిని." అము. ౨, ఆ.

పసిఁడికంటి. దే. వి. పైఁడికంటియొక్క రూపాంతరము.

పసిఁడికాయ. దే. వి. పొత్తినూలికాయ. "ఆ. కైటభారి భజనగలిగియుండనివాఁడు, గాలిలోనఁ బండికడలుకనము, కయలజాతివదముఁ గననివాని బ్రతుకు, పసిఁడికాయలోని ప్రత్తిబ్రతుకు." భాగ. ౨, స్కం.

పసిఁడిపురుగు. దవ్. వి. పొత్తినూలికాయపురుగు. "క. పొత్తిదీర గొనిపసిఁడిపురుగగు." కూర్మ. ౨, ఆ.

పసిఁడితేఁడు. దే. వి. పైఁడితేఁడుయొక్క రూపాంతరము.

పసిక. దే వి. పస. "సీ. వెగ్గలంబైపేర్చు వీరంబునకుఁగల పసిక యెల్ల వహించు వడపెనవఁగ." లక్ష్మి. ౨, ఆ. (సాధ్వర్థమున ఇక. ఆరముఱికవంటిది.)

పసిగాపు. దవ్. వి. (పసి+కాపు.) గోపకుఁడు. "అపసిగాపు భోవవయసాకి." పాండు. ౨, ఆ.

పసిగొను. దే. అ. క్రి. (పసి+కొను) గాలిపట్టు. (చూ. అంటె.)

పసితిండి. దవ్ వి. పులి, వ్యాఘ్రము. "సీ. పసితిండిమెకపులే బాలెంత లాఁకొన్న లంకకూనలకుఁ బాల్సేఁపియెయెనఁగు." అచ్చ. బాల, కాం.

పసిపాప. దే. వి. లేఁతబిడ్డ విశే. మిక్కిలి లేఁతయైనది. "క. పసిపాపయందకొనలును, మునమునకు నియురులుఁ గలపిమపములరించెన్, దిశలు నభిగడలగుంటన్, విశరంబులశరులు త్రెలవిడిచి విధంగిన్." వై. ౫, ఆ.

పసిమి. దే. వి. 1. ఆకుపచ్చ, "సీ. పసిమిపోసెండినకకవులకట్ల యుఁబోలె నరేంద్రులు పరుస్థిరముపలన." కళా. 3, ఆ.—2 ఎఱుపుమించిన పసుపువన్నె; "సీ. బంగారుపసిమించుపసని పుప్పొడిజేఁథఁ జూపట్టుపాపలబాగము తోడ." కళా. 3, ఆ.—3. గోరోజనపువన్నె. "సీ. బాలారుణ ప్రభ పసిమి సూడ్పి బంగి నిండుకెంజాయల ద్రిండుకట్టి." పారి. ౪. 2, ఆ. (వృత్తియందు పాల్లుపదముచో అంత్యవర్ణమునకు వికల్పంబుగ లోపంబగు, (పసిమిడి మొ.) "మ. సరిగం చుంబసిపట్టునగ్గడి కపుల్ నయ్యాలపుల్ గవ్వలన్, దమగుణులాం దిరి సౌఖ్యమఁపవ." చంద్ర.)

పసిమిడి. దే. విశే. (పసిమి+మిడి.) పసిమిగలది. (చూ. గింటెము.) (ఇది చలిమిడిలోనగువానివంటిది.)

పసిరిక. దే. వి. (పసరు+ఇక.) పసరువన్నె. విశే. పసరువన్నెకలది (సాధ్వర్థమున ఇక. సంధివర్ణవికారము.)

పసిరికపాము. దే. వి. పచ్చపాము.

పసిరికపిట్ట. దవ్. వి. పచ్చపిట్ట, హారీతము.

పసిరికమొగ్గ. దవ్. వి. పసరుమొగ్గ.

పసుపాడు. దవ్. అ. క్రి. (పసుపు+ఆడు.) పసుపుపూసికొని జలకమాడు. "అనవలాయులంతిపసుపాడిదుకూలములు దాల్చి." అము. ౫, ఆ.

పసుపు. వై. వి. 1. హరిద్ర; (దీనిభేదములు.—కస్తూరిపసుపు, కూరపసుపు, కూనిపసుపు.) 2. హరిద్రావర్ణము. విశే. హరిద్రావర్ణముకలది.

పసుపుఁబిట్ట. వై. వి. (పసుపు+పిట్ట.) పసిరికపిట్ట.

పసుపుముద్ద. దవ్. వి.——వై.——(చూ. గోర.)

పసుపుమొల్ల. వై. వి. పచ్చపూమొల్ల, హేమపుష్పిక.

పసులపోలిగాఁడు. దవ్. వి. (చూ.) పిట్రింత.

పసులవాఁడు. దవ్. వి. (పసులు+వాఁడు.) గొల్లవాఁడు. "క. నలిభగదత్తుఁడు దుపులు, వెలుచ పసులవానియట్ల విలసిల్లెన, బ్బలమునెసుగ." భార. ద్రో. ౧, ఆ.

పస్తాయించు. దే. అ. క్రి. పశ్చాత్తపించు.

పస్తు. వై. వి. ఉపవాసము, ఉపాసము, నిత్రా.

పస్సె. దే. వి. పాటలవర్ణము. విణ. పాటలవర్ణముకలది.

పళపళ. దే. వి. ప్రకాశించుటయందగు ననుకరణము.

పళ్యము. వై. వి పళ్లెముయొక్క రూపాంతరము. (భోజనపాత్రము నకు. – "ఉ. అంబుజబాంధవాన్వయనృపాగ్రణిలోకమునేడు మూర్ఖపా, కంబునవాయితంబయినకళ్లెము భోజనశాలలో నటు, ర్కంబడివారువాసవదళాక్షులు." కాశి. ౫, ఆ.)

పళ్లెము. వై. వి. 1. భోజనపాత్రము; (చూ. ఒడిన) 2. తాంబా ళము. "చ. ఘనతరరత్నదీపకళికాళితమానమనోహరంబులై, తన రుసివాళిపళ్లెములుతామరపాళ్లలో నంగ" భాను. ౪, ఆ.

పళ్లేము. వై వి. 1. భోజనపాత్రము, "సీ. లేమవీథికిపళ్లెరమునం గుడుకుడు విభికిపాలంబుమూ వీటలేదు" ఏక. 3. ఆ.–2. తాం బాళము. "దండకము. భయంకరదిదేదిషమూపల్లరుం దొంతమున్ ద్రుళ్లుంబ్రల్లదంబాడిః కాళ్లెంబుదిత్తిచిత్రంబుగాంచుద్భిరుకుర్రః రాధివర్తించి." పా. 3, ఆ.

పా.

పాంచజన్యము. సం వి. అ. పుం. విష్ణువుయొక్క శంఖము. డు. అగ్ని.

పాంచాలము. ం వి. అ. పుం. దేశవిశేషము.

పాంచాలి. సం. వి. ఈ. స్త్రీ. 1. ద్రౌపది, 2. బొమ్మ.

పాంచాలిక. సం. వి. అ. స్త్రీ వస్త్రదంతకాష్ఠాదులచేఁజేయ బడిన నరమృగాదిరూపము, బొమ్మ.

పాంచాలుఁడు. సం. వి. అ. పుం. ఒకజాతిపురుషుఁడు. (చూ. పురుషుడు.) విణ. పాంచాలదేశమునందు పుట్టినవాఁడు.

పాంజేబులు. వై వి. బ. కాలిక్రిందించు గొలుసులు.

పాండరము. సం. వి. అ. పుం. తెలుపు. విణ. తెల్లనిది.

పాంషపబీడు. మి. గ్రా. వి. బహుకాలమునుండి దున్నని బీటినేల.

పాండితి. సం. వి. ఈ స్త్రీ పాండిత్యము.

పాండిత్యము. సం. వి. అ. న. పండితభావము.

పాండిమ. సం. వి. న్. పుం. తెలుపు. (చూ. పాండిమము)

పాండీఁడు. వై. వి. పాండ్యదేశపురాజు.

పాండుకంబళి. సం. వి. న్. పుం. తెల్లకంబళిచేత కప్పఁబడిన రథము. విణ. తెల్లకంబళిగలది.

పాండురము. సం వి అ. న. తెల్లపులుము. పుం. 1. తెలుపు; 2. తెలుపుమించినవన్నెగలది. విణ. 1. తెల్లనిది, 2. తెలుపుమించిన వన్నెగలది.

పాండువు. సం. వి ఉ. పుం. 1. ఒకరోగము; 2. పేరీఁడు; 3. తెలుపు; 4. తెలుపుమించినవన్నెగల. డు. ఒకరాజు. విణ. 1. తెల్లనిది, 2. తెలుపుమించిన వన్నెగలది

పాండ్యము. సం. వి. అ. పుం. ఒకదేశము.

పాంథుఁడు. సం. వి. అ. పుం. పథికుఁడు, తెరువరి.

పాంశువు సం. వి. ఉ. పుం. 1. దుమ్ము; 2. ఎరువు.

పాంసనుఁడు. సం. విణ. (అ. ఆ. అ), దూషకుఁడు.

పాంసుల. సం. వి. అ. స్త్రీ. 1. అంకులాలు; 2. భూమి.

పాంసువు. సం. వి ఉ. పుం. ధూళి, దుమ్ము.

పాఁకుడు. దే. వి. పండ్లపాఁచిలోఁగనునది (ప్రాఁచియనుదానియొక్క రూపాంతరము.)

పాంగెము. వై. వి. సంబంధము*. "కాలము పాఁగెమునసప్పెలను ది డినినిల్పి." య. ౨, ఆ.

పాఁచి. వై. వి. 1. పళ్లముగలది*; (చూ. తెట్టు.) 2 నీటియందు కలిగెడు పచ్చనినాచు*; 3. నీటియందుకలిగెడు పచ్చనినాఁచు, శైవాలము*. విణ. ప్రాఁచి (పాఁచిపో.) (చూ. ప్రాఁచి)

పాఁచితీఁగె. వై. వి. మడుగవిశ్రాంతఁజేయు నొకానొకతీఁగె; బదర.

పాఁజేబులు. దే. వి. బ. గజ్జెగొలుసు.

పాఁడి. దే. వి. క్షీరము. "ఎ, గీ. పాఁడిసేఁపెయున్నపాలధరితం బులై, తెరువసంబులొప్పె." భార అది ౫, ఆ. "ఎ, గీ. ప్రణ వమునశ్రీపుత్తేఁగూడిపాఁడిఁబిదుకు, నవసమునలకుగాయత్రియ నెనునరధి." కాశి. 3, ఆ.

పాఁత. వై. వి. 1. వస్త్రము, "మాసినపాఁతగట్టి." వి, పు. 3, ఆ – 2. జీర్ణవస్త్రము*. (చూ. ప్రాఁత.) విణ. బహుదినములనాఁటిది. (పాఁతచిం) (ప్రాఁతయొక్కరూపాంతరము)

పాఁతగిల్లు. వై. అ. క్రి పాఁతదగు, (చూ. పాఁతగిలు.) (ప్రాఁతగిల్లుయొక్కరూపాంతరము)

పాఁతఱ. దే. వి. (పాఁతు+అఱ.) 1. ధాన్యముంచుటకైనేలత్ర వ్వినపల్లము; 2 నిధి. "తే తనకుదొప్పిదిపాఁతఱలర్థములగలద, టంచుమఱికలతేఁడ్చిగరిష్ఠముగాని." రసి ౧, ఆ.

పాఁతు. దే. స క్రి. పూడుచు. వి. భూమిలోనగువానిలోపాదిక నట్టివస్తువులోనగువాని యధోభాగము. "సీ. మఱియును దన్నేరు గిరి లక్ష్మియూజనోన్నగముకునుండియూనడిమినరము, విది, మైం.ది యాటువేయయోజనములు నటి యపాఁతునైయలిగొల్లు." సం. "మూలేపాదికనహస్రయోజనవితస్తావతాంతర్భూమ్యాంప్రవిష్టః" భాగ. ౫, స్కం. ౨, ఆ. 'ధృతిపాఁతగల." భాం. విరా. ౨, ఆ. "తాలిమిపాఁతెడలి." విప్ర. ౮, ఆ.

పాఁపజెగము. దప్. వి (పాము+జగము.) నాగలోకము.

పాఁపజెన్నిగట్టు. దప్. వి. (పాము+జెన్నిగట్టు.) వినాయ కుఁడు.

పాఁపతూపు. దే. వి. (పాము+తూపు.) నాగాస్త్రము. "అప్పాఁ పతూపుయంబుగ్రముగాఁగబట్టదరి." భార. కర్ణ. 3, ఆ.

పాఁపమీను. దప్ వి. (పాము+మీను) ఒకజాతి అఁడుచేఁప, శృంగి.

పాఁపమేపరి. దే. వి. (పాము+మేపరి.) 1. గరుత్మంతుఁడు, (చూ పన్నారు) 2. నెమిలి.

పాఁపమేపుడు. దే. వి ——వై ——"సీ. కనిపైఁడికంటిరా కాసితేఁడిచ్చిన పాఁపమేపుడుపన్నపకములును." య. ౪, ఆ.

పాఁపర. దే. వి. గోతుంబిక.

పాఁపరమ్ము. దప్. వి. (పాము+అమ్ము.) నాగాస్త్రము. 'చ. పాఁప రమ్ము వాఁ, తనెగయుఘోరమూపనయన ప్రథమూలపొస్గిఖపిస్ఫుల్, దరికిఁబెల్పుమందుమునిలాస్థలిజొల్లెనను డ వచ్చినూం, బుకథిని తాంతదృక్కరుచిపొల్పెనఁగంబనుభంగిఁదోఁచఁగా." భార కర్ణ. 3, ఆ (ఇందు కర్ణాగమము.)

పాఁపఱేఁడు. దే వి. (పాము+ఱేఁడు.) నాగరాజు.

పాక. దే వి. దూలములుంచకకట్టినయిల్లు, కొంప.

పాకనాడు. దే. వి. దేశవిశేషము.

పాకము. సం. వి. అ. పుం. 1. పరిపాకము; 2. వంట; 3. వర; 4. పిల్ల. (కావ్యములందు పాకములు 3.—ద్రాక్షాపాకము, నారికేళపాకము, కదళీపాకము.)

పాకలము. సం. వి. అ. న. చెంగల్వకోష్టుకే. పుం. 1. కజ్జ్వరము; 2. గజములకుఁగలుగు పిత్తజ్వరము.

పాకశాసని. సం. వి. ఇ. పుం. ఇంద్రునికొడుకు, జయంతుఁడు.

పాకశాసనుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

పాకాన్నము. సం. వి. అ. న. పాకెన. "ఘనపాకాన్నముకన్న వారలకెడఁగన్నారె." పాంచా. ౪, అ. (చూ. ప్రాకెన్న.)

పాకారి. సం. వి. ఇ. పుం. పాకాసురారి, ఇంద్రుఁడు.

పాకి. దే. వి. మలముఁగుపెరటికిప్పయెత్తెడువాఁడు, పాకివాఁడు.

పాకీ. దే. వి. పాకియొక్కరూపాంతరము.

పాకెన. గ్రా. వి. పాకెన్నయొక్కరూపాంతరము.

పాకెన్న. గ్రా. వి. పెండ్లియందు మూడవనాటివిందు.

పాక్యము. సం. వి. అ. న. అట్టుప్పు. పుం యవక్షారము.

పాక్షికము. సం. విణ. (అ. ఆ. అ.) పక్షముఁగలిగినది.

పాగ. యు. దే. వి. తలకట్టు గ్రా. వి. పావకోళ్లు. "క. పాగలు బోడికాని యొక్క యెల, వాఁగయుంఁడానునవభంబునంజనిరనిభూ, భాగంబునముగుడెంగని, వేగంబునవతరించిరినతుండయుండగ." పా. ౨, అ.

పాగడము. గ్రా. వి. పాదుగమునకు మాఱురూపము.

పాగా. యు. దే. వి 1. తలపాగయొక్కరూపాంతరము; 2. అశ్వశాల; "సీ యవనాధిపతియుపాయనముగానొసఁగినపాగాహయంబులు వాగెవచ్చు." కాశీ. ౧, అ.—3. అశ్వసమూహము. (చూ. దూపించు.)—గ్రా.వి. పావకోళ్లు. "సీ. ప్రక్షాళితము లైనపదయుగళంబున్నియకసకంపుఁగోడుఁబాగాలుదొడిగి." నై. ౮, అ.

పాగు. గ్రా. వి. చేక్కరలోనగునవిగాఁచుఁగానగుద్రవతిప్పము*.

పాచకుఁడు. సం. వి. అ. పుం. 1. వంటవాఁడు; 2. అగ్ని.

పాచనము. సం. వి. అ. పుం. 1. ప్రాయశ్చిత్తము; 2. పులుసు

పాచని. సం. వి. ఈ. స్త్రీ. కరక, హరీతకీ.

పాచిక గ్రా వి. జూదమాడెడి అక్షపాళ్లు

పాచితము. గ్రా. వి. ప్రాచితముయొక్కరూపాంతరము. "శే. ధారణీవల్లభులకంటెఁదక్కఁబోట, నశ్వమేధంబునివ్వలంబగువిధమున, సర్వవంతంబుగాదుసత్యాగ్రకత్ర, సేకటులఁజూనిచేయఁపాచితముకతము." పాండు. ౫, అ.

పాచేనము. గ్రా. వి పాచనము*.

పాచు. దే. ప్ర. (పాయఁజేయు) 1. తొలఁగించు; "అ. వత్రధారములనివానిపన్నింటిని, బాచియున్ననన్నుఁజూచియపుడు." భార. అర. ౧, అ.—2. చిక్కదలించు. "వెంద్రుకలలవడఁగాఁబాచిముడిచె." భార. విరా. ౪, అ.

పాట యు. దే. వి 1. సంగీతము; 2. విధము. "ఉ భూధరాలగ జయింపుముబిభూతి సౌనర్పుము రాజనాయకులగ, సాధుజనవ్యవి క్రమముబంబులటగానుచున్నయాశను, ప్లాఘ్యముదివ్యబాణకథలాథముశోభితమైనయాకథా, లాభముపొందుపాటసకలజ్ఞనకాండములొకాకెక్కిరా." భార. సభా. ౧, అ. (ఇది ఈ యర్థమునందు అ, ఈ, ఏ శబ్దాదిపూర్వకముగానే ప్రయోగింపఁబడుచున్నది.)—గ్రా. అగలుపాంటి.

పాటకము. ఉభ. గ్రా. వి. (చూ.) బోటకము.—సం. వి. అ. పుం. 1. పాడకము; 2. పట్టాకత్తి; 3. వాద్యము; 4. వద్యాదికరము; 5. అక్షాదిచాలనము; 6. సేనానివేశము.

పాటచ్చరుఁడు. సం. వి. అ. పుం. తస్కరుఁడు, దొంగ.

పాటన. దే. వి. 1. అలంకారము; 2. సంస్కారము; "ఉ. పాటన సేయమింగురులు పైఁబడికీర్ణపటీరపంకలా, లాటికమైదరస్ఫితవిలాసపుఁజంద్రికడొంకివాడులం, దేలదొలంగిదిన్నినకునీ మొగమోయనమాసిచంద్రుఁడో, పాటలగంధిజాలెనిరిఖానురుచిగదనకందుముఁగ" పా. 3, అ. — 3. అదరణము. (చూ. పాటించు.)

పాటనము. సం వి అ. న. చీల్చుట, త్రుచ్చుట.

పాటపాట. దే. విణ. కొంచెముకొంచెము. "క. అలముస్నమొగులుబలిమిచెం, జటపాటమసిపాటపాటచినుకులువడఁగా, చ్చుటయాదిగాఁగఁదనపెని, మిటెకటియునొయనిముగాత్రిమిగులతక పుతోగ." కళా. ౪, అ

పాటపొలము. దే. వి చిఱువెకుపైరయ్యెడునేల.

పాటబండి. దే. వి రథవిశేషము, గాడీ. (చూ. గుక.)

పాటము. గ్రా వి. కింపులు నాణెముచూచుటకు తగినయొండ*.

పాటల. సం వి. అ. స్త్రీ. కలిగొట్టుకే. అ. స్త్రీ. అ. న. ము. కలిగొట్టుపుష్పము. అ. పుం. 1. ఎఱ్ఱవర్ణము, 2. తెలుపుమించిన యెఱుపు. విణ. తెలుపుమించినయెఱుపుగలది.

పాటలి. సం. వి. ఇ. స్త్రీ. మొక్కపుఁజెట్టు. పుం, స్త్రీ. కలిగొట్టుచెట్టు.

పాటవము. సం. వి. అ. న. 1. ఆరోగ్యము; 2. నైపుణ్యము; 3. శక్తత; 4. తైక్ష్ణ్యము.

పాటి. దే వి. ఏ. 1. సామ్యము, "క. కోటయుమిన్నమదమరాఁ, బాటికి జగడింపసడ్డపడినిల్పినవా, బాటుఁరుచిఁదొరకములు, కూటువకైకోటకుదలఁగొమదారుఁబురిగా." భాగ. ౧౦, స్కం. పూ.- 2. ప్రమాణము. "సీ. మిన్నేటిపాటియుఁబిన్నయున్నతియుబిపాకవాహియుఁజంద్రభాగచేగయును." పాండు. ౧, ఆ.— విణ. 1; సమము. "సీ. బ్రహ్మదండంబుల పాటియై మర్మంబులిట్టునొనాటునేయిఁకనిచేత" భార. భీష. 3, అ.—2. సామాన్యము; "ఉ. నాభ్రకునేమియుంబలుకనాలుకలాడకపాటియైనకథా, త్రివరకోటియుండెనొకదిక్కున." ఉ, హరి. 3, అ —3. న్యాయ్యము; "వ. అనివిని యమ్మాటలు పాటిగాఁబట్టివిరాటుండు భయభక్తియుక్తంబుగా వేఁడికొనిన." భార. విరా. ౫, అ.— 4. కొలఁదిది. "శే బాదరాయణుభక్తియేపాటియదికొ." కాశీ. ౭, అ. (ఇది యీయర్థమునందు ఆ, ఈ, ఏ శబ్దపూర్వకముగానే ప్రయోగింపఁబడుచున్నది.)

పాటించు. దే. స. క్రి. 1. ఆదరించు; "వ మూర్ఖాలంబులఁబాటించి సింహంబులనవాదరంబు సేయువిధంబున." భార. ఉద్యో ౨, అ.—2. విచారించు; (చూ. కోట.) 3. ప్రతీక్షించు; (చూ. అక్షు.) 4 భరించు; "వ. పల్లదముపట్టెమింటలైన పరికరంబులుపాటించి." భార. సౌ. ౧, అ.—5. పొందు. "నృపాలకుండుమదిఁబాటించెగా మహాత్ముకశ్యపుఁగ." నై. ౧, అ.

పాటిగొను. దే. స. క్రి. (పాటి+కొను.) సరిచేయు. "ఎ. గీ. జడసరులఁబాటిగొనవన్నుకొడలుకుచపు." వాన. ౪, అ.

పాటితము. సం. విణ. (అ. ఆ. అ.) చీల్పఁబడినది.

పాటినేల. దే. వి. (పాడు+నేల.) ఊరెత్తుపడిపోయి పాడుపడిననేల.

పాటిరేవు. దే. వి. దిగినదవి దాఁటిపోఁదగినరేవు.

పాటిల్లు. వై. అ. క్రి. కలుగు. "శే. పాండుసుతులకన్నిపాటులు పాటిల్లె." భార. భీష్మ. ౧, అ. [చూ. పాటిలు. "ఉ. ఎక్కడఁ బోవవచ్చుఁ గిరులేనియుఁ గాననభూములేనిఁ దా, రెక్కడయుం జొచ్చి యుండఁ బగతుర్ పెట్టి చలంబున దండలల్, ద్రొక్కక త్రొక్కక రల్లయిన దుర్గతి వాటిలుఁ బోకనల్పవే, రుక్కఁ బోరిన," (మిగుల పద్యము. చూ. చొప్పడు,) భార. శల్య ౧, అ.]

పాటీరము. సం. వి. అ. పుం. 1. చందనము; 2. వెదురుచేను; 3. తెల్లెద; 4. వరిమడి; 5. మబ్బు; 6. ముల్లంగి*.

పాటీలు. దే. వి. బ. స్త్రీహస్తభూషావిశేషము.

పాటు. వై. వి. 1. పడుట; "ద. వార్ధిలో, వలఁబడియందుఁబడ్డ దియ పాటుగఁదీల మునింగిపోయిరే." కళా. ౬, అ.- 2. శ్రమము*; "శా. పాపాత్ముండగుదైత్యుచేఁబడినయీపాటంతయుం జెప్పఁగాఁ, గోవంబుక్కటపై మనంబునకు సంక్షోభంబు ప్రాప్తించె." హరి. ఉ. ౪, అ.-3. ఆపద*; (చూ. పాటిల్లు.) 4. సముద్రజలోత్పతనము*.

పాటునఁబడు. వై. అ. క్రి. యథాస్థితికివచ్చు.

పాటుపడు. వై. అ. క్రి. శ్రమపడు.

పాటుమానిసి. వై. వి. పాటుపడు మనుష్యుఁడు.

పాట్లమారి. దృ. విణ. (పాటులు+మారి.) మిక్కిలి శ్రమపడు స్వభావము గలవాఁడు.

పాఠ. సం. వి. ఆ. స్త్రీ. 1. చిఱుబొద్ది, 2. విసబొద్ది*. అ. పుం. ము. 1. పఠనము; 2. వేదపఠనము; 3. బ్రహ్మయజ్ఞము.

పాఠకుఁడు. సం. వి. అ. పుం. వేదపాఠము చదువువాఁడు. (తద్విశేషములు.- అజపుఁడు, శాఖారండుఁడు.)

పాఠశాల. సం. వి. ఆ. స్త్రీ. బాలురు చదువుకొనుచోటు, బడి.

పాఠి. సం. వి. న్. పుం. 1. చిత్రమూలము*; 2. పాఠకుఁడు.

పాఠీనము. సం. వి. అ. పుం. వేయికోలచేప, కొఱ్ఱ.

పాఠ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పఠింపఁదగినది.

పాడగము. వై. వి. స్త్రీపాదభూషావిశేషము.

పాడఱు. దే. అ. క్రి. (పాడు+అఱు.) పాడుపడు. (చూ. కరడు.)

పాడి. దే. వి. 1. ధర్మము; "గదాసంగరమునఁ బాడిఁదొఱంగి యప్పాపకర్ముఁడు మైచెఁగాక." సం. "అధర్మేణ గదాయుద్ధే యద హం నిపాతితః." భార. శల్య. ౨, అ.- 2. వ్యవహారము; "ఎ, గీ. పాడికరిగినరునితోడ శిష్యుఁడుమంత్రి, కోడఁగొడుకు మగనిగోడనాలు, పెన్నింటోడఁ బంటుపట్టఁజెప్పఁజనదైన, నందుని పాపకము ఉనిందవచ్చు." సం. "గురోశ్శిష్యే పితుఃపుత్రే దంపత్యోస్స్వామిభృత్యయోః, విరోధేతు మిథస్తేషాం వ్యవహారో న సిద్ధ్యతి." విజ్ఞా. వ్య. కాం.-3. న్యాయము; "క. పదపంచాలనిపాతకుఁ, దదయ కనోఖంచి తెచ్చి ధరణీశుఁడు దాఁ, దదనేర్పనిశాస్త్రములకు, వెదనేయక పాడినిర్ణయఁ బరగవలయుఁగా." విజ్ఞా. వ్య. కాం.- 4. స్వభావము. "ద. అతివయపాయమందొదయయున్నపుడు కాకకల్గనేమియూ, పతివతియైతలంచ మగపాడియె లోకముపాడి యే." భార. విరా. ౩, అ.

పాడు. దే. అ. క్రి. పాటపాడు. వి. 1. పాటినేల; 2. పల్లె. (అడుదాలపాడు, దుత్తపాడు మొ.) విణ. శూన్యము.

పాడునుయ్యి. దే. వి. కసవులోనగువానిచేఁగప్పఁబడినముఖభాగము గలకూపము, అంధకూపము.

పాడుపడు. దృ. అ. క్రి. (పాడు+పడు.) పాడఱు, శూన్యమగు.

పాడువాఱు. దే. అ. క్రి. (పాడు+వాఱు.) పాడుపడు. "తే. పతులువోలియుటవిన్నవై పాడువాఱి, యున్నదాన." హరి. పూ. ౫, అ. (చూ. పాఱు.)

పాడె. దే. వి. శవవాహనము, ఖట్వక.

పాడ్యమి. వై. వి. పక్షమందు మొదటితిథి, ప్రథమ. (దీనిని నిఘంటుకారుఁడు సంస్కృతపదముగా వ్రాసియున్నాఁడు.)

పాణసి. దే. వి. మాల. "పాణసిపుత్రువఁబోఁడుమన." హరిశ్చ. ౨, అ.

పాణి. ఉభ. వై. వి. ముత్తెపుచీరు*. సం. ఇ. పుం. మణికట్టు మొదలుకొని వ్రేళ్లతోఁగూడినచేయి.

పాణింధమము. సం. వి. అ. పుం. 1. కొలిమితిత్తి; 2. చీఁకటి, 3. వాద్యవిశేషము.

పాణిగృహీతి. సం. వి. ఈ. స్త్రీ. అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెండ్లాము.

పాణిగ్రహణము. సం. వి. అ. న. వివాహము, పెండ్లి.

పాణిఘుఁడు. సం. వి. అ. పుం. చేతులతో తాళము వేయువాఁడు.

పాణిపీడనము. సం. వి. అ. న. వివాహము, పెండ్లి.

పాణివడము. దే. వి. అమ్ములపొది, తూణీరము.

పాణివాదుఁడు. సం. వి. అ. పుం. (చూ.) పాణిఘుఁడు.

పాణౌకృతి. సం. వి. ఇ. స్త్రీ పాణౌకరణము, పెండ్లి.

పాత సం. విణ. (ఋ. ఈ. ఋ.) కాచేవాఁడు.

పాతకము. సం. వి. అ. పుం. మహాపాపము. (ఇవి అయిదు- స్వర్ణస్తేయము, సురాపానము, బ్రహ్మహత్య, గురుపత్నీగమనము, ఇవి చేయువారితోడి సహవాసము)

పాతము. సం. వి. అ. పుం 1. పతనము, పాటు; 2. రాహువు. విణ. కావఁబడినది.

పాతరలాడు. దృ. అ. క్రి. (పాతరలు+ఆడు.) నర్తించు. "క. త్రితిగాగోపకులందఱు, గీతంబులు వాడఁదరుల క్రీడనమునకు మఱి, చేతులు త్రిప్పుచు వెదవెద, పాతరలాడెను యశోదపాపం డదలన్." భాగ. ౧౦, స్కం. పూ.

పాతాళము. సం. వి. అ. న. 1. క్రిందిలోకము; 2. బడబాగ్ని.

పాతిక. వై. వి. ఒకటిలో నాలుగవభాగము*.

పాతివ్రత్యము. సం. వి. అ. న. పతివ్రతాత్వము.

పాతుకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పడుపట్టిన స్వభావముగల వాఁడు.

పాత్రము. సం. వి. అ. న. 1. రెండుదరులనడుమను; 2. భూమింపాది; 3. మంత్రి; 4. యోగ్యము; 5. స్రువాది; 6. క్రి. భాజనము. (ఇది తెనుఁగున భాజనార్థమునందు కొందఱు మహాకవులచే పాత్ర యని త్ర యోగింపఁబడియున్నది. ఒకచో స్త్రీయ్యను

ములందు వైకృతముగా ప్రయోగింపఁబడియున్నది. "శివపాత్ర లకు." య. ౪, ఆ.)

పాత్రలాడు. ద్వి. అ. క్రి. పాతరలాడుయొక్క రూపాంతరము "సీ. రాజసాలో పాటిరాదురంభయటంచు వేడుకతోఁ బాత్రలాడ నౌకొ." రుక్మి. 3, ఆ.

పాథస్సు. సం. వి. స్. న. 1. జలము; 2. అన్నము.

పాథేయము. సం. వి. అ. న. అన్నముబియ్యములోనగు దారి బత్తెము.

పాథోధి. సం. వి. ఇ. పుం. సముద్రము, కడలి.

పాథోనిధి. సం. వి. ఇ. పుం.——వై.——

పాదకటకము. సం. వి. అ. పుం. అందియ.

పాదగ్రహణము. సం వి. అ న. (చూ.) అభివాదనము.

పాదచారి. సం. వి. న్. పుం. కాలిబంటు. విశే. నడచిపోవు వాఁడు.

పాదజుఁడు. సం. వి. అ. పుం. శూద్రుఁడు, అడుగుఁబుట్టువు.

పాదట్టు. దే. వి. (పాదు+కట్టు.) ఇండ్లలోపలి వాకములకుపట్టె లకు పట్టెడుబూది.

పాదప. సం. వి. అ. స్త్రీ. పావకోళ్లు. అ. పుం. ము. 1. చెట్టు; 2. కాళ్లుంచుకొనెడుపీఁట.

పాదపట్టము. సం. వి. అ. పుం (చూ.) పాయవట్టము.

పాదబంధనము. సం. వి. అ. న. అవుగేదెలోనగునది.

పాదము. సం. వి. అ. పుం. 1. అడుగు; 2. కిరణము; 3. వేరు; 4. పద్యమునందలి యొకచరణము; 5. పాలి; 6. కొండ కతేరిప్ప.

పాదరసము. వై. వి. రసము, పారదము.

పాదలి. వై. వి. (చూ.) ఓకపాకి*. విశే. అధముఁడు*. "ద్వి. పావభూవిత్రునిపనికిఁగాముష్ను,తాపికాఁడైనపాదలిమందఁడీఁడు." నవ. 3, ఆ.

పాదసరము. సం. వి. అ. పుం. గజ్జెగొలుసు.

పాదస్ఫోటము. సం. వి. అ. పుం. కాళ్లుపగుల్లపాఱెడు కుష్ఠ విశేషము.

పాదాంగదము. సం. వి. అ. న. అందియ.

పాదాగ్రము. సం. వి. అ. న. మీఁగాలు, ప్రపదము.

పాదాతము. సం. వి. అ. న. పదాతులసమూహము.

పాదాతికుఁడు. సం. వి. అ. పుం. పదాతి, కాలిబంటు.

పాది. యు. దే. వి. 1. ఏటిదాఁటెడి యొకానొకసాధనము; 2. పాదివేఁట. వై. పాదుయొక్క రూపాంతరము.

పాదిక. సం. వి. అ. స్త్రీ. చిన్నకంబము. విశే. నాలుగవది.

పాదిగువ్వ. దే. వి. పాదివేఁటకుపయుక్తమైనపెంపుడుపిట్ట. "సీ. పాదిగువ్వలుమోటుపలకలుపోటుగింజలుచిక్కములునురుల్జాగిల ములు." శుక. ౧, ఆ.

పాదిరి. వై. వి. కలిగొట్టు, పాటలికి.

పాదిలి. వై. వి. ——వై.——

పాదివేఁట. దే. వి. చిక్కఁటకాఁటి గారుకోడిపూరేడులోనగు పెంపుడుపిట్టలనుపైవిడిచి పిట్టలనుపట్టెడు ఒకానొకవేఁట. "పాది వేఁటచూడఁబదరెదురాతేని, మదినెంచెంగి." యు. ౨, ఆ. (చూ. వేఁట.)

పాదు. వై. వి. 1. చెట్టులోనగువానికి నీళ్లుపోయుటకై క్రింద కుదురుగాఁజేసినపల్లము, ఆలవాలము*; "సీ. నీరెత్తువేళలనీరెత్తుఁ జాదుపాదునకుఁగాలువలుపొందుగనమర్చి." కళా. ౪, ఆ.—2. క్రింద*; "సీ. పాతాళలోకంబుపాదునశేషుండువెలయంగ మువ్వదివేలయోజ,నంబులవెడలువునఁదోఁకచుట్టుగాఁజుట్టుకయుం డు." భాగ. ౫, స్కం. ౨, ఆ.—3. నిలుకడ*. (చూ. కలవన గఁప.)

పాదుక. సం. వి. అ. స్త్రీ. పావకోళ్లు. అ. న. ము. ముచ్చె.

పాదుకొను. ద్వి. అ. క్రి. 1. నెలకొను; "పడకకఁడుపాదు కొని." రా. యు, కాం.—2. నిలుచు. "ఎ, గీ. భావమునధైర్య మింతైనఁబాదుకొనదు." అని. ౨, ఆ. (ప్రే. పాదుకొలుపు. చూ. కవలు.)

పాదునిలుచు. ద్వి. అ క్రి. పాదుకొను, నిలుకడయగు. "వ. నిలువకపాదునిలిచి యేలికకుంట్రియంబుగావించుటయు నిది ధర్మం బకాయనిన." హరి. ఉ. ౬, ఆ.

పాదువు. సం. వి. ఉ. ఊ. స్త్రీ. 1. పావకోళ్లు; 2. చెప్పులు.

పాదుసా. వై. వి. రాజు. "సే. అంతఃజభవాండమునుపాజారంబు లోన, నలరుఁగైదువపాదుసాయధివసింప, నయయభృత్యుఁడు పెట్టుకొం జాయపట్టు, బటువులిల్లనఁజంద్రబింబంబుదోఁచె." కవి. 3, ఆ. (పాదుషారూపాంతరము.)

పాదుసాహి. వై. వి.——వై.——"మ. చలమొప్పఁగామరు పాదుసాహిజగముల్ సాధింపదంటెత్తి." భాను. ౪, ఆ. (పాదుసా, పాదుసాహిశబ్దములకు మ్లేచ్ఛభాషయందు రాజనువాడుకగలదు.)

పాదూకృత్తు. సం. వి. త్. పుం. మాదిగవాఁడు. (రూ. పాదు కృత్తు.)

పాదూవాహుఁడు. సం. వి. అ. పుం. పావకోళ్లను, చెప్పు లను తెచ్చువాఁడు.

పాదొట్టు. దే. వి. (పాదు+కొట్టు.) (చూ.) పాకట్టు. "సీ. భావజవిడిచినపాడింటిపై బొల్లిపాదొట్టుగతిమేనఁబలితమొదవ." కవిక. ౪, ఆ.

పాదొట్టుపురుగు. ద్వి. వి. సాలెపురుగు.

పాద్యము. సం. విశే. (అ. ఆ. అ.) పాదముకొఱకైనది. (జలాది కము.)

పానకము. ఉభ. దే. వి. ఫలరసము. "బహుఫలంబులఁగలపాన కంబులతోడ." పంచ. నా. ౧, ఆ. "నలిమూలిపండుపానక ములదగమాన్చి." అచ్చ. అ, కాం.—సం. అ. పుం. బెల్లముతో నగువానిఁగలిపి యేలకులుమొదలైన సంబారువులుచేర్చి చేసెడు పానీయము.

పానగోష్ఠిక. సం. వి. అ. స్త్రీ. అనేకులుచేరి మద్యపానము చేసెడిచోటు.

పానము. సం. వి. అ. న. 1. త్రాగుడు; 2. త్రాగుడుగిన్నె; 3. కాపు. వై. వి. లింగపీఠము, పానవట్టము*. (చూ. గిరిగిటలు.)

పానలు. దే. వి. బ. సందేహము. "ద్వి. బనవాయనఁగవిన్నఁ బానలొండేల, పనిబాలలకునైనఁబ్రబలదెత్తి." భల్లా. ౨, ఆ.

పానవట్టము. దే. వి. లింగపీఠము. (పానము+పట్టము.)

పానారము. దే. వి. పండుపోఁక, పోకము.

పానీయము. సం. వి. అ. న. జలము. విణ. 1. త్రాఁగఁదగినది; 2. కాఁచఁదగినది.

పానీయశాలిక. సం. వి. అ. స్త్రీ. చలివేందిలి, ప్రప.

పానుపు. దే. వి. 1. మంచము; 2. పఱపు. "సీ. పరునిరాకకునికాహానసజ్జకఁబఱచినపెన్నులపానుపులఁ." అని. 3, ఆ. (రూ. పాన్పు. మంచమునకు. "సీ. పట్టెలఁగేలూనిపాన్పుమెల్ల నడిగిగిలుకఁబరిండెపావలుదొడుగక." రసి. ౪, ఆ.)

పాప. దే. వి. 1. శిశువు, "క. ఈపిన్నదిసాకూఁతురు, తావన జనములఖ్యమిస్సుఁ దాఁగొలువంగా, నోపుదునవిపూనెంబని, పాప మఁడీకుఁలేక పరిగొనవలయుక." భార. అర. ౭, ఆ.—2. కంటి నల్లగ్రుడ్డులోనిప్రతిబింబము. "కంటిపాప." చంద్ర.

పాపఁడు. దే వి. 1. బాలుఁడు; "క. అకటుకనుఁడెఱుంగక మహోగ్రప్రవృత్తిఁ గడంగిచెచ్చెరక, బవులకుఁగూయిగాఁజనియెఁ బాపఁడు." భార. విరా. ౫, ఆ. — 2. పురుషశిశువు. "క. ఈపాపఁడునలుమొగములయాపాపనిఁగన్నమేటియగునిర్భర్తిక." భాగ. ౧౦, పూ. స్కం.

పాపచేలి. సం. వి. ఈ. స్త్రీ. అగపాంటిక.

పాపట. యు. దే. వి. కేశవీథి. (ఇది పాయుధాతుకృదంతము.) వై. వృకధూమకము. "ఎ, గీ. పాపటఁబోసంగియామోదభరము నించె." (దీనికి కర్తవనలక్ష్మి.) కవి. ౨, ఆ. (ఇది రెండర్థములకు నుదాహరణము)

పాపటచేఱు. ద్వి. వి. పాపటబొట్టు.

పాపటబొట్టు. ద్వి. వి. పాపటకు సరిగా నుదుటఁబెట్టెడు చేఱు చుక్క, లాలాటిక.

పాపటము. దే. వి. గొఱ్ఱెపైరుమీఁదగాడను పోవదున్నెడుసాధనము. (ఇది పాయుధాతుకృదంతము.)

పాపటవుచ్చు. దే. ప్ర. (పాపటవోవఁజేయు.) దారివిడిచి తొలఁగించు. "ఎ, గీ. తచ్చమూమధ్యమునకురథంబుఁదూలి, సూతి పాపటవుచ్చి." రామా. ౭, ఆ.

పాపటవోవు. దే అ. క్రి. (పాపట+పోవు) దారివిడిచితొలఁగు. (రూ. పాపటవుచ్చు.)

పాపనము. దే. వి. పాపటముయొక్కరూపాంతరము.

పాపము. సం. వి. అ. న. దుష్కృతము. విణ. దుష్కృతముగలది.

పాపాత్ముఁడు. సం. వి. న్. పుం. పాపచిత్తుఁడు.

పాపి. సం. విణ. (న్. ఈ. న్.) పాపముగలవాఁడు.

పాపిష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలిపాపి.

పాపు. దే. ప్ర. 1. పాయఁజేయు; (అనుప్రయుక్తమైనపాయు ధాతువునకు రూపమిట్లుండుగునది. ఎడఁబాపు, వఱియపాపు మొ.)—2. దున్ను. "ఉ. ద్రౌపదియోమహర్షులనుచుకానమునయాయి నురాధినుముఖ్యకా, సాధ్వృతితీర్వరుండుయమనందనుఁడభ్వరభూమి శుద్ధిగాఁ, బావఁడొడంగిబాలపద్ధవుంబులఁబూనిపమేటివాఁగటక దాపకకోటిమంత్రపఠనంబులతోఁజనుదేరనత్తఱిక." జై. ౭, ఆ.

పాపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. పాపి; 2. హింసకుఁడు; 3. అధముఁడు.

పాపోసు. వై. వి. కుచ్చె. (పాయపోసుయొక్కరూపాంతరము. రూ. దారు.)

పాప్మము. సం. వి. న్. పుం. పాపము, కలుషే.

పామ. సం. వి. అ. స్త్రీ. న్. పుం, న. కు. గజ్జి.

పామనుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గజ్జికలవాఁడు.

పామరుఁడు. సం విణ. (అ. ఈ అ.) 1. అజ్ఞుఁడు; 2. నీచుఁడు.

పాము. దే. న. క్రి. రుద్దు, రాచు. "ద్వి. పాములపుట్టలబావులు పులపాఁచి, పామినఁగఅవకుఫణుఁగదొలంగ." సర. ౪, భా. (ప్రాముయొక్కరూపాంతరము.)—వి. సర్పము.

పాముదొండ. ద్వి. వి. ఒకదినుసుదొండకే.

పాములనారిగాఁడు. దే వి. పక్షివిశేషము.

పాములవాఁడు. దే. వి పామునపట్టి ఆడించిజీవించువాఁడు, అహితుండికుఁడు. "తే. పుట్టలోపలిపాముఁగఘ్యద్ధరించు, వశ్య మంత్రుండుపాములవాఁడుఁబోలె, భర్తనభ్యద్ధరించుఁబాపంబు వలన, నగ్నినుఱికినయట్టిపద్మాయతాక్షి." సం. "వ్యాళగ్రాహీ యథావ్యాళం బిలాదుద్ధరతేబలాత్." కాశీ. ౨, ఆ.

పాయ. దే. వి. 1. చీలిక; "దండకము. తక్కోయముక రెండు పాయల్వడంజెంది." పా. 3, ఆ.—2. ఒక నదిలోనుండి చీలి పాఱెడునది; 3 ఖండము; "వ జిన్నిదంబుత్రెళ్లక బంధివిడిన కరికబాయలైపడిచయిదులును." కాశీ. ౨, ఆ.—4. దర్భములోన గువానిఖండము. "సీ పైఁ దీర్పికట్టినప్రాఁదోలుపాయయుఁ జేనున్నచీలయష్టియునుగలిగి." హరిశ్చ. ౪, ఆ.—5. కుసుమ. "ఉ ఎరగలిచిమ్మకాఅడవిమొల్లనుజెల్లుగనొక్కపాయగా, దరిజొని రూపడంచినవిధంబున." భార. భీష్మ. ౨, ఆ.

పాయఁబాఱు. దే. అ. క్రి. (పాయక+పాఱు.) (అన్నము మొదలైనది.) పాయు. "తే. పదనుదివిసినకస్తూరిప్రాఁచియలరు, పాయఁబాఱినకూడునీర్వట్టుమడుఁగు, గళితమణియగుజొమ్మునై కాసఁబడియు, దుర్విదగ్ధుండుగొరవదూరుఁడగుచు." పాండు. 3, ఆ. (రూ. పాఱు.)

పాయకట్టు. దే వి. ఒక ముఖ్యగ్రామముతోఁజేరిన యుపగ్రామములసమూహము, జనపదము.

పాయకారి. దే. వి భాగప్రకారము భూస్వాతంత్ర్యములేనిరైతు.

పాయఖానా. హిం. వి. మరుగుపెరఁడు.

పాయగిల్లు. దే. అ. క్రి. తొలఁగు. (రూ. పాయగిలు. "ఉ. ఘోరణగండ్లమార్గమునఁదోచ్చినసన్నిభగాలియొక్కయుం, భోరుహ పత్రనేత్రమును పొంకపుఁజన్నులమీఁదినన్నపుం, జీరచెఱంగు పాయగిలఁజేసినదిక్వధరాతలేశ్వరుం, డోరయు నర్చెఁ బావభయ మొంది నిజాననచంద్రబింబముక." నై. 3, ఆ.)

పాయగొమ్ము. దే వి (పాయ+కొమ్ము.) పంగలకొమ్ము. "సీ. మడి గొన్నచిగురాకుకొంపంబుకంపారఁదలమీఁదముల్లిగా జాఱుముడఁచి, నిడుదకొమరతూఁడు నెట్టెంబుఁజాటిపైఁ బటికంపుఁగడియంపు భాగమదిమి, కోనరహాక్రివఁ గందొవజేసుహత్తించిమెడతిక్కఁ గస్తూరిమెదిచిపూసి, పాయగొమ్ముల నల్లపట్టు దగిల్చియకొక్కనయా కుపైవెండికోరవెట్టి, దవళకేలకదూలి గాత్రమునఁ జఱచి, మోకమామిడికొంతమొక్కనిలిచి, యుండలిలోఁజుక్కనగమునాకొనఁగు మునుడు, నద్రికన్యకతలవాంచెహరుఁడుమనవ్వ." ఉ, హరి. ౫, ఆ

పాయపోసు. వై వి (రూ.) పాపోసు

పాయము. వై. వి. వయసు. "ఉ. ఒకయోగివరుండువరంబొసం గిరి, భావమునకమదీయమునుపాయమునుపాయములేకపోధిలక." పర. ౨, ఆ.

పాయపట్టము. వై. వి. కాలియందె. (రూ. పయ.)

పాయపడు. దే. అ. క్రి. (పాయు+పడు.) 1. చీలు; "క. మిటమిటని కటికి యుండఁగ, బటపటపటఁబగిలిపాయపడినపెదురుంగ, బుటమెగయుచుముత్తియములు, చిటిలినగతినాడె లాల్గరి తూలంబుల్." చంద్ర. ౧, ఆ.–2. తొలఁగు; "క. సేనాగ్రచరుల్; పాయపడి విధునిబడిచిన, లాయకపరులైరి." హరి. ఉ. 3, ఆ.–3. దారిబడిచితొలఁగు; "క. పాయపడఁజొచ్చెగుంపులు, సేయును." భార. భీష్మ. ౧, ఆ.–4. వెలిపడు. "తే. ఇంకఁ జాట్టలునన్నెమి యున్నవారొ, కులముకకుఁబాయపడియెనుకులట నైతి." హరి. ఉ. ౯, ఆ.

పాయవాలు. దే. అ. క్రి. (పాయ+వాలు.) తొలఁగు. "ఎదతెంపిగఁగొందలుపాయవ లఁగఁగ." భార. విరా. ౫, ఆ.

పాయసము. సం. వి. అ. న. పరమాన్నము. పుం. దేవదారు బంకతోఁజేసినధూపము.

పాయి. ఉభ. వై. వి. పాలు. 'దివ్య కొడుకుఁ బాయనియక్కుఁ బట్టిపాలింద్ల, నార్తి." హరిశ్చ. ౨, ఆ. (ఇది తఱచుగా బహువచనాంతమైనను ఈవిధమైనదే నేఁటివచనాంతముగాఁ జెప్పఁబడియున్నది ఇట్లు వ్యవహారమందును కొన్నిచోట్లఁగానఁబడుచున్నది) సం. విశే. (వ. ఈ. న.) తొడుఁటోతు.

పాయు. దే. అ. క్రి. 1 తొలఁగు; "క. నీయవినియంబునెంపున, నీయు పదసంభవించెనింకవగచినఁగ, బాయునె." భార. ద్రో. ౪, ఆ.–2. చిక్కడలు; (చూ. పాచే.)–3. పాపపదార్థములాలోక్రమణముచేమెత్తఁబడిచెడు "పాపినపంటకంబు." –స. క్రి. విడుచు. "నతింబతివాయనోపఁడు" భార. అర. ౨, ఆ.

పాయువు. సం. వి. ఉ. పుం. గుదము, మూడి.

పాయ్యము. సం. వి. అ. న. 1 త్రాసు, మూర, కొలలోనగుకొలతము; 2. జలము. విశే. నిందింపఁదగినది.

పారంగతుఁడు. సం విశే. (అ. ఆ అ.) దరిఁజేరినవాఁడు

పారంపరి. సం. వి. ఈ. స్త్రీ. పారంపర్యము. "ఎ, గీ. వంశపారంపరీలబ్ధమైనవాంఛ, పరద సంస్కారవిధవవిభ్రాజమానుఁడు." వై. ౧, ఆ.

పారంపర్యము. సం. వి. అ. న. 1. కులక్రమము; (పుం. గురుక్రమము అనికొందఱు.) 2. పరంపరాభావము.

పారగుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పారంగతుఁడు.

పారడ. దే. వి. పాలడయొక్క రూపాంతరము.

పారణ. సం. వి. ఆ. స్త్రీ. అ. న. ము. ఉపవాసముండి మఱునాఁడుచేయుభోజనము. పుం మేఘము.

పారతంత్ర్యము. సం. వి అ. న. పరాధీనత.

పారత్రికము. సం. విశే. (అ. ఈ. అ.) పరలోకసంబంధమైనది.

పారదము. సం. వి. అ. పుం. పాదరసము. (రూ. పారతము.)

పారదారికుఁడు. సం. వి అ పుం. పరదారరతుఁడు.

పారదేశికుఁడు. సం. విశే. (అ. ఈ అ) 1. అన్యదేశస్థుఁడు; 2. దారిపడచువాఁడు.

పారమార్థికుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) 1. పరమార్థబుద్ధిగలవాఁడు; 2. ముఖ్యుఁడు.

పారము. సం. వి. అ. న. 1. అవలిదరి; 2. సమాప్తము.

పారలౌకికము. సం వి. అ. న. పరమాన్నము. విశే. పరలోకసంబంధముగలది.

పారవశ్యము. సం వి. అ. న. పరవశత్వము.

పారశీకము. సం. వి. అ. పుం. 1. ఒకానొకదేశము; 2. ఆదేశమునందుఁబుట్టినగుఱ్ఱము. (రూ. పారసీకము, పారసీకము.)

పారశ్వధికుఁడు. సం వి. అ. పుం. గండగొడ్డలియాయుధముగాఁగలవాఁడు (రూ. పారశ్వధుఁడు)

పారసి. వై. వి. పారసీకదేశపుభాష. (చూ. అరిము.) విశే. పారసీకదేశమునందుఁ గలిగినది. "పారసిపల్లంబు." హంస. ౪, ఆ.

పారస్త్రైణేయుఁడు. సం. వి. అ. పుం. పరస్త్రీవలనఁబుట్టిన కొడుకు.

పారా. హిం. వి. కావలి (రూ పహారా.)

పారాణి. దే వి. కుంకుమములోనగువానితో పాదములకుచేయు నలంకారము.

పారాణించు. దే స క్రి. కుంకుమములోనగువానితో పాదముల నలంకరించు.

పారాయణము. సం వి. అ. న 1. అంతయు; 2. అంతయు చదువుట; 3. పారము నొందుట

పారావతము. సం వి. అ పుం. 1. పావురము; 2. కోఁతి కొమ్మి.

పారావతాంఘ్రి. సం వి ఇ. స్త్రీ. మానెరు.

పారావారము. సం. వి. అ. న. ఉభయతీరములు. పుం. సముద్రము.

పారాశరి. సం. వి. ఇ. పుం. వ్యాసముని. వి. సన్యాసి.

పారి. ఉభ. దే. వి. 1. తడవ. "ఎ, గీ. ఒక్కపరివాక్ప్రభుత్వమునప్పుడొక్కపారి, దంష్ట్రయైతోఁచు." ఉ, రా. 3, ఆ. (చూ. పరి.)–2. మున్ను. "సీ. చుట్టుకొంపయొగాని పెట్టఁగాపెలుతురు పట్టినకొలలుపారిమగులు." చంద్రా. ౧, ఆ. –సం. ఈ. స్త్రీ. 1. గిండి; 2. ఉదుముంత, 3. ఏనుఁగుఁగాలిగొలుసు; 4. ముల్లచిప్ప; 5. నీరుప్రబ్బ.

పారిక. దే. వి దాసురాలు, దాసిక అం, భా

పారికాంక్షి. సం వి ఇ. పుం. 1. ముని; 2. కృచ్ఛ్రచాంద్రాయణాదివ్రతశీలుఁడు.

పారికాఁపు. దే. వి. పరిచరుఁడు (చూ. పలుగడ, పారివాఁడు.)

పారిజాతము. సం. వి. అ. పుం. 1. పారిభద్రము; 2. కల్పవృక్షము; 3. బ. ధాన్యవిశేషము.

పారిణి. సం. వి. ఈ. స్త్రీ. పచ్చేయిరుగుడు.

పారితథ్య. సం. వి. అ. స్త్రీ. 1. జడబిల్ల; 2. పిగతప్ప.

పారితోషికము. సం. వి. అ. న. (చూ.) బహుమానము.

పారిప్లవము. సం. విశే. (అ. ఆ. అ) చలించునది.

పారిభద్రము. సం. వి. అ. పుం 1. దేవదారువృక్షము; 2. పారిజాతము; 3. వేము.

పారిభాద్యము. సం. వి. అ న. చెంగల్వకోష్టు.

పారియాత్రకము. సం. వి. అ. పుం. ఒకానొకకొండ (రూ. పారియాత్రము.)

పారివాఁడు. దే. వి. పారికాఁపు, పరిచరుఁడు. అం, ధా.

పారిషదుఁడు. సం. వి. అ. పుం. ప్రమథగణమునందలిచండీశ్వరాది.

పారిహారికుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) పరిహారముచేయువాఁడు.

పారిహార్యము. సం. వి. అ. పుం కడియము. (చూ.) అవాచకము విశే. పరిహారముచేయఁదగినది.

పారీంద్రము. సం. వి. అ. పుం. సింహము, కంఠీరవము.

పారీఖత్తు. హిం. వి. విభాగపత్త్రము.

పారీణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పారముముట్టినవాఁడు.

పారు. దే. అ. క్రి. 1. పరుగెత్తు; "శా. క్రేణుల్ గట్టినభోంతరాళమునఁబారెంబత్తులు." పాండు 3, అ. (ఇది లఘురేఫకముగుటకాది కవుల ప్రయోగము కనఁబడలేదు.) 2. పానముచేయు.

పారుకాడు. దే. అ. క్రి. (పారుట+ఆడు.) పరుగెత్తు. "ద్వి. పారావతముపెంటఁబడిపిఘులందు, పారుకాడెడుమృదుపదము లవలన." పా. 2, ఆ.

పారుడు. దే. వి. పానము.

పారుపత్తెకాఁడు. దే. విశే. 1. దొరతనమువారికియ్యవలసిన ధనమును జనులవలనరాఁబట్టెడి అధికారి; హంస. 3, ఆ-2. అధికారి.

పారుపత్తెము. దే. వి. 1. దొరతనమువారికియ్యవలసినధనమును ప్రజలవలనరాఁబట్టెడి అధికారము; 2. అధికారము. (చూ తలతల.)

పారువ. దే. వి. పోత. "సీ. కలికిజక్కవలునీవలిగుబ్బలకుమచ్చి పలికెంచెఁబారువపట్టైనేము." ఉ, రా. ౬, అ.

పారువము. వై. వి. పారావతము. "పారువమునొకంగుపోయెద సరోరుహలోచన." పా. ౨, అ.

పారుష్యము. సం. వి. అ. న. 1. పరుసఁదనము; 2. పరుసపుమాట.

పారేవతము. సం. వి. అ. న. ఒకదినుసు ఎఱ్ఱకిత్తలి, ఈదకీ.

పార్తెంచు. దే. అ. క్రి. పాఱుతెంచుయొక్కరూపాంతరము. (పరుగెత్తివచ్చుట. "సీ. సింహంబుదేసభీతిఁజెందిపార్తెంచిన ఘనసింహముఁగఁజేసిగర్వమిచ్చె." భార. శాం. 3, అ)

పార్థక్యము. సం. వి. అ. న. పృథగ్భావము, వేర్పాటు.

పార్థివ. సం వి. అ. పుం. 1. ఒక సంవత్సరము; (చూ సంవత్సరము.) ము. 2. గుజ్జము. విశే. పృథివీసంబంధమైనది.

పార్థివుఁడు. సం. వి. అ. పుం. రాజు, ఱేఁడు.

పార్థుఁడు. సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు; 2. రాజు.

పార్పత్తెము. దే. వి. పారుపత్తెముయొక్కరూపాంతరము.

పార్వణము. సం. వి. అ. పుం. మృగవిశేషము. పుం, న. 1. పిండప్రదానము; 2. పర్వ సంబంధమయినది.

పార్వతి. సం. వి. ఈ. స్త్రీ. 1. గౌరి; 2. ద్రౌపది; 3. ఒక గోపిక; 4. అందుగుకీ; 5. పాలకూర.

పార్వతీనందనుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి.

పార్వతేయము. సం. వి. అ. పుం. ప్రొద్దుతిరుగుడుచెట్టు. విశే. పర్వతమునందుపుట్టినది.

పార్వము. వై. వి. పారువముయొక్కరూపాంతరము. "ఉత. కొరకా, గ్రహములఁబంచుచుంగమిచి గ్రామములఁజిలింపఁబ్రోవిపార్వములన్." కవి. ౧, అ.

పార్శ్వము. సం. వి. అ. న. పక్కటెముకలసమూహము. పుం. ప్రక్క. త్రి. సమీపము.

పార్ష్ణి. సం. వి. ఇ. స్త్రీ. పేఁడ తెత్తినయాఁడుది. పుం, న. 1. కాలిమడమ; 2. దండువెనుక; 3. వెనుక.

పార్ష్ణిగ్రాహుఁడు. సం. వి. అ. పుం. దండెత్తిపోవురాజునకు వెనుకదిక్కునందుండు శత్రువు.

పార్ష్ణిత్ర. సం. వి. అ. స్త్రీ. అశ్వాలుమీఁగాలుమడమలనుచూసి కొనియుండుముచ్చు. అ. న. ము. ముందటనుండి రక్షించెడుసేన.

పాఱ. దే వి. త్రవ్వనట్టియొకానొకసాధనము, ఖనిత్రి.

పాఱఁదోలు. దే స. క్రి. (పాఱఁగ+తోలు.) తఱుము.

పాఱఁజూచు. దే. స. క్రి. దృష్టించిచూచు. "తే. పాఱఁజూచినఁ బరసేన పాఱఁజూచు, వింటికోలగిరిపురారివింటికోలగు." విజ. ౧, అ.

పాఱఁబోఁత. దే. వి. పాఱఁబోయుట.

పాఱఁబోయు. దే. స. క్రి. (పాఱఁగ + పోయు.) కుమ్మరించు.

పాఱమ్ము. దే. వి. (పాఱ+అమ్ము) పాఱవాతియమ్ము.

పాఱవాతియమ్ము. దే. వి. (పాఱవాయి+అమ్ము.) పాఱయొక్క వాదరవంటివాదరగలబాణము. "అచ్చొట్టుబిడారుబొబ్బ మొకంబు పైసగ్గలంబుగఁబాఱవాతియమ్ములునిగుడ." ఆచ్చ. యుం, కాం.

పాఱవేయు. దే. స. క్రి. (పాఱఁగ+వేయు.) 1. విసరివేయు; 2. వదలివిడుచు (రొమ్ముపాఱవేసినాఁడు.)

పాఱవైచు. దే. స. క్రి. (పాఱఁగ+వైచు.) విసరివేయు. "ఎ. గీ. నిత్యంబులైన, కృత్యములఁబాసిదైవంబుకినుకనిట్లు, పాఱవైచునె మిన్నులుపడ్డచోట." పాం. ౨, అ.

పాఱాడు. దే. అ. క్రి. (పాఱి+ఆడు.) పాఱు, (మొదటిరూపము పాటియాడు. "ద. నడుచుచుఁగూరుచుండుచును నవ్వుచు నిల్చుచుఁబాటియాడుచున్." కాశీ. ౫, అ.)(చూ. తూఁగాడు.)

పాఱు. దే. అ. క్రి. 1. పరుగెత్తు; "ఉ. పాఱఁడురేచిదిక్కులకు బాహుబలోద్ధతుఁడుబంధురాజిలోఁ, దూఱఁడు ఘోరకృత్యమునిదూఱఁడు కంద్రినిమిత్రవర్గముల్, జాఱఁడుమాతృసంభువసహించుచుపర్వగృహంబులోనికిన్, దాఱఁడుకావరేయుఁడుకొంకుసొందఁడుకంటగింపఁడున్." భాగ. ౭, స్కం.—2. ప్రవహించు; (చూ. ఓటాఱు.) 3. ప్రసరించు. "ఉ. నేలోకబాణమెత్తిసినిరుఁడుజెబ్బదిరెండుబాణముల్, పుటికపొంత ప్రభావిధుని మేనికలంతబాటినట్లుడం, బాఁగసేసిరేనిలోధ్రప్రకరంబు మహీరుహంబుపైఁ, బాఱుతెంచుసేసె." ఉ, హరి. 3, అ. (ఇది కొన్ని క్రియలకు పూర్వమందును, కొన్నిటికి ఇంచుక్ప్రసమందును, మఱికొన్నిటికి ఆరంభార్థమునందును అనుప్రయుక్తమగుచున్నది. విరియఁబాఱు, తెల్లవాఱు, పండఁబాఱు మొ.)

పాఱుఁడు. దే. వి. (పాఱు+వాఁడు.) బ్రాహ్మణుఁడు.

పాఱుఁబోతు. దే. విశే. (పాఱు+పోతు.) పిఱికి.

పాఱుటక్క. దే. వి. (పాఱుఁడు+అక్క.) బ్రాహ్మణస్త్రీ. "సీ. పారసిపోనీదుపైనిత్రఁబాఱుటక్కలువాడుకుమ్మున్ ... ప్రోయు." అను. ౪, అ.

పాఱుటసుర. రూ. వి. (పాఱుఁడు+అసుర.) బ్రహ్మరాక్షసుఁడు. "సీ. అనిమిషదత్తసత్యములనెడు ప్రాణంబులరులఁ, బ్రాణదశలఁగా ద్రుంచె పాఱుటసుర." అము. ౬, ఆ.

పాఱుటాకులు. దే. వి. బ. (పాఱుఁడు+ఆకులు.) మునులు లోనగువారు వస్త్రము నకు మాఱుగా కట్టుకొనెడియాకు దిసను ఆకులు "పాఱుటాకులదికట్టునదిదప్ప." య. ౧, ఆ. (వృత్తియందే కకారాంతము. "పాఱుటాకుగుంపు." చంద్రా. ౨, ఆ.

పాఱుడు. దే. వి. పాఱుట, ప్రవాహము.

పాఱుతి. దే. వి. బ్రాహ్మణభార్య, బ్రాహ్మణి.

పాఱు తెంచు. దే. అ క్రి. 1. పరుగెత్తివచ్చు; "క. వారించు చుఁ బాఱుతెంచి పడికంధరుఁడల్." భార. అర. ౫, ఆ.–2. ప్రవహించు. (చూ. ఎగకను రెండవయర్థము.) (ఇందు సార్థకముగ తెంచు.)

పాఱుపోఁగు. దే. వి. దూరదూరముగాపోయు నూలిపోఁగు.

పాఱుపోఁగుపోయు. దే స క్రి. దూరదూరముగా నూలు పోఁగుపోయు.

పాఱువాఁడు. దే. వి. బ్రాహ్మణుఁడు. "మత్తకోకిల. రాజయోగ్యములైన యీహయరత్నముల్ జవసత్త్వవి, భ్రాజితంబులు వాని కేటికిఁ బాఱువానికినంచు." భార. అర. ౪, ఆ.

పాఱు వేఁట దే. వి. దేవోత్సవవిశేషము.

పాల. యు దే. వి. 1. ఒకానొకపిట్ట, దాసము; 2. క్షీరికి. (దీనిభేదము.–చిఱుపాల.) విశే. శ్వేతము. (చూ. పాలకొడిస.) (ఇది పాలుధాతుజ్యదంతము.)–గ్రై. పాటలము.

పాలంకర్య. సం. వి. అ. స్త్రీ కుందురుష్కమనెడు గంధద్రవ్యముకి. (రూ. పాలుక్య.)

పాలకడలి. దస్. వి. (పాలు+కడలి.) క్షీరాబ్ధి.

పాలకడలి వెన్న. దస్ వి. చంద్రుఁడు, సముద్రనవనీతము.

పాలకన్ను. దే. వి. ధాన్యవిశేషము.

పాలకాయు. దే. వి. భక్ష్యవిశేషము.

పాలకి. గ్రై. వి. పల్లకియొక్క రూపాంతరము. "ఉ. పాయుతోలంగు కుంచముభయపార్శ్వములఁ బగళంబు సేయుచుఁ, దోయజలోచనల్ గాలిదితోఁజనుదేరఁగఁజెండ్లికాఁడు, రత్నాయతనైభవస్ఫురణ సంతిపురంబు నకేగుదెంచెఁ దై, దాయఁ గదిద్దిసైచినకడానిముసుంగు పసిండిపాలకిన్." గ్రై. ౭, ఆ.

పాలకీ. గ్రై. వి. పాలకియొక్క రూపాంతరము.

పాలకీబొంగుచుక్క. దస్. వి. మఘానక్షత్రము.

పాలకుఁడు. సం. విశే. (అ. ఈ. అ) రక్షకుఁడు.

పాలకుప్ప. దస్. వి. (పాలు+కుప్ప.) పయోరాశి. "అ. గొల్లలిరిఁ బాలకుప్పఁ ద్రచ్చి." భాగ. ౧౦, స్కం.

పాలకూర. గ్రై. వి. (పాలు+కూర.) మధుస్రవకి.

పాలకొడిస. దస్. వి. శ్వేతకుటజముకి.

పాలకోయ్య. దే. వి. (చూ.) యూపము.

పాలగచ్చె. దే. వి. సన్నమున్నగుపులుఁగు.

పాలగరువు. దస్. వి. మీఁద ఇసుకగలచౌరిపాఱునేల.

పాలగార. దే. వి. (చూ.) పాలగచ్చె.

పాలగుంజె. దస్. వి. (చూ.) యూపము.

పాలగుమ్మ. దే. వి. పాలపిట్ట, దాసము. అ, పా.

పాలగుమ్మడు. గ్రై వి. (పాలు+గుమ్మడు.) నల్లనిగుమ్మడు, క్షీరవిదారికి. (ఇక్కడ వ్యతిరేకలక్షణ.)

పాలగొలిమిడి. దస్. వి. (పాలు+గొలిమిడి.) పయస్విని.

పాలగోఁకుడు. దస్. వి. (పాలు+గోఁకుడు.) కోఁకయొత్తినపాలకుండలోనియడుగంటు.

పాలఘ్నము. సం. వి. అ. పుం. కుక్కగొడుగు.

పాలచేఁప. దే. వి. ఒకవిధముతెల్లచేఁప.

పాలచేరులు. దస్. వి. బ. గళేసరము. "సీ. పాలచేరులుఁబట్టి సూలింపబలిమినీడ్చుకొనిపోంకలఁ దూఱిచుట్టఁబెట్టు." సాన్. ౪ ఆ. (రూ. పాలచేర్లు. "ఉ. పారెకుఁబాలచేర్లుబలుకాగిలముల్ కబళించియీడ్వఁగా." ఉ, రా. ౭, ఆ.)

పాలచోఱు. దే. వి సముద్రమునసుండి మనుష్యులను భక్షించెడు తెల్లనిచోఱుచేప.

పాలడ. దస్. వి. (పాలు+అడుగు.) బిడ్డలకుపాలుపోసెడు చిన్నగంధము.

పాలతుత్తము. దస్. వి. అంగడిమందువిశేషము, ఖర్పరి.

పాల తేఁకు. దే వి. తేఁకుడినుస, గృహద్రుమముకి.

పాలనము. సం వి. అ. న. రక్షణము (ఇది అకారాంత స్త్రీలింగము నగును.)

పాలపండ్లు. దస్. వి. బ. (పాలు+పండ్లు.) పుట్టుదంతములు. "తే కృతవయఃపానవమేఘపృథుకములకు, రాలెనొయ్యనపడగండ్లపాలపండ్లు." అము. ౪, ఆ.

పాలపాపఁడు. దస్. వి (పాలు+పాపఁడు.) పాలుత్రాగెడు బిడ్డఁడు.

పాలపూస. దే. వి. తెల్లనిగాజుపూస, చంద్ర.

పాలబుగ్గలు. దస్. వి. బ. (పాలు+బుగ్గలు.) పాలంటినబుగ్గలు. (చూ. కదలాడు.)

పాలమన్ను. దస్. వి. ధవళమృత్తిక, మట్టి.

పాలము. సం. వి. అ. పుం. 1. గొయ్యపడిగము; 2. (చూ) మడ్డు.

పాలమున్నీటికూఁతురు. దస్ వి. (పాలమున్నీరు+కూఁతురు.) లక్ష్మీదేవి, క్షీరసాగరకన్యక.

పాలమున్నీటియల్లుఁడు. దస్ వి (పాలమున్నీరు+అల్లుఁడు) విష్ణువు. "ఎ, గీ. గంధవాహంబులేదునుగఱులుగాఁగ, విలయ కాలానలజ్వాలనులికిగాఁగ, లచ్చిచనదోయితుంకుము లచ్చినయుగఁ, బాలమున్నీటియల్లుండు బాణమయ్యె." భీ. ౪, ఆ.

పాలమున్నీరు. దస్ వి. (పాలు+మున్నీరు.) క్షీరసాగరము.

పాలవాఁగు. గ్రై. వి. (పాలు+వాఁగు.) క్షీరాబ్ధి. "క. ఇరుదెక్కమెసలూర్పులు, దొరకొలపుంబాలవాఁగుతోఁగలయనుం గై." అచ్చ. బాల, కాం.

పాలవిఱుగుడు. దస్. వి. (పాలు+విఱుగుడు) కాఁగినపాలు ఏదేనియొకదోషముచేత విఱిగిపోయి నీళ్లుగా వేర్పడినభాగముపోఁగా మిగిలిన చిన్నచిన్న తెల్లముద్దలు, ఆమిక్ష.

పాలవెల్లి. దస్. వి. (పాలు+వెల్లి.) క్షీరాబ్ధి. "క. వెల్లుగఁగర్ముల కొర్కులు, వెల్లిగొలుపుమెదపుపాలవెల్లినిబుట్టెన్." భాగ. ౧౦, స్కం.

పాలసుఁడు. వై. విశే. 1. మూర్ఖుఁడు, "మ. వసుధాధీశ్వరు లీపటుల్ పటుశిలావర్ణంబుచేఁ గొందఱు, గ్రహమోక్షతిఁ గొంద ఱుగా మశిసిరి గా వారిక్షింపిదా, లనునిందోలు." ఉ. రా. ౭, ఆ.—2. దుర్జనుఁడు*. "తే. పాలసుమేఁకరి గ్రన్నఁ దోఁడి తెగల, యాలువులు మొక్కపటిచియుమేలిశత్త, లావిపైనెక్కమోఁకి పాలసులవిల్లఁ, ఆదుమఁగలబల్లిదుఁ డిదినెగడవెకంద్రి." అచ్చ. బాల, కాం.

పాలసున్నము. దవ్య. వి. పాలగచ్చు. "సీ. పటుపీఠములె బాలుఁ బాలసున్నమొనర్పక గ్రక్షములెబాలుఁ జాఁడుభూయ." వసు. ౪, ఆ.

పాలాడు. దే. స. క్రి. (పాలు+ఆడు.) ఖండించు. "క. వలఁ బాతీనవానినిభఁబు, లలుఁగులఁ బాలాడిరి." హర్వి. ౪, ఆ.

పాలానుగు. దవ్య. వి. (పాలు+అనుగు.) దుగ్ధకుంభికి.

పాలారుచే. దే. స. క్రి. (పాలు+ఆరుచే.) ఉపేక్షించే. (చూ. పాలార్చు. "క. బాలుఁడు రమునను గ్ర, వ్యాళ్యసుధరి యుంచియాపువమేత్రుపరక్షక, పాలునిఁ ద్రుంచకయారక, పాలార్చులశీతికుభ ప్రదయింగా." (చూ. ముందుపద్యము.) భాగ. 3, స్కం) (దీనిని కవిత్రయమువారును ఇతరులును పటి చేపట్టి అనుభూఁవ్వకాలికానమాపక క్రియలకువెనుకఁ జేర్చి ప్రయోగించియున్నారు.)

పాలావు. దవ్య. వి. (పాలు+ఆవు.) మిగులపాలిచ్చెడియావు, పయస్విని.

పాలాశము. సం. వి. అ. పుం. ఆకుపచ్చని. విశే. ఆకుపచ్చనిది.

పాలాసత్రాళ్లు. దవ్య. వి. బ. గుజ్జుమంకాళ్లగట్టుత్రాళ్లు.

పాలించే. సం. స. క్రి. రక్షించే, కాపాడు.

పాలిండ్లు. దవ్య. వి. బ. (పాలు+ఇండ్లు.) స్త్రీ స్తనములు.

పాలిక. సం. వి. అ. స్త్రీ. వివాహకాలమునందు నవధాన్యములు నాటుపోసెడుకరావవిశేషము (చూ. జేజేము.) (ఇది సంస్కృత పదముగా అనేక గ్రంథములయందు ప్రయోగములు కనఁబడుచున్నవి. ఒకానొకనిఘంటుకారుఁడు దీనిని తెనుఁగుగా వ్రాసియున్నాఁడు.)

పాలికాఁపు. దే. విశే. (పాలు+కాపు.) భాగస్థుఁడు.

పాలిచేట్టము. దే. వి. (పాలు+చేట్టము.) పాలివాఁడు.

పాలితము. సం. వి. అ. పుం. పెద్దచేఁకుకి. విశే. 1. రక్షింపఁబడినది; 2. పెంచుకొనఁబడినది.

పాలిని. సం. వి. ఈ. స్త్రీ. కల్లతెగడకి. విశే. పాలించునది.

పాలివాఁడు. దే. వి. (పాలు+వాఁడు) 1. జాతి; 2 పాలేరువాఁడు విశే. భాగస్థుఁడు.

పాలు. యు. దే. అ. క్రి. తెల్లవగు (వానిముఖము పాలిపోయినది.)—వి. 1. భాగము, (ఈసొమ్ము నాకిపాలికివచ్చినది.) 2. వంతు; (ఈపనిచేయుటనాపాలు.) 3. వశము, "క. నృపతన్త్రైశ్వర్యధర్మము, అపాపకర్మములుజీవనాభావముపా, లుపడిన బ్రాహ్మణుఁ డకుపర, కపాత్రముగుకూద్రకర్మకర్తృత్వమునకా." భార. శాం. ౫, ఆ —4. సమీపము; (వానిపాలికిపొమ్ము.) 5. బ. ప్రాలు యొక్కరూపాంతరము (చూ. పాలుమాలు)—వై. 1. క్షీరము; 2. మట్టికెంపులుచెట్లయందుకలిగెడు తెల్లనిరసము*

పాలుగొను. దే. స. క్రి. (పాలు+కొను.) పంచుకొను. (చూ. పాల్గొను.)

పాలుపడు. దవ్య. అ. క్రి. 1. భూనుకొను; "తే. భరమలేమలు పావంగఁ బాలుపడిన, యమరతరుత్రుల్ కొదవెఁ యన్నములరేము." వై. ౪, ఆ. — 2. స్వాధీనమగు. "ఆ. ఎదటనున్న నెదటికేగిన నీపాద,పద్మభక్తిమాకుఁ బాలుపడును,గాకమరలయగుచు." అధ్యా. బాల, కాం

పాలుపుచ్చే. దే. ప్ర. (పాలుపోఁకేయు.) 1. విభాగించే; 2. నిర్ణయించే. "ద్వి. పాలుమసిల్లు నేర్పుతోఁచియారెంటేఁ, బాలుపుచ్చిసమిఁదబాధింపుమనఁడి." పా. ౪, భా.

పాలుపోవు దే. అ. క్రి. 1. విభక్తమగు; 2. నిర్ణీతమగు. (నాకు అది యెటుచేయుటపాలుపోలేదు.)

పాలుబాన. దే వి. ఉభయరాశియైన అంబారములో కాఁపువానికి చేరవలసిన వర్తనధాన్యము.

పాలుమాలిక. దే. వి. ప్రాలుమాలికయొక్క రూపాంతరము. (చూ. పాలుమాలు)

పాలుమాలు. దే. అ క్రి. ప్రాలుమాలుయొక్కరూపాంతరము. "రగడ పాలుమాలికపాలుమకతనపాలురిదునఱపాలుడాఁచెను." చంద్ర.

పాలువెట్టు. దే. స. క్రి. (పాలు+పెట్టు.) 1. భాగించే; పంచ. నా. ౧, ఆ.—2. నిర్ణయించే.

పాలెలు. దే వి. బ. బిల్లలమొలత్రాటియందలి వెండిబంగారముల బిల్లలు. ["క. ఒక్కలగొదవలిపాలెం, ఒక్కఁగఁదొరియున్న క్రూర సర్పముకదనం, బొక్కటియుండఁగఁగనుఁగొని, యక్కజముగ వలికఁజూపియకఁడిట్లనియెఁ." (ఇందుపాలె అనునదివేఱుపదముగాక అదిజానీయున్నపక్షమందు దానికి వాదర అర్థమగుచున్నది.) భో. ౪, ఆ.]

పాలేరు. దే. వి. (పాలు+ఏరు.) మేఁడిపాలికిదున్నెడుమనుజుఁడు.

పాలేరువాఁడు. దే విశే. మేఁడిపాలికిదున్నెడుమనుజుఁడువాఁడు.

పాలేఱు. దవ్య. వి. (పాలు+ఏఱు.) 1. క్షీరనది; "క. ఎండపదచేరవాతెల, లెంద వడిగానదదిమారుతేరితలవారి, ముండల తొండవహిందన, పాండిత్యమ్మునఁదనర్చుపాలేటిఁడిరిగా." వర. ౪, ఆ.—2. క్షీరాబ్ధి "దండకము. పెంపురాణింపఁదోలేప్పులుఙా వేల్పులుగా గూడిపాలేఱువత్రమ్మచోమేటికామేటిమైయెత్తినపవ్వం పుఁగవ్వంపుగట్టైపుఁగారేఁపుసగాదాల్పవా." నీలా. ౨, ఆ.

పాల్కడలి. దవ్య. వి. పాలకడలియొక్కరూపాంతరము.

పాల్గొను. దే స. క్రి. పాలుగొనుయొక్కరూపాంతరము. "క. మనుమలుతొతధనముపా, ల్గొనయోగ్యతగల్గినంచుకొనుచోఁదముఁగా, జనకులుపెక్కండ్రైనను, జనకులయంశములుగొనుటసిద్ధ క్రమింగా." విజ్ఞా. వ్య, కాం.

పాల్పడు. దవ్య. అ. క్రి. పాలుపడుయొక్కరూపాంతరము. (భూనుకొనుటకు. "ఉ. భల్లకరక్షుకింభాన్నగమిత్తుఁ క్రుంతఁ గఁగొందజాశ్తెం, భల్లిదులంగఁబాల్పడిరి." రామా. ౨, ఆ)

పాల్మాలిక. దే వి. పాలుమాలికయొక్కరూపాంతరము.

పాల్మాలు. దే. అ. క్రి. పాలుమాలుయొక్కరూపాంతరము.

పావంచే. దవ్య వి. మెట్టు, సోపానము

పావకము. సం. వి. అ. పుం. 1. చిత్రమూలము; 2. తడికి; 3. నల్లికి.

పావకుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని; 2. సూర్యుఁడు 3. మంచినడవడికలవాఁడు.

పావకోళ్లు. ద్వి. వి. బ. కొయ్యతోఁ జేసిన పాదరక్షలు, పాదుకలు.

పావటీలు. దే. వి. బ. మెట్లు, సోపానములు.

పావడ. దే. వి. 1. స్త్రీలు మొలఁగట్టుకొనెడు వస్త్రవిశేషము; "గ్రుమ్మి యుఁగుదురన్ బువలోకదవసిజల్లు పావడలొగిఁగట్టి." చంద్ర.– 2. ధౌతవస్త్రము; "సీ. గలవెంద్రుకలు పావడలనదియద్దికి ధ్రువ నడియార్పి పువ్వు ముడిచి." కళా. 2, అ. "మ అవనీ కన్యకఁగూడియుట్లు తమరాహారంబులందృప్తులై, యవనీకాగ్రణి కామినీరమణివాక్యకంగధృంగారకాం, బువులఁ ధౌతకరానవారుణ పవాళ్యుండైన దోభూమివు, త్రివెనఁబావడయిచ్చెఁ సైట, దడి యుత్తికాభర్తపాదాబ్జముల్." ఉ, రా. ౬, అ.–3 వస్త్రము. "వ. ఆక్షణంబ తెచ్చినచ్చెలియుందానుఁ పూలకుప్పఁ బావడయిడలించి." త్రిభా. ౧, అ.

పావడము. దే. వి. కానుక. "ఎ, గీ. అనుచునీవాల్గుమణులును సంబురాళి, పావడంబుగనాచేతఁబనిచెనీవు." విక్ర. ౫, అ.

పావనము. సం. వి. అ. న. 1. పాంతకవాదిప్రాయశ్చిత్తము; 2. జలము; 3. గోమయము; 4. రుద్రాక్షము, పుం. 1. అందుగుబంకతోఁ జేసినధూపద్రవ్యము; 2. పశ్చిముంటనిలిచేరుకీ. విణ. పవిత్రము.

పావని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆవు, 2. గంగ; 3. తులసికి ఇ పుం. 1. భీముఁడు; 2. హనుమంతుఁడు విణ. పవిత్రురాలు.

పావలి. దే. వి. చిన్నజాతిగోఁగురాకు, చిచిల్లిక.

పావలు. వై. వి. బ. పావకోళ్లు. (పాగలుయొక్క రూపాంతరము చూ. తలిమము.)

పావాడము. దే. వి. (చూ.) పవాడము.

పావాలు. వై. వి. బ. పాగాలుయొక్క రూపాంతరము.

పావి. వై. వి. పాపి. "ఉ. ఇప్పుడునూఁగయుఁగ, పావులనోరు నీయెడమపాదతలంబునఁ దన్నినట్లుగా, నీవొకయింతయావురని యేడ్వఁ గదన్నకుమారకన్నరూ." (ఈ పద్యము ముందుభాగమును చూ. తలపోఁతకడ.) పర. ౨, అ.

పావు. వై. వి. నాలవభాగము, వరాలో నాలవభాగము*.

పావురపుఁబలుకు. దవ్. వి. (పావురము + పలుకు.) మణితము.

పావురము. వై. వి. పావురాయి, పారావతము.

పావురాయి. వై. వి.——వై.——

పావులా. వై. వి. రూపాయలో నాలవభాగము*.

పాశకము సం. వి. అ. పుం. పాచిక, అక్షము.

పాశము. సం. వి. అ. పుం. 1. త్రాడు; 2. కేశవాచ్యయము లకుఁ బరమైనచో వానిసమూహము; (కేశపాశము మొ.) 3. కర్ణకర్ణ పూర్వకమైనప్పుడు మకర్ణము; 4. ఛత్ర పూర్వకమైనప్పుడు పరిప్రతచ్ఛత్రము

పాశి. సం. వి. న. పుం. 1. వరుణుఁడు, 2. యముఁడు; 3. వ్యాధుఁడు. విణ. పాశధరుఁడు.

పాశుపతము. సం. వి. అ. పుం. 1. పశుపతియధిదైవతముగాఁ గలయొకయస్త్రము; 2. పశుపతిమతము; 3. బకపుష్పముకీ. విణ. పశుపతియందానుగలది.

పాశుపాల్యము. సం. వి. అ. న. గోమహిష్యాదిపోషణ వృత్తి.

పాశ్చాత్యుఁడు. సం. వి. అ. పుం. వరుణుఁడు. విణ. 1 పడమటివాఁడు; 2. వెనుకటివాఁడు.

పాశ్య. సం. వి. ఆ. స్త్రీ. పాశములసమూహము.

పాషండము. సం. వి. అ. పుం. ఒకమతము.

పాషండుఁడు. సం. వి. అ. పుం. వేదబాహ్యుఁడు. (చూ. పాషండి. న. పుం.)

పాషాణదారకుఁడు. సం. వి. అ. పుం. రాయికొలుచేసెడి వాఁడు, కాసీఁడు.

పాషాణదారణము. సం. వి. అ. పుం. (చూ.) కాసెయులి,

పాషాణము. సం. వి. అ. పుం. రాయి, శిల, గ్రావము

పాసఁగు. దే. వి. కాలిధాన్యవిశేషము. "సీ. పెఁటేటివరినీట, నిరుగారుచుంబఁడుఁ బాసంగు పరిచేలువపిఁడిబాయు." భీ. ౨, అ. (మొదటిరూపము ప్రాసఁగు.)

పాసనము వై. వి. కసువుపెట్టుట, విరేచనము.

పాసిక. వై. వి. పాచిక మొదటిరూపము.

పాసెము. వై. వి. పాయసము (చూ. వణ్యాగరము.)

పాళ. దే. వి. పోఁకలోనగువానిఁ ద్రుంచుకోడిమూగుత్తి, అడాకి. "రగడ. పాళకల్లదిపోఁకఁద్రాఁకబందముదెగియె." సావ. 3, అ.

పాళము. యు. దే. వి. 1. విధము; 2. సమయము. "రగడ. భామకోయకువేగపడి పూఁదోకఁబోళముగాదునేటికి." పా. ౪, అ.–వై. 1. బంగారులోనగువానికడ్డీ*; 2. కొలఁది*. "ఉ. పాళముమీఁఱఁ జెద్దపెద్దపాళములై బలితంపుఁగొఁగులఁ, మూలుగు మన్న ప్రాఁబడిమించి ధనార్థులిచ్చు." (ఇది యీ రెండర్థములకుదాహరణము.) పాండు. ౪, అ.

పాళా. వై. వి. బంగారులోనగువానికడ్డీ*. (పాళముయొక్క రూపాంతరము.)

పాళి. ఉభ. వై. వి. 1 జోడమూడెడువంతు*; 2. పాళెముపోఁత*. "గుర్తమనుజపాళులో." హన. 3, అ.–సం. ఇ. ఈ. స్త్రీ. 1. అంచు. 2. గురుతు; 3. చోటు, 4. వరుస; 5. చెవితమ్మి; 6. కొండనెత్తము; 7. మీసములుగల ఆఁడుది; 8. పేను.

పాళియ. వై. వి. పాళె*.

పాళియము. వై. వి. పాళెమునకు మొదటిరూపము. (దండునకు– "ఉ. అవనిఁదిరోఁగలమృగావలిఁబక్షుల సంహరించితా, రావని ధృత్తలాటపులనాటకకుల్ మృగయావిహారముల్, చేవదలిర్పఁజేయు టకుతిప్ప మపాళియమెత్తి." కళ. 3, అ.)

పాళీ యు, దే. వి. వ్రాపెడియుపకరణముయొక్క మొన. వై. 1. జోడమూడెడువంతు*; 2. బ. జోడము. 'పాళులభిన్నంబులే." భాగ. ౧౦, స్కం. పూ. (పాళియొక్క రూపాంతరము.)

పాళె. వై. వి. జోడమూడెడువంతు*. (పాళెయయొక్క రూపాంతరము.)

పాళెంబుదిగు. దవ్. అ. క్రి. (దండు.) ఒడియు. (చూ. పాళెము.) (ప్రే. పాళెంబుదించు. "సీ. పాళెంబుదించుచోఁబటు నంబుసేయుచోనెందులఁగ్రుడుకానినేర్పు." ఉ, రా. ౪, అ.)

పాళెగాఁడు. దవ్ వి. (పాళెము + కాఁడు.) పాళెముపట్టుదొర. "ర. భువనబంధుఁడులేనియరాజకంబుచే, తనరపరిపరిపరించి తమధామ్ములింతఁకటిపాళెగాఁడొగిఁ." అని. 3, అ.

పాళెము. వై. వి. 1. కావలి; "ఉ. సందిబిదాయకాదిగణనాథులు గూడిపృతాప్రతిప్రులై, యుండకుపాళెముందురుముకీకథలన్య ఇపావ

ధానులై, నందిరినాయక దిగణాధులుగూడిళ్ళశాస్త్రకర్తలై, యుండ యుంబాళెముండు రిమహాప్రభుపటిరక్షవాటికా." ఢి. 3, అ.- 2 పాళెగాడివట్టణము*; 3. చిన్నపట్టణము*; "సీ. కూడుపాళె ములుతెంపునగల్పిపాదలుజాబిల్లిశాలుపుకొల్పుటిరమెంత." య ౧, అ.-4. దండు*, "ఉ. దళ్ళవలం- బాళెముడించియుక్కు- దళ్ళబాణకృపాణధనుర్ధరుండవై, యాలవయుండు ప్రౌశ్వదళిదవ్వారకవ్వము గొవ్వతూపులన్." ఉ, రా. ౭, అ.- 5. దండువిడియు పోటు*. "వ. రాజన్యలుకొందరిగి దండునకుబాళెంబులుదిగం బాళెంబులెత్తింగి." రామా. 2, అ.

పాళెముపట్టు. దన్. వి. పాళెగానిరాజ్యము. "సీ. కముతాకర ములుపాళెముపట్టుకొనెగదనెం మంకీనాదినయందలారే." చంద్ర.

పి.

పింగ. సం. వి అ. స్త్రీ. 1. గోరోజనము; 2. పార్వతి; 3. ఇంగువ, 4 కాడ. అ. న. ము. కుంకుమపువ్వు. పుం. గోరోజనపు వర్ణము, విణ. గోరోజనపువర్ణముగలది.

పింగలి. దే. విణ. వెరుకటిది, వెరుకటివాడు. "ఉ. మోదమునంద మాధవుని ముంగలిగానడపించితానుదు, శ్వేతబలానిష్ఠుండగుచుం బింగలియైచనదేవకోటికా, ర్యోద్యమయుల్లంగూడుకొనియుండొరుం బల్కు-చుశక్రమోక్షణా, హ్లాదముగోరిపెంపున రయంబెనంగన్ బలితెంచిరాయనన్." నిర్వ. ౬, అ.

పింగటించు. గ్రా. వి. అతిశయపు మాటలాడు. (రూ. పింగళించుట)

పింగళ. సం వి. అ. స్త్రీ. 1. దక్షిణపుదిక్కు-నందలి ఆడేనుగు; 2. ఒకనాడి; 3. పైడికంటి; 4. ఒకానొకవేశ్య. అ. పుం. సంవత్సరవిశేషము. (రూ. సంవత్సరము.) ము. 1. గోరోజనము వంటివర్ణము; 2. కోతి; 3. ఒకపాము, 4. ముంగిస; 5. నిధి విశేషము. విణ గోరోజనమువంటివర్ణముకలది.

పింగళుడు. సం. వి అ. పుం. 1. సూర్యునిప్రక్క-నుండు వారిలోనొకడు; (రూ. దండుడు.) 2. అగ్ని; 3. శివుడు.

పింగాణి. దే.వి. ఒకవిధము తెల్లమట్టిపాత్రము. "గాజపింగాణి." రుక్మాం. ౪, అ.

పించియము. వై. వి. పించెము. "సీ. చిప్పమాటవానిచిన్నవళ్ళెలవానిఁ జేరిపించెమ్ముపించియమువాని." పాండు. ౧, అ.

పించెము. వై వి. నెమలిపురి. (పించియముయొక్క-రూపాంతరము.)

పించేము. వై. వి. మదము*.

పించను. ఆం. వి విరకాలము పనిచేసినందుకై యిచ్చుమనోవృత్తి.

పింఛము. సం. వి. అ. న. 1. నెమలిపురి; 2. కృష్ణునిశిరోభూషణము.

పింజ. సం. వి. అ. స్త్రీ. 1. దూది; 2. పసుపు. అ. న. ము. 1. బలము; 2. హింస. విణ. కలతపాటుగలది.

పింజనము. సం. వి. అ. న. దూదేకువిల్లు.

పింజరము. సం. వి. అ న. 1. బంగారు; 2. హరిదళము. పుం. 1. ఎఱుపుమించిన పసుపువర్ణము; 2. శాత్రవము. విణ. 1. ఎఱుపుమించిన పసుపువర్ణముగలది; 2. కలతపాటుగలది.

పింజలము. సం. వి. అ. పుం. మిక్కిలి కలతపాటుగల సేనలో కలహపడి.

పింజింజా. దే న. క్రి. 1. పింజెపోవు; "సీ. పింజించియట్టి నిగుళ్ళవద్భనిపబులతోలుగారుమెఱుగులుదు ఱఁగలింప." కవిక. ౬, అ.-2. పీల్చుబలుకరింజు. "మ. ఇభరాజేంద్రుడు హస్తరంధ్రములనీరొక్క-ంచిపూరించిదం, డభమార్గంబుననిక్కి-వడినుద్ధానించిపింజింప." భాగ. ౮, స్కం.

పింజిక. సం. వి. అ. స్త్రీ నూలిచుట్ట, తూలనాళిక.

పింజూషము. సం. వి అ. పుం. కర్ణమలము, గులిమి.

పింజె. దే. వి. 1. ముందుచెక్కు-కొనెడివస్త్రపుకుచ్చు; "సీ. సరిలేని రాకట్టుజాళువామొలకట్టుబిదగారునీర్కా-విపింజెతోడ." పావ 3, అ.-2. వెనుకజెక్కు-కొనదోవతికొంగు. "మ. సింహపిడగాపెను చక్కి-పింజెవదలక జేవట్లుకుగా వచ్చెన్." ఉ, రా. ౬, అ.

పింజె. వై. వి. 1. దూదేకువిల్లు, పింజనము, (రూ. పింజారి.) 2. బాణముక్రిందిచివర, పుంఖము*. "శే. వాడలతిచిత్రకర రాఘవంబుపేర్చి, కేర్పియుండొరుకుయునేయఁబింజపింజ, గఱచు కొనిపాఱుతూపులొక్క-టియుఁబోలె, గానుపించుచుఁదఱఁపించె గడలపోరు." కళా. ౮, అ.

పింజెనగ్రోవి. దే. వి. (పింజెన+గ్రోవి.) చిమ్మనగ్రోవి. "ద. సరవలియుండువిలాసినులధవ్వనిచేసికుమారుపైఁదని, ర్భరకరిసేన నర్వదిశలంబులురంబునఁగాడనెత్తుగా, విరుసనుగంటుఁబొందోరఁగి పింజనగ్రోవులరీతిఁబాఱఁగా, నరుణమురీచిమాలిక్రియసర్కా-రపటి వెలింగనాజలోన్." వై. ౨, అ.

పింజారి. దన్. వి. (పింజ+అరి.) దూదేకువాఁడు. (సంధిని వర్ణవికారము.)

పింఠ. సం. వి. అ. స్త్రీ. విటజనసమాశ్రయము. (రూ. వేశము.)

పిండపుష్పము. సం. వి. అ. న. 1. మెట్టనూయి; 2. అశోకపుఁబువ్వు; 3. దాసనపుఁబువ్వు.

పిండము. సం. వి అ. న. 1. ప్రదుకుఁదెరువు, 2. ఇనుము పుం. 1 అన్నపుపిడుచె; 2. పితృదేవతలకిచ్చెడు అన్నపుముద్ద; 3. గర్భము; 4. శరీరము; 5. శరీరమునందు ఏకదేశము; 6. గృహమునందు ఏకదేశము; 7. చెండు; 8 గజకుంభము, 9. బోళము, 10 బలము; 11. సమూహము, 12. దట్టము; 13. చిల్లమద్ది; (రూ. పిండకము.) 14. దానవము*.

పిండలి. వై. వి. ముద్ద. "వ. కసిమసంగిసమారిపిసికిపిండలిచేసిన చందంబునంగొండలైనకండలలోఁగలసి." ఉ, హరి. ౪, అ.

పిండాభ్రము. సం. వి. అ. న. వానతూర.

పిండాలువు. సం. వి. ఉ. పుం. చేమకంద*.

పిండి. ఉభ. వై: వి. బియ్యములోనగువాని పొడి, పిష్టము. సం. ఈ స్త్రీ. 1. సమూహము; 2. ఒకవిధము ఈఁదు*, 3. ముంగి*; 4. పారి*.

పిండిక. సం. వి. అ. స్త్రీ. 1. బండికంటినడిమిదూము; 2. మరువ్ఛ-దేశమునందు అందుగుబంకలోఁజేసెడు ధూపద్రవ్యము; 3. పిక్కయందలిమాంసము.

పిండికూడు. దన్. వి. సంకటి.

పిండికూర. వై. వి. ఒకవిధముకూరాకు. "అ. ఉల్లిపువ్వుగాయ ముల్లంగిపొరకాయ, పిండికూరకోతిబీరకాయ, చిట్టిమెడికాయ చెం దలివంకాయ, కానిమంచికూరగాయఁలును." వై. ౪, అ. (దీనినే పిండిదొడ్డికూర అందురు.)

పిండికొండ. వై. వి. వృక్షవిశేషము, కొండపిండి.

పిండితము. సం. విశ. (అ. ఆ అ.) 1. దట్టము; 2. గుణింపఁబడినది; 3. ఎంచేఁబడినది; 4. చేర్పఁబడినది.

పిండిదొండ. వై. వి. కుర్కుటుఁడికీ.

పిండిపోఁకలు. వై. వి. బ. గుడపిండములు.

పిండిమిరియము. వై. వి. పులుసులేక పలుచేగానుండిన వ్యంజన విశేషము.

పిండిలము. సం. వి. అ. పుం. (చూ.) వంతెన.

పిండివంట. దృ. వి. 1. అప్పములోనగు అపూపము; 2. చెక్కలములోనగుభక్ష్యము.

పెనుపు. దే. వి. 1. పెంచుట; "ఆ. పరిజనములఁబెనుపుపతికి హితము." భార. శాం. ౨, అ. –2. వృద్ధి, 3. ఆధిక్యము; "పెనుపునకాశంబలిమియుబ్బుంబిహితములే." భార. శల్య. ౧, అ.– 4. మహత్త్వము. "క. వినుమునరేశ్వరార్జుని, పెనుపును హిందుద్రుపదుఁడు వచ్చి ప్రియమునఁ దనకిచ్చి, తనునర్థింపఁగనిచ్చెను, గొనుమనిరాకంబులెఱుఁగఁగుండలయుగముల్." భార. ఉద్యో. ౨, అ.

పెనుమసనము. ద్వ. వి. (పెనుపు + మసనము.) కాశి. "పెనుమసనంబునంగలవు పెక్కులుతీర్థములు." కాశీ. ౬, అ.

పెనుమినుకులు. దే. వి. బ. (పెనుపు + మినుకులు.) వేదము. (చూ. పేరిమిఁగాఁడు.)

పెనుమ్రాను. దే. వి. (పెనుపు + మ్రాను.) దుండిగము.

పెనువెల్లి. దే. వి. (పెనుపు + వెల్లి.) ప్రళయకాలమునందలి యేకార్ణవము. "వ. అప్పెనువెల్లియుల్లసదంగిపోవందొడంగునెడ." భార. అర. ౪, అ.

పెనువ్రేలు. దే. వి. (పెనుపు + వ్రేలు.) బొటనవ్రేలు, అంగుష్ఠము.

పెన్న. వై. వి. పినాకినీనది.

పెన్నడపులుఁగు. దే. వి. (పెన్ + నడపులుఁగు.) కురరము.

పెన్నెరు. దే. వి. పెన్నేరుయొక్క రూపాంతరము.

పెన్నేరు. దే. వి. అశ్వగంధి.

పెన్నిటి. దే. వి. పెనిమిటియొక్క రూపాంతరము. "పెన్నిటివత్తము." కళా. ౭, అ.

పెన్మి. దే. వి. పెరిమెయొక్క రూపాంతరము. "ద్వి. జనకరాధను కూతురుఁడిట్టియెడలఁ, దెన్మిలువలుకునేపెర్చినక్తి, నమ్మదంబుగఁ జోకిలయుయెందుఁగాక." భాగ. ౧౦, స్కం.

పెయ్య. దే. వి. 1. పాలువిడిచిన ఆఁడుదూడ, (చూ. కలుగు.) 2. దూడ; "క. దయకుచిపిదుకఁగఁ బాత్రము, వినరుహముగఁ జిత్రరథుఁడు పెయ్యగఁగొనిరిం, పెనఁగఁగ గానము శరం, బనముసగం ధర్వతరులునమరాంగనలున్." హరి. పూ. ౧, అ.– 3. ఆవు. "సీ. వలయుకోరికలియ్యఁగలపెయ్యగలిగియుఁబుట్టింపచుల్ వరికుట్టిఁ జెందుచెల్ల." ఉ. రా. ౪, అ.

పెర. యు. దే. వి. కేసరికొట్టె. "సీ. సురిపెందర్భాఁదెనెపెరటికైదు జాఁజొత్తుపోటునారి పోరుఁగొన్ని." పాండు. ౧, అ.–వై. స. అన్యము. "క. పెరజనులయందువిభుఁడకు, సరయంగవినోదమాత్రముసురాగమెదం, బోఁడినయప్పుడు పలువురు, తరుణుల యెడరాగమొకఁడు తాల్పుటకరుణీ." మార్క. ౪, అ.

పెరక. దే. వి. పెంట, పెంటె.

పెరజు. దే. వి. సర్పవిశేషము. (అప్ర.)

పెరడు. దే. వి. ఇంటివెనుకటిదొడ్డి, నిష్కుటము.

పెరయీఁగ. దే. వి. ఒకదినుసుతేనెటీఁగ, పుత్తిక. "క. పెరయీఁగలగతిఁగవియుచు." భార. ద్రో. ౧, అ.

పెరరేచు. వై. స. క్రి. ప్రేరణచేయు. "క. భరతునిఁగనఁగొనినిఃశో, దరులుపడినచోటికి ప్రదుద్దైవమునిన్నున్, బెరరేచితెచ్చె నిపుడెం, దరిగెడకుశునెదురనసుచునాటోపమునన్." జై. ౯, అ.

పెరరేపు. వై. స. క్రి. పెరరేచుయొక్క రూపాంతరము.

పెరవణి. వై. వి. పేరణియాట. "ద్వి. అంగజారాతికానంద మొదవ, భృంగిముంచటిపంకఁ బెరవణిచూప." ప్రభు. ౨, అ. (ఈ రూపము ఈయొకచోటనే కనఁబడుచున్నది.)

పెరసు. దే. వి. పాల, మాంసము.

పెరిమ. వై. వి. ప్రేమ. "వ. రంగనాథునె, మ్మనమునఁనిల్పఁజొచ్చెఁ బెరిమంబులకించుచుఁ బోలపాటిలోన్." పర. 3, అ.

పెరిమె. దే. వి. పెద్దతనము. "రగడ. నేర్పుమైనల్లయదినెఱులఁ దొలుపూఁడుతిమె, దప్పికనర్పింపఁదలఁపదెంతటిపెరిమె." హ్వా. 3, అ.

పెరుఁగాకు. దే. వి. (పెరుఁగు + ఆకు.) పెరుఁగుతోఁటకూర, కాసిని.

పెరుఁగు. దే. అ. క్రి. 1. వర్ధిల్లు; "క. అనఘమదాలసకడుపున, జనియించియుమోగిమాతచనుగుడిచిపెరిం, గినతనయులితరవనితల, తనయులుచనుత్రావఁజనఁగఁదగియెడువారే." మార్క. 3, అ.– 2. ఎదుగు. "తే. వింధ్యమమరాద్రిమాద్రికివివిధతార, కములు మొలపూవలుగఁ బెరుంగ మదిఁదలఁచె." పాండు. ౪, అ.–వి. దధి. "ఉ. కమ్మనిజున్నుమంచినెయి గట్టిపెరుఁగడతోడఁ బెరుంగు." హంస. ౨, అ.–విశే. 1. పండ్లుచెల్లినవాఁడు, పండ్లుచెల్లినది; 2. వృద్ధిపొందినది. (చూ. పెరువు.)

పెరుఁగుడు. దే. వి. 1. వర్ధనము; 2. వృద్ధి.

పెరుఁగుతోఁటకూర. దే. వి. పెరుఁగాకు, కాసినీ. **పెరుఁగుసంద్రము.** ద్వ. వి. పెరుఁగుసముద్రము, దధ్యుదము.

పెరుగు. దే. అ. క్రి. తెగు. "పెరిగినహారరత్నములపెల్లునవొక్కఁడు డామ్రువర్తిల్లి." పా. ౪, అ.

పెరుమాళ్కోయిల. దే. వి. (పెరుమాళ్లు + కోయిల.) కాంచీపురము. (చూ. కోయిల.)

పెరుమాళ్లు. దే. వి. బ. విష్ణువు. "మనముకృతంబుపెంపుపెరుమాళ్లయిటుంగు." వక. ౨, అ.

పెరువు. దే. అ. క్రి. 1. వర్ధిల్లు; 2. ఎదుగు. (చూ. పెర్గు.) వి. దధి. "క. తరువంబెట్టినదానల, పెరువులుమునుగిలుకరించి పేర్చిన వెన్నల్, సురుళులెనఁగఁ గ్రోలిచిదవ, సురలంద్రోచుచునుతోవ నక్కవపుగతిన్." హరి. పూ. ౪, అ.–విశే. 1. పండ్లుచెల్లినది, పండ్లుచెల్లినవాఁడు; "పెద్దకాలమునాఁటిపెరువ." కాశీ. ౨, అ.– 2. వృద్ధిపొందినది. "వ. తెరువులంబెరువులయిపెరువులఁగఁ జూచిమురువులలరుకదంబతరువులను." రాజ. ౨, అ. (పెరుఁగు యొక్క రూపాంతరము.)

పెఱ్కు. దే. అ. క్రి. పెఱుకుయొక్క రూపాంతరము. (పీకుటకు. "ద్వి. విజయలోలుఁడైవానినాలుకపెఱ్కెదంచె." రా.యుం,కాం.)

పెర్గు. దే. అ. క్రి. వి. పెరుఁగుయొక్క రూపాంతరము. (వర్ధిల్లుటకు. "పలుకుందొయ్యలి చేతిరాచిలుకఁ బెంపంబెర్గి." వి.క్రి. 2, ఆ.)

పెర్వు. దే. అ. క్రి. వి. పెరువుయొక్క రూపాంతరము. (వధి.— "అంగనలకెన్నలు వేఁడుఁబెర్వదరువంగా." హరి. పూ. ౫, ఆ.)

పెల. వై. న. అవ్యయము. "క. చలచియుఁ జేతఁగూర్మము బెలచేత గజంబుఁబట్టిపెసఁబిఖగేంద్రుం, డిలఁగొనిగగనపథిఁ, బలచెవి యచ్చరవిమానపఙ్క్తులుదూలన్." భార. ఆది. ౨, ఆ. (ఇట్లు పెల, చెల ఇత్యాద్యనేకశబ్దములయందు శకటరేఫము కనఁబడుచుండఁగా చిన్నయసూరిగారు "శకటరేఫముతత్సమతద్భవములందు లేదు." అని చెప్పుటకు అభిప్రాయమేమో తెలిసినదికాదు.)

పెలగాయ. ద్వ. విశ. (పెల+కాయ.) కుత్సితుఁడు. "క. కట కటగురువులతోనే, కుటకుటలానేను గోరుకోరికవితగా, నటునిటుఁ ద్రొద్దులుపుచ్చుచు, నటమటఁ బెలగాయముద్దు లాడెదవౌరా." శకాం. 3, ఆ.

పెలమగఁడు. ద్వ. వి. జారుఁడు. "వ. పెలమగలచేసంపించు కానిమరలనవ్వుడు." చంద్ర.

పెలికి. దే. వి. ఎద్దులోనగువానిమీఁదవేసిమోయించెడుగోనెమూట. "చ. మలియును సన్నిధింగలనముంచితకాంచనరాశులందులం, బెలికలమోపులంగొలఁదిపెట్టఁగదిక్కులుబారుఫుల్జనుల్, పెలఁగు వరంగభేదరులువెక్కనమందఁగత్రుకోటికిన్, బెలపొసరించు జార్తవృథివిన్ బరఁగన్ సదపించెభూవరా." భార. ఆశ్వ. 3, ఆ.

పెలికాటము. దే. వి. ఎద్దులోనగువానిచే ధాన్యాదులమోయించుట.

పెలుకు. దే. స. క్రి. 1. పీఁకు; 2. పెల్లగించు. "చ. కులకొని నేలవ్రక్కలుగఁ గ్రొచ్చియుకున్నులుద్రుంగి కూలఁ గీలల్, పెలికియు." రా. బాల, కాం.—3. మోయు. "౨, గీ. బలిమిఁ గొనిన ధనముపదివేలయుం బెలు, పెలికిరాఁగ నైనికీరుఁడు, వచ్చెనకులుఁడు." భార. సభా. ౧, ఆ. (అం. ప్రే. మోయించు. "సీ. వలుదయేనుఁగుకుత్తుకలుబట్టి పులులపైఁ బెలికినయుత్తలోత్సేక గములు." చంద్రా. ౨, ఆ.)

పెలుగు. దే. అ. క్రి. 1. కదఁకు, ఉద్యమించు; "క. దక్క నగుకునికరక్కసుఁ, దక్కనముగఁ బెలిగివచ్చియయ్యనిలజుఁడు, యుక్కున భీరముఁజూచెదఁ, జక్కఁగనిలువ్వకునికడు విజృంభించి పడిన్." భార. ఆది. ౬, ఆ. "ఉత్సాహ. ఏలదీనినెదయుఁజేయ వీక్షణంబయగిపోం, చాలఁబట్టితెత్తమధిక శౌర్యలీలపెంపయఁగా, లోలునను చుఁబెలిగిరాజవుత్రులెల్లనరిగిపోం, చాలుపురముఁబుట్టి కానిరకంఖ్యబలసమేతులై." "సీ. వారణావతమునవారెల్లఁ బాండవాగమనంబువిని సంతసముసఁ బెలిగి, కరమొప్పఁగరితభరగణాలాధ్యులై యెదురువచ్చిరికడుముదముకొద." భార. ఆది. ౬, ఆ.— 2. విజృంభించు. "శలచుటమ్ములనేదుపెలిగినచందంబు దేశ." భార. కర్ణ. ౧, ఆ.

పెలుకుఱు. దే. అ. క్రి. భయాదులచేత అంగములు విలవిలబోవు, విహ్వలించు. "ఉ. ఖలుఁడుబ్రహ్మాస్త్రధాత్రజుఁడుగర్వితుఁడై మహిఁ లోనిరాజులన్, బెలుకుఱఁబట్టితెచ్చి." భార. సభా. ౧, ఆ.

పెలుచే. దే. వి. 1. అతిశయము; "వడిచెలియున్నమునాఁటి పెలుచను." భార. ఆది. ౫, ఆ.—2. ఉగ్రహము; "క. అనుపలు బలుదయ్యంగన, ఘనకోపమునఁగదిరినీచు గాపున జంకిం, చినఁగానియొత్త్రఁ బడిపోఁ, దనిమనమునఁదలఁచి యిట్టులనియెన్ బెలుచన్." భార. విరా. ౨, ఆ. "క. కొట్టువడియటకుమునుపే, తిట్టఁబడియెద్దుపాదుదెసగనిమదిలోఁ, గట్టలుకవొడమనాతఁడు, లిట్టనిరిచునీంద్రు లోదనెత్తినపెలుచన్." హవ్. ౪, ఆ.—3. అధిక్యము; 4. కాఠిన్యము. (చూ. పెలుచన.)—విశ. అధికము. "పెలుచగుభూఁపుతో." య. 3, ఆ.—క్రి. ఉచ్చైరర్థకము, గట్టిగా. "పెలుచనోకర్ణయో కృపయోనుయోధన...అనిపలికి." భార. ద్రో. ౫, ఆ. "పాండవసైన్యంబుఁ బెలుచఁబూరించి." నిర్వ. 3, ఆ. (ఇది నల్లలోనగువానివంటిది.)

పెలుచేన. దే. వి. 1. అతిశయము; (చూ. పెలుచే.) 2. ఆటోపము, (చూ. పెల్చన.) 3. అగ్రహము, "క. జననియనకయిట్లే తయు, సరులంకించితటుగాఫునన్ బదము మహిన్, దునిసిపడుఁగాక యసపెలు, చనకపియించుటయుపెలచి జముఁడాతురుఁడై. వ. తండ్రిపాలికరిగి ప్రణతిచేసి యున్నతయవచారంబునదల్లి కోపించి యిచ్చిన శాపంబును నెఱింగించి." హరి. పూ. ౧, ఆ.— 2. అధిక్యము; (చూ. పెల్చన.) 5. కాఠిన్యము; (విశేషణముగుచో "బలితంపుజంఘులపెలుచనితాఁకున." హరి. ఉ. ౫, ఆ.)— 6. ఉచ్చైర్నాదము. (విశేషణముగుచో. "పెలుచనియుఱుఁగున." భార. శాం. 3, ఆ.) చూ. అలకన.

పెల్కుఱు. దే. అ. క్రి. పెలుకుఱుయొక్క రూపాంతరము. పెల్కుఱదిశాదంతావళశ్రేణిమ్రొగ్గ." మార్క. ౬, ఆ.

పెల్చే. దే. వి. విశ. పెలుచయొక్క రూపాంతరము.

పెల్చన. దే. వి. పెలుచనయొక్క రూపాంతరము. (ఆటోపమునకు.— "క. కృతహస్తుఁడుపె, ల్చననేవమ్ములనారెం, టినిద్రెళ్ళఁగనేసెఁగడుం గఠినహృదయుఁడై." భార. ఆది. ౫, ఆ. (ఈపద్యము ముందు భాగమును. చూ. పెసఁగుకద.)—అధిక్యమునకు.—"ఇంత పెల్చన నీవాడెదవంతతక్కవనెచెలా." భార. శాం. 3, ఆ.)

పెల్ల. దే. వి. ఎండిపెల్లగిలినపలుచని మంటిగడ్డ.

పెల్లగించే. దే. ప్రే. పెల్లగిలఁజేయు, ఉన్మూలించు.

పెల్లగిల్లు. దే. అ. క్రి. 1. పాదు ఊడిలేచు, ఉన్మూలితమగు; "సీ, పృథివితలంబెల్లఁబెల్లగిల్లగడంగనతి మలినంబయ్యెనంబరంబు." రామా. ౫, ఆ.—2. పాఱు. (రూ. పెల్లగిలు. పాఱుటకు. "రారాజుసైన్యంబులొక్కమొగిం బెల్లగిలంగ." భార. కర్ణ. ౨, ఆ.)

పెల్లిదము. ద్వ. వి. (పెల్లు+ఇదము.) పెల్లు, అతిశయము. "క. ఒదవెడుకృప పెల్లిదమున, వదనముపయుపట్లువట్టె." భార. విరా. ౨, ఆ.

పెల్లు. వై. వి. 1. అతిశయము*; "సౌఖ్యపదాతిఖలపెల్లిది." భార. ఆది. ౨, ఆ. "భీకరబాణవర్షములపెల్లున." భార. విరా. 3, ఆ.—2. అధిక్యము*. "ఉ. పెల్లునఁబెద్దనేవురదధిపగలిలఁ జెమర్చెదప్పియున్." రా. యు, కాం.—క్రి. విశ. అత్యంతము*. "క. డొల్లెడుశలయుతుదునిసెడు, విల్లుసుభీకరనాంబుమేసుఁజెలఁగెడు పిడుగున్, బెల్లుదొరఁగునెత్తురునై, నల్లటిలందొఁడఁగెనపుడు పాండవబలముల్." భార. భీష్మ. ౧, ఆ. "క. కరివాయఁతలిఁబె, ల్లుగనస్త్రులురులఁగొచ్చెను." భార. భీష్మ. ౧, ఆ.—విశ. అధికము*.

పెల్లుకొను. ద్వ. అ. క్రి. అతిశయిల్లు. (చూ. కల్లు.)

పెసర. దే. వి. సస్యవిశేషము.

పెసలు. దే. వి. బ. పెసరధాన్యము. (దీని భేదములు నల్లపెసలు, పచ్చపెసలు, చిర్రుపెసలు.)

పెళపెళ. దే. వి. 1. ధ్వనివిశేషము; "పెళపెళనిచీఱ." హంస ౫, ఆ.—2. విఱుగుటలోనగువానియందగు ధ్వన్యనుకరణము. (విఱుగుటయందు; "ద్వి. పృథులశాఖలుగాలిఁబెళపెళవిఱిగి, పృథివిపై మ్రాఁకులుపెల్లుగాఁగూల." పారిజా. ౧, భా.—విఱుచుట యందు; "పెళపెళబల్లెముల్‌విఱిచి." ఉ, రా. ౭, ఆ. ఉఱుముట యందు; "పెళపెళమబ్బులిట్టుఱుము." ఆము. ౪, ఆ.—అర్చుట యందు. "సీ. నిగిడితెప్పరులగుండెలుజల్లురసఁజేర్చిపెళపెళనార్చు లోవెలఁదోడు." య. ౫, ఆ.)

పెళపెళయను. దే. అ. క్రి. (పెళపెళ + అను.) కోలురోనగునట్టి పెళపెళయనిధ్వనించు. "మృగకృత్తిపెళపెళయనఁగ." ఆము. ౪, ఆ. "సీ. కలకూన్నరుచితోడఁగలహించుజాడ దవ్వులువపించెలు పెళపెళయనంగ." పా. ౨, ఆ.

పెళుచు. దే. విణ. 1. మూర్ఖుఁడు; "ఎ, గీ. బాలకుండిననుగుఁ జెట్టబాలుఁడితఁడు, కొనరిగొంతెమకోరికల్‌గోరెనేని, యిడకపోఁ బోలదిఁబోలదిరుదియిఁ, జేసురాకున్నె తెర్లికుల్‌ పెళుచులం బ్రు." పాండు. ౪, ఆ.—2. విరసము. "పెళుచమాటలుకొన్ని పిమ్మటాడిననేమి."

పెళ్లమ్రాను. దే. వి. దన్నినపిమ్మట మిట్టువల్లములు నరిపడమీఁద నీడ్చెడుపలక.

పెళ్లు. దే. వి. విఱుగుటలోనగువానియందగు ధ్వన్యనుకరణము. (విఱుగుటయందు; "సీ. నిక్కపెళ్లవికొమ్ములుక్కనవిఱుగంగఁ దిగిచిధారణిఁద్రోచిపగులఁద్రొక్కి." హరి. పూ. ౬, ఆ.—విఱుచుటయందు; "ద్వి. అసురులచేతిశస్త్రాస్త్రంబులోడిసి, వెసఁ బుచ్చిపెళ్లునవిఱుతురుకపులు." రా. యు, కాం.— దాఁటుట యందు. "ఉ. బెబ్బులిగొంతుక్రోల్‌గఱచిపెళ్లునమార్చిదబ్రక్క దాఁటుచుఁ." ఆము. 3, ఆ.)

పెళ్లెము. దే. వి. ఖుద్యముచేయుటకు అనేకవస్తువులు చేర్చిచేసిన పిండి, మేదకము.

పే.

పేఁట. వై. వి. 1. నగరము*; "క. ఎక్కడఁజూచినఁగాల్బల, మెక్కడఁజూచినరథంబు లిభతురగచయం, బెక్కడఁజూచినఁ దాప్తై, క్రిక్కిఱిసెఁబేఁటవాల్గుకొలఁకులనేవల్." కవి. 3, ఆ.—2. శాఖానగరము*. "పురములుకాల్చికూపములుపూడిచిపేఁటలు దోఁచి." బ్ర. ౫, ఆ.

పేఁటు. దే. వి. వేఁటిక. (చూ. పట్టు. దే. అ. క్రి. రెండవ యర్థము నుదాహరణము.)

పేఁడ. దే. వి. గోమయము. (చూ. పెండ.)

పేఁడగువ్వ. దే. వి. పారావతవిశేషము.

పేఁడపురుగు. ద్వ. వి. పేఁడయందుండు ఒకవిధము తెల్ల పురుగు.

పేఁడు. దే. స. క్రి. దారముపేను.

పేక. దే. వి. వస్త్రములనేఁతయందలి యడ్డనూలు.

పేగు. దే. వి. ప్రేగుయొక్క రూపాంతరము.

పేచకము. సం. వి. అ. పుం. 1. గుడ్లగూబ; 2. ఏనుఁగుతోఁక మొదలు; 3. దానిమేఘము.

పేచి. కన్న. వి. భారము, తంటా.

పేచిక. దే. వి. ఒకానొకచెట్టు.

పేచీఖోరు. తంటాలమారి.

పేజీ. అం. వి. పుట.

పేట. ఉభ. దే. వి. హారములోని సరము, యష్టి. సం. అ. స్త్రీ పెట్టె. (రూ. పేటము, పేటకము. అ. పుం, న.)

పేటనఁబెట్టు. ద్వ. అ. క్రి. (పేటన్‌+పెట్టు.) యత్నించు "చ. పయిఁబయిఁబండుకొల్చువిరిపైఁడియుగట్టిదినుమ్ము ఱాయిలు, ప్రియమమతిబంటుబానిసలుఁదైరముఁదెయ్యయుఁ జేసుఁజెట్టులో, నయినసమస్తసంపదలునన్నవిరిగ్గిపెచ్చపెట్టికాఁ, ద్రియులధర్మించు సొమ్ములకుఁబేటనఁబెట్టెఁజలింపకంతట." కళా. ౬, ఆ.

పేటాడు. దే. అ. క్రి. (పేట+ఆడు.) ఛేదించు.

పేటి. ఉభ. దే. వి. సడికట్టు.—సం. అ. స్త్రీ. పెట్టె.

పేటిక. సం. వి. అ. స్త్రీ. 1. పెట్టె, 2. సమూహము.

పేటీ. దే. వి. పేటియొక్క రూపాంతరము.

పేటు. దే. వి. 1. నరికలోనగువానితో సేసినదెబ్బ; 2. పర్వత శిఖరము.

పేడి. వై. వి. నపుంసకుఁడు. "క. చనఁజేసికొదారక్రియ, యును జెవిటికిమధురగీతియునుజీకునకు, తన్వనవమనురూపదర్శన, మును జేయుటఁబోలుఁగృష్ణుఁబూజించుటలు." భార. సభా. ౨, ఆ.

పేడు. దే. వి. సన్నచెక్క.

పేడె. వై. విణ. గడ్డముమీసములేనివాఁడు*. (గడ్డముమీసములేనిది. పేడమూతి.)

పేడెత్తు. దే. అ. క్రి. (పేడు+ఎత్తు.) విచ్చు, తొలఁగు. "మ. దీపించుపెద్దదత్తలం, బునఁబేడెత్తినలజ్జనంభ్రీకటకంబుల్‌మ్రోయు నడ్డంబుని, ల్చినయయ్యర్చరఁజూచి." హంస. ౨, ఆ.

పేణి. వై. వి. భక్ష్యవిశేషము.

పేద. వై. వి. భటుఁడు. "క. చనుచోవాకిటిపేదలు, కనిద్గ్గనలేచి." పా. ౨, ఆ.—విణ. 1. పిఱికి; "ఉ. ఈదనుజాండుచిక్కభయ మేటికిలుబ్ధకులారయాత్మకుల్‌, పేదతనంబుమేలె." హంస. ౪, ఆ.—2. దరిద్రుఁడు*, "అ. పేదయైనధనదుపెన్నుద్ధియైనను, వాయ మునకువెచ్చమల్పమైన." విక్ర. ౨, ఆ.—3. అసుద్ధకుఁడు*; "తే. ఉద్ధతులమధ్యమునఁబేదకుండఁదగునె." కవిక. ౨, ఆ.—4. అశక్తుఁడు*. "పేదతాపసులు." భార. అర. ౭, ఆ. "వ. ఇప్పేద గుబ్బంబు లతిదూరంబెట్లు పోవనోపు." భార. అశ. ౨, ఆ.

పేదర్కి. ద్వ. వి. పేదఱిమియొక్క రూపాంతరము. (దారిద్ర్యము నకు. "సీ. కష్టంబుల్వలుఁబూఁతకలలోవలనులేక పేదర్కికతమునఁ బెండ్లిలేక." పంచ. నా. ౫, ఆ.)

పేదఱికము. ద్వ. వి. దారిద్ర్యము. "క. కడుఁబేదఱికంబు కంటెఁగష్టముగలదె." విక్ర. ౨, ఆ.

పేదఱిమి. ద్వ. వి. 1. దారిద్ర్యము; (చూ. పేదర్కి.)—2. పిఱికి తనము. "తే. దండిబైతిమ్ముమునను పేదఱిమిమిడిచి." భార. భీష్మ. ౧, ఆ

పేదపడు. వై. అ. క్రి. (పేద+పడు.) 1. దారిద్ర్యమునుపొందు; "తే. చల్లియుండియుపైరణసేయునతఁడుఁ, బేదపడియునునర్థికిఁ బ్రియముతోడ, దనకుఁగలభంగినిచ్చునతండుఁబుణ్య, పురుషులని చెప్పిరార్యులుబుధవరేణ్య." భార. ఉద్యో. ౨, ఆ.—2. దైన్య మునుపొందు. "సీ. పేదపడ్డాఁడప్రియుజనంబునుబరివారంబు లేదియ్యవస్థకెంత, వగచెదవోదానవశ్రేష్ఠ." భార. శాం. ౪, ఆ.

పేనా. అం. వి. కలము.

పేను. దే. స. క్రి. దారమువేఁడు. వి. తలయందుపట్టెడుజంతు విశేషము, యూకము.

పేన్నీళ్లు. ద్వి. వి. బ. (పేఁడ+నీళ్లు.) కలయంపిచల్లెడుపేఁడ కలిపిననీళ్లు. "నిల్చినచోటఁజేనీళ్లుచల్లి."

పేపరు. దే. వి. పక్షివిశేషము. (అప్ర.)

పేము. దే. వి. ప్రేముయొక్క రూపాంతరము.

పేముబొద్దు. దే. వి. గోడయంచులయందు పేములతో వేర్పఱచెడు బొద్దు.

పేయ. దే. వి. పెయ్యమొదలగువానిరూపము.

పేయము. సం. వి. అ. న. 1. నీళ్లు; 2. పాలు. పుం. 1. అచ్చుపుఁడేలు; 2. వెలది. విణ. త్రావఁదగినది.

పేరంట్రము. దే. వి. పేరఁటముయొక్క రూపాంతరము. (మొదటియర్థమునకు. "తే. ఇతఁడుపిలువనిపేరంట్రమేఁగుదెంచి, పాటచెప్పెదననుచుదబ్బఱలువలికె." పారిజా. ౪, ఆ. పేరంట్రము పేరంట్రముగాసనియర్థము.)

పేరఁటము. దే. వి. 1. వివాహాదిశుభకార్యములునడచునపుడు ముత్తయిదువలు ఇరుగుపొరుగుముత్తయిదువలను రమ్మనిపిలుచుట "పెండ్లిన్నపాలునింటసనిపేరఁటముల్ ప్రియమొప్పఁజెప్ప." కళా. ౭, ఆ.–2. వివాహాదిశుభకార్యములయందు ఇరుగుపొరుగు ముత్తయిదువలు వచ్చిచేయు తత్సంబంధమైనకార్యము. "సీ. కైసేసికచిరోనుగాఁగలదేవపురంధ్రివర్గములు పేరఁటముసేయ." పారి. ఉ. ౯, ఆ.

పేరఁటాలికూర. ద్వి. వి. ఒకదినుసుకూరాకు.

పేరఁటాలు. దే. వి. 1. పేరఁటమునకువచ్చినముత్తయిదువ; "క. చెలరేఁగిరెండుదోయం, బులపేరంటాండ్రుఁజేత్తములనెంతయు వేడ్కలుమీఱఁజల్లులాడిరి, తలఁకకయధివదశుభాక్షతప్రాతములన్." కళా. ౭, ఆ.–2. మృతసువాసిని.

పేరడవి. ద్వి. వి. (పేరు+అడవి.) మహారణ్యము.

పేరణము. వై. వి. పేరణియొక్క రూపాంతరము. "సీ. వదుఁడు వన్నగరాజవడగలమీఁదనర్వంచహోకాంతపేరణమునాడ." ఉ, హరి. ౪, ఆ.

పేరణి. యు. దే. వి. అంగీ. "తలకద్దాతగటీలుపేరణులుపైదట్లున్." రా. వి. ౨, ఆ.–వై. ఖాండోపరిస్పృత్యము. "మేరయాక్కరములసచ్చరలుపేరణిసటింప." ఉ, రా. ౨, ఆ.

పేరము. దే. వి. పేరెముయొక్క రూపాంతరము. "సీ. కలరవంబులకంబులుపికంబులుగేరెరమణఁగేరములుపేరములువాతే." భద్రా. ౧, ఆ.

పేరాముదపుఁజెట్టు. ద్వి. వి. (పేరాముదము+చెట్టు.) రక్తైరండము.

పేరాముదము. ద్వి. వి. (పేరు+ఆముదము.) రక్తైరండతైలము.

పేరాముదాలు. ద్వి. వి. బ. పేరాముదపువిత్తులు.

పేరి. అం. వి. ఒకవిధమైన ఫలవృక్షము.

పేరిమి. దే. వి. (పేరు+ఇమి.) 1. గౌరవము; 2. అతిశయము. (చూ. పేర్మి.)

పేరిమికాఁడు. దే. విణ. గొప్పవాఁడు, ఘనుఁడు. "పెనుమిసుకుందెగలు పొగడుపేరిమికాఁడా." అచ్చ. ము, కాం.

పేరీఁదు. దే. వి. (పేరు+ఈఁదు.) ఖర్జూరము.

పేరు. దే. అ. క్రి. 1. ఘనీభవించు; 2. పాంద్రమగు; "చీఁకటుల్ పేరినయొక్కచోటుగని." హరి. ఉ. ౧౦, ఆ.–3. అతిశయించు, "పేరిన వేదన." చంద్రా. ౨, ఆ.–వి. 1. నామము; 2. కీర్తి, "క. పెనఁకువనుమనోర్చిగొనకముపేరునచెంపుగన్." హరి. ఉ. ౯, ఆ.–3. దండ. "సీ. అత్తగారిచ్చినహారిమతర్పనపుఁబేరునకును త్తయిడు వవనటఁబొంద." పాండు. 3, ఆ.–విణ. 1. పెద్ద; "పేరోలగము." "పేరుబలఁగము." ము.–2. అధికము. "ఎ, గీ. భీతివగలుమానాగ్రలోఁబేరుపెరిఁగె." రామా. 3, ఆ. (హల్లుపరమగుచో దీని యుకారమునకు వికల్పముగా లోపంబగు. "ధరణియందుఁబేర్కలవాఁడు." హరి. ఉ. ౬, ఆ.)

పేరుంగరము. దే. వి. (పేరు+ఉంగరము.) పేరుచెక్కిన ఉంగరము, ముద్రిక.

పేరుకొను. దే. స. క్రి. 1. పేరుపెట్టిపిలుచు; 2. పిలుచు, (చూ. పేర్కొను.) 3. ఉచ్చరించు, వచించు; "వ. అద్దేవుని సహస్రనామంబులఁబేరుకొని." ఉ, హరి. ౨, ఆ. "క. పేరు ప్రమాదవశంబునఁ, బేరుకొనటకల్లయయ్యె." నై. ౪, ఆ.–4. స్తుతించు. (చూ పేర్కొను.)

పేరుకోలు. దే. వి. పేరుకొనుట.

పేరుగ్రుచ్చు. దే. స. క్రి. (పేరు+గ్రుచ్చు.) 1. పేరుపెట్టి పిలుచు, "ఆ. అడవిచెలువసేద్యమడిపోయిన, ప్రజలపేరుగ్రుచ్చిచనవినవి." భార. స. ౧, ఆ.–2. చెప్పు. "నీకు పేరుగ్రుచ్చినయదియెల్లమేలు." భార. శాం. ౫, ఆ. (గ్రుచ్చు అనునది కూర్చుయొక్కరూపమనియెఱుంగునది. చూ. వాక్రుచ్చు.)

పేరుచు. దే. అ. క్రి. 1. అతిశయించు, 2. విజృంభించు. స. క్రి. 1. ఒకటిమీఁదనొకటిపెట్టు, (వాళ్లుపేర్చిపెట్టుము.) 2. ఒకటిమీఁద నొకటిగాపెట్టియేర్పఱచు. (చూ. పేర్చు.–అతిశయించుటకు.–"క. అనఘపాద్మహ్యమంగళంపకుఁబేర్చెన్." లక్ష్మి. ౨, ఆ.–విజృంభించుటకు.–"క. కార్చిచ్చుకవిసిన్యాగముల, నేర్చుగరణి నదుభీష్ముఁడేచిసఁదిరిగెన్, జేర్చి మనసేనఁలోదికొన, రార్చుల సవ్వరుఁగన్నులారంగంటిన్." భార. భీష్మ 3, ఆ.–ఒకటిమీఁద నొకటిగాఁబెట్టియేర్పఱచుటకు. – "వ. నరయూతలంబునపొదపేర్చి." రా. ఆ, కాం.)

పేరుడు. దే. వి. పేరుట, ఘనీభవించుట.

పేరుపు. దే. వి. 1. ఒకటిమీఁదనొకటిపెట్టుట, 2. ఖండపెంపు. (చూ. పేర్పు.)

పేరెము. దే. వి. 1. గుఱ్ఱపుపరుగు; 2 పరుగు.

పేరోజెము. వై. వి. మరకతమణివిశేషము. "పేరోజంబుకుఁబుల మొగమట్టు." హం. ౪, ఆ.

పేరోజము. సం. వి. అ. న. క్షుద్రమణివిశేషము.

పేరోడనము. వై. వి. పేరోజెముయొక్క రూపాంతరము.

పేర్కొను. దే. స. క్రి. పేరుకొనుయొక్క రూపాంతరము. (పేరు పెట్టిపిలుచుటకు,–"ద. అమితసహస్రవర్షవిశదాయువు సన్నిటు శివఁడొర్కొనా, విమలతపంబుఁగైకొనకవృద్ధతనూదిక బాలుగానట, క్షమిగులనిట్లుపేర్కొనియె." హరి. ఉ. ౯, ఆ.–పిలుచుటకు.–"వ. అక్కుమారంబుఁబేర్కొని." భార. అర. ౪, ఆ.–స్తుతించుటకు.–"సీ. శ్రీకంఠుకమనీయశృంగారలావణ్యకథలుపేర్కొనువారికగణంబు." లక్ష్మి. ౧, ఆ.)

పేర్కోలు. దే. వి. పేరుకోలుయొక్క రూపాంతరము.

పేర్పు. దే. వి. పేరుపుయొక్క రూపాంతరము. (ఒకటిమీఁదనొకటి పెట్టుటకు —"పేర్పుగ ధుజించి." శై. ౬, ఆ.- కుండపెంకునకు. చూ. పెనకు.)

పేర్మి దే. వి. పేరిమియొక్క రూపాంతరము. (గారవమునకు —"ఉ. ఇమ్మనుజేంద్రుఁడింద్రదనుజేంద్రులకంటె మహావిలాసులా, భక్ష్యములంబెద్దయిద్ధరణిఁగాశ్రసలీలనిపేర్మిఁ దగన్, నెమ్మినొనర్చెదన్ సభ." భార. సభా. ౧, ఆ.—అతిశయమునకు.- "ఆ. ఇమ్మెఁ, మంతుఁడిపుడుసదుముదముపేర్మి, నన్నునరయుకుమిపెనామీఁద." భార. అర. ౪, ఆ)

పేలపిండి. ద్వ. వి పేలాలుపిండిచేసినపిండి, సక్తువు.

పేలలు. దే. వి. బ లాజలు. (దీనిని అవాలవలెనే పేలాలనివాడదరు. వృత్తియందేకవచనాంతము. పేలగింజలు మొ.) (ప్రేలయొక్క రూపాంతరము)

పేలవము. సం. విణ (అ. అ అ.) పలుచనిది, విరళము.

పేలా. దే. వి. నీళ్లుత్రాగడు ఒకచినపుగిన్నె.

పేలిక. దే వి. చింపిగుడ్డ (చూ. పాలిక.)

పేలు. దే అ. క్రి. పెకచేతపేఁగియుబుకు (ప్రేలుయొక్క రూపాంతరము)

పేలుచే. దే. ప్ర పేల జేయు. (చూ. పేల్చు.)

పేవు. దే వి. పేగుయొక్క రూపాంతరము.

పేశలము. సం. వి. అ. పుం. 1. కోయిల, 2. రోఁకలి. విణ. 1. నేర్పుగలది; 2. చక్కనిది.

పేశి. సం. వి. ఈ. స్త్రీ. 1. గ్రుడ్డు; (ఇకారాంతమునకు.) 2. కత్తియొఱ; 3. మాంసపుముద్ద.

పేశీకోశము. సం. వి అ పుం. అండము, గ్రుడ్డు.

పేషణము. సం. వి. అ న. నూఱుట.

పేషణి. సం. వి. ఈ స్త్రీ. నూతెనుఱాయి, సన్నెకల్లు.

పేష్కషు. హిం. వి. జమీఁదారులు ప్రభుత్వమువారికికట్టుపన్ను

పేష్కారు. హిం వి అముల్దారుక్రిందియుద్యోగస్థుఁడు.

పేసము. వై. వి. (చూ.) పేసము

పై.

పై. దే. వి. మీఁదు, ఉపరిభాగము. (పైక్రిందులు, పైకూట మొ.) (మొదటిరూపము. పయి.)

పైఁట. వై. వి. పయఁటయొక్క రూపాంతరము. "పైఁటకులాగలాడి." పాంచా. ౫, ఆ. (మొదటిరూపము పయఁట. "జిలుగుపయింటదూల." కవి. 3, ఆ.)

పైఁడి. దే. వి. 1. బంగారు; 2. ధనము. "క. అనిమ్ముటనేవచ్చెద, నాపైఁడిమహార్ఘమదలఁడిపించెద." భల్లా. ౫, ఆ.—3. (చూ.) ఉంటిక. (మొదటిరూపము. పయిఁడి)

పైఁడికంటి. దే. వి. (పైఁడి+కన్ను.) పక్షివిశేషము, కనకాక్షి. విణ బంగారు చాయకన్నులుగలది. (మొదటిరూపము. పయిఁడికంటి.)

పైఁడిచూలాలు. దే. వి. భూమి, వసుగర్భ. "తే. అమరిపుర్వాడికుప్పలైయుంతకంత, మిట్టదామరపాకులమీఁదఁజాఱిఁ, పైఁడిచూలాలివలిస్తుపాయుఁదోఁట, కలిమిచెలిపట్టుకల కంటకంబులనఁగ." య. ౪, ఆ.

పైఁడితామర. ద్వ. వి మెట్టతామర, స్థలపద్మిని. (మొదటిరూపము పయిండితామర.)

పైఁడినెలఁత. దే. వి లక్ష్మి, ఇందిర. "మ. గలుగ్గుంపైఁడినెలఁతఁగైకొనియెనగ్గింపంజగంబంతయున్." య ౬, ఆ. (మొదటిరూపము పయిఁడినెలఁత.)

పైఁడిప్రత్తి. ద్వ. వి. కార్పాసభేదము (మొదటిరూపము పయిఁడిప్రత్తి.)

పైఁడిముడుచే. దే. అ. క్రి నిశ్చితార్థముచేయు. (మొదటిరూపము పయిండిముడుచు.)

పైఁడిముడుపు. దే వి. నిశ్చితార్థము. (మొదటిరూపము పయిఁడిముడుపు.)

పైఁడిఱేఁడు. దే. వి. కుబేరుఁడు, ధనాధిపుఁడు. (ఇట్లు పైఁడిదొర, పైఁడిరాయఁడు మొ) (మొదటిరూపము పయిఁడిఱేఁడు.)

పైకము ఉభ. దే. వి 1. రెండుకాసులనాణెము; "క అరపైకంబుసచేయని, హరివాసరముకు నైనిబాల్తిజాఁదునమున్, గరవాలు చేతఁబూనిన, కరణియునవమొలకుమేదగాల్పుఁ నమ్మీ" రుక్మా ౫. ఆ —2 ధనము, "సీ. పరవర్తకులకెల్లవరకులిచ్చెదననితిరిరిపైకముఁగొనిత్రిప్పుచుండు." భల్లా. 3, ఆ —3. సమూహము, (మొదటిరూపము పయికము)- సం. అ. న పికములసమూహము.

పైకూటమి. దే.వి.ఉపరిమరకము (మొదటిరూపముపయికూటమి.)

పైకొను. దే. అ. క్రి. 1 మీఱు, 2. కదియు, "క. దానఁగడుదర్పితాలని, సేనయరాతులదియొదిఁగిచెచ్చెరబలము, తానముకోదండపైకొని, యానరపతిఁజేసదిరి" భార. అశ్వ. ౧, ఆ.— 3. యత్నించు; "క. ప్రాణములకుక్కడుగునా, ప్రాణేశ్వరిదోఁచుకొనియిఁబట్టిమదాప్త ప్రాణులబంధించెనమ, త్ప్రాణంబులు గావఁగనెవ్వఁడుఁ పైకొనియుండున్." రా. కిష్కిం. కాం.— 4. కలుగు. "క. వినుమత్పుత్రగ్రహావళి, మునదేశంబులకును శుభమునకుభమునపై, కొనుఁదప్పిదలుకఖుఫలు, గనికాంతియొనర్పవలయు గ్రహక్కనసఘా." మార్క. ౪, ఆ. (ప్రే. పైకొలుపు "సీ. అదరియంద్రుండుబ్రహ్మాస్త్రంబుఁ పైకొల్పవదిమురాంతకునాధియందుడించె." పా. ౫, ఆ) (మొదటిరూపము పయికొను. "చ. పయికొనినన్నునిప్పుడురుదారికిరోనుగఁజేయఁబూనియే, నియతియొనర్చినందియమనీకొనరింపఁగఁబోలుఁగాని." కళా. ౭, ఆ.)

పైజోలు. దే. వి. ముచ్చె. (మొదటిరూపము పయిజోలు.)

పైజోలుమట్ట. దే వి. ముచ్చెవిశేషము. (మొదటిరూపము పయిజోలుమట్ట.)

పైఠ. సం. వి. ఆ. స్త్రీ. అంకుపారిపైఁట. "శా. లంగావృరీ, పాదగ్రంథికులాంగవాసదశకీ పైఠాపలగ్రాహాబా, హాపాటచ్చర." మరుప్పుందనశేశము.

పైఠరము. సం. విణ (అ ఈ అ.) పిఠరమునందు వండఁబడినది. (పిండివంట.) (చూ పిఠరము.)

పైతామహము. సం. విణ. (అ ఈ. అ.) పితామహసంబంధమైనది.

పైతృకము. సం. విణ (అ. ఈ. అ.) పితృసంబంధమైనది

పైతృష్వసేయుఁడు. సం. వి. అ. పుం. మేనత్తకొడుకు.

పైతృష్వస్రీయుఁడు. సం. వి. అ. పుం.——పై.——

పైత్తము. సం. విణ. (అ. ఈ. అ) పిత్తమువలనఁగలిగినది (వ్యాధి.)

పైత్రము. సం. విశే. (అ. ఆ. అ.) పితృసంబంధమైనది.

పైద. దే. వి. పిల్లకాయ. "ఎ, గీ. పసుచుఁ బైదవెంటఁబడి సోవ్వ నడుచునో." భో. ౪, ఆ. "ఉ. హాళిమసంబు నంచెరుఁగవాఁ యిబిడ్డయిబంటుఁ బైదయై, మూఁఅధనార్జనంబు నిలుముంగిలి యైగళ దన్నుదర్పకా, వాలెనువారికిట్టులదవర్గము భగ్గముఁబందుఁడిచ్చెనిం, కెంకకొనమేలజడ లేలకమండలువేలదండముల్." పాండు. ౫, ఆ. (మొదటిరూపము పయిద.)

పైదలి. దే. వి. ఆఁడుది. (మొదటిరూపము పయిదలి.)

పైనము. వై. వి. పయనముయొక్క రూపాంతరము. "భసమురవెట్ట గాదృదురఁ బైనముపోగని వెల్లుతేఁడు." చంద్రా. ౨, ఆ. (మొదటిరూపము పయినము.)

పైపడు. దన్. అ. క్రి. 1. మీఁదుబడు; 2. పైకొను, కవియు. "క. అపదశమస్తలోకులఁ బ్రాపించుఁదొలంగున పృథవవనముభంగిన్, బైపడునావద పైఁచిన, భూపాలాక్షణములోనఁ బొందు శుభంబుల్." రా అర. కాం ౨, ఆ. (మొదటిరూపము పయిపడు. మీఁదుబడు. "ద్వి భయమున్ర్యయమునపైపాటుసిగ్గుఁ, బయి పడుచుండనప్పుడఁ తుకయుండె" రా. యు, కాం.) (చూ. ప్రేపు.)

పైపాటు. దన్. వి. (పైపడుట.) కవియుట. (మొదటిరూపము పయిపాటు. "బాలకమీరణంబుపయిపాటునవించుకపోఁకిరన్." విజ. 3, ఆ.)

పైపైగ. దే. ద్ర. క్రి. విశే. (పైపై+గాన్.) మెలమెలగా. (అ కప్పు పైపైగ తేలిపోయినది.) (మొదటిరూపము పయిపయిగ.)

పైర. దే. వి. పయరయొక్క రూపాంతరము. (మొదటిరూపము పయిర.)

పైరము. దే. వి. అరు. (చూ. పేటనఁబెట్టు.) (మొదటిరూపము పయిరము.)

పైరు. దే. వి. సస్యము. (మొదటిరూపము పయిరు.)

పైరులరేకిమీఁడు. దే. వి. చంద్రుఁడు, ఓషధీశుఁడు. (మొదటిరూపము పయిరులరేకిమీఁడు. "వారలాకోఁతిపయిరులరేకి మీనిఁ బొదివిపల్దెఱఁగులఁబొర." అర్హ. యు, కాం.)

పైలుమాను. హిం. వి. శెట్టివాఁడు.

పైశాచము. సం. వి. అ. పుం. నిద్రించియు తాగిమైమఱచియు ఉలము సంరక్షింపఁ బరాకుపడియున్నదానిని సంభోగేచ్ఛచే రహస్యముగాఁ జేసికొనువివాహము. (చూ. వివాహము.) (ఇది యధమము.) విశే. పిశాచసంబంధమైనది.

పైశున్యము. సం. వి. అ. న. కొండెకానితనము.

పైసరము. దే. వి. తరి. (మొదటిరూపము పయిసరము.)

పైసలా. హిం. వి. తీర్పు, పరిష్కారము.

పొ.

పొ. దే. విశే. వృత్తియందు పొన్ను శబ్దమునకు మీఁదివర్ణముతో కలియఁగా మిగిలినరూపము. (దీనికి పరుషసరళములు పరమగునపుడు నూగమును బొంబట్టు, పొంబఁదటి, పొంగట్టు మొ.)—అవ్య. నిశ్చయమునుదెలుపును "అ. తొల్లిసత్యముసులుదుర్భిక్ష వేళ, నన్యగతిలేకుఁ బ్రాణధృతికి, శవముఁదినఁగనైన నక్షమించిరి గాని, యొల్లరైరి పొన్నపుఁదొనఁగుధనము." భర. ౪, ఆ.

పొంకపడు. దన్. అ. క్రి. (పొంకము+పడు.) పొందికపడు. (ప్ర. పొంకపడుచు. "ఇఁకఁగావ్యవిశేషములొప్పొంకపడును." గా. ౨, ఆ.)

పొంకము. దే. వి. పొందిక. "వంకజాతములపొంకమెదలి." పు. ౧, ఆ.

పొంకించు. దే. స. క్రి. పొంకపడుచు.

పొంగటినెల. దే. వి. (పొంగలి+నెల.) మార్గశీర్షమాసము.

పొంగటిపండుగ. దన్ వి. (పొంగలి+పండుగ.) మకర సంక్రాంతి.

పొంగట్టు. దన్. వి. (పొన్ను+గట్టు.) హేమాద్రి

పొంగరము. దే. వి. ఒకదినుసుపిండివంట.

పొంగలి. దే. వి. పాలుచేర్చిపొంగించునట్టి అన్నము (దీని భేదములు పప్పుపొంగలి, చక్కెరపొంగలి.)

పొంగలించు. దే అ. క్రి. నిక్కు. "అ. పులకలంగరుసను బొంగలింప." మై. ౨, ఆ.

పొంగారు. దే. అ. క్రి. (పొంగు+ఆరు.) 1. ఉబుకు; "సీ. ఉరవడిపర్థిల్లుచున్న జలంబుచేఁ బొంగారిదెసలెల్ల ముంగికొనుచు." భార. అర. ౪, ఆ.–2. సంతోషించు; "క. అనిశమువిని యాదవ, సేనలుపొంగారెనెదురుసేనలుపల్లెన్. మానవతీతతివందిజ, నానానస్తుతులుపెలఁగినచ్యుతు మ్రోలన్." ఉ, హరి. 2, ఆ.–3. అతిశయించు; "క. రంగగుతోఁడపులఁబూఁచల, సంగుఁగ్గనేడి యందునాడెదుకమిచేఁ, బొంగారెడుపేదుగలో, బింగారప్పుఁదోఁట కరిగిచెలువలుఁదాముల్." య. 3, ఆ.–4. విజృంభించు; "మత్తకోకిల అ, దిరుఁదుమ్గతఁబూర్ణిమంబుగత్రేసిహాసురభంగిఁ బొం, గారిదారుణవజ్రపాతరయంబునన్బటువార్చుఁడై." భార. అర. ౫, ఆ.–5. నిక్కు. "పాలిండ్లపొంగార." పావ. ౨, ఆ.

పొంగిలి. దే. వి. పక్షులయాహారము. "ఉ. పులుఁగులఁజూడ మాయొదలబోధముగల్గియుమోహమెట్టిదో, పొలయకయాఁకటన్నలియుచుం జనిపొంగిలి తెచ్చితెచ్చి దం, చులవెదలించుపిల్లలకుఁ గొన్నదుమక్కువనింతకంటెనే, తలఁపఁగబంధులందువసుధావర మోహము మర్త్యకోటికిన్." మార్క. ౬, ఆ.

పొంగు. దే. అ. క్రి. 1. ఉబ్బుగిలు; 2. సంతోషించు; 3. గర్వించు. వి. 1. ఉబ్బు; "చ. అదరుగళాస్త్రధారలు మహోగ్రభవాంతసుధాంబుధారలున్, పొదవగుకన్నీటిలముఁ బొంగుసగా." అము. ౧, ఆ.–2. సంతోషము; "అ. వానిపొంగుప్రొంగవాఁడేలవచ్చెను."–3. గర్వము. (వీపొంగుప్రొంగ) "మ. మునునే చేతులఁగల్గి క్రొవ్వుదుముదో మోహాంధకన్ఖైదాయా, ర్జునుఁడన్ రాజసుదీర్ఘుఁడైభృగుకమాలాండాజలోనెవ్విధం, బునకున్ దిచ్చెనెఱుంగవేయటుల నీపొంగేసడంగింతు." హరి. ఉ. ౭, ఆ.

పొంగునీళ్లు. దన్. వి బ. చిట్టుడుకునీళ్లు.

పొంగుప్రాలు. దే. వి. బ. ధాన్యవిశేషము.

పొంచిక. దే వి. పొంచు. "మ. సర్పంబేపుపైనిఁకఁబొం, చి సేతెంచుఁ బ్రమాతికలము మనచ్చన్ గార్యమెట్లుండునో." వంచ. నా. ౧, ఆ. (ఇది పెంచికవంటిది.)

పొంచు. దే. అ. క్రి. పరునుద్దేశించి మఱుఁగునఁబడి కనిపెట్టి యుండు. వి. పరునుద్దేశించి మఱుఁగునఁబడి కనుపెట్టియుండుట.

పొంజు. దే. స. క్రి. పోఁజుయొక్కరూపాంతరము. "ద్వి. ద కనత్ఫలసస్యంబుగాఁ బొంజపొంజ, వినుతకయంతిచ్చు విశ్వాస మనము." ప్రభు. ౨, ఆ.

పొంటె. దే. ప్ర. కొఱకు అను ప్రత్యయార్థమునందు వచ్చునది "మధ్యాక్కర. పయోరుహాగర్భు, దురగవిమానేత జేతనంతక సోపదేశంబు, కరుణఁ గళ్యపునకు నిచ్చె నఖల లోక హితంబు పొంటె." భార. ఆది. ౨, ఆ.

పొంత. వై. వి. 1. సమీపము; "తే. పురుషుడు వెంతదృఢమైన బుద్ధిఁ బోఁడి, నిక్కృతి పైకొన్న సుగపొంత నెన్నఁగాదె." పు. ౨. ఆ.–2 తీరము*. "వ. హిరణ్వతియను నదిపొంత విడిదలగా నిరూపించి." భార. ఉద్యో. ౪, ఆ.

పొంతకడవ. వై. వి. ప్రొయ్యిదగ్గఱి నీళ్లకుండ.

పొంతకత్తె. దన్వ. వి. (పొంతము + కత్తె.) కుంటెనకత్తె.

పొంతనము. దన్వ. వి. (పొందు + తనము.) గ్రహమైత్రి. "తే. అతఁడు నుబొంతనము లెల్లనరసి లెన్న, యున్నదని పల్కి యారేయి యొక్క లగ్న, మేర్పఱచియిరుగుపొరుగు నెఱుఁగకుండఁ, దనతనూభవునకిచ్చె దారవోసి." కు. ౨, ఆ. (పూర్వార్థమున తనము.)

పొంతము. దే. వి. పొందు, స్నేహము. "ధర్మనూతితోఁ బొంతము మేలు." సం. "సాధుమన్యేపాండవైస్సహాసంగతమ్." భార. ఉద్యో. ౨, ఆ.

పొందిక. దే. వి. 1. పొంకము; (మాట పొందికగాలేదు.) 2. చేరిక. "సీతాకాంతము నిస్త్రీలపొందికలమరగి." రామా. ౫, ఆ - 3. కలయిక. "క. పొందికఁదగినయువతిని." రామా. ౫, ఆ.

పొందు. దే. అ. క్రి. (కన్ను) వాలు. "ఆ. కడుపు నిండఁ గుడువఁగానవియ రేయిల్లఁ, గన్ను వొందకున్నఁ గరము దప్పి, యున్నవాఁడ." భార. అది. ౬, ఆ.–స. క్రి. 1. ప్రాప్తించు; (చూ. తలపెట్టు.) 2. కలయు. వి. 1. పొందిక; "మాటపొందికలేంగి." భార ఉద్యో. ౧, ఆ –2. స్నేహము; "తే. ఎట్లు, భృదయితేని కీరుకుఁ బొందు చెరచె" అచ్చ. యు, కాం.– 3. సంధి; (చూ. పదు.) 4. ప్రాప్తి; "మ. జలదారిత్వధరోమశస్వకే, సరితల్ పొందఁగరాఁ దంభమున సాచ్ఛాదించుఁ దాఁ గ్రొధిమగ." అము. ౫, ఆ. – 5. అభేదము; "అపగొందటపొందెఱుంగరు." ఉ, హరి. ౨, ఆ.–6. అనుకూల్యము. "సీ. రాజనోజ్జలమంత్ర రక్షాబలంబున గాఁ బొందుగాదయ్య రాక్షసుండు." సై. ౬, ఆ –వి. స్నేహితుఁడు. "త. కలకునమ్ము పొమ్ము పెక్కంటికిమింటికిఁ జెన్ను వెన్నతో. య్యలికయిదోఁడు కూడు దివిజాలికి హీలి ఇంటకుంటవల్, గలదొఁ పొందువిందు కరికల్వకుఁ జల్వకు నిక్కరిక్కలే, వెలఁదులఁ బిలిచి రుచి పిదికిఁ గ్రాచి కచ్చెఁ దెచ్చెరగ." హంస. ౪, ఆ.

పొందుకాఁడు. దే. వి. స్నేహితుఁడు. "ఆ. ఎల్లకనుభులంద నిరవొందు తనతోడఁ, బొందు సేసినట్టి పొందుకాని, పొందువొంద లేఁడు పురుషుండు గుణముదా, గుణిని బొలుపట్టి గుణిభజంతు." భాగ. ౬, స్కం.

పొందుకొను. దే. అ. క్రి. చెలఁగు. "క. మందవిసర్పిణియనఁగా, నందముతోఁ జెలువేను సరభలికయ్యగ, బొందుకొనిపెద్దగాలం బెందుకుఁ బోకచొటకుండు నిష్టమెలర్పగ." పంచ. నా. ౧, ఆ.

పొందుపడు. దన్వ. అ. క్రి. సరిపడు, అనుకూలించు. "సంఖ్యలైనవారితో సపొందపడకు." రా. యు, కాం.

పొందుపాటు. దన్వ. వి. సరిపడుట, అనుకూలించుట.

పొంపిరి. దే. వి. పొంగ్రత. "చ. ఉరుతరమైన వేదనకు నోర్వక భీరమైనదగ్గ, పూర్యరమురయంబు నందెలవవాలిరిభీరనక్రకార్మద, గ్గుతనము పెరమైలయుడొట్టుచు వచ్చినవారనించెఁ బొం, పి రి ద గ వారము నందనుండు త్రిపుల క్రొత్తుల ముద్ర్చెచ్చెరగ." రా. యు, కాం.–వి. పొంగ్రము. "చ. అలతధరాంద మెఱుప్పెగలెంబు విధంబునఁ సందుఁ బోనము, జ్వలమగు చంద్రికావటలి నున్న తిరక్కబయః ప్రపూర్ణమై, ఎలితకలాకలాపతదలంకృత చారుసుధామరీచియుం, పులగనియైతనర్చెఁ బయిఁ బొంపిరిగట్టినమిగఁడోయనగ." (పొంపిరి–పొంపిరిగా నని యర్థము.) భో. ౪, ఆ.

పొంపిరివోవు. దే. అ. క్రి. (పొంపిరి+పోవు.) 1. అతిశయించు, "గాడ్పునకును నెక్కుడైజవము పొంపిరివోయెడు దాని." భార. అర. 2, ఆ – 2. వర్ధిల్లు; (చూ. దట్టుఁడు.)– 3. వ్యాపించు; "త్రిజగంబులం బొగడుపొంపిరివోవ." నిర్వ. 3, ఆ.–4. పుట్టు; "క. పొంపిరివోయెడు తనయను, కంపాతిశయమునఁ బత్తెకంధరునెట్లుం, జపఁగఁ జాలకరోషము, పెంపునఁ గారాగృహమునఁ బెట్టఁగఁ బనిచెగ." నిర్వ. 2, ఆ.–5. సంతోషించు, "క. మరలవిడిపిగలఁ పునఁ బొం, పిరివోవుచు జంకఁదలఁచి పెరపాసరఁ బమూ, వరులఁ బిలిపించిపోదమె, పురముసకనిచెప్పె దనుజపుంగవుఁ డెలమిగ." నిర్వ. ౫, ఆ.–6. విజృంభించు; "వ. వివిధదేశాధిపులునాతోడి మహాదుఃఖంబులకియ్యకొనియగ్గలికమైనగ్గినైన నుఱుకనునమ్రంతైన నీఁదను దాఁపుసేసి పొంపిరివోవుచున్నవారు." భార. ఉద్యో. ౨, ఆ.–7. ప్రసిద్ధికెక్కు. "ఉ. భూరివియుద్ధకౌశలతఁ బొంపిరివోయి వెలుఁగుచున్నదా, ణూరుని ముష్టికుంబిలిచి." ౨, పు. 2, ఆ.

పొంపు. దే. వి. 1. మెడవెనుకటిభాగము; (మెడపొంపు.) 2. ఒప్పు. "ఆ. పాదలఁ దూఱువారుఁ బుట్టలమాటున, నీఁగువారుఁ బరుకలెత్తువారుఁ, బ్రిల్లువారు బొబ్బరించువారును నేలఁ, బొరలువారునైరి పొంపుదఱిఁగి." అచ్చ. యు, కాం. (దీనికి యర్థము నందీగ్రంథకర్త ప్రయోగములే కనఁబడుచున్నవి.)

పొంపెసలారు. దే. అ. క్రి. (పొంపు+ఎసలారు.) ఒప్పును. "క. కాటుక, పొక్కుడు దండమునవింగి పొంపెసలారెగ." పా. ౫, ఆ. (దీనికి ప్రయోగమొక్కటే కానఁబడుచున్నది.)

పొకారు. దే. అ. క్రి. నాశమగు. (పోకారుయొక్క రూపాంతరము.)

పొకారుచే. దే. ప్రే. పొకారఁజేయు, నాశముచేయు. "ఉ. గానకన్నమాను తుఁబొకారి చియున్నిమ మిథ్యచేసితే." రామా. ౨, ఆ. (పోకారుచేయొక్క రూపాంతరము.)

పొకాలు. దే. అ. క్రి. 1. వెడలు; "గా. ప్రాప్యమింకో పెలాదాలుఁ బొకాలిపోదురో పోరో నోటిగ్రక్కటికగ." (కింది "క. వారునురుమనివెడలిపోయిరి.") పాప. ౬, ఆ.–2. పోవు. "చ. కరినిభయానతోనిదె పొకాలెదమన్నులుపద్దచోటికగ." కాశీ. ౨, ఆ. "అనవరతకనం కనూర్ధ్వలోకమ్ములులేకపోయినఁ బొకాలఁగనిమ్ము." జై 2, ఆ (పోకాలుయొక్క రూపాంతరము.) (ఇది కోవదుకకాలములయందు ప్రయోగపడిచెడు మాట.)

పొక్కలి. దే. వి. 1. ఎత్తుడుప్రొయ్యి; 2. మూడురాళ్లు పెట్టిన ప్రొయ్యి.

పొక్కి. దే వి. 1. నుఱుకు; "సీ. ఏతెంతునని పొక్కియిడిపోయి మత్తాళి చూడనాకఁడఁ దొంగి చూడనైతి." పంచ. వెం. 3, ఆ – 2. ఉపాయము.

పొక్కిలి. దే. వి. 1. బొడ్డు; 2. గుంట. "చ. తనికమదాద్రు లంబొడమునాటపుఁ బొక్కిలినిండి యుబ్బికాల్, గొనకటిచక్రమూని మెఱుఁగుండొదలై నిరికాడివచ్చుచూ తనకిరణామృతౌఘముల దండహలాంకపదోక్తి తంబులై, మనుమడిపోనిగర్వకలయంబులుగా వెలితొంగి కంపుకల్." వసు. ౨, ఆ. (ఇది రెండర్థములకు ఉదాహరణము.)

పొక్కిలిచూలి. దే. వి. బ్రహ్మ, నాభిజన్ముఁడు.

పొక్కు. దే. అ. క్రి. 1. దుఃఖించు; "ఉ. తొక్కులరాళ్ళపిల్లలక తేఁపటనుండియు మేఁతగానమిఁ, బొక్కెడుఁగూఁటిలో." భాగ. ౭, స్కం. - 2. బొబ్బలెత్తు, "వ్రేళులపుటంబులు పొక్కఁ దొడఁగె." భార. విరా. ౧, ఆ.-3. ఉలుకు. "క. కక్కుఱితి కాఁడుకార్యము, చక్కటియిటుఁగొండుసంధిజాముననటఁడుఁ. బొక్కెడుపడనీవుకోఁపల, నొక్కెడనసటమీఁదనుండనొప్పుగుఁజుమ్మీ." పంచ. నా. ౧, ఆ.-వి. 1. దుఃఖము; "అ. కడుపుపొక్కు మాన్పకావవయ్య." భాగ. ౮, స్కం.-2. బొబ్బ; 3. ఎండి లేచినపెల్ల; "వలకపొక్కు."-4. జనత్రులిదితోవము.

పొక్కుడు. దే. వి. ఎండిలేచినపెల్ల, పొక్కు. (చూ. పొం నలారు.)

పొగ. దే. వి. ధూమము.

పొగకన్ను. దే. వి. అగ్నిజనించినకిటికిఫాలనేత్రము. "సీ. పులి తోలుచిత్రంపువలిపదుప్పటిఁజేసి పొగకన్నుకస్తూరిబొట్టుఁజేసి." భల్లా. ౪, ఆ.

పొగకత్తి. దే. వి. ఇంటికప్పునందులయందు పొగచేతచుట్టఁబడి కత్తివలెఁగనఁబడెడు సూర్యకిరణము.

పొగగూఁడు. దే. వి. ఇంటికప్పునందు పొగపోవుటకేర్పఱచి నందు.

పొగచే. దే. ప్రే. (పొగయఁజేయు) 1. పొగయించు, "సీ. అగరుధూపము వెట్టియాభ్యంతరంబై నగగనావకాశంబుఁబొగచవారు." నై. ౬, ఆ.-2. సాతాళించు. "చ. వలపులుగ్రమ్మఁగఁ బొగచికండినకారపుఁగాయగూరలు." ఉ, రా. ౫, ఆ.

పొగచుట్ట. దే. వి. పొగాకుచుట్ట.

పొగచూరు. దే. అ. క్రి. పొగపట్టు. "సీ. కనకవర్ణుండైనకైట భాసురవైరిపొగచూరినల్లనై బొగ్గువడియు" భీ, ౪, ఆ.

పొగచెట్టు. దే. వి. పొగాకుచెట్టు, ధూమ్రపత్రిక.

పొగడ. వై. వి. (చూ. వకుళము.) (చూ. పొగడు)

పొగడిక. దే. వి. పొగడు, స్తుతి, స్తోత్రము.

పొగడికోలు. దే. వి. పొగడికొనుట. "తే. అన్యకీర్తనంబునన్యు నిందయుఁదన్నుఁ, బరఁగఁబొగడికోలుఁబ్రల్చికోలు, నావుగ నూజియార్యవృత్తములుగా, వనిరిపినిసారుస్యలైనమునులు." సం. "ఆత్మనిందాత్మపూజాచపరనిందాపర స్తవః." భార. సభా. ౨, ఆ.

పొగడిత. దే. వి. 1. స్తుతి; 2. కీర్తి. "క. జగములనెల్లనునిండిన, పొగడితఁగడువెలితిచేసిపొల్లయిడలికిన్, దగునేజన్మవ్రతములు, దిగవిడువఁగనేడునాకుఁద్రిభువనదీపా." సం. "నమేకీర్తిః ప్రశస్యత త్రిషులోకేషువిశ్రుతా." భార. అర. ౭, ఆ.

పొగడు. దే. స. క్రి. స్తుతించు. "తే. పొగడఁదగువానిఁగానక పొగడలార." భాగ. ౧౦, స్కం. పూ. - వి. స్తుతి. (చూ. తెగడు.)

పొగడ్త. దే. వి. 1. స్తుతించుట; "చ. దోర్బలవిదితుండ కుంభజుఁడు బాలునినొక్కరుఁజంపలాత్మువెం, గలిగఁడుఁబెద్దఁ జేయుచుఁ బొగడ్తకుఁజొచ్చె." భార. ద్రో. ౨, ఆ.-2. స్తుతి, "గరుడునిశాంతికై హరిపొగడ్తయొనర్చు." ఉ, హరి, ౬, ఆ. - 3. కీర్తి. "తే ధరణిఁబరఁగుఁబొగడ్తయెంతకాలమంత, కాల ముసుబుణ్యలోకంబుగల్గునండ్రు." సం. "యావత్కీర్తిర్మను ష్యస్య పుణ్యలోకేప్రగీయతే." భార. ఉద్యో. ౨, ఆ. (పొగ డితయొక్కరూపాంతరము.)

పొగడ్తపడు. దన్వ. అ. క్రి. (పొగడ్త + పడు.) స్తుతింపఁబడు. "అఖండితకీర్యముననిర్యముఁధుజబలముఁ బొగడ్తపడ." భార. భీష్మ. ౨, ఆ.

పొగపు. దే. ప్రే. సాతాళించు. "వండినచొప్పనకుంబొగపువాటన యుఁ." భీ ౨, ఆ [“తేనియఁబొగపినపల్కులఁబొగడి.” (ఇక్కడ పొగపిన అనఁగా పక్వముచేసిన అని యర్థము) పాండు ౧, ఆ.]

పొగబాణము. వి. వి. ఒకదినుసుబాణపుగంచు.

పొగయు. దే. అ. క్రి. 1. పొగకలదియగు; 2. కుములు. "క జ్ఞాతులు తమలోఁబొందిన, జేతోమోదము నఁజెలఁగిచెలువొందు దుర, న్నీతింబాసినవిగతవి, ధూతింగడకొఱవులట్లపొగయుదురధిపా." భార. ఉద్యో. ౨, ఆ.

పొగరు. దే. వి. 1. గర్వము, 2 దైర్ఘ్యము; "అగరుధూపవుఁ బొగల్ పొగరారుకురులుగా." రామా. ౬, ఆ. - 3. తీక్ష్ణ గంధము

పొగరుఁబోతు. దే. విశే. (పొగరు + పోతు.) గర్వశీలుఁడు.

పొగాకు. దే. వి. (పొగ + ఆకు.) ధూమ్రపత్రము.

పొగులు. దే. అ. క్రి. 1 పరితపించు, "తే. పొరలుఁగెరలు వియోగాగ్నిఁబొగులునొగులు" రామా. ౫, ఆ.-2. కుములు. "ఆ. పొగిలిపొగిలికాలునగువదేహంబున, నగరువరిమళములు పొగలు వెడలె" భాగ ౧౦, స్కం. పూ.

పొచ్చెము. దే. వి. 1. న్యూనత; "దీనవే పొచ్చెమునొచ్చెముం జొరదు." పాండు. ౨, ఆ. - 2 కపటము "ఉ. పొచ్చెము లేనినెయ్యమునఁబూనిభవద్ధితనొందకుండఁగా, నెచ్చెలిఁగావఁజూచు మహనీయునికిట్టితలంపు." భార శల్య. ౧, ఆ "చ పురుష వరేణ్య యేలయిటుపొచ్చపుమాటలనన్నుఁగాంగెదు." హరి. పూ. ౨, ఆ. "చ ఉదరమునందు విశ్వము సుస్సది వెల్పులకూస్య మిమ్మెయిఁ, బొదలినమజ్జియాసుపయిఁబొచ్చెము బాలుఁడకైతనో దసం, పదవిలసిల్లెడు" హరి. ఉ. ౯ ఆ - విశే. న్యూనము. "క. ఇచ్చటిబంధులునీవును వచ్చెరువడివిరుచునుండనయిదూళ్లు నుమా, కిచ్చినజాలునంటిని, బొచ్చెముకాదింతవట్టుఁబూర్ణము సుమ్మీ." భార. ఉద్యో. ౩, ఆ.

పొట. వై. వి. దొప్ప. (అకుపోట.)

పొటకరించు. దే. అ. క్రి. 1. అతిశయించు; "అ. గంధకటి నూత్నకమలంబుఁబోలెన, వ్వరుషుఁడలకలీలఁబొటకరింపఁ, ద్రుం చెనవిస్ఫురించిపంచమవదనంబుఁ, బ్రఖరదీర్ఘహస్తనఖరధార." కాశీ. ౫, ఆ. - 2. వర్ధిల్లు. ' తే. విశ్వగర్భుఁడుకనకగర్భువిమరమందుఁ, బూఁటఫూఁటకుఁబూర్ణుఁడైపొటకరింప, వ్రేఁకఁజూలాలితనమున నెల్లుఁబెద్ద, పొలఁతికంతటనీల్గాడు ప్రొద్దులయ్యె." భాగ. ౮, స్కం.

పొటకలి. దే. వి. పొటకత్తియొక్కరూపాంతరము. "క. వనజదళా యతనవలో, చనచరణము లాత్మజాతకాలేయములో, టనోకోయప్పు ట్టులరా, జనవుంబొటకలులనెగడెజంఘులపేరకఁ." చంద్ర.

పొటకత్తి. దే. వి ——వై.—— "ఉ. కలకరిరాజనంపుఁబొట కత్తులనెల్లఁదృణీకరించుచుఁ." భాను. ౨, ఆ

పొటపొట. దే. వి రాలుటలోనగువానియందగు ధ్వన్యనుకరణము. (రాలుటయందు. — "కనుఁగ్రేవనిప్పుకల్ పొటపొటరాల." భాగ. ౯, స్కం. — వడుటయందు. — "సీ. కనఁకతెల్లనుగాను కలఁగిడెక్కురు లనుఁబొటపొటఁగన్నీరు బొట్లువడిచియు." రామా. ౮, ఆ.- వణి

యుటయందు.—(చూ. లొటలొట.) పొడముటయందు. "ద్వి. పొటపొటఁజెమటప్పైఁబొడము." పరిక్షి. ౧, భా.)

పొటమరించు. దే. అ. క్రి. 1. బొబ్బలోనగునదిలేచు; 2. చిగురులోనగునది పుట్టు. (రూ. పొటమరిల్లు, పొటమరిలు.)

పొటము. యు. దే. అ. క్రి. పుటము. "క. నటనాహంకృతిఁదవలోఁ, జిఁపొటజగడంబులూర్వశిరంభలకుఁ, బొటమినమేలేర్పు అపఁగ, నిటమిమురప్పించెనిర్జరేశ్వరుఁడధిపా." విక్ర. ౨, ఆ. (పొడముయొక్క రూపాంతరము.) వై. నాపాపుటము. "ద్వి. పొటములతోముకుకొబోసిపోఁగఁజచి." రా. యు, కాం.

పొటి. వై. విశే. పొట్టియొక్క రూపాంతరము.

పొటిపొటి. వై. విశే. అల్పము. "క. అటులేనిముఁజెప్పెదనీ, పొటిపొటితలపోఁతలెల్లఁబోవసడుపుమా, కటముడుగునెమ్మనమునో, కూటిగానోరి చిగటిగావిరుమధిపా." పాండు. ౫, ఆ.

పొటుకు. దే. వి. 1. చెటుమీదనుండి వానచినుకులు పడుఁ యందగుధ్వన్యనుకరణము, 2. ప్రొద్దు పొడుచుటయందును, త్రుంకుటయందు నగు అనుకరణము (ప్రొద్దుపొడుచుటయందు.—(చూ. పొటుక్కు.) త్రుంకుటయందు. "అంతఁబ్రొద్దుపొటుకునఁగ్రుంకెన్." సా. 3, ఆ.)

పొటుక్కు. దే. వి. పొటుకుయొక్క రూపాంతరము. (ప్రొద్దు పొడుచుటయందు "ఉ. ప్రొద్దుపొటుక్కునంబొడువభూధకూటములెక్కెడిగుచున్." కాశీ. ౪, ఆ.)

పొటేలు. దే. వి. పొట్టేలుయొక్క రూపాంతరము. "చ. గొటియలమేఁకపోతులనుగొమ్ముపొటేళ్లనుగోడెపుంబాలన్." చాటుపద్యము.

పొట్ట. దే. వి. 1. కడుపు; 2. వరిపొట్ట

పొట్టకలి. దే. వి. పొట్టకళ్లయొక్క రూపాంతరము.

పొట్టకలుకు. దే. వి. ఎన్నుపొట్టపట్టుపరువము.

పొట్టకట్టి. దే. వి. బయటికిరాక లోపలబలిసియుండు ఎన్ను, కలమగర్భము.

పొట్టపట్టెడ. దే. వి. టంగుటము.

పొట్టపెంజెర. దే. వి. ఒకదినుసుపెంజెర.

పొట్టము. దే. వి. గోఁచి, కౌపీనము.

పొట్టకూటివాఁడు. దే. విశే. (పొట్టకూడు+వాఁడు.) కడుపుకూటికిపనిచేయువాఁడు.

పొట్టకూడు. దే. వి. జీతముమూలముగా పొట్టకుపెట్టెడు అన్నము, కడుపుకూడు.

పొట్టక్రొవ్వు. దే. వి. ఆహారమువలనఁగలిగినమదము.

పొట్టపోసికొను. దే. అ. క్రి. నానావిధములెందరు కడుపు నించుకొను.

పొట్టవాఁడు. దే. విశే. బొజ్జకడుపువాఁడు.

పొట్టి. వై. విశే. వామనుఁడు, వామనము.

పొట్టింపుచీరణము. దే. వి. ఒకదినుసుచిన్నచీరణము.

పొట్టికాఁకర. వై. వి. పొట్టికాయలుగలకాఁకర, కర్కోటకము.

పొట్టిపిట్ట. వై. వి. పక్షివిశేషము.

పొట్టియ దే. వి. తేలు, వృశ్చికము. "శే. అగ్గిఁబండఁబోలుపొట్టియుచపురఁబట్టి, తుసుకుఁబూనావనిఁగుట్టకుఁజూపఁగంద." అచ్చ. యు, కాం.

పొట్టు. దే. వి. 1. ఊక; 2. కాయధాన్యములమీఁదితోలు.

పొట్టుపొరలగు. దే. అ. క్రి. పీడితమగు. "వ. పుష్కరస్తంభకలదుశేదన నంకయంబుతోఁబొట్టుపొరలగుడురునరులు." భార. అను. ౫, ఆ.

పొట్టెలు దే. వి. పొట్టేలుయొక్క రూపాంతరము.

పొట్టేలు. దే. వి. గొఱ్ఱెపోతు, మేషము.

పొట్రేను. దే. వి. (పొట్టి+రేను.) ఒకదినుసుచెట్టు.

పొట్ల. వై. వి. ఒకానొకతీఁగ, పటోలిక. (దీనిభేదములు.—గుజ్జపొట్ల, చేఁదిపొట్ల.)

పొట్లపూరిక్క. వై. వి. పుష్యమీనక్షత్రము.

పొట్లపూరిక్కనెల దే. వి. పుష్యమాసము.

పొట్లము. వై. వి. 1. పువ్వులుమొదలగువానిని ఆకులులోనగువానియందుంచి మడిచినమడుపు; 2. గుంపు*. "ఆ. అట్లు పలుమవారిఁబొట్లముగామర, ఓంచి." అచ్చ. యు, కాం.—3. సేన*. "క. అతిమతిసపొట్లముతను, గిటికొనిగాలువంగనరిగి." అచ్చ. కిష్కిం, కాం.

పొట్లు. దే. అ. క్రి. పాఁచిపట్టు. (అప్ర.)

పొడ. దే. వి. 1. రూపు; "క. ఇవ్విధమునసేధర్మము, నెవ్వలఁబొడలేకపోవనేమనిచెప్పన్, బుభ్వులుపాములుమొదలుగఁ, గ్రొవ్వనఁగఁగ నెందుఁబరఁగికొనికాటించున్." హరి. ఉ. ౯, ఆ.—2. చూపు; "పొడలేకభూతములుపోలెన్." రా. యు, కాం.—3. దేహమునందుపెద్దబొట్టుగాఁగనఁబడురేఖ "ఉ. అడవికేఁటమైనరిగియాతఁడొకానొకనాఁడొకింతయున్, మెడమలఁగింపలేకతనమేపొడలొంపునరెండుకేకమై, పొడముఁగలిదకన్నవడిబూడిదపండునబోలెబూడుపా, రెడునొకదుష్పికింగవియఁబ్రేలిభయ ఋరతప్తచిత్తమై." పాండు. ౫, ఆ.

పొడక. దే. వి. పొడకు మొదటిరూపము.

పొడకట్టు. దే. అ. క్రి. 1. కనఁబడు, "పెన్నిధిగతిన్ ప్రతిన్ బొడకట్టెవేల్పుఁదొరయ్యలి." సావి. ౬, ఆ.—2. ప్రత్యక్షమగు. "ద్వి. ప్రాణేశాళమునకిభయపడిమిమ్ముఁ, బూనియుంచితిమీరు పొడకట్టినంత, నెప్పటియట్లరహించెలోకంబులు." విష్ణు. పూ. 3, ఆ.

పొడగను. దే. స. క్రి. (పొడ+కను.) చూచు. "క. కడకంటి చూడ్కిచకముఖుఁ, బొడగని." నిర్వ. ౭, ఆ. (ప్రే. పొడగనిపించు. "క. నుడువులపడఁనుకమగనికిఁ, బొడచూపనితనదరూపుఁబొడగనిపించెన్, జడనిధికయనఁదుకొంగున, ముడిచినమణిగాదిభక్తముఖ్యులకెల్లన్." పాండు. ౨, ఆ.)

పొడగాంచు. దే. స. క్రి. (పొడ+కాంచు.)———వై.——— "వ. యశోదానందనులంబొడగాంచి." వి, పు. ౭, ఆ.

పొడగానుపు. దే. వి. పొడగనుట, దర్శనము. (రూ. పొడగాన్పు. "శే. కారవోత్తమయనఘశీతనమూకు, జలజలోచన పొడగాన్పునంధవించె, నన్నుగాకున్నమమబోంట్లకరుహోత్తు, దర్శనముకల్గుసేధరాత్మలిఁదలంప." శివ. 3, ఆ.)

పొడచూచు. దే. స. క్రి. పొడగాంచు. "క. వాలొడిత్రెముడింగదు, వాతురథుయిదురునూచునంబకుఁజేగ, శ్రీతిగఁజనియాయమఁబొడ, చూతుంబోనీఁగదేవకుద్ధదరిత్రా." భార. విరా. ౪, ఆ.

పొడచూపు. దే. అ. క్రి. 1. కనఁబడు; "శే. వన్నగాధీశభోగతల్పంబుమీఁదఁ, దత్పుణారత్నదీప్తిమైతళుకుఁజూపఁ బాలమున్న

టిలోనిద్రమేలుకొన్న, పాటిఁ బొడచూపనెంచెద రిపాయుండు." భీ. ౪, అ.—2. ప్రత్యక్షమగు. "సాక్షాత్కరింపఁ బొడచూపెఁ దాన గృహకోనాదంద." భార. ౪. అ.

పొడతెంచు. దే. అ. క్రి. 1. ఉదయించు, "సీ. లలితకాంతిఁ భవనమూలమనక్షత్ర, పాటలంబైననీరుఖాజ్జంబుతోడ, నారయఁగాక భవశ్రీకి యోగ్యమైన, పొడుపుగుబ్బలిఁ, బొడతెంచుపూర్ణ విధుఁడు." నై. ౫, అ.—2. పుట్టు. "పులకంబులతోఁ బొడ తెంచెఁగంపమున్." ఉ, హరి. ౫, అ.

పొడదామర. దే. వి. 1. మండలాకారకుష్ఠము; 2. ఒకదివసవరన్యాకు.

పొడనీడ. దే. వి. సందులగుండఁ బోవచ్చి పొడపొడగానేర్పడునీడ. "క. మిడుతగమికవియఁ తఱుచునఁ, బొడనీడలు నిండతునియప్రోవులుగలయం, బుడమిందిలతందులగతిఁ, బదఁగానుదువీథినుండి పఱచిరిపెలుచన్." రా. యు, కాం.

పొడపత్రి. ద్వ. వి. ఒకానొకచెట్టు.

పొడము. దే. అ. క్రి. పుట్టు, జనించు. (చూ. పొడమూడవ యర్థము.)

పొడయెండ. దే. వి. (పొడ+ఎండ.) సందులగుండఁ బోవచ్చి పొడ పొడగానేర్పడు ఎండ. "వ. పొడయెండయుఁ బొలయనీక కేత నంబులుగట్టించి." రా. యు, కాం.

పొడలమెకము. ద్వ. వి. దుప్పి, చమూరుశ.

పొడవడఁగు. దే. అ. క్రి. (పొడవు+అడఁగు.) 1. చెడు, "వ. పొడవడంగినపల్లంబులును." కాశీ. ౭, అ.—2. చేష్టు. "వ. అట్లు యమునమడుగునందలి నహంముండు పొడవడంగుట సకల గంధర్వులు హరినామకీర్తనంబునగీతంబులొనర్చిరి." ఉ, హరి. ౪, అ.

పొడవడఁచు. దే. ప్రే. (పొడవడఁగఁజేయు.) 1. చెఱుచు; "క. అవమానితులగుధరణీ, దివిజులు కోపాగ్నిశిఖలదీపించిమహా, ద్రివసదీప్తవంబులతో, నవనివయిఁ బొడవడంతుర ప్రతికారుల్." భార. అర. ౫, అ.—2. చంపు.

పొడవడు. ద్వ. అ. క్రి. (పొడ+పడు.) కనఁబడు. "సీ. అహూతులైనమహోమనీశ్వరులచేఁ బొడవడదయ్యెభూభువనతలము." పా. ౫, అ.

పొడవు. దే. వి. రూపు. "క. పదునాలుగు లోకంబులుఁ, బొడ లింపం ద్రుంపవలసి పొడవులు రెండై, తుదిఁదారోకఁటియగుదురు, వదరఁజేయుదురుభేదవాద లనెల్లన్." ఉ, హరి. ౨, అ.

పొడవుచూపు. ద్వ. అ. క్రి. (పొడవు+చూపు.) 1. ప్రత్యక్షమగు; (చూ. పొడువు.) 2. కనఁబడు.

పొడసుత్తె. దే. వి. చిన్నసుత్తె.

పొడి. దే. వి. చూర్ణము. విశే. ఎండినది. (పొడిగుడ్డ.)

పొడిగొట్టు. దే. స. క్రి. (పొడి+కొట్టు.) చేనియందలి పిట్లు కొట్టు.

పొడిచీఁకటి. దే. వి. మసకమసకనిచీఁకటి, అవరకుసము. "క. అట్లుపొడిచీఁకటిన, ట్పోవఁబడ సైంధవునిసరు, దాఁకఁబటిచిరి." భార. శల్య. ౨, అ.

పొడిసేయు. ద్వ. స. క్రి. (పొడి+చేయు.) చూర్ణముచేయు. "భీముండు కౌరవపూర్వదాంబుజ పొడిసేయుచుఁదేర్చెన్." భా. భీష్మ. ౨, అ.

పొడుగు. దే. అ. క్రి. 1. ఉన్నతమగు; 2. వర్ధిల్లు. వి. 1. మీఁదు; (చూ. పొడుగుమడుగు.) 2. ఉన్నతి; 3. ఎత్తు. విశే. 1. ఉన్నతము; 2. ఉత్కృష్టము. (చూ. పొడఁగు.)

పొడుగుమడుఁగు. దే. వి. అగాధంగం. (చూ. తొడుగు.)

పొడుచు. దే. అ. క్రి. 1. పోట్లాడు; "సీ. నమిష్టిసైన్యంబు సైన్యంబుతో నొండఁ, దొదరిమీఁదఁ బ్రవరతోడ నొండ, సిద్ధులతో నొండ నెక్కటియొక్కఁడితో నొండఁ బొడిచెదరోర్వులమున." సం. "సైన్యేష సైన్యం వ్యూఢేన ఏక ఏకేన నాపునః, ద్వాభ్యాం త్రిభిర్వాయో ర్వ్యహాంయుగపత్పృథగేవవా." భార. సభా. ౧, అ. (ఇది కయ్యము, మేడము అనుశబ్దములతోఁ జేరివచ్చునపుడు చేయు అను నర్థము నిచ్చుచున్నది. "తే. అధిపనీతనయుఁడుగయ్యంబు వొడుచుఁ, దెంపువదలకవిభవంబు పెంపు మెఱయ." భార. భీష్మ. ౧ అ. "పొడుతునెట్లుఁ బాండుపుత్రులతోఁ గయ్యమేను." భార. శల్య. ౧, అ.)—2. ఉదయించు. "క. తరణివొడిచితమను చెఱుచు, కరణిని." సం. "ఉదయఙ్వా యథాసూర్యోనాశ యంత్యశుభంతమః." భార. శాం. ౨, అ. "సీ. పడియుండి వాఁడిలఁ బొడిచినచందురు క్రియఁదత్తలము లెలింగింపకున్నె." భార ద్రో. ౨, అ.—స. క్రి. 1. పిడికిలిలోనగువానితో గ్రుమ్ము; "సీ. తెగిగలిలేనిపోటుగనోడ్లనద్దలగిద్దలఁ బొడుచువేగిపలిగాడి." పంచ. వేం. ౧, అ.—2. బల్లెములోనగువానితో గ్రుచ్చు; 3. వ్రేయు; "అ. వానిమస్తకంబు వ్రయ్యఁగపడిగదఁ, బొడిచెరుధిరవారిపూరమొలుక." భార. అర. ౧, అ.—4. కుట్టు; "అ. మేలుకొలుపుచున్న మెల్లనవించుక, పొరలిచిన్నపల్లిపొడిచెనంచు." అశ్వ. యు, కాం.—5. (అన) పెట్టు. "క. పెడదెరువులిచటఁ జెల్లవు, పుడమినవాహదొంగలానవొడిచినఁగోకల్, విడుతుర." కాశీ. 3, అ.

పొడుపు. దే. వి. 1. పొడుచుట; (పొడుపుమాట.) 2. ఉదయము; "తే. ప్రొద్దు, పొడుపునకుమున్న వెడలించెఁబురమునకల, జనములనుజీవధనములనరకునతఁడు." భార. సౌ. ౧, అ. "ఎ, గీ. వినుము నీకీర్తినీధుజానిశ్వకృపాణి, నీరముసీరుచియ కానిసెలయఁగాదు, విధుపొడుపుగాదుపవిగాదువేల్పుత్రాను, కాదు రవిబింబమోబభూకాంతుసరణి." కా. ౫, అ.—3. పోటు.

పొడుపుఁగొండ. ద్వ. వి. (పొడుపు+కొండ.) ఉదయాద్రి. "ఉ. కోమలధాముఁడైపొడుపుఁగొండకిమందుకిరీటమయ్యె." రామా. ౭, అ.

పొడుము. దే. వి. పొడి, చూర్ణము.

పొడువ. దే. విశే. (పొడుచువాఁడు.) దుర్జనుఁడు. "అ. పొడువ యిల్లుపొరుగఁ బోలుఁ బొమ్మనియిట్టు, నట్టుఁజూచిమసమసపట్టలేక, దరిద్రయరసిమున్నుదాఁచిపోయినచోట, నన్నుసూరకుండెనుడుకుమాలి." భో. 3, అ.

పొడువఁడు. దే.విశే.(పొడువ+అఁడు.)——పై——"క. పెడపెడనార్చుచుఁ జెటికిన, పిడియముపలకలఁ గ్రాలబిఱబిఱవెంటం, బడియీపొడువఁడుముద్దుం, గొడుకుందిగఁజూచెనెందుకోసెనెఱుఁగన్." పంచ. వేం. ౧, అ. (స్వార్థమున అఁడు.)

పొడువు. దే. వి. 1. ఉన్నతి; "క. పొడువునఁ బ్రాయంబునఁ గడుఁ, గడిఁదిబలంబునను జూడఁగానసదృశునీ, కొడుకనియాతని నెంతయు, నెడమడుగకఁజూచెదలయుండములనగఁగాన్." భార. ఆది. ౪, అ.—2. ఎత్తు; "క. పుడమికవితస్తిమాత్రపుఁ బొడువున నాక్షేత్రరాజమువిరాజిల్లున్." పాండు. ౨, అ.—3. మీఁదు. "పొడువునందుండిపెనఁకలక్రిందుగాఁగడయించి." పాండు. ౪, అ.—విశే. 1. ఉన్నతము; "అగనంబుకంటెఁ బొడువుజనుఁడు." భార. అర. ౭, అ.—2. ఉత్కృష్టము. "ఎ, గీ.

పొదమి త్రొక్కనిముందఱఁ బొదలనూపెఁ, బొదుపులందెల్లఁ బొదు వైనబోటువేల్పు." ఉ, హరి. ౨, అ. (పొదుగుయొక్క రూపాంతరము.)

పొద్మ. దే. అ. క్రి. పొదలుయొక్క రూపాంతరము. "చోరన విస్ఫులింగములుపొద్మఁగ." భార. అర. ౬, అ.

పొణక. దే. వి. ఈఁతబద్దలులోనగువానితో నల్లినబొట్ట, కుసూల విశేషము

పొణకుకట్ట. దే. వి. లేలికైన యింకదినుసుకట్ట.

పొతక. దే. వి. పొత్తర.

పొతము. వై. వి. 1. పొట్లము; "చ. ఇరఁడొకనాఁటిరాతిరిరహిం దనవేశ్యకుఁబూవు జొంపముల్, పొతముగఁగొంచుఁబోవ్రతటిబోం ననంపోకపూవుజాతియు, ప్రతిహతమైనసర్పినయపాయపుదిక్కనఁబడ్డఁజూచియా, యతమగునట్టిభీతినికివార్పితమంచునుబల్కెనెమ్మదిన్." భల్లా. 3, అ. — 2. గుంపు*. "చ. అతఁడొకనాఁడు వేటకొఱకైతనునేలినవారువేడ్కతోఁ బొతముగఁదైనమాటఁగని." భల్లా. 3, అ.

పొతుకు. దే. వి. ధాన్యపురాశిచుట్టుఁగేఁచెదుగిటి.

పొత్తము. వై. వి 1. పుస్తకము; 2. కావ్యము*; "ఉ, అచ్చతెనుంగుఁబద్దెమొకటైనను గల్పము లోనరుండినన్, హెచ్చఁయాదుమందురదియెచ్చుచునేర్పునఁబొత్తమొల్లనిట్లచ్చతెనుంగునన్ నొడువనందులచంద మెఱుంగువారెదన్, మెచ్చరొయబ్బురంబనరొమేలనరోకాని యాడరోనినున్." య. ౧, అ.—3. గ్రంథము*. "ద్వి. ఆద్యులపొత్తములందెల్ల వెదకి." బస. ౧, అ.

పొత్తర. దే. వి. అటుకులోనగువానికట్ట.

పొత్తిరము. వై. వి నూతెడుగుంద్రాయి, ఊవల*.

పొత్తరముల్లు. దే. వి. ఒకదినుసుపచ్చిక.

పొత్తి. వై. వి. 1. మెత్తనిసన్ననిపాఁతవస్త్రము; (పొత్తిగుడ్డ) "క. అత్తటినరటిక్షలనా, పొత్తులలోశిశువుచిబుకముగళంబుపయిన్, పొత్తినదిచూచితెలిఁదలు, కొత్తుచలేఁజెక్కులదరనొయ్యన నగియెన్." కళా. ౫, అ.—2. చెట్టుమీఁదినార*; (పొత్తిచీర.) 3. పోఁకపూగుత్తిమీఁదిపట్ట, కుహాళి*; "సీ. నునుఁబోఁకపొత్తిఁగుట్టినదొప్పగమితోడరంభావిశాలపర్ణములుపఱచి." అము. ౧, అ.—4. విశల్య*.

పొత్తిక. వై. వి. మెత్తనిసన్ననిచిన్నవస్త్రము*. "క. కురుపిరుల గలిచితడం, బరములఁజిత్రవర్ణభాసురములుగాఁ, దరమెటిఁగి లోచనోత్సవ, కరములుగాబొమ్మపొత్తికలకుండెండీ." భార. విరా. ౪, అ. (స్వార్థమున క ప్రత్యయము.)

పొత్తికడుపు. వై. వి. క్రిఁగడుపు, వస్తి.

పొత్తిగడ్డ. వై. వి. పొత్తి, విశల్య*.

పొత్తిచీర. వై. వి. నారచీర*. (చూ. పసిఁడిపురుగు.)

పొత్తిదామర. వై. వి. (పొత్తి+తామర.) ముడుఁగుఁదామర, నమస్కారి*.

పొత్తినూలికాయ. ద్వి. వి. (పొత్తినూలు+కాయ.) పొత్తినూలి గూఁడు. "ఆ. తనకుఁదానబంధమొనరించుకొనియెడు, పొత్తినూలి కాయపురుపుభంగి, గుణమయ్యుగుణతోవాప్తిఁబొందున, ఉర ముప్రకృతిగుణముసంక్రమించి." భార. శాం. ౬, అ.

పొత్తినూలు. ద్వి. వి. పట్టుపురుగునేసెడు పట్టునూలు. (చూ. పురుషు.)

పొత్తు. దే. వి. 1. స్నేహము; "ఆనిపొత్తువెలివృత్తంబున్ జనస్తుత్యములకారింపందగునీకు." భార. ఉద్యో. 3, అ.—2. సంగతి; "క. జనకునిఁదెగటార్చిన పాపుసకుంబ్రాణంబుతోడిపొత్తునమనంగా, మనమునఁదాలిమిగలుగునె, చనుఁగాకయతండుచనిన సద్గతికగన్." భార. అశ్వ. ౪, అ. "అ. అనవసీకుతోడనాలితోఁబొత్తునఁ, గుడుపఁజెల్లు." విజ్ఞా. ఆచా, కాం.—3. అవిభక్తత; "క. పొత్తునఁగుటుంబరక్షకుఁ, బొత్తులవారందఱవ్వాళ్ళచ్చిన చోటన్, బొత్తులవారందఱుబుణ, విత్తంబరువంగవలయువిధివంత ముగన్." సం "అవిభక్తకుటుంబార్థే యదృణం తుకృతం భవేత్, దద్యుస్తద్రిక్థినః ప్రేతే ప్రోషితేవాకుటుంబిని." విజ్ఞా. వ్య, కాం.—4. ఉమ్మడి. "క. ఉత్తమమగుద్రవ్యంబును, విత్తంబునుగ్రాజనికింకాంశంబున్, బొత్తుసనిచ్చినహోదరు, లత్తిన మాంశంబుగొనుటయర్హంబెందున్." విజ్ఞా. వ్య, కాం, — విశే. 1. స్నేహితము; "కోపముపాపమునకుఁబొత్తు." కళా. 3, అ.—2. సంగతము. "ఉ. ఎత్తిలికావుకావురని యేడ్చితి దీయపయోధరాగ్రముల్, కుత్తుకదాఁకఁబిల్చికొనిక్రోలెఁగ్రమంబునఁజన్నపాలతో, నెత్తురుమున్నుగాఁగగణనీయములైచనుసప్తధాతువుల్, పొత్తుగఁబ్రాణముల్ చెనఁటిబొందియుత్రిక్కఁగనొక్కత్రేల్చెడిన్." హరి. పూ. ౫, అ.

పొత్తుకత్తె. ద్వి విశే. స్నేహితురాలు. "వ. తమతమపొత్తుకత్తెలుం దారును." భాగ. ౧౦, స్కం. పూ.

పొత్తుకాఁడు. దే. విశే. స్నేహితుఁడు.

పొత్తుగుడుపు. దే. వి.(పొత్తు+కుడుపు.) సహభోజనము, సఙ్గ్ధి.

పొత్తువు. వై. వి. సరస్వతి*.

పొత్తుసేయు. ద్వి. అ. క్రి. (పొత్తు+చేయు.) స్నేహించు. "ఉ. గ్రుచ్చికవుంగిలించుకొనెఁగూర్మియుభక్తియుఁబొత్తుసేయఁగా." వై. ౧, అ.

పొత్తెము. దే. వి. గరిడీసాలయందు క్రిందవఱచెడి యెఱ్ఱమన్ను. "ను. గరిడిన్ బొత్తెపు మట్టిచల్లడము చెంగావిన్ గళల్ దేఱఁగా, పెరహిన్ మీఱఁగఁదొచ్చి." కనకరంజని. ౫, అ.

పొత్రము. వై. వి. పొత్తరముయొక్క రూపాంతరము.

పొద. దే. వి. ఒకటితోనొకటి పెనఁగొన్న బోదెలేని చిన్నచెట్లగుంపు, గుల్మిని.

పొదక. దే. వి. పెద్దయెలుఁగు, పెద్దగొంతు.

పొదడు. దే. విశే. పొట్టివాఁడు, వామనుఁడు.

పొదరిండ్లమేక. ద్వి. వి. పునర్వసునక్షత్రము.

పొదరిల్లు. దే. వి. (పొదరు+ఇల్లు.) ఇంటివలెనుండుపొద, నికుంజము. (రూ పొదరుటిల్లు.)

పొదరు. దే. వి. పొద. "శే. ఇట్లు ప్రార్థించి పాంచాలియిట్టకని, సింహబలుమందిరంబల్లచేరనరిగి, యుల్లఁబోవుచుబెబ్బులియున్నపొదరు, చొచ్చులేడిచందంబునఁజొచ్చుటయును." భార. విరా. ౨, అ.

పొదలాడు. దే అ. క్రి. (పొదలి+ఆడు.) పొదలు, వర్ధిల్లు. "ఎ, గీ. అద్భుతంబులుభయములునాదరములుఁ, గౌతుకంబులుఁ బొదలాడఁగా." హరి. ఉ. ౭, అ. (మొదటిరూపము పొదలియాడు. చూ. ఊఁగాఁడు.)

పొదలిక. దే. వి. పెంపు, వర్ధనము. "ద్వి. అమిగాకనీలోనవత్యంత దుష్ట, మదకారణములు తామసరాజసములు, పొదలుచున్నవి వాని

పొదలికవలన, నవనదివ్వేకంబు జనియింపఁబోదు." విష్ణు. పూ. ౬, అ.

పొదలు. దే. అ. క్రి. పెరుఁగు, వర్ధిల్లు. "ఆ. అనఘునీవ్ర్యయత్న మున నాశరీరంబు, పొదలెవిందునాకుమెదలనెడము, చాలదు." భార. అర. ౪, ఆ.

పొదలుకొను. దే. అ. క్రి. 1. పెరుఁగు, 2. బలియు. "సీ. పెన్నిధిఁగాంచినపేదదందంబునఁ బొలఁతుకనీకానుపొదలు కొనియె." నిర. ౮, ఆ. (స్వార్థమున కొను.)

పొదవెట్టు. దే. స. క్రి. 1. సూచించు; "క. పరబలముమీఁద నేసలఁ, బురికొల్పెడువాఁడపోలెఁబొదవెట్టుచుఁ, మ్మురవైరితటము కొనిదనె, నరదముపుడుమోజనత్రయంబెడగలుగన్." జై. ౫, ఆ. – 2. ఆరోపించు "క. అధికారణముగనతనికి, నదృశంబగు గుణమునీకుఁ జాలదుభువిలోఁ, బొదలనిపెద్దతికంబులు, పొద వెట్టకలేచిపొమ్ము భోజనృపాలా." దాన. ౨, ఆ.

పొది. దే. వి. 1. పొదుఁగు; "సీ. పొట్టపొంగునఁదల్లిపొదిఁబాసి. విధిఁ బాటి క్రమ్మఱఁబెద్దవునుపుతోడ." భో. ౬, ఆ – 2. భారము; "తలుగులపొది." భార. విరా. ౧, ఆ. - 3. అమ్ముల పొది, తూణము, "సీ కలికిచూపులకు భీతిలిడాఁగినిలిచినకైవడిఁ బొదులకూర్గణములలర." జై. ౫, ఆ.–4 సమూహము; "ద. కలయఁజరించుకేటిపొదిఁగైకొనఁడాథవళాయతాక్షివే, నలిపయిఁ జూడ్కినిల్పు." నిర. ౮, ఆ. - 5. మంగలవాని అడపము.

పొదకట్టు. దే. వి. వాకిటిముందటిపంచెపాళ. "సీ ఒకవైష్ణవ గృహంబునకు నెఱుంగకయేగి పొదికట్టుమఱుఁగునఁబొంచి యుండ." పర. ౪, ఆ.

పొదిగిలి. దే. వి ప్రక్కకునందిటికినినడిమిభాగము. "క. పొది గిల్లలోనబిడ్డల, ముదముననిడియాదమఱచిమందటిరీతిన్, గొద కొనినిద్రింపఁగరా, దిదిమిగులఁబ్రమాదమయ్యె నిఁకనినివ్వటన్." హరిశ్చ. ౫, ఆ.

పొదిగొను. దే అ. క్రి. (పొది+కొను.) గుంపుగూడు. "ద్వి. పదివేలకోటులభాసితేజములు, పొదిగొనిలోకముల్ పొదివినయట్లు." రా. అర, కాం.–స. క్రి. (పొదిగి+కొను.) పరివేష్టించు. "అనేక రాక్షసుల్ పొదిగొనికావ." భార. అను. ౧, ఆ. "సీ. దనుజారి పారిజాతముఁజేరి పొదిగొన్నరాజన్య రాజకీరములలోన." ఉ, హరి. ౪, ఆ

పొదిటి. దే. విశ. పొదడు, పొట్టి.

పొదుఁగు. దే. వి. ఆవులోనగువానికిపాలుండెడుచోటు, ఊధము. "చతుస్తనంబులుంబలిసిపొదుంగుత్రేఁగుపఱవంగ." భో. ౬, ఆ.

పొదుఁగుచేయు. ద్వి. అ. క్రి (ఆవు లోనగునది యీనఁబోవు సమయమున) పెద్దపొదుఁగుగలదియగు. (ఆవు పొదుఁగు చేసినది.)

పొదుక. దే. వి. పొది, భారము. "శే. ఊడ్చిటొందులువచ్చి మేనురివినంజు, దంతయుమఱచ్చిపొదుకగానమరఁగట్టి, కొనుచు వేగుఁబోకగుటయుఁజనియెనట్టి, సమయమున మేలుకొని దనుజ ప్రభుండు." భార. శాం. 3, ఆ. (స్వార్థమున ఉక.)

పొదుగు. దే స. క్రి. 1. క్రమ్ము; "శే. పొదుగులజ్జాభయంబులనొదుఁగుమనము, ధైర్యకార్యనిరంకుశత్వమువహించె." శృ. ౨, ఆ.–2. (రత్నములులోనగువాని) చెక్కు, 3. కప్పు; (చూ. పొదుఁగుడు.) 4. పక్షులు గ్రుడ్లను రెక్కలతోకప్పు. వి. పొత్తి గుడ్డ. (అని ఒకకోశాయఁబడియున్నది.)

పొదుగుడు. దే. వి కప్పుటు, "క. ఉత్తానశయతఁబొదుగుడుఁ, బొత్తులలోనునివి దివ్యపురుషుఁడనితమో, మత్తుఁబునినుఁగానరు వన, నత్తెఱఁగునఁజూడకుమదయంత్రోవఁతగున్." పర. ౧, ఆ.

పొదుపు. దే. వి. వృద్ధి. "క. కరుఁదువఁబోసినవిధమున, నరుదుగ దనరూపమెట్టి దట్టిదకాఁద, త్పురథులుక్రిపులనీసఁగఁ, బొరిఁబొరి నేఁటేఁటఁగదుపు పొదుపగుదెంచెన్" భో. ౬, ఆ.

పొదురు. దే అ క్రి. పూచు. (ప్రే. పొదిరించు. "సీ. బొట్టు గులేమావిఁబొదిరించెనొక్కర్తు చూచియుఁజేనంటిపొబగుమీఱ." య. ౪, ఆ.)

పొదువు. దే. అ. క్రి. కవియు. "వ. ఓహారిపొహారించెనంగి విచ్చుచుంబొదువుచుండిరి." వా 3, ఆ.–స. క్రి 1. క్రమ్ము; "క. అదియట్లకాదెనివ్వనఁ, బెదలంటునెదేవదేవ శ్రీరమణీకున్, మదినునిచినయుత్తమమునిఁ, బొదవునెయాపదలుసూర్యుఁబొదవు నెసమముల్." లక్ష్మి ౪, ఆ – 2. (రత్నములులోనగువాని) చెక్కు, 3. కప్పు; "వ. పారిజాతంపుఁగ్రొన్ననమిన్నేటిపసిండి నెత్తమ్మిచిగురుటాకుసంపొదివియిచ్చిన." పా. ౧, ఆ – 4. (పక్షులు గ్రుడ్లపై రెక్కలతో) కప్పు. వి. 1. కప్పుడు; "వ పొదువుపువిరియందట్టికనఁగొని." భార. విరా. ౪, ఆ. (పొదుగు యొక్కరూపాంతరము) 2. ఊధము. (పొదుఁగుయొక్కరూపాం తరము.)

పొద్దు. వై. వి. ప్రొద్దుయొక్కరూపాంతరము. (కాలమునకు – "క. ఏపొద్దుభేదమునకనం, తాపించుచునఁడె." శృ. ౨, ఆ)

పొన. దే. విశ. దృగ్గోచరమైనది "రగడ. పొలఁతియదిచనపొగఁ బొనపొన్ననీడలకు." ఉ. రా. ౬, ఆ. (ఆమ్రేడితమునందు పొనపొన. "క. అల్లదెకంటివెపొనపొన, తెల్లనిగట్టులతమబ్బుదేతె డుపాలమం, దల్లెడఁజూచిసధరణి, వల్లభనీరాముసేనవాలుమెకం బుల్." సా. ౪, ఆ.)

పొనరారు. దే. అ క్రి (పొనరు+అరు) ఒప్పు. "పునాద వృత్తము. దేశీరాయఁడుసిరిగేస్తుంపున్, దేవాల్మీఁగడిటమా బత్తిన్, వేళోహారులునెలిగాచింపన్, బూజంబెందుచుఁ బొనరా రేటి." అచ్చ. యు, కాం.

పొనరు. దే. అ. క్రి. 1 అగు; 2. పొనఁగు. "చ. అనఘుకు పూతవ్యమైనభవదాగమనంబు తలంపనొక్కచోఁ, బొనరినకయ్య మిప్పుడెగఁబోయఁగవచ్చినయట్లుతోఁచె." శశాం. ౪, ఆ –వి. 1. పొందిక; 2. ఇంపు (ఒనరునకు మొదటిరూపము. చూ. ఒనరు.)

పొనరుచు. దే. ప్రే. (పొనరఁజేయు.) 1. కావించు; (చూ. కైకొను.) 2. పొసఁగించు. "క. పొనరిచియాడెడుమాటలఁ, గొనఁ దలఁచకదురిత్వనీకకోటిధనంబుల్, తనకిక్కనట్టికప్పులఁ, గొనిరుజ నులకిగిన్పవలిగుణమండ్రుబుధుల్." భార. శాం. ౨, ఆ. (చూ. పొనర్చు.–కావించుటకు.–"చ. మనుజులుతన్నుఁజూచియవమాన పరాభవముల్ పొనర్చుచ, ర్తనమునునట్టివేమునుదాల్చి." మార్క. 3, ఆ.)

పొనరుపడు. ద్వి. అ. క్రి. (పొనరు+పడు.) పొందుపడు.

పొనలు. దే. అ. క్రి. దగదగమండు. "ద్వి. వహ్ని, కనలుచు బొనలుచుగనగనయనుచు." పండితారాధ్యచరిత్రము.

పొనిక. దే. వి. ముంజిగడ్డి.

పొనుఁగు. దే. వి. తృణవిశేషము. విశ. 1. విస్తారము; "శే. పిత లజ్జఁవైవఱచెనోవిరవిధుఁడు, పొనుఁగుప్రజనేలయాఁడిదునిమి నైవ." భార. అర. ౬, ఆ.–2. పొట్టి.

పొనుఁగుచేప. దే. వి. మత్స్యవిశేషము.

పొనుఁగుపడు. దే. అ. క్రి. (పొనుఁగు+పడు.) 1. నిస్తేజమగు; "తే. అమరపతినందనుఁడు పొడవడఁగిపడిన, నసురమాయయు నుడిగెనుట్లకాదె, యదరిపరికొనిముందుమేవ్రాసలంబు, పుడుకులడగల్లవైచినఁబొనుఁగుపడదె." నిరవ. ౬, ఆ. "వ. తటరుహ విద్రుమ ద్రుమఖశాసములొప్పుఁబయోధికింకన, కర్కటదటులొత్తి పాదను లగరవమునఁ బెదలంగఁద్రోచినఁ, బటుతరభావమేది ...భుజంగవిశీర్ణనొండిక్రిందనచ్చటనడటఁబొనుంగుపడిత్రగ్గిన బాడబకీలలోయనఁ." లక్ష్మీ. ౧, ఆ- 2. నశించు; "క. బిన వాశీర్వజంగముల, బొనుఁగుపడిచె నీప్రభువనభూజనవృత్తిన్, బన వడితిగానఁదగుని, కనలవదనకండనాతిసలపడదింకన్." సం. "నష్టకీర్తిరహంలోకధవాత జాతోహంతౌళికి:." భార. ఆర. ౫, ఆ.-3. శూన్యమగు. "క. పసులకుమేపెద్దడిగ్గు, వనచెడిపొల మెల్లఁబొనుఁగుపడియు డఁగగోపసమేతంబుగవసుదే,వముతుఁడు చింతిఁపఁబ్రాధవల్లభులుదగన్." హరి. పూ. 2, ఆ. (ప్రే. పొనుఁగుపఱుచు "సీ. అబలనీవార్తవిస్నప్పుడనిజదేహజనిరదియొగగ్నిఁ బొనుఁగుపఱిచె." భో. 3, ఆ.)

పొనుపడు. దన్వ. అ. క్రి 1. నిస్తేజమగు, "క. క్షేత్రజుఁడా దిగఁగవెరిగ, పుత్రులు గ్రామములునబోలెఁబొనుపడుదురునన్, క్షేత్రమునసౌరముండను,పుత్రుఁడుగ్రహరాజుబోలెఁబొడచూపు టయున్" విజ్ఞా. ఆచా, కాం.-2. వ్యర్థమగు; "తే. అమర వర్యులమాయలనగ్నిదేవ, కడఁకపొనుపడఁదొడఁగుటగని." హరి. ఉ. ౧౦, ఆ.-3. ఉడుగు. "నీవునములో రణవాంచనలేంద్ర యిప్పుడుంబొనుపడదేని." హరి. ఉ. ౧, ఆ. (పొనుఁగుపడు యొక్క-రూపాంతరము.)

పొనుపు. దే. విం. పరాక్రమము. "వ. అవవృదుధారణీరమణుఁడొరనికాటకడించిబంటనై, పొనుపునసిల్పియొగడఫుఁబోకలఁబోయదు." రవి. ౬, ఆ. (రూ. పొంపు.)

పొన్న. యు. దే. విశే. దృగ్గోచరమైనది. "రసాలసాలపుంగమ్మాపున్నవఁదేనియలాలుపపొన్నది." రా. వి. 3, ఆ. (పొనయొక్క-రూపాంతరము.)—వై. వి. పున్నాగము.

పొన్నంగి. దే. వి. పక్షివిశేషము. "సీ. కొక్కెర పూరేడు, గోరువంక లావుకపొన్నంగి కోవెల కన్నెలేడి." య. ౨, ఆ.

పొన్నగంటి. దే. వి. ఒకదినుసుకూరాకు, మత్స్యాక్షి.

పొన్నట్టు. దే. వి. అలక, చట్టువము. "సీ. పొన్నట్టుఁదట్టుఁజిలాని యెన్నకువంచె పలకలలగవిరుల్వంచెనవఁగ." బసవ. ౪, ఆ

పొన్నరి. దే విశే. పొన్నారియొక్క-రూపాంతరము. "పొన్నరివేణియు." విక్ర. ౫, ఆ.

పొన్నాడ. దే. వి. ఒకదినుసు చిఱుతపులి.

పొన్నారి. దే. విశే. మనోజ్ఞము. "సీ. చిన్నారిపొన్నారిచిఱుతకూఁకటినాడు రచియించితికురుత్తరాట్పరిత్ర." కాశీ. ౧, ఆ. (చిన్నారి, పొన్నరి అనుపదములు వేఱువేఱుగా ప్రయోగింపఁబడియుండుటవలన ఇదియును వేఱుగా వ్రాయఁబడినది.)

పొన్ను. దే. వి. 1. బంగారు, 2. రోఁకలిమొదలగువానిమొనను వేసెడులోహవలయము, కంబరము.

పొన్నడు. దన్వ. అ. క్రి. పొనుపడుయొక్క-రూపాంతరము. (నిస్తేజమగుట. "భవరుజాబంధుమండలముఖాఁడిమిపొన్నడఁజొచ్చె." రా. సుం, కాం.)

పొము. దే. క్రి. నిశ్చయమును దెలుపునది. (రూ. పొదువ.)

పొయి. దే. వి. పొయ్యియొక్క-రూపాంతరము.

పొయ్యి. దే. వి. ప్రొయ్యియొక్క-రూపాంతరము.

పొర. దే. వి. 1. అరఁటిలోనగువానియావరణవిశేషము; "క. అరఁటియుఁబత్రంబులచేఁ, బొరలైనట్లు." వా. ౫, ఆ. "వ. పరమఃనీతిఁగాతివెలిపొవడచేఁదడిచియుటియొత్తిపై, పొరవడిమీన యుగ్దిగిరిపొంకముగాఁ గొనగోరఁద్రుంచివే, మరుభొటనప్రేలఁ దీసిగనుమ గ్రమమున్నము వెట్టియుండన, య్యొరుగఁడనోక్కియాకు మడుపిచ్చినఁ జందివిడెంబుసేయుచున్." పా. 3, ఆ.—2. నేత్ర రోగవిశేషము, 3. పాముయొక్క-కుబుసము; 4. కపటము; "సీ. పొరలూనిమేతాలుప్రలజఱ్ఱుమని పెటకొలుపుచురెండువాళ్ళలు దలిప్పి." అచ్చ. బాల, కాం. (ఇది పైరెండర్థములకు నుదాహరణము)- 5. మదత, 6. ప్రమాదము. "తే. అశనిపాతుఁడైనకూల విద్ధాంగుఁడైనఁ, బడకయొకపోటుఁబొరదప్పిబ్రదుకఁగాని, విప్రశాపాగ్నిదొడరినవిశ్చలిఁబొంద, ఖండుఁఖంతుప్రలెందులేర్పరిన్మీఁద." పంచ. నా. 3, ఆ.

పొరఁటు. ది. స. క్రి. కూరాకుపీల్లిగురపొర్లించివండు "వ. గురుగుంజెంచలికుమిరేఁదగిరిపొకుఁదింత్రిణీపల్లవో, కర్పూరముంగూడఁబొరఁటి." ఆము. ౪, ఆ.

పొరిక. దే. వి. 1. (గడ్డి) పోచ; "సీ. పొరకలుమొయినిండఁ బూరించుకొనిపచ్చచెట్టు చందంబునఁజేరిచేరి." రా, అర, కాం. ౨, ఆ—2. ఈనపుడుక; 3. చీఁపురుకట్ట.

పొరకచేప. దే. వి. మత్స్యవిశేషము.

పొరకటి. దే. వి. వాకిటిచేరువగోడ.

పొరికసుడి. దే. వి. ఎద్దులలోనగువానిమీఁది యొకదినుసుశుభసుడి.

పొరచి. దే. వి. చేబదులుగా అడిగితెచ్చుకొన్న ధనాదికము.

పొరట. వై. వి. పుస్తకపుపత్రముయొక్క- ఒక ప్రక్క.

పొరిపడు. దన్వ అ. క్రి. ప్రమాదపడు.

పొరపాటు. దన్వ. వి. పొరపడుట, ప్రమాదము.

పొరపు. దే. వి. భేదము. "సీ. పొరపుదట్టినరథంబులునమీపంబునఁజక్కనరథికవ్యపొరథులును." శై. ౫, ఆ.—విశే. భిన్నము. "పొరపయ్యెంబలుతొల్తి." ఉ. హరి. ౫, ఆ.

పొరపోవు. దే. అ. క్రి. పొరదారినెక్కు- (నీరుత్రాగిరిని, పొరపోయినది.)

పొరయు. దే. అ. క్రి. 1. కలుగు; "పొరసెనానమ్మదమెల్లలోకములకున్." భీ. ౬, ఆ.—2. పొందు. "వ. మూవకంబునకుమార్గాలంబుపొరనియుండెడు భంగినాశ్రితుఁగాముక్రోధాదులుపరిపంథులైనమదయంబు నిరీక్షించుచుండు." అధ్యా. యు. కాం.— స క్రి. పొందు. "అపదంబొరయకయుండఁజేయుము." భార. శాం. 3, ఆ.

పొరలఁబడి. దన్వ. అ. క్రి. (పొరలన్+పడు.) పొరలు. "ఆ. అగ్నిచల్లనైన నబమిత్రుఁడుమైల, పర్వనరివిపొరలఁబడినమేరు, నగము కంచలించినను బొంకుపొరయునే, నాదుపలుకు నెత్తునమునమ్ము." భార. ఆశ్వ. ౧, ఆ. (సార్థకమున పడు.)

పొరలాట. దే. వి. పొరలాడుట "ఎ, గీ. అలతఁబొనుపు పైఁబొరలాటదెలుప." అము. ౫, ఆ.

పొరలాడు. దే. అ. క్రి. (పొరలి+ఆడు.) పొరలు. "వ. చెడిదవుటుఁటంబడలిబిడ్డలునచ్చినముంథరాస్థలిన్, బడిపొరలాడుచుబొడుపాటులుదాడలుబొప్పులూరుమూల్, బడిగొనసేద్పు

పోరుడుపశక్యముగాదిఁక నేమికార్యము, వసుచులఁ బ్రోదిసేయుట కుపాయమునాకెఱుఁగంగఁజెప్పుమా." శివ. ౧, అ. (మొదటి రూపము పొరలియాడు.) (చూ. తెరగు. ఊఁగాడు.)

పొరలిక. దే. వి. పొరలుట, లుఠనము. "ఎ, గీ. పొరలికఁబయో ధిఁజెందిరబుద్ధమండి, యొకలుజాఁశింపఁగడరాఁబడిసయొద్దు, పెల్లలబ్టానవాండను ల్వెంపుగాంచఁ, దావక మహాత్మ్యమననుమా యావరాహ." చంద్రా, ౧, అ.

పొరలు. దే. అ. క్రి. 1. పొర్లు; "వ. పోటువడిపొరలియుం గరలియు." ఉ, హరి. ౬, అ.—2. ప్రవర్తిల్లు. "చ. అనఁడీ ప్రతిశదప్పకయుండఁగఁదీర్పుకట్లుగాఁ, బొరలకయున్నదుర్దశలఁ బొందనెపాయనినిందఁగుందనే." భార. ద్రో. ౨, అ.—వి. పొరలిక. "ఎ,గీ. పొరిమోపునుబొరలునుశరమ్మైన." ఉ, హరి. 3, అ.

పొరలుచు. దే. ప్రే. (పొరలఁజేయు.) పొరలించు. (రూ. పొరల్చు. "చ. రజనీశరుయంబునఁబొంచియుప్పఁడో, మకుట ముఁదన్ని నాశిరముకూనికముంగొనిపోయెనం చుని, వ్యాకులఁబొరల్చి నట్లు మదిపొక్కెడు." ఉ, హరి. ౫, అ.)

పొరలుదండము. దే. వి. పొరలుచుపెట్టెడుదండము.

పొరలుపెట్టు. దే. అ. క్రి. (పొరలు + పెట్టు.) పొరలు. "సీ. నిద్రిత ద్రుచ్ఛాయనిలువఁజరగపెంబడి నెయథ్వగపఙ్క్తి పొరలు పెట్టె." ఆము. ౨, అ.

పారి. వై. వి. పాలియొక్క రూపాంతరము. (చూ.పారిగొను మొ.)—త్రి. క్రి. విశే. 1. అత్యంతము; "సీ. గొడుగులనీడనైనదర. జెన్నగుమోముపారిఁబరువ్వెండూళి బ్రుంగెనేడు." భార. ద్రో. ౨, అ.—2. దృఢముగా*; "భుజంగప్రయాతము. మూకుల్. పారింబల్కిరిట్లంచు భూపాలుతోడన్." రుక్మాం. ౧, అ.—3. క్రమముగా; "తరల. పారినివారలచేతియున్నత భూరుహ యుథముల్ వర, న్వరకతోరశిరస్థ్సలంబుపైబడింబడి." భార. అర. ౧, అ.—4. మాటికి*. (అమ్రేడితమునందుపారిఁబారి.—మాటికనుటకు.—"ఎర్రెత్తిపారింబారింబిలుచు." భో. ౭, అ.)

పారిగొను. దవి. స. క్రి. (పారి + కొను.) 1. చంపు; "ఇంత చెప్పనేలాపారిగొందునీతని." భార. ద్రో. 3, అ.—2. నాశము చేయు. "క. ఇరువేయుద్భటరథములఁ, బారిగొనుటయు."భార. ద్రో. ౧, అ.

పారిచూపు. దే. వి. 1. ఉగ్రదృష్టి; "మ. ఘనగర్వాంధమున న్మ్రొక్కైయిటులు దీక్షాభంగదోషంబులన్, జనకుండుండుపదో గతించఁదనకాచారంబుధర్మక్రమం, బనుమానింపకకచ్ఛపంబు పారిచూపుల్ చూచివేనంటకే, చినగర్వంబునసేగిరుద్ధతులుకున్ సిద్ధి చునేధర్మముల్." పా. ౫, అ.—2. భేదదృష్టి. "క. మనలోమమిటుపారిచూ, పునుండినసుంటిమీకముగనుండినఁగుం, భినియేమెయనిభృగురా, మునిఁదిట్టిరి శ్రోత్రియోత్తములుమంగోపుల్." పాంచా. ౨, అ.

పారిమారుచు. దే. ప్రే. చంపు. "క. మూరునియాకారము బలు, మూరుసునిరసించురాకుమూరులుఁబటన్, మూరుద్విరేకపడిఁ బొరి, మూరుతురరివరులఁద్రుణముమారుగనెపుడున్." రాఘ. ౧, అ. (రూ. పారిమార్చు. "క. పారిసేవకఁడఁగిదైత్యుల, బొరి మార్పఁగ,దొచ్చిముష్టిభూరుహాగిరులన్." రా. యు, కాం.) (పారిమాఱుచుయొక్క రూపాంతరము.)

పారిమాలు. దే. అ. క్రి. చేద్పు. "క. అరిమిగులఁగొనుట శ్రీపులు, పొరిమాలఁగఁబిడికిట్లభూవరకడుపున్, జెరపునఁజెసి చినయట్లను, నరపతిప్రజచేతనప్పనముఁదగఁగొనిరన్." భార. శాం. ౨, అ.

పారిమాలుచు. దే. ప్రే. పారిమాలఁజేయు. (రూ. పోరిమాల్చు. "క. మాల్చుచురథములనెత్తుటఁ, దేల్చుచుఁదురగములఁదఁకఁజేర్చు చుకరలన్, వేల్చుచుఁగాల్బలములఁబొరి, మాల్చుచురౌద్రముగ మూరిమునఁగినభంగిన్." భార. ద్రో. ౧, అ.)

పారివుచ్చు. దే. ప్రే. (పారిపోవఁజేయు.) చంపు. "మ. ధరణీ చక్రమునందు నీప్రసమరోత్సాహంబునన్ రాజులన్, బొరివుచ్చంగ నుఁగొంచు వించు మదినే ప్రొద్దున్ మదంబందుదున్." నిరవ. ౫, అ.

పారిపోవు. దే. అ. క్రి. (పారి + పోవు.) చేద్పు. "క. ఉరగాం గననలిఁబట్టెను, గరుడుని క్రియశక్తిపట్టి క్రమ్మఱనైచెన్, నరుఁ డుఁడుకల్యనాతుఁనిఁ, బొరిపోవఁగనార్చెఁబాండుపుత్రబలంబుల్." భార ద్రో. ౧, అ.

పారుగు. దే. వి. 1. ప్రక్క; (వీఁడు నాపొరుగున ఉన్నాఁడు.) 2. ఇరుగుపొరుగు ప్రక్క; "క. మెండియపు వ్రేలపెండియు, మెండినిఁబొరుగు వ్రేలమేలిమిపసిఁడిం, గొండొకవ్రేలజలంబును, నం దంగావలయుబ్రాహ్మణోత్తముచేతన్." విజ్ఞా. ఆచా, కాం.—3. సమీపము. "తే. ప్రియమునాకొందుగలుగదిత్రిభువనములఁ, గలదుప్రియమొక్కటియదాఁగాలకంఠ, విరుముకాశి పురిని నివాసంబు, కరుణసొంపారనిమ్ము. నీపొరుగునందు. వ. అనిశంభుం డొంగాక విశ్వంభరవాచేరుపనేయుండును...అనిశంభుండు విశ్వంభరు నకునావృత్తాంతంబానతిచ్చివిశ్వేశ్వరలింగంబుతోఁ సాంగత్యంబువహించెననిచెప్పబడు." కాశీ. ౭, అ.

పారువు. దే. వి. పొరుగుయొక్క రూపాంతరము. (సమీపమునకు. "వ. ఇట్లువచ్చగారినగారిపొరువుతెరువున ంజనునప్పుడు." ఉ, హరి. ౬, అ.)

పొర్గు. దే. వి.——వై.——"ఏయింటివారలుఁబొర్గింటికేని గుండఁగ." విక్ర. ౪, అ.

పొర్లాడు. దే. అ. క్రి. పొరలాడుటయొక్క రూపాంతరము.

పొర్లిక. దే. వి. పొరలికయొక్క రూపాంతరము.

పొర్లు. దే. అ. క్రి. 1. పొర్లాడు; 2. పకుమిథునముకూడు. (పొరలుయొక్క రూపాంతరము.)

పొర్లుకట్టు. దే. వి. వెల్లువపొరలిరాక అడ్డముగావేసెడుకట్టు.

పొర్లుగాడి. దే. వి. క్రోష్టుపుచ్ఛిక.

పొఱడు. దే. వి. గూను. "ద్వి. సెజిగూనిపొండ్యుఁదన్నిభలావ నీకు, పొఱడువోయినఁదెవుపొఱడుపోఁజేసి." పండి. ౫, ప్రకరణము.

పొఱడువోవు. దే. అ. క్రి. (పొఱడు + పోవు.) గూనువడు. (చూ. పొఱడు.)

పొఱయు. దే. స. క్రి. పొరయు, పొందు. "క. తన్నుఁగొన కుండెడువా, రెఱుకలకుఁ జేరువయ్యును, బొఱయఁగదవ్వఁగుడు నిఖిల భువనములందున్." లక్ష్మీ. ౫, అ.

పొఱిపుచ్చు. దే. ప్రే. (పొఱిపోవఁజేయు.) కలఁచు. "చ. వన గజముంబుజాకరమువారణఁజొచ్చికలంచియాడఁగా, మునమునఁ గొంపలేక కృపమాలినబోయలుముట్టిరంపుదా, ద్విపకథవదీయ నేనఁబొఱిపుచ్చఁగఁజట్టునముట్టిపార్థునం, దనుఁగలయించినిర్దయ విధంబునఁజంపిరసేరసైనికుల్." భార. ద్రో. ౨, అ. (చూ. పొఱిపోవు.)

పొఱిపోవు. దే. అ. క్రి. (పొఱి + పోవు.) కలఁగు. "క. మఱి యుముదుఁగుపడవేద్కలు, తెఱపులుగొనినీఁగుకొండు దొఱఁగుల

చేతఁ, బొటెవోవ్రునెత్తుటత్తుల, నెటెనిరువురునలవరింపనేరరు రతులఁ." నిర్వ. ౫, అ.

పాల. యు. దే. విశే. అల్ల. (చూ. దబదల.)—నై. వి. 1. మాంసము; "సీ. పాలయాద్భృతినటకోఁబోలయుపుల్గులఁ బోవన దలించు పలంకృతిఁజెదరె మంత్రము." పాండు. ౫, అ.– 2. మాంసపుదుర్గంధము*; "చ. పెనుబోలవల్పుచున్నయది తినుఁగుఁజూచినయట్టులయ్యెడుఁ, నినుఁగనుఁగొన్న." భార. శాం. 3, అ.–3. చేఁపమీఁది పొట్టు, పొలుసు*. "లేమకన్నులు పాలలేనిమీలు." చంద్ర.

పాలఁకు. దే. వి. కృపాత్రేణికి.

పాలఁతి. దే. వి. ఆఁడుది, ఇంతి.

పాలఁతుక. దే. వి.——నై.——(పార్థ్యమున ఈ.)

పాలకు. దే. వి. కలహంగఫలము. (అప్ర.)

పాలకువ. దే. వి. జోడ, పొంది. "సీ. పాలకువగనుఁగొన్నఁబోత్ర దయ్యాంబుల వికరముల్ ధీతిచే విస్తరిల్లి." హంస. 3, అ.

పాలదిండి. ద్వి. వి. (పాల+తిండి.) రాక్షసుఁడు, క్రవ్యాదుఁడు. "చ. మునిపాలదిండిచేటు తనమూఁకలకొందలపాటు వేల్పులు, స్నెదొరలగెల్పువీటు." ఉ, రా. ౪, అ. (ఇట్లు పాలమేఁతరి, పాలమేపరి.)

పాలపము. దే. వి. 1. వ్యాపనము; "క. తలిరులతుదఁజినుకులు జల, జలతడియఁగఁ దడిసి మెలఁగు చలికరువలినఁ, పాలపమున విరియుపరువపుఁ, దొలుమొగడలవలపుఁదెలుపుతోఁటలరోసఁ." పా. ౫, అ.–2. వాసన; "ద్వి. చాపురేమాయింటిపారిజాత మున, కిపాలపములేదిదెన్నఁడుదెచ్చి, యిచ్చెనోమాసత్యయిటుఁగక యుండ." విష్ణు. పూ. ౧, అ.–3. ప్రకాశము. "సీ. మెఱవ తండితనేమి మెఱుఁగులపాలపమేశస్త్రములె కావిధళధళములు." పాండు. ౪, అ.—విశే. వ్యాప్తము. "సీ. పాలపంబు మెఱసి దిక్కులఁ గాంతిపూరించు క్రొక్కారు మెఱుఁగుల నుక్కడంచి."[1] (పాలపంబు—పాలపముగానని యర్థము.) భార. విరా. ౨, అ. (వృత్తియందంత్యవర్ణలోపము వికల్పముగాననగును. "పాలపవెల్లి." కళా. ౪, అ. చెు.)

పాలపరి. దే. విశే. (పాలము+అరి.) జోడతెలిసినవాఁడు. "ద్వి. గురుమెఱుంబులతోడఁగూడంగఁబాటి, శరములఁబడనేయనరినదు గత్త, నాయంతపాలపరినలినాయతాక్షి, బోయరాజాలలోనఁబోడ గానమెందు." నళ. ౪, భా. (సంధియందు వర్ణాగమవికల్పముని యుండుగునది.)

పాలపాల. దే. వి. పొక్కుటయందగు ననుకరణము. "ద్వి. ఐడిచి, పోయితేనన్నవిపాలపాలఁబొక్కు." ప్రభు. ౫, అ.

పాలమరి. దే. వి. (పాలము+అరి.) పాలముకాఁపు. "పాలమరు లందుఁగూఁతలిడ." అము. ౨, అ.—విశే. జోడతెలిసినవాఁడు.

పాలమారు. దే. అ. క్రి. ప్రమాదపడు. (చూ. పాలమార్చు.)

పాలమార్చు. దే. ప్రే. పాలమారఁజేయు. "ద్వి. కారతులఁ, బాలమార్చియంబరంబులుదోఁచుకొనిన, బలిమియాదేశుని ప్రాపునఁగాదె." భాగ. ౧, స్కం.

పాలము. దే. వి. 1. పైరుపెట్టునేల; (చూ. దొరలు.) 2. వరి పైరుపెట్టునేల; (చూ. కలను.) 3. పనులమేయుకంచె; "వానలు లేకయుండినఁ గాఁబోలుననెమ్మెయింబసరకుల్ చెడనెన్నఁడు." వి, పు. ౭, అ.–4. అడవి; "క. కంటిమెకంగంగం, బులనెత్తటినైననునే, పాలమునసేనియుమునక్కపోతుగలుకఁగఁ." భార. కర్ణ. ౨, అ.–5. ప్రదేశము; "సీ. కలుకవర్తనులున్నపాలముపొంతఁజనందు

కలిమిచిల్చుఁదురేమికలఁగఁదాక్షి." పాండు. ౨, అ.–6. ఊరు; "క. వీపాలములఁబాడయ్యనె, యూపల్లెనుదచ్చపెట్టియేగెదము." పారి. పూ. ౫, అ.–7. జాడ; "సీ. వినివారికదకుకుదనుజారి కర్వరునాదపాలమెఱుంగకయుండఁబోదుసాక్షి." మై. ౨, అ.– 8. విధము. "ఎ, గీ. ఈ పాలములగు మహాధికప్రకటములు దేహబాధకములు." భార. శాం. ౪, అ.

పాలముపాటు. ద్వి. వి పైరుపెట్టుట, కృషి.

పాలయలుక. దే. వి. (పొల్ల+అలుక.) (చూ. ప్రణయకోపము.)

పాలయిక. దే. వి. 1. సంచారము; 2. వ్యాపనము.

పాలయు. దే. అ. క్రి. 1. సంచరించు; "క. కనకమృగరూప మునఁజని, యునవంతుఁడునతియునున్నయెడఁబోలయుటయుఁ." భార అర. ౬, అ.–2 వ్యాపించు, "సీ. మదిరాక్షిచలిగాడ్పుఁ గొదమనెత్తావిసేఁబోలయుమన్ననుగానిపాలయవెలచు." రామా. ౫, అ.–3. వహించు; "ఎ, గీ. పాపిపిపనె యుట్టినరునైనఁ గులముఁదెలియ." ఆము ౧, అ –4. ప్రవేశించు. "అ. అంతి పురములోనికన్నులపేరిటి, పోతుటీఁగనైనఁబోలయకుండ, నాజ్ఞఁ బెట్టికారదానందగురునాజ్ఞ, పెట్టనేరనైతిబేలనైతి" వి క్రి. 3, అ.

పాలస. దే. వి. మత్స్యవిశేషము. (అప్ర.)

పాలసాడు. దే. అ. క్రి. (పాలసి+ఆడు.) సంచరించు. "సీ బొందుమల్లియలపైఁ బొలసాడుబొలపాడి పువ్వందయంబులఁ బోవఁజోపు." వి క్రి ౧, అ. (మొదటిరూపము పాలసియాడు. "సీ. తలయిత్తిచూచుచుఁ బలుమఱుఁ దనతల్లి పిలువంగనలనిటఁ బొలసియాడు." భో. ౭, అ. చూ. ఈఁగాడు.)

పాలసు. నై. వి. 1. మాంసము; 2. మాంసపుదుర్గంధము*; 3. చేఁపమీఁదిపొట్టు, పొలుసు*. "సీ. పాలసుదొర్లగఁ జూచు కలికి చూపులమీలు తెలిగన్నులగుట సందియముగలదె." ఆము. ౨, అ.

పాలసుదిండి. ద్వి. వి. (పాలసు+తిండి.) పాలదిండి, క్రవ్యాదుఁడు. "క. ఎదురైనపోరుదిండికిఁ, బదికరములపోరసుదిండి ప్రణతుండై." ఉ, రా. ౫, అ. (ఇట్లు పాలసుమేపరి చెు.)

పాలి యు. దే. వి. 1. లాభము; (పాలిగలుగు.) 2. నష్టి. (పాలివోవు.)—నై. అలి. (పాలిమేర.)

పాలికలను. ద్వి వి. యుద్ధభూమి. "క. వలకయుఁగరవాలముఁ గొని, పాలికలనంగెలనఁజదలఁబోదలమెఱుంగుల్, వలకొప్పరఁ ద్రిదారం, బులుముప్పదిరెండునిండమొనలకుఁజూపెఁ." ఉ, హరి ౫, అ.

పాలిమేర. నై. వి. గ్రామద్వయ మధ్యసీమ, ఎల్ల.

పాలియిక. దే. వి. 1. నాశము; 2. మరణము.

పాలియు. దే. అ. క్రి. 1. చెడు; "క. పలుకలలు ముఖవికాసము, బొలియుకపడియున్నసమరభూభాగము పె, ల్లలరినకొమరగలవిం, దలఁపించెఁగగనచరవితతిపులికఁ పఁ." భార. ద్రో. 3, అ.–2 చెచ్చు "సీ. వినుమిఁక్కడులును వేలుపులునుదొల్లి కలనిలోఁబోరాడిపాలియుచుండ." య. 3, అ.

పాలివుచ్చు. దే. ప్రే. పాలివోవఁజేయు. (చంపుట.—"ద్వి. మృగమని గొనిపత్తుమటేక్కడుల, తెగయునిపాలిపుత్తు." రా. అర, కాం.)

పాలివెట్టు. దే. వి. (పాలి+పెట్టు.) సుడికర్పఁబడినస్థితి.

పాలివోవు. దే. అ. క్రి. (పాలి+పోవు.) 1. చెచ్చు; 2. చెడు; "క. పాలివోని కొరవ్యరేఖం, జెలఁగుచు." భార. భీష్మ. ౨, అ –

3. వ్యర్థమగు; "క. తపమంతయుఁబొలిపోవఁగ." కాశీ. ౬, ఆ.—4. భంగపడు; "జేజేలుపొలిపోయి చేయునట్టిదిలేక తిక్కలా బ్రుంగి." య. 3, ఆ.—5. ఉడుగు. "క. అరిగిరురగముల నూతుం, బొరిగొనవిరథుఁడయిన్నృపతిపొలిపోవకయుద, ద్ధురగతిగద గొనిచనిత, త్తురగంబులసారథినిఁజదుర్వలునేసెన్." భార. ద్రో. ౪, ఆ.

పొలుచు. దే. అ. క్రి. 1. ప్రత్యక్షమగు; "ఎ, గీ. శిశువు గిరిరాజకన్యకాధవుఁడుపొలిచె. "వ. ఇట్లుధంబునఁ జంద్రశేఖరుండు ప్రత్యక్షంబగుటయు." హరిశ్చ. ౫, ఆ.—2. కనఁబడు; "శే. అంబుధరజాలకుఖ్యంబులైనజల, గములుపాత్రాలికైశికముఁబొలిచె, గగనతలలక్ష్మి పొరచిగాఁగనిడినఁ, జాలనొప్పారుజాత్కకస్తులకముఁగ." పా. ౨, ఆ. (పొడుచుయొక్క-రూపాంతరము.) 3 ఒప్పు; 4. స్థిరమగు. (రూ. పొల్చు.)

పొలునోరు. దే. వి. (పొర్లు+నోరు.) వంకరనోరు.

పొలుపారు. దే. అ. క్రి. (పొలుపు+ఆరు.) ఒప్పారు. (రూ. పొల్పారు.) (ఇట్లు పొలుపొందు మొ.)

పొలుపు. దే. వి. 1. ఒప్పు, "శే. పొలుపుమీఱినవెలవంకబొమలు చూచి." రుక్మాం. ౨, ఆ.—2. విధము; "క. వెలివిరిసిన చ్చు జలనిధి, పొలుపున." భార. భీష్మ. 3, ఆ.—8. స్థైర్యము. "క రేపడకరథమునగం, గాపు త్రుఁడునేనఁగూర్చిగరుడవ్యూహం, బేపారఁదీర్చిమింగలి, దైపొలుపురుబలుపుమెఱయునట్లుగనిలిచెన్." భార. భీష్మ. ౨, ఆ.—విశ. స్థిరము. "చ. పొలయక యుల్లకితములునూచిటివందుఁ బ్రసిద్ధులైనరా, జులచరిత్రసంపదలఁ జూచితివాద్రుపదేకుదేకముల్, పొలుపుగనొందుదేకముల పోల్పఁగనెవ్వియులేవు." భార. ఆది. ౬, ఆ. (రూ. పొల్పు.)

పొలువ. దే. విశ. పొడువయొక్క-రూపాంతరము. "సభకుద్రుపదపుత్రినీడిటితెచ్చి పోలువతనమ్మున." భార. స్త్రీ. ౨, ఆ. "క. ఏపాపమునిలేనిది, కాపురుషతనొకనిమీఁదఁగలిగించినన, ప్పాపముచేసినవాఁడగు, నాపొలువయనంగవిందుమార్యులచేతన్." భార. శాం. 3, ఆ.

పొలువడు. దే. అ. క్రి. తఱుఁగు, క్షయించు. (రూ. నేయి.) (పొల్లువడుయొక్క-రూపాంతరము.)

పొల్తి. దే. వి. పొలఁతియొక్క-రూపాంతరము. "విశ్వరూపంబుతో నున్న యాపొల్తిఁగని." మార్క. ౫, ఆ.

పొల్తుక. దే. వి. పొలఁతుకయొక్క-రూపాంతరము. "క. సకలొ కర్పాక్షోన్నతిఁబొ, యకయెయ్యదికీర్తివడయు సత్తీర్థముపో, ల్తుకయర్ధ్యభాగంబై, యకుటిలగతిఁ దీర్ఘమూర్తి యందువెలుంగున్." పాండు. ౨, ఆ.

పొల్ల. వై. వి. బొత్తిగాగింజపట్టనిధాన్యము*. విశ. 1. వ్యర్థము, వ్యర్థుఁడు*; (చూ. పొగడిక, పులుగడ.) 2. క్రొత్తదైనది*. "సీ. హరిమురోరత్నకీయతలంబుమణులపెగ్రొలుఅడపటి పొల్లయొక్క." మార్క. ౧, ఆ.

పొల్లవడు. వై. అ. క్రి. (పొల్ల+పడు.) 1. వ్యర్థమగు; "క. పుల్లవడిచలముకోపము, పొల్లవడితనంగఁగొంతప్రొద్దుమెలఁగము నన్, వెల్లఁదనముగదురనిలిచి, యుల్లజనులువినఁగపలికియునిట్లని పలికెన్." భార. అర. ౪, ఆ.—2. క్షయించు.

పొల్లవుచ్చు. దే. ప్రే. పొల్లపోఁజేయు.

పొల్లపోవు. దే. అ. క్రి. (పొల్ల+పోవు.) పొల్లవడు. "సీ. అఖలక్షరవిధిజ్ఞుఁడాత్మభార్యాతద్వయంబునకు విఘ్నములేమిఁబొల్ల [illegible]" [illegible]

పొల్లు. వై. వి. 1. బొత్తిగాగింజపట్టనిధాన్యము*; 2. నిరర్థకశబ్దము*. భల్లా. ౧, ఆ.—విశ. వ్యర్థము*.

పొల్లుఁదనము. వై. వి. (పొల్లు+తనము.) అపారుషము. "ఉ. నీవ్రునుదమ్ములుకానుకులునెయ్యురునైరులచే గృహీతులై, పోవఁగఁబాఱిపోయుఁగడుఁబొల్లుఁదనంబుననూతపుత్రుఁడు." భార.అర. ౬, ఆ.

పొల్లువడు. వై. అ. క్రి. 1. క్షయించు; (రూ. పొలువడు.) 2. వ్యర్థమగు.

పొవ. దే. వి. పొగయొక్క-రూపాంతరము.

పొవడ. వై. వి. పొగడయొక్క-రూపాంతరము.

పొవడు. దే. స. క్రి. వి. పొగడుయొక్క-రూపాంతరము.

పొవయు. దే. అ. క్రి. పొగయుయొక్క-రూపాంతరము. (రూ. నెవయు.)

పొవరు. దే. వి. పొగరుయొక్క-రూపాంతరము.

పొవులు. దే. అ. క్రి. పొగులుయొక్క-రూపాంతరము. (పరితపించుటకు. "క. కపవాసినకతముననొ, క్కవలంతను విరహదావపాలిత మనములన్, బవలింటికూర్తిఁదలఁచుచు, పొవులుచుఁగాపారకూల భూములనుండెన్" రా. యు, కాం.)

పొసఁగు. దే. అ. క్రి. 1 అనుకూలించు; "సంధిసేసిగార్యము పొసంగకున్నమనిరాకయున్." భార ఉద్యో. ౪, ఆ.—2. లభించు; "వీరోకటద్వారామునకునెక్కుపొసంగవు." కాశీ. ౨, ఆ.—3. చేకూఁడు; "క. ఎదిరిందమయట్టులకా, మదిఁదలఁచినఁ బొసఁగుఁగాకమాకుంగుడుమిం, డిదెమీరు ద్రక్కఁగొనుఁడని, చదురడిచినకునుపొందుచక్కంబడునే." భార. ఉద్యో. ౧, ఆ.—4. పొందుపడు; "చ. దపలతమాన్పియుట్లనుఁబొసంగఁబలంగ కులప్రధానము." హన. ౨, ఆ.—5. ఒప్పు. "చాటినవార్త దిక్కులఁ బొసంగవినంబడినన్." పాంచా. ౧, ఆ.

పొసఁగుడు. దే. వి. 1. అనుకూల్యము; 2. ప్రాప్తి.

పొసపొస. దే. క్రి. విశ. త్వరితముగా. (అప్ర.)

పొసరాకు. దే వి (పొసరు+ఆకు.) దగ్గుకైపూయూచు ఒకానొక ఆకు.

పో.

పో. శ క్రి. 1. నిశ్చయమును తెలుపునది; "సీ. జలజాక్షియిఁడుపోసకలయోగీంద్రులు భావసిద్ధులఁగాంచుపరమతత్త్వము." కాశీ. ౫, ఆ. "తెచ్చెదంబోవసుదేవసూను." ఉ, హరి. ౫, ఆ.—2. అనాదరమును దెలుపునది. "సీ. పట్టెఁబోదొంగఁ బెల్లుట్టి నట్టవిడాఁచి గొంచుఁబోవక మెఱయించుట్లు." కళా. ౨, ఆ. (పొమ్ముయొక్క-రూపాంతరము.)

పోఁక. వై. వి. 1. క్రముకఫలము; (దీని భేదములు గారుపోఁక, తోఁటపోఁక మొ.) 2. క్రముకవృక్షము. (చూ. పోక.)

పోఁకగంజి. వై వి. (చూ.) గాఁజు.

పోఁకపేరు. దే. వి. భక్ష్యవిశేషము. "సీ. పోఁకపేరులొసంగఁ బొంకంబు జననూత్రపలయంబులని మెదనైచువారు." దశ,3,ఆ.

పోఁకబంతిపువ్వు. వై. వి. ఒకానొకపుష్పము.

పోఁకముడి. దే. వి. గామీకటివసన బంధనగ్రంథి,నీవి. "కరడ. పోఁకముడిపిడఁజెల్చిపొగడకటికిన్నెఁ, తేయమ్రాఁకుఅముద్ది [illegible]"

పోఁకు. దే. వి. ముందోకబిసినగడ్డి. "సీ. పెనువకడఁబోయి పోఁక మేయఁగఁ బాఁడియావులఁబొదవిచెండాడనేఁడు." హరి. పూ ౬, అ.

పోఁకొత్తు. ద్వి. వి. (పోఁక+ఒత్తు.) (చూ.) అడకొత్తు.

పోఁగు. దే. వి. 1. తంతువు; 2. పోఁగుఁద్రాడు; "ఎ, గీ. అనుచు వసుగత్తి మూఁగువారలనిపోఁగు, వాఱువారును దరలెత్తు వారుఁజోవు, వారు వడి సోదములు ద్రవ్వువారునగుచు, నాట విరసంభమవ్వడయ్యదబిఁబలసె." చంద్రా. ౨, అ. (పోఁగు వాఱు అని అనేక గ్రంథములయందు ప్రయోగములు కనఁబడు చున్నవి. అక్కడ పాఱు = పాఱించు. అని అర్థము. అప్పుడు పాఱుధాతువుకు అంతఃప్రేరణార్థకముగా నెఱుంగవలయును. కొన్ని గ్రంథములయందు పాఱించు అనియు ప్రయోగములు కనఁబడుచున్నవి. ఇది కరఁగుధాతువువంటిది) 3 బ. పురుష కర్ణాభరణము.

పోఁగుఁద్రాడు. దే. వి (పోఁగు+త్రాడు) వేఁటాడుచోట చుట్టిరానేర్పఱచెడుత్రాడు. "క. ఉద్దవిడిఁగవియుకుక్కలు. గద్దలిపిక్కంగులిర్లగమనేవివమే, లెద్దులుమొదలుగవేఁటకు, దిద్దిన యవిపోఁగుఁద్రాళ్లఁదరచిరగముల్." య. ౧, అ.

పోఁగుపోఁత. దే. వి పోఁగుపోయుట. (చూ. పోఁగుపోయు.)

పోఁగుపోయు. దే. స. క్రి. సంతసకై తిన్నగా పోఁగుపాఱించు కట్టు.

పోఁగువాఱు. దే స క్రి. (పోఁగు+పాఱు.) 1 ఆవరించు కొను; "సీ. గొరగొరఁబరుగిడి మరలిమోరలఁదాఁచి పొదలఁదూఱు చుఁజొట్టి పోఁగువాఱి." రవి. ౧, అ–2. పోఁగువాఱించు. (చూ. పోఁగు.)

పోఁగొట్టు. దే స. క్రి. (పోక+కొట్టు.) పోకడపెట్టు.

పోఁచి. దే. వి. మనికట్టుమీఁదిచోటు.

పోఁచీ. దే వి. 1. పోఁచియొక్కరూపాంతరము; 2. బ. ఆఁడు వారి హస్తాభరణవిశేషము.

పోఁచే. దే. క్రి.గడ్డిలోనగువానిపరక. "తే. ఒంటిఱుఱువేరుపోఁచ కుఁగంటగింపరైరి." అము. ౫, అ.

పోఁజో. దే. స. క్రి. నారలోనగువాని నలుములువాయనన్నముగాఁ దీయు. (ప్రోఁజోయొక్కరూపాంతరము.)

పోఁడి. దే. వి. ఒప్పు "చచ్చియుంబోఁడి దొఱఁగకున్నవాఁడు." భార. స్త్రీ. ౨, అ.–విశ. ఒప్పిదము. "నిష్ఠమెయిఁదభవదగ్ని హోత్రముల్ పోఁడిగవేల్వఁగాఁ బడియె." భార. ఆది. 3, అ.

పోఁడిమి. దే. వి. 1. ఒప్పు; "నొచ్చియుఁబోఁడిమి చెడక." భార. కర్ణ. ౨, అ.–2. సంపద; "క. వేఁడికొనిక్ష్రపతులైరను, పోఁడిమియదియేల." భార. ఉద్యో. 3, అ–3. సౌఖ్యము; "ఉ. మూఁడనియేమియున్నయది మానకయొక్కవు డీకెఱంగుననా, మీఁపాడగాన్పుగల్గుటయుమిక్కిలినబ్బురమింతనుండిమీ, కీపరిపాటి నేవరచియుంచుటకేఁదగినట్టిదానసో, భూపవరేణ్యయేన బెఁబపోఁడుముతెంతటిదక్షవ్రమాకిఁకన్." కళా. ౭ అ.–4. విధము. "క. ఏఁడాయుల్లసాధ్యయవుఁ, బోఁడుములకుఁబూనిపట్టెవుణ్యుఁడుపూవి, లాక్కఁడోషల్లభయింతటి, వాఁడైననుగన్ వికంకవర్తనుఁడెందున్." కళా. 3, అ "చ. కటకటకాశికాపురిసోనానికనిద్దఁరఁగన్న హొద్దృయు, వృఁఁగనవిచ్ఛునభ్రమసిభాగముగ్గాని చోద్యముం డుదా, వటిదిఁఱాఁదియచ్చెరువుపాటువహించుమనన్పరోజనం, వుటమునసాఁడులాగుమగ పోఁడిమియుంగల జంతుసంతతుల్." కాశీ. 3, అ.

పోఁత. దే. వి. పోయుట. "సీ. కన్నీరుబోరనఁగ్రమ్మించుటలు పొరిఁబొరి నాజ్యధారఁబోఁతఁగాఁగ." విర్వ. ౫, అ. (అను ప్రయుక్తమయిన పోయుధాతువునకు రూపములెల్లఁ నెఱుంగునది ఉదా. పాఱఁబోఁత, పోఁగుపోఁత మొ.)

పోఁపు. దే. వి పోఁకుగడ్డి "సీ అంతటఁదద్దీనువటశ్లకలఁబునఁ బోఁపు మేయుచుఁజాలఁ జేఁపునచ్చి." చెన్న. ౪, అ.

పోక. దే. వి 1. గమనము, 2. బ. నడత. ప్రవర్తనము; 3. కపట ప్రవర్తనము. "తిరక్కరించిఁకాబోకలఁబోకనే మగిడిపోయెద." వి, పు. ౫, అ.

పోకడ. దే. వి. 1 గమనము; "ఎ, గీ. రాకడయుఁబోకడయుఁ గానగానియటి, పాదరసులు " భల్లా. ౧, అ.–2 గతి; "పోకడ మాలినవారమయ్యయుద్ధరిగికలీరముండిసఁగ." భార. శాం. 3, అ.–3. నడత, ప్రవర్తనము, "ఉ. ఈసలినాకీ చింతహరియింతు మొకింగవరాకుచేసిరు, న్నాసితోడవచ్చిమనపోకడలేమనిచెప్ప నాటలే, కానిన్పాతకందలవ గానము." కళా. ౬, అ.–4 నాశము "ఉ ఏకడఁజొచ్చునోమకృత మెచ్చుటఁగ్రాఁగునా స్పృష్టియిప్పుడో, పోకడకాఁతికెందడఁగిపోవునొసౌఖ్యము హూవ మేమియో, నోక్కవయిట్లుమాయమగునోయకమేగపాసంబుఁ దూఱునో, లోకముసం దఱుంగ మొకలోభమెదిర్చినమాత్రఁ జిత్రమై." కళా. ౫, అ.

పోకడపెట్టు. దే స. క్రి 1. పోఁగొట్టు; "చ. తెరలకకాశికా నగరిదేవరఁగిఁఁదీర్ఘముటకై, యరుగుచు నెక్కఁడేనిమృతుఁడౌ భవితవ్యకారణంబుగాఁ, దిమవునవామచమ్యఁడును దీర్ఘభలం బభలంబుగాంచియుం, బుహుపాదళాక్షి పాపముఁబోకడపెట్టుఁ బురారితంబులన్." కాశీ. ౫, అ.–2. విక్రయించే. "ఉ. మదీయభార్యనత్పుత్రవతిన్ ధనార్థినయిపోకడపెట్టిద రండు విల్వఁగన్." హరిశ్చ. ౪, అ.

పోకమాను. దే వి. రొంపిమాను.

పోకలాఁడి. దే. విశ (పోకలు+ఆఁడి.) కపటప్రవర్తనముకలది. "క. చూపట్టగోమయంబునఁ, జేపట్టొవరించిజడలఁజిక్కనలింగం, బాపోకలాఁడికైకొని, పేపికడన్ నిటపిభక్తిబకయుఁబోలెన్." కుమా. ౨, అ.

పోకలాఁడు. దే. విశ. (పోకలు+ఆఁడు) కపటప్రవర్తనముకల వాఁడు. "తే. త్రిపురకాంతలశీలంబులపహరింప, బుద్ధవేషంబుఁ గైకొన్నపోకలాఁడు, జలజనాభుండు మగతివేషముధరించెఁ, గాక క్రొవ్విజలకులధర్మగతిహరింప." కాశీ. ౬, అ.

పోకాడు. దే. అ క్రి. (పోక+ఆడు.) పోవు, నశించే. "ఎ, "గీ. మమహితజ్యోత్స్నకాలగామమగుచు, మనఁగనతిభూషర చ్ఛాయనల్లనైరి, చెలువుపోకాడిబింబావశిష్టుఁడగుచు, నల్లనల్లన వ్రాలెడునంబుజాక్షు." పా ౨, అ.

పోకారుచే. దే. ప్రే. (పోకాడఁజేయు) పోఁగొట్టు, పోఁగొట్టు కొను. (చూ. పోకార్చు.–పోఁగొట్టుంటకు.– "క. శోకమునుభయముం జెఱుచును, శోకముతేఁటఁబుఁదఁచు శోకముబుద్ధిం, బోకార్చుఁ గానఁదాలిమిఁ, గైకొనిశోకంబువిడువఁగావలయునృపా." రా. కిష్కిం, కాం.–పోఁగొట్టుకొనుటకు.–"క. నాకీసుదలఁబసేరక, శ్రీకైతగుపాడియింతసేయకపుత్రా, డీకమువ్వాద్యాంధవురన్ బోకార్చితిత్రిభువనటింకఁబొనఁగునెచెవుమా." భార. స్త్రీ. ౧, అ.)

పోకాలు. దే. అ. క్రి. పోవు. (చూ. గంత్రు.) (ఇది కోపదుఃఖ కాలములయం దుపయోగపఱచెడు మాట.)

పోకిరి. దే. విశ. దుర్మార్గప్రవర్తనముకలవాఁడు.

పోకిళ్లు. దే. వి. బ. దుర్మార్గప్రవర్తనము.

పోకు. దే. వి. 1. నడవడి; "శే. అనఘుకీవకర్తయుట్టిపోత్యంబు నిది, యథవునర్పించువేళ సమాధినుండి, కొడుకుకొనసైనయున్ని పోకలుసుజాడఁ, గడచెనూఱునునైదేండ్లు కర్దమునకు." కాశి. ౪, ఆ.—2. నష్టి.

పోగండుఁడు. సం. విశే. (అ. అ. అ.) వికలమైనశరీరముగల వాఁడు.

పోగర. దే. వి. కముసాలవాఁడు చిత్రించెడుపనిముట్టు.

పోగు. వై. వి. ప్రోగుయొక్క రూపాంతరము.

పోచిల్లు. వై. వి. బ. శకునముచూచుటకై యిరుగుపొరుగిండ్లమీఁద అక్షతలువీల్లచల్లుట*. "సీ. చెలువుంబొడుననునిరీక్షించువా ప్రియముతోనను చుఁబోచిల్లునిత్యమునుజల్లి." గుణ్మాం. 3, ఆ. (ఇరుగు పొరుగిండ్లమీఁద అక్షతలువీల్లుచల్లి ఆ యిండ్లవారాడుకొను శుభాశుభవాక్యములను పొంచుండివిని శుభాశుభశకునములు నిర్ణయింతురు.)

పోట. ఉభ. దే. విశే. పెద్ద. (చూ. పోటకత్తి, పోటముంజి.) సం. వి. అ. స్త్రీ. 1. మీసముగల ఆఁడుది, 2, దాసి.

పోటకందులు. దే. వి. బ. తెల్లకందులు.

పోటకత్తి. దన్య. వి. అడవినఱకెడుకత్తి.

పోటకము. వై. వి. దేహమంతయు బొబ్బలుబొబ్బలుగాలేచెడు వ్యాధివిశేషము, స్ఫోటకము.

పోటగళము. సం. వి. అ. పుం. 1 కిస్కసకసవు; 2. జెల్లుకీ; 3. చేఁప.

పోటనబంతి. దన్య. వి. (పోటు+బంతి.) పుట్టచెండు "పోటన బంతిమీటుగతి." వసు. ౨, ఆ. (సంధిని వర్ణాగమవిశేషమని యెఱుంగునది.)

పోటముంజి. దన్య. వి. పుట్టగోఁచి.

పోటరి. దే. విశే. (పోటు+అరి.) శూరుఁడు. "పోటరులైనభర్తలేవురుగలరంటి." భార. విరా. ౨, ఆ.

పోటి. దే. వి. 1. స్పర్ధ; "సీ. లోలార్కునకుఁదీటులోలానవేమనిఁ బోటిపుట్టదుగదామాటమాట." భీ. ౨, ఆ.—2. పోటుఁగంబము. విశే. సమాన. "సీ. ప్రవహించెనెందుశ్రీభాగీరథికిఁ బోటి యమృతప్రవాహ్వయమైనటెని." కాశి. ౬, ఆ.

పోటిగాఁడు. దే. విశే. (పోటి+కాఁడు.) పోటిగలవాఁడు.

పోటు. దే. వి. 1. పొడుపు; "అటుపోటుదాఁటనిఘనయోధకోటి." భార. విరా. ౫, ఆ.—2. యుద్ధము; "చ. వెలితకుమున్న పోటుకురుపీరులకోడనశక్యమనియ, త్రైలఁగదియఁబనీవుడుగుకేరిసారథిగన్గొనాఁడఁ, చ్చులపిడుగట్టులట్టదరికూరు లమొత్తమునుగ్గ సేసెదఁగా." సం. "యదినోత్సహసేయోద్ధుం త్రుధిశ్చ త్రుకర్షణ, పీహిమేత్వంహయాకాయచ్ఛయుద్యమానస్య శత్రుధి." భార. విరా. ౪, ఆ.—3. సముద్రోత్సాహము; "సీ. పుష్పకత్తునకాదు పోటుసంధిల్లుల కలశపాగరతరంగములకెల్ల." హంస. ౪, ఆ.— 4. శౌర్యము. "పందకుఁబోటులోభగ్రస్తుకునీగి." పాండు. ౫, ఆ.

పోటుఁగంబము. దన్య. వి. (పోటు+కంబము.) ఊఁతగానిలిపిన స్తంభాదికము. "మ. రమమూతాసురయోధనాశకట విరక్షగానగం బములోనాలిలబిల్లు పోథము లజాత్తశమ్వర్గసంసర్గలా." చంద్రా. ౧, ఆ. (ఇట్లు పోటుఁగోల.)

పోటుఁగలువు. దే. వి. (పోటు+కలువు.) రెండవసారిలేయు కలువు.

పోటుకాఁడు. దే. విశే. శూరుఁడు. "అ. పాలదిండిరాయుఁడ, ప్పోటుకానిఁగయ్యమునకుఁబనిచె." అర్చు. యు, కాం.

పోటుబంటు. దన్య. విశే.——పై.——"ఉ. నీవొకపోటు బంటవై, మిన్నకవచ్చితేల పులిమీసలనుయ్యలలూఁగవచ్చునే." విక్ర. ౪, ఆ.

పోటుమగఁడు. దే. విశే.——పై.——"క. మాటలుపెక్కాడితివి,పోటుమగలువినఁగనింకఁబోవుటతగదె,ప్పాటనదిగాకత్తుని, పాటునుగన్నారఁగఁటిపాఱుమింక." భార. విరా. ౫, ఆ.

పోటుమానిసి. దన్య. విశే.——పై.——(చూ. చిక్కన.)

పోటుముట్టు. దే. వి. యుద్ధసాధనము, ఆయుధము. "సీ. రూపమొక్కటిరెండురూపులైచెలు వొందు ముమ్మొగముల పోటుముట్టు పట్టు." విక్ర. ౨, ఆ.

పోటులాడు. దే. అ. క్రి. (పోటులు+ఆడు.) యుద్ధముచేయు, పోరు. "ఆ. వెరవులావుగలుగునరనాథులింతకే, శంబుగలుగు మనకుఁ జాలువనరు, తండ్రిబిడయన్నదమ్ముఁడునకత్తి, పోయి పోటులాడిపుడమిఁగొంద్రు." భార. భీష్మ. ౧, ఆ.

పోటొగ్గు. దే. అ. క్రి. (పోటు+ఒగ్గు) యుద్ధప్రయత్నము చేయు.

పోటొడ్డు. దే. అ. క్రి. (పోటు+ఒడ్డు)——పై.——

పోట్టలి. సం. వి. ఈ. స్త్రీ. పొట్లము.

పోట్లాట. దే. వి. పోట్లాడుట, యుద్ధము.

పోట్లాడు. దే. అ. క్రి. పోటులాడుయొక్క రూపాంతరము.

పోట్లావు. దే. వి. (పోట్లు+ఆవు.) పొడిచెడిస్వభావముగల ఆవు, ఒట్టియ, మకత

పోడు. దే. వి. చిఱువెరుపైరగునేల. "శే. చేలుఁబోట్లునుబీట్లుఁజేరి చొచ్చి, పైరుపచ్చలు మేసియాపాటఁబోక, పల్లియలుచొచ్చి తోఁటలుపాడుచేసి,కావరంబునఁగదురులైగావిచేయు." య. ౧, ఆ.

పోఢము. సం. వి. అ. న. పందుపోఁక.

పోణి. దే. వి. విశే. పోఁడిమియొక్క రూపాంతరము. "ఎ, గీ. మేటి రతులకునురతానిమించుఁబోణి." శకుం. ౪, ఆ.

పోణిమి. దే. వి. పోఁడిమియొక్క రూపాంతరము. (సౌందర్యమునకు.— "సీ. పికవాణియగువాణివృషువేణిఁగలపోణిమినిజాణతన మునమించనాడి." రాజ. ౧, ఆ.—ఒప్పునకు.—"ఉ. ప్రాణము తోడనుండిబహుభంగులఁబుణ్యములాచరించియుం, బోణిమిగాఁగ మోక్షమునుబొందుటదుర్లభము." రుక్మాం. ౫, ఆ.—విధమునకు.— "క. ప్రాణేశ్వరుండుకడుని, ద్రాణతనన్నాఁడిదేమితనకున్న లకుఁగా, రాణింపనొయితనికిమగ, పోణిమియేలేదొయనుచుఁ బొక్కుచు మదిలోఁగా." కుర. ౧, ఆ.)

పోతము. సం. వి. అ. పుం. 1. పిల్ల; 2. పదేండ్లయేనుఁగు; 3. మనుజులెక్కిపోయెడు ఓడ; 4. ఇంటిచోటు; 5. వస్త్రము.

పోతరము. దే. వి. క్రొవ్వు, మదము. "శా. ఓరియుక్వఁదపిత్రు పోతరముతోనున్మాదివైయున్నాకే,నారింబట్టితిబెట్టుగాబెలుఁబెనఁగా." కళా. 3, ఆ. (చూ. పోతరించు.)

పోతరించు. దే. అ. క్రి. క్రొవ్వు, మదించు. "సీ. ఎండకాఁగెడుఁ బొరలాడు వేళంబుల, దమురుదేఱెడుదొరువులంబులఁ గ్రోలి, పోతరించినకారెనుఁబోతులంచట, వచ్చియుదపాత్రిరోఁగొబ్బిచ్చు నధిప." చంద్రా. ౨, అ.

పోతవణిజుఁడు. సం. వి. అ. పుం. ఓడబేరగాఁడు.

పోతవాహుఁడు. సం. వి. అ. పుం. ఓడనడపువాఁడు, తండేలు.

పోతాధానము. సం. వి. అ. న. చేఁపపిల్లలగుంపు.

పోతు. దే. అవ. తాచ్ఛీల్యమునందువచ్చెడు ఒకానొకప్రత్యయము (తాగుఁబోతు, తిండిపోతు మొ.) వి 1. పశుపక్ష్యాదులలో పురుషజాతి; ("ఆఁబోతు." "ఎనుఁబోతు." "మేఁకపోతు." "నక్కపోతు." "పోతుటేనుఁగు" "పోతుపిల్లి." "పోతుటేఁగ." "పోతులాడు" మొ.)—2. మహిషము; "ఉ అర్భపుఁజీకటిప్రొద్దున, నొచ్చెమునేఁటిపోతునొక్కటియద్దుక త్రుచ్చిలిచేకొనిక్రమ్మఱ, వచ్చెందనదేశమునకువాఁడభయుండై." శుక. ౪, అ.—3. వృషభము. "ఒక్కపోతునుదటుకునఁబిడికటుకుబోడిచె." లీలా. 3, అ.

పోతుకరడు. దే. వి. పెద్ద అల, కల్లోలము.

పోతురాజు. మి. వి. ఒకానొక క్షుద్రపురుషదేవత.

పోతురాతు. దృ. వి. యముఁడు, మహిషవాహనుఁడు.

పోతులరాజు. మి. వి. పోతురాజువలెనుండుటచే కుక్కకియ్యఁబడినపేరు. (చూ. గబ్బి.)

పోత్రము. సం. వి. అ. న. 1. పందిమూతి; 2. నాఁగటిదుంపమొన; 3. వజ్రము.

పోత్రి. సం. వి. ఇ. పుం. వరాహము, పంది.

పోనాడు. దే. స. క్రి. (పోఁ+అడు.) 1. పోఁగొట్టు; (చూ. పెడఁబాయు.) 2. నిందించు. "క. కడునెందునుబోనాడుచుఁ, బుధమిపయింగన్నవారుపుడుకలఁజమ్మక, బడిబడివేసారితిని, ప్పుడునాకుముదిమిమీఁదు పుటవరమునఘా." వర. ౨, అ.

పోని. దే. విశే. పోలిన. "వ. అనన్యసాధారణరూపవిభవంబుఁ రెండవమన్మథుఁడునుంబోనివానినలుంగని." భార. అర. ౨, అ.

పోపడు. దృ. అ. క్రి. (పోవు+పడు.) పోవు. "క ఈపగ దీర్చెదనంచుక, గోపంబునరాజకొడుకుగ్రుద్ధులురెండుక, బోపడునట్లుంగగోల్లక, తపెటికరయమునగగనవీధికెగసెక." భార శాం. 3, అ. (ఈ పాఠము వ్రాఁతప్రతుల ననుసరించినది త్రోపడువంటిది.)

పోపిట్ట. దృ. వి. (పోట+పిట్ట.) పక్షివిశేషము.

పోబడి. దే వి. (పోవు+బడి.) జోరు. "సీ. పోయెఁబోయిఁ త్రోయాలిపోబడి పెడకపట్టుటయేల విహితమయ్యె." రామా. ౬. అ.

పోబెట్టు. దే.వి. (పోట+పెట్టు.)అనురాగమువలనఁబుట్టినధ్వని, త్రణాదము.

పోయు. దే. అ. క్రి. పుట్టు (చీముపోయు, చెముటపోయు మొ.) స. క్రి. 1. (జలాదికము) విడుచు; 2. (నాఱు) విడుచు; 3. తగుల్చు; (ఉరిఁబోయు.) 4. (బాణము) సంధించు. "ఉ గ్రుక్కైయత్నురిఁబోసినంగని." భాగ. ౪, స్కం.

పోరంబోకు. హిం. వి. సాగుబడికిరానినేల.

పోరచి. దే. వి. గామక. (చూ. పొయుచు.) విశే. 1. పర్వతము; 2. విస్తారము. "ఉ. కోరికకోర్కిపెందగఁగఁ గుంతిసుతత్రితయంబుఁగాంచెగాం, ధారియునక్కటక మశకతంబు ఘుదం బోసరంగఁగాంచెనేఁ, బోరచియాఁడుపుట్టుట్రకఁ బుట్టినిరర్థకతపనైతికం, పారముభావహంబయిన నత్పుతజన్మముఁగానఁబోలదిక." భార. ఆది. ౫, అ.

పోరాట. దే. వి. (పోరాడుట.) 1. కలహము; 2. యుద్ధము; "తే అవకీతుఁడైన, యానుయోధుతోడిపోరాటదక్కె." భార. ఉద్యో. 3, అ.—3. మల్లాడుట. (చూ. పోరాడు.) (చూ. పోరాటము.- యుద్ధమునకు . — "క. నీరాటవనాటములకుఁ, బోరాటంబెట్లుగలిగెఁబురుషోత్తముచే, నారాటమెట్లుమానెను, ఘోరాటవిలోని భద్రకుంజరమునకుక." భాగ. ౮, స్కం.—కలహమునకు. చూ. ఈంక్రించు.) (చూ. అంకద.)

పోరాడు. దే. అ. క్రి. (పోరు+అడు.) 1 కలహించు; 2 యుద్ధముచేయు; (చూ. పాలియు.) 3. మల్లాడు. "తే. చుట్టములలోననొక్కమిషపుట్టునప్పు, దద్దపడివారితోడఁబోరాడియైనఁ, బూనియుడుపంగఁజొరకున్నవానిఁగ్రూర, కర్ముఁడనిచెప్పుదురు కర్మకాండవిదులు" భార ఉద్యో 3, అ

పోరాని. దే. విశే. అప్తమైన "అ. ఈవుపో, గానిమట్టమునృపుపాసు భావుఁ, డవు" భార. ఉద్యో 3, అ. (ఇది పోవచ్చు అనుక్రియనుండికలిగినవ్యతిరేకార్థకవిశేషణము. వ్యతిరేకార్థకమైనప్పుడే దీనికి యర్థము కలుగుచున్నది)

పోరామి. దే. వి. 1. అప్తత; "పోరామిచెలి." విక్ర. 2, అ.—2. స్నేహము; (చూ చెడిప.) 3. సంకటము. "వ. నీపియులభ్యరత్నంబుడాఁపవలయు ప్రాణంబుపయినచ్చునంతటిపోరామియందును నెవ్వరికినెఱింగింపకుండునది." పారి. పూ. 3, అ. "క ఆరాముగారువలనం, బోరాములుపనుచు." విక్ర. 2, అ. (ఇదియు పోవచ్చు అనుక్రియనుండికలిగిన వ్యతిరేకభావార్థకరూపము. చూ. పోరాని.)

పోరితమాడు. దే. అ. క్రి. (పోరితము+అడు.) పోరాడు, మల్లాడు. "ఉ. ఏరుసుబాండుపుత్రులును వేరముదక్కిపొసంగి మన్కికై, పోరితమాడియేసటులుబుద్ధులుచెప్పినభంగియుక." భార ఉద్యో. 3, అ.

పోరితము. దే. వి. (పోరు+ఇతము.) 1. కలహము; "సీ. తనయులింకిభంగిధలవిభాగముచుక్కైపోరితంబులులేక పొసఁగియుందురు." కాశీ. 3, అ.—2. యుద్ధము; "ఉ. కయ్యమువదక్కిమన్కితగుకార్యముకాదొకొపోరితంబులే, కయ్యెడుకార్యసిద్ధిపెడఁగైనను నాల్లకయుండుసేయునే." సం. "అయుద్ధంవైతొతయుద్ధాద్గరీయః." భార. ఉద్యో. ౧, అ.—3. స్పర్థ. "ఈసుకలంకపోరితంబనునివిరుత్వరంబుగలయట్టిమనంబునఁబుట్టు." భార. శాం. ౫, అ. (పావ్ర్ధమున ఇతము.)

పోరు. దే. అ. క్రి. 1. కలహించు; 2. యుద్ధముచేయు. వి. 1. కలహము; 2. యుద్ధము.

పోరుదిండి. దే. వి. (పోరు+తిండి.)నారదుఁడు, కలహాశనుఁడు. (చూ. పాలసుదిండి.)

పోరుపెట్టు. దే. అ. క్రి. విడ్డ ఉడుగక గట్టిగాఏడ్చు. "క. భిక్షార్థమరుగుచోనొక, వృష్ణివసుపమునఁబోరు పెట్టుచునుండక, ఏడ్చించినంతయింతక, భిక్షునియోగమునఁ దెచ్చి పెనచితిఁ గరుణక." ప్ర. ౨, అ.

పోరువ. దే. వి. 1. పెల్లు; "సీ. వనమించుమరాదరపాకపోరువంబేఁదడియాలకొత్తిమంటలములార్చి." కాం. 3, అ, –

2. పార. "ఉ. వ్యాళవిధుఁడిటాబులుఁగీడ్చిన మాడ్కినీడ్చుచు, వ్యాళికుఁగాలభైరవుఁడుపైకొనుచుఁబోకపోవువెత్తఁగన్." పాండు. ౪, ఆ.

పోఱఁడు. దే. విశే. పసుమవాఁడు, బాలుఁడు.

పోఱి. దే. విశే. పసుమది, బాలిక.

పోఱిగాఁడు. దే. విశే. పోఱఁడు, బాలుఁడు.

పోలఁడు. దే. వి. పక్షివిశేషము, పోలిగాఁడు.

పోలక. ద్వి.వి.(పోలు+అక.) ఒకానొక గ్రామదేవత, పోలకమ్మ.

పోలానిగంటలు. ద్వి. వి. బ. ఏనుఁగు మెడను గట్టెడుగంటలు. "సీ. త్రేలు.గొప్పలుసల్లదిశపట్టుగద్దియల్ పోరమ్ములలఁతిపోలాని గంటలు." చంద్రా. ౧, ఆ.

పోలిక. ఉభ. దే. వి. సామ్యము. సం. వి. ఆ. స్త్రీ. పోళి. (రూ. పోలి. ఈ. స్త్రీ.)

పోలికి. దే. వి. పోలిక. "క. పెనఁబోలుపిరోపలనబ్రుం, గిన ధేనువు నెత్తుపోలికనిశలుస్యంద, మ్మోఁదఁధుజబలముఁగలఁ, గని యట్లుగఁ గలిపెశౌర్యగర్వము మెఱయన్." భార. శల్య. ౧, ఆ.

పోలిగాఁడు. దే. వి. పక్షివిశేషము, పోలఁడు.

పోలీసు. ఆం. వి. పురజనసంరక్షకభటులు.

పోలు. దే. అ. క్రి. 1. ఒప్పు, "శా. శీలంబున్గులమున్శమంబుఁదమమున్జెల్వాఱుతెఁ బ్రాయమున్, బోలంజూచి," పార్వ ౧, ఆ. — 2. యుక్తమగు; "మ. భవదీయంబైనరూపంబుదూ, చుకలంపెత్తెమఁబోలునేనిదయఁబత్మఁ బ్రీతిఁగావింపవే" భార. భీష్మ. ౧, ఆ.—3. శక్యమగు "చ. దుర్గతులారనమీకుమీఁకుఁజీ, వలవడఁబటవచ్చునెమహాద్రిఁగదల్పఁగఁ బోలునేరవా, వలుఁజమరంగశక్యమె." భార. ఉద్యో 3, ఆ —స. క్రి. సరిపోలు. "వ. సర్వగుణసౌందర్యంబుల నెవ్వరునలుంబోలరు" భార. అర. ౨, ఆ —వి. ఒప్పు. "క. కాళియమర్దనమునకున్, గాలాకృతిఁ గృష్ణుఁడుఱుకఁగన్గొఱఁగమహా, వ్యాళములు వెడలఁబాఱెను, పోలికఁ బోలయ్యెఁదరులఁ బొందుతరంగలన్." హరి. పూ. ౭, ఆ. (ఇతరప్రయోగము కనఁబడమిచే ఈ పదము సరియైనదని చెప్పుటకు ధైర్యము చాలదు.)

పోలుగ. దే. వి. పక్షివిశేషము. "సీ. పట్టుఁజీనువకొంగపాటేరు పిచ్చుకపోలుగపిక్కిలిపుల మ్రుచ్చు." హంస. 3, ఆ.

పోలుగఱ్ఱ. దే. వి బండిక్రొగమీఁది తొట్టికి ఈవలావల అమర్చుకొయ్య.

పోలుచు. దే. ప్రే. పోలఁజేయు. (రూ. పోల్చు.)

పోలుపొందు. దే. వి. సంగతి, వృత్తాంతము. (ఆ పోలుపొంద నాకేమితెలియదు.)

పోలువ. దే. వి. పోలుగయొక్కరూపాంతరము.

పోలె. దే. ద్ర. వలె. "చంద్రరేఖయుంబోలె."

పోలేఱు. దే. వి. (ప్రోలు+ఏఱు.) పోలేఱమ్మ, ఒక గ్రామదేవత. (సంధివివర్ణలోపాదికము)

పోల్కి. దే. వి. పోలికయొక్కరూపాంతరము.

పోవడి దే. వి. పోబడియొక్కరూపాంతరము.

పోవు. దే. అ. క్రి. 1. సమీపమునుండి దూరమునకరుగు, 2. వెడలు; "క. వాఁడుదివిజాలచేతన్, బోవనిదైత్యులఁజంపఁడె." భార. ఉద్యో. ౨, ఆ.—3. అరంభించు; "క. అన్నలుండు వివిధ వస్తుజాలాజనితపాంబు లొడ్డి పుష్కరునకోఁబోవుదంబో యుచు." భార. అర. ౨, ఆ.—4. కడచు; (పోయినదానికి చింతయేల.) 5. చెడు; (వానికన్నులుపోయినవి.) 6. కలుగు; (మిత్రద్రోహముచేసినవాఁడు మహాపాపమునఁ బోవును.) 7. అగు. (వానికి ముక్కుచొట్టపోయినది.)

పోవుదెంచు. దే. అ. క్రి. (పోవు+తెంచు.) పోవు, కడచు. "మునిశాపదినంబులుపోవుదెంచె." భార. ఆది. ౨, ఆ. (సార్థము కతెంచు.)

పోషకుఁడు. సం. విశే. (అ. ఈ అ.) పోషించువాఁడు.

పోషణము. సం. వి. అ. న పోషించుట. (చూ. ప్రోచు.)

పోషించు. సం. స. క్రి. పోషణముచేయు. (చూ.) ప్రోచు.

పోష్ట. సం. విశే. (ఋ. ఈ. ఋ.) పోషించువాఁడు.

పోష్యము. సం విశే. (అ. అ. అ) పోషింపఁదగినది.

పోసనము. దే. వి 1 పాలు, క్షీరము; "భూప్రవరుంబోసనమిమ్మనంగవలనే." భాగ ౧౦, స్క౦. పూ.- 2. పైపూఁత; "ఎ, గీ. బాసపోసనములు పిడంబములుబ్రతుకులు." పాండు. 3. ఆ.—3. శ ంతి. "వ. శింపుపోసనంబులగు దానసంబులును." య. ౪, ఆ.

పోసరము. దే. వి. పోతరముయొక్కరూపాంతరము (చూ. పోసరించు.)

పోసరించు. ద. అ క్రి పోతగించుయొక్కరూపాంతరము. "వ. తెరువరులుతాలవృంతానిలంబులబలుపుకొలిపికొనుచున్నపరిశ్రీణంబులగుప్రాణపవనంబులఁబోసరింపంజేసిరి." పాండు. ౪, ఆ.

పోసఱెక్క. దే. వి. మత్స్యవిశేషము.

పోనూడు. దే వి. పాపోసు. (ఇది పాపోసుయొక్క వికారముగా నుండునని తోఁచుచున్నది.)

పోస్టకాయ. హిం. వి. గసగసకాయ పైదెరడు.

పోస్టు. ఆం. వి. టప్పా, అంచె.

పోహణ. వై. వి. 1. కూర్పు; 2. నేర్పు, ఇలా. 3, ఆ.

పోహణించు. వై. స. క్రి. కూర్చు "సీ పొసఁగముత్తెపుసరుల్ పోహణించినరీతిఁదమలోనదొరయుశబ్దములుగూర్చి." కళా. ౧, ఆ

పోళీ. వై. వి. ఒబ్బట్టు.

పౌ.

పౌండర్యము. సం. వి. అ. న. పుండరీకమను గంధద్రవ్యవిశేషము. (రూ. పుండర్యము.)

పౌఁజా. వై. వి. 1. బారు, వరుస; 2. దండు. (మొదటిరూపము వఫ్రఁజా.)

పౌఁజాలుఁతీరు. ద్వి. అ. క్రి. బారుతీరు. "ఉ. ముందిగుణాలు నేనుఁగులు మావుతులుం దొరలెన్నఁదెక్కలై, క్రిందుగఁగూర్తితో నెదురుగాఁజనిపౌఁజాలుదీర." య. ౪, ఆ. (రూ. పౌఁజాతీరు. చూ. పౌజాలుతీరుచు) (మొదటిరూపము వఫ్రఁజాలుతీరు.)

పౌఁజాలుతీరుచు. ద్వి. ప్రే. పౌఁజాలుతీరఁజేయు. (చూ. పౌఁజాలుతీర్చు, పౌఁజాతీర్చు. "కపిరాజులఁబౌఁజాలుతీర్చిచూచినన్." రామా. ౬, ఆ. "ఎనసిబలయవెడలి యింద్రజిత్ప్రముఖులు,పౌఁజాతీర్చిరొక్కయలవుడు." రామా. ౭, ఆ.) (మొదటిరూపము వఫ్రఁజాలుతీరుచు, వఫ్రఁజాతీర్చు.)

పౌఁజేలుసేయు. వై. స. క్రి. (పౌఁజులు+చేయు.) పౌఁజులు తీర్చు. "ఉ. పాలెము చుట్టుఁగాచుటకుఁబార్థునిఁబౌఁజులుసేయఁ బంచి." (కావలివారిననికర్త అధ్యాహార్యము.) జై. 3, ఆ. (మొదటిరూపము పవ్వఁజులుసేయు.)

పౌగండుఁడు. సం. వి. అ పుం. బాలుఁడు.

పౌతవము. సం. వి. అ. న త్రాసు, మూర, తూములోనగు మానము.

పౌత్తికము. సం. వి. అ. న. తేనెటీగలతేనె.

పౌత్రి. సం. వి. ఈ. స్త్రీ. (కొడుకుకూఁతురు, కూఁతుకూఁతురు.) మనుమరాలు.

పౌత్రుఁడు. సం. వి అ. పుం. కొడుకుకొడుకు, మనుమఁడు.

పౌనఃపున్యము. సం. వి. అ. న. మరలమరల చెప్పుట.

పౌరము. సం. వి. అ న. కామంచిగడ్డి. విశే. పురమునందుపుట్టినది.

పౌరస్త్యము. సం. విశే. (అ. ఆ అ.) 1. మొదటిది; 2. మొదటిదిక్కుది.

పౌరాణికుఁడు. సం. వి. అ పుం. పురాణము తెలిసినవాఁడు.

పౌరుషము. సం. వి. అ. న. 1. పురుషభావము; 2. పురుష ప్రయత్నము; 3. పురుషవ్యాపారము, 4. పరాక్రమము. విశే. పురుషునిచేయెత్తుపొడుగు.

పౌరుషేయము. సం. వి. అ. న పురుషుఁడుచేసినపని. విశే. పురుషుఁడుచేసినది.

పౌరోగవుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) వంటయింటి అధికారి.

పౌరోహిత్యము. సం. వి. అ. న. పురోహితునికర్మము.

పౌర్ణమాసి. సం. వి. ఈ. స్త్రీ. పూర్ణిమ, పున్నమ.

పౌర్ణిమ. సం. వి. అ. స్త్రీ.———వై.———

పౌలస్త్యుఁడు. సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు; 2 రావణుఁడు

పౌలు. దే. అ. క్రి. పవులుయొక్కరూపాంతరము. (మొదటిరూపము పవులు. "కుంభముల్ పవులఁగ." భార. భీష్మ. ౨, ఆ.)

పౌలోమి. సం. వి. ఈ. స్త్రీ. ఇంద్రునిపెండ్లాము, శచి.

పౌషము. సం వి. అ. పుం. పుష్యనక్షత్రముతోఁగూడిన పున్నమగలనెల, పుష్యమాసము.

పౌషి. సం. వి. ఈ. స్త్రీ. పుష్యమాసమందలిపున్నమ.

పౌష్కరము. సం. వి. అ. న. మెట్టదామరదుంప.

పౌష్పకము. సం. వి. అ. న. కుసుమాంజనము.

పౌష్పము. సం. విశే. (అ. ఈ. అ.) 1. పుష్పములచే చేయఁబడినది; 2. పుష్పసంబంధమైనది.

పౌళి. సం. వి. ఇ. పుం. సుగ్గళ్లు, అపూపము.

ప్ర.

ప్ర. సం. ఉప. ప్రకర్షార్థకము. (ఇది సంస్కృతపదములకుముందు నిలిచి మిక్కిలి యనునర్థమునిచ్చుచున్నది.) ఉదా. ప్రోక్తము, ప్రోక్షితము, ప్రోత్తుంగము, ప్రోల్లిఖితము, ప్రోత్సాహము, ప్రోద్దామము, ప్రోద్ధతము మొ. ఇట్టివి తఱచుగా ప్రత్యేకముగా వ్రాయఁబడవు.

ప్రంగ. వై. వి. ఎడముగావ్రాఁగినశాఖ*. (వంగకు మొదటిరూపము.)

ప్రకంపనుఁడు. సం. వి. అ. పుం. మిక్కిలి బలముగల వాయువు.

ప్రకటనము. సం. వి. అ. న. ప్రకటించుట.

ప్రకటము. సం. విశే. (అ. ఈ. అ) ప్రసిద్ధము, వెల్లడి.

ప్రకటించు. సం స. క్రి. ప్రకాశపఱచు, వెల్లడిచేయు.

ప్రకటితము. సం. విశే (అ. ఆ. అ.) ప్రకటింపఁబడినది.

ప్రకరణము. సం. వి. అ. న 1. ప్రస్తావము; 2. గ్రంథభాగము; 3. నాటకభేదము. (చూ. నాటకము.)

ప్రకరము. సం వి. అ న. అగరు. పుం 1 సమూహము; 2. చెదరినపుష్పాదులోనగునది.

ప్రకర్షము. సం. వి. అ పుం. అతిశయము, మేలు.

ప్రకాండము. సం. వి. అ. పుం, న. 1. చెట్టునడిమినిడుఁగొమ్మ; 2. చెట్టుబోదె. విశే. ప్రశస్తవాచకము. (ఇది వృత్తియందు ఉత్తరపదమై శ్రేష్ఠతను తెలుపును. ఉదా. గోప్రకాండము మొ.)

ప్రకామము. సం. క్రి. విశే. అ. న. ఇచ్ఛవచ్చినట్లు.

ప్రకారము. సం వి. అ. పుం. 1. పోలిక; 2. భేదము.

ప్రకాశము. సం. వి. అ. పుం 1. ఎండ; 2. వెలుఁగు; 3. తలయాడించుచునవ్వెడునవ్వు. విశే. 1. మిక్కిలి ప్రసిద్ధము; 2. బయలుపడినది; 3 సమానము; 4. కాశరోగముగలది.

ప్రకాశించు. సం. అ. క్రి. 1. వెలుఁగు; 2. మెఱయు.

ప్రకీర్ణకము. సం. వి. అ. న. 1. వింజామరము; 2. విరివి. పుం. గుఱ్ఱము.

ప్రకీర్యము. సం. వి. అ. పుం. నెమలియడుగుచెట్టు. (పా. ప్రకీరము.) విశే. చెల్లాచెదరినది.

ప్రకృతము. సం. విశే. (అ. ఆ అ.) 1. చక్కఁగా చేయఁబడినది, 2. ప్రకరణమువలన పొందఁబడినది.

ప్రకృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రత్యయములకుముందున్న శబ్దస్వరూపము; 2. ఉపాదానకారణము; 3. ఒక ఛందస్సు; (చూ. ఛందస్సు) 4. పౌరవర్గము; 5. సత్త్వాదిగుణసామ్యావస్థ; 6. స్వభావము; 7. స్వామ్యాది. (సప్తప్రకృతులు.-స్వామి, అమాత్యుఁడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము.) 8. అవ్యక్తము. (అష్టప్రకృతులు. అవ్యక్తము, బుద్ధి, అహంకారము, పంచతన్మాత్రలు.)

ప్రకృష్టము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రకర్షముగలది.

ప్రకోపము. సం. వి. అ. పుం. ముమ్మరము.

ప్రకోపించు. సం అ. క్రి. ముమ్మరించు.

ప్రకోష్ఠము. సం. వి. అ. పుం. 1. తొట్టికట్టు; 2. ముంజేయి.

ప్రక్క. వై. వి. 1. పార్శ్వము; "సీ. నిఖిలప్రపంచంబునిక్కమీకనిచొక్కప్రక్కకుమెతుకుమాత్రంబునుమ్ము." పాంచా. ౨, ఆ —2. పక్షము. (పక్కయొక్కరూపాంతరము.)

ప్రక్కి. దే. వి. ప్రక్కయొక్కరూపాంతరము.

ప్రక్కె. దే. వి. పిచులముగి. (పక్కెకు మొదటిరూపము.)

ప్రక్రమము. సం. వి. అ. పుం. 1. క్రమము; 2. ఉపక్రమము; 3. అవసరము, తరవాయి.

ప్రక్రాంతము. సం. విణ. (అ. అ. అ.) 1. ఆరంభింపఁబడినది; 2. అతిక్రమింపఁబడినది; 3. కదపఁబడినది.

ప్రక్రియ. సం వి. అ స్త్రీ. 1 అధికారము; 2. ప్రకరణము; 3. మేలైనకార్యము, 4. శబ్దరూపముకలిగినవిధము.

ప్రక్వణము. సం. వి. అ. పుం. వీణాధ్వని.

ప్రక్వాణము. సం. వి. అ. పుం ——— పై. ———

ప్రక్షాళకుఁడు. సం విణ. (అ. అ అ.) చక్కఁగా కడుగువాఁడు.

ప్రక్షాళనము. సం. వి. అ. న. చక్కఁగాకడుగుట.

ప్రక్షాళించు. సం. స. క్రి. చక్కఁగాకడుగు.

ప్రక్షాళితము. సం. విణ. (అ. అ. అ.) చక్కఁగాకడుగఁబడినది.

ప్రక్షిప్తము. సం విణ. (అ అ. అ) 1. చక్కఁగావిసరి వేయఁబడ్డది; 2 చేర్పఁబడ్డది.

ప్రక్షీణము. సం. విణ. (అ. అ. అ.) మిక్కిలి క్షయించినది.

ప్రక్షేపము. సం. వి అ. పుం. చక్కఁగా విసరివేయుట (రూ. ప్రక్షేపణము.)

ప్రక్షోభించు. సం. అ. క్రి. మిక్కిలి కలఁతపడు.

ప్రక్ష్వేడనము. సం. వి. అ. పుం. ఇనుపబాణము.

ప్రఖరము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱపు పక్కెర; 2. కంచెర గాడిద; 3. కుక్క. విణ మిక్కిలి కఱకైనది.

ప్రఖ్యాతము. సం. విణ. (అ. అ. అ.) మిక్కిలి ప్రసిద్ధి కెక్కినది.

ప్రఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి ప్రసిద్ధి.

ప్రఖ్యుఁడు. సం. విణ. (అ. అ. అ.) (ఉత్తరపదమైనచో) తుల్యుఁడు.

ప్రగండము. సం. వి. అ. పుం. మోఁచేతిమీఁదిభాగము, సందిలి.

ప్రగతజానుకుఁడు. సం. విణ. (అ. అ. అ.) దొడ్డికాళ్లవాఁడు, ప్రజ్ఞు.

ప్రగతము. సం. విణ. (అ. అ. అ.) 1. బొత్తిగాపోయినది. 2. ఎడముగలది.

ప్రగల్భ. సం. వి. అ. స్త్రీ. స్వీయాంతర్భేదవిశేషనాయికా విశేషము.

ప్రగల్భుఁడు. సం. విణ. (అ. అ. అ.) ప్రతిభగలవాఁడు.

ప్రగాఢము. సం. క్రి. విణ. అ. న. పెల్లు. విణ. 1. అధికము. 2. దృఢము.

ప్రగుణము. సం. విణ. (అ. అ. అ.) ఋజువు, సరియైనది.

ప్రగ్గ. వై. వి. ప్రెగ్గడయొక్కరూపాంతరము.

ప్రగ్గము. వై. వి. పగ్గమునకు మొదటిరూపము. (ప్రాచీ.) "ఉ. ఎక్కుడుమూలిమున్, ప్రగ్గము సందఁగాఁదరుము తండఁపరసవ్వరవింద గోష్ఠికిన్, పెగ్గలమూడుదేట్లు మరువింటికిఁబూనెగుణద్వయశ్రీన్ మున్." అము. ౫, అ. (ఈపద్యము ముందుభాగము గడకడ నున్నది.)

ప్రగ్రహము. సం. వి. అ. పుం. 1. చెఱ; 2. చెఱఁబడ్డది. 3. త్రాసుకూనికోలమొదలైనవానిత్రాడు; 4. పగ్గము; 5. గుఱ్ఱము లోనగువానికిఁగట్టుపగ్గము; 6. బంగారు; 7. నియమము 8. భుజము; 9. హరిద్రుతకి.

ప్రగ్రాహము. సం. వి. అ. పుం. 1. త్రాసుకూనికోల మొద లైనవానిత్రాడు; 2. గుఱ్ఱములోనగువానికిఁగట్టుపగ్గము.

ప్రగ్రీవము. సం. వి. అ. పుం, న. 1. కలకము; 2. ఓలగు దిండు; 3. మెద; 4. ప్రాసాదమునందలికిటికీ.

ప్రఘణము. సం. వి. అ. పుం. 1. తలవాకిటిప్రక్కనుండెడు చిన్నగది; 2. ఇనుపగదియ; 3. రాగిబిందె.

ప్రఘాణము. సం. వి. అ. పుం. తలవాకిటి ప్రక్కనుండెడు చిన్నగది.

ప్రఘారము. సం. వి. అ. పుం. జలాదిధార.

ప్రఘూర్ణము. సం విణ. (అ. అ. అ.) మిక్కిలితిరుగుడు గలది

ప్రచండము. సం. వి. అ పుం. తెల్లగన్నేరు. విణ. 1. చేర రానిది; 2. వాఁడిమిగలది; 3. సాధ్యముగానిది.

ప్రచక్రము. సం. వి. అ. న. ప్రయాణమైన సేన.

ప్రచయము. సం. వి. అ. పుం. 1. సమూహము; 2. అనుదాత్త స్వరవిశేషము

ప్రచలాయితుఁడు. సం. విణ. (అ. అ. అ.) కునికిపాటుగల వాఁడు; ఘూర్ణితుఁడు.

ప్రచారము. సం. వి. అ పుం. 1. సంచారము; 2. కులా చారము; 3. వ్యవహారము; 4. ప్రవేశనిర్గమమార్గము.

ప్రచురము. సం విణ. (అ. అ. అ) అధికము, మిక్కుటము.

ప్రచేతసుఁడు. సం. వి. స. పుం. 1 వరుణుఁడు; 2. ఒక ముని. విణ. గొప్పమనస్సుగలవాఁడు. (రూ. ప్రచేతుఁడు.)

ప్రచోదనము. సం. వి. అ. న. ప్రేరేపించుట.

ప్రచోదని. సం. వి. ఈ స్త్రీ. 1. వాఁకుడుకాయ; 2. సంగడితెడ్డు.

ప్రచోదితము. సం. విణ (అ. అ అ.) ప్రేరేపింపఁబడినది.

ప్రచ్ఛర్దిక. సం. వి. అ. స్త్రీ. వమనము, వాంతి.

ప్రచ్ఛదపటము. సం. వి. అ. పుం. 1. గలుసెన; 2. చలి చెడువస్త్రము.

ప్రచ్ఛదము. సం. వి. అ. పుం. కప్పడు, ఆచ్ఛాదనము.

ప్రచ్ఛన్నము. సం. వి. అ. న. లోవాకిలి. విణ. కప్పఁబడినది.

ప్రచ్ఛాదనము. సం. వి. అ. న. 1. ఉత్తరీయము; 2. ఆచ్ఛా దనము.

ప్రచ్ఛాదించు. సం. స. క్రి. కప్పు, ఆచ్ఛాదించు.

ప్రచ్ఛాదితము. సం. విణ (అ. అ. అ.) కప్పఁబడినది.

ప్రజ. సం. వి. అ. స్త్రీ. 1. సంతతి; 2. జనము.

ప్రజనము. సం. వి. అ. పుం. 1. ఆవు ఎనుములోనగువాని పొలి పోలు; 2. పోలు.

ప్రజవి. సం. విణ. (న. ఈ. న.) వడిగలవాఁడు, తరస్వి.

ప్రజాత. సం. వి. అ. స్త్రీ. బాలెంతరాలు, ప్రసూత.

ప్రజాపతి. సం. వి. ఇ. పుం. 1. బ్రహ్మ; 2. ఒక బ్రహ్మ. (చూ. బ్రహ్మ)

ప్రజావతి. సం. వి. ఈ. స్త్రీ. తోఁబుట్టినవానిపెండ్లాము. అన్న పెండ్లాము. (అనిఘంటుము.)

ప్రజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1. బుద్ధి; 2. బ. సామర్థ్యమునుబట్టి పెడుమాటలు. (ఊరక ప్రజ్ఞలేలపలెక్కెదు.)

ప్రజ్ఞానము. సం. వి. అ. న. 1. బుద్ధి; 2. గుఱుతు.

ప్రజ్ఞాపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. పుస్తకమునందు గుఱుతుగవేసిన కాగితము

ప్రజ్ఞుఁడు. సం. వి. అ. పుం. పండితుఁడు. విణ. దొడ్డికాళ్ల వాఁడు.

ప్రజ్ఞువు. సం. విణ. (ఉ) దొడ్డికాళ్లవాఁడు.

ప్రజ్వలనము. సం. వి. అ. న. 1. మండుట; 2. ప్రకాశించుట.

ప్రజ్వలించు. సం. అ. క్రి. 1. మండు; 2. ప్రకాశించు.

ప్రజ్వలితము. సం. విణ. (అ. ఆ. అ) 1 మండినది, 2. ప్రకాశించినది.

ప్రడీనము. సం. వి. అ. న. మొదటియెగురు.

ప్రణతి. సం. వి. ఇ. స్త్రీ. 1. నమ్రత; 2 నమస్కారము.

ప్రణతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి వంగిన వాఁడు; 2. నమస్కరించినవాఁడు; 3. శిక్షింపఁబడినవాఁడు.

ప్రణమిల్లు. సం. అ. క్రి. ప్రణామముచేయు, నమస్కరించు.

ప్రణయకోపము. సం. వి. అ పుం. ప్రేమముయొక్క కటీ ప్రచారమువలన కారణములేకయే నాయికానాయకులకుఁ గలిగెడు కోపము, పొలయలుక.

ప్రణయము. సం. వి. అ. పుం. 1. ప్రేమము; 2. ప్రార్థన; 3. వినయము; 4. విశ్వాసము, 5. పరిచయము

ప్రణయించు. సం. స. క్రి. జ్వలింపఁజేయు "చ. హిమకరుఁ డప్పుడొప్పెఁ బ్రణయించుచు మావృతిపద్మగర్భషట్పదము క్రియ." కళా.

ప్రణయిని. సం. వి. ఈ. స్త్రీ. ప్రియురాలు. విణ. ప్రేమగల ఆఁడుది.

ప్రణవము. సం. వి. అ. పుం. ఓంకారము.

ప్రణాదము. సం. వి. అ. పుం. 1. అనురాగమువలనఁ బుట్టిన ధ్వని; 2. గట్టి మ్రోఁత; 3. చెవుడు.

ప్రణామము. సం. వి. అ. పుం. నమస్కారము, ప్రణతి.

ప్రణాళి. సం. వి. ఈ. స్త్రీ. 1. నీళ్లుపోవుదారి; 2. నీళ్లుపోవుటకు భూమిలో పాఁతిన క్రోవి. (రూ. ప్రణాళిక, ఆ. స్త్రీ. ప్రణాళము. అ. పుం.)

ప్రణిధి. సం. వి. ఇ. పుం. 1. వేగులవాఁడు; 2. ప్రార్థన.

ప్రణిపత్తి. సం. వి. ఇ. స్త్రీ. ప్రణిపాతము.

ప్రణిపాతము. సం. వి. అ. పుం. (రూ.) అభివాదనము, వీటి కోళ్లు.

ప్రణిహితము. సం. విణ (అ. ఆ. అ.) 1. ఒప్పగింపఁబడినది; 2. ఉంచఁబడినది; 3. పొందఁబడినది.

ప్రణీత. సం. వి. ఆ. స్త్రీ. యజ్ఞపాత్రవిశేషము. అ. పుం. మంత్రముచేత సంస్కరింపఁబడిన అగ్ని. విణ. 1. చేయఁబడినది; 2. చొప్పింపఁబడినది; 3. త్రోయఁబడినది; 4. నీళ్లుపోసి వంపఁబడినది.

ప్రణుతము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి పొగడఁబడినది.

ప్రణుతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి పొగడిక.

ప్రణుతించు. సం. స. క్రి. మిక్కిలి పొగడు.

ప్రణేయము. సం. విణ. (అ. ఆ. అ) మందుమాటలచేత లోఁబడినది, వశ్యము.

ప్రతతి. సం. వి. ఇ. స్త్రీ. 1. తీఁగ; 2. విరివి.

ప్రతనము. సం. విణ. (అ. ఆ. అ.) పురాతనము, ప్రాఁత.

ప్రతలము. సం. వి. అ. న. పాతాళవిశేషము. పుం. (రూ.) చేప్పట.

ప్రతాపము. సం. వి. అ. పుం. 1. కోశబలములవలనఁ గలిగిన తేజము; 2. వేఁడిమి.

ప్రతాపసము. సం. వి. అ. పుం. తెల్లజిల్లేడు.

ప్రతాపించు. సం. అ. క్రి. ప్రతాపముచూపు. "శిఖితో నెక్కటి కయ్యమునం దొడరి మెచ్చించెం బ్రతాపించి." జై. ౫, అ.

ప్రతారకుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) మోసపుచ్చువాఁడు.

ప్రతారణము. సం. వి. అ. న. మోసపుచ్చుట.

ప్రతారించు. సం. స. క్రి. మోసపుచ్చు.

ప్రతారితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మోసపుచ్చఁబడిన వాఁడు.

ప్రతి. సం. అవ్య. 1. సమానము; "ఎవ్వరునీ ప్రతిలేరిభువనత్రయంబున." పారి. ౩, ౧౦, అ.—2. మాఱు. "వీనుకి ప్రతిగ నర్పనచేసెదఁగానికాంభవి." జై. ౭, అ. (సదాద్యవ్యయములవలె దీనికి ప్రయోగమని యెఱుంగునది.)

ప్రతికర్మము. సం. వి. న్. న. వస్త్రాద్యలంకరణము, కైసేఁత.

ప్రతికారము. సం. వి. అ. పుం. మాఱుచేఁత.

ప్రతికూలము. సం. విణ. (అ. ఆ. అ.) అనుకూలముకానిది.

ప్రతికృతము. సం. విణ. (అ. ఆ. అ.) మాఱుచేయఁబడినది.

ప్రతికృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రతిమ; 2. మాఱురూపు; 3. మాఱుచేఁత.

ప్రతికృష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆచారాదిహీనత్వముచేత నిందింపఁబడినవాఁడు.

ప్రతిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రతికారము; 2. మందు.

ప్రతిక్షిప్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆక్షేపింపఁబడినవాఁడు; 2. అడ్డగింపఁబడినవాఁడు; 3. పంపఁబడినవాఁడు.

ప్రతిగృహీత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) దానము పుచ్చుకొను వాఁడు.

ప్రతిగ్రహీతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దానము పుచ్చుకొన్నవాఁడు.

ప్రతిగ్రహము. సం. వి. అ. పుం. 1. పుచ్చుకొనుట; 2. దానము పుచ్చుకొనుట; 3. దానద్రవ్యము; 4. సేనకు వెనుకటి బలము; 5. తమ్మపడిగము; 6. గ్రహభేదము.

ప్రతిగ్రహించు. సం. స. క్రి. దానముపుచ్చుకొను.

ప్రతిగ్రాహము. సం. వి. అ. పుం. పతద్గ్రహము, తమ్మపడిగము.

ప్రతిగ్రాహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పుచ్చుకొనఁదగినది.

ప్రతిఘటనము. సం. వి. అ. న మాఱొడ్డుట.

ప్రతిఘటించు. సం. అ. క్రి. మాఱొడ్డు.

ప్రతిఘము. సం. వి. అ. పుం. 1. కోపము; 2. మాఱుదెబ్బ; 3. ఎదిరింపుకొనుట; 4. మూర్ఛ.

ప్రతిఘాతము. సం. వి. అ. పుం. 1. మాఱుదెబ్బ; 2. ఎదిరింపుకొనుట.

ప్రతిఘాతనము. సం. వి. అ. న. చంపుట, వధము.

ప్రతిఘాతి. సం. విణ. (న్. ఈ. న్.) ఎదిరింపుకొనువాఁడు.

ప్రతిచ్ఛాయ. సం. వి. ఆ. స్త్రీ. ప్రతిమానము, ప్రతిమ.

ప్రతిజాగరము. సం. వి. అ. పుం. ఎచ్చరిక, కాచుట. (అని కొందఱు.)

ప్రతిజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఇదేనొకపనిని తప్పకచేసెదనని దృఢముగా చెప్పుట, 2. అంగీకారము.

ప్రతిజ్ఞాతము. సం. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది, ఇయ్యకొనఁబడినది.

ప్రతిజ్ఞాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రతిజ్ఞచేయఁదగినది; 2. అంగీకరింపఁదగినది.

ప్రతిజ్ఞానము. సం. వి. అ. న. అంగీకారము.

ప్రతిజ్ఞేయము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రతిజ్ఞచేయఁదగినది; 2. అంగీకరింపఁదగినది.

ప్రతిదానము. సం. వి. అ. న. 1. వస్తుపరిమార్పు; 2. దాఁచ నిచ్చినదానిని మరలనిచ్చుట.

ప్రతిదారణము. సం. వి. అ. న. యుద్ధము, పోరు.

ప్రతిదినము. సం. వి. అ. న. దినదినము, ప్రత్యహము.

ప్రతిధ్వానము. సం. వి. అ. పుం. మాఱుమ్రోఁత.

ప్రతిన. వై. వి. పంతము, ప్రతిజ్ఞ. "క. ఈ ప్రతినయొట్టితెలుఁగున నప్రతిహతవృత్తినెగడునటితెలుఁగులో, కప్రభువలీవచేయుమ, తిప్రకటపరాక్రమప్రదీప్తుఁడనగుదుఁగా." భార. ద్రో. ౨, ఆ.

ప్రతినిధి. సం. వి. ఇ. పుం. 1. ప్రతిమ, 2. మాఱు.

ప్రతినివిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) పట్టుపట్టఁబడినది.

ప్రతినివేశము. సం. వి. అ. పుం. అక్కఱ, పట్టు.

ప్రతిపక్షుఁడు. సం. వి. అ. పుం. 1. శత్రువు, 2. ప్రతివాది.

ప్రతిపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. గౌరవము, 2. తెలివి; 3. నేర్పు. 4. ప్రవేశము; 5. ప్రాప్తి, 6. పదప్రాప్తి.

ప్రతిపత్తు. సం. వి. ద్. స్త్రీ. 1. పాడ్యమి; 2. బుద్ధి.

ప్రతిపన్నము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అంగీకరింపఁబడినది, 2. తెలియఁబడినది.

ప్రతిపాదకము. సం. విణ. (అ. ఈ. అ.) 1. ఇచ్చునది, 2. కలిగించునది, 3. తెలుపునది; 4. నిరూపించునది.

ప్రతిపాదనము. సం. వి. అ. న. 1. ఇచ్చుట; 2. కలిగించుట; 3. తెలుపుట; 4. నిరూపించుట.

ప్రతిపాదించు. సం. స. క్రి. 1. కలిగించు; 2. తెలుపు; 3. నిరూపించు.

ప్రతిపాదితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిపాదింపఁబడినది

ప్రతిపాద్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిపాదింపఁదగినది

ప్రతిపాలకుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) రక్షకుఁడు.

ప్రతిపాలనము. సం. వి. అ. న. రక్షణము.

ప్రతిపాలించు. సం. స. క్రి. రక్షించు.

ప్రతిఫలనము. సం. వి. అ. న. మాఱురూపముతోఁచుట.

ప్రతిఫలించు. సం. అ. క్రి. మాఱురూపముతోఁచు.

ప్రతిఫలితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిఫలించినది.

ప్రతిబంధకము. సం. విణ. (అ. ఈ. అ.) అడ్డగించునది, ప్రతిరోధకము.

ప్రతిబంధము. సం. వి. అ. పుం. అడగింత.

ప్రతిబంధించు. సం. స. క్రి. అడ్డగించు.

ప్రతిబద్ధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినవాఁడు, 2. మనసుచెడినవాఁడు.

ప్రతిబింబము. సం. వి. అ. న. 1. ప్రతిఫలనము; 2. ప్రతిమ.

ప్రతిబింబించు. సం. అ. క్రి. ప్రతిఫలించు.

ప్రతిబింబితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిఫలితము.

ప్రతిభ. సం. వి. ఆ. స్త్రీ. అప్పటప్పటికి వికసించెడుబుద్ధి.

ప్రతిభటుఁడు. సం. వి. అ. పుం. పగవాఁడు, శత్రువు.

ప్రతిభయము. సం. వి. అ. న. భయానకరసము. విణ. భయానకరసముగలది.

ప్రతిభువు. సం. వి. ఊ. పుం. పూఁటకాఁపు.

ప్రతిమ. సం. వి. ఆ. స్త్రీ. 1. శిలాదినిర్మితవిష్ణ్వాదిమూర్తి; 2. ఏనుఁగువాహిత్థముక్రిందికొమ్ములనడిమిచోటు; 3. పోలిక.

ప్రతిమానము. సం. వి. అ. న. 1. శిలాదినిర్మితవిష్ణ్వాదిమూర్తి, 2. ఏనుఁగువాహిత్థముక్రిందికొమ్ములనడిమిచోటు, 3. తడకట్టెడి ఒడ్డిక (చూ. ఒడ్డిక.)

ప్రతిమాల. సం. వి. ఆ. స్త్రీ. అంతాదిగ్రంథము.

ప్రతిముక్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కట్టఁబడినది, (వస్త్రము) 2. తొడగఁబడినది. (కవచము.)

ప్రతిముఖము. సం. వి. అ. న. ఒకనాటకసంధి. (చూ. సంధి.)

ప్రతియత్నము. సం. వి. అ. పుం. 1. ఇచ్ఛ; 2. అనుకూల్యము; 3. ప్రతీకారము, 4. సంస్కారము.

ప్రతియాతన. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రతిమ; 2. తుల్యయాతన.

ప్రతియోగము. సం. వి. అ. పుం. విరోధము. పగ.

ప్రతియోగి. సం. విణ. (న్. ఈ. న్.) పగవాఁడు.

ప్రతిరోధము. సం. వి. అ. పుం. 1. ఎదిరించుట, 2. దొంగతనము.

ప్రతిరోధి. సం. వి. న్. పుం. 1. ఎదిరించువాఁడు; 2. దొంగ.

ప్రతిలోమము. సం. విణ. (అ. ఆ. అ.) అవరోహణక్రమము కలదు.

ప్రతివసథము. సం. వి. అ. పుం. గ్రామము, ఊరు.

ప్రతివసించు. సం. అ. క్రి. వసించు, ఉండు.

ప్రతివాక్యము. సం. వి. అ. న. మాఱుమాట.

ప్రతివాది. సం. విణ. (న్. ఈ. న్.) వాదికి ప్రతిపక్షమువాఁడు.

ప్రతివాదించు. సం. అ. క్రి. వాదికి ప్రతిపక్షముగామాటాడు.

ప్రతివాసి. సం. విణ. (ఇ. ఈ. ఇ.) ఇరుగుపొరుగులనుండు వాఁడు.

ప్రతివిధానము. సం. వి. అ. న. మాఱుసేఁత.

ప్రతివిష. సం. వి. అ. స్త్రీ. అతివసకి.

ప్రతివేశము. సం. వి. అ. పుం. ఇరుగుపొరుగు ఇల్లు.

ప్రతిశాసనము. సం. వి. అ. న. పిలిచి పనిపంచుట.

ప్రతిశీర్షకము. సం. వి. అ న. కుదువ, అధి.

ప్రతిశ్యాయము. సం. వి. అ. పుం. పడిసెము.

ప్రతిశ్రయము. సం. వి. అ. పుం. 1. గృహము, 2. ప్రాపు 3. సభ; 4. సత్రము.

ప్రతిశ్రవము. సం. వి. అ పుం. అంగీకారము.

ప్రతిషిద్ధము. సం. విణ (అ. ఆ. అ.) నిషేధింపఁబడ్డది.

ప్రతిషేధకుఁడు. సం విణ. (అ. ఆ. అ.) నిషేధించేవాఁడు.

ప్రతిషేధము. సం. వి. అ. పుం. అడ్డగింత, నిషేధము.

ప్రతిషేధించు. సం స. క్రి. అడ్డగించు, నిషేధించు.

ప్రతిష్టంభము. సం వి. అ. పుం. అడ్డగింత.

ప్రతిష్టబ్ధము. సం. విణ (అ. ఆ. అ) అడ్డగింపఁబడినది.

ప్రతిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. 1. గౌరవము, 2. చోటు, 3. శాశ్వతముగ నిలుపుట; 4. నేల; 5. నాలుగవఛందస్సు. (చూ. ఛందస్సు.)

ప్రతిష్ఠించు. సం. స. క్రి. శాశ్వతముగ నిలుపు.

ప్రతిష్ఠితము. సం. విణ. (అ. ఆ. అ.) శాశ్వతముగ నిలుపఁబడినది.

ప్రతిసరము. సం. వి. అ. పుం, న. 1. ఏనుఁగుకుంభముల క్రిందిచోటు; 2. చేతఁగట్టుకొనుతోరము; 3. భూషణము. పుం 1. కడియము; 2. పూదండ; 3. మంత్రవిశేషము; 4. సేన వెనుకటిదిక్కు; 5. వ్రణశుద్ధి విణ. నియోగింపఁదగినది.

ప్రతిసర్గము. సం. వి. అ. పుం. మన్వాదిసృష్టి. (పురాణలక్షణములలోనొకటి. చూ. లక్షణము.)

ప్రతిసీర. సం. వి. ఆ. స్త్రీ. తెరచీర, యవనిక.

ప్రతిస్పర్ధ. సం. వి. ఆ. స్త్రీ. స్పర్ధ, పోటి.

ప్రతిస్పర్ధించు. సం. అ. క్రి స్పర్ధచేయు, పోటిచేయు. "వ. వింధ్యంబనుమహీధరంబువిబుధశైలంబుతోఁ బ్రతిస్పర్ధించి." కాశీ. ౨, ఆ.

ప్రతిహతి. సం. వి. ఇ. స్త్రీ. విఘాతము, అడ్డగింత.

ప్రతిహతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినవాఁడు; 2. మనసుచెడినవాఁడు.

ప్రతిహారకుఁడు. సం. వి. అ. పుం. గారడివిద్యయందు నేర్పరియైనవాఁడు.

ప్రతిహారి. సం. వి. న. పుం. వాకిటికావలివాఁడు.

ప్రతిహారుఁడు. సం. వి. అ. పుం.——పై.——

ప్రతిహాసము. సం. వి. అ. పుం. గన్నేరుకి.

ప్రతీకము. సం. వి. అ. పుం. అవయవము. విణ. 1. ప్రతికూలము; 2. అనుకూలము.

ప్రతీకారము. సం. వి. అ. పుం. 1. ప్రత్యపకారము; 2. చికిత్స.

ప్రతీకాశము. సం. విణ. (అ. ఆ. అ.) (ఉత్తరపదము) తుల్యము.

ప్రతీక్షణము. సం వి. అ. న. (ప్రత్యాశతో) ఎదురుచూచుట.

ప్రతీక్షించు. సం. అ. క్రి. (ప్రత్యాశతో) ఎదురుచూచు.

ప్రతీక్ష్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పూజ్యుఁడు.

ప్రతీచి. సం. వి. ఈ. స్త్రీ. పశ్చిమదిక్కు, పడమర.

ప్రతీచీనము. సం. విణ. (అ. ఆ. అ) పశ్చిమదిక్కునందు పుట్టినది.

ప్రతీతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రసిద్ధికెక్కినది; 2. ఎఱుఁగఁబడినది; 3. ఆదరింపఁబడినది; 4. సంతోషము నొందినది.

ప్రతీతి. సం. వి. ఇ. స్త్రీ. 1 ప్రసిద్ధి; 2. ఎఱుక, 3. ఆదరము; 4. సంతోషము.

ప్రతీపదర్శిని. సం. వి ఈ స్త్రీ. ఆఁడుది, అంగన.

ప్రతీపము. సం. వి. అ. న. ఒక అర్థాలంకారము. (చూ. అలంకారము.) విణ. ప్రతికూలము.

ప్రతీపుఁడు. సం. వి. అ. పుం. 1 పగవాఁడు; 2. చంద్రవంశజుఁడైన ఒకానొకరాజు.

ప్రతీరము. సం. వి. అ. న. (నద్యాది) తీరము, గట్టు.

ప్రతీవాపము. సం. వి. అ. పుం. 1. ఉపద్రవము; 2. నిషేధించుట; 3. రాలిసలోహపుపొడినిగాఁచి దాఁగఁగొట్టుట.

ప్రతీహారము. సం. వి. అ. పుం. 1. ద్వారము; 2. పూర్వము నేను వీనికి మేలుచేసితినిగాన నిప్పుడు వీఁడు నాకు మేలుచేయునని యెంచి చేయునట్టిసంధి.

ప్రతీహారి. సం. వి. ఈ. స్త్రీ. ద్వారపాలకురాలు. న. పుం. ద్వారపాలకుఁడు.

ప్రతీహారుఁడు. సం. వి అ. పుం. ప్రతిహారుఁడు.

ప్రతున్నము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి వ్యథపెట్టఁబడినది.

ప్రతోదము. సం. వి. అ. పుం. గుఱ్ఱములోనగువానిఁ గొట్టెడు మునికోల.

ప్రతోళి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. పెద్దవీధి, రథ్య.

ప్రత్తి. దే. వి. విత్తులతోనుండుదూది, కార్పాసము. (పత్తి కి మొదటి రూపము. దీని భేదములు. ఎఱ్ఱప్రత్తి, జడప్రత్తి, ఫుల్లప్రత్తి, పైఁడిప్రత్తి.)

ప్రత్నము. సం విణ. (అ. ఆ. అ.) పురాతనము.

ప్రత్యంతపర్వతము. సం. వి. అ. పుం. పెద్దకొండచేరువనుండు చిన్నకొండ, గుట్ట.

ప్రత్యక్శ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఎలుకచెవిచెట్టు; 2. దంతిచెట్టు.

ప్రత్యక్పర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరేణి.

ప్రత్యక్పుష్పి. సం. వి. ఈ. స్త్రీ. ——పై.

ప్రత్యక్షము. సం. విణ. (అ. అ. అ.) చక్షురాదీంద్రియగోచరమైనది, ఐంద్రియకము.

ప్రత్యక్షవాది. సం. వి. న్. పుం. జైనుఁడు, బౌద్ధుఁడు.

ప్రత్యగ్రము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నూతనము; 2. పరిశుద్ధము.

ప్రత్యనీకము. సం. వి. అ. న. ఒక అర్థాలంకారము. (చూ. అలంకారము.)

ప్రత్యనీకుఁడు. సం. వి. అ. పుం శత్రువు, పగవాఁడు.

ప్రత్యయము. సం. వి. అ. పుం. 1. సుప్తిఙాది, 2. విశ్వాసము; 3. ప్రసిద్ధి; 4 జ్ఞానము; 5. ఆచారము; 6. శపథము; 7. అవకాశము; 8. వశము; 9. హేతువు.

ప్రత్యయితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నమ్మఁబడినవాఁడు, ఆప్తుఁడు.

ప్రత్యర్థి. సం. వి. న్. పుం. 1. శత్రువు; 2. ప్రతివాది

ప్రత్యవసానము. సం. వి. అ. న. భోజనము, కుడుపు.

ప్రత్యవసితము. సం. విణ. (అ. ఆ. అ.) భుజింపఁబడినది, కుడువఁబడినది.

ప్రత్యవాయము. సం. వి. అ. పుం. 1. పాపము; 2. దుర్దృష్టము.

ప్రత్యహము. సం అవ్య. దినదినము, ప్రతిదినము.

ప్రత్యాకారము. సం. వి. అ. పుం. ఖడ్గాదులయొఱ.

ప్రత్యాఖ్యాతము. సం. విణ. (అ. ఆ. అ.) కూడదని నిరాకరింపఁబడినది.

ప్రత్యాఖ్యానము. సం. వి. అ. న. కూడదని నిరాకరించుట.

ప్రత్యాదిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) (చూ.) ప్రత్యాఖ్యాతము.

ప్రత్యాదేశము. సం. వి. అ. పుం. ప్రత్యాఖ్యానము.

ప్రత్యాబ్దికము. సం వి. అ. న. ప్రతి సంవత్సరముచేసెడు శ్రాద్ధము

ప్రత్యాలీఢము. సం. వి. అ. న. విలుకాఁడు ఎడమకాలు ముందటికిచాఁచినిలుచుట (చూ. స్థానము.)

ప్రత్యాశ. సం. వి. ఆ. స్త్రీ. కలుగుననెడి ఆశ, అడియాస.

ప్రత్యాసత్తి. సం. వి ఇ. స్త్రీ. సంగతి, చేరిక.

ప్రత్యాసన్నము. సం. విణ. (అ. ఆ. అ.) సంగతము, చేరికయైనది.

ప్రత్యాసారము. సం. వి. అ. పుం. వ్యూహము వెనుకనుండు మఱియొక వ్యూహము.

ప్రత్యాహారము. సం వి. అ. పుం. 1. విషయములవలన నింద్రియముల మరలించుట; (ఇది యోగాంగములలో నొకటి.) 2. (వ్యాకరణమున) వర్ణసంగ్రహము.

ప్రత్యుత్క్రమము. సం. వి. అ. పుం. ప్రయోగము. యుద్ధముకొఱకైన భటులయుద్యమము. (అనికొండఱు.)

ప్రత్యుత్తరము. సం. వి. అ. న. మాఱుత్తరము.

ప్రత్యుత్థానము. సం. వి. అ. న. (చూ.) అభ్యుత్థానము.

ప్రత్యుద్గతుఁడు. సం విణ. (అ. అ. అ.) ఎదురుకొని పిలిచినవాఁడు.

ప్రత్యుద్గమము. సం. వి. అ. పుం. ప్రత్యుత్థానము.

ప్రత్యుద్గమించు. సం. అ. క్రి. ఎదురుకొనిపోవు. "వ. అర్జునశిబిరంబు కొన్నిరాజులు ప్రత్యుద్గమించి." భా. ౨, అ.

ప్రత్యుషము. సం. వి. స్. న. అ. పుం. ప్రత్యూషము.

ప్రత్యూషము. సం. వి. అ. పుం, న. (చూ.) ప్రభాతము. పుం. డు. ఒకవసువు.

ప్రత్యూహము. సం. వి. అ. పుం. విఘ్నము, చెఱుపు.

ప్రత్యేకము సం. వి. అ. న. వేఱువేఱు.

ప్రత్యేకించు. సం. అ. క్రి. ప్రత్యేకమగు, వేఱువేఱగు.

ప్రథ. సం. వి. ఆ. స్త్రీ. ప్రఖ్యాతి, పేరు.

ప్రథమము. సం. విణ. (అ.ఆ.అ.) 1. మొదటిది, 2. ముఖ్యము.

ప్రథితి. సం. వి. ఇ. స్త్రీ. ప్రఖ్యాతి, ప్రథ.

ప్రథితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రఖ్యాతిఁబొందినవాఁడు, ప్రసిద్ధుఁడు.

ప్రథిమ. సం. వి. న్. పుం. విరివి. (రూ.) ప్రథిమము.

ప్రదక్షిణము. సం. వి. అ. న. ప్రదక్షిణించుట.

ప్రదక్షిణించు. సం. అ. క్రి. దేవతాదులనుద్దేశించి కుడికిదిరిగి వచ్చు, వలగొను.

ప్రదరము. సం. వి. అ. పుం. 1 బాణము; 2. చీలుట, 3. విఱుచుట; 4. ఆఁడుదానికిఁగలుగు రక్తప్రదరరోగము.

ప్రదర్శకుఁడు. సం. విణ. (అ ఆ. అ.) విశదపఱచి చూపువాఁడు.

ప్రదర్శనము సం వి. అ న. విశదపఱచి చూపుట.

ప్రదర్శితము. సం. విణ. (అ. ఆ. అ.) విశదపఱచిచూపఁబడినది.

ప్రదానము. సం. వి అ. న. ప్రకృష్టదానము, గొప్పయీవి.

ప్రదీపనము. సం. వి. అ. పుం అంజనాద్రియందుఁబుట్టిన రక్తవర్ణముగల విషభేదము.

ప్రదీపము. సం. వి. అ. పుం. దీపము, దివ్వె.

ప్రదేశనము. సం. వి. అ న. కానుక, ఉపాయనము.

ప్రదేశము. సం. వి. అ. పుం. 1. చోటు; 2. దేశము; 3. (చూ.) జొట్టిలి; 4. బెత్తిలి.

ప్రదేశిని. సం. వి. ఈ. స్త్రీ జొట్టనవ్రేలు, తర్జని.

ప్రదోషము. సం. వి. అ. పుం. 1. మునిమాపు; 2. మిక్కిలి దోషము.

ప్రద్యుమ్నుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.

ప్రద్యోతనుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

ప్రద్రావము. సం. వి. అ. పుం. యుద్ధమువలనఁబాఱుట, ఓడుట (రూ.) ప్రద్రవము.

ప్రధనము. సం. వి. అ. న. 1. యుద్ధము; 2. చీల్చుట.

ప్రధానము. సం. వి. అ. న. 1. పరమాత్మ; 2. ప్రకృతి; 3. బుద్ధి; 4. వి. ముఖ్యము.

ప్రధానుఁడు. సం. వి. అ. న. 1. కార్యసహాయుఁడు; 2. ముఖ్యమాధికారి; 3. వి. ముఖ్యుఁడు.

ప్రధారణము. సం. వి. అ. న. భలమపేక్షించియిచ్చుట.

ప్రధావించు. సం. అ. క్రి. పరుగెత్తు, పాఱు.

ప్రధి. సం. వి. ఇ. పుం. బండికంటికడకమ్మి, నేమి.

ప్రధ్వంసము. సం. వి. అ. పుం. నాశము, చేటు.

ప్రన్న. దే. విశే. మనోజ్ఞము.

ప్రన్నన. దే. వి. మనోజ్ఞత. (విశేషణముగుచో. "క. మున్నేరుమీఁద నందిన, ప్రన్ననిభసితంబునడఁచి క్రమవారికముల్, జెన్నెసఁగ మంచుమలకుం, చున్నాఁచికొని ప్రవహించుచునదివగిదిన్." పాండు. ౫, ఆ. చూ. అలకన.)

ప్రప. సం వి. అ. స్త్రీ. చలిపందిరి, పానీయశాలిక.

ప్రపంచము. సం. వి. అ. పుం. 1. భూలోకము; 2. సంసారము; 3. శబ్దవిస్తరము; 4. విరివి, 5. రచన; 6. వ్యత్యాసము, 7. మోసపుచ్చుట.

ప్రపంచించు. సం. స. క్రి. విరివిచేయు, విస్తరించు.

ప్రపంచితము. సం. విశే. (అ ఆ అ) విరివిచేయఁబడినది, విస్తరింపఁబడినది.

ప్రపత్తి. సం. వి. ఇ. స్త్రీ. భక్తివరులుచేయు శరణాగతి.

ప్రపదము. సం. వి. అ. న. 1. మునుంగాలు; 2. మీఁగాలు. "ప్రపదములుదులులు." కవి. ౧, ఆ.

ప్రపన్నుడు. సం. విశే. (అ. ఆ. అ.) ప్రపత్తిచేసినవాఁడు.

ప్రపాతము. సం. వి. అ. పుం. 1. కొండచఱియ; 2. జనికిపాటు.

ప్రపితామహి. సం. వి. ఈ. స్త్రీ. ప్రపితామహునిభార్య.

ప్రపితామహుఁడు. సం. వి. అ. పుం. 1. ముత్తాత; 2. బ్రహ్మ.

ప్రపున్నాటము. సం వి. అ. పుం. తగిరిసె. (చూ. ప్రపున్నటము.)

ప్రపౌండరీకము. సం. వి. అ. న. పుండరీకమనుగంధద్రవ్యము.

ప్రపౌత్రి. సం. వి. ఈ. స్త్రీ. పౌత్రునికూఁతురు, మునిమనుమరాలు.

ప్రపౌత్రుఁడు. సం. వి. అ. పుం. పౌత్రునికొడుకు, మునిమనుమఁడు.

ప్రప్రపితామహుఁడు. సం. వి. అ. పుం. ప్రపితామహునితండ్రి.

ప్రఫుల్లము. సం. విశే. (అ. ఆ. అ.) వికసించినది.

ప్రబంధము. సం. వి. అ. పుం. కావ్యము.

ప్రబర్హము. సం. విశే. (అ. ఆ. అ.) ముఖ్యము, మొదటిది.

ప్రబలము. సం. వి. అ. పుం. చిగురు. విశే. మిక్కిలి బలముగలది.

ప్రబలు. వై. అ. క్రి. 1. అతిశయిల్లు; "తే. కర్ణజానికీర్తిలోకవిఖ్యాతమగుచుఁ, బ్రబలుఁగాకనిదీవించి." వై. ౨, ఆ.— 2. వర్ధిల్లు. "సీ. గాలికూనలగర్వంబుసర్వంబు ప్రచ్ఛన్నతను లీలఁ బ్రబలెనసఁగ." పారి. పూ. ౬, ఆ.

ప్రబుద్ధము. సం. విశే. (అ. ఆ. అ.) (చూ.) ప్రఫుల్లము.

ప్రబుద్ధుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మేలుకొన్నవాఁడు.

ప్రబోధనము. సం. వి. అ. న. ఉత్తరు, అనుబోధము.

ప్రబోధము. సం. వి. అ. పుం. 1. మిక్కిలి తెలివి; 2. మేలుకొలు.

ప్రబోధించు. సం. స. క్రి. 1. చక్కఁగా తెలుపు; 2. మేలుకొలుపు.

ప్రబ్బ. దే. వి. ప్రబ్బలియొక్కరూపాంతరము.

ప్రబ్బలి. దే. వి. ప్రబ్బలిఁగ, వేతనము. "సీ. పొగడుల దంతి నిందగజకఁజేయరే ప్రబ్బలారసుమంగుదబ్బలార." రసి, ౬, ఆ.

ప్రబ్బికోలు. దే. వి. ప్రబ్బికానట. (చూ. ప్రబ్బు, పొగడికోలు.)

ప్రబ్బు. దే. అ. క్రి. 1. వ్యాపించు; "క. దంతురులరాగరసములు, పెంపోమన్మథతమంబుపెంపోయనఁగా, సొంపగుసంధ్యారాగము, రంపరయునలికువాలుఁ బ్రబ్బెఁబయిపయిన్." భో. ౪, ఆ. (చూ. కపట.) 2. వర్తిల్లు; "నివల్లంగములునెఱిజనించుఁ బ్రబ్బులేదగునంచుఁబలుకులతప్పగాదు." భాగ. ౧౦, స్కం, పూ.—3 అతిశయించు, "క. ప్రబ్బిఁభక్తినివారిపైఁ, గబ్బంబులు సెప్పికవులుకైవల్యశ్రీ, కబ్బుదురఁట." భాగ. ౧౦, స్కం. పూ —4. వర్ధిల్లు. "అధర్మంబంతకంతకుఁ బ్రబ్బ." భార. శాం. 3, అ. స. క్రి. 1. నిందించు, (చూ పొగడికోలు.) 2. కలయు, "సీ. మెఱఁగింపుణాతాళినిడుకొనివనమాలి లిబ్బిగుబ్బతఁ బ్రబ్బియుబ్బుచెల్ల." ఉ, రా. ౫, ఆ.—వి. నింద. "ఉ. అతిన్యకం పతనింతులఁజేసినట్టియా, పంకజసూతిపైనెఱయఁ బ్రబ్బిడివేగమ యగ్నిఁజొచ్చెదన్." కాశి. ౫, ఆ.

ప్రభ. సం. వి. అ. స్త్రీ. 1. వెలుఁగు; 2. కుబేరునిపట్టణము; 3. సూర్యునిభార్య; 4. దుర్గ.

ప్రభంజనుఁడు. సం. వి. అ. పుం. వాయువు. విశే. చక్కఁగా విరుచువాఁడు.

ప్రభవ. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.) ము. 1. పుట్టుక; 2. పుట్టుకకు కారణము; 3. తెలిసి మొదటి చోటు; 4. పరాక్రమము.

ప్రభవించు. సం. అ. క్రి. పుట్టు, కలుగు, జనించు.

ప్రభాకరుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు; 2. అగ్ని.

ప్రభాతము. సం. వి. అ. న. తెల్లవాఱుటకుముందు నాలుగుగడియలుగల కాలము, వేకువ. (ప్రభాతసంబంధమైనది ప్రాభాతికము.)

ప్రభావము. సం. వి. అ. పుం. 1. కోశబలములవలనఁ గలిగిన తేజము; 2. శక్తి.

ప్రభిన్నము. సం. వి. అ. పుం. మదముపట్టినయేనుఁగు విశే. మిక్కిలి భేదపడినది.

ప్రభువు. సం. వి. ఉ. పుం. విష్ణువు. విశే. 1. అధిపుఁడు; 2. సమర్థుఁడు.

ప్రభూతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. అధికము; 2. ఉన్నతము; 3. సంభూతము.

ప్రభృతి. సం. వి. ఇ. స్త్రీ. మొదలు. (మునిప్రభృతిజనంబులు.)

ప్రభ్రష్టకము. సం. వి. అ. న. సిగనువ్రేలెడుదండ.

ప్రమ. సం. వి. అ. స్త్రీ. యథార్థజ్ఞానము, ప్రమితి.

ప్రమత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రమాదపడిన వాఁడు; 2. మిక్కిలి మత్తుకొన్న వాఁడు.

ప్రమథనము. సం. వి. అ. న. చేంపుట, వధము.

ప్రమథాధిపతి. సం. వి. ఇ. పుం. శివుఁడు, ముక్కంటి.

ప్రమథితము. సం. వి. అ. న. నీళ్లుపోయక చిలికిన మజ్జిగ.

ప్రమథుఁడు. సం. వి. అ. పుం. శివభటుఁడు.

ప్రమద. సం. వి. ఆ. స్త్రీ. 1. యౌవనాదిమదముగల ఆఁడుది, 2. ఆఁడుది. అ. పుం. ము. సంతోషము విణ. మిక్కిలి మదము గలది.

ప్రమదావనము. సం. వి. అ. న. అంతఃపురస్త్రీలు విహరింపఁ దగిన యుద్యానవనము (చూ. ప్రమదవనము.)

ప్రమనుఁడు. సం. విణ. (స.) సంతోషముఁబొందిన మనస్సుగల వాఁడు.

ప్రమాణము. సం. వి. అ. న. 1. ప్రత్యక్షాదిజ్ఞానకారణము, 2. అంగుళీమానాదిమానము; 3. అంగుళిమానము; 4. సత్యము, 5. మేర, 6. శాస్త్రము; 7. వి. ఎఱుంగునది. (ప్రత్యక్షాదిప్రమాణములు. ౘా.— ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శాబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము. ఇందు మొదటనుండి నాలుగు తార్కికులమతమునందు ఆఱువేదాంతుల మతమునందు ఎనిమిది పౌరాణికులమతమునందు సక్రమముగా నెఱుంగునది.)

ప్రమాణీకరించే. సం. స. క్రి. సత్యముగానెంచే. "వ. తద్వాక్యంబులు ప్రమాణీకరించునది." కాశి. ౬, ఆ.

ప్రమాత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) ఎఱుఁగెడువాఁడు.

ప్రమాతామహి. సం. వి. ఈ. స్త్రీ. మాతామహునితండ్రిభార్య.

ప్రమాతామహుఁడు. సం వి అ. పుం. మాతామహునితండ్రి.

ప్రమాదము. సం. వి. అ. పుం. ఏమఱుపాటు.

ప్రమాది. సం. వి. న్. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.) విణ. ప్రమాదముగలవాఁడు.

ప్రమాదీచ. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)

ప్రమాపణము. సం. వి. అ. న. చంపుట, వధము.

ప్రమితి. సం. వి. ఇ. స్త్రీ. యథార్థజ్ఞానము, ప్రమ.

ప్రమిద. దే. వి. దీపమువెలిఁగించెడుపాత్రము, మల్లకము.

ప్రమీతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. యజ్ఞమునందు చంపఁబడినది; 2. చచ్చినది.

ప్రమీల. సం. వి. ఆ. స్త్రీ. కునికిపాటు, తంద్రి.

ప్రముఖము. సం. వి. అ. న. జరగుచున్నకాలము. పుం. పున్నాగము. విణ. ముఖ్యము.

ప్రముదితుఁడు. సం. విణ (అ. ఆ. అ) సంతోషించినవాఁడు, హృష్టుఁడు

ప్రమేయము. సం. విణ. (అ. ఆ. అ.) యథార్థముగా ఎఱుఁగఁ దగినది.

ప్రమోదము. సం. వి. అ. పుం. సంతోషము, సంతసము.

ప్రమోదించు. సం. అ. క్రి. సంతోషించే, సంతసించే.

ప్రమోదూత. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)

ప్రమ్మిద. దే. వి. ప్రమిదకు మొదటిరూపము. "ఉ. రెండవయోగి పుంగవుఁడుఁ బ్రేమసమాహ్వయమైన ప్రమ్మిదకా, నిండఁగభక్తియన్ చమురునించిహృదబ్జమువత్తిగాఁగను, దండతరప్రబోధనము దంచిత దీపమునర్వలోకసా, ధుండగుచక్రికిం బ్రియముతోడ సమర్పణ చేసె నయ్యెడన్." పర ౧, ఆ.

ప్రమ్ము. దే. స. క్రి. పరివేష్టించే.

ప్రయతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరిశుద్ధుఁడు.

ప్రయత్నము. సం. వి. అ. పుం. మిక్కిలి యత్నము.

ప్రయత్నించే. సం. అ. క్రి. మిక్కిలి యత్నించే.

ప్రయస్తము. సం. విణ. (అ. ఆ. అ.) నేయిసూనెలోనగువాని చేత పాకాళింపఁబడినది.

ప్రయాగము. సం. వి అ. పుం. 1. తీర్థవిశేషము; 2. ధాన్యవిశేషము; "సీ. అర్థిఁబ్రయాగంబులార్జింపనార్థింపఁగానోపమెట్లు గంగాజలంబులు." కల. ౧, ఆ.—3. యజ్ఞము; 4. గుఱ్ఱము. దు. ఇంద్రుఁడు

ప్రయాణము. సం. వి. అ. న. బయలుదేఱుట.

ప్రయాణించే. సం. అ. క్రి. ప్రయాణమగు. "బంగారువల్లికి యెక్కప్రయాణించునెడ." జై. ౭, ఆ.

ప్రయాతము. సం. విణ. (అ. ఆ. అ) ప్రయాణమైపోయినది, ప్రస్థితము.

ప్రయామము. సం. వి. అ. పుం. జయఘంటలోనగువానిగుండ ధాన్యాదులవెలను ప్రసిద్ధపఱచుట. వ్యవహారాదులయందు న్యూనాధిక్యములులేక కలిగినది కలిగినట్లు చెప్పుట. (అనికొందఱు.) మహార్ఘములైన ధాన్యాదులయందలి జనులయాదరాతిశయము. (అని కొందఱు.)

ప్రయాసపడు. మి. అ క్రి. (ప్రయాసము+పడు.) శ్రమపడు, పాటుపడు.

ప్రయాసము. సం. వి. అ. పుం శ్రమము, పాటు.

ప్రయుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రయోగింపఁబడినది, 2. మిక్కిలి కూడుకొన్నది.

ప్రయుతము. సం. వి. అ న. 1. దశలక్షసంఖ్య; 2. దశలక్ష సంఖ్యగలది.

ప్రయోక్త. సం. విణ (ఋ. ఈ. ఋ.) ప్రయోగించేవాఁడు.

ప్రయోగము. సం. వి. అ. పుం. 1. నడపుట; 2. మంత్రతంత్రాదులను నడపుట; 3. ప్రయత్నము; 4. కారకాదము; 5. కర్తృకర్మక్రియలకూడిక.

ప్రయోగించే. సం. అ. క్రి. 1. నడపు; 2. మంత్రతంత్రాదులను నడపు; 3. గ్రంథమునందు వాక్యము నుపయోగించే.

ప్రయోజకుఁడు. సం. విణ (అ. ఈ. అ.) 1. ప్రయోగించువాఁడు; 2. కార్యము నెఱవేర్చువాఁడు.

ప్రయోజనము. సం. వి. అ. న. 1. కార్యము; 2. హేతువు.

ప్రరోహము. సం. వి. అ. పుం. మొలక, అంకురము.

ప్రలంబఘ్నుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

ప్రలంబము. సం. వి. అ. పుం. 1. మిక్కిలి లంబనము; 2. హారవిశేషము; 3. స్తనము; 4. కొమ్మ; 5. గిలకతాడు; 6. తగరము. డు ఒక రక్కసుఁడు.

ప్రలంభము. సం. వి. అ. పుం. వంచనము.

ప్రలాపము. సం. వి. అ. పుం. (వెఱ్ఱివాఁడు, రోగపువారి) అర్థశూన్యమయినమాట, పలవరము.

ప్రలాపించు. సం. అ. క్రి. అర్థశూన్యములైనమాటలాడు, పలవరించు.

ప్రలోభనము. సం. వి. అ. న. మృగములను పట్టుటకు పెట్టు మచ్చు.

ప్రలోభము. సం. వి. అ. పుం. మిక్కిలి లోభము.

ప్రలోభించు. సం. స. క్రి. ఆసగొనఁజేయు. "వ. నీవ్రుగత్న మయుతమూరుకాంతులుగలకనకమృగంబనై దనిజానకిం బ్రలోభింపవలయు." భార. అర. ౬, అ.

ప్రల్లఁదనము. దే. వి. (ప్రల్లద+తనము.) ప్రల్లదము.

ప్రల్లదకాఁడు. దే. విశే. (ప్రల్లదము+కాఁడు.) ప్రల్లదుఁడు భల్లా. 3, అ.

ప్రల్లదము. దే. వి. 1. పారుష్యము, "సీ. వెలఁదిజూదంబు పానంబు వేఁటలు కుఁ, బ్రల్లదంబును దండంబు పరుసఁదనము, సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ము సేఁత, యనెడు సప్తవ్యసనములఁ జనదు తగుల." సం. "స్త్రియో క్షో మృగయా పానం వాక్పారుష్యంచ పంచమమ్, మహచ్చదండపారుష్య మర్థదూషణమేవచ." భార. ఉద్యో. ౨, అ.—2. దుర్భాషణము; "ఉ. ప్రల్లదమేదియుల్లో శిశుపాలుఁడు వజ్రపాతాద్రి కులుబ్ధుఁడై, త్రెళ్లిన." భార. సభా. ౨, అ. "క. గురుఁ దల్లి విదంద్రినిసో, దరునిన కారణము ప్రల్లదము వల్కినము, వ్యకరుశేతమాఱువణములు, ధరణీశుఁడుగొనుటనీతి దండువుపేరన్." విజ్ఞా. ప్రా, కాం. "ఉ. ప్రల్లదమాడిపెద్ద లకుబాధయొనర్చునతండ్రుఁతంద్రికిన్, దల్లికి మాఱుపల్కెడునతఁడును నాఁకొని వచ్చియుడ్లచే, సుల్ల మెలర్పమేయఁ జనుచున్న వృషంబు నదల్చునాతఁడున్, బ్రల్లెడునట్టిదుర్గతులఁ ద్రెళ్లుదునే నిటు రాకతక్కినన్." భోజ. ౬, అ.—3. దుష్కృత్యము. "ఆ. ఓరోరియం, కొందుఁ బోవవచ్చుఁ బందనిలుళ్ళు, మిట్టికడిమి సద్మియు ప్రల్లదంబులు, సేయఁదొడఁగితనుచుడాయుటయును." భార. అర. ౬, అ. "మత్తకోకి. ప్రల్లదంబున వేల్పులుద్ధతిఁ బాతిరాజనివాసముం, గొల్లవెట్టిసమస్తవిత్తముఁ గ్రూరతం గొనిపోవఁగా." భాగ. ౭, స్కం.

ప్రల్లదీఁడు. దే. విశే. (ప్రల్లదము+ఈఁడు.) ప్రల్లదుఁడు. "సీ. చిక్కని మానంబు చిక్కఁ బట్టదనన్నఁ దంత బాణుఁడు కడుఁ బ్రల్లదీఁడు." విక్ర. ౧, అ.

ప్రల్లదుఁడు. దే. విశే. దుష్టుఁడు. "ఉ. ప్రల్లదుఁడైన యొక్క కులపాంసను చేసిన దానఁ దక్కలం, బెల్లను దూషితంబగుటయేమి యపూర్వము." భార. ఆది. ౧, అ. "సీ. అతివదండవశీశిరావ పారకులను, సాధుహృదయప్రమోదనిషేధకులను, బరుల కుపతాప మొనరించు ప్రల్లదులను, కెండితపవాలుకలఁ ద్రెళ్ళెదరు చూడు." మార్క. ౨, అ.

ప్రల్లదురాలు. స్త్రీ. విశే. (ప్రల్లద+ఆలు.) దుష్టురాలు. "క. కో, పమునను రక్కసియుఁ గరము ప్రల్లదురాలై." నిర్వ. ౫, అ. (ఇక్కడ దుష్టురాలనఁగా దుర్భాషణములాడునదియని యర్థము.)

ప్రవక్త. సం. విశే. (ఋ. ఈ. ఋ.) చక్కఁగా మాటలాడువాఁడు.

ప్రవచనము. సం. వి. అ. న. 1. వేదము; 2. గొప్పమాట.

ప్రవచనీయము. సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా మాటాడఁదగినది.

ప్రవణము. సం. వి. అ. పుం. చతుష్పథము. విశే. వాలుపల్లము.

ప్రవణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1 ఆసక్తుఁడు; 2. నమ్రుఁడు; 3. సమర్థుఁడు.

ప్రవయుఁడు. సం. విశే. (స.) వృద్ధుఁడు, ముసలి.

ప్రవరము. సం. వి. అ. న. 1. పేరు; 2. కులము.

ప్రవరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) శ్రేష్ఠుఁడు, మేటి.

ప్రవర్గ్యము. సం. వి. అ. పుం. అగ్నిష్టోమాదియాగములకు అంగభూతమైన యాగవిశేషము.

ప్రవర్తకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) ప్రవర్తింపఁజేయువాఁడు, నడపువాఁడు.

ప్రవర్తనము. సం. వి. అ. న. ప్రవర్తిల్లుట, నడపు.

ప్రవర్తించు. సం. అ. క్రి. నడచు. (యా. ప్రవర్తిల్లు.)

ప్రవర్ధిల్లు. సం. అ. క్రి. మిక్కిలి వృద్ధిఁబొందు. (ప్రే. ప్రవర్ధించు.)

ప్రవల్హిక. సం. వి. ఆ. స్త్రీ. గూఢముగానుంచఁబడిన యర్థము గల కావ్యవిశేషము. "శ్లో. కశ్చను ష్ఠోసిమిషతి, కాచవేగేనవర్తతే, మత్స్య స్పృష్టోనిమిషతి, నదీవేగేనవర్తతే." ఇత్యాది.

ప్రవహణము. సం. వి. అ. న. 1. బాలకాదులక్రీడాశకటము; మనుష్యులుమోసెడువిమానము. (అనికొందఱు.) 2. యానపాత్రము.

ప్రవహము. సం. వి. అ. పుం. 1. బహిర్గమనము; 2. మహావాయువు; 3. వాయువు.

ప్రవహించు. సం. అ. క్రి. ప్రవాహము పాఱు.

ప్రవాణి. సం. వి. ఇ. స్త్రీ. సాలెవానిసాధనవిశేషము, లాకె.

ప్రవాదము. సం. వి. అ. పుం. కారణములేకయే కలిగి లోకము వందంతట వ్యాపించినమాట.

ప్రవారణము. సం. వి. అ. న. 1. ఫలముకుగోరి చేయుదానము. 2. నిషేధము.

ప్రవాసనము. సం. వి. అ. న. చంపుట, వధము.

ప్రవాసము. సం. వి. అ. పుం. 1. పరదేశవాసము; 2. పరదేశగమనము.

ప్రవాహము. సం. వి. అ. పుం. 1. వెల్లువ; 2. ప్రవృత్తి; 3. పరంపర.

ప్రవాహిక. సం. వి. ఆ. స్త్రీ. అతిసారరోగము.

ప్రవాళము. సం. వి. అ. పుం. 1. పగడము; 2. వీణాదండము; ఒరగు; 3. చిగురు.

ప్రవిదారణము. సం. వి. అ. న. యుద్ధము, పోరు.

ప్రవిష. సం. వి. ఆ. స్త్రీ. అతివస.

ప్రవిష్టుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ప్రవేశించినవాఁడు.

ప్రవీణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నిపుణుఁడు, తీర్పరి.

ప్రవృత్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ప్రవర్తించినవాఁడు.

ప్రవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. వర్తన; 2. ప్రవేశము; 3. ప్రకట తెరువు; 4. వృత్తాంతము.

ప్రవృద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పెరిఁగినది; 2. కొన సాఁగిపెరిఁగినది.

ప్రవేకము. సం. విణ. (అ. ఆ. అ.) ముఖ్యము, గొప్పది.

ప్రవేణి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. ఏనుఁగుమీఁదఁబఱచెడియుల్లి కంబళి; 2. సర్పాకారముగా అల్లిన జడ.

ప్రవేశము. సం. వి. అ. పుం. చొచ్చుట, చేరిక. (గృహప్రవేశము. వానికి శాస్త్రములయందు ప్రవేశము లేదు మొ.)

ప్రవేశించు. సం. అ. క్రి. చొచ్చు.

ప్రవేష్టము. సం. వి. అ. పుం. బాహువు, చేయి.

ప్రవ్యక్తము. సం. విణ. (అ. ఆ. అ.) స్పష్టము, వెల్లడి.

ప్రవ్రజితుఁడు. సం. వి. అ. పుం. సన్యాసి.

ప్రవ్రజ్య. సం. వి. అ. స్త్రీ. 1. సన్యాసాశ్రమము; 2. పరదేశ టనము, తిరుగుట.

ప్రవ్వ. దే. వి. కుండ, ఘటము. "క. ఎవ్వనికంతాసంబులు, నివ్వటిలెఁ జనుఁ దనెల్లనెఱిఁబాదక్షుం, డివ్వలనజగములన్నిటఁ, బ్రవ్వజలమునిలిపినట్లు ప్రజఁబుట్టించెఁన్." భాగ. ౬, స్క. ౦.

ప్రశంస. సం. వి. అ. స్త్రీ. స్తోత్రము, పొగడిక.

ప్రశంసించు. సం. స. క్రి. స్తోత్రముచేయు, పొగడు.

ప్రశస్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రసిద్ధికెక్కినది; 2. నేయిఁజూనెలోనగువానిచే పొగడఁబడినది.

ప్రశస్తి. సం. వి. ఇ. స్త్రీ. ప్రసిద్ధి.

ప్రశస్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రసిద్ధికెక్కఁదగినది.

ప్రశాంతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలిశాంతి.

ప్రశాంతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి శాంతినొందినవాఁడు.

ప్రశ్నము. సం. వి. అ. పుం. అడుగుట. (రూ. ప్రశ్న.)

ప్రశ్రయము. సం. వి. అ. పుం. (చూ.) అనునయము.

ప్రశ్రితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) (చూ.) వినీతుఁడు.

ప్రష్ట. సం. విణ. (ఋ. ఈ. ఋ.) అడుగువాఁడు.

ప్రష్ఠవాహము. సం. వి. హ. పుం. పనువలచేటకు కాఁడిమోపెడియెద్దులదాపునఁగట్టెడికోడె.

ప్రష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ) (చూ.) అగ్రేసరుఁడు.

ప్రష్ఠౌహి. సం. వి. ఈ. స్త్రీ. తొలిచూలిపడ్డ. (రూ. పష్ఠౌహి.)

ప్రసంగము. సం. వి. అ. పుం. 1. విషయవిస్తరము; 2. ప్రస్తావము.

ప్రసంగించు. సం. స. క్రి. 1. ఏదేనియొకవిషయమునువిస్తరించి చెప్పు; 2. ప్రస్తావించు. "వ. అనివలికినతోడికోడలిం బ్రసంగించి." భో. ౬, అ.

ప్రసక్తి. సం. వి. ఇ. స్త్రీ. ప్రస్తావము, ప్రసంగము.

ప్రసక్తించు. సం. అ. క్రి. ప్రస్తావమునకువచ్చు.

ప్రసన్న. సం. వి. అ. స్త్రీ. కల్లు. విణ. 1. నిర్మలము; 2. సంతుష్టము.

ప్రసభము. సం. వి. అ. పుం, న. బలాత్కారము.

ప్రసరణము. సం. వి. అ. న. అంతటనేనవ్యాపించుట. (రూ. ప్రసరణి. ఇ. ఈ. స్త్రీ.)

ప్రసరము. సం. వి. అ. పుం. 1. వ్యాపనము; 2. వినయము; 3. వేగము.

ప్రసరించు. సం. అ. క్రి. వ్యాపించు. (రూ. ప్రసరిల్లు.)

ప్రసర్పణము. సం. వి. అ. న. వ్యాపనము, ప్రసరము.

ప్రసవబంధనము. సం. వి. అ. న. ఆకులోనగువాని తొడిమ; వృంతము.

ప్రసవము. సం. వి. అ. పుం. 1. కానుపు; 2. పుష్పము; 3. పండు; 4. పుట్టుక; 5. బిడ్డ.

ప్రసవించు. సం. స. క్రి. (బిడ్డ.) కను.

ప్రసవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1 కుడి, 2. ఎడమ; 3. అనుకూలము; 4. ప్రతికూలము.

ప్రసాదనము. సం. వి. అ. న. 1. తేర్చుట; 2. బహుమానము, 3. అన్నము.

ప్రసాదని. సం. వి. ఈ. స్త్రీ. ముూలుగుకి.

ప్రసాదనము. సం. వి. అ. పుం. 1. ప్రసన్నత, (రూ. ప్రసత్తి, ఇ. స్త్రీ.) 2. కావ్యగుణములలోనొకటి; (చూ. గుణము.) 3. అనుగ్రహము, 4. స్వాస్థ్యము; 5. భగవంతుఁడులోనగువారిచే భుక్తశేషమైన అన్నము మొదలగునది.

ప్రసాదించు. సం. స. క్రి. అనుగ్రహించి యిచ్చు.

ప్రసాధనము. సం. వి. అ. న. 1. వస్త్రాద్యలంకరణము. 2. సిద్ధి.

ప్రసాధని. సం. వి. ఈ. స్త్రీ. దువ్వెన, కంకతిక.

ప్రసాధితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వస్త్రాదులచేత అలంకరింపఁబడినవాఁడు, సైయఁబడినవాఁడు.

ప్రసారణము. సం. వి. అ. న. 1. చాఁచుట; 2. తిరుచుట.

ప్రసారణి. సం. వి. ఈ. స్త్రీ. గొంతెమగోరుకి.

ప్రసారము. సం. వి. అ. పుం. వ్యాపనము.

ప్రసారి. సం. విణ. (న్. ఈ. న్.) ప్రసరించునది.

ప్రసారితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చాఁచఁబడినది; 2. తిరుచఁబడినది.

ప్రసితి. సం. వి. ఇ. స్త్రీ. నిర్బంధము, కట్టెడుసాధనము. (అనికొందఱు)

ప్రసితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) (చూ.) తత్పరుఁడు.

ప్రసిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రసిద్ధికెక్కినది, 2. అలంకరింపఁబడినది.

ప్రసిద్ధి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఖ్యాతి; 2. అలంకారము.

ప్రసువు. సం. వి. ఊ. స్త్రీ. 1. తల్లి; 2. అఁడుగుఱ్ఱము, 3. అరఁటికి; 4. ఒకటితోనొకటి పెనఁగొన్న ప్రాక్షతీఁగలోనగునది.

ప్రసూత. సం. వి. అ. స్త్రీ. బాలింతరాలు. అ. స. ము. పుష్పవిణ. పుట్టినది.

ప్రసూతి. సం. వి. ఇ. స్త్రీ. 1. కానుపు; 2. పుట్టుక; 3. బిడ్డ.

ప్రసూతిక. సం. వి. అ. స్త్రీ. బాలెంతరాలు; ప్రసూత.

ప్రసూతిజము. సం. వి. అ. న. బాధ, దుఃఖము.

ప్రసూనము. సం. వి. అ. న. 1. పుష్పము; 2. ఫలము. విణ. పుట్టినది.

ప్రసృత. సం. వి. అ. స్త్రీ. కాలిపిక్క. అ. పుం. ము చేర. విణ. 1. కొనసాఁగి పెరిఁగినది; 2 తీర్పఁబడినది.

ప్రసృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. చేర; 2. పుడిసిలి.

ప్రసేకము. సం. వి. అ పుం. 1. చేల్లుట, 2. జాఱుట.

ప్రసేవకము. సం. వి. అ. పుం. వీణకరివె. (చూ. కరివె)

ప్రసేవము. సం. వి అ. పుం. 1 ఎండుపుగట్ట, 2. వీణకరివె

ప్రస్తరము. సం వి. అ. పుం. 1. ఱాయి, 2. రత్నము, 3. కుతము, 4. చిగుళ్లులోనగువానిచే ఏర్పఱచిన సెజ్జ

ప్రస్తరించు. సం. స. క్రి. 1. విస్తరించు, "సీ యజ్ఞశటాకంబు నందుఁ గ్రుంకులువెట్టి ప్రస్ఫారిపితృస్మృతిఁ బ్రస్తరించి" భీ. 3, అ —2. ఛందఃప్రస్తారముచేయు.

ప్రస్తవము. సం. వి అ పుం. విషయము, "క. అఘుఁడీప్రస్తవమున, సనిసిల్గినవీరభటులయనుపోష్యులనె, ల్లను బ్రోతెభోజనాచ్ఛా, దనములవారలకు నిమ్మిసకుఁగ యుండఁగ," భార. సభా. ౧, అ.

ప్రస్తారము. సం. వి. అ పుం. 1 ఛందశ్శాస్త్రమునందలి ప్రత్యయవిశేషము, 2. వృక్షవిస్తారము.

ప్రస్తావము. సం. వి. అ. పుం 1. అవసరము; 2. చెప్పుట.

ప్రస్తావించు. సం. స. క్రి. ప్రస్తావమునకు తెచ్చు.

ప్రస్తుత. సం. వి. ఆ. స్త్రీ. (ఈసంబోధనసమయమున) పాడుఁగు చేసిన ఆవు. విణ. (అ. అ అ.) 1. మిక్కిలి స్తుతింపఁబడినది, 2. చెప్పఁబడినది, 3. ప్రయత్నముచేయఁబడినది; 4. సిద్ధము చేయఁబడినది.

ప్రస్తుతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి స్తోత్రము.

ప్రస్తుతించు. సం. స. క్రి. మిక్కిలి స్తుతించు.

ప్రస్థపుష్పము. సం. వి. అ. పుం. మరువముగ్రీ.

ప్రస్థమానము. సం. వి. అ. న. తూములోనగువానికొలత. (చూ. మానము.)

ప్రస్థము. సం. వి. అ. పుం. 1. ప్రస్థమానము; 2. నాలుగు మానికలకొలఁది; 3. కొండనెత్తము.

ప్రస్థానము. సం. వి. అ. న. 1. ప్రయాణము; 2. శాస్త్రము.

ప్రస్థాపించు. సం. స. క్రి. చేక్కఁగా స్థాపనముచేయు.

ప్రస్థాపితము. సం. విణ. (అ. ఆ. అ.) చేక్కఁగా స్థాపింపఁబడినది.

ప్రస్థితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రయాణమైపోయినది, ప్రయాతము.

ప్రస్ఫోటనము. సం. వి. అ. న. 1. చేట; 2. ప్రకాశనము; 3. దెబ్బ.

ప్రస్రవణము. సం. వి. అ న. 1. సెలయూట; 2. చెమట.

ప్రస్రావము. సం. వి. అ. పుం. మూత్రము, ఉచ్చ.

ప్రహతము. సం విణ. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినది; 2. పాడి చేయఁబడినది; 3. విస్తరింపఁబడినది.

ప్రహరణము. సం వి. అ. న. ఆయుధము.

ప్రహరము. సం. వి. అ. పుం. 1. జాము; 2. దెబ్బ.

ప్రహరి. వై. వి. ప్రాకారము. "సీ. అలదేవమణికిఁగావలియొద్ద ప్రహరినాగళమున ఘంటికావలులుమొరయ." పా. ౪, అ.

ప్రహరించు. సం. స. క్రి. దెబ్బతీయు, కొట్టు.

ప్రహరిచరించు. మి అ. క్రి. ప్రహరిదిరుగు. "చ. ప్రహరి చరింతురెవ్వఁడును ధైర్యశ్రులర్ధనిశాగమంబులన్." భీ ౧, అ.

ప్రహరిచుట్టు. ద్వి. అ. క్రి ——వై.—— "మ. అని చింతించు మనోజ్ఞధామమునకున్ యశ్శాంగనల్ పుష్కరధ్వనితోఁ జారణకన్యకల్ చటులవాగ్వైచిత్రితోఁబన్నగాం, గనలుద్యన్మణి దీపమాలికలతోఁ గంధర్వకాంతల్ సుకం, ఠనినాదాతిశయంబుతోఁ బ్రహరిచుట్టంగంటిఁ జిత్రంబుగాన్." వసు. ౪, అ.

ప్రహరిదిరుగు. ద్వి. అ. క్రి. (ప్రహరి + తిరుగు.) ప్రదక్షిణించు, చుట్టివచ్చు. "శ్రీ. అడ్డపెట్టెదఁగాకతి వ్రాంపురథముఁ, బ్రహరిదిరుగకయుండంగ ధర్మగిరికి." కాశీ ౧, అ.

ప్రహసనము. సం. వి. అ. న. 1. నాటకభేదము, (చూ. నాటకము.) 2. పెద్దనవ్వు, 3. పరిహాసము.

ప్రహసించు. సం. అ. క్రి. పెద్దనవ్వునవ్వు.

ప్రహసితము. సం. వి. అ. స. శిరఃకంపముతోఁగూడినసవ్వు (ఇది మధ్యమము. చూ. హాసము.)

ప్రహస్తము. సం. వి. అ. పుం చేప్పట, చపేటము. డు. ఒక రాక్షసుఁడు.

ప్రహారకుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ప్రహరించువాఁడు.

ప్రహారము. సం. వి. అ. పుం. ప్రహరము, దెబ్బ.

ప్రహారి సం. విణ. (న్. ఈ. న్) ప్రహారకుఁడు.

ప్రహి. సం. వి. ఇ. పుం, న. నూయి, కూపము.

ప్రహితము. సం. విణ. (అ. ఆ. అ.) వింటనుండి విడువఁబడినది (బాణము)

ప్రహితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శ్యుక్తుప్పన్నుఁడు.

ప్రహేళిక. సం. వి. అ. స్త్రీ. (చూ.) ప్రవల్లిక.

ప్రహ్లన్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సంతోషించినవాఁడు. ప్రముదితుఁడు.

ప్రహ్లాదము. సం. వి. అ. పుం. సంతోషము. (రూ. ప్రహ్లత్తి ఇ. స్త్రీ)

ప్రహ్వము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నమ్రము; 2. ఆసక్తము.

ప్రళయము. సం. వి. అ. పుం. 1. కల్పాంతము; 2. అపాయము; 3. మృత్యువు; 4 మూర్ఛ.

ప్రా.

ప్రా. వై. విణ. వృత్తియందు ప్రాఁతశబ్దమునకు మీఁదివర్ణములు లోపింపఁగా మిగిలినరూపము. (ఉదా. ప్రామట్టి, ప్రావేలుపు మొ) (దీనికి వృత్తియందు అచ్చుపరమగునపుడు యడాగమంబును, పరుషములు పరంబులగునపుడు నుగాగమంబును. ఉదా. ప్రాయిల్లు, ప్రాయేఱు, ప్రాఁగెంపు, ప్రాఁజోఁతు, ప్రాఁబల్కే, ప్రాఁబసిఁడి మొ)

ప్రాంగణము. సం. వి. అ. న. 1. ముంగిలి, 2. పణవవాద్యము.

ప్రాంతము. సం. వి. అ. పుం. 1. తీరము; 2. సమీపము

ప్రాంతరము. సం. వి. అ. న. 1. అడవి, 2. తొఱ్ఱ; 3. దవ్వైన యుదారి త్రోవ; 4. చాలిచూర.

ప్రాంశువు. సం. విశ. (ఉ.) పొడుగైనది, ఉన్నతము.

ప్రాఁకు. దే. అ. క్రి. 1. ఎక్కు, "ఉ. ప్రాఁకుదుమా త్రికూట శిఖరంబులమీఁదికినెల్లవారు." రా. యు, కాం. 2. తొడ్డుకోలేరగు. "క. అందఱుగామిని యూఁకుపుఁ, బిందువలచ్చులానసాధిబిలముపెడలిచఁగ, గొండలనడుమను బ్రాఁకెడు, కుండలియోయనఁగనారుకొమరొప్పారెఁగ." ఆము. ౫, అ.–వి. 1. తీఁగయల్లుటకు కమీపమున నిడుకొయ్యలోనగునది. ఉపఘ్నము; "క. ఇంతకుమూలముత్పష్టా, తంతులతయవర్పవినుము దానికినదరం, గాంతాజనంబుతోలుప్రాఁ, కింతయుజేఁగిత్పష్టఁదొఁలఁగుటిచ్చవిముక్తిఁగ." భార. శాం. ౪, అ.–2. మాలిన్యము, పాఁచి. "సీ. కన్నీరుజడిగొని క్రమ్మఁ బ్రాఁకెక్కినకమ్రకపోలభాగములుగలిగి." భార. అర. 2, అ. "ద్వి. కందులఁ బ్రాఁకుపట్టిబలువుకప్పినగొగ్గికండ్లును." పల. 3, భా.

ప్రాఁకుడు. దే వి. 1. ప్రాఁకుట; 2. పాఁచి.

ప్రాఁకుదెంచు. దే. అ. క్రి. (ప్రాఁకు+తెంచు.) ప్రాఁకు. "ఎ, గీ. క్రమముతోశిశరమయాఖములుగగన, భాగముననఁగొన్నియల్లనఁ బ్రాఁకుదెంచ." పా. ౨, అ. (స్వార్థమున తెంచు.)

ప్రాఁకులాడు. దే. అ. క్రి. (ప్రాఁకులు+ఆడు.) ప్రాఁకియెక్కు. (నన్నుఁబట్టుకొని యేమి ప్రాఁకులాడెదవు.)

ప్రాఁకొను. దే. అ. క్రి. (ప్రాఁకు+కొను.) పాఁచిపట్టు. "క. ప్రాఁకొన్న నూతియుదకము, మేఁకలపాఁడియునురోఁత."

ప్రాఁగబ్బము. వై. వి. (ప్రాఁత+కబ్బము.) వేదము. "సీ. ప్రాఁగబ్బపుంబల్లుబడి చిక్కుదీర్పరిగారుడాదిపురాణకథనకర్త." పాంచా. 3, ఆ.

ప్రాఁచి. వై వి. విశ. పాఁచికి మొదటిరూపము. (ప్రాఁతదనుటకు. "పెరుఁగంతయును గ్రోలి పిదపబానలయందు సంపూర్ణముగఁ బ్రాఁచిచల్లలునుచు." హరి. పూ. ౫, అ.)

ప్రాఁచేదువులు. వ్య. వి. బ. (ప్రాఁత+చేదువులు.) వేదము. "శా. ఆనందోబ్రహ్మమటన్న ప్రాఁచేదువులంతర్బుద్ధిమాహింపుమా." స్వా. ౨. అ. (వృత్తియందేకవదనాంతము. చూ. ప్రాఁబలుకులు)

ప్రాఁత. వై. వి. 1. భృత్యుఁడు; "కొరవుల ప్రాఁతలముసేము." భార. విరా. ౧, అ. "ప్రాఁతలమేమునీకు." ఉ, హరి. ౪, అ –2 వస్త్రము; (చూ. పాఁత.) 3. జీర్ణవస్త్రము*. "సీ. పెనుమైలయగునీలిపేలికమొలఁగట్టిపైనొకయొల్లని ప్రాఁతదాల్చి." రా. బాల, కాం –విశ. 1. పురాతనము; "ప్రాఁతందలము." ఆము. ౨, అ.–2. పూర్వము*; ప్రాఁతవేలుపు." అచ్చ. అర, కాం –8. జీర్ణము*. (ప్రాఁతచీర.)

ప్రాఁతగిల్లు. వై అ. క్రి. ప్రాఁతపడు. (రూ. ప్రాఁతగిలు.)

ప్రాఁతవడు. వై. అ. క్రి. (ప్రాఁత+పడు.) ప్రాఁతదియగు. "ప్రాఁతవడ్డమాటలఁ దమనేర్పుచూపి." విర్వ. ౧, అ.

ప్రాఁపడు. వై. అ. క్రి. (ప్రాఁత+పడు.) 1. ప్రాఁతగిల్లు; 2. అలపడు. "ద. తొడవులుదీసి క్రొమ్ముడిఁగుదువ్వలువల్కదపేసిజల్లుపా, వడలొగిఁగట్టిమేలినిడువాలికొమ్ములుకట్టియుద్ధులే, ర్పడఁగవగూడియల్లవలరాయని క్రొవ్విరిఁ బోఁడికిని ప్రాఁ, బడమియె యారి దారికనుపట్టఁగొలంకునఁజేరి రెంతయుఁగ." చంద్ర.

ప్రాఁబలుకులు. వ్య. వి. బ. (ప్రాఁత+పలుకులు.) వేదము. రూ. ప్రాఁబ్బలు.) (వృత్తియందేకవదనాంతము. "సీ. ప్రాఁబ్బలుకుదుంతొ బ్రాణులింమనంయమి ప్రవరులనుతిఁచెదచెవులఁబెట్టి." ఉ, రా. ౨, అ)

ప్రాక. దే. వి. పాకకు మొదటిరూపము.

ప్రాకటము. సం. విశ (అ. ఈ. అ) ప్రసిద్ధము. (ప్రకటము యొక్క రూపాంతరము.)

ప్రాకామ్యము. సం. వి అ. న. ఒక ఐశ్వర్యము. (చూ. ఐశ్వర్యము.)

ప్రాకారము. సం. వి. అ. పుం. గుడిమొదలగువాని చుట్టుగోడ, ప్రహరి, వరణము.

ప్రాకృతము. సం. వి. అ. న. ఒకానొకభాష. (ఇది స్త్రీలు లోనగువారు భాషించుటకు నుపయుక్తముగానుండినది. ఇది షడ్విధము. ప్రాకృతము, శౌరసేని, మాగధి, పైశాచి, చూళికాపైశాచి, అపభ్రంశము.)

ప్రాకృతుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) పామరుఁడు.

ప్రాకెన. వై. వి. పాకెనయొక్క రూపాంతరము, "క. తగఁ బ్రాకెనయునుదీటిచి, నగవులపసులైనవెనుకనాలవనాఁడో, పట్టగనాగవల్లి సేయఁగఁ, బగడపుటుప్పరిగలోనఁబడఁతుకలెల్లఁగ." య. ౪, అ.

ప్రాకెన్న. వై. వి. పాకెన్నయొక్క రూపాంతరము. "మ. ఘనపాకాన్నముగన్నవారలకడఁగన్నారేమీకన్ననా, కుముదోఁకన్ననొకన్నమున్నిటులుగోకొమ్మన్న చోటున్నదా, మన ప్రాకెన్నచెలంగఁగీర్తిలతికల్పాకారిలోకంబుపెం, బనె ప్రాఁకెన్నయమొప్పునంచు నరులాడం జొచ్చిరిచ్చారతిఁగ." పాంచా. ౪. అ.

ప్రాక్తనము. సం. విశ. (అ. ఆ. అ.) పురాతనము.

ప్రాగల్భ్యము. సం. వి. అ. న. 1. ప్రగల్భత్వము; 2. స్త్రీలయొక్క అయత్నజమైన శృంగారచేష్టావిశేషము.

ప్రాగ్భారము. సం. వి. అ పుం. 1. అతిశయము, 2. పర్వతములోనగువాని శిఖరము.

ప్రాగ్రసరుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. ముందునడచువాఁడు; 2. మొదటివాఁడు.

ప్రాగ్రహరము. సం. విశ. (అ. ఆ. అ.) 1. ముందు నడచునది, 2. మొదటిది.

ప్రాగ్ర్యము. సం. విశ. (అ. అ. అ.)———వై.-

ప్రాగ్వంశము. సం. వి. అ. పుం. హవిర్గృహమునకుముందున్న సభాగృహము.

ప్రాఘారము. సం వి. అ. పుం. జలాదిధార. కాఱుట. (అనికొందఱు.)

ప్రాచి. సం. వి. ఈ. స్త్రీ. 1. తూర్పు; 2. పచ్చపుచెట్టు.

ప్రాచితము. వై. వి. ప్రాయశ్చిత్తము. "సీ. అత్త, జనకునిమాఁకొన్నపెనఁబాతకము వాయఁ బ్రాచితంబుగఁదుమీరాచలంబు, దండఁదనమేనువిడువంగఁదమకుపడెదు." వై. 2, అ.

ప్రాచీన. సం. వి. ఆ. స్త్రీ. చిఱుబొద్దికే.

ప్రాచీనబర్హి. సం. వి. స. పుం. 1. ఇంద్రుఁడు; 2. ఒకానొకరాజు.

ప్రాచీనము. సం. వి. అ. న. (చూ.) కంచకోట. (రూ. ప్రాచీరము.) విశ. 1. పూర్వదిశయందుఁగలిగినది; 2. పూర్వకాలమునందుఁగలిగినది.

ప్రాచీనావీతము. సం. వి. అ. న. కుడిభుజముమీఁదుగా ఎడమ ప్రక్కకు వ్రేలెడు జందెము.

ప్రాచుర్యము. సం. వి. అ. న. ప్రచురత్వము.

ప్రాచేతసుఁడు. సం. వి. అ. పుం. వాల్మీకిమహాముని.

ప్రాచ్యము. సం. వి. అ. పుం. శరావతియనునది యెల్లగాఁగల ప్రాగ్దక్షిణముల మధ్యదేశము. విణ. తూర్పుదిక్కునందలిది.

ప్రాజనము. సం. వి. అ. న. మునికోల, తోత్త్రము.

ప్రాజాపత్యము. సం. వి. అ. న. 1. అధికారము; 2. ఇష్టివిశేషము, 3. పంద్రెండుదినములలో ముగింపఁదగిన వ్రతవిశేషము. పుం. మీరిరువురుగూడి ధర్మముచేయుఁడని వరునితో పరిభాషించి కన్నెనిచ్చిచేయువివాహము. (చూ. వివాహము.)

ప్రాజితృ. సం. వి. ఋ. పుం. సారథి, తేరునూన్పరి.

ప్రాజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1. మంచిబుద్ధిగల ఆఁడుది, 2. బుద్ధి

ప్రాజ్ఞి. సం. వి. ఈ. స్త్రీ. 1. లౌకికవ్యవహారమునందు మిక్కిలి తెలివిగల ఆఁడుది, 2. పండితునిభార్య.

ప్రాజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. పండితుఁడు, 2. సమర్థుఁడు.

ప్రాజ్యము. సం. విణ. (అ. ఆ. అ.) అధికము.

ప్రాడ్వివాకుఁడు. సం. వి. అ. పుం. తగవరి (చూ.) అక్షదర్శకుఁడు.

ప్రాణగొడ్డము. వై. విణ. ప్రాణహింసకము. "చ. లోభవిరతిఁ బెద్దకాఁపడిపాడిదొలంగినఁ బ్రాణగొడ్డపుంబనులగు." భార. అను. ౪, అ.

ప్రాణనాథుఁడు. సం. వి. అ. పుం. 1. ప్రియుఁడు, 2. యముఁడు. (ఇట్లు ప్రాణేశుఁడు మొ.)

ప్రాణము. సం. వి. అ. పుం. 1. గాలి; 2. హృదయమందలి గాలి, 3. కావ్యజీవము; 4. బలిమి; 5. బోళము; 6. బ. ఉసురు. విణ. నిండింపఁబడినది. (పంచప్రాణములు.—ప్రాణము, అపానము, సమానము, ఉదానము, వ్యానము.)

ప్రాణాచారము. సం. వి. అ. పుం. ప్రాయోపవేశము.

ప్రాణాచారముపడు. మి. అ. క్రి. ప్రాయోపవేశముచేయు.

ప్రాణాయామము సం. వి. అ. పుం. నాసికాముఖములయందు సంచరించెడువాయువులను మంత్రపూర్వకముగా నిరోధించుట. (ఇది యోగాంగములలో నొకటి. చూ. అంగము.)

ప్రాణి. సం. వి. న్. పుం. మనుష్యాదిజంతువు. విణ. ప్రాణముగలది.

ప్రాణిద్యూతము. సం. వి. అ. న. కోడిపందెములోనగునది, సమాహ్వయము.

ప్రాతికూల్యము. సం. వి. అ. న. ప్రతికూలత్వము. (అనుకూల్యమునకు చూ.)

ప్రాతిపదికము. సం. వి. అ. న. ధాతుభిన్నంబును ప్రత్యయభిన్నంబును ప్రత్యయాంతభిన్నంబునగు అర్థవచ్ఛబ్దరూపము

ప్రాతిభావ్యము. సం. వి. అ. న. ప్రతిభూత్వము

ప్రాతివేశిని. సం. వి. ఈ. స్త్రీ. దూతికావిశేషము.

ప్రాతిహారకుఁడు. సం. వి. అ. పుం. గారడివిద్యయందునేర్పరియైనవాఁడు.

ప్రాథమకల్పికుఁడు. సం. వి. అ. పుం. క్రొత్తగాఁజదువనారంభించిన శిష్యుఁడు, శైక్షుఁడు.

ప్రాథమికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ప్రథముఁడు.

ప్రాథమ్యము. సం. వి. అ. న. ప్రథమత్వము.

ప్రాధీయపడుట. సం. అ. క్రి. వేడుకొనుట.

ప్రాదుర్భవించు. సం. అ. క్రి. ఆవిర్భవించు, పుట్టు.

ప్రాదుర్భావము. సం. వి. అ. పుం. పుట్టుక.

ప్రాదుర్భూతము. సం. విణ. (అ. ఆ. అ.) పుట్టినది.

ప్రాదేశనము. సం. వి. అ. న. త్యాగము, దానము.

ప్రాదేశము. సం. వి. అ. పుం. చూపుడువ్రేలిని బొటనవ్రేలిని చాఁచిపట్టినకొలత, జత్తిలి.

ప్రాధాన్యము. సం. వి. అ. న. ప్రధానత్వము.

ప్రాపకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాపించువాఁడు.

ప్రాపణము. సం. వి. అ. న. ప్రాప్తించుట.

ప్రాపణీయము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాపింపఁదగినది, పొందఁదగినది.

ప్రాపించు. సం. స. క్రి. పొందు. "క. గోమతినమృతరసోపమ, గోమతిఁదరుపుంజమును బాకుంజోరుశటీ, గోమతినలికలితవ్రతి, గోమతిఁ బ్రాపించి ప్రాద్భుక్రుంకినయంతన్." ఉ. రా. ౬, అ.

ప్రాపు. వై. వి. ఆశ్రయము. "సీ. సింహనాదమునకుఁ, బ్రాపులై దేవదత్తంబురవముగుణము, రావమునదిక్తటంబుల వ్రయ్యఁజేయ." భార. ద్రో. ౧, అ.

ప్రాప్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది. 2. కూడుకొన్నది.

ప్రాప్తరూపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. చక్కనివాఁడు; 2 తెలిసినవాఁడు.

ప్రాప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1 లాభము, పొందు, 2. శుభోదయము, 3. ఒక ఐశ్వర్యము. (చూ ఐశ్వర్యము.)

ప్రాప్తించు. సం. అ. క్రి. లభించు, కలుగు.

ప్రాప్యము. సం. విణ. (అ ఆ. అ.) పొందఁదగినది.

ప్రాబల్యము. సం. వి. అ. న. ప్రబలత్వము, బలిష్ఠత.

ప్రాభవము. సం. వి. అ. న. ప్రభుత్వము, దొరతనము.

ప్రాభృతము. సం. వి. అ. న. కానుక, ఉపహారము.

ప్రామాణికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) 1. మేరమీఱనివాఁడు; 2. సత్యముతప్పనివాఁడు; 3. శాస్త్రమునెఱిఁగినవాఁడు.

ప్రామాణ్యము. సం. వి. అ. న. 1. దృష్టాంతము; 2. సాక్ష్యము.

ప్రామిడి. దే. వి. క్రౌర్యము. "ఉ. ఏమనిచెప్పవచ్చుఁబరమేశ్వర మీఁదుధరాతలంబునన్, బ్రామిడిఁజేసినట్టిమనపాతకకోట్లకులెక్కలేదు." భల్లా. 3, అ.—విణ. క్రూరము, క్రూరుఁడు, క్రూరురాలు. "ఉ. రాయిడికత్తెలైనపెనఁ బ్రామిడియత్తలయిండ్లకోత్రముల్, సేయువిలాసినుల్ మొనపుఁజెందఁగ" విక్ర. ౬, అ.

ప్రామినుకులు. ద్వి. వి. బ. వేదము. (రూ. ప్రామిన్కులు. "సీ. బానవాల్గములెన్నుప్రామినుకులేవెల్పుచెలువంపుఁబావాలగిలుకురవలు" య. ౧, అ.) (వృత్తియందేకవచనాంతము. చూ. ప్రాఁబలుకులు.)

ప్రాము. దే. స. క్రి. 1. తాఁచు; "ద్వి. మునిమాయ, నావెంటఁ దరిగొనినదిచిపోనీక పట్టియాగతినేలపైనిడికాలఁ, బెట్టిప్రాముచు మనపెట్టుచుండఁగను." పారిజా. ౨, ఆ.—2. ప్రూయు; "సీ. మాటిమాటికిఁగోపసంభ్రమము పేర్మిఁ, గఱపాత్రంబులందున్న కమ్మఘూతి, వదనములఁ బ్రామికొనుచునిగ్వక్రలీల, హారహారాయని పల్కరియుబ్రమదిన." కాశీ. 2, ఆ.—3. మూయు; "ఆ. నీడఁ గడవఁబాఱునేలకుఁ బెలిగాఁగ, నడుగువెట్టితిరుగనాక్షమొలఁగి, యొకటిఁదలఁపనరులకొదవినకాడవదే, కఠినమృత్యుదేవికన్న ప్రాము." పాండు. ౪, ఆ.—4. తుడుచు, "ఉ. కోపముతోడనీబ్రదధికాంధము ధిన్నముసేయుచున్నచో, గోపికప్రాఁటఁగట్టినతకుంచితపాంజన బావ్వతోయధా, తాపరిపూర్ణవక్షముగరంబులఁ బ్రాముచు వెర్వ నూర్పుచుఁ, బావఁడనైనటించెలగ్నపాపనామదిఁ జోద్యమయ్యెడిన్." భాగ. ౧౦, స్కం—5. పులుము; "క. ఒకతె వడిన్, దలఁ బ్రామిపసిఁడికొప్పెర, జలములుచెలువందియుండఁగ జలకం బార్చెన్." ఉత్త. 3, ఆ.—6. పీడించు, "సీ. ప్రాముఁడరాగ్నిచే. గింకరోమి యనుచు, నడరువేదనచేఁగవ్వయాస్యమిమనుచు, విస్మయముమూర్ఛచేపాతిరోష్టిమనుచుఁ, బలవరించుఁగపాగి నట్టిక్రొన్నికే." హంస ౧, ఆ.—7. ఖండించు. "క. రయమునఁగాళ్లం జేతులుఁ, బొడిపాడిగాఁ బ్రామిచెలఁగిభూరిబలంబే, ద్రుడనక్కు క్రొక్కరక్కును, బెడిదంబుగనవయవములు పెటిల్లవధించెన్." మార్క. ౧, ఆ.

ప్రాముడు. దే. వి. పులుముడు, మార్జనము

ప్రాయము. సం. వి. అ. పుం. 1 వయస్సు, 2 మరణార్థము సర్వకర్మపరిత్యాగపూర్వకమైన ఉపవాసము, 3. చావు, 4. బాహుళ్యము; 5. వృత్తియందుత్తరపదమైనచో సమానము. (పఱుప్రాయము మొ.)

ప్రాయశ్చిత్తము. సం. వి. అ. న. పాపపరిహారార్థముచేసెడు కర్మము.

ప్రాయి దే. వి. 1. పౌరువము; "క. రేయిమురవైరిచెప్పెన్, బ్రాయముపౌరుషములేరుపాండవసేనన్, బ్రాయిగలమగలునరరా, ధేయముఖులుదక్కనఁచుఁదెలియఁగనాకున్." జై. 2, ఆ.—2. భాగ్యము, "శీ. పూనద్రావుడయ్యెనులేదుపాలఁతిమెడకుఁ, జెరుప్రఁబాలింటనేడ్చినబిడ్డకైన, మిడువలేదల్లదాసనుజెడితిమొల్లఁ, బోయితిమిప్రాయిగలపట్టి పుట్టఁబట్టి.' (ప్రాఁతప్రతులయందీ షాఠము.) పారి. పూ. ౫, ఆ.—3. సౌమంగల్యము. "సీ. ప్రాల్గలరతిదేవిభాగ్యసంపదఁగదాప్రసవసాయక వచ్చి బ్రతికి తెల్పు." జై. 3, ఆ

ప్రాయిఁడి. దే. విశే. (ప్రాయి+ఇఁడి.) 1. పౌరుషహీనుఁడు, దీనుఁడు; "క రోయిగొనిపెట్టఁజాలక, ప్రాయిఁడియైయరుగు నతఁడు బరదేశముదాఁ, బోయినతఁడుమూడునెలల్, పోయినఁ దుదివచ్చినహితముగఁ బెట్టఁదగున్." కళా. వ్య. కాం.—2. భాగ్యహీనము, దీనము. "ద్వి. ప్రాయిఁడిమోము." రా. యు, కాం.

ప్రాయికము. సం. విశే. (అ. ఆ. అ.) సామాన్యము.

ప్రాయేఱు. ద్వ. వి. (ప్రాఁత+ఏఱు.) మున్నీరు, సముద్రము. (చూ. ఎఱుదే.)

ప్రారంభము. సం. వి అ పుం. ప్రయత్నము, కడఁక.

ప్రారంభించు. సం. అ. క్రి. ప్రయత్నించు, కడఁగు.

ప్రారబ్ధము. సం. వి. అ. పుం. శరీరమునెత్తించెడు కర్మవిశేషము. విశే. ప్రారంభింపఁబడినది

ప్రార్థకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. అడుగువాఁడు; 2. వేఁడువాఁడు.

ప్రార్థన. సం. వి. ఆ. స్త్రీ. 1. అడుగుట; 2. వేఁడుట. (రూ. ప్రార్థనము అ. న. ము.)

ప్రార్థనీయము. సం. విశే. (అ. ఆ. అ.) 1. అడుగఁదగినది, 2. వేఁడఁదగినది.

ప్రార్థించు. సం. స. క్రి. 1 అడుగు, 2. వేఁడు.

ప్రార్థితము సం. విశే. (అ. ఆ. అ.) 1 అడుగఁబడినది, 2. వేఁడఁబడినది, 3. శత్రువుచే అడ్డగింపఁబడినది.

ప్రాలంబము. సం. వి. అ. న. మెడనుండి సరిగా నురమున వ్రేలెడు పూలదండలోనగునది.

ప్రాలంబిక. సం. వి. ఆ. స్త్రీ. మెడనుండి సరిగా నురమున వ్రేలెడు బంగారుబొట్లదండలోనగునది.

ప్రాలు. దే. వి. ఉ. 1. బియ్యము, "ఆ. పూరిపంటప్రాలు నారికబియ్యంబు, జంబువుఫలంబు ప్రాద్భక్ష్యతతి, గావ్య." భార. అను. 3, ఆ. 2. తెలఁ ప్రాలు. "శా. లీలంబాంధవతిసేనఁ బ్రాలు శిఖమాలింబోసెఁదాఁగోరికల్, కేఁదోయిఁటఁబట్టికంకరునిపైఁగీలించెనోనాఁగన, వ్వేళన్ నత్కృపదోయిలించినతిపై విశ్వేశ్వరుండుం జెనాఁ, బోలన్ శంభుఁడు ప్రాలుపోసెఁదలపైఁబూర్ణేందుబింబాననన్." విర 3, ఆ. (ఏకవచనము ప్రాయి. చూ. సనఁబ్రాయి.)

ప్రాలుమాలిక. దే. వి. సోమరితనము.

ప్రాలుమాలు. దే. అ. క్రి. సోమరితనముపొందు

ప్రాలేయము. సం. వి. అ. న. మంచు, హిమము; నీహారము.

ప్రాల్మాలిక. దే. వి. ప్రాలుమాలికయొక్క రూపాంతరము.

ప్రాల్మాలు. దే. అ. క్రి. ప్రాలుమాలుయొక్క రూపాంతరము. "ధరమైతోఁచుకటుంబరక్షణకుఁగాఁ బ్రాల్మాలి" పాండు ౧, ఆ.

ప్రావ. యు. దే. వి. పద్ధతి. "సీ. త్రిజగజ్జనులకునతివలితస్యయమై నాగిన ప్రావయాచార్యసేవ." జై. ౨, ఆ.—విశే. 1. అనుకూలము, "క. మగఁడాతట్టింబునఁదలఁ, దగఁగొట్టినఁగొట్టుఁగాక తాఁతేరగవి, కగవిడిచిపోయెదనె ప్రా, వగనాగానాచియైనవలపుల వంటన్." కళా. 3, ఆ.—2. యుక్తము "క అవేళమహిసారపు, రీవామునైన మేదరియొకండుకడున్, బ్రావగవారిదామఁడసం, గావెలసినవాఁడు బంధుగణముం దాసన్." పర. ౧, ఆ.—జై. వి. దోషము. (నీకు వాని ప్రావగొట్టినది)

ప్రావరణము. సం. వి. అ. న 1. ఉత్తరీయము, 2. ముసుఁగు.

ప్రావారము. సం. వి. అ పుం. 1. ఉత్తరీయము; 2. కంబళి.

ప్రావీణ్యము. సం. వి. అ. న. ప్రవీణత్వము, నేర్పు.

ప్రావు. జై. అ. క్రి. పరవుయొక్క రూపాంతరము.

ప్రావృట్టు. సం. వి. ష. స్త్రీ. వర్షర్తువు. (రూ. ప్రావృష. ఆ. స్త్రీ.)

ప్రావృతము. సం. విశే. (అ. ఆ. అ.) కప్పఁబడినది. (దుప్పటి.)

ప్రావృషాయణి. సం. వి. ఈ. స్త్రీ. దూలగొండి.

ప్రావృషేణ్యము. సం. వి. అ. పుం. 1. కడిమి; 2. కొడిసె. విశే. ప్రావృట్కాలమునఁబుట్టినది.

ప్రావేలుపు. ద్వ. వి. (ప్రాఁత+వేలుపు.) అసురుఁడు, పూర్వదేవుఁడు. (రూ. ప్రావేల్పు. "వ. వేల్పులుం బ్రావేల్పులునన ల్పభావనావిశేషంబులనశేషవిధంబుల మావుకవావానునకుఁ బ్రదక్షిణంబులుఁ బ్రణామంబులుం జేసి." ధీ. ౪, ఆ.)

ప్రాశనము. సం. వి. అ. న. భోజనము, తినుట.

ప్రాశస్త్యము. సం. వి. అ. న. ప్రశస్తత్వము.

ప్రాశించు. సం. స. క్రి. 1. భుజించు. 2. పానముచేయు.

ప్రాశితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. భుజింపఁబడినది, 2. పానముచేయఁబడినది.

ప్రాశ్నికుఁడు. సం. వి. అ. పుం. సభ్యుఁడు. విణ. ప్రశ్న చేయువాఁడు.

ప్రాసంగము. సం. వి. అ. పుం. కాఁడికి ముందటికాఁడి, కాఁడికి వెనుకటికాఁడి. (అనికొందఱు.)

ప్రాసంగ్యము. సం. వి. అ. పుం. కాఁడిమోసెడు ఎద్దు.

ప్రాసఁగు. దే. వి. సస్యవిశేషము. "ఉ. ప్రాసఁగుమిత్తువంటి నెలపాటకులంబులఁబుట్టి వేడుకల్, పోసినగాని శాస్త్రములు పుట్టిన యిల్లు కలాలాపముల్, దాసినదవ్వయం మతకలంబులదనంగొని యాడనొవ్వరు, ద్వ్యాపిశభాషిత స్వభావతినాశఁడాహితాగ్నియై." పాండు. 3, ఆ. "సీ. పావలల్లఁగార్కొనిపారిఁబోరిఁ బరిరించె బ్రాసంగువరిచేలఁగలుమించె." అచ్చ. కిష్కిం. కాం.

ప్రాసము. సం. వి. అ. పుం 1. పద్యపాదమున రెండవ అక్షరము, 2. ఈఁటె.

ప్రాసవము. సం. విణ. (అ. ఈ. అ.) ప్రసవసంబంధమైనది. (ప్రసవము = పుష్పము.)

ప్రాసాదము. సం. వి. అ. పుం. 1. దేవళము; 2. నగరు.

ప్రాసికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ఈఁటెకాఁడు.

ప్రాహ్ణము. సం. వి. అ. పుం. ఉదయముమొదలు పదిగడియల వఱకుఁగలకాలము, లేఁబగలు.

ప్రి.

ప్రిదులు. వై. అ. క్రి. 1 విరియు, "సీ. ప్రిదిలిక్రొవ్వదళశ్రేణి నొక్కులుదీఱె శశికాంతపట్టికలజలములూరె." పాన్థ. 3, ఆ. 2. వదలు, "క. తెల్లమగుమకుటములవిని, జల్లనడెందంబుపెదరి సంఘులు ప్రిదుల౯." భార. ద్రో. ౨, ఆ. (చూ. గదయము) —3 తగ్గు*, ప్రిదులనికార్యసంపదల." కళా ౧, ఆ—4 ఊడు*, "ఉ. శ్యనముఖంబునం బ్రిదిలి చెచ్చెరమేదినిఁ బడ్డశారిక౯." మార్క. 2, ఆ.—5 జాఱు*, "ద్వి. ప్రిదిలిన పయ్యెదలిగియఁజేర్చుచును." రా. అర, కాం—6. తొలఁగు*. "తే. పగతుఁడిట్టులుతెవ్వరొఁబడియెననిఁ, బ్రిదిలి పోనీక యింకఁ జంపెదరయమున." హరి. పూ. 2, ఆ.

ప్రియ. ఉభ. దే. వి. పిరయొక్క రూపాంతరము. సం. ఆ. స్త్రీ. ప్రియురాలు.

ప్రియంగువు. సం. వి. ఉ. స్త్రీ. 1. కొఱ్ఱలు; 2. నల్లావలు 3. పిప్పలికీ; 4. ప్రేంకణముకీ, న. కుంకుమము.

ప్రియంవదుఁడు. సం. వి. అ. పుం. ఒకఖేచరుఁడు. విణ. ఇచ్చకమాడువాఁడు.

ప్రియకము. సం. వి. అ. పుం. 1. కుంకుమము; 2. చిత్రవర్ణముగలజింక; 3. తుమ్మెద, 4. కడపకీ; 5. ప్రేంకణముకీ. 6. వేంగిసకీ.

ప్రియత. సం. వి. అ. స్త్రీ. స్నేహము, చెలిమి.

ప్రియపడు. మి. అ. క్రి. ప్రియంపడు, ఇష్టపడు.

ప్రియము. సం. వి. అ. పుం. 1. వృద్ధియనెడు ఓషధి; 2. స్నేహము; 3. సంతోషము. (వెనుకటి రెండర్థములకును తెనుఁగున భారతాదిగ్రంథములయందు ప్రయోగము.) విణ. 1. ఇష్టము; 2. హెచ్చువెలగలది. (కఱవులో బియ్యము చాల ప్రియముగా నుండెను.)

ప్రియవాది. సం. విణ. (న్. ఈ. న్.) ఇచ్చకమాడువాఁడు, ప్రియంవదుఁడు.

ప్రియవాదిక. సం. వి. ఆ. స్త్రీ. 1. వివాహాదిప్రయుక్తమంగళవాద్యము, 2. వివాహాదిప్రయుక్తమంగళవాద్యధ్వని.

ప్రియాల. సం. వి. ఆ. స్త్రీ. ద్రాక్షకీ. అ. పుం. ము. మోరటికీ.

ప్రియాళువు. సం. వి. ఉ. పుం. ప్రియాలము, మోరటికీ. (దీనికి దోహదక్రియ గీతి.)

ప్రియుఁడు. సం. వి. అ. పుం. ప్రాణనాథుఁడు.

ప్రీ.

ప్రీణనము. సం. వి. అ. న. తృప్తిఁబుట్టించుట.

ప్రీతి. సం. వి. ఇ. స్త్రీ. 1. సంతోషము; 2. స్నేహము; 3. ఒక గ్రహయోగము; (చూ. యోగము.) 4. మన్మథునిభార్య.

ప్రీతిదత్తము. సం. వి. అ. న. అత్తగారిచేతఁగాని మామగారిచేతఁగాని ప్రేమచేనియ్యఁబడినదియు పాదవందనకాలమునం దియ్యఁబడినదియునైన స్త్రీధనము.

ప్రీతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రీతిఁబొందినవాఁడు, ముదితుఁడు.

ప్రు.

ప్రుంగుడు. దే. వి. తెల్లకుష్ఠము, శ్విత్రము.

ప్రుచ్చు. దే అ. క్రి. పుచ్చిపట్టు. "మ. హరిపాధింతుహరికి౯ వధింతుహరిఁ బ్రాణాంతంబు నొందింతుఁదా, హరికి౯ వైరినటంచు వీఁడుపటురోషాయత్తుఁడైయివ్విధి౯, దిరుగుం బ్రుచ్చుడు నోరు ప్రిదులదు౯ దేహంబుదాహంబుతో, సరకప్రాప్తియు నొంతఁడే క్రియ జగన్నాథుం బ్రవేశించెనో." భాగ. 2, స్కం. (పుచ్చె నకు మొదటిరూపము.)

ప్రుప్పి. దే వి. 1. పుప్పొడి; 2. మణిదోషవిశేషము. (పుప్పికి మొదటిరూపము.)

ప్రువ్వు. వై. వి. పురువుయొక్కరూపాంతరము. (చూ. పాఠ.)

ప్రుష్టము. సం. విణ. (అ. ఆ. అ.) కాల్పఁబడినది, దగ్ధము.

ప్రె.

ప్రెక్కణము. వై. వి. 1. అభినయముతోడినృత్యము. (చూ.) పెక్కణము; 2. మల్లరంగము*. "వ. అని మెత్తనయియ్యకొనిగజాలస్యంబునం బ్రెక్కణంబుచొచ్చిభూపాలునిముందటభుజాస్ఫాలనంబుచేసిమ్రొక్కిమరలునెడ." సం. "ప్రుబవేశమహారంగమ్." భార. విరా. ౨, ఆ.

ప్రెగడ. ద్వ. వి. ప్రెగ్గడయొక్కరూపాంతరము. (మంత్రికి.— "క. ప్రెగడలమునపులు విరసము, లగుగతిఁదమరిపురాజ్యమరసి విభిన్నం, బుగఁజేసికలఁచినైకాని, జగతీపరకొనఁగవలయుసౌకర్యముగ౯." భార. అశ్వ. ౧, ఆ —ప్రధానపురుషునకు.—

"క. తగవీలోనూహింపుము, దిగవిడుమకుధర్మతనయుద్ధృతమతినైనాం, దగువందముకాడుకులకుఁగా, ఁ బ్రెగడలకుంజెప్పితీర్పు పెంపేర్పడఁగన్." భార. ఉద్యో. ౨, ఆ.—యువరాజునకు చూ. ప్రెగ్గడ.)

ప్రెగ్గడ. ద్వి. వి. (పేరు+కడ.) 1. మంత్రి; "సుమంత్రుఁడనఁగఁబరఁగు ప్రెగ్గడయును." అచ్చ. అ, కాం.—2. ప్రధానపురుషుఁడు, (చూ. ప్రెగడ.) 3. యువరాజు. "ఉ. నాదునెయ్యపుం దమ్ముఁడు శైలభాంతకుఁడు దక్షిణ ప్రెగడయైనరుక్తభా, రమ్ము వహింపఁగాఁ ద్రిదశరాజ్యమునెమ్మది జేయుచుండుదున్." నై. 3, ఆ.

ప్రెబ్బొత్తి. ద్వి. క్రి. విశే. (పేరు+బొత్తి.) నిశ్చయముగా. "ద్వి. ప్రెబ్బొత్తిపెయ్యల పెద్దయొకండు." భల్లా. ౫, భా.

ప్రెవడ. ద్వి వి. ప్రెగడయొక్క రూపాంతరము.

ప్రేం.

ప్రేంకడము. వై. వి. (చూ.) ప్రియాకుపుకు. "తే. అంబుజాననయొకతెగాఁకంబుసేయఁ, గడునికాకంబునొందిప్రేంకడపుఁదరుల, మరితమొకంగెఁదీనప్రసూనవినర, లీనదలీకనంతానతాపములను." రుక్మి. 3, ఆ.

ప్రేంకణము. వై. వి. (చూ.)——వై.——"రగడ. పుడుకమల్లనగండపాశికిఁ బ్రేంకణము, దడయికలనీకిత్తుఁదగరత్నకంకణము." పాన్వ. 3, ఆ.

ప్రేంకనము. వై. వి. (చూ.)——వై.——(చూ. సన.)

ప్రేంఖ సం వి. ఆ. స్త్రీ. 1. డోల; 2. పర్యటనము; 3. నృత్యము; 4. అశ్వగతి.

ప్రేంఖణము. సం. వి. అ. న. 1. నృత్యవిశేషము; "తే. ఒండు పనులకు పెలపులేకునికిఁ జేసి, యభ్యసించితి శైశవమాదిగాఁగ, దండ లాసకవిధమునుకుండలియును, బ్రేంఖణంబు తెలంగును బ్రేరణియును." భార. విరా ౧, ఆ. (చూ. పెక్కణము)—2. పర్యటనము; 3. ప్రవేశము, 4. నాటకము.

ప్రేంఖితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఊఁచఁబడినది, 2. కదలింపఁబడినది.

ప్రేఁపుడు. దే. విశే. అధికుఁడు. "క. నన్నపువారలనధిపతి, మన్నించినఁ బ్రేఁపుడైనమంత్రికిబ్రతుకే, మున్నదిమునుమున్నయతఁడు, నన్నునన్నదటువాసిచనకున్నఁజెడున్." పంచ. నా. ౧, ఆ.

ప్రేఁబ్రాలు. దే. వి. బ. (ప్రేల+ప్రాలు.) ప్రేలగింజలు. "గీ. కుప్పఁదెచ్చిడిప్రేఁబ్రాలుగొలుకఁదిప్పరు." పాండు. ౪, ఆ.

ప్రేక్ష. సం. వి. ఆ. స్త్రీ 1. బుద్ధి; 2. ఈక్షణము; 3. నృత్యేక్షణము.

ప్రేక్షణము. సం. వి. అ. న. 1. నేత్రము; 2. ఈక్షణము; 3. నృత్యేక్షణము.

ప్రేక్షణికుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) చూచేవాఁడు, దర్శకుఁడు.

ప్రేక్షణీయము. సం. విశే. (అ. ఆ. అ.) చూడఁదగినది, దర్శనీయము.

ప్రేక్షితము. సం. విశే. (అ. ఆ. అ.) చూడఁబడినది, దర్శితము.

ప్రేగు. దే. వి. కడుపులోనిపేగు, ఆంత్రము.

ప్రేచు. వై. స. క్రి. ప్రేరేచుయొక్క రూపాంతరము.

ప్రేతపురము. సం. వి. అ. న. యమపట్టణము.

ప్రేతము. సం. వి. అ. పుం. 1. నరకమందుండు జంతువు, 2. భూతవిశేషము. విశే. పీనుఁగు.

ప్రేతాసనము. సం వి. అ. న. ఒలికిమిట్ట, శ్మశానము.

ప్రేపు. వై. వి ఉషఃకాలము, వేకువ. "ఉ. ప్రేపులురేలుఁబెద్దయును బెల్పినమిపనగేంద్రచంద్రకాం, తోపలతోయదంబు నడలొక్కమొగింజనుదె చియాడటన్, దైవడఁదానుకుల్లసితభాతిఁదదీయనదాభిసారముల్, చీపినలారఁగ్రాఁగిమదించునదీపతికోర్కెఁ బెంచఁగన్." లక్ష్మీ. ౧, ఆ.

ప్రేమ. సం వి. న్. పుం న. 1. హర్షము; 2. స్నేహము. (చూ. ప్రేమము.)

ప్రేము. దే వి. బెత్తము, వేత్రము. (పేమునకు మొదటిరూపము.)

ప్రేముడి. వై. వి. స్నేహము (చూ. పాడచూచు.)

ప్రేముడించు. వై. అ. క్రి. 1. ప్రియపడు, "దప్పులకుఁ బ్రేముడించువనిశంబునునాలుక." భార. అర. ౬, ఆ.—2. శోకించు*; "ఆ. భీమనందనుచావునఁ బ్రేముడించి, ధర్మతనయుండు బాష్పాంబు ధారలడర, మేనుడిల్లంబుగాఁదేరిమీఁదవిదపుఁ, దగుమచ్చరితిలఁబడుటయునచ్యుతుండు." సం. "అత్ర భ్రాతృభిర్రాజానిశ్వసన్ పునఃపునః, కశ్మలం ప్రావిశద్ఘోరం దృష్ట్వా కర్ణసుతం హతమ్, తంతథావ్యథితం దృష్ట్వా కృష్ణో వచనమబ్రవీత్." భార. ద్రో. ౫, ఆ. 3. బాధపడు* "తే. దాశరథ్యమునకుదారమేల, పెక్కుదినములయాఁకటఁ బ్రేముడించు, వారికినిచ్చుటనేమియుదొరకదయ్య, నరయనంతయుదైవికంబట్లకాదె." పంచ. నా. ౧, ఆ.

ప్రేయసి. సం. వి. ఈ. స్త్రీ. ప్రియురాలు.

ప్రేయసుఁడు. సం. వి. స్. పుం. ప్రియుఁడు.

ప్రేరకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ప్రేరేపణచేయువాఁడు.

ప్రేరణము. సం. వి. అ. న. ప్రేరేపణ. (ఇది ఆకారాంత స్త్రీలింగముగాను కనఁబడుచున్నది.)

ప్రేరణి. సం. వి. ఈ. స్త్రీ. నృత్యవిశేషము. "సీ. కుండలి ప్రేరణి దండలాసకముఖ్యనృత్యంబులచ్చరల్ నేర్పుచుండ." వు. ౧, ఆ. (చూ. పేరణి.)

ప్రేరణీయము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రేరణచేయఁదగినది.

ప్రేరించు. సం. స. క్రి. ప్రేరేపణచేయు, ప్రేరేచు.

ప్రేరితము. సం. విశే. (అ ఆ. అ.) ప్రేరేపఁబడినది.

ప్రేరేచు. వై. స. క్రి. ప్రేరించు. "ఎవ్వరైనఁ బ్రేరేచిరో నీవు వేడ్కఁ గుఁజరించెదో." ఉ. రా. ౨, ఆ.

ప్రేరేపణ. వై వి. ప్రేరణము. (ఇది వాడుకలోనిది.)

ప్రేరేపించు. వై. స. క్రి. ప్రేరేపుయొక్క రూపాంతరము. (ఇది వాడుకలోనిది.)

ప్రేరేపు. వై. స. క్రి. ప్రేరేచుయొక్క రూపాంతరము. "క. ఈరీతిమనకువిరహము, ప్రేరేపయకోడపట్టిఁదెడఁబాపినయా, క్రూరునిక్రూరుండని, యేరీతిందిలుపవచ్చునింతులువినరే." వి. పు. ౭, ఆ.

ప్రేలడము. దే. వి. ప్రేలుట. "ఆ. మనమురాదువారుకూనినీము లులార, ప్రేలడములుగట్టి పెట్టిరందు, కాకయున్నవన్నెఁగనలింపకూరకి, యుండుఁడనినవారలులుకువుట్టి." చంద్రా. ౨, ఆ. (దీనికి పురాతనగ్రంథములయందు ప్రయోగము కానఁబడదు.)

ప్రేలరి. దే. విశే. వదరుఁబోతు, జల్పాకుఁడు. "క. ప్రేలరులై పెదయలుపుల, నాలిగొనక పొందుకొలఁగియున్నవాఁడు." పారి. ౨, ఆ.

ప్రేలలు. దే. వి. పేలలుమొదలగురూపము. (వృత్తియందేకవచనాంతము. ప్రేలగింజలు.)

ప్రేలిక. దే. వి. పేలిక మొదలగురూపము.

ప్రేలు. దే. అ. క్రి. 1. వదరు; "క. కాలుఁగొని ప్రేలెదవుఁగనిటు, ప్రేలినయంతటనెనిన్నుఁబెద్దగఁదలఁతుం, బోలునెకూకును." భార. ఉద్యో. ౨, ఆ.–2. వేఁగు; (చూ. పొడ.) 3. వేఁగియుఁబుటు "సీ. వగిలిభద్రేభకుంభములముత్తెములుపెటిలిసల్లికుఁబ్రేలి పడఁగ." శై. ౪, ఆ.

ప్రేలుచు. దే. ప్రే. (ప్రేలఁజేయు.) వేఁచు. (చూ. ప్రేలు. "ఆ సప్తహాయుఁడుమూర్తిసప్తకంబుధరించి, కరము వేఁడిమిగులకరములొప్ప, నదనదీజలములునుదధిజలంబులుఁ దీర్చి జగములెల్లఁ బ్రేల్చుఁగడఁగి" భార. అర. ౪, ఆ.)

ప్రేలుడు. దే. వి. ప్రేలుట.

ప్రేవు. దే. వి. ప్రేగుయొక్కరూపాంతరము. "క. ప్రోవులుగట్టఁ గుఱ్ఱపుఁ, బ్రేవులు" భార. భీష్మ. ౨, ఆ.

ప్రేషకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) పంపువాఁడు.

ప్రేషణము. సం. వి. అ. న. పంపుట.

ప్రేషణీయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పంపఁదగినవాఁడు.

ప్రేషితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పంపఁబడినవాఁడు.

ప్రేష్ఠము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రియమైనది.

ప్రేష్యుఁడు. సం. వి. అ. పుం. భృత్యుఁడు. విశే. పంపఁదగినవాఁడు.

ప్రై.

ప్రైషము. సం. వి. అ. పుం. 1. ప్రేషణము; 2. మర్దనము. 3. క్లేశము, 4. ఉన్మాదము.

ప్రొ.

ప్రొద్దు. వై. వి. 1. సూర్యుఁడు; "వ. కందమూలఫలంబుల యాహారంబుగాఁ బ్రొద్దువడినచోటనివాసంబుగామృగంబులసహాయంబుగావనంబునంబరిభ్రమించితి." భార. అర. ౨, ఆ.–2. కాలము*, "క. ఏప్రొద్దుమాద్రమునివిగ, తప్రాణునిఁజేసి తిరుధర్మనిరతినా, విప్రశిశువుబ్రైగన్యం, బాప్రొద్దయనూనముగనమాహితముయ్యెన్." నిర్వ. ౧౦, ఆ. (చూ. నెల)–3. దినము* (చూ. పదపడి.) 4. పూఁట*; "సీ. అధ్యయనంబునుయజనంబు దానంబు నధ్యాపనంబునుయాజనముఁబ్రతిగ్రహంబును ద్రికాంతియుఁదపస్సత్యశౌచంబులువిప్రధర్మంబులావ,దలఁదక్కనతనికివలనదువాణిజ్యముగ్నిగార్హస్థ్యంబు శూద్రాన్నవర్జ, నముఁనిజదారసంగమునియమంబును నిరుప్రొద్దుగుడుపుగుహింపలేమి, యునునివాసశుద్ధియును నతిథిప్రియ, త్వంబుబ్రాహ్మణులకుపలయుఁదలపను, పేర్మిసాధనముగధర్మమూలముగనా, రలవృజించెఁగాదె నలినభవుఁడు." భార. అను. ౫, ఆ.–5. ఉపఃకాలము*; రము ణల్ ప్రొద్దునమేలుకాంచి." భాగ. ౧౦, స్కం. పూ.–6. బ. ప్రసవదినము లు. "క. శుద్ధియమునిహృత్కమలము, బుద్ధామృతసమృద్ధినొందఁగఁగనియున్, బ్రొద్దులునిండుటఁజేసిల, సద్దీప్త నరాప్రభాసుతకోటినిధున్." రామా. ౩, ఆ.–(చూ. ఉద్ధియసేయు.) (ఉపఃకాలము అను నర్థమునందు కొందఱు అవ్యయముగా వ్రాసియున్నారు. అవశ్యమున ప్రొద్దిటిపూఁట, ప్రొద్దుపొంత ఇత్యాదిరూపములు సిద్ధింపవు.)

ప్రొద్దుఁగల్లు. దృ. వి. (ప్రొద్దు+కల్లు.) సూర్యకాంతశిల. "ప్రొద్దుఁగల్నాడెంపుమిద్దియలును." అప్ప. ము, కాం. (ఇట్లు ప్రొద్దుజాయి.)

ప్రొద్దుఁగొడుకు. వై. వి. (ప్రొద్దు+కొడుకు.) 1. యముఁడు; 2. శనైశ్చరుఁడు; 3. కర్ణుఁడు, 4. సుగ్రీవుఁడు. (ఇట్లు ప్రొద్దుఁబట్టి మొ.)

ప్రొద్దుచూలి. దృ. వి.——వై.——

ప్రొద్దుతిరుగుడు. దృ. వి. (ప్రొద్దు+తిరుగుడు.) సూర్యావర్తిని.

ప్రొద్దురిక్క. వై. వి. ఉత్తరఫల్గునీనక్షత్రము.

ప్రొద్దురిక్కనెల. దృ. వి. ఫాల్గునమాసము.

బాజుబందు. వై. వి. దండిటఁగట్టుకొనెడు భూషణవిశేషము. "సీ. కంకణంబులుసూడిగాల్ బాజుబందులు కేయూరహారముల్ కలికరులు." కృష్ణా. 3, అ.

బాట వై. వి. రాజమార్గము*.

బాటసారి. వై. విశే. దారినడచువాఁడు.

బాడబము. సం. వి. అ. న. బడబాగ్నిసమూహము. పుం. బడబానలము.

బాడబుఁడు. సం. వి. అ. పుం. బ్రాహ్మణుఁడు.

బాడబ్యము. సం. వి. అ న. బాడబుల సమూహము. (రూ. బాడబకము.)

బాడాసువు. సం. వి. ఉ. స్త్రీ. బాడిస.

బాడిగ. వై. వి. ఒకఁడొకనిసొత్తునుపయోగించుకొనుటకై ఆసొత్తుగలవానికిచ్చెడుధనము, అద్దె.

బాడిత. వై. వి. బాడిసయొక్కరూపాంతరము

బాడిదము. వై. వి పారిభద్రము**.

బాడిస. వై వి. వడ్లవాఁడు కొయ్యచెక్కెడు కొలముట్టు

బాడు దే. వి. మురుఁగు, ప్రాకరణము.

బాడుగోలు. దే. విశే. (బాడు+కోలు.) మానహీనుఁడు. "పెంజెము బాడుగోలునకు." హంస. ౫, అ.

బాడుదల దే. వి. (బాడు+తలఁగించుట) అవమానించుట "సీ. ధీతిఁబాతెడుపురుషులు తువెన్కనిబాడుదలఁబట్టి." లక్ష్మీ. ౨, అ. "క. బాడువలఁబట్టికొలుమునఁ, గూడనిచెడుగంపుఁదెచ్చు కొనఁజూచియుఁజీ, యాడకవిడిచిననాడనిఁ, బాడెంగొనపుఁడు దైశ్యపతిపతిపెనుకన్." కవి. ౨, అ. "శే. బాడుదలకొండఁ బట్టుముపాండుతనయ, మఖ్య." భార. కర్ణ. ౨, అ.

బాడువ. దే. వి వల్లపునేల.

బాడె. దే వి. బురద, అసుసు, పంకము.

బాధము. సం. వి. అ. న. త్రిలి. క్రి విశే. పెల్లు. విశే అధికము.

బాణ. సం వి అ స్త్రీ బాణమూలము. ఆ. స్త్రీ. అ పుం నల్లగోరంటకీ. అ పుం ము. 1 అమ్ము; (మన్మథునిపంచబాణములు—మోహనము, ఉన్మాదనము, సంతాపనము. శోషణము, నిశ్చేష్టీకరణము) 2. అశ్వపాదుఁగు. ము. ఒకరాక్షసుఁడు.

బాణపుంఖి. సం. వి. ఈ స్త్రీ. వెంపలికీ.

బాణలి. దే. వి వేపుటలోనగువానికి ఉపయోగపడు లోహపాత్రవిశేషము.

బాణవిద్య. సం. వి. అ స్త్రీ బాణసంధానకళ కాల్పుట.

బాణసంచు. వి. గ్రా. ని. (బాణము+సంచు.) తుపాకిమందుతోచేసి వేడుకకుకాల్చెడు పగలువత్తులు భూలవత్తులు బిరుసులోనగునవి.

బాణా. దే. వి. దండాయుధము (చూ. సుబిలి.)

బాణాసనము. సం. వి. అ. న. ధనుస్సు, విల్లు.

బాతలించు. దే. అ. క్రి. కత్తలవడు. "ద్వి. గుండెలులిడిచిడిచి, వడఁగనెలుంగనిబాతలింపఁగను." పవ. 3, భా.

బాతాఖాని. హిం. వి. వదరుఁబోతు.

బాతిని. హిం. వి. రహస్యముగా పంచఁబడుదూత, వేఁగువాఁడు.

బాతు. దే. వి. జలపక్షివిశేషము. (చూ.) అరేలు.

బాతువు. దే. వి. బాతుయొక్కరూపాంతరము. "మ. తల పక్షచ్ఛటద్రుచ్చిబాతువులు కేడారంపుఁగుల్యాంతర, స్థలి నిద్రింపఁగఁజూచియారెకులపచ్చన్నత్రయాతద్విజా, వలిబెండ్యికకాటకల్ మలికదాపాసంబుఁజేర్పంగరే, తులదిగ్గజాపెనఁబాలువానిఁగని నల్వన్ కాలిగోబోగ్యముల్." అము. ౧, అ.

బాద. వై. వి. బాధ. (పీడు అదబాదపరుగత్తినచ్చివాఁడు.)

బాదము. వై. వి. ఫలవృక్షవిశేషము**. (దీని గింజలలోనిపప్పును భక్షింతురు.)

బాదరము. ఉభ. దే. వి. బాదరుకొమ్ముదటిరూపము. సం. విశే. (అ. ఆ. అ.) నూలిచేసియుంబడినది. (చీర.) ఫాలము.

బాదరాయణుఁడు. సం వి. అ. పుం. 1. వ్యాసమునిః (రూ. బాదరాయణి. ఇ. పుం.) 1. వెఱ్ఱివాఁడు 3. విప్రయోగ్యుఁడైన పురుషుఁడు

బాదరించు. దే. అ. క్రి. సహించు ''క్షే. ములుకులకంటె గ్రాలు ముత్యాలరాత్రిక భసితంపుబొట్టుతో బాదరించు" (చూ ముందు వెనుకటిదరణములు.) కళి. ౩, అ.

బాదరు. దే. వి. జోడుకైత్రాసుంచెడుకట్టాలకు పుసుపాకిచెం.

బాదామము. సం. వి. అ. న. బాదముకాయ.

బాదాము. వై. వి. బాదముయొక్క రూపాంతరము

బాధ. సం. వి. ఆ. స్త్రీ. 1 దుఃఖము, 2. నిషేధము.

బాధకము. సం. విశే. (అ. ఆ. అ.) బాధించునది.

బాధించు. సం. స. క్రి. బాధపెట్టు, నొచ్చు.

బాధితము. సం. విశే (అ ఆ. అ) బాధింపఁబడినది.

బాధిర్యము. సం. వి. అ. న. బధిరత్వము, చెవుడు.

బాధ్యత. సం. వి. బాధ్యత్వము.

బాధ్యము. సం. విశే. (అ. ఆ అ.) బాధింపఁదగినది.

బాన. వై. వి. 1. కడవ*; 2. పతపుకడవ*.

బానగిల్లు. దే. అ. క్రి. బలాత్కృతమగు. (రూ. బానగిలు. ''ఉ. భూనదరీతిరాని బలఁపుల్వడి ప్రాణములుకఁ గాలంబునఁ గా, బానగిలంగనీడ్చియు కపద్మముఁగూర్పఁగవచ్చుఁగాకయా, భాగ్యవశంబునకు లమగఁగావ్యథుఁజెప్పవశంబె." ద్వా. ౧, అ.)

బానసము. వై. వి. 1. వంటః ''శా. దేవానాలవజాతివాఁడ నిను నర్థింగొల్వఁగావచ్చితిన్, సేవాదక్షతయుండుమైనెయుఁగవీచిత్తంబు నఁగామెచ్చువ, ప్లైవండఁగఁగడునేర్తుబానమునవందిచ్చోటనేరాదున, స్నేహించిమిగులంగనేవ్వఁడునులేఁడే భంగులఁజూచిన." భార. విరా. ౧, అ.—2 వంటపాల*. ''ఉ. తచ్చెదమెల్లినేడుమము దిక్కునివంచినియున్న దాకినుల్, మచ్చరికంబుపంజరపుమర్చుటకైదిభకుండునీళ్ళును, జొచ్చినదోలఁజొచ్చిరణశూరుఁడు శౌరి కరాపిధారడేఁ, బచ్చడిసేయఁగాజముని బానసముం బురుడించు చోటికిఁ." ఉ, హరి. ౪, అ.

బానసీఁడు. ద్వి. విశే (బానసము + ఈఁడు.) (వంటవాఁడు.) ''ఉ. వేత్రోకభంగిఁబాకములు విన్నవవొప్పఁగనంఘటించి నచ్చిఁగబానసీనికిని బురిఁగాననియుక్తిగాఁగమేఁ, గాటియపెట్టి తైనవాడికంబుగ వండుదు నెల్లకూరలు." భార. విరా. ౧, అ.

బానిస. దే. వి. దాసి ''క. పానిశకంజేలబానిశగనమ్ముమన." భల్లా. ౫, అ.

బానిసము. దే. వి. బానిసతనము, దాస్యము.

బానిసీఁడు. దే. వి. (బానిసము + ఈఁడు) దాసుఁడు. (ఒకానొకని దీనిని నేవకవాచ్యముగా ప్రయోగించియున్నాఁడు. ''భూఁడోలఁగావలిబానిసీలుపాటఁజచ్చిరి." అప్ప. యు, కాం.)

బాపు. దే. అవ్య. బళి. ''అ. లేమగతన్నదూపులేమననగుబాపు" విజ. ౧, అ.

బాపురే. దే. అవ్య. బాపుయొక్కరూపాంతరము. (చూ. అరె) (రూ. బాపురే. ''ఉ. అరరేదాంతి బళిరెగాంతి సుజయ్యారే ప్రసాదంబునూ, యురె దాక్షిణ్యముబాపురేతెలివిసే రాహా తవం బారయా, తర మాహాత్మ్యమహిమం బహ్వాశిలితమేధాశక్తి మజ్జారేన, ఈ కరుణారోకన ముంచుగాతమునిరా ట్కాంతరత్నా మెచ్చుచున." చంద్రా. ౩, అ.)

బాబతు. హిం వి. విషయము, రీతి, పద్దు.

బాబా. వై వి గుజ్జము. ''సీ. పచ్చలదాయిరోవలి ప్రొద్దుబాబాల త్నకించితులయారదము వలన." రామ. ౧, అ.

బాబారౌతు. వై. వి కుబేరుఁడు

బాబు వై వి రాజ్యుఁడు*.

బాము. వై వి. 1. కష్టము; ''సీ. ఏబాములెఱుఁగకయేపారుమీటిక బసులకాపరియింటబాముగలిగె" భాగ ౧౦, స్కం. పూ.—2. దుఃఖము*. ''క. నాయున్నబాముఁదలఁపక." భార విరా. ౨, అ.

బార. యు. దే. వి. అడ్డముగాచాఁపఁబడిన రెండుచేతులకొన లమధ్యపొడవు, వ్యామము. వై. వంత్రెండు (చూ. నీటికాసుపు.)

బారంగి. వై. వి. ఒకానొకమందుచెట్టు.

బారకము. వై వి. ఒరుక.

బారకాఁడి. దే వి. కోడెలను ఎద్దులతోచేర్చి మరపుటకు కట్టెడు కాఁడి

బారకాసు. ఇం. వి సైనికులుండు నివాసములు.

బారకించు. వై. అ. క్రి. కారమగు. (నాకు గొంతుకు ఒక్క బారకించియున్నది.)

బారపట్టె. ద్వి. వి. స్తంభములమీఁద అడ్డముగా అమర్చెడు నిడుపాటిపట్టె.

బారపోయు. దే. స. క్రి. చేయిచాఁచునంతగా అందినూలుతడుకు.

బారబలావతిలు. హిం. వి. పన్నిద్దరు గ్రామసేవకులు:—వంటిరెడ్డి, కరణము, పురోహితుఁడు, తలారి, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి, మాల, మాదిగ.

బారసాల. వై. వి. (చూ.) నామకరణము.

బారసి. వై. వి. ద్వాదశి. ''ద్వి. బారసిదాఁటెడుభయముననలిం, పారణగావించెఁబార్థివుండంత." భాగ. ౯, స్కం.

బారా. వై. వి. బారయొక్కరూపాంతరము. (చూ. దచ్చెక.)

బారాది. దే. విశే. (బార + ఆది.) 1. అధికము; ''వ. ఎగురుటపాలిమీఁదబారాదియగు దూరంబేగఁబోఁగువాటించి." పాణ్ఢ. ౪, అ. —2. అనేకము. ''క. బారాదిపొత్తులుండగ, పోరముఁగైకొనుచుఁ జనియెనంతజము ప్రియం, బారఁగభలకాముకులను, వారలుగుణ కట్ప్రవృత్తిఁదలఁచెదుతురే." పాండు. ౪, అ.

బారి. వై. వి. 1. ఏనుఁగుఁగాలుగట్టెడుగొలుసు; ''ఉ. అయుడివాక్యముగ్గ మదహస్తికరంబునఁగొట్టిలేదుబిం, కియనిదాఁటిమాటికిడు దిట్టతనంబునఁజొచ్చికచ్చిమేల్, రాయనదానిబారినిగళంబునఁజెట్టునకంటఁగట్టెరేఁ, ద్రాయపుఁజెంచొకండుతనుఁబట్టముబోయలు చూడనేడుగ." చంద్రా. ౨, అ.—2. నిర్బంధము*, ''తే. కాముఁడను బల్లిదపుఁజేఁటకానిబారిఁ, బడుటకెంతయునాడింబ బలుఁడుదలరి." భార. విరా. ౨, అ.—3. హింస*; ''క. నీరమునఁబట్టితిగుచుమ, దారుణముకలుమునఁబటఁగడాయక్షునిదు, రాత్రితబారినమరుంబలు, బారిగతకలేకముడిపెఁ బ్రతిభటబలముల్." హరి. ఉ. ౭, అ.—4. కరితెయుద్ధములకు నిర్బంధముగా నేర్పఱచిన దారి*.

బారిజేము. వై. వి. పారిభద్రముకే.

బారిదము. వై. వి. బారిజేముయొక్క రూపాంతరము.

బారిముద్ర. మి. వి. దీనారభేదము.

బారిసమరు. దే. స. క్రి. (బారి+సమరు.) హించించు. "శే. కాలవశత్వంబులైన లోకముల జముఁడు, బారిసమరెడుదాప్న స." భార విరా. ౫, అ.

బారిసము. దే. వి. వేసము, వాలకము.

బారిష్టరు. అం వి న్యాయవాదులలో ముఖ్యుఁడు.

బారీ. వై. వి. ఏనుఁగుకాలుగట్టెడుగొలుసు. "సీ. అలరుసంఘ్రుల వైఁడిగొలుసులుబారీలునెమ్మేని క్రొమ్మించుసిందుజాజ." చంద్రా. ౧, అ. (చూ. జోగ) (బారియొక్క రూపాంతరము)

బారు. వై. వి 1. సమూహము; "శే. మోటుఁబలకనిజాంగంబు మాటుగాఁగ, వెలయుబూవంతుఁడెనకొల్పమలయురుత్త, వారణేంద్రంబుద్వారంబుజేరిపెద్ద, బారిచేవైరిబారులబారిసమరె." రా, వి. ౫, అ - 2. వరుస*. "ప, గీ. మురపొన్నబారుచలువ, లీనునీడలజాడలనేగియేగి." పు. ౨, అ.

బారుచేపు. దే వి పెక్కుమూరలుగలతేప (చూ తేకువత్త పర్యాయము.)

బారుచేయు. గ్రా. స. క్రి. తుపాకిలో మందుగుండువేసి కూరుట.

బారుదూలము. వై. వి. నిడుపాటిదూలము. "చ. వగదపులోద కంబములపైపారినీలపు బారుదూలముల్." భాను. 3, అ.

బారువ. వై. వి. ఇరువదిమణుఁగులకొలఁది.

బార్హత్తము. సం. వి. అ. స. బృహతీఫలము. (బృహతి=ములక.)

బాల. సం. వి. అ. స్త్రీ. 1. ఆఁడుది; 2. నారికేళముకే, 3. పసుపుకే; 4. మల్లికావిశేషముకే, అ పుం. ను అయిదేండ్ల యీనుఁగుపిల్ల. పుం, స. కురువేరు. విశే 1. పదునాఱేండ్లకులోఁబడినపిల్ల; 2. మూర్ఖురాలు.

బాలకుఁడు. సం. వి. అ. పుం. పదునాఱేండ్లకులోఁబడినపిల్ల వాఁడు.

బాలతనయము. సం వి. అ. పుం. చెంద్ర, ఖదిగముకే.

బాలతృణము. సం. వి. అ. స. లేఁతకసవు, పచ్చిక.

బాలబంధు. హిం. వి. దేవనాగరిలిపినిబోలు లిపివిశేషము.

బాలమూషిక. సం. వి. అ. స్త్రీ. చిట్టెలుక, గిరిక.

బాలవ. సం. వి. అ. పుం. ఒకకరణము. (చూ. కరణము.)

బాలాజీ. వై వి తిరుపతివేంకటేశ్వరులకు బైరాగులువాడుపేరు.

బాలసంగడము. మి. గ్రా. వి. మల్లసాధనవిశేషము.

బాలిక. సం. వి. అ. స్త్రీ. 1. పదునాఱేండ్లకులోఁబడినపిల్ల, 2. కన్యక; 3. ఆఁడుది; 4 కేఁక; 5. చెవిలోగడ.

బాలిశము. సం. వి. అ. స, తలగడ, ఉపధానము.

బాలిశుఁడు. సం. విశే. (అ. ఆ అ.) 1. మూర్ఖుఁడు; 2. బాలుఁడు.

బాలీసు. వై. వి. ఒఱుగుదిండు*. "సీ. మకమాలిబాలీసుమూలి నిగళ్ళుసెన అకబాళోదండుఖా పానశీఁట." నీలా, 3, అ.

బాలెంత. దే. వి. బాలింతరాలు, ప్రసూత. "తగద. ఏటవాలైన యదియాయరఁటిబాలెంత, చేటుపకయగుచూలుచేఁగలుగుపో లెంత." (ఎంతకా—ఎంతయు.) పాప, 3, అ.

బాలెంతబోళము. దన. వి. బాలెంతకిచ్చెడు ఔషధవిశేషము.

బాలేయము. సం. వి. అ. స. పిన్నములంగికే. పుం. గాడిద. విశే. 1. బాలునికిహితమైనది; 2. మెత్తనిది.

బాలేయశాకము. సం. వి. అ. పుం. బారంగికే.

బాల్యము. సం. వి. అ. స చిన్నతనము. (మొదటివయోవస్థ. చూ. అవస్థ.)

బావ. వై వి. 1 అక్కమగఁడు; 2. మగని అన్న*; 3. తన

బావంజీ. వై. వి. ఒకానొకచెట్టు, వాగుజి.

బావి. వై. వి 1. దొరువు; "వ. విమలమణికిలాతలబద్ధసుదక పరిపూర్ణంబైన బావిచొచ్చి కట్టినపుట్టంబుదడియంద్రిక్కిన." సం. "వాపీంమశ్వాత్థలమితిశహసాః ప్రావతశలే" భార. సభా. ౨, అ —(డిగ్గియవేయు. "బావులు దీర్ఘికావళులుబెలయ." భార. సభా ౧, అ)—2. చెఱువు*. "శే కాంచియాబావియగుఁడు ంంగములునీరు, ద్రాక్షవది" (చూ. దీనిక్రిందు.) శై. ౨, అ —3. పల్లము*. "క. నీవారాజ్యముబిడిచినఁ, దాబిడుపక వెంటఁదగిలిగఁజెదప్పినిను కా, బావిఁబడద్రో చెరొఁబడఁ, దావడి నినుఁగట్టిమోహాతమును చలాత్మా." (చూ. ముందు.) వాసి. ౫, అ.

బావిడీ హిం. వి. బావి.

బావిలీ. దే. వి. ఆఁడుది కొనచెవినిధరించెడు భూషావిశేషము.

బావిలీగొలుసు. దే.వి. మగవాఁడు కొనచెవినిధరించెడు భూషావిశేషము

బావుకొను. దే. స. క్రి. 1, అన్నములోనగునది చేయినింద ఎత్తినోటనిడుకొను; "శే. పెద్ద, బావలందున్నపెన్నలుబావు కొనుచు." పారి. భూ. ౫, అ.—2. అనుభవించు. (ఎగతాళిగ చెప్పుమాట.)

బావుటా. హిం. వి. ధ్వజపటము.

బావురుఁబిల్లి. దే. వి. (బావురు+పిల్లి.) బావురనికూసెడుపెద్ద గండుపిల్లి. "క. కలభాషిణిఁజేరఁగవ, చ్చిలతాంగియుచటనుండి చేరితికటా, కలువపుబావురుఁబిల్లిని, జలుకయులలెనిద్దురాత్మ సిద్ధుండనుచున్." కళా. 3, అ. ("ఉ. పెంచినవారికిముద్దుగాక పెక్, బావురుఁబిల్లికింగలుగునామొగమోటయుకింతచిల్కపైన్." ఇత్యాదిస్థలములయందు బావురుఁబిల్లికిగండుపిల్లియనిమాత్రమర్థము. కళా. ౬, అ)

బావురుగడ్డము. దే. వి. పిల్లిగడ్డము, మేకగడ్డము.

బావురుగాఁడు. దే. వి. (బావురు+కాఁడు.) బావురుఁబిల్లి. "ఉ. బావురుగానిఁజూచిచెలపైకొనఁదల్లడమందుమూరుకే,జివరి." ఉ, రా ౪, అ.

బావురుమను. దే. అ. క్రి. (బావురు+అను.) (జనకూన్యమగుటచే) బావురుమని మూఁతమ్రోఁగలవియగు.

బాష్పము. సం. వి. అ. స. 1. కన్నీరు; 2. కొయ్యమూత. పుం. 1. అవిరి; 2. ఇనుము.

బాష్పిక. సం. వి. అ. స్త్రీ. ఇంగువత్రాను. ఇంగువత్రాని ఆకు. (అనిరొందటు.)

బాస. వై. వి. 1. సంస్కృతాదిభాష; 2. ప్రతిజ్ఞ*; "ఉ. నెట్టన నన్నుఁ జక్కఁగ రుణీకరణంబు విశిష్టయైన ధాత్రీ, బట్టముఁ గట్టి దేవియుఁ బాసవిభాషణ వ్యాకృతిసెగ్గు గాఁ, బట్టకవిత్స." (చూ. వెనుక.) కాశీ. ౫, ఆ.–3. ప్రమాణము*; "ఎ, గీ. పలిచిరాగాని ప్రోలున బిడ్డ పలుకులకుఁ దిరముగా నిచ్చి సెగ బాసఁ జేసి పెట్టి, చాలు పేరింటి మూఁకతో డిసోలిఁ గూడి, తానుఁ దమ్ముఁ డును దగనయోధ్యకును వచ్చె." య. 3, ఆ.–4. వ్రతము*; "ఉ. భూసురకోటి వేఁడుటయుఁ బోడిగఁ బ్రాణములైన నిత్తునా, బాసది సేతలోకము సఁ బ్రస్ఫుటమెంతయు." సం. "వ్రతం నైమమలోకోయం వేత్తి కృష్ణః భాషసే." భార. అర. 2, ఆ.–5. సంకేతము* "ఆ. పాండురాజసుతులు బాస పైనఁ దవడి, గడచియజ్ఞము నడుగాలు ద్రవ్వ, నున్నయట్టి వైన వివ్వ నాథుతో, సంధిసేయుట యొవ్వనము చితము గ." భార. విరా. 3, ఆ.

బాసట. దే. విశే. వి. సహాయము. "ఎ, గీ. బాసటై రథికులు బలసి కొలువ." భార. భీష్మ. ౧, ఆ.

బాసనము. వై. వి. వంటపాత్రము*.

బాసము. వై. వి. జాలె*. (చూ. ఒలె)

బాసవాలు. వై. వి. 1 దేవత; 2 ఋషి. (పల్లవరము గుదో ఉకారమునకు వికల్పరుగాలోపము "సీ. ముంగిళ్ల బాసవాల్ ముద్దియలిడిన ముగ్గులు పుష్పవలికి నిండు తెలివి నింప." య. ౨, ఆ.) (దీనికి సరియైన సంస్కృతపదము గీర్వాణుఁడు.)

బాసవాల్దొర. ద్వి. వి 1. ఇంద్రుఁడు; 2. ఋషీశ్వరుఁడు.

బాసాడు. ద్వి. అ. క్రి. (బాస+ఆడు) మాటాడు, భాషించు. "ఎ, గీ. ఎల్లనృపులు గొలువ నెఱుఁగ బాసాడి." ఆము. ౧, ఆ.

బాసికదండ ద్వి. వి. (బాసికము+దండ.) తలముందు ప్రక్కఁ గట్టఁబడిన పుష్పహారము.

బాసికపట్టు. దే. వి. (బాసికము+పట్టు.) పద్మాసనము.

బాసికము. దే. వి. వివాహకాలమునందు వధూవరులకు నొసటఁ గట్టెడు ముత్యము ప్రక్కలేర్పడిన ముత్తికాదిహార విశేషము, అలాముకము "మ. వమరాజన్యకిరీటరధినవమున్స్వర్లోకవాత్సల్యభ, వ్యశతీకల్పిత కల్పదామఘటితంబై ముత్తెపుం బాసికం, బెసఁగెంగా దనశైలరోహణముహోళ్యంగంబు పైనుద్భవిం, చు మురదీవ్య వతిత్రిరూపవిపుల ప్రోతో విశేషంబనఁగ. వసు. ౫, ఆ (మునుపటి వారర్థమిట్లు వ్రాసి యున్నారు. ఇప్పటివాడుకయందిది యర్ధచంద్రాకారము గాఁ గనఁబడుచున్నది.)

బాహా. సం. వి. ఆ. స్త్రీ. బాహువు, భుజము, చేయి.

బాహాటము. వై. విశే. బయలుపడినది, బహిరంగము.

బాహిరపోవు. ద్వి. అ. క్రి. (బాహిరము+పోవు.) 1. బయలుపడు; "క. కావున వంచన బాహిర, పోవక యుండఁగ రిపులఁ బోరిఁ బరిమార్పం, గావచ్చునే? యట్టిద, నావలపటు గాక తక్కనసువలదు సుమీ." భార. విరా. ౨, ఆ.–2. మూర్ఛిల్లు. "ఆతండు సొలియు సుబాహిరపోవకయుంటే." (దీని ముందటిభాగము. చూ. కట్టియ కడ.) భార. శల్య. ౧, ఆ.

బాహిరము. వై. విశే. 1. బయలుపడినది; "ఆ. అపుడింతకుముందు పోనంబు నిక్కిన, సంబుగుప్తవర్తనములు గాఁగ, కలువవలయునప్పటి కాలమున్నయెడల బా, హిరములైనఁ గలని క్కుగులకుట." భార. విరా. ౧, ఆ.–2. వెలియైనది. "తే. వలయునన్న పానంబులు బలుదెఱఁగుల, నేర్పు విభము నసేమిడిఁ గూర్చి పెద్ద, నున్న నీవు తయోగింపనొల్లవనిక, బాంధవము నకు నీతి బాహిరంబు." భార. ఉద్యో. 3, ఆ.

బాహుజాఁడు. సం. వి. అ. పుం. రాజేవాఁడు, బుజియము పుట్టువు. విశే. భుజమునందు పుట్టినవాఁడు.

బాహుద. సం. వి. ఆ. స్త్రీ. ఒకయేఱు. అ. న, ము. బాహుపురి.

బాహుపురి. వి. వి. సందికడియము, కేయూరము.

బాహుమూలము. సం. వి. అ. న. చంక, కక్షము.

బాహులము. సం. వి అ. న. బాహుత్రాణము. (చూ. తను త్రాణము) పుం. కార్తికమాసము.

బాహులేయుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి.

బాహుళ్యము సం. వి. అ న. బహుళభావము.

బాహువు. సం వి. ఉ. పుం, స్త్రీ. భుజము. (రూ. బాహు.)

బాహ్యము. సం. విశే. (అ ఆ. అ.) వెలుపలిది, వెలియైనది.

బాహ్లికము. సం. వి. అ. న 1. ఇంగువ; 2. కుంకుమపువ్వు. పుం. 1. ఒకదేశము; 2. ఆదేశమునందు పుట్టినగుఱ్ఱము. డు. ఒకరాజు. (రూ బాహ్లీకము.)

బాళి. దే. వి. కాంక్ష. "సీ. శ్రీసూర్యకులసుధాసింధువాకాంక్షించి పాలముంచి ఇటిపైబాళిమాని." ఉ, రా. ౧, ఆ.

బి.

బింకము. దే వి. 1 బిగువు; "వాపుడుఁ జిత్రరేఖ వదనంబున బింకము మీఱఁ బల్కె." ఉ, హరి. ౫, ఆ.–2. గర్వము; "శే. కాలమును మాపటేఁడు బింకంబుతోడ, నరకుసేయుఁ ధీరతరతమిత్ర, వారణముఁ గూల్పఁ జూచు కటారికోల, వెండి బొట్టియ బలెఁ దోఁచె వేగుఁజుక్క." పర. 3, ఆ.–3. నిక్కు. (చూ. నయము రెండవ యర్థమునుదాహరణము.)

బిందము. వై. వి. సమూహము. "కోనమునికిబింతంబులు." అచ్చ. యు, కాం.

బిందియ. దే. వి. బిందె. భాను. ౪, ఆ.

బిందీ. వై. వి. చేఱుచుక్క*. కృష్ణా. 3, ఆ.

బిందుతంత్రము. సం. వి. అ. న. 1. చదరంగము; 2. నెత్తపలక.

బిందువు. సం. వి. ఉ. పుం. 1. నీటిబొట్టు; 2. చుక్క; 3. సున్న; 4. శుక్రము; 5. భ్రూమధ్యము; 6. దంతక్షత విశేషము.

బిందె. దే. వి. గొంతుసన్నముగానుండెడు లోహపాత్రవిశేషము. (పసిఁడిబిందె, మట్టిబిందె. ఇత్యాదిస్థలములయందు పాత్రము మాత్రమర్థము.)

బింబము. సం. వి. అ. న. 1. ప్రతిబింబము; 2. దొండపండు; 3. ప్రతిమ; 4. సమూహము. పుం. తొండరవెల్లి. పుం, న. (చంద్రసూర్య) మండలము.

బింబిక. సం. వి. ఆ. స్త్రీ. దొండ, తుండికేరి.

బింబితము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రతిబింబించినది.

బింబోష్ఠి. సం. వి. ఈ. స్త్రీ. 1. దొండపండువంటిపెదవిగల యాఁడుది; 2. ఆఁడుది.

బికారి. వై. విశే. 1. భిక్షగాఁడు; 2. అప్రయోజకుఁడు*. "ఎ. గీ. ప్రయోగమునకు, బుద్ధిగాఁ గూర్పుటకుఁ బెట్టోడుకడఁగ, గడనుల బికారి యందిగ్రుద్ది." కవిత. ౧, అధికారము.

బికాసి. వై. విశే. భిక్షగాఁడు.

బిక్క. వై. విశే. భిన్నము, విరుపేద.

బికిరము. వై. వి. భిక్షము. "సీ. తొనన్న భూర్జాభిధానయయుక్తను మాన్ప దొకనాడుఁ జనతేఁడబికిరమెత్త." వసు. ౧, ఆ.

బికిరాలమారి. వ్య. విశే. భిక్షమెత్తునట్టి స్వభావముగలవాఁడు.

బిక్కి. దే. వి. అక్కోటకము.

బిక్కిరించే. దే. స. క్రి. ఉక్కిరించు. (చూ. బిలబిల.)

బిగ. దే. త్ర. క్రి. విశే. బిగియు (బిగఁగొట్టు, బిగఁబట్టు మొ.)

బిగాది. దే. విశే. ధూర్తుఁడు. "సీ. ఆకారాయబిగాదియడిబంద సుందరుఁడమొండికట్టుగుల ముమొప్పగోళ్ళ." పాండు. ౫, ఆ.

బిగి. దే. వి. బిగువు. (బిగివదలకున్నది.)

బిగించే. దే ప్రే. బిగియుంచుయొక్క రూపాంతరము. "అంక విలంబిఁబ్పచేతముఁ జదుముగా బిగించుచు." పా. 3, ఆ.

బిగితము. దే. విశే. (బిగి+ఇతము.) దృఢము. "సీ. బిగితంపు ముష్టిఁగంపితయైనయసిధారవిముక్తరాష్ట్రులవిలచిలచి." పారి. ఈ. 3, ఆ.

బిగిబద్ద. వ్య. వి. రెండుగాఁడికమ్ములకునడుమవేయుబిగువుబద్ద.

బిగియు. దే. అ క్రి. 1. బిగువగు, (బిగియఁగట్టుము.) 2. బిగువు చేయు. "క. పితృపైతామహమగుగూ, ఢితియంత్రయుఁజక్కఁగను చెచ్చరవాకి, ద్విత్తరునిఁగాననుఁజూడకు, ధృతిసీననవిరిసిరెని తెగిరత్ను నికిగా." మార్క. ౬, ఆ.

బిగుచే. దే. ప్రే. బిగియఁజేయు, బిగించు. "క. వదవదిచేతులు బిగిచిన." వి, పు. ౬, ఆ.

బిగుతు. దే. విశే. వదులుకానిది. (ఈరడియము చేతికి బిగుతుగా నున్నది.)

బిగువు. దే. వి. 1. బింకము; 2. బిగిబద్ద; 3. త్రాటికొలికిని ఒకదినుసుకొలత.

బిగువుకొను. దే. అ. క్రి. బిగువగు.

బిగ్గ. దే. త్ర. క్రి. విశే. బిగయొక్క రూపాంతరము. (చూ. పిల్లఁగ్రోలు)

బిగ్గర. దే. త్ర. క్రి. విశే. 1. గట్టిగా; (బిగ్గరమాటాడకుము.) 2. దృఢముగా. "సీ. మొలకట్టుకాసెకోమురిగానాంటంబుపేర్చి బిగ్గరదించునెనఁబెట్టి." రుక్మా. ౧, ఆ.

బిచానా. హిం. వి. పడక.

బిచ్చగాఁడు. వ్య. విశే. (బిచ్చము+గాడు.) భిక్షమెత్తువాఁడు, భిక్షుకుఁడు.

బిచ్చము. వై. వి. భిక్షము, తిరిపము.

బిజాగు. దే. స. క్రి. బొంకు. "క. బిజాగడిమాటలుచెవినిడి, విజయునిగుధర్మనిరతు విర్వలదరితుగా, సుజనుఁగుమారునిలీలాం, గజనింబోవాడుకొంటిఁగడనేదనుచుగా." పా. 3, ఆ.

బిటారము. దే వి. విలాసవిశేషము. "ద్వి. రాజకళైవాలరమణీయ రోమ, రాజీలతలబిటారముబజాటింప." విష్ణు. పూ. ౨, ఆ.

బిటారి దే. విశే. (బిటారము+ఇ.) బిటారముగలది.

బిట్టుబిట్టు. దే. వి. (బిట్టు+బిట్టు.) మిక్కిలిబిగువు. "క. అనభుడు నట్లూకాయని యానతివిభ్రునియంటికేగియ, ల్లనవఁటొంటియమ్మి వదిలంబుగఁజూచినమీఁఇదుండుని, బ్బిసఁగని బిట్టుబిట్టఁదనచిత్తము అల్లనమెటుఁజేరకోఁ, గనుఁగొని యుంతప్రొద్దిటుఁ గామినిరాఁగక నేమి నాథుడుగా." భో. ౪, ఆ.

బిట్టు. దే. అవ్య. 1. శీఘ్రము; "మ. వితథుండైకారలిందోనిబంటు చనముగా నేగంబుసొప్పుంగలి, ట్టరదంబుగాడికుదుర్త." భార. భీష్మ. ౨, ఆ. (చూ. బెట్టు.) 2. శీఘ్రముగా. (చూ. వడలు. మొదటియర్థము నుదాహరణము.)

బిట్టుబిట్టు. దే. అవ్య. (బిట్టు+బిట్టు.) తటాలున. "మ. అతనియే తెంచుటబిట్టుబిట్టునికాంతల్ విస్మయాక్రాంతలై." భో. ౫, ఆ.

బిడ. దే. వి. బిడ్డయొక్క రూపాంతరము. (ఇది అ, ఈ, ఏ శబ్దము లకు అనుప్రయుక్తమై స్త్రీవాచకమగును. ఉదా. అబిడ, ఈబిడ ఏబిడ. చూ. బిడారు.)

బిడము. సం. వి. అ. న. అట్టువ్వ.

బిడాయించు. హిం. వి. ఒకదానిలో మరియొకదానినుంచుట.

బిడారము. దే. వి. 1. వాసస్థానము, "అప్పటికీఁ బిడారమూ కడలి." చంద్రా. ౨, ఆ. 2. ఖడిది. "వ. మున్నాయితంబు చేయించిన బిడారంబు ఆసక్తుయాదవ్రులవిడియించి." జై. 3, ఆ.

బిడారు. దే. వి. 1. వాసస్థానము; "సీ. ఈసెలందియుఁదల్పైఁ డిలోసెలంది, యాసెలంత లతాంటులేసెలంత, యువుపొనిరద శ్రేణియెసుపాణి, యాబిడారుమృగీమదశ్రీబిడారు." విజ. ౧, ఆ.—2. చనువు, లంబాడితండ.

బిడాలకము. సం. వి. అ. న. హరితాళము. పుం. 1. పురుఁగు చట్టము; 2. నేత్రౌషధవిశేషము.

బిడాలము. సం. వి. అ. పుం. 1. పిల్లి; 2. కనుగ్రుడ్డు, కంటి తెల్లు. (అనికొండలు.)

బిడాలవణము. అవ్య. వి. ఒక యుప్పు.

బిడియము. దే. వి. సిగ్గు. "ద్వి. మదివిడియంబువదలి." పా. ౫, భా.

బిడువు. దే. వి. అవకాశము. విశే. అవకాశముగలది.

బిడెము. దే. వి. బిడియముయొక్క రూపాంతరము. "త. మొగము బిడెంబునెన్నడటిమ ంగురులుగా గగుర్కొందుచూపులుగా." ఉ, రా. ౬, ఆ.

బిడౌజుఁడు. సం. వి. 5. పుం. ఇంద్రుఁడు.

బిడ్డ. దే. వి. 1. శిశువు; "త. తల్లిదం, డ్రులనిజాగ్రనూనుల నటుప్రచురోత్సుకంబెంచెన్నని, డ్డలనెడుకొమ్మఁబల్లులు దృఢం బగుముద్దులనీసకుండ.నే." భో. ౧, ఆ.—2. కొడుకు; 3. కూఁతురు.

బిడ్డఁడు. దే. వి. 1. కుమారుఁడు; 2. కొడుకు. "సీ. అంతఁ జూడాకర్మమాచరించిరి బిడ్డనికిగృహ్యోక్తంబప్రోక్షణియమునరత." కాశీ. ౪, ఆ.

బిడ్డకుట్టు. దే. వి. ప్రసవవేదన, అమసన్నము.

బిడ్డతల్లి. దే. వి. బాలెంతరాలు, ప్రసూత.

బిడ్డె. దే. వి. బిడ్డయొక్క రూపాంతరము. (చూ. కైవాసుక.)

బిత్తరపోవు. దే. అ. క్రి. (బిత్తరము+పోవు.) చలించు.

బిత్తరము. దే. వి. 1. శృంగారచేష్ట; "త. కెన్నెలబ్బులుగులమొత్తం బులబిత్తరంబులుబుమెత్తవడి." నీలా. 3, ఆ.—2. ప్రకాశము. "ద్వి. కుల్లైన, బిత్తరంబులుమిన్నుచెదురబూలుఁ, గత్తులు." హరిశ్చ. ౨, భా.—విశే. 1. చంచలము; "అనిమేషమత్స్యములుహెచ్చి బిత్తరచూపులుగా." కాశ్. ౨, ఆ.—2. చరము. "వెలయుగంధి బిత్తరపుమాటలు." అని. ౨, ఆ. (చూ. బిత్తరి, బిత్తరించు.)

బిత్తరములాడు. దే. అ. క్రి. (బిత్తరములు+ఆడు.) శృంగారించు. "సీ. కరద భ్రుకుభ్ర విభ్రమలీలావిస్ఫురద్గాఢకౌక్షములు బిత్తరములాడ." వి, పు. 3, ఆ.

బిత్తరి. దే. వి. (బిత్తరము+ఇ.) 1. శృంగారచేష్టగల ఆఁడుది; 2. ఆఁడుది. "క. మురుఁజత్రలిభపుఁగవిచి, త్తరివెలుఁగులరాగ భూతిఁదగవిడిచిగురా, కరయఁదిగఁదుడిచియలుల, విరిబోనము వోయఁదలిసెవెలుఁపునృపింతో." కా. 3, ఆ.—విశే. శృంగారచేష్టగలది. "బిత్తరివాలుఁజూపులన్." రాజ 3, ఆ.

బిత్తరించు. దే. అ. క్రి. 1. వరవగూడు; "వ. రామకామోదంబుతో మంతకంబాడుమెఁతులనెత్తావులకు, మెఁతులనెత్తావులతో బిత్తరించుటీరకంబులసారభంబున." కాశీ. 2, ఆ.—2. శృంగారించు; "సీ. వేణీభరంబుపైవిహరించువిహరించిబింబాధరంబుపై బిత్తరించు." ధీ. ౪, ఆ.—3. చలించు; "కన్నులుబిత్తరింప." హై. ౧, ఆ.—4. ఊఁగాడు. "సీ. కదుమనోజ్ఞములైనకర్ణపార్శ్వంబులఁజెనుపాఁపపోఁగులుబిత్తరింప" ధీ.. 3, ఆ.

బిత్తల. దే. వి. (చూ.) దిసమొల.

బిత్తలి. దే. విశే. (బిత్తల+ఇ) దిసమొలవాఁడు, దిసమొలది, "అత్తిబిత్తలై." పాంచ. ౨, ఆ.

బిత్తెడ. దే. వి. చక్కిలములులోనగువాని చేర్చియుత్తెడు లోహసాధనవిశేషము.

బిద్దము వై. విశే. భిన్నము. "ఉ. గద్దియడిగ్గి కౌశికుఁడు గాదిలిసూనుఁడుగొండపట్టినన్, మద్దిమదద్భుకాఁతురుణిమూఢత రెండవపుత్రుడైననుం, దద్దయుపేద్కఁజూతునని తాలిమి లేకనఖాంకురంబునన్, బిద్దమునేపెమైనగమునిండనిగర్భముతోడియండమున్." కాశీ ౬, ఆ.

బిద్దు. దే. అ. క్రి. చేప్పు. (చూ. దోరు.)

బిద్ద. దే. వి. దుర్గతి, నరకము, బిత్త.

బిబ్బరించు. దే. అ. క్రి. (పులి) కూయు. (చూ. బిబ్బరింత.)

బిబ్బరింత. దే. వి. పులికూఁత. "ఉ. గబ్బునమృకోకంబయిమొగంబడుకన్నదరువర్ణముల్ వడం, బ్రొబ్బుమఁగార్హొగిల్లరొదతోఁజెరలాడను బిబ్బరింతగా, దుబ్బిబ్బిసంజ్ఞగాఁగఁజెవ్రలూఁదినవల్లపుఁడురివ్రాలఁగా, బెబ్బులిగొంతుక్రొలగఁజిపెల్లకమార్చెడ దెల్లడాఁటుమన్." ఆము. 3, ఆ. (వ్రాతప్రతులయందు పదమిట్లు కనఁబడుచున్నది.)

బిబ్బిలికాయ. దే. వి. ఆఁడుదానికాలిమూఁడవవ్రేలియాభరణము. "సీ. తరుఁబులిల్లాండ్లు బిబ్బిలికాయలును మట్టియలు సీరమద్దులు నందియలును." కళా. ౭, ఆ.

బిబ్బి. దే. వి. 1. తోరణము; "మ. జనన్వాదత్పురిసంభభిన్నగరమున్ సాధింపఁగాఁగోరియా, ప్సరసముల్ నేకులనెత్తులక్కరబిబ్బిలాయనన్గామించునట్లు, చిరకఁక్రొవలపొధజాలములపై జీమూతసంఘాతము, ద్ధరిమైనెత్తినయుత్తరాలగమిచందం బందిపెంపొందఁగన్." (మకరబిబ్బియనునది జీవగఱ్ఱలోనగువానివంటిదని యొంచుంగవలయు.) చంద్రా. ౧, ఆ.—2. తురుష్కులయంతఃపురస్త్రీ. "సీ. ఎడలపైఁబొదలుపయ్యెదలజాఱఁగఁజాఱబిబ్బిలకునుమున్ను గులబ్బఁజేసె." తను. ౧, ఆ.

బిబ్బోకము. సం. వి. అ. పుం. నాయికకు గర్వాతిశయముచేత ఇష్టవస్తువునందుఁజూపునియనాదరము. (మొదటిరూపము బిభ్బోకము.)

బిమ్మిటి. దే. వి. 1. వివశత; "ఉ. వెలఁదియొకర్తుచెలిపారిపోలుకలా ముయపాత్రిఁబూర్ణనం, వలితరంగములైవాదలుపాఱఁగఁదోఁచుసుధాంశుమండలం, బలయుఁగరాళరాహువదనాహితిక్రుక్కికరంబు బిమ్మిటిన్, గలఁగిపొరింటోరిమెవణఁకుకైవడిఁగాఁగనయిక్కనయ్యెడన్." లక్ష్మీ. 3, ఆ.—2. సంకోచము. "ఉ. కాంచివిరించిసందరుఁడుకన్నులుబిమ్మిటినొందడిందియు, క్కించుకకొంకుదెల్ తనియుమాదరుదగ్రమహోగ్రదీప్తిలోఁ, బంచముఖుకేళీశ్లాఘనిభాసిలలాటమురుజ్జ్వలరోధరున్, సంచితసత్కృపారసవశంబదు సాదికసిన్ వృషాకసిన్." పాండు. ౨, ఆ.—విశే. వివశము "క. కరికోటికబిమ్మిటియై, హరిసదితిక్రుద్ధకాంఁదియైరథతతికిన్, సరిద న్నిఁతొవలయిత, తక్కరవాటకరాళఘూకితిఁతచేర్పెన్." హరి. ఉ. ౭,

బిమ్మిటిగొను. దే. అ. క్రి. (బిమ్మిటి+కొను.) వివశత్వమునొందు. "ఎ, గీ. పేర్పుకల్లడమునఁబిమ్మిటిగొనియును, చిత్తము." భార. ద్రో. ౨, ఆ.

బిమ్మిటిపోవు. దే. అ. క్రి. (బిమ్మిటి+పోవు.) 1. వివశత్వమునొందు; 2. మూర్ఛిల్లు. "అంగదునాప్రజంఘుఁడున్ బిడికిటబిట్టుగాఁబొడువ బిమ్మిటిపోవుచుఁజేతి." రా. యు, కాం.

బియ్యము. దే. వి. పొట్టూడదంచినధాన్యము, తండులము.

బిరడ. దే. వి. 1. తంబులలోనగువానికంఠిముట్టెడుతటిమెనగొయ్య; 2. కుంకాయబుఱ్ఱలోనగువాని మూతికిపెట్టెడుతటిమెనగొయ్యకుముకలోనైనది.

బిరబిర. దే. ద్ర. క్రి. విశే. అతిత్వరితముగా. "త. బిరబిరఁద్రిప్పనైమటయు బెట్టుగనెత్తురునోరఁగ్రక్కుచున్, ధరణీతలంబునం బడియె." వి, పు. ౭, ఆ.

బిరిక్. దే. వి. మెడనుధరించెడు భూషావిశేషము.

బిరుదము. సం. వి. అ. పుం. సామర్థ్యచిహ్నము.

బిరుదాయత్తు. వై. విశే. బిరుదుగలవాఁడు.

బిరుదు. వై. వి. 1. సామర్థ్యచిహ్నము; (వానికి విద్వత్సార్వభౌముఁడని బిరుదుపేరు)—2. శౌర్యచిహ్నము*; "సీ నవ్వెడు తలలనుగ్రవ్వరుచేతుల బిరుదులువెట్టినచరణములను." భార. కర్ణ. 3, ఆ.—3 ప్రతిజ్ఞ*. (వానికి బుద్ధిమంతులతోఁగాని ఇతరులతోఁజేరఁగూడదని బిరుదు.)-విశే. 1. సమర్థుఁడు, సమర్థము*, "సీ. భారంబునకుఁజాలిధూరీణత్వాధ్యమై బిరుదైనయోద్ధధూమురునిచ్చి, వరుఁడుధేనదళమిరవొందనిచ్చిన, భటుమువడయు." భార. అర. ౪, ఆ.—2. శూరుఁడు.* "బిరుదులైనను బిత్తికిఁవాంద్రముసైనఁకంఠుచోఁగడపఁడు జముఁడు." భార. స్త్రీ. ౧, ఆ

బిరుదులాడు. ద్వ. విశే. (బిరుదులు+ఆఁడు.) ప్రతిజ్ఞావంతుఁడు. "సీ. అర్థితోనోవధీశ్వరుఁడాదియైన, పెండ్లికొడుకుల నెల్లనుబిలువఁబంచి, గబ్బితనమునఁజగదీశుఁగాలకింతుఁ, బిలువఁబంపకమానెనబ్బిరుదులాఁడు." ధీ. ౨, ఆ.

బిరుసు. దే. వి. 1. కాఠిన్యము, "ఎ, గీ. తిరుగఁడొకమాత్రమునను వచ్చుబిరుసుచూడ." కళా. 3, ఆ.—2. బ. బిరుసుఁగ్రోవి. (చూ. చంద్రజ్యోతి.) (వృత్తియందేకవచనాంతము.)-విశే. కఠినము, "బిరుసుగనేటికిఁగాదలమ్రెలెదు." హై. ౭, ఆ.

బిరుసుఁగ్రోవి. దే. వి. (బిరుసు+క్రోవి.) ఒకదినుసు బాణసంచు. "బిరుసుంగ్రోవిముట్టించినతెలంగు." కళా. ౮, ఆ.

బిఱబిఱ. దే. ద్ర. క్రి. విశే. అతిత్వరితముగా. "ఉ. దంపతుల్, బిఱబిఱఁజొట్టుచున్బిరిబిట్టలకైవడిఁభోరిరింతయున్." చంద్ర.

బిజాన. దే. క్రి. విశే. త్వరితముగా.

బిజీన. దే. క్రి. విశే.——పై.——"క. కడుకఁడిదృష్టి కింకవెలిగాఁబోఁదరుండిబిజీనఁగ్రుదుచె, చెడల." చం. ౨, అ.

బిజీలున. దే. క్రి. విశే.——పై.——"క. అప్పలుకు లాలించిబిజీలునఁ జనుదెంచుకలకరులంజూచి." చంద్ర.

బిఱుబిఱ్ఱు. దే. వి. జాలులోనగునవిపడుటయందగు ధ్వన్యనుకరణము. "క. అలచేతిత్రాలుగనున, త్రుటీబడినాక యంపకట్టె దానిఁదెరలఁగా, బిఱుబిఱ్ఱునఁజాలుంబడఁ, దెలిసియుఁగనలేమి పాకుతిరుగుడుపడియెఁగా." ఉత్త. ౬, అ.

బిఱుసు. దే. వి. 1. కాఠిన్యము; "క. ఉఱుకు చుసేకతినముష్టిఁగా, నెఱిచెదనడిరెఁవ్రాఁడిచినిజధుజములయు, క్షితిమెఱయువానిసంపులు బిఱుసునవెనుకకుఁగుదించిపెడకేల్గట్టెఁగా." కళా. ౭, అ.— 2. బ. బిరుసుఁగ్రో.వి. విశే. కఠినము.

బిఱ్ఱు. దే. వి. బిగువు (చూ. బిట్టబిఱ్ఱు)

బిఱ్ఱబిగియు. దే. అ. క్రి. (బిగియు+బిగియు.) మిక్కిలి బిగిసి కొను. "శీ. పెద్దలయ్యుఁదకడుబిఱ్ఱబిగిసియుండ్రు, కట్టియాధి మానములను గర్వముఁబట్టి." కాశీ. 2, అ.

బిఱ్ఱు. దే. అ. క్రి. బిరుసగు. "ఉ. క్రూరతుఁజావులుఁగానిసుర కోలలు నుగ్రతమోముసెత్తుటఁగా, చేరినకోరమీసములు బిఱ్ఱినవెం డ్రుకలుఁగాగృశత్వముం, గూరినదేహముఁగా వెడఁదకుక్షియుఘోరర దంబుఁగల్గియుఁ, పారినభ్రుకుటీముండురుగ్రబలుండొరఁడట్వసం బునఁగా." భో. ౪, అ.—వి. 1. కఠినబిగువుగానిఱుచుటకై దార ముగట్టియాడ్చియానించెడుకొయ్య; 2. ఉద్ధతి. విశే. ఉద్ధతము.

బిలకము. సం. వి. అ. పుం. (చూ.) పల్లిక.

బిలము. సం. వి. అ. న. 1. రంధ్రము; 2. గుహ. పుం. ఉచ్చైశ్శ్రవము.

బిలేశయ. సం. వి. అ. స్త్రీ. ఉడుము. అ. పుం. ము. 1. పాము; 2. ఎలుక.

బిల్ల. దే. వి. 1. వలువనిగుండ్రనివస్తువు; (కోలుబిల్ల. మొ.) 2. గుండ్రపుతలగడ; "కుఱుగద్దెబిల్లఁద్రొక్కొనముదివి" అను. ౪, అ.—3. ఖండము; "ఎ, గీ. కల్లుబిల్లలుచేసివెగ్గలముదెప్ప." పారి. 3, అ.—4. వీరజాతివారికగ్గధూపాదివేషము; "ద్వి. బెడఁగొండువీరులబిల్లలుగట్టి" పల. 3, భా.—5. (సూర్యచంద్రుల) బింబము; 6. కపిలేరాల్పము; 7. జాళ్లవనివాఁడు దిండుగఁటించెడుకర్రము; 8. మెదలోనగుచోట్లయందు గుండ్రముగాలేచెడు సెత్తురుగడ్డ. విశే. గుండ్రనిది.

బిల్లకట్టు. దే. అ. క్రి. మెదలోనగుచోట్లయందు సెత్తురుగడ్డ కట్టు.

బిల్లకట్టలు. దే. వి. బ. తమలపాకులనుచెలకు ౙ్రందనుపీఁదర వంతనచేసి కట్టెడుకట్టలు.

బిల్లగోల్లు. దే. వి. బ. (బిల్ల+గోల్లు.) బాలక్రీడావిశేషము. (చూ. అందలము.) (ఇది బిల్లగోడని ఏకవచనాంతముగాను గానఁబడుచున్నది.)

బిల్లచెప్పులు. దే. వి. బ. కోలుబిల్లలుచ్చులమర్చినచెప్పులు. "వ. కేకడలకోడిబిల్లచెప్పులుదొడిగి." వి. పు. 2, అ.

బిల్లవాలు. దే. వి. బ. క్రాయుతము.

బిల్లిక. దే. వి. (చంద్రసూర్యుల బింబము.) (బిల్లయొక్క అల్పార్థకము.)

బిల్లకా. హిం. వి. ముత్తెములనిచ్చుగుత్త.

బిల్వము. సం. వి. అ. న. మారేడుపండు. పుం. మారేడుచెట్టు.

బిల్లు. దే. వి. పొత్రకము.

బిస. దే. వి. 1. యంత్రపుకీలు; "వ. మృగయుండుబిసయొద్ది సంఘటించినకాలితోఁనులంబడి." పాన్వ. ౪, అ.—2. యంత్రము. "సీ. వంకులుగుదియలుకలత్రాళ్లుమోకులుబిసలుమారుఅమ్ములుపెద్ద బిండ్లు." కుర. ౧, అ.

బిసకంఠిక. సం. వి. అ. స్త్రీ. 1. పెద్దవెంటికొక్కెర; 2. వెంటికొక్కెర.

బిసప్రసూనము. సం. వి. అ. న. తామర, పద్మము.

బిసబిస. దే. వి. వేగము. "బిసబిసఁబోకయుయ్యనదిండ్లుఁడు." పాంచా. ౪, అ.

బిసము. సం. వి. అ. న 1. తామరతూఁడు; 2. తామరతీఁగ.

బిసరుహము. సం. వి. అ. న. తామర, పద్మము.

బిసాతు. హిం. వి. శక్తి, బలము.

బిసి. దే. వి. కఠినబిఱ్ఱు. (చూ. బిఱ్ఱు.)

బిసిని. సం. వి. ఈ. స్త్రీ. 1. తామరతీఁగ; 2. తామరకొలను; 3. తామరదంపర.

బిసిబిసి. దే. విశే. లగువుబిగువుగలది. "సీ. విభుఁడుదండనెయిది బిసిబిసియన్నవాఁడెంతగబ్బివేయఁదిలగ్రమమెయనియు, నతఁడీదినరకునేయమిగభాదించినవుడేమియగుదురివలలయనియు, రతికేళు రుఁడుసర్వజ్ఞుఁడు ప్రియుఁడునీకొఁదినపదముభిలిలనుమనియు, వలిగొన్న మిసుభావాక్తిదినిబింతకడయుఁటొప్పమియిట్టుదలఁపవనియు, మఱియునెన్నేనిబిసిబిసిమాటలమరఁ, బ్రియమువెప్పియు నదరశైచియుహితాను, వృత్తిఁదెలిపియుశోకకొంతమెత్తపడఁగఁ,జేసి కేల్పట్టితిగిచెవాచెలువఁగదల." ప్రభా. ౫, అ.

బిసివోవు. దే. అ. క్రి. (బిసి+పోవు.) వట్టువడలు.

బిస్త. దే. వి. దుర్గతి, నరకము, బిద్దె.

బిస్తము. సం. వి. అ. పుం. కర్షమెత్తుబంగారు, మాడ.

బిస్తి. హిం. వి. తోలుసంచులతో నీళ్లుమోయువాఁడు, పకాలి.

బిస్సు. దే. వి. వేగమునందగుధ్వన్యనుకరణము. "బిస్సునపాకుసంబు తూటెడుప్రియ." పా. ౧, అ.

బీ.

బీఁట. దే. వి. బీటిక, పగులు. "క. దాఁటుటయుఁగొండగొప్పరులు, బీఁటలువాపెనుగడిందిబీతునకేకే, దాఁటునదంకంబాతెను, గాలపుఁబయ్యరలమొగులుగడలువాచెన్." అచ్చ. కిష్కిం, గం.

బీఁటగిల్లు. దే. అ. క్రి. పగులువాఱు. (చూ. బీఁటగిలు). "వ. చెండిశ్వరావీరుమురుకోదండంబునఁజండకీవాకాండంబుదొడిగి బండలిజ్వాలావల్లరీఝల్లరీ ఝంకారంబునఁ బంకరుహాభవాండం బుబీఁటగిలనికాలపుటభేకసంబులొక్కయిటునభటచ్ఛటనేసిరి." భీ. 3, అ.

బీఁటలువాఱు. దే. అ. క్రి. (బీఁటలు+వాఱు.) బీఁటగిల్లు. "సీ. బిటెండకాఁకనబీఁటలువాఱినవచ్చి గోడలకూడిక్కలిగి దిరుల." భాగ. ఉదో. ౪, అ.

బీఁటలువోవు. దే. అ. క్రి. (బీఁటలు+పోవు.) బీఁటగిల్లు. "సీ. ధరిత్రీరుహములవింగిబీఁటలువోవుండఁగరికరీకరోత్కరముదద్దు." భార. భీష్మ. ౧, ఆ.

బీఁటిక. దే. వి. బీఁటయొక్కరూపాంతరము. "సీ. వనరీట గుబ్బలించెడుగళాకతి యొర్సుతగిమోవిబీఁటికలెగయుబండ." భాను. ౨, ఆ.

బీగము. దే. వి. తలుపులోనగువానికివేసెడుతాళము

బీజకోశము. సం. వి. అ. పుం. తామరపూస.

బీజపూరము. సం. వి. అ. పుం. మాదీఫలము.

బీజము. సం. వి, అ. న. 1. విత్తనము; 2. విత్తుట, 3 మూలము; 4. రేతస్సు; 5. హేతువు; 6. బలము.

బీజాకృతము. సం. విశే. (అ. ఆ. అ.) విత్తియున్నది.(పొలము.)

బీజ్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మంచికులమునందుపుట్టినవాఁడు

బీడు. దే. వి. 1. దున్ననిభూమి; (బీటినేల) 2. మట్టమైనయనుము. విశే. నిష్ఫలము.

బీతు. వై. వి. భయము. "చ. వికృతములైనమర్కటులవేసను లక్ష్మణనీవుచూచితి, తుకుడిదివచ్చినోరికాలఁదుల్ ప్రకటించెను." రా. యు, ౫౦.

బీతుకొను. దే అ. క్రి. భయపడు. (ప్ర.) బీతుకొలుపు. "వింతజనంబుల బీతుకొల్పునక్కసమగురక్కసుల్." పు ౨, ఆ.

బీద. వై. విశే. 1. భయమునొందినది; 2. దరిద్రుఁడు*.

బీభత్సము. సం. వి. అ. పుం. ఒకరసము (చూ. రసము.)

బీభత్సు. సం. విశే. చెడిపోయినది, అసహ్యకరమైనది.

బీభత్సుఁడు. సం. వి. అ. పుం. అర్జునుఁడు. విశే. 1. వికారముగలవాఁడు; 2. క్రూరుఁడు; 3. కనికరముగలవాఁడు.

బీమా. హిం. వి. కాంత్రద్రవ్యమునిచ్చుట కొడఁబడుపద్ధతి. (ఆంగ్లయభాషలో ఇన్‌షుఅరెన్సు అందురు)

బీరము. వై వి. పరాక్రమము. "క. వేరమ్ముమైమఱుపుదొడి, శేరకుక్కమునవ్వఁగ్రుంకఁదీఱుదునీక్కుకా, పైరంధ్రిచెప్పెనీదగు, బీరమ్మునుదింపులాపువెరపునుమాకు." భార. విరా. ౪, ఆ.

బీరాఁజో. దే. స. క్రి. తుడిచిపుచ్చుచేయు.

బీరఁగు. ఆం. విశే. నటుపైద్దు

బీరి జెము. వై. వి. బీజము, అండకోశము. ముష్కము.

బీరు. ఆం. వి. ఒకవిధమైన సారాయము.

బీరువ. దే. వి అంతస్తు అంతస్తుగా అడ్డపలకనమర్చిన నిలువుపెట్టె.

బీలు. దే. వి. 1. ఒకానొకచెట్టు; 2. ఒకానొకతీఁగ. (దీనిభేదములు—ఊరబీలు, చేఁదిబీలు, నేతిబీలు.) విశే. పెద్ద. (బీలుతుండ, బీలుజడలు, బీలునరాలు.)

బీలు. దే. విశే. వ్యర్థము. (బీలుపడు చూ.)

బీలుపడు. వ్య. అ. క్రి. (బీలు+పడు.) వ్యర్థమగు. "తలఁపులుదిక్కు బీలుపడి కొల్పులుపెల్లగిలంగ." పారి. ఉ ౨, ఆ.

బీలువాఱు. దే. అ. క్రి. (బీలు+వాఱు.) బీలుపడు. "శ. వీలు, యాజిలోఁ బీలువాఱు." భార. అశ్వ. ౧, ఆ.

బీలువోవు. దే. అ. క్రి (బీలు+పోవు.) 1. వ్యర్థమగు; "ఆ, గీ. భవ్యతరత, పోటులంబునఁగడు బీలువోనిగోఁచి, వాఁడు." పారి. ౧, ఆ.—2. బలహీనమగు. "పొడిచినసతిబీలువోక యుండొరుసందండపాడుచుచు." భార విరా. 3, ఆ.

బు.

బుంగ. దే. వి. చిన్నమూతిగలకుండ. "కల్లుబుంగ." పారిజ్జా. ౪, ఆ.

బుంగనామము. దే. వి. నడుమ ఎడములేకతీర్చినతిరుమణి (చూ. పంగనామము.)

బుఁక్క. దే. వి. వస్త్రములకువాసనకైయుంచుగందపొడి, పటవాసకము.

బుక్కనము. సం. వి. అ. న కుక్కయొక్కమొఱుగు.

బుక్కము. సం. వి న్. న. అ. పుం. శ్రీశైలమునందు ప్రసిద్ధమైనమాంసము.

బుక్కా. దే. వి. బుక్కయొక్కరూపాంతరము. (చూ. గుబులు.)

బుక్కాపకీరు. హిం. వి. నిరుపేద, దిక్కులేనివాఁడు.

బుక్కాము. దే. వి. 1. పుప్పొడి; 2. బుక్క. "తరల. నెలఁత యొగేదంగినీబ్బబుక్కాము, చిలుకునీపుప్పొళ్లుచెంచెతబుక్కాము." పాన్. 3, ఆ.

బుక్కావాఁడు. దే వి. గందపొడిలోనగునవి యమ్మువాఁడు.

బుక్కు. ఆం. వి. పుస్తకము.

బుగడ. దే. వి. ఆఁడువారు చెవినిధరించెడు భూషణవిశేషము.

బుగిబుగి. దే వి. బుగులుకొనుటయందగు ధ్వన్యనుకరణము. "క. దగదగయనుపదకంబున, నిగనిగయనుక్రొమ్మెఱుంగునేత్రపటము సర్, బుగబుగయనుమేఘ్రాఁతర్, బగబగయనిపించెనతఁడు నావ్యాదయంబుర్." కళా. ౨, ఆ.

బుగులు. దే. వి. గుబులునకు మాఱురూపము. (చూ. బుగులుకొను.)

బుగులుకొను. దే. అ. క్రి. 1. గుబులుకొనుటకు మాఱురూపము; "సీ. బుగులుకొంచుఁదనర్చుభూరిసౌరభముచే నాలవైనమేఘ్రాఁత యొప్పలోడ." వర. 3, ఆ.—2. (చూ.) చిప్పిలు; "ఉ. పిలికాలకల్పము పుగిరులుమున్నతకాకుగావాలికర్, మాలిరక్తధారలు బుగుల్కొనుతక్షణము ప్రొఅధాతుని, తెక్కలమునాల్గువంకలనలిత్స్వరమాణక్యమురవర్తనో, స్ఫాలితసంప్రఫుల్లముమనోభరకింతుకవాటిమైనదిర్." వై.. ౬, ఆ.—3. విజృంభించు; (చూ. దంటమోజులదేవర.)—4. వ్యాపించు "శా. ద్యావాపృథవ్యవకాశములఁ బుగులుకొనందండవింధ్యాద్రిమం, టాటిథిర్ తెలఁగర్ గతోరతరకంఠక్ష్వేళనాదంబులో, దేవదాఁవకోటిసమ్మరధుణాతిప్రౌఢనానాభయ, ద్యావల్లిభవభూరిభాంతృకు లురుప్రాపిమ్పదీర్ఘత్వనిర్." కాశీ. ౬, ఆ.

బుగులుపుచ్చు. దే. ప్ర. బయలుపఱచు. "ద్వి. ఇంకొక్కభయము, పుట్టుచున్నదిమాకుభూపాలపుత్రిఁ, బట్టియుజ్జలుగానివఱచెనటంచు, బుగులుపుత్తురోమీరుపురిలోననముచు." సవ. 3, భా.

బుగులుపోవు. దే. అ. క్రి. బయలుపడు. (చూ. బుగులుపుచ్చు.)

బుగులుబుగులు. దే. వి. క్రక్కుటయందగు ధ్వన్యనుకరణము. "క. తెగనిండభాలనయనుఁడు, నగజాముఖముఁజికిచిపుడుమాగేం

ద్రుండ, బిగ్గుత్తునమొగంబులదరుటుఁ, బొగలెగయఁగాబెదను బుసబుసబుసలునఁగ్రక్కెఁ." భీ. ౪, ఆ.

బుగ్గ. దే. వి. 1. చెక్కిలి; 2. నీటిబుడ్డ; 3. పర్వతాదులయందుండి సంతతధారగా పైకిబికివచ్చెడునీరు.

బుగ్గి. దే. వి. బూడిద, భస్మము.

బుచ్చి. దే. విశ. చిన్న, అల్పము.

బుచ్చిగాఁడు. దే. విశ. (బుచ్చి+గాఁడు.) చిన్నవాఁడు.

బుచ్చివాఱు. దే. అ. క్రి. (బుచ్చి+వాఱు) చిన్నబోవు.

బుజ్జ. ము. దే. వి. కుండలీకరణము, సున్న. "క. వనజభవుఁడెవ యవమ్ములు, తనరారన్వ్రాయించిసావధానముతోడన్, గొనికానొక్కొ దల్చూ, యనిబుజయించుపగిదినాథియాంగసతలరుణ." చంద్రా.- వై. భుజము. "విసవల్లికమద్యతపోకుమారధ్యానదశములకంబు జీకీల బుజకీలు." చమ. ౧, ఆ.

బుజపత్తిరి. వై. వి. భుజపత్రముకీ.

బుజము. వై. వి. భుజము. (చూ. బుజముపుట్టువు.)

బుజముపుట్టువు. దవ్. వి. రాచవాఁడు, క్షత్రియుఁడు. "తే. అట్టికనయమ్మిక్కటుఁకతైతఁగున, బుజముపుట్టువుకుజ్జెబ్బులుల దచ్చి, తనియఁబూకీనొసంగియుత్తమబిరాయఁ, దంతఁదాజన్నమొన రించువకనుసందు" అర్వ. బాల, ౯౦.

బుజ్జగము. దే. వి. ఉపలాలనము. భాగ. 3, స్కం.

బుజ్జగించు. దే. స. క్రి. ఉపలాలించు.

బుజ్జగింత. దే. వి. బుజ్జగింపుట, ఉపలాలనము. "ద్వి. బుజ్జగిం తలుఁబొరితొంబుమాటలును, ముద్దాడులగువారిమాటలుగాళ్ళు." హరిశ్చ. ౨, భా.

బుజ్జవము. దే. వి. బుజ్జగముయొక్క రూపాంతరము. వి.క్రి. ౬, ఆ.

బుటా. హిం. వి. వస్త్రములమీఁదనేయు పుష్పవ్. (జరిబుటా)

బుటుకు. దే. వి. ముక్కఁగుటయందగు ధ్వన్యనుకరణము. "సీ. కమలాప్తుఁడుదయఁబోయమున్నబుటుకునమునుగుసంగమతీర్థమునకు నేగి." పాండు. ౫, ఆ. (రూ. బుటుక్కు.)

బుట్ట. వై. వి. పుష్పాదులుంచెడుకరండము.

బుట్టి. వై. వి. బుట్ట "సీ. గణనమీఱినశార్ఙ్గిగుణములుహృదయకుఁ పుట్టినింపమ్రక్రియబిరుల్ బుట్టిఁబెట్టి." పాండు. ౨, ఆ.

బుట్టిక. వై. వి. బుట్టియొక్క రూపాంతరము. "ద్వి. కలరవంబుల బుట్టికలఁజేకఁబట్టి." హా. ౨, భా. (స్వార్థమున కప్రత్యయము.)

బుడకోడి. దవ్. వి. నీరుకోడి, జలకుక్కుటము.

బుడగ. దే. వి. బుగ్గకు మొదటిరూపము.

బుడబుడ. దే. వి. నీళ్లనుండి వెడలుటలోనగువానియందగు ధ్వన్యనుకరణము. (నీళ్లనుండివెడలుటయందు; "ఎ, గీ. బుడబుడధ్వని వెడలుబుద్బుదములందు." సావి. ౪, ఆ.-పొక్కుటయందు; "అడుగులెందబుడబుడఁబొక్కనివిష్టాంతరములనిలుచు." భార. అర. ౨, ఆ.-క్రక్కుటయందు. "క. బుడబుడనెత్తురుగ్రక్కుచు." భాగ. 3, స్కం.)

బుడమ. దే. వి. పృథ్వీలోన్నతరుకీ.

బుడమ. దే. వి. మొదలు. (వాఁడునాలుక బుడమునకువెదుకు కొనితెచ్చెను, నీచెట్లు బుడమఁఅంటఁదెగఁగొట్టెను.)

బుడికిస్సు. దే. వి. బాలక్రీడావిశేషము.

బుడిగ. దే. వి. 1. ఎద్దుమీఁదియొకవైకృతి; 2. పిడక. "పాల బుడిగలు." హంస. ౨, ఆ.

బుడిగి. దే. విశ. బుడుగుయొక్క రూపాంతరము.

బుడిపి. దే. వి. 1. పోటుచేత దేహమునందు ఉబ్బుగాలేచెడు బొప్పి; 2. చెంబులోనగువానికుబ్బు; 3. స్తనియందలి ముడి.

బుడిబుడి. దే. వి. తొట్రుపాటు. "సీ. రాగామాఱులయిండ్లకేగ సంబునఁదవాప్తులవెంట బుడిబుడిఁబోవువారు." వసు. ౪, ఆ. "బుడిబుడిమాటలాడుటయు." (ఇక్కడ బుడిబుడిమాటలు అనఁగా తొట్రుపాటుగలమాటలు అని యర్థము) భార. ఉద్యో. 3, ఆ.-విశ. అల్పము. "బుడిబుడికన్నీరు." పావ్. 3, ఆ. "ద్వి. హరిగనంచుటయుబ్రహ్మాదిదేవతలఁ, బొరిబూర్పుటయు బుడిబుడిపేలుపులను, వంచుటబోద్దములే." భాగ. ౪, స్కం.

బుడివడు. దవ్. అ. క్రి. (బుడి+పడు.) తొట్రుపడు "క. తడఁబడుచునాడలునలుచు, వడిఁదూలుచువార్తలింతవచ్చిన పాలయుం, బుడివడుకాళులునిలువక, వడఁబోవఁగ బడగకాను పైఁబడియుండఁగ." ఉ, హరి. ౬, ఆ.

బుడుక. దే. వి. ముసక, ప్యానము.

బుడుకు. దే. వి. 1. భక్ష్యవిశేషము. "వ. బడుకులుబడుకులు." కాశీ 2, ఆ.

బుడుగు. దే. విశ. పొట్టి. "ఎ, గీ. పొడుగుపుడుఁగునుగాంచిన యడుగువాఁడు, ఓసుగువడుగునరిపున్నాంచుమడుగువాఁడు, చెడుగులుడుగునట్లుగనమ్ముదొడుగువాఁడు, బుడుగువడుగురూపునబలిదమబావాఁడు." చంద్రా. ౧, ఆ.

బుడుత. దే. వి. 1. బిడ్డ; 2. బాలుఁడు (చూ. బుడుతఁడ.) విశ. పొట్టి.

బుడుతఁడు. దే. వి. బుడుతయొక్క రూపాంతరము. (బిడ్డడు.- "సీ. బుజముమాపుపయ్యగంటచెంగుఁగులోనెలకొన్నముద్దులపుల్కుల చిన్ని బుడుతఁడమర." కుకు. ౧, ఆ.-బాలునికి.-"సీ. జీరాడు దువ్వటిచెంఁగుచేఁబూని వెంబడిగెండిగొనివచ్చు బుడుతఁడొ దుఁడ." ఉ, రా ౬, ఆ.)

బుడుబుడుక్క. దే. వి. డ. బుడక్కమనుడుఁ మాబురావము.

బుడుబుడుక్కలవాఁడు. దే. వి. (చూ.) డ. బుడక్కవాఁడు.

బుడుమ. దే. వి. సర్పవిశేషము. "బుడుమపత్తిమిత్తినికూడా." విష్ణు. పూ. 3, ఆ.

బుడ్డ. దే. వి. 1. అండవృద్ధి; 2. నీరుబుగ్గ.

బుడ్డకాఁకెర. దవ్. వి. కర్కటవల్లికకీ.

బుడ్డగించు. దే. అ. క్రి. వుందిమొట్టికోరాడు. "ఒకపురిబుడ్డ గించు." అను ౪. ఆ.

బుడ్డగింపు. దే. వి. బుడ్డగించుట. (చూ. అకరింపు.)

బుడ్డపక్కి. దే. వి. పక్షి విశేషము.

బుడ్డపిడుఁదు. దే. వి. వకుళుంటువట్టెడు ఒకదినుసుపిడుఁదు.

బుడ్డబుడుసర. దే. వి. సర్పవిశేషము.

బుడ్డవాఁడు. దే. విశ. అండవృద్ధిగలవాఁడు.

దే. వి. చిన్నమూతిగల నిడుపాటి గాజపాత్రవిశేషము.

బుడ్డిగ. దే. వి. బుడ్డియొక్క రూపాంతరము.

బుడ్పి. దే. వి. బుడిపియొక్క రూపాంతరము.

బుత్తి. వై. వి. భోగము. "ఉ. మత్తగిల్లు సత్తుగిత్తతత్తడి నెక్కి, మిత్తి మెత్తినత్తినత్తిబత్తిఁ, బత్తిరిడినముత్తిబుత్తులు రెండును, నొత్తిగుత్తగట్టు చుండుజేఁడ." నీలా. ౧, ఆ.

బుద్ధి. వై. వి. మతి. "ఉ. అద్దిరపినీతివియునోయారమ దిట్టగనంబు చేవయుఁ, దద్దయుసబ్బురంబె దకుఁదార్కొనఁజేయఁదొడంగనిట్టి బల్, గద్దరికాఁడువాఁడిని జగంబులు గెల్చుటదేమి వింతమేల్, బుద్ధియొకింతలేక చెడిపోవఁదలంచెడెఁగాక యిత్తఱిన్." అప్ప. మం, ౯౦.

బుద్బుదము. సం. వి. అ. పుం. 1. నీటిబుగ్గ; 2. గర్భమునందలి అవయవవిశేషము.

బుధవారము. సం. వి. అ. పుం. ఒకవారము. (చూ. వారము.) (ఇట్లు సౌమ్యవారము.)

బుధితము. సం. విణ. (అ. ఆ. అ.) తెలియఁబడినది.

బుధుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకగ్రహము; (చూ. గ్రహము.) 2 విద్వాంసుఁడు, 3. వేలుపు.

బుద్ధి. సం. వి. ఇ. స్త్రీ. మతి. (అంతఃకరణవృత్తులు నాలుగింటిలో నొకటి. ఇది పండ, మేధ, ధారిణి, గృహీతి, స్మృతి, చతురి అని ఆఱువిధములుగలది. బుద్ధిగుణములు. శా.—శుశ్రూష, శ్రవణము, గ్రహణము, ధారణము, ఊహము, అపోహము, అర్థవిజ్ఞానము. తత్త్వజ్ఞానము.)

బుద్ధిమంతుఁడు. సం. విణ. (ఉ. ఈ. ఉ.) బుద్ధిగలవాఁడు.

బుద్ధుఁడు. సం. వి. అ. పుం. 1. బుద్ధదేవుఁడు; 2. విద్వాంసుఁడు విణ. తెలియఁబడినవాఁడు.

బుధ్నము. సం. వి. అ. పుం. 1. వేరు; 2. ఊడ. దు. శివుఁడు.

బుభుక్ష. సం. వి. ఆ. స్త్రీ. భుజింపనిచ్ఛ, ఆఁకలి.

బుభుక్షితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆఁకలిగొన్నవాఁడు, క్షుధితుఁడు.

బుభుత్స. సం. వి. ఆ. స్త్రీ. బోధగొనవిచ్ఛ.

బుయ్య. దే. వి. అఁడుగుటి.

బుయ్యారము. దే. వి. చెఱసాల, కారాగృహము.

బురకా. హిం. వి. గవిసెన, ముఖముసుకప్పువస్త్రము.

బురజె. దే. వి. చిఱుగజ్జె. (అప్ర.)

బురద. దే. వి. అడుసు, కర్దమము, పంకము.

బురదకమ్మి. ద్వి. వి. కడపక్రిందికమ్మి.

బురదపాము. దే. వి. నీరుపాము.

బురుక. దే. వి. బిడ్డ. విణ. పొట్టి. (దీనికి ఒక నిఘంటువునందు గుజ్జుమొగలయందుండెడు తుగాయి అని ఒక యర్థము వ్రాయఁబడియున్నది.)

బురుకఁడు. దే. వి. 1. బిడ్డ; "సీ. బురుకఁడు తలకబంగరు బుట్టితగుజాతిబిరికొఁగొరవంజవిధము కర్తు." ఉ, రా. ౬, ఆ.— 2. వేఁటకుక్క. విణ. పొట్టి.

బురుజు. హిం. వి. కోటగోడయందుండుదిబ్బ, గడి.

బురుడా. దే. వి. అసత్యవచనము.

బురుడుఁడు. సం. వి. అ. పుం. మేదరవాఁడు.

బురుమా. దే. వి. బరమాయొక్క రూపాంతరము.

బురుసా. దే. వి. 1. ఎల్లిపట్టు; (చూ. జగటి.) 2. పట్టు. (చూ. తివాచి.)

బురుసు. ఆం. వి. వెండ్రుకలకుంచె.

బుఱటకొమ్ము. దే. వి. బుఱ్ఱటకొమ్ముయొక్క రూపాంతరము. "కు. ముదితల్ కొందఱు కెంపులాబుఱటకొమ్ముల్ పూనియేతెర." చంద్ర.

బుఱ్ఱ. దే. వి. 1. కొబ్బరికాయ మొదలైనవానిగుల్ల; 2. ఎండినసొరకాయ; "తే. ఎన్నఁడును మున్నువారలయేపునోపుఁ, గానమెట్లు సముద్రంబులోనబుఱ్ఱ, వైచఁగొన్నంతకొనఁగాక వారిగెల్వ, నూరు శక్యంబె వరిగాదిమాటలేల." భార. భీష్మ. ౨, ఆ.—3. ఓడెలోనగువానికాయ; "వ. వెట్టిసొరకాయలబుఱ్ఱలంగట్టి నరకల్లోకస్నేరుల మెఱయమొరయించునేదపాటల తొసమూసంబులును." కాశీ. 3, ఆ.—4. పాములవానినాగసరము, 5. తలపుఱ్ఱె విణ. పెద్ద.

బుఱ్ఱకత్తి. ద్వి. వి. చెట్లకొమ్మలు నఱుకుమోటుకత్తి.

బుఱ్ఱకాయ. ద్వి. వి. సొరకాయకమండలువు. "ఆ. కావిచీర మునుఁగుకప్పుడంబునుజూచి, బోడతలయునిడుదబొట్టుఁజూచి, గోఁచితోడవెదురుగోలయుఁజొక్కెంబు, గటియున్న బుఱ్ఱకాయఁజూచి." ఉ, హరి. ౪, ఆ.

బుఱ్ఱటకొమ్ము. దే. వి. (చూ.) చిమ్ముఁగ్రోవి. "క. అత్తఱివిట నాగరికులు, చిత్తమువసంతకేళిచిగురొత్తంగా, మొత్తములుగట్టి తెచ్చిరి, ముత్తెపుఝల్లరులతోడి బుఱ్ఱటకొముల్." వైజ.

బుఱ్ఱజింక. దే. వి. బుఱ్ఱముక్కుగలజింక.

బుఱ్ఱతెలము. దే. వి. బుఱ్ఱయేఁతము (చూ.) కారెము.

బుఱ్ఱపిట్ట. ద్వి. వి. పారావతవిశేషము.

బుఱ్ఱబాడిస. ద్వి. వి. వాడ్లుచెక్కెడుబాడిత.

బుఱ్ఱముక్కు. దే. వి. పెద్దరంధ్రములుగలముక్కు. "సీ. మూడి బొమ్మలును బుఱ్ఱముక్కు లిరుకుకాళ్లు లాకచేతులు వెట్టి లక్షణములు." ధల్లా. ౪, ఆ.

బుఱ్ఱముక్కువాఁడు. దే. విణ (చూ.) ఖురణసుఁడు.

బుఱ్ఱె. దే. వి. తలపాళ్ళ.

బుఱ్ఱు. దే. వి. పక్షియెగురుటయందగు ధ్వన్యనుకరణము. "ద్వి. చెదరుఁజిత్తమునాకుఁబిట్టబుఱ్ఱనిన." పారిజా. ౧, ఆ.

బులాకి. హిం. వి. ముక్కుక్రిందనుంచుకొను ఆభరణము.

బులియు. దే. అ. క్రి. సుఖించు. "ఎ, గీ. అలరఁజేయుమకచ్చరలపించుముత్తికి, నవ్వలనుబెండ్లియాడిబులియుచున్న, క్రొత్తపెండ్లి కొడుకుఁగొమరులనయ్యాట, లాడుతద్విహారయన్యజనుఁగ." కళా. ౬, ఆ.

బులుపు. దే. వి. సుఖము. (చూ. బులియు.)

బుల్ల. దే. వి. మగగుటి.

బువ్వ. దే. వి. అన్నము, వంటకము.

బువ్వకుడుపు. దే. వి. (చూ.) అన్నప్రాశనము.

బువ్వము. దే. వి. వివాహమునందు బంధువులయినమగవారు ఆఁడువారు అందఱును ఒకటిగాఁగూర్చుండి వేడుకగా భుజించుట.

బువ్వముబంతి. ద్వి. వి. (చూ.) పారిబత్తము.

బుస. దే. వి. 1. పాముయొక్క ఫూత్కారము; 2. నిట్టూర్పు. "సీ. భూరిభుజంగికాధూర్తనిర్ముక్తులై వారక బుసకొట్టువానిఁ దెగడి." వసు. ౧, ఆ. (ఇది రెండర్థములకు నుదాహరణము.)

బుసకొట్టు. దే. అ. క్రి. 1. (పాము.) బుస్సను; 2. నిట్టూర్చు "క. ఊర్పుల్, మిన్నందఁగ బుసకొట్టుచు." అను. ౬, ఆ.— 3. (పిసుఁగులొండములో) ఫూత్కారముచేయు; "పిల్లిక మూఁకతేలి వేముఱుబుసకొట్టఁగా." య. ౧, ఆ.—4. (సింహము) ఫూత్కారముచేయు. "సీ. పాటింపనోరి బొబ్బాటమే వడిగాని ఘోరాజిలో బుసకొట్టుచుంట." కా. ౫, ఆ.

బుసబుస. దే. వి. నీళ్లుపొంగుటలో నగువానియందగు ధ్వన్యనుకరణము.

బుసబుసలాడు. దే. అ. క్రి. (బుసబుసలు+ఆడు.) బుసకొట్టు.

బుసము. సం. వి. అ. న. 1. పొల్లు, 2 మీఁగడతీసినపెరుఁగు, 3. పిడక. (చూ. బుసుము.)

బుసి. ఉభ. దే వి. (దూ.) నిగుడు. సం. ఈ. స్త్రీ పశ్చిమసముద్రము నడుమనుండెడు వరుణోద్యాన నది.

బుసిపోవు. దే. అ. క్రి. (బుసి+పోవు.) చెడు.

బుసుకుజొన్న. వ్య. వి. ఒకదినుసుజొన్నకీ.

బుస్సు. దే. వి. పాము బుసకొట్టుటయందగు ధ్వన్యనుకరణము. "కాలసర్పము నడుమన్నతిసాదఁగ వెఁటబుసు బుస్సుంచు భగాగ్రమెత్తి." పాంచ. ౫, ఆ. "కోటరవృత్తము. బుస్సున మ్రోఁగుచు వాఁడిక, మించినపాముల మెల్పిలుకొపెఁ." అచ్చ. యు, ౯౦.

బూ.

బూఁజు. దే. వి. ఎండపోఁకమిదే తడివస్తువులమీఁదఁగలుగు రం చెడువాసినతెలుపు.

బూఁజుపట్టు. దే. అ. క్రి. బూఁజుగలదియగు.

బూఁదు. దే. వి. బూఁజుయొక్క రూపాంతరము.

బూఁదుపారు. దే. అ. క్రి. బూఁజుపట్టు. "బూఁదుపారఁగ మేనబూదిఁ బూసినవారు." పాండు. ౧, ఆ. "బూడిదపండురు లొలిబూఁదుపారెడుసోఁకదుప్పికింగవియ." పాండు. ౫, ఆ.

బూకి. దే. విం. బూటకము, మాయ.

బూగర. దే. వి. 1. తమిఁదలుమొదలగుధాన్యములమీఁదిపొట్టు; 2. ఇండ్లవాకములమీఁదబెట్టెడుబూజి.

బూచి. వై. వి. భూతము. "ఆ. బూచివోలెనున్న బాదంయమునిఁ జూచి, బాలకులు చావలమునఁబట్టుటయును." పా. ౪, ఆ.

బూచిగాఁడు. వ్య. వి. (బూచి+గాఁడు.) బూచివలెనుండు ఒక పక్షికియ్యఁబడినపేరు. (చూ. గబ్బి.)

బూచివాఁడు. వ్య. వి. బూచి, భూతము.

బూచోలకాఁడు. వ్య. వి. కిట్టఁడు, భూతకుఁడు.

బూటకము. దే. వి. 1. మాయ; "దండకము. నీబూటకం బెవ్వరుంగానేటుంగానారయఁ జేరుగా." నీలా. ౨, ఆ.—2. వంచన "ఉ. మాటలు నేయునేలయొకమర్మము సెప్పెద మోహ దాశర్థి, పాటిలు విష్ణుకింకరులభక్తిదృఢంబుగఁ గట్టినేనిబా, నాటికివానికన్నిదుగుదుమ్మునఁ దామెచ్చుటింతముష్టిఁడో, బూటకపుఁ గావిచారములఁ బోకఁగ మేటులంబుభూవరా." పు. ౧, ఆ.

బూటకీఁడు. దే. విం. (బూటకము+ఈఁడు) 1. మాయావి, 2. వంచకుఁడు. "ఆ. నన్ను కూలియిత రులెఱుఁగ, కుండఁదలఁచి వెడలిగానిపోవజనులెల్ల, బూటకీఁడుపాటిపోయనంద్రు." బస. ౧, ఆ.

బూటకుఁడు. దే. విం. మాయావి, బూటకీఁడు. "ద్వి. బూటకులన మాయపారిగొను మందు." ప్రభు. ౨౪, ఆ.

బూడిద. వై. వి. 1. గోమయభస్మము, బూది.

బూడిదగుమ్మడి. వై. వి. (దూ.) పెండ్లిగుమ్మడికీ.

బూడిదపండు. వ్య. వి. విభూతియుండ. (చూ. బూఁదుపాఱు.)

బూడిదపన్ను. వ్య. వి. శశానమునందు శవమునకాల్చుటకు యిచ్చెడుపన్ను.

బూడ్దె. వై. వి. బూడిదయొక్క రూపాంతరము. "సీ. చక్రంబు వనిసేయనడిసిన్న నిపెంపు బూడ్దెలొట్టయ్యె నే భూరికీర్తి." మార్క. ౧, ఆ.

బూతపిల్లి. వై. వి. (బూతము+పిల్లి.) (చూ.) పూతికము. "ఉ. మహిని బూతపిల్లి మచ్చికయునబోలె, రాదమూటనమ్మగా యుండు." భల్లా. ౪, ఆ.

బూతము. వై. వి. 1 పిశాచము; "క. అతటివెన్నెలదగును, జాతాజాబిల్లిపెజ్జాజగమునకిల్లఁ, రాతిరిపోఁకినచీఁకటి, బూతము విడిపింపఁజల్లుబూతియుఁ బోలెఁ." య. ౨, ఆ.—2. ప్రాణి (చూ. ఏకసక్కెము. విం.)

బూతాటము. దే. వి. (బూతు+అడుట.) బూతులాడుట. "బూతాటమాడితిట్టునతని." విజ్ఞా. ప్రా, ౯౦. (చూ. అంకెడ.)

బూతి. వై. వి. 1. బూది; 2. తిండి.

బూతు. దే. వి. 1. బచ్చితపుతిట్టు; 2. బచ్చితపుతిట్టుతిట్టు వాఁడు; "సీ. బండలు బూతులు వరిపోకటులు సట్టువారాదిగాఁగల విరుదక్క." విజ్ఞా. ప్రా, ౯౦.—3. బటువాఁడు. "అ. బూతు పొగడినట్లు పొగడెదు పొగడంగ, వలయునే సమకుణవంతులైన, కర్త కలుష్యలాదిగాఁగలవిరుఁగ, బొగడుచుండరాదె ప్రొద్దువోవ." సం. "యస్యసంస్తవవక్తారః వందినస్పతలోత్థితః." భార. సభా. ౨,ఆ.

బూద. దే. వి. పాఱుండ. "మ. ఉదయోలూఖలమెక్కసక్క. నవాడాంకోపేంద్ర సంయుక్తుఁడై, చదలన్ బూదకశాంకపిరి కర విస్తారంబులంబట్టెదె, టదుముల్ గాలెఁ జకోరగోపతతిపాలైచంద్రికాక్షీరముల్, పొదివెన్ ఘూర్ణితదుగ్ధధామవిబుధప్రోద్యూతసంరంభముల్." వసు. ౪, ఆ.

బూది. వై. వి. గోమయభస్మము, బూడిద.

బూదిచేయు. వ్య. అ. క్రి. బూఁజుపట్టు.

బూదె. వై. వి. చతుర్దశితిథి*.

బూబు. హిం. వి. తురకస్త్రీ.

బూమియ. వై. వి. 1. మాయవేషము; "ఉ. పనికమానుబూమి యవహించి చరించుచునుండుకావుధ, ద్దేశకు దుంత కాసిరిది తెల్లమువేలు పుగిద్దికానిబా, దీనుసెమొాకతర్కమునిచ్చు నెకాంచితదగ్ధ ధారదూ, రోవనవల్లవావములు నైదినమాత్రసధకోటికిఁ." కాశీ. ౬, ఆ.—2. మాయ*; 3. వంచన*. (చూ. బూమె.)

బూమె. వై. వి. బూమియయొక్క రూపాంతరము. (మాయవేషము. — "ఉ. నాత్రదుకయ్యయాతి మదినాటిన ప్రేముడిముజ్జగంబులన్, ప్రోవఁగఁ గావదిరముఁదోల్పను రాముఁడుసట్టెబూమెచే, సేవగమోసపోయ." య. ౨, ఆ.—మాయము. "సీ. మాయసభి

లావయిట్టిది మమజనాథ, కోర్కియీయాడేర్పఁడగుదేనిఁగొనుము భూతి, కాకయుండినఁ ద్రొద్దుకల్గంగనవువు, బోయినచ్చెదమింకేడిబూమె లేల." భల్లా. ౪, ఆ.- వంచనము. "తే. నన్నుఁగొనివచ్చునప్పుడు సాధనీళ్ళు, నీటఁగల్గు వ్రతంబులు నియమములును, దెలియఁజెప్పిన విన్నలకేటిదూతు, భూపతుల్ మునన్నింతబూమెనేయ." రుక్మాం. ౫, ఆ)

బూమెకత్తియ. వై. విణ. బూమెలుగలది. "సీ. పువ్వులాడి యోర్తుబూమెకత్తియయోర్తుగంధవాహినియోర్తుకర్తులంట." కాశీ ౫, ఆ. (చూ. బూమెకత్తె.)

బూమెకాఁడు. ద్వి. విణ. బూమెలుగలవాఁడు.

బూమెలాఁడి. ద్వి. విణ (బూమెలు+ఆఁడి.) బూమెకత్తె.

బూమెలాఁడు. ద్వి. విణ. (బూమెలు+ఆఁడు.) బూమెకాఁడు.

బూర. వై. వి. వాద్యవిశేషము*. (చూ. బూరగ.) "క. బో, రస బూరలుభేరులునుగరంబుచెలంగన్." అశ్వ. యు, కాం.—విణ. స్థూలము*.

బూరఁడు. దె. విణ. విజృంభించినవాఁడు*. "చెప్పినవద్దురాత్మకుఁడుసింగఁడుబూరఁడునై." పంచ తం. ౧, ఆ.

బూరకాలివాఁడు. ద్వి. విణ. పీనుఁగుకాలివాఁడు.

బూరకాలు. ద్వి వి. పీనుఁగుకాలు. "సీ. బూరకాళులునీరుఁ బోయిన చేతులుఁగోలుమూఁపులును డిగొన్నరొదలు." ఉ, హరి ౭, ఆ.

బూరగ. వై. వి. 1. నాగసరమునకుమతియిచ్చెడు వాద్యవిశేషము, బూర*. (చూ. నాగసరము,) 2. తార*. "ద్వి. బూరగల్ కంచుకొమ్ములు కాహళములు, బోరుకొల్పుటకు నంబుధు లెల్లఁ గలఁగ." పల. ౭, భా.

బూరగడ్డి. ద్వి. వి. తృణవిశేషము.

బూరగొమ్ము. ద్వి. వి. (బూర+కొమ్ము.) వంకరగానుండువాద్య విశేషము, కొమ్ము, శృంగము. "ఉ. తారలుబూరగొమ్ములునుడప్పటలుంబటహంబులుంబదుల్, నూఱులువేలు మ్రోయ." రామా. ౮, ఆ.

బూరట. వై. వి. ఉల్లాసము*.

బూరటించు. వై. ప్ర. బూరటిల్లఁజేయు.

బూరటిల్లు. వై. అ. క్రి. 1. నిండు; "తే. అంబరము దిశలు బూరటిల్లంగఁజెలఁగెఁదదారవంబు." భార. విరా. ౪, ఆ.— 2. ఉబ్బు*. "సీ. కలుములైగిలించిగాలికత్తినచాఁపఁబోలిమిన్నంతయుబూరటిల్లి." భార. ఉద్యో. ౪, ఆ. (రూ. బూరటిలు.)

బూరియ. వై. వి. బూరె. "ఎ. గీ. బూరియలులడ్డువంబులు పారిపాలు." వై. ౬, ఆ.

బూర్నీసు. గ్రా. వి. మెత్తనికంబళి.

బూరుగు. దే. వి. శాల్మలి*.

బూరుగుదీవి. ద్వి. వి. శాల్మలద్వీపము.

బూరువు. దే. వి. బూరుగుయొక్క రూపాంతరము.

బూరె. వై. వి. భక్ష్యవిశేషము. (బూరియయొక్క రూపాంతరము.)

బూల. దే. వి. లేఁతతాటిముంజెలోనిపేడు.

బూలి. దే. విణ. నిస్సారమైనది.

బూసము. దే. వి. ధాన్యము. (ఇది విచారణీయము.)

బూసి. దే. వి. ఇండ్లవాకిళులఁబూసెడుపాలిపట్టు.

బృ.

బృంద. సం. వి. అ. స్త్రీ. తొలసి*. అ. న. ము. సమూహము.

బృందారకుఁడు. సం. వి. అ. పుం. వేలుపు. విణ. 1. ముఖ్యుఁడు; 2. శ్రేష్ఠుఁడు.

బృందిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ) మిక్కిలి మనోజ్ఞమయినది.

బృంహితము. సం. వి. అ. న. ఏనుఁగుయొక్క గీఁక.

బృహతి. సం. వి. ఈ. స్త్రీ. 1. వాఁకుడు*; 2. ములకి*; 3. ఒకఛందస్సు; (చూ. ఛందస్సు.) 4. ఉత్తరీయము; 5. విశ్వావసుని వీణ. విణ. గొప్పదైనది.

బృహతిక. సం. వి. అ. స్త్రీ. ఉత్తరీయము.

బృహత్కుక్షి. సం. విణ. (ఇ.) పెద్దకడుపువాఁడు.

బృహత్తు. సం. విణ. (త్. ఈ. త్.) గొప్పది.

బృహత్ప్లువు. సం. వి. ఉ. పుం. పెద్దవరగోఁగు*.

బృహదేల. సం. వి. ఆ. స్త్రీ. పెద్దయేలకి*.

బృహద్బీజము. సం. వి అ. న. అండవృద్ధి పుం. అంబాళము*.

బృహద్భానువు. సం. వి. ఉ. పుం. అగ్ని, పావకుఁడు.

బృహన్నల. సం. వి. ఆ. స్త్రీ. అర్జునుని వేషాంతరమునందలి నామము. అ. పుం. ము. పెద్దకిక్కస*.

బృహన్మరీచము. సం. వి. అ. న. మిరెపకాయ.

బృహస్పతి. సం. వి. ఇ. పుం. సురగురువు, వేల్పుటొజ్జ.

బృహస్పతివారము. సం. వి. అ. పుం. ఒకవారము. (చూ. వారము.) (ఇట్లు గురువారము.)

బె.

బెంగ. దే. వి. 1. విరహవ్యథ; "అన్నవబెంటిదంటచేవంతఁగలంగి బెంగగొని." రవి, ౫, ఆ —2. భీతి. "ఉ. బెంగలిడంగగంటి యటుపెంటినిగానకలేలిపోయి." పా. ౭, ఆ.

బెండ. దే. వి. ఎద్దునాలికచెట్టు. (దీనిభేదము కస్తురపుబెండ.)

బెండగిల్లు. దే. అ. క్రి. వెల్లగిల్లు, ప్రయాణమగు.

బెండు. దే. వి. బెలుగు*. విణ. నిస్సారము. "సీ. మండెదువటు కాలదండంబుచేతుల లిడికివేఁడిమియార్చిబెండ్లిచేసి." హరి. పూ. ౪, ఆ.

బెండుమానిసి. ద్వి. వి. బలహీనుఁడైన మనుష్యుఁడు. "వ. వారల గరుడకపిధ్వజంబులుంజక్రగాండీవంబులుబెండుమానిసులకుభీషణంబులుగానివానిఁబరికింపఁగణంబులు." భార. కర్ణ. ౭, ఆ.

బెండుపడు. ద్వి. అ. క్రి. (బెండు+పడు.) బలహీనతనొందు. "ఎ, గీ. అధికకార్శ్యపారులగుకిరీటులచేతనొచ్చిదైత్యసేనఁభీతిఁ, బలిచెఁగొంతబెండుపడియుండెఁగొంతధూమ్రాక్షుకెనుకకొదిఁగ నంతఁగొంత." భార. అర. ౭, ఆ.

బెకబెకలాడు. దే. అ. క్రి. (బెకబెకలు+ఆడు.) (కప్పలు) కూయు.

బెక్కొట్టు. దే. అ. క్రి. (బెంగ+కొట్టు.) వాపోవు.

బెగడు. దే. అ. క్రి. భయపడు. వి. భయము.

బెగడుపడు. ద్వి. అ. క్రి. (బెగడు+పడు.) భయపడు. (ప్ర. బెగడుపఱచు.)

బెగ్గడిల్లు. దే. అ. క్రి. భయపడు. "ఉ. ఒక్కటియున్నతప్పుటయున్న విరామికిబెగడిల్లుదుర్." మార్క. ౮, అ. (చూ. బెగ్గడిలు.)

బెగ్గడు. దే. అ. క్రి. బెగడుయొక్క రూపాంతరము.

బెగ్గలము. వై. వి. 1. విహ్వలత; "క. కడుభీతియు బెగ్గలమును, వడకఁగ." మార్క. ౧, అ.—2. భయము*. "క. బెగ్గలంబుగ లింపగ వాత్యక్షుండు రథంబుడోలుగా నియా క్రోశించుచుంబురం బునకరుదెంచి." శం. "గోపాధ్యక్షోద్యుత్రస్తోరథమూస్థాయ నలెవర." భార. విరా. ४, అ.

బెగ్గలించు. వై. అ. క్రి. 1. విహ్వలించు; "వ. ఆబెదిరసందను లు...వదాతులఁగూడికదంకి సెల్లుగా, బఅవిరివట్టణంబుదెసఁబోఁ బనంబులుబెగ్గలించఁగా." నిర్వ. ౫, అ.—2. భయపడు*. "వ. ఎరక్షైన ధ్వియిట్లతో చినతులు యూరెంటిబారిదప్పిపోవర మిదలంచి బెగ్గలించిధైర్యంబుకలిమిఁగాగ్రంబుగూహించి యుప్పు ల్లంగొండొకచేరంజనుచుదానికో నిట్లనియె." భార. శాం. 3, అ.

బెగ్గలికము. వై. వి. భయము*. "క. అబెదిదపుమ్రోఁతమఁగా, జెబమ్మైసపోయిదేవదేవరనకరా, వేదెంపునదెరిమొగములు, వైబెగ్గలికంబుదెఁబరిజనులెల్లఁగా." హరి. పూ. ౯, అ.

బెగ్గిలు. వై. అ. క్రి. 1. విహ్వలించు, 2. భయపడు*, 3. చలించు*; "శా. రక్షోనాయకులారసిర్దనర వ్రాతంబుచేశాసు దా, భిక్షాపాత్రముజోయుసంచుమదిలో బెగ్గిల్లుగానటిగా, రక్షంబుభజంపరాదెయభర్తగా దిర్లో క్కకుఃకింభరుగా, దాక్షారామ పురాధివాస నిరాధామూర్ధ దూదామణీ." భీ. ४, అ.—4. చలించు*; చి. బెదరు*. (చూ. బెగ్గిలు —విహ్వలించుటకు—"అ. కావారణ శ్రీబెగ్గిలిమ్రొగ్గంబడియెగా." హరి. ఉ. ४, అ.—భయపడుటకు.—"క. అమూరిమనస్ఫ్రుత్రిము, భీమువర్షము బెగ్గిలియం టే, రామనియార్తరావ్యము, నేమయ్యానోళిగమురుగవెవి ధుకడుగా." రా. అర. కాం. ౨, అ.—చలించుటకు.—"క. అవిరానటుగాఁగాని, యూతులువలనడిచిజక్కమురలనోవర్తుగా శ్రీఅం పునవిధ్రుకేమియు, భీముపకయునుపుమునఁబెగ్గిలియతఁడుగా." అచ్చ. రా. కాం.—బెదరుటకు.—"క. తోఁకఁగోఁకడంకబెదరృతి దూలెవికిఁదంగబుద్ధిబె, గ్గిలెనభిమాన మేగేద్రరగంబెనయంబ భయంబుకుంరెగా, సిరిబిగితాజెమేనకుబెళిటు గ్రుంగనుడింగౌ గారవం, బలుకుచక గ్గెవముకటాయిటఁబెచ్చునెయుమినచ్చసే." చంద్ర.)

బెగ్గురు. వై. వి. పారసపక్షి. (కొండఱు పెగ్గురందురు.)

బెజ్జము. దే. వి. తూటు, రంధ్రము.

బెట్ట. దే. విశే. తీవ్రము, తీక్ష్ణము.

బెట్టించు. దే. స. క్రి. (విర్యంధముసుండి.) మరలించు. "సీ. అప్పాటఁద్రబలుజటామురుషదరిదండితుఁజేసిమనలబెట్టించుకొని యు." భార. విరా. ౧, అ. "సీ. బవరములుగా బెదిరిగినవార పొఁపు,వచ్చుసేయుట్క రుండునివ్వచ్చుఁదెదరి,వమలబెట్టించునవు డునిబలములిలుగ, దయ్యెసేవిల్లఁగర్జుండుకరటలేర." భార. ఉద్యో. ౨, అ.

బెట్టిదము. దే. వి. (బెట్టు+ఇదము.) 1. ఉద్ధతి; 2. క్రొర్యము. "క. క్షమయుసుద్రియవాదిత్వము, శమముసూర్జవముదురిప్రచా రులంగడుజూ, అమిగాసూహింతురులో, కముపెలచుటబెట్టిదంబుకలుగుటఁజాక్షి." రా. యు. కాం.—విశే. 1. ఉద్ధతము; 2. క్రూరము; "క. భుజుబఁత్రస్నేహమును, వవజాతికొఁబేద నరనాయకుఁడు, దుబదారింపఁజేసితి, కఠినెఁగఁదానిబెట్టిదపుఁబొవముజాగా." భో. ౬, అ. "౨, శీ. బలములంబెట్లఁదిరాదలులుబాఁఅ, బెట్టిదంబు." భార. భీష్మ. ౧, అ.—3. కఠినము; "క. అది బెట్టిదంపువెరవున, మృదుభూతోపాయమునసమేకొనదుప్రబుగా, బోదుకవలయుఁజాక్షానం, వరగలపాఁగకముతోఁబెట్టియనెవితుఁ డై." భార. శాం. 3, అ.—4. బ. నిష్ఠురవచనము. "వ. ఇప్పాపాత్ముండు ప్రియవచనంబులఁబోవండు, బెట్టిదంబులంగాని లక్కంబడఁడు." భార. అర. ౬, అ.

బెట్టిదుఁడు. దే. విశే. (బెట్టు+ఇదుఁడు.) 1 ఉద్ధతుఁడు; "శౌర్యరసను గర్వదుబెట్టిదుఁడై." మార్క. ౮, అ.—2. క్రూరుఁడు, "వ. బె, ట్టిదుఁడుగుజాకు తూపులఁ దోడింపుడుఁదుఁగఁ గాఁచుమిత్తుడిగా." భార. విరా. ౨, అ.—3. కఠినుఁడు. "క. మృదుపూలకుఁజాలమృదుభూలు, విధితనుజాలుమను పొందపెయులుకుజెబె, ట్టిదులు బెడిదంపువరిని, నదలోభీత్వములలెక్కకుండక నైగా." భార. అశ్వ. ౧, అ.

మోఁకాలు. దే. వి. (మోఁక+కాలు.) జానువు. "శా. కాఁకం జిర్రున మీఁదుకచ్చి రిపుచేసం జూడఁ డంచుఁ దివల్, పోఁకం దిద్ద యిలుంగుకఁ దరుకరస్తోమంబొగింబలుకఁగాఁ దోఁకంజాట్టినయుంట యుల్కఁబగిదిఁ దోఁకంగఁ జెన్నోఁకలో, మోఁకాలూఁదుచు నేల మోపఁబడియెఁ మూర్ఛాదశామగ్నుఁడై." రా. యు, కాం.

మోఁచేతిమడ్పుటిల్లు. దన్య. వి. రెండిండ్లు కలిపికట్టినకట్టడము.

మోఁచేయి. దన్య. వి. (మోఁక+చేయి.) కూర్పరము. (రూ. మోఁచెయి.)

మోఁత. దే. వి. బరువు, భారము.

మోఁద. దే. వి. మోఁదుచేతకట్టిన నెత్తురుగడ్డ.

మోఁదకట్టు. దే. అ. క్రి. మోఁదుచేతనెత్తురుగడ్డకట్టు.

మోఁదు. దే. స. క్రి. కొట్టు, ప్రహరించు. "క. రాఁదిగుచు నెగుచునగుచుఁ, బోఁదట్టుఁ దిట్టుదిట్టుఁ బోరిఁ బోరిఁ రోఁజుఁ, మోఁదు మెడఁ ద్రొక్కు నెక్కును, మీఁదికి నెగయించు నంచు మెయి పారించుఁ." ఉ, హరి. ౬, అ.—వి. దెబ్బ.

మోక. వై. వి. మొలకయొక్క రూపాంతరము. "ఎ, గీ. వలపుఁ గ్రంపుటసఁటి, మోకలారచొకారంపు దాకలార." రసి. ౬, అ.

మోకు. దే. వి. లావు త్రాడు, వరాటము.

మోక్షము. సం. వి. అ. పుం. 1. కైవల్యము; 2. విడుపు; 3. మొక్కము*.

మోఘ. సం. వి. ఆ. స్త్రీ. కలిగొట్టు*.

మోఘము. సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యర్థము; 2. దీనము.

మోచ. సం. వి. ఆ. స్త్రీ. 1. అరఁటి*; 2. బూరుగు*. అ. పుం. శో. మునగ*.

మోచక. సం. వి. ఆ. స్త్రీ. (రూ.) ముచ్చె. అ. పుం. శో. 1. అరఁటి*; 2. మునగ*; విశే. 1. విడుచునది; 2. విడుగునది

మోచనము. సం. వి. అ. న. మోక్షము, విడుపు.

మోచని. సం. వి. ఈ. స్త్రీ. (రూ.) ముచ్చె.

మోచితము. సం. విశే. (అ. ఆ. అ.) విడిపింపఁబడినది. (పరిమోచితమునియు.)

మోచు. దే. అ. క్రి. అను. (రూ. ఎంత రెండవయర్థము.)— స. క్రి. 1. వహించు; "భూలోకేశ్వరునియాజ్ఞఁ దలమోచి." కాశీ. ౧, అ.—2. మొదలుకొను. "ఎ, గీ. శంకరాద్రి, కానసము మోచియుండరాగంబుదాఁకఁ, దోఁజపెట్టిరి." పాన్చ. ౫, అ.

మోజా. హిం. వి. అభిలాష, ఆశ.

మోట. యు. దే. వి. కపిలె. వై. విశే. మొద్దు*.

మోటకత్తి. దే. వి. మచ్చుకత్తి. పాన్చ. ౪, అ.

మోటనము. సం. వి. అ. న. 1. ఆక్షేపించుట; 2. పొడిచేయుట.

మోటపాటిరెడ్లు. దన్య. వి. బ. రెడ్లలోనొకతెగవారు.

మోటబరి. దన్య. వి. బరువుమోపెడియెద్దు.

మోటించు. దే. స. క్రి. పోటిగానిలుపు. (దూలమునదబుండ స్తంభమును మోటించినాఁడు.)

మోటిక. దే. వి. మొటికల మొదటిపావము.

మోటు. వై. వి. 1. మ్రోడు*; 2. కట్టునగుబ్బము*; "నడక గుబ్బపుమోటులు." వై. ౨, అ.—3. తాదికొడుట మనుష్యాకారముగానిలిపిన కపటలక్ష్యము*. "జారకిరీటప్రక్కలకుమోటుం." హంస. ౨, అ. "సీ. కలలెత్తుకొనియుత్త కటిసైనమోటానబడి యేయఁబోదుకునీపాదమూన." పాన్చ. ౪, అ.—విశే. మూర్ఖము, మూర్ఖుఁడు. (మోటుపట్టు.)

మోట్టాయితము. సం. వి. అ. న. ప్రియునికథాదులయందు మనసుతగిలియుండుటను తెలియఁజేసెడు స్త్రీలయొక్క కర్ణకండూయనాదిశృంగారచేష్టావిశేషము.

మోడము. దే. వి. మేఘావరణము, మందారము.

మోడి. దే. వి. 1. గతికాదుల మొగ్గవాలికాలికనుమపనుండుంచిన వస్తువునెత్తుట, 2. బింకము; "చ. ఎనఁగినసెయ్యపుంగినుక నెంతయుమోడిమమంగపెట్టి." కళా. ౪, అ.—3. వ్రాఁతయొక్క వైఖరి.

మోడు. దే. వి. 1. స్థాణువు; 2. (రూ.) పలాశము. విశే. మొక్క. (రూ. శేంధి.) మ్రోడుయొక్క రూపాంతరము.

మోడుచే. వై. ప్రే. మొగుడుచేయొక్క రూపాంతరము. "ఉ. కోడిబమారులు కానఖులు దూరమునందకరారవిందముల్, మోడిచి ఫాలభాగమునమోపినమక్కృతులాదరింపఁగా." కాశీ. ౬, అ.

మోడుపడు. దన్య. అ. క్రి. 1. మోడగు; 2. మొక్కయగు; (రూ. మోడ్పడు.) 3. కుదురు; "క. మోడుపడినచేతులతోఁ, గీడగుదకఁబొందిరా." హరి. ఉ. ౯, అ.—4. ఖండితమగు. (ప్రే. మోడుపఱచు. ఖండితముచేయుటకు.—"ఎ, గీ. మొనసి నీమునపెహాదరిముక్కసెవులు, మోడుపఱిచినఖడ్గంబు మ్రోలఁ గ్రాల." రా. యు, కాం.)

మోడుపు దే. వి. మొగుడుట. "చంద్రపరివన్నిరుద్ధనీరరుహాము కరభారిమోడుపుఁగేలు ఫాలాగ్రవీధి బలపిల్లియలర." పాండు. ౧, అ. (రూ. మోడ్పు. "ముదితనేత్రాంబుజములరమోడ్పుగాంచె." కవి. ౨, అ.)

మోడ్చు. వై. ప్రే. మోడుచుయొక్క రూపాంతరము.

మోడ్పడు. దన్య. అ. క్రి. మోడుపడుయొక్క రూపాంతరము. (మోడగుటకు.—"కామ్మలుడుస్నమోడ్పడుభూరుహంబునుబోలె." భార. స్త్రీ. ౧, అ.—మొక్కయగుటకు—"నెమ్మనంబులఁ జొనయు కుతూహలాంకురమ్ము మోడ్పడ" లక్ష్మి ౧, అ.)

మోతర్భా. హిం. వి. పన్ను.

మోతాదు. హిం. వి. ఒకసారి యిచ్చుమందు.

మోతుబరు. హిం. విశే. ఘనతగల, గొప్ప, నమ్మఁదగిన.

మోద. దే. వి. కసులపాపలకట్టు.

మోదకము. సం. వి. అ. పుం. కుడుము. లడ్డు. (అనికొందఱు.)

మోదమానము. సం. విశే. (అ. ఆ. అ.) సంతోషించుచున్నది.

మోదము. సం. వి. అ. పుం. సంతోషము, ముదము.

మోదయము. దే. వి. తృణవిశేషము, బల్బజము.

మోదించు. సం. అ. క్రి. సంతోషించు, ముదమందు.

మోదిల్లు. సం. అ. క్రి. మోదించు. (రూ. మోదిలు.) భా. ౫, అ.

మోదుగు. దే. వి. కింశుకము*. "సే. ఎలమిమైబూరలయాకంపు చేమంతులను, తొంచునాయునియనుతెలనోరిమోకము, గోష్ఠంగన

తగుమోదుగులనుమొగ్గ, ఆరురేఁదురురంగులమిన్నెల్లసలముకొనఁగ." య. ४, ఆ.

మోదుగుతొడిమలు. దే. వి. బ. శాలిధాన్యవిశేషము. (చూ. మొదుగరులు.)

మోదుగుమాడలు. దే. వి. బ. 1. శాలిధాన్యవిశేషము; 2. మోదుగువిత్తులు.

మోదువు. దే. వి. మోదుగుయొక్కరూపాంతరము.

మోదెన. దే. వి. శివమల్లికి. (రూ. మోదినము.)

మోపరి. దే. విశే. (మోపు+అరి.) మోపుమోయువాఁడు. "ద్వి. మోపరికగుతగ్గుమొగ్గలధరము, మోపించుకొనునట్టిముగ్ధునిగను." భాగ. ౨, స్కం.

మోపాది. దే. వి. (మోపు+అది.) అపాయము. (ఇది యేఁడాది లోనగువానివంటిది.)

మోపి. దే. వి. ముండమోపినది, విధవ.

మోపిక. దే. వి. భారము. (ఇది ఓపికవంటిది.)

మోపిడు. దే. స. క్రి. (మోపు+ఇడు.) విల్లు ఎక్కిడు. (చూ. ఎక్కిడు.) "కొందరుమోపిడలేకకక్కఁగాఁగొందఱొకింతయెక్కిడుచు." భాగ. ౧౦, స్కం. ఉ.

మోపు. దే. ప్ర. 1. మోయఁజేయు, మోపించు; 2. అనించు; "మునికోలనెత్తురొలుకమోపుచున." భార. అను. ౨, ఆ. — 3. ఆరోపించు." "ద్వి. వారిచేసినతప్పునామీఁదమోపి." పా. ४, భా.—వి. 1. గడ్డిలోనగువానిపెద్దకట్ట; 2. భారము; "ఎ, కి. మానితంబవృత్తములనసముద్ధరించుమోపువీయదియక,దన్న." భార. అర. ४, ఆ.—3. వింటినారి. "క. దనుజకులత్రాసకరం, బును రిపుభంజనమురత్నభూషితరూపం, బునుగురుదేశాహ్లాదక, మునసగుదిజకార్ముకంబుమోపెడలించెఁ." సం. "అముంచద్ధనుష్తస్యజ్యామక్షయ్యాంయుధిష్ఠిరః." భార. విరా. ౧, ఆ. — విశే. అధికము. (ఉత్తరమున వాన మోపుగాకురిసినది.)

మోపుకాఁడు. దే. విశే. మోచువాఁడు. "క. నీవటిమోపుకాఁడవు." భార. ఉద్యో. 3. ఆ.

మోపుదల. దే. వి. 1. ఆరోపణము; 2. భారము.

మోపెట్టు. దే. స. క్రి. (మోపు+పెట్టు.) (చూ.) ఎక్కిడు. "ఎవ్వరికిమున్నవిల్లుమోపెట్టఁరాదు." భార. ఆది. ౭, ఆ.

మోము. వై. వి. మొగముయొక్కరూపాంతరము. (ద్వారమునకు.—"క. దానుగ్రంథియనంగా, మోమిడుకొని." భార. ఉద్యో. ४, ఆ.)

మోముముట్టు. దే. వి. మొగముట్టుయొక్కరూపాంతరము. "దక్కనిమోముముట్టు." రామా. ౨, ఆ.

మోమోట. దే. వి. మొగమోటయొక్కరూపాంతరము. (దాక్షిణ్యమునకు. — "గురుఁడిట్లుపలికఁజూచితేయకటామోమోటలేక." కాం. ४, ఆ.) (రూ. మోమోటము. సంకోచించుటకు.—"శా. మో, మోటంబించుకలేక తక్కినభుజాయుగ్మంబునకాశ్రయముగా." ఉ, హరి. ౬, ఆ.)

మోమోడు. దే. అ. క్రి. మొగమోడుయొక్కరూపాంతరము. (దాక్షిణ్యపడుటకు. — "క. అడిరిత్రమోదనృత్తము, పాడిరి మంత్రముకొత్రబంధంబులమో, మోడిరిచైర్యిబులఁగా, ల్లాడిరి వైకల్యలక్ష్మీసమరులుకుమనుకా." కాశి. ౨, ఆ.)

మోయిను. హిం. వి. 1. శిలి; 2. లక్షణము.

మోయు. దే. స. క్రి. (భారము.) వహించు.

మోర. దే. వి. 1. పశ్వాదులదీర్ఘముఖము; "ఆ. మోరమోరమోపి మూరుకొనియె." (ఇక్కడ అశ్వముఖము) కాశి. ४, ఆ. — "ఎ, కి. పురుషులురుండెడఁదసోల్లోదురమోర, లెతుకొనుచు." (ఇక్కడ ఉష్ట్రముఖము.) రా. యు, కాం. "వ. ముంగినమోరలం బోనిమోరలు పారిపారికునెత్తి." (ఇక్కడ పశులకునగముఖము లు.) పాన్వ. ४, ఆ. (ఇట్లు ప్రయోగములచేత ఇతరములైన వానికిని తెలియునది.) ౨. (నిందయందు) మనుష్యముఖము. (చేసినాళ్ళలే, నీమోర.)

మోరట. సం. వి. ఆ. క్రి. దోఱి. ఆ. న. ము. 1. ఊడుగుఁబువ్వు; 2. చెఱకువేరు; 3. ఈనిన మూడుదినములకు పైఁబడ్డ పాలు; 4. మజ్జిగ.

మోరట. దే. వి. క్రియాలము.

మోరటిల్లు. దే. అ. క్రి. మోముమీఁదికెత్తు. (రూ. మోరటిలు. చూ. గర్వించు.)

మోరత్రోపు. దే. వి. పరాఙ్ముఖత్వము.

మోరపక్కి. దే. వి. మత్స్యవిశేషము.

మోరపాక. దే. వి. (ఓరపాకకు మొదటిరూపము.)

మోరా. హిం. వి. కాలిచీఁట.

మోరు. యు. దే. వి. పర్వతశిఖరము. "వ. ఇవ్విధంబునసమ్మేరు నగంబునందొక్కమోరుపీఁటగుటయు." ఉ, హరి. ౬, ఆ. — వై. మజ్జిగ. "గారెలుబూరెలు చారులుమోరులు." ఉ, రా. ౬, ఆ.

మోరుండ. దే. వి. (మోరు+ఉండ.) భక్ష్యవిశేషము. హంస. ౧, ఆ.

మోర్సింగు. హిం. వి. ఒకవిధమైన వాద్యము, చిన్న ముఖవీణ.

మోఱకము. వై. విశే. మూర్ఖత్వము*. "సీ. అఖిలలోకేశ్వరుం డగురమాధిపుతోడ విదువనివైరంబుదొడరుసట్టి, లాఁతుమోటికో మొఱచెదైత్యునిబుద్ధి." లక్ష్మీ. ౧, ఆ. — విశే. మూర్ఖము. "ఆ. చర్మభాండమొందినంస్పర్శసుఖము ల, కాసచేసిచేరియనుదినంబు, గజముపెద్దకొండగిరి గజములోఁబడుభంగిఁ, గట్టుపడకుమోఱకంపుమనసు." వా. ४, ఆ.

మోఱకకత్తె. వై. విశే. (మోఱకము+కత్తె.) మూర్ఖురాలు. కృష్ణా. 3, ఆ.

మోఱకు. వై. వి. మూర్ఖుఁడు. "పెఱమోఱకుభంగిమాంసము లు మిక్కుచలంటిగ మ్రింగుచుండె." భో. ౧, ఆ. (చూ. మొఱకు.)

మోఱకుఁడు. వై. విశే.———వై.———"వ. అప్పుడమ్మోఱకుండు పురోహితులంబిలిపించి." లక్ష్మీ, ४, ఆ.

మోలము. దే. వి. మొలాముయొక్కరూపాంతరము. (చూ. ఎక్కసక్కెము మొదటియర్థము.) (రూ. మోళము.)

మోలుగు. దే. వి. నల్లరేయచెక్క.

మోవి. దే. వి. 1. పెదవి; 2. ఒకానొకచెట్టు. "ఎ, కి. తిలక రుచిఁబొల్చిమోవికాంతినిఁజెలంగి, పొపటఁబొసంగియామోదభరము నించెఁ, బొవలబునెల్లవనలక్ష్మిసొంపెలర్ప, నధికవంతైనయావనం బాగమమున." కవి. ౨, ఆ.

మోవు. దే. వి. కొటిచెట్టులోనగువానియందు పుట్టెడుముడుత పిడువిలేత అనుమొలక. "సీ. రంభోరురసుకీయరసురంబెలుకు పైఁబలిరాబ మోవులఁదిమిసెంబి." హ్. ౫, ఆ.

మోష. సం. వి. అ. స్త్రీ. దొంగతనము.

మోషకుఁడు. సం. వి. అ. పుం. దొంగ, కన్నకాఁడు.

మోస. వై. వి. 1. దొంగతనము; "తే. మోసఁదర్కించియవ్వైశ్యక ముఖ్యుఁడేడ్చె." కాశీ ౫, అ.—2. ప్రమాదము*, "మదికల నమ్మియుమయుల మోసముం." కాశీ ౬, అ.—3. వంచన*.

మోసగాఁడు. దే. వి. (మోస + కాఁడు.) వంచకుఁడు.

మోసపోవు. దే. అ. క్రి. 1. ప్రమాదపడు; "అ. మొదలఁ బాడిఁదీర్చిమోసపోయితిమని, దానిఁ ద్రిప్పిచెప్పఁబూనిరేని, అయముగొన్నవాఁడునధ్యలువేల్పుల, చందమరుద కలయుఁ దెప్పుకొలఁది" విజ్ఞా. వ్య. కాం.—2. వంచింపఁబడు. "ఉ. వాయుప్రంజో... మనంబునమోసపోయితి" భార. అర. ౬, అ. (ప్రే. మోసపుచ్చు)

మోసము. వై. వి. 1. దొంగతనము; (చూ. మోస.) 2. ప్రమాదము*, "క. పిరుదునికామధేనువు, నీగనయంబనితలంచి యేసితిఁ గరుణా, సాగరకరుణింపుము మది, నేగతిమోసంబులేదె యెవ్వరికైనన్" మార్క. 2, అ.—3. వంచన*. "ఉ. ... మోసప్రమాణము విశ్వనాయకుం, ... బొమ్మను ... నెల్లెడి పూవులఁజూచెనక్కట్టే." భీ. 3, అ.

మోసల. వై. వి. మొసలయొక్క రూపాంతరము. (సకరితల వాకిటిదాకరికి — "మ. మో, తలఁగొల్చినలవంచి ... చాందల్యంబుతో నుండఁగన్." పా 3, అ)

మోసాల. వై. వి. మొగసాలయొక్క రూపాంతరము, (సకరితల వాకిటిచావడికి. — "సీ. మోసాలముందు ... దేవుకొంచి లోలారుక్కనగరి మోసాలనెవరికి." కాశీ. ౨, అ.)

మోసు. దే. వి. 1. మోవు, "సీ. పాలసముద్రదళేంధాదఁ దివ్య ... మోసనఁగఁ గ్రుంగ." ఆము. ౪, అ.—2. మొలక. "మోముసఁజెన్నిలేనగవు మోములు భావిల" వర. 3, అ.

మోస్తరు. గ్రా. వి. మాదిరి.

మోహన. సం. వి. అ. స్త్రీ. రాగవిశేషము. అ. న. ము. 1. మూర్ఛ, 2. అఱువదినాల్గు విద్యలలో నొకటి. (చూ. విద్య.) పుం. మన్మథబాణవిశేషము. (చూ. మన్మథుఁడు.)

మోహము. సం. వి. అ. పుం. 1. అజ్ఞానము, 2. మూర్ఛ; 3. వలపు.

మోహరము. దే. వి. మొగ్గరము, వ్యూహము. (చూ. దావలించు.)

మోహరీ. దే. వి. మొహరీయొక్క రూపాంతరము.

మోహరించు. దే. అ. క్రి. 1. ఎదుర్కొను; "తే. మూఁడు కన్నులవేల్పుతో మోహరించి, నేఁడుదేహంబులేకయున్నాఁడు దాన." వై. ౪, అ.—2. వ్యూహముపన్ను. "క. ఎదనెడఁగలయ నిలుచునట్లుగా మోహరించి." భార. విరా. ౪, అ. స. క్రి. ఎదిరించు. "మోహరింపకుముపురారిన్." ఉ, హరి. ౬, అ. (చూ. కరక.)

మోహించు. సం. అ. క్రి. 1. అజ్ఞానముపొందు; 2. మూర్ఛిల్లు.—స. క్రి. వలచు.

మోహితుఁడు. సం. విశ. (అ. అ. అ.) మోహము నొందినవాఁడు.

మోహిని. సం. వి. ఈ. స్త్రీ. 1. స్త్రీదేవతావిశేషము; 2. వికారస్త్రీవిశేషము.

మోళంగి. దే. వి. ముఱికి.

మోళా. హిం. వి. రీతి. తరగతి.

మౌ.

మౌంజి. సం. వి. ఈ. స్త్రీ. ముంజదర్భమొలత్రాడు, ముంజి.

మౌంజె. హిం. వి. గ్రామము క్రిందచేరినపల్లె

మౌంటు. అం. వి. మొత్తము.

మౌండము. సం. వి. అ. న. గొబ్బరయుండలనెడు భక్ష్యవిశేషము.

మౌకలి. సం. వి. ఇ. పుం. కాకి, వాయసము

మౌక్తికఫల. సం. వి. ఆ. స్త్రీ. తెల్లయుప్పిలి.

మౌక్తికము. సం. వి. అ. న. ముత్యము. (ముత్తెములు ఏనుఁగు కుంభస్థలము, మేఘము, పందికోఱ, శంఖము, మత్స్యశిరము, పాఁపపడగ, ముత్తెపుచిప్ప, చెఱకు, బొంగువెదురు వీనియందు పుట్టును. ముత్తెపుచిప్పయందు పుట్టినవే గణముగా వాడఁబడును.)

మౌఖరి. సం. వి. ఈ. స్త్రీ. ముఖరభావము, ముఖరత్వము

మౌఖర్యము. సం. వి. అ. న.——పై.——

మౌగ్ధ్యము. సం. వి. అ. న. ముగ్ధభావము, ముగ్ధత్వము

మౌద్గీనము. సం. విశ. (అ. ఆ. అ.) పెసలుపండునది (పొలము.)

మౌనము. సం. వి. అ. న. మాటాడకుండుట

మౌని. సం. వి. న్. పుం. మౌనముగలవాఁడు, ముని.

మౌరజికుఁడు. సం. వి. అ. పుం. మద్దెలకాఁడు, మార్దంగికుఁడు.

మౌర. దే. వి. నాగరము. "వ. మౌంజెరిగారుమున్నుటంబు." ఆము. ౪, అ. (మొదటిరూపము మవ్వరి.)

మౌర్ఖ్యము. సం. వి. అ. న. మూర్ఖభావము, మూర్ఖత్వము.

మౌర్వి. సం. వి. ఈ. స్త్రీ. 1. అల్లెత్రాడు; 2. చన్నీ.

మౌల్యము. సం. వి. అ. న. మూలబలము.

మౌష్కర్యము. సం. వి. అ. న. ముష్కరభావము, ముష్కరత్వము.

మౌహూర్తికుఁడు. సం. వి. అ. పుం. జోస్యుఁడు. (చూ. మౌహూర్తుఁడు.)

మౌళి. సం. వి. ఇ. స్త్రీ. నేల. పుం, స్త్రీ. 1. శిగ; 2. కొప్పు; 3. కిరీటము. పుం. అశోకము.

మ్రు.

మ్రుంగ. దే. వి. మంగలి మొదటిరూపము.

మ్రుంగఁబడు. దే. అ. క్రి. (మ్రుంగన్ + పడు.) మ్రుంగు. "దు, కృతభారాతుర భోగిరాట్ఫణతతుల్ మ్రుంగంబడన్." హరి. ఉ. ౨, అ. "ఉ. అంగనయంగదీప్తియమృతాంశు మయూఖ తరంగరేఖను, ... మ్రుంగఁబడంగఁ జేసినధిరాముగుణంబిఁకఁ జెప్పనేలయ, ... ప్రస్తావనముగన్." ఎల్లన. 3, అ.

మ్రుంగు. దే. అ. క్రి. క్రుంగు, క్రాఁగు. (చూ. మ్రుంగఁబడు.)

మ్రుందిలి. దే. విగ. నొచ్చినది. (చూ. మ్రుందు, చిందిలి.)

మ్రుందు. దే అ. క్రి. 1. దెబ్బ; "రథములుగదంగవానరులుమ్రుందియు." రా. యు, కాం "కవ్వులగుబ్బలుగా వధించుచో, నలుగుల మ్రుందుభేదనివహంబులనుంగొనిభేదిజాయకుండు." భార. అర. ౪, అ.—2. చదియు; "దీనిచేదల మ్రుందంగమోదెద." భార. అను. ౧, అ.—3. నొచ్చు; "చ. అలుగుల మ్రుందియుందుల మృగావలియుఁ విహంగంబులుఁ భయా, కులగతిఁబొందె." భార. అర. ౧, అ.— 4. పోలు. "సీ. కార్చిచ్చుసోఁకునఁగంది మ్రుందిన తీఁగయునలోలెనెడరూపు నొందియున్న, వనితను." మార్క. ౧, అ.

మ్రుక్కు. దే. అ. క్రి. ముక్కునకు మొదటిరూపము. (ప్రతుల యందిట్లు రేఫయుక్తముగాఁ గానఁబడుచున్నది.)

మ్రుక్షము. సం. వి. అ. పుం. తనతప్పును మఱుఁగుపుచ్చుట.

మ్రుగ్గు. పై. అ క్రి. 1. దెబ్బ; "కులముఁదన్నుఁదలంచియుదిర్చియుంటిమై మ్రుగ్గెదువారు." భార. కర్ణ. ౨, అ.—2. నవ మగు*; (చూ. వగముమొదటియర్థము.)— 3. నిర్వహించు*. "సీ. పాదఘట్టనములభారముగ్రమైన మ్రుగ్గిదిగ్గజములు మొగ్గిపడఁగ." పంచ. నా. 3, అ.

మ్రుదిమము. సం. . వ. పుం. మృదుత్వము, మెత్తన.

మ్రుబ్బు. దే. వి ముబ్బునకు మొదటిరూపము. "శా. మ్రుబ్బుం జాయల నీలిగంట్లు చెదియూ రంజాలుగాఁ బ్రోఁగులు." రా. వి. ౨, అ.

మ్రా.

మ్రాఁకు. దే. వి. మ్రాను, వృక్షము.

మ్రాఁగన్ను. దే. వి. (మ్రాఁకు+కన్ను.) పోలినకన్ను. "క. అనిశనధాతృకళింతయు, మనమున వాత్సర్యవదుమ మ్రాఁగన్నినుచుం, దనకఖులా క్రందింపఁగఁడనుజాంగనధర్మదేవతాపురికేగెన్." భో. ౫, అ.

మ్రాఁగన్నువడు. దవ్. అ క్రి. (మ్రాఁగన్ను + పడు.) మ్రాఁగన్నగు. "సీ. మ్రాఁగన్నువడివెడకూఁకుమేనున మింట నొఱగుచుఁబడఁదలఁతి యులికిపడుచు." కవి. ౪, అ.

మ్రాఁగు. దే. అ. క్రి. పోలు. "ద్వి. తపనకాండపునేమములను, గ్రాఁగియుఁదీర్ఘయాత్ర ప్రవాసముల, మ్రాఁగియుజనుఁ డనేరరు నిష్కళంక, వరమునైష్ఠపదివ్యధివనంబు." విష్ణు. పూ 3, అ.

మ్రానిపసుపు. దే. వి మానిపసుపు, దారుహరిద్ర.

మ్రానిపోటుపులుఁగు. దే. వి. వడ్రంగిపిట్ట, దార్వాఘాటము.

మ్రాను. దే. వి. చెట్టు, వృక్షము. రా. అర, కాం. ౨, అ.

మ్రానుగోయిల. దే. వి. (మ్రాను+కోయిల) వడ్రంగిపిట్ట, దార్వాఘాటము.

మ్రానుదేఱు. దే. అ. క్రి. (మ్రాను+తేఱు.) మ్రానువడు. "ఎ, గీ. మందిరాభ్యంతరముఁ జొచ్చి మ్రానుదేఱి." వి క్ర. ౪, అ.

మ్రానుద్రిమ్మరి. దే. వి. (మ్రాను+ద్రిమ్మరి.) కోఁతి. (రూ. మ్రాద్రిమ్మరి. అచ్చ. యు, కాం.)

మ్రానువడు. దవ్. అ. క్రి. స్తంభించు "మేను మ్రానువడఁగా దొఱఁగెన్." భార. ద్రో. ౨, అ.

మ్రానుపాటు. దవ్. వి మ్రానువడుట. స్తంభనము. "మెఱుఁగు మ్రానుపాటుతో నెలుఁగునరాలుపాటాడవె." ఉ, హరి. ౫, అ.

మ్రానుపిల్లు. దే. అ. క్రి. స్తంభించు.(రూ. మ్రానుపిలు. చూ. పెద్దారి.)

మ్రానుపెట్టు. దే. స. క్రి. మ్రానుపడఁజేయు. "క. అంగీకృతరంగస్థా, తంగీమదగంధముకుచుఁదద్దయువేడ్కన్, సంగీతవిశేషంబుల, భృంగీగణమొప్పె మ్రానుపెట్టెడుమాడ్కిన్." భాగ. ద, స్కం.

మ్రానుమనికి. దే. వి. కోఁతి. (రూ. మ్రాన్మనికి. "ఓరివెడంగు మ్రాన్మనికి." అచ్చ. యు, కాం.)

మ్రానుపొందు. దే. అ. క్రి. (మ్రాను + పొందు.) మ్రానువడు. "క. నిడుదశరము మ్రానుపొందిదిక్కృతరహితమై, నిడుదమెయినొఱగియున్నవ, గిరినుండిన్." భార. అశ్వ. ౨, అ.

మ్రాన్పడు. దవ్. అ. క్రి. మ్రానుపడుయొక్క రూపాంతరము. "మురళి మ్రాన్పడన్." భాగ. ద, స్కం.

మ్రాలు. దే. అ క్రి. పోలు. "తే. మనము లలరఁజూమున్కలుగడు మ్రాలఁజెవ్వులు, వ్రాలవారిణాంగనలు రాగలోలగుచుఁ, దేరిహరిణేంద్రు నెమ్మోము మూరుకొనుచు, నట్టునాకుచునున్న నాహారిణ విధుఁడు." మార్క. ౫, అ.

మ్రాలుదెంచు. దే. అ. క్రి. (మ్రాలు + తెంచు.) మ్రాలు. "సీ. తావిగ్రైవ్రాలిఁ తమ్మితేటులభంగివాలారుఁజూపులు మ్రాలుదేఁ." వి క్ర. ౭, అ. (పావ్యర్థమున తెంచు.)

మ్రాలుచే. దే. ప్రే. మ్రాలఁజేయు. (రూ. మ్రాల్చు చూ. దీవ.)

మ్రి.

మ్రింగు. దే. స. క్రి. కబళించు. "త్రివిక్రమహారతత్నతతి మ్రింగుచు." కవి. ౪, అ.

మ్రింగుడు. దే. వి. కబళనము.

మ్రింగుడువడు. దవ్. అ. క్రి (మ్రింగుడు+పడు.) కబళితము. (చూ. వేడుకొఁడు అణవయర్థము)

మ్రు.

మ్రుక్క. దే. విగ. చెడిపోయినది. (ధాన్యము.) "ఉ. అన్నరినాశిభర్తయిడి సన్నియశైకొను మ్రుక్కధాన్యముల్." పాండు. ౪, అ.

మ్రుక్కిడి. దే. విగ. అల్పము, క్షుద్రము "వ. ఎఱుకపడ్డవారుత్తమ జనంబులుదెబ్బదియాఱుగోట్లు నిరువదివేలును మ్రుక్కిడి మూఁకయిరువదినాలుగువేలు మున్నూటయిరువండ్రుఁ దెగిరి." భార. స్త్రీ. ౨, అ.

మ్రుగ్గు. దే. వి. ఇల్లు అలికినపిమ్మట ముత్యములతోనగువానితో లతాద్యాకారముగాచేయుఅలంకరణము. "క్రొత్తగుఁ ద్రపుంటికి మ్రుగ్గులు." భద్రా. ౧, అ.

మ్రుచ్చిమి. దే. వి. దొంగతనము. "సీ. జనులొక్కటఁబోల్లి నడుయుంబుదనులోనఁ జేసి మ్రాతయు మ్రుచ్చిమియును, నైచక." భార. శాం ౨. అ.

మ్రుచ్చిలి. దే. వి. చౌర్యము, దొంగతనము.

మ్రుచ్చిలించు. దే. స. క్రి. దొంగిలించు.

మ్రుచ్చిలిపోటు. దే. వి. విశ్రవిశ్రమముండఁగా పైఁబడిచేయు యుద్ధము.

మ్రుచ్చిలు. దే. స. క్రి. 1. దొంగిలించు; "శే. కల్లుద్రావుట గురుపత్నిఁ గవయుటయును, విప్రు(ఁజంపుట బ్రహ్మస్వమును పైన, మ్రుచ్చిలుటయునునివిగల క్రూరజనులఁ, బ్రీతిఁగూడుట యును మహాపాతకములు." భార. శాం, ౧, అ.—2. వంచించు. "ఉ. మ్రుచ్చిలివచ్చి దుర్వచనముల్పలికించినఁజెల్లనిత్తునే." భార. అర. 2, అ.

మ్రుచ్చు. దే. వి. 1. దొంగ; 2. అరఁటిపువ్వులోనుండెడు వస్తువిశేషము. (చూ. గోరు మూఁడవయర్థము.)

మ్రుచ్చుగోర. దే. వి. (మ్రుచ్చు+గోర.) పెద్దదొంగ. "అ. ఈ యశ్వరాజనిట్టులపహరించి, మ్రుచ్చుగోరణా సముద్రదేశంబున, పోటమింత లేకయున్నవాఁడు." భార. అర. 3, అ.

మ్రుచ్చుప్రొద్దు. దే. వి. అర్ధరాత్రము.

మ్రే.

మ్రేఁగు. దే. స. క్రి. 1. మ్రాయు; (చూ. మేఁగు, మ్రేవు) 2. ఆవరించుకొను. "శే. మందహాసంబుచేసియమందనము, మిగిలిరిపుకూర్యరవముల మ్రేఁగికొనఁగఁ, బాంచజన్యంబుఁ బిలు చఁబూరించిశార్ఙ్గ గుణముపూరించిదానవ గణముఁజూచి." నిర్వ. 3, అ.

మ్రేవు. దే. స. క్రి. మ్రేఁగుయొక్కరూపాంతరము. (ప్రాయు టకు.—"ఎ, గీ. అమలకవ్రమాణ, మృదులవృత్తిపింఛఖండంబు మ్రేవిమ్రేవి, గంధలేశక్షయావధిగానొనర్చు, వలయుకొం దంబు." కాశీ. ౫, అ)

మ్రొ.

మ్రొక్కు. దే. స. క్రి. నమస్కరించు. "మ్రొక్కనవాదరిం పఁదగరుఁడు." జై. ౫, అ.—వి. నమస్కారము.

మ్రొక్కుఁడు. దే. వి. నమస్కారము. "మ్రొక్కుఁడుఁగేలు." పాండు. ౧, అ.

మ్రొక్కుబడి. దే. వి. మొక్కుబడిలేమొదటిరూపము.

మ్రొగ్గబడు. దే. అ. క్రి. (మ్రొగ్గ+పడు) మ్రొగు. (చూ. వొగ్గు.) (స్వార్థమున పడు.)

మ్రొగ్గతిల్లఁబడు. దే. అ. క్రి. (మ్రొగ్గతిల్ల+పడు.) 1. మోఁకతిల్లఁబడు; "ఉ. నీవునరెండుచేతులనవిముగఁబట్టి యమర్చియుత్తఁగా, నోరు మ్రొగ్గతిల్లఁబడి." భార. అర. 3, అ. (రూ. మ్రొగ్గతిలఁబడు. "శే. అపుడువిశ్లిష్టితంబులైన యముల వనిఁ, జాఱపెట్టఁగఁబడియు మత్స్యమీతిఁ, నందనుండునుకొంగలపై మ్రుంగిరట్లు, మ్రొగ్గతిలఁబడిబలితంపు మూర్ఛనొంది" భార. విరా. ౪, అ. స్వార్థమున పడు.)

మ్రొగ్గతిల్లు. దే. అ. క్రి. మోఁకతిల్లు. "దిక్కటాంగవారణములు మ్రొగ్గతిల్లఁగ." రా. యు, కాం. (రూ. మ్రొగతిలు. "అది మ్రొగ తిలక మున్నకరిడిగ్గనుటీ." జై. ౬, అ.)

మ్రొగ్గు. దే. అ. క్రి. మ్రొగ్గతిల్లు, "శే. మూర్ఛనొందియు రథంబుపై మ్రొగ్గవడఁడు." పారి. ఉ. ౬, అ. "వ. యుతుబర్హుండారథం బెక్కనప్పుడు హయంబులు మ్రొగ్గనంజూచి." సం. "అధవర్య శశవధూలాజానుధిక్షరాయిలాక్షరాః." భార. అర. ౫, అ.—వి. ఎక్కుడు. "కం. విద్యుల్లతలగ్గలికలంతగు మ్రొగ్గులేక." కళా. 3, అ.

మ్రో.

మ్రోఁగు. దే. అ. క్రి. మొరయు, ధ్వనించు. "క. మ్రోఁగుచుఁ దూఁపులఁదూఁపులఁ, బాఁగుచుదుష్కరశరక్షతారుణవారిన్, దోఁగుచు మూర్ఛాదశలన్, దూఁగుచుమేఁగుచుఁజెనంగ దొరఁకొనిరాజుల్." రామా. ౧, అ. "క. మేదురతరాట్టహాసము, దోదశిపగులంగనట్లు మ్రోఁగుచు." రా. యు, కాం.

మ్రోఁగుడు. దే. వి. మ్రోఁత, ధ్వని.

మ్రోఁత. దే. వి. ధ్వని. "ఎ, గీ. కాముకరమువాఁడిశైరవాప్తుని వేఁడి, బిరముకూఁతలేఁటిపిండు మ్రోఁత, యతరంతరదరి యంత గావించునో, యెమినేయుదాన నెద్దితెలఁగు." భో. ౪. అ.

మ్రోడు. దే వి. 1. స్థాణువు; "వ. అడిపాడగానరాకెగటా తేయుఁ గాలినయట్టి మ్రోడుకైవడి." పాఞ్చ. 3, అ.—2. మొండి; "మూరకకంటమునిఁగుంధినొల్లి మ్రోడునకేల గూర్చుటిది మోసము గాదె." భో. ౫, అ.—3. మొక్క. "అ. దశముఖానుజాండు దన కర్ణనాసలను, మ్రోక్లఁగున్మరించు ముదురునెత్తు, రెల్లయెడలఁ దడుప నెఱసంజఁబడమటి, మిన్నువెలిఁగినట్లు మేనువెలుఁగ." రామా. ౧, అ. (మొరడుయొక్కరూపాంతరము.)

మ్రోడుపడు. దే. అ. క్రి. మొక్కపోవు "అజ్ఞనపరిపేదక మ్రోడుపడురందముగాంచి." భార. విరా. 2, అ.

మ్రోయు. దే. అ. క్రి. ధ్వనించు, మ్రోఁగు. "రోదసినిండ వాద్యములు మ్రోసె." భల్లా. ౪, అ. (మొరయుయొక్కరూపాంతరము.)

మ్రోల. దే. వి. ఎదురు. "శే. రుక్మిణీదేవి తమయత్త మ్రోలఁదికఁ, బనిఁడిగిన్నియఁగస్తూరికొఱఁగ." విజ. 3, అ. "మ దీర్ఘరాజ్యం బులపాసదీనులములఁగ నొక్కవడి నీదు మ్రో, లఁదెల్లుబ్బిరగా గతుండయిన యాజంకీతుపైఁ దొట్టఁగన్." భాగ. ౧, స్కం. (దీని కడపటి అకారమునకు వికల్పముగా లోపము చూ. చేరువ. వి. మూఁడవయర్థము.)

మ్రోవు. దే. అ. క్రి. మ్రోఁగుయొక్కరూపాంతరము. య. ౫, అ.

మ్లా.

మ్లానము. సం. విశే. (అ. అ. అ.) వాడినది.

మ్లాని. సం. వి. ఇ. స్త్రీ. వాడుట.

మ్లి.

మ్లిష్టము. సం. విశే. (అ. అ. అ.) 1. స్పష్టముకానిది; (మాట.) 2. వాడినది.

మ్లే.

మ్లేచ్ఛదేశము. సం. వి. అ. పుం. భారతవర్షమునకుమనుం డెను కామరూపాది ప్రత్యంతదేశము.

మ్లేచ్ఛముఖము. సం. వి. అ. న. రాగి, తామ్రము.

మ్లేచ్ఛుఁడు. సం. వి. అ. పుం. 1. గోమాంసభక్షకుఁడై సమస్తా చారములనువదలి యవ్యక్తముగా మాటలాడుచు వర్తించువాఁడు; 2. పాపకరుఁడు.

య.

య. ఒక యక్షరము.

యంత. సం. వి. ఋ. పుం. 1. రేకుగడపువాఁడు; 2. సూవటి వాఁడు.

యంత్రణము. సం. వి. అ. న. ఆ. స్త్రీ. 1. బంధనము; 2. రక్షణము; 3. నియమనము.

యంత్రపాతితము. సం. వి. అ. పుం. భక్ష్యవిశేషము. జంతికలు.

యంత్రము. సం. వి. అ. న. 1. కష్టపడిచేయవలసినపనిని కష్టపడక చేయునట్లు ఏర్పఱిచిన సాధనవిశేషము, 2. బీజాక్షరచక్రము, 3. జంతికలుచేయు సాధనవిశేషము; 4. తిరుగలి. పుం. ఎంత్రి.

యంత్రించు. సం. స. క్రి. యంత్రణముచేయు. పారి. ౩. ౫,అ.

యంత్రితము. సం. విశే. (అ. ఆ. అ.) కట్టఁబడినది, బద్ధము.

యకాయకీ. హిం. విశే. ఆకస్మికముగా, వేగముగా.

యకృత్తు. సం. వి. త. న. (చూ.) కాఁరిజేము.

యక్షకర్దమము. సం. వి. అ. పుం. కర్పూరము, అగరు చందనము, కస్తూరి, కక్కోలము, కుంకుమపువ్వు వీనితో చేయఁబడిన కలపము.

యక్షధూపము. సం. వి. అ. పుం. సర్జరసము.

యక్షరాట్టు. సం. వి. జ. పుం. కుబేరుఁడు, శిక్కెంత వేఁడు.

యక్షిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. గతించినవృత్తాంతములు చదివి చెప్పు ఒకదెవ్య; 2. యక్షునిభార్య; 3. కుబేరునిభార్య.

యక్షుఁడు. సం. వి. అ. పుం. 1. దేవయోనివిశేషము; 2. కుబేరుఁడు.

యక్ష్మము. సం. వి. అ. న్. పుం. క్షయరోగము.

యజనము. సం. వి. అ. న. యజించుట.

యజమానుఁడు. సం. వి. అ. పుం. 1. యజ్ఞకర్త, 2. గృహస్థుఁడు.

యజించు. సం. అ. క్రి. యజ్ఞముచేయు. స. క్రి. అర్పించు. (చూ. యజయించు. అర్పించుటకు. —"సీ. యజయింపలేనైతి నమరసంఘాతంబుఁబూజింపలేనైతి భూదివిజుల." కాశీ. 3, అ.)

యజుస్సు. సం. వి. స్. న. ఒక వేదము (చూ. వేదము.)

యజ్ఞము. సం. వి. అ. పుం. యాగము, వేలిమి. (పంచమహాయజ్ఞములు.—బ్రహ్మయజ్ఞము, పితృయజ్ఞము, దేవయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్యయజ్ఞము.)

యజ్ఞసూత్రము. సం. వి. అ. న. యజ్ఞోపవీతము.

యజ్ఞాంగము. సం. వి. అ. పుం. మేడి.

యజ్ఞీయము. సం. వి. అ. పుం. 1. ఋంబదర్పు; 2. ద్వాపరయుగము. విశే. 1. యజ్ఞకర్మమునకుఁదగినది; 2. యజ్ఞమునకు హితమైనది.

యజ్ఞోపవీతము. సం. వి. అ. న. జందెము.

యజ్వ. సం. వి. న్. పుం. విధ్యుక్తముగా యజ్ఞముచేసినవాఁడు.

యతనము. సం. వి. అ. న. యత్నము, శ్రమము.

యతి. సం. వి. ఇ. స్త్రీ. 1. పద్యవిశ్రమస్థానము; 2. నియతి. పుం. తాళ ప్రాణకాలవిశేషము. ఇ. న్. పుం. సన్యాసి (వైష్ణవయతికి బ్రహ్మసూత్రము, త్రిదండము, కాషాయవస్త్రము, శిక్యము, బృసి, కౌపీనము, కటివేష్టనములను గలవు.)

యత్నము. సం. వి. అ. పుం. ఉద్యోగము, కడఁక.

యత్నించు. సం. అ. క్రి. ఉద్యోగించు, కడఁగు.

యథాక్రమము. సం. అవ్య. క్రి. విశే. క్రమము నతిక్రమింపక. ఇట్లు (యథాశబ్దపూర్వకముగా మఱియుఁ గొన్నిగలవు.)

యథాజాతుఁడు. సం. విశే. (అ. ఆ. అ) ఎఱుకలేనివాఁడు. మూర్ఖుఁడు.

యథాయథలు. సం. అవ్య. బ. చెల్లాచెదరు "దళములు వీసఁగనొని యథాయథలయ్యె" జై. 2, అ.

యథార్థము. సం. విశే. (అ. ఆ. అ.) సత్యము.

యథార్హవర్ణుఁడు. సం. వి. అ. పుం. వేగువాఁడు. చారుఁడు, (చూ. యథార్హవర్ణుఁడు.)

యథేచ్ఛము. సం. క్రి. విశే. అ. న. ఇచ్ఛవచ్చినట్లు. (ఇట్లు యథేష్టము మొ.)

యదృచ్ఛ. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛచొప్పు.

యదృచ్ఛాభిజ్ఞుఁడు. సం. వి. అ. పుం. (చూ.) దబ్బాటు పాటి.

యద్భవిష్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) స్వప్రయత్నములేక అగునది యగునని యుండువాఁడు.

యమకము. సం. వి. అ. న. 1. పదవర్ణయుగాధికముగా నమర్చి చెప్పిన యొకశబ్దాలంకారము; "క. ఘోరాయోబన్నపాలకు, మారామనుమదననమరమాధుర్యుఁడనై, ధీరాన్నసింహాకూడితి, మారామనుమదననమరమాధుర్యుఁడనై." కా. ౪, అ.—2. యమకము. పుం. సంయమము.

యమకీటము. సం. వి. అ. పుం. కుమ్మరపురుగు.

యమధాటి. సం. వి. ఈ. స్త్రీ. ఆయుధవిశేషము, కేముదాడి.

యమధారము. సం. వి. అ. పుం. ఇరుప్రక్కల వాదరగల కత్తి.

యమము. సం. వి. అ. న. యమళము. పుం. 1. హింసాదులవలననడుగుట; 2. శరీరమునే సాధనముగాఁగలిగిన యొక యోగాంగము. (ఇది దశవిధము.—సత్యము, దయ, క్షమ, ధృతి, మితాహారము, ఆర్జవము, బ్రహ్మచర్యము, అస్తేయము, అహింస, శౌచము.) (చూ అంగము.)

యమరాట్టు. సం. వి. జ. పుం. యముఁడు, కాలుఁడు.

యమళము. సం. వి. అ. న. యుగళము, జవ, జంట.

యమళిక. సం. వి. అ. స్త్రీ. చర్మవాద్యవిశేషము, జేగురిగ.

యమి. సం. వి. న్. పుం. 1. ముని; 2. దాంతు. "యమిత్రాణులు." ఆము. ౪, అ.

యమించు. సం. స. క్రి. అణఁచు. నిర్వ. ౪, అ.

యముఁడు. సం. వి. అ. పుం. 1. కాలుఁడు; (ఇతని పట్టణము సంయమని. భార్యధూమవర్ణ. కరణము చిత్రగుప్తుఁడు.) 2. శని.

యమున. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకానొకనది; 2. పార్వతి.

యమునాభ్రాత. సం. వి. ఋ. పుం. యముఁడు, యమునతోడఁబుట్టినవాఁడు.

యయువు. సం. వి. ఉ. పుం. 1. అశ్వమేధయాగదీక్షితునిచే విడువఁబడిన గుఱ్ఱము; 2. గుఱ్ఱము.

యవకము. సం. వి. అ. పుం. 1. అలసందలు; 2. కారుమినుములు.

యవక్యము. సం. విశే. (అ. ఆ. అ.) యవలుపండునది. (పొలము.)

యవక్షారము. సం. వి. అ. పుం. యవలవల్లఁగలిగిన ఉప్పు.

యవనము. సం. వి. అ. పుం ఒకానొకదేశము. డు. 1. యవనదేశీయుఁడు; 2. తురుష్కుఁడు.

యవనిక. సం. వి. ఆ. స్త్రీ. 1 తెర, 2 తెరచీర.

యవఫలము. సం. వి. అ. పుం. 1. గాడిసెకి; 2. వెదురుకి.

యవలు. సం. వి. అ. పుం. ఒ ధాన్యవిశేషము.

యవసము. సం. వి. అ. పుం. తృణము, గడ్డి.

యవాగువు. సం. వి. ఊ. స్త్రీ. జావ.

యవాగ్రజము. సం. వి. అ. పుం. యవక్షారము.

యవాని. సం. వి. ఈ. స్త్రీ ఓమము. (రూ. యవానిక.) విశే. వడిగలది.

యవాసము. సం. వి. అ. పుం. ఒంటకిందకి.

యవీయసి. సం. వి. ఈ. స్త్రీ. 1. చెల్లెలు, 2. కొత్తపాలకి.

యవీయసుఁడు. సం. వి. స. పుం. తమ్ముఁడు. విశే. 1. చిన్నవాఁడు; 2. యువ.

యవ్యము. సం. విశే. (అ. ఆ. అ.) యవలుపండునది. (పొలము.)

యశఃపటహము. సం. వి. అ. పుం. వాద్యవిశేషము, ఢంకా.

యశస్కరము. సం. విశే. (అ. ఈ. అ.) కీర్తినిగలుగఁజేయునది.

యశస్వి. సం. విశే. (న్. ఈ. న్.) కీర్తిగలవాఁడు.

యశస్సు. సం. వి. స్. న. కీర్తి (రూ. యశము.)

యష్ట. సం. వి. ఋ. పుం. యజ్ఞకర్త.

యష్టి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. హారముపేట; 2. ఆయుధవిశేషము; 3. అతిమధురము. పుం. 1. చేతికఱ్ఱ; 2. టెక్కెపుకాడు.

యష్టిక. సం. వి. ఆ. స్త్రీ. నూఱుపేటలహారము.

యష్టిమధుకము. సం. వి. అ. న. అతిమధురము.

యా.

యాగము. సం. వి. అ. పుం. యజ్ఞము, వేలిమి.

యాచకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) అడిగెడువాఁడు.

యాచన. సం. వి. ఆ. స్త్రీ. అడుగుట.

యాచనకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) యాచకుఁడు.

యాచించు. సం. స. క్రి. అడుగు.

యాచితకము. సం. వి. అ. న. (దూ.) ఎరవు.

యాచ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1. యాచన; 2. భిక్ష.

యాజకుఁడు. సం. వి. అ. పుం. 1. యాజ్ఞికుఁడు; 2. ఋత్విక్కు.

యాజనము. సం. వి. అ. న. యజింపఁజేయుట.

యాజుషము. సం. విశే. (అ. ఈ. అ.) యజుర్వేదసంబంధమైనది.

యాజ్ఞికుఁడు. సం. వి. అ. పుం, యజ్ఞముచేయువాఁడు.

యాజ్యము. సం. విశే. (అ. ఆ. అ.) యజింపఁదగినది.

యాత. సం. వి. ఋ. స్త్రీ. తోడికోడలు. విశే. పోవువాఁడు.

యాతన. సం. వి. ఆ. స్త్రీ. తీవ్రవేదన, కాటియ.

యాతము. సం. విశే. (అ. ఆ. అ.) పోయినది, గతము.

యాతయామము. సం. విశే. (అ. ఆ. అ.) 1. జీర్ణించినది; 2 విడువఁబడినది; 3. అనుభవించి విడువఁబడినది.

యాతుధానుఁడు. సం. వి. అ. పుం. 1. నిరృతి; 2. రాక్షసుఁడు.

యాతువు. సం. వి. ఉ. న. రాక్షసుఁడు. పుం. 1. అధ్వగుఁడు; 2 యముఁడు, 3. వాయువు. విశే. పోవువాఁడు.

యాత్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. పోవుట; 2. పుణ్యక్షేత్రములను జూచిపోవుట, 3. కాలముపుచ్చుట, 4. జాతర.

యాదఃపతి. సం. వి. ఇ. పుం. 1. సముద్రుఁడు, 2. వరుణుఁడు.

యాదసాంపతి. సం. వి. ఇ. పుం. ——పై——

యాదస్సు. సం. వి. స్. న. క్రూరజలజంతువు.

యాదాస్తు. హిం. వి. జ్ఞాపకార్థకమైన యుత్తరము.

యాదృచ్ఛికము. సం. విశే. (అ. ఈ. అ.) యదృచ్ఛగాఁగలిగినది.

యాదృశము. సం. విశే. (అ. ఈ. అ.) ఎటువంటిది.

యాదోనాథుఁడు. సం. వి. అ. పుం. 1. సముద్రుఁడు; 2. వరుణుఁడు.

యానపాత్రము. సం. వి. అ. న. జలమెక్కిపోయెడియోడ, తోఁగు.

యానము. సం. వి. అ. న. 1, పోవుట, 2. (శత్రువృద్ధిగలిగినప్పుడైనను, తనకు క్షయముగలిగినప్పుడైనను.) దండెత్తిపోవుట; [షడ్గుణములలోనొకటి. ఇది పంచవిధము.—సంధాయయానము, (తనవెంటనుండు నెవరిని దుర్గాదులను గ్రహింపవలయునని కదలిపోవుట.) ప్రసంగయానము, (ఒకదిక్కునకుఁ గదలిపోయి యొకనికుండునదిరాఁ మఱియొకదిక్కునకు గదలిపోవుట.) విగృహ్యయానము, (శత్రువులను సంహరింపవలయునని యేగి కదలిపోవుట.) సంభూయయానము, (శత్రువులగెలువశక్యముగానిచో సరిగాడ నను గూర్చుకొని కదలిపోవుట.) ఉపేక్ష్యయానము. (సేనాశత్రువులను సంహరింపఁగలవనుకలంపుతో దేశాటాదులను పరిరక్షింపక కదలిపోవుట.) అని] 3. గజాదివాహనము.

యాపనము. సం. వి. అ. న. 1. కాలక్షేపము; 2. తిరస్కారము; 3. వర్తనము.

యాప్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. యాపనముచేయఁదగినది; 2. నికృష్టమైనది.

యాప్యయానము. సం. వి. అ. న. పల్లకి.

యామము. సం. వి. అ. పుం. 1. జాము; 2. శరీరమునకు బాధనముగాఁగలిగిన యోగాంగము; (యమనియమముఖ్యోగాంగము.) 3. సంయమనము.

యామవతి. సం. వి. ఈ. స్త్రీ. యామిని, రాత్రి.

యామళము. సం. వి. అ. న. యమళముయొక్క రూపాంతరము.

యామి. సం. వి. ఈ. స్త్రీ. 1. కులస్త్రీ; 2. తోఁబుట్టినది.

యామికుఁడు. సం. వి. అ. పుం. తలారి, అరక్షుఁడు.

యామిని. సం. వి. ఈ. స్త్రీ. 1. రాత్రి; 2. పసుపు.

యామునము. సం. వి. అ. న. నీలాంజనము.

యామ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. దక్షిణపుదిక్కు; 2. భరణీనక్షత్రము; 3 రాత్రి. పుం. చందనవృక్షము. డు. అగస్త్యుఁడు. విశే. యమసంబంధమైనది.

యాయజూకుఁడు. సం. వి. అ. పుం. పలుమారు యజ్ఞము చేయు స్వభావముగలవాఁడు

యాయావరము. సం. వి. అ. పుం. 1. (రూ.) ఆయవారము, 2. అశ్వమేధపుగుఱ్ఱము.

యాయి. సం. విశే. (స్. ఈ. న్) పోవువాఁడు

యావకము. సం. వి. అ. పుం. యవకముయొక్క రూపాంతరము.

యావనము. సం. వి. అ. పుం. చిల్లమద్ది. విశే. యవనసంబంధమైనది.

యావనాళము. సం. వి. అ. పుం. సజ్జధాన్యము, జొన్న.

యావము. సం. వి. అ. పుం. 1. లత్తుక; 2 లక్క.

యావసము. సం. వి. అ. పుం. గడ్డివామి.

యాశోదేయుఁడు. సం. వి. అ. పుం. యశోదకొడుకు, కృష్ణుఁడు

యాష్టీకుఁడు. సం. వి. అ. పుం దుడ్డుగఱ్ఱ ఆయుధముగాఁగల వాఁడు.

యాసము. సం. వి. అ. పుం. తెల్లగిలిందకీ.

యి.

యియక్షువు. సం. విశే. (ఉ.) యజింపనిచ్ఛగలవాఁడు.

యియాసువు. సం. విశే. (ఉ.) పోవనిచ్ఛగలవాఁడు.

యు.

యు. దే. అవ్య. 1. ఉకారేతరశబ్దములమీఁదనుండు ప్రయాద్యర్థములయందు వచ్చెడు యువర్ణము నకు ముందువచ్చునది; (చూ. ను.) 2. నవర్ణవరకమైభావార్థకముమీఁద వచ్చునపుడు అనంతరార్థమును దెలుపునది. "క. అనుటయు మహేంద్రుండిట్లనియె." భార. శాం. ౪, ఆ.

యుక్తము. సం. వి. అ. న. భార. విశే. 1. కూడుకొన్నది. 2. న్యాయముతోఁగూడుకొన్నది; 3. తిక్కకలియకూడినది; 4. తగినది.

యుక్తరస. సం. వి. ఆ. స్త్రీ. సన్నరాష్ట్రముకీ.

యుక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. కూడిక; 2, న్యాయము; 3. ఉపాయము; 4. అలంకారవిశేషము.

యుక్తుఁడు. సం. వి. అ. పుం. యోగి. విశే. తగినవాఁడు.

యుగంధరము. సం. వి. అ. పుం. బండిలోనగువాని నొగ, కూబరము.

యుగపత్రకము. సం. వి. అ. పుం. ఎఱ్ఱకాంచనముకీ. కాంచనముకీ. (అవికాంచనము.)

యుగపార్శ్వకము. సం. వి. అ. పుం. మరపులకు కాఁడి మోపెడియెద్దులదాపునకట్టెడి యెద్దు.

యుగము. సం. వి. అ. న. 1. కృతాది; (ఇవి నాలుగు.—కృతము, త్రేత, ద్వాపరము, కలి.) 2. జత; 3. బార; 4. ఋద్ధియనుగంధద్రవ్యము పుం. బండిలోనగువానికాఁడి.

యుగళము. సం. వి. అ. న జత, యుగ్మము.

యుగళి. సం. వి. ఈ. స్త్రీ యుగళముయొక్క రూపాంతరము.

యుగాంతము. సం. వి. అ. పుం. 1. మహాప్రళయము; 2. ప్రళయము.

యుగ్మము. సం. వి. అ. న. జత, యుగళము.

యుగ్యము. సం. వి. అ. న. గజాదివాహనము. పుం. కాఁడి మోపెడియెద్దు.

యుతకము. సం. వి. అ. న. 1. అరణము, 2. జత; 3. కూడిక; 4. ఆఁడుదానికోకచెఱఁగు, 5. చేల్లదపుచివర; 6. సంశయము.

యుతము. సం. వి. అ. న భార. విశే 1. కూడుకొన్నది; 2. తిక్కకలియకూడినది; 3, వేఱుపడ్డది.

యుద్ధము. సం. వి. అ న. సమరము, కయ్యము. (ఇది త్రివిధము.—ప్రకాశయుద్ధము, కూటయుద్ధము, పార్ష్ణియుద్ధము.)

యువ. సం వి. న్. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.) విశే. 1. ప్రాయపువాఁడు, (పదియాఱేండ్లుమొదలు ముప్పదియేండ్లకులుఁగల వయసుగలవాఁడు.) 2. సహజమైనబలముగల వాఁడు: 3. శ్రేష్ఠుఁడు.

యువతి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. ప్రాయముగల ఆఁడుది;(పదియాఱేండ్లుమొదలు ముప్పదియేండ్లకులుఁగల వయసుగలది.) 2. ఆఁడుది, 3. పసుపుకీ.

యువరాజు. సం. వి. అ. పుం. 1. చిన్నరాజు; 2. కర్ణుఁడు.

యూ.

యూకము. సం. వి. అ. పుం. ఆ. స్త్రీ. పేను.

యూథనాథము. సం. వి అ పుం. (చూ.) వరికాఁడు.

యూథపము. సం వి. అ. పుం. ——పై.——

యూథము. సం. వి. అ న. 1. సజాతీయ పశుసమూహము; 2 పశుపక్షిసమూహము.

యూథిక. సం. వి అ. స్త్రీ. 1. అడవిమొల్లకీ; 2. పెద్ద గోరంటకీ.

యూపము సం వి. అ. పుం. 1. యజ్ఞమునందు పశుబంధనమునకై పాతిన పైవట్టలేనికొయ్య, పాలకొయ్య, 2. గంగరావికీ.

యూషము. సం వి అ. పుం. పప్పుకట్టు.

యె.

యొక్క. దే. అవ్య. షష్ఠియందువచ్చెడు ప్రత్యయము. (రాజుయొక్క, వనముయొక్క ము.)

యో.

యోక్త. సం. విశే. (ఋ. ఈ. ఋ.) యోగకర్త.

యోక్త్రము. సం. వి. అ. న. పశువుల మెడత్రాడు.

యోగపట్టము. సం. వి. అ. పుం. (చూ.) యోగపట్టె.

యోగపట్టె. వై. వి. యోగులు కెందొడలకు చుట్టుకొనెడు పట్టె. వేసికొనెడు వస్త్ర రోజనుధారిలో చేసిన పట్టె. "ఎ, గీ. మిట్టయురము వనిమయోగ పట్టెమెఱయ." పాన్. ౧, ఆ.

యోగము. సం. వి. అ. పుం. 1. అప్రాప్తవస్తుప్రాప్తి. 2. ధ్యానము, (ఇది అష్టవిధము. చూ. అంగము) 3. విష్కంభాది; (ఇవి యిరువదియేడు —విష్కంభము, ప్రీతి, ఆయుష్మతు, సౌభాగ్యము, శోభనము, అతిగండము, సుకర్మము, ధృతి, శూలము, గండము, వృద్ధి, ధ్రువము, వ్యాఘాతము, హర్షణము, వజ్రము, సిద్ధి, వ్యతీపాతము, వరీయస్సు, పరిఘ, శివము, సిద్ధము, సాధ్యము, శుభము, శుక్రము, బ్రహ్మము, ఐంద్రము వైధృతి.) 4. ఉపాయము; 5. కూడిక; 6. కూర్పు; 7. కవచము; 8 ప్రయత్నము; 9. ద్రవ్యము; 10. వ్యాకరణాది సూత్రము; 11. ఔషధము, 12. మూలికచేతచేసెడి యుచ్చాటనాదిక్రియ.

యోగవాగలు. వై. వి. బ. అంతరిక్షమార్గమునపోయెడు యోగసిద్ధులుమెట్టెడు పావకోళ్లు. "ద్వి. ఉజ్వలరత్నఖచితంబులైన యోగవాగలుమెట్టి." హరిశ్చ. ౨, ఆ. (రూ. యోగవాగలు బ. "ద్వి. యోగవాగములెక్కి యొగివారిదుండు." పర. ౨, ఆ.)

యోగి. సం. వి. న్. పుం. యోగాభ్యాసముచేయుపురుషుఁడు.

యోగిని. సం. వి. ఈ. స్త్రీ. 1. స్త్రీదేవతావిశేషము; 2. యోగాభ్యాసముచేయు ఆఁడుది.

యోగేష్టము. సం. వి. అ. న. సీసము.

యోగ్యము. సం. వి. అ. న. బుద్ధియనెడు గంధద్రవ్యము. విణ. 1. తగినది, 2. ఉపాయముగలది; 3. నేర్పుగలది; 4. శక్తిగలది.

యోచన. సం. వి. అ. స్త్రీ. ఆలోచన.

యోచించు. సం. స. క్రి. ఆలోచించు.

యోజన. సం. వి. అ. స్త్రీ. అ. న. ము. కూర్పు అ. న. ము. ఆమడ. పుం. నూఱుగొంటువక్క.

యోజనవల్లి. సం. వి. ఈ. స్త్రీ. మంజిష్ఠ.

యోజించు. సం. స. క్రి. యోజనముచేయు, కూర్చు.

యోత్రము. సం. వి. అ. న. యోక్త్రముయొక్క రూపాంతరము.

యోధ. సం. వి. అ. పుం. యుద్ధముచేయువాఁడు, బంటు. (రూ. యోధుఁడు.)

యోద్ధృ. సం. వి. ఋ. పుం.——వై.——

యోని. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. ఆఁడుగుఱి; 2. కారణము; 3. గని.

యోష. సం. వి. అ. స్త్రీ. ఆఁడుది, ఇంతి, వనిత.

యోషిత. సం. వి. అ. స్త్రీ.——వై.——

యోషిత్తు. సం. వి. త్. స్త్రీ.——వై.——

యౌ.

యౌకము. సం. వి. అ. పుం. శ్వాసనిరోధకరోగము, ఊపిరికట్టు.

యౌగపద్యము. సం. వి. అ. న. యుగపద్భావము.

యౌగికము. సం. విణ. (అ. ఈ. అ.) యోగముచేతఁ గలిగినది.

యౌతకము. సం. వి. అ. న. (చూ.) అరణము.

యౌతనము. సం. వి. అ. న. త్రాసు, తూకము, కూతురోలను తూఁచుట.

యౌవతము. సం. వి. అ. న. యువతీసమూహము.

యౌవనము. సం. వి. అ. న. మంచిప్రాయము. (పదియాఱేండ్లు మొదలు ఏఁబదియేండ్లవఱకుఁగలది.)

యౌవరాజ్యము. సం. వి. అ. న. యువరాజు దొరతనము

ర.

ర. ఒక యక్షరము. దే. అవ్య. 1. నీచమిత్రోద్దేశములయందు ఉద్దేశ్యవాచకమునకు పరత్వంబున అంతాగమంబగును, (నీచోద్దేశమునకు.— "ఉ. వందనరాముచేతఁగొనిపచ్చిన యుప్పులుగాదురోరిపక్తంచర." రా. యు, కాం. — మిత్రోద్దేశమునకు. — "ఏలరయీచలంబుడిగి యేలర." పాన్. 3, అ)—అవ్య. పదాంతస్థార్థశబ్దములకు అనుప్రయుక్తమగును. (ఓర, బరర మొ.)

రంకువు. సం వి. ఉ. తెల్లనివెండ్రుకలును మెత్తనితోలునుగల యిఱ్ఱి.

రంగఁడు. వై. వి. శ్రీరంగనాథుఁడు.

రంగము. ఉభ దే. వి. పొదె. సం. వి. అ. పుం, స. తగఁడము పుం. 1 యుద్ధభూమి, 2. నాట్యస్థానము; 3. రంగు, 4. శ్రీరంగము. "అప్పిన్నది రంగమందయిన పెంస్త్రీయుచెప్పను." ఆము. ౧, ఆ.

రంగరి. దేశ్య. వి. (రంగు+అరి.) రంగువేయువాఁడు. (దీనిని రంగారియని వాడుదురు.)

రంగరించు. దే. స. క్రి. రంగలించుటకు మొదటిరూపము.

రంగలించు. దే. స. క్రి. ద్రవములేనివస్తువుతో ద్రవవస్తువును చేర్చి చూపుమునౌరిగానతో మర్దించు.

రంగవల్లి. సం. వి ఈ. స్త్రీ. (చూ.) ముగ్గు.

రంగాజీవుఁడు. సం. వి. అ. పుం. 1. చిత్తరువు వ్రాయువాఁడు. 2. నట్టువుఁడు.

రంగాయించు. దే. స. క్రి. రంగుచేయు.

రంగు. వై. వి 1. వర్ణము, 2. కాంతి*.

రంగుగా. వై. క్రి. విణ. సొంపుగా.

రంగుపాణి. వై. విణ ఎఱుపురంగువేసిన

రంజకము. సం. వి అ. న. ఇంగిలీకము.

రంజకుఁడు. సం. వి. అ. పుం. 1. రంజించువాఁడు, 2. రంగువేయువాఁడు.

రంజనము. సం. వి అ. న. 1. ఇంగిలీకము; 2. ఎఱ్ఱగంధము పుం. రంజించునది.

రంజని. సం. ఇ. ఈ. స్త్రీ. నీలిచెట్టు.

రంజించు. సం. ప్ర. రంజిల్లఁజేయు.

రంజిల్లు. సం. అ. క్రి. 1. ఎఱ్ఱనగు; 2. అనురాగముపొందు

రంజేకము. దే. వి. తుపాకిచెవినిగాల్పుటకుపెట్టెడుమందు.

రంజేగ. దే. వి. గాదెవంటికాఁగు.

రంజేణి. దే. వి.——వై——

రండ. సం. వి. అ. స్త్రీ. 1. విధవ; 2. ఎలుకతెడికి.

రంత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) క్రీడించువాఁడు.

రంతు. వై. వి. 1. రతి; "ఎ, గీ. దారువనవీధిశాంతుధరునిరంతు, శౌరిగోపాలకామినీ సేవ్యకేళి, కామరసభావములుమించి కానఁబడఁగ, దీర్చియిరువురులయందుఁ జెలఁగించినారు." వై. ౭, ఆ. – 2. క్రీడ*. (చూ. రంతుకాఁడు.)

రంతుకాఁడు. దే. విశే. క్రీడావరుఁడు. "వ. అరంతుకాం డ్రకాముకు లవిని," (ఇక్కడ క్రీడాపరుఁడనఁగా ద్యూతక్రీడాపరుఁడని అర్థము) పారి. ఉ 3, ఆ.

రంధ్రము. సం. వి. అ న. 1. బిలము; 2. సందు, 3. దూషణము.

రంపె. దే. వి. 1. మాదిగవాఁడు తోలుకోసెడు పాదరక్షవిశేషము, (2 తాళ్ళుకులు మట్టిగ చికొంచు పాదరక్షవిశేషము. మొదటి రూపము రంపియ.)

రంపెలాఁడి. దే. విశే. (రంపెలు + ఆఁడి.) రాకసస్త్రీవిశేషము అనుమది. "సీ. చించినైనకోకనిచ్చిరవిచ్చికటి రమ సఁగ్గసేన దాంరంపెలాఁడి" పంచ. వే. 3, ఆ.

రంభ. సం. వి. అ. స్త్రీ. 1. ఒకానొక అప్సరస్త్రీ, 2 అరఁటిచెట్టు. అ. పుం. ము. త్రిస్థానధారిఫలించెడు వెదురుకోల.

రంహస్సు సం. వి. స్. న. వడి. విశే. వడిగలది.

రకము. దే. వి. విధము. (ఇది మంచిరకము) విశే. 1 శ్రేష్ఠము. "ద్వి. రకమైనశంఖంబురమ్యకరమున." విష్ణు. పు. ౫, ఆ – 2 సుందరము. "రకమైనజంఘులవారికిలాయోగము." కళా. 3, ఆ.

రక్కసి. వై. వి. 1 రాక్షసి, 2. రాక్షసుఁడు. "కల్లరిబంకరక్కసియుకుఖలగొంగ." అర్వ యు, కాం.

రక్కసీఁడు. దే. వి. (రక్కసి + ఈఁడు.) రాక్షసుఁడు. "సీ. కదలకపెన్నిధిఁగాచుదయ్యంబులురచ్చరాళుల బొమ్మరక్కసీలు." కాశీ. ౪, ఆ. (పార్థమున ఈఁడు.)

రక్కసుఁడు. వై. వి. 1 రాక్షసుఁడు; 2. నైరృతి. "మ. మహా దక్షిణమందు రక్కసుఁడు దీర్ఘమైతాల్పుగా గామ్ప కక్కులతో మణివివరాళిశోలుపున బల్కింబోటిగేహ్మంను పు, గ్గులలాపాల్ దొరయుక మొదలలుకు వేల్పుల్ గొల్వ." విల. ౨, ఆ.

రక్కసులగొంగ. దే. వి. విష్ణువు, దైత్యారి.

రక్కెస. వై. వి రాక్షసస్త్రీ. "క. పతెంచుపాండుపుత్రుని, కీవన మునసుండిపోరికామలపెదున, వాత్తూలముకునిఁగనిసం, జాగ్రుగమలరక్కెసలుతమలోనక." వై. ౫, ఆ.—విశే. అయుక్తము*. "క. అలంబులోనరక్కెస, మేలంబులుగలవె." ఉ, హరి. ౬, ఆ. "రక్కెసమాటలు." "రక్కెసతాల్మి." భార. ఉద్యో. 3, ఆ దే. వి. వృక్షవిశేషము.

రక్కొను. దే.అ.క్రి 1. వర్ధిల్లు, 2. కలుగొను, "ఉ. రక్కొర వంటిరాజునగరాపురితో నదిరించివచ్చెనాఁ, దక్కొదరుండికృతమ్ముఁ దక్కొదనుండెనుమందమారుతం, దక్కొదనుండెసిగ్గువదరేమిపుడుఁ దఁడదృప్తరేఖచే, రక్కొని క్రమ్మఱం బ్రదికిరాఁజనవర్లయినారుగా శశి." విజ. 3, ఆ.–8. కలుగు. "క. మొక్కొనఁజేతులుగోయుః, రక్కొనుసేమమ్ముఖంటిరాజాలయందుక" సము. 3, ఆ. (రక్కొను యొక్కరూపాంతరము.)

రక్తకము. సం. వి. అ. పుం. 1. పెద్దగోరంటచెట్టు; 2. తోఁపుచీర; 3. మంకెనచెట్టు. డు. అనురాగము గలవాఁడు.

రక్తప. సం. వి. అ. స్త్రీ. 1. జెలగ; 2. డాకిని. పుం. డు. నైరృతుఁడు.

రక్తపుచ్ఛిక. సం వి. అ. స్త్రీ. నలికండ్లపాము.

రక్తఫల. సం. వి. అ. స్త్రీ. దొండతీగె.

రక్తము. సం. వి. అ. న. 1. నెత్తురు, 2. కుంకుమము; 3. కుంకుమపుష్పము. 4. రాగి పుం. ఎఱుపు. విశే 1. ఎఱ్ఱనిది; 2. అనురాగముగలది, 3. రంగువేయఁబడినది.

రక్తసంధ్యకము. సం. వి. అ న. చెంగలువ.

రక్తసరోరుహము. సం. వి. అ. న 1 ఎఱ్ఱదామర, 2. కుంకుమపుష్పము.

రక్తాంగము. సం. వి అ. న 1. కుంకుమము, 2. పగడము. పుం 1 కంపిల్లముచెట్టు, 2. నల్లి డు. అంగారకుఁడు.

రక్తాక్షి. సం వి. న్ పుం ఒకసంవత్సరము (చూ. సంవత్సరము.)

రక్తాశ్మము. సం. వి న్. పుం కావిరాయి

రక్తి. సం. వి. ఇ స్త్రీ. రాగము, అనురాగము.

రక్తిమ. సం వి. న్. పుం. రక్తవర్ణము (చూ రక్తిమము.)

రక్తైరండము. సం. వి అ. పుం. ఎఱ్ఱాముదపుచెట్టు.

రక్తోత్పలము. సం. వి. అ. న. ఎఱ్ఱదామర, కెందమ్మి.

రక్ష. సం వి. అ స్త్రీ. 1 రక్షణము 2. రక్షణముకొఱకై బిడ్డలు మొదలైనవారికి కట్టెడు మూలికలోనగునది; 3. రక్షణముకొఱకై నొసలఁబెట్టుకొనుపలామభస్మము, 4. లక్క.

రక్షకుఁడు. సం విశే. (అ. అ అ) రక్షించువాఁడు.

రక్షణము. సం వి అ న. రక్షించుట, కాపు.

రక్షస్సు. సం. వి. స్ న. రాక్షసుఁడు.

రక్షి. సం. విశే (న్. ఈ. న్.) రక్షించువాఁడు.

రక్షించు. సం. స క్రి. రక్షణముచేయు, కాపాడు.

రక్షితము. సం విశే. (అ. అ. అ.) రక్షింపఁబడినది.

రక్షితవ్యము. సం. విశే (అ. అ. అ.) రక్షింపఁదగినది.

రక్షిప్రము. సం వి. అ. పుం అంగరక్షకసమూహము.

రక్షము సం. వి అ పుం న. రక్షించుట.

రక్ష్యము. సం విశే. (అ. అ అ.) రక్షింపఁదగినది.

రగులు. దే. అ. క్రి. మంటయెత్తు.

రగులుచు. దే. ప్రే. రగులఁజేయు.

రచన. సం. వి. అ. స్త్రీ. మాల్యాదినిర్మాణము. అ. న. ము. నిర్మాణము.

రచించు. సం స. క్రి. నిర్మించు, వన్ను. (చూ. రచియించు.)

రచితము. సం. విశే. (అ. అ. అ) రచియింపఁబడినది.

రచ్చ. వై వి. 1. రాజమార్గము, "ఉ. అయిదరోవాహార్తయగు నాతనిసూనుఁడురచ్చవాడఁగా." వంచ. నా. ౧, ఆ.–2 మండపము*, "సీ. రచ్చలు క్రంగలు రాజమార్గంబులు విపణిదేశంబులు వికదముబుగఁ, జేసిరి" భాగ. ౧౦, స్కం. పూ.– 3. సభ*; "వ. రచ్చలోకివచ్చి బానయిచ్చిపొమ్మనిపుడమి యోేసుపాడినమాటదాఁటఁగూడునే." ఉ, రా. ౫, ఆ. – 4 గోష్ఠి*; 5 కలకలము*, "ఉ. వనరుహాకందమూలఫలవారిల వంబులె యాత్మవృత్తిగా, ధనముకొనర్చుచుక్ శ్రుతిహితస్వర వైఖరులుచ్చరించుచుక్, మునుపదీక్షదీక్షితులనద్వితరాజులరచ్చ

అచ్చులతో, నవఁగొని పాంచ్రవిష్ణయ విగానవిభావితమానపొత్తుఁ జై." వాన. ౨, ఆ. (ఇది రెండర్థములకు నుదాహరణము.)—6. కలహము. "క. అలఁదరుమచెంచిగురునితో, కంబీరుఁ గాంచియిట్టి రచ్చలుగలతే, కలిచితవదనితొరా, కలయానంతిరఁ లోయి గ్రక్కునఁ బలికెగా." కళా. ౫, ఆ.

రచ్చకొట్టము. వై. వి. రచ్చ, మందిరము "సీ. బ్రాహ్మణక్షత్రియాదివర్ణములు ధర్మములు నిల్వఁదగు రచ్చకొట్టములును." శు. రా. ౧, ఆ.

రచ్చగొను. దే. అ. క్రి. (రచ్చ+గొను.) సుంభుకాడు. "వ. అచ్చెరువుపడిపయచ్చరులు బచ్చిగ్రచ్చగొనినాడ" రామా. ౫, ఆ.

రచ్చపట్టు. దే. వి. రచ్చకొట్టము "ఎ, సీ. కళారనకలిముఁగల్ప వృక్షములనీడఁ బచ్చలజాపట్టుగమరరచ్చపట్టులును." పాం. ౨, ఆ.

రచ్చబండ. దే. వి. రచ్చచేయుటకొఱకుండు పదిమంది కూర్చుండ దగుబండ. (ఇట్లు రచ్చఱల్ల.)

రచ్చమ్రాను. దే. వి. రచ్చసేయుచోట నీడకైపెట్టినమ్రాను.

రజకుఁడు. సం. వి. అ. పుం. చాకలివాఁడు, నిర్ణేజకుఁడు.

రజతము. సం. వి. అ. న. 1. వెండి; 2. హారము; 3. ఏనుఁగు కొమ్ము. విణ. తెల్లనిది.

రజతాద్రి. సం. వి. ఇ. పుం. వెండికొండ, కైలాసము.

రజని. సం. వి. ఈ. స్త్రీ. 1. రాత్రి; 2. పసుపు; 3. కొండిండిగ; 4. నీలిచెట్టు.

రజనీముఖము. సం. వి. అ. న. ప్రదోషము, మునిమాపు.

రజస్వల. సం. వి. ఆ. స్త్రీ. ముట్టుది. ఆ. పుం. ము. దున్నపోతు.

రజస్సు. సం. వి. స్. న. 1. ఒక గుణము; (చూ. గుణము.) 2. దుమ్ము; 3. ముట్టునెత్తురు; 4. పుప్పొడి. (రూ. రజము.)

రజా. హిం. వి. సెలవు.

రజ్జువు. సం. వి. ఉ. స్త్రీ. 1. త్రాడు; 2. అఁడువానిజెడ.

రజన. దే. వి. గడన, సంపాదనము.

రజాయి. దే. వి. వేలికిక్కుకొనెడు దుప్పటి.

రజ్జన. దే. వి. అత్తస్తుతి, వికత్థనము. "రిత్తరజనఁబనిదీరునెవడఁ" పారి. ప్ర. ౯, ఆ.

రజ్జా. దే. అ. క్రి. ప్రలు. (చూ. గొజ్జఁగ.) వి. 1. శృంగారభావ గమనము; (చూ. ఇలువడి మొదటియర్థము.) 2. (చూ.) రజన. "క. సమరవమునగల్పియొరురా, ఇక్కముగొనియును మజ్జనఁబెట్టు లాడఁడునిరిజా, దమునఁగొని రజ్జలేటికి, నమయుంబిరునెంచెఁ దొంటిరందమునగలదే." 'వ. తథాధికమ్మునిక్తానికెఁ రజ్జ దివ్యరజ్జ ను." భార. విరా. ౪, ఆ.

రజ్జాలాఁడి. దే. విణ. (రజ్జ+ఆఁడి.) 1. శృంగారభావయురాలు; 2. అత్తస్తుతిపరురాలు

రజ్జాలాఁడు. దే. విణ. (రజ్జా+ఆఁడు.) 1. శృంగారభావయుఁడు; 2. ఆత్తస్తుతిపరుఁడు. "ఉ. వారిధారిరో, రాజ్యముదైపుగ శ్రీ యుఁలయందుఁబడాటవపొఁటుబోఁడీ, వాయుపురజాలాఁడు." భార. అర. ౬, ఆ.

రటనము. సం. వి. అ. న. ధ్వని, మ్రోఁత.

రటితము. సం. వి. అ. న. నిశ్వమంట మ్రోఁత, రొదరొద.

రట్టడి. దే. విణ. నింద్యము. "క. బిట్టిరిక్రీతలోగిడన, రట్టడితం ... గూడాకె జెట్ట" పీఠా. ౧, ఆ.

రట్టు. యు. దే. వి. దూఱు, నింద. "తే. పారిపురాధ్యోగజార్తపెం పద్గుడు వారి, మదిఁబొడిదుఁ దలపోసి రట్టిడియటంచు" రాధా. ౨, ఆ.—2. ఉపద్రవము "ఉ. రట్టనరింతుముమాద్రుపురంగు పుంటొగరందమంద గా" చంద్ర.

రడి. దే. వి. రచ్చిడుట్కూరూపాంతరము.

రడ్డి. దే. వి. రెడ్డియొక్కరూపాంతరము. (చూ. కుడిము.)

రణనము. సం. వి. అ. న. ధ్వని, మ్రోఁత.

రణము. సం. వి. అ. పుం. న. యుద్ధము. పుం. మ్రోఁత. పు. కొమము.

రణితము. సం. వి. అ. న. మ్రోఁత. విణ. మ్రోసినది.

రతనపుగని. వై. వి. (రతనము+గని.) సముద్రము, రత్నాకరము. "క. నీరుకలొందుకలం, పుడమంది నీరితకపు, గనిరందెఁడనా రుండుదాఁలఁగలఁడేచెప్పుమా." ఆర్చి. ౪౯౦, కా౦.

రతనపువిల్లు. దే. వి. (రతనము+విల్లు) ఇంద్రధనుస్సు.

రతనము. వై. వి. మణి. "అచ్చిరతనంబునుమధ్యముదండలింకంఠలైడువాని." రామా. ౩, ఆ.

రతము. సం. వి. అ. న. 1. మురతము; 2. అఁదుగుటే. విణ. అనక్తము.

రతి. ఉభ. దే. వి. 1. వచ్చలటూనికయందొడయుత్తు. "సీ. అతి వినోదముగాఁగ రతులఁదేలించుచి చర్చలఁడియాలపద్గంధి." విజ ౧, ఆ.—2. మణాఁగుపందు ఇరుకద్దిదవరొగము—సం. అ. స్త్రీ. 1. మురతము; 2. మన్మథునిభార్య; 3. అనురాగము; 4. అఁదు గుటే.

రతిపతి. సం. వి. ఇ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

రత్నగర్భ. సం. వి. ఆ. స్త్రీ. భూమి, పుడమి, నేల.

రత్నగర్భుఁడు. సం. వి. అ. పుం. 1. సముద్రుఁడు; 2. కుబేరుఁడు.

రత్నము. సం. వి. అ. న. 1. మణి; (మరకతాద్యశ్మజాతి మౌక్తికాద్యశ్మజాతియు.) (నవరత్నములు —మౌక్తికము, పద్మరాగము, వజ్రము, ప్రవాళము, మరకతము, నీలము, గోమేధికము, పుష్యరాగము, వైదూర్యము.) 2. స్వజాతియందు శ్రేష్ఠమయినది.

రత్నసానువు. సం. వి. ఉ. పుం. మేరుపర్వతము, బంగరుకొండ

రత్నాకరము. సం. వి. అ. పుం. సముద్రము, రతనపుగని.

రత్ని. సం. వి. ఇ. పుం, స్త్రీ. పిడికెలితోమూర. (చిటికెనవ్రేలిన పిడికిమూర అరత్ని.)

రథకడ్య. సం. వి. ఆ. స్త్రీ. రథములసమూహము.

రథకారుఁడు. సం. వి. అ. పుం. 1. తేరుచేయువాఁడు; 2. వడ్లవాఁడు.

రథగుప్తి. సం. వి. ఇ. పుం. చక్రరంధ్రములఁదోఁపించెడు ... ములు పులితో ఆలోనక వానిచేనేర్పఱచిన రథముమీఁదిబల్ల. (అని కొందఱు)

రథద్రువు. సం. వి. ఉ. పుం. తినాసము.

రథము. సం. వి. అ. పుం. 1. తేరు; (బ్రహ్మ్యతిరథము నీరిపురమము, అర్జునునిరథము నందిఘోషము, విష్ణురథము శతాంగము.) 2. శరీరము; 3. తినిసము; 4. వేతసము.

రథాంగము. సం. వి. అ. న. రథచక్రము. పుం. చక్రవాకము.

రథాంగాహ్వయము. సం. వి. అ. పుం. చక్రవాకము.

రథి. సం. వి. న్. పుం. 1. రథముసెక్కువాఁడు; 2. రథముసెక్కి యుద్ధముచేయువాఁడు.

రథికుఁడు. సం. వి. అ. పుం. రథముసెక్కి యుద్ధము చేయువాఁడు.

రథిరుఁడు. సం. వి. అ. పుం.——పై.——

రథ్య. సం. వి. అ. స్త్రీ. 1. రథసమూహము, 2. రాజమార్గము; 3. మార్గము. అ. పుం. ను రథమునీడ్చుదు గుఱ్ఱము.

(కృష్ణునిరథ్యములు.—సైన్యము, సుగ్రీవము, మేఘపుష్పము, బలాహకము.)

రదనచ్ఛదము. సం. వి. అ. పుం. పెదవి, పలుకప్పు

రదనము. సం. వి. అ. పుం. పల్లు, దశనము.

రదము. సం. వి. అ. పుం.——పై.——

రద్ది. దే. వి. 1. అల్లరి, "క. ముద్దులగోమరుని వ్రేతన, రద్దుల్ సేసెదవె యీ రజ్జ నఁగట్టఁగ." భాగ. ౧, స్కం.—2. గొప్పధ్వని. "సీ. గళరవంబులరద్దిగాఁజెలంగింపఁగాఁబలుమాఱుమెల్లనఁబలుకఁ మను చు." అని. 3, అ.

రద్దు. దే. వి. అల్లరి. (రద్దియొక్క రూపాంతరము.) రొట్టెవేఁత తిరివేఁత.

రపణము. దే. విశే. గొప్ప. "రపణంపు పెద్దముత్తైదువంటనరి కోఁడ." పాండు. 3, అ.

రపము. దే. వి. చెల్లుబడి. "ఎ, క. ఒకటికొక్కటికడ్డసేయక మెలఁగు, వాపోఁ అంబునఁ దమరపంబొ మెకములు." శా. ౧, అ. (చూ. పాళెగాఁడు.)

రప్పించు. దే. ప్రే. రాఁజేయు. (ధాతువు వచ్చు.)

రప్పు. హిం. వి. పోగుచేయుట.

రభసము. సం. వి. అ. పుం. 1. వేగము; 2. సంతోషము.

రమ. సం. వి. అ. స్త్రీ. లక్ష్మి. అ. పుం. ను. రక్తాశోకము.

రమణ. ఉభ. వై. వి. 1. ఒప్పిదము*; "క. అసురపతిభాండవ మునకు, రమణనుసైత్రరథముచైత్ర రథమునకుసమా, నముగాదీనిని భూభా, గమునకురచియించెనొక్కోకమలజుఁడుదయక." భార. ఆది. ౪, అ.—2. ప్రీతి*, "సీ. కేదు, రాకుండనారదిరమింతు నాళీరప్రాణముఁయల్లరమణఁబోద." వి. పు. 2, అ.—3. విధము*. "అ. ఎలమిబోదలేమికలిమివాటింపని, రమణనునీయెడఁజగర ప్రశంసలు." భార. శాం. ౪, అ.—సం. విశే. (అ. అ. అ.) మనోజ్ఞ.

రమణి. సం. వి. అ. స్త్రీ. 1. క్రీడించునట్టి ఆఁడుది; 2. ఆఁడుది.

రమణించు. వై. అ. క్రి. ఒప్పిదమగు. "ఎ, క. అప్పురంబునర మణించెవార్ష్ణదయము." నిరో. ౧, అ.

రమణీయము. సం. విశే. (అ. అ. అ.) ఒప్పిదమైనది.

రమణుఁడు. సం. వి. అ. పుం. 1. మగఁడు; 2. మన్మథుఁడు. విశే. మనోజ్ఞుఁడు.

రమరమి. దే. అవ్య. క్రి. విశే. రమారమియొక్క రూపాంతరము.

రమారమి. దే. అవ్య. క్రి. విశే. ఇంచుమించు.

రమించు. సం. అ. క్రి. 1. క్రీడించు; 2. సంభోగించు. (రమి అనియు.)

రమ్య. సం. వి. అ. స్త్రీ. రాత్రి. అ. న. ను. పొట్లకాయ. పుం. సంపెఁగచెట్టు. విశే. ఒప్పితమైనది.

రమ్యకము. సం. వి. అ. న. భారతాదివర్షములలో నొకటి. (చూ. వర్షము.)

రయము. సం. వి. అ. పుం. 1. వేగము; 2. ప్రవాహము.

రల్లకము. సం. వి. అ. పుం. కంబళి.

రవ. వై. వి. 1. కణము, "పుప్పొడిరవ." య. ౫, అ.—2. ఖండము*; "శే. తరుకుపక్రంపురకలఁముఁడంబుకులు." అని. 3, అ.—3. వజ్రము*; "క. కవిలేవిరాజకీర్తియు, కవిలేవినదంబు రూపరవభావములం, జవిలేవిగ్రామపొందుకు, రవలేవివిభూషణం బురహీనరతించు." గా. ౫, అ.—4. రవగాలు*, "సీ. పిం గంపుఁగోదములేతరురవల్కొండఁబొగరెక్కి త్రిశిరుండు దశిరి పెడలె." రామా. ౭, అ.—విశే. సన్నము*. "రవదుక్క." "రవగాడ్పు." తంత్ర.

రవకారము. దే. వి. వలుదయైన గచ్చుపూఁత.

రవగాలు. ద్వి. వి. అశ్వగతివిశేషము. (చూ. అశ్వగతులు.) "సీ. రవగాలునలువాటిరాగాడ్పుపటానిపాదలుసికునఁబోయిపోద లుపొమ్ము." ఉ. రా. ౧, అ.

రవజ. దే. వి. అప్పు. ఋణము.

రవణ. వై. వి. రమణయొక్క రూపాంతరము. (ఒప్పిదము.— "రగడ. రవణరంజిలుమదమురాగముఅరాగము అ." భాస. ౨, అ.)

రవణము. ఉభ, వై. వి. భూషణము*. రవణముల్ దిగివిడిరచెలం గుకోఁగట్టినైచిన." అర్థ సుం, కాం.—సం. విశే. (అ. అ. అ.) మ్రోఁగుసది.

రవణించు. వై. అ. క్రి. రమణించుయొక్క రూపాంతరము. "సీ. అమరేంద్ర. ముత్తమేఘములఁదివ్యక్రమంబురవణించిమించివా యువ్రలుపడరె." దశా. ౭, అ.

రవపాళెము. ద్వి. విశే. మిక్కిలి సన్నపాటిది (వస్త్రము.)

రవరుంచము. సం. వి. అ. పుం. జిగురుమంచేము.

రవము. సం. వి. అ. పుం. 1. ధ్వని; 2. కంఠధ్వని.

రవరవ. దే. వి. 1. మెరయుటయందగు ధ్వన్యనుకరణము; "క. మెరసెగా, రవరవఁగజరవంబులు." పాన్. ౪, అ.—2. కాంతి విశేషము, "క. రమణునివిరహానలమునో, రమణుఁడామ్రనసుధిర్పి రవరవకరదిం, భుమునకుఁగాలాగరుఘూ, పముఁపెట్టివాదినంటు వాచినిపుణులు." పాన్. ౬. అ.—3. స్పర్ధ. "క. రవరవలు నెఱపుచిలపు, రవరవదముతోఁడెలియరాశకదంబుల్." (చిలుకల విశేషమునుచేసిక్కడరవశబ్దము దక్షపాచూన్యముగుచున్నది.) విజ. ౧, అ.

రవళి. వై. వి. ధ్వని. "సీ. ముసిఁకోర్కులొసంగనిదిశేకయుసురిధి రతినంపుటందియల్ రవళియునఁగ." తంత్రా. 3, అ. (చూ. రవలి.)

రవళించు. వై. అ. క్రి. ధ్వనించు. "ద్వి. రవళించిదాఁటుపా త్రుతిరేఖలు." (ఇక్కడ ధ్వనించుటయనఁగా కలిగించుట.) పారిజా. ౧, భా.

రవణా. హిం. వి. పంపుట.

రవాయి. దే. వి. కృత్రిమమునద్దాగమణి.

రవాలు. ద్వి. వి. రవగాలుయొక్క రూపాంతరము.

రవాళి. వై. వి. రవళియొక్క రూపాంతరము. "సీ. కరలినెమ్ములు నేయుకోరావమ్ములు లాభ్రకలెత్తువీలలరవాళి." చంద్రా. ౨, అ.

రవాళించు. వై. అ క్రి. రవళించుయొక్క రూపాంతరము.

రవి. సం. వి. ఇ పుం. సూర్యుఁడు. న్. జిల్లేడు.

రవేసు. హిం. వి. రుసుము.

రశన. సం వి. అ. స్త్రీ పదియాఱుపేటలుగల ఆఁడుదాని మొల నూలు.

రశ్మి. సం. వి. ఇ. పుం. 1 వెలుఁగు, 2. పగ్గము, 3. ఱెప్ప.

రస. సం వి. అ. స్త్రీ. 1. భూమి; 2. రసాతలము, 3. నాలుక; 4 అందుగు ; 5. చిఱుబొద్ది ; 6. కొణుఁగు.

రసంగి దే వి. ధాన్యవిశేషము.

రసకర్పూరము. సం వి అ. పుం, న. కర్పూరరసము.

రసగర్భము. సం వి. అ న 1. రసాంజనము, 2. ఇంగిలీకము.

రసగుండు. మి. గ్రా. వి. రసముతోఁజేసిన గోళాకారవస్తువు.

రసజ్ఞ సం వి అ స్త్రీ. నాలుక.

రసజ్ఞుఁడు. సం. వి. అ పుం. పండితుఁడు. విశ రసికుఁడు.

రసదాడి. వై. వి 1. ఒకదినుసు చెఱకు. (చూ) పుండ్రము . "సీ. రసదాడిచెఱకుకోఁద్రిగివెట్టిచెఱకుసఁజాననిచెఱప్రతివక్క రగును." చంద్ర. – 2. ఒకదినుసు అరఁటి *. "సీ. రసదాడి సరిపదరచనగానరపోల్చి యనువైనకలఁపులు గనఁగవిల్చి." చంద్రా. ౧, అ.

రసదాళిక. సం. వి. అ. స్త్రీ. చెఱకుదినుసు. (చూ.) పుండ్రము

రసన. సం. వి. అ. స్త్రీ. 1. నాలుక; 2. (చూ.) రశన

రసము. సం. వి. అ. పుం. 1. పాదరసము; 2. బోళము, 3 జలము; 4. శృంగారాది; (ఇది తొమ్మిది. శృంగారము, హాస్యము, కరుణము, వీరము, రౌద్రము, భయానకము, బీభత్సము, అద్భుతము, శాంతము. మతాంతరములఁబట్టి యీసంఖ్య యెచ్చు తక్కువలగును.) 5. కషాయాది; (ఇవి ఆఱు. – కషాయము, మధురము, లవణము, కటువు, తిక్తము, ఆమ్లము.) 6. రుచి, 7 పసరు; 8. అనురాగము; 9. వీర్యము; 10. దేహధాతు విశేషము, 11. ద్రవము, 12. విషము.

రసవతి సం వి. ఈ. స్త్రీ. వంటయిల్లు, మహానసము.

రసవాదము. సం. వి. అ. పుం. పాదరసమునుకట్టి బంగారు చేయువిద్య.

రసాంజనము. సం. వి. అ న. అంజనవిశేషము.

రసాతలము. సం. వి అ న. పాతాళలోకము

రసాయనము. సం. వి. అ. న. 1. జరావ్యాధులనుపోఁగొట్టెడి యౌషధవిశేషము; 2 మజ్జిగ; 3. విషము. పుం. విడంగము . వి., గరుత్మంతుఁడు.

రసాల సం. వి. అ. స్త్రీ. 1. శిఖరి 2. దేకుకర; 3. నాలుక; 4. గరిక , 5. తెల్లనేలగుమ్ముడు . అ. న. పు. 1. చిల్లమద్ది; 2. బోళము. పుం. 1. చెఱకు ; 2. మామిడి .

రసి. దే వి. పుంటిచీము.

రసిక. ఉభ. దే. వి. రసియొక్క రూపాంతరము. సం. అ. స్త్రీ. 1. చెఱకుపాలు; 2. శిఖరి. విశ. రసికురాలు.

రసికుఁడు. సం. విశ. (అ. అ, ఈ. అ.) రసమునెఱిఁగినవాఁడు.

రసితము. సం వి అ. న. 1. మేఘగర్జనము; 2. ధ్వని. విశ. 1. మొలామచేయఁబడినది, 2. ధ్వనించినది.

రసీదు అం. వి. చెల్లుపత్రము.

రసోనకము. సం. వి అ. పుం. వెల్లుల్లి .

రస్తు. దే వి. వస్తుసంభారము. "ఉ. వారలుఘనంబుగమార్గము లడ్డగించినన్, నన్నుతలోర్యరస్తుమునపైన్యముఁజేరుటదుస్తరంబగున్." కృష్ణ. 3, అ. "చ. వరఁగదురస్తుకొట్టడులుభద్రముగా నాగలిగముద్రలన్, గరిమనానర్చి." హంస. ౧, అ.

రహాటము. సం. వి. అ. పుం. రాట్నము.

రహాటు. వై. వి. రట్టు, రాటు, ఉపద్రవము.

రహదారి. హిం. వి సామాన్యముగా నందఱు పోఁదగినది.

రహస్య సం. వి. అ. స్త్రీ. ఒకయేఱు. అ. న. ము. ఏకాంతము. విశ దాఁచఁదగినది.

రహస్సు. సం. వి. స్. న. 1 ఏకాంతము; 2. మరతము.

రహి. దే వి. 1 ఆనందము, "క. ఆగంధర్వకుమారుఁడు, నాగజగమనయుఁ బ్రఫుల్లహల్లకకల్పా; భోగంబునరహిమిగులఁగ, భోగింపందొడఁగి రాత్మఁబొంగెడికాంక్షన్." పాన్. 3, అ – 2 ఆసక్తి, "ఇం, చిరరహిఁ జేతిఁజేయకుఁ జెక్కులుసోఁటుచు నెన్నుచున్నదో" హ. ౧, అ. – 3. తెలివి, "చ లలితరసోపభోగదశలన్ రహిఁజెప్పని జాగ్రత్తిన్, దలతెలవైనదంతకల దీపమపాశ్యతరళ్మిబంధమున్, గనేళిభాప్రకాండమును గాఁగని తత్తపనీయకాంతియున్ దలరిదిగాగయనంత్కృదామముసేఁగడంగ నయ్యెడిన్." హంస. ౪, అ.–4. బాగు "ఎ, సీ కటకోయారరరనాదికనకముసకు, పలరుదైజిగివన్నియలతిశయింపఁ, దొడవు లనినిల్లఁదనమేన తొడవుగాఁగ, రహివహించుచునుండె వారాననదన." అని ౫, అ.–5. రత్తి; "సీ రహిరృట్టణంత్రగాత్రముఁ జాలఁగరఁగిఁ చుఁ మలగాంధర్వంబువిద్యమాక." పాన్. ౨, అ – 6. ఓపు. "క. ఆయ్యసవద్యగుణావని యయత్యనమంత్రి మణి పరసమూంబ వివాహం, బయ్యనవాఁక్యకుమారిని, నెయ్యంబునఁబెండ్లియైనసెలగొల్పురహిన్." ఉ, రా. ౧, అ.

రహించు. దే. అ. క్రి. 1. ఒప్పు, "ద. ఇహపరసాధకంబన రహించు ప్రబంధమొనర్ప శ్రీరఘు, ద్వహునిచరిత్రమం దొరకె." ఉ, రా. ౧, అ.–2. వర్ధిల్లు. "ద్వి. విష్ణుమాయా, యందిట్లు రహించునదఁగులోకములు." విష్ణు పు. ౧, అ. (రహియించు అనియు.)

రహితము. సం. విశ. (అ. ఆ. అ.) విడువఁబడినది.

రా.

రా. యు. దే. అవ. ర అనుదానియొక్క రూపాంతరము. (వీచో ద్దేశము నకు. – "కాదిరా" అను ఓ, అ. – మిత్రో ద్దేశమునకు.– "రారాసందడిసుూరక " – ప్రశంసార్థకశబ్దములకు అనుప్రయుక్తమగుటకు –"కొరావలరాదవేగిరము." ఉ, హరి. ౫, అ.) విశ. గాయుశబ్దమునకు మీఁదివర్ణములోపింపఁగా మిగిలినరూపము వై. గాదశబ్దమునకు మీదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. "క. రాచందముగలరాముఁడు, రాచందము హాన్పెఁదవపిరాధానసా, రాదనురాహోస్యహాస్య, శ్రీదనుర పదాంబుజాణుకేయువ్యాత్తిన్." రామా. ౪, అ. (ఇది రెండర్థములకు నుదాహరణము.)

రాంకవము. సం. విశ. (అ. ఆ, ఈ. అ.) మృగరోమములవలన నేయఁబడినది. (శాలువలోనగునది.)

రాంభము. సం. వి. అ. పుం. వ్రతి చేతఁబట్టెడు వెదురుకోల.

రాఁజో. దే. అ. క్రి. నిప్పు అంటుకొను. "సీ. ఇల్లిల్లుదిరుగ నొక్కింతబ్బుకిఖ యడ్చునే నింటిలోఁబూరినిడివినరక, రాఁజదు రాఁజినరవ్వులుకోలాప్వపాలఁగానిక్కల్గదు." అము. ౪, ఆ.

రాఁబట్టు. దే. వి. క్రి. (రాగా। పట్టు.) 1. ఇచ్చినదాని మరలఁ దీయు, 2. నేకరించు.

రాక. ఉభ. దే. వి. ఆగమనము. సం. ఆ. స్త్రీ. 1. సంపూర్ణ కళలుగల చంద్రునితోఁగూడినపున్నము; 2 ఒకయేఱు, 3 తీఁట; 4. పరుర్తాడినది.

రాకడ. దే. వి. రాక, ఆగమనము (చూ. పోకడ)

రాకాసి. వై. వి. 1. రాక్షసి; 2. రాక్షసుఁడు "క. ఈకరణిం బదిమొగములు, రాకాసియొనర్చిపట్టిరాయిడిచేతఁన్, జేకొకఁచును వేలుపు, లాకటిదేవరకునాడువపరుగు చనెదుటఁన్." య. ౨ "(రక్కసియొక్కరూపాంతరము.)

రాకించు. దే. స క్రి. మోఁదు. (చూ. నదగొట్టు.)

రాకిడి. దే వి. తేదబిల్ల.

రాకొట్టు. దే. అ. క్రి. రాగాపోరాయని యేకవచనాంతముగా నత్కరించు. "ద్వి. దట్టించురాకొట్టిశతిమిహైకానచు." భాగ. ౬, స్కం. "సీ. రాకొటిపిలువనిరమణిపైనలిగితే కూనముద్ర యిదేమిమూనిచంద్ర." చంద్రా. 3, ఆ—స క్రి. తిరస్క రించు. "క. రాకామరునెఱులుధీలపు, రాకామరునిరాకరించు రాకారం ద్రుఁన్, రాకొట్టుమొగముకెంజకు, రాకుఁగనితరాకుసేయు సారపదంబుల్." విజ. ౧, ఆ.

రాక్షస. సం. వి. అ పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్స రము.) మఱి. బలాత్కారమున కన్యనపహరించుకొనివచ్చిచేసి కొనెడు వివాహము. (చూ. వివాహము.)

రాక్షసి. సం. వి. ఈ. స్త్రీ. 1. రక్కసి; 2. బలురక్కసికీ: 3. వల్లకచోరముకీ.

రాక్షసుఁడు. సం. వి. అ పుం, 1. రక్కసుఁడు; 2. నైర్ఋతుఁడు.

రాగము. సం. వి. అ. పుం. 1. పాటలోనగునది, 2. అనురాగము; 3. రంగు; 4 మాత్సర్యము; 5. క్లేశము లోనగునది

రాగసూత్రము. సం. వి అ. న. 1. త్రాసుత్రాడు, 2. పట్టుపుఁద్రాడు.

రాగి. ఉభ. దే వి. 1. తవిఁదపైరు. 2. బ. తవిఁదలు. వై. వి. తామ్రము. సం. విశ. (న. ఈ. న.) 1. అనురాగముగలది: 2. ఎఱుపుగలది.

రాగించు. సం. అ. క్రి. రాగిల్లు. "క. చంచుటకాంతులువెన్నెలఁ, బెంచియుత్సుకము ట్టనోనఁగుచెన్నునకునురా, గించుచుఁజలనొక్క చేఁగబ, రించుఁజకోరికలుకముదలీలాలనలై." నిర్వ. ౬, ఆ.

రాగిల్లు. సం. అ. క్రి. రంజిల్లు.

రాచ. వై. విశ. రాజసంబంధి. (రాచవాఁడు, రాచది. రాచ కార్యము.) "ఉ. రాచకుఁగంబుపోఁడిచిదిరాజ్యముఁగోల్పడిపీడు వెల్వడన్, ద్రోచిన." రా. యు, కాం.

రాచపుండు. ద్వ. వి. ప్రాణాంతకముగా పిఁపునలేచెడు మహ వ్రణము. (ఇట్లు రాచకురుపు.)

రాచపుట్టువు. ద్వ. వి. క్షత్రియుఁడు. "క. రంగుగఁజూపఱ కోర్కులొ, సంగాదోసంఘుసఁఁబుఁజుదెంచినయా, గంగంగని మైయల్లసఁ, బొంగందగమ్రొక్కె-రాచపుట్టువుమదిలోఁన్." య. ౨, ఆ.

రాచమామిడి. ద్వ. వి గుజ్జుమామిడి, రాజామ్రముకీ.

రాచయుసిరిక ద్వ. వి. ఆమలకవిశేషముకీ.

రాచవాఁడు. ద్వ. వి. క్షత్రియుఁడు.

రాచవీడు. ద్వ. వి. (చూ.) రాజధాని.

రాచు. దే. అ క్రి. ఒరసికొను. "సీ. భూరిదిగ్భిత్తులతోరాచికొన సన్నకములెక్కకప్పారుకంఠమొప్ప." హరి. ఉ ౭. అ.—స. క్రి. 1. ఒరయు; "ద్రవిడకుటుంబిన.ల్పసువురాచినరత్నపుతొఁడు క్రింద." అము. ౧, అ —2. చెఱచు; "ఉ. తపంబొనరించి పాపముల్, రాచుటయుండఁగాశిహా పరంబులకూరక దూరమైనయు, శ్రీచపరెంటికింజెడిన రేవణసాదునె." పాన్వ. 3, ఆ.—3. రుద్దు.

రాజకము. సం. వి అ. న రాజులసమూహము.

రాజకర్కటి. సం. వి ఈ. స్త్రీ. పెద్దదోసకీ.

రాజకోశాతకి. సం. వి. ఈ స్త్రీ. పెద్దబీరకీ.

రాజదంతము సం. వి. అ. పుం. ముందటిపల్లు.

రాజధాని. సం. వి. ఈ. స్త్రీ. రాజువసించునట్టి ప్రధాననగరము, గాదిసీమ.

రాజన్యకము. సం. వి. అ. న. రాజన్యులసమూహము.

రాజన్యుఁడు. సం. వి. అ. పుం. (చూ.) రాచవాఁడు.

రాజన్వంతము. సం. విశ. (న. ఈ. న.) మంచిరాజుగలది. (దేశము.)

రాజబల. సం. వి. అ. స్త్రీ. గొంతెమగోరుకీ.

రాజబీజి. సం. వి. న. పుం. రాచకులమునందుఁబుట్టినవాఁడు.

రాజభూయము. సం. వి. అ. న. రాజత్వము.

రాజమార్గము. సం. వి. అ. పుం. రథములు మొదలగునవి పోఁదగిన పెద్దత్రోవ, బాట.

రాజమాషము. సం. వి. అ. పుం. అలసందెలు.

రాజయక్ష్మము. సం. వి. న. పుం. క్షయరోగము.

రాజరాజు. సం. వి. అ. పుం. 1. చక్రవర్తి; 2. కుబేరుఁడు; 3. దుర్యోధనుఁడు; 4. చంద్రుఁడు.

రాజవంతము. సం. విశ. (న. ఈ. న.) రాజుగలది. (దేశము.)

రాజవృక్షము. సం. వి. అ. పుం. రేలకీ.

రాజవ్రణము. సం. వి. అ. న. (చూ.) రాచపుండు.

రాజసము. సం. విశ. (అ. ఈ. అ) రజోగుణమువలనఁ గలిగినది.

రాజసూయము. సం. వి. అ. న. ఒకరాజు తక్కినరాజులను జయించిచేసెడి యజ్ఞము.

రాజహంస. సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱనిముక్కు కాళ్లుగలహంస; 2. ధూమ్రవర్ణములగుముక్కుకాళ్లురెక్కలుగల హంస; 3. రాజశ్రేష్ఠుఁడు.

రాజాదనము. సం. వి. అ. న. 1. పాలకీ; 2. మోదుగుకీ; 3. మోరటికీ.

రాజాన్నము. సం. వి. అ. న. 1. (చూ.) రాజనము 2. రాజులుభుజింపఁదగిన అన్నము.

రాజామ్రము. సం. వి. అ. పుం. (చూ.) రాచమామిడిచెట్టు.

రాజార్కము. సం. వి. అ. పుం. తెల్లజిల్లేడుచెట్టు.

రాజార్హము. సం. వి. అ. న. అగరు. విణ. రాజునకుఁదగినది.

రాజి. సం. వి. ఇ. స్త్రీ. 1. వర్జిక, 2. రేఖ.

రాజిక. సం. వి. అ. స్త్రీ. 1. నల్లావలు; 2. వరిమడి, 3. వరుస.

రాజితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రకాశితము.

రాజిలము. సం. వి. అ. పుం. ఇరుదలపాము.

రాజిల్లు. సం. అ. క్రి. ప్రకాశించు.

రాజీ. హిం. వి. ఇష్టము, సమాధానము.

రాజీనామా. హిం. వి. 1. వాదిప్రతివాదులు సమాధానపడి చేసికొను ఏర్పాటు; 2. ఉద్యోగమును మానుకొనుట.

రాజీవము. సం. వి. అ. న తామర. పుం. 1. మత్స్యవిశేషము; 2. మృగవిశేషము. విణ. రాజును అనుసరించి జీవించునది.

రాజ్ఞి. సం వి. ఈ. స్త్రీ 1. రాజభార్య; 2. సూర్యునిభార్య.

రాజ్యము. సం. వి. అ. న. 1. దొరతనము; 2. దొరతనమునకు లోఁబడినదేశము.

రాజొనము. వై. వి. సస్యవిశేషము. "ద్వి. జనములగలంగొరా జనములులంగొ." విష్ణు. పూ. 3, అ.—వి. ధాన్యవిశేషము.

రాజ్. సం. వి. జ్. పుం. 1. రేఁడు; 2. పుడమిరేఁడు, 3. రాచవాఁడు; 4. యక్షుఁడు; 5. ఇంద్రుఁడు; 6. చంద్రుఁడు. (దీనిఁగొందఱు వైకృతపదముగా వాడియున్నారు. అది చింత్యము.)

రాటనము. వై. వి. రాట్నము. "శే. అప్రతిష్ఠాఖ్యనరకంబు నందుదుష్ట, నరునిఁద్రిప్పుదురొగిరాటనములఁగట్టి." మార్క. ౨, అ.

రాటము. వై. వి. జనసమ్మర్దము*. (చూ. అటు మొదటియర్థము.)

రాటు. వై. వి. 1. ఉపద్రవము; 2. జనసమ్మర్దము*.

రాటుపడు. వై. అ. క్రి. ఉపద్రవపడు. (చూ. రాల్పడు.)

రాట్టు. సం. వి. ట్. పుం. రాజు, రేఁడు.

రాట్నపాకు. ద్వ. వి. (రాట్నము+ఆకు) రాట్నమునకమర్చెడు వలల.

రాట్నము. వై. వి. నూలువడికెడుయంత్రములోనగునది.

రాట్పడు. వై. అ. క్రి. రాటుపడుయొక్కరూపాంతరము. "నను న్నతనితంబవయోధరభార గర్భభారంబులఁ గోమలాంగకములా ల్పడ." కాశీ. ౪, అ.

రాడు. దే వి. కుంకె, స్తంభము.

రాణ. వై. వి. రమణయొక్కరూపాంతరము (ఒప్పిదమునకు)— "రాణనొప్పారుపైతాణంబు వింగిత." పాన్డ. ౪, అ.—క్రితి.— "సీ. తనరుచొక్కపురాణ మునిదంపతులఅదమూంబులు దీర నెయ్యంబుమీఱ, వనిచిన." (రామాయణార్థమునతనరుచొక్క+ఒక్కపురాణమునిదంపతులు అనియు, భారతార్థమునతనరుచొక్కపురాణ+మునిదంపతులు అనియుభేదము.) రాఘ ౧, అ.

రాణి. వై. వి. 1. రాజభార్య; 2. భార్య.

రాణించు. వై. అ. క్రి. ఒప్పు.

రాణివాసము. వై. వి 1. అంతఃపురము; "ఉ. వజ్రిరా ధుఁడిం పలరఁగరాణివాసమునవాడిడి పాడడిపుత్రప్పుడింగఁటిల్లసె, వలుగొనుచుండ." ప్ర భా. ౪, అ.—2. అంతఃపుర స్త్రీ*, "వ వారునారాణివాసంబులంటిత్రపటలిచొళికాండొళిలనునిచి." జై. 3, అ.—3. భార్య*. "శే. గౌరియొక్కతెయాకాశగంగ యొకతె, కాళియొక్కతెదక్షిణకాళియొకతె, పలుగురునుశంభునకు లోకనాయకునకు, రాణివాసంబులనురాగరసముపేర్మి" భీ. 3, అ. (ఒకానొక అర్థమునకు అంతఃపురస్త్రీ అనునర్థమునందు రాణివాసి యని ప్రయోగించియున్నాఁడు. అప్పుడు దానికి రాణివాసము కలది అనియర్థము చేసికొనవలెను.)

రాణువ. దే. వి. 1. సేన; "క. ఓపాపాత్ములారానికి, రాపాడ్మని చనవొంటగి రాణువయిల్లగా, నీపార్శ్వంబునఁజేసిరు, పోవరమా పృనిఁగనడవ." పా. 3, అ.—2. పరివారము. "ఆకోప్పటమాట గరిష్టార్భటిరాణువెల్లవిఁజూటంబంచి." ఉ, రా. 2, అ.

రాతిగొరక. ద్వ. వి. (రాయి + గొరక.) మత్స్యవిశేషము. హంస. ౪, అ.

రాతియుప్పు. దే. వి. (రాయి+ఉప్పు.) సముద్రమునందుఁ బుట్టినయుప్పు, అక్షిలము.

రాతిరి. వై వి. రేయి, రాత్రి, రజని, యామిని.

రాత్రి. సం. వి. ఇ. స్త్రీ. రాతిరి, నిశ, యామిని.

రాత్రించరుఁడు. సం. వి. అ. పుం. 1. నిరృతి; 2. రాక్షసుఁడు.

రాత్రిచరుఁడు. సం. వి. అ. పుం.———వై.———

రాధ. సం. వి అ. స్త్రీ. 1. ఒకగొల్లది; 2. కర్ణునిపెంపుడుతల్లి; 3. విశాఖానక్షత్రము, 4. మెఱుపు; 5. విష్ణుక్రాంతచెట్టు; 6. ఉసిరిచెట్టు. అ. పుం. ము. వైశాఖమాసము.

రాద్ధాంతము. సం వి అ. పుం. సిద్ధాంతము.

రాపడు. ద్వ. అ క్రి. (రాచు+పడు.) 1. స్తంభించు, (రాయి+పడు) 2. రాయియగు, "శమిమూర్తసస్యవిరాజిరా పడినమైజాడ్యంబు." చంద్రా. ౧, అ.—3. దృఢపడు. "కట్టరాపడకామట్టుచు." రా. యు, కాం.

రాపాడు. దే. స. క్రి. (రాపు+ఆడు.) రాయు. "సీ. పుత్తడి కొండమూఁపురమునుకొరయంగనుతేరిరాపాడుసొమ్ములక్కమూటు." భాగ, 3, స్కం.

రాపిడి. దే. వి ఒరయిక. (ఆమ్రేడితమునందు రారాపిడి. "రారాపిళ్లభుజాంగదంబులమణుల్రాలఁగ." పాన్డ. ౪, అ.)

రాపు. దే వి. ఒరయిక, రాయిడి. "సీ. రాపుజక్కవలఁజేరని చంద్రికలునోరెఁ జన్నులముత్యాలసరులుపెనఁగ." ఉ, హరి. ౫, అ (ఆమ్రేడితమునందు రారాపు "సీ. ఘనమైనరారాపు చనుదోయిరాయిడిఁ దుంబిఫలంబుకుందుడుకుఁజెంద." పాన్డ. ౧, అ.)

రాపుడు. దే. వి. రాచేట.

రాపుడురాయి. దే. వి. గోడలులోనగునవి నునుపుగుటకైరాచెడు రాయి.

రాపులుఁగు. ద్వ. వి (రాచే+పులుఁగు.) పక్షివిశేషము. కంకము.

రాపున్నె. ద్వ. వి. (రాయి+పున్నె.) అశ్మపుష్పముచెట్టు.

రాపాడి. దే. వి. (రాపు+పాడి.) అటుతాయితోరాచినపాడి. "నీరజాపుసానఁబట్టినరాపాడిచల్లి." పాన్. ౨, ఆ.

రాబందు. దన్. వి. రాపులుఁగు.

రాబడి. దే. వి. వచ్చేబడి, ఆయము.

రామ. ఉభ. దే. వి. మత్స్యవిశేషము. సం. అ. స్త్రీ. 1. రమించు నట్టి ఆఁడుది; 2. ఆఁడుది. అ. న. పు. 1. ఇంగువ, 2. వాస్తుకముక్. పుం. పెద్ద దుప్పి. విశే. 1. ఒప్పిదమైనది; 2. తెల్లనిది, 3. నల్లనిది.

రామఠము. సం. వి. అ. న. ఇంగువ.

రామతమ్మి. దే. వి. చిలుక, శుకము.

రామతాఁడు. దే. వి. పెద్దతాటిచెట్టు.

రామదాసు. దే. వి. పక్షివిశేషము.

రామపూగము. సం. వి. అ. పుం. నిడుపుతోడిమగలపోఁక.

రామబాణము. సం. వి. అ. పుం. 1. తాటాకుపుస్తకములను తొలిచెడు క్రిమివిశేషము, 2. పుష్పవిశేషము.

రామసాగరములు. దే. వి. బ. శాలిధాన్యవిశేషము.

రామానుజకూటము. సం. వి. వైష్ణవులు రాకపోకలకేర్పడిన యిల్లు.

రాముఁడు. సం. వి. అ. పుం. 1. రఘురాముఁడు, 2. బలరాముఁడు, 3. పరశురాముఁడు.

రామునిదాడి. మి. వి. అసంఖ్యము, (వీధిలో జనులు రామునిదాడిగా తిరుగుతున్నారు.) (దీనిని సాధారణజనులు రామందాడి యని వాడుచున్నారు.)

రాయంచే. వై. వి. (రాజే+అంచే.) (చూ.) రాజహంస.

రాయండు. వై. వి. రాజు. (బహువచనము రాయలు.)

రాయబారము. వై. వి. దౌత్యము*. "ఉ. అవరమోపకారనిధి యప్పుడు వేల్పులరాయబారముగా, మోపువహించి." వై. 3. ఆ.

రాయబారి. దన్. వి. (రాయబారము+ఇ.) రాయబారము చేయువాఁడు, దూత. "ఆ. రాత్రిఁగానిశాచరాదులులూకములకుఁ, బగలుగానిశాచబడదుమనకు, రాయబారిసంధిసేయుటకైపోవఁ, గాలమెద్దిపొందుగాదుకలఁప." పంచ. నా. 3, ఆ.

రాయసము. దే. వి. కార్యదర్శిపని.

రాయి. దే. వి. శిల. "క. చేతఁగొనియుపవసములుల, రాతిపయి నిసువ్వుగొనుటరాత్రి దధిమధూ, పేతంబుగఁగుడుచుటధ, శ్వేతరములురేయితప్పిగ్గునరేంద్రా." భార. అను. ర, ఆ.

రాయిడి. దే. వి. 1. ఒరయిక; 2. ఉపద్రవము. "ఆ. చూచి చూచియేమురాచకొమరుని, నాడనెలతుమైననాడకుండ, రాదు కృష్ణుచేతిరాయిడియింతంత, యసఁగరాదుమాకుమనఁగరాదు." వి, పు, 2, ఆ.

రాయిడించే. దే. అ. క్రి. అల్లరిచేయు. "ఎ, గీ. రతలిమట్టెల మ్రోఁతలురాయిడింప." వి, పు. ౫, ఆ.

రాయిడికత్తె. దన్. విశే. ఉపద్రవముచేయునది. (చూ. ప్రాయిడి. విశే.)

రాయిడికాఁడు. దే. విశే. ఉపద్రవముచేయువాఁడు. "నిత్యలునకల్పలరాయిడికాఁడు." రుక్మి. 3, ఆ.

రాయిడిగిడిగిడి. దే. వి. వాద్యవిశేషము, డిండిమము.

రాయితీ. హిం. వి. తగ్గింపు.

రాయు. దే అ. క్రి. 1. (గొంతు.) తన్ను; "ఉ. గొంతులు రాయఁగోయనుచుఁగూఁతలుపెట్టిరిగ్రామ్యభామరుల్." పాంచా. ౨, ఆ.–2. ఒరయు; "సీ. ఇలధూళియొగసినఁబలుచనాకుండంగ రాసికతోడతులరజముదొరుఁగు." భార. భీష్మ. ౧, ఆ.–3. ఎదిరించు, "క. తారకతగగనచక్రము, తోరాసెననంగరేలుతోగపుత్రుప్ అనా, ప్పారెవిపులవిశ్రుతా, పారంబులుపారతంత్రవరసేవ్యములై." హరి. పూ. 2, ఆ–4. కలహించు. "క. భారత వర్షమునకుఁగాఁ, గౌరవులుపాండవులునుగాంక్షలఁగడుచే, లైరాసియుండొరులతోఁ, బోరఁదొడఁగిరిట్టిలుబ్ధబుద్ధులుగలరే." భార. భీష్మ. ౧, ఆ.

రారాజు. వై. వి 1. చక్రవర్తి; 2. కుబేరుఁడు; 3. దుర్యోధనుఁడు.

రాఱేఁడు. దన్. వి.——వై——

రాలఁగొట్టు. దే. ప్రే (రాలఁ+కొట్టు.) రాలుచు.

రాలు. దే. అ. క్రి. గళితమగు, పడు.

రాలుగాయు. దే. విశే. (రాలు+కాయు.) తుంట. "తే. రాలుగాయతనానదెరజపుదారి, దాటిదేటియులులుగుంటమూరియయ్యె" హంస, ౫, ఆ.

రాలుచే. దే. ప్రే. రాలఁజేయు, రాలఁగొట్టు.

రాలుపడు. దన్. అ. క్రి. (ఎలుఁగు)కంపించు. (చూ. రాల్పాడు. "వ. అతండెలుంగురాల్పడవారలంగనుంగొనియిట్లనియె." భార. ఆర ర, ఆ.)

రాలుపాటు. దన్. వి. రాలుపడుట, కంపనము. "మెయిత్రాసుపాటుతోనెలుఁగునరాలు పాటాడవె." ఉ. హరి. ౫, ఆ.

రాలుపు. దే. వి. రాలుట. "సీ. పొనదేటిపాటమరించినెతెవాడిన యట్టి యాకురాలుపు గండయుండఁదోఁగి." పాన్. ౬. ఆ.

రావడి. దే. వి. ఉపద్రవము, హావడి.

రావడు. దన్. అ. క్రి. (రాయి+పడు.) రాయియగు, జడుఁడగు. "రావడి పోయెఁగాకృపుతిరావుడు గన్నదియేమి." భార. కర్ణ. 3, ఆ. (ఇది ప్రాచీనప్రతులయందలిపాఠము. అచ్చుపుస్తకములయందు ప్రావడు అనియున్నది. అది సాధువుకాదు.)

రావము. సం. వి. అ. పుం. రవము, ధ్వని.

రావి. దే. వి. అశ్వత్థముక్. (రాయియొక్క రూపాంతరము.)

రావించే. దే. ప్రే. రప్పించుయొక్క రూపాంతరము.

రావిరేక. దన్. వి. బిడ్డలకుకొండెయందుఁగట్టెడు రావాకువంటి భూషణము. "మందటికూఁతటిరావిరేకతో." హరి. పూ. ౫, ఆ. (చూ. మొలకట్టు మొదటియర్థము.)

రావు. వై. వి. రాజు. "కేశిరావు." (చూ. రవ.)

రావుతు. వై. వి. గుఱ్ఱమునెక్కు-వాఁడు, సాది. "రావుతులకుండములు." భార. స్త్రీ. ౨, ఆ.

రావుత్తు. వై. వి. రావుతునకు మొదటిరూపము. "ఎ, గీ. కొలుకారుకలుకుపులుఁగు; మూవురావుత్తునిలిచె బ్రాహ్మణుని మ్రోల." పాండు. ర, ఆ.

రాత్రేక. దన్. వి. రావిరేకయొక్క రూపాంతరము. (చూ. ధారించు.)

రాశి. సం. వి. ఇ. పుం. 1. ప్రోగు; 2. మేషాది. (ఇది పం డ్రెండు.-మేషము, వృషభము, మిథునము, కర్కాటకము, సింహము, కన్య, తుల, వృశ్చికము, ధనుస్సు, మకరము, కుంభము, మీనము)

రాష్ట్రము. సం. వి. అ న. దేశము. పుం, న ఉపద్రవము.

రాష్ట్రిక. సం. వి. ఆ. స్త్రీ. వాకుడిచెట్టు.

రాష్ట్రియుఁడు. సం. వి అ పుం. (నాట్యపరిభాషయందు.) రాజుపెండ్లాముతోడఁబుట్టినవాఁడు

రాసభము. సం. వి. అ. పుం. ఖరము, గాడిద.

రాసము. సం. వి. అ. పుం. 1. గోపకులక్రీడావిశేషము; 2. శబ్దము. 3. పరిహాసము; 4. శల్లాపము; 5. కలకలధ్వని; 6 ధ్వని.

రాసి. వై వి. మేషాది. (చూ. రాశి.)

రాస్తా. హిం. వి. బాట, రాజమార్గము.

రాస్న. సం. వి. ఆ. స్త్రీ. 1. సన్నరాష్ట్రము చెట్టు, 2. రాశేలచెట్టు. 3. సర్పాక్షిచెట్టు

రాహిత్యము. సం. వి. అ. న రహితభావము, లేమి.

రాహుతు. వై. వి. గుఱ్ఱపురౌతు. "ద్వి. రాహుతులైనయారాక్షసాధిపుల, సాహసంబునవేలఁజమిరిరికడిమి." రా యు, కాం.

రాహుత్తుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱపురౌతు, సాది.

రాహువు. సం. వి. ఉ పుం. గ్రహవిశేషము, తలగాము. (చూ గ్రహము.)

రాళము. సం వి అ. పుం. సర్జరసము.

రి.

రింఖ సం. వి. ఆ. స్త్రీ. 1. అశ్వఖురము; 2. అశ్వగతివిశేషము. 3. నృత్యము; 4. దురదగొండిచెట్టు.

రింఖణము. సం. వి. అ. న. జాఱుట, స్ఖలనము. (చూ. రింగణము.)

రింగు. దే. వి. 1. తొక్కులగాలిదవ్వుడు; "రింగునవారిఁగోలన మరించి." దశ. - 2. బ. వస్త్రపుఁగుచ్చె. "రింగులవల్లెవాటు నవరించి " పా. ౨, ఆ.

రింఛోళి. సం వి ఈ. స్త్రీ. సమూహము.

రింజె. దే. వి. కాలుపట్టుకొనుటకుఁజొచ్చినచో కాలుతప్పించినం దిటమెడఁబోదివిపట్టెడిపట్టు. ఉ. హరి. 3, ఆ.

రింబ. దే. వి. రిమ్మయొక్కరూపాంతరము. ఆం, భా. ప్ర. నా.

రికము. దే. అవ. ఱికముయొక్కరూపాంతరము. "వ. అరయఁగఁదల్లికక్క-పెలియంద్రుఁడుక్కు-నుగల్గినట్టిచు, టరికమువారికిన్." ప్ర. భా. 3, ఆ.

రిక్క. వై. వి. నక్షత్రము. (ఇది యిరువదేడు.-గుఱ్ఱపుఁజొక్క, (అశ్వని,) బరణిచొక్క, (భరణి,) ముంగలత్తిరాపురిక్క, (కృత్తిక,) బండిరిక్క, (రోహిణి,) జింకతలచుక్క, (మృగశీర్షము,) వగడపురిక్క, (ఆర్ద్ర,) పొదరిండ్లచొక్క, (పునర్వసు,) తొండ యూపురిక్క, (పుష్యమి,) అనిలేరురిక్క, (ఆశ్లేష, జెన్నపురిక్క, (మఖ) పుబ్బరిక్క, (పూర్వఫల్గుని,) ప్రొద్దురిక్క, (ఉత్తర,) కైపాటిచొక్క, (హస్త,) ముత్తెపుసవకురిక్క, (చిత్ర,) కరువలిరిక్క, (స్వాతి,) చేటరిక్క, (విశాఖ,) చెలిమిచొక్క, (అనురాధ) తాటిరిక్క. (జ్యేష్ఠ,) అంటుసంబుమాద్రిరిక్క, (మూల,) నీటిరిక్క, (పూర్వాషాఢ,) పిరేకంటిచుక్క, (ఉత్తరాషాఢ,) కఱివేల్పురిక్క, (శ్రవణము,) మద్దెలరూపురిక్క, (ధనిష్ఠ,) నీటిజేనిరిక్క, (శతభిషము,) ఎనిమిదికాళ్లచొక్క, (పూర్వభద్రపద,)ముక్కంటిచొక్క, (ఉత్తరభద్రపద,)మీనురూపురిక్క, (రేవతి,) బొమ్మచొక్క, (అభిజిత్తు) అని యిరువదెనిమిదవ నక్షత్రమొకటి కలదు.)

రిక్కు. దే. వి. తోఁకత్రిప్పుటయందగు ధ్వన్యనుకరణము. "సీ. రిక్కురిక్కునఁదోఁకద్రిప్పిజాడించుచుఖురపుటంబులఁదలగోఁకి కొనుచు." హరిశ్చ. ౨, ఆ

రిక్త. సం. వి. ఆ. స్త్రీ. తిథివిశేషము. (చూ తిథి) అ. న. ము. అడవి. విణ. వట్టి.

రిక్థము. సం. వి. అ. న. ధనము, విడిముడి.

రిక్షము. సం. వి. అ. పుం. ఋక్షముయొక్కరూపాంతరము.

రిత్త. వై. విణ. 1. వట్టి; "రిత్తతల." రామా. ౭, ఆ. "రిత్తదొనలు." భార. ద్రో. ౧, ఆ - 2. కల్ల*, "క. రిత్తయుపచారములనే, సుత్తముఁడగుధర్మ తనయునుడికించితి." సం. "గనురుద్ధశీఘ్రగాజా మిథ్యోపచరితోమయా" భార ఉద్యో. ౨, ఆ.- 3. ఊరక*. "క. దోషరహితకన్యకపై, దోషంబులుగట్టి రిత్త దూషించినయా, దూషకునినూఱుమాడలు, దోషానుగుణముగ భూపతులుగొనవలయున్." విజ్ఞా. ఆచా, కాం.

రిత్తకత్తె. వై. విణ. పేదకత్తె. (చూ. రిత్తగాఁడు.)

రిత్తగాఁడు. దే విణ పేదవాఁడు. "క ఈ, కిన్నరుఁడురిత్తగాఁడిటు, గొన్నపురముమన్నమగుడఁగొనఁగావలయున్." నిర్వ. 3, ఆ.

రిత్తపోవు. ద్వ. అ. క్రి. (రిత్త+పోవు.) వ్యర్థమగు. (ప్ర. రిత్తపుచ్చు. "క. నరుఁడుగామధ్రయున్, దనయునిఁగాంచి సంతసముదాల్చుటయంతయు రిత్తవృత్తునే." భార ద్రో. ౨, ఆ.)

రిపువు. సం. వి. ఉ. పుం అరి, శత్రువు, పగతుఁడు.

రిప్ప. దే. వి. పెలితి. "సీ. తమకొప్పులకులొంగిరెలఁగిపోయినసంగఁ గప్పురిప్పగునాఁచుకరకుఁబోవ." య. 3, ఆ.

రిమిషన్. ఆం. వి. పన్నుతగ్గింపు

రిమ్మ. దే. వి ఉన్మాదము. "ఆ. తొమ్ముద్రొక్కిమోమురిమ్మపట్టఁగ మోఁది." భాగ. ౫, స్కం ౨. ఆ.

రిరంస. సం. వి. ఆ. స్త్రీ. రమింపనిచ్ఛ.

రిరంసువు. సం. విణ. (ఉ.) రమింపనిచ్ఛగలవాఁడు.

రిరక్ష. సం వి. ఆ. స్త్రీ. రక్షింపనిచ్ఛ.

రిరక్షువు. సం. విణ. (ఉ) రక్షింపనిచ్ఛగలవాఁడు.

రివటు. దే. వి. ఉపశాఖ, రెమ్మ. "క. ఒకగృధ్రమెంకప్రియమున, నొకచర్మముఁగఱచికొనుచునుడుపథమునరా, నొకభంగిద్రిదిరివడియది, యొకయెండినరివటమీఁదనుండఁగనెలమిన్." భో. ౪, ఆ.

రివాజు. హిం. వి. వాడుక.

రివిన్యూ. ఆం. వి ప్రభుత్వమువారికి చేకమమీఁదవచ్చు ద్రవ్యము; విణ. ఈ. ద్రవ్యసంబంధమైన.

రివ్వ. దే. వి. ఉపశాఖ, రెమ్మ.

రిష్టము. సం. వి అ. న. 1. క్షేమము; 2. అశుభము; 3. అభావము. పుం. 1. ఖడ్గము; 2. ఫేనిలముచెట్టు.

రిష్టి. సం. వి. ఇ. స్త్రీ. అశుభము. పుం. ఖడ్గము.

రీ.

రీఢ. సం. వి. అ. స్త్రీ. తిరస్కారము, వెగటు.
రీజకె. ఆం. వి. పేసుకు, న్యాయము.
రీణము. సం. విణ. (అ. ఆ. అ.) కాఱినది.
రీతి. సం. వి. ఇ. స్త్రీ. 1. తెఱఁగు; 2. మేర; 3. ఇత్తడి 4. ఇనుపచిట్టెము; 5. కాలుట, 6. వైదర్భ్యాది. (ఇవి మూడు- వైదర్భి, గౌడి, పాంచాలి.)
రీతిపుష్పము. సం. వి. అ. న. కుసుమాంజనము.

రు.

రు. దే. అవ. వాఁడు, నీవు మొదలగువాని బహువచనమునందును వర్తమానాద్యర్థకక్రియాపురుషాదిబహువచనములందును వచ్చెడు ప్రత్యయము. (ఉదా. వారు, మీరుకొట్టుచున్నారు, కొట్టఁగలరు, కొట్టుదురు, కొట్టరు మొ.)
రుంజె. దే. వి. వర్ణవాద్యవిశేషము.
రుంపెము. సం. వి. అ. పుం. తెగినతల "వ. అప్పరమేశ్వరుండు సురఘనాశిరంబుకుండమాలికామధ్యంబున నాయకరత్నంబుగానవధరించి" వై. ౫, అ.
రుంద్రము. సం. విణ. (అ. ఆ. అ.) విరివియైనది.
రుక్కా. హిం. వి. చిన్నచీటి.
రుక్కు. సం. వి. చ్. స్త్రీ. 1. సూర్యకిరణము, 2. కాంతి; 3. ఇచ్ఛ. 4. రోగము.
రుక్మకారకుఁడు. సం. వి. అ. పుం. అగసాలివాఁడు.
రుక్మము. సం. వి. అ. న. 1. బంగారు; 2. లోహము.
రుగ్ణము. సం. విణ. (అ. ఆ. అ.) 1. విఱిగినది; 2. రోగముఁ జెందినది.
రుచకము. సం. వి. అ. న. 1. సౌవర్చలవణము; 2. సర్జికాక్షారము, 3. ఆశ్వాభరణవిశేషము; 4. మాల్యము; 5. మంగళద్రవ్యము, 6. దంతము; 7. లవంగపుఁబట్ట. పుం. 1. రాజగృహవిశేషము; 2. ఆముదపుఁజెట్టు; 3. మాదీఫలఁజెట్టు.
రుచి. సం. వి. ఇ. స్త్రీ. 1. చేవి; 2. ఇచ్ఛ; 3. సూర్యకిరణము, 4. కాంతి
రుచించు. సం. అ. క్రి. ఇష్టమగు.
రుచిరము. సం. విణ. (అ. ఆ. అ.) ఒప్పిదమయినది.
రుచ్యము. సం. విణ. (అ. ఆ. అ.)———పై.—
రుజ. సం. వి. అ. స్త్రీ. 1. రోగము; 2. చెఱుపు.
రుజావు. హిం. వి. సాక్ష్యము, దృష్టాంతము.
రుటము. వై. విణ. 1. రూఢము; "ఈ వానిరుటంపుఁజెండోడలు వాని రువారపు సిబ్బెపుంబోడల్." శకాం. ౹౨, అ.—2. దృఢము. "క అటుగానసేవనియ్యెడఁ,గుటిలాఁకనిన్నునిత్తు గురువర్యునకుఁ, రుటముగనింతకుమిక్కిలి, ఘటితోపాయంబులేదుకలరాపైనన్" భలా. ౫, అ.
రుట్టు. సం. వి. ష్. స్త్రీ. కోపము కినుక.
రుతము. సం. వి. అ. న. రుతి, ధ్వని.
రుతి. సం. వి. ఇ. స్త్రీ.———పై.———
రుత్తి. దే. వి. నాశము (వానిరూపు రుత్తాయెనుపో.)
రుత్తు. దే. స. క్రి. కొట్టు.
రుదితము. సం. వి. అ. న. రోదనము, ఏడ్పు.
రుదురక్క. వై. వి. రుద్రాక్షము. "శే. జడలురుదురక్కపేరులుఁజాలుఁబూవి." అచ్చ. యు, కాం.
రుదురాక. వై. వి. రుదురక్కయొక్కరూపాంతరము. "రుదురాకకేడ్డసంది సూతసంహిత లిఖించి." ఆము. ౪, అ.
రుద్దు. దే. స. క్రి. తోము.
రుద్దుడు. దే. వి. తోమకము.
రుద్రజట. సం. వి. అ. స్త్రీ. రుద్రజెడకీ
రుద్రజెడ. వై. వి. రుద్రజటకీ.
రుద్రభూమి. సం. వి. ఇ. స్త్రీ. శ్మశానము, వలుకలమిట్ట.
రుద్రాక్షము. సం. వి. అ. న. రుద్రాక్షపుపూస. పుం. ఒకానొకచెట్టు.
రుద్రాక్షి. సం. వి. ఈ. స్త్రీ. నందిమల్లియ.
రుద్రాణి. సం. వి. ఈ. స్త్రీ. రుద్రునిభార్య, పార్వతి.
రుద్రుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, ముక్కంటి. (ఏకాదశరుద్రులు.—అజుఁడు, ఏకపాదుఁడు, అహిర్బుధ్న్యుఁడు, త్వష్టఁ రుద్రుఁడు, హరుఁడు, శంభుఁడు, త్ర్యంబకుఁడు, అపరాజితుఁడు, ఈశానుఁడు, త్రిభువనుఁడు.)
రుధిరము. సం. వి. అ. న. 1. నెత్తురు; 2. చెందిరము. పుం. డు. అంగారకుఁడు.
రుధిరోద్గారి. సం. వి. న్. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)
రుద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినది; 2. చుట్టఁబడినది.
రుబ్బు. దే. స. క్రి. నానవేసినబియ్యములోనగువానిని ఱోటిలోఁ బోసి రుబ్బుగుండుతో మెదుపు.
రుబ్బుగుండు. దే. వి. రుబ్బెడుగుండ్రాయి. (ఇట్లు రుబ్బుపాత్రము.)
రుబ్బుఱోలు. దే. వి. రుబ్బెడుజాతిఱోలు.
రుమ. సం. వి. అ. స్త్రీ. 1. ఉప్పరము, 2. సుగ్రీవునిపెండ్లాము.
రుమాలు. దే. వి. చేతిగుడ్డ, తలగుడ్డ. (చూ. రుమాలువు. "సీ. పాగగాదనుచలంపాకపాలుఁడుగట్టెఁజెంగావిసరిగంచుజిగిరుమాలు, మఱిరుమాలుపగావనిమత్స్యనేత, చెంపసిగఁగొంపుతాయెతు చేరుఁజేర్చె." పాంచా. ౧, అ.)
రురువు. సం. వి. ఉ. పుం 1. నల్లచాఱలదుప్పి; 2. ఒక రాక్షసుఁడు.
రువాణము. దే. వి. కాంతి. "౹౧, గీ. తెలిరువాణంపుబెదురుముత్తియపుపేరు." చంద్రా. ౨, అ.
రువారము. దే. వి. విలాసవిశేషము. "౹౹. ఇరుగడలబెడరిమడిగాని, తరళములైవెలికిబెళికి తళతళమనుచున్, బరఁగురువారపుఁజూపుల, హరిణాక్షీనృసింహావిభునిఁగాంచెనపుడు." కా. 3, అ.
రువ్వ. దే. వి. దమ్మిడి.

రువ్వము. వై. వి. తడవ, ఆవృత్తి*. "క. పదిరువ్వంబులుత్తిం బదిలుండైవినఁగవలయుభారతముజగ,దివ్వదిశగుణవానికన్నిటి,కొదవ ఫలములేర్పరింతు నోలిననీకుఁ." హరి. ఉ. ౧౦, అ.

రువ్వు. యు. దే. స. క్రి. సరిసైయు వి. విసిసైయుట, "ఉ.ఎవ్వ నికివలచెనోకాయీ, ఇవ్వియనిఅవ్వమీరునరళోక్తులలే, నవ్వులు ముడిచినపువ్వుల, రువ్వులుఁదనయందెసమధి రూఢములగుటఁ." పాండు. 3, అ.-వై. 1. వల్లె; "సీ. వనవర్ణసౌష్ఠవప్రకటనం బెంతయు వింపుమీఅంగరువ్వుచ్చియిచ్చి." కా. ౪, అ.- 2. తడవ*. "వినుముకెండవరువ్వనిని." హరి. ఉ. ౧౦, అ.

రుశతి. సం. విశే. (వి. ఈ. వి.) అశుభమైనది. (వాక్కు.)

రుష. సం. వి. ఈ. స్త్రీ. కోపము, కినుక.

రుసి. వై. వి. ఋషి. "సీ. శాపాన్నిఁగదుఁబరితాపంబునొందదు రుసిలోభనభయంబునోఁకఁగఁగాన." భీ. ౨, అ.

రుసుము. హిం. వి లంచము, లాభము.

రుహా. సం. వి. ఆ. స్త్రీ. 1. గణికి; 2. మహామంజిష్ఠ.

రూ.

రూక. వై. వి. 1. ధనము, 2. చిన్నమెత్తువెండిబంగారముల నాణెము*.

రూక్షము. సం. విశే. (అ. అ. అ.) 1. కఠినమైనది; 2. ప్రేమ లేనిది.

రూడి. వై. వి. రూఢి. "సీ. రూడినెన్నికగన్న నాఁడెంపుఁదెలఁగంటి చిగురాకుఁబోఁడులఁజెలులుదెచ్చి." అచ్చ. యుం, కాం.

రూఢము. సం. విశే. (అ. అ. అ.) 1 మొలకయెత్తినది; 2. ప్రసిద్ధి కెక్కినది; 3. నిశ్చయింపఁబడినది.

రూఢి. సం. వి. ఇ. స్త్రీ. 1. మొలకయెత్తుట; 2 ప్రసిద్ధి; 3. నిశ్చయము.

రూణించు. దే. స. క్రి. మల్లులు ఒకవిధముగా బంధించు.

రూణింపు. దే. వి. మల్లబంధవిశేషము. (చూ. ఆరగింపు.)

రూపకము. సం. వి. అ. న. 1. ఒక యర్థాలంకారము; (చూ. అలంకారము) 2. నాటకము; 3. రూపము; 4. తాళభేదము. (ఆఱక్షరములకాలముగలది.)

రూపగంధ. సం. వి. ఆ. స్త్రీ. మూరుకొండి.

రూపగు. దృ. అ. క్రి. (రూపు+అగు.) వర్ధిల్లు. "క. ఏమిట రూపగుఁబురుషుం, డేమెయిరూపుసెడు." భార. శాం. ౪, అ

రూపడఁగు. దృ. అ. క్రి. (రూపు+అడఁగు.) చచ్చు, నశించు "కాలుష్యరమొత్తంబులు రూపడంగ." భార. కర్ణ. ౨, అ. (ప్రే. రూపడఁచు. "రూపడంచెనాజానంధు" ఉ, హరి. ౨, అ.)

రూపము. సం. వి. అ. న. 1. ఆకారము; 2. శుక్లనీలాదివర్ణము, 3. సౌందర్యము; 4. అగ్నిగుణము; 5. చక్షురింద్రియగోచరము; 6. నాటకము; 7. రువ్వము; 8. స్వభావము.

రూపరి. దృ. విశే. (రూపు+అరి.) సౌందర్యవంతుఁడు, సౌందర్యవతి.

రూపఱు. దృ. అ. క్రి. (రూపు+అఱు.) 1. అంగహీనమగు, "ఎ, గీ. రెండుదొడలునువిఱిగిరథిత్రిదెలుదఁ, గూలిరూపఱి ధారాతలూళి బ్రుంగె." భార. శల్య. ౧, అ. – 2. నశించు, చచ్చు. "వైరులకఁరూపఱఁజేసినాహృదయరోగముమాన్పెఁడు." వి, పు. 2, అ.

రూపసి. వై. విశే. రూపరి. "క. నీతమ్ముగుల్లరూపసి." భార. ద్రో, ౪, అ.

రూపాజీవ. సం. వి. ఆ. స్త్రీ. వారస్త్రీ, వేశ్య.

రూపాయ. వై. వి. ఒక వెండినాణెము.

రూపించు. సం. స. క్రి. నిరూపించు.

రూపు. వై. వి. 1. ఆకృతి; 2. చక్కఁదనము, 3. విధము*. "వ కృష్ణయునయ్యశ్వత్థామంచినరూపుననందఅకుంగుడువంబెట్టి." భార. ఆది. 2, అ

రూపుమాపు. దృ. ప్రే రూపుమాయఁజేయు. (నాశముచేయుటకు.—"అప్పరిఘంబురూపుమాసి." భార. కర్ణ. ౧, అ.—చంపుటకు.—"తే. బంధుమిత్రయుతంబుగఁబారురూపు, మాపియేనిత్తు నీకుసామ్రాజ్యలక్ష్మి." భార కర్ణ. ౧, అ.)

రూపుమాయు. దృ. అ. క్రి. నశించు, చచ్చు. "కురుధరావరు సైన్యమురూపుమాయఁగఁ." భార. కర్ణ. ౨, అ (చూ. రూపుమాపు.)

రూపురూపున. వై. క్రి. సమ్ముఖమున (అ సంగతి రూపురూపున మాటాడఁగా తెలియును.)

రూపుసెడు. దృ అ. క్రి. (రూపు+చెడు.) నశించు. (చూ. రూపగు.)

రూప్యము. సం. వి అ. న. 1. బంగారువెండిలోనగువాని నాణెము; 2. రూపాయ, 3. వెండి. విశే. సుందరము.

రూలు. ఆం. వి. బ. సమముగుగీఁతలు.

రూలుకఱ్ఱ. మి. వి. గీఁతలుగీయుకఱ్ఱ.

రూషితము. సం. విశే (అ. ఆ. అ.) ధూళిమొదలగువానిచేఁ గప్పఁబడినది, గుంఠితము.

రె.

రె. దే. అవ్య. ప్రశంసార్థకశబ్దములకనుప్రయుక్తమగునది. (బళిరె, బాపురె మొ.)

రెంచె. దే వి. (జాదముఁందు) రెండు.

రెంట. దే వి. రెండగుట, ద్వైధము. విజ్ఞా. వ్య, కాం.

రెంటత్రాగుడుతిండి. దే. వి. సింహము. "క. కైదువువెలిగాఁ, దలద్రుంతుంజెండి రెంటత్రాగుడుతిండిఁ." పంచ. వేం. ౧, అ.

రెంటత్రాగుడుమెకము. దృ. వి. ఏనుఁగు, ద్విపము. "తే కొదమసింగముల్ రెంటత్రాగుడుమెకములు." రామా. ౫, అ.

రెంటము. దే. వి. మడుపు. "సీ. మృతమర్త్యరెంటానవిద్దఁజాలక నెత్తురంటిల్లుపెనుపొట్టమలుంజివాని." ఆము. ౬, అ.

రెంటెము. దే. వి. కొంటనేఁతవస్త్రము, గంటెము "సీ. పులితోలు రెంటెంబువెలివట్టుగెంటెంబుఁగటిమండలంబునగరిమఁదనర." రుక్మాం ౧, అ.

రెండు. దే. వి. భేదము. "చ. పతియెడరెండులేకకులభామలు తారతఁ డెట్టిఁడైనన, స్థతిఁజరియించుటొప్పు." రా. అ, కాం —న. ద్వయము. (దీనికి సంధివివర్ణవికారము. రెన్నాళ్లు, రెన్నెళ్లు.)

రెంబ. దే వి. రెమ్మయొక్కరూపాంతరము.

రెక్క. దే. వి. తెక్కయొక్క రూపాంతరము. "క. గ్రక్కునఁజని వ్రాలుదునో, రెక్కలు గట్టుకొనిదివిజరిపుమీఁదలపై." ప్రభా. ౪, ఆ.

రెక్కొను. దే. అ. క్రి. (రేకు+కొను.) 1. వర్ధిల్లు; 2. రేకు కొను. (ప్రే. రెక్కొలుపు.)

రెక్కోలు. దే. వి. రెక్కొనుట.

రెచ్చెల. దే. విగా. తేగడాలకూరి.

రెచ్చే. దే. అ. క్రి. విజృంభించు. "సీ. వచ్చియచ్చెరువుగా రెచ్చిపాతెడుగిబ్బపిండునొక్కక్షుడిఁజెండివైచు." నీలా. ఆ.

రెట్ట. దే. వి. 1. భుజము; 2. పక్షిమలము. "వ. తదీయశాఖాగతందైన కొక్కెరయతనిపై రెట్టవైచిన." భార. అర ౫, ఆ.

రెట్టి. దే. వి. 1. ద్విగుణము; 2 మణుఁగు, గుణము.

రెట్టించు. దే. స. క్రి. రెట్టిచేయు, ద్విగుణించు.

రెట్టు. దే. వి. మందుకట్ట.

రెడి. దే. వి. రెడ్డియొక్క రూపాంతరము.

రెడ్డి. దే వి. కాఁపువారిపట్టపుఁబేరు

రెడ్డగము. దే. వి. ముడుచుకొన్నయొకకాలితొడమీఁదమోఁకాలు మీఁదుగా మడుచుకొన్న మఱియొక కాలిపాదముమోపి ఆకాలిని మీఁపున అంగవస్త్రముతోనడ్డికట్టుకొని కూర్చుండుట.

రెడ్డిపాలపెంకలు. దవ్. వి. బ ధాన్యవిశేషము.

రెడ్డివారినానఁబ్రాలు. దే. వి. పటువర్ణికీ.

రెపరెప. దే. వి. 1. నిప్పుమంటమ్రోఁత, రటితము; 2. గాలి వీచుటయందగు ధ్వన్యనుకరణము. (గాలిరెపరెపవీచుచున్నది.)

రెపరెపమను. దే. అ. క్రి. (రెపరెప+అను.) ఆఁకలెత్తు.

రెప్ప. దే. వి. తెప్పయొక్క రూపాంతరము. "సీ. రేఖలైమీఁదటి రెప్పలయొప్పువన్నాగంబుకడపల్లబాగునెఱపు." కళా. ౭, ఆ.

రెప్పము. దే. విగా. పూర్ణము. "శా. ఆలోకించెదుశార్ఙ్గముక్తపటుబాణౌఘంబుచేనీమొనల్, సేలంగూలఁగపాలపాలికలలోనిండారు రక్తంబులన్, గ్రోలంగేలిఁ పిశాచజాలికలు గ్రైనకాముణిశ్రేణితోఁ, గ్రాలంబట్టినవెండికోరలగరిన్ గర్వంబురెప్పంబుగాన్." ఉ, హరి. ౪, ఆ.

రెబ్బ. దే. వి. రెమ్మయొక్క రూపాంతరము.

రెమ్మ. దే. వి. ఉపశాఖ.

రెమ్ము. దే స. క్రి. 1. ఒడిపితిగుచు; "రేలమ్మృతాంతులోకము రెమ్ముదమంచుఁదలంచి." విజ. ౧, ఆ. 2. ఒడియు. "కాక వెంద్రుకయొక్కటిరెమ్మికిసినన్ జిల్లునవెల్లఁబోదమురు." సా. ౧, ఆ.

రెయి. వై. వి. రేయియొక్క రూపాంతరము. "ఈరెయి." అధ్యా. సుం, కాం.

రెల్ల. దే. వి. 1. కణిశైకదేశము; 2. మెతుకు.

రే.

రే. వై. వి. రేయియొక్క రూపాంతరము. "క. రేనిద్రించుఁబ్రభాతం, బైనను మేల్కనిప్పటించు." భార. అను. ౧, ఆ. "క. పవలున్, రేలునునేమంబ పరిచరించుచునుండన్." భార. ఆది. ౨, ఆ.—దే. అవ్య. రే అనుదానియొక్క రూపాంతరము. (బళిరే, బాపురే మొ.)

రేఁగు. దే. అ. క్రి. 1. ఎగయు; "సీ. నవపతాకాలతాకావనమ్ము రక్ష, రాగమునిజాంగరాగంబురధచయూన, మత్స్రపైవాలములు రామభద్రనికట, ధూపధూమంబునైనట్టి దుమ్ము రేఁగి." రామా. ౭, ఆ. — 2. విజృంభించు; "క. రేఁగెడుదర్పముబాసట, గాఁగూల్చెను." హరి. ఉ. ౬, ఆ.—3. ఉద్రేకించు. "రేఁగిమధ్యపానంబొనరించి." భార. మా. ౧, ఆ.—వి. బదరికీ. "సీ. మహితకమలమధురమధురపాపాద్వదన, వరవకాశ్తమైన భ్రమరకాంత, గిత్తబుద్ధినకటరేఁగుఁబుఱ్ఱలరన, మానునెట్లుచేలపైలిగాక." భార. అర. ౬, ఆ.

రేఁగుడు. దే. వి. లింగపొట్లకీ.

రేఁచు. దే. ప్రే. రేఁగఁజేయు. "రేఁచినఁదనచూ పుదప్పు." భార. కాం, 3, ఆ.

రేఁటెము. దే. వి. రెంటెమునకు మొదటిరూపము. య. ౪, ఆ.

రేఁపు. దే. ప్రే. రేఁచుయొక్క రూపాంతరము.

రేక. యు. దే వి. తాటాకుమట్టతోకట్టినదొప్ప. వై. 1. గీఱ; "ఎ, గీ. రేకయైనగమైబింబమైకరంభి, తారుణచ్ఛాయఁబొల్పెనేణాంకమూర్తి." హన. ౪, ఆ.—2. జాబు; "క. కన్నెనగుమోము తోడం, బున్నమచందురునివాటిపోలువవచ్చున్, నెన్నుదుటితోడ మార్కొని, మున్నందఱుఁ జూడరేకమోపకయున్నన్." విజ. ౧, ఆ.—3. పక్క.

రేకంటు. దవ్. వి సూర్యుఁడు.

రేకచీరణము. దవ్. వి. రేఖలుతీర్చెడుచిన్నయులి.

రేకు. దే. వి. తేకుయొక్క రూపాంతరము. (పుష్పదళమునకు.—"సీ. రేకులన్నియువిచ్చిరే యిందఱిగినిండికరముప్పతెల్లదామరల కంటె." రా. అర, కాం. ౧, ఆ.)

రేకుమడఁచు. దే. స. క్రి. తేకుమడఁచుయొక్క రూపాంతరము. "అంతవానితంత్రేదురమందెదిర్చినను రేకుమడంతును." విజ. 3, ఆ

రేకెత్తు. దే. అ. క్రి (రేకు+ఎత్తు.) వర్ధిల్లు.

రేఖ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎడములేక మిక్కిలి చేరికయగు వృక్షాదులపఙ్క్తి; 2. పాణిపాద తలములయందలిగీఱ; 3. గీఱ.

రేగడ. దే. వి. (చూ.) రేగడి. (చూ. రేవడ.)

రేగడి. దే. వి. బంకమన్ను. (చూ. మన్ను. వై. రెండవయర్థము.)

రేగడిదూల. దే వి కచ్ఛురకీ.

రేచకము. సం వి. అ. పుం. 1. ఊపిరివిడుచుట; 2. ఏనుఁగు చెవివంటి పాదకంపకము.

రేచకి. సం వి ఈ. స్త్రీ. కరకకీ.

రేచని. సం. వి. ఈ. స్త్రీ. 1. తెల్లతెగడకీ; 2. దంతిచెట్టు.

రేచితము. సం. వి. అ. న. వంకరలేక వేగముగాఁబోయెడి యశ్వధారావిశేషము. చూ. ధార.

రేచీఁకటి. దవ్. వి. రాత్రికన్నుతెలియమి, నిశాంధ్యము.

రేణము. దే. వి. దూడపేఁడ. "వ. పెయ్యలరేణంబులు." హరి. పూ. ౫, ఆ.

రేణుక. సం. వి. అ. స్త్రీ. 1. గంధద్రవ్యవిశేషము; 2. జమదగ్ని పెండ్లాము. (దేశ్యమునందు రేణుకలు అనఁగా నూఁగుదోస యని ఒకానొక నిఘంటువునందు వ్రాయఁబడియున్నది.)

రేణువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. దుమ్ము. పుం. రేణుకీ.

రేతస్సు. సం. వి. స. న. 1. ఇంద్రియము; 2. పాదరసము (రూ. రేతము.)

రేదొర. దే. వి. చంద్రుఁడు, నిశాపతి. "కళానిరూఢినూహించఁగ వినిఁబోలఁగలఁడేయలరేదొర." ఉ, రా ౨, అ.

రేద్రిమ్మరి. దే.వి. (రే + త్రిమ్మరి) రాక్షసుఁడు, రాత్రించరుఁడు. "వనుంజయింపరేద్రిమ్మరిగుంపుతోడఁ సరుదెంచితి" ఉ, రా 3, అ.

రేద్రిమ్మరీఁడు. దే. వి (రేద్రిమ్మరి + ఈఁడు.) —— పై.——(సావర్థమున ఈఁడు)

రేనాఁడు. దే. వి. దేశవిశేషము.

రేను. దే. వి రేఁగు, బదరికీ.

రేపకడ. దే. వి. (రేపు + కడ.) ప్రాతఃకాలము, ప్రభాతము. "సీ. కాలోచితములగుకరణీయములుదీర్చి కమలనాభుఁడురేపకడ యకదలి." సం. "ప్రాతరుత్థాయ కృష్ణస్తు కృతవాన్ సర్వకు హ్నికమ్." భార. ఉద్యో. 3, అ (సంధియందు వర్ణవికారము.)

రేపాడి. దే. వి. (రేపు + ఆడి.)——పై ——"సీ. రేపాడి మణికర్ణి కావమోవేణిక మజ్జనంబాడునేమంబు మెఱయ." కాశీ. 2, అ. (రేపాడియనుచో అడియనునది అదివంటిదని యూహింపనగు నది. చూ. ఏఁడాది.)

రేపు. దే. వి. 1. ప్రాతఃకాలము; "రేయివచ్చెదనని రేపువచ్చు." భార. అర. 2, అ.—2. వెనుకటిదినము.

రేఫము. సం. వి. అ. పుం. రవర్ణము. విణ. అధమము.

రేయి. వై. వి. రే, రెయి, రాత్రి.

రేయు. పదే. అ. క్రి. విజృంభించు. "హేషితశబ్దమునవక్షముఁ రబూర్వఖురాగ్రమున వ్రేయరేపియదికందముపట్టివిదల్ప." జై. 2, అ.—స. క్రి. ఖండించు. "తదుగ్రశరంబులరేపిరేపి." రాఘ. ర, అ.

రేయెండ. దే. వి. (రే + ఎండ.) వెన్నెల "సీ. సమరవికాసంబుచెమటనొప్పఁగుండ హేతిదీధితులు రేయెండగాయు." భార. భీష్మ. ౧, అ.

రేఱేఁడు. దే. వి. చంద్రుఁడు, నిశాపతి. (చూ. తేటుమూఁడవ యర్థము.) ఇట్లు (రేరాయఁడు.)

రేవ. సం. వి. అ. స్త్రీ. 1. ఒకయేఱు, 2 నీలిచెట్టు.

రేవఁడు. దే. వి. (రేవు + అఁడు) చాకలవాఁడు. "ఇహపరంబుల కూరకదూరమైనయశ్రీచెడరెంటికిం జెడినరేవఁడనౌదునె." పాం. 3, అ.

రేవంతుఁడు. సం. వి. అ. పుం. అశ్వికుఁడు.

రేవగలు. దే. వి. (రే + పగలు) అహోరాత్రము

రేవడ. దే. వి. రేగడయొక్క రూపాంతరము. 'ఇచట నల్లరేవడ యదూరముపోయినఁ బాండుమృత్తికాకరములుగానము." పర. ౨, అ.

రేవడి. దే. వి. రేగడియొక్క రూపాంతరము.

రేవతి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒక నక్షత్రము; (చూ. నక్షత్రము.) 2. బలరామునిభార్య.

రేవతీరమణుఁడు. సం. వి అ. పుం. బలరాముఁడు

రేవలచిన్ని. దే. వి. ఓషధివిశేషము

రేవు. దే. వి 1. నదాదులయందుమనుష్యులుదిగుటకనువుగా నేర్పఱచినదారి, 2. సముద్రమునందు సరకులు ఎగుమతి దిగుమతిచేయుచోటు; "తే వసధినావంపుబయ్యెదవలయువశీక, రేవులనకానిహొరరానిరీతిసధిప, విశ్వరూపకుఁడయ్యుశ్రీవిభుఁడు, నుక్త, రూపములసేల్యుఁడగునారురుక్షులకు." కవిక. ౫, అ.— 3. కరవాకపట్టణము, "శా రేవుల్మాన్చు మతంగజంబును మణిశ్రీఖండముక్తాదియుక్, రావాణిజ్యము చెంచి." ఆము. ర, అ — 4. రేఁగుచెట్టు. "మోపులు రేవులుమోదుగులు." య ౨, అ.

రేవుబోయ. దే. వి. ఓడనడపువాఁడు. "ఉ అయ్యెడరేవుబోయలఁబ్రియంబుమెయిన్ బిలిపించిదేవికిన్, జయ్యననోడఁ బెట్టుమని." నిర్వ. ౯, అ.

రేవెలుఁగు. దే వి. చంద్రుఁడు. "మ తొలుదిదిమొనకాఁడు సిమ్ముమొనవాల్దూపుల్వడిన్ రాదగే, వెలుఁగున్ త్రచ్చు." అచ్చ. యు, కాం.

రేసు. వె. వి. చేలుకన. (చూ. పోనరము.) విణ చులుకనిది.

రేసుగుడ్డ. దే వి. చేతిగుడ్డ.

రై.

రై. సం. వి. ఐ పుం. ధనము, విశిముడి.

రైటరు. ఆం వి వ్రాయువాఁడు, ఒక యుద్యోగస్థుఁడు

రైతు. దే. వి పంటకాఁపు. (మొదటిరూపమురయితు.)

రైలు. ఆం. వి. ఇనుపపట్ట ఈ మాట సాధారణముగా పొగబండికి వాడెదరు

రొ.

రొ. దే. అవ్య. 1. సంబుద్ధియందు స్త్రీవాచకంబులకనుప్రయుక్తంబగునది; (ఉదా. అక్కరొ, ఇంతిరొ, రమణిరొ మొ.) 2. ప్రశంసార్థకమునందు తద్వాచకశబ్దంబుల కనుప్రయుక్తంబగునది. (చూ. అమ్మరొ.) (వ్యాకరణవేత్తలు ఇది సంబుద్ధియందు స్త్రీవాచకశబ్దములకే అనుప్రయుక్తమగునని వ్రాసియుండఁగా ప్రయోగములందును వాలాగే కనఁబడుచుండఁగా ఒకానొక అధునికకవి అన్నరొ, ఏనుంగురొ అని ప్రయోగించియున్నాఁడు. అది చింత్యము)

రొంజాడు. దే. వి. ప్రలాపము, రొండుడు.

రొండి. దే వి. నడుమునొక్క పార్శ్వభాగము.

రొండిప్రేటు. దే వి. మల్లబంధవిశేషము.

రొండు. దే. వి. శ్వాసరోగము, రొఁజ.

రొండుడు. దే. వి. రొంజాడు, ప్రలాపము.

రొంప దే. వి. 1. పీనసరోగము; 2. పడిసెము.

రొంపి. దే. వి. అడుసు, బురద, పంకము, వంకము.

రొంపిదొక్కు. దే. వి. నీళ్లుగట్టి అడుసుగాదున్నుట. (మఱియొకటి వెలిదుక్కి.)

రొంపిమాను. దే. వి. రొంపిదున్నినపిమ్మట మిట్టపల్లములు సరిపఱచుటకు ఉపయోగించెడుమాను.

రొక్కపుదొర. దే. వి. (రొక్కము+దొర.) కుబేరుడు, ధనాధిపుడు. "బుక్కలకొలముతో(డెకొక్కరొక్కపుదొర." అర్వ. బాల, కాం.

రొక్కము. వై. వి. 1. చేతివెల; (అ యుంగరము రొక్కమిచ్చి తెచ్చినావా అప్పుగా తెచ్చినావా?) 2. ధనము*; "సీ. కాలుచు రొక్కంబు(గలుములు వెల(గనుండు(, గడిదికోమటి రతనంపు గనులుగట." అర్వ. బాల, కాం. — 3. జమూహాము*. "క. పక్కిదొరకొలరుపునవలా, రొక్కము నందైననట్టిరూపవిగలదే." అర్వ. అర, కాం.

రొక్కారొక్కములు. వై. విం. బ. బహువిధములుగలవి, ఉచ్చావచము "రొక్కారొక్కముల్ దిట్టి." కాశీ. 3, అ.

రొక్కించు. వై. స. క్రి. రొక్కపఱచు. "ద్వి. భవద్గురుండు(, నస్తుగానీకునిచ్చలునరొక్కించి, బత్తెమిమ్మనినన్న(బలుకడొం దేవి." పారిజా. ౨, భా.

రొట్టియ. దే. వి. రొట్టె. కాశీ. ౭, అ.

రొట్టె. దే వి. భక్ష్యవిశేషము. (రొట్టెయొక్క రూపాంతరము.)

రొడ్డు. దే వి. రొండుయొక్క రూపాంతరము

రొడ్డుడు. దే. వి. రొండుడుయొక్క రూపాంతరము

రొద. వై. వి 1. ధ్వని, 2. కలకలధ్వని. "ఎ, గీ. అంతటను హల్లకల్లోలమయ్యెనపుడు, అరొదవిని" చంద్రా. 3, అ.

రొదాళము. వై వి. ధ్వని "లేదేటిగంటలసందిల్లురొదాళముల్ పరపమింటగా." చంద్రా. 3, అ.

రొదాళించు. వై. అ. క్రి. ధ్వనించు. పంచ. వేం. ౧, అ.

రొప్పు. దే. అ. క్రి. 1. కూయు; 2. (పులి) కూయు. (చూ. కాంద్రు, మంపిల్లు.)-స. క్రి. 1. కోపించు; "సీ. నెలనెప్పు కొనిరొప్పుపులినైన(బిడించి పదవైతు(జొచ్చినీపాదమాన." పాండు. ౪, అ.—2. తఱుము. "వారుల(బగ్గములుచేనందిరొప్పు(దొడంగె." భాగ. ౧౦, స్కం.

రొమ్ము. వై. వి. ఱొమ్ముయొక్క రూపాంతరము. "ద్వి. నీరొమ్ము కొనికాడ నేర్తునెచూడ, నీరాజ్యగతిచూడనేర్తు(గాకేను." రామ, కాం. (ఈ గ్రంథమునందు ప్రతీపవాక్యములనేకములుం డుటంజేసి లఘురేఫమునుటకు ఇతర ప్రయోగమును విచారింప వలెను.)

రొయి. దే. వి. రొయ్యయొక్క రూపాంతరము.

రొయ్య. దే. వి. మత్స్యవిశేషము.

రొయ్యి. దే. వి. కట్టెనిప్పుమీదినిగుఱు.

రొల్లు. దే. అ. క్రి. ప్రలాపించు.

రొల్లుడు. దే. వి. ప్రలాపము, రొండుడు, రొంజుడు.

రో.

రో. ఉభ. వై. వి. రోయియొక్క రూపాంతరము. (వేశ్యలిచ్చెడు పుల్కమునకు.)- "క. రోయిడియొల్లనిభుజగుడు,రోయిచిడువ వలయులంజెలొగొనిమరలక,రోయిడ(డల(చినవినుమడి, పాయక యిచ్చుటయతగిన పాడియరయ(గక." సం. "శుల్కంగృహీ త్వాపణ్యస్త్రీ నేచ్ఛంతిద్విగుణంతహేత్, అనిచ్ఛన్దత్తశుల్కో పిశుల్కహానిమవాప్నుయాత్." విజ్ఞా. ప్రా, కాం —కుడుకకు.— "క. ఇన్నాళ్లంతపెట్టక, యున్నదురొదక్కనసుచునాడంబడు నేడా, వన్నాళ్లదక్కసతనికి, నెన్నడుభోగ్యంబుదక్కడేర్చ ములక." సం. "ఆధిఃప్రణశ్యేద్ద్విగుణే ధనేయదిననోద్యతే, కాలేకాలకృతోనశ్యేత్ఫలభోగ్యోననశ్యతి." విజ్ఞా. వ్య. కాం. (చూ. వడిదియ.)—అవ్య. రో అనుదానియొక్క రూపాంతరము. (అక్కరో, చెలియరో, రమణిరో.) (చూ. రొ.)—సం. వి. ఐ. పుం. ధనము. (ఉదా. రోయివి.)

రో(కటిబండ. దే. వి. 1. ఒక పురుగు, కలపది; 2. పాన్ను లేనిచిన్నరో(కలి; 3. క్రోష్టుపుచ్ఛిక.

రో(కలి. వై. వి. దంచెడుసాధనము, ముసలము. "ఉ. కాంక సెదిర్చి సంగరముఖంబున హెచ్చినరాజవంశముల, గూలకటి వేళ్లతో(బెకిలికోత్రవధంబు నుజేసినట్టియా, వ్రేక(పు(గడుగాక ప్రజవే(చ(దలంచిపగోరుచుట్టుపై, రో(కటిపోటు చందముగరోసి జనుల్ననుఁజూచితిట్టరే." జై. ౧, అ. (బలరామునిరో(కలి సౌనందము.)

రో(జు. దే. అ. క్రి. నిట్టూర్చు, నిశ్వసించు. "ఉగ్రసన్నగము చాప్పునరో(జుచు." సం. "వినిశ్వసన్సర్ప ఇవోగ్రతేజాః." భార. అర. ౫, అ. వి. నిశ్వసము.

రో(జుడు. దే వి. రొంజుడు, ప్రలాపము.

రో(త. దే. వి. 1. పేవము, జుగుప్స, "ఉ. కూ(తురనీవుపట్టిచెడు(గూ(తలు(గ(తలునేర్చి౬పులక, మూతులునాక(గా నిధనమూలవిటా లినిజేరవైతివి, రో(తయనిన్ను నెల్లరునురోయ(గ నీకరివారునవ్వ నీ, కో(తివిటుండుకల్సు పెదకోడిగముల్ గనిమా(టివత్తురే." భల్లా. ౫, అ.—2. వి. తిట్టు.

రో(తగించే. దే. అ. క్రి. రో(తపడు.

రోక. దే. వి. మూల, కోణము.

రోకము. సం. వి. అ. న. 1. ఓడ; 2. చెట్టము; 3. కదలిక పుం. 1. వెలుగు, రొక్కపమ్మకము.

రోకు. దే. వి. వికాసము. "సీ. ప్రవిమలకుసుమకంపదలకుదూరమై రోకువాదినమహీరుహమురీతి." మార్క. ౧, అ.

రోగము. సం వి. అ. పుం. 1. వ్యాధి, తెవులు; 2. కుష్ఠామ ధము.

రోగహారి. సం. వి. న్. పుం. 1. జేమకీ; 2. యీడిదగుమ్మడికీ. విం. వైద్యుడు.

రోగి. సం. విం. (న్. ఈ. న్.) వ్యాధిగ్రస్తుడు, తెవులుగొంటు.

రోచన. సం వి. ఆ. స్త్రీ. 1. గోరోజనము, 2. ఉత్తమస్త్రీ, 3. ఎఱ్ఱగలువ. అ. పుం. ము. కొండబూరుగుకీ. విం. ప్రకాశిం చునది.

రోచని. సం. వి. ఈ. స్త్రీ. 1. తెల్లతెగడకీ; 2. కంపిల్లముకీ.

రోచమానము. సం. వి. అ. పుం. గుఱ్ఱపుమెడసుడి.

రోచిష్ణువు. సం విం. (ఉ.) ప్రకాశించువాడు.

రోచిస్సు. సం. వి. స్. న. సూర్యకిరణము, వెలుగు.

రోజు. హిం. వి. దినము.

రోటు. దే. వి. (చూ.) ఱు(చే.

రోటుపోవు. దే. అ. క్రి. (రోటు+పోవు.)ఱు(చేపోవు.ద్వి. రోటుపోయినచెయ్యిరొమ్ముకంటరము, వాటు(గాలును తోటివ ల నున్నదదుము." పారిజా. ౨, భా.

రోడ్డు. ఆం. వి. మార్గము, రస్తా.

రోదనము. సం. వి. అ. న. 1. ఏడ్పు; 2. కన్నీరు.

రోదని. సం. వి. స్త్రీ. తీఁటకపింఛ, కచ్ఛురకీ.

రోదసి. సం. వి. ఈ. స్త్రీ. 1. మన్ను; 2. మిన్ను; 3. మన్ను మిన్ను.

రోదస్సు. సం. వి. స్. న. ——పై.——

రోదించు. సం అ. క్రి. రోదనముచేయు, ఏడ్చు.

రోధస్సు. సం. వి స్ న. తీరము, దరి, గట్టు.

రోధించు. సం. స క్రి అడ్డగించు. (అనురోధించు, నిరోధించు, సంరోధించు అనియు.)

రోపణము. సం. వి. అ. న 1. మోపుట, 2. పైరుచేయుట.

రోపము సం. వి. అ పుం. 1. బాణము; 2. రోపణము.

రోమంథము. సం. వి. అ. పుం. పశువులచర్వితచర్వణము, నెమరు.

రోమము. సం. వి. న్. న. ముఖము శిరముతక్కఁదక్కిన దేహము నందుఁగల వెండ్రుక.

రోమవిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. రోమాంచము.

రోమశము. సం. వి. అ. పుం. 1. పంది; 2. గొఱ్ఱె. విశే. వెంట్రుకలు గలది.

రోమశి. సం. వి. ఈ. స్త్రీ. ములుదోసకీ.

రోమశుఁడు. సం. వి. అ పుం. శరీరమునందు ఎలుఁగుబంటివలె నిడువెండ్రుకలుగలవాఁడు.

రోమహర్షణము. సం. వి అ. న. రోమాంచము పుం. శాం ద్రకీ డు. ఒకసూతుఁడు.

రోమాంచము. సం. వి. అ. పుం. గగుర్పాటు.

రోమావళి. సం. వి. ఈ. స్త్రీ. నూఁగారు. (రోమరాజి అనియు.)

రోయి. పై. వి. 1. వేశ్యకిచ్చెడుశుల్కము*, (చూ. రో.) 2. వం దిము*, "క. దమయంతిరోయిగాఁజూ, దమునీతో నాడఁగడఁగెదను." భార. అర. ౨, అ.—3. కుదువ*; "క. రోయిగొనివడ్డికిచ్చిన, బాయక నెలనెలనటిభాగముగొనినఁ, న్యాయముగుఋణుగులఁగొనుట, న్యాయంబోడఁబడనిచోటనధికవడండి" సం. "అతిభాగో వృద్ధి ప్పాన్యథ్యాదిమాసికబంధకే." విజ్ఞా. వ్య, కాం.—4. ఎరవు, చేబ దులు*. (చూ. ప్రాయిఁడిమొదటియర్థము.)

రోయు. దే. అ. క్రి. రోఁతపడు. "క్రూరతకోర్చియింపుకయు రోయక." భార. భీష్మ. 3, అ. — స. క్రి. 1. వెదుకు; "ఉ జాయనుజాడవేమియనుజాయను వవిన్ధియించచేసెనో, రాయను నాడుగుండెబలురాయను నాత్మ పరాక్రమోన్నతుల్, రోయనుగాన నాంతరమురోయనుదుష్టతురంగచేష్టము, ఛాయనుజానకీతను జమా యలఁ గ్రుంకితొఱుక్కుమాయనుక." రామా. ౫, అ.—2. నిం దించు; (చూ. రోఁత.) 3. విడుచు. (ఇది వాడుకలోనిది.) ఒకా నొక అధునికకవి దీనిని వెదకు అనునర్థమునందు శకటరేఫముగా ప్రయోగించియున్నాఁడు. (అది యాదరణీయముకాదు.)

రోలంబము. సం. వి. అ. పుం. భృంగము, తుమ్మెద.

రోవెలఁది. దన్. వి. వారస్త్రీ, వేశ్య. (చూ. రో.)

రోషము. సం. వి. అ. పుం. కోపము, కినుక.

రోషించు. సం. అ. క్రి. రోషపడు, కినియు.

రోసము. పై, వి. రోషము, కినుక.

రోసించు. పై. అ. క్రి. రోషపడు, రోషించు. "క. అకమర. ప్రౌఢికిమది, రోసించి." విక్ర. ౪, అ.

రోసుబడి. దే. విశే. గ్రా. రోఁతగొట్టు. (ఏమి వీళ్ళ పట్టిరోసు బడిగా నున్నాళ్ళు)

రోహణము. సం. వి. అ. న. ఎక్కుట. పుం. ఒకకొండ.

రోహము. సం. వి. అ. పుం. 1. ఎక్కుట; 2. మొలక.

రోహి. సం. వి. ఇ. న్. పుం. 1. మఱ్ఱికీ; 2. ములుమోదుగుకీ; 3. రావికీ.

రోహిణము. సం. వి. అ. పుం. చాడిదముకీ.

రోహిణి. సం వి. ఈ. స్త్రీ. 1. ఒక నక్షత్రము; (చూ. నక్ష త్రము.) 2. అంగిటిముల్లు; 3. ఆవు, 4. తొమ్మిదేండ్లకన్యక, 5. బలరామునితల్లి; 6. కటుకరోహిణికీ; 7. తెల్లచంద్రకీ.

రోహితకము. సం. వి. అ. పుం. 1. ములుమోదుగుకీ; 2. కెంపు.

రోహితము. సం. వి. అ న. (చూ.) 1. కొరదు, 2. కుంకుమ పువ్వు; 3. నెత్తురు. పుం. 1 ఎఱుపు; 2. ఎఱ్ఱచేఁప, 3. కేసరి మృగము; 4. ములుమోదుగుకీ. విశే. ఎఱ్ఱనిది.

రోహితాశ్వుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని; 2. హరిశ్చం ద్రునికొడుకు.

రోహిషము. సం. వి అ. పుం. కొండగొఱ్ఱె.

రౌ.

రౌతు. పై. వి. గుఱ్ఱమునెక్కువాఁడు, పాది. (మొదటిరూపము రవుతు)

రౌద్రము. సం. వి. అ. పుం. 1. నవరసములలో నొకటి; (చూ. రసము) 2. ఎండ; 3. దినముయొక్క మొదటిభాగము. (చూ. దినము.) విశే. 1. భయంకరము; 2. తీక్ష్ణము.

రౌద్రి. సం వి. ఇ. పుం. ఒకసంవత్సరము. (చూ. సంవత్సరము.)

రౌను. ఆం. వి. ప్రయాణము.

రౌప్యము. సం. వి. అ. న. రూప్యముయొక్కరూపాంతరము.

రౌమకము సం. వి. అ. న. సంభరిదేశమున రుమయనెడు గని యందుఁబుట్టిన ఉప్పు.

రౌరవము. సం. వి. అ. పుం. నరకవిశేషము. విశే. భయంకరము.

రౌలు. దే అ. క్రి. రగులుయొక్కరూపాంతరము. (మొదటి రూపము రవులు.)

రౌలుకోలు. దే. వి. రౌలుకొనుట. (మొదటిరూపమురవులుకోలు.)

రౌలుచు. దే ప్రే. రగులుచుయొక్కరూపాంతరము. (మొదటి రూపము రవులుచు.)

రౌహిణేయము. సం. వి. అ. పుం. దినముయొక్క తొమ్మిదవ భాగము (చూ. దినము.) విశే. ఆవునకుఁబుట్టినది. (దూడ.)

రౌహిణేయుఁడు. సం. వి. అ. పుం. 1. బలరాముఁడు; 2. బుధుఁడు.

రౌహిషము. సం. వి. అ. న. కామంచికీ. పుం. కొండగొఱ్ఱె.

ఱ.

ఱ. ఒక యక్షరము.

ఱంకాట. ద్వ. వి. (ఱంకాడుట.) జారత్వము చేయుట. "శౌర్యంబు ఱంకాటసాహసంబు." కళా. శ్వ, కాం.

ఱంకాడు. ద్వ. అ. క్రి (ఱంకు+ఆడు) జారత్వముచేయు.

ఱంకు. వై. వి. జారత్వము. "సీ. జకలోక్కటజేదొల్లినమయంబు దమలోనఁజేసి క్రూరతయుఁ బ్రచ్ఛిమియుఱంకు, సైఁచక" భార. కాం. ౨, ఆ.

ఱంకుఁబోతు. ద్వ. వి. (ఱంకు+పోతు.) జారుఁడు, జారిణి.

ఱంకుటాలు. ద్వ వి (ఱంకు+ఆలు.) జారిణి.

ఱంకుతెవులు. ద్వ. వి. మేహరోగము.

ఱంకుమగఁడు. ద్వ వి. జారుఁడు. (చూ. గోలెము.)

ఱంకులరాట్నము. వై. వి. ఉత్సవకాలమునందు వేడుకకు బాలకులు ఎక్కి త్రిప్పించెడు చుట్టుతొట్లలేర్పఱచిన వలయాకారపు యంత్రవిశేషము.

ఱంకులాఁడి ద్వ వి. (ఱంకులు+ఆఁడి) జారిణి.

ఱంకువోవు. ద్వ. అ. క్రి. (ఱంకు+పోవు.) జారత్వముచేయు.

ఱంకె. దే. వి. 1. వృషభధ్వని, "ఉ. ఱంకెలుగర్జలైయడరఱాపుఁ దనంబుననెండుఁబరువ్వని, శృంగవిలోకనైద్యుతికృశానుశిఖల్దిశల్లఁగప్పఁగ" హరి. పూ. ౮, ఆ.–2. ధ్వని; "అనేకంబులు తూర్యములు దిశలు ఱంకెల్వేయఁజేయఁగ." రామా ౮, ఆ–3. కేక. "ఉ మాటిమాటికిఁ, ఱంకెలువేయుదుష్కవిగణంబుల నెల్లఁద్రుంకరించెదఁగ." రుక్మి. ౧, ఆ.

ఱంకెత. ద్వ. విశే. (ఱంకు+ఎత.) జారిణి. (చూ. బంకెత.)

ఱంతిల్లు. దే. అ. క్రి. కలకలధ్వనిచేయు. (రూ. ఱంతిలు.)

ఱంతు. దే. వి. కలకలధ్వని. "ఉ. ఱంతులుమీఁదుమిక్కిలిగఱాఁగ తనంబునదొమ్మిచేసి." భీ. ౪, ఆ "మ వినియాఱంతుదురంతశైలమథనావిర్భూతసింధూద్ధత, ధ్వనియోకాకమదపుబాదకప్రళయసంత్రాసంబులోకాళిదై, కొనకారించెనొయాయదునృప మహాకోలాహలోద్వృత్తికి, మనిమిత్తంబని భర్తలోకభరణో న్నేమంబు వాటింపఁగాఁగ." వసు. ౨, ఆ.

ఱంపకాఁడు. దే. వి. (ఱంపము+కాఁడు.) ఱంపముతో పలకలు లోసగువాని కోయువాఁడు.

ఱంపము. దే. వి. పలకలులోసగునవికోసెడు సాధనము, క్రకచము.

ఱంపిల్లు. దే. అ. క్రి. 1. వ్యాపించు; "క. అంతటఁగడలం దల్లఁగొ, ఱంపయొుకంతయును లేకఱంపిల్లనిరుల్." అచ్చ. సుం, కాం.–2. వర్ధిల్లు; "సీ. తెగినపోఁకుడుమూఁకమగిడివాబలు విద్దెంపునప్రతికిఱంపిల్లుచుండ." య. 3, ఆ.–3. విజృంభించు; 4. అతిశయించు (రూ. ఱంపిలు.–విజృంభించుటకు.–"చ. దశముగరుండుకోటలకుదందవిలించినమించుపైఁడిప్రాల్, గలకటికెక్కుముల్గనిపగల్మెఱుఁగుల్గలకుబ్బులంచుఱం, పిలిశగనాడ నన్నమిలిపిండుఁగనంగొని చిక్కఁగూటియ, ప్పలుఁగులు వంతపిల్లుఁగడుపుల్గడునిండఁగనాకుకోర్కులక." య. ౧,–. అతిశయించుటకు.–'ఱంపిలుసొంపు." య. ఆ.)

ఱంపు. దే. వి. 1. అల్లే; 2. కలకలము.

ఱంపె. దే. వి. 1. కూదిగవాఁడుతోలుకోసెడు సాధనవిశేషము, 2. తాటాకులుమట్టగించికోసెడుసాధనవిశేషము. (మొదటిరూపము ఱంపియ.)

ఱక్కు. దే స. క్రి. గీఱు. వి. గీఱ. "ఉ. చెక్కులఱక్కులుఁ మిగులఁజెల్వగుమోవినిబంటి నొక్కులుఁ." రాజ. ౨, ఆ.

ఱట్టు. దే. వి దూఱు, నింద "సీ. గతిమాలిబిగియారుఁ కాఁగిలిలేనియాఁడికూర్మికినేల ఱట్టువడితి." ఉ. హరి. ౫, ఆ.

ఱప్ప. దే. వి. చిన్నఱాయి. (చూ. పేటఁబెట్టు.)

ఱవఱవ. దే. వి. కోపవికారము. "క. తివిరికరవాలుసేకొని, ఱవఱవలెసఁగంగనత్తెఱవపైఁజనుచో." అచ్చ. సుం కాం.

ఱవిక. దే వి. కంచెల. "చ. ఱవికయుఁబట్టుపుట్టము చెఱంగుమఱుంగయియుండఁజేసి" నై. ౭, ఆ. "కలయఁగఁజెంద్రకాంతిఱవికంబలఁగుంకుమపూసి." విజ. ౨, ఆ. (ఆధునికులు కొందఱు దీనిని లఘురేఫముగఁ బ్రయోగించియున్నారు)

ఱవ్వ. దే వి. దూఱు, నింద. "క. ఇవ్విధమునఁ బ్రతిదినమున, నవ్వులఁదిరుగంపఁగొందఱతిదూషకులై, ఱవ్వలుసేయుచునోరుల, క్రొవ్వునఁబాపంబుఁగొందురు పరుషఁగ." భో. 3, ఆ.

ఱవ్వాడు. దే. స. క్రి. (ఱవ్వ+ఆడు.) నిందించు.

ఱా.

ఱా. దే. వి. ఱాయిశబ్దమునకు వృత్తియందు మీఁదివర్ణముతో పింపఁగా మిగిలినరూపము (ఱాపువ్వు మొ)

ఱాఁగ. వై. వి. జారిణి. "తే. పూనమీమయభోగంబుభూషణంబు, వెఱగనీవనియాఱాఁగయొునఁగరాఁగ." పా. ౨, ఆ.–విశే. 1. ఉద్ధతుఁడు*, "గోడదొల్పుడుఱాఁగ గుఱ్ఱంబు నెఱతోఁదు." అచ్చ. బాల, కాం.–2. ధూర్తుఁడు*. (చూ. ఱంతు.)

ఱాఁగతుంగ. ద్వ. వి. భద్రముస్తకము. (సంస్కృతమునందు భద్రముస్తపర్యాయమైనగుంద్రాశబ్దముయొక్క వ్యుత్పత్తిని విచారించి ఱాఁగతుంగ అని చెప్పుట యుక్తమనితోఁచుచున్నది ఈపదము ఒక నిఘంటువునందు వ్రాయఁబడి యున్నది. భద్రముస్తకమునకు తెనుఁగున నాగముస్తెయని వాడుచున్నారుగాని దాని వ్యుత్పత్తిని విచారింప సంస్కృతపర్యాయముల అర్థమునను సరించినదిగా కనఁబడలేదు.)

ఱాచు. దే. స. క్రి 1. రాపుడుచేయు; "ద్వి. పచినఁగరు భక్తి నెల్లలోకముల, ఱాచినకొడుకనాఱడిఁజంపుకొంటి." రా. అ, కాం.–2 రుద్దు.

ఱాతిగుండె. దే వి. (ఱాయి+గుండె.) కఠినహృదయము.

ఱాతినార. దే. వి. (ఱాయి+నార.) ఓషధివిశేషము.

ఱాతిపాఁచి. ద్వ వి. (ఱాయి+పాఁచి) ఔషధవిశేషము.

ఱాతియులి. ద్వ వి. (ఱాయి+ఉలి.) కాసెయులి.

ఱాతివాలు. ద్వ. వి. (ఱాయి+వాలు.) వజ్రాయుధము. "కే. నెఱురునఁదోఁగిలవరం ప్రసేలఁ ద్రెళ్లి, సోఁకుదొరయుప్పెగట్టులఱాడు ఱాతి, వాలుచేఁబడ్డదేఁకుఱువాఁగుగముల, తోదొరయుమేటిసుబ్బలి దొరదొరయుచు." అచ్చ. యు, కాం.

ఱాపు. దే. వి. రాయిడి. (చూ. ఱంకెమొదటియర్థము.)

ఱాపువ్వు. ద్వ. వి. (ఱాయి+పువ్వు.) అశ్మపుష్పము. (మొదటిరూపము ఱాతిపూవు)

ఱాయి. దే. వి. శిల. "క. నాయుల్లమురయనినుమో, ఱాయో కాక్లుఱురూపఱకఱినవోర్చెఁగ." భార. భీష్మ. 3, అ.

ఱి.

ఱింగు. దే. వి. ఱెక్కలగాలిచప్పుడు. "ఉ. ఱింగను మ్రోఁత మ్రోఁగుచును ఱెక్కలపాములవోలెఁ గ్రాలిచే, సింగిణివింటవెల్లి గొనుచిత్రశరంబులనూఁకుచోఁచి." పా. ౫, అ.

ఱికము. దే. అవ. భావమునందువచ్చెడు ఒకానొక ప్రత్యయము. "క. తెఱవకుఁగుచమండలమును, మఱిపిఱుఁదును ఘనము చేసి మధ్యము సన్నఁజేసి, దఱికము నగనియదానం, దఱుదూఱుట మానెఁ ఱాలు దాల్చుటవలనన్." భో. 3, అ.

ఱిక్క. దే. వి. పశువులఁదోలునప్పటిధ్వని. "ద్వి. కఱ్ఱలఁబిల్చుచు ఱిక్కపెట్టుచును, నెక్కొనవోరగాలనిల్చుచుఁ బనుచు." భాగ. 3, స్కం.

ఱిక్కించు. దే. స. క్రి. నిక్కించు. "సీ. ఱిక్కించుకొనియున్న ఱెక్క మొత్తముతోడి యొడలుజాడించి నెవ్వడిఁబెదుర్చు." నై. ౨, అ.

ఱిచ్చ. దే. వి. నిశ్చేష్టత (చూ. ఱేఁడు.)

ఱిచ్చవడు. ద్వి. అ. క్రి. (ఱిచ్చ+పడు.) చేష్టలుదక్కు. "క. ఱిచ్చవడియుభయబలములు, నచ్చెరువొగఁ జిత్రరూపులట్లుండ." భార. భీష్మ. ౧, అ. "ఉ. చూపఱులెల్, ఱిచ్చవడన్ వడింబఱచె ఱెప్పలువైచినయంతమాత్రలో, నెచ్చటికేగెనోయనఁగ." పర. 3, అ. "క. కవిసిబలముఁజెందండాం, దవయోధులునివ్వఱించుట కుఁజాలకఱి, చ్చవడినఁగనిపెల్లుగఁగా, రవసైన్యములదరెనుద్ధురస్ఫురణమెయిన్." భార. భీష్మ. ౨, అ.

ఱిచ్చవాటు. ద్వి. వి. ఱిచ్చవడుట. "చ. అనవిని ఱిచ్చవాటు సకలాంగములం గడలేని దైన్యమూ, నవమునమున్ను వేగమును సంబునఁ గ్రమ్మఁగ." వాన. 3, అ.

ఱిప్పు. దే. వి. ఱివ్వుయొక్క రూపాంతరము. "క. అప్పుడమికాన్పనెత్తుక, ఱిప్పనఁజదలునకునెగసి తేపినకడఁకన్, గుప్పనఁజనఁ దఱితొడయఁడు, తప్పకయొక కోల వానితలఁదెగనేసెన్." అచ్చ. అర. కాం.

ఱిమ్ము. దే. స. క్రి. చిమ్ముఁ గ్రోవిలో జలాదికముఁ జిమ్ము.

ఱివ్వు. దే. వి. ఎగయుటయందగు ధ్వన్యనుకరణము. "సీ. బడివాయ కిలసగ ప్రకటితోఱివ్వున నెగసిపట్లయితోఁచుముగుపలార." వసు. ౪, అ.

ఱు.

ఱు. దే. అవ. ఒకానొక బహువచన ప్రత్యయము. (ఉదా. విలుకాఱు, వేఁటకాఱు మొ.)

ఱుప్పు. దే. స. క్రి. ఱువ్వుయొక్క రూపాంతరము, భాస. ౨, అ.

ఱువ్వు. దే. స. క్రి. విసరివైచు. "సీ. డిండిమంబున కుబ్బిగండాళ్ళదానమేఱులుగఁ దద్వ్వహలాలఱువ్వుఱువ్వు." అను. ౨, అ.—వి. 1. ఱెక్కలగాలిచప్పుడు; "ఉ. ఱువ్వనుమ్రోఁతతో, నెదురెఱుంగనిరేఁకఁబరాక్రమించుచో." భో. 3, అ.—2. కాలుటయందగు ధ్వన్యనుకరణము. "క. ఈలీలను మిత్రామఁ, డాలిగొనఁగనెత్తురోడల సంతటఁగాలన్, దూలు చుపోలుచుఁ ద్రాలుచు, తోలుమబారి పఱచును ఱువ్వనఁగూలెన్." రా. అర. కాం. ౨, అ.

ఱువ్వఁబులుఁగు. దే. వి. పక్షివిశేషము, ఖంజరీటము

ఱూ.

ఱూవు. దే. స. క్రి. ఱువ్వునకు మొదటిరూపము "సీ. ధనలేదు, నిలురోరి పాతకులారని దీవ యుధంబులు ఱూవువారు." అను. ౬, అ.

ఱె.

ఱెక్క. దే. వి. పక్షము. "ఉ. ఱెక్కలు చించి కంఠమున తేకులు వాపి శిరంబు ద్రచ్చి." భార. భీష్మ. ౨, అ.

ఱెక్కచెఱపు. దే. వి. కొన్నిమూఁటలుగలతెర. (చూ. చాఱదోఁపు.)

ఱెక్కపాయలు. దే. వి. బ. ధాన్యవిశేషము

ఱెప్ప. దే. వి. కనుఱెప్ప. "ఉ. కంటికిన్, ఱెప్పయుఁబోలె మాటయినెఱిం బనులారసి యొజ్జబాడ్పడన్, దెప్పుచు." భార. ఉద్యో. ౪, అ.

ఱెప్పపాటు. ద్వి. వి. నిమిషము.

ఱెల్లు. దే. వి. తృణవిశేషము, శరము.

ఱెల్లుచూలి. దే. వి. కుమారస్వామి, శరజన్ముఁడు.

ఱెల్లుదీవి. ద్వి. వి. కుశద్వీపము.

ఱే.

ఱేఁచే. దే. వి. కుక్కవిశేషము. (ఱేఁచుకుక్క.)

ఱేఁడు. దే. వి. 1. దొర; "క. ఱేనికి సంతసముచేసి ఱేసిరి కడఁకన్." య. ౨, అ.—2. మగఁడు. "క. ఱేనియమరణమునఁదన, మేనువిడిచినట్టికాంత మేలిపదవికిం, దానునతండును సరిగియు, నూనస్థిరసుఖములందుచుండుటవిందు.." భార. శాం. 3, అ.

ఱేకు. దే. వి. 1. పుష్పదళము; "సీ. కలరికాభరము పైఁ గన్నె గెదఁగిపువ్వు ఱేకుతోఁగూడరే తేనెఁబోడివి." నై. ౬, అ.—2. తగడు; 3. ఈఁక; (చూ. ఱెక్క.) 4. అంచుకములులేని వస్త్రము; 5. దుప్పటిలో సగము.

ఱేకుమడఁచు. దే. స. క్రి. అణఁగఁద్రొక్కు. పాంచా. 3, అ. (చూ. లంగగొను.)

ఱేపు. దే. వి. 1. ప్రాతఃకాలము; "ఉ. ఱేపులుభీకులింగము గుఱించి జపంబొనరించి నిచ్చలున్." భీ. ౨, అ.—2. మరుసటిదినము. (ఈ పదమునకు రాజమహేంద్రమునందు కడచిన దినము అర్థముగా వాడుచున్నారఁట.) (రేపుయొక్క రూపాంతరము)

ఱేయు. దే. అ. క్రి. 1. అతిశయించు; (చూ. ఱిప్పు.) 2. విజృంభించు. (చూ. ఱేఁడు మొదటియర్థము.)

ఱేల. దే. వి. ఆరగ్వధముకే. "పంచచామరము. చాలుఁజాలు నెంతకైనఁజాలునున్న గన్నెరుల్, ఱేలపూలకేలఁగోలఱేయ." య. ౪, అ.

ఱై.

ఱైక. దే. వి. అవిక. "కలఁగినకొప్పుతోఁజిటిలుగందముతో విడివడ్డ ఱైకతో." శృం. ౪, అ. (మొదటిరూపము అయిక.) (చూ. అవిక.)

ఱొ.

ఱొచ్చు. దే. వి. 1. తిరస్కారము; "వ. రఘువరులనచ్చరి తోచ్చయంబుల నుద్ధరించుచుఁ దొచ్చెంబులఱొచ్చుసేయుచు." రామా. ౫, ఆ.—2. ఖరద; 3 అపవాదము, "ఆ. ఇట్టులగుట యెఱిఁగి యెఱిఁగియేనియును నె, ఱుంగకేనిబలిమిఱొచ్చుగడిగి, చేయుపరిభవంబు సిద్ధింపకుండుట, కొలఁదిఁబోకదుఃఖములును గలుగు." భార. అశ్వ. ౨, ఆ.—4. నందడి. "ఱొచ్చొరవ కిటులాంగ ఱొచ్చెమేను." ఆము. ౫, ఆ.

ఱొడ్డ. దే. విశే. ఎడమ. (ఱొడ్డచేయి.)

ఱొడ్డు. దే. విశే. అధికము. (ఱొడ్డుపులుసు.)

ఱొమ్ము. వై. వి. వక్షము. "శే. ఱొమ్మునఱిచేసియేయ మెఱుంగు లెల్ల, కదలనింపుచునదినని గాఁడుటయును." అచ్చ. కిష్కి౦, గా౦.

ఱో.

ఱోలు. దే. అ. క్రి. బాధచేసటచు, విలపించు. "ఉ. నమ యించెను గ్రుక్కై, ఱోలఁగరోఁజఁగాఁబలుమఱుంబొరలంబెకి లాలగ్రక్కున, వ్రాలుమగండువాణ్పరిభవంబుదలంచుచు కొర్వ నుర్వుగ్రై" భార. సౌ. ౧, ఆ. (ఒకానొకఁడు ఈ యర్థము నందుదీనిలఘురేఫముగాఁ బ్రయోగించినాఁడు. అది సాధువుకాదు.) వి. దంచుటకుఱ్ఱుటలోనగు వానికి ఉపయోగించెడుసాధనము., ఉలూఖలము.

ఱోలుమ్రాను. దే. వి. ఉత్తరాసిరిగడు ఉరక.

ల.

ల. ఒక యక్షరము. దే. అవ్య. 1. ద్వితీయా బహువచనమునందు వచ్చెడు ప్రత్యయము; (ఉదా. రాములను, వనితలను, వన ములను మొ.)-2. తృతీయాదిబహువచనము పరమగుచుండఁగా వచ్చెడు ఆగమము. (ఉదా. రాములచేతను, వనితలకొఱకు, వనములకును మొ.)

లంక. ఉభ. దే. వి. 1. దీవి; "సీ. సెలయేటియునుకలంకలవరా పాంబులుమొత్తంబులై త్రవిష్యముస్సెలెత." స్వా. ౨, ఆ.—2. కలవాకిటిప్రక్కగడి. సం. అ. స్త్రీ. 1. రావణునిపట్టణము, 2. ఒకానొకరాక్షసి; 3. అంకుటాలు; 4. కలాయము.

లంకణము. వై. వి. జ్వరాదులచేతనుండెడి యుపవాసము.

లంకించు. వై. అ. క్రి. తగులు*. "క. లంకించియరుంధతిపతి, మంకణునకుఁజెప్పె." భీ, 3, ఆ.—స. క్రి. 1. పెనవేయు*; (చూ. లంకెయనూడవయర్థము.) 2. అవమానించు*. "క. జననియనకయుల్లంఘయు, ననులంకించితి." పారి. పూ. ౧, ఆ.

లంకిణి. అన్య. వి. ఒకవిధమైన బట్ట.

లంకియ. వై. వి. 1. సంగము*; 2. గసులుపాటు*, (చూ. లంకె.) 3. పెన*. "సీ. శిక్షింపవలయునట్టి, నుజ్జాకొఱలజట్టి గొనిబ్రతిలంకించి యుండలంకియకొనగండుమీఱి, పాటెనక్కడి యలిపడియున్నదనువలొట్టెముంగునై" భార. శాం. ౪, ఆ.

లంకె. వై. వి. లంకియయొక్కరూపాంతరము. (సంగమునకు.—"ఉ. ఇంకొకయేఁడుపోయినపరేశ్వరయాతలిరేయినీవునా, లంకెకు వచ్చియార్తజాలలక్ష్మివంతుఁజఁగాంచెదు." భాగ. ౯, స్కం.—తగులుపాటునకు.—"చాల్పుకమునింకలంకెగాఁజనదు." వై. ౭, ఆ.—పెనకు.—"శే. శ్రీపుకాపోవఁబట్టిలంకియకుఁదార్చి." పాండు. ౫, ఆ.)

లంకెపలుపు. దృ. వి. లంకెవేసెడుపలుపు. "బల్లిదపులంకె పలుపులు." నీలా. ౨, ఆ.

లంకెపాటు. వై. వి. తగులుపాటు, తగులము. "సీ. తనపాద ములకును దమతలలకులంకెపాటలవిదుర్గాధిపతులవల్ల." సా. ౧, ఆ. "సీ. అలకపాదంబులలంకెపాటైయుండిరాఁజనునేనూపురం బులార." రామా. ౫, ఆ.

లంకెపీఁట. వై. వి. పెనవేసెడి మ్రానిపలక.

లంకెపెట్టు. దృ. స. క్రి. (లంకె+పెట్టు.) 1. తగుల్పులుపఱుచు, "ఎ, గీ. విష్ణుభక్తులందువిష్ణువందుఁగన, లంకమెడలమనములంకె వెట్టి, విహితరాజ్యవృత్తిఁబవనివాఁడునై, యతఁడురావతపసి యనఁగనొప్పె." భాగ. ౯, స్కం.—2. పెనవేయు "శే. వరస తమువంటియొకకొమ్ముపందిమీఁద, నుఱికియొకజాగిలము చెవియు డిసిపట్టి, యదియుఁదనబాయఁదిరుగఁదానట్లతిరిగె, లంకెవెట్టిన కైవడికంకరేక." పు. ౨, ఆ.

లంకోయిక. సం. వి. అ. స్త్రీ. పిక్క-కీ. (చూ. లంకాపిక.)

లంగ. వై. వి. లంఘనము. (చూ. లంగగొను.)

లంగగొను. దృ. స. క్రి. (లంగ+గొను.) లంఘించు, దాఁటు. "ఉ. నురుకుదుగుబృచన్నుఁగవ గోర్పిరులాడురుఋట్టచెండ్ల బోఁ, గరకుల నొక్కలంగగొనుఁ గైరవపుంబలుకంగడంబులన్, దర లకయుత్తివట్టు జితకొకపుఁజప్పలనొత్తియాడుఁ దా, మరవిరిమొగ్గ గుత్తిఁ బలుమాఱునుతేకు మడంచునెంతయున్." చంద్రా. ౨, ఆ.

లంగము. సం. వి. అ. పుం. సంగము. డు. విటుఁడు.

లంగరు. వై. వి. ఓడలునిలుచుటకై అడుగునదిగవేసెడునాగేలువంటి యినుపసాధనము*, జీను.

లంగోటి. హిం. వి. గోచి.

లంఘ. సం. వి. అ. స్త్రీ. దాఁటు; లంగ.

లంఘనము. సం. వి. అ. న. 1. దాఁటు; 2. దూఁకుడు; 3. గుఱ్ఱపుదూఁకుడు; 4. లంకణము.

లంఘించు. సం. అ. క్రి. దూఁకు. స. క్రి. దాఁటు. (పరిలం ఘించు, పరివిలంఘించు, విలంఘించు అనియు.)

లంచము. సం. వి. అ. పుం. లంచెము, ఉత్కోచము.

లంచెగొండి. దృ. విశే. (లంచెము+గొండి.) లంచెముతీయు వాఁడు.

లంచెము. వై. వి. తనపని చక్కఁబెట్టుకొనుటకై యొకనికి రహస్య ముగానిచ్చు ధనము.

లంజ. సం. వి. అ. స్త్రీ. వేశ్య.

లంజిక. సం. వి. అ. స్త్రీ.——వై——

లంజియ. వై వి. లంజె*. "క. మునినాథయేనునిరతము, వనిమీఁద వతికొలువులంజియను." వి, పు. ౨, ఆ.

లంజె. వై. వి. వేశ్య*. (లంజియయొక్కరూపాంతరము.)

లంజెకాఁడు. దృ. వి. విటకాఁడు, విటుఁడు.

లంజెత. దృ. వి. లంజియ, వేశ్య. 'ద్వి. అంకెగాయులంపొమ్ము లంజెతలంది" ద్విపా. (స్వార్థమున తప్రత్యయము.)

లంజెదేడిస. దృ వి. మన్మథవిశేషము.

లంజెతికము. దృ. వి. వేశ్యాసంభోగము. ద్విపా. ౫, ఆ.

లంజెసవరము. వై. వి. గొంతెమగోరు, ప్రసారణి*.

లండి. దే. విశే. కుత్సితురాలు, కుత్సితుఁడు. "లండీఁడేకడెంబు." హంస. ౫, ఆ.

లండు. దే. విశే.——వై.——(చూ. కుఱుఁడు మొదటి యర్థము.)

లండుఁబోతు. దే. విశే. (లండు+పోతు.)——వై—— పారిభా. ద్వి. ౨, భా. (పాపోర్థమున పోతు)

లంద. దే. విశే. పొట్టవాఁడు, తుందిలుఁడు.

లంపట. దే. వి. 1. శ్రమము; (చూ. లంపటపడు)—2. ఆపద (చూ. లంపటము.—ఆపదకు.—"క. లంపటము నివారింపను, సంపదకృపనేయ జయము సంపాదింపన్, జంపెడివారిపధింపరు, సొంపారంగనీకచెల్లుసోమార్ధధరా." భాగ. ౮, స్కం.)

లంపటపడు. దృ. అ. క్రి. (లంపట+పడు.) శ్రమపడు. "క మునుపాకనికినుండఁగఁజా, లనియచ్చోవిరుశ్రరోదిఁగి లంపట పడుటే, మునిచెప్పనైనవాయసఁ, గనిచోటిచ్చిరిక్మపాధికతనమ్ము నులుకా." పర, ఆ.

లంపటుఁడు. సం. విశే (అ. ఆ. అ.) అత్యాసక్తిగలవాఁడు.

లంపతొ. దే. వి దాసీపుత్రుఁడు. (లంపతొవాఁడు అనియు.)

లంపాకము. సం. వి. అ. పుం. ఒకదేశము. విశే. ఆనగలది.

లంప్ర. దే. వి. దొంగమేఁత. "వ. గఱికజొంపంబులగుంపుల కుఱికిలంపులుమేయుచు." భాగ. ౧౦, స్కం. పూ.

లంపులమారి. దే. విశే దొంగమేఁతమేయునది. "లంపులమారి దానవినులాఁచుక మూదిగవాఁడుగోయ." హంస. ౫, ఆ.

లంబనము. సం. వి. అ. న. 1. వ్రేలుడు; 2. మెడనువ్రేలాడుహారము లోనగునది.

లంబమానము. సం. వి అ. న. మెడనువ్రేలాడుహారము లోనగునది. విశే. వ్రేలాడునది.

లంబము. సం. వి. అ. పుం. వ్రేలుడు. విశే. దీర్ఘము.

లంబాడి. హిం. వి. ఒకజాతిజనము.

లంబి. దే. వి కుటుంబము.

లంబిక. సం. వి. అ. స్త్రీ. కొండనాలుక.

లంబితము. సం. విశే. (అ. ఆ. అ.) వ్రేలుడు.

లంబీ. దే. వి. లంభియొక్క-రూపాంతరము.

వగరము. దే. వి. వగరుయొక్క రూపాంతరము "వ. పలుకనిమా ముఁదొట్రుపడు పాదములున్ వగరంపుటూర్పులున్, వలవలనైన దంతములు వంగినమేను వడంకు మస్తమున్, నిలువఁగరాని యుక్కడయు నెమ్మెయి దక్కఁగ డప్పి పెంపుఁ జే, వెలుఁగునఁ జూచు చూపునయి వృద్ధమహీసురుఁ డమ్మహీశ్వరున్. వ. కాంచి." విక్ర. ౨, ఆ.

వగరు. దే. వి. శ్వాసరోగము, ఉబ్బసము. (చూ. తలకొనుడించు)

వగరుచు. దే. అ. క్రి. నిట్టూర్చు (రూ. వగర్చు "వెంజియు నతఁడు వగర్చుచు నున్నఁ జూచి." (చూ. ముందుభాగము.) రా. యా, కాం)

వగరుపు. దే. వి. శ్వాసరోగము. (రూ. వగర్పు.)

వగలాఁడి. దే. విశే. (వగలు+ఆఁడి.) (చూ.) వగకత్తె. "ఏవగఁద్రోసి నన్విడువదీవగలాడి బలారె" శకాం. 3, ఆ.

వగలాఁడు. దే. విశే. (వగలు+ఆఁడు.) వగకాఁడు

వగ్గు. యు. వక్కుయొక్క రూపాంతరము. (బక్కకు.—"వగ్గుతపసి." "ముసలివగ్గు.")

వగ్రహము. సం. వి. అ. పుం. కలహ, అవగ్రహము

వగైరా. హిం. వి. మొదలయినవి.

వచ సం. వి. అ. స్త్రీ. 1. వస; 2. గోరువంక. అ. పుం. ము. చిలుక.

వచనము. సం. వి. అ. న. మాట, వదరు.

వచస్సు. సం వి. స్. న.——సై.——

వచించు. సం. స. క్రి. మాటాడు, భాషించు.

వచ్చ. యు. దే. వి. చెట్టుకుఁబట్టి బొత్తిగా నాశముచేసెడి యొక దినుసుపీడ. సై. ఇచ్ఛ.

వచ్చు. దే. అ. క్రి. 1. దూరమునుండి సమీపమునకునడచు; 2. కూడు. "తే. కురుపాండవులకు నేమియిచ్చితేని, సద్దుపడ నెవ్వరికి వచ్చునది పచెపుము" భార. ఉద్యో. 3, ఆ.

వచ్చుబడి. దే. వి ధనాగమము, ఆయతి

వచ్చురాములు. దే. వి బ. (వచ్చుట+రామి.) రాకయుఁ రామియు "తే. నాఁడు నాఁడు నాడునదివ్రవందనుండు, ధాతమూటల చందంబుఁ దలఁచివారి, నసకడకు వచ్చురాములు దలఁచితలఁచి, ముచ్చటలయేటితరఁగలకు నీఁగి మునిఁగి." (వారి అని ప్రతియందున్నది.) పాండు. ౪, ఆ.

వజీరు. హిం. వి. మంత్రి.

వజీరుఁడు దే వి జోదు, శూరుఁడు (చూ. లివ.) (బహువచనరూపాంతరము వజీర్లు. "సీ. త్రేటాయితునియలు త్రేయమేలైన వజీర్లు వచ్చి సలాముచేసినిలువ." పా. ౧, ఆ.)

వజ్జిరము. దే. వి. సముద్రపుమత్స్యవిశేషము (ఒకానొక నిఘంటువునందు దీనికి వజ్రమని అర్థము వ్రాయఁబడియున్నది)

వజ్జీరుఁడు దే. వి. వజీరుఁడుయొక్క రూపాంతరము. "ఎ, గీ. మిసిమిబంగారు మేడలమీఁదియెడల, నిడినముత్యాలుఁ జొక్కలుఁదడఁబడంగఁ, దెలియకల్లరు వెఱఁగంద సవరునెపుడు, మేలు వజ్జీర్లగమికొండ గోలకొండ." యు. ౧, ఆ.

వజ్రకీటము. సం వి. అ. పుం. పాలగ్రామములోపలనుండి తొలిచెడుపురుగు.

వజ్రగారె. మి. గ్రా. వి. (వజ్రము+గారె.) వజ్రములు నాటి చేసినగారె.

వజ్రతుండుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు.

వజ్రద్రువు. సం. వి ఉ. పుం. ఆకుజెముడు చెట్టు.

వజ్రనిష్పేషము. సం వి. అ. పుం. వజ్రనిర్ఘోషము.

వజ్రపుష్పము. సం. వి. అ న. నువ్వుపువ్వు.

వజ్రము. సం. వి. అ. పుం, న. 1. రవ; 2. కులిశము; 3. ఒక గ్రహయోగము; (చూ. యోగము.) 4. కన్నులసతికించు బంక, సరేసు.

వజ్రవల్లి. సం వి. ఈ. స్త్రీ. నల్లేరు చెట్టు.

వజ్రాంగి. సం. వి. న్. పుం. వజ్రమయకవచము. (చూ. కాణాచి.) ["వజ్రాంగిజోడు." (ఇక్కడ వజ్రాంగికి వజ్రమయమని అర్థము.) జై. ౨, ఆ.]

వజ్రి. సం. వి. న్. పుం. 1. ఇంద్రుఁడు; 2. అనుఁడు 3. ఆకుజెముడు చెట్టు.

వజ్రిక. సం. వి. ఆ. స్త్రీ. ములుజెముడు చెట్టు.

వజ్రీఁడు. దే. వి. వజీరుఁడుయొక్క రూపాంతరము (చూ. ముత్తుఁబంట.)

వజె. సై. వి. (చూ.) వస చెట్టు.

వజ్జె. దే. వి. ఉపాయము, వెరవు, ఉపమ.

వటకము. సం. వి. అ. పుం. (చూ.) వడియము.

వటగ. దే విశే. నేర్పరి, సమర్థుఁడు.

వటము. సం. వి. అ. పుం, న. 1 త్రాడు; 2. దంత. పుం. 1. మఱ్ఱి; 2. గవ్వ.

వటారము. దే. వి. నగరు. "ద్వి. దరహాసమిగురొత్తఁదనవటార మున, కరిగిమంత్రులుమొదలకువారిననిపి." నవ (చూ. వటారు.)

వటారి. దే. విశే. సమర్థము. "వ. వటారితనంబునంగటారులువెఱికికొని." ఉ, హరి. ౬, అ. (వఠారియొక్క రూపాంతరము.)

వటారు. దే. వి నగరు "సీ. అవారణాశిపురాధీశ్వరువటారుభీకరంబుగఁగన్నపెట్టిచొచ్చి, భిత్తిహర్మ్యాంతరనిర్గిగమణిమయడోలా గ్రముసముఖలీలదాది, తృక్కనిద్రితుఁడైనరాకొమరునిఁజేరి." హరిశ్చ. ౫, అ.

వటి. సం. వి. ఈ. స్త్రీ. త్రాడు, వటము.

వటించు సం అ క్రి పస్తుతను, ఉపవసించు (నేఁడు వాఁడు మాటిశిలేక వటించినాఁడు.)

వటివేరు. దే వి వట్టివేరుయొక్క రూపాంతరము. (చూ. అటి.)

వటుకుఁడు. సం వి. అ. పుం. 1. బ్రహ్మచారి, 2. బాలకుఁడు

వటువు. సం వి ఉ. పుం ——పై.——

వట్ట. దే. వి. 1. చెఱకుగానుగకువేసెడి అడ్డమ్రాను, 2. బ. వృషణము.

వట్టము. దే. వి తరుగు, చిల్లరమార్చునప్పుడు పెట్టునష్టము.

వట్టి. దే. విశే. 1. తేమియులేనిది, రిక్తము, "వట్టిమ్రాఁకులు." 2. ప్రయోజనములేనిది. "వట్టిప్రయాసము." మొ.

వట్టికాలు. దే. వి. పిక్కవెలుపటికాలు.

వట్టిమాట. దే. వి. లేనిమాట, అపవాదము.

వట్టివరి. దే. వి. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము, గవేధుక.

వట్టివేరు. దే. వి. అపురుగంటవేరు, ఉశీరము. "సీ. మరువమ్ము గొందింపుమానన్నుఁజీవట్టి వట్టివేరేటికివనరుహాక్షి." (ఇక్కడ శ్లేష.) రామా ౧. అ.

వట్టు. దే. అ. క్రి. 1. ఇంకు, 2. కృశించు. "క. అతులనిరాహారతపో, వ్రతదారుణనియతినొడలువట్టి." మార్క. ౮, అ.–వి 1. వరుగు, 2. ఎండినపక్క, 3. దూలములోనగువానికి బలముకయివేసెడుకట్టు.

వట్నము దే. వి. ధాన్యాదులునించినగోనె. (దీనిని మోసికొనిపోయెడుకట్టుపట్నాలకట్టు అందురు.)

వట్ర. వై. విశే. గుండ్రము, వర్తులము.

వట్రన. వై. వి. గుండ్రన, వర్తులత్వము.

వట్రపడు. వై. అ. క్రి. (వట్రము+పడు.) తగ్గు. "ఎ, గీ. అద్యశైలపేరుగలుగువదారువ్రతవని, వరులమాగంబులకుసరివచ్చుమిగులఁ, గానియిదివట్రపడదనఁగావెలుంగు, ధర్మతనయనియతవ్రతమునరేంద్ర." భార. అశ్వ. ౪, అ. "శే. విష్ణుబలము. వ్యాపకముగొందెఁదమలోన వట్రపడక." హరి. ఉ. ౧౦.

వట్రపెట్టు. దత్. స క్రి. 1. తక్కువపఱచు, తగ్గించు; 2. లక్ష్యపెట్టు.

వట్రము. యు. దే. వి వక్కతిత్తి. హంస. ౧, అ.–వై. విశే. ప్రాకృతము.

వట్రించు. వై. అ. క్రి. తిరుగు, పరాఙ్ముఖమగు*. "శే. వాహనములెక్కియిదురు వలనుమిగులఁ, బట్టిమొనకలనెంతయు భయకరంబు, గదిరివట్రించమస్పృహలకుఁ గలుగుభ్రాంత, హాస్యఁబోలుపానంబనిరాదిమునఁ." హరి. ఉ. ౧ అ.

వట్రిల్లు. వై. అ క్రి. 1. ప్రవర్తిల్లు; 2. తిరుగు*; 3. కలుగు*. "ద్వి. నగుఁబాటువట్రిల్లెనాతులలోన." భాగ. ౫, స్కం. (రూ. వట్రిలు.- ప్రవర్తిల్లుటకు.–"ఎవ్వనియనముఁ దమిచిపయియునువట్రిలునెవ్వనిదవాప్సాగు." హరి ఉ. ౬, అ.–తిరుగుటకు.–"వెడందపోగలైవట్రిలుకన్నుదోయి." విజ. ౨, అ.)

వట్రువ. వై. వి గుండ్రము, వర్తులము.

వట్రువముస్తె. వై. వి. చక్రలక్ష్మి.

వట్రువసుడి. దత్. వి. ఋకారముయొక్క రూపాంతరనామము.

వఠర. దే విశే. సమర్థుఁడు, "ద్వి. వఠరపైకొంచెప్పువారిపైఁజూపు, నలపమాముందఱ నడివదల్లపుడు" భాగ. ౮, స్కం. (వఠరత మూఁడురూపము.)

వఠారి. దే. విశే వఠరయొక్క రూపాంతరము. "సీ. జలజకేసరరాజి జల్లెడమూఁకగా దాఁటువఠారితత్వము అతోడ." ఉ, హరి ౨, అ

వడ. దే వి. 1. గారె, "సీ. వేంకటాచలమున వేసటనొందకవడలు భుజింపఁగాఁబోడమదప్పి." అని ౧, అ. 2. మిరెపకాయలులోనగు సంబారుకృలుచేర్చి చేసినగారె, "మ. కలమాన్నంబులు పప్పులప్పడములున్ గారెల్ వడల్ బూరెలున్." సమీ ౫, అ.- 3. తాపము, "క. మదుళ్లలనీరింకించుచు, నెడపడఁజేయుచుఁ బ్రవాహ మెట్టిదిద్దియనన్, వడయియ్యఁదినుచుమును, గ్గడువయ్యనిదాఘబలము క్రమయోగమునన్" హరి. పూ. ౬, అ.– 4. క్రమము, 5. సెగ, వేఁడిమి. "వడదల్లనిచల్లనిగాడ్పు." రామా. ౧, అ.

వడకాఁడు. దే. అ. క్రి. (వడఁక+ఆడు.) వడఁకు. "ఏఁకగాను దీఁగలువడఁకాడ." రా. బాల, ౯౦.

వడఁకు. దే. అ. క్రి. కంపించు. "తాటంకవిభూషణంబులువడంక." నై. ౬, అ. వి. కంపము. "అంకురమల్ సూపెరదంబులంఘ్రులవడంకుల్దీతె." పా. ౫, అ.

వడఁకుఁగొండ. దత్. ఇ. (వడఁకు+కొండ.) హిమవత్పర్వతము. "వడంకుఁగొండపేరుబ్బడఁగించి" రామా. ౧, అ. (ఇట్లు వడఁకుగుబ్బలి.)

వడఁబోయు. దే. స. క్రి. (వడియన్+పోయు.) వడిఁగట్టు. "ఎ, గీ. మంచిలేనియజనులువేమఱుఁగడించి, యరసివడఁబోసియనిచిన సందులోన, నలుములోకొన్నియంతందకలుగకున్న." కవి. ౧, అ. (సంధిని వర్ణలోపాదికము.)

వడగల్లు. దే. వి. (వడఁకు+కల్లు.) వానకురియునప్పుడు పడువాయి, కరక.

వడగవ్వ దే. వి. మత్స్యవిశేషము.

వడగాలి. దే. వి. వేసంగికాలమందలినిప్పుగాలి, బారవాయువు. "వడగాలిక్రమయిగంది" చంద్రా. ౨, అ. (ఇట్లు వడగాడ్పు.)

వడగొను. దే. అ. క్రి. (వడ+కొను) తాపముఁబొందు. "అతఁడన్వయిదివడగొనియె." భార. విరా. ౧, అ.

వడచు. దే. స. క్రి. పోయు, కార్చు (రూ వడుచు.)

వడదోలు. దే. వి. (వడము+తోలు.) 1. వేఁటకాఁడు శరీరమున మఁగవ్వాగానెడు విడుపుతోలు; (చూ. గడ. మూడవయర్థము.) 2. గర్భరక్షవాఁడు మొలకట్టుగానెడువిడుపుతోలు. "మొలకట్టుగావడదోలు." కన్న. ౫, అ.

వడపప్పు. దే. వి. శ్రీరామనవమినాఁడు పానకము తో పంచి పెట్టుటకై నానఁబెట్టిన పెసరపప్పు. "కప్పురేటిలోని వడపప్పుతోఁడ." ఆము. ౨, ఆ.

వడపిందెలు. దే. వి. బ. తాపమునుపోఁగొట్టునట్టి ఊరవేసినమామిడిపిందెలు "చ. అరుణగభస్తిబింబము దయాద్రిపయింబొడచూప గిన్నెలోఁ బెరుఁగున వంటకంబు వడపిందెలునుం గుడువంగఁబెట్టు" కాశీ, ౪, ఆ.

వడము. వై. వి. 1. మోకు*; (తేరివడము.) 2. దండ*. (తిరుమణి వడము)

వడముడి. దే వి. (శత్రువులకు తాపమును గలుగఁజేయువాఁడు.) భీముఁడు "క కడువడినీవరుగఁగ వడ ముడియునునీవెనుక శత్రుమునఁగనెయుదుఁగా." భార. ద్రో. 3, ఆ

వడలు. దే. అ. క్రి. పుష్పాదులువాడు.

వడవడ. దే. వి. వడఁకుటయందగు ధ్వన్యనుకరణము. "క. అశ్వరూధినిందాఁకిధరణివడవడవడఁకగా." భార. శల్య ౧, ఆ.

వడారము. దే. ద్ర క్రి. వి. బొత్తిగా.

వడి. యు. దే. వి. 1. వేగము; 2. శౌర్యము; "చ. వడిగలవాఁడ నంచుఁబికవాణుల నొంటరియిల్లుమూరుకా." (ఇది రెండర్థములకు నుదాహరణము.) భాను. 3, ఆ –3 కాలము; (ఈయర్థము నందిది ఇంచుకాదిశబ్దపూర్వకముగానే ప్రయోగింపఁబడు. ఉదా. ఇంచుకవడి, పెద్దవడికి మొ.) 4. దారము పిరి; 5. పురిబిగువు 6. పురిబిగువునఁబడుచిక్కు.-వై. పద్యయతి. "వడియును బ్రాసముగాగణము." రుక్మాం. ౧, ఆ.

వడిఁగట్టు. దే. స. క్రి పాత్రమునోటికిగుడ్డకట్టి నీళ్లలోనగువాని వడియఁబోయు (సంధిని వర్ణలోపము.)

వడిఁబెట్టు. దే స. క్రి. (వడియన్+పెట్టు.) 1. వడిఁగట్టు; "క. మడుఁగులు దావులుగాఁచిలు, వడిఁబెట్టినయమృతరసము వడువునవిండా, రెడునిర్మలజలములచేఁ, గడురమ్యంబయిజగతి నెగడుపొగడొందన్," భో. 3, ఆ.–2. శోధించు. (చూ. చెలికడము.)

వడికాఁడు. దే. విశే. 1. వేగవంతుఁడు; 2. శౌర్యవంతుఁడు.

వడిగలతనము. దన్. వి. వడిగవానితనము, శౌర్యము. "క పుడమింబొతియలుదూతెడు, పిడుగులునడపులనెడాఁగుబెబ్బులిగుమాలం, దడఁగెడుసింహము సరియే, వడిగలతనమునసురారవారికిపేటన్." కవి. ౧, ఆ.

వడిగొను. దే. అ. క్రి. (వడి+కొను.) 1. మెలిపడు; "వడిగొన్నసరులతో." క్షేత్రయ.–2. వేగముగలుగు. "క. వడిగొని శౌరవులందఱు, గడవఁగమునుదనిరివారిగర్వముచూడన్." భార. ఆది. ౬, ఆ. (ప్రే. వడిగొల్పు. "ఎ, గీ. మొలకమీసాలువడిగొల్పుమురుపునేర్పు." శకాం. ౨, ఆ.)

వడిపెట్టు. దే. స. క్రి. 1. మెలిపెట్టు; (చూ. మరో.) 2 నులుము. "ఎ, గీ. తొడలు వడిపెట్టి కోదండ మదరఁగట్టి." హంస. 3, ఆ.

వడియఁగట్టు. దే స. క్రి. (వడియన్+కట్టు.) వడిఁగట్టునకు మొదటిరూపము. (చూ.) వడిఁగట్టు.

వడియఁబోఁత. దే వి. వడియఁబోయుట.

వడియఁబోయు. దే. స. క్రి. (వడియన్+పోయు) బియ్యమురోనగువానిఁగడిగినీళ్లువడియనుంచు.

వడియము. వై. వి. భోజనమప్పుడు నంజుకొనువ్యంజనవిశేషము, వటకము.

వడియు. దే. అ. క్రి. 1. కారు; 2. ఇంకు; (ఆ చెఱువులో నీళ్లంతయు వడిసిపోయినవి.) 3. కృశించు. (వాని ఒళ్లు మునుపటికంటె నిప్పుడు మిక్కిలి వడిసియున్నది.)

వడివేయు. దే. స. క్రి. వడిపెట్టు. (వాఁడూరకమీసలు వడివేయుచున్నాడు.)

వడుకు. దే. స. క్రి. కదురులోనగువానిత్రిప్పి దూదినినూలుగా దీయు.

వడుకుడు. దే. వి. వడుకుట (చూ. వడుకు.)

వడుగఁడు. వై వి. (చూ.) బ్రహ్మచారి.

వడుగు. యు. దే. వి. విధము (చూ. బుడుగు) వై. 1. బ్రహ్మచారి. "క. వడుగునకు శ్రాద్ధభోజన, మొదవఁబడఁదగునడిగికొనిన." విజ్ఞా. ఆచా, కాం –2. ఉపనయనము*.

వడుచు దే ప్రే (వడియఁజేయు) 1. కార్చు. "వలవలకన్నీరు, వడవకమ్ము" అని. ౨, ఆ.–2. నూనెలోనగువానిదించు. "సీ. వడువుఁడీ పూఁదేనెవరగునీధూతమల్పదునకు మధురసభావలార." చంద్ర.

వడుపు. దే. వి. వడియుట. "వడుపుగానినొరుకులు." పాండు. 3, ఆ. (వాని ఒళ్లు ఒక్కవడుపు వడిసినది.)

వడువు. యు. దే వి. విధము. "సీ. ఒక యింటనుండి వేఱొక యింటికిరిగినవిధమును వస్త్రంబు విడిచియుండు, వస్త్రంబుగట్టినవడువునునైయుండు నొడలుదొలంగియుండొక్కయొడలు, గైకొంట." భార స్త్రీ. ౧, ఆ.–వై. 1. బ్రహ్మచారి, "తే వారలచేతికందియిచ్చు, వడువునధుణించెవడువిప్రవర్గంబు." పాండు. ౪, ఆ –2 ఉపనయనము*. (వడుగుయొక్కరూపాంతరము.)

వడుసు. దే వి. మోటుతనముగా చలువచేయుటచే వస్త్రమునందు వడుగుపేకలుకందిచ్చి వంకరగా తొలఁగుట.

వడుసుడి. దే. వి. (వడుసు+సుడి.) (రాజులకిచ్చు) దండువు.

వడుసుపోవు. దే. అ. క్రి. వస్త్రము వడుసుకలదియగు. (చూ. వడుసు.)

వడె. దే. వి. చిలుకకొయ్య, నాగదంతకము. (మొదటిరూపము వడియ.)

వడ్డన. దే. వి. వడ్డనయొక్కరూపాంతరము.

వడ్డి. వై వి. అప్పిచ్చినవానికి అప్పుపుచ్చుకొన్నవానివలన నెలకు నూటికింతయని పెచ్చుగా వచ్చుధనము.

వడ్డించు. దే స. క్రి. భోజ్యపదార్థము పళ్లెమునందుంచు.

వడ్డిబ్రతుకు. దన్. వి. వడ్డికిచ్చిబ్రదికెడుబ్రదుకు, వృద్ధిజీవిక.

వడ్డెన. దే వి వడ్డించుట. (చూ. వడ్డించు.)

వడ్రంగము. వై. వి. వడ్రంగిపని*.

వడ్రంగి. వై. వి వడ్లవాఁడు, వర్ధకి.

వడ్రంగిపిట్ట. వై. వి. పక్షివిశేషము, దార్వాఘాటము.

వడ్రము. వై. వి వడ్రంగముయొక్కరూపాంతరము.

వడ్ల. వై. వి. వడ్రంగిపని, వడ్రము, వడ్రంగము*. (వడ్లవాఁడు వడ్లది.)

వడ్లంగి. వై. వి. వడ్రంగియొక్కరూపాంతరము.

వడ్లంగిపిట్ట. వై. వి. వడ్రంగిపిట్టయొక్కరూపాంతరము.

వడ్లకంకణము. వై. వి. ఒకదినుసుకొంగ.

వడ్లచిలుక. వై. వి. క్రిమివిశేషము.

వడ్లత. దవ్య వి వడ్లది.

వడ్లు. వై. వి బ. శాలిధాన్యము*. దీనియేకవచనరూపము వరి.

వణఁకు. .దే. అ క్రి. వి. వడఁకుయొక్క-రూపాంతరము. (కంప మునకు. -"క గణపాదవిపాతిచేతను, వణఁకె గిరులు తరులతోడ వసుధంబడియెఁగా." విర. ౪, అ.)

వణిక్కు. సం వి క. క్రి. వర్తకము పుం. 1 ఒక కరణము; (చూ. కరణము.) 2. వర్తకుఁడు (రూ. వణిజుఁడు,)

వణిజ్య. సం వి ఆ స్త్రీ. వాణిజ్యము, వ్యాపారము

వణితము. దే వి (చూ) వంటెము.

వతంసము సం. వి. అ పుం. 1. సిగబంతి, 2. పూఁగమ్మ. (అవతంసముయొక్క-రూపాంతరము.)

వత్తి దే వి. వరుగు. "ఇక్షుకరాళవపాయకవ్యథాభిన్నతవాడి వత్త లయి." సావి. ౨ అ.-"తే. కమల, నాళములువాడివత్తలై డీలు వడియె" రసిక అ. "దివి వాడివత్తయికుమిపాంథచేసితివి" విష్ణు. ౬, ౫, అ

వత్తి. వై. వి దీపపువర్తి, దశ.

వత్సకము. సం. వి అ. పుం. కొడిసెకీ.

వత్సతరము. సం. వి. అ. పుం. మోయుటకును, దున్నుటకును పలువఁదగిన వయసుగలకోడె, దమ్మము

వత్సదంతము. సం. వి అ. పుం. బాణము, అమ్ము, కోల

వత్సనాభము. సం. వి. అ. పుం. విషభేదము.

వత్సనాభి. సం. వి. ఈ. స్త్రీ. 1. వసనాభి, "సీ. వత్సనాభీగం ధవహుఁడయ్యె వియ్యాళ్ళపైగాలినీవారపాకములకు." పాండు. ౫. ఆ.-2. మృగములకు వత్సనాభివంటిదగుటచేత కుక్క-యిఁ బడినపేరు (చూ. గబ్బి.)

వత్సము సం. అ. వి. స. లోమ్ము. పుం. 1. ఏడాది, 2. ఏఁడా దిలోనిదూడ. డు. బాలుఁడు.

వత్సరము. సం. వి అ. పుం. (చూ.) సంవత్సరము.

వత్సలము. సం. వి అ పుం. తృణాగ్ని.

వత్సలుఁడు. సం. వి. (అ. అ. అ.) వాత్సల్యముగలవాఁడు.

వత్సాదని. పుం. వి. ఈ. స్త్రీ. తిప్పతీఁగకీ.

వదనము. సం వి. అ. న. 1. నోరు; 2. మొగము.

వదనిక. వై. వి బదనికయొక్క-రూపాంతరము.

వదర. వై. వి. వదరుఁబోతు*. "అ. పేర్చినోరుమూయఁడెడతల వాపోయి, దిట్టవదరగలఁడెయొరులసైన." లక్ష్మీ. ౪, అ. (చూ. పాదశు.)

వదరు. యు. దే. అ. క్రి. అడరు. "సీ. వదరుచీఁకట్లలో వ్రాలు చుక్క-లువోలె వేణీభరములతోవిరులువ్రాల."ఉ, హరి. ౫, ఆ.- వి. 1. చేఁతిపారకీ; 2. పారకాయ. "అ. వరదుఁడైనయాకు వరమునవిదిమొక్క-, వదరుపుట్టినట్టివరమొయును." (చూ. ముందు.) భార. అర. 3, అ.-వై. అ. క్రి. ఉపయోగములేని మాటలు ఊరకమాటాడు, ప్రేలు*.

వదరుఁబోతు. దవ్య. వి. ఊరకవదరువాఁడు, ప్రేలరి. (చూ. ముబ్బు మూడవయర్థము.)

వదలు. దే. అ. క్రి. ఊడు. విడు. (వానిచేతిసొమ్మువదలెను.) స. క్రి విడుచు. (వాఁడుపట్టినపట్టు వదలఁడు.) వి. విడుపు. "ఉ. అతనిఫాలమునొంచెమూర్ఛకిఁ, లోనయిబావముప్పివదలుం గనుమూఁతయుఁ గలుగట్లుగన్." రా యు, కాం. (చూ. వదులు)

వదాన్యుఁడు సం వి. (అ అ అ) 1. మిక్కిలి యిచ్చు వాఁడు; 2. మనోజ్ఞముగా మాటలాడువాఁడు.

వదావదుఁడు. సం. వి (అ. అ. అ.) మాటలాడువాఁడు, వక్త.

వదావళి. దవ్య. వి. (వదర+అవళి.) వదరుఁబోతుతనము.

వది దే. వి. ఏనుఁగులోనగువానిఁబట్టుటకై త్రవ్వఁబడి మూసి లోనగువానిచే కప్పఁబడినపల్లము. "సీ. వదులనోదాలఁద్రోవక దేవకరిఁబట్టి యొరిజనైవకయిక్కు-నుచుటుఁడనము." రా, వి. 3, ఆ. (ఈ ప్రయోగముచేత వదికిని, ఓదమునకును భేదమేర్పడుచు న్నది.) (ఇది యొకానొకచో మాటునకుపర్యాయముగాఁ బ్రయో గింపఁబడియున్నది. అది విచార్యము.)

వదినె. వై. వి. 1. అన్నభార్య; 2. భార్యక్కకు*, 3. తన కంటె పెద్దదియగు మేనత్తమేనమామలకూఁతురు*. (మొదటి రూపము వదినియ.)

వదుఁడు సం. వి. (అ అ అ.) మాటలాడువాఁడు, వక్త.

వదులు. దే. అ. క్రి. బిగువుతప్పు, వడలు. "అంగములువదిలె." భార. ఆది. 3, అ.-వి. బిగుతులేనిది. (చొక్కా-యి వదులుగా నున్నది.)

వదులుడి. దే. వి. (వదులు+లూటి.) బీఁటిక, సోఫటము. (సంధిని వర్ణవికారము.)

వదె. దే. వి. తృణవిశేషము. వంది. (మొదటిరూపము వదియ.)

వద్ద. దే. వి. ఒద్దయొక్క-రూపాంతరము. ది. రా. (ఇది యితర పురాతనగ్రంథములయందు మృగ్యము.)

వధము. సం. వి అ. పుం. చంపుట, మారణము.

వధించు. స. సం. క్రి. మారణముచేయు, చంపు.

వధువు. సం. వి. ఊ. స్త్రీ. 1 ఆఁడుది; 2. పెండ్లాము; 3. పెండ్లి కూఁతురు, 4. కోడలు, 5. గంట్లచోరముకీ, 6. ఓక్కకీ; 7. ప్రేంకణముకీ; 8. మామెనకీ.

వధూటి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుది, 2. కన్యక; 3. కోడలు.

వధూనిక. సం వి. అ. స్త్రీ. (చూ.) వదినె.

వధ్యుఁడు. సం. వి. (అ. అ అ.) చంపఁదగినవాఁడు.

వనచరము. సం. వి. అ. పుం. వానరము, అడవితిరుగుడు. (రూ. వనేచరము.)

వనజము. సం. వి. అ. న. తామర. పుం. 1 మృగమునెడి యేనుఁగు, 2. ముస్తెకీ. (అ. స్త్రీ. పిల్లపెసర.)

వనట. వి. దే. వనరుట, శోకము; వగవు. "క. ఇదియేమిశోకము నకం, దెదుపుట్టినవారికెల్లఁదెరువాతయఁగా, నిదియుభవత్పుతుఁ డొకనికి, వదలువనటమూర్ధునట్లువనరందగునే." భార. శాం. 3, అ.

వనతిక్తక. సం. వి. ఆ. స్త్రీ. అగలుపొంటి, చిటుబొడ్డికీ.

వనధి. సం. వి. ఇ పుం. సముద్రము, కడలి.

వనపు. దే. వి. వనరుట, పరితపనము, సాభోరపము.

వనప్రియము. సం. వి. అ. పుం. 1. కోయిల; 2. దాలిచెక్క.

వనమాల. సం. వి. ఆ. స్త్రీ. ఆకులుపువ్వులుచేర్చికట్టినతోమాల.

వనమాలి. సం. వి. న్. పుం. వనమాలగలవాఁడు, విష్ణువు.

వనము. సం. వి. అ. న. 1. అడవి, 2. తోఁపు; 3. జలము, 4. సెలయూట; 5. పరదేశమునందలి యునికి; 6. ఇల్లు, 7. సమూహము. "నరసీవనము." భార. ఆది. ౧, అ.

వనరు. దే. అ. క్రి. 1. శోకించు, "అ. నీకునికరులట్లశోకింపఁదగునెయి, వప్రిఁదలంచి యింకవనరువాఁడ, నీవుశోకమునకునెయ్యదికుదయిది, వలవదుసుగుడినముపనుమతిక." భార. స్త్రీ. ౧, అ.—2. దీనాలాపములాడు; "అ. ధన్యులాఁరయేనుదాసినీ విధి, నెఱుఁగఁజెప్పినపుఁడెల్లవారలనుచువనరుచున్న." భార. సభా. ౨, అ. "ఎ, గీ. వనగుశోకయలవగాయవాయటంచు." పాండు. ౪, అ.—3. విలపించు. "వ. వనతరువల్లి కాకునుమవాసనలొల్లకశైలకన్యకా, ఘనఘనవేశికాధరముకమ్మనితావికిఁ జిక్కిమ్రోయుచుఁ, వెనుచనియెఁదివ్యరేఖలుల వేమఱుభావివియోగచింతచే, వనరుచువెంటఁబోభ్రమహీవల్లభుచూపులప్రోవులోయనఁ." వసు. 3, అ.

వనశృంగాటము. సం వి. అ. పుం. పల్లేరుకాయ.

వనస్పతి. సం. వి. ఇ పుం. 1. పూవకకాచెడుచెట్టు. (పూచికాచెడుచెటువానస్పత్యము.) 2. చెట్టు.

వనాటము. సం. వి. అ పుం. వనమునందుచరించునట్టి జంతువు. (చూ. పోరాట)

వనాయుజము. సం. వి. అ. పుం. వనాయుదేశమునందుఁబుట్టిన గుఱ్ఱము.

వని. సం. వి ఈ. స్త్రీ. అడవి, వనము. న్. పుం. వానప్రస్థుఁడు.

వనిక. సం. వి ఆ. స్త్రీ. 1. అడవి, 2. తోఁపు.

వనిత. సం. వి. అ. స్త్రీ. 1. ఆఁడుది; 2. మిక్కిలి యనురాగము గలయాఁడుది, 3. నల్లదింటెనకాయ విశే. 1. యాచింపఁబడినది, 2. సేవింపఁబడినది.

వనీపకుఁడు. సం. విశే. (అ ఈ. అ.) యాచకుఁడు.

వనౌకసము. సం వి. స. పుం. వానరము; అడవిపట్టు.

వన్నియ. వై. వి. 1. తెలుపులోనగువర్ణము; "వన్నియలపచ్చడముల్." య. ౧, అ.—2. వర్ణన; "ఉ. వన్నియకెక్కువే యవగుణంబులు మిక్కిలి కల్గియున్నదఁ." కవి ౧,అ.—3. బంగారుయొక్క మేలిమి; 4. వర్ణపుపూఁత; 5. ప్రశస్యము; 6. అలంకారము*, (చూ. వన్నె) 7. అందము*; "క. కలిగినవాఁడు గామరుని కన్నకవన్నియగన్నవాఁడుగా" శుక. ౨, అ—8. కాంతి*; "సీ. ఎలమిఁబైకొనిచుట్టు నెనయుకొమ్మలతోడ నెఱిగెంపువండ్లవన్నియలతోడ." భాను. ౨, అ—9. వర్ణపుచీర*, 10. ప్రసిద్ధి*; 11. విధము*, 12. అంకవన్నె*. (చూ. వన్నె.)

వన్నె. వై. వి. వన్నియయొక్కరూపాంతరము. (అలంకారమునకు—"సీ. మత్తకాంబరములకమాలిన్యభావంబు నందకవన్నెదెటయ్యెననీ." జై. 3, అ.—బంగారుయొక్కమేలిమికి—"చ. ఒరసిరినిన్నుఁదరక్కనికషోపలధారల వన్నెగానరు." ఉ, హరి. ౫, అ.—వర్ణపుచీరకు.—"సీ. తనవ్రంగివలిపంబుదాల్చివచ్చినతీవ వన్నెగట్టినవాటిగన్నుదన్ను." విజ. 3, అ.—"ప్రసిద్ధికి—తనకులంబువాసియువన్నెయుఁదలఁచుకొనుచు." పాండు, ౪, అ—విధమునకు. "ఉ. క్రొన్నెలతాల్పునుద్దియనుగూర్చి యొనర్చిననోములివ్విధే, వన్నెనుబండునో." నీలా. ౧, అ.—అంకవన్నెకు.—"ఉ. ఉక్కడఁజైనమంచిహనునొప్పెడు సాహయరత్నమెక్కినఁ, గక్కనమేమిఁరేకఁ చవగాలునుబోదనయడ్డవేడముల్, తొక్కుడువాలికల్లుకడలుకఁ గనిపించునుఁ బోయివోయిరా, జక్కడవన్నెపోతసటుపోయనిపంగదరెఁ జరిచునఁ" పా. ౧, అ.)

వన్నెకత్తె. వై. విశే. 1. సౌందర్యవతి, 2. విలాసవతి (మొదటి రూపము వన్నెకత్తియ.)

వన్నెకాఁడు. దర్వ. విశే. 1. సౌందర్యవంతుఁడు. 2. విలాసవంతుఁడు. (చూ. చెనకు వి మూఁడవయర్థము.)

వన్నెచీర. వై. వి. చిత్రవర్ణపువస్త్రము

వన్నెచెట్టు. దర్వ. వి. వర్ణపువ్వుముక్క

వన్నెపులుఁగు. దర్వ. వి. జీవంజీవము

వన్నెపూలు. వై. వి. బ. కాఁచిపాన్యవిశేషము.

వన్నెలాఁడి. దర్వ. విశే. (వన్నెలు+ఆఁడి) విలాసవతి.

వన్నెలాఁడు. దర్వ. విశే. (వన్నెలు+ఆఁడు.) విలాసవంతుఁడు. "సీ కలికిరోయుతఁడే కులుకుఁబాయపుగొల్ల కన్నెలవలపించు వన్నెలాఁడు." రుక్మి. ౫, అ.

వన్నెవెదురు. వై. వి. ఒకదినుసుకురాకుచెట్టు, వృత్తపత్రము.

వన్య. సం వి. అ స్త్రీ. వనసమూహము. (వనము=అడవి, నీళ్లు.) విశే. అడవియందుఁబుట్టినది.

వప. సం. వి. ఆ. స్త్రీ. 1. కడుపులో బొడ్డుక్రిందనుండెడి యుల్లిపొరవంటిక్రొవ్వు; మెదడు (అనికొందఱు. 2. చెఱము.

వపనము. సం. వి. అ. న. 1. గొఱుగుట; 2. విత్తుట.

వపువు. సం. వి. స్. న. 1. శరీరము, 2. చక్కనిరూపము.

వప్త. సం. వి. ఋ. పుం. తండ్రి. విశే. విత్తెడువాఁడు.

వప్రక్రీడ. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగులోనగునవి దంతములు లోనగువానితో భూమినికోరాడెడియాట.

వప్రము. సం. వి. అ న తీవము. పుం, న. 1. కోట, 2. కోటకొఱడు, 3 వరిమడి, 4. తీరము; 5. కొండనెత్తము.

వమథువు. సం. వి. ఉ పుం. 1 ఏనుఁగుతొండపు తుంపురు. 2. వమనము.

వమనము. సం వి అ. న. 1 వాంతి; 2. పీడనము.

వమి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. వమనము ఇ. పుం. అగ్ని.

వమ్ము. వై వి. నాశము. "సామునిప్రయోజనమునఁగ వమ్మునేఁత." భార. ఉద్యో. ౨, అ. "అకటయాఁడివమయిపోయెదుర్దయంబైనబలంబు." భార. విరా. 3, అ.—విశే. వ్యర్థము. "అడితిఁ బెక్కుమాటలవియన్నియు వమ్మయిపోయె." భార. అర. ౪, అ.

వమ్ముపోవు. దర్వ. అ. క్రి. (వమ్ము+పోవు.) 1. వ్యర్థమగు, 2. నష్టమగు. "సీ. మాతంత్రికొలువులో మానినీతిలకమ్మురమ్మునాపేరువమ్ముపోయె." ఉ, హరి. ౫, అ.

వమ్రి. దే. వి. ఈ. స్త్రీ. వమ్రిక, చెదలు. (చూ. వమ్రము. అ. పుం.)

వయనము. సం. వి అ. న. నేయుట, నేఁత.

వయసు. సం. వి. స్. న. 1. ప్రాయము; 2. యౌవనము. (వయసుది, వయసువాఁడు.) (వయస్సుయొక్కరూపాంతరము.)

వయస్థ. సం. వి. అ. స్త్రీ. 1. ఉసిరిక; 2. సరకి; 3. గారుగొల్లిక; 4 చిట్టేలక; 5. తిప్పతీఁగ; 6. బూరుగు; 7. పొమెదక. విణ. ప్రాయపుది.

వయస్య. సం. వి. అ స్త్రీ. చెలికత్తె, సఖి.

వయస్యుఁడు. సం. వి. అ. పుం. చెలికాఁడు, సఖుఁడు.

వయస్సు. సం. వి. స్. న. 1. ప్రాయము; 2. యౌవనము. (వయశ్శబ్దమునకు పక్షియనర్థమేయైనను పక్షిపర్యాయముగాఁ దెనుఁగున వయస్సని ప్రయోగము కనఁబడదు.)

వయాళి. వై. వి. విహారము "చ. అలికులవేణియిట్లువలయాంకలి పాంకురపన్నగాళికిన్, జలమురిచల్లగాలికిని జక్కెరఖాణపుఁదేజిదోలుపూ, విలుతువయాళికిన్ బెగురుబిందులసిలికయాళికిన్ హాలా, హలుళికాభదుర్దమఘనాళికి నాళికి లోఁగియాత్తలోన్." వసు. 3, అ.

వయ్యంది. దే. వి. అంగారధానిక, కుంపటి.

వయ్యము. దే. విణ. వ్యర్థము "క. ఎయ్యదికర్తవ్యమొకో, యియ్యదనాలోచనమును కిచ్చుండొకొకో, డయ్యెదనువాఁడికార్యము, వయ్యముగాకుండఁజేయవలయువెరవృతోన్." భో. ౪. అ. (వాయమయొక్క-రూపాంతరము)

వయ్యాళి. వై. వి. వయాళికి మొదటిరూపము. "సీ. లేఁదీఁగఁబురికిఁగళ్లెముపెట్టివయ్యాళిఁదోలుఁగాఁడదీఁడుండగీఁడు" ఉ, రా. ౭, అ.

వర. దే. వి. 1. సస్యవిశేషము; "ద్వి. కట్టెండగావరగావరంబడఁగ." విష్ణు. పూ. 3, అ.–2. బ. ధాన్యవిశేషము. "ద్వి. వరలుపెంధూళియైవనమతిఁగలచె." విష్ణు. పూ. 3, అ.

వరండము. సం. వి. అ పుం. 1. (ముఖమునందలి.) బొటిమ, 2. గోడలిదిన్నె; 3. గడ్డివామి; 4. సమూహము.

వరఁకు. దే. వి. చిక్కు. "చ. సరసనరోత్తినేరిమునిసత్తముచిత్తము వచ్చునట్లుగా, వరఁకులఁబెట్టితెచ్చెదరువారవిలాసినులెన్నిభంగులన్." రా. బాల, కాం. (వరమయొక్క-రూపాంతరము.)

వరఁగలించే. దే. అ క్రి. ప్రకాశించు, వలయు.

వరఁత. క. వి. వ్రంతకు మొదటిరూపము. (చూ. వ్రంత.)

వరకము. సం. వి. అ. పుం. (చూ.) వరగలు. గ్రా వి. కటినము గా పనిచేయించు శిక్ష.

వరకు. దే. వి బంగారులోనగువానితేకు. మొలాము. (అనేకార్థము.)

వరగ. వై. వి. 1. పెద్దారుగపైరు, "ద్వి. వెలువడుచుండివోయి వెరఁగమ్యొవరగ." విష్ణు. పూ. 3, అ –2. బ. అధాన్యము.

వరట. ఉభ దే. వి. పేఁడయుండినచెక్క. సం. అ. స్త్రీ. ఆఁడుహంస. పుం. స్త్రీ. కదుఁదురీఁగ పుం. ము. హంసము.

వరణ. సం. వి అ. స్త్రీ. కాశీనగరముచెల్లయైన యేఱుయొకటి. అ. న. ము. 1 వరించుట; 2. వేష్టనము. పుం. 1. ప్రాకారి; 2. వంతెన; 3 ఉలిమిరిక.

వరత్ర. సం. వి. అ. స్త్రీ. 1. ఏంగువారు; 2. ఏనుఁగు నడిమి తోలుమోకు.

వరదుఁడు. సం. విణ. (అ. అ అ) వరములనిచ్చువాఁడు, ప్రసన్నుఁడు.

వరను. దే. వి. వరఁకునకు మొదటిరూపము. (చూ వరఁకు.)

వరబడి. దే. వి. కలహ.

వరము. సం. వి. అ. న. 1. కుంకుమపూవు; 2. ఇంచుకప్రియమైనది. (ఈయర్థమందిది అవ్యయమనికొందఱు.) పుం. 1. దేవతాదులవలన పొందఁబడుకోరిక; 2. వరించుట; 3. ఒక విధి. (చూ. విధి.)

వరప. దే. వి నీళ్లువచ్చుటకేర్పఱచిన కాలువ. (చూ దోని మూడవ యర్థము.)

వరవర్ణిని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఉష్ణకాలమున సుఖశీతలమును శీతకాలమున సుఖోష్ణమునైన యంగములుకలిగి భర్తయందనురాగముగల ఉత్తమస్త్రీ; 2. పసుపు; 3. గోరోజనము, 4. లక్క, 5. ప్రేంకణముక.

వరవు. వై. వి. వరవుడుయొక్క-రూపాంతరము. "ద్వి. ఉరువైభవంబులనుంచు నిన్నిట్లు, వరవుగనమ్ముక వలపెనేమందు." పారి ౧, ౨, భా.

వరవుడము. వై. వి ధాన్యము*. (చూ. కోటము.)

వరవుడు. వై. వి. దాటి*. (చూ. కుసుమ రెండవయర్థము)

వరహా. వై. వి. వరాహముద్రగల ఒక బంగారునాణెము*. "ఉ. వట్టంచులవర్పడాలు వరహాలు నరాలు గజాలు పల్లకీల్." య. ౧, అ

వరా. వై. వి. వరాహాయొక్క-రూపాంతరము. ౧, వి ౫, అ.

వరాంగకము. సం. వి. అ. న. లవంగపువట. విణ. శ్రేష్ఠమయిన అంగములుగలది.

వరాంగము. సం. వి. అ. న. 1. తల, 2 ఆఁడుమగలకుఱి, 3 లవంగపువట్ట; 4. శ్రేష్ఠమైన అంగము. పుం ఏనుఁగు.

వరాటకము. సం. వి. అ. పుం. 1 గవ్వ; (రూ. వరాటిః. అ. స్త్రీ.) 2. తామరపూవు; 3. మోకు.

వరారోహ. సం. వి. అ స్త్రీ. 1. ఉత్తమస్త్రీ; 2. గొప్పపిఱుఁదుగల ఆఁడుది అ. పుం. డు. మావటివాఁడు

వరాసి. సం. వి. ఇ పుం. 1 ముడుగకోక; (రూ. వరాశి) 2. శ్రేష్ఠమైనకత్తి.

వరాహము. సం వి. అ. పుం. 1. పంది; 2. వరహా; 3. ముస్తె; 4. కొండ. డు. విష్ణువు.

వరి. ఉభ. వై. వి సస్యవిశేషము, శాలి*. ["సీ. దామునకొందునీ వరసరిగలదెటయ్యకలియుక వరియించునిలిచిదూడు." (ఇక్కడి ధాన్యవాచకమైనను వృత్తిని పకవదనాంతమైనది.) కవి ౧, అ.]– సం. ఈ. స్త్రీ. పిల్లపీఁదరక.

వరించే. సం. స. క్రి వరణముచేయు, కోరు (వరియించు అనియు.)

వరిబీజము. దే వి. వృషణవ్యాధి.

వరివసితుఁడు. సం. విణ. (అ. అ అ.) ఉపాసింపఁబడినవాఁడు. (అచార్యుఁడు మొ.)

వరివస్య. సం. వి. అ స్త్రీ. సేవ, ఉపాసనము.

వరివస్యితుఁడు. సం. విణ. (అ. అ. అ) (చూ.) వరివసితుఁడు.

వరిష్ఠము. సం. వి. అ. న. 1. మిరియము; 2. రాగి. పుం. తీతువు. విణ. 1. మిక్కిలి యురువైనది; 2. మిక్కిలి వరమైనది.

వరీయస్సు. సం. వి. స్ పుం. ఒక గ్రహయోగము. (చూ. యోగము.)

వరీయుఁడు. సం. విశే. (స. అ. స.) 1. శ్రేష్ఠుఁడు; 2. మిక్కిలి శ్రేష్ఠుఁడు. 3 మిక్కిలి ప్రాయపువాఁడు.

వరుఁడు. సం వి. అ. పుం. 1. పెండ్లికొడుకు, 2. మగఁడు. 3. తేఁడు విశే. శ్రేష్ఠుఁడు

వరుగు. దే. వి. 1. ఎండవేసిన కాయదినుసు, (చూ. తాలింపు రెండవ యర్థము) 2. కృశించినది. "ఎ, గీ. శాఖవదంబులపదహతి ప్రస్ఫీవలను, వరుగుదఱదగు ముఱ్ఱోవ నరిగియుదుల." అను. ౬, ౫

వరుగుఁజేఁప. దే వి ఉప్పుఁజేప, ఉప్పుజేపు.

వరుజా. దే. వి. మడిగనిను "క. వరుజాబడిగొంచిద్రొక్కుచు, నరణంబులఁజుట్టివసిఁడిదాయిడుచుఁ గ, లొరిసిరుకట్టెలవురె, బిరుదులు హరికులుదున్నఁదిట్టిరో యనఁగన్" అను ౪, ౫.

వరుణము సం. వి అ. పుం. 1. ఉలిమిరికి, 2. జలము. 3. దినముయొక్క పదునాలవ భాగము (చూ. దినము.)

వరుణాత్మజ. సం. వి. అ స్త్రీ. వారుణి, కల్లు

వరుణుఁడు. సం వి అ. పుం. 1 నీటితేఁడు, (ఇతఁడే పడమటిదిక్కునకు అధిపతి) 2 ద్వాదశాదిత్యులలో నొకఁడు.(చూ. ఆదిత్యుఁడు.)

వరుమానము. అర వి రాఁబడి, వచ్చుఁబడి.

వరుస. దే. వి. 1. పఙ్క్తి (సిపాయులు వరుసదీరినిలిచియున్నారు.) 2. పరంపర, "వరుసనేమంగులు గురిసినదానధారావలి." భార. విరా. 3, అ–3. వంతు; (చూ. కోలుకాఁడు మొదటియర్థము.) 4. క్రమము; "క. అనవరతమునీకృష్ణా, ర్జునయుతసంజీవితవరుసనాకర్ణిం, చిన ప్రాచీనఁబాతముచే, నినధర సభ్యుత్యుభయము లెందరుమర్త్యుల్." జై. 2, అ–5 బంధుత్వక్రమము, "ఎ, గీ. వావివరుసలుగణియింపవచ్చితేని, వనితమాతోడ మాటాడవలెమెనీకు." ఉ, రా. ౪, అ–6. సామ్యము, "అరుంధతీమవానిని వరుసన్నసుల్." రాఘ ౧, అ. 7 విధము. "క. ఎవ్వరునఁజనితగనా, డినకఁదుత్రోవుసేయక, ననుఁగైకొన." భార అశ్వ. ౧, అ.

వరుసమొగ్గరము. దే. వి. దండవ్యూహము.

వరూథము. సం. వి. అ. న. 1 కవచము; 2. గృహము. పుం చక్రరంధ్రముఁజొప్పించెడుసెమ్మలు. పులితోలులోనగువానిచే నేర్పఱచినరథముమీఁదికప్పు. (అనిగొందఱు.)

వరూథిని. సం. వి. ఈ స్త్రీ సేన, దండు.

వరేణ్యుఁడు. సం. విశే. (అ అ. అ) ముఖ్యుఁడు.

వర్గము. సం. వి. అ. పుం. 1. అధ్యాయము; 2. సజాతీయసమూహము, తెగ (అరిషడ్వర్గము–కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము.)

వర్గించు. సం. స. క్రి. వర్గుచేయు.

వర్గు. సం. వి. అ. పుం. పేరువరుసగావ్రాసినలెక్క. (రూ. వర్గులు.)

వర్చస్కము. సం. వి. అ. పుం, న. విష్ఠ, ఉచ్చారము.

వర్చస్సు. సం. వి. స న. 1. తేజము; 2. రూపము; 3 విష్ఠ. పుం. చంద్రునికొడుకు.

వర్జనము. సం. వి. అ. న. 1. విడుపు; 2. ఈవి; 3. హింస 4, వధము.

వర్జనీయము. సం. విశే. (అ. అ. అ.) వర్జింపఁదగినది.

వర్జించు. సం. స. క్రి. వరసముచేయు, విడుచు. (పరివర్జించు అనియు.)

వర్జితము. సం. విశే (అ అ అ.) వర్జింపఁబడినది.

వర్జ్యము. సం. వి. అ. న విడువఁదగిన దోషయుక్తకాలము. విశే. విడువఁదగినది.

వర్ణకము. సం వి. అ పుం, న 1. చందనము, 2. చందనము లోనగువానిపూఁత పుం 1 తెలుపులోనగువన్నె; 2 (ఆంధ్రవ్యాకరణమందు) ప్రత్యయము డు. బట్టువాఁడు.

వర్ణనము. సం. వి. అ న. స్తోత్రము, పొగడ్త.

వర్ణపుష్పము. సం వి అ. పుం. వన్నెచెట్టు.

వర్ణము. సం వి. అ పుం, న. 1 అక్షరము; 2. బంగారు; 3. రూపము; 4. చందనములోనగువాని పూఁత; 5. భేదము. పుం. 1. శుక్లాది, (ఇవి అయిదు.–శుక్లము, కృష్ణము, పీతము, హరితము, రక్తము.) 2. బ్రాహ్మణాది. (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు అని ఇవి నాలుగు) 3. స్తుతి; 4 యశము; 5. గుణము, 6 ఏనుఁగుమీఁదవఱచెడు కంబళము.

వర్ణాటుఁడు. సం వి. అ. పుం. 1. గాయకుఁడు; 2. చిత్తరువ్రాయువాఁడు. 3 ఆఁడుదానివలన బ్రదుకువాఁడు.

వర్ణి. సం. వి. న్. పుం. 1. బ్రహ్మచారి; 2. చిత్తరువ్రాయువాఁడు. 3. వ్రాఁతకాఁడు.

వర్ణించు. సం. స క్రి. స్తుతించు, పొగడు.

వర్ణిక. సం. వి. అ. స్త్రీ. 1. తెలుపులోనగువన్నె; 2. బంగారువన్నె.

వర్ణితము. సం. విశే (అ. అ. అ.) స్తుతింపఁబడినది.

వర్ణిలింగి. సం. వి న్. పుం. (చూ.) తొఁటదమ్ముఁడు.

వర్తకము. సం వి. అ. పుం. 1 వణిగ్వ్యాపారము. "అ. వైరువలనమనము బ్రదికెడువారము, గాముబికణివర్తకంబుచేత, జీవనంబునడపమాత్రలేదైవంబు, అనుచుకుండువాలమగుటఁజేసి." వి, పు, ౪, అ.- 2. పెలిచెపిట్ట; 3. గుఱ్ఱపుగొరిసె.

వర్తకుఁడు సం వి. అ. పుం వణిగ్వ్యాపారముచేయువాఁడు, వణిజుఁడు.

వర్తనము. సం వి. అ న. 1 నడవడి; 2. జీవనము.

వర్తని. సం. వి. ఈ. స్త్రీ. 1. త్రోవ, 2. కాలిజాడ, 3. కదురుబిల్ల; 4. కదుతిప్ప

వర్తనుఁడు. సం. విశే. (అ. అ. అ) 1. పొట్టివాఁడు, 2. వర్తించువాఁడు.

వర్తమానము. సం. వి అ. పుం. వృత్తాంతము. విశే. జరగుచున్నది. (కాలము.)

వర్తి. సం. వి ఇ. స్త్రీ. 1. దీపపువత్తి. 2. దీపము; 3. అత్తరుబిల్ల; పూసెడుపాగర. (అనిగొందఱు.) 4. కంటికాటుక; 5. కుంచుచేయుట; 6. వరుస. విశే (న్. ఈ. న్.) వర్తించువాఁడు.

వర్తించు. సం అ. క్రి. ఉండు. (రూ. వర్తిల్లు.)

వర్తిక. సం క. అ. స్త్రీ. పిచుకలంకి.

వర్తిధూపము. సం. వి. అ పుం. ఊదువత్తి.

వర్తిష్ణువు. సం విశే. (ఉ.) వర్తించువాఁడు.

వర్తులము. సం. విణ. (అ. ఆ. అ.) వట్రువైనది.

వర్తులాభరణము. సం. వి. అ. న. బవిర, వసు. ౫, అ.

వర్త్మము. సం. వి. న్. న. 1. త్రోవ, 2. కనుఱెప్ప.

వర్ది. కన్న. వి. అవ్య. వర్తమానము.

వర్ధకి. సం. వి. ఇ. పుం. రథకారుఁడు, వడ్లంగి.

వర్ధనము. సం. వి. అ. న. 1. పెరుఁగుట; 2. నఱకుడు. విణ. పెరుఁగునది.

వర్ధమానకము. సం. వి. అ. పుం. మూఁకుడు.

వర్ధమానము. సం. వి. అ. పుం. 1. ఆముదపుఁజెట్టు; 2. మూఁకుడు; 3. రాజగృహాదిరచనావిశేషము, 4. అభినయహస్తవిశేషము. డు. విష్ణువు.

వర్ధించు. సం. క్రి. వర్ధిల్లఁజేయు, పెంచు. భార. ఆర. ౧, అ. (సంవర్ధించు అనియు)

వర్ధితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పెంచఁబడినది, 2. నఱకఁబడినది, 3. నిండినది.

వర్ధిల్లు. సం. అ. క్రి. వృద్ధిఁబొందు, పెరుఁగు. (ప్ర. వర్ధిల్లుఅనియు.)

వర్ధిష్ణువు. సం. విణ. (ఉ.) వృద్ధిఁబొందువాఁడు.

వర్ధ్రి. సం. వి. ఈ. స్త్రీ. టంగువాఱు. (రూ. వధ్రి.)

వర్మము. సం. వి. న్. న. కవచము, బొందలము. (రూ. వర్మువు.)

వర్మితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కవచముతొడిగినవాఁడు. బొందలీఁడు.

వర్య. సం. వి. అ. స్త్రీ. తనంతట మగనిని వరించునట్టి ఆఁడుది. విణ. ముఖ్యురాలు.

వర్ష. సం. వి. అ. స్త్రీ. బ. వానకాలము. అ. న. ము. పేడితనము. పుం, న. 1. వాన, 2. సంవత్సరము, 3. జంబూద్వీపము; 4. భారతాది. (ఇవి తొమ్మిది.-భారతము, రమ్యకము, కింపురుషము, హరి, భద్రాశ్వము, కురువు, హిరణ్మయము, ఇలావృతము, కేతుమాలము.) పుం. మేఘము.

వర్షణము. సం. వి. అ. న. వానకురియుట.

వర్షవరుఁడు. సం. వి. అ. పుం. అంతఃపురమునకావలివాఁడు. పెగ్గడి. (రూ. వర్షధరుఁడు.)

వర్షాభువు. సం. వి. ఉ. స్త్రీ. 1. ఆఁడుకప్ప; 2. గలిజేరు. పుం, స్త్రీ. కప్ప. పుం. 1. ఎఱ్ఱ, 2. పట్టుపురుగు. విణ. వర్షాకాలమునందుఁబుట్టునది.

వర్షాభ్వి. సం. వి. ఈ. ఆఁడుకప్ప, భేకి.

వర్షాశనము. సం. వి. అ. న. రాజులులోనగువారు విద్వాంసులు లోనగు వారికి సంవత్సరమున కొకతూరియిచ్చెడు సంవత్సరగ్రాసద్రవ్యము.

వర్షించు. సం. అ. క్రి. వానకురియు. (ప్రవర్షించు అనియు.)

వర్షీయుఁడు. సం. విణ. (స్. ఈ. స్.) మిక్కిలి యేండ్లుచెల్లిన వాఁడు.

వర్షోపలము. సం. వి. అ. పుం. వడగల్లు, కరకము.

వర్ష్మము. సం. వి. న్. న. 1. శరీరము; 2. మిక్కిలి చక్కనిరూపము; 3. కొలత.

వఱ. దే. వి. పేర. (ఇది కొన్ని యాధునికగ్రంథములయందు పర్యంతార్థమున దనుక దాఁక శబ్దములలోఁ జేరియుఁ బ్రయోగింపఁబడియున్నది. "క. కావరమునఁగాఁక నీ, కావరము దాఁడిచ్చెదను మదిచెల్లెను నీ, కీవఱదనుకనుబిడుమిం, కీవరదర్పము కడంక నీడమ్ము గాంగా." శశాం. ౫, అ. మొ.)

వఱగొడ్డము. దే. వి. (వఱ+గొడ్డము.) వంకరమాట. "సీ. ఎరుపుతోనే ప్రొద్దువఱగొడ్డమాడుట ధరమర్మంబు లేర్పఱచు మంల" భల్లా. ४, అ (ఇందు వకారము యతియందుండుటవల్లను ఇది వ్రాతప్రతికి కొంచెము జరిగివచ్చుటవల్లను ఈపదమిట్లుండుటయే సరియని తోఁచుచున్నది. ఇప్పుడు ఒఱగొడ్డము దగ్గఱనుండు నదాహరణమునందు 'భీముఁడు వఱగొడ్డము లాడంగ" అని పద్యము ను దిద్దుకొని యాపదము నెత్తివేయవలెను)

వఱడు దే. వి. 1. పెద్దజాతికుక్క, తుడికుక్క. (అనిగొందఱు.) 2. నక్క "క. ధృతరాష్ట్రుజన్మినెలవుంత్రా, యంబులుసఱచెవఱుఁలు." సం. 'తతో రాజ్ఞో ధృతరాష్ట్రస్య గేహే గోమాయురుచ్చైర్వ్యాహరత్." భార. సభా. ౨, అ.

వఱద. దే. వి. వెల్లువ, ప్రవాహము. 'ఇమ్మెయిఁ గవఱదం ద్రోవఁ గఁజేసెనె యుటదైవంబు" భార. ఆర. 2, అ. "క. మెఱుపులు గుఱుచగఁ జేకపె, ఉఱుములు చవడఁగఁడకోఁబయోధారలుపెక్, వఱదలుగానెల్లెడఁజ, చ్చఱపిడుగులతోడ వానజడిగొనకురియుక్." వై ౫, అ.

వఱదగుడి. దే. వి. సూర్యాదిపరివేషము, పరిధి

వఱదవాఱు. దే అ. క్రి. (వఱద + వాఱు) ప్రవహించు. "ఆ. రక్తంబు, వదనగహ్వరమునవఱదవాఱ." భాగ. ౧౦, స్కం పూ.

వఱపు. దే. వి. వానలేమి, అవగ్రహము. "చ. వఱపునమేను లెండఁదమవారితొడంబెడఁబాసి జీవముల్, దొఱఁగిధరిత్రిఁ డిందియతిదుర్దశఁగాఱమువేచియుండఁగా, కుఱవగువానఁ బ్రాణములు నొయ్యనమూల్కొనమన్నుదొల్లిన్, కైఱఁగనపట్టు దద్దురతతిక్ గని యుద్యమమొప్పఁజేయఁగన్." ప. ర. నా. ౨, అ. "మన్నుదొల్లి" ప్రతియందిట్లు కనఁబడుచున్నది.)

వఱల దే. వి. వృద్ధతపస్వి. (అప్ర.)

వఱలు. దే. అ. క్రి. 1. ప్రకాశించు. "క. అతిమఃజేనిరుపుర శరములు, తఱుచుగనొంజొరులబిట్టు దాఁకినసయ్య, ద్దఱునెత్తుటఁ దోఁగికడుక్, వఱలిరి కల్పాంగనవదివాకరులక్రియక్." భార. ద్రో. ४, అ 2. ప్రవర్తిల్లు; "సీ నిందుమునంబులో నుండు వారాయుణుంజెఱఁగించెనో యిట వఱలుసునికి." పాండు. 3, అ.—3. వ్యాపించు. "క. ఉఱుములతో మెఱుపులతో, వఱలెడు పెనుగాలితోడ వడగండులతోఁ దఱచగుపిడుగులతోడను, వఱదల పైవఱదలెగయ వర్షము గురిసెన్." హర. ౧, అ.

వఱుపట్లు. దే. వి. బ. (వఱుఱు+ పట్లు) మిక్కిలి పట్లు.

వఱుపట్లుగొను. దే అ. క్రి. (వఱుపట్లు + కొను.) మిక్కిలి యెండు. "క. విరులుఁ జిగుళ్లును జొరుఁగక, సిరిగందపుటనలో కింతచిలచిలమునివే, గిరమువఱుపట్లుగొనఁగడుఁ, బొరలెడితరలాక్షి తాపముఁగనికలంకన్." కళా. ౬, అ

వఱువాత. సై. ద్ర. ప్రాతఃకాలమున. (చూ. అఱజాతి.) "సీ. నైవశేయిప్పుహో వాతూలవరుపాతవఱువాతనిమఁబ్రతివాసరంబు." రామా. ౮, అ.

వఱ్ఱు. దే. వి. ప్రవాహము. "నెత్తురువఱ్ఱులువాఱఁజంపుదురు." భార. అను. ౫, అ.—"ద. వనచరులాఁడఁబీనుఁగులవఱ్ఱుగఁజంపిరి తద్బలంబులన్." రామా. ౮, అ.

వ్రెక్ట్రి. దే. వి. వీటిక. (మొదటిరూపము వఱ్ఱియ.)

వఱ్ఱొడ్డు. దే. అ. క్రి. (వఱు+ఒడ్డు.) ప్రవహించు. "సీ. కన్నీరువఱ్ఱొడ్డికాంతియుంతయుఁగుంది వెలఁదిశోకనదో యిచిన్న వయ్యె." భార. విరా. ౨, ఆ.

వల యు. దే. వి. 1. మత్స్యములను పట్టెడుజాలము, (చూ. ఉరి) (దీనిభేదములు —అనుకువల, ఎడవల, దొంగవల, త్రోపుడువల, దాటుడువల, మెడవల, సన్నవల మొ.) 2. మృగములు పక్షులు మొదలగువానిఁబట్టెడువాగుర. "క. వలలోన నున్నపులుం గుల, వెలువడఁగాచిడిచి." భార. శాం. 3, ఆ. (దీనిభేదములు.— ఎలుకవల, పేడువల, కుందేటివల, దొడ్డివల, పంచవల, లేటివల, నవదండవల మొ.) విశే. వృత్తియందువలను శబ్దమునకు మీఁదివర్ణ ములోపింపఁగా మిగిలినరూపము. (వలకన్నె, వలలూ, వలచెం, వలమూఁపు, వలమూల, వలవంక మొ)—వై. వి. కామము. "క. కాదంబినిఁద్రొబింతున, జూదంబాడింతువలలఁజిక్కులఁబెట్టం, బైదలులనియోగింతును.వైదర్భిసూతమీఁదివలపుడిగింతుక." నై. 2, ఆ.

వలఁకు. దే. వి. దిక్కు. "క. బలమెల్లఁజెదరిపాలుగ, వలఁకులఁ జెడిపోయె." హరి. ఉ 3, ఆ. (వలనుయొక్కరూపాంతరము)

వలఁకువు. దే వి వలఁకు, దిక్కు. (ఇది కొలఁకువువంటిది.)

వలఁతి. దే వి ఆఁడుది. ఆం, శే.—విశే. 1. నేర్పరి; "పనుపీమతి బోధింపవలంతిని." భార. ఉద్యో. 3, ఆ.—2. అధీనము, "సీ. వీరలక్ష్మీవాటికానిలయంబునందుండుజనులకుభోగమోక్షములువలం తి." భీమ. 3, ఆ.—3. అనుకూలము "ఎ, గీ. వరుణుసకుడాఁగి కొనఁజోటు వలఁతియగుట, నుదధివాయకభావంబునుపకరించె" పా. ౫, ఆ

వలకట్టు. దే. స క్రి. (వలను+కట్టు.) అనుకూలపఱుచు. "వ. అతండువిద్యాధికుండుకాకుండుటంజేసినిజగౌరవశైథిల్య భయం బునవితరులగువిద్యాధికులకురాజగృహంబునఁ బ్రవేశంబులేకయుం డదౌవారికాదికులపరిజనవర్గంబునువలకట్టుకొనియుండుటయు." కళా. ౬, ఆ.

వలకడ. దృ. వి. (వలను+కడ.) దక్షిణపుదిక్కు.

వలకాఁక. దృ. వి. మన్మథతాపము, మోత్రయ.

వలకాఁడు. దృ వి కాముకుడు. వసు ౪, ఆ

వలకారి. దృ. విశే. వలపించువాఁడు, వలపించునది. "సీ. వక్రభావంబులువలకారిబాగులుకలకియొల్లములునువట్టిపనలు."పాం డు. 3, ఆ.

వలగొను. దే స. క్రి. (వలను+కొను.) ప్రదక్షిణించు. "వ. యథోచితప్రకారంబునవీడుకొనివలగొనియరిగిరి." సం "కృత్వా ప్రదక్షిణమ్." భార. ఉద్యో. 3, ఆ.

వలగ్నము. సం. వి. అ. పుం, న. దేహముయొక్కమధ్యము, నడుము.

వలచు. యు. దే. అ. క్రి. వాసనగొట్టు. "సీ. కవటువాలిచెండఁ గరఁగిజల్లులనంటి గమగమ వలచుచొక్కపుజవాజి." పాన్. ౨, ఆ.—వై. స. క్రి. 1. కోరు; "దానివెనఁగవలతు." భార. ఆది. 3, ఆ.—వి. కామించు.

వలచుట్టు. దే స. క్రి (వలను+చుట్టు.) (చూ.) వలగొను. "ఉ. నావలచుట్టిపార్థులజావలమూనవనుశోంబుజంబులో, నావల వైరిబలుక్కనదలాగ్రచిమడుకోకవార్ధిక, నావలతొంగినర్థిరక నావలయేశ్వరుకోలఁగూర్చెదే, నావలవంతదీర్చెదయనంశ్వపార సవానవానవా." (వలవైరి=బలవైరి.) వసు. ౫, ఆ.—విశే. వల గొనుట.

వలయ. సం. వి. అ. స్త్రీ 1. చేతులయొక్కవిభూషణముల ఆడుది; 2. భూమి. అ. న. ము. 1. పరిమడి; 2 పైరు; 3. ధాన్యరాశి; 4. పుర ద్వారము; 5. యుద్ధము.

వలతి. దే. వి. స్థానము. "ఎ, గీ. వచ్చెవలకూబరుండున్న వలతి కతివ." య. ౨, ఆ.

వలదు. దే. వి అధిక్యము. (వినికేమివలదువచ్చినది.) విశే. అధి కము. "ఉ రక్కలికింతవెట్టినసపారేఁగికాకినదృష్టుచుంబయుం, బక్కలఁడంగజక్కనికుమారునిముక్కవ మీఁజనేర్పురా, తక్కలి మీటియొత్తియెడఁజేరిచిముఖ్యలదీఱునట్లుగా, నక్కటముద్దులాడవలదా వలదా యిటువంటి భాగ్యముల్." పా. ౧, ఆ.

వలదొర. దృ. వి. మన్మథుఁడు, రతిపతి. అని. ౨, ఆ. (ఇట్లు వల రాయఁడు మొ.)

వలన. దే. అవ. పంచమీవిభక్తియందువచ్చెడి యొకానొక ప్రత్య యము.

వలనము. సం. వి. అ. న. 1. కంటిపాపతిరుగుడు, 2. తిరు గుడు. పుం. ఇత్థి.

వలను. దే. వి. 1. దిక్కు, "వ. అతనిపోయినవలనెఱుంగుడురేని యానతిండు." భార. అర. ౨, ఆ.- 2. పార్శ్వము, "క. ఉరగ పతితలలవలనురు, తరజవమునసమరులూఁది." భార. ఆది. ౨, ఆ.—3. ఉపాయము; "ద్వి. ఈనాగపాశంబు విప్పుడు నాయు టకు, వానరేశ్వరులూరవలనుచెప్పెదన." రా. యు, కాం.— 4. నేర్పు, "వ. ఇంతనవలనుగలవారలంబంచి యాతనినిమ్ముగా నెఱుంగవలయు." భార. అర. ౨, ఆ.—5. ప్రదక్షిణము; "ద్వి. అమరేంద్రు దెస విహాపాశంబుగాంచి, ప్రమదంబుమీ ఱంగ వలనుగావచ్చి." రా. బాల, కాం.—6. శకునము, "ఎ, గీ. వలనులెప్పెనమిక్కిలివలరుకొనుచు." య. ౨, ఆ.—7. విధ ము; "సత్రమెవ్వలనఁజేసిరి." శాం. ౪, స్కం.—8. ఒప్పి దము; "నూతిక్యస్యపుణకవలనుఁబూని." భార. ద్రో. ౪, ఆ.— 9. శుచిత్వము, "సే. వార్విహాన్తానీయతితోవలనుగలిగి, యుత్త రంబొంటెడఁదూర్పుదిక్కొండఁజూచి, జానుమధ్యంబులందుహస్తం బులుండఁ, గుడుచునదివవిత్రస్నంబుగఁజివచేన్న." మార్క. 3, ఆ.—10. అనుకూల్యము; "ద్వి. వలనుశెప్పెనవిందవచ్చేవీత విశ." పా. ౪, ఆ.—వి. 1. కుడి, దక్షిణము, "వలనౌహాస్తం బునక." ధర్మా. ౧, ఆ.- 2. యుక్తము. "మఱియుండు మార్గంబు వలనుగాదు." రా. కిష్కిం, కాం.

వలపల. దే. వి. (వలను+వల.) దక్షిణభాగము. "ఎ, గీ. వల పలాదిగాఁగజలములఁదడియఁగ, మట్టివార్వవలయు." విజ్ఞా. ఆచా, కాం.

వలపలగిలుక. దే. వి. రేఫముయొక్కరూపాంతరనామము.

వలపలించు. దే. స. క్రి. వలగొను, వలచుట్టు. "వ. గాంధారి నందనుండు వలపలించిచుట్టుకొనిరానదినరకుసేయకబకవైరి దావ లించితిరిగిన." సం. "దక్షిణంమండలంరాజక ధార్తరాష్ట్రోభ్య వర్తత, సవ్యంతు మండలంతత్ర భీమసేనోభ్య వర్తత". భార. శల్య. ౨, ఆ.

వలపు. యు. దే. వి. వాసన. "అటతోఁటవలపుల్." రామా. 3, ఆం.—వై. 1. కోరిక, (చూ. బాపిరపోతు మొదటియర్థము.) 2. కామము.

వలపుకత్తె. వై. విశే. కామముగలది, కాముకి. (మొదటిరూపము వలపుకత్తియ.)

వలపుకాఁడు. దే. విశే. కామముగలవాఁడు, కాముకుఁడు.

వలపుకీలు. వై. వి. పోఁకముడి, నీవి. "ఎ, గీ. అనుచుఁదగఁబుజ్జగించి హస్తాంబుజములఁ, బలపుకీలుదీమల్పుభూవల్లభుండు." నై. ౭, ఆ.

వలపుమోపరి. దే. వి. వాయువు, గంధవహుఁడు. "సీ. వలపుమోపరితయ్యావలమూలదయ్యంబుగుండులకలకట్టువందుదండి." అచ్చ. బాల, కాం.

వలపురాయఁడు. వై. వి. మన్మథుఁడు, రతిపతి. (చూ. నీరాల రెండవయర్థము.)

వలభి. సం. వి. ఈ. స్త్రీ. 1 కాశిక, 2. చంద్రశాల.

వలమానము. సం. విశే. (అ. ఆ. అ.) 1. తిరుగుచున్నది; 2. చలించుచున్నది.

వలము. దే. వి. 1. విస్తారము, "ఎ, గీ. ముప్పదియోజనముల, పొడుపుపదియోజనమ్ములవడిమివలము, గలుగునగ్గిరి." సం. "దశయోజనవిస్తారస్త్రింశద్యోజనముచ్ఛ్రితః." రా. సుం, కాం.- 2. పొల్లపు విశే. స్థూలము. (చూ. బ్రదిమి)

వలమురి. దే. వి. (వలను+మురి.) దక్షిణావర్తశంఖము. (చూ. ఉత్తిది మొదటియర్థము, ముడుఁగుమూడవయర్థము.)

వలమురితాలుపు. దే. వి. విష్ణువు, శంఖపాణి. "చ. వలమురితాలుపింకనిలవమ్పులమాననుమచ్చెకంటినా." పాండు. ౫, ఆ.

వలయము. సం. వి. అ. పుం, న. కడియము. పుం. 1. కుండలాకారము; 2. కంఠమాల

వలయితము. సం. విశే. (అ. ఆ. అ.) చుట్టఁబడినది.

వలయు. యు. దే. అ. క్రి. 1. ఇష్టమగు; "వలయునాహారములు." భార. అశ్వ. ౪, ఆ. "వలచిననేలుము." భార. విరా. ౧, ఆ. 'ఇది వలయునా? వలవదు.'—2. ఆవశ్యకమగు, "మాకురక్షకుఁడొకమహీపనుఁడువలయు." భార. శాం. ౨, ఆ. "దేవహితమునీనిఁదీర్పవలయు." భార. అర. ౨, ఆ. "వచపవలెనెదూతభావముపేక్షించి." భార. అర. ౨, ఆ. "వలదుకుక్కలవిసువంగ." పాన్. ౪, ఆ.—3. యుక్తమగు; "క. దానికి నోర్వఁగవలయుం, గానికవలవలదు." భార. కర్ణ. ౧, ఆ.—4. ఒహితమగు (ఈయర్థమందిది విధ్యాదన్యర్థకమయి విధినిషేధములను దెలుపును.) "తే. కదఁగినేఁడురథమ్ముపృగడవ వలయు." భార. విరా. ౪, ఆ. "ఇదుమకుడువవలెను." భార. విరా. ౨, ఆ. "అనుగవలదు." భార. ఉద్యో 3, ఆ. (అది. శబ్దముచేత ప్రార్థనమునకు.- "వ తరువాతి వృత్తాంతంబుకృపాయత్తచిత్తంబున నానతీవలయు." పాన్ 3, ఆ.- శాపమునకు.— "అరదంబు చక్రంబుపుడమిఁగ్రుంగవలయు." భార. కర్ణ. ౨, ఆ.) (దీనికి మొదటియర్థమునందు సాధారణముగఁ బ్రథమాంతనామపదంబకర్తయగు. రెండవయర్థమునందుఁ బ్రథమాంతనామపదంబుగాని అన్నంతక్రియాపదంబుగాని కర్తయగు. మూడవయర్థమందును నాలుగవయర్థమందును తఱచుగ అన్నంతక్రియాపదంబులె కర్తలగు. "చ. వలదని యింతచెప్పినను వారిరి నైకడుపేగపాటుపై, బలుమటుచల్లెదందొడరఁపాతెదు." (ఇత్యాదిస్థలములయందువలదనుక్రియకుఁగర్తయధ్యాహార్యము.) భార. విరా. ౨ ఆ. కొన్నియెడల కర్తృభూతక్రియావృత్తియగుధాతువుపనిమాలుగాభావ ప్రత్యయాంతశబ్దంబును నయ్యెడి. "వ. ఎవ్వరిం దాటించుటవిధునకువలయును." భార. అను. ౧, ఆ. మతియును మొదటి రెండవ నాలుగవ యర్థములయందు కర్తృర్థభూత వ్యతిరేకార్థములయందును, మూడవయర్థమందు, కర్తృర్థ వ్యతిరేకార్థములయందును, దీనికి ప్రయోగములుకానఁబడుచున్నవి.)—వై. వలయితముగు. "క. విడివడిజలమధ్యమునకుఁ గడువేగముకముకమేగ గ్రక్కునలోకృం, బడనెలుక వానిఁబొదగని, వడిఁగాకము నెగసెమ్పగమువలయంబాతెక." పంచ. నా. ౨, ఆ.

వలరాచేపని. దే. వి. గ్రామ్యధర్మము. నీలా. ౧, ఆ

వలరాజు. వై. వి. మన్మథుఁడు, రతిపతి. "సీ. వలరాజువేమించు వహిఁగాంచితులకించు నలయాంచఁగిటినొంచియలఁచిఁటులు." ఉ, రా. ౪, ఆ. (ఇట్లు వలఱేఁడు మొ.)

వలవంత. దే. వి. మన్మథవ్యథ. "సీ. వలవంతనంతాపమొలసియుఁ జెల్లాకచలిదిఁరిఁ దోడ్తోన శమునమొంద." పారి. ౫, ౭, ఆ.

వలవల. దే. వి. 1. ఏడ్పులయందగు ధ్వన్యనుకరణము. "సీ. తలుకునిద్దంపుటద్దపుమోముకళతప్పె వలవలకన్నీరుఁ బడుచుకప్పె" అని. ౨, ఆ.—2. వ్రాలుటయందగు ధ్వన్యనుకరణము. "చ. నేలపై, వలవలవ్రాలఁ గెరె దలివ్రాలిన పుత్తడి బొమ్మకైవడిఁ." భాగ. ౧౦, స్కం. ఉ.

వలవలన. దే. విశే. వదలినది. "వలవలనైనదంతములు" (చూ. వగరము.)

వలస. వై. వి. రాజోపద్రవాదులచే దేశమువిడిచి పరదేశమునకుఁ బోవుట. "ముక్కలవలస త్రోవ." పాన్. 3, ఆ

వలసతీయు. దే. అ. క్రి. (చూ.) వలసపోవు.

వలసపోవు. దే. అ. క్రి. రాజోపద్రవాదులచే దేశమువిడిచి పరదేశమునకుఁబోవు.

వలాహకము. సం. వి. అ. పుం. 1. మేఘము, 2. కృష్ణుని రథ్యములలోనొకటి; (చూ. రథ్యము.) 3. పర్వతము. డు. రాక్షసుఁడు.

వలి. ఉభ. దే. వి. 1. శైత్యము, "ఎ, గీ. వానలకు నెండలకుఁ గరువలివలికి, నైఁచి." అచ్చ. సుం, కాం.—2. కంపము. విశే. శీతము. "వలిగాడ్పు." వసు. 3, ఆ.—సం. వి. ఇ. స్త్రీ. 1. కడుపుముడుత; 2. ముడుత.

వలికి. దే. వి. పారపక్షి, బెగ్గురు.

వలిగొను. దే. అ. క్రి. (వలి+కొను.) 1. చలిగొను; "ద్వి. వలిగొన్నమెయి." పా. ౬, భా. 2. వణఁకు.

వలితము. సం. వి. అ. న (చూ) వల్గితము. విశే. 1. చుట్టఁబడినది, 2. చలనమునొందినది.

వలినుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) వళులుగలవాఁడు.

వలిపని. దే. వి. శైత్యోపచారము. నీలా. 3, ఆ.

వలిపము. దే. వి. 1. మడుఁగువస్త్రము; "వలువలిసన్నగావివలిపంబులుగట్టఁగనిచ్చి." విక్ర. ౧, ఆ—2. సన్నని తెల్లవస్త్రము. "చ. వలిపముగట్టిహారములు వైచిపటీరముపైనలందినా, దులుపటికొప్పునందుతేమ క్రొవ్వనెపోయితిమేనిఁ దాఁకియుం, దలఁచెదువారులేరని మనంబుకలంకలుదీర్చితారకాం, తలనమయుష్కలంబులకుఁ దార్చిరిదూతికలట్టిపెన్నెలన్." పా. ౨, ఆ.- విశే. 1. పరిశుద్ధమైనది, "వలిపపుసన్నకోకలను." ఉత్త. 3, ఆ.—2. తెల్లనైనది. "శే తారాధిపుకిరణకదంబకంబు, చిలికఁ బలుచనివలిపంపు జలుఁకుమంచు." పా. ౨, ఆ.—(వృత్తియందు అంత్యవర్ణము వికల్పముగా లోపించును. "సీ. కలువచుప్పాళ్లచేఁగనమైనవెన్నెల వలిపవెన్నెలలోనవడిచిలేర్చి." పా. ౨, ఆ. "వలిపచెంగావిపావడ." శకం. 3, ఆ.)

వలిపిరి. దే. వి. 1. చలి; 2. వడఁకు.

వలిపిరిగొట్టు. దే. విశే. వడఁకువాఁడు.

వలిఘము. సం. వి. అ. పుం. ఆఁడుదాని రొమ్ముచెక్కిళ్లు.

వలిభుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) వళులుగలవాఁడు.

వలిమల. దే. వి. మంచుకొండ, హిమనగము. "వలిమలయల్లువాని తలవాడనిపువ్వయి." యా. ౪, ఆ. (ఇట్లు వలిగట్టు, వలిగుబ్బలి, వలికొండ.)

వలిమిడి. దే. వి. పశువులకు కాలిమునిమలయందుఁ గలిగెడు రోగ విశేషము.

వలిమొలక. దే. వి. భీముఁడు, వాయుపుత్త్రుఁడు. ఆం, భా. ద్రో, ౫.

వలియు. దే. అ. క్రి. 1. సన్నగిలు, "వాఁకలబడినీరువలియఁ బాఱఁగ." హరి. పూ. ౭, ఆ.–2. దయ్యు. "సీ ఎదిరిన పోటులనెల్లనెఱిఁగి నెనసవారణనోడించివలియఁబోలు." హరి. పూ. ౬, ఆ.

వలివెలుఁగు. దే. వి. చంద్రుఁడు, హిమాంశువు. "క. మంద యానలచెక్కులవెలుఁగువలివెలుఁగుంజూపి." వసు. ౪, ఆ. (రూ. వలివెల్గు. "సి. వలివెల్గుతావెల్గువలఁ వారిమదనవహ్ని జ్వాలికలవేఁడినిగురఁబోలు" వసు. ౪, ఆ)

వలీకము. సం. వి. అ. న. ఇంటిచూరు, నీవ్రము.

వలిముఖము సం. వి. అ. పుం. వానరము, ముడుతలమోరమొకము.

వలుఁద. దే. విశే. స్థూలము, వలను. "చాలవలుందమెలఁగ్గైకాని." చెన్న. ౪, ఆ.

వలుకు. దే. వి. వరుకుయొక్క రూపాంతరము.

వలువ. దే. వి. 1. సన్నవస్త్రము; (చూ. వల్వ.) 2. వస్త్రము. (రూ. వలువము. చూ. వల్వ.)

వలువు. దే. వి. వలువయొక్క రూపాంతరము. "రగడ. పదియాఱ్వన్నియ బంగరువలువును, మెదలడితళుకులమేలిమిచెలువును." కళా. ౮, ఆ.

వలె. దే. క్రి. 1. వలయుకు అనుదానికాదేశము; 2. ఉపమావాచకము. "క. లలనామరుచిరతరలీ, లలనాన్పృపుఁడెత్తువేయు లాగులఁదెలుపక, వలనామదిఁదలఁచఁగనీ, వలెనాకిఁకనాప్తులైనవారుం గలరే." రుక్మి. ౨, ఆ.

వలెవాటు. దే. వి. వల్లెవాటుయొక్క రూపాంతరము. (వల్లెవాటుగా మెలిపెట్టినైచుకొన్న యుత్తరీయమునకు.–"సీ. ఉదరిబంగరుచ్రాఁత పొంబట్టువలెవాటు సడలించివెసఁ గట్టి శలివిజాట్టి." పాండు. ౧, ఆ)

వల్కము. సం. వి. అ. న. 1. చెట్టుమీఁదిపట్ట, నార; 2. లవంగపుఁబట్ట; 3. తునియ.

వల్కలము. సం. వి. అ. పుం, న. చెట్టుమీఁదిపట్ట, నార.

వల్గ. సం. వి. ఆ. స్త్రీ. (చూ.) వాగె, వాగ.

వల్గనము. సం. వి. అ. న. (చూ.) వల్గితము.

వల్గితము. సం. వి. అ. న. వేగముగానిముకఁబడి ముందటఁగాళ్లకదలించుచుపాఱెడి అశ్వధారావిశేషము. (చూ. ధార.)

వల్గువు. సం. వి. ఉ. న. కొరివెంద్రుక. పుం. మేఁకపోతు. విశే. చక్కనిది.

వల్చు. యు. అ. క్రి. స. క్రి. వలచుయొక్క రూపాంతరము. (వాసనగొట్టుటకు.–"తనువుమీఁదిపొలతల్చుబాలరిదాస." భార. అది. ౩, ఆ.)

వల్ద. దే. విశే. వలుఁదయొక్క రూపాంతరము. "భార. అది. ౪, ఆ.

వల్పము. దే. వి. విశే. వలిపముయొక్క రూపాంతరము. (అంతస్థ వర్ణలోపమునకు –"వల్పపయ్యెదవల్పుపావడ." మొ.)

వల్పు. యు. వి. వలపుయొక్క రూపాంతరము (వాసనకు.–"చెంగలువలవల్పు." పాన్వ ౬, ఆ.)

వల్మీకపాదుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పుట్టకాలివాఁడు.

వల్మీకము. సం. వి. అ. పుం, న. పుట్ట. (రూ. వల్మికము.)

వల్మీకశీంబి. సం. వి. ఈ. స్త్రీ పుట్టతిమ్మకీ.

వల్ల. దే. అవ. పంచమీవిభక్తియందు వచ్చెడు వలనయొక్క రూపాంతరము. "చలిమలవల్లనుల్లసిలు చల్లఁదనంబున." పాన్వ. ౨, ఆ.–విశే. అనుకూలము. దక్షిణాంత చూచుక నయన త్రికంబు గుణసూచనలేమియువల్లగాక." పా. ౧, ఆ.

వల్లకాడు. దే. వి (వల్లడి + కాడు) శ్మశానము. "తే. అట్టినేఁడుమీకు మధ్యాహ్నభిక్ష, బ్రహ్మపురివాడఁగాశికాపట్టణమున, నబ్బదో నాకుఁబోలెమహర్షులార, వాడవాడలనీపెద్దవల్లకాట." కాశీ, ౭, ఆ.

వల్లకీ. సం. వి. ఈ. స్త్రీ. వీణ, విపంచి.

వల్లడి. దే వి. 1. అకారణమైనయాపద, 2. కొల్ల.

వల్లడికాఁడు. దే. విశే. 1 అకారణము అపదచేయువాఁడు; 2. కొల్లపెట్టువాఁడు.

వల్లభము. సం. వి. అ. పుం. మేలిజాతిగుఱ్ఱము. విశే. ప్రియము.

వల్లభుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రియుఁడు; 2. అధిపతి.

వల్లము. దే. వి. వరహాలజోలె. "సీ. వల్లంబుపోవాదునైక్యుని శేవకుగాలుకాలినపిల్లి క్రమముతోఁప" హంస. ౧, ఆ.

వల్లరసి. దే. వి. ఒకానొకచెట్టు.

వల్లరి. సం. వి. ఈ స్త్రీ. 1. చిగిరించినలేఁతకొమ్మ, పూచినలేఁతకొమ్మ. (అనికొందఱు.) పూగుత్తి. (అనికొందఱు.) (చూ. మంజరి.) 2. తీఁగ.

వల్లవుఁడు. సం వి అ. పుం. 1 గొల్లవాఁడు, 2. వంటవాఁడు; 3. భీముఁడు.

వల్లి. సం. వి. ఈ. స్త్రీ. తీఁగ, లత, వ్రతతి

వల్లించు. దే. స. క్రి. వల్లెవేయు. అం, ప్రే. వల్లెవేయించు. "వల్లించు శ్రీరామనామ మధామాధురిపాధురీతి." పాండు. ౪, ఆ (చూ. వల్లె.)

వల్లిగము. దే. వి. బొక్కెనమీఁదియినుపవలయము.

వల్లియ. దే. వి. వల్లెత్రాడు. "వ వల్లియలునైచికోడెలంబట్టి." హరి. పూ. ౫, ఆ. (చూ. వల్లె.)

వల్లినూరణము. సం. వి. అ పుం. పుల్లబచ్చలికీ.

వల్లువము. దే. వి. వరహాలజాలె, వల్లము. "పెనంగవల్లువము దించి." ఆము ౬, ఆ.

వల్లూరము. సం. వి. అ. స్త్రీ. అ. పుం, న. 1. కటజాడు; 2. వందినంజాడు.

వల్లె. దే. వి. 1. పశుబంధనరజ్జువు; "ఎ, గీ. వల్లెనైచుపారెవ్వరు మల్లురాల." ఉ, హరి. ౪, ఆ.–2. వరుణునిపాశము; 3. చెప్పి

నది మరలమరలఁజెప్పుట అవశ్య. అంగీకారార్థకము. "క. వల్లెయని రాజనందను, లల్లనవనమెక్కి." భార. ఆది ౬, ఆ

వల్లెతాళ్ళు. దే. వి. [illegible], పాశి (చూ. వల్లెగాళ్ళు.)

వల్లెవాటు. దే. వి 1. వల్లెయొక్కవాటు [illegible] వల్లెవాటు [illegible] తెంచేతనీవిఁగప్పంచుకొనుచు" కళా. 3, ఆ.—2. వల్లెవాటుగా వెలిపెట్టిన మరొక్క యుత్తరీయము. (చూ. వలెవాటు.)

వల్వ. దే. వి. వలువ యొక్కరూపాంతరము [నన్నవర్ణమునకు.—"సీ. మొనసినతమిఁబోలు [illegible] వల్వ నేల తోడ." (ఇక్కడ వం[illegible] నన్నమురూపమగును) య. ౨. ఆ] (చూ వల్వము "[illegible] వల్వంబు [illegible] మెరసిగ." అను. ౬, ఆ)

వశ. సం. వి అ స్త్రీ. 1. ఆఁడేనుఁగు, 2. గొడ్డుటావు, 3 అప్స 4. కూఁతురు, 5. పెండ్లాము; 6 [illegible]. వి౦ లోఁబడినది.

వశంవదుఁడు నం. విం (అ ఆ. అ) లోఁబడి చెప్పినట్లు మాటలాడువాఁడు.

వశక్రియ. సం. వి. అ స్త్రీ వశముచేసికొనుట మంత్రతంత్రాది కర్మము.

వశము. సం వి అ పుం. 1 లోఁబడుట 2. [illegible], 4. ప్రభుత్వము. విం. లోఁబడినది.

వశవర్తి. సం వి౦ [illegible]

వశి సం. విం (న్. ఈ. న్) 1. లోఁబడినవాఁడు, 2 ఇంద్రియనిగ్రహముగలవాఁడు.

వశికము. సం. విం. (అ. ఆ. అ.) శూన్యము.

వశికము. సం. వి. అ. న ఇంగువ. పుం. 1. [illegible], 2. [illegible]. (చూ. వసిరము.)

వశీకరణము. సం. వి అ న. మందుమాఁకులచేత లోఁబడునట్లు చేయుట

వశీకరించు. సం. స క్రి. మందుమాఁకులచేత లోఁబడునట్లు చేయు

వశ్యము సం. విం (అ. ఆ. అ.) మందుమాఁకులచేత లోఁబడినది.

వశ్యౌషధము. సం. వి అ. న. [illegible]

వషట్కృతము. సం. విం. (అ. ఆ. అ) అగ్నియందు వేల్వఁబడినది. (హవిస్సు)

వస. ఉభ. వై. వి. ఒకమందుదినుసు. సం. ఆ. స్త్రీ. [illegible] క్రిందనుండెడి యుల్లిపొరవంటి క్రొవ్వు, వప.

వసంతద్రుమము సం వి. అ. పుం. మామిడి, ఆమ్రము.

వసంతము. ఉభ. దే. వి. పసుపునసున్నముకలిపినయొల్లనీళ్లు సం. అ. పుం 1. ఒక ఋతువు; (చూ. ఋతువు.) 2. ఒకానొక రాగము.

వసతి. ఉభ దే. వి. సౌఖ్యము. (అక్కడ నీళ్లవసతిలేదు.) విం. సౌఖ్యకరము (ఆచోటు నాకు వసతిగానున్నది.) సం. వి. ఇ స్త్రీ. 1. ఇల్లు, 2. ఉనికి; 3. రేయి, 4. బుద్ధాలయము

వసనము. సం. వి. అ న. 1 ఉనికి, 2. వస్త్రము.

వసనాభి. వై. వి. గ్రా. విషవిశేషము, వత్సనాభి.

వసపడు. వై. అ. క్రి. (వసము+పడు.) "క. వసుధరుపుత్రాదికులు, రవ్వకసము [illegible] వారించుటకుకా, వసపడఁదట మతిరాజ్య, వశ్యసము వారింపనెంగవాఁడెవ్వఁడుకా" అను. ౪, ఆ

వసపోవు దే అ. క్రి. (వసము+పోవు.) [illegible]. "సీ. [illegible] వసపోనిదిలువెట్టిరనిలెటి [illegible]" పాంచా. ౨, ఆ.

వసము. వై. వి స్వాధీనత, [illegible] "క. అనఁ గనఁదాఁకమీన. దఱచైవారి నెత్తురు గ్రక్కుపోటులకా, వసమటేతూలుమండియు ను." భార. కర్ణ 3, ఆ. "క అసన్నకళక్తిచేఁజడుఁడనైవరిరక్షణ మెప్పుగాంచితీ, వసమునఁజిక్కినిక." హరి. ఉ ౯, ఆ.—విం 1 అధీనము, (చూ. [illegible]) 2. శక్యము*. "హరికి [illegible] వసమేయెంతటివారికి." హరి. పూ 3, ఆ.

వసల దే. వి కొయ్యకు [illegible] కొయ్య. (చూ. వసలా.)

వసార. దే. వి [illegible] పడిమ, పంచోది (చూ వసారా)

వసి ఉభ. దే. ఉప. మిక్కిలి. (క్రియకుముందు వసిమాలు, వసివాడు, వసివాటు. విశేష్యమునకుముందు వసితోఁకు) వై. వి. 1. కొనచెక్కినకొయ్య, 2 మీఁదుమొనగానాటిన మేకు 3 ముల్లు* సం ఇ పుం. ఉనికి

వసించు. సం. అ క్రి. వాసముచేయు, ఉండు

వసిగొను దే. " క్రి. (వసి+కొను) [illegible], ఉత్సాహించు. "ద్విప వసిగొనివారిముకేవసలునన్నింగ [illegible] సృగము." భాగ ౬, స్కం.

వసివాళ్లు. దే. వి బ (వసివాడు+లు) మిక్కిలి వాడుటలు. "ఎ, గీ. కందకుండఁగవసివాళ్లు పొందకుండ" చంద్ర.

వసుంధర. సం. వి. అ స్త్రీ. భూమి, వసుధ, నేల.

వసుకము సం. వి. అ స. [illegible]. పుం. 1 జిల్లేడుకీ; 2. బకపుష్పముకీ.

వసుగర్భ. సం. వి. ఆ. స్త్రీ. భూమి, [illegible].

వసుదేవుఁడు. సం. వి. అ పుం కృష్ణునితండ్రి.

వసుధ. సం వి ఆ. స్త్రీ భూమి, మహి, మేదిని, నేల

వసుమతి. సం. వి ఈ. స్త్రీ.——పై.——

వసులపాఁతఱ. దే. వి (వసులు+పాఁతఱ.) ఒకదినుసుపందెపుపంటా "ఎ, గీ. వసులపాఁతఱలేరెండ [illegible]" (ఇక్కడ వసులపాఁతఱలనఁగా వసులపాఁతఱలవంటివాటనుట.) పా. ౨, ఆ

వసులు. దే. అ క్రి తొలఁగు, అరువరిల్లు.

వసువు. సం. వి. ఉ న. 1. బంగారు, 2 రత్నము; 3. ధనము. పుం 1. బకపుష్పముకీ; 2 వలువు, 3. కిరణము; 4. అగ్ని; 5. [illegible], 6. గణదేవతావిశేషము. (అష్టవసువులు.- ఆపుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, అధ్వరుఁడు, అనిలుఁడు, ప్రత్యూషుఁడు, అనలుఁడు, ప్రభాసుఁడు.) (ఇవి మఱియొక్కచో వేఱొకక్రమముగా చెప్పఁబడియున్నవి.) విం. మధురము.

వసూలు. హిం వి. కిస్తు, పోగుచేయుట.

వస్తము సం. వి. అ. న. ఇల్లు, గృహము, గేహము.

వస్తాదు. హిం. వి ఉపాధ్యాయుఁడు, యజమానుఁడు.

వస్తి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. బద్ది, 2. పొత్తికడుపు.

వస్తువు. సం. వి. ఉ. న. పదార్థము, ద్రవ్యము.

వస్త్యము. సం. వి. అ. న. ఇల్లు, గృహము, సద్మము.

వస్త్రము. సం. వి. అ. న. వలువ, వసనము.

వస్నస. సం. వి. అ. స్త్రీ. వస్న ప్రసరము.

వస్నము. సం. వి. అ. న. 1 వస్త్రము; 2. ధనము; 3. కూలి, 4. వెల.

వహనము. సం వి అ. న. 1. వహించుట, 2. ఓడ.

వహము. సం. వి. అ. పుం. 1. ఎద్దుమూఁపురము; 2. వాహనము.

వహి. ఉర్ధ. దే. వి. 1. లెక్కపుస్తకము, 2. పుస్తకము, 3. విధము. "సీ. ఒకకొన్ని శిగరలునొక కొన్నియంబరు లొకకొన్ని వహుల పూపోత్కరములు." పాండు. ౪, ఆ. సం. విశే. (న. ఈ. న.) వహించువాఁడు.

వహించే. సం స. క్రి. తాల్చు. (వహించు అనియు.)

వహేలనము. సం. వి. అ న తిరస్కారము. తెగడిక.

వహ్ని. సం. వి. ఇ. పుం. 1. అగ్ని, 2 చిత్రమూలము.

వహ్నిశిఖము. సం. వి అ. న. 1. కుంకుమపువ్వు; 2. కుసుమపువ్వు.

వహ్నిసంజ్ఞికము. సం. వి. అ. పుం చిత్రమూలము.

వళక్షము. సం. వి. అ. పుం. తెలుపు. విశే. తెల్లనిది

వళాగ్రము. దే. వి. క్రముకభేదము (అప్ర.)

వళావళి. దే. వి. 1. కుసూహలము, "ఉ. అంబురుహాక్షినాసికనిజాన్వయశత్రుప్రజాభ్రమూ, సంబుఁగరంబుగల్చుట మనంబునఁబెట్టి తదీయ పార్శ్వయు, గ్గంబుననిన్నసేవకఁగ్రాలదు నీక్షణతారకాఖ్యరో, లంబకదంభకుల్ పెనువళావళినెంతయుఁబంధిమించుచుణ్." ప్రభా. ౨, ఆ.—2 విజృంభితము. "విపులవైరమరాటులు సేయునివ్వళావళి, వకులకుదాఁగుటో." భాను. 3, ఆ. "సీ. అలితావసేందుమండలపాండురచ్ఛాయవసరుహావళివళావళి యడంప." వసు. 3, ఆ.

వళి. సం. వి. ఇ. స్త్రీ. 1 కడుపుమీఁదిముడత. 2. ముడుత. 3. యత్యక్షరము.

వళిరుఁడు. సం. విశే (అ. ఆ. అ) మెల్లకంటివాఁడు. (రూ. వలిరుఁడు.)

వళుకు. దే. వి. తగవు. "బంగరుంగొంచెముకానిమేనికళుకుల్ వళుకుల్ వదరించు" రా, వి ౪, ఆ.

వా.

వా. వై. వి. 1. నోరు; "త. ఇ, స్వదునరుఁగాంచిమీరతనిపోటు నుతించుచుభీతినిట్లువా, విడిచియనేకధంగిఁబృథివిపతివేఱిఁడిఁడియుటొప్పునే." భార. విరా. ౪, ఆ.—౨ ఖడ్గధార. "ఉ. వా, తప్పుకత్రెపినొక్కమొగిఁ దార్కొనిభీమువికరంబువక్షముణ్." వై. ౨, ఆ.

వాంచే. వై. ప్ర. వంచుయొక్కరూపాంతరము

వాంఛ. సం. వి. అ. స్త్రీ. ఇచ్ఛ, కాంక్ష, కోరిక.

వాంఛించే. సం. స. క్రి. ఇచ్ఛించు, కాంక్షించు, కోరు.

వాంఛితము. సం. విశే. (అ ఆ. అ.) కోరఁబడినది.

వాంతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. వాంతిచేయఁబడినది, 2. వెడలఁగ్రక్కఁబడినది.

వాంతి. సం. వి. ఇ. స్త్రీ. 1. వమనము, 2. వెడలఁగ్రక్కుట.

వాంశికుఁడు. సం. వి అ. పుం. పిల్లఁగ్రోవి యూఁదువాఁడు.

వాఁక. యు. దే. వి. వైపు (రూ. కరువాఁక మొ.) వై. ఏఱు. వరదవాఁక దొరకమూఁక.) విశే. వంకర. "తే. కడునదవిఁదీర్చునొకవాఁకకనుమలోన." పర. ౪, ఆ.

వాఁకతాలుపు దప్. వి. శివుఁడు, గంగాధరుఁడు. "వలిగుబ్బలిపట్టియు వాఁకతాలుపుణ్." పాండు. ౧, ఆ.

వాఁకుడు వై. వి. కంటగారిక.

వాఁగరత. వై. వి. (వాఁగులు + అరత.) సముద్రతీరము. (రూ. వాఁగర్త.) (వ్యుత్పత్తియందేకపదవాంఛ:ము.)

వాఁగడుపు దే వి. (వాఁపు + కడుపు.) వాఁపుగలకడుపు "సీ. చిదవరాలతోఁబెరుఁగువాఁగడుపులొబల్లసల్లడిలండుఁడ్రుళ్లపడిఁగ." కు. 3, ఆ.

విడుపరి. దే. విశే. (విడుపు + అరి.) 1. పరిత్యాగశీలుడు; (చూ. విడుపు.) 2. త్యాగశీలుడు. "విడుపరితనపుబలి." యు. ౫, ఆ.

విడుపు. దే. వి. 1. విమోచనము, పరిత్యాగము; "అ. విడుపు వలయునశలవిషయవాంఛలయందు, విడుపుబోలుగణముపెదల యందు, గానరైరిబుధులు కలదివటిత్యాగ, శీలునకునసాధ్య సిద్ధి యందు." భార. అర. ౫, ఆ –2. త్యాగము, దానము. "ఎ, గీ. పుడమి, వేల్పులకుచ్చైడియునగడు విడుపుబిలు, వింటికొద వేమియును లేకయుండెగడలి." యు ౧, ఆ.

విడుపుర. దే. వి. విడుదల, విమోచనము. "క. మనమునఁగృపవఱ్ఱ ట్టినుఁ, బ్లనయనుఁగడైనయునికిలాగెండబెట్టిఁ, గనియెన విడుపుర." స. "కథంవాశవిముచ్యేనదృష్టాత్సాధియాత్." భార. స్త్రీ. ౧, అ.

విడువడు. ద్వ. అ. క్రి. (విడుపు పడు.) విడివడు. (నా. దుడుకుడు.)

విడూరము. సం. వి. అ. పుం. విదూరముయొక్క రూపాంతరము

విడెము. వై. వి. తాంబూలము. (విడియముయొక్క రూపాంతరము.)

విడ్చు దే. ప్ర. విడుచుయొక్క రూపాంతరము "బాలవదము దీపునకముపిడ్వ" భార మహా ౧, అ.

విడ్డూరము. వై. వి. మాశ్చర్యము*. విశ. మూర్ఖము*.

విడ్పు. దే వి విడుపుయొక్క రూపాంతరము (విమోచనమునకు — "ఉ. దాక్షకృతినాజనయిత్రికివిడ్పుధంబునన్, రాకముద్రివళ్ళనిర్ణ మమనంబునఁబొంగుదువిడ్పుగలిగన్" భార. ఆను ౧, అ.)

విడ్యము. వై. వి విడియముయొక్క రూపాంతరము ... తరుణాభావనధగధగద్దళనమణుల, హస్తకొల్పిరిలేఁతవిడ్యములదా ను." పాండు 3, అ

విడ్వరము. సం. వి. అ. న ఉపద్రవము ౭, పు ౨, అ

వితె. వై. వి విత్తయొక్క రూపాంతరము. శకాం. 3, అ

వితండ. సం. వి. అ. స్త్రీ. స్వపక్షపాతముగ వాదించెడువాదము. అ. పుం. మ. తెలుపురకుపెసెడు రోగము.

వితంతువు. సం. వి. ఉ. స్త్రీ. ముండమోపి, విధవ.

వితంసము. సం. వి అ పుం. మృగములను పక్షులనుఁబట్టెడు ఉరిత్రాడు.

వితతము. సం. విశే. (అ. అ. అ) విరివిచేయఁబడినది.

వితతి. సం వి ఇ స్త్రీ. 1. విరివి; 2. సమూహము.

వితథము. సం. విశే (అ అ. అ.) అసత్యమయినది (మాట.)

వితమరి. ద్వ. విశే (వితము+అరి.) కార్యదక్షుఁడు.

వితము. వై. వి. విధము. "ద్వి. ప్రతిబింబసంకల్పభవకల్పలతిక, వితమునసకులిగవి భ్రమోన్నతియు." విష్ణు. ఉ ర, అ.

వితరణము. సం. వి అ. న. విడుపు, దానము, ఈవి.

వితరణి. సం. వి ఇ. పుం. దాత, ఈఁగాఁడు. "క. ఇచ్చినవస్తు మెల్లను, విచ్చలవిడిసప్రదాత వితరణిగాఁడే." వి క్ర. ౨, అ.

వితర్కము. సం. వి. అ. పుం 1. ఊహ, 2. సంశయము

వితర్కించు. దే. అ. క్రి. 1. ఊహించు, 2 సంశయించు.

వితర్ది. సం. వి. ఇ స్త్రీ. అరుఁగు. (చూ. వితర్దిక. అ స్త్రీ.)

వితస్తి. సం. వి. ఇ పుం, స్త్రీ. (చూ) జేన.

వితా. వై. విశే. వ్యర్థము. "వితాతాలువేల్పుకూఁకదేఁజనికమం దలంబుమడిబాలఁగరంగదే." య. 3, అ.

వితాకు. దే. వి. 1. విశ్చేష్టత, 2. పారవశ్యము; "ద. గడెతడ వాతఁడొక్కపనిగాఁ జనియింటికి రాకయుండినన్, దడఁబడుమీఁదఁబుంగదువితాకుననుండుమదన్నవోళ్ళ." శకాం. ౨. అ — 3. పరాకు; "సీ. ఉబితాకునమేఁతయెడనైతిఁ గాత్రోదిగోరసంక కనుచుఁదాశరిగనౌకతె" య. ౫, అ.-విశే. 1. విశ్చేష్టితుఁడు విశ్చేష్టితురాలు; "పారుకుమపాప్మసిల్లు మదిఁజొక్కువితాకళ్ళ." ఇలా. 3, అ.—2 పరవశుఁడు. "క కనుఁద్రామివొక్కఁజెల్లిన, యనుభునసందఱుబితాకులైయుండంగన్" విజ ౧, అ.

వితాకుఁడు. దే. విశే విశ్చేష్టితుఁడు. "వ. కదలింపలేకఁబో కుండై." గామా. ౭, అ. "క. సలుదికుల్, కనుఁగొనుచు వితాకుఁడని, దసనేసయుండి" ఖంచ. వెం 3, అ

వితాకుపడు. ద్వ. అ. క్రి విశ్చేష్టితుఁడగు. "మారము దప్పికంప లన్ చిక్కువడిన్ వితాకుపడి చింతమునంగుచు." ద్వి. 3, అ.

వితానము. సం వి. అ. న. వృత్తవిశేషము. పుం, న. 1. మేలు కట్టు, 2. యజ్ఞము, 3 విరివి. పుం, 1. సమూహము, 2. అవ సరము విశే 1. మందము 2. శూన్యము.

వితావితి. వై. విశే మిక్కిలి వ్యర్థము. "ఉ. పేరోకటబ్బెరాముననుఁ నెన్నుపొసంగన, చంద్రముఖలో, ధారికిరొక్కయొద్దదివితావిత సీర ము.లేమిఁగాభ్రసన్, పిరికిఁజంటిపోఁగునువిశేషములేశిఖాదిభిక్షు వం, చేసుఁబునెమ్ముగజ్జమనమ్ముద్ధగఁ బాదజాలుందురవ్వరిన్." శకాం ౪, ౯.

వితీర్ణము సం. విశే. (అ. అ. అ) 1 దాటఁబడినది; 2. ఇయ్యఁ బడినది.

వితీర్తి. సం. వి ఇ. స్త్రీ. ఈవి, వితరణము.

వితున్నకము సం వి. అ. న 1 కొతిమిరి. 2. మయిలుతుత్త ము. పుం నేలఉసిరికె.

వితున్నము. సం. వి. అ న. 1. నీరుచెంచలికె; 2. పాఁచికె.

విత్త దే. వి. మిక్కిలి చిన్నగోన

విత్తనము. దే. వి. విత్తు, బీజము.

విత్తము సం వి. అ. న. ధనము. విశే. 1. తెలియఁబడినది, 2. పొందబడినది. 3 ప్రసిద్ధినొందినది; 4. విచారింపఁబడినది.

విత్తు దే. స. క్రి. (విత్తనములు.) చల్లు. వి. విత్తనము.

విదగ్ధుఁడు సం. విశే (అ అ. అ) 1. నేర్పరి; 2. జారపు రుషుడు.

విదరము సం వి అ. న చీల్చుట, వ్రచ్చుట.

విదర్భ. సం. వి అ స్త్రీ. ఒక పట్టణము. అ పుం. ము. ఒకదేశము.

విదళనము. సం వి. అ న. 1 మిక్కిలి ఖండించుట; 2. మి క్కిలి భేదించుట.

విదళము. సం వి. అ న. కందులు మొదలగువానిపప్పు.

విదళించు సం. స క్రి 1. మిక్కిలి ఖండించు. 2. మిక్కిలి భేదించు.

విదళితము. సం. విశే. (అ. అ. అ.) 1 మిక్కిలి ఖండింపఁబడి నది, 2. మిక్కిలి భేదింపఁబడినది

విదారకము. సం. వి అ. పుం 1. చెలమ; 2. పిల్లకూయి. విశే. చీల్చునది.

విదారణము. సం. వి. అ. న. 1. చీల్చుట; 2. చంపుట. 3. యుద్ధము (ప్రవిదారణము అనియు.)

విదారి. సం వి. ఈ. స్త్రీ. 1. తెల్లనేలగుమ్మడికె; 2. ముయ్యాకు పొన్నకె; 3. వ్యాధివిశేషము.

విదారించు. సం. స క్రి. చీల్చు, వ్రచ్చు.

విదారిగంధ. సం. వి ఆ. స్త్రీ. ముయ్యాకుపొన్నకె.

విదిక్కు. సం. వి. క్. స్త్రీ. రెండుదిక్కులనడుమ, మూల.

విదితము. సం. విశే. (అ. అ. అ.) 1. తెలియఁబడినది; అ అంగీకరింపఁబడినది

విదియ. వై. వి. (పక్షమందు) రెండవతిథి

విదీర్ణము. సం. విశే. (అ. అ. అ.) చీల్పఁబడినది.

విదురు. దే. అ. క్రి. విదులుటకు మొదటిరూపము. (చూ. విదురుచే)

విదురుఁడు. సం. వి. అ. పుం. ధృతరాష్ట్రునితమ్ముఁడు విశే. 1. తెలియఁజేయువాఁడు, 2. తెలిసినవాఁడు.

విదురుచే. దే. ప్ర. విదురఁజేయు; విదిలించు. (రూ. విదుర్చు. "బిట్టుదూఁకి నల్లిక్కులఁగూల గాత్రము విదిర్చె." రా. యు, కాం)

విదురుపు. దే. వి. విదురుచుట (రూ. విదుర్పు. "తెక్కలవిదుర్పు." అను. ర, అ.)

విదులము. సం. వి. అ. పుం. 1. ప్రబ్బలి, 2. నీరుప్రబ్బలి; (చూ. విధులము.)

విదులు. దే. అ. క్రి. రాలు. (చూ. విదులుచు.)

విదులుచే. దే. ప్ర. విదులఁజేయు (రూ. విదుల్చు. "దవ్వోదవతి ధూళి విదర్చుచు లేచి." పారిజా ౨, ఆ.)

విదులుపు. దే. వి. విదులుచుట. (రూ. విదుల్పు. "వ. రేలుపట్టి తివంబోయి యాలబ్జాతతి దేతివిదుల్పులంబడి." ప్రభా ౫, ఆ)

విదువు సం. వి. ఉ. పుం. ఏనుఁగుకుంభస్థలమధ్యము.

విదుషి. సం. వి. ఈ. స్త్రీ విద్వాంసురాలు.

విదూరము. సం. వి. అ. పుం. వైడూర్యమణిపుట్టెడు దేశవిశేషము.

విదూషకుఁడు. సం. వి. అ. పుం శృంగారనాయక సచివులలో నొకఁడు. (చూ. సచివుఁడు) విశే. పరులన దూఱువాఁడు.

విదేశము. సం. వి. అ. పుం. అన్యదేశము.

విదేశీయుఁడు. సం. విశే. (అ. అ. అ.) అన్యదేశస్థుఁడు

విదేహము. సం. వి. అ. పుం. దేశవిశేషము. విశే. దేహములేనిది.

విద్దె. వై. వి. విద్య. చేదువు. "క. అద్దినమునందువిద్యు, ప్రాద్దునమేల్కాంచిబుధుఁడు భవహారాధ్యక్ష, విద్దెలతల్లిఁ బితామహుల, ముద్దియఁబూజించుననినముస్నద్ధక్తి." శివ. ౫, ఆ (మొదటిరూపము విద్దియ.)

విద్దెము. వై. వి. బాలక్రీడావిశేషము. "సీ. వ్రేలుచేతికిచ్చి విద్దెంబులాడంగ నిలిపినఁగొఁకుచునిలువనేర్చె." వి, పు, 2, ఆ. (మొదటిరూపము విద్దియము.)

విద్య. సం. వి. అ. స్త్రీ. 1. చేదువు. 2. జ్ఞానము. (చతుర్విద్యలు.—ఆన్వీక్షికి, (ఇందు విజ్ఞానము తెలుపఁబడును.) త్రయి, (ఇందు ధర్మాధర్మములు తెలుపఁబడును) వార్త, (ఇందు అర్థానర్థములు తెలుపఁబడును.) దండనీతి. (ఇందు నయానయములు తెలుపఁబడును.)—షడ్విద్యలు.- ఆకర్షణము, స్తంభనము, మారణము, విద్వేషణము, ఉచ్చాటనము, మోహనము. — చతుర్దశవిద్యలు.— చతుర్వేదములు, షడంగములు, మీమాంస, న్యాయశాస్త్రము, పురాణములు, ధర్మశాస్త్రము.- అష్టాదశవిద్యలు —చతుర్దశవిద్యలు, ఆయుర్వేదము, ధనుర్వేదము, నీతిశాస్త్రము, అర్థశాస్త్రము.)

విద్యమానము. సం. విశే. (అ. అ. అ.) వర్తమానము.

విద్యాధరుఁడు. సం. వి. అ. పుం. దేవయోనివిశేషము.

విద్యార్థి. సం. వి. ఇ. పుం. చదువుకోరువాఁడు, చదువువాఁడు.

విద్యావంతుఁడు. సం. విశే. (త్. ఈ. త్) విద్యగలవాఁడు, చదువరి.

విద్యుత్తు. సం. వి. త్. స్త్రీ. 1. మెఱపు, 2. సంధ్య విశే. మెఱుఁగులేనిది.

విద్యోతించే. సం. అ. క్రి. ప్రకాశించు, వెలుఁగు.

విద్రధి. సం. వి. ఇ. స్త్రీ కడుపులోనిబల్ల.

విద్రవము. సం వి. అ పుం 1. యుద్ధమువలనఁబాఱిపోవుట; 2. బుద్ధి; 3 నింద, 4 కాఱుట.

విద్రావము. సం. వి. అ. పుం. యుద్ధమువలనఁబాఱుట.

విద్రావితుఁడు. సం. విశే. (అ. అ. అ.) యుద్ధమువలనఁబాఱిపోయినవాఁడు.

విద్రుచే. దే ప్ర. విదురుచేయుటకు రూపాంతరము. "సీ మొగి విప్పువడి డిగేదఁగితేఁకగదిమించువికదచ్ఛదమ్ములవిద్రిచి విద్రిచి." పాండు. ర, ఆ.

విద్రుతము. సం. విశే. (అ అ. అ.) కరఁగఁబడినది.

విద్రుమము. సం వి. అ. పుం. 1. పగడము, 2. పగడపుఁ జెట్టు, 3 చిగురు.

విద్రుమలత. సం వి. అ. స్త్రీ. సువ్వగుత్తిక.

విద్వాంసుఁడు. సం. వి. స్. పుం, చేదువరి. విశే. ఎఱుకగలవాఁడు.

విద్విషుఁడు. సం. వి. అ. పుం. పగవాఁడు, శత్రువు.

విద్వేషణము. సం. వి. అ. న. 1. విరోధము; 2. షడ్విద్యలలో నొకటి. (చూ. విద్య.)

విద్వేషము. సం. వి. అ. పుం. పగ, విరోధము

విద్వేషి. సం విశే. (న్. ఈ. న్.) పగవాఁడు, విరోధి.

విద్వేషించే. సం. అ. క్రి. పగగొను, విరోధించు.

విధ. సం. వి. ఆ. స్త్రీ. సమృద్ధి అ. స్త్రీ. అ. పుం ము. 1. ప్రకారము; 2. విధి, 3. వేతనము, 4. గజకబళము. (విధాశబ్దము ప్రకారార్థమునందు పుంలింగముగాను నిఘంటువులయందు చెప్పఁబడియున్నది.)

విధవ. సం. వి. ఆ. స్త్రీ. పెనిమిటిలేనిది, ముండమోపి.

విధాతృఁడు సం. వి. ఋ పుం. 1. బ్రహ్మ; 2. మన్మథుఁడు. (చూ. విధాత.)

విధానము. సం. వి అ. న. 1. చేయుట; 2. ఆజ్ఞ; 3 పూజ, 4. గజకబళము, 5. ఉపాయము, 6. ధనము.

విధాయకము. సం వి. విధి, ఆజ్ఞ.

విధాయకుఁడు. సం విశే. (అ అ. అ.) విధించువాఁడు.

విధాయి. సం. విశే. (న్. ఈ. న్)———వై.———

విధి. సం వి. ఇ. పుం 1. బ్రహ్మ; 3. చేయుట; 3. కాలము; 4. భాగ్యము; 5. అలంకార విశేషము, 6. ఏర్పాటు. (ఇది త్రివిధము.—అపూర్వవిధి, నియమవిధి, పరిసంఖ్యావిధి.)

విధించే. సం. స. క్రి. కట్టడచేయు, ఏర్పాటుచేయు.

విధుంతుదుఁడు. సం. వి. అ పుం. రాహుగ్రహము.

విధుతము. సం. విశే. (అ. అ. అ.) విడువఁబడినది; 2. కదలింపఁబడినది.

విధురము. సం. వి. అ. న. 1. ఎడఁబాటు; 2. వైకల్యము. విశే. 1. ఎడఁబాటునొందినది, 2. వైకల్యమునొందినది.

విధువనము. సం. వి. అ. న. కదలించుట, విధూననము.

విధువు. సం. వి. ఉ. పుం. 1. చంద్రుఁడు. 2. విష్ణువు 3. కర్పూరము.

విధూతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. కదలింపఁబడినది 2. విడువఁబడినది.

విధూతి. సం. వి. ఇ. స్త్రీ. కదలించుట. విధువనము.

విధూననము. సం. వి. అ. న ———వై.———

విధేయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) వినయముగలవాఁడు.

విద్ధకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. చిఱుబొద్దికూర.

విద్ధము. సం. విశే. (అ. ఆ. అ.) 1. తొలువఁబడినది, 2. త్రోయఁబడినది, 3 బాధింపఁబడినది, 4 సమానమైనది.

విధ్వంసము. సం. వి. అ. పుం. మిక్కిలి ధ్వంసము

వినత. సం. వి. అ. స్త్రీ. 1. గరుత్మంతునితల్లి, 2. బంపుపెట్టె. విశే. 1. వంకరైనది, 2. వంగినది, 3. సురుశిక్షితమైనది.

వినతి. సం. వి. ఇ. స్త్రీ. 1. వినయము, 2. నమస్కారము.

విననివాఁడు. దే. విశే. చెవుటివాఁడు, బధిరుఁడు.

వినమితము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి వంగినది

వినమ్రము. సం. వి. అ. న. తగరము, విశే. మిక్కిలి వంగినది.

వినయము. సం. వి. అ. పుం. 1. వినమ్రత, 2. గురుశిక్ష.

వినాయకుఁడు. సం. వి. అ. పుం. 1. విఘ్నేశ్వరుఁడు, 2. బుద్ధదేవుఁడు; 3. గురుత్మంతుఁడు, 4. గురువు.

వినాశము. సం. వి. అ. పుం, మిక్కిలి నాశము. (చూ. నాశము)

వినినిందించు. సం స. క్రి. మిక్కిలి నిందించు.

వినికి. దే వి. వినుట, వినుకలి, ఆకర్ణము.

వినికిడి. దే. వి. (వినికి + ఇడి.) వినికి. (స్వార్థమున ఇడి.)

వినిమయము. సం. వి. అ పుం. 1. వస్తువులమారుపు. 2 ...

వినియుక్తము. సం. విశే. (అ. ఆ. అ.) వినియోగింపఁబడినది.

వినియోగము. సం. వి. అ పుం. 1. ఉపయోగము. 2 నియమనము.

వినియోగించు. సం. స. క్రి. ఉపయోగపఱచు.

వినిర్గతము. సం. విశే. (అ. ఆ. అ.) బయలువెడలినది.

వినీతము. సం. వి. అ పుం. చక్కగా మోపెడిగుఱ్ఱము.

వినీతుఁడు. సం. వి. అ. పుం. వర్తకుఁడు. విశే. 1. జితేంద్రియుండు, 2. గురువుచేత శిక్షింపఁబడినవాఁడు, 3 గురువుచేత శిక్షింపఁబడినవాఁడు, 4 వినయముగలవాఁడు

విను. దే స. క్రి. ఆకర్ణించు. వి. ఆకాశము. "వినువువ్వ వృష్టి గురిసెన్." మార్క. ౨, అ. (హల్లుపరమగుచో దీనియుకారము నకు వికల్పముగా లోపంబగు. "విన్వీధి." భార. ఆది. ౨, అ.)

వినుకలి. దే వి. వినికి, ఆకర్ణనము. "దీని విన్నయవిన్వకలియట్టి లైననోకపెంటనహించితి." హరి. ఉ. 3, అ.

వినుకలికంటి. దే. వి. (వినుకలి + కన్ను.) పాము, చక్షుశ్శ్రవము

వినుకెంపు. దే. వి. సూర్యుఁడు, ద్యుమణి "సీ. వినుకెంపుఁగఁ జాలు నునుకెంపుతెగడాలుమొనయింపుకుందలంబులువెలుఁగ." ఉ, రా ౧, అ. (ఇట్లు వినుమానికము, వినురతనము)

వినుచు. దే. అ. క్రి. వినవచ్చు. "మ. కనుఁ జిత్రంబుతోఁదల్వ లన్, వినిచెద మానవభావగంబులుగడుఁ జ్ఞిన్నన్నమైనలన్." భో ౫, అ.- ప్రే. వినఁజేయు, వినిపించు "నరస్వతివినిచెన్ మునులెల్లవినఁగ." భార. ఆది ౪, అ.

వినుచూలి. దే. వి. వాయువు, నభస్వంతుఁడు (చూ. విన్నచూలి. "ఆవిన్నచూలికొమరుఁడు." అచ్చ. సుం, కాం)

వినుత్రిమ్మరి. దే. వి. (విను + త్రిమ్మరి.) ఖచరుఁడు. "సీ. విను త్రిమ్మరులు కఱివేల్పువాకిన బూజసేసిన క్రొత్తచెంగలువల నఁగ." అచ్చ అ, కాం.

వినుప్రోలు. దే. వి. స్వర్గము.

వినుమ్రాను. దే. వి. కల్పవృక్షము. "సీ విను మ్రానివిరులనంపు కరిదండమైను చికలయనె మెయిఁగమ్మకలపములది." అచ్చ సుం, కాం.

వినువలను దే. వి స్వర్గము. (చూ. విన్వలను. "విన్వలనిలోన మృతంబునఁ గిన్నర్లిలన్, ఉండుననీ." భార. అన. ౧, అ.)

వినువాఁక. దే. వి. గంగ, స్వర్ణది. "సి. కరికర్ణులమరుదతి కఁకవినవాఁకపుప్పువృప్పాదిధూళిఁబోవఁద్రోవ." రామా. ౧, అ.

వినుసిగదేవర. దే. వి. శివుఁడు, వ్యోమకేశుఁడు. "వ. విను సిగదేవరకలువ వేల్పులమువ్వదిమూఁడుకోట్లఁగన్, బనిగొని." రామా ౧, అ.

వినోదము. సం. వి. అ. పుం. 1. క్రీడాదులచేత ప్రొద్దుపుచ్చుట, వేడుక, 2 క్రీడ.

వినోదించు. సం. అ. క్రి. 1. క్రీడాదులచేత ప్రొద్దుపుచ్చు; 2 క్రీడించు.

విన్కలి. దే వి. వినుకలియొక్క రూపాంతరము. "క. వారినిద్దఱన్, బలసి మరుండు తుల్యరసపాకము నెపులు క్రొత్తవిన్కలిన్." హరి ఉ. ౨, అ.

విన్కి. దే వి. వినికియొక్క రూపాంతరము

విన్న. వై. విశే. వివర్ణమైనది.

విన్నఁబడు. వై. అ. క్రి. (విన్న + పడు.) వివర్ణమగు "విను మోయల్లాన్య టీకింతమాత్రన విన్నఁబడనేల." పా. ౪, అ.

విన్నఁబాటు. వై. వి. విన్నఁబడుట, వైవర్ణ్యము. "క. మురరి పుఁడుగినుకవారుణ, శరముప్రయోగింపఁదడవకాంతంబయ్యెన్, హరుబాణముబాణాసురు, పరివారంబునకువిన్నఁబాటుదలిర్పన్." హరి ఉ. ౮, అ.

విన్నఁబోవు. దే. అ. క్రి. (విన్న + పోవు) వివర్ణమగు. "ఆమంత్రినందనువాక్యంబులు నిక్కముయ్యెనని విన్నఁబోయి." పా. ౨, అ.

విన్నన. వై. వి. 1. వైవర్ణ్యము; "క. కన్నీరొలుకఁగవగచిన వన్నరపతులెల్లనేడ్చి రార్తరవంబుల్, గున్నందనత్రుజలములు, విన్న నివర్తనములయందువెల్లిగొనంగన్." భార. ద్రో. ౧, అ (చూ. అలిగిన)—2. న్యూనత. "తే. తొమ్మనూఱునదొంబదితొమ్మిదియును, జలజములు పూజసేసెను శార్ఙ్గపాణి, వేయిటికినొక్క పత్త్రంబువిన్ననైన, నహానియమంబుభంగమయ్యెననుచు." భీ. ౬, అ.

విన్నువు. వై. వి. 1. నేర్పు*; "క. అనిమిషనిమిషుమయుండగు తనయుండిల్లనియనర్ఘగుణిబ్రతికిం, చినమేలకాదివి వి, న్నునుభ నేతింగిదమగాకనరభపదిరక్." భార. సా. ౩, ఆ—2. విధ ము*. "వ. జ్వలనజ్వాలాకలాపంబులురూపంబులు గైకొన్న విన్నునువున." ఉ, హరి. ౬, ఆ.

విన్నపత్రిక. మి. గ్రా. వి. (విన్నపము+పత్రిక.) విజ్ఞాపన పత్రిక. "వ. సింధురాధీశ్వరుండగుసింధురాజునకు దక్షమం బంతయుఁ దేటతెల్లంబుగావిన్నపత్రిక వ్రాసిపుత్తెంచిన" భల్లా. ౪, ఆ.

విన్నపము. వై వి మనవి, విజ్ఞాపనము.

విన్నము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది; 2. తెలియఁబడినది; 3. విచారింపఁబడినది

విన్నవించు. వై. స క్రి. మనవిచేయు, విజ్ఞాపించు.

విన్నాణము. వై వి 1. నేర్పు*, "ఉ. ప్రాణముపంటివాకు విజభావముదాఁపఁగఁజెల్లునమ్మిదీ, ప్రాణవిధుల్ ప్రభూతగుణబంధు రుఁడేల్పఁగదమ్మ యంచు వి, న్నాణముగాతభేజునులునల్లడల్ గది యంగ." కా. ౫, ఆ.—2. మల్లబంధము*. "కి చేరికఁజట్టిరి ముని నన్నఫువిన్నాణములు దొరఁకొన్నను మట్టిరొకఁడు." భార. విరా. ౨, ఆ 3. ఒప్పిదము*. 'లాలితభరివిలితకటాక్షకాంతి వి, న్నాణముచూప" వసు ౨, ఆ. విశే. ఒప్పిదమైనది*. శకా౦. ౧, ఆ.

విన్నాణి వై. వి. (విన్నాణము+ఇ.) నవ్యాపి. "ఆ. వేదవిదుని చేత విన్నాణచేతను, దయనిచేరఁబిన్నదానిచేం, రాయబారిచేత రాయునుంగరులచే, గూలిపుచ్చుకొనుట చాలఁదవ్వు." సం. "సస్త్రీస్త్రియే ప్రవ్రజితేనయజ్ఞా." విజ్ఞా. ప్రా. కాం.—విశే. నేర్పరి. "మ. బహువర్ణంబులు బ్రహ్మతొల్లిజగముత్పాదింపవిన్నాణి గాక." భాగ. ౨, స్కం.

విన్ను. దే. వి ఆకాశము. (చూ. కేలాతము.) (వినుతెల్లము సరి మొదటిరూపము.)

విన్యసించు. సం స. క్రి. ఉంచు. "వ. దక్షిణజానూరుమధ్యంబున వామపాదంబును వామజానూరుమధ్యంబున దక్షిణపాద తలంబునువిన్యసించి." కాశీ. 3, ఆ.

విన్యస్తము. సం. విశే. (అ. ఆ. అ.) ఉంచఁబడినది. (మొదటి రూపము న్యస్తము.)

విన్యాసము. సం. వి. అ. పుం. 1. ఉనుచుట; (మొదటి రూపము న్యాసము.) 2. రచన.

విపంచి. సం. వి. ఈ. స్త్రీ. 1. వీణ, 2. క్రీడ. (రూ. విపంచిక. ఆ. స్త్రీ.)

విపక్షుఁడు. సం. వి అ. పుం. శత్రువు. విశే. పక్షములేని వాఁడు.

విపణము. సం. వి. అ. పుం. అమ్మకము, విక్రయము.

విపణి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. ఇ. పుం. 1. అంగడి; 2. అంగడి వీథి; 3.అంగడియందుండు అమ్ముదునరకు. వ్. పుం. వరకుఁడు.

విపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. విపత్తు; 2. యాతన.

విపత్తు. సం. వి. ద్. స్త్రీ. ఆపద, ఇడుమ. (దీనికి విరుద్ధార్థ పదము సంపత్తు.)

విపథము. సం. వి. అ. పుం. చెడుత్రోవ, దురధ్వము.

విపన్నము. సం. వి. అ. పుం. పాము. విశే. విపత్తునొందినది.

విపరీతము. సం. విశే. (అ. ఆ. అ.) వ్యత్యస్తము.

విపర్యయము. సం. వి. అ. పుం. వ్యత్యాసము.

విపర్యస్తము. సం. విశే. (అ. ఆ. అ.) విపర్యాసమునొందినది.

విపర్యాసము. సం. వి. అ. పుం. (చూ.) విపర్యయము.

విపశ్చితుఁడు. సం. వి. త్. పుం. చదువరి, పండితుఁడు.

విపాకము. సం. వి. అ. పుం. 1. దుస్స్వాదము; 2. పరిపాకము; 3. పరిణామము; 4. పాకము. విశే. పాకముచెడినది.

విపాదిక. సం. వి. ఆ. స్త్రీ. (చూ) పాదస్ఫోటము.

విపాశ. సం వి. ఆ. స్త్రీ. నదీవిశేషము. విశే. విడిచిపోయిన పాశముగలది

విపినము. సం. వి. అ న అడవి, వనము, అరణ్యము.

విపుల. సం. వి. ఆ. స్త్రీ. నేల. విశే. దీర్ఘమైనది.

విప్పు. దే. స్త్రీ. విడుమయొక్క రూపాంతరము. వి. 1. విరియుట; "సీ. ధీరోద్ధతానికలత్క దూర్జమునజాటుతోవిప్పుతోదరిం దొండమాడ" ఆము ౪, ఆ.—2. విరిసిపాఱుట; "సీ తనయ భిజాతనూతన మువర్ణస్ఫూర్తివిమధరంబులుకెల్లవిప్పునరిప్ప." వసు ౬, ఆ.—3. వైశాల్యము; "కో శముదిప్పు." పారి. కూ.౪,ఆ.— 4. బాహుళ్యము. "ఈజనులఖిప్పుగనంగొని వచ్చినం బుదం బునకుదటిమ్ముదాలదనుబుద్ధినెంచె." పారి. ఉ. ౨, ఆ

విప్రకారము. సం. వి. అ. పుం. 1 తిరస్కారము; 2. అప కారము; 3. దంతనిష్పీడనముపలన గలిగిన ముఖవికారము లోన గునది.

విప్రకృతుఁడు. సం విశే. (అ. ఆ. అ.) 1. తిరస్కరింపఁ బడినవాఁడు; 2. అపకారముచేయఁబడినవాఁడు.

విప్రకృష్టము. సం. విశే. (అ. ఆ. అ.) దవ్వు, దూరము.

విప్రతిపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. కలఁత; 2. విరోధము.

విప్రతీపము. సం విశే. (అ. ఆ. అ) మిక్కిలి ప్రతికూలము. (చూ. ప్రతీపము.)

విప్రతీసారము. సం. వి. అ. పుం. 1. పశ్చాత్తాపము, 2.కోప ము, 3. అకృత్యము.

విప్రయాణము. సం. వి. అ. న. యుద్ధమునఁబాఱిపోవుట, పలాయనము

విప్రయోగము. సం వి అ. పుం స్త్రీపురుషులయెడఁబాటు, విప్రలంభము.

విప్రలంభము. సం. వి అ. పుం. 1 (చూ.) విప్రయోగము; 2. (చూ.) విసంవాదము; 3 మిక్కిలి వంచనము.

విప్రలబ్ధ. సం. వి. ఆ. స్త్రీ. సంకేతస్థలమునందు ప్రియునిగానక మోసపోయి వ్యాకులతఁబొందినట్టినాయిక. (చూ. నాయిక.) విశే. వంచింపఁబడినది.

విప్రలాపము. సం. వి. అ పుం. 1. పరస్పరవిరుద్ధమైనమాట; 2. అపార్థమైనమాట.

విప్రశ్నిక. సం. వి. ఆ. స్త్రీ. సోదిచెప్పునది, వేల్పుపొని.

విప్రుఁడు. సం. వి. అ. పుం. బ్రాహ్మణుఁడు, హాఱుఁడు.

విప్రుషము. సం. వి. ష్. స్త్రీ. నీటిబొట్టు.

విప్లవము. సం. వి. అ. పుం. 1. కొల్లమొదలగు దేశోపద్రవము 2. తుట్టిప్రకారాది.

విబంధము. సం. వి. అ. పుం. మలమూత్రబంధనరోగము.

విబుధుఁడు. సం. వి. అ. పుం. 1. విద్వాంసుఁడు; 2. వేలుపు; 3. చంద్రుఁడు.

విబూది. వై. వి. బూది, భస్మము.

విభక్తము. సం. విణ. (అ. ఆ. అ.) విభాగింపఁబడినది.

విభక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. విభాగము, 2. ప్రథమాది. (ఇవి యేడు.—ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమి.)

విభజనము. సం. వి. అ. న. విభజించుట, విభాగము.

విభజించు. సం. స. క్రి. పంచు, విభాగించు.

విభవ. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (దూ. సంవత్సరము.)

విభవము. 1. సంపద, 2. ధనము.

విభాకరుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు; 2. అగ్ని.

విభాగము. సం. వి. అ. పుం. 1. పాలు, 2. పంపకము.

విభాగించు. సం. స. క్రి. భాగించు, పంచు. (సంవిభాగించు అనియు.)

విభాజకము. సం. విణ. (అ. ఆ. అ.) విభజించునది. (భాగహారమునందు విభజించుసంఖ్య.)

విభాజితము. సం. విణ. (అ. ఆ. అ.) విభజింపఁబడినది. (భాగహారమునందు భాగింపఁగా వచ్చిన మొత్తము.)

విభాజ్యము. సం. విణ. (అ. ఆ. అ.) విభజింపఁదగినది. (భాగహారమునందు భాగింపఁదగిన సంఖ్య.)

విభాతము. సం. వి. అ. న. వేకువ. (దూ.) ప్రభాతము.

విభావన. సం. వి. అ. స్త్రీ. ఒక యర్థాలంకారము. (దూ. అలంకారము.)

విభావము. సం. వి. అ. పుం. 1. రసోత్పాదకకారణము, (ఇది ద్వివిధము.—ఆలంబనవిభావము, ఉద్దీపనవిభావము.) 2. పరిచయము.

విభావరి. సం. వి. ఈ. స్త్రీ. 1. రేయి; 2. పసుపు; 3. కుంటెనకత్తె.

విభావసుఁడు. సం. వి. ఉ. పుం. 1. సూర్యుఁడు, 2. అగ్ని.

విభీతకము. సం. వి. అ. పుం. తాండ్రకాయ.

విభీషణము. సం. వి. అ. పుం. కీక్కురుసకసవు. విణ. మిక్కిలి భయంకరమైనది. వి. డు. రావణునితమ్ముఁడు.

విభుఁడు. సం. వి. ఉ. పుం. 1. ప్రభువు; 2. శివుఁడు; 3. బ్రహ్మ. 4. సర్వవ్యాపకుఁడు.

విభూతి. సం. వి. ఇ. స్త్రీ. 1. శివభక్తులు ధరించెడు భస్మము, 2. ఒక ఐశ్వర్యము. (దూ. ఐశ్వర్యము.)

విభూషణము. సం. వి. అ. న. తొడవు, ఆభరణము.

విభ్రమము. సం. వి. అ. పుం. 1. భ్రాంతి; 2. వస్త్రభూషణాదిప్రయుక్తమైనకాంతివిశేషము; 3. వచనభూషణవిపర్యాసరూపమైన స్త్రీలయొక్క శృంగారచేష్టావిశేషము.

విభ్రాట్టు. సం. విణ. (ట.) (భూషణాదులచేత) ప్రకాశించువాఁడు.

విమతుఁడు. సం. వి. అ. పుం. శత్రువు. విణ. విరుద్ధమైన మతముగలవాఁడు.

విమనుఁడు. సం. విణ. (స) (దూ.) అంతర్మనుఁడు.

విమర్దనము. సం. వి. అ. న. 1. చందనము లోనగువానిపూయుట, 2. కస్తూరిలోనగువాని నూఁకుట.

విమర్శనము. సం. వి. అ. న. (దూ.) పరామర్శము.

విమర్శము. సం. వి. అ. పుం. ఒక నాటకసంధి (దూ. సంధి.)

విమర్శించు. సం. స. క్రి. పరామర్శముచేయు.

విమల. సం. వి. అ. స్త్రీ. సంస్కృతి. విణ. 1. నిర్మలమైనది; 2. ఒప్పిదమైనది.

విమాత. సం. వి. ఋ. స్త్రీ. సవతితల్లి.

విమానము. సం. వి. అ. పుం. న. 1. ఆకాశమునందు దేవతలు ఎక్కి సంచరించెడు రథము, 2. చక్రవర్తియొక్క సౌధము, 3. గుఱ్ఱము. 4. ఏడంతస్తులుగల మేడ.

విముక్తము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి విడువఁబడినది.

విముఖుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరాఙ్ముఖుఁడు.

విమోచనము. సం. వి. అ. న. మిక్కిలి విడుపు.

విమోహము. సం. వి. అ. పుం. మిక్కిలి మోహము.

విమోహించు. సం. అ. క్రి. మిక్కిలి మోహించు.

విమోహితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి మోహించినవాఁడు.

వియచ్చరుఁడు. సం. వి. అ. పుం. దేవయోనివిశేషము, ఖచరుఁడు, మింటితెరువరి.

వియత్తు. సం. వి. త. న. ఆకాశము, మిన్ను.

వియద్గంగ. సం. వి. ఆ. స్త్రీ. ఆకాశగంగ, మిన్నేఱు.

వియమము. సం. వి. అ. పుం. 1. హింసాదులవలన మరలుట, 2. బాధ.

వియాతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దిట్టతనముగలవాఁడు.

వియామము. సం. వి. అ. పుం. వియమముయొక్క రూపాంతరము.

వియుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) వియోగముగలది.

వియోగము. సం. వి. అ. పుం. ఎడఁబాటు, విరహము. (దీనికి విరుద్ధార్థకపదము సంయోగము.)

వియ్యంకుఁడు. దే. వి. (వియ్యము + అంకుఁడు.) వియ్యమందినవాఁడు (పెండ్లికొమార్తెతండ్రికి పెండ్లికొమారునితండ్రియు, పెండ్లికొమారునితండ్రికి పెండ్లికొమార్తెతండ్రియు పరస్పరము వియ్యంకులని యనఁబడుదురు.)

వియ్యంకురాలు. దే. వి. (వియ్యంకుఁడు + ఆలు.) వియ్యమందినది (పెండ్లికొమార్తెతల్లికి పెండ్లికొమారునితల్లియు, పెండ్లికొమారునితల్లికి పెండ్లికొమార్తెతల్లియు పరస్పరము వియ్యంకురాండ్రని యనఁబడుదురు.)

వియ్యపురాలు. దే. వి. (వియ్యము + ఆలు.) వియ్యంకురాలు.

వియ్యపుసాని. దే. వి. (వియ్యము + సాని.) వియ్యపురాలు.

వియ్యమందు. దే. అ. క్రి. (వియ్యము + అందు.) సంబంధము చేయు. భార. అర ౭, ఆ. "...వియ్యమందఁగలిగినఁ ధన్యుండనైతిఁ." రామా. ౭, ఆ.

వియ్యము. దే. వి. 1. వైవాహికసంబంధము; 2. వియ్యపువాఁడు. "...వియ్యము..." ...

విరక్తి. సం. ఇ. ఈ. స్త్రీ. రాగములేమి, విరాగము.

విరక్తుఁడు. సం. వి. (అ. అ. అ.) 1. విరక్తిగలవాఁడు, 2. అనురాగము లేనివాఁడు.

విరచించు. స. క్రి. చక్కఁగా రచించు.

విరచితము. సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా రచింపఁబడినది.

విరజ. సం. వి. ఆ. స్త్రీ. వైకుంఠమునందుండు నొకనది.

విరజస్తమస్కుఁడు. సం. వి. స. పుం. రజస్తమోగుణములులేనివాఁడు, సాత్త్వికుఁడు.

విరబోజి. దే. ...జోడగ, ... "...విరబోజి... యీవరుల... లొప్పెఁగొనియె." భాగ. ౨, ఆ.

విరబోది. దే. వి. విరబోజియొక్క రూపాంతరము.

విరటుఁడు. వై. వి. విరాటరాజు.

విరతము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి విరతిపొందినది.

విరతి. సం. వి. ఇ. స్త్రీ. విశ్రాంతి, విరామము, ఉపరమము.

విరమించు. సం. అ. క్రి. విశ్రాంతిపొందు, ఉడుగు.

విరవాజి. దే. వి. విరవాదియొక్క రూపాంతరము. (చూ. విరవాది)

విరవాది. దే. వి. విరవాదియొక్క రూపాంతరము. "...విరవాది..." పారి. 3, ఆ.

విరవిరి. యు. దే. వి. 1. విరియుటయందగు ధ్వన్యనుకరణము. "...విరవిరిపో..." పా. 3, ఆ.–2. త్రెళ్లుటయందగు ధ్వన్యనుకరణము. "...విరవిరి..." ...

విరవిరివాటు. దే. అ. క్రి. (విరవిర + పాటు.) విరవిరవోవు. "...విరవిరవా..." రా. యు, కాం.

విరవిరవోవు. దే. అ. క్రి. (విరవిర + పోవు.) విరవిరవోవు యొక్క రూపాంతరము. (చూ. విడువెం... పెట్టు.)

విరసము. సం. వి. అ. పుం. అర్థదోషములలో నొకటి. విశే. 1. రసములేనిది, 2. విరుద్ధరసము గలది.

విరసించు. సం. అ. క్రి. 1. విరసత్వమునొందు. 2. ద్వేషించు. "...విరసించి..." వై. ౬, ఆ.

విరహము. సం. వి. అ. పుం. ఎడఁబాటు, వియోగము.

విరహి. సం. వి. న. పుం. విరహముగలవాఁడు.

విరహిణి. సం. వి. ఈ. స్త్రీ. విరహముగలది.

విరహితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది, 2. లేనిది.

విరహోత్కంఠిత. సం. వి. ఆ. స్త్రీ. ...విరహముచేత ... (చూ. ...)

విరాగ్. సం. వి. అ. స్త్రీ. ...

విరాజము. ...దే. వి. ... (...) సం. ... వి. ...

విరాటి. వై. వి. విరాటుడు.

విరాజమానుఁడు. సం. వి. (అ. ఆ. అ.) ...

విరాజమానము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రకాశించు...

విరాజితము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రకాశితము.

విరాట్టు. సం. వి. పుం. 1. ...2. క్షత్రియుఁడు. 3. ...

విరామము. సం. వి. అ. పుం. విశ్రాంతి, ఉడుగుట.

విరాళము. సం. విశే. (అ. ఆ. అ.) తలపుపుట్టించునది. "...విరాళము..." భాగ. ౨, ఆ. (...విరాళము వైశ్యకము.)

విరావము. సం. వి. అ. పుం. మ్రోఁత, ధ్వని.

విరాళిము. యు. దే. వి. ... వై. తలపు. "...విరాళి..." ...

విరాళి. వై. వి. 1. తలపు; "...తలపులు..." విజ 3, ఆ.–2. వ్యాకులత. "...విరాళి..." వి. పు. ౨, ఆ.

విరి. దే. వి. పుష్పము. విశే. 1. వికసించినది, "...విరి..." భో. ౧, ఆ.–2. చెదిరినది. "విరిదల." రా. బాల, కాం.–3. తొలఁగినది. "...విరియుండె." రామా. ౬, ఆ.

విరించనుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, నలువ.

విరించము. సం. వి. అ. పుం. దినముయొక్క పదునైదవభాగము. (చూ. దినము.)

విరించి. సం. వి. ఇ. పుం. 1. బ్రహ్మ, 2. విష్ణువు; 3. శివుఁడు.

విరించుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, విరించనుఁడు.

విరిగి. దే. వి. శ్లేష్మాతకము.

విరిఁబోఁడి. దే. వి. 1. పుష్పమువలె మనోజ్ఞరాలైన ఆఁడుది, 2. ఆఁడుది. (చూ. అలరుఁబోఁడి.)

విరిపట్టు. దే. విశే. (విరి + పట్టు.) ఎడఁబాటునొందినది, వియోగము "...విరిపట్టు..." ...

విరిపోటు. దే. వి. భేదము. "...విరిపోటు..." కవి. ౨, ఆ.

విరిపోటుసేయు. దే. స. క్రి. (విరిపోటు + చేయు.) భేదించు. "...విరిపోటుసేయ..." ౧, ఆ.

విరియఁబడు. ద్వి. అ. క్రి. (విరియన్+పడు) విరియు, విడు. "విరియఁబడివేఁగలిగినాకెబ్రుంగ." మార్క. ౧, ఆ. (పూర్వపదమున పడు.)

విరియఁబాఱు. దే అ క్రి. (విరియన్+పాఱు) 1. వికసించు, (చూ. కమ్మతీరు.) 2. విడు, "సీ. తిరముగాముసుమి విరయఁబాఱను కొప్పుఁ దోస్తోడనాకోలఁదుఱుముకొనుచు." కళా. 3, ఆ.—3 వ్యాపించు, "ఎ, గీ కాంతికబరీభరంబును గారుమొగులు, వితతముగఁదంతకంతకు విరియఁబాఱె." కళా. 2, ఆ.—4. పగులు. "వ. అలకుసురంటిబాండ్లకును వంతలఁబెట్టిన బొండు మల్లెమొ, గలగమిగాలిగ్రుస్సుతటీగాఢ్రసవే విరియంగఁ బాఱఁగా." చంద్రా. ౨, ఆ. (చూ. పాఱు.)

విరియఁబోయు. దే స. క్రి. (విరియన్+పోయు.) (గిలవెంద్రుకలను ముడిదినీ) వ్రేలాడవిడుచు.

విరియు. దే. అ క్రి. 1. వికసించు, "మ. నా, వనిలోవృక్షము కానవేయునకపుష్పంబయ్యెగోఁగంతలో, నతఁడుందోఁచినవృక్షదున్ విరిపెంబ్రాంతాంతచన్నమేకు ద్రుపున్." ఆము. ౫, ఆ.— 2. పగులు, "మస్తముఘలిటోక్కలాహాలానీవ్రతమైవిరిసెన్ దిక్కులు." భీ. ౬, ఆ.—3 విడు, "క తరిత్రాకుఁజీలికవ్వముఁ, దిరుగకయుండంగబిట్టుగెత్తువిలిగుచున్, బోరిఁబోరిగవయింబున ముడి, విరియవలువచెఱఁగుపట్టివ్రేలిలవీడ్చున్." హరి భూ ౫, ఆ.—4. చెదరు "తే. అంతఁబరమేష్ఠిచోదితమైనయొక్క, మారుతమువలిరేఁగదుగ్ధారభంగి, విలయకాలవిశృంఖలవిపులవారి, ధరచయంబులనెల్లనవిరియనడుచు." భార ఆర ౪, ఆ.— 5. తొలఁగు; "చ. దురితముచేసితాపమునఁదూలిననింకటుసేయ నగ్నమతిన్, బొరసినదత్తసంచరణబుద్ధియమేలనియూఁదినంగ్రపా, పరుఁడయిమేలుచేసినను బాదముపాదముగాఁగ్రమంబునన్, విరియునమస్తముం దదభిదిష్టకలంకమునిర్భయంబుగన్." భార. శాం. 3, ఆ.—6. ఉప్పొంగు. "ధరణిబెట్టూటాడన్ వననిధులు విరిసె." పాండు. ౫, ఆ. (చూ. దీనికి ముందువైనుకటిభాగములను విచ్చుకొనుచరణి, నివ్వక.)

విరివాయు. దే. అ. క్రి. (విరి+పాయు.) పాయుపడు, చీలు. "మెఱుఁగుందోడవై విరివాసివచ్చుసూతసకిరణామృతౌఘముల దండ." వసు, ౨, ఆ.

విరివి. దే. వి. విస్తృతి. విణ. విస్తృతము.

విరివిడి. దే. వి. (విరివి+ఇడి.) విస్తృతి. విణ. విస్తృతము. (పూర్వపదమున ఇడి.)

విరివిలుకాఁడు. దే వి మన్మథుఁడు, పుష్పధన్వుఁడు. య. ౫, ఆ. (ఇట్లు విరివిలుతుఁడు.)

విరుద్ధము. సం. వి. అ. పుం. అర్థదోషములలోనొకటి. విణ. విరోధముగలది.

రూపము. సం. విణ. (అ. ఆ. అ.) 1. విరుద్ధరూపముగలది; 2. వంకరైనది; 3. చెడి.

విరూపాక్షుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, చేసికంటి.

విరేచనము. సం. వి. అ. న. పాసనము, పుం. గొలుగుకే.

విరోచనుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు, 2. చంద్రుఁడు; 3. అగ్ని; 4. ప్రహ్లాదునికొడుకు.

విరోధనము. సం. వి. అ. న. విరోధించుట, పగగొనుట.

విరోధము. సం. వి. అ. పుం. 1. పగ; 2. మాఱు; 3. అడ్డంకి, 4. ఎదిరింపు.

విరోధి. సం వి న్ పుం. 1. పగవాఁడు, 2. ఒకసంవత్సరము. (చూ. సంవత్సరము)

విరోధించు. సం. అ. క్రి. ద్వేషించు, పగగొను.

విరోధికృత్తు. సం. వి త్. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము)

విఱిగి. దే. వి. పగల్లువాసినసేల

విఱిచికట్టు. దే. స. క్రి. (చేతులను) వెనుకకు మరలించికట్టుట, వి. బ. (చేతులను) వెనుకకు మరలించికట్టుట. "ద్వి. మటుమాయచిత్రాంగి మాటలేటికు, విఱిచికట్టాయు." పా. ౪, భా.

విఱివి. దే. వి. విస్తృతి. "వ. తెఱచయినీలకరదవితానముపైవయిఁ గప్పి యుంతయున్, విఱివిగనేలయుండిశిలునింగియు నిండఁగఁ బరిష్వ." మార్క. ౨, ఆ.- విణ, విస్తృతము (చూ. విరివి.)

విఱుగఁబడు. ద్వి. అ. క్రి. 1. గర్వించు, 2. ఓడు. "వ. ఇట్లుచెట్లువెడలివింజ్లువంచుకొని ముంచుకొనువన్నల్లప్రజంజూచి వాల్లుకల్లోలంబై విఱుగంబడునెడ." ఆము. ౬, ఆ.

విఱుగఁబాటు. ద్వి వి. (విఱుగఁబడుట) 1. గర్వించుట; 2. ఓడుట. "ఎ, గీ. విఱుగఁబాటులకుఁ బ్రసవెడలుగొరక, లు." కవిక. ౨, ఆ.

విఱుగడ. దే. వి. విరామము, ఉపశమ "క రాగాదిదోషదూషిత. మైగర్హితమైనచిత్తమది సంసారం, బాగటిఁబరిత్యజించిన, వేగమెభవబంధములకు విఱుగడగాంచున్." వా ౨, ఆ

విఱుగు. దే. అ. క్రి. 1. తునియు; "విఱిగెంబెకుర్కరథంబు, లొక్కమొగ." భార. ద్రో. ౪, ఆ—2. ఓడు, "ఎ, గీ. తత్సైన్యములుపెడ, విఱిగిపాఱెభీష్ముమఱుప్రహొచ్చు." భార విరా ౫, ఆ.—3. పాకముచెడు. (నెత్తురువిఱిగెను, పాలువిఱిగెన, మందువిఱిగెను, మనసువిఱిగెను మొ.) వి. తునియుట "క. నతవంతవేఁడుకొనిదిన, నెఱుఁగనినాసిష్ఠురతకునెడువిఱుగున్, విఱుగనోకాప్రియునిచిత్తము, విఱుగకయున్నందర్యజించివెననేలదనన్" ప్రభా, ౫, ఆ. (రూ విరు తునియుటకు.—"ద్వి. పీనువినోదమైయెక్కడితివియుఁ, బూనిసఁజాపమువ్వడువిర్గఁగాక." రా. బాల, కాం.)

విఱుగుడు. దే. వి. విఱిగినవస్తువు (పాలవిఱుగుడు మొ) విణ. విఱుగైనది. (అని దానికి విఱుగుడు.)

విఱుచు. దే. ప్రే విఱుగఁజేయు.

విఱుపు. దే. వి. విఱుచుట విణ. విఱుగుడు.

విఱ్ఱవీఁగు. దే. అ. క్రి. (వీఁగు+వీఁగు.) మిక్కిలినిక్కు. "యౌవనదర్పంబునవిఱ్ఱవీఁగ" భల్లా. 3, ఆ.

విలంఘించు. సం స. క్రి లంఘించుయొక్కరూపాంతరము.

విలంబము. సం. వి. అ. పుం. 1. జాగు; 2. వ్రేలుట. (రూ విలంబనము. అ న.)

విలంబితము. సం. వి. అ. న. నృత్తగీతవాద్యములయందు చౌకపుకాలము. విణ. (అ. అ. అ.) 1. జాగుగలది; 2. వ్రేలునది.

విలంభము. సం. వి. అ. పుం. ఉవి త్యాగము.

విలక్షణము. సం. వి. అ. న. కారణములేనియునికి. విణ. 1. వదిలైనది; 2. విశేషమైన లక్షణముగలది.

విలక్షుఁడు. సం. విణ. (అ. అ అ.) 1. వెఱఁగుపడ్డవాఁడు; 2. సిగ్గుపడ్డవాఁడు.

విలగ్నము. సం. వి. అ. పుం, న. నడుము. విశ. చక్కగా తగిలి నది.

విలపనము. సం. వి. అ. న. విలాపము, వాపోవుట.

విలపించు. సం. అ. క్రి. దుఃఖముతోవనరు, వాపోవు.

విలయము. సం. వి. అ. పుం. ప్రళయము

విలవిల. యు. దే. శ. తన్నుకొనుటయందగుధ్వన్యనుకరణము. "ద్వి. విలవిలఁదన్నుకవిడిచెఁబ్రాణములు." నర. ౪, భా.–వై. విహ్వలత*. (రూ. విలవిలపోవు)

విలవిలపోవు. ద్వ. అ. క్రి. విహ్వలతఁజెందు. (చేతులుకాళ్లు విలవిలపోవుచున్నవి)

విలసనము. సం. వి. అ. న. 1 క్రీడ; 2. ప్రకాశము.

విలసితము. సం. విశ. (అ. అ. అ.) 1. క్రీడితము, 2. ప్రకాశితము.

విలసిల్లు. సం. అ. క్రి. 1. ప్రకాశించు; 2. ఒప్పు.

విలాతి దే. వి. దేశము. "వ. గారవంబుతోఁ బనుపునిచ్చెనంత వృషపర్వుఁడు కొన్నివిలాతులకత్తెక్." య. ౪, అ. (రూ. విలాయతి.)

విలాపము. సం. వి. అ. పుం దుఃఖముతోడిమాట, వాపోవుట,

విలాపించు. సం. అ. క్రి. విలపించు, వాపోవు.

విలాసము. ఉభ. దే. వి. జాబుమీఁదవ్రాసెడుచిరునామ. (ఇది యన్యదేశ్యము.) సం. అ. పుం 1. క్రీడ, 2. ప్రియసందర్శనాదులచేతనగు యానావలోకనాది క్రియావిశేషరూపమైన స్త్రీలయొక్క శృంగారచేష్టావిశేషము.

విలాసి. సం. వి. న్. పుం. 1. మన్మథుఁడు; 2. చంద్రుఁడు; 3. విష్ణువు; 4. శివుఁడు; 5. అగ్ని. విశ విలాసవంతుఁడు.

విలాసిని. సం. వి. ఈ. స్త్రీ. 1. విలాసవతియైన ఆఁడుది; 2. ఆఁడుది; 3. వేశ్య.

విలియవేయు. దే. క్రి. నరిచేయు, పేర్చుచు.

విలీనము. సం. విశ. (అ అ. అ.) కరఁగినది, విద్రుతము.

విలు. దే. వి. విల్లుయొక్కరూపాంతరము. (రూ. కాశియ.) (హల్లు పరమగుచో దీనియుకారమునకు వికల్పముగాలోపంబగు. "విల్ గుదు పైయుండుటయుక్." రా. అర, కాం. ౧, అ.)

విలుకాఁడు. దే. విశ. విల్లుధరించినవాఁడు, ధానుష్కుఁడు. "రఘు, శేఖరబలిష్ఠులుకాఁడవౌదు." రామా. ౫, అ. (రూ. విల్కాఁడు.)

విలుచు. దే స. క్రి. వెలయిచ్చి కొను. "సీ. విలుచుటనమ్ముట నాలయదువంచన యర్థలాభంబులేయనుభవింతు." భార. శాం. ౫, అ. (రూ. విల్చు. రూ. పోఁడపెట్టు రెండవయర్థము.)

విలుదాలుపు. దే. విశ. (విలు+తాలుపు.) విల్లుతాల్చినవాఁడు. ధనుర్ధరుఁడు. "విలుదాలుపుఁ బ్రోడలు." రామా. ౫, అ. (రూ. విలుదాల్పు)

విలువ. దే. వి. వెల, క్రయము. (రూ. వేలువ మొదటియర్థము.)

విలువకాఁడు. దే. వి. వెలయిచ్చి కొనువాఁడు, క్రయికుఁడు. (రూ. విల్వకాఁడు. "ఉ. విల్వకా, లొత్తిడిపువ్వుముల్ గొనర కూరకయున్కికనల్లనల్వచుక్." విక్ర. ౧, అ.)

విలేపనము. సం. వి. అ. న. 1. పూఁతపూసికొనెడు చందనాది; 2. చందనాదులపూఁత.

విలేపి. సం. వి. ఈ. స్త్రీ. గాఁచుడుగంజి, పెలవ.

విలోకించు. సం. స. క్రి. చూచు, అవలోకించు.

విలోమము. సం వి. అ. పుం. 1. కుక్క; 2. పాము. (దు, వరుణుఁడు.) విశ అవరోహణక్రమముగలది.

విల్లు. దే. వి. ధనువు (దీనిభేదములు.–కడవిల్లు, వెదురువిల్లు, పెలమువిల్లు మొ.) "శే. విల్లుపట్టెనవ్వదియనువాళ్లలోన, ఓఁకగలిగినకడవిల్లువెదురువిల్లు, పెలమువిల్లనుమొదలైనచేవిండ్లు, మలుక గాఁదీసికలరేంద్రిసూనుఁడేయ." కాశి. 3, అ.

వివక్ష. సం వి. అ. స్త్రీ. చెప్పనిచ్ఛ.

వివక్షించు. సం. అ. క్రి. చెప్పనిచ్ఛించు.

వివక్షితము. సం. విశ. (అ. అ. అ.) చెప్పనిచ్ఛించినది.

వివక్షువు సం. విశ (ఉ.) చెప్పనిచ్ఛించువాఁడు.

వివధము. సం. వి అ. పుం. 1. కావడి; 2 త్రోవ; 3. బరువు.

వివరణము. సం. వి అ. న. వ్యాఖ్యానము.

వివరము. ఉభ వై. వి వివరణము. సం అ. న. 1. రంధ్రము; 2. దూషణము.

వివరించు. వై అ. క్రి. 1. వక్కాణించు; "ఉ. మా, దేవకి గన్నబిడ్డ నను దిట్టుమునన్న నిజంపనేర్చఁడో, దేవుఁడురాలుఁడై వసుమతిన్ జనియించినవాఁడటంచునా, తో వివరించిపోయె." వి. పు. ౭, అ.–2. విచారించు*; (రూ. ఒనుమానము. వి.) 3. అలక్ష్యముచేయు*. "వివరింపనెడములేదిక." య. ౪, అ.

విగర్భుఁడు. సం. విశ. (అ. అ. అ.) 1. వెల్లఁబాఱినవాఁడు, 2. అధముండు, 3 మూర్ఖుఁడు.

వివర్తనము. సం వి. అ. న. చుట్టితిర్చుట, తిరిగివచ్చుట.

వివర్తము. సం. వి అ. పుం. 1. తిరిగివచ్చుట; 2. నృత్యము. 3. సమూహము.

వివర్ధనము. సం. వి. అ న విశేషవర్ధనము.

వివశుఁడు. సం. విశ. (అ. అ అ) 1 మరణకాలము సమీపించుటచేత కలఁతనొందిఁనబుద్ధిగలవాఁడు, 2. స్వవశముగాని బుద్ధిగలవాఁడు.

వివస్వంతుఁడు సం. వి. త్. పుం. 1 సూర్యుఁడు; (ఇతని పట్టణము వివస్వతి. ఈ. స్త్రీ.) 2. వేలుపు.

వివాదము. సం. వి. అ. పుం. తగవు. (ఇది పదునెనిమిది విధములుగలది.–అప్పుపుచ్చుకొనుట, సొమ్ముదాఁచుట, ఒకరిసొమ్మును తాను అమ్ముట, మస్తుడిచేరము, ఇచ్చినదాని మరలించుట, జీతమియ్యమి, ఒప్పుకొని నరలఁబడుట, క్రయవిక్రయములుచేసి తిరుగఁబడుట, స్వామిభృత్యన్యాయము, సీమానిర్ణయము, దండవాక్పారుష్యములు, దొంగతనము, బందిపోటులోనగు సాహసము, స్త్రీసంగ్రహణము, భార్యాభర్తృక్రమము, దాయభాగము, ద్యూతము, ప్రాణిద్యూతము.)

వివాహమగు. సం. స. క్రి. (వివాహము+అగు.) పెండ్లాడు. "ఖక్రతువుండునమ్ముదితవేడుకతోడవివాహమై." నిర్వ. ౨, అ.

వివాహము. సం. వి అ. పుం. పరిణయము, పెండ్లి. (అష్టవిధవివాహములు.–బ్రాహ్మము, దైవము, ఆర్షము, ప్రాజాపత్యము, ఆసురము, గాంధర్వము, రాక్షసము, పైశాచము.)

వివిక్తము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఏకాంతము; 2. విభిన్నము; 3. పవిత్రము; 4. వివేకముగలది.

వివిధము. సం. విశే. (అ. ఆ. అ.) అనేకవిధములుగలది.

వివీతము. సం. వి. అ. పుం. పసులుమేయు కంచె.

వివృతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. తెఱవఁబడినది, 2. వికసించినది

వివేకము. సం. వి. అ. పుం. 1 దేహాత్మాది విభేదజ్ఞానము; 2. విభేదము, 3. విచారము

వివేకి. సం. వి న్. పుం. విచారణచేయువాఁడు. విశే. వివేకము గలవాఁడు.

వివేకించు. సం. స. క్రి. విచారించు. "క. తరుణీశుభధాతు రాజం, సరుచిర్ణ వకాలమనుచునరులాడుటలో, నరసివివేకింపం దగుఁ, దొరువరులకుఁబాయకంబు తిరిసినఁగలదే." పాండు. ౪, అ.

వివేచనము. సం. వి. అ న. వివేకించుట.

వివేచనీయము. సం. విశే. (అ. ఆ. అ.) వివేకింపఁదగినది.

వివేచించు. సం. అ క్రి. వివేచనచేయు, వివేకించు.

వివ్వచ్ఛేము. వై. వి. బీభత్సరసము.

వివ్వచ్చుఁడు వై వి. అర్జునుఁడు. "ఉ. ఈ, వచ్చుచున్న వాఁడు బలవద్రిపుభీషణబాహుఁడైనవి, వవ్వచ్చుఁడ." భార. విరా. ౪, అ.

విశంకటము. సం. విశే. (అ. ఆ. ఈ అ.) విరివిగలది.

విశదము. సం. వి. అ. పుం. విశే. 1 తెల్లనిది; 2. స్పష్టమయినది.

విశదీకరించు. సం. స క్రి. స్పష్టముచేయు.

విశయము. సం. వి. అ. పుం 1. వాసస్థానము; 2. సంశయము.

విశరఘాతము. సం. వి. అ. పుం. చంపుట, వధము.

విశల్య. సం. వి. అ. స్త్రీ. 1 లటిగొల్లి; 2. తిప్పతీఁగ, 3. తెల్లతెగడ; 4. దంతిచెట్టు. విశే. శల్యములేనిది.

విశల్యకరణి. సం. వి. ఈ. స్త్రీ. ఓషధివిశేషము (దీనితోచేరిన తక్కినమూఁడు – సంధానకరణి, సౌవర్ణకరణి, సంజీవకరణి.)

విశసనము. సం. వి. అ. న. వధము, చంపుట పుం. కత్తి.

విశసించు. సం. స. క్రి విశసనముచేయు, చంపు.

విశాఖ. సం. వి. అ. స్త్రీ. 1. ఒక నక్షత్రము; (చూ. నక్షత్రము.) 2. కాఁకర. అ. న. ము. విలుకాఁడు రెండుకాళ్లనడుమ జేనెఁడెడము గలుగనిలుచుట. (చూ. స్థానము.) పుం సూలువడికెడు కదురు. విశే. శాఖలులేనిది.

విశాఖుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి.

విశాయము. సం. వి అ. పుం 1. కావలివారు పర్యాయక్రమమున పరుండుట; 2. పర్యాయము.

విశారదుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. విద్వాంసుఁడు; 2. నేర్పరి.

విశాల. సం. వి. అ. స్త్రీ. 1. పెద్దపాఁపర; 2. ఉజ్జయిని. విశే. విరివిగలది.

విశాలత్వక్కు. సం. వి. చ్. పుం. ఏడాకులఅరటి.

విశాలాక్షి. సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి, 2. విశాలము కన్నులుగల ఆఁడుది

విశిఖ. సం. వి. ఆ. స్త్రీ. 1. రాజమార్గము; 2. పాఱ. అ. పుం. ము. 1. బాణము, 2. చిల్లకోల. విశే. శిఖలేనిది.

విశిష్టము. సం. విశే. (అ. ఆ. అ.) 1 కూడుకొన్నది, 2. మిక్కిలి శిష్టమైనది.

విశీర్ణము. సం. విశే. (అ. ఆ. అ.) 1 పడలినది, 2. కుళ్ళించినది.

విశుఁడు. సం. వి. శ్. పుం. 1. కోమటి, 2. మనుష్యుఁడు.

విశృంఖలము. సం. విశే. (అ. ఆ. అ) అడ్డులేనిది.

విశేషకము. సం వి అ. పుం, న నొసటిబొట్టు. విశే. విశేషింపఁజేయునది.

విశేషణము. సం. వి. అ. న గుణవాచకశబ్దము.

విశేషము. సం. వి. అ. పుం. 1. అతిశయము; 2. భేదము; 3. అవయవము, 4. విలక్షణము; 5. నొసటిబొట్టు; 6. ఒక యర్థాలంకారము. (చూ. అలంకారము.)

విశేషించు. సం అ క్రి అతిశయించు.

విశేష్యము. సం. వి అ. న. వస్తువాచకశబ్దము.

విశ్రమము. సం. వి. అ. పుం. 1. పద్యవిరామము; 2. ఊఱట.

విశ్రమించు. సం. అ. క్రి. ఊఱడిల్లు.

విశ్రాంతము. సం. విశే (అ. ఆ. అ.) ఊఱడిల్లినది.

విశ్రాంతి సం. వి ఇ. స్త్రీ. 1. పద్యవిరామము; 2. ఊఱట.

విశ్రాణనము. సం. వి. అ. న. ఈవి, త్యాగము.

విశ్రామము. సం. వి. అ. పుం. విశ్రమముయొక్క రూపాంతరము.

విశ్రావము. సం. వి. అ. పుం. మిక్కిలి ప్రసిద్ధి, ప్రఖ్యాతి.

విశ్రుతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి ప్రసిద్ధికెక్కినది; 2 ప్రవహించినది.

విశ్రుతి. సం వి. ఇ. స్త్రీ. 1. ప్రసిద్ధి; 2 ప్రవాహము

విశ్రుతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రసిద్ధికెక్కినవాఁడు; 2. తెలియఁబడినవాఁడు.

విశ్లేషము. సం వి. అ. పుం. 1 ఎడఁబాటు; 2. ఒడఁగూడమి.

విశ్వ. సం వి. అ స్త్రీ. 1. భూమి; 2. అతివస. అ. స్త్రీ. అ. న. ము. శొంఠి. న. లోకము. విశే. సమస్తము.

విశ్వంభర. సం వి. అ స్త్రీ. ధరిత్రి, భూమి, నేల.

విశ్వంభరుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2 ఇంద్రుఁడు.

విశ్వకద్రువు. సం. వి. ఉ. పుం. 1. వేఁటకుక్క; 2. ధ్వని. విశే. దుర్జనుఁడు.

విశ్వకర్మ. సం. వి. న్. పుం. 1. దేవశిల్పి; (రూ. విశ్వకర్ముఁడు చూ. మూరిఁబోవు మూడవయర్థము) 2. సూర్యుఁడు; 3. ఒకానొక ముని.

విశ్వకేతువు. సం. వి. ఉ పుం. అనిరుద్ధుఁడు.

విశ్వజనీనము. సం. విశే. (అ. ఆ. అ.) సర్వజనులకు హితమైనది.

విశ్వతోముఖము. సం. వి. అ. న. బ్రహ్మము. విణ. అంతట వ్యాపించినది.

విశ్వనాథుఁడు. సం. వి. అ. పుం. కాశీక్షేత్రమునందు నివసించియుండు శివుఁడు.

విశ్వభేషజము. సం. వి. అ. న. శొంఠి.

విశ్వరూపుఁడు. సం. వి. ఋ. పుం. విష్ణువు.

విశ్వసనీయము. సం. విణ. (అ. ఆ. అ.) విశ్వసింపఁబడినది.

విశ్వసించు. సం. స. క్రి. నమ్ము.

విశ్వసితము. సం. విణ. (అ. ఆ. అ.) విశ్వసింపఁబడినది.

విశ్వసృజుఁడు. సం. వి. జ. పుం. బ్రహ్మ. నలువ. "ఎ, గీ. ఇంద్రుఁ గోపాటిగాఁగఁబుచ్చీంద్రుఁదొల్లి, సృజనసేయఁడె యావిశ్వసృజుఁడుగడఁగి." భో. ౪, అ.

విశ్వస్త. సం. వి. ఆ. స్త్రీ. విధవ. విణ. విశ్వసింపఁబడినది.

విశ్వామిత్రుఁడు. సం. వి. అ. పుం. ఒక ఋషి.

విశ్వాసము. సం. వి. అ. పుం. నమ్మకము, ప్రత్యయము.

విశ్వాసి. సం. విణ. (న్ ఈ. న్) విశ్వాసముగలవాఁడు.

విశ్వేదేవులు. సం. వి. అ. పుం. గణదేవతావిశేషము. (వీరు పదుగురు.)

విష. సం. వి. అ. స్త్రీ. అతివసకి. అ. న. ము. జలము. పుం. న. గరళము.

విషణ్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విషాదముపొందినవాఁడు.

విషధరము. సం. వి. అ. పుం. 1. పాము, 2. మబ్బు.

విషధరుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు. విణ. విషముధరించినవాఁడు.

విషధి. సం. వి. ఇ. పుం. జలధి, సముద్రము.

విషపుచ్ఛము. సం. వి. అ. పుం. తేలు, వృశ్చికము.

విషమచ్ఛదము. సం. వి. అ. పుం. ఏడాకులరంటి.

విషమము. సం. వి. అ. న. ఒక యర్థాలంకారము. (చూ. అలంకారము.) విణ. సమముకానిది. బేసి.

విషమశరుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, బేసికయిదుమ్ములవాఁడు. (ఇట్లు విషమాయుధుఁడు మొ.)

విషమించు. సం. అ. క్రి. విరోధించు.

విషయము. సం. వి. అ. పుం. 1. గ్రంథాదులయొక్క తెలియఁబడిన యంశము; 2. లౌకికార్థము; 3. ఇంద్రియార్థము, 4. గోచరము, 5. దేశము; 6. ఒక ముఖ్యగ్రామముతో చేరిన ఉపగ్రామముల సమూహము, పాయకట్టు.

విషయి. సం. వి. న్. న. ఇంద్రియము. పుం. 1. రాజు; 2. మన్మథుఁడు; 3. విషయాసక్తుఁడు; 4. ఆరోపింపఁబడినది.

విషయీకరించు. సం. స. క్రి. ఉద్దేశించు.

విషవృక్షము. సం. వి. అ. పుం. ముష్టిచెట్టు.

విషవైద్యుఁడు. సం. వి. అ. పుం. గారడీఁడు.

విషాణము. సం. వి. అ. పుం. న. 1. కొమ్ము; 2. ఏనుఁగుకొమ్ము.

విషాణి. సం. వి. ఈ. స్త్రీ. 1. కొట్టుపుల్లి; 2. పిన్నపాలకి. న్. పుం. 1. ఎద్దు; 2. ఏనుఁగు.

విషాదము. సం. వి. అ. పుం. 1. అపరాధభయహేత్వాదులచే ఉపాయములేక మనమునఁగలిగెడు ఖేదము; 2. భేదము.

విషాదించు. సం. అ. క్రి. 1 అపరాధభయహేత్వాదులచే ఉపాయములేక మనమున ఖేదపడు; 2. భేదపడు.

విషు సం. వి. ఉ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)

విషువత్తు. సం. వి. త్. న. రేయిపగలుసమమైనకాలము.

విషువము. సం. వి. అ. న.——పై——

విషూచిక. సం. వి. అ. స్త్రీ. వమనవిరేచనవ్యాధి. (రూ. విషూచి; ఈ. స్త్రీ)

విష్కంభము. సం. వి. అ. పుం. 1. ఒక గ్రహయోగము. (చూ. యోగము.) 2. గడెమ్రాను; 3. అడ్డంకి; 4. నాటకాంగవిశేషము, 5. యోగులబంధవిశేషము; 6. విరివి.

విష్కిరము. సం. వి. అ. పుం. 1. పక్షి, 2. కుక్కుటి, 3. కోడి. 4. నెమలి.

విష్టపము. సం. వి. అ. న. లోకము, భువనము.

విష్టరము. సం. వి. అ. పుం. 1. ఆసనము; 2. దర్భపిడికిలి, 3. మ్రాను.

విష్టరశ్రవుఁడు. సం. వి. స్. పుం. విష్ణువు, వెన్నుఁడు.

విష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. కూలి; 2. కూలిలేనిపని; 3. పని. విణ. పనిచేయువాఁడు.

విష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. మలము, పురీషము.

విష్టించు. సం. అ. క్రి. విష్ఠచేయు, ఏరుగు.

విష్ణుక్రాంత. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకమందుచెట్టు.

విష్ణుపదము. సం. వి. అ. న. 1. ఆకాశము; 2. పాలసముద్రము, 3. అవులమంద.

విష్ణుపది సం. వి. ఈ. స్త్రీ. 1 గంగ; 2. ద్వారక; 3. రవిసంక్రమణవిశేషము.

విష్ణురథము. సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు, గరుడుఁడు.

విష్ణువు. సం. వి. ఉ. పుం. 1. వెన్నుఁడు; (ఇతని సారథిదారుకుఁడు, శేషుశతానందము, గుఱ్ఱములు సైన్యసుగ్రీవమేఘపుష్పవలాహకములు.); 2. ఒక ఆదిత్యుఁడు (చూ. ఆదిత్యుఁడు)

విష్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విషముచేత చంపఁదగినఁడు.

విష్వక్సేన. సం. వి. ఆ. స్త్రీ ప్రేంకణము.

విష్వక్సేనప్రియ. సం. వి. ఆ. స్త్రీ. 1. పాఁచితీఁగ; 2. లక్ష్మి.

విష్వక్సేనుఁడు. సం. వి. అ. పుం. 1 విష్ణువు, 1. విష్ణుసేనాధిపతి.

విసంవాదము. సం. వి. అ. పుం. ముందు ఒప్పుకొని వెనుకలేదని వాదించుట.

విసదారి. వై. వి. పాము విషధరము. "విసదారిగములవిచ్చెగా." అశ్వే. యు, కాం

విసనకఱ్ఱ. దన్. వి. విసరుకొను విసన, తాలవృంతము.

విసపాల. దన్. వి. (విసము+పాల.) ఒకానొకమందుచెట్టు.

విసపాలవిత్తు. దన్. విణ. నాశకుఁడు, "విసపాలవిత్తగుమధుకరు." రస. ౩, సుర్ఘము.

విసపుమేతరి. దన్. వి. (విసము + మేఁతరి.) శివుఁడు.

విసబొద్ది. దన్. వి. (విసము + బొద్ది.) ఒకానొకమందుచెట్టు, పాఠీ.

విసము. వై. వి. 1. విషము, 2. జలము. "సీ. మించుదూపు మనెనమించినిలుకఁడయేది విసమొసంగడిమబ్బుఁగొనరనేల." య ౧, ఆ. (ఇది రెండర్థములకు నుదాహరణము.)

విసరణము. సం. వి. అ. న. ప్రసరణము.

విసరము. సం. వి. అ. పుం. 1. ప్రసరణము, 2. సమూహము.

విసరియాడు. దన్. స. క్రి. (విసరి + ఆడు) విసరు. "ద్వి. వి. నుదిడిదోఁకలువిసరియాడుచున, గురుభృలుఁబాలు ముగునిసియాడుచును." రా. యు, కాం. (చూ. ఈఁగాడు.)

విసరు. వై. అ. క్రి. 1. బయలుపడు*; "క. వెలవెలఁబాఱెక మొగ మూ, ర్పులుమిక్కిలిసందడించెఁబొక్కిలివిసరెన్." య. ౫, ఆ.-2. వీచు* "క. కనదిసవవసుచుసుగవమున, విసరిన." రాజ ౧, ఆ.-స. క్రి. 1. ఆడించు*, (పక్షులెక్కలు విసరుచున్నది.) 2. వేయు*. (పిరంగివిసరెను. చూ. వేయుట అను నర్థమునుదాహరణము) వి. 1. ఆడించుట; (చూ. దూది) 2. వీచుట*; (చూ. కసరు. వి రెండవయర్థము.) 3. వేయుట*. "క. తలిరాకుపిరంగివిసరుతాఁకెసంగన్." అని. 3, ఆ. (చూ. వెలివిసరు)

విసరుమేలు. దన్. వి. మల్లవిద్యావిశేషము.

విసర్గము. సం. వి. అ. పుం. 1. త్యాగము; 2. విసర్జనము; 3. మలవిసర్జనము; 4. విసర్జనీయము; 5. దక్షిణాయనము.

విసర్జనము. సం. వి. అ. న. 1. ఈవి; 2. విడుపు; 3. పుచ్చుట.

విసర్జనీయము. సం. వి. అ. పుం. రెండుచుక్కలు. విశే. విడువఁదగినది.

విసర్జించు. సం. స. క్రి. విసర్జనముచేయు, విడుచు.

విసర్పణము. సం. వి. అ. న. 1. ప్రసరణము; 2. కండూరోగాదిప్రసరణము.

విసవిస. యు. దే. వి. త్రిప్పుట, నప్పుట, ముసరుట, విసరుటల యందగు ధన్యనుకరణము. "వ. కరవిసహరంబులు విసవిసం ద్రిప్పి" అని ౪, ఆ. "వ. విసవిసంగుచు" రామా ౧, ఆ. "విసవిసమునరిమునరి." దశ ౪, ఆ. "విసవిసవిసరు." (చూ. విసరు స. క్రి. రెండవయర్థము.)-వై. విశే. ప్రసరించునది. "ఉ. వసుమతి వేయుపాదములవానికిఁబుట్టినబాయపట్టిక, విస విసగాడుకాలోకటి" వై. 3, ఆ.

విసారము. సం. వి. అ. న. కాయ్యం. పుం చేప.

విసారి. సం. విశే. (న్. ఈ. న్.) ప్రసరించునది.

విసిపలక. దన్. వి. పరుండెడు పెద్దపలక, ఆం. భా.

విసిమాలు. దే. అ. క్రి. మిక్కిలి విసుగు. "మానకవేఁడివేఁడి విసిమాలుదు." పా. ౪, ఆ. (చూ. జోకించు.)

విసుగు. దే. అ. క్రి. నిర్వేదించు వి. నిర్వేదము. (చూ. నిర్వేదము.)

విసుమానము. వై. వి. ఆశ్చర్యము. "క. అనమానదీప్తికోన, వర్య సుధాధరముపుడుజాఱు వాకిందనపుం, బసిఁడిపెనురాకయగు చుక్, విసుమానమొసర్చెసిద్ధవిధుసమయములన్." (చూ. వైవర్ణ్యము.) వర. ౧, ఆ. "సీ. విశరించిదూడంగవిసుమానములుగాక; గోత్రారివెలయనే కుధరములకు," సం. "కోయంతోపాన్యవులాహైవా ఆహాలాదావాగ్నినాదియే." కాశీ. ౨, ఆ.-విశే. ఆశ్చర్యకరమైనది. "క. విసుమానమనరిలేటో, రసపూరమునెగిపెబ్రహ్మాండ ద్రముమోవన్" కాశీ ౪, ఆ.

విసువాసము. వై. వి. నమ్మకము. (చూ. కసువాసి.)

విసువాసి. వై. విశే. నమ్మకముగలవాఁడు. ఆం, భా.

విసువు. దే. అ. క్రి. వి. విసుగుయొక్కరూపాంతరము. (నిర్వేదించుటకు.-"ద్వి. పనితెవెంబడిఁ విసువకమతియెక్కి, తనయు నిడిచితెచ్చితిత్పుత్రు మీఁద, వైచి." విష్ణు. ఉ. ౫, ఆ.-నిర్వేదమునకు.-"సీ. ఇంతియొక్కతెపూవు పెత్తులెత్తిన బూవి విసువు తోనొక కొన్ని విరులుడుఁటిమి" పాన్. 3, ఆ.)

విస్తృతము. సం. విశే. (అ. ఆ. అ.) విస్తృతము.

విస్తృత్వరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ప్రసరించునట్టి స్వభావముగలవాఁడు.

విస్తృమరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)——వై.——

విస్తృష్టము. సం. విశే. (అ. ఆ. అ.) 1. విసరివేయఁబడినది, 2. విడువఁబడినది.

విస్తర. వై. వి. భోజనముచేసెడియాకు*.

విస్తరము. సం. వి. అ. పుం. 1. శబ్దవిస్తృతి, 2. విరివి, 3. స్నేహము, 4. పీఠము.

విస్తరి. వై. వి. విస్తరాకు*.

విస్తరించు. సం. ప్రే. విస్తరిల్లఁజేయు.

విస్తరిల్లు. సం. అ. క్రి. విరివియగు.

విస్తారము. సం. వి. అ. పుం. 1. విరివి, 2. బోదలనిచెట్టు.

విస్తీర్ణము. సం. విశే. (అ. ఆ. అ.) విరివియైనది.

విస్తు. దే. వి. దేహము ండుఁగలిగెడు దుర్గంధము. "ద్వి. కోల, వేమాఱువిసరుపు విస్తుకంపెసఁగఁ, బససలుచెప్పుచు." సవ. 3, భా.

విస్తృతము. సం. విశే. (అ. ఆ. అ.) విరివియైనది.

విస్ఫారము. సం. వి. అ. పుం. వింటిమ్రోఁత. (చూ. విస్ఫారము.) విశే. మిక్కిలి యధికమైనది.

విస్ఫారితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశమొందినది, 2. కదలింపఁబడినది.

విస్ఫూర్జితము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రకాశమొందినది.

విస్ఫోటము. సం. వి. అ. పుం. పొక్కు, బొబ్బ.

విస్మయము. సం. వి. అ. పుం. 1. ఆశ్చర్యము; 2. గర్వము. విశే. ఆశ్చర్యకరమైనది.

విస్మరణము. సం. వి. అ. న. స్మరణముతప్పుట, మఱపు.

విస్మితి. సం. వి. ఇ. స్త్రీ. విస్మయము, ఆశ్చర్యము.

విస్మితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) విస్మయమునొందినవాఁడు, ఆశ్చర్యమునొందినవాఁడు.

విస్మృతము. సం. విశే. (అ. ఆ. అ.) విస్మృతినొందినది.

విస్మృతి. సం. వి. ఇ. స్త్రీ. విస్మరణము, మఱపు.

విస్రంభము. సం. వి. అ. పుం. 1. నమ్మకము; 2. వధము, 3. స్నేహము; 4. అన్యోన్యజగడము.

విస్రబ్ధము. సం. విశే. (అ. అ. అ.) 1. నమ్మఁబడినది, 2. అణఁగినది, 3. గా. తినొందినది. క్రి. విశే. అ. న. అత్యంతము.

విస్రము. సం. విశే. (అ. అ. అ.) అపక్వమైన గంధముగలది.

విస్రస. సం. వి. అ. స్త్రీ. ముసలితనము. జర.

విస్వరుఁడు. సం. విశే. (అ. అ. అ.) భేదపడిన కంఠస్వరము కలవాఁడు.

విహంగమ. సం. వి. అ. స్త్రీ. కావడిబద్ద. అ.పుం.ము. పక్షి, పులుఁగు.

విహంగము. సం. వి. అ. పుం. 1. పక్షి; 2. బాణము. విశే. ఎరుగునది.

విహంగిక. సం. వి. అ. స్త్రీ. కావడిబద్ద.

విహగము. సం. వి. అ. పుం. పక్షి, పులుఁగు.

విహరణము. సం. వి. అ. న. విహారము.

విహరించు. సం. అ. క్రి. విహారముచేయు.

విహర్త. సం. విశే. (ఋ. ఈ. ఋ.) విహరించువాఁడు.

విహసితము. సం. వి. అ. న. మృదుధ్వనిగలనవ్వు. (ఇది మధ్యమము.) చూ. హాసము.

విహస్తుఁడు. సం. విశే. (అ. అ. అ.) 1. చెయ్యిదిలేనిమనుష్యుగల వాఁడు; 2. చదువుకొన్నవాఁడు.

విహాపితము. సం. వి. అ. న. దానము, ఈవి.

విహాయసము. సం. వి. స్. అ. పుం, న. ఆకాశము. అ. పుం. పక్షి.

విహాయితము. సం. వి. అ. న. ఈవి, దానము.

విహారము. సం. వి. అ. పుం. 1. వేడుకగాఁదిరుగుట; 2. త్రిప్పుట; 3. కోట; 4. బౌద్ధాలయము.

విహారి. సం. విశే. (న్. ఈ. న్.) విహరించువాఁడు.

విహితము. సం. విశే. (అ. అ. అ.) విధింపఁబడినది.

విహ్వతము. సం. వి. అ. న. మాటాడఁదగినకాలమందు సిగ్గుచే మాటాడకుండుపట్టి స్త్రీలయొక్క శృంగారచేష్టావిశేషము.

విహ్వతి. సం. వి. ఇ. స్త్రీ. విహరణము, విహారము.

విహ్వలించు. సం. అ. క్రి. భయాదులచేత అవయవములపాటవము తప్పినవాఁడగు.

విహ్వలుఁడు. సం. విశే. (అ. అ. అ.) భయాదులచేత అవయవములు పాటవీనత తప్పినవాఁడు.

విళంగీలు. దే. వి. బ. లిట్లు. (అప్ర.)

విళంబి. సం. వి. న్. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.) విశే. విలంబముచేయువాఁడు.

వీ.

వీఁక. దే. వి. 1. ఉత్సాహము; "ఉ. అఁటుదీరుచట్టు క్రమమున విపాటన మూర్తిజాతీర్తి, పోఁకయుండదివ్యలోగిపొంపుగవీక నీకముచెఁదగా. దేవతవారిపూరమునదిగ్గజతుల్తియొనర్చిరమ్మునన్, వీఁకరపూరద్వయుండును బవిత్రజలంబుల వార్చివచ్చినన్." రా. బాల, కాం.—2. పరాక్రమము; "వీరగణమువలమువీక యుఁగలఁడు." భార. ఉద్యో. ౪, అ. (చూ. తాఁకు. న. క్రి. రెండవయర్థము.) 3. విజృంభణము; (చూ. ఉఁక మొదటి యర్థము.) 4 గర్వము, "ఉ. అంతవ్విమోఁతతోనెడచెఱంగవిఁకఁబరాక్రమించుచో" భో. 3, అ-5. ఉన్నతి, "సీ. తెలిక్రింద భామలబలుచింతయును బోరవిస్తీర్ణమైతొమ్మవీఁకఁదనర." కాం. ౨, అ.—6. యుద్ధమునకుఁ బాఱుట; "క తెలివిం బడమిందగుకలు, వలరాయామైదనర్పువఁకరాయకడుం, గలనైన వీకతెలుంగక, కలనైనన్ మెఱయపెంపుగలమక్కటీ" య ౧, అ.—7. ధైర్యము, "మ. అనయంబున్ శమదముల్ దైవిమతశిష్టాచారమార్గంబులన్, జనుపుణ్యుఁడు దుర్గతుల్ గడచి ప్రజ్ఞాపార్శ్వకంరాధుఁడై, తనుచుంచున్ బటుమోహపంకజల మగ్నం బైనలోకంబుకుఁ, కంధోభాగమునందుడిందికడుడుకుభుంబొందఁగా నవ్వేచున్" భార ఆర. ౫, అ.-8. సామర్థ్యము; 'చ. పరు వీఁకనుండియు మిత్రభావము, బొరయుటయున్ మహాత్ములపోలికగల్గియుకత్తుతోగుణ, మ్మరణమున్ ప్రభూపుటయుఁ జూతును గాని ధరిత్రినెల్లెడన్." భార. కాం. 3, అ.—9. విధము, "సీ. స్వాహాదిభావముమాఁదనేనని సూచించువీఁకఁబ్రహ్లాదాది వృద్ధి నలరు" (చూ. ముండువెనుకలు) రామా. 3, అ.

వీఁగియాడు. దే. అ. క్రి. (వీఁగి+ఆడు.) చలించు. "సీ. కుంభికుంభములఁబోనికుచకుం భధరమునవెడ వెడనడుముఅవీఁగియాడ" విర. 3, అ (చూ. ఊఁగాడు.)

వీఁగు. దే. అ. క్రి. 1. ఉత్సహించు; "ఎ, గీ. వీఁగిశవతల్లిదానన్వంబువీఁగఁటూని, తడయకమృతంబుగొనిపోవఁగడఁగివచ్చె." భార. ఆది. 3, అ.—2. విఱ్ఱు, "అతివ్వీఁగుచునున్నగవ" భార. విరా. ౧, అ.- 3. యుద్ధమువలనఁబాఱు; "ఉ. తమ్ములువీఁగినం బలియుదగ్రతభీమునెదిర్చియార్చుచున్" భార. భీష్మ ౨, అ.— 4 చలించు. "కుతలంబట్టిట్టువీఁగెన్." రా యు, కాం.

వీఁడు. దే. స (ఈశబ్దమునకు మహదర్థకప్రథమైకవచనరూపము) ఈపురుషుఁడు.

వీఁడు. దే. బ. వెనుకమేను, చరమాంగము, పృష్ఠము.

వీకాశము. సం. వి. అ. పుం. 1 ప్రకాశము; 2. ఏకాంతస్థలము.

వీకు. దే. వి. 1. ఉన్నతి; "కుమనకవ్వీమేధములువేయునరించిన పుణ్యశీలుఁడు." భార. ఆర. 3, అ.—2. ఉద్ధతి, "వ నాటి నాటికింబాటించివేఁటకాఁడదనిఱింగిమేపుమేపులదమతొర్రంబుల నిరాకరించివీకునందిరిగిరిగియాఁదీర్పుకొనుచనియును." పాప. ౪, అ—3 పరాక్రమము. "ఉ అద్భుతమున్నయంత్రముగన్. వీకునవిట్టులేనీనమువిక్రమునాతఁడు మాడఁగొరెడున్." భార ఆది ౭, అ.

వీక్షు. సం. వి అ స్త్రీ. చూపు, దృష్టి.

వీక్షణము. సం వి. అ. న. చూచుట, చూపు, దృష్టి.

వీక్షించు. సం. స. క్రి. చూచు. (అధివీక్షించు, ఉద్వీక్షించు, ప్రవీక్షించు, సంవీక్షించు, సముద్వీక్షించు అనియు.)

వీక్షితము. సం. విశే. (అ. అ. అ.) చూడఁబడినది.

వీక్ష్యము. సం. వి. అ. న. ఆశ్చర్యము. విశే. 1. చూడఁదగినది; 2. ఆశ్చర్యకరమైనది.

వీచి. సం వి. ఇ. స్త్రీ. 1. అల; 2 అవకాశము; 3. కాంచము; 4. సుఖము (అలయనునర్థమునందిది ఉకారాంతస్త్రీలింగమునగును)

వీచే. దే. అ. క్రి. (గాలి విసరు. "గాలివిసవెంచు." భాగ. ౯, స్కం —స క్రి. విసరు. "వ. దగ్గాధిపసులేమీమయనివీచువీచో ష్ణులచ్ఛమ్ములకు గొందిగుచ్ఛమ్ములనంతరిం వి." ప్రా. ౫, ఆ.

వీచోపులు. దే. వి. (వీచు+చోపులు.) వింజామరలు. (చూ. వీచు. స క్రి.)

వీజనము. సం. వి. అ. న. విసనకఱ్ఱ, తాళవృంతము.

వీటతెటము. దే. విశే. వీటతాటనముయొక్క రూపాంతరము.

వీటతాటనము. దే. విశే. విటతాటనము యొక్క రూపాంతరము.

వీటతాటము దే. విశే. విటతాటముయొక్క రూపాంతరము "కేత నంబులవీటతాటంబుచేసి" భాగ. కర్ణ ౧, ఆ.

వీటి. ఉభ. దే. వి. కొల్ల. న. ఇ. ఈ. స్త్రీ. తాంబూలము.

వీటిఁబుచ్చు. దే ప్ర. వీటిఁబోవఁజేయు "ఉ. దారుకులాధి మానము ను నత్యుగ్రదర్పము వీటిఁబుత్తురే." రా అర, కాం. ౨, ఆ.

వీటిఁబోవు. దే అ. క్రి. (వీటి+పోవు) 1. దూషితమగు, "చ కలయనగాదురామలకుఁగాముకులాటములెన్నిచందముల్, గల వనియున్నియుఁ బెలపెఁగన్నెఱుకఁబిటు వీటిఁబోయె." పారి. ౩ 2, ఆ (చూ. మూడివయగ్గము)—2. నశించు; "క. సాధుప లగుజంతువులకు, బాధలుగావించుఖలులధరించవనిగా, జాడము నాయువువ్వర్గ, శ్రీవనములువీటిఁబోవసిద్ధములే" భాగ. ౧, స్కం.—3. వ్యర్థమగు. "క. అనువవ్వడుసంధ్యావళి, వనితఁ గదియంగసరిగివమదాధికుం, బనుసేయాక్రియఁబలుకఁగ, వినయం బును భయముభక్తివీటింబోవక." రుక్మాం. ౪, ఆ. (సంధినిద్రుతము.)

వీటిక. సం. వి. అ. స్త్రీ. తాంబూలము, వీఁటి.

వీడియము. వై. వి. తాంబూలము "వీడియములుక్రొత్తలైతగ." కవిక. ౪, ఆ.

వీడు దే. అ. క్రి. 1. వదలు, "ఘోరభుజంగమబంధనంబులెల్లను వెసవీడ" వి, పు. 2, ఆ. 2 విచ్చిపోవు; "అని వీడఁగఁ బల్కిన" భార. విరా. ౨, ఆ.—3 కొనసాగు, వర్ధిల్లు; "సీ. దేవకీసుతుకోర్కితీఁగెలువీడంగ వెల్లఁదిక మైదీఁగవీడఁదొడఁగె." భాగ. ౧౦, స్కం. పూ.—అం, ప్ర. వీడఁజేయు. "కర్పుర ధముల్వీడుదము." లక్ష్మీ. 3, ఆ —న 1. పట్టణము; 2. శిబిరము "క. వీడుపదిలించెఁయెవ్వడు, వీడువిడుకపలారివిభుఖులతోనే, వీడుమయిలనఁగఁదగుతన, వీడునఁగలమానికములువివిధాంబర ముల్." పసు. ౬, ఆ (ఇది రెండర్థములకును దాహరణము.)— 3. దండు; "ఉ. వీళ్లంరెంటవచ్చెడుదివింగలవాలిసకూడదా డుక్కలు, కవ్వళ్లగొనంగఁజొచ్చినలవెల్వఁలడంతుఁ నెమ్మనంబుపిం, పిల్లిగిరూయించొచ్చెఁదమిపెక్కువమ్ముత్యళుద్రుంగఁజొచ్చె గ్రు క్కల్లవియంగఁజొచ్చెరఁ కిఁ హృదయంబభిలంబునయ్యెడిన్." కవిక. ౨, ఆ.—4 శిబిరము; "తే రాజవీడెత్తివనిఁ దాంకిథ టాలి, యంబరాభోగనిఃశిబిరాంగణమున, గాలుకొల్పినపావక జ్వాలయనఁగఁ, బ్రాఁబిఁగనువెలపసా ధ్యాగరుములు." పా.

[illegible]

ఓడియించెనుఁదు." భార. మా ౧, ఆ.—6. దొమ్మరవాండ్ర సమూహము. "దొమ్మరివీటితోడ" చెన్న ౨, ఆ.

వీడుకొను. దే స. క్రి. 1. పోయివచ్చెదనని చెప్పుకొనివదలు, "శా. చేదోయిం ముకుళించివీడుకొనినన్ సీతా ప్రమోదంబునన్, వేద వ్యాసు." శై ౧, ఆ. (చూ. వీడ్కొలుపు.)—2. వదలు. (చూ. వీడ్కొను.)

వీడుకొలుపు. దే. ప్ర. (వీడుకొనఁజేయు.) పోయివచ్చెదనని చెప్పుకొనఁగా పంచిదిపోయిరమ్మని పుచ్చు. (చూ. వీడ్కొలుపు.)

వీడుకోలు. దే. వి. 1. పోవననుజ్ఞ; "తే. వీరులు స్నేహమని యతనికివిభూష, ణాంబరంబులతోఁదమ్ములంబుఁబెట్టి, వీడుకోలిచ్చి పుచ్చిన విచిత్రకరుఁడు, పాండురాజతనూజాలపాలికరిగె." భార. ఉద్యో. ౧, ఆ.—2 వీడుపు; "సీ. ద్రైలేయ కుచవతిభర్మిల్లకుల తోడ విరులసెత్తావికివీడుకోలు." ఉ, హరి. 3, ఆ.-3. మర ణము. "క. వాఁడల్లవాఁడెపోయెడు, నేఁడిగనికి వీడుకోలునిడ ముగిసివా, పోఁడిమిచూచెదవేనో క, వాఁడొనిటునిల్చిచూడుసరవర తిలకా." భో. ౪, ఆ.

వీడుచే. దే. ప్ర వీడఁజేయు, విడుచు. "పంచాంగము పుస్తకముసు విడిచి" కళా. 2, ఆ.

వీడుజోడాడు దే. అ. క్రి. మాఱుపాటునొందు. "వ. జలనిధిలోనఁదయామచుండిసయోడలతో వీడుజోడాడు రథంబు లును." (ఇక్కడ మాఱుపాటునొందుటయనఁగా సరిపోల్చుట.) ఉ, హరి. ౪, ఆ

వీడుజోడు. దే. విశే. ఒజోడునకు మొదటిరూపము.

శంబరము. సం. వి అ. న జలము. పుం. 1. చేఁప; 2 ఎఱ్ఱని చిన్నజింక. డు. ఒకరాక్షసుఁడు.

శంబరారి. సం. వి. ఇ. పుం మన్మథుఁడు, మరుఁడు.

శంబరి. సం. వి. ఈ. ఎలుకచెవి, ((చూ. సంబరి.)

శంబలము. సం. వి. అ. పుం, న. 1. దారిబత్తెము; (రూ. సంబలము.) 2. కూలరక్షము; 3. ఓరము.

శంబాకృతము. సం. విశే. (అ. అ. అ.) రెండుసార్లు దున్నినది. (నేల) నిడివికొలఁదాలును అడ్డముకొలఁదాలును దున్నినది. (అనిగొండలు.) (చూ. శంబాకృతము)

శంబూకము. సం. వి. అ. పుం. ఆ. స్త్రీ. కప్పచిప్ప. (రూ. శంబుకము. అ. పుం 1. నత్త, 2. ఏనుఁగుకుంభస్థలముకడ చోటు. డు. 1. రామునిచేఁ జచ్చిన శూద్రతపస్వి; 2. ఒక రాక్షసుఁడు.

శంభలి. సం. వి. ఈ. స్త్రీ. కుంటెనకత్తె. కుటని.

శంభువు. సం. వి. ఉ. పుం 1. శివుఁడు; 2. విష్ణువు, 3. బ్రహ్మ, 4 బుద్ధదేవుఁడు

శంస. సం. వి. ఆ. స్త్రీ. 1. మాట, 2. స్తోత్రము; 3. ఇచ్ఛ.

శంసనము. సం. వి. అ. న. 1. చెప్పుట, 2. స్తుతించుట, 3. ఇచ్ఛించుట.

శకటము. సం. వి. అ. పుం, న. బండి. పుం. 1. రెండువేల పలములపరిమాణము. 2. తినాసవృక్షము.

శకము. సం. వి. అ పుం 1. ఒకనియరిపాలనలోచేరిన సంవత్సరము; 2. ఒకదేశము, 3. ఒకజాతి. డు. ఒకరాజు.

శకలము. సం. వి. అ. న. 1. చెట్టుమీఁదిపట్ట; 2. పొర, 3. రాగద్రవ్యము. పుం, న ఖండము.

శకుంతము. సం వి. అ. పుం. 1. పక్షి, 2. భాసపక్షి; 3. ఒకదినుసుపురుగు.

శకుంతి. సం. వి ఇ. పుం పక్షి, పులుఁగు, శకుంతము.

శకుటము సం. వి అ పుం అడవిచేమ.

శకునము. సం. వి. అ. న. శుభసూచకనిమిత్తము, వలె. పుం. 1. పక్షి. 2. పక్షివిశేషము.

శకుని. సం. వి. ఈ. స్త్రీ. నల్లపిచ్చుక. ఇ. పుం. 1. పక్షి; 2. ఒక కరణము; (చూ. కరణము.) 3. దుర్యోధనునిమేనమామ.

శకులము. సం. వి. అ. పుం. మత్స్యవిశేషము, బేడిస.

శకులాక్షకము. సం. వి. అ. పుం తెల్లగరిక.

శకులాదని. సం. వి. ఈ. స్త్రీ. 1. కటుకరోహిణి; 2. నీరు పిప్పలి.

శకులార్భకము. సం. వి. అ. పుం. జువ్వమీను.

శకులి. సం. వి. ఈ పుం. మత్స్యము, చేప. (చూ. శకలి.)

శకృత్కరి. సం. వి. ఇ. పుం. పేఁడాదిలోని దూడ, వత్సము.

శకృత్తు. సం. వి. త్. న. విష్ఠ, మలము, పురీషము.

శక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. బలిమి; 2. పార్వతి; 3. చిల్లకోల; 4 ఇచ్ఛాది; (ఇవి మూఁడు.– ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి ఇచ్ఛాశక్తి త్రయశక్తియనియుపేరు.) 5. ఉత్సాహాది; (ఇవి మూఁడు.–ఉత్సాహము, ప్రభుత్వము, మంత్రము.) 6. సత్వాది. (ఇవి మూఁడు.–సత్వము, రజస్సు, తమస్సు.) పుం. వసిష్ఠుని కొడుకు.

శక్తిధరుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి.

శక్తుఁడు. సం. విశే. (అ. అ. అ.) శక్తిగలవాఁడు.

శక్యము. సం. విశే. (అ. అ. అ.) అలవి, సాధ్యము.

శక్రధనువు. సం. వి. ఉ. న. (చూ.) ఇంద్రచాపము.

శక్రపాదపము. సం. వి. అ. పుం. దేవదారువృక్షము.

శక్రపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. వెన్నవెదురుకూర.

శక్రవల్లిక. సం. వి. ఆ. స్త్రీ. బుడ్డఁగాఁకరతీఁగ.

శక్రుఁడు. సం వి. అ. పుం. ఇంద్రుఁడు.

శక్వరి. సం. వి. ఈ స్త్రీ 1 ఒక ఛందస్సు; (చూ. ఛందస్సు.) 2. ఏఱు, 3. ఒడ్డాణము.

శచి. సం. వి. ఈ స్త్రీ. 1. ఇంద్రునిభార్య; 2. పిల్లపీఁచరతీఁగ.

శచీపతి. సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు, వేల్పులఱేఁడు.

శఠుఁడు. సం. వి. అ. పుం. 1. చతుర్విధశృంగారనాయకులలో నొకఁడు, (చూ. నాయకుఁడు) 2. మధ్యస్థపురుషుఁడు. విశే. కపటుఁడు.

శణపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. పొలిదముతీఁగ.

శణపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. పచ్చజనుము.

శణపుష్పిక. సం. వి ఆ స్త్రీ. గారుజనుము. (ఇదే గిలకచెట్టు.)

శణము. సం. వి. అ. న 1. జనుము; 2. బాణము.

శణసూత్రము. సం వి. అ న. జనపనారతో నల్లినపలత్రాడు.

శతకము. సం. వి అ. న. నూఱుపద్యములుగల గ్రంథము. విశే. నూఱుసంఖ్యగలది.

శతకోటి. సం. వి. ఇ. పుం వజ్రాయుధము.

శతఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. 1. నాలుగుమూరలనిడివిగల యినుపముండ్లగుదియ; 2. కానుగుచెట్టు.

శతద్రువు. సం. వి. ఉ. స్త్రీ నూఱుపాయలై పాఱెడి యొకానొకనది. (రూపాంతరము. శితద్రువు.)

శతధృతి. సం. వి. ఇ. పుం. 1. బ్రహ్మ; 2. ఇంద్రుఁడు.

శతపత్రము. సం. వి. అ. న. తామర. పుం. 1. నెమలి; 2 వడ్రంగిపిట్ట; 3 వడ్రంగిపిట్ట; 4. రాచిలుక.

శతపది. సం. వి. ఈ. స్త్రీ. 1 కల్లజెఱ్ఱి; 2. చెంచొరుపాము, 3. రోఁకటిబండ.

శతపర్వ. సం. వి. ఆ. స్త్రీ. శుక్రునిభార్య. న్. పుం. మూ. 1. వెదురు; 2. ఒకదినుసుచెఱకు.

శతపర్విక. సం. వి. ఆ. స్త్రీ 1. గరికె, 2. వస.

శతపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. సదాపచెట్టు.

శతప్రాసము. సం. వి. అ. పుం. గన్నేరుచెట్టు.

శతభిషము. సం. వి. క్. స్త్రీ. ఒక నక్షత్రము. (చూ. నక్షత్రము.)

శతమన్యువు. సం. వి. ఉ. పుం. ఇంద్రుఁడు.

శతమానము. సం. వి. అ. న. 1. పలము; 2. కర్షద్వయము; 3. నూటికొలఁది.

శతము. సం వి. అ. న. నూఱు, వంద.

శతమూలి. సం. వి. ఈ. స్త్రీ. పిల్లపీఁచరతీఁగ.

శతవీర్య సం. వి. ఆ. స్త్రీ. తెల్లగరిక.

శతవేధి. సం. వి. న్. పుం. పుల్లత్రప్పు.

శతహ్రద. సం. వి. ఆ. స్త్రీ. 1. మెఱపు; 2. వజ్రాయుధము.

శతాంగము. సం. వి. అ. పుం. యుద్ధమునకుపయోగించెడు రథము.

శతానందము. సం. వి. అ. పుం. విష్ణురథము.

శతానందుఁడు. సం. వి. అ. పుం. 1. బ్రహ్మ; 2. విష్ణువు.

శతారము. సం. వి. అ. న. వజ్రాయుధము.

శతావరి. సం. వి. ఈ. స్త్రీ. 1. పిల్లపీఁచరకో; 2. శచీదేవి.

శతాహ్వయ. సం. వి. అ. స్త్రీ. పెద్దసదాపకో.

శత్రువు. సం. వి. ఉ. పుం. 1. పగవాఁడు; 2. దండెత్తిపోవువాని దేశమునకు అవలిదేశపురాజు. (శత్ర్వాదిరాజమండలము— శత్రుమిత్రులు, తన్మిత్రులు, తన్మిత్రమిత్రులు, పార్ష్ణిగ్రాహుఁడు. ఆక్రందనుఁడు, ఆసారులిరువురు, మధ్యముఁడు, ఉదాసీనుఁడు. వీరు పన్నిద్దఱు.)

శని. సం. వి. ఇ. పుం. శనైశ్చరుఁడు.

శనివారము. సం. వి. అ. పుం. ఒకవారము. (ఇట్లు మందవారము.) (చూ. వారము)

శనైశ్చరుఁడు. సం. వి. అ. పుం. ఒకగ్రహము, శని.

శపథము. సం. వి. అ. పుం. ఒట్టు, శపనము.

శపనము. సం. వి. అ. న. ——పై.——

శపించు. సం. స. క్రి. తిట్టు, శాపించు.

శఫము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱములోనగువానిగొరిసె; 2. చెట్టువేరు.

శఫరి. సం. వి. ఈ. స్త్రీ. ఎగిరిపడెడు మత్స్యము. (రూ. శఫరము. అ. పుం)

శబరాలయము. సం. వి. అ. పుం. బోయపల్లె, పక్కణము.

శబరి. సం. వి. ఈ. స్త్రీ. శబరస్త్రీ.

శబరుఁడు. సం. వి. అ. పుం. 1. ఆకులుకట్టుకొని యడవియందు తిరిగెడు బోయవాఁడు; 2. శివుఁడు.

శబలము. సం. వి. అ. పుం. చిత్రవర్ణము. విణ. చిత్రవర్ణము గలది.

శబలి. సం. వి. ఈ. స్త్రీ. మైలవన్నెయావు

శబ్దగ్రహము. సం. వి. అ. పుం. చెవి. శ్రోత్రము.

శబ్దము. సం. వి. అ. పుం. 1. ధ్వని; 2. వ్యాకరణశిక్షితమైన మాట.

శబ్దనుఁడు. సం. విణ. (అ. అ. అ.) శబ్దించువాఁడు.

శబ్దశాస్త్రము. సం. వి. అ. న. వ్యాకరణము.

శబ్దించు సం. అ. క్రి. శబ్దముచేయు, మ్రోయు.

శబ్దితము. సం. విణ. (అ. అ. అ.) శబ్దముచేయఁబడినది.

శమంతకము. సం. వి. అ. పుం. విష్ణుహస్తమునందలిమణి.

శమథము. సం. వి. అ. పుం. శాంతి. డు. మంత్రి.

శమనము. సం. వి. అ. న. 1. శాంతి; 2. వధము.

శమనస్వస. సం. వి. ఋ. స్త్రీ. యమునానది.

శమనుఁడు. సం. వి. అ. పుం. కాలుఁడు, యముఁడు.

శమము. సం. వి. అ. పుం. కామక్రోధాదులలేక యడఁగియుండుట, శాంతి.

శమలము. సం. వి. అ. న. విష్ఠ, పురీషము.

శమి. సం. వి. ఈ. స్త్రీ. 1. జమ్మికో; 2. పెసలులోనగువానికాయ. విణ. (న. ఈ. న.) శమముగలవాఁడు.

శమించు. సం. అ. క్రి. అడఁగు.

శమితము. సం. విణ. (అ. అ. అ.) శమించినది.

శమీధాన్యము సం. వి. అ. న. మినుములుమొదలైన కాయధాన్యము.

శమీరము. సం. వి. అ. పుం. నేలజమ్మికో.

శమ్య. సం. వి. అ. స్త్రీ. 1. కమిరెపిల, 2 యజ్ఞపాత్రవిశేషము.

శమ్యాకము. సం. వి. అ. పుం. రేల, ఆరగ్వధముకో.

శయనము. సం. వి. అ. న. 1 శయ్య, 2. నిద్ర, 3. సురతము.

శయనించు. సం. అ. క్రి. పరుండు, పండుకొను.

శయనీయము. సం. వి. అ. న. శయ్య. విణ. శయనింపఁదగినది.

శయము. సం. వి. అ. పుం. 1 చేయి; 2. శయ్య; 3. పాము.

శయాలువు. సం. వి. ఉ. పుం. 1. కుక్క, 2. నక్క; 3. పెనుఁబాము విణ. నిదురపోతు.

శయించు. సం. అ. క్రి. శయనించు "మనోజ్ఞమరాళతూలతల్పములశయించి" భార. అర. ౫, అ.

శయితుఁడు. సం. విణ (అ. అ. అ.) నిదురపోతు.

శయువు. సం. వి. ఉ. పుం. పెనుఁబాము, వాహసము.

శయ్య. సం. వి. అ. స్త్రీ. 1. పడక, 2 పదగుంఫనము; 3. [illegible]ము. "ఈశయ్యనలంగరేల." వాస. ౪, అ.

శరండము సం. వి. అ. పుం 1. (చూ.) సరటు, 2. తొండడు. జోదరి.

శరజన్ముఁడు. సం. వి. న. పుం. కుమారస్వామి, తెల్లుదాలి.

శరణము. సం. వి. అ. న. 1. రక్షకము; 2. రక్షణము; 3. గృహము; 4. వధము.

శరణీయుఁడు. సం. విణ. (అ. అ. అ.) శరణుచొరఁదగినవాఁడు, శరణ్యుఁడు

శరణు. సం. వి. 1. రక్షకము; "శివశరణుకాని సన్యథాశరణంబులేదు," ధీ. ౪, అ.—2. శరణాగతి, "శరణన్నఁగామమ్మధితుల." భార. ఆది ౧, అ.—3. నమస్కారము. "తే. విధిగృహాక్షయవిశ్వేశశరణు, చిరకృతేకాస్వ పుణ్యరాశినిత్రగతి." ఆను. ౬, అ. (వెనుకటి రెండర్థములును సంస్కృతము. నందులేవు.) (శరణముయొక్క రూపాంతరము.)

శరణుచొచ్చు. వి. స. క్రి. శరణాగతిని పొందు. "వ. శరయ వసాంభోజ పారదపల్లవాదిదేశంబులరాజులు ప్రాణభయార్తులై తమ్ముఁగలుగుసుంకైన వసిష్ఠుశరణుచొచ్చిన." "క. ప్రాణభయార్తులై శరణుచొచ్చినవారిని రక్షింపుటంకెఁ బరమధర్మంబులేదు." వి, పు. ౫, అ.

శరణ్యుఁడు. సం. వి. అ. పుం. వాయువు. విణ. శరణుచొరఁదగినవాఁడు.

శరత్తు. సం. వి. త. స్త్రీ. 1. ఒక ఋతువు, (చూ. ఋతువు) 2. సంవత్సరము. (రూ. శరద. అ. స్త్రీ.)

శరధి. సం. వి. ఇ. పుం. 1. సముద్రము; 2. అమ్ములపొది.

శరనిధి. సం. వి. ఇ. పుం ——పై.——

శరభము. సం. వి. అ. పుం. 1. ఎనిమిదికాళ్లమెకము; 2. ఒంటెపిల్ల. డు. ఒక వానరుఁడు.

శరము. సం. వి. అ. న. 1. బాణము; 2. రెల్లుకీ; 3. జలము; 4. మీఁదిపెరుగు. (అడుగుపెరుఁగు ద్రప్సము, నడిమిపెరుఁగు ఘనము.)

శరవ్యము. సం. వి. అ. న. గురి, లక్ష్యము.

శరారి. సం. వి. ఇ. స్త్రీ. జలపక్షివిశేషము, ఆడేలు.

శరారువు. సం. విణ. (ఉ.) చంపునది, ఘాతుకము.

శరావతి. సం. వి. ఈ. స్త్రీ. నదీవిశేషము.

శరావము. సం. వి. అ. పుం, న. మూఁకుడు.

శరాసనము. సం. వి. అ. న. విల్లు, ధనుస్సు, చాపము.

శరీరము. సం. వి. అ. న. దేహము, గాత్రము, మేను.

శరీరి. సం. వి. న్. పుం. జంతువు, మేతాలువు. విణ. శరీరము కలవాఁడు.

శర్కర. సం. వి. ఆ. స్త్రీ. 1. చెక్కెర; 2. మొరము; 3. మొరపనేల; 4. పెంకు; 5. వ్రయ్య; 6. తెవులువగ.

శర్కరాంకము. సం. వి. అ. పుం. తియ్యనిమ్మ

శర్కరిలము. సం. విణ. (అ. ఆ. అ.) మొరపరాళ్లుగలది. (నేల.)

శర్ధనము. సం. వి. అ. న. అపానవాయువు విడుచుట.

శర్ధించు. సం. అ. క్రి. అపానవాయువు విడుచు.

శర్మము. సం. వి. న్. న. సంతోషము. పుం. బ్రాహ్మణులపట్టుపేరు. విణ. సంతోషముగలది.

శర్వరి. సం. వి. ఈ. స్త్రీ. 1. రాత్రి; 2. పసుపు; 3. ఆఁడుది.

శర్వాణి. సం. వి. ఈ. స్త్రీ. పార్వతి, గట్రాదేవి.

శర్వుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, ముక్కంటి.

శలకము. సం. వి. అ. పుం. సాలెపురుగు, సాలగము.

శలభము. సం. వి. అ. పుం. పచ్చికయందు సంచరించెడు ఒక పురుగు, మిడుత.

శలము. సం. వి. అ. పుం, న. ఏదుపందిముల్లు. పుం. ఏదుపంది.

శలలము. సం. వి. అ. న. ఏదుపందిముల్లు. పుం. ఏదుపంది.

శలలి. సం. వి. ఈ. స్త్రీ. ఏదుపందిముల్లు. న్. పుం. ఏదుపంది.

శలాక. సం. వి. ఆ. స్త్రీ. 1. గొడుగులోనగువానికమ్మి; 2. వీణలోనగువానివాయించెడుకొడుపు; 3. వాగల; 4. బాణము; 5. ఎముక; 6. ఏదుపంది; 7. మంగకీ.

శలాటువు. సం. వి. అ. పుం. ఒకదినుసువేరు. విణ. పండనిది. (కాయ.)

శల్కము. సం. వి. అ. న. 1. ఖండము; 2. నార; 3. చేప మీఁదిపొలుసు.

శల్యకము. సం. వి. అ. పుం. వరాహవిశేషము, అలుగు. (చూ. అలుగు.)

శల్యము. సం. వి. అ. న. 1. ఎముక; 2. బాణము; 3. సలాక; 4. విషము. పుం, న. 1. మేకు; 2. చిల్లకోల. పుం. 1. ఏదుపంది; 2. మంగకీ. డు. ఒకరాజు.

శల్లకి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఏదుపంది; 2. సల్లకియొక్క రూపాంతరము.

శవము. సం. వి. అ. న. జలము. పుం, న. పీనుఁగు.

శశకము. సం. వి. అ. పుం. (శశముయొక్క రూపాంతరము.)

శశధరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, శశి.

శశము. సం. వి. అ. పుం. 1. కుందేలు; 2. (చూ.) లోకము; 3. లొద్దుగుకీ.

శశాంకుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, శశి.

శశాదనము. సం. వి. అ. పుం. డేగ, శ్యేనము.

శశి. సం. వి. న్. పుం. చంద్రుఁడు, శశధరుఁడు.

శశోర్ణము. సం. వి. అ. న. కుందేటిత్రుప్పటితో సేయఁబడిన కంబళి.

శష్కులి. సం. వి. ఈ. స్త్రీ. 1. చెక్కిలము, 2. బయటిచెవి.

శష్పము. సం. వి. అ. న. 1. లేఁతపచ్చిక; 2. నల్లగలికి. పుం. ప్రతిభాహాని.

శసనము. సం. వి. అ. న. యజ్ఞమునందలి పశువధము; ప్రోక్షణము.

శస్తము. సం. వి. అ. న. శుభము. విణ. 1. శుభకరమైనది; 2. స్తుతింపఁబడినది; 3. శ్రేష్ఠమైనది.

శస్త్రమార్జుఁడు. సం. వి. అ. పుం. సానపెట్టువాఁడు, ఆయుధములను కడుగువాఁడు. (అసిధావకుఁడు.)

శస్త్రము. సం. వి. అ. న. 1. ఆయుధము; 2 ఇనుము.

శస్త్రాజీవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆయుధములచేత బ్రదుకువాఁడు, ఆయుధీయుఁడు.

శస్త్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. చురకత్తి; 2. సూదికత్తి. విణ. శస్త్రమును ధరించువాఁడు.

శా.

శాంఖికుఁడు. సం. వి. అ. పుం. 1. శంఖపుగాజులులోనగువాని చేసి యమ్మెడువాఁడు, 2. శంఖమునూఁదువాఁడు.

శాండిల్యము. సం. వి. అ. పుం. మారేడుకీ. డు. ఒకముని.

శాంతము. సం. వి. అ. పుం. ఒక రసము. (చూ. రసము.) విణ. శాంతిబొందినది.

శాంతి. సం. వి. ఇ. స్త్రీ. కామక్రోధాదిరాహిత్యము, శమము.

శాంతించు. సం. అ. క్రి. శాంతిఁబొందు "మదిశాంతింపక." పారి. ప్ర. 3, ఆ.

శాంబరి. సం. వి. ఈ. స్త్రీ. 1. మాయ; 2. రతిదేవి.

శాంభవి. సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి; 2. నల్లగలికీ.

శాకటము. సం. వి. అ. పుం. బండియొద్దు. విణ. బండిది.

శాకము. సం. వి. అ. న. కూర. (ఇది ఆకు, పువ్వు, కాయ లోనగు భేదములచే పది విధములుగలది.) పుం. 1. టేకుకీ; 2. ఒక ద్వీపము; (చూ. ద్వీపము.) 3. శక్తి.

శాకిని. సం. వి. ఈ. స్త్రీ. 1. పిశాచస్త్రీభేదము; 2. పెరుఁగు తోఁటకూర.

శాకునము. సం. వి. అ. పుం. శకునశాస్త్రము. విణ. శకున సంబంధమైనది.

శాకునికుఁడు. సం. వి. అ. పుం. పక్షులవేఁటకాఁడు, [illegible]ఁడు.

శాక్కరిము. సం. వి. అ. పుం. ఎద్దు. "శాక్కరసంఘంబులఁ జక్కటింతొడిచి." హరి. పూ. ౬, అ. (సంస్కృతనిఘంటు వులయందు ఈ పాఠమే కనఁబడుచున్నది)

శాక్తీకుఁడు. సం. వి. అ. పుం. శక్త్యాయుధమును ధరించినవాఁడు

శాక్తుఁడు. సం. వి. అ. పుం. శక్తిమతప్రవర్తకుఁడు

శాక్యముని. సం. వి. ఇ. పుం. శాక్యబుద్ధదేవుఁడు.

శాక్యసింహుఁడు. సం. వి. అ. పుం.——పై——

శాఖ. సం. వి. అ. స్త్రీ. 1. చెట్టుకొమ్మ, 2. వేదభాగము, 3. చేయి.

శాఖాదండుఁడు. సం. వి. అ. పుం. అన్యశాఖాపాఠకుఁడు.

శాఖానగరము. సం. వి. అ. న. ఉపనగరము, పేట.

శాఖామృగము. సం. వి. అ. పుం. కోఁతి, వానరము.

శాఖి. సం. వి. న్. పుం. 1. వృక్షము, 2. వేదము, 3. తురక. విశే. అంతర్భాగములుగలది.

శాటి. సం. వి. ఈ. స్త్రీ. 1. యతులులోనగువారి వస్త్రము, 2. దుప్పటి. (రూ. శాటీ. అ. స్త్రీ)

శాఠ్యము. సం. వి. అ. న. శఠత్వము, కపటము.

శాణము. సం. వి. అ. పుం. 1. సానరాయి, (రూ. శాణి. ఈ. స్త్రీ.) 2. నాలుగుమాషములయెత్తు.

శాణాతనము. గ్రా. (జాణతనము.) దే. వి. చమత్కారము, గట్టితనము.

శాణికుఁడు. సం. వి. అ. పుం. సానపెట్టువాఁడు.

శాణితము. సం. విశే. (అ. అ. అ.) సానపెట్టఁబడినది.

శాతకుంభము. సం. వి. అ. న. 1. బంగారు, 2. ఉమ్మెత్త.

శాతము. సం. వి. అ. న. సుఖము. (రూ. సాతము.) విశే. 1. వాఁడిచేయఁబడినది; 2. కృశించినది.

శాతోదరి. సం. వి. ఈ. స్త్రీ. 1. కృశించినకడుపుగల ఆఁడుది. (కడుపుకృశించియుండుట భాగ్యవతిలక్షణము.) 2. ఆఁడుది.

శాత్రవము. సం. వి. అ. న. 1. శత్రుత్వము, 2. శత్రుసమూహము.

శాత్రవుఁడు. సం. వి. అ. పుం. శత్రువు, పగవాఁడు.

శాదము. సం. వి. అ. పుం. 1. లేఁతపచ్చిక; 2. బురద.

శాద్వలము. సం. విశే. (అ. అ. అ.) లేఁతపచ్చికగలది, పచ్చికబీడు (దేశము) (రూ. శాడ్వలము.)

శానము. సం. వి. అ. పుం. స్వర్ణచ్ఛేదనసాధనవిశేషము.

శాపము. సం. వి. అ. పుం. 1. తిట్టు; 2. ఒట్టు.

శాపించు. సం. స. క్రి. శపించుయొక్క రూపాంతరము. "క. కోపంబున జలములుగొని, శాపంబిదఁ బెట్టఁదలఁచినమునియంబున నా, భూపాలుఁడు వారించెను, శాపించక యుండఁదగదని శాంతమతిన్." భా. ౫, అ.

శాబకము. సం. వి. అ. పుం. శిశువు, పిల్ల, కూన. (మొదటి రూపము శావము.)

శాబరము సం. వి. అ. పుం. 1. లొద్దుగచెట్టు; 2. శివకృత తంత్రవిశేషము. విశే. శబరసంబంధమైనది.

శాబ్దము. సం. విశే. (అ. అ. అ.) శబ్దసంబంధమైనది.

శాబ్దికుఁడు. సం. వి. అ. పుం. శబ్దశాస్త్రము తెలిసినవాఁడు.

శామనము. సం. వి. అ. న. 1. శాంతి. 2. వధము.

శామాకము. సం. వి. అ. పుం. చామలు.

శామిత్రము. సం. వి. అ. న. 1. యజ్ఞము; 2. పశుబంధనము; 3. యజ్ఞపాత్రము.

శారద. సం. వి. అ. స్త్రీ. 1. సరస్వతి, 2. పార్వతి. అ. న. ము. పచ్చపెసర. పుం. 1. సంవత్సరము; 2. పదాఱువలఁదిచెట్టు. విశే. 1. శరత్కాలమందుఁబుట్టినది; 2. క్రొత్తది, 3. ప్రతిభ లేనిది.

శారదగాఁడు. దే. వి. హాస్యగాఁడు.

శారిది. సం. వి. ఈ. స్త్రీ. 1. పదాఱువలఁదిచెట్టు; 2. నీరు పిప్పలి.

శారభిటము. సం. వి. అ. పుం. దినముయొక్క నాలుగవభాగము. (చూ దినము.)

శారము. సం. వి. అ. పుం. 1. చిత్రవర్ణము, 2. జూదపుపావ, 3. వాయువు. విశే. చిత్రవర్ణము గలది

శారి. సం. వి. ఇ. స్త్రీ. 1. గోరువంకపిట్ట, 2. యుద్ధార్థము పనుపఁబడిన ఏనుగు మీఁదికి వేయఁబడిన పల్లము, 3. వ్యవహారవిశేషము. పుం. జూదపుపావ.

శారిక. సం. వి. అ. స్త్రీ. 1. గోరువంకపిట్ట, 2. నఖక్షతము; 3. ఫిడేలోనగువానివాయించుకోడువు.

శారిఫలము. సం. వి. అ. పుం, న. జూదముఆడుపీట, నెత్తపలక.

శారిబ. సం. వి. అ. స్త్రీ. సుగంధిపాల.

శారీరము. సం. వి. అ. పుం. కంఠస్వరము. విశే. శరీరసంబంధమైనది.

శార్కరము. సం. వి. అ. పుం. పాలమీఁగడ. విశే. మొరము గలది. (నేల.)

శార్ఙ్గము. సం. వి. అ. న. 1. విష్ణువుయొక్క విల్లు; 2. విల్లు. విశే. శృంగసంబంధమైనది.

శార్ఙ్గి. సం. వి. న్. పుం. శార్ఙ్గమను ధనుస్సుగలవాఁడు, విష్ణువు.

శార్దూలము. సం. వి. అ. పుం. 1. పులి; 2. చిత్రకము. డు. 1. ఒక అసురుఁడు; 2. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠుఁడు.

శార్వరము. సం. వి. అ. న. కటికచీకటి. విశే. చంపునది.

శార్వరి. సం. వి. ఈ. స్త్రీ. రాత్రి. న్. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)

శాల. సం. వి. అ. స్త్రీ. 1. ఇల్లు, 2. ఇంటియందు కొంతభాగము; 3. పెనుఁగొమ్మ. అ. పుం. ము. వేగముగాఁబోయెడు మత్స్యము.

శాలి. సం. అవ. న్. ఒక ప్రత్యయము. (బుద్ధిశాలి మొ) వి. ఇ. పుం. 1. వరి; 2. గంధమార్జాలము.

శాలికుఁడు. సం. వి. అ. పుం. సాలెవాఁడు

శాలిహోత్రము. సం. వి. అ. పుం. గుఱ్ఱము. డు. ఒక సిద్ధుఁడు.

శాలీనుఁడు. సం. విశే. (అ. అ. అ.) దిట్టతనములేనివాఁడు, అధృష్టుఁడు.

శాలూకము. సం. వి. అ. న. 1. తామరతూడులగువానిదుంప; 2. జాజికాయ.

శాలూరము. సం. వి. అ. పుం. కప్ప. (రూ. సాలూరము.)

శాలేయము. సం. వి. అ. పుం. సదాపకి. విణ. వరిపండునది. (పాలము.)

శాల్మలి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. బూరుగుచెట్టు; 2. ఒక ద్వీపము. (చూ. ద్వీపము.) (రూ. శల్మలి.)

శాశ్వతము. సం. విణ. (అ. ఈ. అ.) నాశములేనిది, స్థిరమైనది.

శాష్కులికము. సం. వి. అ. న. చెక్కిలములసమూహము.

శాష్కులుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) మాంసముతినువాఁడు.

శాసకుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) శాసించువాఁడు.

శాసనము. సం. వి. అ. న. 1. రాజు తాను దానముచేసినభూమికై వ్రాసియిచ్చినపత్రాలు, 2. ఆజ్ఞ; 3. శిక్షించుట, 4. శాస్త్రము.

శాసించు. సం. స. క్రి. 1. ఆజ్ఞాపించు, 2. శిక్షించు.

శాస్త. సం. వి. ఋ. పుం. బుద్ధదేవుఁడు. విణ. శాసించువాఁడు.

శాస్తి. సం. వి. ఇ. స్త్రీ. శాసనము, శిక్ష.

శాస్త్రము. సం. వి. అ. న. నియమగ్రంథము. (ఇవి యారు.— తర్కము, వ్యాకరణము, ధర్మము, మీమాంస, వైద్యము, జ్యోతిషము.) విణ. శస్త్రములఁగలిగినది.

శాస్త్రవిదుఁడు. సం. విణ. (ద.) శాస్త్రము తెలిసినవాఁడు.

శాస్త్రి. సం. వి. న్. పుం.———పై.———

శాస్త్రీయము. సం. విణ. (అ. ఆ. అ.) శాస్త్రసంబంధమైనది.

శాస్యము. సం. విణ. (అ. ఆ. అ.) శాసింపఁదగినది.

శి.

శింఘాణము. సం. వి. అ. న. 1. ఇనపచిట్టెలు, 2. చీమిడి, 3. గాజుపాత్రము. (రూ. సింఘాణము.)

శింజ. సం. వి. అ. స్త్రీ. 1. వింటినారిమ్రోఁత; 2. అందెమ్రోఁత.

శింజానము. సం. విణ. (అ. ఆ. అ.) శింజయనుధ్వనిగలది.

శింజితము. సం. వి. అ. న. భూషణములమ్రోఁత.

శింజిని. సం. వి. ఈ. స్త్రీ. 1. వింటినారి; 2. కాలియందె.

శింబ. సం. వి. అ. స్త్రీ. పెసలులోనగువానిపైపొట్టు. (రూ. సింబ.)

శింబి. సం. వి. ఈ. స్త్రీ. తంబటీగ.

శింబికము. సం. వి. అ. పుం. నల్లపెసలు.

శింశుప. సం. వి. అ. స్త్రీ. ఇరుగుడుచెట్టు. (రూ. శింశప)

శింశుమారము. సం. వి. అ. పుం. 1. మొసలి; 2. నీరుకోఁతి.

శిక్యము. సం. వి. అ. పుం. 1. కావడియుట్టి; 2. ఉట్టి.

శిక్యితము. సం. విణ. (అ. ఆ. అ.) ఉట్టియందుంచఁబడినది.

శిక్ష. సం. వి. అ. స్త్రీ. 1. వేదాంగములలోనొకటి; (చూ. అంగము.) 2. శిక్షించుట; 3. విద్యాభ్యాసము.

శిక్షించు. సం. స. క్రి. శిక్షచేయు.

శిక్షితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. శిక్షింపఁబడినవాఁడు; 2. నేర్పరి.

శిఖ. సం. వి. అ. స్త్రీ. 1. సిగ; 2. నెమలిసిగ; 3. జెగ; 4. కొన; 5. జడ; 6. కొమ్మ; 7. జటిగొల్లచెట్టు; 8. కిరణము.

శిఖండకము. సం. వి. అ. పుం. 1. పిల్లజుట్టు; 2. నెమలిపురి.

శిఖండము. సం. వి. న్. పుం. నెమలిపురి, శిఖండకము.

శిఖండి. సం. వి. ఈ. స్త్రీ. అడవిమొల్లచెట్టు. న్. పుం. 1. ధృష్టద్యుమ్నునియన్న; 2. నెమలి; 3. నెమలిపురి; 4. కోడి; 5. బాణము.

శిఖరము. సం. వి. అ. పుం, న. 1. కొండకొన; 2. చెట్టుకొన; 3. మంచపుకోడుకొన; 4. కొన; 5. కక్ష్య, 6. పండినదానిమ్మ విత్తువంటికెంపుటూస; 7. శిలావిశేషము, 8. అభినయహస్తవిశేషము.

శిఖరి. సం. వి. న్. పుం. 1. కొండ; 2. చెట్టు, 3. ఉత్తరేణిచెట్టు.

శిఖరిణి. సం. వి. ఈ. స్త్రీ. (రూ.) 1. శిఖరి, 2. వృత్తవిశేషము; 3. ఉత్తమస్త్రీ, 4. రోమావళి; 5. మల్లెచెట్టు.

శిఖాతరువు. సం. వి. ఉ. పుం. దీపస్తంభము.

శిఖావంతుఁడు. సం. వి. త్. పుం. అగ్ని, వైశ్వానరుఁడు.

శిఖావళము. సం. వి. అ. పుం. నెమలి, మయూరము.

శిఖి. సం. వి. న్. పుం. 1. అగ్ని; 2. నెమలి; 3. కోడి; 4. చెట్టు; 5. కేతుగ్రహము, 6. బాణము; 7. ఎద్దు. విణ. సిగగలవాఁడు.

శిఖిముఖి. సం. వి. న్. పుం. చెకుముకిరాయి.

శిఖిగ్రీవము. సం. వి. అ. న. మయిలుతుత్తము.

శిఖివాహనుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి.

శిగ్రుజము. సం. వి. అ. న. మునగవిత్తు.

శిగ్రువు. సం. వి. ఉ. పుం. 1. మునగచెట్టు; 2. కూర.

శితద్రువు. సం. వి. ఉ. స్త్రీ. శతద్రువుయొక్కరూపాంతరము.

శితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వాఁడియైనది, 2. బక్కయైనది.

శితశూకము. సం. వి. అ. పుం. యవధాన్యము.

శితసారకము. సం. వి. అ. పుం. తుమ్మిచెట్టు.

శితి. సం. విణ. (ఇ.) 1. తెల్లనిది; 2. నల్లనిది.

శితికంఠుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, నీలకంఠుఁడు. (శితికంఠము = కూకురుగడ్డంగి.)

శిథిలము. సం. విణ. (అ. ఆ. అ.) సంధులువదలినది, శ్లథము.

శిథిలి. సం. వి. ఈ. స్త్రీ. (రూ.) చేరాటిక.

శిపివిష్టుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2. శివుఁడు; 3. బట్టతలవాఁడు; 4. కుష్ఠరోగముగలవాఁడు.

శిఫ. సం. వి. అ. స్త్రీ. 1. ఊడ; 2. పడుగొమ్మ; 3. తామరదుంప; 4. మాంసిచెట్టు; 5. ఏఱు.

శిబి. సం. వి. ఇ. పుం. 1. హింసించెడిపశువు; 2. ఒక చక్రవర్తి.

శిబిక. సం. వి. అ. స్త్రీ. యాప్యయానము, పల్లకి.

శిబిరము. సం. వి. అ. న. దండువిడిసినచోటు, పేటము.

శిర. సం. వి. అ. స్త్రీ. 1. నరము; 2. తునె. అ. పుం. మూ. 1. తల; 2. పిప్పలివేరు.

శిరము. సం. వి. స. న. 1. తల; 2. శిఖరము; 3. సేనాగ్రము; 4. ప్రధానము. (రూపాంతరము. శిరస్సు, శిరసు.)

శిరసావహించు. సం. స. క్రి. తలయందుధరించు. "ఉ. వీర మొ, య్యనఘుఁడనాథుఁడియ్యకొనఁగ్రుత్తాంజలియై బలభాషీ వేగమై, కొనిశిరసావహించి" చంద్రా. ౧, అ.

శిరస్కము. సం. వి. అ. న. శిరస్త్రాణము, బొమిడికము.

శిరస్త్రము. సం. వి. అ. న.——పై.——(రూ. శిరస్త్రాణము.)

శిరస్యము. సం. వి అ. పుం. స్నానాదిసంస్కారముచేత గరగరికయైన తలవెండ్రుక.

శిరాలుఁడు. సం. విశే (అ. ఆ. అ) లావునరములుగలవాఁడు.

శిరీషము. సం. వి. అ. పుం. దిరిసెనచెట్టు.

శిరోగృహము. సం. వి. అ. న. చంద్రశాల, సజ్జ

శిరోజము. సం. వి. అ. పుం. తలవెండ్రుక, శిరోరుహము.

శిరోధి. సం. వి. ఇ. స్త్రీ. మెడ, కంధర.

శిరోరుహము. సం. వి. అ. పుం. తలవెండ్రుక, శిరోజము.

శిల. సం. వి. ఆ. స్త్రీ. 1. రాయి; 2. కడపక్రిందిత్రొక్కుడుఁగమ్మి; 3. సెలయుట. అ. న. ము. కోతకోసినచేలయందు జారిపడిన వెన్నులేరుకొని బ్రదుకుట. (రూ. శిలము.)

శిలాజతువు. సం. వి. ఉ. న. శిలాజిత్తు.

శిలాపాకి. సం. వి. ఈ స్త్రీ. గరిగింజ.

శిలాపుత్రము. సం. వి. అ. పుం. (రూ.) పొత్రము.

శిలి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుఎఱ్ఱ, గండూపది.

శిలీంధము. సం. వి. అ. న. అరఁటిపువ్వు. పుం. పుట్టగొడుగు.

శిలీముఖము. సం. వి. అ. పుం. 1. బాణము; 2. తుమ్మెద.

శిలోచ్చయము. సం. వి. అ. పుం. కొండ, పర్వతము.

శిల్పము. సం. వి. అ. న. 1. చిత్తరువువ్రాయుటలోనగు శిల్పుల పని; 2. నృత్తగీతవాద్యాదిచతుష్షష్టిబాహ్యక్రియలు; 3. ఆలింగనాదిచతుష్షష్ట్యాభ్యంతరక్రియలు.

శిల్పి. సం. వి. న్. పుం. వడ్లంగిలోనగువాఁడు. (వీరేవురు.— వడ్లంగి, సాలె, కంసాలి, చాకలి, మచ్చి.) విశే. శిల్పకారుఁడు.

శివ. సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి; 2. నక్క; 3. ఉసిరికచెట్టు; 4. నేలయుసిరికచెట్టు; 5. కరక్కాయచెట్టు; 6. జమ్మిచెట్టు; అ. న. ము. 1. శుభము; 2. సుఖము; 3. జలము. పుం. 1. వేదము; 2. మోక్షము; 3. ఒక గ్రహయోగము; (రూ. యోగము.) 4. తియ్యమామిడిచెట్టు; 5. మూఁగుదొండచెట్టు; 6. గుగ్గిలపుఁజెట్టు; 7. మేకు. విశే. శుభకరము.

శివంకరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) శుభకరుఁడు.

శివకము. సం. వి. అ. పుం. 1. పసులఁగట్టుగూటము; 2. మేకు.

శివతాతి. సం. విశే. (ఇ.) (రూ.) శివంకరుఁడు.

శివమల్లి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒక పువ్వుచెట్టు; 2. మోదుగచెట్టు.

శివుఁడు. సం. వి. అ. పుం. ఈశ్వరుఁడు ముక్కంటి.

శిశిరము. సం. వి. అ. పుం, న. ఒక ఋతువు. (రూ. ఋతువు.) పుం. చల్లన. విశే. చల్లనిది.

శిశుకము. సం. వి. అ. పుం. 1. శిశువు, 2. ఉలుచేపము. 3. మొసలి.

శిశువు. సం. వి. ఉ. పుం. బిడ్డ, పిల్ల.

శిశ్నము. సం. వి. అ. పుం. మగగుఱి.

శిశ్విదానుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. సదాచారుఁడు; 2. దురాచారుఁడు.

శిష్టి. సం వి. ఇ. స్త్రీ. ఆజ్ఞ, ఆనతి, శాసనము.

శిష్టుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. సదాచారసంపన్నుఁడు; 2. విధేయుఁడు, 3. ఆజ్ఞాపింపఁబడినవాఁడు.

శిష్యుఁడు. సం. వి. అ. పుం. విద్యకొఱకు దగ్గఱఁజేరిసేవచేయుచు శిక్షింపఁబడువాఁడు, చట్టు.

శీ.

శీకరము. సం. వి. అ. పుం. 1. తుంపర; 2. ఏనుఁగుతొండము చివరయందుపుట్టెడు మదము. (రూ. మదము.)

శీఘ్రము. సం. వి. అ. న. 1. వీటివట్టివేరు; 2. బండికంటియాకు. క్రి. విశే. త్వరితముగ. విశే. వడిగలది.

శీత. సం. వి. ఆ. స్త్రీ. నాఁగటిచాలు. అ. న ము. చల్లన. పుం. 1. ప్రబ్బచెట్టు; 2 విరిగిచెట్టు. విశే. 1. చల్లనిది; 2. అలసమైనది.

శీతకము. సం. వి. అ. పుం. చలికాలము.

శీతకరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, చలివెలుఁగు. (ఇట్లు శీతధాముఁడు, శీతమయూఖుఁడు, శీతాంశుఁడు మొ.)

శీతకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) సోమరి.

శీతనగము. సం. వి. అ. పుం. హిమవత్పర్వతము, చలిమల.

శీతభీరువు. సం. వి. ఉ. స్త్రీ. మల్లెచెట్టు.

శీతలము. సం. వి. అ. న. 1 పర్వతధాతువిశేషము, 2. చందనము పుం. సొమిదముచెట్టు. (ఇది యీ యర్థమునందు అకారాంత స్త్రీలింగమునగు.) విశే. చల్లనిది.

శీతశివము. సం. వి. అ. న. 1. ఇందుప్పు; 2. రాతిపువ్వు. పుం, 1. జమ్మిచెట్టు, 2. అడవికదాపచెట్టు. (ఈ యర్థమునందిది అకారాంత స్త్రీలింగమునగు.)

శీధువు. సం వి. ఉ. పుం. 1. చక్కెరమైనచెఱకురసమునఁజేసినకల్లు. 2. ఏనుఁగుకన్నులయందుపుట్టెడుమదము. (రూ. మదము.)

శీర్ణము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పడిపోయినది; 2. సన్నగిల్లినది;

శీర్షకము. సం వి. అ. న. శిరస్త్రాణము, కిరీటము.

శీర్షచ్ఛేద్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) తలగొట్టఁదగినవాఁడు.

శీర్షణ్యము. సం. వి. అ. న. శిరస్త్రాణము. పుం. స్నానాదిసంస్కారముచేత గరగరికైనతలవెండ్రుక.

శీర్షము. సం. వి. అ. న. తల, శిరము, మూర్ధము.

శీలనము. సం. వి. అ. న. దివ్యప్రబంధములపరీక్ష.

శీలము. సం. వి. అ. న. 1. స్వభావము; 2. మంచినడత.

శీలించు. సం. అ. క్రి. 1. సాధుచేయుట; పారి. హా. ౧, అ.— 2. పరిశీలించు. జై. ౭, అ.

శు.

శుంఠి. సం. వి. ఈ. స్త్రీ. మహౌషధము, శొంఠి.

శుంఠుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మూఢుఁడు. (రూ. శుంఠ.)

శుండ. సం. వి. అ. స్త్రీ. 1. తొండము; 2. కల్లు; 3. కల్లుత్రాగెడియిల్లు; 4. నీరేనుఁగు; 5. ఉప్పెన; 6. వేశ్య.

శుండాలము. సం. వి. అ. పుం. ఏనుఁగు, గజము.

శుంభము. సం. వి. అ. న. త్రాసు. డు. ఒక అసురుఁడు.

శుకతుండము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము. (చూ. పురుషవ్రేలిని కనుబొమ్మవలెవంచి బొటనవ్రేలఁగూర్చి యుంగరపువ్రేలునల్లవంచి నడిమివ్రేలును జిటికెనవ్రేలు నున్నతోన్నతములుగాఁబట్టినది.)

శుకనాసము. సం. వి. అ. పుం. 1. అగిసె; 2. దుండిగము.

శుకము. సం. వి. అ. న. మూచి. పుం. 1. చిలుక; (పెంపుడుచిలుకపాంత్రము.) 2 దిరిసెనము. డు 1. వ్యాసునికొడుకు; 2 రావణునిమంత్రి.

శుకవాహుఁడు. సం వి. అ. పుం. మన్మథుఁడు, పచ్చవారిప్పజోదు.

శుక్. సం. వి. చ. స్త్రీ. శోకము, వగపు.

శుక్తము. సం. వి. అ. న 1. (చూ) పులికడుగు, 2. మాంసము. పుం. పులుసు. విశే. 1. పుల్లనిది, 2. పరుషమైనది; 3. పవిత్రమైనది.

శుక్తి. సం. వి. ఇ. స్త్రీ 1 ముత్తెపుచిప్ప, 2. శంఖము; 3. నత్తగుల్ల; 4. పుతెపెంచి, 5. ఏనుఁగుకెలకు, 6. గుఱ్ఱపుసుడి; 7 నేత్రరోగవి., 8. నఖమనుగంధద్రవ్యము.

శుక్తిమంతము. సం. వి. త్ పుం ఒక కులపర్వతము. (చూ. కులపర్వతము.)

శుక్రము. సం. వి. అ. న. 1. రేతస్సు, 2. కంటిపువ్వు. పుం. జ్యేష్ఠమాసము.

శుక్రలుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) వీర్యవృద్ధిగలవాఁడు.

శుక్రవారము. సం. వి. అ. పుం ఒక వారము. (ఇదే భృగువారము. చూ. వారము.)

శుక్రశిష్యుఁడు. సం. వి. అ. పుం. అసురుఁడు, దైత్యుఁడు.

శుక్రుఁడు. సం. వి. అ. పుం 1. భార్గవుఁడు, 2. అగ్ని.

శుక్ల. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.) న. ము. వెండి. పుం. 1 తెలుపు, 2 (మాసమునందు) పూర్వపక్షము. విశే. తెల్లనిది.

శుచి. సం. వి. ఇ. పుం. 1. అగ్ని; 2. ఉపధాశుద్ధుఁడయిన మంత్రి; 3. శృంగారరసము; 4. గ్రీష్మఋతువు; 5. జ్యేష్ఠమాసము; 6. ఆషాఢమాసము; 7. తెలుపు. విశే. 1. తెల్లనిది, 2. పరిశుద్ధమైనది, 3 అనుపహతమైనది.

శుద్ధము. సం. వి. అ. పుం. తెలుపు. విశే. 1. తెల్లనిది; 2. పరిశుద్ధమైనది; 3. దోషములేనిది; 4. కేవలము.

శుద్ధాంతము. సం. వి. అ. పుం. 1. అంతఃపురము; 2. అంతఃపురస్త్రీ; 3. రాజుయొక్క యేకాంతస్థలము; 4. వెనుకటికొట్టికట్టు

శుద్ధి. సం. వి. ఇ. స్త్రీ. 1. శోధనము; 2. మార్జనము.

శునకము. సం. వి. అ. పుం. కుక్క. డు. ఒకానొకముని.

శుని. సం. వి. ఇ. పుం. కుక్క. ఈ. స్త్రీ. ఆఁడుకుక్క.

శునీరము. సం. వి. అ. పుం. ఆఁడుకుక్కలసమూహము.

శుభంయువు. సం. విశే. (ఉ.) శుభములతోఁగూడుకొన్నవాఁడు.

శుభకృత్తు. సం. వి. త్. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)

శుభదంతి. సం. వి. ఈ. స్త్రీ. వాయువ్యదిక్కునందలి ఆఁడేనుఁగు. విశే. చక్కనిపండ్లుగలది.

శుభము. సం వి. అ. న. మంగళము. పుం. 1. ఒక గ్రహయోగము; (చూ. యోగము.) 2. ఏడరత్నులపొడుగును తొమ్మిదియరత్నుల నిడుపును పదియరత్నుల వెడలుపునుగలయేనుఁగు. (ఇది మేరుకరము) విశే. మంగళకరమైనది.

శుభ్రము. సం. వి. అ. న. అభ్రకము. పుం. 1. తెలుపు, 2. ఒక గ్రహయోగము. (చూ యోగము.) విశే. 1. తెల్లనిది; 2. ప్రకాశించునది.

శుభ్రాంశువు. సం. వి. ఉ. పుం. చంద్రుఁడు.

శుల్కము. సం. వి అ. పుం, న. 1. సుంకము; 2. ఉంకువ; 3. వేశ్యకిచ్చెడురోయి.

శుల్బము. సం. వి అ. న. 1. రాగి; 2. త్రాడు.

శుశ్రూష. సం. వి అ స్త్రీ. 1. వినవిచ్ఛ; 2. సేవ, 3. చెప్పుట.

శుశ్రూషకుఁడు. సం. వి. అ పుం. శుశ్రూషచేయువాఁడు.

శుష్కము. సం. వి అ. న. వంటచెఱకు. విశే. 1. ఎండినది; 2. కేవలము, (శుష్కవచనము) 3. వట్టి. (శుష్కవ్యవహారము.)

శుష్కించు. సం. అ. క్రి. 1. ఇంకు, 2. ఎండు.

శుష్కీభవించు. సం. అ. క్రి.——పై.——"పారిదివంభోనిధుల్ శుష్కీభవించిన." పారిజ. ౧, అ.

శుష్మము. సం వి. అ న్. న. 1. బలిమి; 2. తేజస్సు. న్. పుం. నిప్పు.

శూ.

శూకకీటము. సం. వి. అ. పుం. గొంగళిపురుగు, కండురీఁగ. (అనికొందఱు.) పల్లెలు. (అనికొందఱు.)

శూకధాన్యము. సం. వి. అ. న. యవలులోనగునవి.

శూకము. సం. వి. అ. పుం, న. 1. రేలుకొండి; 2. వరిముల్లు, 3. కనికరము.

శూకలము. సం. వి అ. పుం. శిక్షింపఁబడని దుష్టాశ్వము.

శూకశింబి. సం వి. ఈ. స్త్రీ. దూలగొండి, కండూరకి.

శూద్ర. సం. వి అ. స్త్రీ. శూద్రజాతిస్త్రీ.

శూద్రి. సం వి ఈ. స్త్రీ. శూద్రునిభార్య.

శూద్రుఁడు. సం. వి. అ. పుం. నాలవజాతివాఁడు.

శూనారము. సం. వి. అ. పుం. 1. కుక్కయొక్కపాలు; 2. పాముయొక్కగ్రుడ్డు.

శూన్య. సం. వి. అ. స్త్రీ. ముల్లెకి. అ. న. ము. సున్న. విశే. పాడు.

శూరుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు; 2. ఒక యాదవుఁడు. విశే. 1. యుద్ధమునకు భయపడనివాఁడు; 2. ప్రౌఢుఁడు.

శూర్పణఖ. సం. వి. అ. స్త్రీ. ఒకరాక్షసి, చుప్పనాతి.

శూర్పము. సం. వి. అ. పుం, న. 1. చేట; 2. రెండుద్రోణములకొలది.

శూల. సం. వి. స్త్రీ. 1. గొఱ్ఱు; 2. వేశ్య. అ. న. ము అమ్మకము. పుం, న. 1. ముమ్మొనవాలు; 2. ఇనుపకలాక, 3. రోగవిశేషము; 4. ఒక గ్రహయోగము; (చూ. యోగము.) 5. రొప్పు; 6. పొక్కుడు.

శూలపాణి. సం. వి. ఇ. పుం. శివుఁడు, ముమ్మొనవాలుదాలుపు

శూలాకృతము. సం. విణ. (అ. ఆ. అ.) ఇనుపకలాకయందు గ్రుచ్చి పక్వముచేసినది. (కబాబు వంటిది.)

శూలి. సం. వి. న్. పుం. శివుఁడు, ముమ్మొనవాలుదాలుపు. విణ. 1. శూలాయుధము ధరించినవాఁడు; 2. శూలరోగముగలవాఁడు.

శూల్యము. సం విణ. (అ. ఆ. అ.) (చూ.) శూలాకృతము.

శృ

శృంఖల. సం వి. అ. స్త్రీ. అ. పుం, న. ము. 1. మగవాని మొలనూలు; 2 ఏనుఁగుకాలిసంకెల, 3. సంకెల.

శృంఖలకము. సం. వి. అ. పుం. కాళ్లకు బొందకొయ్యవేసిన ఒంటెపిల్ల.

శృంఖలితము. సం. విణ. (అ. ఆ అ) సంకెలవేయఁబడినది.

శృంగబేరము. సం. వి. అ. న. అల్లము, ఆర్ద్రకము.

శృంగము. సం. వి. అ. న. 1 కొమ్ము; 2. కొండకొమ్ము; 3. బుఱ్ఱకొమ్ము; 4. గురుతు, 5 దొరతనము; 6. ప్రాధాన్యము. పుం. జీవకమను గంధద్రవ్యము.

శృంగాటకము. సం. వి. అ. న. (చూ.) చదుకము. పుం. పరికగడ్డ.

శృంగారము. సం. వి. అ. న. 1. గండదూడి; 2. లవంగపుఁ బువ్వు; 3. సిందూరము. పుం. 1. నవరసములలో మొదటిది; (చూ. రసము.) 2. ఏనుఁగు అలంకారము, 3 అలంకారము, 4. సురతము.

శృంగారయోని. సం. వి. ఇ. పుం. మన్మథుఁడు.

శృంగారవనము. సం వి. అ న ఉద్యానవనము, తోఁట.

శృంగారి. సం. వి. న్. పుం. 1. విటుఁడు, 2. ఏనుఁగు, 3. పోఁకపూవు. విణ. శృంగారముగలవాఁడు.

శృంగారించు. సం. స. క్రి. అలంకరించు, సొగసుచేయు.

శృంగి. సం. వి. ఈ. స్త్రీ. 1. అతివస, 2. పాఁపసుస, 3. కడియములోనగు భూషణరూపమైన బంగారు. న్ పుం. 1 ఏనుఁగు; 2. కొండ; 3. వృక్షము; 4 వృషభమనెడియోషధి. విణ. కొమ్ముగలది.

శృంగిణి. సం. వి. ఈ. స్త్రీ. ఆవు, గోవు పొరభేదము.

శృంగీకనకము. సం. వి. అ. న. కడియములోనగు భూషణరూపమైన బంగారు. (రూ శృంగికనకము.)

శృతము. సం. విణ. (అ. ఆ. అ.) కాఁచఁబడినది. (పాలు నెయ్యిలోనగునది.)

శే.

శేఖరము. సం. వి. అ. పుం. సిగదండ, బాసికదండ, (అవి కొండము.)

శేఖరించు. సం. అ. క్రి. గొప్పవడు. "ఉ. గి. తిరిపెముఁగాని మతిశేఖరింపలేఁడు." పంచ. నా. ౧, అ.

శేఫము. సం. వి. అ. పుం. ప. న. మగగుఱి.

శేఫాలిక. సం. వి. అ. స్త్రీ. నల్లవావిలిచెట్టు.

శేముషి. సం. వి. ఈ. స్త్రీ. బుద్ధి, మతి, మనీష.

శేలువు. సం. వి. ఉ. పుం. శ్లేష్మాతకము, విరిగిచెట్టు.

శేవధి. సం వి. ఇ. పుం. నిధి. (రూ. సేవధి.)

శేష. సం వి అ. స్త్రీ. 1. అనుగ్రహించి యిచ్చిన అక్షతలు లోనగునది, 2 అనుగ్రహించి అక్షతలులోనగువానినిచ్చుట. అ పుం, న. మిగులు. పుం. వధము.

శేషశయనుఁడు సం. వి. అ. పుం. శేషుఁడేశయ్యగాఁగలవాఁడు. విష్ణువు.

శేషాచలము. సం. వి. అ. పుం. తిరుమల. (ఇట్లు శేషశైలము, శేషాద్రి, మొ.)

శేషి. సం. వి. న్ పుం. అంశి, సర్వజనసంరక్షకుఁడైన శ్రీమన్నారాయణుఁడు.

శేషించు. సం అ క్రి మిగతయగు, మిగులు.

శేషుఁడు. సం. వి. అ. పుం. 1. సహస్రఫణములుగల సర్పరాజు; 2. బలరాముఁడు.

శై.

శైక్షుఁడు. సం వి. అ. పుం. క్రొత్తగా చదువనారంభించిన శిష్యుఁడు.

శైఖకరికము. సం. వి. అ. పుం. ఉత్తరేణిచెట్టు.

శైత్యము. సం. వి. అ. న. 1. చలువ, 2 శీతలము

శైథిల్యము. సం. వి. అ. న. శిథిలత, శిథిలత్వము. (చూ. శిథిలము.)

శైనేయుఁడు. సం వి. అ పుం సాత్యకి.

శైబికుఁడు. సం. వి. అ. పుం. బోయి, భిక్షు.

శైలధన్వుఁడు. సం. వి న్. పుం. శివుఁడు, గట్టువిలుకాఁడు.

శైలము. సం. వి అ. న. 1 రసాంజనము, 2. వాపుల్లవు. పుం. కొండ.

శైలాలి. సం. వి. న్. పుం. నట్టువుఁడు, శైలూషుఁడు.

శైలూషము. సం. వి. అ. పుం. మారేడు, బిల్వము చెట్టు.

శైలూషి. సం. వి. ఈ. స్త్రీ. ఆటకత్తె, నట్టువురాలు.

శైలూషుఁడు. సం. వి. అ. పుం. ఆటకాఁడు, నట్టువుఁడు.

శైలేయము. సం వి. అ. న. 1. ఇందుప్పు; 2. మురయనెడు గంధద్రవ్యము; 3. వాపుల్లవుచెట్టు. పుం. సింహము. విణ. కొండతో సరిపోయినది.

శైవము. సం. వి. అ. న. శివుఁడే దేవుండను ఒక మతము. (చూ. మతము.) విణ. శివసంబంధమైనది.

శైవలము. సం. వి. అ. న. 1. నీటిపాఁచి; (రూ. శేవలము.) 2. పద్మకాష్ఠముచెట్టు.

శైవలిని. సం. వి. ఈ. స్త్రీ. ఏఱు, నది, తటిని, ధుని.

శైవాలము. సం. వి. అ. న. నీటిపాచి. (శైవలముయొక్క రూపాంతరము.)

శైవుఁడు. సం. వి. అ. పుం. శివభక్తుఁడు.

శైశవము. సం. వి. అ. న. 1. శిశుత్వము; 2. బాల్యము.

శైష్యోపాధ్యాయిక. సం. వి. అ. స్త్రీ. శిష్యోపాధ్యాయుల నడవడి.

శొ.

శొంఠి. గ్రా. వి. శుంఠి గ్రామ్యరూపము. (చూ. శొంటి.)

శో.

శోకము. సం. వి. అ. పుం. పుత్రమరణాదిదుఃఖముచేత తపించుట, వగపు.

శోకించు. సం. అ. క్రి. పుత్రమరణాదిదుఃఖముచేత తపించు, వగచు.

శోచనము. సం. వి. అ. న. శోకించుట, వగచుట.

శోచనీయము. సం. విశే. (అ. ఆ. అ.) (చూ.) శోచ్యము

శోచితవ్యము. సం. విశే. (అ. ఆ. అ.)——పై.——

శోచిష్కేశుఁడు. సం. వి. అ. పుం. అగ్ని, జ్వలనుఁడు.

శోచిస్సు. సం. వి. స్. న. సూర్యకిరణము, వెలుఁగు.

శోచ్యము. సం. విశే. (అ. ఆ. అ.) శోకింపఁదగినది.

శోణకము. సం. వి. అ. పుం. దుండిగము, శుకనాసము చెట్టు.

శోణము. సం. వి. అ. పుం. 1. ఎఱుపు; 2. ఎఱ్ఱనిగుఱ్ఱము 3. నదవిశేషము; 4. నిప్పు; 5. దుండిగముచెట్టు. విశే. ఎఱ్ఱనిది.

శోణరత్నము. సం. వి. అ. న. కెంపు, పద్మరాగము.

శోణితము. సం. వి. అ. న. రక్తము, రుధిరము, నెత్తురు.

శోణిమ. సం. వి. న్. పుం. ఎఱుపు. (రూ. శోణిమము.)

శోథము. సం. వి. అ. పుం. వాఁపురోగము, శోఫ.

శోధకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) శోధించువాఁడు.

శోధనము. సం. వి. అ. న. 1. శుద్ధిచేయుట. 2. పరిష్కరించుట, 3. వెదకుట; 4. విచ్చ.

శోధని. సం. వి. ఈ. స్త్రీ. చీఁపురుకట్ట, సమ్మార్జని.

శోధించు. సం. స. క్రి. 1. (కడుగుటలోనగువానిచే) శుద్ధిచేయు; 2. పరిష్కరించు; 3. వెదకు.

శోధితము. సం. విశే. (అ. ఆ. అ.) శోధింపఁబడినది.

శోధ్యము. సం. విశే. (అ. ఆ. అ.) శోధింపఁదగినది.

శోఫ. సం. వి. అ. పుం. వాఁపురోగము, శోథము.

శోఫఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. గలిజేరుచెట్టు.

శోభ. సం. వి. అ. స్త్రీ. 1. వస్త్రభూషణాది ప్రయుక్తమైనకాంతి; 2. కాంతి; 3. ఇచ్ఛ.

శోభకృత్తు. సం. వి. త్. పుం. ఒక సంవత్సరం. (చూ. సంవత్సరము.)

శోభనము. సం. వి. అ. పుం. ఒక గ్రహయోగము. (చూ. యోగము.) విశే. సుందరము.

శోభాంజనము. సం. వి. అ. పుం. మునగ, శిగ్రుచెట్టు.

శోభించు. సం. అ. క్రి. ప్రకాశించు. (రూ. శోభిల్లు.)

శోభితము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రకాశమొందినది.

శోషణము. సం. వి. అ. న. శోషిల్లుట. పుం. మన్మథునిబాణములలోనొకటి (చూ. బాణము.)

శోషము. సం. వి. అ. పుం. 1. శోషరోగము; 2. క్షయరోగము, 3. శోషిల్లుట

శోషించు. సం. అ. క్రి. 1. ఇంకు; 2. ఎండు. (చూ. శోషిల్లు.)

శౌ.

శౌంత్యము. సం. వి. అ. న. శుంఠత్వము, మూఢత్వము.

శౌండి. సం. వి. ఈ. స్త్రీ. పిప్పలిచెట్టు.

శౌండికుఁడు. సం. వి. అ. పుం. (చూ.) కల్లుపిల్లివాఁడు.

శౌండుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) కల్లుత్రాగుటలోనగువానిచేత మత్తిల్లినవాఁడు.

శౌకము. సం. వి. అ. న. శుకసమూహము.

శౌక్తికేయము. సం. వి. అ. న. ముత్యము.

శౌక్లికేయము. సం. వి. అ. పుం. విషభేదము.

శౌక్ల్యము. సం. వి. అ. న. 1. శుక్లభావము; 2. శుక్లవర్ణము.

శౌచము. సం. వి. అ. న. శుచిత, శుచిత్వము, నైర్మల్యము.

శౌద్ధోదని. సం. వి. ఇ. పుం. శాక్యబుద్ధదేవుఁడు.

శౌరి. సం. వి. ఇ. పుం. విష్ణువు, కృష్ణుఁడు, వెన్నుఁడు.

శౌర్యము. సం. వి. అ. న. 1. శూరత్వము; (చూ. శూరుఁడు.) 2. ప్రౌఢిమము.

శౌల్కికుఁడు. సం. వి. అ. పుం. శుల్కాధ్యక్షుఁడు.

శౌల్బికుఁడు. సం. వి. అ. పుం. రాగిపనివాఁడు.

శౌష్కలము. సం. వి. అ. పుం. ఎండినమాంసముయొక్క వెల.

శౌష్కలుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) ఎండినమాంసము తినువాఁడు.

శ్చ్యో.

శ్చ్యోతము. సం. వి. అ. పు. జలాదిధార, కాఱుట. (అవికొందము.)

శ్మ.

శ్మశానము. సం. వి. అ. న. వల్లకాడు, పితృవనము.

శ్మశ్రువు. సం. వి. ఉ. న. గడ్డము, మీసమును.

శ్యా.

శ్యామ. సం. వి. అ. స్త్రీ. 1. యౌవనమధ్యస్థురాలు; 2. యమున; 3. నల్లపిచ్చుక; 4. రేయి; 5. నల్లతెగడచెట్టు; 6. నీలిచెట్టు; 7. ప్రేంకణముచెట్టు; 8. వావంచెట్టు; 9. సోమలతచెట్టు. అ. న. ము. 1. ఇందుప్పు; 2. మిరియము. పుం. 1. ఆకుపచ్చ; 2. నలుపు; 3. మబ్బు; 4. కోయిల; 5. బొడ్డుమామిడి; 6. ప్రయాగయందలి మఱ్ఱిచెట్టు. విశే. 1. ఆకుపచ్చనిది; 2. నల్లనిది.

శ్యామలము. సం. వి. అ. పుం. 1. నలుపు; 2. రావిచెట్టు. విశే. నల్లనిది.

శ్యామాకము. సం. వి. అ. పుం. తృణధాన్యవిశేషము, చామలు.

శ్యామిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చీకటి; 2 కందు.

శ్యావము. సం. వి. అ. పుం. కోఁతివన్నె. విశే. కోఁతివన్నె గలది.

శ్యే.

శ్యేతము. సం. వి. అ. పుం. తెలుపు. విశే. తెల్లనిది.

శ్యేనము. సం. వి. అ. పుం. 1. డేగ; 2. తెలుపు

శ్యో.

శ్యోనాకము. సం. వి. అ. పుం. దుండిగముచెట్టు. (చూ. శోణకము.)

శ్ర.

శ్రద్దధానుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) శ్రద్ధగలవాఁడు.

శ్రథనము. సం. వి. అ. న. 1. కట్టు, 2. కూర్పు; 3. విడుపు.

శ్రద్ధ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆకాంక్ష; 2. ఆస్థ.

శ్రద్ధాళువు. సం. వి. ఉ. స్త్రీ. వేవిళ్లుగల ఆఁడుది; విశే. శ్రద్ధగలది.

శ్రమణుఁడు. సం. వి. అ. పుం. యతివిశేషము. విశే. నింద్యజీవనముగలవాఁడు.

శ్రమము. సం. వి. అ. పుం. 1. అలసట; 2. అలవాటు; "శ్రమమునకైయేను శస్త్రాలంబనంబు సెక్కుడు వెనసేయ." భార. కర్ణ. ౨. అ.-3. (దేహదార్ఢ్యమునకై చేసెడు) సాము.

శ్రయణము. సం. వి. అ. న. ఆశ్రయించుట.

శ్రవణము. సం. వి. అ. న. 1. చెవి, 2. వినికిడి. అ. పుం. ఆ. స్త్రీ. ఒక నక్షత్రము. (చూ. నక్షత్రము.)

శ్రవణీయము. సం. విశే. (అ. ఆ. అ.) వినఁదగినది. (సం. శ్రవణీయమనియు.)

శ్రవము. సం. వి. అ. పుం. వి. న. చెవి, శ్రోత్రము.

శ్రవిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ధనిష్ఠానక్షత్రము.

శ్రా.

శ్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. అలసట, విశ్రాంతి.

శ్రాంతుఁడు సం. వి. అ. పుం. యతి. విశే. శ్రాంతిఁబొందినవాఁడు.

శ్రాణ. సం. వి. ఆ. స్త్రీ. కాఁచుడుగంజి. విశే. 1. కాఁచఁబడినది; 2. పక్వమైనది.

శ్రాద్ధదేవుఁడు. సం. వి. అ. పుం. యముఁడు.

శ్రాద్ధము. సం. వి. అ. న. కాలపాత్రనియమములచేఁజేసెడు శాస్త్రచోదితపితృకర్మము. (దీని విశేషములు.—ఆగ్నేయము, పాక్షికము, సంప్రేషణము, మాసికము.) విశే. శ్రద్ధతోఁగూడినది.

శ్రాయము. సం. వి. అ. పుం. ఆశ్రయించుట. విశే. శ్రీసంబంధమైనది.

శ్రావణము. సం. వి. అ. పుం. వినిపించుట. పుం. ఒక మాసము. (చూ. మాసము.)

శ్రావణికము. సం. వి. అ. పుం. శ్రావణమాసము.

శ్రావ్యము. సం. విశే. (అ. ఆ. అ.) వినఁదగినది.

శ్రి.

శ్రితుఁడు. సం. విశే. 1. ఆశ్రితుఁడు; 2. సేవితుఁడు.

శ్రీ.

శ్రీ. సం. వి. ఈ. స్త్రీ. 1. లక్ష్మి; 2. సంపద; 3. ఐశ్వర్యము; 4. త్రివర్గము; 5. వృద్ధి; 6. శోభ; 7. అలంకరణము; 8. కీర్తి; 9. బుద్ధి, 10. సరస్వతి; 11. విషము; 12. ఉపకరణము; 13. మారేడుచెట్టు. పుం. ఒకరాగము.

శ్రీకంఠుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, కాలకంఠుఁడు.

శ్రీకరుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) 1. సంపత్కరుఁడు 2. శ్రీరాగముపాడువాఁడు.

శ్రీకార్యము. సం. వి. అ. న. గుడిపారుపత్తెము. "సీ. శ్రీకార్యపరులఁగాంచినఁ లేచి మ్రొక్కనం బలికింద్రుఁడైన సత్కారలక్ష్మి గోర." ఆము. ౧, అ.

శ్రీఖండము. సం. వి. అ. పుం., న. చందనము.

శ్రీఘనము. సం. వి. అ. న. మీఁగడపెరుఁగు.

శ్రీఘనుఁడు. సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు.

శ్రీచూర్ణము. సం. వి. అ. న. (చూ.) తిరుచూర్ణము.

శ్రీతాళము. సం. వి. అ. పుం. ఒకవిధమగుతాటిచెట్టు.

శ్రీదుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు, పైఁడిఱేఁడు.

శ్రీధరుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2. బుద్ధదేవుఁడు.

శ్రీనివాసుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణువు; 2. వేంకటేశ్వరుఁడు.

శ్రీపతి. సం. వి. ఇ. పుం. 1. విష్ణువు; 2. రాజు.

శ్రీపర్ణము. సం. వి. అ. న. 1. నెల్లిచెట్టు. 2. తామరచెట్టు. పుం. మారేడుచెట్టు.

శ్రీపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1. గుమ్ముడుచెట్టు; 2. టేఁకుచెట్టు.

శ్రీపర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. గుమ్ముడు, కుముదికచెట్టు.

శ్రీపుత్రుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, సిరిచూలి.

శ్రీఫలము. సం. వి. అ. పుం. మారేడు, మాదీఫలముచెట్టు.

శ్రీఫలి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఉసిరికచెట్టు; 2. నీలిచెట్టు.

శ్రీమంతము. సం. వి. త. పుం. బొట్టుగుచెట్టు. విశే. 1. సంపద గలది; 2. ఒప్పిదముగలది.

శ్రీమంతుఁడు. సం. వి. త. పుం. 1. విష్ణువు; 2. కుబేరుఁడు; 3. ఇంద్రుఁడు. విశే. 1. సంపదగలవాఁడు; 2. ఒప్పిదముగలవాఁడు.

శ్రీముఖ. సం. వి. అ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)

శ్రీముఖము. సం. వి. అ. న. గురువులెవరికైనను పెద్దలు వ్రాసి పంపెడుపత్రిక.

శ్రీరంగము. సం. వి. అ. పుం. ఉభయకావేరీ మధ్యమునందుండు ఒక దివ్యక్షేత్రము.

శ్రీలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. సంపదగలవాఁడు, 2. ఒప్పిదముగలవాఁడు.

శ్రీవత్సము. సం. వి. అ. పుం 1. విష్ణువుయొక్క ఱొమ్మునందలి మచ్చ; 2. తురంగభేదము.

శ్రీవత్సలాంఛనుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

శ్రీవాసము. సం. వి. అ. పుం. 1. (చూ.) వృక్షధూపము, 2. తామర.

శ్రీవృక్షకము. సం. వి. అ. పుం. గుఱ్ఱపుఱొమ్మునందుఁగల సుడి.

శ్రీవృక్షకి. సం. వి. న్. పుం. శ్రీవృక్షకమను సుడిగలగుఱ్ఱము.

శ్రీవృక్షము. సం. వి. అ. పుం. 1. మారేడు, 2. రావి.

శ్రీవేష్టము. సం. వి. అ. పుం. (చూ.) వృక్షధూపము.

శ్రీశైలము. సం. వి. అ. పుం. ఒకానొక శ్రీపర్వతము.

శ్రీసంజ్ఞము. సం. వి. అ. న. లవంగము, దేవకుసుమము.

శ్రీహస్తిని. సం. వి. ఈ. స్త్రీ. కురుగు, భూగుండి.

శ్రు.

శ్రుతము. సం. వి. అ. న. 1. వినికి, 2. శాస్త్రము. విణ. వినఁబడినది.

శ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. 1. వేదము, 2. చెవి, 3. వినికి, 4. మతి, 5. వృద్ధి.

శ్రే.

శ్రేణి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. వరుస, 2. సమానమైన శిల్పులవరుస; 3. బొక్కెన.

శ్రేణిక. సం. వి. ఆ. స్త్రీ. గుడారము. అ. పుం. డు. మగధదేశీయరాజవిశేషము.

శ్రేయము. సం. వి. స్. న. 1. శుభము; 2. ధర్మము; 3. మోక్షము. విణ. శ్రేష్ఠమయినది. (మొదటిరూపము శ్రేయస్సు.)

శ్రేయసి. సం. వి. ఈ. స్త్రీ. 1. కరక; 2. గజపిప్పలి. 3 చిఱుబొద్ది.

శ్రేష్ఠి. సం. వి. న్. పుం 1. కులమునందు శ్రేష్ఠుఁడయిన శిల్పి, 2. కులశ్రేష్ఠుఁడైనవాఁడు.

శ్రేష్ఠుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు. విణ. మేలిమిఁబొందినవాఁడు.

శ్రై.

శ్రైష్ఠ్యము. సం. వి. అ. న. శ్రేష్ఠత్వము, మేలిమి.

శ్రో.

శ్రోణి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. పిఱుఁదు; 2. మొల.

శ్రోణిఫలకము. సం. వి. అ. న. మొల, కటకము.

శ్రోణుఁడు. సం. వి. (అ. ఆ. అ.) పిచ్చికుంటు.

శ్రోత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) వినువాఁడు.

శ్రోతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) వినఁదగినది.

శ్రోత్రము. సం. వి. అ. న. చెవి, కర్ణము, శ్రవణము.

శ్రోత్రియము. సం. విణ. అల్పముగా పన్ను ఇచ్చుపొలము.

శ్రోత్రియుఁడు. సం. వి. అ. పుం. వేదముఁజదివిన బ్రాహ్మణుఁడు, ఛాందసుఁడు.

శ్రౌ.

శ్రౌతము. సం. వి. అ. న. గార్హపత్యాహవనీయదక్షిణాగ్నులు; విణ. వేదమునందు విధింపఁబడినది.

శ్రౌతి. సం. వి. ఈ. స్త్రీ. ఇవాదిశబ్దప్రయోగముగల ఘూర్జరూభేదము.

శ్ల.

శ్లక్ష్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. అల్పుఁడు; 2. ప్రియము పలుకువాఁడు (రూ. శక్లుఁడు.)

శ్లథము. సం. విణ. (అ. ఆ. అ.) (చూ.) శిథిలము.

శ్లా.

శ్లాఘ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రశంస; 2. పరిచర్య; 3. ఇచ్ఛ.

శ్లాఘనీయము. సం. విణ. (అ. ఆ. అ.) శ్లాఘ్యము.

శ్లాఘించు. సం. స. క్రి. ప్రశంసించు, పొగడు.

[illegible]

శ్లి.

శ్లిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) శ్లేషతోఁగూడినది.

శ్లీ.

శ్లీలము. సం. విణ. (అ. ఆ. అ.) సంపదగలది.

శ్లే.

శ్లేష. సం. వి. ఆ. పుం. 1. కలయిక; 2. ఒక అర్థాలంకారము, (చూ. అలంకారము.) 3. కావ్యగుణములలో నొకటి. (చూ. గుణము.)

శ్లేష్మనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) (చూ.) శ్లేష్మలుఁడు.

శ్లేష్మము. సం. వి. న్. పుం. కఫము, తెమడ.

శ్లేష్మలుండు. సం. విణ (అ. ఆ. అ.) శ్లేష్మరోగముగలవాఁడు. శ్లేష్మణుఁడు.

శ్లేష్మాతకము. సం. వి. అ. పుం. ఇరిగి, [illegible].

శ్లో.

శ్లోకము. సం. వి. అ. పుం. 1. సంస్కృతపద్యము; 2. కీర్తి.

శ్వ.

శ్వదంష్ట్ర. సం. వి. ఆ. స్త్రీ. పల్లేరు, గోక్షురకము.

శ్వపచుఁడు. సం. వి. అ. పుం. మాల, చండాలుఁడు.

శ్వభ్రము. సం. వి. అ. న. రంధ్రము; బిలము.

శ్వయథువు. సం. వి. ఉ. పుం. వాఁపురోగము, శోథ.

శ్వవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. సేవ, కొలువు.

శ్వశురుఁడు. సం. వి. అ. పుం. అలుమగలతండ్రి, మామ. బ. అత్తమామలు.

శ్వశుర్యుఁడు. సం. వి. అ. పుం. 1. మగనితోఁడబుట్టువు 2. ఆలితోఁడబుట్టువు.

శ్వశ్రువు. సం. వి. ఊ. స్త్రీ. అలుమగలతల్లి, అత్త.

శ్వశ్శ్రేయసము. సం. వి. అ. న. 1. శుభము; 2. సుఖము 3. మోక్షము. విణ. శుభకరము.

శ్వసనము. సం. వి. అ. న. శ్వాసము. పుం. 1. వాయువు. 2. మంగి.

శ్వసితము. సం. వి. అ. న. 1. శ్వాసము; 2. బాహ్యరతియందు హస్తతాడనమువలనఁగలిగిన ధ్వనివిశేషము.

శ్వా.

శ్వానబర్బర. సం. వి. అ. స్త్రీ. కుక్కవాయింటి.

శ్వానము. సం. వి. అ. పుం. కుక్క, శునకము

శ్వాపదము. సం. వి. అ. పుం. 1. వ్యాఘ్రము; 2. హింసించెడిపశువు.

శ్వావిధము. సం. వి. ధ. పుం. ఏదుపంది, శల్యము.

శ్వాసకాసము. సం. వి. అ. పుం. 1. ఉబ్బసముతోడిదగ్గు 2. ఉబ్బసమును పుట్టించెడిదగ్గు.

శ్వాసము. సం. వి. అ. పుం. 1. ఊపిరి; 2. ఉబ్బసము; 3. వాయువు.

శ్వి.

శ్విత్రము. సం. వి. అ. న. తెల్లపులుము, కుష్ఠము.

శ్విత్రి. సం. విణ. (స. ఈ. స.) శ్విత్రరోగముగలవాఁడు.

శ్వే.

శ్వేత. సం. వి. అ. స్త్రీ. 1. గవ్వ; 2. కట్టెదీఁగ; 3. తెల్లకలిగొట్టి. అ. న. ము. వెండి. పుం. 1. తెలుపు; 2. ఒకద్వీపము; 3. కైలాసపర్వతము; 4. తెల్లపులుము; 5. జీలకము; 6. శంఖము; 7. తెల్లమబ్బు; 8. దినముయొక్క రెండవభాగము (చూ. దినము.) డు. శుక్రుఁడు. విణ. తెల్లనిది.

శ్వేతకుటజము. సం. వి. అ. పుం. పాలకొడిశ.

శ్వేతగరుత్తు. సం. వి. త. పుం. హంస, తెలిపిట్ట.

శ్వేతపత్రము. సం. వి. అ. పుం. 1. హంస; 2. తెల్లయిరుసుకు.

శ్వేతపాకి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లగురిగింజ.

శ్వేతబృహతి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లములక.

శ్వేతమరిచము. సం. వి. అ. న. 1. మునగవిత్తు; 2. తెల్లమిరియము.

శ్వేతవాహనుఁడు, సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు; 2. చంద్రుఁడు.

శ్వేతసురస. సం. వి. అ. స్త్రీ. తెల్లవావిలి.

ష.

ష. ఒక యక్షరము.

షండము. సం. వి. అ. పుం, న. తామరలోనగువానిసమూహము. పుం. 1. ఆఁబోతు, 2. కొజ్జ, 3. పేడి.

షటి. సం. వి. ఈ. స్త్రీ. కంట్లకచోరము.

షట్కము. సం. వి. అ. న. షట్సంఖ్య, ఆఱు.

షట్కర్ముఁడు. సం. వి. న. పుం. యజనయాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహములనెడు షట్కర్మములుగల స్మార్తబ్రాహ్మణుఁడు.

షట్పదము. సం. వి. అ. పుం. తుమ్మెద, నమలిముక్కాలి.

షడభిజ్ఞుఁడు. సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు.

షడాననుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి. (ఇట్లు షణ్ముఖుఁడు మొ.)

షడ్గ్రంథ. సం. వి. అ. స్త్రీ. 1. కంట్లకచోరము, 2. వస. అ. పుం. ము కంట్లగానుగు.

షడ్జము. సం. వి. అ. పుం. ఒక స్వరము. (చూ. స్వరము.)

షడ్ఢకుఁడు. సం. వి. అ. పుం. తోడియల్లుఁడు. (ఇది కొన్ని చాటుశ్లోకములందు సంస్కృతముగా కనబడుచున్నది గాని సంస్కృతకావ్యములందుగాని నిఘంటువులయందుఁగాని కనఁబడినదికాదు.)

షడ్బిందువు. సం. వి. ఉ. పుం మంత్రగబ్బ.

షడ్భాగము. సం. వి. అ. పుం 1. కప్పము, 2. పిడుఁగులు.

షరతు. హిం. వి. ఒడంబడిక.

షరా. హిం. వి. అనుబంధము.

షరాఖత్తు. హిం. వి. పాలికాపుకనము.

షరాపు. హిం. వి. చిల్లరమార్పువాఁడు, కోటీదారుఁడు.

షరాయి. హిం. వి. లాగు.

షర్టు. ఆం. వి. లోపలధరించు చొక్కాయ.

షష్టి. సం. న. ఇ. స్త్రీ. అఱువది.

షష్టిక. సం. వి. అ. స్త్రీ. అ. పుం. అఱువది దినములలో పండెడు ధాన్యము.

షష్టిక్యము. సం. విణ. (అ. ఆ. అ.) షష్టికలుపండునది. (పొలము.)

షష్ఠము. సం. విణ (అ. ఈ. అ) ఆఱవది.

షష్ఠి. సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షమునందు ఆఱవతిథి; 2. పార్వతి. విణ. ఆఱవది.

షహరు. హిం. వి. పట్టణము.

షా.

షాడబము. సం. వి. అ. పుం. మధురాదిరసము.

షాడవము. సం. వి. అ. పుం. ఆఱుస్వరములుగలరాగము.

షాడ్గుణ్యము. సం. వి. అ. న. 1. ఐశ్వర్యవీర్యాదిభగవంతుని షడ్గుణములు; 2. సంధివిగ్రహాదిరాజషడ్గుణములు. (చూ. గుణము.)

షాణ్మాతురుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి.

షాణ్మాసికము. సం. వి. అ. న. ఆఱవనెలయందుచేసెడు మాసికము.

షి.

షికారీ. హిం. వి. వేఁటకాఁడు.

షికారు. హిం. వి. వేఁట, సంచారము.

షిద్గుఁడు. సం. వి. అ. పుం. విటుఁడు.

షు.

షురువు. హిం. వి. ఆరంభము.

షో.

షోడశము. సం. స. న్. త్రి. పదునాఱు. విణ. పదునాఱవది.

స.

స. ఒక యక్షరము.

సం. ఇది సంస్కృతమునందలి సమ్ అను ఉపసర్గమునకు హల్లుపరముగుచో మకారమునకు అనుస్వారము వచ్చిన రూపము. ఇది సంస్కృత విశేష్యవిశేషణములకు ముందున్నప్పుడు చక్కని, చక్కనిది అనియు, క్రియలకుముందున్నప్పుడు చక్కగా ననియు అర్థముగలదియగుచున్నది. (ఉదా. సంక్షయము, సంక్షోభము, సంక్షోభించు, సంగుప్తము, సంగూఢము, సంగోపనము, సంఘటన, సంఘటిల్లు, సంఘట్టనము, సంచరించు, సంచలనము, సంచలించు, సంఛన్నము, సంతుష్టి, సంతుష్టుఁడు, సందర్శనము, సందర్శించు, సంపూర్ణము, సంపూర్తి, సంప్రాప్తి, సంప్రాశించు, సంప్రీతి, సంప్రేరణము, సంభ్రాంతము, సంయుక్తము, సంయుతము, సంయోగము, సంరక్షకుఁడు, సంరక్షణము, సంరక్షించు, సంరక్ష్యము, సంరోధము, సంరోధి, సంరోధించు, సంవర్ధించు, సంవిభాగము, సంవిభాగించు, సంవేది, సంశుద్ధి, సంశోధనము, సంశోధించు, సంశోధ్యము, సంస్తంభనము, సంస్తంభయిత, సంస్తుతము, సంస్తుతి, సంస్తుత్యము, సంస్థాపనము, సంస్థాపించు, సంస్థాపితము, సంస్మరణము, సంస్మృతి మొ.)

సంకటపడు. మి. అ. క్రి. (సంకటము+పడు) ఇఱుకుపడు.

సంకటపాటు. మి. వి. సంకటపడుట, ఇఱుకుపాటు.

సంకటము. సం. వి. అ. న. ఇఱుకు. విణ. ఇఱుకయినది.

సంకటి. దే. వి. వండినరాగిపిండిలోనగునది.

సంకరము. సం. వి. అ. పుం. 1. భేదముతెలియని కూడిక. 2. పాకలోఁ జిమ్మిచేర్చిన కసవుకుప్ప; 3. పాలునీరునుగలసిన విధమునసైన అర్థాలంకారముయొక్క పరస్పరసంబంధము.

సంకర్షణుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

సంకలనము. సం. వి. అ. న. (సంఖ్యలను) కూర్చుట.

సంకలితము. సం. విణ. (అ. ఆ. అ) 1. కూర్పఁబడినది, (సంఖ్య) 2. భూమియందు పాఁతినది.

సంకలియ. వై. వి. సంకెల. "కదంగివచ్చి సంకలియఁబోచ్చి వానిఁబలుకంబనిలేదు." నిర్వ. 2, ఆ.

సంకల్పము. సం. వి. అ. పుం. మనోవ్యాపారము, ఎన్నిక.

సంకల్పించు. సం. స. క్రి. (భగవంతుఁడు.) ఎంచు.

సంకారము. సం. వి. అ. పుం. 1. అగ్నిచటాత్కారము, 2. పాకలోఁ జిమ్మిచేర్చిన కసవుకుప్ప.

సంకాశము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సమానమైనది; 2. సమీపమైనది.

సంకీర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఒకటితోనొకటి కలిసినది; 2. వ్యాపించినది.

సంకు. వై. వి. 1. శంఖము. "అ. పాండవులువారిబలము నుబ్బ, యార్చిసంకులొత్తిరి." భార. భీష్మ. 3, ఆ.–2. వి. శంఖవలయము. "సీ. కాళ్లయందిడ్డమూఁడుకట్టనుజగ్గెలమునేయంగ సంకులదాపులందమెడల." (చూ. కాంతమండు.) భార. విరా. ౧, ఆ.

సంకుచించు. సం. అ. క్రి. సంకోచమునొందు. "ఎ, గీ. మంద రత్వమున నఱఁజోటిచ్చి తా సంకు, చించెననఁగఁగనుఁగ్రాంచె నదుము." కవి. ౧, ఆ.

సంకుచితము. సం. విణ. (అ. ఆ. అ.) సంకోచమునొందినది.

సంకుమదము. సం. వి. అ. పుం. కస్తూరి.

సంకులము. సం. విణ. (అ. ఆ. అ) 1. పూర్వోత్తరవిరుద్ధమైనది; (మాట.) 2. ఒకనితోనొకటి కలిసినది; 3. వ్యాపించినది.

సంకువు. సం. వి. ఉ. స్త్రీ. కస్తూరిపిల్లి.

సంకుసుకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఎందును నిలుకడలేనివాఁడు.

సంకృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఒక ఛందస్సు; (చూ. ఛందస్సు) 2. అగ్నిసంకారము.

సంకెల. వై. వి. కాలికట్టగు ఇనుపగొలుసు. "క. తెరువరులకాలి సంకెల, యరుదెంచెఁ వానకాలమూర్ధిలంగె." రామా. ౬, ఆ.

సంకేతము. సం. వి. అ. పుం. 1. పేరు; 2. ఏర్పాటు. 3. ఒడఁబాటు.

సంకేతించు. సం. స. క్రి. 1. పేరుపెట్టు; 2. ఏర్పాటుచేయు.

సంకోచపిశునము. సం. వి. అ. న. కుంకుమపువ్వు.

సంకోచము. సం. వి. అ. న. కుంకుమపువ్వు. పుం. 1. ముడుకుభావము, 2. సంక్షేపము; 3. మత్స్యవిశేషము.

సంకోచించు. సం. అ. క్రి. సంకోచమునొందు.

సంక్రందనుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

సంక్రమణము. సం. వి. అ. న. 1. సూర్యుఁడు ఒకరాశి నుండి మఱియొకరాశిని ప్రవేశించుట, 2. చక్కగానడచుట.

సంక్రమము. సం. వి. అ. పుం, న. 1. నీటికట్టలోనగునది; 2. సంకరము. పుం. సంక్రమణము.

సంక్రమించు. సం. అ. క్రి. ప్రవేశించు, చొచ్చు.

సంక్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. 1. సూర్యాదిసంక్రమణము; 2. మకరసంక్రమణము.

సంక్రామము. సం. వి. అ. పుం. సంక్రమముయొక్క రూపాంతరము.

సంక్షిప్తము. సం. విణ. (అ. ఆ. అ) సంక్షేపింపఁబడినది.

సంక్షేపణము. సం. వి. అ. న. సంక్షేపపఱచుట.

సంక్షేపము. సం. వి. అ. పుం. సంగ్రహము.

సంక్షేపించు. సం. స. క్రి. సంక్షేపముచేయు.

సంఖ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. లెక్క; (సంఖ్యాభేదములు.- ఏకము, దశము, శతము, సహస్రము, దశసహస్రము, లక్ష, దశలక్ష, కోటి, దశకోటి, శతకోటి, అర్బుదము, న్యర్బుదము, ఖర్వము, మహాఖర్వము, పద్మము, మహాపద్మము, క్షోణి, మహాక్షోణి, శంఖము, మహాశంఖము, క్షితి, మహాక్షితి, క్షోభము, మహాక్షోభము, నిధి, మహానిధి, పర్వతము, అత్యంతము, పరార్థము, అనంతము, సాగరము, అవ్యయము, అచింత్యము, అమేయము, భూరి, మహాభూరి.) 2. విచారణ; 3. దేహాదివిలక్షణమైన ఆత్మజ్ఞానము. అ. స. ము. యుద్ధము.

సంఖ్యాతము. సం. విణ. (అ. అ. అ.) లెక్కపెట్టఁబడినది, గణితము.

సంఖ్యానము. సం. వి. అ. న. లెక్కపెట్టుట, గణనము.

సంఖ్యావంతుఁడు. సం. వి. త్. పుం. చదువరి. విణ. లెక్కపెట్టఁబడినవాఁడు.

సంఖ్యేయము. సం. విణ. (అ. ఈ. అ.) లెక్కపెట్టఁదగినది, గణనీయము.

సంగడము. యు. దే. వి. కట్టిపాదనకుపయోగమైన యినుపగుండు. "మ. ఉరుసంధ్యాకపిశోరు మృత్కలితమైయుప్పారు బ్రహ్మాండము, గరిడింగాలపుసాలాంతకాఁడు చరమాగన్కంధమంటెర్చుని, బ్బరమున సంగడమోయనా శీడిగిఁ బ్రాగ్వామి భృత్యైకవే, శరచాహోగ్రపుసంగడంబనఁగ మార్తాండుండుదో చెనడిచెన్." పాన్. 3, పాఠ.-వై. 1. స్నేహము; 2. చేరిక; "జన్మమునసయ్యెడుచుట్టఱికంబుకంటెను, స్థిరతరమైనసంగడముచేసకు బాంధవమెక్కుడందురు." భార. ద్రో. ౧, ఆ. (చూ. సెంగలి విత్తు.)-3. పరివారము*; "ఉ. అంచెలుగట్టికాలికొదుపై చనకీర్ణగదమ్ము ప్రోదిరా, యంతలివేటి సంగడములయ్యెను." పాన్. ౫, ఆ.-4. సమూహము*; "వ. బుగ్గలసంగడంబునంచారిజాతకుసుమస్తబకంబులచెలువంబునుందిగడువెలినురుత్రులును." భాగ. ౯, స్కం.-5. జత*, "వ. అందఱువారిని ద్రిదసంబను వాటకుందొడంగిరెండుసంగడంబులై." హరి. పూ. ౭, ఆ.-6. సేన*. "క. కొడుకులుఁదమ్ములుగుఱ్ఱపు, దడములుఁ దెక్కైనబలనికొనముఁదగుమై, నడపించుచుమెలఁపుననం, గడములతోనరుగ శకునికముశాప్పారెన్." భార. భీష్మ. ౧, ఆ.

సంగడి. వై వి. 1. స్నేహము; (చూ. పేడుకాఁడు నాలుగవయర్థము.) 2. జత*; "ద్వి. సంగడిబావులు." భల్లా. ౧, భా.-3. రెండుకొటిపొంకులుజతగాకట్టినతెప్ప*; 4. సమీపము*; "వ. విశ్వతీర్థంబునకుసంగడిమోక్షతీర్థంబు, మోక్షేశ్వరునకుసమీపంబున పవిముక్తేశ్వరుండు." కాశీ. ౯, ఆ.-5. పార్శ్వము*; "క. సంగడిఁబిఱుందముంతల. వింగియునేలయునునిండి నిష్ఠురభంగిన్, బుంగవశీతనుమభటుల, భంగురవీరప్రతాపభయదస్ఫురణన్." కాశీ. ౭, ఆ.-6 వెనుక*, "వ. దానిసంగడిసయన ద్రహస్యకథవెలయుటకునియుక్తుం బేయుమటయు నశంచిదిమనుపుసునదిపెనుకయుంగావలయునవిపలుక." కళా. ౫, ఆ.-7. సమూహము*; (చూ. చక్కలించు.) 8. విధము*. వ. బింకంబులసంగడినాజ్ఞసునీరభటులును." ఉ, హరి ౪, ఆ.

సంగడికాఁడు. దత్త. వి. స్నేహితుఁడు. "పాలుఁడు సంగడికాఁడయియ్యెడన్." భార. ఆది. ౫, ఆ.

సంగడీఁడు. దన్. వి. (సంగడి+ఈఁడు) స్నేహితుఁడు. "శీ. నరుని జక్కలయుచిమిఁదుసంగడీఁడు, వెరిఁదినులనిల్లువెన్నుఁడు. పాపగనమ్ము, కదలిదొనపాఁపసారియుఁ బదుబిరేరు, గలిగిచెలువొందు మిక్కిలిగొలుపుచుమిని." రాఘ ౨, ఆ.

సంగతము. సం. వి. అ. న. 1. స్నేహము; 2. చేరిక. విణ. 1. యుక్తము, 2. యుక్తియుక్తము (వాక్యము.)

సంగతి. సం. వి. ఇ. స్త్రీ. 1. చేరిక, 2. జ్ఞానము.

సంగమడుఁగు. దన్. వి. (సంగడి + మడుఁగు) ఊరికి సమీపము నందుండు మడుగు.

సంగమము. సం. వి. అ. పుం. కలయిక, సంయోగము.

సంగము. సం. వి. అ. పుం కూడిక, చేరిక, సంసర్గము.

సంగరము. సం వి. అ. న విషమము. పుం. 1. యుద్ధము, 2. ప్రతిజ్ఞ, 3. అంగీకారము 4. ఆపద, 5. విషము.

సంగాతకత్తె. వై. వి. (సంగాతము + కత్తె.) స్నేహితురాలు. (మొదటిరూపము సంగాతకత్తియ.)

సంగాతకాఁడు. దన్. వి. (సంగాతము + కాఁడు.) స్నేహితుఁడు. చెలికాఁడు.

సంగాతము. వై. వి. స్నేహము, చెలిమి.

సంగాతి వై వి. (సంగాతము + ఇ.) సంగాతకాఁడు.

సంగి. సం. విణ (న్. ఈ. న్.) సంగముకలవాఁడు.

సంగీతము. సం వి. అ. న 1. ప్రేక్షణార్థముగరిగడు నృత్తత్రికము, (ఇది మార్గమని దేశియని ద్వివిధము మార్గము బ్రహ్మాదులచేత మహేశ్వరునియెద్దనుండివెదకఁబడి భరతాదులచే ప్రయోగింపఁబడినది. దేశిదేశదేశములందలి జనులకు హృదయరంజకమైన విధముగా నేర్పడినది.) 2 గానము.

సంగీర్ణము. సం విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది, ఇయ్యకొనఁబడినది.

సంగోరు. దన్. వి. (సగము+కోరు.) పంటయందు సగముకోరు.

సంగ్రహము. సం. వి. అ. పుం. 1. సమ్యగ్గ్రహణము; 2. సంక్షేపము; 3. సంక్షిప్తగ్రంథము.

సంగ్రహించు. సం. స. క్రి 1. చక్కఁగాగ్రహించు, 2. సంక్షేపించు.

సంగ్రామము. సం. వి. అ. పుం. కలహము, పోరు

సంగ్రాహము. సం. వి అ పుం. 1. అరిగపిడి 2. పిడికిలించుట; 3. పిడికిలి.

సంఘము. సం. వి. అ. పుం ప్రాణిసమూహము, గుమి.

సంఘర్షము. సం. వి. అ. పుం. 1 ఒరయిక; 2. పోటీ, 3. గాలి.

సంఘాతము. సం. వి. అ. పుం. 1. సమూహము; 2 గట్టిదెబ్బ; 3. నరకవిశేషము.

సంఘీభవించు. సం. అ క్రి. గుంపుగూడు, పిండుగట్టు.

సంచము. సం. వి. అ. పుం. పుస్తకపుసంచిక.

సంచయనము. సం. వి. అ. న. 1. దహింప రెండవదినము ఎముకలు ప్రోగుచేయుట; 2. ప్రోగుచేయుట.

సంచయము. సం. వి. అ. పుం. 1. ప్రోగు, 2. కూడఁబెట్టుట; 3. సమూహము.

సంచరణము. సం. వి. అ. న. సంచారము.

సంచారము. సం. వి. అ. పుం. తిరుగుట.

సంచారి. సం. వి. న్. పుం. శృంగారభావవిశేషము. (చూ. వ్యభిచారి.) విణ. సంచరించువాఁడు.

సంచారిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కుంటెనకత్తె; 2. తేనె; 3. మూర్కొనుట.

సంచి. దే. వి. ధనము మొదలైనవి యుంచెడు గుడ్డలు మొదలైనవానితోఁ గుట్టినతిత్తి.

సంచిక. వై. వి. చేర్చి కట్టిన కుట్టిన కొన్ని తాటాకులు, కాగితములు.

సంచికట్టు. దే.విశే. సంచికట్టుకాని యదేపనిగా ప్రవర్తించువాఁడు. (వైద్యుఁడు)

సంచితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రోగుచేయఁబడినది; 2. కూడఁబెట్టఁబడినది.

సంచిమొదలు. దే. వి. మూలధనము, పరిపూర్ణము.

సంచీ. దే. వి. సంచియొక్క రూపాంతరము.

సంచేయము. సం. విశే. (అ. ఆ. అ.) సంచయముచేయఁదగినది.

సంచేకరము. వై. వి. క్రయవిక్రయములు మొదలైనవానికట్టి కుదుర్చుటకై ముందిచ్చెడుధనము*. "మ. దురాప్రముచే, మొదలఁ గొంచేకరంబు బొంగసిరికోస్తూల క్రియాకేళికిన్, కుదురైయున్నది." ఉ, హరి. ౪, ఆ.

సంచేకరువు. వై. వి.———పై.——— "సీ. ఇరువదిపాం మలకదిరించునాఁకచూపు కనుఁబడువకుసంచేకరువుగాఁగ." కవి. ౪, ఆ

సంచేకారము. వై. వి ———పై.——— "ఎ, గీ. కుబుకుఁబాయంపుసిలసీటుకోడెకాం ద్రగమికఁదసజగుడగిసంచేకారమైన గి" పాంథ ౧, ఆ.

సంచేము. దే. వి. బంగారు. "ఉ. సంచపుతేకుతేకుముడఁ దంగన వంగనవక్కుఁజెక్కులన్." రా, వి. ౪, ఆ.

సంచు. దే. వి. 1. పొర, "సీ. త్రాడులఁబట్టంగఁదతీర్థునకొర మలకంమలతెంగికేడించుమేర్పు." భార. విరా. ౧, ఆ.—2. అందము; "ఆ. నలినలీలకం ముసలినలిగానించు." విజ. ౧, ఆ.—3. విధము.

సంజనము. సం. వి. అ. నాలుగిండ్లబంతి.

సంజాయిషీ. హిం. వి. సమాధానము.

సంజీవకరణి. సం. వి. ఈ. స్త్రీ. ఓషధివిశేషము. (దీనితోఁ జేరిన తక్కిన మూఁడు.- విశల్యకరణి, సంధానకరణి, సావర్ణ్యకరణి.)

సంజీవి. సం. విశే. (వ్. ఈ. వ్.) జీవమును కలుగఁజేయునది.

సంజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1. చేయిలోనగువానితోఁ జేసైఁగ; 2. పేరు; 3. తెలివి; 4. పరిభాష, 5. గాయత్రి; 6. సూర్యునిభార్య.

సంజ్ఞపనము. సం. వి. అ. న. 1. చంపుట; 2. విన్నవించుట.

సంజ్ఞపితము. సం. విశే. (అ. ఆ. అ.) చంపఁబడినది.

సంజ్ఞప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. చంపుట; 2. విన్నవించుట.

సంజ్ఞువు. సం.విశే. (ఉ.) ముట్టికాళ్లవాఁడు.

సంజ్వరము. సం. వి. అ. పుం. 1. కాక; 2. వేఁడిమి.

సంజె. వై. వి. సంధ్య. "తే. అబ్జబాంధవవిరహార్త్రాతురైన, జలధివల్లభుఁడికయనుదం ద్రముఖి, నపుడొనర్చునికనకయ్యయుముతోతెఁ, గుంకుముంజారుగ్రీలసంజదనర." పర. 3, ఆ.

సంజెపడు. వై. అ. క్రి. (సంజె+పడు.) సంధ్యాకాలమగు. "క. పడమరేయి సంజెపడున, ప్పుడుసెగడుపేరఁ జొచ్చిపోటునకు రిపుల్, గడఁగుదురు." రా. యు, ౯౦.

సంజోక. దప్. వి. (సగము+జోక.) ఉభయముఖములయందు తాఁకదిగానముడిగల డుబుక్కనడిమిత్రాడు. (చూ. డుబుక్క.)

సండీనము. సం. వి. అ. న. చెట్టు మొదలైనవానిమీఁదికెగురుట.

సంత. యు. దే. వి. చెంత. "తే. సంతసగవియోగిసంతతిపైనలు, సంతదయుయులేకసంతనమున సంతసింపఁజేయుసంతత క్రూరమా, సంతరాకుమిఁకవసంతవీప్." రవి. ౬, ఆ.—వై. 1. నిర్ణయింపఁబడినదినమున నందుంచెడి యంగళ్లవరుస*; 2. వేదపాఠము*.

సంతకము. దే. వి. వ్రాఁతయొక్క చేవ్రాలు.

సంతతము. సం. క్రి. విశే. అ. న. ఎల్లప్పుడు. విశే. ఎడతెగనిది.

సంతతి. సం. వి. ఇ. త్రి. 1. కులము, 2. సంతానము; 3. పుత్రపౌత్రపారంపర్యము; 4. వరుస; 5. విరివి.

సంతన. వై. వి. చేరిక. (చూ. సంత. దే.)

సంతనకట్టు. దప్. అ. క్రి. 1. చేరు, సంఘటించు; "సీ. అమర్త్యులతోడఁ బొందింతియచాలునింకేలయనుచు, సంతనకట్టియుత్సాహనమేతులై యంతంబులేనిరథాశ్వములను, దంతులనమితపదాతులనొదఁగూర్చి." భార. ఆది. ౨, ఆ.—2. అయిత్తపడు. "మత్త కో. వానరుల్, కాలుకల్పులుపేర్చిసంతనకట్టిరావనకేళికిన్." సం. "తతస్తరాప్తిపారేణహరీణాంవాతరంహసామ్." భాక. అర. ౭, ఆ.

సంతనచేయు. వై. స. క్రి. పోగుచేయు.

సంతపడు. వై. అ. క్రి. (సంతన+పడు.) ఒద్దికపడు. (ప్రే. సంతపఱుచు. "సీ. త్రుంచ్చుటెక్కటిఁబట్టిముకుఁద్రాడుకట్టించి గంతగోనెకుదానిసంతపఱిచి" పంచ. నా. ౧, ఆ.)

సంతపెట్టు. దప్. స. క్రి. (సంతన+పెట్టు.) ఒద్దికపఱచు. "చ. అనిపలుకంగనాసభికులప్పుడతెంగియుఠందుపెట్టిరి, యినుమొనఁగుంగుమూరకునినిమ్మనివారలసంతపెట్టిరన్." పంచ. నా. ౧, ఆ.

సంతప్తము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి తాపమునొందినది.

సంతమసము. సం. వి. అ. న. అంతటనిండినచీఁకటి.

సంతరించు. దే. స. క్రి. 1. సవరించు; "వ. తదనంతరంబ యంతరంగంబు కొంగసంతరించుకొని యతఁడు నారాయణునకిట్లనియె." ఉ. హరి. ౪, ఆ.—2. సేకరించు, "క. వివిధములగు వత్తనములు, కువలయపతి సంతరించి కోరిన ప్రజకున్, వ్యవసాయులపాలికతుఁడై, యవిరళముగ నొసఁగవలయునర్థ్యవేళన్." రుక్మాం. 3, ఆ.—3. కలిగించు; "ద్వి. సమస్తలోక, ములమీఁదఁ దనకొక్కపురిసంతరించి." కష్ట. పూ. 3, ఆ.—4. రచించు; "సీ. సంతరించితినిందుజన్మసంబునయందు పార్శ్వనైషధకావ్యమాంధ్రభాష." కాశీ. ౧, ఆ.—5. ధరించు. "సీ. లీలరుద్రాక్షమాలికదక్షిణ ప్రకోష్ఠవీథియందుసంతరించి." కాశీ. ౨, ఆ.

సంతర్పణము. సం. వి. అ. న. తృప్తిపఱచుట.

సంతసపడు. వై. అ. క్రి. (సంతసము+పడు.) సంతోషపడు, సంతసించు. "క. మతిఁబాండుకుమారులుపం, చతవినిదుర్యోధనుండుసంతసపడియెన్." భార. ఆది. ౬, ఆ.

సంతసము. వై. వి. సంతోషము. "ఉ. అంతిపురంబులోపలగల యంగనలెల్లనునెమ్మనంబులన్, సంతసమందఁగాఁబలుకఁ జయ్యనఁ దెచ్చెదనంచుఁబూని." భార. విరా. ౪, ఆ.

సంతసించు. వై. అ. క్రి. సంతోషపడు. (రూ. సంతసిల్లు.)

సంతానము. సం. వి. అ. పుం. 1. బిడ్డ; 2. పుత్రపౌత్ర పారంపర్యము; 3. కులము; 4. ఒక కల్పవృక్షము. (చూ కల్పవృక్షము.) (సప్తసంతానములు — తటాకము, నిధి, అగ్రహారము, దేవాలయము, వనము, ప్రబంధము, పుత్రుఁడు.)

సంతాపనము. సం. వి. అ. పుం. మన్మథ బాణవిశేషము. (చూ బాణము.)

సంతాపము. సం వి. అ. పుం. కాఁక, వేడిమి.

సంతాపించు. సం. అ. క్రి. మిక్కిలి తపించు.

సంతాపితము. సం విశే. (అ. ఆ. అ.) మిక్కిలి తాపమునొందినది.

సంతు. వై. వి. 1. సంతానము; 2. కులము.

సంతోసము. వై. వి. సంతోషమునకు రూపాంతరము.

సంతోషము సం వి. అ. పుం. సంతసము, హర్షము.

సంతోషించు. సం. అ. క్రి సంతోషపడు, సంతసించు.

సంతోసము వై. వి. సంతోషము. "క. అనయముఁ బుత్రులు, గోపిస్పృష్టజుఁడు దండ గొలుపొత్తులుగా, వేసరక ట్టెకడునం, తోసమునిక్కటిలఁబొదివిలోలఁగఁగఁబెట్టెఁ." భో ౫, ఆ.

సంతోసిల్లు. వై. అ. క్రి. సంతసిల్లు, సంతోషించు. "క. వీఁపైనికులెంతయునం, తోసిల్లుచు నార్పిరపుడుడు కభదులైకుం, ఠేను కులవారువీఁద, కానంగకులైరి బావ్వజలములుదొరుఁగఁగ." భార. ద్రో. ౨. ఆ.

సందంశము. సం. వి అ. పుం. 1. పటుకారు; 2. అభినయ హస్తవిశేషము.

సందడి. దే. వి. 1. రాపిడిగొనుజనసమూహము; "శే. ముందటఁ గదియుసందడిఁగడంగి, కర్ణదుర్యోధనులతోలఁగంగజడియ." భార. ఉద్యో. 3, ఆ. "శే తిలలుపైనెత్తితల్లినదితువఁబడని, యంతసందడిపెంద్రోశలందుఁగలిగె." వై. ౪, ఆ.—2. జన సమూహధ్వని; (చూ. సందడించు) 3. అతిశయము. "చిట్టు ములసందడిమించె." పంచ. వేం. ౫, అ — విశే. సంకులము. "సందడికయ్యము." భార. భీష్మ. 3, ఆ.

సందడించు. దే. అ. క్రి. 1. సందడిచేయు; "ఎ, గీ. సందడించుచుఁ బుష్పవరయములలిపి." కళా. ౧, అ.—2. అతిశయించు. "ఊర్పులందందసందడింప." భార. శా. ౧, ఆ. (చూ. సందడిల్లు.)

సందడికాఁడు. దే. విశే. సామాన్యుఁడు. ఆం. భా. కృ.

సందడిగొను. దే. అ. క్రి. (సందడి+కొను.) సందడించు. ప్రే. సందడిగొలుపు. (చూ. గీఁటురెండవయర్థము.)

సందడిపడు. ద్వి. అ. క్రి. సందడించు. "క. క్రందటిపాతాళ మునను క్రీడించుచుఁ బా, సందమునొందుచునుండును, సందడిపడి నాగకులము చతురతతోడఁ." భాగ. ౫, స్కం. ౨, ఆ.

సందరము. వై. వి. సముద్రము. "క. సందరమునసురులలరెము, కుందునిఁ బెండ్లికి నిలిచుచు కొఱకొగడుఘా, బృందారకుఁ గర్గొని యా, సందంబున సప్పయోధిసెవ్వసనంగఁ." రుక్మి. ౪, ఆ.

సందర్భము. సం. వి. అ. పుం. 1. ప్రబంధమునొక్కకూర్పు; 2. పుష్పములలోనగువాని గుచ్ఛము; 3. ప్రబంధము; "క. ఈ సందర్భముపేరలు, చేసినయది." నిర్వ. ౧౦, ఆ.–4. సమయము.

సందర్భించు. సం. అ. క్రి. సమయమగు.

సందానము. సం. వి. అ. న పశులనుగట్టెడుదామెన.

సందానితము. సం విశే (అ. ఆ. అ) 1 కట్టఁబడినది; 2. కూర్పఁబడినది

సందావము. సం. వి. అ. పుం. యుద్ధమునలనఁ బాఱిపోవుట, పలాయనము.

సంది. వై. వి. సందు. "ద్వి చెలిసందిఁ జేరిపసదివ్వారినల్ల, తొవ తేటతాలిక" విష్ణు. పూ. 3, ఆ.

సందికడియము. ద్వి వి. (సందిలి+కడియము) సందిటవేసి కొను కడియము. "సీ. కావడియుట్లుబిక్కముసందికడియంబు మూకలతోఁబ పాగాకులిత్తి." హంస. ౨, ఆ.

సందిగ్ధము. సం. వి. అ. పుం. శబ్దదోషములలోనొకటి. (చూ దోషము.) విశే. సందేహమైనది.

సందితము. సం. విశే. (అ. ఆ. అ.) (చూ) సందానితము.

సందిదండ. ద్వి. వి. (సందిలి+దండ.) సందిటఁగట్టుకొనెడు భూషణము, కేయూరము "సందిదండలఘలఘలల్." పార్వ. ౫, ఆ. (చూ. గాడసరము.)

సందియపడు. వై. అ. క్రి. (సందియము+పడు.) సందేహపడు, సందేహించు. "సందియపడకీవరుగుము." భార. ఉద్యో. ౧, ఆ.

సందియము. వై. వి సందేహము "సందియమేల." భార. అర. ౨, ఆ.

సందిలి. దే. వి. దండచేయి, ప్రగండము.

సందు. వై. వి. 1. ఇరుకుసంధి, 2. సారంగము, 3. ఆఁడుగుబి; 4. ఎడము*; 5. సందుకట్టు*; "క. ముందుమహాటవియైనంతా, సందున సమరావటివికటంబు హిమగ, గ్రందుకొనినది." వై. ౮, ఆ. "ఒంటుబిల్లుగొకొనియుకుసందునఁ వినిచెఁగ్రూరశరం బులురంబునందు." భార. విరా. ౫, ఆ.—6. సందర్భము*; "శే. అరటనపుడట్లువినుఁగూడియలరినదియు, నట్లునీవేగుదోవచ్చి నదియుఁదాన, యుగుచుఁబోఁవసందడికయిట్లాడనేర్పు, మగువగాదు రయిదిపెనుదగరగాని." కళా 3, ఆ.

సందుకట్టు. ద్వి. వి. మధ్యకాలము. "ఉ. రాజాదయాద్రిపీఠము దిరంబుగనెక్కెడు సందుకట్టునఁ." లక్ష్మీ. 3, ఆ.

సందుకా. హిం. వి. చిన్నపెట్టె.

సందుకొను. ద్వి. అ. క్రి. 1. వ్యాపించు; "ఎ, గీ. శంఖ ధుంధుంనినాదముల్ సందుకొనియె." ఉ, రా. ౯, ఆ.—స. క్రి. 1. కూడు; "ఎక్కెయిసందుకొంటివాయసఖుని సట్లుగూడఁగఁ జరాధిమకంబిదినీకు," కళా ౪, ఆ.—2. పరిగ్రహించు. "ఆ. అయారి, పానియుకతెవానిసందుకొనియె," (చూ. వెనుకటి భాగము.) భల్లా. 3, ఆ.

సందుగొట్టు ద్వి. అ. క్రి. (సందు+కొట్టు.) (చూ.) సందు తప్పు.

సందుదప్పులు. ద్వి. అ. క్రి. (సందు+తప్పులు.) (బిడ్డలకు) సందుదోషములగుట.

సందుదోషము. మి. అ. వి. బిడ్డలకు మూసంధియందుఁగలుగు బాలగ్రహదోషము.

సందుసీసము. ద్వి. వి. పద్యబంధవిశేషము.

సందె. వై. వి. సంధ్య. "సందెజపంబు." విజ. ౨, అ. "సంది ప్రొద్దు." పాండు. ౫, ఆ.

సందెజాము. వై. వి. సంధ్యాకాలము.

సందెమల్లియ. వై. వి. ఒకతీగె, రుద్రాక్షి.

సందేశము. సం. వి. అ. పుం. సమాచారము.

సందేశహారుఁడు. సం. వి. అ. పుం. సమాచారమును గొంపుఁ బోవువాఁడు, దూత.

సందేహము. సం. వి. అ. పుం. 1. సంశయము; 2. ఒక యర్థాలంకారము. (చూ. అలంకారము.)

సందేహించు. సం. అ. క్రి. సందేహపడు, సంశయించు.

సందోహము. సం. వి. అ. పుం. సమూహము, గుమి.

సంద్రము. వై. వి. సంద్రముయొక్క రూపాంతరము. "శా. రాలంతక్కలు గుబ్బలుల్ వగిలెసంద్రంబుల్ గలంగెన్ బడిన్." య. ౨, ఆ.

సంద్రావము. సం. వి. అ. పుం. యుద్ధమువలనఁ బాఱుట, అపక్రమము.

సంద్రుఁడు. వై. వి. సముద్రుఁడు "క. మనవాఁడైసంద్రుఁడుచె, ప్పినమాటలువింటిరింకఁబిఱుతివకములన్, గొనివచ్చికట్టఁ గట్టుఁడు, దనవలయున్ గడలిదాఁటినకగునమనకున్." య. ౨, ఆ.

సంధ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రతిజ్ఞ, 2. మేర, 3. సంధ్య.

సంధాత. సం. విశే. (ఋ. ఈ. ఋ.) సంధాయకుఁడు.

సంధానము. సం. వి. అ. న. 1. కూర్పుట; 2. బాణమువింటి నారియందుకూర్పుట, 3. కల్లుకేట. కల్లుసేయుట. (అనేకాంతము.)

సంధానకరణి. సం. వి. ఈ. స్త్రీ. ఓషధివిశేషము. (దీనితో చేరినతక్కినమూఁడు.—విశల్యకరణి, సంజీవకరణి, సావర్ణ్యకరణి.)

సంధాయకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) సంధానముచేయువాఁడు, కూర్పువాఁడు.

సంధి. సం. వి. ఇ. పుం. 1. కూడిక, 2. శత్రువులతోడిపొందు; (ఇది కోశప్రధానహేతుకము, దండప్రధానహేతుకము, భూమిప్రధానహేతుకముఅని త్రివిధము.) 3. ముఖాది; (ముఖము, ప్రతిముఖము, గర్భము, విమర్శము, నిర్వహణ అని యివి నాటకమునందలి పంచ సంధులు.) 4. సందు; 5. సొరంగము; 6. అఁడుగుటి, 7. ఒకజాడ్యము.

సంధించు. సం. అ. క్రి. కూడు. స. క్రి. కూర్పు.

సంధితము. సం. విశే. (అ. అ. అ.) సంధింపఁబడినది.

సంధిత్స. సం. వి. అ. స్త్రీ. సంధింపనిచ్ఛ.

సంధిత్సువు. సం. విశే. (ఉ.) సంధింపనిచ్ఛగలవాఁడు.

సంధిని. సం. వి. ఈ. స్త్రీ. 1. పెదాపు; 2. అకాలమునఁ బిడుక నిచ్చెడియావు.

సంధిల్లు. సం. అ. క్రి. కూడు, చేరు.

సంధుక్షణము. సం. వి. అ. న. రాఁజఁబెట్టుట.

సంధుక్షితము. సం. విశే. (అ. అ. అ.) రాఁజఁబెట్టఁబడినది.

సంధ్య. సం. వి. అ. స్త్రీ. 1. ప్రొద్దుపొడుచుటకుమందుగడియలవఱకును ప్రొద్దుగ్రుంకినవెనుకమూఁడుగడియలవఱకునుగల కాలము; 2. సంధి; 3. ప్రతిజ్ఞ; 4. మేర; 5. నదీవిశేషము, 6. పుష్పవిశేషము, 7. చింత.

సంపంగియ. వై. వి. సంపెఁగ. "క. సింగారపుఁదోఁటకుఁజని; చెంగల్వలకొలనిపొంత జిన్నలకడసంపంగియలవడిమియనఁటుల, చెంగటిలేమావిదండచేమంతులలోన్." య. ౫, ఆ.

సంపఁగె. వై. వి. చంపకము. "ఎ, గీ. పసిఁడికిన్నియలోని సంపంగెనూనె, వఁజముఖియోర్తు దలయంటెమన జతికి." రసి. ౧, ఆ.—2. బ.ధాన్యవిశేషము (సంపఁగియయొక్కరూపాంతరము)

సంపతిల్లు. వై. అ. క్రి. సమృద్ధమగు. "సీ. విమలకమృతఁబు సొనలైవర్తిల్లు కారికామ ఖస్తూరిసంపతిల్లు." విజ. ౧, ఆ.

సంపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. సంపద, 2 సమృద్ధి.

సంపత్తు. సం. వి. ద. స్త్రీ. 1. ఐశ్వర్యము, 2. గుణోత్కర్షము; 3. హారభేదము. (రూ. సంపద.)

సంపన్నము. సం. విశే. (అ. అ. అ.) 1. సంపదతోఁగూడినది, 2. సమృద్ధమైనది; 3. సాధింపఁబడినది.

సంపర్కము. సం. వి. అ. పుం. 1. కలయిక, 2. చేరిక.

సంపాకము. సం. వి. అ. పుం. రేల, ఆరగ్వధము.

సంపాటము. ఉభ. దే. వి. చెక్కడపుపనియందు ఒమ్మపును అందు చెక్కెడురత్నములును లక్కయుఁగూడఁజేర్చితూఁచెడి తూనిక. సం. అ. పుం. సూలువడికెడికదురు.

సంపాతము. సం. వి. అ. పుం. 1. చక్కనిపాటు; 2. పక్షి గతివిశేషము.

సంపాదకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) సంపాదించువాఁడు.

సంపాదనము. సం. వి. అ. న. సంపాదించుట, గడించుట.

సంపాదించు. సం. స. క్రి. సంపాదనముచేయు, గడించు.

సంపాదితము. సం. విశే. (అ. ఆ. అ) సంపాదింపఁబడినది, గడింపఁబడినది.

సంపాద్యము. సం. విశే. (అ. ఆ. అ) సంపాదింపఁదగినది. గడింపఁదగినది.

సంపాసారి. వె. వి. కోమటి, వైశ్యుఁడు. "ద్వి. కోటికిఁబడగెత్తి కోరువర్తకులు, పాటించి యిసఁగు సంపాసారులార." (చూ. ముందువెనుకలు.) పారిజా. ౨, ఆ.

సంపు. యు. దే. క్రి. చంపుయొక్కరూపాంతరము. "క. పారం హితగాముణ్ సంపెఁగనదార్ణమేపుఁబొదలన్." (సంపెన్, సంపెఁగన్ అని భేదములు.) హంస. ౨. అ.—వె. వి. సమృద్ధి. "క. సొంపునవిప్పాయిఁబెండిలి, సంపలరినసత్ప్వధర్మ జనపతిచంద్రుం. డింపఁగనావంచకపురి, సింపలరఁగుమారుఁ దరిగనింతియుఁదానున్." వి క్రే. ౭, ఆ.

సంపుటము. సం. వి. అ. పుం. 1 బరణి; 2. ముకుళనము.

సంపుటించు. సం స. క్రి. ముకుళించు. "సీ. జయజయధ్వని దేవ సంయమీశ్వరకోటి సంపుటించెఁగరాంబుజంబులోనల." భీ. ౪, అ.

సంపృక్తము. సం విశే. (అ. ఆ. అ.) సంయుక్తము.

సంపెఁగ. వై. వి. 1. సంపఁగెయొక్కరూపాంతరము; "తే. పెలుచఁడిమదాయత్తైనసంపెంగవిరిని, గలిచెననిముక్కువిరుగడఁగొలిచియుండి, త్రుళ్లియాడెడుకుమ్మెదపిల్లలనఁగఁ, దోలుచునెఱఁకుకాపులుచెలువమునుు." య. ౪, అ. "ద్వి. పొదగనిపొచ్చి

మేల్పొన్నలతావి, 'గడియించిరాని సంపెఁగలపైకినిగవి.'' విష్ణు. పు. ౨, ఆ.-2. ల. ధాన్యవిశేషము.

సంపెట. వై. వి. 1. కక; ''గొనగానిమొత్తెసంపెటలఁగొంకక నిర్దయవృత్తిఁజేసి.'' (చూ. వెనుకటిభాగము.) పారిజా. ౨, ఆ.-2. ఇనుము పొగఁగొట్టెడిసమ్మెట*. (చూ. చాలి.)

సంప్రతి. దే. వి. లెక్కసరిచూచు పెద్దకరణమువాఁడు.

సంప్రతించు. దే స. క్రి. లెక్కమొదలైనవాని సరిచూచు.

సంప్రదానము. సం. వి. అ. న. 1. షట్కారకములలో నొకటి. 2. చక్కనియీవి.

సంప్రదాయము. సం. వి. అ. పుం. గురుపారంపర్యము.

సంప్రధారణ. సం. వి. ఆ. స్త్రీ. (ఏదిసేని యిది యుక్తమని) సమర్థించుట అ. న. ము. వ్యవహారమునందు నిశ్చయమును బుట్టించు నట్టిలిఖితసాక్ష్యాదులు.

సంప్రయోగము. సం. వి. అ. పుం. 1. చక్కనిప్రయోగము. 2. మూలికలోఁజేసెడి యుచ్చాటనాదిక్రియ.

సంప్రసారణము. సం. వి. అ. న. ఇ, ఉ, ఋ, ౡవర్ణములు య, వ, ర, ల వర్ణములకుమాఱుగావచ్చుట.

సంప్రహారము సం వి. అ. పుం. 1. యుద్ధము; 2. గమనము.

సంప్రేషణము. సం. వి అ న. ద్వాదశాహశ్రాద్ధము. (చూ. మాసికము)

సంప్రేషము. సం. వి. అ. పుం. నియోగము, పనుపు

సంప్రోక్షణము. సం వి. అ. న. 2. చిలుకరించుట; 2. పరిశుద్ధిచేయుట.

సంప్రోక్షించు. సం. స. క్రి. సంప్రోక్షణముచేయు.

సంఫుల్లము. సం. విశే. (అ. ఆ. అ.) చక్కగా వికసించినది.

సంబంధము. సం. వి. అ. పుం. 1. చుట్టరికము; 2. కూడిక. (నవవిధసంబంధములు.- పితృపుత్ర సంబంధము, రక్ష్యరక్షకసంబంధము, శేషిశేష సంబంధము, భర్తృభార్యా సంబంధము, జ్ఞాతృజ్ఞేయ సంబంధము, స్వస్వామిసంబంధము, శరీరశరీరిసంబంధము, ఆధారాధేయ సంబంధము, భోక్తృభోగ్య సంబంధము.)

సంబంధి. సం. వి. న్. పుం. సంబంధముచేసినవాఁడు, చుట్టము విశే. సంబంధముగలవాఁడు.

సంబంధించు. సం. అ క్రి. సంబంధపడు.

సంబడము. వై. వి. 1. దారిబత్తెము; ''శే పోయివచ్చెదనీవదాం జురుపాడింత; సాకుఁదగు సంబడంబుగాఁజలినవాథ.'' జై. ౧, ఆ.-2. బత్తెము; ''శే. అదవిదుంపలేరాని సంబడములొసఁగఁ, గాముకసంబుచేత నొక్కఁడునులేక.'' అశ్వ. మం, కాం.-3. జీతము*. (సంబళమునకు మొదటిరూపము.)

సంబడించు. దే. అ. క్రి. సంబళించుటకు మొదటిరూపము. (చూ. గాతము.)

సంబరము. ఉభ. వై. వి. 1. వేగిరపాటు; 2. సంతోషము*; క. గోవిందసంబరమునం, భావింపుము.'' భార. ఉద్యో. 3, ఆ.-3. పండుగ*. (చూ. సంభ్రమము.)-సం. అ. న. శంబరము యొక్క రూపాంతరము.

సంబరి. ఉభ. దే. అవ్య. సంబళికి మొదటిరూపము. ''పనియింతం బఱి సంబరియనుచు.'' పారిజా. ౪, ఆ.-సం. వి. ఈ. స్త్రీ. ఎలుకచెవికీ.

సంబరేను. దృ. వి. చర్మమకీ. (వాడుకలో దీనిని సంబరేణియందురు.)

సంబలము. సం. వి. అ. పుం, న శంబలము యొక్క రూపాంతరము.

సంబవ్రులు. వై వి. బ 1. పావకోళ్లు; ''వ. అనంతరంబుకుంభిపుటిసంభవ్రులు సంబవ్రులు దొడిగిగొనికదలి.'' ఛీ. 3, ఆ.-2. పాదరక్షలు*. ' ఉ. గాయకవైరిభక్తులకుఁ గాయము చర్మము నొల్చిసంబవ్రల్, సేయఁగఁజాలు.'' చెన్న ౪, ఆ.

సంబళకాఁడు. దృ. వి (సంబళము+కాఁడు.) జీతగాఁడు.

సంబళము. వై. వి. 1 దారిబత్తెము; ''శే. భూసురుండొక్క వయసంబు పొమ్మటన్న, మంచిదని వచ్చితిని సమ్మతించితేన, సంబళము కంబళము కత్తిచల్ది చల్ల, దంబు కొడంబు పట్టి తెమ్మంటిజాకీ.'' పాండ ౧, ఆ.-2. బత్తెము*; ''ఎ, గీ. అడుగడుగుకొంచకురుటాకుగడుపుఁగూటి, బంటుగముటకు తవశిసంబళములొసఁగ'' చంద్రా. 3, ఆ.-3. జీతము*.

సంబళి. దే. అవ్య. తొలఁగుము. ''ఎ, గీ. సంబళిసంబళియను జనములఁ, గదియకావలఁదొలఁగుమనొదుఁగుచుండ.'' రా. బాల, కాం.

సంబళించు. దే. అ. క్రి 1. పల్లవము; ''వ. బిష్ణుమాయపలన సెందుకుగాల్కని నిలువసంబళింపక'' పారి. ఉ ౯, ఆ.-2. తెప్పిలు. (చూ. సంబడించు.)

సంబళిక. దే. వి. సంబెళ. ''ఉ. పాదసమలు చెంపపయిజగ్గునత్రులురుమాలు పీఁసముల్, మీఁదనుజేసుకొలు జగిమించఁగఁగప్పినపాలు వైరులకా, వాడులగెల్పువాలు చెలువంబుగఁదాల్చినభూలు నొప్పఁగా, నాదొరయొద్ద సంబళిక నందుచునుండునతండుధీరతకా.'' పాండ ౧, ఆ.

సంబాకృతము. సం విశే. (అ. ఆ. అ.) శంబాకృతము యొక్క రూపాంతరము.

సంబాగువు. దే. వి పొటుదాఁటెడు సాధనము.

సంబాధము. సం. వి. అ. పుం. 1. ఇఱుకు; 2. అఁడుగుటి.

సంబారము. వై. వి. (ఉప్పుచింతపండులోనగు) వెచ్చాలు*.

సంబారు. వై. వి. సంబారముయొక్క రూపాంతరము.

సంబావు. దే. వి. 1. సస్యవిశేషము; 2. బ. ధాన్యవిశేషము. (చూ. దిననరి.)

సంబాళించు. వై. స. క్రి. 1. అదరించు*. ''బింబము అసంబాళించుఁగన్నోడిదాలు.'' పాంచా. ౨, ఆ. (దీనిక ప్రయోగాంతరము. వ్యాగ్యము.) 2. నెరవేర్చు, కలిగించు.

సంబాళిగలు. వై. వి. బ. 1. పావకోళ్లు, (చూ. సమ్మాళిగలు.) 2. పాపోసులు*. ''సీ. పట్టుంగనిఁడుసంబాళిగలకాలనిరొఁజేరవచ్చిన హూరుకేకఁగాని.'' య. ౧, ఆ.

సంబుద్ధి సం. వి. ఇ. స్త్రీ. సంబోధనము.

సంబెళ. దే. వి. వక్కలాకుతిత్తి, అడపము. ''సీ. ఒద్దధాత్రివాఘుఁ దుపద పుత్తెంచిన బింబారుగొష్ఠి సంబెళపహించు.'' కాశీ. ౧, ఆ.

సంబోధనము. సం. వి. అ. న. పిలుపు, అహ్వానము.

సంబ్రము. వై. వి. సంబరముయొక్క రూపాంతరము. (వేగిరపాటు నకు.-''ము. అనయంబుజారుకిసంబ్రమునకాగకపుణాకంతంతమజా క్రమ్మఁగజా.'' ఉ. 3, ఆ.)

సంభరువు. సం. వి. ఉ. స్త్రీ. పాదలు.(రూ. సంభరుః. ఉ.స్త్రీ.)

సంభలి. సం. వి. ఈ. స్త్రీ. శంభలియొక్కరూపాంతరము.

సంభవము. సం. వి. అ. పుం. 1. పుట్టుక; 2. హేతువు; 3. కూడిక; 4. ఆధేయమాధారమును మీఱకుండుట.

సంభవించే. సం. అ. క్రి. పుట్టు. (రూ. సంభవిల్లు.)

సంభారము. సం. వి. అ. పుం. 1. చక్కగా ధరించుట, 2, చక్కగా ధరించుట, 3. సమూహము, 4. పదార్థసంచయము, 5. సర్వస్వార్థగర్వము.

సంభావన. సం. వి. అ. స్త్రీ. 1. సన్మానము, 2. తలఁపు, 3. ప్రసిద్ధి.

సంభావనీయము. సం. విశే. (అ. అ. అ.) సంభావింపఁదగినది.

సంభావించే. సం. అ. క్రి. చక్కగా తలఁచు స. క్రి. సన్మానించు.

సంభావితము. సం. విశే. (అ. అ అ.) 1. చక్కగా తలఁపఁబడినది; 2. సన్మానింపఁబడినది.

సంభావ్యము. సం. విశే (అ అ. అ.) సంభవింపఁదగినది.

సంభాషణము. సం. వి. అ న. చక్కగా మాటాడుట.

సంభాషించే. సం. అ. క్రి. చక్కగా మాటాడు.

సంభూతము. సం. విశే (అ. అ అ.) పుట్టినది.

సంభృతము. సం. విశే. (అ. అ. అ.) 1. చక్కగా ధరింపఁబడినది; 2. చక్కగా ధరింపఁబడినది

సంభృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. చక్కగా ధరించుట; 2. చక్కగా ధరించుట.

సంభేదము. సం. వి. అ. పుం. 1. నదీసంగమము; 2. బాసించుట; 3. కూడిక.

సంభోగము. సం. వి. అ. పుం. 1. సుంచిసుఖము, 2. మరతము.

సంభోగించే. సం. అ. క్రి. కలయు, రమించు.

సంభ్రమము. సం. వి. అ. పుం. 1. వేగిరపాటు; 2. భయము, 3. ఆదరము.

సంభ్రమించే. సం. అ. క్రి. వేగిరపడు, తొందరపడు.

సమ్మృష్టము. సం విశే. (అ. అ. అ.) వస్త్రాదులచేత శోధింపఁబడినది.

సంయతము. సం. విశే. (అ. అ. అ.) కట్టఁబడినది.

సంయత్తు. సం. వి. ద్. పుం, స్త్రీ. యుద్ధము, పోరు.

సంయమనము. సం. వి. అ. న. 1. బంధనము; 2. వ్రతము.

సంయమని. సం. వి. ఈ. స్త్రీ. యమునిపట్టణము.

సంయమము. సం. వి. అ పుం. 1. హింసాదులవలన విరమించుట; 2. వ్రతాదులకంగమై తొలిదినముచేయఁదగిన యాచారము.

సంయమి. సం. వి. న్. పుం. ముని. విశే. సంయమముగలవాఁడు.

సంయామము. సం. వి. అ. పుం. సంయమముయొక్కరూపాం

సంయావము. సం. వి. అ. పుం. భక్ష్యవిశేషము, పారిజిత్తులు.

సంయుక్తము. సం. విశే. (అ. అ. అ.) కూడుకొన్నది.

సంయుగము. సం. వి. అ. పుం. యుద్ధము, పోరు.

సంయోగము. సం. వి. అ పుం. కూడిక.

సంయోజితము. సం. విశే. (అ. అ. అ.) మఱియొకదానితో కూర్పఁబడినది.

సంరంభము. సం. వి. అ. పుం. వేగిరపాటు, ఆటోపము.

సంరంభి. సం. విశే (న్. ఈ. న్) సంరంభముగలవాఁడు.

సంరంభించే. సం. అ. క్రి. వేగిరపడు, ఆటోపించు.

సంరబ్ధము. సం. విశే (అ అ అ.) సంరంభమునొందినది.

సంరావము. సం. వి. అ. పుం. మ్రోఁత, ధ్వని.

సంరూఢము. సం. విశే. (అ అ. అ.) పెరిఁగినది.

సంలాపము. సం. వి. అ పుం. స్త్రీతోడి పరస్పరసంభాషణము.

సంవత్సరము. సం. వి. అ పుం. ఏఁడాది. (ఇవి యఱువది.— ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోదూత, ప్రజోత్పత్తి, అంగీరస, శ్రీముఖ, భావ, యువ, ధాతు, ఈశ్వర, బహుధాన్య, ప్రమాది, విక్రమ, విషు, చిత్రభాను, స్వభాను, తారణ, పార్థివ, వ్యయ, సర్వజిత్తు, సర్వధారి, విరోధి, వికృతి, ఖర, నందన, విజయ, జయ, మన్మథ, దుర్ముఖ, హేవిళంబి, విళంబి, వికారి, శార్వరి, ప్లవ, శుభకృత్తు, శోభకృత్తు, క్రోధి, విశ్వావసు, పరాభవ, ప్లవంగ, కీలక, సౌమ్య, సాధారణ, విరోధికృత్తు, పరీధావి, ప్రమాదీచ, ఆనంద, రాక్షస, నళ, పింగళ, కాళయుక్తి, సిద్ధార్థి, రౌద్రి, దుర్మతి, దుందుభి, రుధిరోద్గారి, రక్తాక్షి, క్రోధన, అక్షయ.)

సంవననము. సం. వి. అ. న. (కూ.) వశక్రియ. (రూ. సంవదనము)

సంవరము. సం. వి అ. న. శంబరముయొక్కరూపాంతరము.

సంవర్తకము. సం. వి. అ. న. బలరామునినాఁగలి.

సంవర్తము. సం. వి అ. పుం. 1. ప్రళయము; 2. మేఘవిశేషము; 3 తాంత్రికీ. డు. ఒకానొకముని.

సంవర్తిక. సం. వి. అ. స్త్రీ. క్రొత్తతామరపూతీఁగ.

సంవసథము. సం. వి. అ. పుం. ఊరు, గ్రామము.

సంవాదము. సం. వి. అ. పుం. సమాచారము.

సంవాహకుఁడు. సం. వి. అ. పుం. ఒడ్లుపిసుకువాఁడు.

సంవాహనము. సం. వి. అ. న. 1. ఒడ్లుపిసుకుట; 2. తేఁకగా మోసికొనిపోవుట.

సంవిత్తి. సం. వి. ఈ. స్త్రీ. 1. తెలివి, 2. సమాచారము.

సంవిత్తు. సం. వి. ద్. స్త్రీ. 1. జ్ఞానము; 2. సంకేతము; 3. ప్రతిజ్ఞ, 4. అంగీకారము; 5. ఆచారము; 6. యుద్ధము; 7. సంభాషణము; 8. నామధేయము; 9. సంతోషపెట్టుట.

సంవీతము. సం. వి. అ. న. పోరమునవలెవేసికొన్న అందెము. విశే. చుట్టుకొనఁబడినది.

సంవృతము. సం. విశే. (అ. అ. అ.) చుట్టుకొనఁబడినది, ఆవృతము.

సంవేగము. సం. వి. అ. పుం. వేగిరపాటు, సంభ్రమము.

సంవేదము. సం. వి. అ. పుం. 1. సుఖదుఃఖాదులను తెలిసి కొనుట; 2. వాదిప్రతివాదుల పరస్పరప్రాగల్భ్యము.

సంవేశము. సం. వి. అ. పుం. 1. పీఠము; 2. నిద్ర; 3. సురత పాటు.

సంవేశిని. సం. వి. ఈ. స్త్రీ. (సా.) ముగసాల.

సంవ్యానము. సం. వి. అ. న. 1. ఉత్తరీయము; 2. వస్త్రము.

సంశప్తకుఁడు. సం. వి. అ. పుం. తిరుగనని ఒట్టుపెట్టుకొని యుద్ధము చేయువాఁడు.

సంశయము. సం. వి. అ. పుం. సందేహము.

సంశయాళువు. సం. విణ. (ఉ.) సంశయించు స్వభావముగల వాఁడు.

సంశయించు. సం. అ. క్రి. సందేహించు.

సంశయిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) సంశయించువాఁడు.

సంశ్రయము. సం. వి. అ. పుం. ఆశ్రయము, అండ.

సంశ్రయించు. సం. స. క్రి. ఆశ్రయించు, అండగొను.

సంశ్రవము. సం. వి. అ. పుం. అంగీకారము.

సంశ్రితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆశ్రయింపఁబడినది.

సంశ్రుతము. సం. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది.

సంశ్లిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) కౌఁగిలింపఁబడినది, సంశ్లేషింపఁబడినది.

సంశ్లేషము. సం. వి. అ. పుం. కౌఁగిలింత, ఆలింగనము.

సంశ్లేషించు. సం. స. క్రి. కౌఁగిలించు.

సంసక్తము. సం. విణ. (అ. ఆ. అ.) కదిసినది, చేరినది.

సంసక్తి. సం. వి. ఇ. స్త్రీ. కదియుట, చేరిక.

సంసత్తు. సం. వి. ద. స్త్రీ. కొలువుకూటము, సభ.

సంసరణము. సం. వి. అ. న. 1. సంసారము; 2. దారి, 3. పట్టణమునుండి వెడలుట; 4. గమనము; 5. ఇబ్బందులేక దండునడచుట, 6. యుద్ధప్రారంభము.

సంసరించు. సం. అ. క్రి. పుట్టు. అను. 3, అ.

సంసర్గము. సం. వి. అ. పుం. 1. సంబంధము, 2. చేరిక.

సంసారము. సం. వి. అ. పుం. 1. ఆలుబిడ్డలతోడి యునికి, 2. పుట్టుక.

సంసారి. సం. వి. న. పుం. సంసారముగల గృహస్థు.

సంసిద్ధి. సం. వి. ఇ. స్త్రీ. 1. స్వభావము, 2. చక్కనిసిద్ధి, 3. మత్తురాలు.

సంసృతి. సం. వి. ఇ. స్త్రీ. సంసారము.

సంసృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సంసర్గముపొందినది, 2. వస్త్రములోనగువానిచేత శోధింపఁబడినది.

సంసృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. తిలతండులములు కలసినవిధమున నైన అర్థాలంకారములయొక్క పరస్పరసంబంధము; 2. సంసర్గము.

సంస్కరించు. సం. స. క్రి. 1. చక్కఁజేయు, 2. శుద్ధము చేయు; 3. (శవమును) దహనముచేయు.

సంస్కారము. సం. వి. అ. పుం. 1. చక్కఁజేయుట; 2. (శవమును) దహనముచేయుట 3. అనుభూతార్థస్మృతి; 4. సంకల్పము; 5. పాకము.

సంస్కృతము. సం. వి. అ. న. దేవభాష. విణ. 1. చక్కఁగాఁ జేయఁబడినది; 2. చక్కఁజేయఁబడినది; 3. అలంకరింపఁబడినది; 4. వ్యాకరణశిక్షితమైనది, 5. పక్వముచేయఁబడినది, 6. శ్రేష్ఠమైనది.

సంస్క్రియ. సం. వి. అ. స్త్రీ. 1. చక్కఁజేయుట, 2. (శవమును) దహనముచేయుట.

సంస్తరము. సం. వి. అ. పుం. 1. చిగుళ్లలోనగువానిచేత నేర్పఱుపఁబడినపడక, 2. యజ్ఞము.

సంస్తవము. సం. వి. అ. పుం. 1. పరిచయము, 2. చక్కనిస్తుతి

సంస్తావము. సం. వి. అ. పుం. యజ్ఞములయందు బ్రాహ్మణులు వేదములు చెప్పెడుచోటు. యజ్ఞములయందు బ్రాహ్మణులు వేదములను చెప్పుట (ఒకకొందఱు.)

సంస్త్యాయము సం. వి. అ. పుం. 1. ఇల్లు 2. సన్నివేశము. 3. విరివి, 4. సమూహము.

సంస్థ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉనికి, 2. మేర, 3. నాశము, 4. సామ్యము.

సంస్థాత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) చక్కఁగానిలుచుండువాఁడు.

సంస్థానము. సం. వి. అ. న. 1. సన్నివేశము, 2. చతుష్పథము; 3. మృత్యువు; 4. ఆకృతి.

సంస్థితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చచ్చినది, 2. చక్కఁగా ఉండినది.

సంస్థితి. సం. వి. ఇ. స్త్రీ. 1. చావు, 2. చక్కనియునికి.

సంస్పర్శ సం. వి. ఆ. స్త్రీ. కొరిందకి. అ. పుం. ము. చక్కని స్పర్శము.

సంస్ఫోటము. సం. వి. అ. పుం. యుద్ధము, పోరు.

సంహతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చక్కఁగాఁ జేరినది, 2. దృఢసంయోగముగలది

సంహతలము. సం. వి. అ. పుం. మ్రొక్కుటకు త్రిప్పుడాఁచి, కూర్చిన చేదోయి.

సంహతి. సం. వి. ఇ. స్త్రీ. సమూహము

సంహననము. సం. వి. అ. న. శరీరము, మేను.

సంహరణము సం. వి. అ. న. సంహరించుట, చంపుట.

సంహరించు. సం. స. క్రి. సంహరణముచేయు, చంపు.

సంహర్త. సం. విణ. (ఋ. ఈ. ఋ.) సంహరించువాఁడు.

సంహారకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)——పై.——

సంహారము. సం. వి. అ. పుం. 1. సంహరణము; 2. నరకభేదము.

సంహిత. సం. వి. ఆ. స్త్రీ. 1. వర్ణసంయోగము; 2. వేదమునందు కొంతభాగము; 3. శాస్త్రము. విణ. సంధింపఁబడినది.

సంహూతి. సం. వి. ఇ. స్త్రీ. అనేకులుచేరి పిలిచిన పిలుపు.

సంహృతము. సం. విణ. (అ. ఆ. అ.) సంహరింపఁబడినది.

సంహృతి. సం. వి. ఇ. స్త్రీ. సంహరణము, సంహారము.

సకలము. సం. విణ. (అ. అ. అ.) 1. సర్వము; 2. కళతోఁ గూడినది.

సకలాతు. దే. వి. మేలైన కంబళివస్త్రము. "సీ. [illegible] పైఁబాదిఁ [illegible]." దశ. ౪, ఆ. (చూ. సకలాతు.)

సకి. వై. వి. 1. చెలికత్తె; (చూ. చెలికత్తెం.) 2. అందుడి*. (చూ. కోడం త్రికము.)

సకిన. వై. వి. 1. శృత్రియపక్షి*, "చ. [illegible]." వసు. ౬, ఆ.-2. కోయకోయపుపక్షి*, "ఎ, గీ. [illegible]." పాం. ౬, ఆ.-3. కోమలిర్ల, వి. క్రు. ౭, ఆ.-4. బొమ్మ*. "తే. [illegible]." భాను. ౪, ఆ.

సకినంపుఁబులుఁగు. శబ్ద వి. (సకినము + పులుఁగు) సకినము చెప్పెడు పక్షివిశేషము. (చూ) పైఁడికంటి.

సకినము. వై. వి 1 శుభసూచకనిమిత్తము; 2 శుభాశుభసూచక వాక్యము*.

సకినలమంచేము. దవ్య. వి. కోమకోమముని మ్రోఁగెడుమంచేము, రవముంతము. (చూ సకిన రెండవయర్థము)

సకియ. వై వి. 1 చెలికత్తె, "క. [illegible]." వసు 3, ఆ.-2. అందుడి* "క. [illegible]." అచ్చ యు, కాం.

సకలించే. దవ్య. అ క్రి. కుత్తుకయూయు, కేఁకించు.

సకిలింత. దే. వి. గుఱ్ఱపుకూఁత, హేష.

సకుఁడు. వై. వి. చెలికాఁడు, స్నేహితుఁడు.

సకృత్ప్రజము. సం వి. అ. పుం. కాకి, వాయసము.

సక్తము. సం. విణ. (అ. అ. అ.) ఒకటఁతగిలినది. (మనసు.)

సక్తుఫల. సం. వి. అ. స్త్రీ. జమ్మి.

సక్తువు. సం. వి. ఉ. పుం. పేలపిండి.

సక్థి. సం. వి. ఇ. న. తొడ, ఊరువు.

సఖి. సం. వి. ఈ. స్త్రీ. చెలికత్తె. ఇ. పుం. 1. స్నేహితుఁడు; 2. సహాయుఁడు.

సఖుఁడు. సం. వి. అ. పుం. 1. స్నేహితుఁడు; 2. సహాయుఁడు,

సఖ్యము. సం. వి. అ. న. స్నేహము, చెలిమి.

సగంధుఁడు. సం వి. అ. పుం స్నేహితుఁడు. విణ. గంధముతోఁ గూడినవాఁడు.

సగటు. వై. వి. వేదరంగమునందు కొటము.

సగటుసుమారు. గ్రా. అవ్య. సరాసరి, రమారమి.

సగరు. దే. వి. గుఱ్ఱపుకళ్లెముమీఁద కెంపులు చిగుళ్లును, వర్ణ్పులు ఆకులును, రతులు పూవులునుగా సంతరించి యొప్పఁజేసిన బంగారు తీఁగపోఁడిమి. (చూ ఉల్లారు.) "సీ. [illegible]." చంద్రా. ౨, ఆ.

సగము. వై. వి. అర్ధము. (దీనికి వ్యుత్పత్తియందు పాల్గొనునుగుణ వికల్పముగ సంస్కృతవర్ణలోపము. "[illegible]." భార. ఉద్యో. ౧, ఆ.)

సగర్భ్యుఁడు. సం. వి. అ. పుం. ఒకతల్లికడుపునఁబుట్టిన తోఁబుట్టువు.

సగిన. వై. వి. సకినయొక్క రూపాంతరము. (చూ.) వి. క్రు. ౮, ఆ.

సగిలించే. దే. అ. క్రి. సకిలించుయొక్క రూపాంతరము.

సగిలింత. దే. వి. సకిలింతయొక్క రూపాంతరము.

సగుటు. దే వి. సరాసరి. (వానికి సగుటుమోఁకాలిబంటి.)

సగోత్రుఁడు. సం. వి. అ. పుం. జ్ఞాతి, దాయ.

సగ్గారి. వై. వి. సక్క. "అనగ్గారియు. [illegible]." వి, పు ౪, ఆ.

సగ్గిసముగ్గిసలు. దే. వి. బ. ఉద్దుగుడుపు. "ఉ. [illegible]." కవి. ౪, ఆ.

సగ్గు. దే. అ. క్రి. 1. అడఁగు, 2. తగు.

సగ్గుబియ్యము. దే. వి. ఒకవిధమైన కృత్రిమధాన్యము.

సగ్గడ. దే. వి. చెంబు. "ద్వి [illegible]." నవ.

సగ్ధి. సం. వి. ఇ. స్త్రీ. బంతిభుక్తి. (చూ.) సజగ్ధి.

సచివుఁడు. సం. వి. అ. పుం. 1. మంత్రి; 2. స్నేహితుఁడు; 3. సహాయుఁడు. (శృంగారనాయకునకు సచివులు నలుగురు.- పీఠమర్దుఁడు, విటుఁడు, చేటుఁడు, విదూషకుఁడు.)

సచ్చేము. దే. వి. చిల్లరరొక్కముదువ్వు. (చూ. వైజాతితొండ.)

సచ్చే. దే. అ. క్రి. చచ్చేయొక్కరూపాంతరము. (చూ. సంచు.)

సచ్ఛూద్రుఁడు. సం. వి. అ. పుం. తగిన మంచియాచారము గల శూద్రుఁడు.

సజగ్ధి. సం. వి. ఇ. స్త్రీ. పదిమందికలిసి యొకటిగా భుజించుట, బంతిభుక్తి.

సజావు. హిం. విణ. స్పష్టమైన, క్రమమైన.

సజ్జ. సం. వి. అ. స్త్రీ. 1. కవచము; 2. అలంకరణము.

సజ్జక. సం. వి. అ. స్త్రీ. పడకిల్లు, వాసగృహము.

సజ్జన. సం. వి. అ. స్త్రీ. అయితమునేయుటకై యేనుఁగు మెడను గట్టెడు నిచ్చెన్ను. అ. న. ము. 1. చిత్తములవారు సందడి లేక తొలఁగించుట; కిచిరతక్షణముకొఱకు [illegible] వెలుగులో నగునది. (అనికొండము.) 2. రేవు.

సజ్జనుఁడు. సం. వి. అ. పుం. మంచి కులమునందుఁబుట్టిన వాఁడు.

సజ్జితము. సం. విణ. (అ. అ. అ.) 1. కవచము తొడిగినది; 2. అలంకరింపఁబడినది.

సజ్జుఁడు. సం. విశే. (అ. అ. అ.) 1. కవచము తొడిగినవాఁడు; 2. అలంకరింపఁబడినవాఁడు.

సజ్జె. యు. దే. వి. బుట్ట. (చూ. ఎఱుక. మూడవయర్థము.) వై. 1. సస్యవిశేషము, గంటె; "సజ్జఁగోయుచుమూలించుచు." రా. వి. ౨, ఆ. (లి. ధాన్యవిశేషము) 2 శిరోగృహము; "ఉప్పరిగల్ సజ్జలుదప్పగాలు చరికల్ మైఁజూడలేదిక్క." రామా. ౬, ఆ.—3. మాళిగగృహము*. "ఆ. పుట్టినపుడసజ్జ మట్టుకుచెంగవారి, జననియాదిగాఁగఁగలజనులు, తొలఁగియుండినన్నఁదొలఁకఁజూడగనిచ్చి, మహిఁబిదపమీరుచూచుఁడనుము." భో. ౬, ఆ.— విశే. ఆయితము. "క. ఈనెలఁగఁగన్న మున్నఘుఁ, డైనఁగురుఁ గొడుకుత్రుష్పటమ్ములపాదులుగా, రోసుగజలుసేయుగా, దానియమించుండవిరహా తొపముపేర్చిగా." భార. విరా. ౨, ఆ.

సజ్జెకము. దే. విశే. మనోజ్ఞము. "కొలఁకులసజ్జెసజ్జెకపుగొజ్జఁగ పూఁబొదరిండ్ల." వసు. ౨, ఆ.

సజ్జెకట్టు. దృ. విశే. ఆయితము. అం, భా.

సజ్జెనకోల. దృ. వి. (సజ్జె + కోల.) చిత్తము. "ఎ, గీ. వేయి సజ్జెనకోలలు విఱిచివైచె." హంస. 3, ఆ. (సంధిని వర్ణాధిక్యము)

సజ్జెరసము. వై. వి. పాదరద్రవ్యవిశేషము.

సజ్జాకారము. వై. వి. సర్జకవృక్షమునకెత్తెడియుప్పు.

సజ్జారము. వై. వి. పసుఁగుసకటుచోటు.

సటా. ఉభ. వై. వి. కపటము, మోసము*. "సటలిటమానురోరి." పా. 3, ఆ.—సం. ఆ. స్త్రీ. 1 సన్యాసులజడ; 2. జూలు. (చూ. జాలు మొదటియర్థము)

సడ. దే. వి. దట్టముగు వాలుతరుక, తపి

సడపు. దే. స. క్రి. అపహరించు. "ఎ, గీ. సామాజికులతమ సొమ్ములెల్ల, నొనఁగులుగనైవసడపుచునొప్పమీతె, రుక్మిణిసుతుఁడు మాయానిరాధిమెలఁసి." ప్ర, భా. ౪, ఆ.

సడలు. వై అ క్రి. 1. ఊడు; 2. జాఱు, 3. వదలు. వి. 1. ఊడుట; 2. జాఱుట; 3. వదలుట. (ఇది సడిలు అని ఇకారమధ్యముగా వ్రాఁతపుస్తకములయందు కొన్నిచోట్ల కానంబడుచున్నది.)

సడలుచే. వై. ప్రే. సడలఁజేయు. (చూ. సడల్చు.)

సడలువడు. వై. అ. క్రి. (సడలు + పడు.) సడలు. "సడలు పడినిఁడింది." అచ్చ, బాల, కాం. (ప్రే. సడలువఱచు. "ఎ, గీ. అనేకపదక, పదసంచారభేదంబు సడలువఱిచి, భారతిదేవినిదాన్చఁబాడుకొనియె" కా. ౧, ఆ.)

సడవ. దే. వి. త్రోవ, మార్గము. అం, భా.

సడి. దే. వి. 1. అపకీర్తి; (చూ. అడికోలు) 2. నింద; "క. వారలకోరిపుపరుఁడను, కారుల వాక్యములుచెప్పనసిఁబొందెనుసీ, కొరవమతిలోకమునదు, పూర్వరుషుచే నిందఁబొందు ప్రకృతి యుండలోరిగా." జై. ౬, ఆ. (సడిసన్న అనఁగా సడి చనినయని భావకప్రయోగములవలన నేర్పడుచున్నది. దానంజేసి యిది వేఱుపదముగా ఎత్తఁబడలేదు. "సడిసన్నవాఁడు." భార. విరా. 3, ఆ. "సడిసన్నయడైల." విరా ౪, ఆ. "సడిసన్నయోధ్ధయోళుల." కాం. ౨, ఆ)—3. జోడు.

సడించే. దే. స. క్రి దండే.

సడింపులు. దే. వి. బ. ఎసటిపోఁకలుగాదంచినవియన్నము "సడింపుఁబ్రాలు." ఆము. ౬, ఆ. (వృత్తియందేకపదనాంతము. (చూ.) అటుకులు.)

సడికియ. దే వి. సడికళ మొదటిరూపము. అం, భా.

సడికుడక. దే. వి. భక్ష్యవిశేషము. హంస. ౧, ఆ.

సడికె దే వి. ముక్కుమెడత్రాడు. (సడికియయొక్కరూపాంతరము.) ద్వి. భాగ. ౫, స్కం.

సడుగులు. దే. వి. బ. 1. వంకరమాటలు, 2. కటిప్రదేశము నందలి కీళ్లు.

సడ్డ. వై. వి. 1. అక్కఱ; 2. లక్ష్యము*. (చూ. ఎడ్డము.)

సడ్డకుఁడు. వై. వి. తోడియల్లుఁడు.

సడ్డసేయు. వై. స. క్రి (సడ్డ + చేయు.) లక్ష్యపెట్టు. "తే. సడ్డసేయకుమమ్ముముజ్జగములవారి." హంస. 2, ఆ.

సణుగు. దే. వి. బాధ. "తే దనుజకులవైరికొరివందనలుసట్ల, రక్కసులుమసవారువారలకు మనకుఁ; బొసఁగుసనవత్తుఁబెట్టినపూరిగాలు, నేలచిత్రరేఖామదినింతసణుగు." ఉ, హరి. ౫, ఆ.

సత. వై. స. ఏడు, సప్తకము. "సతగిల్పర్." వీలా. ౨, ఆ.

సతతము. సం. క్రి. విశే. అ. న. ఎల్లప్పుడు. విశే. ఎడతెగనిది.

సతనాల్కలజేజే. దృ. వి అగ్ని అచ్చ. బాల, కాం. (చూ. సప్తజిహ్వుఁడు.)

సతము. వై వి. శాశ్వతము*. "కలిమియులేమియుగా సతము గాళ్ళు." భార. అర. 2, ఆ.

సతాయించు. హిం. క్రి. హింసించు, బాధించు

సతి. సం. వి. ఈ. స్త్రీ. 1. పతివ్రత; 2. పార్వతి.

సతీనకము. సం. వి. అ. పుం. ధాన్యవిశేషము, లంకలు.

సతీర్థ్యుఁడు. సం. వి. అ. పుం. కూడచదువువాఁడు, సహపాఠి.

సత్కరించే. సం. స క్రి. సన్మానించు.

సత్కారము. సం. వి. అ పుం సన్మానము.

సత్కృతి. సం. వి. ఇ స్త్రీ.——వై.——

సత్కృతుఁడు. సం విశే. (అ. అ. అ.) సత్కరింపఁబడిన వాఁడు

సత్క్రియ. సం. వి. అ. స్త్రీ. సత్కారము

సత్తి. ఉభ. వై. వి. సత్తువ. అం, భా.—సం అ. స్త్రీ. 1. శక్తి; 2. మంచితనము.

సత్తముఁడు. సం. విశే. (అ. అ. అ.) 1. అందఱికంటె మంచి వాఁడు; 2 అందఱికంటె పూజ్యుఁడు; 3. శ్రేష్ఠుఁడు.

సత్తరువు. వై. వి. అన్నప్రధానగృహము, సత్రము. "క. దలివం దిరులుక సత్తరు,వులుమాతులు బావులుంబువులుంబొలుచెరువ్వలు నల్లిండ్లును మొదలుగ, నిగిలియమీనాఁడి సమునించెంబడమిగా." య. ౧, ఆ.

సత్తా. వై. స. ఏడు. "క. అత్తవం చిత్తగ దుగ, సత్తాదచ్చోకపంత చెవం చీరె, దత్తిగయద్దుగ బత్రలు, చిత్తంబునఁదలఁచినట్లు చెరిఁదమ్ముగా." ఉ, హరి. 3, ఆ. (బత్రకదనుండు పద్యము నిట్లు దిద్దుకొని యక్కడ బందలికరణములోపల వ్రాసియుండు దానిఁ బరిహరింపవలయును.)

సత్తి. వై. వి. 1. ఆయుధవిశేషము; "శే. మున్ను నెత్తమ్ము చూలిచేఁ గొన్నయట్టి, సత్తియను తూపునిగిడింప." అర్జు. యు. కాం. 2. శాలి; 3. బలిమి, "ఎ, గీ. హత్తి మిత్తితండంబు నహత్తి వెదఁద, కత్తిఁ గుత్తికలుదిఱాఁగఁ గత్తిరించి, సత్తిమిత్తిల్లఁ బలిచేసి సత్తిఁ గొల్చెఁ, దనవిపతియిచ్చ మేలుమేలనుచు మెచ్చ." చంద్రా. ౨, ఆ. (ఇది వెనుకటి రెండర్థములకు నుదాహరణము.)— 4. పార్వతి; "ఆ. మత్తగిల్లు నత్తుగిత్తతత్తజనెక్కి, మిత్తిమొత్తి సత్తి పత్తిబత్తిఁ, బత్తిరిచిన ముత్తిబత్తులు రెండును, నొత్తిగుత్తగట్టు మందు లేఁడె" హీలా. ౧, ఆ.—5. పడిమ్ము నిశొదుము "ఆ. అప్పుడ దనుచెయువ్వలరించినత్తియ, బ్బయు." అర్జు. ౫, కాం. (ఇక్కడ శక్తియని యుండవచ్చును గాని కవి దనభంగిఁ జూడ వైకృతముగానే యుంచుమని తోఁచెడి.)

సత్తితాలుపు. రూ. వి. కుమారస్వామి, శక్తిధరుఁడు.

సత్తు. ఊధ దే. వి. సీసము. వై 1. సత్త్వము, (చూ. సత్తి వాలు గవయర్థము.)—2. సత్యము. "ఉ. ఒత్తుగమూఁకమూకఁ గదుముఁగు టశ్శిరముల్ మృతకళ్కరాదులున్, కుత్తలంటి కేకినుఁ గ్రొఁవ్వ పహారతిసంత్రిలంబుల్, మత్తిలిదేహముల్ మలంచిమాటికిలోంకు నృపాలకోటికిన్, సత్తుదలంపనెక్కడిదిసంయమి నీటుకుఁ గ్రుంగ డిచే." హరిశ్చ. ౧, ఆ.—సం. త్. స. సత్త్రము. విశే. 1. ఉన్నది; 2 చదునది; 3. యోగ్యము. 4. శ్రేష్ఠము. 5 సత్యము; 6 పూజ్యము.

సత్తువ. వై. వి. దేహముందలిబలము, శక్తి.

సత్తెనంగ. దే. వి. సన్నబిశేషము. "ద్వి. సత్తెనంగ దెదంగ సత్తయ్య" విష్ణు. పూ. 3, ఆ.

సత్పథము. సం. వి. అ. పుం. 1. మంచిత్రోవ, 2. సదాచారము.

సత్యంకారము. సం. వి. అ. పుం. క్రయవిక్రయములకటి మాట.

సత్యము. సం. వి. అ. న. 1. నిజము, 2. ఒట్టు; 3. కృతయుగము. పుం. ఒక లోకము. (చూ. లోకము.) విశే. నిజమయినది.

సత్యవతి. సం. వి. ఈ. స్త్రీ. 1. వ్యాసునితల్లి; 2. నారదుని పెండ్లాము; 3. సోమవల్లిచెట్టు, విశే. సత్యముగలది.

సత్యాకృతి. సం. వి. ఇ స్త్రీ. (చూ.) సత్యంకారము.

సత్యానృతము. సం. వి. అ. న. వర్తకము, వాణిజ్యము.

సత్యాపనము. సం. వి. అ. న. (చూ.) సత్యంకారము.

సత్త్రము. సం. వి. అ. న. 1. అన్నప్రదానగృహము; 2. యజ్ఞవిశేషము; 3. ఎడతెగనియీవి; 4. అడవి; 5. కపటము. విశే. మంచివారిని కాపాడునది.

సత్త్రి. సం. వి. న్ పుం. ఎడతెగక దానముచేయువాఁడు.

సత్త్వము. సం. వి. అ న. 1. సత్తు; 2 దేహబలము; 3. ఒక గుణము; (చూ. గుణము.) 4. స్వభావము; 5. మనస్సు; 6 ద్రవ్యము; 7. ప్రాణము; 8. పృథివ్యాదిద్రవ్యము; (చూ. ద్రవ్యము.) 9. పిశాచాది. పుం, న. జంతువు.

సత్వరము. సం. క్రి. విశే. అ. న. త్వరితము. విశే. వడిగలది.

సద. వై. వి. అడుగుదిఁగూడు*. అం, ధా.

సదనము. సం. వి. అ. న. 1. గృహము; 2. జలము.

సదమదమగు. దే. అ. క్రి. (సదమదము+అగు.) నలఁగు. "క. ఇదిరేయిఁ దివ్యగంధములు మెచ్చుచున్, మదిపెంపుఁగడచాలఁబొదలుమురువుల్, సదమదమగుచుండిరియా, మృదితయరాతేఁడుఁగూర్చి మంచు మొత్తంగన్." య ౫, ఆ.

సదమదము. దే. విశే. నలఁగినది. "వ. మదనకదనంబున సదమదంబులగుసంగంబులు." వసు ౪, ఆ.

సదమదముసేయు. రూ. స. క్రి. (సదమదము+చేయు.) 1. నలఁచు, 2 చంపు. (ఇట్లు సదమదమొనరించు.)

సదము. సం. వి. స్ స్త్రీ. సదస్సుయొక్క రూపాంతరము.

సదరహీ. హిం. విశే. పైనచెప్పిన, అ. (రూ. సదరు.)

సదరుబోయలు. దే. వి. బోయలలో నొకజాతి

సదసద. దే. విశే. సదమదము. (చూ. ౘక్కనము. వి. మొదటి యర్థము.)

సదస్సు. సం. వి. స్ స్త్రీ. 1. సభ; 2. రాజసభ. (రూ. సదము)

సదస్యుఁడు సం వి అ. పుం 1. యజ్ఞాధివరిష్ఠాధికారి. 2. సభికుఁడు.

సదా. సం. అవ్య. ఎల్లప్పుడు. "సదాశివ"

సదాగతి. సం. వి. ఇ. పుం. 1. వాయువు; 2. మోక్షము; 3. సూర్యుఁడు, 4. సర్వేశ్వరుఁడు.

సదాటు. దే విశే. దృఢము. "సీ. గాటంపుబిఁగిసదాటైనకీలుల వెలకుట్టిపిగిసిగల్ వారుతురిమిలి." శకాం. ౧, ఆ.

సదాతనుఁడు. సం వి అ. పుం. విష్ణువు. విశే. శాశ్వతుఁడు.

సదానీర. సం. వి. అ. స్త్రీ. (చూ.) కరతోయ.

సదాప. వై. వి. ఒకనాకుచెట్టు.

సదాముస్తె. వై. వి. ఒకనాకుచెట్టు. హంస. ౪, ఆ.

సదావృత్తి. సం. వి. ఇ. స్త్రీ. బైరాగులలోనగువారికిచ్చెడు తంటపాయ్రగి.

సదాశివుఁడు. సం వి. అ. పుం. శివుఁడు, ముక్కంటి.

సదృక్షము. సం. విశే. (అ ఆ. అ) సరి, సమానము.

సదృశము. సం. విశే. (అ ఈ. అ) 1. సమానము, 2. తగినది.

సదేశము. సం. వి. అ. న. సమీపము. విశే. సమీపమైనది.

సద్దు. వై. వి. చప్పుడు, మ్రోఁత, రవళి, ధ్వని.

సద్మము. సం. వి. న్. న. 1 గృహము; 2. జలము.

సద్యము. సం. వ్. అవ్య. అప్పుడు. "క. అద్యంతంబునువీయక, సద్యకథవినంగఁగనినవ రికిఁ బాయున్, సద్యంబ బ్రహ్మహత్య, సద్యము మొదలైనపాపవర్గంబెల్లన్." భార స్వ. ౧, ఆ.

సధర్మము. సం. విశే. (న్.) 1. సమానము; 2 ధర్మముతోఁగూడినది.

సధ్ర్యంచుఁడు. సం. విశే. (చ్. ఈ. చ్.) కూడఁబోవువాఁడు.

సనగ. వై. వి. 1 సస్యవిశేషము; "ద్వి. సనగలాంఛులంచిగసను పెబొబ్బరలు." విష్ణు. పూ. 3, ఆ. (సెనగలు మొదటిరూపము.) 2. ల. ధాన్యవిశేషము. (రూ. అదరు.)

సనత్కుమారుఁడు. సం. న. అ. పుం. బ్రహ్మపుత్త్రులలో నొక ఋషి.

సనాతనుఁడు. సం. వి. అ. పుం. 1. బ్రహ్మ, 2. విష్ణువు 3. శివుఁడు. విణ. శాశ్వతుఁడు.

సనాథము. సం. విణ. (అ. ఆ. అ.) నాథుఁ గలది.

సనాభి. సం. వి. ఇ. పుం. జ్ఞాతి. విణ. సమానుఁడు.

సని. ఉభ. వై. వి. శని. సం. ఇ. స్త్రీ. (చూ.) అర్పణ.

సనీడము. సం. వి. అ. న. సమీపము. విణ. 1. సమీపమైనది; 2. నీడముతోఁ గూడినది.

సను. దే. అ. క్రి. చనుయొక్క రూపాంతరము. (చూ. చలుపు.)

సనె. దే. వి. సన్నెయొక్క రూపాంతరము.

సనెకలు. దే. వి. సన్నెకల్లుయొక్క రూపాంతరము (అంతోక్తులో పనికి వికల్పముగ లోపించును. "సనెకల్ దాఁచిన చెంద్లిమానిక లు." శాకుం. ౫, అ.)

సన్న. వై. వి. హస్తాదులచేత తెలిపెడు సంజ్ఞ. (కనుసన్న మొ.) (సన్నకు సన్నయను శబ్దానుకారమగు జాదిజాడగా ననియర్థము. అర్థానుకూలముగా సన్నకును, అ, సన్నయను పదములకును భాగించుకొనవలెను)

సన్నకద్రువు సం. వి. ఉ. పుం. మోదుగ.

సన్నగాఁడు దే. వి. (సన్నము+కాఁడు) పేద. విణ. అల్పుఁడు. "ఎ, గీ సన్నగాండ్రకు బోరి నోలిన నగవారి, నెల్ల పెల్లమగట్టనెంచి, యెల్లనరుగొంటు కులువలనదారి రాకుంటుపురులకు నెందుఁ, దటుల నొక్కింత యుమంచిననముగలదె." అహ. బాల, కాం. (ఇది రెండర్థములకు నుదాహరణము.)

సన్నగాలి. దే. వి. (సన్నము గాలి.) మందమారుతము. "తే. పెలప్రొలెడు తేటియింతిచెలుగ, నంత్రితల సన్నగాలియొసన్నగాలి." రామా. ౬, అ.

సన్నగాలె. దే. వి. (సన్నము+కాలె.) వాద్యవిశేషము, తిరుచిన్నము.

సన్నగిల్లు. దే. అ. క్రి. సన్నమగు (చూ. సన్నగిలు.)

సన్నదు. హిం. వి. యోగ్యతాపత్త్రిక, అజ్ఞాపత్త్రిక.

సన్నన. దే. వి. సన్నఁదనము (ఒకానొకచో "సన్ననిగాలి" వై. 3, అ.) (చూ. అలకన)

సన్నపిల్లి. దే. వి. పాలపురుగు.

సన్నపువాఁడు. దే. విణ. (సన్నము+వాఁడు.) అల్పుఁడు. "సన్నంపువారితో జగడమేల" రా యు, కాం

సన్నమండెఁగలు. దే. వి. బ. (సన్నము+మండెఁగలు.) శాలిధాన్యవిశేషము. హంస ౪, అ.

సన్నము. ఉభ. దే. వి. సూక్ష్మత్వము "కాకా సన్నము మోము గోము మెయిబాగును బూని." అహ. అర, కాం.—విణ. సూక్ష్మము. (స్వస్తియం దంత్యసర్గము వికల్పముగ లోపించును సన్నగాలి మొ.)—సం. అ. న అల్పము. విణ. కృశించినది.

సన్నయము. సం. వి. పుం. 1. వెనుకనున్న దండు; 2 సమవాయము; 3. సమూహము.

సన్నయేలకి. దే. వి. (సన్నము+ఏలకి) చిట్టేలకి.

సన్నరాష్ట్రము. దే. వి. గాన్నకి.

సన్నవాలు. దే. అ. క్రి. (సన్నము+వాలు.) సన్నగిల్లు. "క. కృష్ణుండును బలరాముం గరుణాంబుధులు నరిక్షింప దీనాకృత్యం బడయుల్పడ కొనమొగ్గయుద్యుక్ర్తసంగంబులంగోర్కి సన్నవాలం బలుకుమంత" హరి. పూ. 3, అ.

సన్నసన. వై. విణ. (సన్న+సన్న.) సూక్ష్మము. (చూ. విట్టు రెండింటియర్థము.)

సన్నహనము. సం. వి. అ. న. 1. కవచము; 2. ప్రయత్నము.

సన్నిహితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రయత్నింపఁబడినది.

సన్నాయి. దే. వి. నాగసరము.

సన్నాసి. వై. వి. సన్యాసి.

సన్నాహము. సం. వి. అ. పుం. 1. కవచము; 2. ప్రయత్నము.

సన్నాహ్యము. సం. వి. అ. పుం. యుద్ధమునకుఁ దగిన యేనుఁగు.

సన్ని. దే. వి. సన్నెయొక్క రూపాంతరము.

సన్నికర్షణము. సం. వి. అ. న. సమీపించుట.

సన్నికర్షము. సం. వి. అ. పుం. సమీపము, చేరువ.

సన్నికృష్టము. సం. వి. అ. న. సమీపము, విణ. సమీపించినది.

సన్నద్ధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. కవచముదొడిగిన వాఁడు, 2. ప్రయత్నముచేసినవాఁడు.

సన్నిధానము. సం. వి. అ. న. 1. సమీపము; 2. ఆశ్రయము.

సన్నిధి. సం. వి. ఇ. పుం. సమీపము, చేరువ.

సన్నిపాతము. సం. వి. అ. పుం. 1. కొన్న, 2. కలయిక.

సన్నిభము. సం. విణ. (అ. ఆ. అ.) సమానము.

సన్నిపిష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. సమీపించినవాఁడు; 2. కూర్చున్నవాఁడు.

సన్నివేశము. సం. వి. అ. పుం. పట్టణమునకు వెలిచుట్టు వాటికలయందు, గృహోద్యానభాగము (అవకాశము.)

సన్నిహితము. సం. విణ. (అ. ఆ. అ.) సమీపించినది.

సన్నె. దే. వి. కుమ్మరివాని చక్రము యుండెడు రాయికంటకత్తి.

సన్నుతము. సం. విణ. (అ. ఆ. అ.) లెస్సగా స్తోత్రముచేయఁబడినది.

సన్నుతి. సం. వి. ఇ. స్త్రీ. లెస్సైనస్తోత్రము.

సన్నుతించు. సం. స. క్రి. లెస్సగా స్తోత్రము చేయు.

సన్నె. దే. వి. సన్నెకల్లు (చూ. చిలుపంతికముప్పు.)

సన్నెకల్లు. దే. వి. నూరెడురాయి, పట్టము.

సన్మాననము. సం. వి. అ. న. గౌరవించుట. "క. దానోపచారముల, జ్ఞానికగతిలేదు శూద్రునకు యతిదినకు, జ్ఞానకతుమునఁడతత్పాదా, ధీరతింగాని యున్నదెరుక్షణజాడక." భార. అను. 3, అ.

సన్మానము. సం. వి. అ. పుం. గౌరవము. (చూ. సన్మాననము.)

సన్మానించు. సం. స. క్రి. గౌరవించు, సన్మానించు.

సన్మానితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. గౌరవింపఁబడినది; 2. సమర్పింపఁబడినది.

సన్యసించు. సం. స. క్రి. కామ్యకర్మములను విడుచు.

సన్యస్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సన్యసింపఁబడినది; 2. సమర్పింపఁబడినది.

సన్యాసము. సం. వి. అ. పుం. 1. కామ్యకర్మములవిడుపు; 2. ౪వ ఆశ్రమము. (రూ. ఆశ్రమము.)

సన్యాసి. సం. వి. న్. పుం. సన్యాసాశ్రమముకలవాఁడు.

సపత్ని. సం. వి. ఈ. స్త్రీ. (రూ.) సవతి.

సపత్నుఁడు. సం. వి. అ. పుం. పగవాఁడు, శత్రువు.

సపర్య. సం. వి. ఆ. స్త్రీ. పూజ, పరిచర్య.

సపాటు. దే. విణ. మట్టము. "క. వడిఁదిరిగెడిడోలిగాఁ, బ్రిడిగాం కసపాటుగానుక్కృలియపుడా, పిడికిటిగొరకఁజేయఁగ, బిడికిటి బిట్టుకబిబిల్లబిఁబుకుఁబడియెఁ." పా. ౧, ఆ. (రూ. సపాటము. "వ. కుంభినాభిత్రదత్వద్వంగాంచి కాంచనశిరస్త్రంగస్త్రంగా టకంబులంగమఠవాండకటాహంబులుద్ఘాటించుతిసమేనిపాదుక నేలసపాటంబుగాఁ వంచిబింద్యాద్యచలంబుమహాసభాత్రసైద గోరియు." కాశి. ౨, ఆ.)

సపిండీకరణము. సం. వి. అ. న. చచ్చినవాని పండ్రెండవదినము నందుచేసెడు సంవత్సరాంతశ్రాద్ధము.

సపిండుఁడు. సం. వి. అ. పుం. ఏడుతరములలోపలిజ్ఞాతి.

సపీతి. సం. వి. ఇ. స్త్రీ. పదిమందిచేరి యొకటిగా త్రాగుట, సహపానము.

సప్తా. సం. వి. ఆ. స్త్రీ. ఏడుకంతులుగల వీణ, పరివాదిని.

సప్తకము. సం. వి. అ. న. ఏడు. విణ. ఏడవది.

సప్తకీ. సం. వి. ఈ. స్త్రీ. ఏడుపేటలుగల ఆఁడుదానిమొలనూలు.

సప్తజిహ్వుఁడు. సం. వి. అ. పుం. అగ్ని, సప్తజ్వాలలుకలవాఁడు. (సప్తజిహ్వలు —కాళి, కరాళి, విస్ఫులింగిని, ధూమ్రవర్ణ, విశ్వరుచి, లోహిత, మనోజవ)

సప్తతంతువు. సం. వి. ఉ. పుం. యజ్ఞము, జన్నము.

సప్తతి. సం. వి. ఇ. స్త్రీ. డెబ్బది.

సప్తపది. సం. వి. ఈ. స్త్రీ. సప్తపదములసమాహారము.

సప్తపర్ణము. సం. వి. అ. పుం. 1. ఏడాకులఅరఁటి*, 2. ఏడాకులపొన్న*.

సప్తమము. సం. విణ. (అ. ఆ. అ.) ఏడవది.

సప్తమి. సం. వి. ఈ. స్త్రీ. పక్షమునందు ఏడవతిథి. విణ. ఏడవది.

సప్తల. సం. వి. ఆ. స్త్రీ. 1. విరజాజి*; 2. గురిగింజ*; 3. [illegible]*, 4. నంబరేకు*.

సప్తహస్తుఁడు. సం. వి. అ. పుం. అగ్ని, ఏడుచేతులవేల్పు.

సప్తార్చి. సం. వి. స్. పుం. అగ్ని. విణ. క్రూరదృష్టిగలవాఁడు.

సప్తాశ్వుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

సప్తి. సం. వి. ఇ. పుం. గుఱ్ఱము, అశ్వము, హయము.

సప్పుఁజొక్కు. వై. వి. ఆశ్లేషానక్షత్రము.

సప్పము. వై. వి. పాము. "సప్పంబు[illegible]"

సఫలము. సం. విణ. (అ. ఆ. అ.) ఫలముతోఁగూడినది, సార్థకము.

సఫేదు. హిం. విణ. తెల్లని. వి. తెల్లవర్ణము.

సబబు. హిం. వి. కారణము.

సబము. వై. వి. శవము. "ఆ. అంటరానిదాని సంతర్పణఁ బలికిన, బంటుఁ జేడి సన్నుఁబరవభూప, రాయఁడుని సర్వకరము మృత దారకుఁ, జూచిసేయఁ వలయునాదమనము." సూర్య. 3, ఆ.

సబళము. దే. వి. ఆయుధవిశేషము, అర్గలము, ప్రాసము. "సబళములుదాల్చి..." సం. "ప్రాసేసబిధాన్ద్రాఁతింతుత్రసాము వ్రతౌవవాఁ." భార. సా. ౧, ఆ.

సబాము. వై. వి. స్వభావము. "తే. పాలుకడుఁబెట్టుదానిసబాము తెల్ప." భార. అను. ౨, ఆ.

సబిడీ. దే. వి. ఆయుధవిశేషము. "సబిడీలకుంతములఖడ్గములు దాఁకులను." అహ్ని. యు, కాం.

సబురు. హిం. వి. దూరప్రయాణము.

సబ్బండు. దే. విణ. అనేకభేదములుగలది, సర్వవర్ణము.

సబ్బు. దే. వి. మట్టినిపోఁగొట్టెడు ఒకవిధమైన క్షారము.

సబ్రహ్మచారి. సం. వి. న్. పుం. 1. వేదాధ్యయనమునందు సహపాఠి; 2. సహపాఠి.

సభ. సం. వి. ఆ. స్త్రీ. 1. కొలువుకూటము, 2. గృహము, 3. సమూహము; 4. జూదము.

సభర్తృక. సం. వి. ఆ. స్త్రీ. మగనాలు, పతివత్ని.

సభాజనము. సం. వి. అ. న. చుట్టములుతోడనగువారిని ఆలింగనాదులచేత సంతోషపెట్టుట. యాత్రాదులయందు బంధువులతో నగువారి యనుజ్ఞవడయుట. (అనిగొందఱు.)

సభాసదుఁడు. సం. వి. ద్. పుం. సభయందుండు ధర్మజ్ఞుఁడు.

సభాస్తారుఁడు. సం. వి. అ. పుం.——పై.——

సభికుఁడు. సం. వి. అ. పుం. 1. సభయందుండు ధర్మజ్ఞుఁడు; 2. జూదమాడించువాఁడు, 3. న్యాయవాది.

సభ్యము. సం. వి. అ. పుం. హోమరహితాగ్ని.

సభ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. సభయందుండువాఁడు; 2. మంచివాఁడు.

సమ. సం. వి. ఆ. స్త్రీ. సంవత్సరము. విణ. 1. సమానము; 2. సమస్తము; 3. సాధువు.

సమంగ. సం. వి. ఆ. స్త్రీ. 1. మంజిష్ఠ*; 2. ముడుఁగుదామర*.

సమంజసము. సం. వి. అ. న. న్యాయము. విణ. న్యాయముతోఁ గూడినది.

సమంతదుగ్ధ. సం. వి. ఆ. స్త్రీ. జెముడు*.

సమంతభద్రుఁడు. సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు.

సమకట్టు. క్రి. అ. క్రి. యత్నించు. "క. అసురామరవీరులు బలము, న్నమలనయోరాశి ద్రచ్చియమృతముఁబడయఁగా, సమకట్టి." భార. ఆది. ౨, ఆ.—స. క్రి. 1. సిద్ధపఱచు; "కడఁకతో సంతుష్టిగదుగంగసమకట్టిలలుపేక్షించుడు." భార. అర. ౨, ఆ.- 2. నేరించు; "సంభారనము దయముసమకట్టుము." భార. అర. 3, ఆ.—3. నిర్ణయించు; "పరోజనుదాత్తయజ్ఞగృహయోగ్యతకల్ సమకట్టఁబడు." భార. అర. ౭, ఆ.—4 చేయు. "ఆ. తండ్రి దీర్ఘవాలుదయతోడనిచ్చిన, వరము చిత్తగించివలయుతెఱఁగు,నముయ సముచితముగ సమకట్టుమయ్య." భార. విరా. ౧, ఆ.—వి. కవ

వము. "క. అల్లనకిచ్చెంబచ్చుల, వల్లకియును దమ్మికింపుఁబెత కపుజోడుముఁ, జల్లులసముకట్టులఁ, బల్లించినవారువమునుబంగరు గొడుగున్." య. ౪, ఆ.

సమకుట్టు. దే. అ. క్రి. సమకూరుయొక్క రూపాంతరము. "మేలుసమకుట్టుచుఁ." భాగ. ౪, స్కం. (చూ. చేకుట్టు.)

సమకూడు. దే. అ. క్రి. 1. లభించు, 2. సిద్ధించు.

సమకూరు. దే అ. క్రి. సమకూడుయొక్క రూపాంతరము.

సమకూరుచు. దే. ప్రే. క్రి. సమకూరఁజేయు. (చూ. సమకూర్చు.)

సమకొను. దే. అ. క్రి. 1. లభించు; "క. సమకొలమునసకీర్తిత, యము:ద్భవమ్ముక్తిఫలదమగు నొకటొకటే, సమకొనిసంకల్పితముం, త్రముల్గుసత్స్వచ్ఛసిద్ధిదములగుదలఁపన్." వా. ౪, ఆ.—2. సిద్ధించు. "ద్వి. అమరంగసిద్ధించునఖిలకార్యములు, సమకొనసంచితసర్వభోగములు." రా. బాల, కాం. (ప్రే. సమకొల్పు.) 1. లభింపఁజేయు; 2. సిద్ధింపఁజేయు; 3. సిద్ధపఱచు; "వ. మణిమయకురుజభ్రురుఁగండెలు మారమ్ములుమొదలగు మృగయాసాధనమ్ములు సమకొల్పుముదలయిచ్చియు." చంద్రా. ౨, ఆ.—4. వహించు. "సమకొల్పునృతిన్." రా. అ, కాం.

సమకోలు దే. వి. (సమకొనట.) 1. లభించుట; 2. సిద్ధించుట.

సమక్షము. సం. విశే. (అ. అ. అ.) సమనేంద్రియగోచరమైనది.

సమగ్రము. సం. విశే. (అ. అ. అ.) సమస్తము.

సమగ్రిమ. సం. వి. న్. పుం సమగ్రత. (చూ సమగ్రిమము.)

సమజము. సం. వి అ. న. అడవి. పుం. పశుసమూహము.

సమజ్ఞ. సం. వి. అ. స్త్రీ. యశము. (చూ. సమాజ్ఞ.)

సమజ్య. సం. వి. అ. స్త్రీ. 1. సభ, 2 కీర్తి.

సమత. సం. వి. అ. స్త్రీ. 1. కావ్యగుణములలో నొకటి; 2 సమత్వము.

సమదర్శి. సం విశే. (న్. ఈ. న్.) సర్వభూతములను సమముగా జూచువాఁడు.

సమదృష్టి. సం. ఇ. స్త్రీ. సర్వభూతములను సమముగఁజూచు చూపు.

సమధికము. సం. విశే. (అ. అ. అ.) మిక్కిలి యధికమైనది. (ఇది సమ్ అను ఉపసర్గముతో కూడినరూపము. ఇట్లు ఉపసర్గముతో కూడిన పదములుకొన్నిమాత్రము వ్రాయఁబడునుగాని అన్ని వ్రాయఁబడవు. వ్రాయఁబడనివి కొన్ని యీదిగువ వ్రాయఁబడుచున్నవి.—సమవాధము, సమాలోకించు, సమావృతము, సమాశ్రయము, సమాశ్రితము, సమాపాదనము, సమాపాదితము, సమాపాద్యము, సముచితము, సముత్థితము, సముత్పన్నము, సముత్సుకము, సముదితము, సముదయము, సముద్గీర్ణము, సముద్ధతము, సముద్ధరణము, సముద్ధృతము, సముద్భవించు, సముద్భూతము, సముద్యతము, సముదావృత్తము, సమున్నతము. ఇత్యాదులు.) (తక్కిన వాని నిట్లూహించుకొనవలయును)

సమధిగమము. సం. వి. పుం. పొందుట.

సమను. ఆం. వి. విచారణకై న్యాయాధికారులవలనఁ బిలువఁబడుట.

సమన్వితము. సం. విశే. (అ అ అ.) కూడుకొన్నది.

సమపదము. సం. వి. అ. న. విలుకాఁడు రెండుకాళ్లతో సమముగా నిలుచుట. (చూ. స్థానము.)

సమభిహారము. సం. వి అ పుం. 1. చెప్పినది తిప్పిచెప్పుట; 2. ఆధిక్యము.

సమయపడు. మి. అ. క్రి. సంకేతితమగు. "సమయపడినవచనంబు చేయవచ్చితిమి." భార. అర. ౧, ఆ.

సమయము. సం. వి. అ. పుం. 1. శపథము, 2. ఆచారము; 3. కాలము, 4. సిద్ధాంతము, 5. బుద్ధి, 6. సంకేతము; 7. ప్రతిజ్ఞ; 8. ఆజ్ఞ; 9. ఆన.

సమయు. వై. అ. క్రి. 1. చచ్చు; 2. నశించు. "సమయువారుకారవేశ్వరుసంపద." భార. ద్రో. ౧, ఆ.

సమరతి వై. వి. సమర్త. "క. ఆ, వ్వాత్స్యంబోఁడికిలావణ్యము, జవ్వాడితోలంగనంత సమరతపొడమెన్." కు. ౧,ఆ. (సమర్తకు మొదటిరూపము)

సమరతి. సం. వి. ఇ స్త్రీ. ఉపరతివ్యతిరిక్తమైనది.

సమరఘుఁడు. సం. వి. అ. పుం. ఒక విలుకానితో సరిగానిలిచి పోరెడి యోధుఁడు

సమరము. సం. వి. అ. పుం, న. యుద్ధము పోరు.

సమరసము. సం. వి. అ. పుం. 1. సమానరాగము; 2. అభేదము.

సమర్త. వై. వి. స్త్రీ ప్రథమఋతువు, సమరత.

సమర్తాడు. దే. అ క్రి. (సమర్త+ఆడు.) ఋతుమతియగు.

సమర్థనము. సం. వి. అ. న. పట్టినదితగినట్టు నెఱవేర్చుట.

సమర్థము. సం విశే. (అ. అ. అ.) 1. అన్వయయోగ్యమైన యర్థముగలది; 2. హితముయినది.

సమర్థించు. సం. స క్రి. పట్టినదితగినట్లునెఱవేర్చు.

సమర్థుఁడు. సం. విశే. గట్టివాఁడు, నేర్పరి.

సమర్ధకుఁడు. సం. విశే. (అ. అ. అ.) వరమునిచ్చువాఁడు.

సమర్యాదము. సం. వి. అ. న. సమీపము. విశే. 1. సమీపమైనది; 2. మర్యాదతోఁగూడినది.

సమవర్తి. సం. వి. న్ పుం. యముఁడు విశే. అంతట సమముగా వర్తించువాఁడు.

సమవాకారము. సం వి. అ. పుం. నాటకభేదము. (చూ. నాటకము.)

సమవాయము. సం వి. అ. పుం. 1. సమూహము; 2. కూడిన సంబంధము.

సమవేతము. సం. విశే. (అ అ అ) కూడినసంబంధముపొందినది.

సమష్టి. సం. వి. ఇ స్త్రీ సమస్తము, మొత్తము. విశే. కలిసియుండు.

సమష్ఠిల. సం. వి. అ స్త్రీ. 1. ఏఁటుబంగళి, 2. కురుకేళి.

సమసకము. వై. వి. (చూ.) సమాసకము.

సమసనము. సం. వి. అ. న. సంక్షేపము.

సమసీసము. దే. మి. మల్లబంధవిశేషము.

సమస్తము. సం. విశే. (అ. అ. అ.) సర్వము, అంతయు.

సమస్య. సం. వి. అ. స్త్రీ. (చూ.) సైవదము.

సమాంసమీన. సం. వి. అ. స్త్రీ. ఏఁటేఁటఁగనెడియావు.

సమాకర్షి. సం. విశే. (న్. ఈ. న్.) దూరము వ్యాపించుగంధము. (పరిమళము.)

సమాఖ్య. సం. వి. అ. స్త్రీ. 1. యశము; 2. బందుకట్టు.

సమాగతము. సం. విశ. (అ. అ. అ.) 1. లెస్సగా వచ్చినది; 2. పొందినది.

సమాగమము. సం. వి. అ. పుం. 1. చక్కనిరాక; 2. పొందిక.

సమాఘాతము. సం. వి. అ. పుం. 1. యుద్ధము; 2. వధము.

సమాచారము. సం. వి. అ. పుం. 1. చక్కగా నడపుట, 2. వృత్తాంతము.

సమాజము. సం. వి. అ. పుం. 1. పశువులకంటె నితరమైన మనుష్యాదిసమూహము; 2. సభ.

సమాధానపడు. ది. అ. క్రి. (సమాధానము + పడు.) సమ్మతిపడు. (ప్రే. సమాధానపఱుచు.)

సమాధానము. సం. వి. అ. న. 1. చక్కగా ఉంచుట; 2 అంగీకారము; 3. యూపస్తంభముయొక్క మధ్యభాగము.

సమాధి. సం. వి. ఇ. పుం. 1. మనోలయము; (ఇది యోగాష్టాంగములలో నొకటి.) (చూ. అంగము.) 2. ఒక యర్థాలంకారము, (చూ. అలంకారము.) 3. కావ్యగుణములలో నొకటి, (చూ. గుణము.) 4. సమర్థనము; 5. నియమము, 6. అర్థోత్కర్షహేతుజవాదరము.

సమానము. అర. నై. వి. సమ్మతి. "క. మనమునఁజింతనొందక సమానముగాఁ జనుతెంచిరేని; వనితలును." రా. కిష్కిం, కాం.— సం. అ. పుం. నాభియందలివాయువు. (చూ. వాయువు.) విశ. 1. తుల్యము; 2. ఒకటి; 3 సాధువు.

సమానోదర్యుఁడు. సం. వి. అ. పుం. ఒకతల్లికడుపునఁబుట్టిన తోఁబుట్టువు.

సమాపకము. సం. విశ. (అ. అ. అ.) 1. ముగించునది, 2. చంపునది.

సమాపనము. సం. వి. అ. న. 1. ముగించుట; 2 చంపుట.

సమాప్తము. సం. విశ. (అ. అ. అ.) 1. ముగిసినది; 2. వచ్చినది.

సమాప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. ముగియుట, 2. లాభము.

సమాప్తించు. సం. స. క్రి. 1. ముగించు, 2. చంపు.

సమాప్యము. సం. విశ. (అ. అ. అ.) 1. ముగియఁదగినది, 2. చావఁదగినది.

సమాలంభము. సం. వి. అ. పుం. చందనములోనగువానిపూఁత. పలుఁగుపెట్టుట. (అనిశాందము.)

సమావృత్తుఁడు. సం. వి. అ. పుం. వేదాధ్యయనానంతరము ఇంటికి గృహస్థుఁడగుటకు మునిగురువుచే ననుజ్ఞబొందినవాఁడు.

సమావేశము. సం. వి. అ. పుం. 1. ఒకచోటఁగూడియుండుట 2. ప్రవేశము.

సమావేశితము. సం. విశ. (అ. అ. అ.) 1. ఒకచోటఁగూడనుండినది; 2. ప్రవేశించినది.

సమాసంజనము. సం. వి. అ. న. కలుగుట.

సమాసంజితము. సం. విశ. (అ. అ. అ.) తగిలినది. "శ. ... వర్తి శాఖాసమాసంజిత నమంజసరత్నకంకణంబనుస్నసన్నం బాది." కా. ౫, అ.

సమాసకము. సం. వి. అ. పుం. శుక్లాంబరవరములసమాసము.

సమాసము. సం. వి. అ. పుం. 1. సమర్థములగు పదములయొక్క భావము; 2. సంక్షేపము.

సమాసార్థ. సం. వి. అ. స్త్రీ. (రూ.) సమస్య.

సమాహారము. సం. వి. అ. పుం. 1. చెదరినవి ఒకటిగా ప్రోగుచేయుట; 2. సంక్షేపము. (రూ. సమాహరణము.)

సమాహితుఁడు. సం. విశ. (అ. అ. అ.) 1. చక్కగా ఉంచఁబడినవాఁడు, 2. అంగీకరింపఁబడినవాఁడు; 3. సమాధియందున్నవాఁడు.

సమాహృతము. సం. విశ. (అ. అ. అ.) సంక్షేపింపఁబడినది.

సమాహృతి. సం. వి. ఇ. స్త్రీ. 1 సంక్షిప్తగ్రంథము, 2. సంక్షేపము.

సమాహ్వయము. సం. వి. అ. పుం. 1. నామధేయము, 2 ప్రాణిద్యూతము, 3. యుద్ధము.

సమితి. సం. వి. ఇ. స్త్రీ. 1. సమూహము, 2. యుద్ధము, 3. సంగమము.

సమిత్తు. సం. వి. త్. స్త్రీ. యుద్ధము, పోరు.

సమిధ. సం. వి. ధ్. స్త్రీ. 1. చిదుగు, 2. వంటచెఱకు.

సమీకము. సం. వి. అ. న. యుద్ధము, పోరు.

సమీకరణము. సం. వి. అ. న. ఒకటిగాఁజేయుట.

సమీకృతము. సం. విశ. (అ. అ. అ.) ఒకటిగాఁజేయఁబడినది.

సమీక్షణము. సం. వి. అ. న. 1. చక్కగా చూచుట; 2. వెదకుట.

సమీక్ష్యకారి. సం. విశ. (న్. అ. న్.) పనిచేయునపుడు చక్కగా యోచించి చేయువాఁడు.

సమీచీనము. సం. వి. అ. న. సత్యము. విశ. 1. సత్యమైనది, 2 పరిశుద్ధమైనది; 3. తగినది.

సమీపము. సం. వి. అ. న. చేరువ. విశ. చేరువైనది.

సమీపించు. సం. అ. క్రి. చేరువయగు.

సివ్వఁగి. దే. వి. ఒకానొకమృగము, తరక్షువు. "గాటపుతోడులుం జకురుఁగండెలుసివ్వఁగిబండ్లు." ఉ, రా. 2, ఆ.

సిసల్. హిం. విశే. నిర్ధారణమైన.

సిసువు. వై. వి. పసిబిడ్డ, శిశువు.

సిస్పృక్షు. సం. వి. అ. స్త్రీ. స్పృశింపనిచ్ఛ.

సిస్పృక్షువు. సం. విశే. (ఉ.) స్పృశింపనిచ్ఛగలవాఁడు.

సిస్పృప్స. సం. వి. అ. స్త్రీ. పొందనిచ్ఛ.

సిస్పృప్సువు. సం. విశే. (ఉ.) పొందనిచ్ఛగలవాఁడు.

సిస్తు. దే. విశే. 1. అందము, "సీ. కస్తూరికాదర్పసిస్తుగాదని పీటుగాదాపిటంటిమ గందములఁది." ఉ, రా. ౪, ఆ—2. వి. పన్ను

సిల్లు. దే. వి. బ. (పనుఁగును పొడిచెదు.) బరిగోల. "మ. హిమవత్పాదపనాంత కెలింతిమైసేపారికోపాఱిన, క్రమసేత్రాం చలమైత్రభూరిమదకే, లదైవగందద్విపేం, ద్రముడాయంజనిసిల్లు చూపులమధుధర్మాత్మునత్యుగ్రవి, క్రముఁగాంచేయవరిష్ఠుసేళ్ళదోడ రింగాఁ బూచుటూహింపఁగన్." సం. "వంచీవయూధాసవసేధ సేవ్యమ్." భా. అర. ౬, ఆ. (మొదటిపూవము పిడులు.)

సీ.

సీ. వై. వి. శ్రీ. "శ్రీరామునేవవాలు మోకంబుల్." పా. ౪, ఆ

సీకాయ. దే. వి. నూనెజిడ్డుకుపోఁగొట్టెడి యొకానొకకాయ.

సీకారి. వై. వి. పాటపాడువాఁడు, గాయకుఁడు*. (చూ. వాని.)

సీకు. అం. విశే. ఆరోగ్యములేని

సీత. సం. వి. అ. స్త్రీ. 1. శ్రీరామునిభార్య, 2. నాఁగటిచాలు, 3. గంగ.

సీతభేది. జే. వి. ఆముదిరేదనము.

సీతాకోకచిలుక. దే. వి. చిత్రవర్ణముగలిగి చేటలవలెనుండు పెద్దరెక్కలుగల యొకపురుగు.

సీతాఫలము. వై. వి. అ. న. ఒకానొకపండు.

సీతాభోగములు. సం. వి. అ. పుం. బ. శాలిధాన్యవిశేషము.

సీతు. వై. వి. 1. చలి, "సీతుకతలాంగకంబులుఁ బ్రతుస్నము లయ్యెను" భార. శాం 3, ఆ.—2. చలికాలము. (చూ. వాన రెండవయర్థము.)

సీతువు. వై. వి. సీతుయొక్క రూపాంతరము

సీత్కారము. సం. వి. అ. న. చలిరానగువానివలని బాధచేఁగలి గెడు ధ్వనివిశేషము.

సీత్యము. సం. విశే. (అ. ఆ. అ.) ఒకపారిదున్నినది. (సేల.)

సీదరము. యు. దే. వి. దారిద్ర్యము. వై. 1. సర్పము; (చూ. సీద్రము.) 2. సర్పకంచుకము*. "సీ. అనయంబునదికతప్పని గోత్రపతులిచ్చుదును. సీదరములేనియభుభోగులు" వసు. ౧, ఆ. (ఇది దారిద్ర్యమునకును, సర్పకంచుకమునకును నుదాహర ణము.

సీద్రము. యు. వి. సీదరముయొక్క రూపాంతరము. (సర్పమునకు.— "సీ. నరిగ్రమునిశ్రంబుపారలంటిగాలిచె జడియుదంతమున పంచటుధ్రమింప." పాండు. ౨, ఆ.)

సీమ. ఉభ. దే. వి. 1. దేశము; "సీమలుగానిసీమలకు." కాశీ. ౨, ఆ.—2. ప్రదేశము; "సీ. ఒకచెంతనిగమాంతయుక్తిసంతత చింత లోక సీమురథాము యోగ్యకాలబు." హంస. 3. ఆ—3. రాజ్యము. "ఉ. ఉమందిమర్కటంబునకు నేటికి సీమసిరాజ్య మంచుమను, ద్రామకటుప్రతాపబలదర్పమునన్ వెడలంగఁదోలినన్,

సీమకుఁబాసియొక్కరుఁడుసిగన గాఁబలికర్దుఁడేగ." శంర. వా. ౪, ఆ.—సం. ఆ. న. స్త్రీ. 1. ఎల్ల; [దేశసీమ, గ్రామసీమ, క్షేత్రసీమ, గృహసీమ అని సీమచతుర్విధము, అది అయిదు విధములైన చిహ్నములుగలది అవి ౧, ధ్వజిని, (వృక్షములుగా గలదని చిహ్నముగాఁగలది.) ౨ మత్స్యని, (తటాకాదిజలస్థానము చిహ్నముగాఁగలది,) 3, నైధాని, (తుషాంగారాదివినాశములుచిహ్నముగాఁగది,) ౪. భయవర్జిత, (అభిజ్ఞానములుగాఁ ఉన్న ప్రసిద్ధి లేర్పఱచిన చిహ్నముగలది,) ౫ రాజశాసనసీత. (రాజస్వేచ్ఛచే నిర్ణయించినచిహ్నముగలది) అని] 2. పొదరు, 3. పరిమితి.

సీమంతము. సం. వి. అ. పుం 1 పాపట, 2 సీమంతోన్నయనము.

సీమంతిని. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుది, ఇంతి, వనిత

సీమాటి నై. వి. భాగ్యశాలియైనయాఁడుది. "ఉ. చెలులం దిట్టుమనంతఁజేరెఁబలుకాసీమాటి సీమాటికిన్ వలదన్న గాదనకిల ప్రేలదరు" పం రా 3, ఆ.

సీరపాణి. సం. వి. ఇ పుం బలరాముఁడు, నాఁగటిజోదు.

సీరము. సం. వి. అ. పుం. నాఁగలి, హలము.

సీరి సం. వి. న్ పుం. బలరాముఁడు, నాఁగటిజోదు.

సీల దే వి. చీలయొక్క రూపాంతరము.

సీలమండ. దే వి. చీలమండయొక్క రూపాంతరము.

సీవనము. సం. వి. అ. న (బట్ట) కుట్టుట.

సీవిరి దే. వి 1. వింజామరము. "సీవిరుల్ కవలిరుగా." (ఇది వాద్రప్రతులయందలి పాఠము) భార. శాం. ౧, ఆ—2 ఆలవట్టము "దే. కదలుగొనఁచాటుపడుటను గొడుగులేదన్, యున్మిషమెఱుఁగఁగనీరుచేలవట్టు." సం. "శ్వేతదములం ధత్రంవర్ణ్యమానంశ్చచపార్థివ" (ఇక్కడ వ్యజనశబ్దముచేత ఆలవట్టము.) భార శల్య. ౨, ఆ.

సీసకము ఉభ దే. వి 1. శిరీషము, "సీ, సకమెడలించినెత్తి బొబ్బగా గదత్రిప్పుచు దాఁటె." గా. యు, కాం.—2 మల్లబంధవిశేషము. (చూ. సీదకలు.) సం. అ న సీసము.

సీసము. ఉభ. దే వి. మల్లబంధవిశేషము. "సీసాన్బట్టియునప్పళించిపోవనిచ్చు" భా విరా. ౨, ఆ సం. అ న. తగరము.

సీసా హిం వి బుడ్డి

సు.

సు. సం. (ఉపసర్గము) మంచి, మిక్కిలి అను నర్థములను తెలుపునది (ఉదా. సుగుణము, సునాయాసము మొ.)

సుంకము. నై. వి. 1. కొన్ని అమ్ముడుసరకులమీఁగాను దొరతనమువారికిచ్చుకుచుర్ను, (వ్యక్తియొందకక్కల్పముగ అంతర్వచనరూపము. ఉదా. సుంకసరకు.)—2. ప్రతిబంధము. "ఉ అనఁదుగొదల్ప పాపఫలమందుటసుంకముచీటిపోయిన, చ్ఛినవోళత్రినేత్రుడక్క జాఁగలి మ్రొక్కె." అను. ౬, ఆ.

సుంకరి. దే. వి. (సుంకము + అరి.) సుంకము నిచ్చువాఁడు.

సుంకరీఁడు. దే వి (సుంకరి + ఈఁడు.)——నై——"క అడిగినఁబతిశోధిల్లకుఁ, దడవాయుకుసుంకరీఁడుకమసొక్కలలై, పడితుపాఁడెదొకుడు. వశతియుతనకుఁ జాపఁజాచిభయము వ్రాంగగా." పాండు. ౪, ఆ (పాడ్తబడిన ఈ డు)

సుంకీఁడు. దే వి (సుంకము + ఈఁడు)——నై.——

సుంకు. యు దే 1 జొన్నలోనగువానికంకిమీఁదిగూళ; 2. పెండ్లియందు వధూవరులపై చల్లెడు బియ్యము "ఎ, గీ. అన్నగల సుచంద్ర రాష్ట్రాదిని, వరిరయముగలదంపతులమీఁద, గాలయుక్తిల బలగాలి సుంకుచెరుకు, సుగంధ తగ లియూవాటముంటి నిండెచె." గాథా ౬, ఆ.—నై. ప్రతిబింబము. "2. మీలన బుట్టించి మెఱుఁగులఁబుట్టించి తుకలఁబుట్టించి సుంకడఁగి." కవి ౨, ఆ.

సుంకేసలము. దే వి. వృక్షవిశేషము.

సుంటి. దే వి. ఇ. చుక్క "సుంత పెపుదానిఁ జాడకుండఁగలేక" ? త్రి య. (ఇసుమంతయొక్క మాఱురూపము.)

సుందరి. సం వి. ఈ స్త్రీ. 1 చక్కనియాఁడుది, 2. ఆఁడుది.

సుందరుఁడు సం విశే (అ అ, అ. న.) చక్కనివాఁడు.

సుకందకము. సం వి అ పుం. 1. ఉల్లి, 2. ముల్లంగి.

సుకత. సం. వి. అ. స్త్రీ సౌఖ్యకారిణియాత్ర, ఒడ్డియ.

సుకము నై వి. సౌఖ్యము, భోగము.

సుకరి. సం వి ఈ. స్త్రీ. సాధువైనయావు. విశే. సులభము.

సుకర్మము సం వి న్ న మంచిపని పుం. ఒక గ్రహయోగము (చూ యోగము.)

సుకలుఁడు. సం. విశే (అ. అ అ) దానముభోక్తయునైనవాఁడు

సుకవాసి. నై. విశే. కష్టపడక సుఖముగ నుండువాఁడు.

సుకారి దే. వి. ఎద్దులమీఁద సరకు తెచ్చుకొని యూరూరు తిరిగి వర్తకముచేసెడి యొక జాతి. "సీ. ఉడుదిద్దె సుకారి యల్లుఁడు పింజారి మఱఁదలుగోడలు మాలవాడి." శతకము.

సుకని నై. వి. సుఖవతి. ఆం. భా.

సుకయు. దే. వి. వృక్షవిశేషము. (చూ. సొఁకు.)

సుకుమారము. సం వి అ. పుం. పుండ్రేక్షువు. విశే. కోమలము.

సుకృతము సం. వి. అ. న 1. పుణ్యము, 2. శుభము. విశే. చక్కగాఁజేయఁబడినది.

సుకృతి. సం. విశే. (న్. ఈ న్) 1. పుణ్యవంతుఁడు; 2. భాగ్యవంతుఁడు.

సుక్కురుఁడు. నై. వి శుక్రుఁడు అచ్చ యు, కాం.

సుఖ. సం. వి. అ. స్త్రీ వరుణునిపట్టణము. అ. న. సు. 1. సౌఖ్యము, 2. స్వర్గము. విశే. సౌఖ్యముగలది.

సుఖవర్చకము. సం. వి అ. పుం. సర్జక్షారము.

సుఖవాసి. సం. వి. న్. పుం. కాయబుడమకాయ. విశే. సుఖవాసి.

సుఖి. సం. వి న్. పుం. యతి. విశే సుఖముగలవాఁడు.

సుఖించు. సం. అ. క్రి. సుఖపడు.

సుగంధి. సం. వి. ఇ. పుం. మాఁగుడోశ విశే. ఇంపైనవాసనఁగలది.

సుగంధిమూల. సం వి ఆ స్త్రీ. మావలిక.

సుగతుఁడు. సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు.

సుగము. నై. వి. సుకముయొక్క రూపాంతరము.

సుగుడి. దే. విశే. శూరుఁడు. "క. మునుకొని పెనుబిరుదుల పెంపుఁ జెందినయట్టి, యక్కలిత శౌర్యభూషణుఁడైన, వీరుఁడు సుగుడిగా మిక్కిలి యొప్పెను." పాం. ౬, ఆ. "సీ. త్రిజగతీ భూతి వాగ్ధినిధి యందాఱంబు చూడంగఁ గొనఁబడియె సుగుడిత నము." కా. ౫, ఆ. "శే. వలచి పట్టినఁ దాఁటి మిన్నందఁ జిక్కు, చెన్ను చెప్పెదు శకల్పు వెలయనము, మొనసి యారయంతరంగమున బరాని. మన్నెలవి మలదాలింపు సుగుడివాఁడు." పా. ౨, ఆ.

సుగ్గడితెము. దే. విశే. తేలుమనేఁ గలది. (వర్ణము) "సుగ్గడితళు కుజునత్త్రము." వసు. ౫, ఆ. "సుగ్గడితెంపుఁబయ్యెద." హంస. ౫, ఆ.

సుగ్రీవుఁడు. సం. వి. అ. పుం ఒక వానరుఁడు. విశే. మంచి మెడగలవాఁడు.

సుచకము. సం. వి. అ. పుం. మొయిలుగడియారము.

సుచరిత్ర. సం. వి. ఆ. స్త్రీ. పతివ్రత, సాధ్వి.

సుచేలకము. సం. వి. అ. పుం. సన్నకోక, వలిపము విశే. మంచివస్త్రము గలది.

సుజనుండు. సం. వి అ పుం. 1 ఇంద్రుని సారథి, 2. మంచి మనుష్యుఁడు.

సుడాలము. సం. వి. అ. పుం. అశ్వరారాలు నేసము. (దూ. మూరలి రెండవ మర్ధము.)

సుడి. దే. వి. 1. జలావర్తము; 2. రోమావర్తము; 3. అనిలా వర్తము. "అనుపనుమ ర్లనెవ్వనుజయా నిలజావామునిక్కి." పాం. ౬, ఆ.

సుడిఁబడు. దృ. అ. క్రి. (సుడిన్+పడు.) సుడివడుయొక్క రూపాంతరము. "గర్వాంతము డైసు సుడిఁబడఁకు." దా. ౧౧, ఆ.

సుడిగట్టు. దృ. వి. చక్రవాతదోషము. "క. తనతేజము సుడిగట్టె తెరువుచీఁకటినెల్ల చరియించుతమ్ములవిడఁగాఁక" య. ౧, ఆ.

సుడిగాలి. దే. వి. సుడియుగాలి, వాత్య.

సుడిగొట్టు. దే. వి గాలి, వాయువు.

సుడిగొను. దే. అ. క్రి. (సుడి+కొను) చుట్టుకొను. "ద్వి. చూచెడువారిని సుడిగొనఁగలదు." పా. ౭, ఆ (ప్ర. సుడి గొలుపు.) (ఆ మ్రెడితముగుచో సుడిసుడిగొను = మిక్కిలి సుడి గొను.) (దూ. కో.క.)

సుడిగోరు. దృ. వి. తంతియుటులకు బంగారుపనివానికి చేతి వ్రేలికవలెనాఁకునగోరు. "క్రుతి శ్రుతులు సుడిగోళ్లమీట చు." పారిజ. ౨, ఆ.

సుడియ. దే. వి. తమలపాకులబరువునందు భాగము. విశే. కులుక.

సుడియు. దే. అ. క్రి. 1. చుట్టిముట్టిరిచు; "వ. వాయువులు గంధబంధురంబులై సుడిసి." కూర్మ. ౬, ఆ.–2. చుట్టు కొను. "క. వీరోదయుఁగాఁడమకై, కొంటుఁడిగింపరేక సుడిసి యది." పారి ౪. ౮, ఆ.

సుడివడు. దృ. అ. క్రి. (సుడి+పడు) 1. చుట్టుకొను; "వ. వలియించుగ్రమ్మి మరొయులిఁడియాఁదినడిసదలిసుడిపడుచుఁ గాడిలోను పోమరిగాలి నులవోలుపోవులకు." పాం 3, అ–2 కలఁ వడు; "మీసుమైన్యముల సుడివడ భీమ్మఁడాఁడుటయు." భార. భీష్మ. ౨, అ–3. చలించు. "క. వెడీధరణిదకుంభ, క్రోధం ముంటుగొను సుడివడఁగ." రామా. 3, అ.

సుడివాలు. దృ. వి. చక్రాయుధము. "సీ. సుడివాలు వెందింబు సరిరఁ బూనిసవానిఁ జెలుఁగుఁబరిందిడు నవ్వులవవాని." అభ్య. కాల, కాం. (ఇట్లు సుడియిదును మొ.)

సుడివోవు. దే. అ. క్రి. (సుడి+పోవు.) వ్యర్థముగు.

సుడుము. దే. వి. మాటుగొట్టెలగుంపు. ఆంటకాదిభారము. (అని కొందరు.)

సుత. ఉప. దే. అవ్య. ప్రత్యేకార్థకము, మొదలుకొని. (అదియుత, పాటియుత మొ.)—సం. వి. ఆ. స్త్రీ కూఁతురు.

సుతనువు. సం. వి. ఉ. స్త్రీ. 1. కోమలమైన దేహముగల ఆఁడుది; 2. ఆఁడుది.

సుతరాం. గ్రా. అవ్య. పొత్తుగా, ఎంతమాత్రము. (రూ. సుత రాం)

సుతశ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. ఎలుకచెవి, మూషకపర్ణి.

సుతి. వై. వి. 1 షడ్జాదిస్వరారంభకావయవ మైన ప్రాథమిక స్వరశ్రుతి శ్లేషము, 2 అంతస్వరాదులకు సహాయముగు తంత్రిలోనగు వానిధ్వని.

సుతికాఁడు దృ. వి సుతివోయువాఁడు.

సుతుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు; 2. రాజు.

సుత్తె. దే. వి. దాగలిమీఁద బంగారులోనగువానినంచి పాఁగ గొట్టెడు కారుబులసాధనవిశేషము, తొడము. "శి. సుత్తెవాటుల గారుఁడ త్తిని సొమ్ము సాంపలరించెనెవ్వఁడా కొంటరుసకు." రా, వి. ౧, ఆ. (మొదటిరూపము సుత్తియ)

సుత్య. సం. వి. ఆ. స్త్రీ. 1. సోమలతను గొట్టిపిండుచుట; సోమపానము. (అనికొందఱు.) 2. స్నానము.

సుత్రాముఁడు. సం వి. న్. పుం. ఇంద్రుఁడు.

సుత్వుఁడు. సం. వి న్. పుం. యజ్ఞమునందు సోమలతను గొట్టి పిడిచినవాఁడు.

సుద. దే. వి. కుద, కాస, కథ. "క. సుదసుని చెలుగొనక మ్మరా, సుదతిమణి కన్న లోమలసుదతిరెంరా." వి. ౧, ఆ.

సుదతి. సం. వి. ఈ. స్త్రీ. 1. చక్కని పలువరుసగల ఆఁడుది; 2. ఆఁడుది.

సుదర్శనము. సం. వి. అ. న. అమరావతీపట్టణము. పుం. 1. విష్ణుచక్రము; 2 మేరుపర్వతమునందలి నేరేడుచెట్టు.

సుదాయము. సం. వి. అ. పుం. పెండ్లియందలి అల్లునికి అఁడు బిడ్డకునిచ్చెడి అరణము.

సుమారము. సం. విశే. (అ. ఈ. అ.) మిక్కిలి చల్లని, ఎడ చల్లని.

సుద్ద. వై. వి. తెల్లమన్ను, శ్వేతమృత్తిక.

సుద్దగించు. వై. స. క్రి. బంగారుపనివాని సుత్తెతో మిట్టవల్లి సులుతీర సుద్దపఱచు. "చ. కరఁగనతోఁ బోయఁగను గ్రాఁచి దిండము గట్టియుఁగా, నోరయఁగ సన్నియలమినులు నుండఁగఁజూ జకఁ బూదెల్లతో, కరయుఁగఁదీర్చఁ జిక్కఁ బడియుచ్చున నేయఁగ సుద్దగింపఁగా, భాతిని చిత్రముగ సొమ్ములు నేయుటయందు నేను చుగా." హంస. ౨, ఆ.

సుద్దము. వై. విశే. నిర్దోషము. "సుద్దంపుటద్దంపునద్దంపు జిక్కిలి." కాం. ౧, ఆ.

సుద్ది. వై. వి. 1. వృత్తాంతము; "ద్వి. పాంపేదిరాజునిసుద్దిచెప్ప మను." రా. అ, కాం.- 2. పరిశుద్ధి; 3. మాట*. "ద్వి. మధురోక్తులను కియ్యని సుద్దులజాని." రా. అ, కాం.

సుద్దిగాఁడు. ద్వ. వి (సుద్ధి+కాఁడు.) పరిశుద్ధుఁడు. "అటు వంటిసుద్దిగాఁడుకాఁడటందురు." కుక. ౧, అ.

సుద్దిచేయు. వై స. క్రి. శుద్ధిపఱుచు.

సుధ. సం. వి. అ. స్త్రీ. 1, అమృతము; 2. పాలు; 3. సున్నము; 4. కెముడుకీ, 5. దాఁగకీ, 6. ఇటిక.

సుధర్మ. సం. వి. అ. స్త్రీ. న్. పుం. దేవసభ

సుధాంశువు. సం. వి ఉ పుం. చంద్రుఁడు

సుధాకిరుఁడు. సం వి. అ. పుం.——పై.——

సుధి. సం. వి. ఇ. పుం. విద్వాంసుఁడు, చదువరి

సునాభము. సం. వి అ పుం. తెల్లగినియకీ.

సునాయాసము. సం. విశే. (అ ఆ అ.) మిక్కిలి సులభము.

సునాసీరుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

సునామణి. హిం. వి తడిని ఐనిపించుట.

సునిషణ్ణకము. సం. వి. అ. న. తీరుచెంచేలికీ.

సున్న. వై వి. 1. అనుస్వారము; 2. అభావము; 3. సుతి రోపనిశేషము*.

సున్నగిల్లు. వై. అ. క్రి. సుంద్రిగుగు. (రూ. సున్నగిలు.) రను. ౧, అ.

సున్నతి. హిం. వి. శిశ్నము కొనతోలును ఛేదించుట. ఇది మహమ్మ దీయుల, యిహూదీయుల యాచారము.

సున్నపుఁగాయ. ద్వ. వి. (సున్నము+కాయ) సున్నముంచు కొనెడు కరండము.

సున్నము. వై. వి. తెల్లనిదియై కదియు కారపువస్తువు. (ఒకదిసును రాతినిగాని, శంఖములనుగాని, నీటిగుల్లలనుగాని, ముత్యపుచిప్పలనుగాని, మత్స్యములనుగాని కాల్చి దీనిని చేయుదురు.)

సున్ని. వై. వి. నలుఁగునకై పచ్చిపెసలురోసగువాని పిసరిచేసిన పొడి.

సున్నితము. వై. విశే. కచ్చితము*.

సునథము. సం వి న్. పుం. సత్పథము, మంచిత్రోవ.

సుపర్ణ. సం. వి. అ. స్త్రీ. 1. గరుత్మంతునితల్లి, 2. తామరతీఁగ. అ. పుం. ము. 1. పాలపిట్ట; 2. తేలుకీ.

సుపర్ణుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు, గరుడుఁడు.

సుపర్వుఁడు. సం. వి. న్. పుం. వేలుపు, దేవత.

సుపాణి. వై. వి. 1. (మృదంగమునందలి) శుద్ధమైనధ్వని*, "సుతత్యమైన సుపాణి" పాండు 3, అ.–2. శుద్ధమైన తీరు గలమృత్యము*. "క. ఉరుపాణిరద క్రీడయు సుపాణి." విజ. ౧, అ. (సుప్పాణియనుసరూపాంతరము.)

సుప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. నిద్ర; 2. నిద్రయందలికలను, 3. తిమ్మిరి.

సుప్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నిద్రించినవాఁడు.

సుప్పాణి. వై. వి. (సుద్ధు+పాణి.) (రూ.) సుపాణి.

సుప్రతిష్ఠ. సం. వి. అ. స్త్రీ. ఒక ఛందస్సు. (రూ. ఛందస్సు.)

సుప్రతీకము. సం. వి. అం. పుం. ఈశాన్యపుదిక్కునందలి యేనుఁగు. విశే. మంచి యవయవములుగలది.

సుప్రలాపము. సం. వి అ. పుం. మంచిమాట.

సుబా. హిం. వి. రాజ్యమునందొక గొప్పభాగము.

సుబాణము. దే. వి ఒకదినుసు పిరంగి. ఆం, భా.

సుబ్బు. దే. అ. క్రి. బయలుపడు. "క. అదిత్రభలకమెవ్వరు, చూచిన చెలిసఁయపుడసుబ్బెడుసదిగ్, వేడూచు టేసజూచుట, యోదంచలసయసయింతయుసెఱుంగుదువే." ప్రభా. ౧, అ.

సుబేదారు. హిం. వి. 1. సుబాకు ప్రభువు; 2. సేనలో నొక యధికారి.

సుబ్రహ్మణ్యుఁడు. సం వి. అ. పుం. కుమారస్వామి.

సుభగ. సం. విశే. (అ. ఆ. అ.) 1. మనోహరురాలు; 2. భాగ్యవంతురాలు

సుభద్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. అర్జునునిభార్య; 2. సుమ్మడికీ. అ. పుం. ము. స్వరగ్రామనామవిశేషము.

సుభిక్ష. సం. వి. అ. స్త్రీ. అరిపుల్ప. విశే. ము. సులభభిక్షము కలది. (దుర్భిక్షములేనిదియనుట.)

సుమంగలి. సం. వి. ఈ. స్త్రీ. ముత్తయిదువ, సువాసిని.

సుమనము. సం. వి. అ. పుం. గోదుమలు.

సుమనస్సు. సం. వి. స్. స్త్రీ. 1. పుష్పము; 2. జాజికీ. పుం. 1. వేలుపు; 2. విద్వాంసుఁడు.

సుమనోరజము. సం. వి. స్. న. పుప్పొడి.

సుమము సం. వి. అ. న. కుసుమము, పుష్పము.

సుమారు. హిం. వి. కొంచెమెచ్చుతక్కు.

సుమాళము. దే. వి. సంతోషముఁ గలుగజేయఁగలిగెడు పారవశ్యము, ఆవేశము. "పుష్పాసనంబు గ్రోలినసుమాళము." రామా, ౨, అ.

సుమాళి. దే విశే. (సుమాళము+ఇ.) సుమాళముగలవాఁడు. (రూ. తనకలి. విశే. రెండర్థములు.)

సుమాళించు. దే అ. క్రి. సుమాళమునొందు. "ఎ, గీ. తన్నుఁ గనిసుమాళించుచుధన్యసిప్పొదయ, నవమయూరముచెలరేఁగినాట్య మాడె" కళా. ౭, అ.

సుముఖుఁడు. సం. వి. అ. పుం. 1. గరుత్మంతునికొడుకు; 2 ఒక నాగకుమారుఁడు; 3. విఘ్నేశ్వరుఁడు 4. విద్వాంసుఁడు. విశే. చక్కని ముఖముగలవాఁడు.

సుమేరువు. సం. వి. ఉ. పుం. మేరుపర్వతము.

సుర. ఉభ. దే. వి. 1. గాలిసుడి, (రూ. సురగాలి, అవదాటము.) 2. గాలి. (రూ. సురఁటి, సురిమాలి.) విశే. పెద్ద. (రూ. సుర మాయి)-సం. ఆ. స్త్రీ. 1. మద్యము, 2. మద్యపానము చేసెడు గిన్నె. అ. పుం. బ. వేలుపులు.

సురంగ. సం వి. ఆ. స్త్రీ. అ. పుం. ము. సొరంగము. అ. పుం. ఒకదినుసునారింజచెట్టు.

సురఁటి. దే. వి. (సుర+అంటు.) వస్త్రపువిసనకఱ్ఱ. "ద్వి. సురుసంపుఁగొనలను సుర్విసయట్టి, సురఁటివస్త్రపుగాలినుడిసుంగఁద్రిప్పు, తసమంత్రి వరుసమొనక్షుకుసూచి." పారిజా. ౧, భా. "క. అనవినియానతియింతయు, వినిపించెననుచుఁదలంచు విధుసవలిలన్, దనచేతిసురఁటివిసరుచు, వినయముతనరభటితినట్లు.

బిసిపించెదగన్." కళా. ౫, అ. "వ. అలసురంటికూండ్ల ముకుపంతలఁబెట్టినటాండుమల్లము, గలగములాలిగ్రుద్దు." చంద్రా. ౨, అ. (శాంటఅ చామరఅ అని వ్రాసియున్నారు అదికాదు "సీ. సురఁటిచేఁగాసిధ్రమపూవగాంపవిరిటాము రలుమిత్రిండయిపె." ప్రభా. ౨, అ. శాంటఅ కంచె అని వ్రాసియున్నారు అదికాదు "సీ. కప్రంపుఁలరిగయొక్క విలాసినివహింప. తకుగాకుగొనుగొక్కమనువహూన, నకరకుం చియయొక్కయలికేశిని యాపఁలబ్బపావడయొక్క చెలువనైవఁ, తమ్మిరా విస్తరించిఁగొమ్మయొక్కనెతాల్పఁగలువకాంజయొక్కచేర, మొకలితేకదపయొక్క కురుల్ననిధరింపఁ గా కేసుమురఁటియొక్క రితయా." చంద్ర.) (చూ. సురఁటీ. "ఘవ్వసురఁటీనివిస రుచు." శశాం. 3, అ. "కప్రంపుఁలేఁబోఁసురఁటిగావ్వది సుంటు." చంద్ర.)

సురకాని. దృ. వి. కాసిలా నాలవభాగము. "క. పారియుత్తర భాగంబునఁ, బురుమఁదుదాఁబాపమైనఁటాణ్ణంబైనన్, సురకాని యొత్తుచేసినఁ, బరినాలిమైమేనుకధరభారముఁజూపున్." పాండు. ౪, అ. (ఇక్కడ సురశబ్దమునకు వర్తితోఁకలక్షణచే చిన్నయని యర్థము.)

సురకోలి. దే. వి. ఒకదినము పిరంగి. అ, భా.

సురగవి. సం. వి. ఈ. స్త్రీ. కామధేనువు, వేల్పుటావు.

సురగాలి. దే. వి. సుడిగాలి. (చూ. చౌరుగు) (ఇట్లు సుర కరువలి.)

సురజ్యేష్ఠుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, వేలుపుఁబెద్ద.

సురటి. సం. వి. ఈ. స్త్రీ. రాగవిశేషము.

సురతము. సం. వి. అ. న. స్త్రీపురుషులకలయిక.

సురతాణి. వై. వి. 1. ఇంద్రుఁడు, "క. ఈకీతిఁగెందలికుల, కోరిసురతాణిరాఁకఁగూర్పుకకోరి, శాకీకిరిమత్తము, యూరీరవము లకు వలికియుగలిమదిరాన్." చంద్ర. 2. సంద్రాఁను. "ఎ, సీ. మేటిసుతులకసురతాణిమించుచఁబోఁతి." శశాం. ౪, అ.

సురతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) దయగలవాఁడు.

సురదీర్ఘిక. సం. వి. అ. స్త్రీ. ఆకాశగంగ, వేల్పుటేఱు.

సురద్విషుఁడు. సం. వి. ష. పుం. అసురుఁడు, వేల్పుదాయ. (ఇట్లు సురారి మొ.)

సురనిమ్నగ. సం. వి. అ. స్త్రీ. ఆకాశగంగ, వేల్పుటేఱు.

సురపతి. సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు, వేల్పుఱేఁడు.

సురపాది. దే. వి. ఒకానొక చెట్టు, కాంగము.

సురపున్నాగము. సం. వి. అ. పుం. సురపొన్న.

సురపొన్న. వై. వి. ఒకదినుసుపొన్న.

సురభి. సం. వి. ఇ. స్త్రీ. 1. కామధేనువు; 2. ఆవు, 3. అం డుగు; 4. సురయనెడు గంధద్రవ్యము. న. 1. బంగారు; 2. వాసనగలకలువ పుం. 1. వసంతఋతువు; 2. చైత్ర మాసము; 3. సంపెఁగ; 4. జాజికాయ. విశే. 1. మంచి వాసనగలది; 2 మనోజ్ఞమయినది.

సురభిళము. సం. విశే. (అ. ఆ. అ.) మంచివాసనగలది. "సీ. నిశ్వాసముసురభిళానిలములసంపదవరకట సంతర్పణకరటఁజేయ." కవి. 3, అ.

సురభీకరించు. సం. స. క్రి. వాసనకలదానిఁగాఁజేయు. "మిక్కు టంబైనగంధమునిక్కులసురభీకరింప." న. రి. కూ. 2, అ.

సురమాయి. దే. విశే. మిక్కిలి నల్లనిది. "సీ. ఘడగలుగడఁబడిఁ దొడరుభోగులఁగల్పి సురమాయిజల్లులఁటొలకఁగాంచె." భాను. ౪, అ. (దీనికి కృతియందు వికల్పముగా అంత్యపర్ణలోపము) "వ. పటులగఁబాంసులం గెలువఁ జాలినశంబర దైత్యభేదికిన్, బటువనుతెక్కుటోడుసురమాయజల్లులమేటిగొలుసుం, ల్లలికలకం వముల్ మదమువాఁనినచ్చువిడాలువాఫ్తరా, లటువనవాటిలో నలదానయొగలిడాఁగవచ్చిరే." భాను. 3, అ.

సురమాగి. దే. విశే. గాలినించినది. (చూ. బాటిసు.)

సురర్షి. సం. వి. ఇ. పుం. నారదాదిదేవఋషి.

సురలోకము. సం. వి. అ. పుం. స్వర్గము, వేల్పుఁబ్రోలు.

సురవర్త్మము. సం. వి. న్. న. ఆకాశము, వేల్పుఁదెరువు.

సురస. సం. వి. ఆ. స్త్రీ. 1. నాగమాత, 2. తులసి. అ. న. ము. వర్ణగ్రంథి విశే. రసముగలది.

సురాచార్యుఁడు. సం. వి. అ. పుం. బృహస్పతి, వేల్పుఁగ్గజ్జె.

సురామండము. సం. వి. అ. న. కలుతేట, కల్లుమీఁగడ (అని కొందఱు.)

సురాలయము. సం. వి. అ. పుం. మేరుపర్వతము.

సురాష్ట్రజము. సం. వి. అ. పుం. 1. తొగరి; 2. తొగరిమన్ను; 3. అడవితొగరిచెట్టు.

సురాళము. దే. వి. 1. భూతాద్యావేశజనితశిరోభ్రమణము, 2. కోపావేశము.

సురాళించు. దే. స. క్రి. (దృష్టిదోషపరిహారార్థము) దిగఁదు డుచు. "ఎ, సీ. కడమపూడండలెల్లకొనక్కటిగ బట్టి, బాలకృష్ణుడు సురాళించి పాలనైచె." కవి. 2, అ.

సురిగ. దే. వి. చిన్నకొమ్మ, ఉపశాఖ.

సురిగి. దే. వి. ఒకానొకచెట్టు.

సురియ. వై. వి. చురకత్తి "ఎ, సీ. పారసీగత్రాసిమాఁగి, యా సురియచేతఁబూనఁగొనికొనియు." కవి. 3, అ.

సురియాఁడు. దృ. వి. (సురియ+ఆఁడు.) చూలవాఁడు. "ఎ, సీ. కచ్చుసేయించు సురియాఁడు కైసేసినాఁడు." ఆము. ౬, అ. (ఇందు ఉత్తరపదము అరిలము.)

సురుఁగు. దే. అ. క్రి. 1. అధృశ్యమగు, "వరాహముకడంక దర్పితమయ్యెనయ్యెదన్, సురిసురిఁగిపోయిచ్చపాలకనాఁడు చిన్నపోయి." విక్ర. 3, అ.–2. పాఱు; "వ. నాదిలఘోరవ యాత్రలోఁ, గుసుపఱచింది క్రీడినృపకుం దగుపాటి మురసి యొక్కరిన్, సురిఁగిరి." భార. కర్ణ. ౨, అ.– 3. జోడఁగాఁ బోవు, "సీ. అదియువర్ణాపిలిచెదనుదస్మెయికో యురవినచ్చెద నంచు సురిఁగనాశని." కవి. 2, అ. 4. చలించు. "మడిగాలి త్రిప్పఁదుసుఁగదియాకస్" (చూ. ఉగ్రగార్థము.) హర 3, అ. (చూ. ప్రబ్బు.)

సురుగుడు. దే. వి. ఒకానొక యిల్లుదాయచెక్కముట్టు.

సురుదు. దే. వి. దివటీకూలుగా కాల్చిపట్టుకొనెడు వెలుతురు కట్టెకట్టు. అం, భా.

సురుమా. హిం. వి. ఒకవిధమైన కాటుక, అంజనము.

సురుము. దే. వి. పొడి, చూర్ణము. అం, భా.

సురూపుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కనివాఁడు; 2. విద్వాంసుఁడు

సురె. వై. వి. సురియయొక్క రూపాంతరము. "సీ. అందమైయురు సురెదండమై శోభిల్లవారికలాముసూఁగాగుబాలకు." పర 3, ఆ.
సురెయాకు. ద్వి. వి. సురియాకుయొక్క రూపాంతరము.
సురేకారము. ద్వి. వి. ఒకదినుసు ఉప్పు.
సురోదము. సం. వి. అ. పుం. కల్లుసముద్రము.
సులసుల. దే. వి. ముక్కుటయందగు ధ్వన్యనుకరణము "వాని మైసులసుల ముక్కునొక్క." ని. 2, ఆ.
సులభము. సం. విణ. (అ. ఆ. అ.) సుఖముగా లభించునది. (సులభముగానిది దుర్లభము.)
సులువు. వై. విణ. చౌకనైన.
సులోచనము. సం. వి. అ. న. ముక్కద్దము.
సుల్తాను. హిం. వి. తురుష్కప్రభువు.
సువర్చల. సం. వి. ఆ. స్త్రీ. సింగిమిరికి.
సువర్ణికము. సం. వి. అ. పుం. తేలు, కృతమూలము.
సువర్ణము. సం. వి. అ. న. 1. బంగారు; 2. మాడ, 3. ధనము. 4. ఒకతులపు, 5. నల్ల అగరు. విణ. మంచి వర్ణముగలది
సువల్లి. సం. వి. ఇ. స్త్రీ. గారుగచెట్టు.
సువహ. సం. వి. ఆ. స్త్రీ. 1. అందుగుచెట్టు, 2. గాలేలిచెట్టు, 3. చెవ్వెకలిచెట్టు; 4. నల్లవావిలిచెట్టు, 5. నర్పాకిచెట్టు, 6 వీణ. విణ. సుఖముగ మోవఁదగినది.
సువారము. వై. వి. వంట. "ఉ. పాడిమిరియంబుగావెడలిపోయెదుగొందలుదుగుచేసియు, కుక్కుటాలకంతులంబొలుపుమీరలువండివెడందదివ్వెలం, దుమకఁగఁబెట్టిముత్తియపుటొగిరముల్ గడుఁగుమ్మరించెఁ, యవ్వదిరఘురామాయకముగంక్కడనెర్చె సువారవృంబముల్." రామా. 2, ఆ.
సువాల. ద్వి. క. సువ్వాలయొక్కరూపాంతరము (చూ. అర్థానేకము కూడివయర్థము)
సువాసిని. సం. వి. ఈ. స్త్రీ. పేరంటాలు
సువ్రతి. సం. వి. ఆ. స్త్రీ. సులభముగా పిదుకఁదగినయావు విణ. మంచివ్రతముగలది.
సువ్వాలాల. ద్వి. వి. (సువి + అలతి ; అంతి.) సువ్వాల
సువ్వాల ద్వి. వి. (సువి + అలతి.) ఆఁడువారు పెండ్లియందు సువియను పదముతో అలాపముచేసి పాడెడుపాట. "క. అలలనామదిరాగ, యొయ్యారియొకావొక్కవేరినక్కఅతోమువ్వాలలుసాలానలుభవ, కొలుకామొదలైనపాటలాడటనేర్చున్." కు. ౧, ఆ.
సువ్వి. దే. వి. దంచుటయందగు ధ్వన్యనుకరణము.
సుషమ. సం. వి. ఆ. స్త్రీ. మిక్కిలి శోభ. విణ. 1. మనోజ్ఞమైనది; 2 సరిసమానమైనది.
సుషవి. సం. వి. ఈ. స్త్రీ. 1. కాకరచెట్టు, 2. జీలకఱ్ఱ, 3. నల్లజీలకఱ్ఱ. (రూ. సుకవి)
సుషి. సం. వి. ఇ. స్త్రీ. బెజ్జము, రంధ్రము.
సుషిమము. సం. వి. అ. న. చల్లన. విణ. చల్లనిది. (రూ. సుశీమము.)
సుషిర. సం. వి. ఆ. స్త్రీ. నుదవ్గుత్తికి. అ. న. ము. 1. బెజ్జము; 2. పిల్లంగ్రోవిలోనగువాద్యము. పుం. కిక్కసకి. విణ. బెజ్జముగలది.
సుషుప్తి. సం. వి. ఇ. స్త్రీ. ఒళ్లెఱుఁగనినిద్ర. (ఇది త్ర్యవస్థలలో నొకటి. చూ. అవస్థ.)
సుషుమ్న. సం. వి. ఆ. స్త్రీ. ఒక నాడి. (చూ. నాడి.)
సుషేణము. సం. వి. అ. పుం. కలివి.
సుషేణిక. సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ.
సుస్తి. హిం. వి. సామర్థ్యము.
సుహృదుఁడు. సం. వి. ద పుం చెలికాఁడు.
సుళువు. వై. విణ. సులభము (రూ. సులువు.)
సుళ్లమారి. దే. విణ. 1. సుడులుగలవాఁడు, 2. దుష్టుఁడు. "క. అనిలుఁడు సుళ్లమారికములారినిశాచరుఁడు." శృం ౧, ఆ. (ఇది రెండర్థములకు నుదాహరణము)

సూ.

సూకరము. సం. వి. అ. పుం. పంది, వరాహము
సూక్ష్మము. సం. వి. అ. న. 1. అధ్యాత్మము; 2. కపటము. పుం. అణువు. విణ. సన్నము
సూచకము. సం. వి. అ. పుం. 1. సూది; 2. నక్క; 3. కుక్క; 4. కాకి; 5. పిల్లి.
సూచకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. కొండెముచెప్పువాఁడు, 2. బోధచేయువాఁడు.
సూచన. సం. వి. ఆ. స్త్రీ. 1. జాడ, 2. గుఱుతు; 3. తెలుపుట, 4. చూపు.
సూచి. సం. వి. ఈ. స్త్రీ 1. సూది, 2. అభినయహస్తవిశేషము. (చూ. సూచీముఖము.)
సూచించు. సం. స. క్రి. 1. జాడగా తెలియఁజేయు, 2. తెలియఁజేయు.
సూచిక. సం. వి. ఆ. స్త్రీ. సూది. విణ. తెలియఁజేయునది.
సూచితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. జాడగా తెలుపఁబడినది; 2. తెలుపఁబడినది.
సూచిముఖము. సం. వి. అ. పుం. 1 అభినయహస్తవిశేషము; (తక్కిన వ్రేళ్లు ముడువఁబడి ముక్కుమోవ నిలువుగా చాఁచఁబడిన చూపుడువ్రేలుగలది.) 2. బాణము, 3. పక్షివిశేషము.
సూటి. దే. వి. 1. గుఱి, "తే. చెలఁగుమాటిటినేర్పునఁజేరిసూటి, వీక్షచూపఁజాలు" రామా. ౨, ఆ.–2 విధము. "ఎ, గీ. ముఖముసొంపునొక్కసూటినదిచంగ." విప్ర ౮, ఆ.
సూటికాఁడు. దే. విణ. 1. గుఱికాఁడు; 2. అందగాఁడు.
సూటిపడు. ద్వి. అ. క్రి. సరిరాఁగు "అవంచనాయతియాడ్చు చ్చిననూత్నసూటిపడ." వసు ౨ ఆ.
సూడించు. దే అ క్రి వగగొను "క. రేడియదూపులుదమలో, సూడించె."
సూడిగములు. దే. వి. బ. 1. ఆఁడుదాని చేతిగాజులు; "కే. కంకణంబులతోసూడిగములురాయ." కాశీ. ౫, ఆ –2. చేతి కడియములు. "క. కనుకసులరాదసూడిగంబులతోఁడా." అన్న. ము, కాం.
సూడిద. దే వి కానుక. "సీ. తరుణియొక్కతె పూవుబంతిసూడిద వెట్టి హేలాభరీరంభయుద్ధరించె." జై. 3, ఆ.

సూదు. దే. వి. 1. వగ; "క. సూదొక్కటియును బుట్టదా, గీదొక్కటియును గంబు దీర్చెం జుట్టై." ఉ, హరిశ్చ. ౪, ఆ.- 2. వగవాఁడు. "జక్కవగలదిసూదు చక్కని వగకాఁడు." శకుం ౧, ఆ.

సూదుకాఁడు. దే. వి. వగవాఁడు, శత్రువు అం, ధా.

సూదుకొను. దే. అ. క్రి. వగగొను. "ఎ, గీ ఇరుగుపొరుగుల వారి నింటింటివారి, సూదుగొనఁబట్టి యతిగానికూడు గుడుచదు." భో. ౩, ఆ.

సూదుపట్టు. దే. స. క్రి. విరోధించు. "శే. తొడవేటికిడు వాలుపొగడం బెల, సూదుపట్టఁగఁజాలెనుచూపుఁగొనల." వై. ౮, ఆ.

సూతికము. సం. వి. అ. న. 1. జాతాశౌచము; 2. మృతాశౌచము. పుం స. పాదరసము.

సూతము. సం. వి. అ. పుం. పాదరసము, సూతకము

సూతి. సం. వి. ఇ. స్త్రీ. 1. పుట్టు; 2. ప్రసవము.

సూతిక. సం. వి. అ. స్త్రీ. బాలెంతరాలు.

సూతిని. దే వి. దేశవిశేషము. (చూ. దాలిమ.)

సూతుఁడు. సం. వి. అ. పుం 1. తేరుగడపువాఁడు, 2. బట్టువాఁడు; 3. వడ్లంగి.

సూత్థానుఁడు. సం విశే. (అ. అ. అ) నేర్పరి.

సూత్రధారుఁడు సం. వి అ పుం. 1. ఆటాడించువాఁడు 2. నడిపించువాఁడు, 3 వడ్లంగి; వేల్పుతేఁడు

సూత్రపదు. వి అ క్రి నేరపదు. "క. క్షేత్రంబుపురుషకారము, దాత్రికవ్వంబిజముగయ దైవమురెండుగా, సూత్రపడఁ గూడనేరం, బాత్రముగుంగర్తకరుఁడు ఫలమునకెందుగా."

సూత్రము. సం. వి. అ. న 1 నూలిపోఁగు; 2. శాస్త్రాది సూచనాగ్రంథము; 3. జన్నిదము; 4. ఏర్పాటు.

సూత్రించు. సం. స. క్రి. సూత్రరూపము. "శ్లోకంబులేకకోటి కాండములుగాసూత్రించి." భీమ. ౧, ఆ.

సూదంటుఱాయి. దే. వి. (సూది+అంటుఱాయి.) అయస్కాంతము.

సూదనము. సం. వి. అ న చంపుట. విశే. చంపునది

సూదము. సం వి. అ పుం. వండినపప్పు.

సూది. వై. వి సూదులుకుట్టుసాధనము.

సూదిగొంటు. వై. వి. ఒకదినుసుపోఁక, లతాభాగము.

సూదితము. సం. విశే. (అ అ అ.) చంపఁబడినది.

సూదిమల్లె. వై. వి. ఒకదినుసుమల్లె.

సూదిఱాయి. దే వి సూదంటుఱాయి

సూదుఁడు. సం. విశే (అ. అ. అ.) వంటవాఁడు.

సూన. సం వి. అ స్త్రీ. 1. కూఁతురు; 2. కొండనాలుక; 3. వధస్థానము. [ఇవి అయిదు –కండని, (ఱోలు,) పేవటి, (సన్నెకల్లు,) చుల్లి. (పొయ్యి,) ఉదకుంభి, (నీళ్లకడవ,) మార్జని, (చీపుర) అట్లు.] అ. న. ను. 1. ప్రసవము; 2. పుష్పము. విశే. కూనసము.

సూనగాఁడు. వి. గ్రా. విశే. (సూన+గాఁడు.) చెంపువాఁడు. (చూ. గాతకరి.)

సూనరి. వి. గ్రా. విశే. (సూన+అరి.) 1. చెంపువాఁడు; "బాలయువతిరక్తమెుగ్గుగాసూనరివారెవధించి." భార నథా. ౧, ఆ.– 2. క్రౌర్యము చూపువాఁడు. "సూనరియన్నంబులజాదరియన్నంబు."

సూనుఁడు. సం. వి. ఉ. పుం. 1. కొడుకు; 2. తమ్ముఁడు; 3 సూర్యుఁడు. (స్త్రీలింగమైనచో. వ్ర. కూఁతురు.)

సూనృతము సం. వి అ. న. శుభము. విశే. ప్రియము సత్యమునైనది. (మాట)

సూపకారుఁడు. సం. వి అ. పుం. వంటవాఁడు.

సూపము. సం వి. అ. పుం. వండినపప్పు. డు. వంటవాఁడు.

సూయాణము. వై. వి. శత్రుధియంకరమైనదండయాత్ర. "శ్రీకసునాక్షసూయాణముగనొనరించెమందిగనేలనాలుకుపెటఁగులకును." భార విరా ౫, ఆ.

సూరణము. సం. వి. అ. పుం. కందగడ్డ.

సూరసూతుఁడు. సం. వి. అ. పుం. అనూరుఁడు.

సూరి. సం వి. ఇ. పుం సూర్యుఁడు ఇ. న్. పుం. పండితుఁడు.

సూరుఁడు. సం. వి. అ పుం. సూర్యుఁడు.

సూరెగిల్లు. దే. అ క్రి. ప్రకాశించు. "మ. అమరాధీశసహారకోల్లులకుఁగాకసన్నంతభీతిగాగలం, గిమరాధీశముసూరెగిల్లెన." విర౫ ౬, ఆ. (చూ. సూరెగిలు. "సీ కమనీయబహుచిత్రగతుల నేహారుచోమరవమూఁడంబులుసూరెగిలఁగ." భో. ౨ ఆ.)

సూరెపాను. దే. వి అలకట్టడము. "రగడ. చిలిపుత్తడి ద్రాక్షపాన పులఁజెండుసికగో సూరెపానలు, ఒకటఁగద్దుకిమొకుఁలుఁడులకావ్య నీడంతంపులోనలు" కు. ౧, ఆ.

సూరెపుటము. వై. వి (చూ.) సూర్యపటము. "రగడ మొకసాలుఱన సూరెపుటము లురవాతులన." పాండు. ౫, ఆ.

సూరెలు. దే. వి. బ. పార్శ్వము. "క. సూరెలన వందిజనులం పొరఁగనతియుఁడ." భార. స్త్రీ ౨, ఆ. "అలనిఁగొనిపోయి వారికలిపెం ద్రుఁడు సూరెలనిల్పి." రామా. ౨, ఆ

సూర్మి. సం. వి. ఇ ఈ స్త్రీ. లోహపుప్రతిమ. (చూ. ఘూర్మి.)

సూర్యకాంతము. సం వి అ పుం. సూర్యకిరణములచే నిప్పుపుట్టెడు ఒకదినుసుఱాయి

సూర్యతనయ. సం. వి. అ. స్త్రీ. యమునానది, కాళింది

సూర్యపటము. సం. వి అ. పుం. మేలుకరపుమొకరాలు. "ఎ, గీ. ధాయసూర్యపటంపుఁగుల్లాయపాగ." చంద్రా. ౨, ఆ.

సూర్యుఁడు. సం. వి. అ. పుం. వెలుఁగుతేఁడు.

సూర్యానువర్తిని. సం. వి. ఈ స్త్రీ ప్రొద్దుతిరుగుడుకే.

సూలి. వై. వి. రోగవిశేషము. "చ. కమ్మపువసూఁయర్తివడిగానిని ప్రాణములేకుకట్లయు." పాండు ౧, ఆ.

సూలచేకట్లు. దే. వి. రోగవిశేషము. "సూలచేకటులొక్కమూలనైచి"

సూసకము. దే. వి. స్త్రీలు తలపుధరించెడు తిరుగుడుబిల్ల. "సీ. చెంగల్వపూదండఁజేర్చి పెందుఱుముపై తుమపొరమున సూసకముఘటించి." చంద్రా. ౬, ఆ.

సూసరి. దే. వి. మన్నుకుప్పాయువాఁడు, లేపకుఁడు.

స్పృ.

స్పృక్వము. సం. వి. న్. న. పెదవిమూల, సెలవి.

స్పృక్వి. సం. వి. ఇ. న.——పై.——

స్పృగము. సం. వి. అ. పుం. పాఁగు, భిండివాలము.

స్పృగాలము. సం. వి. అ. పుం. నక్క. జంబుకము.

స్పృజన. సం. వి. అ. స్త్రీ. సృష్టి (చూ. విశ్వసృజుఁడు.)

స్పృజించు. సం. స. క్రి. సృష్టిచేయు.

స్పృజ్యము. సం. విణ. (అ. ఆ. అ.) సృజింపఁదగినది.

స్పృణి. సం. వి. ఇ. పుం, స్త్రీ. అంకుశము.

స్పృణిక. సం. వి. అ. స్త్రీ. చొంగ. (చూ. సృణీక.)

స్పృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. త్రోవ, 2. పోక.

స్పృమరము. సం. వి. అ. పుం. పెద్దదమురమృగము.

స్పృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సృజింపఁబడినది 2. విడువఁబడినది; 3. నిశ్చయింపఁబడినది, 4. అధికమైనది.

స్పృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. సృజించుట, 2. స్వభావము.

సె.

సెంటెన్సు. అం. వి. శిక్షావిధి

సెక. వై. వి. 1. కావిలి, 2. తాపము*. "మత్తకో. సెల దల్లనిలేఁత యెండలచేత వేడుకసేయఁగా, నకలసాటియగాలములే కరదాగముంబునకయ్యెడిన్." రుక్మాం. ౪, ఆ.

సెకకంటి. దే. వి. (సెక+కన్ను.) శివుఁడు. (చూ. పొండు. వి.)

సెకవెలుఁగు. దే. వి. సూర్యుఁడు, ఉష్ణరశ్మి. "క. అదరుం గ్రుక్కనవెడుకన్నసెకవెలుఁ, గుసకున్." య. ౧, ఆ.

సెగ. వై. వి. సెకయొక్క రూపాంతరము.

సెగకోఁడు. దే. వి. అగ్ని. శిఖావంతుఁడు. "సెగతేనిరాస గొజ్జఁగలబంతి." య. ౧, ఆ.

సెగ్గము. దే. వి. రోఁత. "క. సెగ్గంబులరసఁబోవక, సిగ్గులుగైకొనక మూఁకకుఁ జనకవే, దగలకరెండుమనములు, దగ్గఱి చూపులడి మక్కటంబుగఁగలసెన్." పారి. ౪. ౭, ఆ.–(చూ. సెగ్గించు.) విణ. నిందద్యము. "కలసెవ్వఁడుదగ్గఱినవిసెగ్గమె." ౪, పారి. ౫, ఆ. (చూ. అరి.)

సెగ్గించు. దే. స. క్రి. రోయు "సీ. కడుశక్తుఁడు ప్రోవఁగాఁ గాంచితఁడవిసెగ్గింపకర్థిఁగృపచలుందు, బడుగుకుమకరెద్దురోసిన వగిది" భాగ. 3, స్కం.

సెగ్గింపు. దే. వి. రోఁత. (చూ అరగింపు.)

సెగ్గు. దే. వి. సెగ్గముయొక్క రూపాంతరము.

సెజ్జ. వై. వి. శయ్య. "సీ. ఈమట్టియాకకోయుగార్లభమునాడు శేషాహిశాయిక సెజ్జయయ్యె." భో. ౨, ఆ.

సెట్టి. వై. వి. 1. కోమట్లలోనగువారి పట్టపుఁబేరు; 2. వర్తకుఁడు*. "చ. వారింగొన్నట్టిసెట్టి." కళా. ౬, ఆ.

సెపియించు. వై. స. క్రి. శపియించు. "క. స్మరసీత్రుమదీయం బను, బరుషాలంబడిగిలను చక్షుతినీఁగా, విపరీతవశితమూఁడిన సెపియింతుఁజామియముంగఁజెప్పితినీటన్." భార. శాం. (చూ. సెపించు.)

సెబాసు. హిం. అవ్య. బళి. "సెబాసురయోరిజయంత." ఉ, రా. ౪, ఆ. (చూ. సేబాసు.)

సెబ్బర. దే. వి. చెడుగు. (మంచిసెబ్బరలు.) విణ. చెడ్డది. (చూ. సెబ్రి.)

సెబ్రు. దే. వి. సెబ్బరయొక్క రూపాంతరము (చెడ్డది అనుటకు.– "గుణమూసెబ్రు" పాంచ. ౫, ఆ. "ఎ, గీ. సెబ్రుచెంతదమా గ్రాహ్యాణబ్రహ్మలందు." పాండు. ౪, ఆ.)

సెమ్మె. వై. వి. దీపస్తంభము*.

సెర. దే. వి. నేత్రముసందలిరేఖ "తే. లేచికూర్చుండికలయంగఁ జూచియుల్ల, సెరలకాంతియుదంతరుచియుఁ జిరయు, అలిమహో హరముగఁదసమతునికోడె, మనుజనాయకుకలమీయనుమునకఁడు." భార. అశ్వ. ౪, ఆ.

సెరగు. దే. వి. అపర. "క ధరసురవరునకుఁగను, సెరగైయుండు నెడనెడయుఁ జేయుదురేమహా, పురుషులవిసరుఁడు విలుగొని, యరిగెను బ్రహ్మలపిఱుఁదనవిప్రుపరిన్." భార. ఆది. ౮, ఆ.

సెల. వై. వి. 1. సెలయేఱు, (చూ. కెలకెలకర ప్రవహించుట యందు అనుకరణము.) 2. బాణపుములికి; "ద్రోణునఁపసెలలవియులయున్." భార. ఉద్యో. ౪, ఆ.–3. పిడుపంద్రిముల్లు; 4. ముని కోల మొద లగు వాని చివరయందలి యినపముల్లు; 5. బాణము*; "సీ. సెలవాలసెలబొమ్మసిలబైచికరభంబుఁబరి మూర్చకున్నదిలంటఁగాన" పంచ. వేం. 3, ఆ.–6. వ్రణము సందు చీముచ్యాపించెడిరంధ్రము*. "వ. ఎఱుకలునికనులనయుడలసెలలకునిడినజలగలపాలుపువ." పా. ౨, ఆ.

సెలకట్టె. వై. వి. 1. బాణము; 2. బాణమువలెవేగముగాఁబాఱు నట్టికొయ్యనిశేషము. "క. మొలకట్టిచెలుఁగుఁజెక్కుచు, విలుదిట్ట కొరతుఁడొకఁడునటువగుముష్టిన్, సెలకట్టెఁట్టినటో, సెల కట్టెంగొట్టికచిఁపైపునింగాన్." పాండు. ౪, ఆ. (కొందఱు అధునికకవులు కట్టెయని ప్రయోగించినారు. అవశ్యము నది యల్పకల్పన్న పదమునటమాత్రముగాక యీ యుదాహరణమునం దలి పెట్టెయను విశేషణమునకు ప్రయోజనమును లేకపోవు చున్నది.) (మొదటిరూపము సెలకట్టియ.)

సెలగ. దే. వి. 1. ఉపశాఖ; అం, భా. 2. దోసెఁడుగింజలు.

సెలగత్తి. దే. వి. (సెలగు+కత్తి.) కల్లుగీఁచువానికత్తి. "సీ. అడిదములబల్లెములమీఁటియలసెలగత్తులగుదియలఁదూపులగొడ్డకులను." అప్ప. యు, కాం.

సెలగు. దే. స. క్రి. ఖండించు. "చెండాడిగొండగొర్లగాసెలగసెలుఁగునన్." య. ౨, ఆ. (చెలగుయొక్క రూపాంతరము.) (చూ. చెలపు.)

సెలగొమ్మ. దే. వి. (సెలగ+కొమ్మ.) ఉపశాఖ. "వ. చెలంగ సెలగొమ్మలెక్కి త్రెంచు." భో. ౪, ఆ.

సెలగోల. దే. వి. (సెల+కోల.) గొల్లవాఁడుపసులనుతోలెడి కోల. "తే. చిఱుతకూఁకట్లుదూఁగాడఁజేతిపల్లి, చిక్కములు సెలగోలలుఁ జెలువమిగుల." పారి. ౪. ౫, ఆ.

సెలపంది. దే. వి. పిడుపంది, ముండ్లపంది.

సెలపుండు. దే. వి. నారికుఱుపు, నాడీవ్రణము.

సెలయు. దే. అ. క్రి. విజృంభించు. "అమేటిదొరసెలసితొనల మన్నతి." (హరిశ్చంద్రకథయందు అమేటిదొరసెలసి అనియు, నలకథయందు అమేటిదొరసెలసితొనలమన్నతి అనియు భేదములు.) హర ౨, ఆ.—స. క్రి. చిమ్ము. "సీ. అలపౌకయకాద్రి సెలయుచోవిరిసినహరివరాహముదంష్ట్రవలెనరించె." పాండు. ౧, ఆ. (చెలయుయొక్క రూపాంతరము.)

సెలయూట. ద్వ. వి. (సెల+ఊట.) కొండయూట, ప్రస్రవణము.

సెలయేఱు. ద్వ. వి. (సెల+ఏఱు.) పర్వతమునుండిపాఱెడునది, నిర్ఝరము.

సెలవడు. వై. అ. క్రి. (సెల+వడు.) సెలవాఱు. (చూ. పులిసీయు.)

సెలవాఱు. ద్వ. అ. క్రి. (సెల+పాఱు.) సెలవేయు. "శే. త్రిపురసంహారమొనరించునప్పుడుహరునకు, బండికన్నుగవీమేరుగంకిచేసి, నదియుసెలవాఱెనెగటాలనైరిచంద్ర, యకలరోహిణివలనివక్ష్యమునఁజేసి." పాన్డు. 3, ఆ.

సెలవి. వై. వి. సెలవిమూల. "సీ. సెలవులవనదంతములుమూఁగ సెలవెట్టఁగ్రొవ్వుబల్ పాదసంధ్లకుఁజలిదఁగ." పాన్డు ౨, ఆ.

సెలవిచ్చు. దే. స. క్రి. (సెలవు+ఇచ్చు.) ఆజ్ఞాపించు. "క. కనవరి, వారము సెలవిచ్చెవారు వంటులఁబట్టఁగ" జై. ౮. ఆ.

సెలవిల్లు. దే. వి. సెలవువిల్లుయొక్క రూపాంతరము "క. సెలవిందులెక్కపెట్టుచు, సెలవిందున్నపాలయనుచుఁజేరికిరాతుల్, వలకేల మ్రొక్కఁదూయుచు, వలకేలమొగలఁదోఁచవరిమేచుదనిగ." పా. ౧, ఆ.

సెలవు. దే. స. క్రి. సెలగుయొక్క రూపాంతరము. "సీ. ఈసగాగ్రంబునవీనగాఁడినయంతరిలనైనమిన్నెుఱు సెలవన్నె" ఉ. హరి ౨, ఆ.—వి. 1. ఆజ్ఞ; 2. ఉపయోగము. (చూ. ప్రయోగము మొదటియర్థము నుదాహరణము.)

సెలసు. దే. వి. ఒకానొకచెట్టు. "సీ. కలంగొట్టుమోదుగుకానుగు వావిలిచలిమిమేడిసెలవు సెలసుబలుచు." పంచ. వేం ౪, ఆ. (చలిమేడి ఇది సందిగ్ధము.)

సెలసువిల్లు. దే. వి సెలసుబద్దలతోఁజేసినవిల్లు. (చూ. విల్లు.) "సీ. తుదినెమ్మిపురికించెతూర్పుకట్టినగంటగలిగినవిదుదలల్ సెలసు విల్లు." చంద్రా. ౨, ఆ.

సెల్లా. వై. వి. అంచుకమ్ములులేని తెల్లవస్త్రము*. "ఉ. పూనికతోనెల్ బురుసుపూలగిపావడగేలుగొల్పియుం, సైనబటూరి బల్పి ఱుఁదునందుముడించినసల్లు దల్చెను, ల్లానెఱిమించెకెంగలువలం గల పుప్పొడిగప్పగొన్నదాం, బూవడసైకతంబుపయిఁ బున్నరు పెన్నెలగాయుకైవడిన్." భాను. ౪, ఆ.

సెల్లఁడు. వై. వి. శల్యుఁడు. "అ. సెల్లుఁడట్లునేలఁద్రెళ్ళి చచ్చిరలేచి, యుంచలుదుడిచిపోసుచు నొయ్యనరిగె." (అచ్చు పుస్తకమునందు "శల్యుఁడట్లు" అని యున్నది. అప్పుడు యతి లక్షణమునకు దోషము.) భార అది. ౭, ఆ.

సెవ. వై. వి. సెగయొక్క రూపాంతరము.

సే.

సేకము. ఉభ. వై. వి. సెగ.*. "వ, గీ. కుముదముకుంభటిసేకముల్ గోరువారు." పంచ. వేం. ౧, ఆ. (ఇది విచార్యము.)-సం. అ. పుం. 1. చల్లుట; 2. తడుపుట.

సేకరము. వై. వి. సంగ్రహము.

సేకరించు. యు. దే. అ. క్రి. తెప్పిటిల్లు. "వ. మదములం దాటించినపూటలకుంబుతెగ్గలంబునఁ మ్రొగియు నగ్గలిచెదమోఁగరించుచుగొని కొన్నియదుకులుతనిసేకరించుకొనియుంచుచుగాఁబటుతల గరవరుల వెలుఁగుచున్నది" పాన్డు. ౪, ఆ.—వై. సం. క్రి. సంగ్రహించు

సేగి. దే. వి. 1. నష్టి. "క. మీసేకులల్లవచ్చిర, వేదఱుకుఁడు" హరి పూ. ౫, ఆ. "క. వెలగొనియమ్మినబందమును, విలిచినపిలిచి వాఁడువేగమెదానం, గలలాభముఁదారిఁదకుఁ, గలవేగియునేయిఁగయుబుడఁగాఁదగుఁబిదపన్." విజ్ఞా. ప్రా. కాం.—2 ఆపద, కీడు "తే. అల్పపాలకరాలకుఁడల్లనల్ల, నడుకువెట్టంగదంగిన నదుకుబట్టి, గాలఁడైన్యములాఁటనయొగ్గదిదీప్త, నడుకువట్టిఁగలదనేఁడకులసేగి." గామా. 3, ఆ.

సేచకము. సం వి. ప. పుం. మేఘము. విశే. 1. చల్లునది. 2 తడుపునది

సేచనము. సం. వి అ న. 1. చల్లుట. 2. తడుపుట; 3. ఓడలోఁజొచ్చిన నీర్లువెలికిఁ బోఁజల్లెడు బొక్కెన.

సేదుకట్టు. దే. వి పాలెవాని పాదవవికేషము.

సేతువు సం వి. ఉ. పుం 1. కట్టకట్టు, 2. ఉలిమిరికి.

సేద. వై. వి శ్రమము, బడలిక* "క. వలదీఁఫలమూలాదులు, నలువునఁదెచ్చెదవీయనసుదుఁడుముద్దుగా, మటవలనులు ద్రావుడుసే, దలుచాయఁగనుఁడుఁబవనతనయుఁడుకలిగెన్." రా. కిష్కిం, కాం.

సేదగొను. ద్వ. అ. క్రి. (సేద+కొను.) బడలు, శ్రమము నొందు "క. చిక్కువిడువకాని చెయ్యువలసేద గొన్న, యన్ను మిన్నుల." అచ్చ. అ, కాం.

సేద్యము. వై. వి. పయిరుపెట్టుట, కృషి*.

సేద్యకాఁడు. ద్వ వి. సేద్యముచేయువాఁడు, కృషీవలుఁడు.

సేన. ఉభ దే. బహుళ. (వాఁడువచ్చి సేనసేపైనది) సం. వి. అ. స్త్రీ. దండు, సైన్యము.

సేనము. దే. వి. చిన్నయులి, బంగారునకొడియులి. (అవి గొందఱు.) (ఇది పానము అని కొన్నిచోట్ల వ్రాయఁబడి యున్నది.

సేనాంగము. సం. వి. అ. న. రథగజతురగపదాతి చతుష్టయము.

సేనాని. సం. వి. ఈ. పుం 1. కుమారస్వామి; 2. సేనాధిపతి

సేనాముఖము. సం. వి. అ. న. 1. సేనయొక్క అగ్రభాగము; 2. మూడు రథములు, మూడేనుగులు, తొమ్మిది గుఱ్ఱములు, పదునేను కాల్బలముగల సేన.

సేపు. దే. వి. కాలము. ("ఇంచుకసేపు" మొ.)

సేబాసు. దే. అవ్య. సెబాసుయొక్క రూపాంతరము. (చూ. బలి.)

సేమంతిక. సం. వి. అ. స్త్రీ. చేమంతిపూ. "శ. సేమంతిగాన్తకంచిత, హేమంగమలికుచోన్నతత శిఖయ, శ్రీమంతంబైగొబ్బున, హేమంతము దోఁచెమఱచుఁదేచెలిరవులన్." భాగ. ౧౦, స్కం. పూ. (మొదటిరూపము సేమంతి. ఈ. స్త్రీ.)

సేమము. వై. వి. 1. ఉన్నదిచెడకుండుట; 2. శుభము.

సేరి. దే. విశే. ఉనాయముగానిదొంతము.

సేరు. దే. వి. 1. అఱువదినాలుగుడబ్బులయెత్తువట్టెడు కూఁకటిపరిమాణము; 2. ఇరువదిడబ్బులయెత్తు; 3. ఇరువదినాలుగు తులములయెత్తు.

సేల. వై. వి. వస్త్రము. "సీ. మొనసినతమిఁబోఁకముడిదివ్వఁదెసఁగఁగాఁజనిఁజనునువల్వ సేలకోఁడ." య. ౨, ఆ.

సేలు. దే. వి. పాలుయొక్కరూపాంతరము. (అప్ర.)

సేవ. సం. వి. అ. స్త్రీ. శుశ్రూష, కొలువు.

సేవకము. సం. వి. అ. పుం. సింకరిపె, ప్రసేవకము.

సేవకుఁడు. సం. వి. అ. పుం. కొలువుసేయువాఁడు. విశే. కొలుచువాఁడు.

సేవనము. సం. వి. అ. న. 1. కొలువు; 2. కుట్టు.

సేవి. సం. వి. న్. పుం. సేవకుఁడు, కొలువుసేయువాఁడు.

సేవించే. సం. స. క్రి. కొలుచే. (సంసేవించే అనియు.)

సేవిక. సం. వి. అ. స్త్రీ. సేవియ. "సీ. గోధూమసేవికాగుచ్ఛంబులుబ్బార్చి ఖండశర్కరలతోఁగలపికలపి." శై. ౬, ఆ.

సేవితుఁడు. సం. విశే. (అ. అ. అ.) సేవింపఁబడినవాఁడు.

సేవియ. వై. వి. గోదుమసూకతో సన్నగాతాలికలుచేసిపాలుపోసి వండెడు భక్ష్యవిశేషము. "సీ. తెగినజందెములేలతెచ్చెదరనఁగాళ్ళరినుఁ దివిసన్నసేవియలుగాని." శై. ౮, ఆ.

సేవె. వై. వి. సేవియయొక్కరూపాంతరము. "సీ. అనకువెన్నెఁదార్చితునిచిసీవెలుచేసివెన్నెలపాలనుదాన్నెసర్చి." య. ౨, ఆ.

సేవ్యము. ఉభ. దే. వి. దున్నిసిద్ధము చేసినది. పొలము సం. వి. అ. న. 1. వట్టివేరు, 2. నీటివట్టివేరు, విశే. సేవింపఁదగినది.

సేస. వై. వి. 1. అక్షత, "సీ. మందారమకరందమానముల్ పవమానసిర్గళకరముల సేసచల్ల." వసు. ౬, ఆ.—2. సేసఁబ్రాలు, "అతివయతికరోన్నమితాయితభుసౌఁదలసేసచల్లె." వసు. ౬, ఆ.—3. పాపట*.

సేసఁబ్రాలు. ద్వి వి. బ. తలఁబ్రాలు. "లీలఁబార్వతిసేసఁబ్రాలుకిదృశాంకబోసె." హర. ౫, ఆ.

సేఁకొప్పు. ద్వి వి. కొండసిగ. (చూ. ముక్కలించు.)

సేళము. దే. వి. ఒకనాకుచెట్టు, కారింది.

సై.

సై. వై. ఉప. సహాసర్థార్థకము. (సైదోఁడు మొ.) (మొదటిరూపము సయి.)

సైంధవము. సం. వి. అ. పుం, న. ఇందుప్పు. పుం. గుఱ్ఱము విశే. సింధుదేశముపుట్టినది.

సైంహికేయుఁడు. సం. వి. అ. పుం. రాహుగ్రహము.

సైఁచే. వై. అ. క్రి. 1. ఓర్చుకొను; 2. రుచించు*. (నాకదిసైఁచదు.) స. క్రి. ఓర్చు. (మొదటిరూపము సయిఁచే. ఓర్చుకొనుటకు.—"ద్వి. ఇంచుకసైపు సయించుమీవింక." భాగ. 3, స్కం.)

సైఁదము. దే. వి. గోదుమపిండి. "సీ. పాయసంబులుగారెలపూపములు సైఁదపుఁబిండివంటలు పప్పుసు పలయునటి, ఫలశాకములుకందఁబంపుఁడు." భాగ. ౧౦, స్కం. పూ.

సైఁపు. వై. వి. ఓర్పు. "ప్రబుద్ధాత్మజనాశనమట్లుచేసినఁ దాఁకిసైఁపఁజన్నయని." భార. ఉద్యో. 3, ఆ. (మొదటిరూపము సయిఁపు.)

సైఁపుడు. వై. వి. ఓర్పు. (మొదటిరూపము సయిఁపుడు.)

సైకతము. సం. వి. అ. న. 1. ఇసుకదిబ్బ; 2. ఇసుకనేల.

సైకము. దే. వి. సూక్ష్మత్వము. "ఉ. కి. కలహాశీలరాక్షసిసయికంబులేదు." భార. అను. ౫, ఆ.—విశే. సూక్ష్మము. "క. సడుమెంతసైకమోహలా, సిడికిటిలోఁజడఁగు" విజ. ౨, ఆ. (మొదటిరూపము సయికము.)

సైగ. వై. వి. హస్తాదులసంజ్ఞ. (మొదటిరూపము సయిగ.)

సైజు. ఆం. వి. ప్రక్క, పుట.

సైతము. వై. అవ్య. కూడ. "ఉ. మేముసైతముగా, వాఁచినవారియట్లగరువంబునఁ గన్గొనచుంటిమీవ్రభుఁడా." క. పు ౬, ఆ. (మొదటిరూపము సయితము)

సైతవాహిని. సం. వి. ఈ. స్త్రీ. బాహుదయనెడునది.

సైతాను. హిం వి పిశాచములయధిపతి.

సైదోఁడు. ద్వి. వి. (సై+తోఁడు.) తోడఁబుట్టువు. (చూ. పొందు. విశే.)

సైద్ధాంతికుఁడు. సం. విశే. (అ. ఈ. అ) సిద్ధాంతము తెలిసినవాఁడు.

సైనికుఁడు. సం. వి. అ. పుం. సేనాధిపతి. విశే. సేనతోఁజేరినవాఁడు.

సైన్యము. సం. వి. అ. న. సేన పుం. కృష్ణునిచేరిగుఱ్ఱములలో నొకటి. (చూ. రథ్యము.) విశే. సేనతోఁగూడినది.

సైరంధ్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. (చూ) గట్టువాలు; 2. అంతఃపురముకావలికత్తె, 3. సంకరజాతిస్త్రీ.

సైరణ. వై. వి. సహనము. (మొదటిరూపము సయిరణ.)

సైరించే. వై. అ. క్రి. సైరణచేయు. "ఎ, గీ. వేదియాహారముసనివేదనక్రియను, సఫలజీవులనిష్టనిత్యంబుసమయఁ జేయునీవరమునవిభుసిద్ధుఁడైన, నిగుడుసైరించునేలోకహితవిచార." నిరు. 3, ఆ. (మొదటిరూపము సయిరించు.)

సైరికము. సం. వి. అ. పుం. దున్నెడియెద్దు. విశే. సీరసంబంధమయినది. (సీరము=నాఁగలి.)

సైరికుఁడు. సం. వి. అ. పుం. దున్నెడువాఁడు, హాలికుఁడు.

సైరిభము. సం. వి. అ. పుం. 1. కారుపోతు; 2. స్వర్గము.

సైరేయకము. సం. వి. అ. పుం. తెల్లగోరంట, ములుగోరంట. (అనికొందఱు.)

సైలరు. ఆం. వి. ఓడలమీఁద పనిచేయువాఁడు

సొ.

సొంటి. వై. వి. శుష్కము చేసియెండఁబెట్టిన అల్లము.

సొంటు. వై. వి. తప్పు, దోషము*. "శే. వెంటనరుదెంచుతనమచ్చికంటిశిరు, సొంట్లుసాధింపఁగడకంటఁజూచుకొనుచు." కుక. ౨, ఆ.

సొంతము. వై. విశే. స్వకీయము. (ఈ యిల్లు నాకుసొంతము.) (వృత్తియందు వికల్పముగ అంత్యవర్ణలోపము. సొంతపని.)

సొంపిల్లు. దే. అ. క్రి. సొంపగు. (చూ. సొంపిలు.)

సొంపు. తె. వి. 1. సమృద్ధి; "క. భూసురవరులకురత్నవి, వాహాలంకారభేదసముదాన, శ్రీసొంపుసంపన్నులై, శేషాంగరంథములందు శ్రీకదితుండగుచుఁ." మార్క. ౮, ఆ. "శోకముం డలము సొంపులాత్మమెచ్చుచు" పర. ౨, ఆ.–2. సంతోషము; "ఉ. తాపసాగ్రసర పేరు పెంపువెలుఁగింపుచు సొంపుజనింపవాఘ్రుడుఁ." రామా. ౪, ఆ.–3 ప్రసన్నత; "సొంపుపడు పందురుఁడు." య. ౧, ఆ.–4. సుఖము, "ఉ. అ, చ్చోవనియుచ్చు విర్పులను సొంపులమించుద పెంపువెలుఁగఁ." రామా. ౫, ఆ.–5, సౌందర్యము. "సీ. కాలుకసేయఁగసమ్పుగాదమపాయపు వారముందముల్ కృపతో సొంపుచూచితాచి" వ. ౧, ఆ.

సొగటాలు. తద్వ. వి. బ. (సొగపు+ఆటలు) పగడసాలాట. "క. జగిగలకెమ్మోవులఁజాలు, పగవ్రుల నిగనిగలు దేలునవ్వులతోఁ, దగసందటొక్కమొగిస్తు, సొగటాలాడుదమటం చుమదతులు పల్కన్," దమ. ౧, ఆ. (సంధివిషయంగొదవర్ణలకారములు) (వృత్తియందేకవచనాంతము.) "సొగటాపారెలు." కవి. 3, ఆ.

సొగటు. దే. వి. వాదు. "శీ భగలింటిపగలచే సొగటాండు భూఁదీఁగెపదుత్రుపనెత్తురువాడుదెత్తె." అని. 3, ఆ.

సొగపు. వై. వి. చొక్కు, పారవశ్యము. "ద. సొగపునరాజనందనిచూపులునిచ్చఁదరంతరంబులన్." నై. 3, ఆ. "క. పిడుపకమిగానము సొగ, పిడుపయుముఖె పాడుఁదపులయుగే పాటం, బడిగివవారలుబిదలె, కాడిమెలుగట్టకుఁడమతనిఁగోఁటఁబనియేలా." అము. ౫, ఆ.

సొగయిక. వై. వి. సొగపు, చొక్కు, పారవశ్యము.

సొగయు. వై. అ. క్రి. 1. చొక్కు, పరవశత్వమునొందు*, "క. నెత్తురుపడిసిపసుర్భా, యత్తుండై సొగయుటయును" భార. ఉద్యో. ౪, ఆ.–2 మూర్ఛిల్లు*. "శే నైమలయుక్కుముఁడు నేలవ్రాలి సొగపె." (చూ. వెలకటిభాగము.) మార్క. ౬, ఆ.

సొగసు. వై. వి. 1. అందము*. (దీనిఁ జామువారు సొగయుడు రని వ్యుత్పత్తి.)

సొగసుకత్తె. వై. వి. విటకత్తె. (చూ. సొగసుకాఁడు.) విం అందకత్తె.

సొగసుకాఁడు. తద్వ. వి. విటకాఁడు. "ద. వన్నెకాఁడనై, కలయమెలంగుచల్ సొగసుకానికినెత్తులుపెట్టలేమునా, దలకదకు దంచునిటునప్పుడురవ్వరిఁబన్పలాడికల్." చంద్రా. ౧, ఆ.–విం. అందగాఁడు.

సొగియించు. వై. అ. క్రి. ముఖించు. "ఉ వందనచారునత్రకము పంక్తికొ్తుర్ధకీర్తికంబున, బృందికలాంఛనభ్రమరసంగమనోజ్ఞముసైవయట్లగా, బిందుసరస్సులంబ యరవిందములగా సొగియించియున్న యు, య్యిందిరచూచుఁగారఁబ్బనవింపఁజూపులత్తి బింతరిన్." ఆశ్వ. ౧, ఆ.

సొగియు. వై. అ. క్రి. ఇంకు*. (చూ. సొరదోఁకి.)

సొచ్చెము. వై. వి. పెద్ద, అధికము*. "ఉ. ధనేశునిధుల్ తమ యప్పుపడ్డికిన్, వచ్చిన సొచ్చెమంతసు మనల్పుడురవ్వరిలోని కోమటుల్." శశాం. ౨, ఆ.

సొజ్జ. తె. వి. విద్యామువేఁచి పండినయన్నము.

సొజ్జబూరె. తద్వ. వి. భక్ష్యవిశేషము. "సీ. సొంగరంబులు సొజ్జబూరెలొఁగుఁజ నేతిలుక్కరలతో పెలుచక్కలములు." శశా. 2, ఆ.

సొటసొట. తె. వి. కార్పణ్యము.

సొటసొటవోవు. తె. అ. క్రి. (సొటసొట+పోవు.) గ్రుంకుచు. "క. దిటచెడి కదిసులుగొని సొట, సొటవోక వెతలకుందుచూడక." సాంబ. ౫, ఆ. (చూ. సొటొసొటవోవు. "సీ. ఉత్తాందముఘుఁడయించుజాతియందలు సొటసొటలు పోవన్న వాకొథరాంగి." విజ. 3, ఆ.) (ఈ యర్థమునందు సొటసొటలాడు అను రూపము మిక్కిలి వాడుకలో నున్నది.)

సొట్ట. తె. వి. చొట్టయొక్క రూపాంతరము.

సొడ్డు. దే. వి. న్యూనత, కొఱఁత*. "చ. వం, గడయునకెల్ల సొడ్డు నిసఁగాదటంచునేనలపిన్నవాదవే, ర్పడితిపలన్నఁబోక్రన." పా. ౨, ఆ.

సొత్తు. వై. వి. సొమ్ము*.

సొద. వై. క. పీనుఁగునుగాల్చుటకుఁబేర్చిన కట్టెలు లోనగువాని ప్రోగు.

సొన తె. వి. 1. స్రుక్కులోనిజిగ; 2. దండలోనగువానిమీఁది నూఁగు, "సీ. సొనదేటిసొలమరించినతెవాలియట్ల యూటరాలు పుగఁడ్డయండుఁదొరిఁగి.' పాన్చ. ౬, ఆ.–3. ఊటకాలువ;

సొనచిక్కుఁడు. దే. వి. ఉపకాయవంటికాయలుగల ఒకానొక చెట్టు.

సొన్నము. వై. వి. 1 బంగారు, "సొన్నపుసన్నసేలకటిఁజుట్టి." విజ. ౨, ఆ.–2 మాడ "శే. కోటిసొన్నాలుదక్షిణనొసఁగి నారు." నై. ౮, ఆ. (వృత్తియందు మువర్ణలోపమును అంత్య వర్ణమునకు దీర్ఘంబునగు. "సొన్నాలంకయు.")

సొన్నారి. తద్వ వి. (సొన్నము+అరి.) అగసాలివాఁడు. (చూ. కమ్మటము)

సొబగు. వై. వి. చక్కఁదనము, సౌందర్యము*.

సొబగుండు. వై. విం. చక్కనివాఁడు. "క. తాహూడిపీకుఁ గుశలమె, పీయునపెద్దోరియందు నిత్యప్రేమం, బైమెలఁయుట్టి సొబగులు, పీయుగరేతంకఁసిపుడు నెమ్మదియుమదిన్" భార. ఆర. ౫, ఆ.–విం. విటుఁడు*. "బలియుండాసొబగుండు భావభవదర్ప భ్రాంతుడైవచ్చి." భార. విరా. ౨, ఆ.

సొబను. తె. వి. బడబదూలు. అం, భా.

సొమ్మ. వై. వి. మూర్ఛ*. "సొమ్మదలిసి," అర్వ. యు, కాం.

సొమ్మగొను. తద్వ. అ. క్రి. (సొమ్మ+కొను.) సొమ్మసిల్లు. "క. నొచ్చఁబడివాఁడుసర్దయు, సుప్పరమద్రుపంగనార్చియుకవాలుందూ, పర్వాలము ద్రిమ్మరిపయిం, గుత్సనదరించపసొమ్మగొనియుండుసెదన్." అర్వ. యు, కాం.

సొమ్మవోవు. తద్వ. అ. క్రి. (సొమ్మ+పోవు.) సొమ్మసిల్లు "శే. సొమ్మవోయి, పడియునాతఁడుచూడుముభయముఁనొంద." హరి. పూ. ౬, ఆ. (చూ. సొమ్మలువోవు "ద సొలసియుకందుకితి పయిసొమ్ములువోయునచేతఁబ్లిరిన్." ఉ. హరి. ౪, ఆ)

సొమ్మసిల్లు. వై. అ. క్రి. మూర్ఛిల్లు. (యూ. సొమ్మసిల్లు. "క. అని యూకగునాకుంజనితె, చ్చినసొమ్ములుగాంచి సొమ్మసిలితెలిసి" రామా. ౫, ఆ.)

సొమ్ము. వై. వి 1. ధనము; "ఎక్కుడుసొమ్ముగలవాఁడనెంతయుర్థం బైనయఁచ్చినిమ్ము బలిచెద." మార్క. ౧, ఆ.–2. ఆభరణము*; 3. గోధనము*; "సీ. దొడ్డిపట్టుంగొమ్ముదొరపాసులయొద్ద సొమ్ములసొమ్ములసొంపుసెలఁగ." అర్వ. బాల, కాం. (ఇది రెండర్థములకు నుదాహరణము.)–4. అధీనవస్తువు*. "ఉ. చక్రముతో

ఘనుఁ గదయుఁ శార్ఙ్గముఖడ్గముఁ జక్రరత్నమో, విక్రముఁడైన దేవుఁడు త్రివిక్రముఁ డొప్పులు." పారి. ౩. ౬, అ.

సారంగము. వై. వి. సుపావళిశోలిచినరంధ్రము.

సారగు. దే. అ. క్రి. చిలుకు. "సీ. వెలయు నీవెన్నెల తెలుపున జాములమాపు చీఁకటి హెచ్చి సారగుచున్న" లక్ష్మీ. ౨, అ.

సారదోఁకి. దే. వి. దురాచారుఁడు. "సీ. వర్గశకరము సుజాత్యులకబ్బు బ్బసారదోఁకితనము సాగియుండు." భల్లా. ౧, అ.

సారపు. దే. విశే. కృశము. (చూ. సారపు. విశే.)

సారము. వై. వి. 1. కంఠధ్వని, 2. షడ్జాది.

సారిది. దే. వి. 1. వరుస; 2. క్రమము.

సారుగు. దే. అ. క్రి. మూర్ఛిల్లు. "క. అల్లల నయనవిపదనము, తెల్లఁగ విని మొదలు వాఁడు నిం మోకవడిలోఁ, దెల్లెడి కదలికవలెనో, నెల్లయునిట్టు సారి శిఖరమ్మైఁబడియుఁ." ఉ. రా. ౬, అ.—వి. మూర్ఛ. "వ. స్రైఁద్రైఁ దిరుఁగుసారుకుఁ డరంబడిపారలి." పా. 3, అ.

సాఁఱి. దే. వి. తుంబికి (దీనిభేదము చేతిసాఱి.) (చూ. సాఱు.)

సాఱు. దే. వి. సాఱుకు మొదటి రూపము. "చివికింవలఁగాదిన సెట్టి సాఱుసిపలు." పంచ. వేం. ౧, అ.

సాలపు. దే. వి. 1. పారవశ్యము, "జిలిబిలిముద్దుఁబల్కుల సాలపలగారి" రసి. ౫, అ.—2. వైముఖ్యము "ఎ, గీ. వారి రాయంచగుమిగూడి పదిమమునపు, చెలువగలుఁ దంగఁజనువాటి సాలపుడలఁపు." విజ. 3, అ.

సాలయిక. దే. వి. వైముఖ్యము "వ. అలయిక సాలయిక లనోక వింతయు యొక్కరంబుఁజూపు దూపులవకుం జూపోవక." కళా. ౬, అ.

సాలయు. దే. అ. క్రి. 1. మూర్ఛపోవు; "శే. అక్కుఁగరవతియు, సాలసీవేగయూనోఁ తెలిసినిలిచి." పారి. ౩. ౧, అ.—2. పెనుదీయు; "క. రానా, మరునకుఁదోఁడుపడివచ్చిసాలయుటనిపరే." పాంటో పాఖ్యానము.—3. వైముఖ్యమునొందు; "సీ. సూనుఁడు నత్తకు మూర్ఛలకు దేవపిత్రతిథిపూజనములయందు సాలయు." భార. అను. ౪, అ.—4. వైరస్యమునొందు. "సీ. రాముఁడన్నియుఁబడి నాఁడు దసాలయక యున్న వేల్పులంతొల్లియున్నఁ బొగడ." లక్ష్మీ. ౫, అ.

సాలిమిడి. దే. వి. పాము, మూర్ఛ. ఆం. భా.

సావ. దే. వి. నవయుత్కృష్టరూపాంతరము (అమ్రేడితముగునో సావసావ. "శే. ఇరుగుపొరుగులడంతకులేపురేఁగి, సంగమున బటనో లాడి కరకదూడు, సావసావలు విన్నమాత్రన నవ్వుచునుంచు, మున్నధునిదారిగొఱియ మునుపకలఁడు." హంస. ౫, అ.)

సాసాయించు. దే. క్రి. కుందలించు, హెచ్చరించు.

సో.

సోఁకు. దే. అ. క్రి. 1. తగులు; 2 గ్రహావేశించు. వి. 1. స్పర్శము, "క. సోఁకునెఱుఁగు శక్తి వర్తనకటం బ్రధరింపను." భార. అర. ౨, అ.—2. రాక్షసుఁడు. "క. అసోఁకు జోదుఁడైకాని, రోషంబున నింటివారి ప్రాయం దిరుగక, వాని కోరుల బడిబడి, నేరి కలంచుటయు వాఁడు హెచ్చనికక." అచ్చ. యు. కాం.

సోఁకుఁజొక్కు. వ్య. వి. (సోఁకు + చొక్కు.) మూలానక్షత్రము.

సోఁకుటొజ్జ. వ్య. వి. (సోఁకు+ఒజ్జ.) శుక్రుఁడు, దైత్యగురువు.

సోఁకుడు. దే. వి. 1. స్పర్శము, "దయ్యమువేసుపెరికి చిత్తంబగు సోఁకుడు." చంద్ర.—2. గ్రహావేశము; "శే. కాఁగియున్నదిమిగులసంగంబుచూడఁ, గలవరించుచునున్నది కలదోయేమొ, సోఁకుదల్లనవ్వానికేదావవలయు, భామవనిపల్కెనాతక్వభామసకుచు." విజ 3, అ.—3. పిశాచము, "సీ. ఈపికంబులఁ జూచియుండీవరేత్తణ చెదుగుసోఁకుఁడులంచుఁ జడిసెనేమొ." రసి. ౪, అ.—4. రాక్షసుఁడు. "ఉ. బల్లిదులై జగంబున నవార జెఱుపంగల యట్టిమిరయు, ట్టల్లమునందు సోఁకుడులకొంపొకకొండఁగఁజూచి కెల్లఁకో, యల్లోకపట్టసం గదచియేఁగఁగ నేరవిమించుఁగుల్లిక, మొల్లపుఁగాఱు గానలకుమున్నరకంగొనిపోవఁజాతురే." అచ్చ, బాల, కాం.

సోఁకుడుముడుఁగు. దే. వి. ఓషధివిశేషము.

సోఁకుదయ్యము. వ్య. వి. వాయువు, స్పర్శనము. రుక్మి. 3, అ.

సోఁకులఱేఁడు. దే. వి. నైరృతి, మూలఱేఁడు.

సోఁగు. వై. వి. సరము. "సీ. ఒకసోఁగునరసముఁ బ్రాఁగెవృక్షముఁ గొమ్మునుశివద్దను త్యాల సోఁగుఁబోలె." కాశి ౧, అ.

సోఁపు. దే. వి. ఒకానొక సంబారప్రభేదము.

సోఁపుఁబిండి. వ్య. వి. దంచిన పిష్టము, దముడి.

సోగ. దే. వి. దైర్ఘ్యము. "సీ. కలికమైనొక టలిలఁగ్రొల్లుణిగకు వాలుగసోగలుపేలుడించి." భార. విరా. ౨, అ.—విశే. దీర్ఘము. "సోగమెడ." భల్లా. ౪, అ.

సోజరు. అం. వి. సైనికుఁడు.

సోడు. దే. వి. మూడబట్టు, బ్రహ్మరంధ్రము. "క. నీరగుతనువున దివాన్ని, మోదముపాంద్రమయిసోడుమవైడు." భార. అను. ౨, అ.

సోఢ. సం. విశే. (బు. ఈ. ఋ.) 1. ఓపువాఁడు; 2. ఓర్చువాఁడు.

సోఢము. సం. విశే. (అ. అ. అ.) ఓర్వఁబడినది. (అపరాధములో నగునది.)

సోణము. దే. వి. నాసామూలము. "శా. ముక్కు, నాల్కకొనదనమై యునర్చపడి సోణాలంట మూర్ఛాదడు." ఆము. ౫, అ.

సోద. దే. వి. గద్దె, గార.

సోదన. వై. వి. 1. శోధనము; 2. శకునార్థము రామాయణము మొదలైన గ్రంథములయందు దారము వేసి శోధించుట. "సీ. పతి వచ్చుఁజనవలెనె చాలించునాయని దైర్యంబు వదలి సోదనలు చూచి." రుక్మాం. 3, అ.

సోదరి. సం. వి. ఈ. స్త్రీ. 1. తోఁబుట్టినది.

సోదరుఁడు. సం. వి. అ. పుం. తోఁబుట్టినవాఁడు.

సోదర్యుఁడు. సం. వి. అ. పుం ——వై.——

సోదించు. వై. స. క్రి. శోధనచేయు (చూ. సాంటు.)

సోది. వై. వి. రాఁగల కులు కేమనుట చూర్పిచేయు ప్రశ్నము. "శే. వనితయిటువచ్చినీశ్వరనీవలయుసోది, గొనుము." ప్రభా. ౫, అ. (మొదటిరూపము సోదియ.)

సోదికత్తె. వై. వి. సోదిచెప్పునది, దైవజ్ఞ. (మొదటిరూపము సోది కత్తియ.)

సోదెము. వై. వి. సోద్దెముయొక్క రూపాంతరము. "ఎ, గీ. సోదె మాపాడికేటాడి యాడరాదె." శు, రా. ౭, అ.

సోద్దెము. వై. వి. ఆశ్చర్యము. విశే. ఆశ్చర్యకరమైనది.

సోధ్రకము. సం. వి. అ. పుం. బిల్లి.

సోన. దే. వి. 1. అల్పవర్షము; "క. కురిసెనిరిసోనవానలు." రామా. ౪, అ.—2. వర్షము. "చ. మెఱుఁగులుఁగరితంబులున మిక్కిలి సోనయుఁగలుమేఘముల్, గిరికోనసొవ్వనారవములీల రణకేళిడాడినొవ్వుకుఁ, దఱుమగభూవఁదుర్గతిబిత్తానమువర్వ గళవ్రజంబుపె, గ్లాఁలుచునెత్తురుల్దొరుఁగుచుండనాగింబడి యున్కినత్తఱి." భార. ద్రో. ౧, అ.

సోనంగి. దే. వి. శునకజాతి. (చూ. సోనంగి.)

సోపనము. వై. వి. మెట్టు. "ఆ. నేతికుండమోచియేతెంచుఁ సోవ, నాను వ్రాఁకునైపుణంబుగలుగు." భార. శాం. ౫, అ.

సోపప్లవుఁడు. సం. వి. అ. పుం. రాహుగ్రహపట్టఁబడినవాఁడు. (చంద్రుఁడు, లేక సూర్యుఁడు.)

సోపానము. సం. వి. అ. న. మెట్టు, ఆరోహణము. (చూ. సోపానము.)

సోబ. వై. వి. వ్యాధివిశేషము, శోఫ.

సోబతు. హిం. వి. తోడు, సహవాసము.

సోబనము. వై. వి. మంగళము. "క. వివరింపనెవ్వరులేదిఁక, నవిదకు సోబనపుఁజాలికమొనరింపంగా, జవరాండ్రుఁబనుపుడు." య. ౪, అ.

సోబాన. వై. వి. ఒకవిధము పెండ్లిపాట. (చూ. సువ్వాల.)

సోబె. వై. వి. ఓర్పు. (మొదటిరూపము సోలియ)

సోమ. వై. వి. 1 శ్రమము, "ద్వి. ఇతఁడు, సోమగోల్వఁగ లేఁడుసుకుమారమూర్తి." పారి. ౧, భా.—2. పరాక్రమము. "ద్వి. ఉరుమవేధంబులుచుత్తమాశ్వములు, సరిదిరథంబులు సలరుకాల్బలము, సోమమైసవరంబుచుట్టునుగాచి." గా. యు, కాం. (చూ. సోమము.)

సోమకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. కరపుదోసె.

సోమధార. సం. వి. ఆ. స్త్రీ. ఆకాశగంగ.

సోమపీథి. సం. వి. న్. పుం. యజ్ఞమునందు సోమపానము చేయువాఁడు. (చూ. సోమపీతి.)

సోమప్రఁడు. సం. వి. అ. పుం. ——వై.——

సోమము. ఉభ. వై. వి. పరాక్రమము. "క. అమితముని దానింగొనఁ, గాముదివిజులట్టియొక్కభుగమాభగముగ్, సోమ మునఁదాఁకిదివిజం, గ్రామంబారెంటఁ యొక్కఁడురథసముఁడ్." భార. ఆది 3, అ. (సోమమియొక్క రూపాంతరము)—సం. అ. పుం. 1. తిప్పతీఁగ; 2. జలము, 3. కర్పూరము; 4. దినమునొయొక్క పదునారవభాగము. (చూ. దినము.)

సోమయాజి. సం. వి. న్. పుం. యజ్ఞముచేసినవాఁడు.

సోమరాజి. సం. వి. ఈ. స్త్రీ. కారుగర్వేలి.

సోమరి. దృ. విశే. (సోమ+అరి.) అలసుఁడు, మందుఁడు. "సోమరిగాలి." పాం. 3, అ.

సోమవల్కము. సం. వి. అ. పుం. 1. వెలితంత్రి; 2. ఈఁదు.

సోమవల్కలము. సం. వి. అ. పుం. వెలితంత్రి.

సోమవల్లరి సం. వి. ఈ. స్త్రీ. సోమదతార.

సోమవల్లి. సం. వి. ఈ. స్త్రీ. తిప్పతీఁగ.

సోమవారము. సం. వి. అ. పుం. ఒక వారము. (ఇట్లు ఇందువారము మొ.) (చూ. వారము.)

సోమసూత్రము. సం. వి. అ. న. 1. పానవట్టమునుండి నీళ్లుపోవుదారి; 2. సోమసూత్రమువంటి ముఖభాగముగలిగిన రోపాపాత్రవిశేషము.

సోమాసి. వై. వి. సోమయాజి.

సోమించు. వై. అ. క్రి. 1. కరిపోలు "క. ఒరునిమొదుగుకో, సోమించి మురాంతకాసుఁడుఁడు." ఉ, పారి ౪, అ.—2. పరాక్రమించు; "ద్వి. సోమించి విజయల స్ఫురింపుఁచూచి, రాముఁడాభార్గవరాముధంగించె." గా. యు, కాం.—3 విజృంభించు; "ద్వి రాముంసుముఁడునిరముతి వివెవుడు, సోమించి యాడదు మ్రక్కించైక' రా మం, కాం—4. వ్యాపించు. "క. నేమమునసభలచివచి, త్రోపముంబుఁవాతవగుచుసోమించుటలే, నెమయిపరుఅయినర్వము, నైమిఅపెడకొండవంబుల వాధా." కవి ౬, అ.

సోమిద. వై. వి. తిప్పతీఁగ

సోమిదము. దే. వి. కలబంద.

సోమిదమ్మ. వై. వి. (సోమిద+అమ్మ.) సోమయాజిభార్య.

సోమిసాని. వై. వి. (సోమిద+సాని.)——వై——

సోము. వై. వి. సుఖము. విశే. అప్పము "చూపులువిషమూర్తు లకుసోముగ" భో. ౨, అ.

సోముఁడు. సం. వి. అ. పుం 1. చంద్రుఁడు; 2. శివుఁడు, 3. కుబేరుఁడు, 4. వాయువు, 5. పితృదేవత, 6. ఒక వసువు; (చూ. వసువు) 7. ఒకవానరుఁడు.

సోమెద. వై. వి. ఒకవిధము కూరాకు, సోమవల్లరి

సోమోద్భవ. సం. వి. ఆ. స్త్రీ. నర్మదానది.

సోయగము దే. వి. అందము, చక్కఁదనము. "సీ. అతిమునిత్యము సోయగముమించినవ్రాలువరుసతోనిరుగలవ్రాయునేర్పు." వి క్రే. ౧, అ.

సోరంగి. దే. వి. మత్స్యవిశేషము.

సోరణగండ్లు. దే. వి. బ. (సోరణము+గండులు.) గవాక్షము. "ఎ. గీ. మలయమారుతమేతెంచ నలిరుటాకు, గములనందులు సోరణగండ్లఁజొఁగ." భాను ౨, అ. (వృత్తియందేకవచనాంతము. "వ. మొఱుంగు కుంపుజా సోరణగండి చిఱుతవెన్నెలసోఁకున." ఉ, రా. ౬, అ. చూ. అలుపుల్లు)

సోరణము. దే. వి. గవాక్షము. (చూ. పట్టియ మూడవయర్థము.)

సోరు. దే. వి. సోరువు, పెట్టువు.

సోరువా. హిం. వి. మాంసపుచారు.

సోర్ణగండ్లు. దే. వి. బ. సోరణగండ్లుయొక్క రూపాంతరము. "ఎ. గీ. తెల్లవాఱుచున్నదియఅల్లార్చుచు, సోర్ణగండ్లయందుఁ జొచ్చియుదిని, తిరిగితేనుఁడొలతెత్తొరలెఁడేఁగ. గొనలువంకలొత్తు నవలఁద్రోచు." భార. ఉద్యో. ౨, అ.

సోల. దే. వి. పదునాఱుదమ్మెలయెత్తు వస్తువులకొట్టెడు కొలతవిశేషము, చిఱుందకము.

సోలము. దే. వి. 1. మత్తు; "ఎ, గీ. ఒండొరులచిత్తములువాటి యొలయుచున్న, చొక్కటెక్కుడుసేయంగసోలమదరి." విరా. ౨, అ. "సీ. అలరుతేనియఁగ్రోలియొలయుసోలంబునమురియు తేఁటులనును మ్రోఁతయింపు." భార. అను. ౧, అ.—2. తెక్కు. "సీ. సొలఁతులనుసుదీర్ఘుఁబలుకులయింపునఁ దూలంబు నొందఁ నుల." లక్ష్మి. ౨, అ. "సీ చూపులనిగురొత్తు సోలంబు తోడనసోలంబుతనువమేళవింప." విక్ర. ౧, అ.

సోలింత. దే. వి. వివశత్వమునొందిత్రాలుట. (చూ. సోలవు. విణ.)

సోలు. దే. అ. క్రి. వివశత్వమునొందిత్రాలు.

సోళాదొప్పి. దే. వి. దూష్యవిశేషము. "శా. సోళాదొప్పియు సెత్తముల్ మొదలుగాఁజాతంబులీవాఁడు సర్వేశ్వరా." జై. 3, అ. (కొన్నిచోట్ల సోళాండొప్పి అని కనఁబడుచున్నది.)

సౌ.

సౌండీర్యము. సం. వి. అ న. దిట్టఁదనము.

సౌకర్యము. సం. వి. అ. న. 1. అనాయాసము; 2. సూకర భావము

సౌకుమార్యము. సం. వి. అ. న. 1. సుకుమారత్వము, 2. కావ్య గుణములలో నొకటి (చూ. గుణము)

సౌఖశాయనికుఁడు. సం. వి. అ పుం. రాజులను నిద్రమేలు కొలుపువాఁడు. విణ. సుఖనిద్రయాయని ప్రశ్నముచేయువాఁడు.

సౌఖ్యము. సం. వి. అ. న. సుఖము.

సౌగంధికము సం వి. అ. న. 1. చెంగలువ, 2. కామంచికి. పుం. 1. మాణిక్యవిశేషము; (ఇది ఆంధ్రమునందు పుట్టినది, అశోకపుచిగురు చాయగలది, మధ్యమజాతిరత్నము. చూ. మాణిక్యము) 2 గంధకము. డు. సుగంధవస్తువుల వ్యాపారము చేయువాఁడు.

సౌగంధ్యము. సం. వి. అ. న వాసన.

సౌచికుఁడు. సం. వి. అ. పుం. సుత్రపువాఁడు.

సౌజన్యము. సం. వి. అ. న. సుజనత్వము, మంచితనము.

సౌదాగరు. హిం. వి. వర్తకుఁడు, గుఱ్ఱములబేరగాఁడు.

సౌదామని. సం. వి. ఈ. స్త్రీ. 1. మెఱుపు; 2. ఒకదినుసు మెఱుపు, 5. ఒక అప్సరస్త్రీ (చూ. సౌదామిని.)

సౌదాయికము. సం. వి. అ. న. తల్లితండ్రులచేతనేనియు అన్నదమ్ములచేతనేనియు నియ్యఁబడు స్త్రీధనము.

సౌధము. సం. వి. అ. పుం, న. రాజగృహము, నగరు.

సౌనికుఁడు. సం. వి. అ. పుం. మృగపక్ష్యాదులను జంపి విక్రయించి జీవించువాఁడు.

సౌప్తికము. సం. వి. అ. న. 1. నిద్రించుటలోనగు సమయము నందు శత్రువులపైఁబడి చంపుట; 2. మహాభారతమునందలి యొకపర్వము.

సౌభాగినేయి. సం. వి. ఈ. స్త్రీ. భాగ్యవతికూఁతురు.

సౌభాగినేయుఁడు. సం. వి. అ. పుం. భాగ్యవతికొడుకు.

సౌభాగ్యము. సం. వి. అ. న. 1. సుభగత్వము; 2. ఒక గ్రహయోగము. (చూ. యోగము.)

సౌభ్రాత్రము. సం. వి. అ. న. మంచితోఁబుట్టువుతనము.

సౌమనస్యము. సం. వి. అ. న. 1. సుమనోభావము; 2. శ్రాద్ధమునందు పిండదానానంతరము బ్రాహ్మణహస్తమునందిచ్చెడు పుష్పదానమంత్రము.

సౌమ్య. సం వి. అ పుం. ఒకసంవత్సరము. (చూ. సంవత్సరము.)

సౌమ్యుఁడు. సం. వి. అ పుం. బుధగ్రహము. విణ. 1. తిన్ననివాఁడు, 2. ఒప్పైనవాఁడు; 3. సోముఁడు దేవతగాఁగలవాఁడు.

సౌరభము. సం. వి. అ న. 1. వాసన; 2. కుంకుమము; 3. లోకము. పుం ఎద్దు.

సౌరభేయము. సం వి అ. పుం. ఎద్దు, బలీవర్దము.

సౌరభేయి. సం. వి ఈ. స్త్రీ. ఆవు, గోవు.

సౌరభ్యము. సం. వి. అ. న. 1. వాసన; 2. ఒప్పిదము; 3. గుణగౌరవము.

సౌరము. సం. వి. అ. న. ఒక మతము. (చూ. మతము.)

సౌరాష్ట్రము. సం. వి. అ. న. కంచు. పుం. 1. ఒకదేశము; 2. రాగవిశేషము.

సౌరాష్ట్రికము. సం వి. అ. పుం. విషభేదము. విణ. సౌరాష్ట్రదేశ సంబంధమైనది.

సౌరి. సం. వి. ఇ. పుం. 1. శనైశ్చరుఁడు; 2. యముఁడు.

సౌరికుఁడు. సం. వి. అ. పుం. కల్లమ్మువాఁడు, శబ్బలి.

సౌరు. దే వి. 1. అందము, 2. విధము. (చూ. సగులకాఁడు.) విణ. మనోజ్ఞము. (మొదటిరూపము సవరు. అందమునకు.—"చ. చలువలతోఁడవీనవరుసన్నముగా నిఁక సిందురాకుమీ." పీఠా. 3, అ.)

సౌవర్చలము. సం. వి. అ. న. ఒకదినుసు ఉప్పు.

సౌవర్ణకరణి. సం. వి. ఈ. స్త్రీ. ఓషధివిశేషము. (దీనితోచేరిన తక్కినమూఁడు.—విశల్యకరణి, సంధానకరణి, సంజీవకరణి.)

సౌవిదల్లుఁడు. సం. వి. అ. పుం. అంతఃపురపు కావలివాఁడు.

సౌవిదుఁడు. సం. వి. అ. పుం.——పై.——

సౌవీరము. సం. వి. అ. న. 1. పులియఁబెట్టిన కడుగునీళ్లు; 2. నీలాంజనము; 3. రేఁగుఁబండు. పుం. ఒకానొకదేశము.

సౌశీల్యము. సం. వి. అ. న. సుశీలత్వము.

సౌష్ఠవము. సం. వి. అ. న 1. సుష్ఠుభావము; 2. నాట్యాంగ విశేషము.

సౌహార్దము. సం. వి. అ. న. సుహృద్భావము, స్నేహము.

సౌహిత్యము. సం. వి. అ, న. తృప్తి, తనివి.

సౌహృదము. సం. వి. అ. న. (చూ.) సౌహార్దము.

సౌహృద్యము. సం వి. అ. న.——పై——

స్కం.

స్కందుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి.

స్కంధము. సం. వి. అ. పుం. 1. మూపు; 2. చెట్టుబోదె; 3. యుద్ధము; 4. సమూహము; 5. శరీరము. డు. ధర్మార్థదేశపు రాజు. (స్కంధత్రయము—ఆదానము, నిదానము, చికిత్స.) (ఇవి వైద్యశాస్త్రమునందలివి) స్కంధపంచకము,—రూప, వేదనా, విజ్ఞాన, సంజ్ఞా, సంస్కారములు. (ఇవి బౌద్ధశాస్త్రోక్తములు.)

స్కంధపట్టిక. సం. వి. అ. స్త్రీ. కలుపునకుకట్టెడు గంధపట్టె.
స్కంధశాఖ. సం. వి. అ. స్త్రీ. చెట్టునిమొదటికొమ్మ.
స్కంధావారము. సం వి. అ పుం. 1. దండువిడిసినచోటు; 2. దండు.
స్కన్నము. సం. విశే. (అ. అ అ.) జారినది.

స్ఖ.

స్ఖలనము. సం. వి. అ. న. 1. జారుపాటు; 2. తొట్రుపాటు.
స్ఖలించు. సం. అ. క్రి. 1. జారు. 2. తొట్రుపడు
స్ఖలితము. సం. విశే. (అ. అ అ.) 1. జారినది; 2 తొట్రుపడినది.

స్ఖా.

స్ఖాలిత్యము. సం. వి. అ. న స్ఖలితభావము, పొరపాటు.

స్టా.

స్టాంపు. ఆం. వి. బిల్ల, ముద్ర, ముద్రవేసినకాగితము.

స్టీ.

స్టీమరు. ఆం. వి. పొగయోడ.

స్టే.

స్టేషన్. ఆం.వి. ఉండుతావు. (పోలీసుస్టేషన్, రైలుస్టేషను మొ.)

స్త.

స్తంబకరి. సం. వి. ఇ. పుం ధాన్యము.
స్తంబఘనము. సం. వి అ. పుం. వరిపైరుమొదలగువానిపోవుడు కాడపలిలోనగునది.
స్తంబఘ్నము. సం. వి. అ. పుం.——పై ——
స్తంబము. సం. వి. అ పుం. 1. వరిలోనగువానిగంట; 2. బోదలేని చిన్నచెట్టు.
స్తంబేరమము. సం. వి. అ. పుం. ఏనుఁగు, గజము.
స్తంభనము. సం. వి. అ. న. 1. స్తంభింపఁజేయుట; 2. మంత్రశక్తిచేత అగ్నిలోనగువానిశక్తి పనిగాఁజేయుట. (ఇది షడ్విద్యలలో నొకటి. చూ. విద్య.)
స్తంభబలి. సం. వి. ఇ. పుం. (చూ.) కంబవల్లి.
స్తంభము. సం. వి. అ. పుం. 1. కంబము; (గృహముత్తభస్తంభము కపోతము.) 2. స్తంభనపాటు.
స్తంభయిత. సం. విశే. (ఋ. ఋ. ఋ.) స్తంభించువాఁడు.
స్తంభించు. సం. అ. క్రి. స్తంభనపడు. అం, ప్రే. స్తంభనపడఁజేయు. "భుజస్తంభమ్ముల స్తంభించి." భార. అర. 3, ఆ. (సంస్తంభించు అనియు)
స్తనంధయ. సం. వి. అ. స్త్రీ. పాలుత్రాగెడు ఆఁడుబిడ్డ, చంటిపాప.
స్తనంధయుఁడు. సం వి. అ. పుం. పాలుత్రాగెడు మగబిడ్డ, చంటిపాప.
స్తనము. సం. వి. అ. పుం. కుచము, చన్ను.
స్తనయిత్నువు. సం. వి. ఉ పుం. 1. మబ్బు; 2. ఉరుము.
స్తనితము. సం. వి. అ. న. ఉరుము, గర్జనము.
స్తన్యము. సం. వి అ. న. చనుపాలు.
స్తబకము. సం వి. అ. పుం. పూగుత్తి, గుచ్ఛకము.
స్తబ్ధము. సం. విశే (అ. అ. అ) 1. బిగిసినది. 2. ముడిఁగినది
స్తబ్ధరోమము. సం. వి. న్. పుం. పంది, వరాహము.
స్తిమితము. సం. విశే. (అ. అ. అ.) తడిసినది.
స్తవము. సం. వి. అ. పుం. స్తోత్రము, పొగడిక.

స్తి.

స్తిమితము. సం విశే. (అ. అ. అ.) 1. కదలనిది, 2. తడిసినది.

స్తు.

స్తుతము. సం. విశే. (అ. అ. అ) స్తోత్రముచేయఁబడినది.
స్తుతి. సం వి ఇ. స్త్రీ. స్తోత్రము, పొగడిక.
స్తుతించు. సం స క్రి. స్తోత్రముచేయు, పొగడు.
స్తుతిపాఠకుఁడు. సం. వి. అ. పుం. బట్టువాఁడు.
స్తుత్యము. సం విశే. (అ. అ. అ) స్తోత్రముచేయఁదగినది.

స్తూ.

స్తూపము. సం. వి. అ. పుం. మట్టిమొదలగువానిదిబ్బ.

స్తే.

స్తేనుఁడు. సం. వి అ. పుం. దొంగ, దొరుఁడు.
స్తేమము. సం. వి అ. పుం. తడియుట, సముంతనము.
స్తేయము. సం. వి అ. న. దొంగతనము, చౌర్యము.
స్తేయి. సం. వి న్. పుం. దొంగ, చోరుఁడు.

స్తై.

స్తైన్యము. సం వి అ. న. దొంగతనము, చౌర్యము.

స్తో.

స్తోకకము సం వి. అ. పుం. చాతకపక్షి, వానకోయిల.
స్తోకము. సం. వి అ. న. నీటిబొట్టు. పుం. వానకోయిల. విశే. అల్పము.
స్తోత్రము. సం. వి. అ. న. స్తుతి, పొగడిక.
స్తోమము. సం. వి. అ. పుం. 1. సమూహము; 2. స్తోత్రము; 3. యజ్ఞము.

స్త్రీ.

స్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుది. (స్త్రీజాతులు నాలుగు.—పద్మిని, చిత్రిణి, హస్తిని, శంఖిని.)

స్త్రీ...వము. సం. వి. అ. పుం. శిశ్నము, ప్రకాశము.

స్త్రీధనము. సం. వి. అ. న. అధ్యగ్న్యాదికృతాది స్త్రీస్వత్వధనము. (ఇవి పదివిధములు. అధ్యగ్నికము, అధ్యావాహనికము, ప్రీతిదత్తము, భ్రాతృప్రాదాయికము, మాతృప్రాదాయికము, పితృప్రాదాయికము)

స్త్రీధర్మిణి. సం. వి. ఈ. స్త్రీ. ఋతుమతి, ముట్టుది.

స్త్రీభూషణము. సం. వి. అ. న. మొగలి.

స్త్రై.

స్త్రైణము. సం. వి. అ. న. స్త్రీస్వభావము. విశే. స్త్రీసంబంధమయినది.

స్థ.

స్థండిలము. సం. వి. అ. న. వ్రతము పూనినవాఁడు పండుకొనుటకు దర్భాదులచే సంస్కరింపఁబడినభూమి. అగ్నిహోత్రము నుంచుటకై సంస్కరించిన స్థానము, (అవిగొండలు)

స్థగనము. సం. వి. అ. న. కప్పు, ఆచ్ఛాదనము.

స్థగితము. సం. విశే. (అ. ఆ. అ.) కప్పఁబడినది, ఆచ్ఛాదితము.

స్థపతి. సం. వి. ఇ. పుం. 1 శిల్పివిశేషము, 2. బృహస్పతిసవమనుదేశ యజించినవాఁడు, 3. అంతఃపురపుకావలివాఁడు. విశే. శ్రేష్ఠుఁడు.

స్థపుటము. సం. విశే. (అ. ఆ. అ.) మధ్యోన్నతము పార్శ్వనిమ్నము నైనది

స్థలపద్మిని. సం. వి. ఈ. స్త్రీ. మెట్టతామర.

స్థలము. సం. వి. అ. న. మెట్టనేల.

స్థలి. సం. వి. ఈ. స్త్రీ ——పై——

స్థవిరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ముసలివాఁడు.

స్థవిష్ఠము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి స్థూలము.

స్థవీయము. సం. విశే. (స్. ఈ. స్.) రెంటికంటె మిక్కిలి స్థూలము.

స్థా.

స్థాండిలుఁడు. సం. వి. అ. పుం. స్థండిలభూమియందుశయనించెడు వ్రతి, స్థండిలశాయి.

స్థాణువు. సం. వి. ఉ. పుం. 1. మేకు; 2. శివుఁడు. పుం, న. కొమ్మలులేనిచెట్టు, మోడు. విశే. స్థిరమయినది.

స్థాత. సం. విశే. (ఋ. ఈ. ఋ.) ఉండువాఁడు.

స్థాతవ్యము. సం. విశే. (అ. ఆ. అ.) ఉండఁదగినది.

స్థానము. సం. వి. అ. న. 1. చోటు, 2. ఉనికి; 3. త్రివర్గమునందొకటి, (అనఁగా క్షయస్థానవృద్ధివర్గమునందు శత్రువులకు సమముగానుండుట. చూ. వర్గము.) 4. విలుకానియుద్ధమప్పటినిలుపు; (ఇది పంచవిధము.— ప్రత్యాలీఢము, ఆలీఢము, సమపదము, విశాఖము, మండలము.) 5. పోలిక.

స్థానాపతి. సం. వి. అ. పుం. మఠవర్తి.

స్థాని. సం. విశే. (న్. ఈ. న్.) స్థానముగలది.

స్థానికుఁడు. సం. వి. అ. పుం. 1. స్థానమునకధ్యక్షుఁడు; 2. గుడిపారుపత్తెగాఁడు

స్థానీయము. సం. వి. అ. న. పట్టణము, ప్రోలు.

స్థాపకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) స్థాపించువాఁడు.

స్థాపత్యుఁడు. సం. వి. అ. పుం. అంతఃపురపు కావలివాఁడు. పెగ్గడి.

స్థాపనము. సం. వి. అ. న. 1. స్థాపించుట; 2. సమాధి; 3. పుంసవనము.

స్థాపని. సం. వి. ఈ. స్త్రీ. చిరుబొద్ది.

స్థాపించు. సం. స. క్రి. స్థాపనముచేయు, నిలుపు.

స్థాపితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. నిలుపఁబడినది; 2. నిర్ణయింపఁబడినది.

స్థామము. సం. వి. న్. న. శరీరబలము.

స్థాయి. సం. విశే. (న్. ఈ. న్.) ఉండునది.

స్థాయిభావము. సం. వి. అ. పుం. రసస్థిరపాదుక.

స్థాయుకుఁడు. సం. వి. అ. పుం. ఒక గ్రామమున కధికారి.

స్థాలము. సం. వి. అ. న. భోజనపాత్రము, కంచము.

స్థాలి. సం. వి. ఈ. స్త్రీ. 1 వంటకుండ, రావి, 2. కలిగొట్టు.

స్థాలీపులాకన్యాయము. సం. వి. అ. పుం. కుండెఁడు అన్నమునకు ఒక మెతుకుపట్టిచూచుట అనెడు న్యాయము.

స్థావరము. సం. వి. అ. న. వింటినారి. పుం. కొండ. విశే. కదలనిది.

స్థావిరము. సం. వి. అ. న. వృద్ధత్వము, ముదిమి.

స్థాసకము. సం. వి. అ. పుం. 1. దేహమునందినకుంకుమలోనగునది; కుంకుమలోనగువానిపూఁత. (అనిగొందలు) 2. నీటిలోనగువానియందలిబుగ్గ.

స్థాస్నువు. సం. విశే. (ఉ.) బహుకాలము ఉండునది.

స్థి.

స్థితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉన్నది. 2. నిలుచున్నది; 3. నిర్ణయింపఁబడినది; 4. ప్రతిజ్ఞ చేయఁబడినది.

స్థితి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఉనికి; 2. కూర్చుండుట; 3. నిలుకడ; 4. మేర.

స్థిర. సం. వి. ఆ. స్త్రీ. 1. నేల; 2. ముయ్యాకుపొన్న. అ. పుం. ము. 1. కొండ; 2. చెట్టు; 3. మోక్షము. డు. శని. విశే. నిలుకడైనది.

స్థిరవారము. సం. వి. అ. పుం. శనివారము. (ఇట్లు మందవారము.) (చూ. వారము.)

స్థిరాయువు. సం. వి. స్. పుం. బూరుగు.

స్థూ.

స్థూణ. సం. వి. ఆ. స్త్రీ. 1. స్తంభము; 2. ఇనుపప్రతిమ.

స్థూరి. సం. వి. న్. పుం. బరువుమోసెడుపశువు.

స్థూలనాసము. సం. వి. అ. పుం. పంది, సూకరము

స్థూలపుష్పకము. సం. వి. అ. పుం. మూదనకీ.

స్థూలము. సం. వి. అ. న. గుడారము. విణ. 1. బలిసినది; 2. బుద్ధిలేనిది.

స్థూలలక్షుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యీవి కాఁడు; 2. మిక్కిలి నెర్పుకాఁడు.

స్థూలోచ్చయము. సం. వి. అ. పుం. 1. పెద్దఱాయి; 2. బొటిమ; 3. ఏనుఁగు నడిశరవునడ, 4. అసాకల్యము.

స్థే.

స్థేమము. సం. వి. న్. న. శరీరబలము.

స్థేయుఁడు. సం. వి. అ. పుం. 1. పురోహితుఁడు; 2. తీర్పరి. విణ. మిక్కిలి స్థిరుఁడు.

స్థై.

స్థైర్యము. సం. వి. అ. న. స్థిరత్వము, పుం. జోత్రి.

స్థౌ.

స్థౌణేయము. సం. వి. అ. పుం. 1. గండివనముకీ; 2. మూచికీ.

స్థౌరము. సం. వి. అ. న. గుఱ్ఱమువీఁపునమోపెడుబరువు.

స్థౌరి. సం. వి. న్. పుం. బరువుమోపెడుగుఱ్ఱము.

స్థౌల్యము. సం. వి. అ. న. స్థూలభావము.

స్న.

స్నపనము. సం. వి. అ. న. స్నానము, మునుక.

స్నపితము. సం. విణ. (అ. ఆ. అ.) స్నానముచేసినది.

స్నవము. సం. వి. అ. పుం. స్రవణము, కాఱుట.

స్నస. సం. వి. ఆ. స్త్రీ. నన్నపునరము.

స్నా.

స్నాతకుఁడు. సం. వి. అ. పుం. స్నానశీలవ్రతుఁడు (చూ. వ్రతి.)

స్నాతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) స్నానముచేసినవాఁడు.

స్నానము. సం. వి. అ. న. నలుఁగుపిండి.

స్నానీయము. సం. వి. అ. న. 1. మునుక; 2. నలుఁగుపిండి.

స్నాయువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. నన్నపునరము.

స్ని.

స్నిగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. స్నేహముగలది; 2. నునుపుగలది; 3. చిక్కనగలది

స్నిగ్ధుఁడు. సం. వి. అ. పుం. స్నేహితుఁడు.

స్ను.

స్నుక్కు. సం. వి. క్. స్త్రీ. జెముడుకీ.

స్నుతము. సం. విణ. (అ. ఆ. అ.) కాఱినది, ఱిఱుకు.

స్నువు. సం. వి. ఉ. పుం. కొండనెత్తము.

స్నుష. సం. వి. ఆ. స్త్రీ. కోడలు.

స్నుహి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. జెముడుకీ.

స్నే.

స్నేహము. సం. వి. అ. పుం. 1. చెలిమి; 2. చేమురు.

స్నేహించు. సం. అ. క్రి. స్నేహముచేయు.

స్నేహితుఁడు సం. వి. అ. పుం. చెలికాఁడు విణ. చెలిమిగలవాఁడు.

స్నై.

స్నైగ్ధ్యము సం. వి. అ. న. స్నిగ్ధభావము, స్నేహము.

స్ప.

స్పందము. సం. వి. అ. పుం. ఇంచుకకంపము.

స్పర్ధ. సం. వి. ఆ. స్త్రీ. 1. పోటి, 2. పోరి; 3. క్రమక మున్నతి.

స్పర్ధాళువు. సం. విణ. (ఉ.) స్పర్ధగలవాఁడు.

స్పర్శము. సం. వి. అ. న. 1. తాఁకుడు, 2. ఈవి. పుం. వాయువు.

స్పర్శము. సం. వి. అ. పుం. 1. తాకుడు; 2. తాఁకునది, 3. ఈవి; 4. వ్యాధి.

స్పర్శవేధి. సం. వి. న్. పుం. (చూ.) పరుసవేది.

స్పశము. సం. వి. అ. పుం. యుద్ధము, పోరు.

స్పశుఁడు. సం. వి. అ. పుం. 1 వేగులవాఁడు; 2. పులితోడను ఏనుఁగుతోడను పోట్లాడెడువాఁడు.

స్పష్టము. సం. విణ. (అ. ఆ. అ.) వెల్లడియైనది.

స్పృ.

స్పృక్క. సం. వి. ఆ. స్త్రీ. పిక్కకీ.

స్పృక్కు. సం. వి. క్. స్త్రీ. స్పర్శము.

స్పృశి. సం. వి. ఇ. స్త్రీ. వాఁకుడుకీ.

స్పృశించు. సం. స. క్రి. తాఁకు. (సంస్పృశించు అనియు.)

స్పృశ్యము. సం. విణ. (అ. ఆ. అ.) స్పృశింపఁదగినది.

స్పృష్టకాండుఁడు. సం. వి. అ. పుం. ఆయుధమునుధరించి జీవించువాఁడు.

స్పృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) స్పృశింపఁబడినది. (ఊర స్పృష్టము అనియు.)

స్పృష్టి సం. వి. ఇ. స్త్రీ. తాఁకుడు.

స్పృహ. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

స్పృహణీయము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁదగినది.

స్పృహ్యము. సం. వి. అ. పుం. మాదిఫలము. విణ. కోరఁదగినది.

స్పృ.

స్పృష్ట. సం. విశే. ఋ. పుం. తపింపఁజేయురోగము.

స్ఫ.

స్ఫట. సం వి. ఆ. స్త్రీ. అ. పుం. ము. పాముయొక్కపడగ.

స్ఫటీ. సం. వి. న్. పుం. పాము. "స్ఫటిరాడాదివరాహాక్రిక బలుఁడా." బ్ర. ౧, ౮

స్ఫటికము. సం. వి. అ. పుం. పటికపురాయి.

స్ఫా.

స్ఫాతి. సం. వి. ఇ. స్త్రీ. వృద్ధి.

స్ఫారము. సం. వి. అ పుం. 1. తలకము; 2. బంగారుతో నగువానిపిలిక విశే. అధికముయినది.

స్ఫి.

స్ఫిక్కు. సం. వి. చ. శ. స్త్రీ. పిఱుఁదులయున్నతి.

స్ఫిరము. సం. విశే. (అ. అ. అ.) అధికమైనది.

స్ఫీ.

స్ఫీతము. సం. విశే. (అ. అ. అ.) అధికమైనది

స్ఫు.

స్ఫుటనము. సం. వి. అ. న. భేదించుట.

స్ఫుటము. సం. విశే. (అ. అ. అ.) 1. స్పష్టమైనది, 2. వికసించినది.

స్ఫురణము. సం. వి. అ. న. 1. అదురుట, 2. తోఁచుట.

స్ఫురించే. సం. అ. క్రి. 1. అదురు. 2. తోఁచే.

స్ఫురితము. సం. వి. అ. న. 1. చంచలవికారము; 2. రతిబంధవిశేషము. విశే. 1. అదిరినది; 2. తోఁచినది.

స్ఫులింగము. సం. వి. అ. పుం. అగ్నికణము, మిడుఁగురు.

స్ఫూ.

స్ఫూర్జకము. సం. వి అ. పుం. తుమ్మికి.

స్ఫూర్జథువు. సం. వి. ఉ. పుం. వజ్రధ్వని.

స్ఫూర్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. అదురుట; 2. తోఁచుట.

స్ఫే.

స్ఫేష్ఠము. సం. విశే. (అ. అ. అ.) మిక్కిలి అధికముయినది.

స్ఫో.

స్ఫోటకము. సం. వి. అ. పుం. బొబ్బలుపొక్కెడు రోగవిశేషము.

స్ఫోటము. సం. వి. అ. పుం. భేదించుట.

స్మ.

స్మయము. సం. వి. అ. పుం. 1. గర్వము; 2. ఆశ్చర్యము.

స్మరణము. సం. వి అ న. 1. తలఁపు; 2. జ్ఞప్తి.

స్మరహరుఁడు. సం. వి అ. పుం. శివుఁడు, ముక్కంటి.

స్మరాంకుశము. సం. వి. అ. పుం. పెంచిదిద్దినగోరు.

స్మరించే. సం. స క్రి. స్మరణముచేయు, తలఁచే.

స్మరుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

స్మర్త. సం. విశే. (ఋ. ఈ. ఋ.) స్మరించువాఁడు.

స్మా.

స్మారితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) తలంపుపాకిరి. (చూ. పాకి.)

స్మార్తము. సం. వి. అ. న. స్మృత్యుక్తకర్మము. విశే. స్మృతిసంబంధమైనది.

స్మి.

స్మితము. సం. వి. అ. న. అధరమునందు మాత్రము ప్రకాశించెడు చిఱునవ్వు (ఇది యుత్తమము. చూ. హాసము.)

స్మితి. సం. వి ఇ. స్త్రీ. స్మితము, చిఱునగవు.

స్మృ.

స్మృతము. సం. విశే. (అ. అ. అ) తలఁపఁబడినది.

స్మృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. తలఁపు; 2. ధర్మశాస్త్రము, 3. బుద్ధి; 4 ఒక యర్థాలంకారము. (చూ. అలంకారము.)

స్మే.

స్మేరము. సం. విశే. (అ. ఆ. అ.) 1. కొంచెము నవ్వినది, 2. వికసించినది.

స్య.

స్యందనము. సం. వి. అ. న. 1. కాఱుట; 2. జలము. పుం. తినాసముకి. పుం న. రథము.

స్యందము. సం. వి. అ. పుం. స్రవణము, కాఱుట.

స్యంది. సం. విశే. (న్. ఈ. న్.) స్రవించునది.

స్యందని. సం వి. ఈ. స్త్రీ. చొంగ, లాల.

స్యదము. సం. వి. అ. పుం. వేగము, వడి.

స్యన్నము. సం విశే. (అ. అ. అ.) కాఱినది, ద్రుతము.

స్యా.

స్యాలిక. సం వి. అ. స్త్రీ. భార్యతోడఁబుట్టినది. (రూ. శ్యాలిక.)

స్యాలుఁడు. సం. వి. అ. పుం. భార్యతోడఁబుట్టినవాఁడు. (రూ. శ్యాలుఁడు.)

స్యూ.

స్యూతము. సం. వి. అ. పుం. తట్టిక, దాఁగర. విశే. కట్టఁబడినది.

స్త్యాతి. సం. వి. ఇ. స్త్రీ. 1. మొత్తు; 2. సంహతి.
స్త్యానము. సం. వి. అ. పుం. ఘనము, స్త్యానము.

స్ర.

స్రంసనము. సం. వి. అ. న. క్రిందపడుట.
స్రంసి. సం. వి. న్. న. పోఁ. పుం. గోముగుబ్బి. విణ. క్రిందపడునది.
స్రగ్గు. దే. అ. క్రి. సగ్గునకు మొదటిరూపము.
స్రగ్వి. సం. విణ. (న్. ఈ. న్.) పూలదండగలవాఁడు.
స్రజము. సం. వి. జ్. స్త్రీ. పూలదండ, హారము.
స్రవ. సం. వి. ఆ. స్త్రీ. చోఁగి. అ. పుం. ము. కాఱుట.
స్రవంతి. సం. వి. ఈ. స్త్రీ. నది, తరంగిణి, ఏఱు.
స్రవణము. సం. వి. అ. న. స్రవము, కాఱుట.
స్రవించు. సం. అ. క్రి. కాఱు. (స్రవియించు అనియు.)
స్రష్ట. సం. వి. ఋ. పుం. బ్రహ్మ, దాత, వలువ.
స్రస్తము. సం. విణ. (అ. ఆ. అ.) జారినది, చ్యుతము.

స్రా.

స్రావకము. సం. విణ. (అ. ఆ. అ.) కాఱునది.
స్రాణము. దే. వి. అగసాలవానికొ అమ్మట్టు.
స్రావము. సం. వి. అ. పుం. స్రవము, కాఱుట.
స్రావి. దే. వి. నరకయొక్క మాఱురూపము.

స్రు.

స్రుక్కఁబడు. దే. అ. క్రి. (స్రుక్కన్ + పడు.) స్రుక్కి దుఃఖించు. "అవమతి నొందిన స్రుక్కఁబడక" భార. విరా. ౧, ఆ. (స్వార్థమున పడు.)
స్రుక్కు. ఉభ. దే. అ. క్రి. 1. వెనుదీయు; "ఉ. పాపవృత్తికిన్, స్రుక్కకనైరమిత్తికను గ్రూరుఁడనై యటుసేఁతదూఁగఁగా, దిక్కులుగల్గఁగాదనను దిక్కుఁబోయితిగాని యిట్టిమూఁక." నిర్వ. ౫, ఆ.—2. భయపడు; "స్రుక్కుమువాఁడనకాతనిమియుఁగా." భార. అర. ౪, ఆ. "శే. రక్కముతేఁడనేడిటు స్రుక్కనేల, దురములోపల మూర్తురఁదొడరిగెలుచు, జాదలిన్నెనఁగలవెదజంకుమాని, చెఱుపుదొడరిని ద్రిలిమిచేయుమిఁటి." అధ్య. యు, కాం.—3. ముడుఁగు; "క. జిక్కవలలరఁజకోరము, లుక్కఱఁగ మలములు విరియకొగిఁగైరవములో, స్రుక్కి కముద్వానఁబులు, మ్రుక్కదిశలువెలుఁగభాస్కరుఁడు పొడతెంచెన్." భో. ౧, ఆ.—4. ముడుతపడు; "శే. కలయసరసివెం డ్రుకలు స్రుక్కఁజర్మంబు, లేఁ పువంగిబొమలు వ్రేలఁబడియు, గన్ను లనుభ్రదప్పఁగదలెవంతంబులు, కంగకలపిఁగెకిరముకదలఁదొడఁగె" భో. ౬, ఆ.—5. తగ్గు, (చూ. ముడుఁగువెండవయర్థము.) 6. దుఃఖించు; "ఉ. సత్యయుంతకన్, స్రుక్కియున్నదిమహిమసూచితకోటులు విన్నవింపఁగన్." పా. ౧, ఆ.—7. చింతించు; "భీమసమాధవసైన్యసంబునన్ స్రుక్కుచు సంరెవైపరుఁడుమంగడుఁ చింతతహించె." సై ౪, ఆ.—8. మూర్ఛిల్లు; "శే. కంకటము ధూళియంగంబుగాఁడిబోకఁ, గ్రూరనారాచమేసిన స్రుక్కవక్రఁడు." భార. ద్రో, ౨, ఆ.—9. సంకోచించు; "తానికితజ్ఞు స్రుక్కమతీతభామినులరోత్సవ బల్కెడు." భార. విరా. ౧, ఆ.—10. వాడు, "శే. కంటుటెండకాఁకకోగగాముథంగిఁ, బాయతేనియ నెంతయుఁబలముడఁగి, స్రుక్కి." పారి. ఛా. ౬, ఆ.—11. చేటుగాను, అము. ౫, ఆ.—౨. 1. చిక్కు; "సీ. మార్గాలకంబుల స్రుక్కుడక్కఁగఁదీర్చి కలక్కనిమ్ముకము రోమముత్రఁవెట్టు." సై ౬, ఆ.—2. దుఃఖము; "భోగంబులన్ మిచ్చన్ స్రుక్కును గయుండు." భార. శాం. ౨, ఆ.—3. కోరము; "సీ. సౌఖ్యంబుదుఃఖంబు సంప్రాప్తమైనరోమున్ స్రుక్కులు లేకయుండనేని" పు ౧, ఆ.—4. ఐ. కదుపుడిఁడుముడుతలు. "సీ. నగవులునరుక్కులు వదిలుగాయుంతలు స్రుక్కులుకరఁగలు పొక్కిరిమడి" విలా. ౨, ఆ.— సం. చ్. స్త్రీ. మిగ్గసంటియజ్ఞోపకరణవిశేషము.

స్రుతము. సం. విణ. (అ. ఆ. అ.) కాఱినది.
స్రుతి. సం. వి. ఇ. స్త్రీ. కాఱుట.
స్రువ. సం. వి. ఆ. స్త్రీ. 1. అందగొడ్డి; 2. చోఁగి. అ. పుం. ము. స్రుగ్భేదము.
స్రువావృక్షము. సం. వి. అ. పుం. ముఱువెంగలి. (చూ. స్రువావృక్షము)

స్రో.

స్రోతస్విని. సం. వి. ఈ. స్త్రీ. నది, నిమ్నగ, ఏఱు.
స్రోతస్సు. సం. వి. స్. న. 1. ప్రవాహము, 2. ఏఱు, 3. నీరు వచ్చెడితూము; 4. ఇంద్రియము, 5. తొండము చివర.
స్రోతోంజనము. సం. వి. అ. న. నీలాంజనము.

స్లే.

స్లేటు. ఆం. వి. రాతిపలక.

స్వ.

స్వకము. సం. విణ. (అ. ఆ. అ.) స్వకీయము.
స్వకీయము. సం. విణ. (అ. ఆ. అ.) తనది.
స్వచ్ఛందము. సం. విణ. (అ. ఆ. అ.) స్వతంత్రము.
స్వచ్ఛము. సం. వి. అ. పుం. తెలుపు. విణ. తెల్లనిది.
స్వజనుఁడు. సం. వి. అ. పుం. సగోత్రుఁడు, జ్ఞాతి.
స్వతంత్రము. సం. విణ. (అ. ఆ. అ.) స్వాంగము.
స్వతంత్రించు. సం. అ. క్రి. ఒకరియనుమతిలేకతానుగానేర్పడు.
స్వధితి. సం. వి. ఇ. పుం. గండగొడ్డలి, వరకుల్ర.
స్వనము. సం. వి. అ. పుం. మ్రోఁత, శబ్దము, ధ్వని.
స్వనితము. సం. వి. అ. న. ఉఱుము. విణ. మ్రోసినది.
స్వప్నక్కు. సం. విణ. (జ.) నిదురపోతు.
స్వప్నము. సం. వి. అ. పుం. 1. కల; 2. నిదుర; 3. ఉంపు.
స్వభాను. సం. వి. ఉ. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)
స్వభావము. సం. వి. అ. పుం. స్వధర్మము.
స్వభువు. సం. వి. ఉ. పుం. 1. విష్ణువు; 2. శివుఁడు.
స్వము. సం. వి. అ. పుం, న. 1. ధనము; 2. తాను. విణ. తనది.

స్వయంభువు. సం. వి. ఉ. పుం. 1. బ్రహ్మ; 2. విష్ణువు; 3. శివుఁడు; 4. మన్మథుఁడు.

స్వయంవర. సం. వి. అ. స్త్రీ. తనంతట మగనివరించుకట్టి యాఁడుది.

స్వరము. సం. వి. అ. పుం. 1. అకారాది, 2. ఉదాత్తాది, (ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము) 3 షడ్జాది; (స, రి, గ, మ, ప, ధ, ని) 4. ముక్కుగాలి, 5. కంఠధ్వని.

స్వరాట్టు. సం. వి. ట్. పుం. 1. బ్రహ్మము; 2. ఇంద్రుఁడు. (చూ. స్వరాటు)

స్వరితము. సం. వి. అ పుం స్వరవిశేషము. (చూ. స్వరము.)

స్వరువు. సం. వి. ఉ. పుం. 1 వజ్రాయుధము, 2. యూపస్తంభముయొక్క తునుక; 3. బాణము, 4 యజ్ఞము. విణ స్వతంత్రము.

స్వరూపము. సం. వి. అ. న. స్వభావము.

స్వర్గము. సం. వి. అ. పుం. దేవలోకము, వేల్పుఁబ్రోలు.

స్వర్ణకారుఁడు సం. వి. అ. పుం. అగసాలెవాఁడు.

స్వర్ణక్షీరి. సం. వి ఈ. స్త్రీ. రెడ్డివారినాఁబ్రాలు.

స్వర్ణది. సం. వి. ఈ స్త్రీ. ఆకాశగంగ, వేల్పుటేఱు.

స్వర్ణపారేవతము. సం వి. అ. న. పెద్దయీఁడి.

స్వర్ణము. సం వి. అ. న. బంగారు. పుం ఎఱ్ఱవుంకాయచెట్టు

స్వర్భానువు. సం. వి. ఉ. పుం. రాహువు

స్వల్పము. సం. విణ. (అ. అ అ) మిక్కిలి అల్పమయినది.

స్వవాసిని. సం. వి ఈ. స్త్రీ. 1. పేరంటాలు, 2. పుట్టినింట నుండెడి యాఁడుది.

స్వస. సం. వి. ఋ. స్త్రీ. తోఁడబుట్టినది.

స్వస్తి. సం. ఇ. అవ్య. శుభము. "స్వస్తియగుఁగాక." పారి. ఆ 3, అ.

స్వస్తికము. సం. వి. అ. పుం. 1 తూర్పువాకిలిగల రాజగృహము, 2. వేడుకము, 3. భుజబంధవిశేషము; 4. మంగళవస్తువు 5. ముగ్గుత్రిహస్తవిన్యాసవిశేషము, 6. అభినయహస్తవిశేషము, (వ్రేళ్లుదాఁపబడిన చేతులను మణికట్లయందుఁగూర్చి విలోమముగా నెదుటవక్క పట్టినది.) 7. పాముయొక్క పడగమీఁదనుండు మొదలుగల యర్ధచంద్రాకారపు నల్లనిరేఖ.

స్వస్తిముఖము. సం. వి. అ. పుం. జాబు.

స్వస్తిముఖుఁడు. సం. వి. అ. పుం. 1. బ్రాహ్మణుఁడు, 2. బట్టువాఁడు.

స్వస్థము. సం. విణ (అ. ఆ. అ) నెమ్మదిగానుండునది.

స్వస్రీయ. సం. వి. అ. స్త్రీ. మేనకోడలు. అ. పుం. డు మేనల్లుఁడు.

స్వా.

స్వాంతము. సం. వి. అ. న. 1. మనస్సు; 2. గుహ.

స్వాగతము. సం. వి. అ. న. 1. కుశలప్రశ్నము; 2. సుఖముగ రాక, 3. వృత్తవిశేషము.

స్వాచ్ఛము. సం. వి. అ. న. స్వచ్ఛత.

స్వాతంత్ర్యము. సం. వి. అ. న. స్వతంత్రభావము, స్వతంత్రత.

స్వాతి. సం. వి. ఇ. స్త్రీ. స్వంజ్ఞాదేవి. ఇ. పుం, స్త్రీ. ఈ. స్త్రీ. నక్షత్రవిశేషము. (చూ. నక్షత్రము.)

స్వాదనము. సం. వి. అ. న. పానము.

స్వాదము. సం. వి. అ. పుం. 1. రుచి, 2. రుచిచూచుట.

స్వాదితము. సం. విణ. (అ. ఆ. అ.) పానముచేయఁబడినది.

స్వాదుకంటకము. సం. వి. అ. పుం. 1. పల్లేరు; 2. ములువెలఁగ.

స్వాదుగన్ధుఁడు. సం. వి. ఉ. పుం. తియ్యవిలుకాఁడు; మన్మథుఁడు.

స్వాదురస. సం వి. ఆ. స్త్రీ 1 గొరుగొలిమిడి, 2. ద్రాక్ష.

స్వాదువు. సం విణ (ఉ.) 1. ఇంపయినది; 2. సరసమైనది; 3. తియ్యనిది.

స్వాదూదము. సం వి అ. పుం. మంచినీళ్లసముద్రము.

స్వాద్వి. సం. వి. ఈ స్త్రీ. ద్రాక్ష.

స్వాధీనపతిక. సం. వి. అ. స్త్రీ. స్వాధీనుఁడైన పెనిమిటిగల నాయిక. (చూ నాయిక.)

స్వాధీనుఁడు. సం. విణ. (అ. ఆ అ.) తనకు లోఁబడినవాఁడు.

స్వాధ్యాయము. సం వి. అ. పుం. 1. వేదాధ్యయనము; 2. వేదము; 3. జపము.

స్వాధ్యాయి. సం వి. న్. పుం. 1. వేదాధ్యయనముచేయువాఁడు; 2 పట్టణమునందలి వర్తకుఁడు.

స్వానము. సం. వి. అ. పుం. స్వనము, ధ్వని, మ్రోఁత.

స్వాపతేయము. సం. వి అ. న. ధనము, విడిముడి.

స్వాపము. సం. వి. అ. పుం. 1. నిద్ర; 2. శయనము; 3. అజ్ఞానము; 4. తిమ్మిరి.

స్వాభావికము. సం. విణ. (అ. ఈ అ.) స్వభావముచేతఁగలిగినది

స్వామి. సం. వి. న్ పుం 1 ఒడయఁడు; 2. కుమారస్వామి. విణ. అధికారి.

స్వామిని. సం. వి. ఈ. స్త్రీ. ఒడయరాలు.

స్వామ్యము. సం. వి. అ. న. ప్రాంతము. (అష్టస్వామ్యములు — విక్రయ, దాన, వినిమయ, జల, తరు, పాషాణ, నిధి, నిక్షేపములు.)

స్వారాజ్యము. సం. వి. అ. న. స్వర్గలోకపు దొరతనము.

స్వారాట్టు. సం. వి. ట్. పుం. స్వర్గలోకాధిపతి, ఇంద్రుఁడు.

స్వారి. దే. వి. వాహ్యాళి, విహారము. "ఎ, గీ. శివుఁడు మంధానగిరిశుంగశృంగవీథిఁ, జెలువుమీఱంగస్వారిపంచేయునప్పుడు." ఉ, రా. ౧, అ.

స్వాస్థ్యము. సం. వి. అ. న. స్వస్థత, నెమ్మది.

స్వాహా. సం. వి. ఆ. స్త్రీ. అగ్నిభార్య.

స్వి.

స్విన్నము సం విణ. (అ. అ. అ.) స్వేదముతోఁగూడినది.

స్వీ.

స్వీకరించు. సం. స. క్రి. అంగీకరించు.

స్వీకర్త. సం. విశే. (ఋ. ఈ. ఋ.) స్వీకరించువాఁడు.

స్వీకారము. సం. వి. అ. పుం. అంగీకారము.

స్వీకృతము. సం. విశే. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది.

స్వీయ. సం. వి. ఆ. స్త్రీ. పతియందుమాత్రము అనురాగముగల నాయిక. (చూ. నాయిక.) విశే. తనది.

స్వే.

స్వేదజము. సం. విశే. (అ. ఆ. అ.) చెమటవలనఁబుట్టినది. (పురుగులోనగునది)

స్వేదని. సం. వి. ఈ. స్త్రీ. పెనము, కందువు.

స్వేదము. సం. వి. అ. పుం. 1 చెమట. 2. చెమట పోయుట.

స్వై.

స్వైరి. సం. విశే. (న్ ఈ. న్) స్వతంత్రుఁడు.

స్వైరిణి. సం. వి. ఈ. స్త్రీ. రంకులాఁడి, జారిణి.

స్వైరిత. సం. వి. అ. స్త్రీ. యథేచ్ఛత.

స్వైరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1 స్వతంత్రుఁడు, 2. పామరి.

హ.

హ. ఒకయక్షరము.

హుంకరించు వై. అ. క్రి. అహంకరించు.

హుంకారము. వై. వి. అభిమానము, అహంకారము "తనకుఁ గూలము దుఃఖములకు దేహముకర్తమనుచుబుట్టు హుంకారముమగల్గు నష్టైన." అధ్యా. కిష్కిం. కాం. "సీ. నరుకొందునెంతనఁ బలుపుట్టుపుట్టిల్లు హుంకారములకెల్ల నాటపట్టు." చంద్రా. ౨, ౧.

హుంగామా. హిం. విశే. కొంతకాలము ఉండు.

హుండ. సం. వి. ఆ. స్త్రీ. వెడల్పునోరుగల పెద్దమృత్పాత్రము (వాడుకయందు వెడల్పు నోరుగల లోహపాత్రముగానున్నది మఱియు నది దీర్ఘాంతముగానే వాడుకలోఁ గనఁబడుచున్నది) (రూ. హుండి. ఈ. స్త్రీ.)

హంత సం. విశే. (ఋ. స్త్రీ. ఋ.) హింసించువాఁడు.

హంభ. సం. వి. ఆ. స్త్రీ. గోధ్వని.

హంవీరుఁడు. సం. వి. అ. పుం. క్షత్రియుఁడు. విశే. శూరుఁడు. "సమరహంవీరుఁడు" శకాం. ౫, ౧.

హంస. సం. వి. అ. పుం. 1. అంచె; 2. యోగివిశేషము 3. పరమాత్మ; 4. తెల్లగుఱ్ఱము, 5 మంత్రవిశేషము; 6. శరీర వాయువిశేషము, 7. సూర్యరథ్యము; 8. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము. (రాజహంస.) (రూ. హంసము.)

హంసకము. సం. వి. అ. పుం. కాలియందె.

హంసపక్షము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము.

హంసపాదము. సం. వి. అ. పుం. (రూ.) అంచపదము.

హంసవాహనుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ, అంచరౌతు.

హంసాయి హిం. వి ఇరుగుపొరుగువాఁడు.

హంసాస్యము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము.

హంసి. సం. వి. ఈ. స్త్రీ ఆఁడుహంస. (రూ. హంసిక. ఆ స్త్రీ.)

హంసుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు; 2. జీవుఁడు, 3. విష్ణువు; 4. శివుఁడు; 5. లోభగుణములేనిరాజు.

హక్రుస్సు. హిం. వి. పగ.

హక్కు. హిం. వి. బాధ్యత

హక్కుదారు హిం. వి బాధ్యతగలవాఁడు, ఆస్తిక.

హజరతు. హిం. వి గౌరవార్థపదము.

హజారము. దే. వి. అజారమునకు మొదటిరూపము. (అస్థాన మండపమునకు "కొలువుహజారమై." గామ. ౧, ౧)

హజారు. దే. వి అస్థానము "క. వచ్చినమంతిరిస్వరతిని యచ్చర నాయకుననుజ్ఞనవశరితచిక్కల్, చెచ్చెరహజారునకుఁబిలువ, వచ్చిక దిగ్గునవరుంగువడిడిగ్గెరగా." గా. ౨, ౫, ౧. (హజారము యొక్క రూపాంతరము.)

హజ్జ. దే. వి. పాదము (అజ్జకు మొదటిరూపము.)

హట్టము. సం. వి. అ. పుం అంగడివీధి.

హట్టవిలాసిని. సం. వి. ఈ. స్త్రీ నఖమనెడు గంధద్రవ్యము

హఠము. సం. వి అ. పుం. 1. పట్టు; 2 బలాత్కారము, 3. యోగవిశేషము.

హఠవాది సం. విశే. (న్ ఈ న్.) పట్టుబట్టి సాధించువాఁడు.

హడపము. దే. వి అడపమునకు మొదటిరూపము.

హతి సం వి ఇ స్త్రీ కొట్టు, దెబ్బ. (ఉపహతి లోనియు.)

హతుఁడు. సం విశే. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినవాఁడు 2 మనస్సుచెడినవాఁడు.

హత్తి వై. వి ఏనుఁగు, గజము. (చూ. కత్తిరించు)

హత్తు. దే. అ. క్రి. అత్తునకు మొదటిరూపము. (కలుగుటకు.— "అదంద్రాసనపొందునాకెట్టుకలెగాహత్తించెదో" రవి. 3, ౧.)

హత్య. సం. వి. ఆ. స్త్రీ. చంపుట, హననము.

హదను. దే. వి అదనునకు మొదటిరూపము. "అహాదనంబెలంగు జనము." అను. ౪, ౧.

హదు. దే. వి మేర, అద్దు.

హననము. సం. వి అ. న. హత్య, చంపుట.

హనుమ. వై. వి. హనుమంతుఁడు. "హనుమకునిలుచాఁడనియుగా." భార. అర. 3, ౧.

హనుమంతుఁడు. సం. వి. త్ పుం. అంజనేయుఁడు.

హనుమఁడు. వై వి. అనుమఁడునకు మొదటిరూపము.

హనుమానుఁడు. సం. వి త్. పుం. హనుమంతుఁడు.

హనువు. సం. వి. ఉ. స్త్రీ. 1. నఖమనెడు గంధద్రవ్యము; 2. రోగము; 3. ఆయుధము; 4. వ్యాధి. పుం, స్త్రీ. చెక్కిలి క్రిందిభాగము.

హన్నుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) వధింపఁబడినవాఁడు. (హన్నుఁడు అని చెప్పి వధింపఁబడినది. అనిరోధము.)

హమాంబాపతు. హిం. వి. మొత్తము.

హమేషా. హిం. అవ్య. ఎల్లప్పుడు అవశ్యముగా.

హయగ్రీవుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణ్వవతారవిశేషము; 2. దైత్యవిశేషము

హయపుచ్ఛి. సం. వి ఈ. స్త్రీ. కారుమినుముతీఁగె.

హయమారకము. సం. వి.అ. పుం. గన్నేరుచెట్టు.

హయము సం. వి. అ. పుం. అశ్వము, గుఱ్ఱము.

హయాము హిం వి కాలము, ఏలుబడి.

హరకత్తు. హిం. వి అటంకము.

హరణము. సం. వి. అ. న. 1. హరించుట 2. (చూ.) అరణము, 3. భాగహారము.

హరబ్బి. దే. వి. 1 దేశవిశేషము, 2. ఆదేశపుగుఱ్ఱము.

హరి. సం. వి. ఇ. న. ఒక వర్ణము. (చూ. వర్ణము.) పుం. 1 విష్ణువు, 2. ఇంద్రుఁడు, 3. సూర్యుఁడు, 4. చంద్రుఁడు 5. యముఁడు, 6. సింహము, 7. గుఱ్ఱము, 8. కోఁతి 9. పాము, 10. గాలి; 11 కిరణము; 12. కప్ప 13. చిలుక. విశే. 1. పచ్చనిది, 2. బంగారువర్ణముగలది.

హరించు. స. అ. క్రి. అడఁగు. "క. ఎకిమములనేకములు, నర్థలాభనములనేకతువులకున్, జ్ఞాతివధంబొనరించిన, పాతకము హరించునఁటపడిన్యముతివిలోన్." కై. ౧, అ-౫౦, ప్ర అడఁచు.

హరిగ. దే. న. డాలు. "చ దురిమునలక్షణుండు నిహతుండయిసంగుకుఁ దిచ్చలంబునన్, హరిగయుహాలు గైకొని," కై.౬, ౯ (అరిగకు మొదటిరూపము)

హరిగోలు. దే వి. అరిగోలునకు మొదటిరూపము.

హరిచందనము. సం వి. అ. న. 1. చెందిరము, 2. వెన్నెల. పుం, న. 1 పసుపువన్నెగల చందనము; 2. ఒక కల్పవృక్షము. (చూ కల్పవృక్షము.)

హరిణము. సం. వి. అ. పుం. 1. జింక, 2. తెలుపు విశే. తెల్లనిది.

హరిణక్రీడనము. సం వి. అ. న. బాలక్రీడావిశేషము. "వ. అందఱుహరిణక్రీడనంబనునాటయుండొడంగి." హరి. ఉ. ౭. అ.

హరిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుజింక, 2. ఒక యువ్వరస్త్రీ; 3. బంగారుప్రతిమ, 4. వృత్తవిశేషము; 5. అడవిమొల్లతీఁగె. విశే. ఆకుపచ్చవర్ణముగలది

హరిత. సం. వి. అ. స్త్రీ. గఱికతీఁగె అ. పుం. న. 1. ఆకుపచ్చవర్ణము; 2. పచ్చగుఱ్ఱము; 3. పచ్చపిట్ట; (ఇదే గిజిగాఁడు.) 4. పచ్చపెసరచెట్టు; 5. సింహము. విశే. ఆకుపచ్చనిది.

హరితకము. సం. వి. అ. న. కూర, శాకము.

హరితపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. పచ్చాకుచెట్టు.

హరితాళము. సం. వి. అ. న. హరిదళము.

హరిత్తు. సం. వి. త్. స్త్రీ. దిక్కు. పుం. 1. ఆకుపచ్చవర్ణము, 2. పచ్చగుఱ్ఱము; 3. సింహము. పుం, న. గఱికతీఁగె. విశే. ఆకుపచ్చనిది.

హరిదళము. వై. వి. అరిదళమునకు మొదటిరూపము. "సీ. చిత్రమేళాకృంచినతెత్తమ్మిమొగడలపరువంపు పుప్పొళ్లహరిదళముగ." కాశి ౧, అ.

హరిదశ్వుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

హరిద్ర. సం. వి. ఆ. స్త్రీ. పసుపు, నిశాహ్వ.

హరిద్రాభము. సం. వి. అ. పుం. పసుపువర్ణము. విశే. పసుపువర్ణముగలది.

హరిద్రువు. సం. వి. ఉ. పుం. మ్రానిపసుపు.

హరిన్మణి. సం. వి ఇ. పుం. పచ్చ, మరకతము.

హరిప్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి, 2. భూమి; 3. తులసి; 4. ఏకాదశి.

హరిఖర్వ్యము. దే వి వివాహమునందు నాలవనాటిరాత్రి బంధువులైన మగవారు ఆఁడువారు అందఱును ఒకటిగాకూడి వేడుకగా భుజించుట

హరిమంథకము. సం. వి. అ. పుం. సెనగలు.

హరివాణము. సం. వి. అ. పుం. తట్ట.

హరివాలుకము సం. వి. అ న. సూఁగుడోస, కూఁతురుబుడమతీఁగె.

హరివాసరము. సం. వి. అ. పుం. ఏకాదశి.

హరిహయుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

హరీతకి. సం. వి. ఈ. స్త్రీ. కరక్కాయ.

హరుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, ముక్కంటి.

హరువు. దే. వి. 1. మనోజ్ఞత, "అ. పాండురంగమునవద్యంబుహరువున." పాంచా. ౧, అ —2. నాణెమైనపని. "క. వెరవరులీహరువులకు, గురుకులతలనితలఁచి." రామా. ౫, అ.—విశే. 1. మనోజ్ఞము, "ఎ, గీ. మెఱుఁగుబంగరపుహరువుఁ, బసులనలరొందుగొనబుటుప్పరిగయందు." అచ్చ. అ, కాం.—2. నాణెము. "క. హరువగునొనమ్ముఁలనట్లా. అచ్చ." కిష్కిం, కాం.

హరుసము. వై. వి. అరుసమునకు మొదటిరూపము. "చ. వరహితుఁడైనవానికుధంబులంభించిన నెల్లవార్లకున్, హరుసమెంద్రు." ఉ, రా. ౫, అ.

హరుసించు. వై. అ. క్రి సంతోషించు. "ద్వి. హరుసించిదరి కుక్కిపించుచాలకు." విల్లా. ౧, భా.

హరేణువు. సం. వి. ఉ. స్త్రీ. రేణుకయను గంధద్రవ్యము. పుం. బఠాణి.

హర్కారా. హిం. వి. వార్తాహరుఁడు.

హర్త. సం విశే. (ఋ. ఈ. ఋ.) హరించువాఁడు.

హర్మ్యము. సం. వి అ. న. మిద్దెయిల్లు.

హర్యక్షము. సం వి. అ పుం సింహము, పచ్చకన్నులుగలకోఁతి.

హర్యక్షుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

హర్షకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) సంతోషింపఁజేయువాఁడు.

హర్షణము. సం. వి. అ. న. సంతోషించుట. పుం. 1. ఒక గ్రహయోగము; (చూ. యోగము) 2. నేత్రరోగవిశేషము. విశే. సంతోషించువాఁడు.

హర్షమాణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) సంతోషముపొందిన మనసుగలవాఁడు.

హర్షము. సం. వి. అ. పుం. సంతోషము, హరుసము.

హర్షి. సం. విశే. (వ్. ఈ. న్.) సంతోషముగలవాఁడు.

హర్షించు. సం. అ. క్రి. సంతోషించు, హరుసించు.

హలము. సం. వి. అ. న. నాఁగలి. (బలరాముని హలము నందర్థ కము.)

హలహలము. సం. వి. అ. పుం. హాలాహలమను విషము.

హలాయుధుఁడు. సం. వి. అ. పుం. 1. బలరాముఁడు 2. మడకదున్నువాఁడు.

హలాహలము. సం. వి. అ. పుం. 1. హాలాహలమను విషము 2. బల్లి, 3. కలికించు.

హలి. సం. వి. ఇ. స్త్రీ. నాఁగలి. న్. పుం. 1 బలరాముఁడు. 2 మడకదున్నువాఁడు.

హలికుఁడు. సం. వి. అ. పుం. మడకదున్నువాఁడు.

హలిని. సం. వి. ఈ. స్త్రీ కలిగొట్టు?

హలిప్రియ. సం. వి. అ. స్త్రీ. కల్లు అ. పుం ము. కడపు?

హల్కా. హిం. విశే. అల్పమైన, నీరమైన.

హల్య. సం. వి. అ. స్త్రీ నాఁగళ్లసమూహము. విశే. ఒకతూరి. దున్నినది. (హలము)

హల్లకము. సం. వి. అ. న. చెంగలువ

హల్లకల్లోలము. దే. వి. అల్లకల్లోలమునకు మొదటిరూపము "సీ. కలుగుంపులవిహల్లకల్లోలమై రాలఁగలఁగి వాహినులు భంగ ములతోడ." జై. ౨, అ.

హల్లీసకము. సం. వి. అ. న. స్త్రీలు పెక్కండ్రు చేరి మండలా కారముగా తిరుగుఁజేయు నృత్యము.

హల్లు. సం. వి. కారాది యక్షరములలో నొకటి.

హవణించు. దే. ప్ర. 1. అలంకరించు, "సి. అవనీవధూమణి హవణించుకాంచిత్రమయంభోధియందాఁకసలరుచుండు" కళా. ౧, అ.–2. ధరించు; "పయ్యెదఁజెంగావి హవడహవణించి." కళా. ౪, అ –3. దక్కఁబట్టు, "ఇంటిజగడమింటిలోనె హవణింపక" జై. ౬, అ.–4. ఉంచు. "పక్కరాపవళించి పద ముపైహవణించి" నళ. 3, అ

హవణింపు. దే. వి. అలంకరణము "ఆహవణింపు సొంపులుగ." కళా. ౨, అ. (చూ. అరగింపు.)

హవణిక. దే. వి. అలంకారము. "అరుదాహరిమదులున్న హవ ణికహాలువు." విజ. 3, అ.

హవణిల్లు. దే. అ. క్రి. 1. ప్రకాశించు, "సీ. తనమునుంగుర దురంత ప్రతాపస్ఫూర్తి హవణిల్లు నినుఁడు నుదరిగియుండ." వంద నం. ౧, అ.–2. విజృంభించు. "దివ్య చెక్కులఁదొలుదిరెక్క శ్రీలను ద్రొక్క. హవణిల్లు నలరక్కసయ్యెదదక్క." విష్ణు. ఉ. ౪, అ.

హవణు. దే. వి. ఒప్పిదము "సీ. భవకొంబువిరిచి చొక్కహవణు దప్పుమురిల పోలిఁ గోయిలలక్క లాలించి" విజ. ౧, అ

హవనము. సం. వి. అ. న. హోమము.

హవనీయము. సం. విశే. (అ. అ. అ.) హోమముచేయఁ దగినది.

హవము. సం. వి. అ. పుం. 1. ఆజ్ఞ; 2. పిలుపు; 3. యజ్ఞము

హవాలా. హిం. వి. అధీనము, భరము.

హవిష్యము. సం. వి. అ. న. 1. హవిస్సు; 2. నెయ్యి.

హవిస్సు సం. వి. స్. న. 1. అగ్నిహోత్రమునందు వేల్చుటకు ఉద్దేశించిపెట్టినయన్నము; 2 నెయ్యి. (చూ హవి.)

హవేలి. హిం. వి. నగరు, రాజునకుచెందినది

హవ్యము. సం. వి. అ. న. దేవతలకిఁదగినయన్నము.

హవ్యవాహనుఁడు. సం. వి. అ. పుం. అగ్నిహోత్రుఁడు. (చూ. హవ్యవహుఁడు)

హసంతి. సం. వి. ఈ. స్త్రీ. 1. కుంపటి, 2. మల్లె; 3 శాకినీ భేదము.

హసడు. దే. విశే. దొడ్డవాఁడు. (అత్రి.)

హసనము. సం. వి. అ. న. 1. హాస్యము, 2. హాస్యరసము.

హసని. సం. వి. ఈ. స్త్రీ. కుంపటి (హసంతియొక్కరూపాం తరము.)

హసము. సం. వి. అ. పుం. 1. హాస్యము; 2. హాస్యరసము.

హసాదు. దే. అవ్య. గొప్పవారియాజ్ఞను విధేయులు వుంచిరని యంగీకరించుటయందువచ్చునది. "అతఁడుహసాదటంచతిరయం బునలంకకుఁబోయి" ఉ, రా. ౨, అ (ఇది అహాదునకు మొదటి రూపము. దీనికాయర్థమునను చెప్పవచ్చును.)

హసించు. సం. అ. క్రి. హాసముచేయు, నవ్వు.

హసితము. సం. వి. అ. న. పండ్లుతెలియనవ్వునవ్వు. (ఇది యుస్మితమువలె సూక్ష్మము. చూ. హాసము.) విశే. 1. వికసించి నది, 2. నవ్వినది.

హస్త. సం. వి అ. స్త్రీ. ఒక నక్షత్రము (చూ నక్షత్రము.) అ. పుం. ము. 1. చేయి, 2. తొండము, 3. మూర, 4 (కర్త్రాదియామములకు వెనుక వచ్చినప్పుడు) వానిసమూహము. (కేశహస్త ము. మొ.)

హస్తవారణము. సం. వి. అ. న. 1 చేతితో అడ్డగించుట, 2. చంపవచ్చినవాని నడ్డగించుట.

హస్తి. సం. వి. న్. పుం. ఏనుఁగు, గజము, దంతావళము.

హస్తినఖము. సం. వి. అ. పుం. నగరివాకిటవాటముగానేర్పఱచిన మట్టిదిబ్బ.

హస్తిని. సం. వి. ఈ. స్త్రీ 1. ఆఁడు ఏనుఁగు; 2. హస్తినా పురము; 3. స్త్రీజాతివిశేషము. (చూ. జాతి.)

హస్తిపకుఁడు. సం. వి. అ. పుం. మావటివాఁడు

హాళఁది. జై. వి. అళఁదికి మొదటిరూపము. (చూ. కలఁత.)

హాళహాళి. సం వి. ఈ. స్త్రీ. తహతహ. "ద. హాళహాళిప్పులిచ్చిన క్రియ నివిశేనియలానకేటులుగ." ఉ, రా. ౬, అం. (చూ. హాళహాళి. అ. స్త్రీ. "నమునిత వాళహాళులతో రాయంచలు మ్రో యగ." కళా. ౬, అ.)

హాళాహాళి. ఉభ. దే. వి. కలకలధ్వని. "సీ. తులువరాచిలుక మూఁకలహాళాహాళులకుఁ జాఁగు మేపుడుఁబులు చారురొదకు." నీలా. 3, అ.–సం ఈ స్త్రీ. 1. తహతహ; "ఉ. చెప్పెడిదేమి నాతలపు చేసినచేఁతలు గాలువ్రాసని, న్నెప్పుడుగంటినప్పడిపయిం బడవిడిచినిల్వఁబడ్డహా, టప్పటిదెంతయైనఁగలదట్టి హాళాహాళికింత సేపుసీ, వొప్పదు దాఁకఁదాకుటకయో మదిమెచ్చుదుగాన్పహాలగా."

విశ. ౧, అ.- 2. గౌరవము. "ఉ. విరహార్తునిమీఁదనేనీమగౌరవ ములఁ, భావజయాహారి హాఁగహాటకముందఱఁజూపలేక్రుగా." పా. ౨, అ.

హా.

హా. సం. అవ్య. 1. ఆశ్చర్యమునుదెలుపునది; 2. దుఃఖమును దెలుపునది.

హాకీము. హిం. వి. యునానీ, వైద్యుఁడు.

హాజరు. హిం. విశ. వచ్చియున్న.

హాజోరము. దే. వి. హాజారమునొక్క రూపాంతరము. (గొలుసు కొలుసులు.—"క. యోజింపుముమదుముఁబనిచిన, హాజారంబునకు వచ్చి యున్నంత్రివరుండు." రామా. ౨, అ.)

హాటకగర్భుఁడు. సం. వి. అ. పుం. (రూ.) హిరణ్యగర్భుఁడు.

హాటకము. సం. వి. అ. న. 1. బంగారు; 2. ఉమ్మెత్త.

హాని. సం. వి. ఇ. స్త్రీ. 1. తక్కువగుట; 2. కీడు.

హామికి. వ్యా. వి. అమికకు మొదటిరూపము. "ద్వి. పాదాంబు హామిక." విష్ణు. ఉ. ర, అ.

హాయనము. సం. వి. అ. పుం, న. 1. సంవత్సరము; 2. కిరణము. పుం. ధాన్యవిశేషము.

హాయి. దే. వి. సుఖము, సౌఖ్యము.

హారకుఁడు. సం. వి. అ. పుం. 1. దొంగ, 2. జూదరి. విశ. దోచుకొనువాఁడు.

హారతి. వ్యా. వి. ఆరతికి మొదటిరూపము. "నక్షత్రపుహారతి." బ్ర. 3, అ.

హారము. సం. వి. అ. పుం. 1. నూటయెనిమిది పేటలముత్యాల పేరు, 2. యుద్ధము. విశ. హరసంబంధమయినది.

హారి. సం. వి. ఇ. స్త్రీ. పథికజనసమూహము. విశ. మనోజ్ఞమైనది. (స్. ఉ. 5.) 1. హరించువాఁడు, 2. హరణముగలవాఁడు.

హారిద్రము. సం. వి. అ. పుం. 1. కడపి; 2. పసుపువర్ణము. విశ. పసుపువర్ణముగలది.

హారీతము. సం. వి. అ. పుం. 1. పచ్చపిట్ట, 2. కపటము. పుం. మునివిశేషము.

హారువు. దే. వి. జూదమునందలిపరిభాష ఉ, హరి. 3, అ.

హార్దము. సం. వి. అ. న. స్నేహము.

హార్యము. సం. వి. అ. పుం. తాండ్రి. విశ. హరింపఁదగినది.

హాల. సం. వి. ఆ. స్త్రీ. సారాయి. అ. పుం. ము. నాఁగేలు.

హాలహలము. సం. వి. అ. పుం, న. హాలాహలమునొక్క రూపాంతరము.

హాలాహలము. సం. వి. అ. పుం. 1. నల్లిండ్లపాము; 2. బల్లి. పుం, న. విషభేదము.

హాలికుఁడు. సం. వి. అ. పుం. హలికుఁడునొక్క రూపాంతరము.

హాలుసాలు. హిం. వి. నడచుసంవత్సరము.

హాసడి. దే. వి. ఉపద్రవము. "శా. వర్గంపునెవ్వేవారుణిక, హాసల్గాదికునన్యధూర్త్రజరాజాయామిబాహ్యచితిక, ద్రోసం గాఁడను." ఆము. ౪, అ. (ఆసడికి మొదటిరూపము.)

హాసము. సం. వి. అ. పుం. ధూర్తీనాటిదివికారములచేత గాంచెను తెలియఁదగిన మనోవికారము.

హావళి. దే. వి. హావడియొక్క రూపాంతరము. "కమలదళకములఁ హావళిఁబోవకుండ," భా, పు. ౨, అ. "లోకావళిహావళింగను." ఉ, రా. ౫, అ.

హాసము. సం. వి. అ. పుం. 1. హాస్యము, (ఇది స్మితము, హసితము, విహసితము, ఉపహసితము, అపహసితము, అతిహసితము అని యాఱువిధములుగలది.) 2. హాస్యరసము.

హాసించు. సం. ౬. క్రి. నవ్వు. 'కువలయహాసించు." చంద్రా. ౧, అ.

హాస్తికము. సం. వి. అ. న. హస్తిసమూహము.

హాస్యము. సం. వి. అ. న. 1. నవ్వు; 2. ఒక రసము. (హాసము.)

హాస్యాలు. హిం. వి. పన్ను.

హాహా. సం. అవ్య. 1. ఆశ్చర్యమును తెలుపునది, 2. దుఃఖమును తెలుపునది.

హాహాంఁడు. సం. వి. ఆ. పుం. ఒకానొక దేవగాయకుఁడు.

హాళి. దే. వి. అనక్తి. "ఎందుమీఁదిహాళియునులేక." ఉ, రా. ౪, అ. "క. హాళింగొనియాడదండను, హాళిత్రినన్నోదయుక్త్రయామఘహాళిక, గేహంకేళికరం, కళికుడునృతునరావసృతిరింహాళిక." రామా. ౧, అ.

హి.

హింగుది. సం. వి. ఈ. స్త్రీ. ఇంగుదియొక్క రూపాంతరము.

హింగునిర్యాసము. సం. వి. అ. పుం. 1. ఇంగువరసము, 2. వేపచెట్టు.

హింగువు. సం. వి. ఉ. న. ఇంగువ.

హింగుళము. సం. వి. అ. పుం, న. రాగద్రవ్యవిశేషము, ఇంగిలీకము.

హింగుళి. సం. వి. ఈ. స్త్రీ. ములక.

హిండనము. సం. వి. అ. న. 1. వ్యాప్తి; 2. భ్రమణము; 3. మరణము.

హిండితము. సం. విశ. (అ. ఆ. అ.) వ్యాపించినది.

హింతాలము. సం. వి. అ. పుం. గిలకతాడు.

హిందోళము. సం. వి. అ. పుం. ఒకానొకరాగము. (దీనిని శిశిరవసంతఋతువులతంధినిపాడుదురు.)

హింస. సం. వి. ఆ. స్త్రీ. 1. చంపుట; 2. దొంగతనము; 3. బాధించుట

హింసకుఁడు. సం. విశ. (అ. అ. అ.) హింసించువాఁడు.

హింసనము. సం. వి. అ. న. హింసించుట.

హింసించు. సం న క్రి. 1. చంపు; 2. బాధించు.

హింస్ర. సం. వి. ఆ. స్త్రీ. నల్లయుప్పి. విశ. చంపునది.

హిక్క. సం వి. ఆ. స్త్రీ. 1. ఎక్కిలి; 2. పైడికంటియను పక్షి.

హిజారు. దే. వి. గాలికొడిగెనునట్ల. 'వడిఁజెట్టుహిజారు." కుక. ౧, అ. (ఇజారునకు మొదటిరూపము.)

హిజిరి. హిం. వి. మహమ్మదీయశకము.

హిజ్జలము. సం. వి. అ. పుం. ఎఱ్ఱగన్నేరుచెట్టు.

హితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పరులకు మేలుచేయునది; 2. ధరింపఁబడినది, 3. పోయినది.

హితవరి. వై. విశే. (హితవు+అరి.) ఇతవరికి మొదటిరూపము. (పాల్కురికి ప్రయోగము.)

హితవు వై. విశే. ఇతవునకు మొదటిరూపము.

హితుఁడు. సం. విశే. (అ. ఆ. అ) హితముచెప్పువాడు.

హిమ. సం. వి. ఆ. స్త్రీ. పాలకూర, అ న. ము. 1. మంచు. 2. చందనము. విశే. చల్లనిది.

హిమకరుఁడు. సం. వి అ పుం చంద్రుఁడు, చలివెలుఁగు.

హిమధాముఁడు సం. వి. న. పుం.——పై.——

హిమవంతము. సం. వి. త. పుం. హిమవత్పర్వతము, మంచుకొండ.

హిమవాలుక. సం వి ఆ. స్త్రీ కర్పూరము.

హిమాంబువు. సం వి ఉ. న. పన్నీరు.

హిమాంశువు సం. వి అ. పుం. చంద్రుఁడు, చలివెలుఁగు.

హిమాచలము. సం. వి అ. పుం. మంచుకొండ. (ఇట్లే హిమాద్రి మొ.)

హిమాని. సం. వి. ఈ. స్త్రీ. హిమసమూహము.

హిమాలయము సం వి. అ. పుం మంచుకొండ.

హిమావతి. సం ఇ. ఈ. స్త్రీ రెడ్డివారినానఁబ్రాలుచెట్టు.

హిమిక. సం. వి ఆ. స్త్రీ. హిమము, మంచు.

హిరణ్మయము. సం. వి. అ న. ఒక వర్షము. (చూ. వర్షము.) విశే బంగారుమయము.

హిరణ్యగర్భుఁడు సం వి. అ. పుం. బ్రహ్మ

హిరణ్యము. సం. వి. అ. న. 1. బంగారు, 2. మాడ, 3. ధనము; 4 గవ్వ, 5. రేతస్సు.

హిరణ్యరేతసుఁడు. సం. వి. స. పుం. 1. అగ్ని; 2. సూర్యుఁడు. (చూ. హిరణ్యరేతుఁడు)

హిరణ్యవాహము. సం. వి. అ. పుం. శోణనదము.

హిలమోచిక. సం. వి. ఆ. స్త్రీ. చిలుకకూర.

హిహాకము. సం. వి. అ. పుం. దేహము ముడుచుకొను పిల్లి.

హిహీ. దే. అవ్య. ఇతి. "హిహీయిటులంచు." ఉ, రా. 3, అ. (ఇహిహీయొక్క మారురూపము.)

హీ.

హీనము. సం. విశే. (అ. ఆ. అ.) 1. తక్కువైనది; 2. దూరఁదగినది; 3. విడువఁబడినది.

హీ[illegible]. దే. వి. అ. స్త్రీ. 1. చీమ; 2. లక్ష్మి. అ. పుం. ము. [illegible]మణి.

హు.

హుంకరించు. సం. అ. క్రి. హుమ్మని ధ్వనించు.

హుంకారము. సం. వి. అ. పుం. హుమ్మని ధ్వనించుట.

హుంకారించు. సం. అ. క్రి. హుంకారముచేయు. "ధరాచక్రంబు ఘూర్ణిల్లఁగా హుంకారించిన." వీర. ర, అ.

హుంకృతి. సం. వి. ఇ. స్త్రీ. హుంకారము.

హుండీ. హిం. వి. సొమ్ముచ్చుల ఆజ్ఞాపత్రిక.

హుకుం. హిం. వి. ఆజ్ఞ.

హుంజూరు. హిం. వి సముఖము, సమక్షము.

హుటాహుటి. దే. వి. గమనవేగము. "క. వరమునహుటాహుటిఁ బూడిచి, విడిచెమహాబలములనొక్కవిగడియలోపల." రామా. ర, అ.—విశే. వేగవంతము. "హుటాహుటివడిలన." పాండు. ౧, అ.

హుడుక్కు. సం. వి. అ. స్త్రీ. అ. పుం. ము. ఉడుక.

హుతభుక్కు. సం వి. జ. పుం. అగ్నిహోత్రుఁడు.

హుతవహుఁడు. సం వి. అ. పుం ——పై.——

హుతాశనుఁడు. సం. వి. అ. పుం.——పై.——(చూ. హుతాశుఁడు.)

హుమా దే. ఇ. హుమాయియొక్క రూపాంతరము. "క. గిత్త హుమానెక్కినా యలుగేరెకు తేఁడా" లీలా. 3, అ.

హుమాయి. దే. వి గుబ్బము. (చూ. జోకచేయు రెండవయర్థము.)

హురుమత్తు. దే. విశే, గొప్ప, పెద్ద. "సీ. ఒక్కవిల్పరముగా హురుమత్తు వరువెత్తు నల్లంచుకొల్లమలేగల్లనంగ." కృష్ణ. ౧, అ. (చూ. హుర్మత్తు)

హురుముంజి. దే. వి దేశవిశేషము. "వరహురుముంజిమసీశనుతుంసి" భాస. ర, అ. "ఈ ముక్కుఁబెట్టినట్టి హురుముంజి పొగరప్పు ముత్తియంబుచే, ర్పుక్కయమర్చి." పాంచా. ౨, అ. (చూ. హురుముంజి. "ము. చెలువంబైనకలిఁగ వెలుంగు హురుముంజిదేశపుణముత్తియం, బులతోఁగూర్చినచేయిచుక్క." అని. ౫, అ.)

హుర్మత్తు. దే. విశే. హురుమత్తుయొక్కరూపాంతరము. "హుర్మత్తుగఁదోఁచెమింటనిమరల ద్విజరాజొకఁడు ధ్గతిన్" చంద్రా. 3, అ.

హుర్ముంజి. దే. వి. హురుముంజియొక్కరూపాంతరము. "సీ. తోతెంచెనొక్కమహాప్రవ్వను లనునాపహుర్ముంజ ముత్యములవలన." పాండు ర, అ.

హుసార హిం. వి. జాగ్రత్త (చూ. హైజా.) (చూ. హుషారు.)

హుళిక్కి. దే. వి హుళిక్కియొక్కరూపాంతరము, "అప్పాది లోవ దరూ దబ్బుల నగ్గమూ హుళిక్కి" హంస. ౫, అ.

హుళిక్కు. దే వి. అభావము. "లేదరదంబు తత్తడిహుళిక్కు." పాండు. ర, అ

హూ.

హూ. దే. వి. అవ్రులించుటయందగు ధ్వన్యనుకరణము. "సీ. ఒదిఁగిలికనుబచ్చి హూయని బిట్టావులించికొంకోకదబిరేఁచిరిల్లి, కలయఁజూచు యను." భార. అర. 2, అ.

హూణము. సం. వి. అ. పుం. దేశవిశేషము. (అదేశస్థులు హూణులు.)

హూతము. సం. విశే. (అ. ఆ. అ.) పిలువఁబడినది (ఆహూతము అనియు.)

హులాతి. సం. వి. ఇ. స్త్రీ. పిలుపు. (అహులాతి అనియు.)
హూహూవు. సం. వి. ఉ. పుం. ఒకానొకదేవగాయకుఁడు
హూహూ. దే. వి. చలియందగు ధ్వన్యనుకరణము. "సీ. జనులుహుహూహూయను చలిచేఁ గుత్తుకబంటిలో యములలో వలవసించి." భాగ. ౪, స్క-౦.

హృ.

హృతము. సం. విం. (అ. ఆ. అ) హరింపఁబడినది. (ఆహృతము అనియు.)
హృతి. సం. వి. ఇ. స్త్రీ. హరణము. (ఆహృతి అనియు.)
హృదయంగమము. సం. విం. (అ. ఆ. అ.) మనసుకింపైనది. (శూల.)
హృదయము. సం. వి. అ. న. 1. మనస్సు, 2. గుండెకాయ, 3. రొమ్ము.
హృదయాళువు. సం. విం. (ఉ.) మంచిమనసుగలవాఁడు.
హృది. సం. వి. ఇ. న. 1. మనస్సు, 2. గుండెకాయ, 3. రొమ్ము.
హృద్య. సం. వి. అ. స్త్రీ. బుద్ధియనెడి యోషధి. అ. పుం. ము. వశీకరణవేదమంత్రము. విం. 1. మనసుకింపైనది, 2. మనసుకు హితమైనది, 3. మనసునందుఁబుట్టినది.
హృషీకము. సం. వి. అ. న. ఇంద్రియము.
హృషీకేశుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు, కృష్ణుఁడు.
హృష్టి. సం. వి. ఇ. స్త్రీ. సంతోషము.
హృష్టుఁడు. సం. విం. (అ. ఆ. అ.) సంతోషించినవాఁడు.

హె.

హెగ్గడి. వై. వి. 1. అంతఃపురపు కావలివాఁడు; "సీ. అది మున్న తాఁబెట్టినట్టిదో యరయించిరానకవచ్చి హెగ్గళ్లుచెప్ప" పర. 3, ఆ.-2. అంతఃపురపు కావలికత్తె.
హెగ్గడికత్తె. వై. వి. అంతఃపురపు కావలికత్తె. 'ఉ. కళ, వారముతోరమూరముగతెచ్చెను హెగ్గడికత్తెలందఱేఁ, గోరిభజింప." కళా. ౨, ఆ. (సాధ్వర్థమున కత్తె.)
హెగ్గడికాఁడు. దృ. వి. అంతఃపురపుకావలివాఁడు. (సాధ్వర్థమున కాఁడు.)
హెగ్గడీఁడు. దృ. వి. (హెగ్గడి + ఈఁడు.) హెగ్గడికాఁడు. "క అతఁడుతెచ్చినరత్నభూషణంబరాదు, అందుకొనహెగ్గడితో నానతిమ్ము." సత్య. ౪, ఆ. (సాధ్వర్థమున ఈఁడు.)
హెచ్చరించు. దే. స. క్రి. ఎచ్చరించుటకు మొదటిరూపము.
హెచ్చరిక. దే. వి. ఎచ్చరికకు మొదటిరూపము. (చూ. సాహెూ.)
హెచ్చరికించు. దే. స. క్రి. ఎచ్చరికించుటకు మొదటిరూపము.
హెచ్చిరిల్లు. దే అ. క్రి. ఎచ్చిరిల్లుటకు మొదటిరూపము. (చూ. హెచ్చిరిలు.)
హెచ్చిల్లు. దే. అ. క్రి. వర్ధిల్లు. (చూ. హెచ్చిలు.) "ఐతేతి హెచ్చిలనెదురేగె." ఉ, రా. ౫, ఆ.
హెచ్చు. దే. అ. క్రి. వి. ఎచ్చునకు మొదటిరూపము.
హెడ్డు. ఆం. విం. వయసుండు. (హెడ్డుగుమాస్తా, హెడ్డు మేస్తరు మొ.)

హే.

హేజీబు. దే. వి. మంత్రి. రా, ౬ ౫, ఆ.
హేడుఁడు. సం. వి. అ. పుం అంతఃపురపుకావలివాఁడు. ౨. మూర్ఖుఁడు.
హేతి. ఇ. స్త్రీ. 1. అగ్నిశిఖ; 2 మంట; 3. సూర్యకిరణము; 4. ఆయుధము.
హేతువు. సం. వి. ఉ. పుం. కారణము, తర్కము.
హేమంతము. సం. వి. అ. పుం. మంచుకాలము. (చూ. ఋతువు.)
హేమకారుఁడు. సం వి. అ పుం. అగసాలవాఁడు.
హేమదుగ్ధకము. సం. వి. అ పుం. మేడి.
హేమపుష్పకము. సం. వి. అ. పుం. 1. సంపెంగ, 2 లొద్దుగు.
హేమపుష్పిక. సం వి. అ. స్త్రీ. పచ్చపూమొల్ల.
హేమము. సం వి. అ. న. 1. బంగారు; 2. ఉమ్మెత్త.
హేమాద్రి. సం. వి. అ. పుం. బంగరుకొండ
హేమాహేమీలు. దే విం. బ. అధికులు.
హేమించు. సం అ. క్రి. బంగారగు
హేయము. సం. విం. (అ. ఆ. అ) విడువఁదగినది.
హేరంబుఁడు. సం. వి. అ. పుం. 1 పిల్లారి, 2. శౌర్యముచే గర్వించినవాఁడు.
హేరవలి. దే. వి. పొడవన్నెగో.
హేరాళి. దే. వి. హింసించుట, ఉపద్రవపెట్టుట. "ఉ. రాముఁడనంగఁజెప్పుము ధరాసురు ... ఁడౌనుదగ్నిపుత్రుఁడై, పొదు కిరీటికోరకుచొచ్చిగుహాంతమునుదానఁగూడిపో, రాములకోడ ... రాముఁడనఁగ విలువిద్యనేర్పె, రాములఁదండ్రి నాటి రిపులందునుమూడిన యట్టిరాముఁడో." ధిల్లా. ౨, ఆ.
హేరావళి. దే. వి. హేరవళియొక్క రూపాంతరము
హేరాళము. సం విం. (అ. ఆ. అ.) అధికము. "క. పారమతి దక్షవాటిక, కూరుపుగవనిఁ బ్రసిద్ధిలో వసియించుఁగఁ, హేరాళ క్రోధంబు, ధారిణిసూనాంబత్యజనరక్షణయై" ధీ. ౧, ఆ.
హేల. సం. వి. అ. స్త్రీ 1. భ్రూనేత్రాదివికారములచేత చక్కగా తెలియఁదగినమనోవికారము; 2 వదివిలేనము, 3. తిరస్కారము.
హేవాకము. సం. వి అ. పుం. ప్రౌఢిమ; 2. తెలివి.
హేవిళంబి. సం వి. న. పుం. ఒక సంవత్సరము. (చూ. సంవత్సరము.)
హేష. సం. వి. అ. స్త్రీ. గుఱ్ఱముయొక్క సకిలింత.
హేషించు. సం. అ. క్రి. గుఱ్ఱముసకిలించు.
హేషితము. సం. వి. అ. న. గుఱ్ఱముయొక్క సకిలింత.
హేళనము. సం. వి. అ. న తిరస్కరించుట.
హేళి. సం. వి. ఇ. పుం. 1. సూర్యుఁడు; 2. ఆలింగనము.

హై.

హైన్యము. సం. వి. అ. న. హీనత్వము, హీనత.

హైమనము. సం. వి. అ. పుం. మార్గశీర్షమాసము. విణ. 1. మంచుచేతఁ గలిగినది, 2. బంగారుచేతఁ గలిగినది.

హైమము. సం. వి. అ. న. హేమంతమునందు మంచువలనఁ గలిగిన జలము. విణ. 1. మంచుచేతఁ గలిగినది; 2. బంగారుచేతఁ గలిగినది.

హైమవతి. సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి; 2. ఆకాశగంగ, 3. కరక్కీ; 4. తెల్లవసకీ, 5. రక్తివారినాఁబ్రాలుకీ.

హైయంగవీనము. సం. వి. అ. న. 1. తొలినాఁడు పిదికియుత్తిన అప్పువెన్న; 2. తొలినాఁడు పిదికియుత్తిన అప్పువెన్న కాఁచిననెయ్యి.

హైరాను. హిం. విణ. ఎటుఁదోఁచని, తొందరపడిన.

హొం.

హొం. దే. విణ. వ్యుత్పత్తియందు హొన్నుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (ఇవి తరువాతి శబ్దములు పరములగు నప్పుడు సమాగమంబగు. ఉదా. హొంగాళె, హొంబట్టు మొ.)

హొంత. దే. వి. పరిశ్రమము. "తే హొంతఁబాడుల తపసివా రోత్సవంబు, తలుపులయు." ఆని. ౨, ఆ.

హొంతకాఁడు. దే. వి. జెట్టివాఁడు. (చూ. సంగడము. దే)

హొంతకారి. దే. వి.——పై——భార. విరా. ౧, ఆ.

హొన్నిత్తడి. దే. వి. (హొన్ను+ఇత్తడి.) ఇత్తడిలోభేదము.

హొన్ను. దే. వి. పొన్ను, బంగారు, సువర్ణము. (ఇది యన్యదేశ్యము.) (వ్యుత్పత్తియం దంత్యవర్ణలోపము. చూ. హొం.)

హొమ్ము. దే. విణ. ఒమ్మునకు మొదటిరూపము.

హొయలు. దే. వి. విలాసము. "అవ్వారిలోనబోఁ జింగుమిన్న తెల్లపుమేఁదిసాంతవేళలహొయల్ మెఱయఁగా విహరింతురు." రసి. ౧, ఆ.

హొయలుబండి. దే. వి. గాడీ.

హొరంగు. దే. వి. విలాసము. "పోయగపుమేనిహొరంగుతురంగ లింపఁగా." రసి. ౫, ఆ.

హో.

హో. యు. దే. వి. పిలుపుటయందగు శబ్దానుకరణము. "హోవిలుపు." భో. ౪, ఆ.—పై. అవ్య. ఆశ్చర్యమునందు వచ్చును. "హో యని పుష్పవృష్టిఁ గురియించిరి." భార. అర. ౭, ఆ.

హోడము. సం. వి. అ. పుం. ఓడ, నావ, తరణి.

హోత. సం. వి. ఋ. పుం. ఋగ్వేదము తెలిసిన ఋత్విక్కు.

హోత్రి. సం. వి. ఙ. పుం.——పై.——

హోదా. హిం. వి. ఉద్యోగము.

హోమము. సం. వి. అ. పుం. 1. వైశ్వదేవము; 2. దేవయజ్ఞము.

హోమ్యము. సం. వి. అ. న. నెయ్యి. విణ. హోమము చేయఁదగినది.

హోర. సం. వి. ఆ. స్త్రీ. 1. అహోరాత్రము; 2. రాశ్యర్ధము; 3. లగ్నభేదము; 4. శాస్త్రవిశేషము; 5. రేఖాభేదము.

హోరాట. దే. వి. ఆటోపము. "హోరాటమైనబలయుక్తిగానంగా బవరంబులం గెలువఁగా." భార. ఉద్యో. ౧, ఆ.

హోరహోరి. దే. క్రి. విణ. "అతిరాభసము." "పట్టిగాని యిందులకు హోరాహోరిగాఁ బోరియులావాలాయమునేయఁగా." కాశీ. 3, ఆ.

హోరు. గ్రా. వి. ధ్వన్యనుకరణము (హోరుగాలి.)

హోళి. దే. వి. కామునిపండుగ కడపటినాఁడు కసులఁబెట్టుటకై పోగుచేసెడు కట్టెకుంప. (ఇది యన్యదేశ్యము.)

హోళిగ. కన్న. వి. భక్ష్యవిశేషము.

హోళిపండుగ. దే. వి. కామునిపండుగ.

హౌ.

హౌదా. హిం. వి. ఏనుఁగమీఁది అంబారి.

హౌసు. దే. వి. 1. సొగసు, 2. ఒయ్యారము. (మొదటి రూపము. హావుసు.)

హౌసుకాఁడు. దే. విణ. 1. సొగసుకాఁడు. 2. ఒయ్యారకాఁడు. (మొదటిరూపము హావుసుకాఁడు)

హ్ర.

హ్రదము. సం. వి. అ. పుం. 1. ఏటిసడుగు లోఁతుగల చోటు; 2. లోఁతుగల నడుపాటి నీటిపల్లము.

హ్రసిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి హ్రస్వమైనది

హ్రస్వగవేధుక సం. వి. ఆ. స్త్రీ. చిఱికీ.

హ్రస్వము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కుఱుచ, 2. పొట్టి.

హ్రస్వాంగము. సం. వి. అ. పుం. జీవకమను గంధద్రవ్యము.

హ్రా.

హ్రాదిని. సం. వి. ఈ. స్త్రీ. 1. వజ్రాయుధము; 2. పిడుగు, (రూ. హ్రాదిని.) 3. మెఱపు, 4. అందుగుకీ.

హ్రి.

హ్రిణీయ. సం. వి. ఆ. స్త్రీ. 1. సిగ్గు, 2. రోఁత.

హ్రీ.

హ్రీ. సం. వి. ఈ. స్త్రీ. సిగ్గు, లజ్జ, వ్రీడ, త్రప.

హ్రీణము. సం. విణ. (అ. ఆ. అ.) సిగ్గుపొందినది.

హ్రీతము. సం. విణ. (అ. ఆ. అ.)——పై——

హ్రీబేరము. సం. వి. అ. న. కురువేరు.

హ్రే.

హ్రేష. సం. వి. ఆ. స్త్రీ. హేషయొక్కరూపాంతరము.

హ్లా.

హ్లాదనము. సం. వి. అ. న. 1. సంతోషించుట; 2. సంతోషము.

శబ్దరత్నాకరము సంపూర్ణము.

సవరణలు: వివరణలు

అ. వర్ణసమామ్నాయమునందలి మొదటి వర్ణము. ఈ క్రిందివానియం దాదేశముగా వచ్చును.

పుట 1.	ఉదా:
౧. అవధారణార్థకము.	ఆ తృణంబతనకు, పర్వంబకడున్ మేలనఁగ
౨. ఆక్షేపగర్భిత ప్రశ్నము.	అంతట మూర్ఖఁడేటి పులియా, యెలుఁగా
3. ఆనంతార్యార్థకము.	తలంప సన్నిధి సేసె
౪. ఉద్దేశార్థకము.	కులము నిలుపఁగా
౫. ఔపవిభక్తికముల తృతీయా సప్తములకు.	కాలన్, ఊరన్, మింటన్
౬. ఔపవిభక్తికమగు 'టి' వర్ణము పరమగు నపుడు.	క్రిందటికి, మీఁదటికి
౭. ప్రశ్నార్థకము.	తగవా, మగవాఁడవుకావ
౮. భావార్థకము.	తమతఁ దాల్చియుండఁగా డెల్లప్రొద్దుల
౯. మధ్యమపురుష "ము, ఁడు"లకు ప్రాగ్వార్థకరూపము.	కనఁగొండ యితని ధైర్యము
౧౦. యుష్మదస్మద్విశేషణంబుల తుది ఉకారము నకు, వు, రు, ను, ము, వర్ణంబులు పరమగునప్పుడు వచ్చెడి యాదేశము.	భరతకుల ప్రసూతులరు
౧౧. విశేష్యరూపములు సిద్ధించుటకై కొన్ని ధాతువులపై వచ్చునది.	గీఅ, తునియ
౧౨. శాపార్థకము.	పాము తినన్
౧3. సంబోధన ప్రథమావిభక్త్యేకవచన ప్రత్యయమున కాదేశము.	ఓ రాముఁడ, ఓ గురుఁడ (పాండవులకు)
౧౪. హేత్వర్థకము.	అలయ చేయఁగడఁగె

అ. సం. వి. అ పుం. ౧. బ్రహ్మ; ౨. శివుఁడు; 3. విష్ణువు; ౪. వాయువు; (తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు) అని (సూ. వి.)

కాని 'అ' అను వర్ణమున కీ యర్థము నచ్చునట్లుగా తంజావూరి రఘునాథ నాయకుఁడు వాల్మీకి చరిత్రలో నిట్లు వ్రాసి యున్నాఁడు.

"సీ. అఖిల దైవత సంసదతిశాయి యగణిత
బ్రహ్మాండశాయి శ్రీరంగశాయి."

"గీ. నిఖిల జగదింద్రజాలంబు నెఱపుమాయి
అచ్చులకునెల్ల మొదలి యచ్చైనవ్రాయి
కొలుచువారల పాలిటి తలఁపురాయి
రావణానుజదాయి శ్రీరంగశాయి." ౨.౨౪.

అచ్చులకునెల్ల మొదలియచ్చు అయినట్రాయి అకారము. ఇచట ప్రస్తుతుఁడైనవాఁడు శ్రీరంగశాయియగు విష్ణువే కావున, అ. విష్ణువు అని యర్థము చెప్పవచ్చును.

[1]తమిళవేదమగు తిరుక్కురళ్ నందు మొదల అకారముగూర్చియే చెప్పఁబడినది.

"అగరముదలవెళు (ళు) త్తెల్లా మాది
బగవన్ ముదత్రే యులగు."
"అద్యక్షర మకారమన్ని వర్ణముల
కాద్యఁడై జగమున కజుఁడొప్పినటుల"

పుట 4.

అంజలిగుంజలి. దే. విణ. గాసినొందినది. తొండంబుచేపట్టి త్రోచిరాఁదిగిచి

"ద్వి. అంజలిగుంజలి యార్చిమైవెంచి భంజింపుచును."

(అంజలిగుంజలి యార్చి - అంజలిగుంజలిగా నాడించి యని యర్థము.) భాగ. ౪ స్కం.

పై పంక్తులు పాల్కురికి సోమనాథుని బసవ పురాణములోనివి.

౪ ఆ. పుట ౯౦. మడివాలు మాచయ్య ఏనుఁగును జంపు ఘట్టములో నున్నవి. ద్విపద భాగవతములోనివి కావు.

4. అంటిసిల్లు. దే. అ. క్రి. చేరు.

"సమరజయ శ్రీలోపము దెలియనంటసిలఁబడియె నృపా." భార. ద్రోణ. ౫.౩౦౭.

పై క్రియకు, 'చేరు' అను నర్థము వ్రాయఁబడినది కాని మూలము చూచినచో "నేలను గూలినది" అని యర్థము వచ్చుచున్నది.

"శ్లో. తస్యపూర్వం రథఃపృథ్వ్యాశ్చతురంగుల ముచ్ఛ్రితః
బభూవైవంచతే నూక్తే తస్యవాహాః స్పృశన్మహీమ్
సంస్కృతభారతము ద్రోణపర్వము." ౧౯౧. అ. ౫౫ శ్లో.

పై దానికి సరియగు తెలుఁగు పద్యమిది:

"క. నేలకునల్లెఁడు పొడవునఁ
గ్రాలుచు మును మెఱయు గురుని రథచక్రముల
క్కాలంబున సమరజయ
శ్రీలోపముఁ దెలియ నంటసిలఁబడియె నృపా."

నాచన సోముని హరివంశమున (౪.౨౬౧).

"వ. అరదంబుల నరదంబులతో నంటసిల నడయుచుఁ
దురగంబులఁ దురగంబులతోఁ దుత్తుమురుగాఁ దూఁటుచు."

అను ప్రయోగమును 'నంటసిల' శబ్దమునకు "నేలఁగూలుట" అను నర్థము నిచ్చుచున్నవి.

పుట 6.

అంతర్భవించు. సం. అ. క్రి. లోన చొచ్చు

"వ. పినాకి......వారు చూడంజూడనంతర్హితుండై
దివ్యభవనాభ్యంతరస్థంబైన జ్యోతిర్లింగంబువందంతర్భవించె." కాశీ. ౯.౧౫౮.

పుట 10.

అక్షిగతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)

---

[1] శ్రీ తల్లా రాధాకృష్ణ శర్మగారి తమిళవేదము పుట 42.

"గీ. ......అస్తగతుఁడైన యినునిఁ జూచి
పద్మినిముడించె నెమ్మోము." వసు. 3.

అక్షౌహిణి. సం. వి. ఇ. స్త్రీ. = అక్షోహిణి.

"సీ. సందడింపుచు దశాక్షౌహిణీ సైన్యంబు
లనిశంబుఁ గొలగొలమనుచునుండ." జై.భా. ౧.౭౬.

అక్షోహిణి = అక్షౌహిణి.

"సీ. కూరిమి వెలయ నక్షోహిణిపైకొంత." భార. ద్రోణ. ౪.౧౩౯.

పుట 5.

అడి. తద్ధిత ప్రత్యయము.

ఆఱడి (ఆఱు+అడి) వ్యర్థము. ఆఱడియాస. అడి ప్రత్యేక తద్ధిత ప్రత్యయముగా ప్రౌఢ వ్యాకరణము తద్ధిత పరిచ్ఛేదమున గలదు. (7–వ సూత్రము 72 పుట.) 'వెల్లకడివర్ణంబు స్వార్థంబు నందగు' ధాతువుల కడివర్ణము చేర్చుటచే నర్థవిశేషము గలుగుచుండుటచే నిది నిఘంటువులఁ జేర్పఁదగినది. అది అధికార్థము నిచ్చుచున్నది. ఇట్లే

అడలు + అడి = అడలడి
మడలు + అడి = మడలడి, మల్లడి.
కడలు + అడి = కడలడి, కల్లడి.
ఈ రెండింటికిఁ గుమారసంభవమున ప్రయోగములు గలవు.
కడలడి. కల్లడి 7-71 8-81.
కట్టు + అడి = కట్టడి.
ముట్టు + అడి = ముట్టడి.
వెల్లడి = వెలలు + అడి. లేక, వెడలు + అడి కాదగును.

బాలవ్యాకరణమున కృదంత పరిచ్ఛేదమున 'వడి ప్రభృతు లిట్లెయుంగునది' అను 22–వ సూత్రమున వడి, కొలువడి, గెలువడి, నడవడి అని కలదు. కాని యిచ్చట వర్ణము 'వడి' కాజాలదు. ఇదియును 'అడి' యే యగును. 'వు' కారాంతములగు కొలువు, గెలువు, నడవు మొదలగువానికి అడి చేర్చుటచే కొలువడి, గెలువడి, నడవడి యని యేర్పడినవి. చిన్నయసూరి 'వు' వర్ణకంబు మన్వాదులకగు అని 17–వ సూత్రమున సూత్రించి కొలుచు–కొలువును నందు జూపియున్నాఁడు. అతని అభిప్రాయము ప్రకారము కొలువు+వడికాగా 'వు' లోపింపజేయుటకు 2–వ సూత్రమునందే.

ఇటఁ "గృత్యగతపశేములు పరంబులగు నపుడు కగచ యవలకు లోపంబగు" అని సూత్రము చేసియున్నాఁడు. ఇందువలన 'వు' అంతమందు గలుగు శబ్దములకు లోపము గలిగి కొలుచు+వడి–లో (వు) లోపించి కొలువడిరైనది. సూత్రప్రక్రియలో నిది సరియే కాని తెనుగుభాషా సంప్రదాయము ననుసరించి యిది సరికాదు. నేడు 'పు' అంతమందుగల ధాతువులు ప్రాచీన కాలమున 'వు'గా నుండెడివి. ఊద్చునేల ఊద్పు–నేల–ఊద్వు నేల–తాల్చు–తాల్పు తాల్వు 'బిల్వపత్త్రిని సెలదాల్వు బూజించి' బసవు. 2–వ సూత్రమున 'వ' లోపింపజేయుటకన్న 17–వ సూత్రప్రకారముగ 'వు' విధించి సూత్రించినచో లాఘవము కదా; ఇట్లే చిన్నయసూరి 'వు' అంతమందు గల రూపములస్థితి కనిపెట్టక వి–తనివి, తెలివి, విరివి అని మూఁడు రూపములకు 'వి' విధించినాడు. కాని దీనిలో తనివు, తెలివు అనునవి మొదటివాని తొలిరూపములు.

తనివొందు, తెలివొందు మొదలగునవి తెలివు + ఒందు అనునపుడు ఇత్వసంధి యప్రశస్తము గదా!

'అడి' అను ప్రత్యయము. సంస్కృతమున, 'అతి' అను ఉపసర్గమనియు సంస్కృతమున, ఉపసర్గములు తద్భవములై దేశ్యధాతువులతో గలిసి దేశ్యముగఁ బరిగణింపఁబడినవనియు నాంధ్ర భాషా చరిత్రమున (I సం. పుట 126) వ్రాయఁబడి యున్నది.

అతి - అడిసిగ్గు - అధికమైన సిగ్గు.

అడిత్రాగుడు. శ.ర. 16 పుటలో నీ పదము "అడిగి + త్రాగుడు" అని వ్రాయబడియున్నది. పై సూత్రముచే నాంధ్రభాషా చరిత్రకారులు దీనికి మూలము "అతితృష్ణా = అడి త్రాగుడు; నీరు లేమి; కఱువు" అను నర్థము వ్రాసి యున్నారు

పుట 18.

అతివర్తించు. సం. స. క్రి. దాఁటు అతిక్రమించు. భార.శాం. ౫.౧౨౩.

అతీవ. సం. అవ్య. (అతి + ఇవ.) మిక్కిలి; మిగుల. తెనుఁగున సమాసపూర్వపదముగా నే యుండును.

"చ. ఇనకులతేజ వింటివె యతీవ భుజక్రమ విక్రమక్రియా
ఘనుల" ఉ హరి. ౫ ౨౭.

అత్యనఘ చరిత్రుఁడు; ఉపసర్గపై నుపసర్గ. భార. ఆది. ౫ ౫౪.

అత్యనఘిజ్ఞుఁడు, ఉ.హరి. ౪.౧౨; అహ. 3 ౧౪.

అత్యాచారము. సం. విశే. (అ. ఆ. అ) విహితాచారములను విడచిపెట్టుట; అనుచితము; మతవిరుద్ధము.

అత్యాచారంబున మెలఁగు కులట చరితము. కేయూర. 3.౨౪ ౧, 3.౨౪౭.

పుట 50.

అ. ౧. కొన్ని పదాంతములకు సంబోధనమందు, విభాషను ఆదేశముగా వచ్చునది.

ఉదా: రాముఁడ, రాముఁడా, వనమ, వనమా.

౨. విభక్తి వివక్షించునపుడు 'ఉన్న', కల, న, వర్ణకములపై మహత్తునకు రెండు వచనము లందును మహతికి బహువచనమునందును వచ్చును.

(ఉదా: వండుచున్నాఁడు, వండఁగలాఁడు, వండినాఁడు, వండుచున్నారు)

3. కొన్ని బహువచనాంత శబ్దములపై పుంస్త్వమున మతుబర్థమందు వచ్చును.

ఉదా: పగలాఁడు, చిన్నలాఁడు.

౪. ప్రశ్నార్థకము.

సోమదత్తనందను తలఁద్రుంపవే మఱచితా.

అజ్ఞపడు. సం. అ. క్రి. చిక్కు; తగులపడు.

"సీ తరళాక్షి చూడ్కులఁ దానాజ్ఞపడి యున్కి
ధరనాజ్ఞ చెల్లింప తగవుమఱచె." కేయూర ౧ ౨౦.

అజ్ఞవాఁడు. మి. వి. గు. అజ్ఞావర్తి; అదుపాజ్ఞలలో నున్నవాఁడు.

"గీ. అఖిల దిక్పాలకులును నీయాజ్ఞవారు." భీమ. ౪.౭౨.

అజ్ఞపెట్టు. సం. స. క్రి. అజ్ఞాపించు, శాసించు.

"గీ. అజ్ఞవెట్టించు ప్రమథనాయకుల చేత." భీమ. 3.౭౭.

అజ్ఞాపత్రము. సం. వి. అ న. అజ్ఞనుఁ దెలిపెడి పత్రము.

"ద్వి. సంగతంబుగ శివాజ్ఞాపత్రసరణి
శివగణప్రార్థనఁ జిక్కి—న." పండి. ౨.౫౪౯.

పుట 54.

ఆటతోఁట. దే. వి. 1. ఉద్యానవనము.

"సీ. నీవును వాలియు నేఁడును నాఁడును
నయముతోఁ బాటించు నాటతోఁట." భార. అర. ౭.

కాని యిచట వ్రాఁత ప్రతులలో:

"సీ. నీవును వాలియునేండును నాండును
బ్రియమునం బాలించు పెద్దతోంట." అని కలదు.

ఇది మూలానుసరణము.

"రక్షితం వాలినాయత్తత్ స్ఫీతమ్ మధువనం మహత్."

(సూ. ని) ప్రథమ సంపుటము (పుట 32౨) లో

ఆటతోఁటకు బదులుగా "ఆఁకతోఁట" యని గ్రహింపఁబడినది.

"సీ. నీవును వాలియునేఁడును నాఁడుఁబ్రియం
బునఁ బాటించు నాఁకతోఁట." భార. అర. ౭.౯.

ఇందు శ రలో నుదాహరింపఁబడిన పాఠముగల యఖండ యతిదోషము లేదు. కాని వ్రాఁత ప్రతులలో లేదు. వ్రాఁత ప్రతిపాఠము ననుసరించి, శ ర; సూ ని. పాఠములకు అచ్చులలో చోటులేదు పవర్గమున పకారాది పదములో 'పెద్దతోఁట' యని యుండవలెను.

పుట 60.

ఆరగింపు. వై. వి. ఆహారము.

(ఇంప్వంతము ప్రాచీన కవిసమ్మతము గాదు) అని కలదు. కాని తిక్కన శ్రీనాథుఁడు దీనిఁ వాడి యున్నారు. "అగ్గలింపు సందడినూష్మ జనింప." భార. అశ్వ. ४.3.

"అందంద వక్షోరుహాంబు వేధింపుల." కాశీ ४.౧౫. (వ్రాఁతప్రతి)

(అందంద వక్షోరుహాంబుదింపులువోవ) అని ముద్రిత ప్రతి పాఠము.

"క. కోపింపుట, కోపించుట." కావ్యా. ౮. ఉ.
"పాలగింపు." పాండు. 3.४3.
"సుగ్గడింపు." ఆం. భా. ౧.౧3౦.
"తెల్లడింపు." ,, ౧.౧33.
"ఆరగింపు." ,, ౨౧౨౦.

పుట 67.

ఇ. మూఁడవ యక్షరము.

ఈ క్రిందివానియం దాదేశముగా వచ్చును ఉదా:

౧. అలుక్సమాసమున చేత, తోడవన ల, అంత్యమున వచ్చునది.	దొంగవలని భయము, వానిచేతి ప్రాపు
౨. ఊష్మరేఫ భిన్నమును, అసంయుక్తమును, అగు హల్లు పరంబగునప్పుడు, 'ఈ' కి ఆదేశముగా వచ్చునది.	ఇక్కడ, ఇచ్చోట

౩. ఔప విభక్తికముల కాదేశము.	అట్టి, అటిరికి, నాలుగు నాల్గిటికి
౪. కృత్ప్రత్యయము.	చేయు + ఇ = చేయి, వ్రాయు + ఇ, వాయి త్రిమ్మరు + ఇ = త్రిమ్మరి
౫. క్త్వార్థమున వచ్చు ప్రత్యయము.	చేసి; కొట్టి
౬. మతుబర్థము.	ఓయూరి, కడలి

ఇట్టిక నూడినవాఁడు. దే. విశే. ఇటిక యావమునకు నిప్పంటించి తిరిగి చూడకుండ వెళ్లువాఁడు. ఇటిక అవమునకు నిప్పంటించిన వెనుక తిరిగి చూడకూడదు.

"క. ఇట్టిక నూడినవాఁడో
యొట్టిడు కొన్నాఁడో." ఉ. హరి. ౧౩౬.

పుట 75.

ఈ. ఉభ. ఒకానొక యక్షరము.

ఇచ్చు ధాతువున కీ క్రింది క్రియారూపములలో వచ్చు నాదేశము.

	ఉదా:
౧. భవిష్యదర్థకము.	ఈఁగలఁడు
౨. వ్యతిరేకార్థకము.	ఈఁడు; ఈమి
౩. ప్రార్థనార్థ్యర్థకము.	ఈ
౪. తుమున్నర్థక ప్రత్యయము.	ఈన్
౫. ఇకారాంత పదములను సంబుద్ధియందు విభాషను ఆదేశముగా వచ్చునది.	హరి; హరీ; మతి; మతీ
౬. మతుబర్థమునందు వచ్చునది.	అటమటీఁడు, కమ్మతీఁడు
౭. స్వార్థమున వచ్చునది.	కల్లరీఁడు; మొక్కలీఁడు
౮. కాక్వర్థమునగూడ నొకొ్కక్క ప్పుడు ప్రయుక్తము.	వారేరీ సిరిమూటఁ గట్టుకొని
౯. కి మర్థమున 'ఏ' శబ్దమున కనుప్రయుక్తమై అర్థవిశేషమునుఁ దెలుపును.	ఏఁడీ = ఎక్కడ నున్నాఁడు వేఁడీ ఏరీ, వేరీ, మొదలగునవి

ఇచ్చు ధాతువునకు వ్యతిరేకార్థమునఁ బ్రాచీనకాలమున 'ఈయని' అను రూపము కన్పట్టదు. 'ఈను' అనియే కన్పట్టును.

"క. ఈననియు తలంచుఁ జాగియు
నీననియు తలంచు లోభి." కు. సం. ౧౧.౪౮.

నన్నయ 'బలిమినీయని భూమివలయు పతుల' అని వ్యతిరేకార్థక రూపము ప్రయోగించెనని చిన్నయసూరి బాల వ్యాకరణమున 'ఇచ్చునకు ఇయాదేశంబగు' అని సూత్రించినాఁడు. కాని కొన్ని వ్రాఁత ప్రతులలో 'ఈనను' 'సెయ్యమున' అను పాఠములు గానవచ్చుచున్నది. 'ఈయని' మఱియొక ప్రయోగముకూడ లభింపలేదు.

పుట 78.

ఉ. ఉభ. ఒకానొక యక్షరము.

	ఉదా:
౧. హలంత సంస్కృత శబ్దములు తత్సమము లగునపు డంతాగమముగా వచ్చును.	వాక్ + ఉ. వాకు: వాక్కు దిక్ + ఉ. దిక్కు

౨. ఆలుశబ్ద ముత్తరపదమైనపుడు తత్సమ శబ్దముల తుది అకారమున కాదేశముగా వచ్చును. } ధీరురాలు, గుణవంతురాలు

3. నామముల తుది ఇకారమునకు బహువచనము పరమగునపు డాదేశముగా వచ్చునది. } హరులు; సిరులు

౪. ఇకారాంతములగు కొన్ని తెలుఁగు శబ్దముల యుపోత్తమేత్వమునకు బహువచనమున ఆదేశముగా వచ్చునది. } కలికి, కలుకులు, ములికి, ములుకులు

౫. సముచ్చయార్థమును దెలుపును. ఇవి యేనున్ సతతంబు

౬. ఆనంతర్యమును దెలుపును. అనుటయు చిన్నవవ్వనగి

౭. సయితము, అయినప్పటికి అను నర్థముల నిచ్చును. } ఎట్టి విశిష్టకులంబునఁ బుట్టియు

ఉత్కంపించు. సం. స. క్రి. కంపించు, వడఁకు.

"ఉదగ్రులై నడిచిరుత్కంపింపఁ ద్రైలోక్యముల్." హరి. ఉ. ౯.౧౨3.

ఉత్కర్షించు. సం. అ. క్రి. అధికమగు.

"ఉపచితమగు నిత్యదపము నుత్కర్షించున్." భార. అను. ౪.3౫౧.

ఉత్తరస్ఫుటితము. సం. వి. అ. న. చుంబన విశేషము.

"సీ. చిత్తజాగ్రహమున నుత్తరస్ఫుటితంబు." హంస. ౫.౧౪౮.

ఉత్తరియించు = ఉత్తరించు.

"సీ. చదవేలు ప్రవహించు చాయ యుత్తరియించి." నైష. ౭.3౭.

పుట 94.

ఉరక. దే. అవ్య. ఊరక. అచ్చరా. యు.

"ఇట్టి ప్రయోగ మీ గ్రంథకర్త (కూచి మంచి తిమ్మకవి) కృతులయందు మాత్రము గానబడుచున్నది." కాని దీనికి ప్రయోగములు గలవు.

"చ. అని యురకున్న రంగ! రమణా!" శ్రీ.రం.మా. ౫.౮౭.

"గీ. ఉటికియం దెవ్వరునిఁగాన కురకనీటఁబడి" ఉ.రా. ౫.౧౫3.

పుట 95.

ఊఱు. స. క్రి. లక్ష్యపెట్టు. ఊఱడు. "దీనికి వ్యతిరేకమునందే ప్రయోగము గానబడుచున్నది." కాని పండితారాధ్య చరిత్రలో.

"నుఱుఁద్రిపుండ్రావళి యాక్షాయనంగ
సెటఁగమండలుగ రాన్వీతాయనంగ." ౧.౪3. పా. అని కలదు.

పుట 98.

ఊ. ఉభ. ఒకానొక యక్షరము.

ఊ. ఉకారాంత తత్సమపదములమీద సంబుద్ధి డుజ్జునకు వికల్పముగా ఆదేశమై వచ్చునది.

ఉదా: శంభూ; విష్ణూ.

ఊఁ. అవ్య. ౧. కథాదులు వినునప్పుడు, శ్రోత వానిని వినుచున్నట్లు సూచించుటకు ఉపయోగింపఁబడును.

ఉదా: కథ వినుచున్నావా? ఊఁ. వింటున్నాను.

౨. సమ్మతిని తెలుపును.

ఉదా: నేను వెళ్లుదునా. ఊఁ వెళ్లు.

౩. క్రోధాదులను దెలుపును.

ఉదా: ఊఁ. వాఁడిట్లు చెప్పెనా?

ఊఁకొట్టు, ఊఁకొను అను క్రియలీ "ఊఁ" ధాతువునుండి పుట్టినవి.

పుట 99.

ఊఁత. దే. వి. ఆలంబనము.

ఇది సార్థబిందుకము.

"ఉ. మూంతులు చాఁచి కన్నుఁగవమోడ్చి చెవుల్ వెస ఱేలవైచియు
శ్రాంతిఁదొలంగి ఱూంతలు నొండొకంటిఁబడ నొత్తుచు......
మేంతలు మాని గోవులు రమించె ముకుందుఁడు వేణువొత్తఁగన్."

పద్మ. ౯.౨౨౪.

పుట 100.

ఊరు. దే. అ. క్రి. లోపలి నుండి జలాదికము వెలికిఁదోచు; నాను.

ఈ శబ్దము సాధురేఫముగా నున్నది. కాని కవిప్రయోగములు శకటరేఫ నిర్ధారించుచున్నవి.

"ఉ. మంచిగ మేనయత్తలు సమాదరణంబున
... ...
... చిన్నకరాంగుళివంచి వంచి యూ
ఱించుచు నాడెమిన్నగమి ఱేని కుమారకుఁడింటి ముంగలన్."

ఊఱు. ఈ ధాతువు అరవమున ఊఱు - కన్నడమున ఊఱు అని యుండుటచే తెనుఁగున ఊఱు శకటరేఫమే. మఱియు దీని కృదంతరూపము 'ఊఱట.' తమిళమున 'ఱ' కారము 'ఊట్రు' అను నుచ్చారణ గలది. కావున తెలుఁగు ఊటఱైనది. 'ఊఱు' సరియగు రూపమని సారాంశము.

పుట 102.

ఎ. ఒకానొక యక్షరము. ఇది తెనుఁగుననే కలదు. సంస్కృతమున లేదు.

౧. అవధారణార్థకము.	వెంటనె తపోగ్ని విఘ్నమైనది
౨. నిర్దేశమును (చూపుటను బలపఱచును.)	హరుఁడదిచిక్కె; అల్లదె శింశుమారము
౩. అల్పత్వమును తెలుపును.	పూని ముకుందునాజ్ఞఁగను బొమ్మనె
౪. ఆధిక్యమును తెలుపును.	అతనిని శేషుఁడె వర్ణింపలేదు
౫. ప్రశ్నార్థకము.	భాతృవరులఁ జూచితె
౬. ప్రార్థనార్థకముల మధ్యమ ము, ఁడు లకు ప్రయుక్తము.	రావె తేనియకంచు
౭. స్త్రీత్వమును (ఆడుదగుటను) తెలుపును.	రావె సుందరి

ఎగతాళి. దే. వి. పరిహాసము. గేలి అని యీ పదము నిఘంటువులు గ్రహించినవి. ఈ పదము పుట్టుపూర్వోత్తరము లివి. 'ఎగతాళి' అనునది ఒక దేశిగేయ రచనా భేదము. ఎగతాళి, ఎకతాళి,

ఏకతాళీ అని యీ శబ్దరూపావతారము. "ఏకతాళాఖ్యతాళేన గేయాస్యాదేక తాళికా" అని సంగీత చూడామణి. యక్షగానములయందీ ఏకతాళి, లేక ఎకతాళి గేయరచనలచే, సింగి, సింగఁడు, హాస్య రసము స్ఫురింపఁజేయుచుండుటచేత, ఎకతాళి, ఎగతాళి పరిహసించుట అను నర్థములో వాడుకలోనికి వచ్చినది.

పరిశోధన పుట 36. (సంచిక 3) (ఆగస్టు 1954).

దేశి సాహితి సొంపు-శ్రీ తిరుమల రామచంద్ర.

ఎరఁగి, ఎఱఁగి.

"లాక్షణికులందఱును 'ఎఱఁగు'లో శకటరేఫము కలదని చెప్పఁగా, నన్నయ్య 'ఎరఁగు' సాధురేఫమున ప్రయోగించుట వింత. ఇందుఁ దమిళ కన్నడములలో శకటమె యుండుట నన్నయ దీనిలో రేఫము ప్రయోగించియుండగా నెల్లరును దీనిలో శకటమే గలదనుటయు వింతయే" యని వైయాకరణ పారిజాతమున వ్రాయఁబడినది. (చూ. పుట ౪౯-౭) సూర్యరాయాంధ్ర నిఘంటువున సాధురేఫముగనే యీశబ్ద మీయఁబడి యున్నది. (చూ. పుట ౫౧౫) కాని ముద్రితప్రతిలో నీపద్యమునకు 'తెరలి' యనుపాఠ మీయఁబడినది. నన్నయభారతమునకు సరియగుపాఠ పరిష్కరణము లేకపోవుటచే, ముద్రితమూలపాఠమునే సరియైనదని సిద్ధాంతములు చేయుటచే నిది 'వింతయై' పరిణమించినది. నన్నయ అచ్చట 'ఎరఁగు'ను ప్రయోగింపలేదు. 'తెరలి' అనియే ప్రయోగించినాఁడు. 'ఎరఁగు' అనగా నమస్కరించు అని యర్థముగదా. మూలమును చూడుఁడు:—

"అపగచ్ఛపథోఽస్మాకమిత్యేవం పార్థివోఽబ్రవీత్
తదా 'ఋషి' రువాచైనం సాంత్వయన్ శ్లక్ష్ణయాగిరా
మమపంథామహారాజధర్మ ఏషసనాతనః
రాజ్ఞా సర్వేషు ధర్మేషు దేయం పంథాద్విజాతయే."

ఆదిపర్వము. ౧౭౭ అధ్యాయము. ౬, ౭ శ్లోకములు.

మూలము ననుసరించి నన్నయ 'తెరలి' తెరు విత్తురని సరిగా చెప్పియున్నాఁడు.

మఱియు నిచట 'ఎరఁగి' అను పాఠమున్నయెడల నది నన్నయ కవితానియమములకే విరుద్ధముగా నున్నది. నన్నయ సీసములయందువలె గీతములయందును యతిప్రాసనియమములను పాటించియున్నాడు. ప్రస్తుత మీ ఆటవెలఁది సర్వయతి కలది. అనగా నాలుగుపాదములయందు యతులే యుండును. కాని ముద్రితమున మూఁడుపాదములలో యతులును నొక పాదమున ప్రాసయతియు కన్నట్టుచున్నది.

చూడుఁడు:—

1. యతి.— "ఆ. వె. ఎట్టిరాజులును మ-హీసురోత్తము లేదు"
2. యతి.— రరుగుదెంచునప్పు-డధికభక్తి
3. ప్రాసయతి.— (నెరఁగి) ప్రియము పలికి-తెరు విత్తు రిట్టిద (యతి) తెరలి
4. యతి.— ధీర్ము నీవు దీనిఁ-దలఁప వెట్లు

నన్నయ గీతి, ఆటవెలఁదులలో నేదే నొక నియమము పాటించును. రెండింటికి యతులు, రెండింటికి ప్రాసలు ఇట్లే యుండును. కాబట్టి మూఁడవ పాదమున నియమవిరుద్ధముగ నిట్లుండదు. ఇచట తెరలి యని యున్న నాలుగు పాదములయందు యతియే యుండి నన్నయ నియమమునకు సరిపోవును. విప్రునకు తెరువిచ్చువిషయమునుగూర్చి తిక్కన మారన లిట్లు చెప్పియున్నారు.

తిక్కన—విప్రగో క్షత్రియవృద్ధ దుర్బలభారవహాగర్భిణులకు నీవలయు తెరవు. అను. ౪.౧౦3.

"మారన-క. తెరువిచ్చి తొలఁగవలయును బురుషుఁడు విప్రునకు మార్క. 3.౨33.

కావున నన్నయ భట్టారక ప్రయుక్తమైనది, 'తెరలి' అను పాఠమే గాని, 'ఎరఁగు' కాదని గ్రహించునది.

ఎసగు. దే. అ. క్రి. అతిశయించు; ఒప్పు.

శ.ర. (౧౧౮ పు.) సూ.ని. (౮౩౫ పు.) రెండును పై శబ్దమును 'ఎసఁగు' అని సార్ధబిందుకముగా గ్రహించినవి. కాని నిర్ధారక ప్రయోగములు లేవు. 'ఎసగు'నకు 'ఎసవు' అను రూపాంతరము గలదు. కావున నిం దర సున్న లేదు.

"ద్వి. భువిశివ నిర్మాల్యభూత" యనఁగ, నె
సవి 'సుధాకర కరాసారప్రసార.' పండిత. దీక్షా. ౭౫.

పై ప్రయోగము 'ఎసవి' అనుటకు నిర్ధారకము.

తిక్కన భారతమున, శాంతిపర్వమున 'ఎసఁగు' ప్రాసలోఁ బ్రయోగించెనని విమర్శకులు చూపిరి.

"క. బిగువెడలక నిలిచి పడున్
నగములు వేతసచయంబు నమ్రంబై పె
ల్లగు మావేగము గడపి యె
సఁగు పూర్వస్థితిన బ్రదుకు సమకూరంగన్.' (శాంతి. ౩.౮౮.)

కాని ముద్రితప్రతులలోనే చివర నాల్గవ పాదమునకు నీ క్రింది పాఠాంతర మీయఁబడియున్నది.

'పె। ల్లగు మావేగము గడిపి యె
సగొనుఁ బురాస్థితిన బ్రదుకు సమకూరంగన్.' (ఆనంద ముద్రణము పుట. ౯౯).

పై పాఠమువలన నచ్చట 'ఎసగు' శబ్దము లేదు. అందుచే తిక్కన ఖండాఖండ ప్రాసము చేయలేదు.

మఱియు రాఘవ పాండవీయమునఁగల యీ క్రింది ప్రయోగమును, 'ఎసగు' శబ్దము నిర్బిందుకమని ధ్రువ పఱచుచున్నది.

"ఒప్పెసగరూఢాసక్తి." రాఘవ. ౧.

ఎసగు, పొసగు శబ్దములనుగూర్చి చూడుఁడు.

శ్రీ తి. రామచంద్రగారి వ్యాసము. (యువ సంవత్సర మార్గశీర్ష భారతి.)

పుట 114.

ఏ. ఉభ. ఒకానొక యక్షరము	ఉదా:
౧. అన్యప్రేరణము లేక అనుభావమును దెలుపును.	నేను పిలువకుండ వాఁడే వచ్చెను
౨. అవధారణార్థకమున వచ్చును.	ఏ తెరువై నందన యిచ్చలో జనిరో
౩. ఆధిక్యమును దెలుపును.	కంకుల కొజ్జ లే కాలంబు గడపంగ
౪. ఆశ్చర్యమును దెలుపును.	చూచితిరే శ్రీహరి మాయా చాతురి
౫. కాత్స్న్యార్థము.	మామిడన్న సుతుఁ డేతన్మాత్రుఁడే
౬. కిమర్థకము.	ఏయే దేశము నన్వేషించితిరి
౭. దుఃఖమును దెలుపును.	శోకము లఱవ మేల్కొను చుండిరే
౮. నిర్దేశమును బలపఱచును.	ఏతన్మాత్రుఁడే చూడగన్
౯. ప్రశంస.	ఇంత యొప్పునే
౧౦. ప్రార్థనార్థకము.	రావే యీశ్వర కావవే వరద

౧౧. యచ్ఛబ్దార్థకము (ఇది తచ్ఛబ్దార్థకము నపేక్షించును.)	ఏ కథలయందుఁ బుణ్యశ్లోకుఁడు హరి చెప్పఁబడును ఆ కథలు పుణ్యకథలు

౧౨. తమిళమున 'యా' ఆదియందు పదములు కొన్ని తెనుఁగులోనికి వచ్చినప్పుడు 'ఏ'గా మాఱును.

యాన్ – ఏను.
యాట్ – ఏటు.
యానై – ఏనుఁగు.
యాణ్డు – ఏఁడు.
యారు – ఏరు.
యావదు – ఏయది మొదలగునవి.

పుట 119.

ఐ. ఊథ. ఒకానొక యక్షరము.

ఇది సంధ్యక్షరములలో చేరినది. ఏ ఓ ఐ ఔ అను నాల్గును సంధ్యక్షరములు. ఐకారము అ–ఇ అను అచ్చుల యుచ్చారణ సంధివశమున నేర్పడినది. కాబట్టి 'యే' దేశ్యపదము.

౧. దేశ్యపదములలో ఐకారము 'అయి' అని రూపము నొందుచున్నది. ఐదు = అయిదు. కైదువు = కయిదువు. దేశ్యపదముల ననుసరించి కొన్ని తత్సమపదములకు నీ మార్పు గలుగుచున్నది. ఐశ్వర్యము = అయిసరియము.

౨. 'అగు' ధాతువు క్త్వార్థక రూపము. ఉదా: అది మనోహరమై యున్నది.

3. చతుర్థీ విభక్త్యర్థకములగు 'కి' 'కు'లకు చివరగల పదముల కనుప్రయుక్తము. 'నరునకునై.'

పుట 120.

ఓ. ఒకానొక యక్షరము. ఇది తెనుఁగుననే కలదు.

	ఉదా:
౧. అప్రాచుర్యమును దెలుపును.	భసిత మెన్నఁడో కాని ప్రతి దినంబునలందు మలయజంబు
౨. ఏమో (సకభావన) ఊహ దెలుపును.	నీకే చెప్పుదునో
3. కాక్వర్థము.	నిను మన్నింపదో
౪. ప్రశ్నార్థకము.	బాంధవము కలదో
౫. ప్రార్థనార్థకము.	భూతము లేఁగరో
౬. సందేహము.	మహికిఁ జనుదెంచిన హిమకరుఁడో

ఒసగు. స. క్రి. ఇచ్చు; అర్పించు

ఈ శబ్దమును సార్ధబిందుంము 'ఒసఁగు' అను రూపముతో శ.ర. (పుట 129) సూ.ని. (మొదటి సంపుటము ౬౫3 పుట) గ్రహించినవి. కాని పూర్ణబిందు సహితమైన నిర్ధారక ప్రయోగ మెక్కడియుఁ జూపలేదు.

'ఒసగు'నకు 'ఒసవు' అను రూపాంతర ముండుటయు నిది నిర్బిందుకమని తెలియఁజేయుచున్నది.

"ఉ. పిన్నబిడ్డలన్ • • •
మన్నఁడుమెచ్చి యొన్నఁడొసవెన్
వరముల్ నిసువంటివారికిన్." వి.పు. ౨.౫౦.

పుట 129.

ఓ

ఇది సంబోధనమును దెలుపును. సంబోధ్యవాచకమునకు ముందే యుండును

ఓ జనులార.

౧. ఆశ్చర్యమును దెలుపును	"సీ. న్యాకరంకరుండనూలిక లెన్నడో కాని ధరయింను కల్హారదామమెపుడు" భీమ ౧౧౭౫
౨. ఆక్షేపము.	ఓ సరిపోయె నిర్వ్యాడలకుండ
3. ఆజ్ఞ.	పాతాళమునకుఁ జనరో
౪. ఆర్తి.	ఒక్క దనుజాధముండు మొత్తో యనంగ
౫. ఊహ.	ఏమి ప్రియము సేయ సమకూరునో యని చింతించు.
౬. కాక్వర్థము.	గృహ సమ్మార్జనమో జలాహరణమో
౭. కిమర్థము.	ఓయన నేమి నానొప్పఁ గిమర్థంబు
౮. తు శబ్దార్థకము.	తానోమానము దప్పఁజేసినది (తానో = తానన్ననో)
౯. పరిణామాతిశయము.	ప్రత్యూహమానంచునో
౧౦. ప్రార్థనార్థకము.	రాము భార్యజూండో జనులార యడ్డపడరో
౧౧. సందేహము.	అవనిగలంబు వ్రస్సెనో

తెలుఁగు వ్యాకరణములందు సంబోధనమున 'ఓ' వచ్చునని చిన్నయసూరి 'ఓయామంత్రణంబునందగు' అని ఆంధ్రశబ్ద చింతామణినిబట్టి సూత్రించినాఁడు. కాని నన్నయ భారత భాగమునం దెచ్చట సంబోధనమున 'ఓ' ప్రయుక్తము కాలేదు.

'అవ'తో ప్రారంభమగు తత్సమ పదములు. తెలుఁగున 'ఓ' గా మారును.

అవఘటించు - ఓహటించు - ప్రతిఘటించు.

అవలోకనము - ఓలగము.

అపసరిల్లు - అవసరిల్లు - ఓసరిల్లు.

అవపరక - ఓవరి.

అవఘట్టన - ఓహరి.

సంఘట్టన - సాహరి.

అహో - ఓహో.

అహోరము - ఓయిరము, ఓవిరము, ఓగిరము.

అవమానము - ఔమానము.

ఓబలుఁడు;

ఓబఁడు = అహోబలుఁడు.

అహోబలము - సం. వి. అ. న.

అహోబలనారసింహక్షేత్రము. అహో అనునది యాశ్చర్య సూచకమైన ప్రత్యయము. బలము అనగా నృసింహస్వామి బలము. అహోబలమునకు, అహోబిలము అను రూపము కలదు. ఇచ్చట బిలము అనగా ఆ క్షేత్రమున కొండయందు దేబిలములో స్వామియుండునో ఆ బిలము అని యర్థము.

(ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము. సం. 3.౧౫౦౦. పా.)

తెనుఁగు దేశమున నవనారసింహ క్షేత్రములలో అహోబిలము ప్రసిద్ధమైనది. అహోబిలశబ్దమే పరిణమించినదని కొందఱి యభిప్రాయము. తెనుగున నహోబల(శ)బ్దమే ప్రచారమున నున్నట్లుగా దాని తద్భవరూపములు తెలుపుడు చేయుచున్నవి. అహోబలము - ఓబళుఁడు. ఓబయ్య.

కవులును నీ తద్భవ రూపమునే వాడిరి. రామాభ్యుదయము - అయ్యలరాజు రామభద్రకవి.

"తే. అతని తనయుండు సత్యపాలితనయుండు
వైభవము గాంచె సకలగుణాభిరాముఁ
డౌబళాయని తమ రాజులభినుతింప
నౌబళాధిపుఁడలరె విఖ్యాత మహిమ"
కుందుర్తి వేంకటాచలకవి మిత్రవిందా పరిణయము.

"గీ. అందుఁ బ్రఖ్యాతిఁ జెంది విద్యలను బుధుల
హోబళయనంగ జగతి నహోబలక్ష్మితి"
అహోబలపతి - అహోబలపండితీయ
కర్త - తానహోబలుఁడనియే వ్యవహరించుకొనెను

అహోబిలశబ్ద తద్భవము - ఓపిలి - ఓపిలి సిద్ధియను తెలుఁగు చోడరాజొక పద్యమయశాసనమును వెలయించినాఁడు.

అహోబల శబ్దమునకు నింక మఱియొక ప్రయోగము.

"ది. భక్తవత్సలు నహోబలనారసింహు
భక్తి పెంపునఁ జూచి" ద్విపద భారతము ఆది పర్వము. ౪౫౦. పా.

రామయామాత్యుని గయోపాఖ్యానమున రెండింటికిఁ బ్రయోగములు గలవు.

"అహోబళగిరి పరమందిరేశ పావనచరితా. ౨.౨౩.
అహోబిలగిరి పరమందిరరేశ భీమస్తుత్యా. ౧.౩౦౪.

ఔ. ఉభ. ఒకానొక యక్షరము.

ఇది ఏ, ఓ, ఐ, ఔ. అను సంధ్యచ్చుల లోనిది. అ—ఉ. అను అచ్చుల యుచ్చారణసంధి వశమున నేర్పడినది. కాఁబట్టియే కొన్ని దేశ్యశబ్దములలో 'ఔ' 'అవు'గా మారుచున్నది.

కౌఁగిలి - కవుగిలి.
ఔట - అవుట - అగుట.
ఔ - అవు.

పుట 134.

క. ఉభ. ఒకానొక యక్షరము.

౧. వ్యతిరేకక్త్వార్థకమున వచ్చు ప్రత్యయము.
ఉదా:—కొట్టక, తిట్టక.

౨. కొన్ని ధాతువులకు వచ్చు కృత్ప్రత్యయము.
ఉదా:—అలుక, కినుక, పోక.

3. కొను ధాతువుయొక్క క్త్వార్థక రూపమగు కొనికి వికల్పముగావచ్చు నాదేశము.
ఉదా:—గరళంబెత్తుక క్రోలఁగాఁ దలఁచితే.
కరాసి - చేతికత్తి

పుట 153.

శాసనములలోనే కరాసిశబ్దము శివకవుల ప్రయోగించిరి. నన్నెచోడ కవిరాజు కుమారసంభవములో—

౧. "క. కరములు ద్రెవ్విన బండుల,
కరాసి గఱచుకొని రౌద్రగతి ననిమేషో
త్కరము దెగఁ బఱచె నొక్కఁడు
సురవాహిని దరియగొమ్మచో ఱయుబోలెన్."

(౨ వ భాగము, ౭౨౬. పద్యము)

అను దీనిని ప్రయోగించినాఁడు. కాని నన్నెచోడునికి ముందు కన్నడమున నాగవర్మ ఛందోంబుధిలో నిది ప్రయుక్తమైనది. నాగవర్మ క్రీ. శ. ౯౯౦ ప్రాంతమువాడు.

౨. చ. జడగళ బంబలొప్పవల కావలి......శక్తివిరాజితశక్తిశూలమా ల్పిడివ కరాసి గౌరి నిజవల్లభయోగిరమిక్క. (పీఠిక ౨ వ పద్యము.)

౩. నాచన సోముఁడు హరివంశములో 'కరాసిధారలన్' అని ౪.౧౯౬ లోను, ౪.౨౩౯ లోను రెండు తడవలు దీనిని వాడినాఁడు.

౪. జక్కన విక్రమార్క చరిత్రలో—
ఘోరకరాసిపత్త్రమునకున్ బలిసేయుదు. (౨.౨౩౨)
అని ప్రయోగించినాఁడు. ఇది సమాసగతమగుటచే తత్సమపదమేకదా.

౫. కదంబహారధీరతాకర కరాసి కృత్తశత్రుల వసుచరిత్ర ౧.౧౨౪.

౬. సవరము చిననారాయణకవి కువలయాశ్వచరిత్రలో

"క. అలుగువగ జూపు వేళం, దలతలమను నింత సోఁకిన న్మగవానిన్
కళదాకఁ బెనఁగు నొక మొక్కలపు దొర కరాసి నీటుకత్తియవోలెన్." (౨.౧౩౯)

అని శ్లేషలో, నీటుకత్తియ = విలాసముగల స్త్రీ, నీటుకత్తియ = నీటగు ఖడ్గము అని మనోహరముగ నీ శబ్దప్రయోగము గావించినాడు.

*   *   *   *   *   *

పుట 160.

కలుహారము – కలహారము – సల్హారము.

నన్నిచోడమహాకవి కుమారసంభవమున సంస్కృత కహ్లార శబ్దమునకు బదులుగ
"జలజాతకైరవోత్పలకలహారాది
గంధంబు లోని సద్గంధములంగ" (౯.౩౨)
అనియు, నందే ౮౦ వ పద్యమున (సీసపద్యము) తేటగీతిలో—
"కమలమృదుబిసములు కల్హారకుముదోత్ప
లములఁ బెఱికికొని రయమున"
అనియు రెండుచోట్ల నైశబ్దమున ప్రయోగించియున్నాఁడు.

ముద్రణమునం దిట్లున్నను, వ్రాఁతప్రతియందు రెండుచోట్లను 'కలుహార' అనియే కలదు. (చూ: కుమారసంభవము వ్రాఁతప్రతి—మదరాసు విశ్వవిద్యాలయ పుస్తక భండారము) మొదటి యుదాహరణమున 'కలహార' పదము మార్చిన ఛందోభంగ మగును. రెండవచోట ఆటవెలఁది గావున మార్చినను

సరిపోవునని యభిప్రాయముతో సంస్కర్త లిట్లు మార్చియుందురు. మొదటిదానినిబట్టి రెండవచోట కూడ నన్నిచోడమహాకవి 'కలుహార' శబ్దమే యుపయోగించెనని యెన్నవచ్చును. ప్రాచీన ప్రయోగము లీరూపముననే వెలయుచున్నవి.

క్రీ. శ. ౧౧౩౯ (శ. క. ౧౦౬౧) నాఁటి నాదిండ్లశాసనములో
"మేరుగుణావతారుండగు, మేడనికిం గలుహారగన్ధి అం
భోరుహనేత్రి అన్వయవి, భూషణినాందగు మేడమాంబకును."
(శాసనపద్యమంజరి, ౧౫ పుట నెం ౧౯ రు. శాసనము 3 వ పద్యము)
ఇచట వృత్తములో నీ శబ్దము మాఱురూపుచెందిన ఛందోభంగ మగును.

మడికిసింగన పద్మపురాణములో (౧౧.౮౩) 'మురవైరిన్ గలుహార పంచకమునన్ బూజించి' అని కలుహారశబ్దమునే నాడియున్నాఁడు.

శాసనపద్యమంజరి పీఠికలో శబ్దలక్షణమునకు సంబంధించిన ప్రయోగ విశేషములలో (క) 'కల్హార గంధి' యనుటకు బదులుగా కలుహారగంధి (౫3) అని వ్రాయఁబడియున్నది. కలుహారశబ్ద మపశబ్దమను భ్రాంతితో పీఠికాకారులు 'కలుహారగన్ధిని' కలహారగన్ధిగా నుండవలెనని వ్రాసిరి. పైప్రయోగములు ఛందోనిబద్ధములై మహాకవిప్రయుక్తములై యున్నపుడీ మార్పున కావశ్యకతలేదు.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు క్రొత్తగ వెలయించిన ద్విపదభారతమున—

"కలహార దళనేత్ర కడకంటి చూడ్కి
యొలసిముట్టినచిత్త ముత్తలపడఁగ." (పుట ౨౬3.)

అని కలహారము ప్రయోగింపఁబడినది. ఈ శబ్దమునుగూర్చి పీఠిక (33 పుట) లో నిట్లు వ్రాయఁబడినది:

"కల్హారము, అర్హము వీనిలో సంయుక్తవర్ణములు విడదీసి 'కలుహారము, అరహము' అనురీతి నీతఁడు ప్రయోగించినాఁడు." అని పై ప్రయోగములఁజూపుచు "ఇట్టి సంయోగ శిథిలత, మర్యాద, మరియాద మున్నగు పెక్కు తావుల గలదు. వీనిలో కలహారశబ్దము సిద్ధ సమాస మధ్యగత మగుటవలనను, ఇట్టి ప్రాసములు మరికొన్ని యీతని రచనమునఁ జూపట్టుటవలనను 'కల్హార' అను సంయుక్త రూపమే ముద్రణమునఁ జేర్పఁబడినది. రూపుమాయకుండ మూలపాఠ మా పుట యడుగునఁ జూపఁబడినది."

పై ప్రయోగములఁ జూచిన తిమ్మకవి యొకఁడే కలుహార, లేక కలహార రూపమును ప్రయోగించె నని చెప్పుటకు వీలులేదు కదా! మఱియును తిమ్మకవి రచనావిధానమున శైవకవిమతానుసారియే గావున నీ శబ్దమును ప్రయోగించుట సలక్షణమే.

ద్రావిడభాషాతత్త్వము ననుసరించి పదమధ్యమున సంయుక్తాక్షరము లుండవుగాన సంయోగ శిథిలత తెలుఁగున సహజమే. సంస్కృత పదములు శిథిలోచ్చారణమువలన రూపాంతరముఁ జెందినవానిని శివకవులును, వారి ననుసరించి మఱికొందఱు కవులును గ్రంథములోఁ బ్రయోగించియే యున్నారు. అట్టివానినిఁగూర్చి ప్రత్యేకముగ వ్రాయుదును. శిథిలరూపము కవి ప్రయోగించినంతమాత్రమున నది లక్షణవిరుద్ధము కానేరదు. అపై నది శబ్దముయొక్క చరిత్రను తెలిసికొనుటకు భాషాతత్త్వశాస్త్రజ్ఞులకుఁ దోడ్పడును కావున కలహారశబ్దప్రయోగము సలక్షణమే.

తెలుఁగున ప్రాస కేవలము శబ్దాలంకారపరము గావున నిట్టి శిథిలరూపములు మార్చిన ప్రాస భంగదోషము వాటిల్లును. నన్నిచోడ మహాకవి, పోతన, పాల్కురికి సోమనాథుఁడు, కస్తూరి రంగకవి మున్నగు వా రిట్టి ప్రయోగములఁ గావించియే యున్నారు. తిమ్మకవియు ప్రాచీనుల ననుసరించి యిట్టి ప్రాసములను వేసియున్నాఁడు. మచ్చునకు తిమ్మకవి—

"హరుపాద్భుతాక్రాంతులై కుమారకులు
శరగురు దోడ్కొని సరవినా చెందు." (౨౬౦. పుట.)

ఇచట 'హస్తాద్భుత' అని సంయుక్తమైన ప్రాసభంగము గుచున్నది.

ఇక తిమ్మకవి ప్రయోగమునందువలెనే ముందు చూపినవానియందు అనఁగా నన్నెచోడ, మడికి సింగనకవుల ప్రయోగములందును, శాసనోదాహరణమునందును నీ కలహారశబ్దము సమాసగతమైయున్నది. కాని వ్యస్తముగ లేదు. కావున సంస్కృతమున కలుహారము, కలహారము అను రూపము లేకపోయినను నాంధ్రకవి ప్రయోగముల ననుసరించి వీనిని తత్సమములుగ నెన్నవగును.

ఇక కల్హారము అను పదమునకుఁ బ్రయోగములు చూపెదను.

తాళ్లపాక పెదతిరుమలయ్యగారు తమ చక్రవాళమంజరియందును, సుదర్శనరగడయందును దీనిని 'కల్హార' మనియే ప్రయోగించియున్నారు. చక్రవాళమంజరి:

"మిసిమి కొందలు తమమీద కల్హార
హారముల్ ధరియించి యంబువుల్ చల్ల."

చక్రవాళమంజరియందలి నియమము ననుసరించి యీశబ్దము 'కల్హార' అని యుండవలెను. ముక్తపదగ్రస్తముగ చక్రవాళమంజరిద్విపదయందు చివరపద మధ్యమున సంయుక్తాక్షరములలో గ్రింద నేహల్లుండిన దానితోడనే తరువాతి పాదము మొదలిడవలెను. ఈ నియమమున కాచక్రవాళమంజరి యందే యొక యుదాహరణము చూపెదను

"గంధహిమాంబు పంకరుహ కర్పూర
పూరశైత్యముతోడఁ బొసఁగ నుప్పొదులు."

కావున తిరుమలయ్యగా రుపయోగించినది 'కల్హార' మేగాని 'కహ్లారము' కాదు[1]
ఇట్లే సుదర్శనరగడయందు

"కల్హారమాలికాధరచక్రము
సిల్హధూమసంశ్లిష్టము చక్రము."

ఇచ్చటకూడ కల్హారశబ్దమే ప్రయుక్తమైనది. రెండింటికి రచయిత తిరుమలయ్యగారే; సిల్హమునకు కల్హారమునకువలె 'సిహ్ల' రూపము గలదు. కాని పైని చక్రవాళమంజరి యుదాహృతినిబట్టి కల్హార రూపము నాతఁడు వాడెనని చెప్పవగును. మఱియు నివి తాటియాకులపైనిగాక రాగిరేకులపై శాసనములవలె చెక్కఁబడియున్నవి. అరీతిగనే ముద్రింపఁబడియున్నవి. కావున నిదియు కల్హారమే.

చెళ్లపిళ్ల నరసకవి తన యామినీపూర్ణతిలకా విలాసములో ప్రాసస్థానమునే ఈ పదము వాడియున్నాఁడు.

"బిల్హణకవీంద్రుఁ డెసెరా
ట్కల్హారప్రియసుధానికరములు నీభా
షల్హర్ష మొదవఁజేసెను
బల్హితముగ నీ కభీష్టఫల మొనరింతున్."

(ద్వితీయాశ్వాసము, ౩౪. పుట. ౧౯౧౪ ముద్రణము.)

"క. బల్హాయితోచునట్టిరు
డల్హాయలైనట్టి నిల్కడల్ గనుగొన్నన్
మేల్హాదంతినిఖాబుర
కల్హారమరందమట్టు కల్కికి బల్కుల్."

కవిజనోజ్జీవని ౭౦ పద్యము - కోటి రఘునాథ భూపాలుఁడు.

---

[1] Minor works of Tallapakam poets, Annamacharya and his sons. T. T. Devastanam series, Vol. I, page 17, l. 10. Ibid., page 67.

అడిదము, సూరకవి కవిసంశయవిచ్ఛేదమున కల్హార శబ్దమునకు 'కలువ' తద్భవరూపమని తద్భవ తరంగమునఁ జెప్పియున్నాఁడు (3.౧౦). వైయాకరణ పారిజాతమున నీశబ్దముగూర్చి యిట్లు వ్రాయఁబడినది:

"బ్రహ్మ, చిహ్నము, పూర్వాహ్ణము, జిహ్వయున్నగు పదములందలి సంయోగములోని హకారము మొదటిదేయైనను నుచ్చారణమున రెండవదిగా వినఁబడుచున్నది. ఇట్టి యుచ్చారణ వికృతి గలిగినను వీనిని తత్సమములని వ్యవహరించుటయే యాంధ్రవైయాకరణ సంప్రదాయమై యున్నది.

ప్రాకృతభాషలో నిట్టి వికృతి సూత్రింపబడుటయు, నిట్టివానిని తద్భవములుగా నెన్నుటయుఁ బ్రసిద్ధమై యున్నది. 'హ్న, హ్ల, హ్మాషు నలమాంస్థితి రూర్ధ్వమ్' (ప్రాకృతప్రకాశము 3.౨) ఆంధ్రమున 'హ్ల' అనుచోట 'ల్హ' అనురీతి గల యుచ్చారణము లేదు. కల్హారము అపశబ్దము కహ్లారము, సుశబ్దము." పుట. (౨౫.)

పైన వివరించిన కలుహార, కలహార, కల్హార శబ్దతత్త్వము పరీక్షించిన నాంధ్రమున 'ల్హ' అనురీతి గల యుచ్చారణము లేదనుట పొసఁగదు. మఱియు నింతమంది కవులచేఁ బ్రయుక్తమైనపు డది యప శబ్దమనుట యెట్లు? కల్హారము అను సంయుక్త 'ల్హ' కారోచ్చారణమే లేనిచో 'కలుహార' అను శిథిల రూప మెట్లేర్పడును? కలుహార అను శిథిలరూపము ౧౧-వ శతాబ్దమునసె వాడుకలో నుండుటచే కల్హార మంతకుఁ బూర్వము నుండియు వాడుకలో నుండి యుండవలెను గదా. ప్రాకృతమంజరిలో

"వహ్నిర్వస్నీతి కహ్లారం కల్హార మభిధీయతే
బ్రహ్మ బమ్హ మతసేషాం స్థితిరూర్ధ్వ మితీదృశీ."

అని యీ యుచ్చారణముఁగూర్చి వివరింపఁబడినది. ప్రాకృతమునను పాలీ భాషలో నిట్టి వర్ణక్రమమె కలదు. ఇది ప్రాకృతసమ మనియు, తత్సమముగా తెలుఁగున ప్రవేశించె ననియు, నాంధ్ర భాషా శాసనమున వ్రాయఁబడినది. (సంజ్ఞా పరిచ్ఛేదము పుట. ౧౧.)

కావున ప్రాచీనాంధ్రభాషా సంప్రదాయము ననుసరించి కల్హార, కలుహార, కలహార శబ్దములు సలక్షణములే యనియు, నడిదము 'సూరకవి కలువ' శబ్దము కల్హార శబ్దమునకుఁ దద్భవమని చెప్పుటచే నిది తత్సమ మనియుఁ దెలియుచున్నది. కల్హారము, కలుహారము, కలుహారం, కలుహ, కలువ అని రూపనిష్పత్తి యేర్పడవచ్చును. కాని 'కలువ' దేశ్యమని తెలుఁగు నైఘంటికుల యభిప్రాయము.

1. మచ్చునకు—బర్హి అనుటకు బరుహి అని నన్నిచోడ మహాకవి ఆకర్షణము అనుటకు ఆకరషణము అని పోతన మహాకవి.

ఐశ్వర్యము అనుటకు అయిసరియము అని కస్తూరిరంగకవి.

పుట 189.

కూఁతు = కూఁతురు. వి. ఈ శబ్దము 'తొలుత యాడ శిశువు', అను నర్థమును నుండి యా వెనుక పుత్రిక అను నర్థమున వాడుకలోనికి వచ్చినది. ఈ శబ్దమున నర్థబిందువున్నదనుటకు నీ క్రింది ప్రయోగము ప్రమాణము:

"ఆ. వె. నిజభుజప్రధాని బెజయితదేవని
కూంతుసరియె పోల్పంగాంతలెందు."

(దాక్షారామ శాసనము సోమలదేవి శాసనము. క్రీ. శ. ౧౦౭౫. తె. క. చ. పుట. ౧౭౪.
పై పద్యము దాక్షారామ దేవాలయమున శిలాశాసనమున నున్నది.

పుట 192.

కెడ్బెరసు

ఇది కెడు+బెరసు అను రెండు పదముల కూడిక కెడు - చెడిపోయి, బెరసు కలయిక కలిగినట్టిది. స్వరూపనాశనము నొందకున్నను వేఱుపరచుటకు వీలులేనంతగా కలిసిపోయినది అని యర్థము. సంకీర్ణమైనది అను నర్థమున నిది వాడుక కెక్కినది.

నన్నెచోడకవిరాజు యుద్ధవర్ణనమున రెండుతడవ లీ శబ్దప్రయోగము కావించినాడు.

"క. సురబలము నసురబలమున్,
బోరిబోరి పడి దళిమి పెనరి పొడువ రయమునన్
నొరసి యెడలొట్టుకొని క,
డ్బెరసై పినుగులు పదువు పేకయి బడియెన్." (౧౧.౧౨౮)

"క. దురమున మెడ తోడ తల మొల
బరి శిర ముర మక్కు ప్రక్క పదలుపడం గ
డ్బెరసై యేర్పడ కతిథి
కరమయ్యెన్ జముడు కుడిచి క్రక్కిన భంగిన్." (౧౧.౧౨...)

పై పద్యములలో రెండవదానియందు శబ్దార్థము విశదీకరింపబడినది. ఆహారము నమలగా నెవడు క్రక్కిన యెడల, తిన్న పదార్థములు ఖండఖండములై వేఱుగ కానవచ్చినను విడదీయుటకు వీలులేకుండ నుండును గదా. అట్టివిధముగ చెడి కలిసిపోయిన వని యిందు కలదు.

ఆవెనుక తిక్కన ఈ పదమును ప్రయోగించినను, నది పాఠభేదములోనుండుటచే, మన దృష్టి కెక్కలేదు. తిక్కన దీనిని సంకీర్ణమగు, కలిసియుండు, పెనగొనియుండు అను నర్థములలో ప్రయోగించినాడు.

* ద్రోణపర్వములో.—(౪.౨౯౪.)

...చతురంగబలంబుల యవయవంబులు చామరచ్ఛత్ర కేతుశకలంబులు కోదండగదా దండాది హేతి ఖండంబులున్ బెఱసిపోయి నెత్తురుటేఱులు తెట్టువలుగట్టె.

అని అచ్చులో గలదు. దీని క్రిందిపాఠములలో స్పష్టముగా కెడసి - గిడ్బెరసి - గిడ్బరసి అనునవి కానవచ్చుచున్నవి. కాని యీ పదము నిఘంటువులో లేకపోవుటచే, సరియగు పాఠ మడుగున జూపబడినది. నన్నెచోడుని ప్రయోగము ననుసరించి క్రిందిపాఠ మే సాధువుగదా.

ద్రోణపర్వములోనే వేఱొకచోట (౫.౧౯౩) నీ పద మిట్లే గ్రంథములో చూపబడక పుట యడుగున సూచింపబడినది.

"మ. తలలుం జేతులు......ఘోటక్రమములున్ వారణా
వలులుం జేద్పడ బైపయిం దళిమి."

అను పద్యము క్రింద ఆనందముద్రణములో గెడ్బెరసై - గిడ్బెరసై - గిడ్బఱచెన్ - గిడ్వరసై పడం దళిమి అను పాఠము లీయబడినవి. వావిళ్ల ముద్రణములో 'గిడర్బరసై పడందళిమి' అను సరియగుపాఠము గలదు. ఇచట మూలమున 'గెడ్బెరసై పడందళిమి' యనియే యుండదగును. పైన చూపిన తిక్కన ప్రయోగము ననుసరించి యిచ్చట 'చేద్పడ బైపయిన' అను పాఠము నుండ నేరదుగదా!

శల్యపర్వములో నిట్లే (౧౧.౪.) 'కెడ్బెరసి' ప్రయుక్తమైనది. ఆక్కనపదము నూతగ గొని నైషధమున శ్రీనాథుడు—

* ఇది యానందముద్రణ పాఠము. వావిళ్ల ముద్రణమున నన్నిచోట్ల 'గిడర్బెరసి' అని సరియగు పాఠములున్నవి.

"రాజనందనుల యందియల మొరపంబుతోడ గెడ్బెరసి దేవదుందుభి ధ్వానంబు రోదసీకుహరంబు దీటుకట్టె." (౬-౨౯.)

సర్వాంకషవ్యాఖ్యలో మూలమున 'గెడబెరసి, (౪౭౫ పుట. అని ముద్రితమైనను 'గెడ్బెరసి' అను పాఠమును పాఠభేదములలో చూపబడినది. (చూ. పాఠభేదములు, అనుబంధము ౨౨ పుట.) ఈ పదము శబ్దరత్నాకరములో లేనందున దీనికి గెడబెరసి=జతకూడి అని యర్థము వ్రాయబడియున్నది.

కాశీఖండములో—

"వ. నిష్ఠురారావనిష్ఠాసౌష్ఠవంబునుంగూడి మృగంబుల యెలుంగులతోడ గెడ్బెరసి." (౧.౯౩.)

అనుచోట నీపదము ప్రయుక్తమైనది. ముద్రిత కాశీఖండములో 'గీడ్వఱచి' అని పాఠము కలదు. సరియగు పాఠము 'గెడ్బెరసి' యే కదా!

కెడ్బెరసు అను పదము 'గీడ్వరించి' అను రూపములో నన్నయభారతమున నిట్లున్నది.

> "క. శరనిధినినాదనిభమగు, పురఘోషము గీడ్వరించిన పొలుపగు గర మ
> ప్పురి బ్రహ్మపురి మహీ సుర, వరవేదాధ్యయనరవ మవారిత మగుచున్."

ఇచ్చట 'పురఘోషము గెడ్బెరసయి పొలుపగు గరము' అనియే యుండదగును.

మన భాషకు పరమప్రామాణికములైన భారతము మొదలగు ప్రాచీనకావ్యముల పాఠము లెట్లున్నదియు పైదానినిబట్టి తెలియఁగలదు. ఒక్క నన్నెచోడుఁడే గాక నన్నయ, తిక్కన, శ్రీనాథుఁడు ప్రయోగించిన ఈ పదమునకు నిఘంటువుల నన్నెచోడుని ప్రయోగములే కలవు. కారణము పైగ్రంథము లన్నియు సరియగు పాఠములతో, సరిగా నావిష్కృతములు కాకపోవుటయే యని ప్రాజ్ఞులు గ్రహింపఁగల్గుదురు.

పుట 204.

కోఁత. దే. వి కోయుట.

ఇది సార్థబిందుకమే.

> "క. కాంతకు మదిఁ ముట్టెడు తల
> పోంతలతో వేఁడి యూరుపులతో మరుబల్
> కోంతలతో మయిపూంతల
> రోంతలతో రేలు హ్రస్వలుప్తములయ్యెన్." (కాళిందీ. ౨.౩౫.)

పుట 224.

గజస్నానము

ఏనుగు నీటిలో నెంత మునిగినను పైకి రాగానే దుమ్ము చల్లుకొనును. కాబట్టి అది యెంతసేపు స్నానము చేసినను దానివలన స్నానముచేసిన ఫలము లభింపదు. వ్యర్థము, నిష్ఫలము అను నర్థముల నిది ప్రయుక్తము. ౧. పండి. తారాధ్య చరిత్ర—

> "ద్వి. . . . పలు తీర్థములను
> మునుఁగు జలస్నానములు వేనవేలు
> మొనయు భూతిస్నానమున కెనగామి
> పూని భూతిస్నాన హీనుండు నేయు
> స్నానంబు లవి గజస్నానంబులగుట." (దీక్షా ప్రకరణము. ౧౬౪. పుట.)

౨. నీతిసారముక్తావళిలో బద్దెన—

"క. తాను దయ బెద్ద మనిచిన,
మానసిపతి తగినయెడల మన్నింపమి యా
జ్ఞానము తన మనువు గజ
స్నానంబగు మీఁదఁ గీర్తి నారాయణుఁడా." (౮. పద్యము.)

౩. భాస్కర రామాయణము - యుద్ధకాండ - విభీషణ శరణాగతి—

"క. ఉదకము నళినీపత్త్రము,
గదిసిన నెరవయినయట్లు కలయవు నీ మా
హృదయములు గజస్నానము,
తుది మఱి నిరోడి పొందు దుష్టచరిత్రా! (౧౩౮ ప.)

౪. నారాయణశతకము—

స్నానంబుల్ నదులందు జేయుట గజస్నానంబు చందంబగున్.

౫. తెలుఁగుననేకాక సంస్కృతమునను నిది ప్రయుక్తము.

"ఆమ్నాయాభ్యసనా న్యరణ్యరుదితం, వేదవ్రతా న్యన్వహం
మేదశ్ఛేదఫలాని, పూర్తవిధయః సర్వే హుతం భస్మని,
తీర్థానా మవగాహనాని చ, గజస్నానం వినా యత్పద
ద్వంద్వాంభోరుహసంస్మృతీ, ర్విజయతే దేవస్స నారాయణః."
(కులశేఖరాళ్వారు ముకుందమాల.)

౬. కువలయానందమున—

"రవితప్తో గజః పద్మా స్తత్పక్ష్యాన్ బాధితుం క్షణాత్
నరో విశతి న స్నాతుం గజస్నానంతు నిష్ఫలమ్.

పుట 234.

గాసట బీసట. దే. వి. సలక్షణముగాని చదువు.
గాసట బీసటే చదివి గాథలు త్రవ్వ తెనుంగు వారికిన్. లక్ష్మి. ౧. ఆ.
పై పదమునకు. శ. ర. లో నిచ్చిన యర్థము సరికాదు.
గాసట - అనఁగా గాథాసప్తశతి.
బీసట - అనఁగా బేతాళ పంచవింశతి.

ఇవి రెండును ప్రాకృత కావ్యములు - కేవలము కథలు, జాతీయ జీవితము ప్రధానముగాఁ గలవి. ఆధ్యాత్మిక దృష్టిలేనివి. కావున గాసట బీసట యనఁగా, ఆధ్యాత్మిక దృష్టిలేని చదువు అని యర్థము.

ఈ పదము ఎఱ్ఱాప్రెగ్గడయే గాక, విన్నకోట పెద్దన కావ్యాలంకార చూడామణిలోఁ బ్రయోగించి యున్నాఁడు.

"క. ఈ సదములు గోరడములు
గాసట బీసటలునైన కట్టిఁడి పలుకుల్
భాసిల్లు గ్రామ్యములు నా
హాస్యోక్తులఁ దగడుచోట నదియును నొప్పున్." కా. ౨౦.

"గాసర భీసరలు" అను ముద్రితము.

'గాపట బీసట' అను పదము వ్యుత్పత్తి మఱుఁగుపడుటచేత కవులు, ఈ పదమును నర్థముగాని మాట క్రింద జేర్చిరి.

పై యెత్తిన ప్రయోగములోని - గాథలు త్రవ్వ - అను పదములో

'గాథలు' అనగా కథలు గాథలు కావు. గాథా అనునది ప్రాకృతములో చంధోభేదము. గాథా సప్తశతి, ఆ ఛందస్సులో వ్రాయ బడినది. ప్రాకృత భాష మాటలాడు ప్రాచీనాంధ్రులకు పై రెండు గ్రంథములే వాఙ్మయము.

పుట 248.

గోడారి. దే. వి. గోడగరి యొక్క రూపాంతరము.

"ద్వి. మాలకు మాంసంబు మఱి
గోడారికిని తోలు నున్నట్లు." భాగ. ౪. ౯౯౦.

పై ద్విపదలు ద్విపద భాగవతములోనివిగా నుదాహృతమైనవి కాని యివి, పాల్కురికి సోమనాథుని బసవ పురాణములోనివి చూ. నాల్గవ యాశ్వాసము. ౧౦౦ పంక్తి.

మడివాలు మాచయ్య ఏను గును జంపు ఘట్టములోనివి.

వాని ప్రస్తుత పాఠము.

"ద్వి. మాలకు మాంసంబు మఱి
గోడారికిని తోలును గాకుండ."

పుట 256.

గ్లా - గ్లో

ఇగ్లారాయగరంబుల ప్రథమైకవచనంబునకు లోపంబగు బా. తత్స. ౪౪.

రైగ్లాశబ్దంబుల కౌత్వంబు విభాషనగు బా. తత్స. ౭౪.

ఉగాగమాంతంబుల కిగ్లా సూత్రముచే. బ్రథమైనవచనలోపంబగు బా. తత్స. ౭౫.

పై సూత్రములలో గ్లాశబ్దమునకు గ్లోవికల్పముగ నాదేశమగునని కలదు. కాని ప్రయోగములు గ్లాశబ్దమునకే కానవచ్చుచున్నవి. చిన్నయసూరి పై సూత్రము ననుసరించియే కాబోలు సూర్యరాయ నిఘంటువున "గ్లాః - గ్లౌః" 2-వ సంపుటము 892 పుటలో

అని క్రిందినిచ్చి మీద గ్లౌ. సం వి. ఔ. పుం. ౧ కృష్ణపక్షమందు క్షీణించువాడు - చంద్రుఁడు ౨ కర్పూరము అని కలదు. ఇట్లు శబ్దస్వరూపమందు ప్రదర్శితమైనది గాని ప్రయోగములు లేవు. ఇవిగో కొన్ని ప్రయోగములు. ఇవి గ్లాశబ్దమును నిర్ధారకము చేయును.

౧. కాశీఖండము—
కంఠేకాలకిరీటవిటంక - గ్లారుచిచుళుకితజలమణికర్ణిక. కాశీ. ౭.౧౨౪.

౨. పాండురంగమాహాత్మ్యము.—
ఘనసారపుండ్రక. గ్లాబింబ. ౪.౨౩౫.

3. విజయవిలాసము.—గ్లావోడమెన్. ౧.౧౪౧. (బ్రౌను)

౪. కవిజనోజ్జీవనిలో యతిఖంచన కిచ్చిన సమస్య.—
గ్లావిమలాక్షు వేంకటనగాధ్యక్షు.

ఇచటను గ్లారూపమునకే యతి. కవి సీసపద్యపాదభేదమును కందపద్యములో నిట్లిమిడ్చి యున్నాఁడు.

"క. దిగ్గలలసాకబరీధర, ప్రక్షాలిత కీర్తిజాల సద్గుణశీలా
విగ్లపిత రక్షమార్తాం, డ గ్లావిమలాత్మ వేంకటవగాధ్యక్షా."

పుట 261.

చారు. వై. వి. మిరియములోనగు సంభారములను చేర్చి కాచిన చింతపండి రసము. అని సాధు రేఫతో నున్నది.

చాఱు - తమిళ కన్నడ భాషలలో శకటరేఫమే కలదు.

హరవిలాసమున కీ. శే. ప్రభాకర శాస్త్రులవా రుదాహరించిన పాఠమున శకటరేఫమే కలదు.

చాఱులు పిండివంటలును...(హర. ౨౩౦.)

కావున నిది దేశ్యమనియే చెప్పవలెను. శకటరేఫతోనున్న రూపము గ్రామ్యమనియే చెప్ప వలెను.

చాఱు శబ్దములో శకటరేఫయే కలదని కూచి మంచి తిమ్మకవి సర్వలక్షణ సారసంగ్రహము (క్రీ. శ. ౧౭౪౦) లో తృతీయాశ్వాసమున నిట్లు వ్రాసియున్నాడు. పుట ౧౧౫. ప ౧౭౬

(మంజువాణి ముద్రణము. ౧౯-౨౭.)

"జోఱున వర్షముల్ గురియ సువ్రతుడా చిఱుతొండ నంబిదై
వాఱెడు భక్తిఁబెట్టు శివభక్తుల కర్థి చతుర్విధాన్నముల్
తాఱని యొల్పు బప్పు నఘృతంబును తియని పానకంబులున్
జాఱులు పిండివంటలును శర్కరయున్ యథేచ్ఛగన్."

పై దానినిబట్టి చారు శబ్దమున శకటరేఫమే మొదలనున్నట్లు స్పష్టమగుచున్నవి.

సూర్యరాయాంధ్ర నిఘంటువు. తృతీయ సంపుటమున ౯౭ పుటలో పై పద్యము నుదాహరించుచు

దైవారెడు...తారని...చారులు. అని సాధురేఫముతో ముద్రించి యున్నారు. (చూ. చారు. పదము క్రింద.) ఇక చారు పదమునకు చేరు. రూపాంతరముగా చూపియున్నారు. చేరు గూడ గ్రహించినారు. (చూ. పుట. ౩౧౯.)

కాని శకటరేఫముగ చాఱు పదమును చూపనే లేదు.

మఱియొక చిత్రము—

ఈ పద్యమునే సూ. ని. మఱికొన్నిచోట్ల యుదాహరించినది.

తాఱు - అను క్రియ క్రింద (పుట. ౩౯౫.)

"తాఱని = చెడిపోని ప్రశస్తమైన అని భావము."

అని శకటరేఫముతో గ్రహింపఁబడినది. చారు శబ్దమునొద్ద సాధురేఫముతో నున్నది. యిచ్చట శకటరేఫముగా మాఱినది. ముందుదాహరించిన తిమ్మకవి పాఠము. నియ్యని పానకంబులున్.

సూ. ని. పాఠము. తియ్యని పాయసంబులున్ అని యున్నది.

అది యట్లుండ నిండు.

నాల్గవ సంపుటములో - పుట. ౪౩౦. దైవాఱు శబ్దము క్రింద.

"దైవాఱు = దయివాఱు; దైలువాఱు." అ. క్రి. ౧.

అతిశయించు - అధికమగు.

"ఉ. జోఱునవర్షముల్ గురయ సువ్రతుఁడా చిఱుతొండనంబిదై
వాఱెడుభక్తిఁబెట్టు శివభక్తులకర్థి చతుర్విధాన్నముల్." హర. ౨.౩౧.

అని దైవాలు శబ్దమును శకటరేఫగా చూప బడినది. కాని పై పద్యమున గల 'జోలు' శబ్దము మాత్రము సూ. ని. లో జోరు శబ్దము కద్దు, సాధురేఫముతో నైన చూపలేదు. చూ. 3-వ సంపుటము. ౨౦౪. పుట.

“జోరు” వి వానమున్నగునవి కురియుటయందగు ధ్వన్యనుకరణము. అని వసుచరిత్ర సుదక్షిణాపరిణయ. హంసవింశతులనుండి ప్రయోగము లీయఁబడినవి.

'జోలు' శబ్దమునకు శ్రీనాథునిది ప్రాచీన ప్రయోగము. నిఘంటువున నర్థవిషయమున నుదాహరణముల నిచ్చునప్పుడీ ప్రాచీనతర ప్రయోగములను చూపుట యత్యంతావశ్యకము. మూఁడవ సంపుటమున 'తాలిని' శకటరేఫగా చూపియు ఆ సంపుటమందే 'జోరు' శబ్దములు “జోలు”గా గ్రహింపక పోవుట యాశ్చర్యము.

జోలు, దైవాలు, తాలు, చాలు. అను శబ్దములలో శకటరేఫమే యని గ్రహింపనగును.

పుట 271

చీకటి వి. అంధకారము; తమస్సు.

శ. ర. (పుట. ౨౭౧) లో ఈ పదము సబిందుకముగా 'చీఁకటి' యని గ్రహింపఁబడినది. కాని యీ క్రింది ప్రయోగములనుబట్టి యా పదము నిర్బిందుకమని చెప్పవలెను చీకటిలో నరసున్న లేదు.

౧ “క. లోకాలోకములో గల
చీకటియెల్ల నొకపాడవుచేకొని యొనొనా
నాకాశమడరి వచ్చె మ
హాకాళి మహోగ్రయుంక రాకారముతోన్.” కు. సం ౨.౬౪

౨ “ఉ. మీకృప గోరి భూరుహసమీపమునం
జేకొని కావు . . . యొంటిమై
జీకటిరాత్రి, నాగహరి సింధుర సూకర పుండరీక భ
ల్లూక పరీతకాననములోపల నూఱడి నిద్రవోయితిన్.” దశ. ౯-౪.

పై ప్రయోగములలో చీకటి యను తెలుఁగు శబ్దము. అర్థబిందు ప్రసక్తిలేని సంస్కృతపదములతో ప్రాసలో నున్నదిగాన నది నిర్బిందువని నిర్ధారణ సేయవచ్చును. కావున ఈ క్రింద నీయఁబడిన తిక్కన మహాకవి ప్రయోగములలో 'చీకటి' లో నరసున్న లేదనియు నాతఁడు సార్థబిందుక నిర్బిందుక ప్రయోగసాంకర్యము చేయలేదనియు గ్రహింపనగును.

“క. లోకము నించింపను దగు
చీకటికేయొదవె యేమిచేసెదొ చెపుమా.” భార. విరా. ౨.౨౮౧.

“క. చీకటి గవిసినవి బుధా
నీకంబోడిచననైన నేరదు.” నిర్వ. ౬.౧౨౭.

పుట 276.

చెమటనెత్తురు

చెమరునెత్తురు, లేక చెమటనెత్తురు. అనగా నొడలినుండి చెమటకారినప్పుడు నెత్తురుగా భావించుట. అతిగారాబము, ప్రేమతో చూచుట అని యర్థము. సోమనాథుఁడు బసవపురాణమున కెజ్జమహాదేవి కథలో నుపయోగించినాఁడు.

౧. "నీచెమటయు జూచి సెత్తురు నాదు
నోచెల్ల! యిటు మూడనోపుదు నన్న—" (పుట. ౯౭.)

పండితారాధ్యచరిత్రమున నంబెన్నకథలో నిది ప్రయుక్తము.

౨. "నెట్టన చెమటయే నెత్తురగ దల్లి
పట్టి! ని న్నాసియు బ్రదుకంగగలదె!" (పుట. ౨౪౭.)

(ఆంధ్రగ్రంథమాల ముద్రణమున జాతీయముల నిది చూపఁబడినది.)

3. తిక్కన నిర్వచనోత్తరరామాయణములో

"గీ. చెమరునెత్తురునా బంధుసమితి గరము
ప్రీతి నఱకాళులకు నఱచేతులొత్త." (౫.౧౦౪.)

అను నీ పలుకుబడిగలదు. నేటి ముద్రితప్రతిలో—

"చమురునెత్తురునా బంధుసమితి గరము,"

అని యపపాఠము గలదు. తాళపత్రప్రతులలో చెమరునెత్తు ననియే కలదు. ఇట్టి యపపాఠము లందు పెక్కులు గలవు. ఇచ్చటనేగాక తిక్కన భారతము శాంతిపర్వమున నీ పలుకుబడి వాడినాడు.

౪. "సీ. మంత్రి . . . భక్త్యనురాగసంభ్రమములెసగ
సమసుఖదుఃఖుఁడై చెమరునెత్తురుగాఁగ దలచుచు." (౨.3౭౯.)

ఇది కాలకవృక్షీయక్షేమదర్శి సంవాదమైనవెనుక భీష్మధర్మరాజ సంభాషణమున గలదు. దీనికి సంస్కృతమూలములేదు.

౫. మడికిసింగన పద్మపురాణములో—

"సీ. అలిగి నొచ్చియు నోర బలుకని పెనిమిటి.
. . . .
నెతి నాదుచెమట నెత్తురుఁగాఁగఁ దలకొడు
మఱది కానల గాడుపఱచె నెట్టొ!" (౯.౧3.)

౬. జక్కన విక్రమార్కచరిత్రలో నీ పలుకుబడి నందుకొన్నాడు:

"సీ. చెమటనెత్తురుఁగాఁగఁ జిత్తమున దలంచి
యర్థిలి బెంచు మదంబనెంచి."

౭. చెమటనెత్తురుగాగ సేవించుమిత్రులను.

పినవీరభద్రుని శాకుంతలము. 3.౨౨౬.

౮. పిడుపర్తి సోమయ పద్యబసవపురాణమున—

"చెమటనెత్తురు ననఁగనా చిన్నవమగ" (౧.౬౮) అని ప్రయోగము కలదు.

* * * * *

పుట 292.

చూతాము

బాలవ్యాకరణమున ఉభయ ప్రార్థనంబున దుగాగమంబున కత్వంబగు (క్రియా. 30 సూత్రము) చువర్ణంబుతో దుగ్గకారంబు తకారంబగు (క్రియా. ౧౦౮ సూత్రము) అనువానిచేత 'చూతము' అను రూపము లాక్షణికమై 'చూతాము' అను రూపమలాక్షణికమైనది. అయితే 'చూతాము' అను రూపము, కవిత్రయ భారతములో లేకపోయినను క్రీ. శ. ౧౪౬౦, ౭౦. ప్రాంతములనుండి కవివ్యవహార ములో నున్నట్లుగా నీ క్రింది ప్రయోగములవలన తెలిసికోవచ్చును:

'చూతము' అనే లాక్షణిక రూపమునకు భారతము విరాటపర్వము (౨.౮౬ లో 'రమ్మాచూతము గాని గమనవేగంబుల' అనునది గ్రహింపవచ్చును. ఇంకను చూతమెడాని. మనుచరిత్ర (౩.౫౦.) మొదలగు ప్రయోగములనుబట్టి చిన్నయసూరి యిట్లు సూత్రించి యుండును. కాని పెద్దన్నకన్న ముందు క్రీ. శ ౧౫౪౦. ప్రాంతములలో కర్ణాటరాజాస్థానమున నున్నవాడును, అయ్యలరాజు రామభద్రకవి తాతయునగు అయ్యలరాజు తిప్పరాజు తన 'ఒంటిమిట్ట' రఘువీరశతకములో 'స్తంభంబులోఁ జూపరా' 'చూతామంచు' (౧౦౪ పద్యము) అని ప్రయోగించినాఁడు.

ఈ శతకము చాలా ప్రఖ్యాతిచెందినదని, అయ్యలరాజు రామభద్రకవి, తన గద్యలో 'శ్రీమ దొంటిమిట్ట రఘువీర శతక నిర్మాణకర్త జగదేకఖ్యాతి దుర్యాయ్యలరాజు తిప్పయామాత్యపౌత్ర' అని చెప్పుకొనుటవలన తెలిసికొనవచ్చును.

ఇక మనుచరిత్రకాలమున, శ్రీకృష్ణరాయలసభలో, రాధామాధవ నామాంకితుడై, శ్రీరాధా మాధవము, శ్రీవిష్ణుమాయా నాటకము, శ్రీతారకబ్రహ్మ మాహాత్మ్యము అను గ్రంథముల రచించిన, ప్రసిద్ధుఁడు చింతలపూడి యెల్లకవి తన విష్ణుమాయా నాటకములో రెండుచోట్ల "చూతాము" అను రూపమును వాడియున్నాడు.

౧. "శా. ఆ తేజంబును . . . వేత్త్వాలు ని ట్లనుచున్
చూతామంచుఁదలంప . . .' (౧. ఆ. ౮౪ పద్యము.)

(మదరాసు విశ్వ విద్యాలయ ముద్రణము (౧౯౪౩) లో ఈ పట్టున 'చూతంబంచు' అని ముద్రిత మైనది.)

*౨. "శా. . . . రుక్మిణీ ముఖావరా రోహల్
తదుద్యోగముల్ చూతామంచు . . ." (౧. ఆ. ౧౫౪ పద్యము.)

"కర్పూరతాం బూలంబర్థి నొసంగు మీ
రతుల నేర్పుల్ నూపి, చూతాముగా
ఏలీలం గఱిగించెదో విదుషివై
యేరీతి భాషించెదో." (నలరాజు కథ, షట్చక్రవర్తి చరిత్ర. ౫. ఆ. ౧౦౭ పద్యము.)

పై ముద్రణమున పుటయడుగున 'చూతంబంచు' అను పాఠ మీయబడి యున్నది. కాని చూతము అను క్రియారూపమునకు 'చూతంబు' అను రూపము కలుగదుగదా?

ఆవత్సరముననే ముద్రితమైన శ్రీపీఠికా పురాధీశ్వరుల ముద్రిత ప్రతిలో స్పష్టముగా 'చూతాము' అను రూపము చూపుటయేగాక, పరిష్కర్తలారూపము లాక్షణికముగాదని చూపుటకు విరామచిహ్నము లుంచియున్నారు.

కాని యంతకుముందున్న కవి ప్రయోగమునుబట్టి యీ రూపము సాధువే యనుట కభ్యంతరము లేదు. పై ప్రయోగములేగాక అధునాతన కాలమునందుగూడ నవగా నూరేండ్లక్రిందటను నీ ప్రయోగములు కానవచ్చుచున్నవి.

జగన్నాథ మాహాత్మ్యము - ఆంధ్రసాహిత్య పరిషత్తు పుస్తకభాండాగారము అముద్రితము. పద్య కావ్యము. (౪.౩౯౭.) చూతామనుచున్.

చారు లీలావిలాసము మారు పెద్ది చెంగల్వరాయకవిది. శోభా వైభవముల్ ప్రవృద్ధ మడరన్ - జూతామురమ్మంచు. పై ప్రయోగమునుబట్టి 'చూతాము' లాక్షణికమే గదా!

పుట 311.

జాజర

"జాదురజాదురంబు మృదుచర్చరిగీతులు వారుణీరసా
స్వాదమదాతిరేకములఁ జంద్రికకాయఁగ, దక్షవాటికా

వేదులమీఁదటన్ గనకవీణలు మీటుచుఁ బాడిరచ్చరల్
మోదమెలర్పఁగా భువనమోహనవిగ్రహు భీమనాథునిన్." (౫ ౧౦౨౨)
"జాదురజాదురంచు మృదుచర్చరి గీతులు, వారుణీరసా
స్వాదమదాతిరేకమునఁ జంద్రికగాయగ దక్షవాటిలో
వీదులవీదులం గనకవీణలు మీటుచు పాడిరచ్చరల్
మోదమెలర్పఁగా భువనమోహనవిగ్రహు భీమనాథునిన్." (తిమ్మకవి పాఠము.)

తొలిపాదమునఁగల 'జాదురజాదురంచు' అను పదమును శబ్దరత్నాకరకారులు గ్రహించి, జాగరము+జాగరము అని పదచ్ఛేదముచేసి అధికమను నర్థము వ్రాసియున్నారు. తిమ్మకవి పాఠమున 'జాదుర, జాదురంచు, అని కలదు. జాదుర జాదుర అనునది 'జాదర' 'జాదర' (రూ. జాజర, జజ్జర, జాజర, జజ్జర) అను నొకవిధమగు పల్లవి. 'ఇవి పల్లవిగాఁగల పాటలు పాడుచు' అని యర్థము. కావున 'జాదుర జాదురంచు, అను పాఠమే సరియైనది. దక్షవాటిలో 'వీదుల వీదులన్' అని తిమ్మకవి పాఠము 'వీథి' శబ్దములోని చతుర్థవర్ణము 'వీది' అను తృతీయవర్ణముగా మారుట కుదాహరణముగా తిమ్మకవి యిచ్చినాఁడు. కావున 'వీదుల వీదులన్' అనుటయే కొప్ప. మఱియు 'వీదుల వీదులన్' అనునదియే మూలానుసరణముగ నున్నది మూలశ్లోకమిది

"శ్లో. అప్సరోలలనాస్తత్ర స్వర్ణవీణానువాదనైః
నూనమైరేయపానైశ్చమదోద్రేకవిజృంభితాః
వీథ్యాం వీథ్యాం చంద్రికాయాం సాంద్రాయాం భీమనాయకమ్
జగురీ తెర శ్లేష్మసం జగన్మోహన విగ్రహమ్."

౨౫ అధ్యాయము

'జాజర, జాజర' అను పల్లవితో పాటలు వసంతకాలమునఁ బాడుట సంప్రదాయసిద్ధమే శ్రీ తిరుపతి క్షేత్రమున సంకీర్తనాచార్యులలో ప్రథములగు తాళ్ళపాక అన్నమయ్యగారు తమ శృంగార సంకీర్తనలలో ఁ జాజర పల్లవిగాఁగల పాటను రచియించియున్నారు. చూడుఁడు తాళ్ళపాక కవుల కృతులు—శృంగార సంకీర్తనలు—దేవస్థానమువారిచే ప్రకటితము పుట. ౨౨౯. ఈ పాటకు రాగము హిందోళవసంతము. భీమఖండమున హిందోళంబుల బాడిరచ్చరలు ౫ ౯౭. అని హిందోళరాగమును జేర్చొని వసంతర్తువర్ణనమునసే యీ సంప్రదాయమును బోధించుచు పై పద్యమును శ్రీనాథ మహాకవి రచియించినాఁడు. అన్నమాచార్యకృతినుండి పై జాజర పాటస్వరూపమునుఁ దెలియుటకు రెండు చరణముల నుదాహరించుచున్నాఁడను.

హిందోళము—పల్లవి,
జగడపు జనవుల జాజర
సగినల మంచపు జాజర.

చరణము.

మొల్లలుదురుముల ముడిచినబరవున
మొల్లపు సరసపు మురిపెము నా
జల్లనపుప్పొడి జారఁగఁ బతిపై
చల్లిరతివలు జాజర.

తెలుఁగున జాదము, జాజము - విరవాది, విరవాజి - జాది, జాజి మొదలగు పదములవలె జాదర జాజర అయినది—జాదర శబ్దమునకు నిర్ధారకముగా నీ శ్రీనాథ మహాకవి ప్రయోగమును మనము గ్రహింపవచ్చును. అప్పుడు పద్యమిట్లుండఁదగును.

"ఉ. బాదరబాదరంచు మృదుచర్చరిగీతులు వారుణీరసా
స్వాదమదాతిరేకములఁ జంద్రికగాయఁగ దక్షవాటిలో
వీదులవీదులం గనకవీణల మీటుచుఁ బాడిరచ్చరల్
మోద మెలర్పఁగా భువనమోహనవిగ్రహు భీమనాథునిన్."

జాదురజాదురంబు - ముద్రితపాఠము
అంచు తిమ్మకవి - వ్రాఁత. ప్ర.

మదాతిరేకమున ,,
వీణలమీటుచున్.
దక్షవాటికావేదుల మీఁదటన్ - ముద్రితపాఠము.
దక్షవాటిలో వీదుల వీదులన్ - తిమ్మకవి, వ్రాఁతి.

తిమ్మకవి సర్వలక్షణసారసంగ్రహమునఁ జతుర్థవర్ణము తెనుఁగునఁ దృతీయవర్ణముగా మాఱుటకు నుదాహరణముగా "వీథ్యాం వీథ్యాం" అను సంస్కృతమునకు "వీఁదుల వీఁదులన్" ను శ్రీనాథుని యాంధ్రీకరణము నొసగియున్నాఁడు. కాని, "వీథి" యందలి ద్వితీయవర్ణము వర్గద్వితీయవర్ణమే గాని చతుర్థవర్ణము కాదు—

పుట 320.

డంభము దంభము. సంస్కృతమున 'దంభ' అను పదమే కాని 'డంభ' అను పదము కానరాదు. నిఘంటువులయందును లేదు కాని ప్రథమముగా పాల్కురికి సోమనాథుఁడు వృషాధిప శతకమున నీ పదములు వాడియున్నాఁడు.

౧. "ఉ. డంభమయాన్య దర్శనవిడంబను డష్టమదాపహారి యా
శుంభదుదారకీర్తి" వృషాధిప శతకము. ౫౮. ప.

౨. సోమనాథుని ప్రయోగమననుసరించి కావ్యాలంకార చూడామణిలో విన్నకోట పెద్దన యీ శబ్దమును వాడియున్నాడు.

"శా. డంభాచారము లుజ్జగించి రిపుగాఢక్రీడ నిర్జించిలో
శుంభద్విద్యల . . . యా
రంభం బొప్ప . . .
శంభు శ్రీచరణార్చ." (౨.౧౩౨.)

మఱియు సప్తమోల్లాసమున (ఛందః ప్రకరణము) వర్గవళి నిరూపణమున డంభశబ్దము నిచ్చియున్నాఁడు.

"సీ. కమనీయ రాజశిఖామణి కరిరాజి
గర్వమహీంద్ర నిర్ఘాతమునకు
చతురయ శస్సితచ్ఛత్రికా రోధన
జయదాశ్వ భంజరీఝుంపునకును
టంకితరాయ కఠారిసాళువునకు
డంభలాంఛన కోలధాలునకును." (౭.౩౭.)

3. తిరుపతి క్షేత్రమున సంకీర్తనాచార్యులు తాళ్లపాక అన్నమయ్యగారు తమ అధ్యాత్మ సంకీర్తనలలో నీ పదము వాడియున్నారు. ఇది సంస్కృత భాషలో నుండు సంకీర్తనమునం దుండుట విశేషము.

«కింభాషసి
ధాంభికతయా.»

౪. పై ప్రయోగములను పరిశీలించియే యప్పకవి దీనికిట్లు లక్షణము గల్పించినాడు.

«సీ. డిండీర దీప్తిపాడిమిమీఱు సత్కీర్తి
డిండీరపాండిమం దెగడునవ్వు
డంభమిప్పటను గూడదు కృష్ణ నివేగి
డంభంబు మిత్రవిందకడఁజేయు.»

«తే. అనుచు న పద్యమునఁ జరణాదులందు
నిలుపుపదముల మొదలను గలుగు ప్రాసు
డత్వదత్వంబులందు రెంటను బొసంగు
శాబ్దికమతంబునను ఏనజాతనయున.» (౨, ౪౭.)

«తే. డంభడిండీర డోలికాడాడిమాది
శబ్దముల కాదివర్ణంబు సంస్కృతమున
నుపరివర్గ తృతీయమై యొప్పునట్ల
తెనుగునఁ దకారము డవర్ణ మొనరుచుండు.» (౨.౧౪౦)

డిండీర శబ్దమునకు నిర్ధారకముగా నప్పకవి ప్రయోగముల నీయలేదు. కాని యవి యాతని ముందటి కృతులలో గలవు.

«శా. డిండీరాయితకీర్తి విభ్రమధరిత్రీ మండలాఖండలా.» (జైమిని భారతము. ౪.౧౨౭.)

సుప్రసిద్ధమగు సూర్యారాయ నిఘంటువున 'డిండీర' శబ్దమే చూప బడలేదు. అది «ఫేనము నురుగువంటిది. అప్పుడే నశించునది» అని విడిచిరి కాబోలు!

పుట 334.

తరుణి. సం వి. ఈ. స్త్రీ. యౌవనముగల ఆడుది; ఆడుది.
తెనుగున ప్రాచీన కాలమున 'తరుణి'కి
'తరుణియ' అను రూపము కానవచ్చుచున్నది.
«చ. తరుణియ లొప్పనాడిరి ముదంబునఁ దమ్మజనాలి మెచ్చఁగన్.» భార. ఆది. ౮.౧౭౫.
«క. తరుణియ యొక్కర్తు వికటతాపసివోలెన్.» కు. సం. ౭.౬౭.
«చ. తరుణియ గంటసాలపురి దారమ.» క్రీ. శ. ౧౨౧ నాటి పద్యమయశాసనము.

«పై ప్రయోగముల ననుసరించి 'తరుణియ' రూపము సరియైనదియే. 'తరుణియ' శబ్దము నన్నయయే కాక తక్కిన కవులు వాడినట్లు ప్రమాణములున్నను [1]«ఇతరులు దీనిని వాడినట్లు కనబడకున్నను ఇది ప్రయోగార్హము గాకపోదు' అని యొకరు వ్రాసిరి.

భారతములో నేటి ముద్రణములలో «తరుణులు నొప్పనాడిరి» అను నిరర్థకమగు సముచ్చయముతో నొక పాఠము గన్పట్టుచున్నది. ఇందలి 'య' యతిప్రాసాది స్థలములో లేకపోయినను యన్ని వ్రాతప్రతులలోను తరుణి య అను పాఠమే యుండుటయు, వ్రాత మార్పరాని శిలాశాసనమున క్రీ. శ. ౧౨౦౦ నాటికే యీ రూప ముండుటచేతను నిది ప్రామాణికముగా గ్రహింపనగును. తరుణిక – తరుణియ – అని యిక ప్రత్యయమునకు 'ఇయ' తద్భవము వచ్చును. 'ఇయ' ప్రత్యయము తత్సమములో సమసించుటయే పై దానియందలి విశేషము.

1 నిరుక్తశాసనయు 3 వర్ధంతిపూర్తి సంచిక ౩౧౪ పుట.

పుట 338.

తలపోఁత. దే. వి. చింత.

ఇందు పోఁత శబ్దము సార్ధబిందుకము.

"క. కాంతకు మదిఁబుట్టిన తల
పోంతలతోఁ వేఁడి యూరుపులతో మరుబల్
కోంతలతో మయిపూంతల
రోంతలతోఁ రేఁబు హ్రస్వలుప్తము లయ్యెన్." కాళిందీ. ౨.౩౫.

పుట 340.

తాఁకు. దే. అ. క్రి. మార్కొను

తాఁకు = తాంకు.

"క. అంకఁగొనకు భయబలములు
పాంకంబటి తరలి పెలర భువి గ్రక్కదలన్
వీంకమదకరుల్ రెండుం
దాంకెనడిం గొండఁ గొండ దాఁకిన భంగన్." కు సం. ౧౨.౮౯.

తీగ. దే. లత; (క. తీగె.)

శ.ర. (పుట. ౩౪౮) లోను సూ. ని. (౩-వ సంపుటము - పుట. ౭౫౨) లోను, ఈ పదము సార్ధబిందుకముగా 'తీఁగ' అని గ్రహింపఁబడినది. కాని యీ క్రింది ప్రయోగములనుబట్టి యది నిర్బిందుకమని నిర్ధారణ చేయనగును.

"సీ. రాగిల్లు కవలమేదీగలఁబులకంబు
లంకురింపఁగఁదరులంకురించె." కు. సం. ౪.౭౯.

"తే.గీ. రాగమంజరి యనియెడి తీగబోఁడి." దశ. కు. ౮.౨౭.

"క. చేగానుగాడి చెఱకుం
దీగె రసంబునఁబురారిఁ దల్పక." హర. ౧.౧౭.

సూ. ని. లో (పుట ౭౫౨.) ఈ శబ్దమునొద్ద యిట్లు వ్రాయఁబడియున్నది. (దీనిని సబిందుకముగా శర సబిందుక నిర్బిందుకములుగా చి. ని. గ్రహించినవి. హర. ౧.౧౭. లో నిర్బిందుక ప్రాసమున నున్నది ఆదికర్ణాటకసమము కావచ్చును. కాని యీ క్రింది భారత దశకుమార చరిత్ర ప్రయోగములనుబట్టి సబిందుకముగా గ్రహింపఁబడినది). కాని యం దీయఁబడిన భారత ప్రయోగము ("సోలెడు సెని దీఁగలీలఁగ్రాలుచు" భారా. విరా. ౨౮౪.) నిర్ధారకము కాదు. ఇఁక తక్కిన నిర్వచనోత్తరరామాయణ ప్రయోగము. సీ. తీఁగ యుయ్యెలలెక్కి తూఁగియాడుచుఁగూడి (నిర్వ. ౭౩౦) అనునది నిర్ధారకముగాదు. తూగులో నరసున్న లేదు. దశకుమార చరిత్రలో నిర్ధారకముగానున్న పై ప్రయోగము. (రాగమంజరి యనియెడి తీగబోడి) అనునది సూ. ని. చూపలేదు. తీఁగలు కప్పారమూఁగి యూలఁతిజేయు (దశకు. ౯.౩౭) అను ప్రయోగమున, మూఁగు శబ్దములో నరసున్న లేకపోవుటచే సార్ధబిందుకత్వము సమర్థింపదు. తీగలో నరసున్న లేదు.

తూగు. దే. అ. క్రి. ఊగు.

శ.ర. (పు. ౩౫౫.) లో నీ పదము సార్ధబిందుకముగా "తూఁగు" అని యున్నది. సూ. ని. (పు. ౯౦౭.) లో నట్లే గ్రహించినది. ఈ క్రింది ప్రయోగమునుబట్టి యిది నిర్బిందుకముగాఁ గన్పట్టుచున్నది:

"క. తూగాడు నూతునిసము
ద్వేగంబుగ వడఁకు రథ్యవితతింగనిగో
పాగమ కలితుండై ఫణి
భోగనిభంబైన చాపమున నొక శరమున్" హరి. ఉ. భా. ౧౬౮.

పై ప్రయోగము ననుసరించి, తిక్కన నిర్వచనోత్తర రామాయణమున తూగు శబ్దము నిర్బిందుకము గానే గ్రహించినాఁడు.

"సీ. తీగయుయ్యెల నెక్కి తూగియాడెడు నట్టి" (నిర్వ. ౮.౩౦.)

మూగు దే. అ. క్రి. కవియు

శ. ర. (పు. ౬.౩౮.) లో నీ శబ్దము 'మూఁగు' అని సార్ధబిందుకముగా నున్నది.

కాని 'మూగు' శబ్దమునకు, మూవు అని రూపాంతరముండుటచే నిందనుస్వారములేదు.

తీగలు కప్పార మూగియాలతిసేయు దశకు ౯-౩౮.

రాగమంజరి యనియెడి తీగఁబోఁడి. దశకు ౬-౨౮.

మూవు = మూగు. దే. అ. క్రి.

అలులు . . . పువ్వు గుత్తులపయి మూవు ఫుప్పొడుల ద్రోవు నడిందన నోవుకుసం ౮.౧౦౪.
(అనుప్రాస).

పుట 365.

తొంగిళ్లు. దే. వి. బ సిల్లులోనగువాని బొట్లు.
"ద్వి. తొంగిళ్లుగార్నీరితో నొత్తివిడుచు." భల్లా. 3, భా.
"ద్వి. . . . తొంగిళ్లపై నిడిలింగమూర్తికిని
అంగనగావించు నభ్యాజనంబు."
(తొంగిళ్లు పైని ఇక్కడ తొంగిళ్లు అనగా నూనె బొట్లు.)
(ఇక్కడ ప్రాసయతిగా నున్నది. భ. 3. భా. ఇది సంప్రదాయముగాదు).

పై ద్విపద పంక్తులు - ప్రాసయతి వాడిన పాల్కురికి సోమనాథునిద్విపద బసవ పురాణములోనివి. 3 అ. 330-338 పంక్తులు.

ఇచట తొంగిళ్లనఁగా - తలంటునపుడు పసిబిడ్డలఁ బండుకొనఁబెట్టుటకై చాఁచిన యూరుద్వయము (తొడలు) దీనికి కన్నడ పరివర్తనమున,

"ఎరడు తొడగళమేలె పరమున
నిరిసిసలె యభ్యంగ నవనాచరిసు." (కన్నడ బసవ పురాణము.)

అని పై యర్థమున నున్నది.

శ. ర. లో నుదాహరింపఁబడిన భల్లాణ చరిత్ర మల్లవరపు వాలేశ్వరుని కృతి పద్యకృతిగాని ద్విపదకృతికాదు. ఇది నేఁటిపఱకముద్రితము.

పుట. 385.

దవనపున్నమ

పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్ర పురాతన ప్రకరణమున మల్లణుని కథయందు వేశ్యమాత మల్లణునితోఁ జెప్పు మాటలలో

"తరళాక్షి ముందటి దవనపున్నమను
సరిపిణిరోయిడి గురుకట్న మిచ్చె."

అని కలదు. [1] ఈ పట్టున పుటయడుగున తమస, దవన యని పాఠాంతరములు చూపఁబడి మూలమున 'దవన' యను పాఠము చూపఁబడినది. కాని పాఠాంతరములలో నిచ్చి 'దవన' యనునది సరియగు పాఠము. దవనపున్నమ యనఁగా చైత్రమాస పూర్ణిమ. కన్నడమున నీపున్నమికి 'దవదహుణ్ణివె' యని పేరు కర్ణాట దేశమున మనగోలిశాసనశవములఁ బ్రకటించుచు ఫ్లీటు దొరవారీ దవనపున్నముఁగూర్చి యిట్లు వ్రాసియున్నారు.

కర్ణాట దేశవ్యవహారము ననుసరించి ఫ్లీటు దొరవారట్లు వ్రాసినను నాంధ్రదేశమునఁగూడ దవనపున్నమి యను వ్యవహార మున్నటు లీ క్రింది దాక్షారామ శాసనములవలనఁ దెలియనగుచున్నది.[1]

"శకవత్సర ౧౧౯౭ గు నేంటి శ్రీమ (త్త్రి) భువనచక్రవర్తి శ్రీ రాజాధిరాజదేవరవిజ (య) రాజ్యసంవత్సరంబులు ౫౯ గు శ్రాహి (శ్రే) ష్ఠ మాసమున అమావాస్య మంగళవారము నాంటి సూర్య గ్రహణము నాండు దాక్షారామ శ్రీభీమేశ్వర శ్రీమహాదేవరకు దవనపున్నమ నాంటి డోలోత్సవము నాంటి అవిబలి అర్చనలకు ఒడ్డాది అర్జునదేవరాజు దేవి కొండిక మన్నూం (టి) అ (డప) గడియనపెట్టి వీరపనేని కూంతురు అక్కసాని సోముగా అర్జున దేవండుధారాపూర్వ (కము)గా జేసి ఆచంద్రార్కముగం బెట్టిన మడువాడ(ను) యూరు ఒక్కండు"

పైశాసనము క్రీ. శ. ౧౨౭౫ నాఁటిది. దవనపున్నమినాఁటి యుత్సవమునకు నిచ్చిన దానగ్రామమును దెలుపుచున్నది.

మఱియొక శాసనము క్రీ. శ. ౧౨౨౩ నాఁటిది అం దీవిషయ మింకను స్పష్టముగ నున్నది.[2]

మార్చి, ఏప్రియలు - చైత్రమాసము - ఇందు వచ్చు పూర్ణిమకు 'దవనదహుణ్ణివె' యని పేరు. ఈ దినము శ్రీశైల మల్లికార్జునస్వామికి దవనము సమర్పించు దినము గాన దీని కీపేరు గలిగినదని నాకు తెలియ వచ్చినది. (భాషాంతరము.)

"స్వస్తిశకవరుషంబులు ౧౨౧౯ అగు నేంటి చైత్రశుద్ధదశమియు రవివారమునాండు ఒడ్డ (వా)ది మత్స్యకులతిలక అర్జునదేవరాజుల దేవిదాక్షారామ కొండిక మున్నూంటి ఆట్యకడియపపెట్టి వీరపనేని కూంతురు అక్కమదేవి శ్రీమద్దాక్షారామభీమేశ్వర మహాదేవరకు చైత్రదవనపర్వమిడో ల్లోత్సవము నాంటి హవిబల్యాది అర్చకు ఒడ్డాదలో పరిమఱు వాడి ఊరు ఆచంద్రార్కస్థాయిగా బెట్టెను."

పై యుదాహృతులనుబట్టి యిది దవనపున్నమి మనియు, నది చైత్రశుద్ధ పౌర్ణమి యనియుఁ దెలియుచున్నది.

కాకుళపుఁ దిర్నాళ్ల వర్ణనమునఁ గ్రీడాభిరామములో (పుట. ౭౫).
"దవనపున్నమ కాకుళాధ్యక్షుఁడైన
తెలుఁగురాయఁడు దేవతాధీశ్వరుండు
భువనహితముగ నుత్సవం బవధరింప
నందు పోయితి మీపోయినట్టి యేఁడు"
అని దవనపున్నమ ప్రయోగము కలదు.

కాని క్రీడాభిరామపీఠికలో (పుట ౧౦౭) 'కథాపాత్రమగు మంచెనశర్మ శ్రీకాకుళాంధ్రనాయకస్వామిక వైశాఖ పూర్ణమనాఁడు జరుగు దవనోత్సవము నాఁటి శృంగారవిహారవిశేషములఁ జెప్పినాఁడు' అని కలదు. దీనికి ప్రమాణ మింకను కావలసియున్నది.

1. పండితారాధ్యచరిత్రము - ఆంధ్రగ్రంథమాల ప్రకటితము ప్రథమభాగము. పుట ౩౭౦-౩౭౧.

---

[1] *The Month Chaitra-March-April The full moon is called Davanada hunnuve, because I am told on this day the people place the fragrant leaves of the davana plant on the images of God Mallikharjuna of Sri Saila.*[2]

[2] **Epigraphia Indica, Vol. V. No. I. Inscriptions at Mangoli. Edited by J. F. Fleet, pages 11 and 12.**

పుట 407.

ద్వైతీయీకము.

ఈ శబ్దమునకు 'ద్వైతీయీక' అను రూపము గన్పట్టుచున్నది.

"సీ. ఏకుండు వాగ్ద్వైతీయీకఫణావదధ్యక్షుఁడాకృతిఁద్వితీయాశ్వినేయుఁడు." రా. వి. ౨౩౧.

కాని సంస్కృత వ్యాకరణములననుసరించిన యీ రూపము సరికాదు.

పుట 419.

నవల. దే. వి. ఆఁడుది; ఇంతి. రూ. నవలా 'నవలా' శబ్దము సూ. ని. లో లేదు. (చూ. నాల్గవ సంపుటము.) తెలుఁగు వ్యాకరణములలో నీ శబ్దము 'దేశ్యము'గా పరిగణితము.

కాని యిది దేశ్యము కాదు. ప్రాకృతభవము. "ణవలయా" ఒక వ్రతము అని దేశినామమాల తత్స్వరూపము.—

"జత్థ పలాశలదాఏ । జణేహి పఇణామ పుచ్ఛిదా జువఈ
అకహంతీ ణిహణిజ్జఇ । ణియమవిసేసో ణవలయా సా
యదాహ । నియమవిశేష శ్చణవలయా జ్ఞేయా ।
ఆదాయ పలాశలతాం । భ్రామ్యతి లోకోఽఖిలో యస్యామ్
పృష్టా పతినామ స్త్రీ । నిహన్యతే చా ప్యకథయన్తీ;
దోలావిలాససమఏ । పుచ్ఛంతీహిం సహీహి పఇణామం
లట్ఠీహి హనిజ్జంతీ । ఎహుఆ ణవలయవయం భరఇ." దేశీనా.

ఏ వ్రతమందు జనులు జవరాలిని పతిపేరడిగి చెప్పనంతట మోదుగురెమ్మతోఁ గొట్టుదురో ఆ వ్రతము "ణవలయా" అనఁబడును. ఎందు లోకులెల్ల మోదుగురెమ్మను చేతఁగొని తిరుగుచుందురో, 'నీ పతిపే రేమి?' అని అని అడిగినవారికై చెప్పని స్త్రీని దెబ్బలు కొట్టుదురో, ఆ నియమ విశేషము 'ణవలయా' అనఁబడును. ఊయెల యూఁగు సమయమున చెలికత్తెలు 'ణవలయ'మను నియమమును ధరించిన వధువును పెనిమిటిపేరడిగి లాటీలతో కొట్టుదురు. వ్రతవిశేషవాచకమైన 'ణవలయా' శబ్దము ఆ వ్రతముననున్న యువతి ద్వారాముగా తెనుఁగున స్త్రీసామాన్యమునకు వాచకమయినది. (లయం = నవదమ్పత్యోః పరస్పరం నామ హణోత్సవ; దేశీనా.)

'ణవలయా' అనునది సంస్కృతమున 'నవలతా' శబ్దభవము. 'నవలతా' వ్రతవిశేషమును భోజుఁడు శృంగార ప్రకాశమున నుదాహరించి యున్నాఁడు.
తెనుఁగున ప్రయోగములు.

"క. . . . . .నవలా
కులుఁబోడి ముందరత్నము." క్రీడా. ౬౩. పా.

"మ. నతనాభిన్నవలా నొకానొకమరు
న్నారీశిరోరత్నమున్." మనుచ. ౨.౨౫.

దీనికి బహువచనము కానరాలేదని నారాయణీయ వ్యాకరణము. బహువచనము వసుచరిత్రయం దున్నది.

"మ. అరిగాఁ బంచమమేపగించి నవలాలవ్వేళహిందోళవై
ఖరిఁబాడన్." వసు. ౧.౧౩౦.

పుట 420.

నాఁడెమువెనుక

ఈ పదము చేర్చవలెను.

అనఁదగు = నాఁదగు = నాందగు.

"చ. చందన కర్దమంబు...
గందలిరుల్......అబ్జత
కందమృణాలపత్ర ఘనధాతు తుషార ఘనోపలాంబువుల్
నాందగు శీతలోపకరణంబుల." కు. సం. ౫.౧౪౧.

పుట 443.

నూలిపున్నమ

పై నుదవారించిన మల్హణ చరిత్రయం దా సందర్భముననే వేశ్యమాత పలుకులు

"నూలిపున్నమనాఁడు నూపురం బమ్మి
బాలభక్తుల కొప్పఁ బందువుసేసె."

ఇచట నూలిపున్నమ యనఁగా శ్రావణపౌర్ణమి. ఇది కర్ణాటదేశమున వ్యవహారమున నున్నట్లు కిట్టెలు దొరవారి కన్నడ నిఘంటువునఁ గలదు.

(పుట ౮౯. కర్ణాట శాసనములలోను ప్రయుక్తము.) ఫ్లీటుదొరవా రిట్లు వ్రాసియున్నారు:

కర్ణాటదేశమున నూలుపున్నవ యని వ్యవహార మున్నను తెలుఁగుదేశమున 'జంధ్యాలపౌర్ణమి' యని దీనికి వ్యవహారము కలదు. జన్నిదమునకు (యజ్ఞోపవీతమునకు) నూలిపోచ అను వానుడి కలదు. భద్రకవి లింగకవి దేవాంగపురాణములో దీని నుపయోగించినాఁడు. గ్రంథావతారికలో

"పట్టణంబైనట్టి పడవీటియందుఁ
గొమరైన దేవాంగకులము రక్షింప
రమణతో నెలకొన్న రామేశ్వరునకు
ప్రారంభమున నూలిపౌర్ణమినాఁడు
చారువైభవములు సకలోపచార
యుక్తంబు."[1]

ఇచట నూలిపౌర్ణమి యనునది మిశ్రసమాసము. భద్రకవి లింగకవి శైవుఁడు. శివకవుల మతమున నిట్టి సమాసములు సలక్షణములే. పై ప్రయోగమున 'పౌర్ణమి' యను శబ్దము యతిస్థానమునం దుండుటచే నిది వ్రాసితిని.

పుట 463.

పథక్రమ.

శ. ర. లో పథి శబ్దము మాత్రము ప్రయుక్తమైనది. తెనుఁగున, పథిక్రమ అనుటకు బదులు, పథక్రమ యని నిర్ధారకముగా గనుపట్టుచున్నది.

Sravana-July, August. The full moon is called Nulu Hunnuve because on this day the ceremony is annually performed of renewing the sacred thread Janlvar and in Sanskrit YajnoPavita.

1 ఈ ద్విపదకావ్య మముద్రితము. ప్రాచ్యలిఖిత పుస్తక భాండారము, ద్విపదకావ్యగ్రంథ వివరణపట్టిక, సం. ౯౪౯ రు. నాల్గవ సంపుటము పుట. ౧౨౫౧.

౧. "చ. మామకసత్త్వము మెనరింప ముందట పథశ్రమమార్చుచు
నన్నె చోడఁడు కుమారసంభవము." ౧౧-౭౭.

౨. "ఉ. తానును నేను నిర్యోడ పథశ్రమ ఖేదమునొంద."
కేతన దశకుమార చరిత్ర. ౧౧.౭౫.

3. "సీ. సమితి యుద్ధములు పుష్పములు భారతతి ప
థశ్రమ ఘర్మాంబుతతి మహీరుహాంబులెప్పుడు."
భాస్కర రామాయణము అరణ్యకాండము ౨.౪౧౭ పుట యడుగున పాఠాంతరము.

పుట 469.

పరిఘూణించు. దే. అ. శ్రీ. ఎదురాడు.

"ద్వి. గగనంబులో పరిఘూణించునడుము." హరిశ్చ. ౨. భా.

దీనికి యితర ప్రయోగము కనఁబడలేదు. ఈ శబ్దమునకు సరియగు రూపము ఘరిఘూణించు

"క. నావుడు పరిఘూళించెద
నీవుండుట యెఱిఁగి కాదె యిది కేటుగనే
గావించితి చేరికిఁదగ
లావించుకఁ గలిగనేని లటువటలేలా." ద్వా. ౭.౨౯

అని సింహాసన ద్వాత్రింశికలో ప్రయోగము గలదు.

పుట 515.

పెరుగును, వడ్లును కలుపుట

పచనమై యన్నమును, పెరుగును కలిసినయెడల నది యాస్వాదనీయమై యనుభవయోగ్య మగును గాని కేవలము వడ్లును, పెరుగును కలిపిన నొకదానితో నొకటి యతుకుకొనక పొందిక లేకపోవును మరియు నది తినుట కర్హము గాకపోవుటచే ప్రయత్నము వ్యర్థమే యగును. అట్లే పదపదార్థసంబంధ తత్త్వము గుర్తెఱిఁగి, రసౌచిత్యమును పాటించి చెప్పిన కవిత రసానుభవయోగ్యమై యుండును గాని, శిథిల బంధమై పొందిక లేనిదయ్యె, ఏవేని కొన్ని పలుకుబళ్లతో దోషయుక్తముగా నుండు కవిత సన్నె కెక్కదు.

౧ పాల్కురికి సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రలో—

"జాతుల రచనా ప్రణీతల కావ్య
నీతుల రీతుల నేతుల ట్టంగ
వరకవుల్ గొనియాడ వర్ణన కెక్క
ధర చెప్పు కృతియ యుద్వృత్త్యౌటగాక
జల్లి పూరక మపశబ్ద మక్రమము
తలవిరు పసమగ్రతి శిథిలబంధ......
మొలుపు... ప్రలాపోక్తిలాఘవంబనక
పసిగూర్చు కృతులువా వడ్లును పెరుగు
బిసుకుచందపు బిలిబిలికృతుల్ కృతులె!" (అవతారిక)

౨. మడికిసింగన సకలనీతిసమ్మతములో (ప్రాచీనకవిత్వములనుండి యేర్చికూర్చిన పద్యములు)—

"గీ. పెనచి వడ్లును పెరుగును బిసికినట్లు
కలను నవ్వంగ బిలిబిలికృతులు చెప్పి." (౨౭. ప.)

అను నీ పలుకుబడి గలదు. ఈ పద్యము మడికి సింగనకృతమే యనుటకు సింగనకృతమగు వాసిష్ఠరామాయణమున నీ పలుకుబడి యుండుటయే ప్రమాణము.

"గీ. కణగి వడ్లును బెరుగును గలుపుభంగి
అకటవికటంబులగు ప్రశ్న లడిగె నదియు." (౨.౧౩౨.)

పై వానిలో తొలుత పద్యపాదములు సోమనాథకవి ద్విపద యనుకరణమే

3. పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి జైమినీ భారతములో—

"క. సారిది ననాచారంబుల
మురువగుచుం బ్రథమపాదమున కలిమహిమన్
పెరుగును వడ్లును కలిపిన
కరణిని వర్ణాశ్రమములు కత్తిరి గలియన్." (౫.౧౨౦.)

దీని ననుసరించిన సమత్తము వేంకటకృష్ణప్పనాయని వచన జైమిని భారతమున నిట్లే ప్రయుక్తమై యున్నది.

౪. తాళ్లపాక చిన్నన్న ద్విపద పరమయోగి విలాసమున—

"సారకు విగ్రహస్థానంబు విడుచు
నేరీతి నిశ్చయం బెందును లేక
పెరుగు వడ్లును కలిపిన రీతి నుండ
నరనాథుఁ డెంతో చింతాక్రాంతు డయ్యె."

(౩౫౯ పుట. యామునాచార్య చరిత్ర.)

౫. "వడ్లు పెరుగును గలిపిన వడువు దోచు." (పద్య బసవ పురాణము, ౧.౯.)

౬. అద్యతనకాలమునకూడ నీ పలుకుబడి ప్రయుక్తమైనది.

"కాని ఆ రాగముల పేళ్లు ఎన్నోచోట్ల రాగమును భావమును పరస్పరమిత్రములుగా నుండ వీలులేక 'పెరుగును వడ్లును గలిపినట్లుండుట' తటస్థించినది."

(శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు, నాటకోపన్యాసములు, ౨.)

కాని యీ పలుకుబడి పాల్కురికి సోమనాథునికన్న ప్రాచీనమైనది. క్రీ. శ. ౮౧౪ నుండి ౮౭౭ వఱకు విలసిల్లిన నృపతుంగుడు కవిరాజమార్గములో పై పలుకుబడి నిట్లు వాడియున్నాఁడు:

"క. ఇల్లిగిదు తక్కుడిల్లిగె, పాల్గెది దెందరిదు సమరిబల్లం తెల్లం
నెల్లుం మొసరుం* గుడిదం, తల్లిదె తల్లణిసదలసదిదుమృదుపదమం." (౨.౨౭.)

* * * * * * *

పుట 531.

పోక. దే. వి. గమనము.

ఇది సార్థబిందుకము - పోఁక.

"క. పోఁకనలి నీ రజస్వల
పోఁకిన దోసంబువాయు సూర్యుఁడు గళితా
శంక నపరాంబునిధిలో
గ్రుంకెనొకో యనఁగఁ బ్రొద్దు గ్రుంకుడునంతన్." కు. సం. ౫.౫౯.

పుట 532.

పోణి. దే. విం. పోఁడియొక్క రూపాంతరము.

పోఁడి = పోండి.

---

*నెలు = వడ్లు; మొసరు = పెరుగు.

"క. పోండిగినగజ టిపళ్ళికి
మూఁడుజగంబులను దీద్రముగఁ బర్వఁగ బ్ర
హ్మాండము కాచిన కాంచన
భాండము క్రియఁ గ్రాఁగె తత్ప్ర భాభానితమై" కు. సం. ౭. ౧౫౪.

"ద్వి. పాండురాంగంబైన పటఁతిగిర్భమునఁ
బోండిగా వెలుఁగుచుఁ బుత్రుఁడీ క్రియను." బస. ౧౪. పా.

పుట 563.

బహురూపమాడు = వేషములువేయు

సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రమున:—

"బహురూపమాడుచోఁ బాటి వెండిఁడు
సహజంబుఁ జూపకే జాడవచ్చినను
నరయ నేరంగి మధ్యంబున నున్న
తరుణి రెుఱుంగదే తన మగఁడగుట." (దీక్షాప్రకరణము ౧౪౪ పుట.)

బసవపురాణమున:—

"దైవంబనఁగ లేదు తాబహురూపు." (పుట ౨౦.)

నాటకములాడు:—

"మ. అమరంగా స్ఫుటభక్తినాటకము భాషాంగక్రియాంగాభిర
మ్యముగాఁ జూపిన మెచ్చి నీవిలబలే యన్నంతకున్ రెూనికే
హములన్ రూపున్నకొంచును న టుండై వచ్చి సంసార రం
గములోనం "బహురూపమాడు" వెలయం గా జీవి పర్వేశ్వరా!"
(సర్వేశ్వరశతకము ప. ౨౦.)

పుట 566.

బాలకి. శ. ర. లో 'బాలిక' శబ్దమున్నది గాని బాలకి లేదు బాలకి శబ్దమునకు క్రింది ప్రయోగములు గలవు.

౧ "క ఆలోల దృష్టిసంజ్ఞల
బాలకి దగిలించి." కుమారసంభవము (౫.౧౦౩.)

ఇచ్చట 'బాలిక' యున్నను సరిపోవునని వాదింపవచ్చును.

౨. కాని క్రీ. శ. ౧౧౦౭ నాఁటి అమరావతి శాసనమున (పద్యమయము.)

"దీపం బమరేశ్వరార్థముగ బాలకిలోల విశాలనేత్రి కొమ్మాంబిక" అని యీ రూపము ప్రయోగింపఁబడినది. ఇది శిలాశాసనము.

3. 'బాలకి' యను రూపము నిర్ధారకముగా అనంతుని 'భోజరాజీయమున' నిట్లు గలదు.

"చ. ఒకటి రయంబునం గదియనుల్కి పడంకుచుఁ బాలె నొక్క బా
లకి తనతోడిబోడి యబలా యిది కాటుకతీగ పామ్మనన్." (3.౧౭౫.)

౪. నంది తిమ్మన పారిజాతాపహరణములో

ఏలఏలకి.

బాలబాలకి. అని (౪.౧౭.) లో ననుప్రాసలో గలదు.

కావున నిది నిఘంటువులోఁ జేర్పఁదగినది.

---

1. శ్రీ. వావిలికొలను సుబ్బారావు పంతులుగారి సులభ వ్యాకరణమున తప్పుడు పరిచ్ఛేదమున ౧౧౦ పుటలో పై అనంతామాత్య ప్రయోగము 'సాధుత్వ' గాదని కలదు. గాని తక్కిన కవిప్రయోగములనుబట్టి సాధువే యని నిర్ధారింపవచ్చును.

పుట 585.

బ్రాతి. దే. వి. ప్రేమ. విశే. ౧ అధికము. ౨. దుర్లభము. ౩. ప్రియము.

శ. ర. (పుట ౫౯౫) లో నిది 'బ్రాతి' అని సార్థకింపకముగా నున్నది. కాని నిర్ధారక ప్రయోగములు లేవు.

ఈ శబ్దము, రాయి - రాతి, చేయి - చేతి, గోయి - గోతి శబ్దములవలె 'ప్రాయి' అను శబ్దము యొక్క ఔపవిభక్తిక రూపము కావున నింపరసున్న యుండదు. ప్రాయి శబ్ద రూపాంతరము బ్రాతి - అధికము.

"తే. జాతిర సముగాములయు, సర్వజనంబులు నంబరాశికిన్
బ్రాతిగ భక్తితోడడనని, బంధులకెల్లను జెప్పి" భార. వరా. ౧ ౨౪.

ఇచట బ్రాతి భక్తితోడ - అనగా అధికమైన భక్తితోడ యని యర్థము. (వావిళ్ల ముద్రణము ౧౯౫౫.)

బ్రాతి వై. వి. (సం భ్రాంతి) ఉన్నది లేనట్టు లేనిది యున్నట్టు తలచుట భ్రమణము.

"క. కూతురుపదము రుకారము
బ్రాతిం దాఁజెడు విభక్తిపైఁబెట్టినచోఁ
గూఁతురు కూతుఁగనియెను
గూతులచే గూతువలనఁ గూతులధనముల్." ఆం. భా. ౯౯.

"చ. పలుకుల పొందులేక రసభంగము సేయుచు బ్రాంతిపడ్డ మా
టల నుమసేన్ప నూపియొకటన్ హృదయంబలరింపలేక."
నిర్వ. ౧.౧౦. (వ్రాఁత ప్రతి పాఠము.)

పుట 606.

మఱచు

నేటి వ్యాకరణములు ననుసరించి, మఱచు వెఱచు ధాతువులకు, వ్యతిరేక ప్రార్థనార్థకమున మఱవకుము, వెఱవకుము అను రూపము లేర్పడుచున్నవి. కాని ప్రాచీన కాలమునుండి ప్రయోగముల ననుసరించిచూడగా, 'వ' కారము లోపించిన రూపములే యగపడుచున్నవి.

౧. పాల్కురికి సోమనాథుని బసవపురాణములో (౭౦ పుట.) గొడగూచి కథలో
"నమ్మిపోదము సుమ్మమ్మ, మఱాకుమమ్మ రాయమ్మ."

౨. భారతము - ఉద్యోగపర్వము (౪ ౭౦) లో అనుపమ సత్యవిస్ఫురణ నాడినమాట మఱాకుమన్న.

౩. భాస్కర రామాయణము యుద్ధకాండ. ప. ౧౭౭౭ లో
"బాంధవమెల్ల ప్రొద్దుదలపం దగున్నాత్మ మఱాకుమింక."

౪. శ్రీనాథుఁడు హరవిలాసములో (౨.౮౩౧.)
"చిత్తవృత్తిన్ మఱామది."

పై ప్రయోగములో మధ్యమోత్తమ పురుషుల వ్యతిరేక క్రియా రూపముల ప్రయోగము లున్నవి. ప్రథమ పురుష క్రియా రూపములపై నిట్లే 'వ' కారము లోపించునని, ఆంధ్రభాషా భూషణములో కేతన.

"క. అవడవలపై వకారము, కవియనుమతిఁబోవు నడలుకడునిడుపులగున్
శివుమఱవండు మఱాఁడు గ, డవఁబలికెనువాఁడు శివుఁగడా బలికెననన్."
(౧౧౭ పద్యము.)

(ముద్రితాంధ్రభాషా భూషణమున 'ర' సాధురేఫము కలదు. ప్రయోగములనుబట్టిచూడ, కేతన నిర్దేశించినది 'ఱ' శకటరేఫముగాని సాధురేఫకాదు.)

అని యిట్టి రూపములను సాధించినాడు. మఱు ధాతువునకు ముత్తు పరమగునపుడు 'మఱుము' అనియే ప్రాచీన ప్రయోగము.

"ఎక్కటియేలుటకాదె రాము కథమఱు మింకన్."

(భాస్కర రామాయణము యుద్ధకాండ ౭.౮౪.)

మఱుధాతు రూపమే విశేష్యముగా ప్రయోగము.

"మదిమఱునొనయట్టియెడ - మానిని." (భారతము ఉద్యోగ. ౧.3.౪౭.)

కర్మధారయమున మహచ్ఛబ్దము

మహత్తు.

నన్నెచోడుని కుమారసంభవమున నిట్టి రూపములు గలవు. "సుమహాత్మ శాసనాఘంబు." (౭. ఆ.)

సోమనాథుఁడు బసవపురాణమున:—

ఇది సుమహత్తత్త్వము. (పుట ౧౨.)

ప్రాగ్గితసూత్రముహద్గురుపుత్ర. (౨౨౫.)

ప్రమథమండలిలో భవన్మహాదాజ్ఞఁజేసి (పండితారాధ్య చరిత్రము, పర్వతప్రకరణము.) (౫౪౪ పుట.)

సుమహత్ప్రద్ధభాండపంక్తులు (సర్వేశ్వర. ౧౭.)

భక్తమహదాజ్ఞాపంబు (ప. ౧౧౦.)

పుట 633.

ముష్టాముష్టి

౧. రాజనరేంద్రుని కలిదిండి తామ్రశాసనములో:—

"శ్లో. ముష్టాముష్టి క్వచిద్ద్వష్టమ్ కేశాకేశ భవత్ క్షణం
దండాదండి క్వచత్తోఽప్యక్తమ్ కుంతాకున్తి నిరంతరమ్."

33 శ్లోకము. (భారతి ౧౯౪3 మే. పుట ౪౪౯.

౨. నన్నయభారతము:—

"క. భీమాసురవీరులము, ష్టాముష్టిరణచ్ఛటచ్చటాశబ్దంబు." (3.3౯౫.)

3. హుళక్కిభాస్కరుడు భాస్కరరామాయణము:—

"సరిఁబోరాడిరి కైదువుల్ సమయముష్టాముష్టికిం బొచ్చియున్."

యుద్ధకాండము. ౫౨౫ పద్యము (పుట ౪౨౭.)

౪. కాచిరాజు బసవప్రయోగసారమున స్వరయతికుదాహరణము:—

"శా. నీబం టెవ్వఁడు వానిబంటనుమి! సర్వాద్రిశౌర్యాధిక
ప్రాబల్యోజ్జ్వలకింకిణీకరణ సౌభాగ్యంబు లెవ్వానికా
శాబాసత్కుమారసంహరణ ముష్టాముష్టిసంగ్రామబా
హాబాహిక్రియ రామదాసతివదా సోహమ్మురన్నందనా!"

కాచిరాజు బసవన కవిసర్పగారుడము అను లక్షణగ్రంథము రచించిన కవి. ఇతనిదే 'ప్రయోగసారము' అను మఱియొక లక్షణగ్రంథము. రెండును అచ్చుపడలేదు. అప్పకవి మొదటిదానిని పేర్కొన్నాడు. ప్రయోగసారము ఆంధ్ర సాహిత్యపరిషత్తులో నున్నది.

మరున్నందన శతకమునుండి యొకపద్యము నప్పకవి యుదాహరించినాడు. (చూ. కోపాటోపము.)

ఇందుదహరింపబడినది శతకకవుల చరిత్రకు క్రొత్తది. ఈ శతకరచయిత పట్టాభిరామకవి శతక కవుల చరిత్రలో గలఁడు. ఈ కవి క్రీ. శ. ౧౫౩౦ కి పూర్వుడు. క్రీ. శ. ౧౫౪౮. ప్రాంతము వాడగు చిత్రకవి పెద్దన బసవని స్తుతించినాఁడు.

పుట 634.

మూఁడు దే. స రెండునొకటి (త. మూన్ఱు. క. మూఱు; మూరు.) శ. ర. (పుట 634) లో పై పదము నిర్బిందుకముగా 'మూఁడు' అని గ్రహింపఁబడినది. కాని యీ క్రింది ప్రయోగములనుబట్టి యీ పదము సార్థబిందుకమని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

"క. పొండిగ నగజతపశ్శిఖి
మూండుజగంబులను దీవ్రముగఁ బర్విన బ్ర
హ్మాండము కాచిన కాంచల
ఖాండము క్రియ గ్రాఁగె దత్ప్రభాభాసితమై." కు. సం. ౬-౧౫౭.

"ఉ. వాండిమి నల్లసిద్ధిజనవల్లభుఁ డోర్చిన రాజభీరుఁడై
యాంద్రను గావకుండ వృషభాంకము వెట్టికొనంగఁజూచిలో
నేండిదరేమి నీవంచు నెచ్చెలులెల్ల హసింపనంతలో
మూండవకంటితోడి దొరమూర్తి వహించిన క్షొక్కరంగనల్."
(భీమన - నృసింహ పురాణము.)

ప్రగీతి. "మూఁడుచేసిన గణములు రెండునలములు
మూండిన గణములును మొగినహంబు
పొండిగాఁగ నర్థమునకగు మీఁదని
ట్లుండఁ జెప్పవలయు నొగి ప్రగీతి." కవి. జనాశ్రయము. ౫౧. పుట.

పై పద్యము ముద్రణమున, మూఁడు - మూఁడిన - పోఁడి - అని యర్థానుస్వారములతో ముద్రిత మైనది. కాని చివరపాదమట్లే పూర్ణబిందువుతో నున్నది. అందుచే, మూంతులో నిందునున్న యున్నది. కావున యరసున్న యున్నది

"క. వాఁడి మయూఖములనఁగా
వేఁడి పయోధారలనఁగ వింజామరనా
మూఁడ్రస్త్రంబులనంగాఁ
బోఁడిమి కలకంఠనామముం బొరితగున్." ఆం. భూ. ౧౩౩.

మూతి. దే. వి. నోటిపైభాగము; ముఖము. ఈ శబ్దము సార్థబిందుకమని యీ క్రింది ప్రయోగము నిర్ధారణ సేయుచున్నది.

"ఉ. మూంతులు చాఁచి కన్నుఁగవమోడ్చి చెవుల్ వెసత్రేలవైచియు
ట్టూంతల నొండొకంటిఁ బడనొత్తుచుఁ గ్రేపులఁగూడనిచ్చు నా
భ్రాంతిఁ దొలంగి కైమఱచి వ్రాసిన చిత్రపురూపులట్టివై
వేంతలుమాని గోవులు రమించె ముకుందుఁడు వేణువొత్తఁగన్." పద్మ. ౫-౨-౪౮.

పుట 640.

మేఁత. దే. వి. పశ్వాద్యాహారము. ఇది సార్ధబిందుకమే.

"ఉ. మూఁతులుచాఁచి కన్నుఁగవమోడ్చి . . .
ఱ్ఱాంతల నొండొకంటి . . .
భ్రాంతిఁ దొలంగి . . . చిత్రపుమూపులట్టివై
మేఁతలుమాని గోవులు రమించె ముకుందుఁడు వేణువొత్తఁగన్." పద్మ. ౯.౨౨౪.

పుట 642.

మేలిల్లు. దే. వి. మేడ; సౌధము. ప్రాచీనకాలము 'మేలిల్లు' అనునది క్రియ. ఒప్పు; శ్రేష్ఠమగు; మనోహరమగు అని దీని యర్థము. దీని కీ క్రింది ప్రయోగములు గన్పట్టుచున్నవి.

మేలిల్లు. "క. మృడుఁడను నామమ్ము నీకు మేలిల్లు శివా." శివత. ౭౨.
"సీ. మేలిల్లు భావమ్ము." కు సం. ౧౩౬. [illegible].
మేలిల్ల. "ద్వి. మృదుకీర్తి మేలిల్ల మిన్నుగ్రిల్ల" పండి ౨.౧౨౦ పా.
మేలిల్లుచు. "వ. వర్ణనలకుంజాల మేలిల్లుచు." కు. సం. ౧౦.౨౭.
మేలిల్లెడు. "మేలిల్లెడు నిక్కాలను" ౧౦.౨౬.
మేలిల్లెడు. "ఈ లోకంబున గావక మేలిల్లెడు వరుఁడు." నిర్వ. ౧.
"మేలెల్లడవరు." అని ముద్రితము. వ్రాఁత ప్రతిపా.

పుట 654.

మ్రోఁగు. దే. అ. క్రి. మొరయు; శబ్దించు. ఇది సార్ధబిందుకమనుటకు నీ క్రింది ప్రయోగము గలదు.

"క. లాంగూలంబల్లార్చిక
నుంగవఁద్రిప్పుచును నోరనురువులు గ్రమ్మన్
మ్రోంగుచునుండిన నెఱుఁగుము
సింగము జగడంబునకును జేరదటంచున్." భానుకవి. పంచతంత్రము. ౧.౨౧౧.

పుట 655.

యవ్వనము = యౌవనము. నన్నెచోడ మహాకవి కుమారసంభవమున 'యౌవనము' అను పదమును సమాసమున 'యవ్వనము' అని ప్రయోగించి యున్నాఁడు.

౧. "ఉ. క్రొవ్విరి తమ్మితావి . . . కొం
డెవ్వరి పువ్వుకంపు . . . మహేశుఁడయ్యు మా
యవ్వనవార్ధిపూర్ణ సురతాభి వివర్ధితుఁడై . . . హై
ద్రివ్వఁడలోక వర్తనకు."

౨. దీని ననుసరించి మడికి సింగన పద్మపురాణములో నిట్లు ప్రయోగించి యున్నాఁడు.

"క. అవ్వనములఁ దమ మయమై
యవ్వనమున నొకటి కొకటి యఱుచుచు మిగులన్
గ్రొవ్వికడుమగురి కవిసిన
వవ్విపినంబున మృగంబులవనీనాథా." (౧.౯౧.)

3. అనంతుఁడు [1]భోజరాజీయమున:

"ఉ. నవ్వుచుఁ దెక్కు-మీఁటి నలినస్ఫుటలోచనమాటలేల నీ
యవ్వనలక్ష్మికిన్ భటుఁడ నైతి . . . వాఁ
డువ్విళులూరుచుం . . . నీ
కివ్విధమెట్లు చొప్పడియె నే. . ." (౭.౧౦౯.)

౪. తాళ్లపాక అన్నమాచార్యుల కొమారుఁడు పెద తిరుమలాచార్యులు వ్రాసిన శృంగారవృత్త పద్యశతకమున:

"ఉ. యవ్వని కోమలాంగి మఱి యవ్వనితామణి నిన్నుఁజూడ రా
దవ్వని పోదు . . . వా
క్రువ్వని కాంత . . .
ద్రవ్వని బాంధవంబు." పద్యము. ౩౭.

దీనిని తిరుపతి దేవస్థానమువారు ప్రకటించిరి.

౫. తక్కెళ్లపాటి లింగన (క్రీ. శ. ౧౬౫౦ ప్రాంతమువాఁడు) తన ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానమున, నన్నెచోడ మహాకవి కుమార సంభవమునందువలె యవ్వన శబ్దమును సమాసగతముగా నిట్లు ప్రయోగించి యున్నాఁడు :

"ఉ. ఎవ్వరి సేవరించు మన సింగమనేని కుమారికామణీ
యవ్వన సర్వసుందర శుభాకృతికిన్దగు మోహనాంగుఁడే
డివ్వనరాశి వేష్టిత మహీతల నామములంచు లేకఁ దా
నెవ్వగఁ జిత్రభానుఁడెద నిత్యము చింతిలుచుండు నెప్పుడున్." (౨.౪౯౧.)

పై ప్రయోగములను చూచియే యప్పకవి యౌవ్వనశబ్దము వక్రతమమని, అందుచే లేఖనక్రమమట్లే యుండవలయునని యీ క్రిందిరీతిని వ్రాసియున్నాఁడు :

"క. యౌవన యౌవతకౌస్తుభ
సౌవర్ణిక యౌవరాజ్య సౌవీరమహీ
దౌవారిక శబ్దంబులఁ
దావుకొను ద్వితీయ వక్రతమములు మొదలన్." (౨.౧౦౬.)

కాని కవి ప్రయోగములున్నప్పు డప్పకవి యను శాసించినను, చిన్నయసూరి చెప్పినను లాభమేమి? భాషాపరిణామము ననుసరించి, యౌవనము, తెలుఁగున యవ్వనముగా రూపొందినది. తెనుగు పదాది యందు యకారముండదు కావున, 'య, జ'గా మాఱి జవ్వనము అని రూపొందినది. అదియే తద్భవ యకార జకారముల పరస్పరముల మార్పు సహజమే కదా! యజ్ఞము; జన్నము. యముఁడు; జముఁడు.

శ. ర. పుట. ౬౬౪.

రాట్పడు. వై. అ. క్రి. రాటుపడుయొక్క రూపాంతరము. సమున్నత నితంబ పయోధర భారగర్భ భారంబులఁ గోమలాంగములు రాట్పడ. కాశీ. ౪ ఆ.

---

[1] భోజరాజీయము నూతన ముద్రణము (1952) న పై పద్యము.

"ఉ. నాథుఁడుఁ దెక్కు-మీఁటి
యౌవనలక్ష్మి . . .
దూవిళులూరుచు
నీ విధము." అని 'యవ్వన' శబ్దము సంస్కరింపఁ బడినది.

పీఠికలో "౭.౧౦౯ లో 'నవ్వుచు, యవ్వనలక్ష్మి' అను ప్రాసము కలదు. యవ్వనము వ్యాకరణ విరుద్ధము కావున చిన్నయసూరి పాఠములలో, నాథుఁడు యౌవనలక్ష్మి దువిళులూరు; నీ విధము అని యున్నది. కావున దానినే గ్రహించితిని" అని XXXIV పుటలో వ్రాయఁబడి యున్నది. చిన్నయసూరి తన వ్యాకరణానుసారముగ ప్రాచీన పాఠము లనేకములు మార్చియున్నాఁడు. (చూడుఁడు. భరుతీయ ఛాప్పునాడిరి.) అను చిన్నయభట్టు ప్రయుక్త పాఠములను తరుణులు నొప్పునాడిరి అని మార్చినాడు. అదియు నట్లే. చిన్నయసూరి పాఠమెట్లున్నను పీఠికాకర్త కీనాడు పై ప్రాచీన ప్రయోగము లున్నవన్నమాట యెఱుఁగలేక పోవుట శోచనీయము.

ఇచట వ్రాఁత ప్రతుల పాఠము రాట్పడకాదు. త్రాడ్వడ - త్రాఁడుపడు - త్రాడ్వడు అని రూపాంతరము రజ్జుత్వమును బొందు; నిస్సత్వమగు అని దీని యర్థము. 'త్రాఁడుఁపడు' అను క్రియను శ్రీనాథుఁడు భీమఖండమున (౪.౧౦౭)

"సీ. పాథోధివల్లభు పాళవల్లిమతల్లి
దర్పంబు దిగఁద్రావి త్రాఁడువడియె."

అని నిర్ధారకముగాఁ బ్రయోగించి యున్నాఁడు.

పుట 671.

కోఁత. దే వి. ఏవము. ఇది సార్ధబిందుకమే.

"క. కాంతను మదిఁబుట్టెడుతల
పోఁతలతో వేఁడియూఁపుపులతో మరుబల్
కోంతలతో మయిపూంతల
కోంతలతో రేఁల ప్రస్వలుప్తములయ్యెన్" కాళిందీ. ౨.౩౫

పుట 684.

లోఁగొను. దే. అ. క్రి. (లోను+కొను) లోపలనడచుకొను. ఇది సార్ధబిందుకము.

"ఉ. వీంగు నసారసత్త్వగుణ . . . వా
మాంగము
లోంగొను శ్రీతో నఖిలలోకములన్ వగఁగాచుచున్న వే
దాంగు. . . . ." కు. సం ౧౪

పుట 701.

వాఁడిమి. దే. వి. ప్రతాపము ఇది సార్ధబిందుకమే.

"ఉ. వాండిమినల్లసిద్ధి జనవల్లభుఁ డోర్చినరాజు నుగ్రుఁడై
యాండురఁగాపకుండ వృషభాంకముపెట్టి కొనంగఁ జూచి."

(భీమన నృసింహ పురాణము)

పుట 711.

విగుర్వించు—విగుర్వణము

"సుమహత్పద్మభవాండ పంక్తుల లయ, క్రోధప్రతాపంబుతో
నిమిషార్ధంబున గాఁచి పెంపెసగు నీ నేత్రానలజ్యోతి య
య్యమ మీనాంక పురందర త్రిపురహా, త్యాళిన్ విజృంభించి భ
స్మముగాఁ జేయుట నిశ్చయింప నిది దా, శౌర్యంబె సర్వేశ్వరా!"

సర్వేశ్వరశతకమున ముద్రిత మూలపాఠములలో 'విగుర్వించు' నకు బదులుగా 'విజృంభించి' అను పాఠమీయఁబడి 'విగుర్వించి' అని పాఠాంతరముగా నీ క్రిందిపద్యమున నీయఁబడినది. శివకవిప్రయోగ సరళిచే నిదియే సరియగు పాఠము. శాసనములఁగూడ నీపదము ప్రయుక్తము.

ఈ పదమునకుఁ బ్రయోగములు:- నన్నెచోడుని కుమారసంభవమున వచనము: గణముఖ్యులు తలతలమని వెడలి విగుర్వించి (౨ ౯౯), పటుదోర్బల గర్వ విగుర్వణంబులన్ (౧౦ ౭౨౭), పద్యమయ మగునాదిండ్ల శాసనములో[1] (క్రీ. శ. ౧౧౩౯) "గోరి శశాంకమాళికి విగుర్వణలోఁగుడి నిల్పె భక్తునన్." అని విగుర్వణ ప్రయోగము కలదు బసవపురాణము (పుట ౭౫) కన్నప్ప కథలో 'సర్వాంగసుందర

[1] "విగురిస్వంచు" తత్సమమా? అచ్ఛికమా? శ్రీ. శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రిగారు పుట ౨౯౨ ౩౦౧. ఆం. సా. ప. ప. సం. ౧౩. సం. ౫౦౬.

శంకర యీవిగూ (1) ర్వణం చెటుదొరకొ సెనయ్యా నీకు.' భారతము ఆదిపర్వమున (౭.౨౭౮) "నీ పర్వత వివరం బెత్తి విగుర్వింపుము చూత మనిన గోత్రభిదుండున్", అనియు, ద్విపద భారతము సభా పర్వములో ప్రథమాశ్వాసమున "కుటులస ద్భ్రు కుటీ విగుర్వణఘటిత - నిటలుండై పటుకార్య నిర్భరత్వమున" అనియు నీ పదమునకు సమాపక క్రియకు, నసమాపక క్రియకును సమాసగతమై యుండుటకుఁ బ్రయోగ ములు చూపఁబడినవి.

విగుర్వణ మనుపదము సంస్కృతీయమా లేక యాచ్ఛికమా యను విషయమై పలువురు పెద్దలు తమతమ యభిప్రాయములు వెల్లడించియున్నారు. ఆ విషయ మింకను సందేహాస్పదముగ నుండుటచే నాకుఁ దోచినసంగతులఁ గొన్నింటి నిందు బొందుపఱచుచున్నాఁడను.

ప్రాచీనాంధ్ర వాఙ్మయమున నీపదము పెక్కుచోట్లఁ బ్రయుక్తమై యున్నది.

౧. నన్నయభట్టారకుని భారతభాగమున

"నీపర్వతవివరంబెత్తి "విగుర్వింపుము" చూతమనిన గోత్రభిదుండున్."

(ఆ. ప. ౭ ఆ. ౨౭౮ పద్యము.)

౨. నన్నెచోడుని కుమారసంభవమున

"గణముఖ్యులు తలతలమని వెడలి" "విగుర్వించి."

(ప్ర. భా. ద్వి. ఆ. ౧౮౯ వచనము.)

"పటుసోర్బల గర్వవిదుర్వణంబులన్." (ద. ఆ. ౮౨౮ పద్యము.)

3. "యథావాక్కుల అన్నమయ్యగారి సర్వేశ్వర శతకమున

అయ్యమమినాంకపురందర త్రిపురదైత్యాలి న్విగుర్వించి." (౧౬ పద్యము.)

పై సర్వేశ్వర శతకపు వ్రాతప్రతులయందు "విగుర్వించి" అనుపాఠముగలదు. 'కాని యిది పఱుకుగల' ప్రాత ముద్రణప్రతులయందేమి, ఆంధ్ర సాహిత్య పరిషత్తువారు ప్రకటించిన ప్రతియందేమి యీ పాఠము కానరాదు. అందు "విగుర్వించి" అను పదమునకు మాఱుగా "విజృంభించు" అను పదము కానబడుచున్నది. పరిష త్ప్రకటిత గ్రంథమునందు మాత్రము పుట యడుగున "విగుర్వించి" అను పాఠము సూచింపఁబడి యున్నది. పరిషత్తువారు శైవకవులువాడిన ప్రాచీనాంధ్రపదమును వీడి, యీ పదము నేల ప్రామాణికముగఁ గొనిరో తెలియకున్నది.

ఈ పదము తెలుఁగు నిఘంటువులలో శబ్దరత్నాకరమునందును ఆంధ్రపద పారిజాతమునందు మాత్రమే కానఁబడుచున్నది. శబ్దరత్నాకరమున ౭౧౧ పుటలో "విగుర్వించు"—దే. స. క్రి. (విఱుము+విఱుచు) చక్కగా విఱుచు అని "గర్వించి" యను పూర్వోదాహృత భారతభాగములోని పద్యమే వ్రాయఁబడినది. అం దీపద్య మాదిపర్వ మాఱవ యాశ్వాసమున నున్నట్లు వ్రాయబడినది. నేటి ముద్రిత భారతప్రతులయం దీపద్యము సప్తమాశ్వాసము ౨౭౮ పద్యముగా గానవచ్చుచున్నది. కారణము తెలియరాదు. ఆంధ్రపదపారిజాతమున 'విఱుచు'అను నర్థము మాత్రముఁ వ్రాయఁబడి యున్నది. పై ప్రయోగములలో నీపదము నొకచోట సమాపకక్రియగాను, మఱియొకచోట నసమాపక క్రియగాను వేఱొకచోఁ గృదంత రూపమునను వెలయుచున్నది. వెండియు 'పటుదోర్బలగర్వవిగుర్వ ణంబులన్' అనుచో సమాసతమై యున్నది—కిట్టెలు దొరవారి కన్నడభాషా నిఘంటువునం దీపదముఁ గూర్చి యిట్లున్నది.—

Kittel's Canarese Dictionary, page 1399 ವಿಗುರ್ಬಣೆ That which is formidable, a fearful object, a thing which causes amazement etc. Abh p. 10 after 147. B. P. 18, 67, of ಅಗುರ್ಬು, ಗುರ್ಬು, ಬಿಗುರ್ವು ವಿಗುರ್ಬಿಸು 1. To become or be formidable (Abh p. 9. 186 of after 186, 2 make terrible.) To make something an object of amazement 90 after 147 & 149, 14 after 207.

మఱియు నీ పదమున కన్నడభాషా సంబంధియగు పదమే యని తెలియఁజేయుటకు వారు పై పదమును పెద్దయక్షరములో ముద్రించి తమ పీఠికలో నిట్లు వ్రాసియున్నారు. **"In order to bring Kannada leading words prominently before the eyes bold type has been used, whereas, all Sanskrit tadbhava and other alien words are printed in small type."** పై వ్రాతనుఁబట్టి వారి యుద్దేశమున నిది కన్నడపదమనుట స్పష్టమగుచున్నది.

ఇట్లుండ నీ పదము "కన్నడ నిఘంటువులయందు సంస్కృతీయముగా నిర్దేశింపఁబడినది" అని విద్వాన్ కట్టి సాంబమూర్తి శాస్త్రులవారేల వ్రాసిరో తెలియకున్నది. ("చూడుఁడు సారస్వతసర్వస్వము రక్తాక్షి భాద్రపదము సద్విమర్శనము") వారు నిఘంటువులయం దిట్లున్నదని చెప్పిరేకాని, యే నిఘంటువునం దట్లు సంస్కృతీయముగా నిర్దేశింపఁబడినదో వ్రాసినారుకారు.

ఈ పదము హలాదిగా గాక యజాదిగ కూడ కన్పట్టుచున్నది. అహోబల పండితుఁడు తన వ్యాఖ్యలో సంవృతి క్రింద నిట్లు వ్రాసియున్నాఁడు. "తత్రిః యాస్వరూపం ి కించిత్ప్ర దర్శ్యతే" ఒనరు అతెడు ఒనరించెన్ "వీఁకఁదపంబొనరింపుమన్న ఇత్యాద్యాచార్య వచనస్య పాఠనన్, అమరెన్, అమరించెన్, పొదలెన్, పొదలించెన్, విదలెన్, విదలించెన్, ఇగిర్చెన్, ఇగిర్పించెన్, ఇగుర్పింపుము మాతమచిన గోత్రభిదుండున్" ఇత్యాద్యాచార్య (౮౧౭ పుట.)

పై విషయములఁ బరిశీలించిన నీ పదము కన్నడదేశ్య పదముగా గన్పించుచున్నది. శబ్దముల కజాదిగాను హలాదిగాను ద్వైరూప్యములు సంఘటిల్లుట యాచ్ఛికదేశ్య పదములకేగాని సంస్కృత పదములకు లేకుండుటచే నిది దేశ్యమని యెన్నవచ్చును. అయ్యది నిత్య వ్యవహారములో గూడ గానవగును—

అట్లయిన "విగుర్వించు" అను క్రియకు "విగుర్వణము" అను సంస్కృతీయమగు అన ప్రత్యయ కృదంతరూపమెట్లు గలిగెనని శంకింపవలదు. తెలుగున సైరించు సైరణ, సవరించు సవరణ మొదలగు రూపములు గలవు.

పైని వివరించిన సీతారామాచార్యులవారి వ్యుత్పత్తి ప్రమాదజనితమని తోచుచున్నది. ఇయ్యది శైవాంధ్రకవులు వాడిన పదమగుటచేతను శైవాంధ్రకవుల కన్నడపదముగఁ గూడఁ బెక్కు వాడి యుండుటచేతను నిది కన్నడపదమని తోచుచున్నది. ఇది యాచ్ఛికమని శ్రీ లక్ష్మిపతి శాస్త్రులవారి యభిప్రాయము.

౧ శాసన పద్యమంజరి ౧౯ పుట.

౨. ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రకటితము, ౫౨౧ పుట.

పుట 725.

వీ.క. దే. వి. ఉత్సాహము. ఇది సార్థబింబకము.

"క. ఆంకగొనకు భయబలములు
పొంకంబతి.........
వీంకను.........
దాంకిన........." కు. సం. ౧౨ ౭౯.

వీ.గు దే. అ. క్రి. ఉత్సహించు. ఇది సార్థబింబకము.

"ఉ. వీంగు నపార......వా
మాంగము.........
లోంగిన... .....వే
దాంగు............." కు. సం. ౧.౮.

వీఁడు. దే. స. ఈ పురుషుఁడు.

"క. వీండేవి......
వాండుండగ.........నా
ఖండలుఁడు
వాండు..........." కుం. సం. ౧౦ ౧౫౫.

వీఁడు - దే. వి. వెనుక మేను చరమాంగము: పృష్ఠము అని కలదు కాని యిచట 'డు' అనునది ముద్రణదోషము. 'పు' అనియే యుండఁదగును అప్పుడది 'వీఁపు' శబ్దమగును అర్థమును సరిపోవును.

వీపు. దే. ఈ శబ్దమున నర్ధానుస్వారము లేదు.

"క. అపన్నగ......
వీపున.........
ద్వీపము.......ది
కాపాలపురములు." భార. ఆది. ౨.౪౨.

"క. వీపెక్కి రమ్ము లంకా
ద్వీపమునకు." భాస్కర. రా. సుం. ౩౦౫.

"క. వీపున నబ్ధినొక్క...
లక్ష్మీపతి రూపున చేపగిది." నృసింహ. ౪ ౧౮౧.

పుట 734.

వెఱచు. దే. అ. క్రి భయపడు.

వెఱచుధాతువున కిట్లే 'వెఱ' యను ప్రయోగములు కన్పట్టుచున్నవి

వెఱసఱచి. నన్నయ. భార. ఆది. ౫.౨౫౬.

భాస్కర రామాయణము అరణ్యకాండ; వెఱకుము (౨.౧౫౧) (ఇది మంత్రి భాస్కరుని భాగము లోనిది.)

కాశీఖండము; వెఱకుమని (౫ ౭౧.)

"సమీరకుమార విజయము; ద్రోహమొర్చినయన్ వెఱక త్రుళ్లెడు." (౩ ౧౧౮.)

"తనదాహతిని వెఱనిమునికిధనపతి దయచేసె" (౨.౧౮౦.)

అను ప్రయోగములు కన్పట్టున్నవి. తిక్కనయు నుత్తర రామాయణము (౨. ఆ. ౧ లో.) "వెఱనిట్లంబుధి నాథనందనుఁడు" అని. వెఱ శబ్దము నుపయోగించి యుండెను. క్త్వార్థంసంధిని సాధించుటకు, కవిసంశయ విచ్ఛేదకారుడు, దీనిని "వెఱచిట్లంబుధినాథనందను" డని యుదాహరించినాఁడు కాని పై 'మఱ' ప్రయోగముబట్టి తిక్కన యిచ్చటను 'వెఱ' యనియే ప్రయోగించియుండును.

'కడచు' ధాతువునకు 'కడవ' రూపములకు 'కడా' యను రూపమగునని కేతన తెల్పినాడు.

భాస్కర రామాయణములో యుద్ధకాండ ౧౭౬౭ లో 'కడాక' అను ప్రయోగము కలదు.

క్రి. శ. ౧౨౫౧ ప్రాంతమువాడగు కేతన పైరూపములను తన వ్యాకరణమున నుదాహరించుటచేత నప్పటి కింతో కాలమునకు ముందవి గ్రాంథికతావస్థ నందియుండవలెను. మఱియు, నేఁడు ధాతువులకు చేర్చు 'చు' అనునది ప్రత్యయమైనను తరువాతి నవీన వైయాకరణులు నదియును ధాతుగతముగా భావించి, దానిపై వ్యాకరణ కార్యములు సాధించుటచేత, పై ప్రయోగములు బాలవ్యాకరణము మూలమున సాధ్యములుగాక యున్నవి.

పుట 740.

వేగిరపడు. వై. అ. క్రి. (వేగిరము + పడు.) త్వరపడు.

"వేగిరపడిరొద కేలయింత." భార. సా. ౧ ఆ.

కొన్ని ముద్రిత ప్రతులలో (తేవప్పెరుమాళ్లయ్యగారి ప్రతిలో.)

"సీ. డస్సి

యున్నవాఁడవు నిద్రయును లేకయున్న నీ

వెడగరపడిరొదీయడవిలోన."

పై ముద్రిత పాఠములో శ. ర. లో గ్రహింపఁబడిన పాఠమునగల యఖండ యతిదోషములేదు. కొంతవఱకు వ్రాఁతప్రతిపాఠముల కనుగుణ్యముగ నున్నది. అందు

"సీ. డస్సి

యున్నవాఁడవు నిద్రయుమలేకయున్నని

వెడగురుపడిరొదీయడవిలోన" అను పాఠములే కలవు.

ఇచట "వెడఁగురుపడు" అని కలదు. ఇదియే సరియగు పాఠము. వెడఁగురుపడు అనుదానికి అస్వస్థ చిత్తుఁడగు, మాంద్యము వహించు అని యర్థము.

"వెడగురుపడు." ద్వ. అ. క్రి. జడత్వమునొందు అని యీ క్రియారూపము శ. ర. లో ౭౩౧ పుటలో నున్నది. ప్రయోగము ద్విపద భాగవతమునుండి కలదు.

కాని 'వెడగురుపడు' అను ప్రయోగము తిక్కనకన్నను, ముందు పాల్కురికి సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రమునఁ బ్రయోగించి యున్నాఁడు.

"ద్వి. అక్కలివఱపకయఱగన్నుగొనక

వెక్కకవీఁగక వెడఁగురువడక." పండి. దీక్షా. ౧౭౮ పుట.

కావున తిక్కన ప్రయోగించిన శబ్దము. 'వేగిరపాటు' అనుట మనవేగిరపాటుగాని, వేఱొండు కాదు. తిక్కన శివకవుల పదజాలము చాలవఱకు గ్రహించినాఁడు.

పుట 778.

సమూహి

'సమూహము' అను రూపమును 'సమూహి' గా శివకవులు వాడిరి. ఆ ప్రయోగము లిందు చూపెదను.

నన్నెచోడమహాకవి[1] కుమారసంభవమునందలివి: సురసమూహిసదస్యులు (౨.౨౨౫), పసు సమూహి (౮.౯౯౧), శారద నీరద సమూహి చాడ్పున. (౧౦.౩౮౫), సితచ్ఛద సమూహి (౧౦.౩౮౭.).

కేతన బకసమూహి (౧౦.౮౦).

పాల్కురికి సోమనాథుఁడు[2] బసవపురాణమునందు భక్తసమూహి (పుటలు ౫౨, ౧౧౪, ౧౨౯); చతుర్వేదసారమున[3] ప్రమథగణ సమూహి రుద్రగణ సమూహి, భక్తగణ సమూహి, వ్రతగణసమూహి యనియును నీ శబ్దమును వాడియున్నాఁడు.

అన్నమయ్య సర్వేశ్వర శతకమున[4] 'సురలక్ష్మ్యర్థ్య సమూహిగా మనుజాలన్ శోభిల్ల బృందార కోత్కరమౌంగా...' అని యీ పదమును ప్రయోగించి యున్నాఁడు (౧౨ పద్యము).

---

1 కుమారసంభవము – ప్రథమ భాగము ముద్రణము ౧౯౦౯. ద్వితీయ భాగము ౧౯౦౪.

2 బసవపురాణము – ఆంధ్ర గ్రంథమాల, ౧౯౨౬.

3 చతుర్వేదము – శైవ ముద్రాక్షరశాల, బందరు. ౧౯౨౪.

4 సర్వేశ్వర శతకము – ఆంధ్ర గ్రంథమాల శతకమంజరి, ౧౯౨౫.

సర్వేశ్వర శతకపు ముద్రితప్రతులలో[1] పెక్కింట నీ 'సమూహి' కి బదులుగా 'సమంబుగా' అని కలదు. శతకమంజరియం దిట్టి పాఠమే కలదు. పుట యడుగున వ్రాతప్రతి పాఠము 'సమూహి' యని, చూపఁబడినది. కాని పై ప్రయోగముల ననుసరించి శివకవి యగు యథావాక్కుల యన్నమయ్య 'సమూహి' యనియే యుపయోగించెనని గ్రహింపనగును. మఱియును 'సురలన్మర్త్యసమంబుగా' నని యనుటకంటె 'సమూహి' యనుటయే లెస్స. ఇచట దేవతలను మర్త్యసమూహముగను, మర్త్యులను బృందారకోత్కరము (దేవతా సమూహము) గాను నని ఉత్కరశబ్దమే తెలుపుచున్నది. పద్యమిది:

"సురల న్మర్త్యసమూహిగా మనుజులన్, శోభిల్ల బృందారకో
త్కరముంగా, ఘను నల్పు, నల్పుని ఘనుం,గాఁ బుణ్యపాపాలిచేఁ
దిరుగన్వైచుచు నీ మహామహిమ ప్రీతిం బ్రహ్మాండంబునం
దరయన్ జీవుల నింద్రజాలములుగా, నాడింతు సర్వేశ్వరా."

కావున 'సమూహి' యనునది సరియగు పాఠము.

ప్రాచీన పద్యమయ శాసనములలో నొక చోట నీపదము కానవచ్చుచున్నది.

"శ్రీమంతులైన యుద్దామభుజోద్దర్పు, లన్వయవార్ధినీహారకరులు
రమణీయ మగుచున్న రాంకిపురాధీశు, లుగ్రనిగ్రహులు భూపాగ్రగణ్యు
లంగజాకారు లుత్తుంగగభీరులు మిత్రపంకజశతపత్రహితులు
గొండపశ్చిమము భూమండలాధీశులు
పాదసరోజషట్పద (స) మూహి (సమూహి)."

పుట 779.

సరస్సు. సరము - సరంబు

సాంతంబులతుది సకారమునకు లోపంబు బహుళముగా నగు. తత్స. ౮౦.

బహుళ గ్రహణంబునంజేసి పయఃప్రభృతుల సకారమునకు లోపంబులేదు. పయస్సు - వయస్సు - సరస్సు - వీనికి పయసు, వయసు, సరసు అను రూపములు గలుగునుగాని పయము వయము, సరము అను రూపములు గలుగవు. సరమునకు "రసఝురభరంబు మానసరంబు" అని ఘటికాచల మాహాత్మ్యమున ప్రయోగము నొక్కదానిని చూపి యీ ప్రయోగంబునకు సహాయమైన ప్రయోగాంతరంబు గానిపింపదు. అని సుప్తార్థ ప్రకాశికాకారులు (పుట. ౧౮౫) సరము అనియు నొక్కచోగలదు అని నారాయణీయము ౧౭౨ పుట. కాని యీ క్రింది ప్రయోగంబులు గలవు:

౧. పంచతంత్రము - బైచరాజు వేంకటనాథకవి—

ఇచ్చోట సరము శరముల్ విచ్చలుగొన నివిరి ౭.౭౨ (బ్రౌను ౧౬౫౨ పాఠము) వేంకటేశాంధ్రము అను నిఘంటువులో

౨. గణపవరపు వేంకటకవి.

"పచ్చవిడికిని రతికిని ప్రబలు రతియన, సరమన
వెలయు సరసికి దండకు వేంకటేశ."

3. కూర్మక్షేత్రమాహాత్మ్యము.—

"సరము." (అ. గ్ర. చింతామణి.)

౪. సమీరకుమారవిజయము పుష్పగిరి తిమ్మన.— (౧౮౯౭.)

"వెనకేని సిరులీను నీతటాక.........
మిది తపోధనపరితోష మిది విశేషమీసరంబు సరంబు లమీసంబు." ౪.౧౫౫.

---

1 జాక్సన్ వారు ముద్రించిన ప్రతిలో 'సమూహి' యని పాఠమే మూలమునఁ గలదు.

౫. విష్ణుమాయావిలాసము. చింతలపూఁడి యెల్లనార్యుఁడు.—

"నారదుఁడు అయ్యాశ్రమంబు ప్రవేశించి
మ. స. కనియెందీరావనీజోత్కటకు సుమరజఃకాండ
... ...
సామ్యతక్షీశ్వరవరసుమసౌరసంబున్ సరంబున్." (౫.౪౪.)
(మదరాసు విశ్వవిద్యాలయ ప్రచురణము) ౧౯-౩౪.

పుట 788.

సింహబృహస్పతి

పండితారాధ్యచరిత్ర పర్వత ప్రకరణమున (౪౧౪ పుటలో) పరుసలనుగూర్చి చెప్పునప్పుడు—

"అదట సింహబృహస్పతిపరుస
గోదావరినిఁ గూడు కొలఁది చూచితిమి"

అని చెప్పఁబడినది. ఇచట గోదావరినిఁ గూడినది పుష్కరసమయమున బృహస్పతి సింహరాశి యందు ప్రవేశించునపుడు పండ్రెండేండ్ల కొకతూరి గోదావరికి పుష్కరము వచ్చును. బృహస్పతి యితర రాసులందిట్లే ప్రవేశించునపుడు మఱికొన్ని నదులకు పుష్కరము గలుగును.[1]

ఈ గోదావరీ పుష్కరములకు వేలకొలఁది ప్రజలు దేహధనవ్యయములను లెక్కింపక వచ్చుట మన కనుభవసిద్ధమైన విషయమే. ఈ గోదావరీ పుష్కరమునకు సోమనాథుని కాలమునుండి ప్రజలు పలుతావులనుండి వెళ్లుచున్నట్టు మనకుఁ బైదానివలన చారిత్రకముగ తెలియుచున్నది.

మఱియు నీ పుష్కరసమయము మహాపవిత్రమైన దగుటచే దానములు మొదలైనవి చేయఁబడును. ఒక దాక్షారామశాసనమున[2] నీసింహబృహస్పతి గోదావరి పేర్కొనఁబడినది. ఆ శాసనము కులోత్తుంగ రాజేంద్రుని విజయరాజ్య వత్సరంబులు ౧౨-వ సంవత్సరము నాఁటిది.

"శ్రీ భీమేశ్వర మహాదేవర కిచ్చిన భూమి ఖ ౧౪ ఇంద్ద సింహబృహస్పతి గోదావరిలోన ధారా పూర్వకముగా నేసి వానసమాధవభట్లకొడుకు మైలారభట్లకు."

ఇట్లే క్రీ. శ. ౧౧౫౦ నాఁటి దాక్షారామ శాసనమునందు "సింహబృహస్పతియు విష్ణువుసంక్రాంతి గోదావరీతీరమున ధారాపూర్వకము చేసి" అని కలదు.

పుట 793.

సురంగము

ఈ పదమును 'మనోహరము, ఒప్పిదము' అను నర్థములలో శివకవులేకాక వారి కనుసరించిన భవికవులును వాడిరి. లోలుత నాయా ప్రయోగములఁ జూపి యా వెనుక పదముఁగూర్చి తెలిపెదను

---

[1] బృహస్పతి మేషరాశియందు ప్రవేశించునపుడు గంగానది.

,,	కర్కాటక	,,	యమున
,,	సింహ	,,	గోదావరి
,,	కన్య	,,	కృష్ణ
,,	తుల	,,	కావేరి
,,	వృశ్చిక	,,	భీమరథి
,,	ధనుర	,,	తుంగభద్ర

నదులకు పుష్కరములు గలుగును. కాబట్టే కావేరీనది మాహాత్మ్యమును 'తులాకావేరీ మాహాత్మ్య' మని చెప్పఁబడుచున్నది.

[2] S. I. Inscriptions, Vol. IV. దాక్షారామ శాసనములు, No. 1101, 1104 పుట 368.

నన్నెచోడకవి కుమారసంభవమునఁ బ్రయోగములు:—

“చ. ఒండొకభంగి సురంగమయ్యెఁ జూపులు” (౩.౩౧౯.)

“వ. అపాంగావలోకనంబులు సురంగంబై పొలయ.” (౫.౫౯౯.)

“గీ. చిత్రవర్ణాతిశయరత్న చిత్రితాంగ
రంగవల్లీ బహుసురంగాంగణముల.” (౭౯౮౭.)

(“చిత్రవర్ణాతిశయ నూత్న రత్నచిత్రితాంగవల్లి సురంగాంగణముల” అని వ్రాతప్రతి[1])

వ. పసిండియాయగమున సుటియు సురంగంబుగాఁ దొంగలిపట్టియంగట్టి చెన్నుమిగులంగాసేసిన (౯.౨౨౪.)

వ. ఆస్థానంబు సురంగంబుగా (౯.౨౩౬.)

“గీ. కామసుఖములలో బూర్వకామకేళి
కామచిహ్నలు మెయిసురంగంబుగాఁగ” (౯.౨౪౯.)
“సురంగంబగు సంగరరంగంబు” (౧౧ ౭౬౪.)

పై ప్రయోగములలో మూఁడవదానియం దిది సమాసగతమై యున్నది. పాల్కురికి సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రమునఁ[2]:—

“స్ర. ఉరుతరగంగాతరంగోత్తమాంగ
విమలకీర్తిసురంగ! వేదాంతశృంగ![3]
ప్రమథాంతరంగ! యభంగ! యోగీంగ!” (పుట ౨౧౯.)
అని యీ పదము ప్రయోగించెను. ఇదియు సమాసగతమే.

యథావాక్కుల అన్నమయ్య సర్వేశ్వరశతకమున—మ. కడువిచిత్రంబుగఁ జేయఁగా నెఱ సురంగం బయ్యె నే ఖడ్గమందిడకున్నన్ (౭౦ పద్యము) అని ప్రయోగము కలదు.

ఇవి శివకవి ప్రయోగములు. ఇక తిక్కన ప్రయోగములు:

తిక్కన సోమయాజి నిర్వచనోత్తర రామాయణములో:—

“చ. రవియుదయంబుకంటె మునిరాజశిఖామణి మేలుకాంచి దా
నవకుల మర్దనాంకసునినాదములైన సురంగ గీతముల్
వివిధగతిప్రవర్తన నవీనములై సాగయింప...” (౭.౧౩౯.)

పోతన భాగవత దశమస్కంధోత్తర భాగమున (౩౦౭ పద్యము.):—

“ఉ. ....చని కాంచి రంత నా
రంగలవంగలుంగవిచరన్మదభృంగ సురంగ వాదసం
సంగతరంగిణీ కలితసంతత నిర్మలనాకుళస్థలిన్.”

జక్కన విక్రమార్క చరిత్రమున:—

“ఉ. ముందటఁ గాంచె నాశుభసముజ్జ్వలమూర్తిపురందరుండు ని
ష్యందకృపాతరంగముఁ బికాంగ కపర్దసురంగము న్విని
ష్యందితభక్తలోకహృద పాంగము సుందరరత్నకందరా
మందిరమల్లికార్జునసమాహ్వయ జృంభితసిద్ధలింగమున్.” (౨ ౨౦౦.)

పైపదమును సమాసమున వాడఁబడియుండుటచే నిది సంస్కృతపదమని యెన్ననగును. కన్నడమున సురంగ, సురంగిత, సుతరంగిసు అను రూపములున్నట్లు కన్నడ నిఘంటువున కలదు.

1 మదరాసు విశ్వవిద్యాలయ పుస్తకభాండార ప్రతి.

2 ఆంధ్ర గ్రంథమాలా ప్రచురణము—మూడవ ప్రకరణము.

3 ‘వేదతురంగ’ యని పాఠము.

సురంగ A good colour, bright colour, brilliance Bp 473, 2. Great love. Fine stage or arena. సురంగిత- Well coloured or tinted bright. సురంగిసు-to shine.

(Kittel's Canarese Dictionary Page 1674.)

పై నిఘంటువున కన్నడదేశ్యముగ ని పదము భిన్నముగాఁ బరిగణింపఁబడుటచే నిది సంస్కృత పదమని చెప్పనొప్పను. సంస్కృతాంధ్రనిఘంటువుల నీశబ్ద మీ యర్థమునఁ గానరాకున్నది. పైయర్థములలో సురంగము అనఁగా మంచిరంగము (Fine stage or arena.) అనునది పొసగుటలేదు. కాని తక్కినవి లాక్షణికముగా సరిపోవుచున్నవి

సౌదామని-సౌదామిని

పుట 803.

సంస్కృత శబ్దము ఈకారాంత స్త్రీలింగము సౌదామని యనగా మెఱుపు దీనికి వ్యుత్పత్తులమరమున మూఁడు విధములుగా నీయఁబడినవి. 1 సుదామ్నా ఐరావతేన సహచరిత ఇతి సౌదామనీ. సుదా అనగా నైరావతము దానితోఁ గూడి యుండునది. 2. సుదామ్నా అద్రిణా ఏకదిక్ సౌదామ సుదామ మనెడు పర్వతముతోఁగూడ నొక దిక్కునుండునది 3 సుదామనత్ దీర్ఘాకారోఽప్యస్తీతి వా దండవలె దీర్ఘాకారముగలది పైమూఁడు విధములగు వ్యుత్పత్తులఁ ననుసరించి యీ శబ్దము సౌదామని యనియే యుండదగును. నన్నయభట్టు భారతమున నిట్లీ యీశబ్దమున యతిస్థానమునఁ, మకారమున నిలిపినవాఁడు

"క. అని పలుకుచున్న . . . . . . తామరసనిభా

ననమేఘ మధ్యసౌదా, మనివోలెనడంగె దృష్టిమార్గముగడచెన్." (అఃఽ 2.౧౫౮)

ఈ సంస్కృతశబ్దము తత్సమమై తెలుఁగు కాగానే 'సౌదామిని' యని ఏక వ్యవహారములో కుదురుకొనినది పదము చివరగల 'ఇ' కార సాహచర్యముచే దానిముందటి 'అ' ధ్వనిగూడ 'ఇ' కారముగ మాఱినది

కొఱవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో

"క. అని చక్రముచే వెలుఁగఁగఁ, వినతాసుతు నెక్కివచ్చు ఘనుఁడొప్పసువ

ర్ణనగంబుమీఁద సౌదా, మినితోఁ జెలువొందు నీలఘనముపోలెన్." (౨ ౧౪౬)

అని 'సౌదామిని' శబ్దమును మార్పరాని యతిస్థానమున ప్రయోగించినవాఁడు. మఱియు నీశబ్దము 'ఈ' కారాంతమే యనుటకు నిదర్శకముగా.

"నీమోము సౌదామినీ లతగేరు." (రం. రా. అరణ్యకాండ)

అని కలదు. సంస్కృతమున 'ఈ' కారాంత, 'అ' కారాంత శబ్దములు, తెలుఁగున హ్రస్వములైనను, సిపి హల్లులే కనుక వీనికి నచ్చులతో యతి యతుకదు. శబ్దగతమైన స్వరము, సంధివశమున నేర్పడిన స్వరమువలె భాసించి, శ్రుతిహితము కాదు కావున, తెలుఁగు కవులు, తెలుఁగు భాషామాధుర్యమును గమనించి యిట్టి యతు లుపయోగింపరైరి. కాబట్టియే, ఉపసర్గయతులు శకంధ్వాదియతులు మున్నగునవి, ప్రాచీన కవుల కావ్యములలో ముఖ్యముగ నన్నయ భారత భాగములో కన్పట్టవు. నన్నయ వ్యుత్పత్తుల నెఱిగినవాఁడయ్యు, దేశభాషాతత్త్వమును మనసునం దిడికొని యిట్టి సంస్కారము గావించెనని చెప్పనొప్పను. తరువాతి కవులు సంస్కృతభాషా వ్యామోహమున నిట్టివాని నుపయోగించిరి.

పుట 801.

సోఁకు. దే. అ. క్రి. తగులు. ఈ శబ్దము సార్థబిందుకము.

"క. పోంక వలినీరజస్వల
సోంకిన......గళితా
శంక
గ్రుంకి......" కు. సం. ౧.౧౧.

హల్లోహలము

మనుచరిత్రలో,

"క. ఉల్లలదలకాజలకణ, పల్లవితకదంబ ముకుళపరిమళలహరీ
హల్లోహల మదబంభర, పల్లధ్వను లెసఁగ విసరె మరుదంకురముల్." (౨ ౬.)

అను పద్యమున టీకలో 'పరిమళలహరీ - సౌరభ ప్రవాహమున ఈహత్ - అభిలాష గలఁగు చున్నట్టియు లోహల - అవ్యక్తధ్వనులుగల, మదబంభర - మదించిన గండుతుమ్మెదలయొక్క ధ్వనులు అని కలదు.

కాన పై విధముగ 'పరిమళలహరి + ఈహత్ + లోహల' అని పదచ్ఛేదము చేయుట సరికాదనియు, 'హల్లోహలము' అనునది యేకపదమే యనియు నీ క్రింది ప్రయోగములు తెలుపుచున్నవి:

౧. భాగవతము దశమస్కంధము - పూర్వభాగమునఁ బోతన.—

"క. ఉల్లసితకుచ భరంబుల, నల్లాడెడి నడుముతోడ నలరులదండన్
ఖిల్లియొకతె హరికిచ్చెను, హల్లోహలకలిత యగుచు నంగనకంటే." (౬౯౩ పద్యము.)

'హల్లోహల'పదము నుపయోగించినాఁడు - (ఇచట 'ఈహత్ + లోహల' అని పదచ్ఛేదము చేయ వీలులేదు కదా.)

౨. తెనాలి రామకృష్ణకవి పాండురంగ మాహాత్మ్యమున.—

"శా. సాహిత్యాపరకాళిదాస! హరిపూజా గౌరవవ్యాస! గం
గా హల్లోహల వాగ్విలాస! రిపువర్ణత్రాసకృత్త్రాస! కాం
తాహర్షావహదృగ్విలాస! శ్రుతిపద్యాయోజితాచిభ్యాస! హే
మాహార్యోపమ ధైర్యధుర్యపదవిన్యాసా! విధేయారసా."

అని చతుర్థాశ్వాసాంతమునఁ గృతిపతిని సంబోధించియున్నాఁడు.

3. ధరణిదేవుల రామమంత్రి దశావతార చరిత్రమున.—

"మ. ఛలనిద్రాననచుంబనావసర దృష్టిశ్రీకపోలస్ఫుర
త్పులకవ్రీడితముగ్ధ శోకకుచ సభ్రూభంగమధ్యాధర
స్థలదంతక్షతకేళికాపరమనోజాత ప్రగల్భాంగనా
కలనాదోదిత పాహిపాహిముఖవాక్కల్లోల హల్లోహలా"

అని నవమాశ్వాసాంతమునఁ జెప్పియున్నాఁడు.

౪. శ్లేషయమక చక్రవర్తి వేంకటాచార్యకవి అచలాత్మజాపరిణయమునఁ బ్రథమాశ్వాసమున.

"శా. మల్లీవల్లిమతల్లివల్లరులలో మల్లోప మల్లోపమో
ద్యల్లీ లోల్లుఠనంబునం జెనఁగుచున్ హల్లోహ లో లోలమై
యల్లింబిల్లిగనల్లనిల్లెడి యళుల్ హల్లీ సకోల్లాసకృ
ద్ఝిల్లీ ఖిల్లకగీతి కొల్లడ నుతుల్ చెల్లీనవప్పట్టునన్." (౪౧ పద్యము.)

అని యుపయోగించినాఁడు.

౫. ఓగిరాల రంగనాథకవి ద్విరేఫవర్ణ దర్పణమున.

"క. అక్షుద్ర భావనాశా, లిక్షేత్ర కృపార్ఘుఝర్ఝరీ కల్లోలా
నుత్షుణ హల్లోహల నిజ, వీక్షణ గుణసత్పథప్రవృత్తో ద్ధర్తా."

అని చతుర్థాశ్వాసాంతమున వాడియున్నాఁడు.

పై ప్రయోగములవలన హల్లోహలమనునది యేక పదమని నిశ్చయమైనది. ఈ పదము సమాసగతమైయుండుటచే నిది సంస్కృతపదమని గ్రహింపఁదగును. అయినను సుప్రసిద్ధసంస్కృత నిఘంటువులలో నీయఁబడలేదు.

తెలుఁగు కావ్యములలోఁ బ్రయుక్తములైన సంస్కృతపదములను బెక్కింటిని చూపిన 'సర్వశబ్దసంబోధిని'యం దీ పదము కానరాలేదు. తెలుఁగు నిఘంటువులలో బ్రౌనుదొరగారి నిఘంటువునమాత్ర మీపదము కానవచ్చుచున్నది. వారి యింగ్లీషు-తెలుఁగు నిఘంటువులో (౧౩౬౧ పుట.) నీ పదము హల్లోహలముగా గ్రహింపఁబడి దానికి తొట్రుపడ్డ, చీకాకుపడ్డ (Bewildered, stumbled.) అను నర్థములతో నుండి, మనుచరిత్రలోని పద్యమే యుదాహరణముగా నీయఁబడినది. అందే సభాపతారచరిత్రమునఁగల ప్రయోగము హల్లోహలుఁడుగా గ్రహింపబడి యిట్లర్థము వ్రాయ బడినది.

"వాక్కల్లోల-వాక్కులనే మహత్తైన అలలయందు హల్లోహల తొట్రుపడుతూ ఉండేవాఁడా అనఁగా మునుగుతూ ఉండేవాఁడని భావము."

బ్రౌనుదొరవా రీ పదమును మనుచరిత్రమున నేకపదముగా గ్రహించి తమ నిఘంటువునం దిచ్చిను, వారికాలముననే యనఁగా క్రీ. శ. ౧౮౫౨ లో ముద్రితమై, వారి యాజ్ఞానుసారముగ శ్రీ జూలూరి యప్పయ్యపండితులు వ్రాసిన టీకలో 'ఈహత్+లోహల' అని పదచ్ఛేదము చేయుటయు నర్థము వ్రాయుటయు పరస్పర విరుద్ధముగ నగపట్టుచున్నది. దీనికి గారణము జూలూరివారి టీకారచినమునకుఁ దర్వాత యిరువదేండ్లకు దొరవారి నిఘంటు ప్రకటనము జరుగుటయే యని యూహింపఁదగియున్నది.

పాండురంగ మాహాత్మ్యమున 'హల్లోహల-ప్రవాహము 'వంటి' అని కలదు.

'అచలాత్మజా పరిణయమున' టీకలో-హల్లోహల-మత్తతచేతన, 'కల్లోలము-మిక్కిలి చంచలించుచున్నది' అని కలదు.

ద్విరేఫవర్ణ దర్పణమున 'హల్లోహలై ర్నగోన్మగ్నై' అని కలదు.

పై విషయములఁ బరిశీలింప నిది హల్లోహలమను ప్రత్యేకపదమనియు దీనికి, మునిగి తేలుట. తొట్రుపడుట, చీకాకుపడుట ప్రవాహము, మత్తత-మగ్నోన్మగ్నము అను నర్థములతో గావ్యముల వ్యవహరింపఁబడిన దనియుఁ దెలియవచ్చుచున్నది.

యతిప్రాసములలో హల్లోహల పదస్వరూపము వ్యక్తమగుచునే యున్నది. ఉదాహృతపద్యములలో 'అల్లిబిల్లి' ఝుఝర్ఝు లీ పదములు గమనింపఁదగినవి.

హల్లోహలమును ఏక పదముగ చిన్నయసూరి తన నిఘంటువున గ్రహించియున్నాఁడు.

—నిడుదవోలు వేంకటరావు.

శ్రీ

శబ్దరత్నాకరము

అనుబంధము

తత్సమపదములు

అ.

అంకకారము. సం. వి. (అ. ఈ. ర. అ.) ప్రతిఘటించునది. గోవర్ధనారకము. "వ. త్రికల నిరంకకంక రూపుగ కోరంక కోరంక కారముల్." నైష. ౫.౧౦౩

అంకచండాలము. సం. వి. అ. పుం. రోగ. "ఉ. అంకచండాలము గాని యట్లున్నది." శేం. వం. ౪.౪౫౦.

అంకన. సం. వి. అ. స్త్రీ. (ము) అ. న. స్తోత్రము. "ద్వి. భక్తాంకముంకనల్ సేయ." పండి. ౨.౨౬౪, పా. "ద్వి. శిక్ష సంకనములు వ్రాసిన పుస్తకములు." పండి. ౧.౬౭, పా.

అంకపాళి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒడిపై భాగము. "అంకపాళిన బద్ధులాలాంధలములు." కుమ. వి. ౧౨, 2. కౌగిలి జరుగక ద్రుఘాంకపాళికోరిన దానిన్. విగ. వి. ౧.౯౦.

అంకపీఠము. సం. వి. అ. పుం. పీఠముగ లెదుంకు తొడపైభాగము. "గీ. ఏటికేమోము గాడుకు, అంకపీఠంబునందుంచి యాదరింప." గాలి ౪.౫.

అంకనాళికలు సం. వి. అ. స్త్రీ. బ. స్తోత్రము. "సీ. కేల వీణ్వరు నంకనాళికల్ పాడుచో గీతభేదంబులరీతు తెలిసి." వి. నం. ౩౩౯, ౯.౧౩౫.

అంకము. సం. వి. అ. న. యుద్ధము. "ద్వి. మహేశ్వరా శిక్షణకు మారుసంకంబు" లక్ష. ౪ ౧౩౪, పా. "అంకముచేరొచ్చియు." అను. ౧౦౦. "ద్వి. అంకంబు దర్పించునన్న లోపలయు." పండి. ౧,౫౦౯, పా.

అంకురము. సం. వి. అ. పుం. మొగ. "ఉ. చూతాంకురాళిక కుల్పుల." ఖి. నం. ౪ ౧౧౭.

అంకురార్పణము. సం. వి. అ. న. 1. మొలకలెత్తుటకై విత్తులు చల్లుట. శుభకార్యము లందంకురోత్పత్తికాలకు పాలికలందు నవధాన్యములు చల్లుట. 2. ప్రారంభము. "ఉ. రంభకున్ నవతి పోరు గణించుట కంకురార్పణంబిది." కౌ. పు. ౨.౩

అంకూరము. సం. వి. అ. పుం. అంకురము కాన అను నర్థమున "ఉ. దంష్ట్రాంకూర విధారితవక్షంబులు." వరాహ. ౧ ౫౭.

అంకూరించు. సం. అంకురించు. "సీ. మొలకలలెత్తెడు తొగల సంకూరించు క్రొత్త నిత్తావులూరోల్కుచున్నయిలుల .... చక్రవాక యుగము." కవి. ౪.౭౧.

అంగనాజనము. సం. వి. అ. పుం. స్త్రీ జనము. స్త్రీ సమూదాయము అంగనాజనముల. భార. ఆది ౩.౧౫౫. రమ్య హార్మ్యంబులపై నిలిచిచూచిచి కనంగొన నంగనాజనంబులు. భార. ఉద్యో. ౩.౧౭౪.

అంగన్యాసము. సం. వి. అ. పుం. విహితమగు మంత్ర భాగములను హృదయాది స్థానములయందు ఉంచునట్లు సూచించుటకై ఆయా స్థానములు స్పృశించుట. "ద్వి. కలశదంగన్యాసములు కరన్యాసములు భక్తి విన్యాస కలితచిత్తులకు." పండి. ౧.౧౭౯, పా.

అంగరంగభోగములు. సం. వి. అ. బ. అంగమునకును = దేవతల విగ్రహములకును, రంగమునకును = ఆలయములకును చేయు భోగములు. ఆధ్యాత్మరామాయణము. ౧, అ. (కందర్ప కరభావ.)

అంగరిత్స. సం. విగ. (అ. అ. అ) అంగరక్షపెట్టు. "కా. ఇవ్వేళము కంగరక్షలిడి." వసు. ౩.౪.

అంగవస్త్రము. సం. వి. అ. న. చిన్నబట్ట. గొల్లాయిగుడ్డ. దీనిని గావంచాయని వాడుదురు. కటిసెందకటిని కడియంగవస్త్రంబు. కుడికరంబున చేరి కడియంగవస్త్రంబు బిగుచు. ౧.౩౨ ౨.౨౦.

అంగహారము. సం. వి. అ. పుం. అంగ విక్షేపము. "ద్వి. అరుదగు వింశతి యంగహారములు ధర నిరువదిరెండు తానకంబులును." పండి. ౨.౩౭, పా.

అంగారసింధువు. సం. విగ. (అ. అ.) నిప్పుటేరు. "క. ... కనగనగ్రాగమునంగార సింధు కల్లోలముల్." పాండు. ౧. ౧౫౦.

అంగీకరించు. సం. స. క్రి. ఒప్పుకొను. సమ్మతించు. "క. ధర్మవర్తి నంగీకరించె." మార్క. ౧.౪౫.

అంగీకృతి. సం. వి. ఇ. స్త్రీ. అంగీకరించుట. "క. అట్టి కవు దన విరచితాంగీకృతిగా." ప్రభా. ౧.౧౨౩.

అంగుళి(ల)ము. సం. వి. అ. పుం. 1. వ్రేలు. "ద్వి. కర తలాంగుళము లగను తెప్పు రెత్తి నెరపున్నదని పాటిస్తించియూదు." లక్ష. ౩ ౯౭౩ "ద్వి. కాలుకులు రెండు నంగుళము లవదుకు." ౩.౯౭౮. "చ. మిక్కుటయి నంగుళమునగది యుంచి." భార. విరా. ౨.౩౫౭.

అంగుళి(ల)ము. సం. వి. పుం. న. అంగుళ ప్రమాణము: ఎనిమిది యవల ప్రమాణము. "క. చతురంబుగ నిర్ఘోష్టే త్రాడు

గట్టిన వదిలెంతంగుళులును గడచుచదివెను." భాగ. ౧౦. పూ. ౩౭౪.

అంగుళిస్ఫోటనము. సం. వి. అ. న. రెండువేళ్లతో చప్పుడు చేయుట; చిటిక. "వ. పాణితలంబులుకుంజేయు వాళ్ళల్యంబు నకు వర్తుతింపది యంగుళిస్ఫోటనంబులనేః అచ్చిట్టుబడెను." హర. ౧౩.

అంచల్. సం. శ(స్త్ర). ఒక్కవమన్న (దీనికి తెనుఁగున నహానపూర్వ పదముగానే ప్రయోగము). "శా...మకర దీర్ఘత్కృండలాం చన్మళా." అను. ౧.౭౬.

అంచితుఁడు. సం. విశే. (అ. అ. అ.) పూజింపఁబడినవాఁడు "ఉ. సంచిత పుణ్యుడంబురుహసంభవు సంకముఁదాల్చి పుట్టిరా గాంచితుడైనవాఁడు" భార. ఆది. ౩.౪౬.

అంజనము. సం. వి. అ. న. మాలిన్యము. అంజనమున మాట లాడు స్పష్టముగఁ దెలియుచున్నను వేఱువిధముగా మాటలాడు. ద్వి. అంజనంబున మాటలాడ నేమిటికి ముంకెతి కంకణంబుక కర్థమేల?" పారం. ౧ ౭౪౪. వం.

అండజశయ్య. సం. వి. అ స్త్రీ. "హంసతూలికాతల్పము సౌవర్ణ కీలితవట్టుజాండజశయ్యలను." భార సభా. ౨ ౧౧౩.

అంతఃకరణము. సం. వి. అ. న. లోపలి యింద్రియము: మనస్సు "౹. ఒరుల మనుష్యుల యంతఃకరణంబులఁ దలఁపు లొందఁగా నోపుదుమే" భార. ఆది. ౫.౭౬.

అంతర్నిఖాతము. సం. విశే. (అ. అ. అ.) మనస్సులో నాటఁబడినది. "సీ. అంతర్నిఖాతమైన విధాన." రాధా. ౨.౭౭.

అంతస్సన్నిధి. సం వి. ఇ. పుం. మనస్సునందు కలిగించుకొను దేవతాసాన్నిధ్యము. "వ. ఏమనిన్నవమునేయు తెలుంగుగా నంత స్సన్నిధిం గలిగించుకొని." భార. విరా. ౧.౩౨.

అంతకక్షయము. సం. వి. అ. న. యముగృహము. "అంతకక్షయ గతులైన." భార. సభా. ౧.౧౨౦. "వ. పాండుకుమారాదిధరుండు నంతకక్షయగతులైన." హరి. పూ. ౯.౨౧౦.

అంతరిక్షము. సం. వి. అ. న. ఆకాశము. "సీ. అంతరిక్షము మీఁది చంద్రముఁడు." శివ. ౨.౬౨.

అంత్యజాఁడు. సం. వి. అ. పుం. చండాలుఁడు. కడజాతి వాఁడు. "ద్వి. అంత్యజాఁడత్యంజాఁడనుచుఁ గుయ్యడిద రంత్య జానకుచోరపద యెట్టులవచ్చు." పండి. ౧.౧౨౪, పా.

అంతేవాసి. సం. విశే. (క. నీ. క.) శిష్యుఁడు. "శా. అంతే వాసుల వీర్యకూడుగాని మధ్యాహ్నభిషేకక్రియల్." భీమ. ౨.౧౨౬.

అంధంకరణము. సం. విశే. (అ. ఈ. టీ. అ.) గ్రుడ్డివానిగఁ జేయునది. "స్త్రీ. సౌవర్ణలేపనమదంధంకరణం." నైష. ౫.౧౫౫. "క. జగదంధకరణ ప్రసారమైతమ మొదవెన్" రామా. ౬.౧౦౭, పా. ద్వి. ౫.౫౭.

అంధంభావుకుఁడు. సం. విశే. (అ. అ. అ.) గ్రుడ్డిగఁ జేయువాఁడు. "శా. వినుకుద్ధార్వ్యరి పాలప్రసూదాంధంభావుకల్." విరం. ౧.౯౭.

అంబరరత్నము. సం. వి. అ. న సూర్యుఁడు. "ఉ. అంబర రత్నవంశకలశాంబుధి చంద్రుఁడు రామచంద్రుఁడు." మొ. రా. బాల. ౫౭.

అంభోభృత్పథము. సం. విశే. (అ. అ. అ.) మేఘమార్గము. ఆకాశము. "శా. అభ్రూర్ధ్వంబయ్యెఁదదీయబాణహతిసంభోభృ త్పథంబెల్ల." భార. ఆది. ౭.౧౯౮.

అంహసు. సం. వి. స. న. న. పాపము దోషము. "శా. అంహసు మర్దకుఁడా జనార్దనుఁడు." భార. భీష్మ. ౨.౧౫౬.

అకాలకౌముది. సం. వి. ఈ. స్త్రీ. ఉత్పాతవిశేషము "క. అకాలకౌముది యను నుత్పాతమొప్పఁజేసి రగణితబలులై." భార. ఆది. ౭.౯౯.

అక్షజ్ఞుఁడు. సం. వి. అ. పుం. "క. దక్షుఁడ వనవిందుమునిన్నుఁ ద్రిదశక్షజ్ఞులచేన్." భార సభా. ౨ ౧౯౪.

అక్షతము. సం. విశే (అ. అ. అ.) వి. అ. పుం. బియ్యము. "ద్వి. పుణ్యవతులు పుణ్యపుష్పాక్షతంబులు చల్లుచుండ." రం. రా. యుద్ధ ౬౭౫, పుట.

అక్షత. సం. విశే. (అ. అ. అ) బియ్యము. "ద్వి కత్తెలయును మునక్షతలును" బస ౫.౩౩౫, పం.

అక్షయపాపిష్ఠుఁడు. సం. విశే. (అ. అ. అ.) మిక్కిలి పాపి: బ్రహ్మఘ్నులు. అక్షయపాపిష్ఠులుగదా. నాసి. ౩.౬౧

అక్షసూత్రము. సం. వి అ. న జపమాల. "సీ. అ సూత్రముఁ ద్రిప్పసంగులితటి." కాశీ. ౪, అ.

అక్షికాక్షేయుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు. కన్ను ఆయుధముగాఁ గలవాఁడు. "గీ. చేయునీక్షణుకుకాక్షేయుచేత పాండు. ౧ ౧౫౬.

అక్షోభ్యుఁడు. సం. వి. అ. పుం. కలఁతలేనివాఁడు. "క. ఒక్కింతగదిళ్ళింత వృత్తినక్షోభ్యుఁడగున్." భార. శాం. ౫ ౩౩౭. అక్షోభ్యుండజరుండనాదినిధనుండు భార. అర. ౬.౨౭౦. పాండు. ౧ ౧౩౪.

అఖండదీపము. సం. విశే. (అ. అ. అ.) ఎల్లప్పుడు వెలిగెడు దీపము. "సీ. వైరిమదాంధకారమునకఖండ దీపముగఁజేసి." నిర్వ. ౧.౩౦.

అఖిలర్తు. సం. వి. ఉ. పుం. అన్ని ఋతువులు: సర్వకాలము. "క. వర్తిల్లు సంతతమును ఋతు ప్రతిపాద్యమగుచు లాలింపఁ బడున్." ధను. ౨.౨౨౯.

అగస్తి = అగస్త్యుఁడు. సం. వి. ఇ. పుం. దీనినగస్తివాఁడనఁగు దిరస్తు ముని౦ద్రుఁడు. భార. ఆది. ౬.౬౭.

అగస్తి. సం. వి. ఇ. పుం. అవిసెయను జనము.

అగస్త్యమంత్రము. సం. వి. అ. న. జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం అనునది. "గీ. కడుపునిమిరికొంచు నగస్త్య మంత్రము లుసాదిరి." చా ౨ ౬౩౦.

అగస్త్యుఁడు. సం. వి. అ. పుం. అగస్త్యముని. అగ । అసు + తి = అగ-అసు—త్రీచ్ శకంధ్వాది గ్రాఠి—అఘు శబ్దార్థ సర్వస్వము— (పరవస్తు రంగాచార్య).

అగ్రయాయి. సం. విశే. (క. ఈ. క.) నీ. ముందు నడచు వాఁడు. "మాలిని. అనన్యదకమధాటీవ్యక్తిర్వృప్తాగ్రయాయీ". హరి. పూ. ౭.౨౪౪.

అగ్రహారము. సం. వి. అ. పుం. బ్రాహ్మణులు నివసించు గ్రామము "గీ. చారుతరమగ్రహారంబు లిచ్చుచు. శిష్టాగ్ర హార భూయిష్ఠమై." భార. ఆది. ౧.౭.

అగ్రాహ్యము. సం. విశే. (అ. అ. అ.) గ్రహింపరానిది. "మ. కదునగ్రాహ్యములైన యొండు మతముల్ ఖండించి" ఉత్పల, ౨.౨౮౪.

అగ్నిభట్టారకుఁడు సం. వి. అ. పుం. అగ్నిదేవుఁడు. "అగ్నిభట్టారకుండు విభలోక యాత్రసేయంగ." భార. ఆది. ౧.౧౪౦.

అగ్నిసాక్షికము. సం. విశే. (అ. అ. అ.) అగ్నిసాక్షిగాఁ గలది. అగ్నిసాక్షిగఁ జేసినది (వివాహాది క్రియ.) "వ. అవిసంభ్రమిపుఁడిట్లు మెరంబరుపోనన యగ్నిసాక్షికంబుగఁ బరిణీతయైనది" భార. ఆది. ౪.౧౩౮.

అగ్రోదకము సం. విశే. (అ. అ. అ.) మొదటనిచ్చు జలము. "ఆ దేవపూజా గ్రోదక మాచరించుచుండుము" అ. ౩.౦౪.

అఘటమానము. సం. విశే. (అ. అ. అ.) 1 ఘటిల్లనిది, 2. అసంభవము, 3 అసాధ్యము. "క మానవులకు నెఱుఁగుట యఘటమానముగాదే" భార. అర. ౧ ౩౩౦. "వ మనోజ్ఞభావంబు సేయుట యఘటమానంబుగంబోలె నమటమానంబు." భార. అర. ౧.౨౬౬.

అచిరాంశువు సం. విశే. (ఉ.) మెఱుపు. "చ. చికదంతయుగ యచిరాంశుల." కు. సం. ౧.౭.

అచ్ఛుఁడు సం. వి. అ. పుం. కలంకము లేనివాఁడు. స్వచ్ఛమైనవాఁడు. "ప్రకృతిసచ్ఛుఁడైన సవార్గి" మను. ౩.౨౪.

అజిరము. సం. వి. అ. న. ఇంటిముంగిలి: ముంగిలి. "ర. ముల్లులాడె నాపాదాజిరము ధూళిగోటి మరలింపుగిరూప దయాంబ్వంబునన్." కు. సం. ౧౭.౨౦౦

అణుకము. సం. విశే. (అ. అ. అ.) అల్పము. చిన్నది "ద్వి. గంటలయాట లణుకంబులైన మేలైయుండునన ము." మంది ౧.౧౪౭ పా

అతీయుఁడు. సం. విశే. (అ. అ. అ.) అయింద లక్ష్యముగాని వాఁడు. "క. విభులలీయులు కరలు." భార ఉద్యో. ౨.౨౧౦

శాకునికుఁడు. సం. వి. అ. పుం. శకునములఁ జెప్పువాఁడు. "ఉ. శాకునిక ప్రసంగమది సాహసి కాదరణీయమౌను." రామా. ౭.౧౩౭ పా.

శార్ఙ్గము. సం. వి. అ. న. విష్ణువు; విల్లు. "శా. శార్ఙ్గం బేమరువంచు జాగ్రొవ్వన్." బహుళ.

శాసనము. సం. వి. అ. న. రాజు తాను దానముచేసిన భూమికై వ్రాయించి యిచ్చిన పట్టా. ఇది శిలా తామ్ర రూపముల నుండును. "గీ. వివిధజయ శాసనాక్షర విన్యసనము మిద్ద గుణుఁ డల్ల విభునికి మీఁద్వరుండు." శివలి ౧. "సీ. శాసనస్థ గ్రామ దయనమాగత వస్తు విస్తారమంతయు నర్పించె." ఉ. నా. ౫.౫౬.

శాస్త్రి. సం. వి. ఌ. పుం. శాస్త్రము తెలిసినవాఁడు. బ. శాస్త్రులు. "చ. జగమున రెండు తత్త్వములు శాస్త్రులు చెప్పుదు రందు రావలన్." పి. శకుం. ౧.౯౩.

శివైక్యము. సం. వి. (అ. ఆ. అ.) శివునితో నొకటి యగుట. "క. తన భక్తి పారవశ్యంబున మఱవక తాశివైక్యమును గలిసె యొందును "మమ మాతాబంధ్యా" యను భావలు పోవఁగునే." అన. ౧౭౩.

శిఖండము. సం. వి. అ. స్త్రీ. కొన, చివర. "చ. ...మహీరుహ శిఖండములందు శిఖండిమారుతా కరమద మంజుల స్వనము." భార. అర. ౪.౧౩౭.

శివకవి. సం. వి. (ఇ.) శివునిఁగూర్చి కవిత్వము చెప్పు కవి; వీర శైవకవి. "ద్వి. వివరింప శేషునివేయు నాలుకలు శివకవి మల్లయ్య చిహ్నబసవియు." పండి. ౧.౬౪ పా. బ. శివ కవులు. శివుని గూర్చి, తద్భక్త చరిత్రములను గూర్చియు కవిత్వము చెప్పువారు. వీరు తమ కవితను, శైవేతరులకు, అనఁగా భవులకు వినిపింపరు. తెలుఁగు కవులలో వీరశైవ మతము వ్యాపింపఁజేసిన మహాకవులు. వీరికి నాంధ్ర వాఙ్మయ ప్రపంచమున నొక ప్రత్యేక విశిష్టస్థానముగలదు. వీరు కవులలో నన్నయాది కవుల స్తుతింపరు "ద్వి. నవరసరసికభవుఁ జేరుగొన్న శివకవి ప్రవరుల చిత్తం బలర నిప్పాట ననరులఁ జెప్పెడిదను." బస. ౧.౫. పా. "ద్వి. శివ భక్తి కలియాజ్ఞ శిరమునఁదాల్చి శివ కవుల్ వార్షింపఁ జెప్పుదు కవిత." పండి. ౧.౧౩ పా. "క. శివ కవులకు నవకవులకు." వేమ. ౧. "క. శివ కవులకు నవకవులకు శివ తత్త్వపరాయణులకుఁ జేమోడ్పులు వేదవిధంగావింతుఁగాన దృఢమతిలేకుంత విజయరామయ లింగా" (శివ కవులు.) శివకవులు=శైవకవులు. "ఉ. జాను తెనుఁగునన్ నవరస స్ఫురితమ్ముగఁ జెప్పఁదగ్గవిం పూనఁగఁజేయు నక్కవన యోగ్యతఁ గల్గినయట్టి నక్కవి శ్రీవిధులైన శైవ కవి శైవకులందొరకుండు." (తెంకణాదిత్య కవన ప్రశంస)

శిశ్నము. సం. వి. అ. పుం. మగగుఱి. "శిశ్నోదర పరాయణుఁడు" (విషయ లోలుఁడు.) భార. శాంతి. ౫.౫౩౩. "తే. నలఁగి శిశ్నోదర పరాయణాత్ముఁనకు దారమెఱుఁగక తిరుగు నా ద్రాహ్మణుండు." పాండు. ౩.౧౯

శిష్టుఁడు. సం. వి. (అ ఆ అ) సదాచార సంపన్నుఁడు; సజ్జనుఁడు. "శా. ...దుష్ట నణపంగా శిష్టు రక్షింప." స. శ. ౧౩ కవి. శ. ౬ ౪౧.

శిశువులు. సం. వి. ఇ. పుం. బ. చిన్నపిల్ల; బిడ్డ. "క. పితామహా వాహన శిశుల హంసములఁ గంటి." వాసి. ౫.౧౩. (ప్రయోగము.)

శిలాక్షరము. సం. వి. అ. పుం. రాతిపైఁ జెక్కఁబడిన యక్షరము; శాశ్వతమైనది "క. చెలిమి శిలాక్షర మెప్పుడు నలుక జలాక్షరముకు జనుఁడు వారలకున్." కేయూర. ౩.౨౯. వి.శ్రీ. ౨.౫౫. "సీ. అ విశేష! శిలాక్షరంబు." వరాహ ౧౩౯ "ఉ. ఆడినమాట లెల్లను శిలాక్షరముల్." శివ ధర్మ. ౧౬౯.

శిలోచ్చయము. సం. వి. అ. పుం. కొండ, పర్వతము. "ఉ సంచారి తపాకు నిర్ఘర నివాల శిలోచ్చయ సంచయాభమై." భార. అది. ౬ ౭౯.

శీ.

శీకుఁడు. సం. వి. అ. పుం. హింసకులవాఁడు. "క. శీకులుఁ గాందిశీకులునై కాలానగులు గుమక." పాండు. ౩.౧౦౯.

శీతాంశుఁడు. సం. వి. ఉ. పుం. చలిచే వడకుచున్నవాఁడు. "క శీతాలున కుష్ణంబును శీతంబుష్ణాలునకును చిన్నదు." బాల. భా. ౭ ౩౦౩.

శీలుఁడు. సం. వి. (అ. ఆ. అ.) శీలముగలవాఁడు; మంచి స్వభావము గలవాఁడు. "మ. చెర్పను న్మాగయునై చరించు మహీశీలుంను." స శ. ౫౦

శు.

శుభగోష్ఠి. సం. వి. ఇ. స్త్రీ. "సీ. ఒకనాఁడు శుభగోష్ఠి నరేశ్వరుఁడు, మంత్రిహిత పురోహితులును నెలమిఁజేరి." మొ. రా. బాల. ౪౫.

శుల్కము. సం. వి. అ. పుం. వివాహకాలమున కన్యకొఱకిచ్చు కట్నము. "గీ. వచ్చి కృతి కన్యకానము ద్వారాముకు శుల్కముగ నాయురారోగ్య సుప్రసిద్ధు విత్తునని యల్లుఁడగుటకు నిశ్చయించె నింతకంటెను సౌభాగ్యమెందుఁ గలదు." నిరం. ౧.౧౯.

శూ.

శూకలాశ్వము. సం. వి. అ. పుం. శిక్షలేని గుఱ్ఱము. "మ. అరయం దత్తము శూకలాశ్వము విధంబై యుండు పరేశ్వరా." స. శ. ౧౩౫.

శూలపృథువణిఙ్న్యాయము. సం. వి. అ. న. ఎంత లేచలేని బొజ్జ గోటికయు కజ్జ దాచిన దబ్బర లేచిపోవుట. "క. చాలక సారత్నములగడు సరిలేలిసి ద్రుమ్మ్య వాశ్ఛ యుదకటఁడు చెలం గోలాంతి నిదనయాకమెంతే లేవది శూలపృథువణిఙ్న్యాయమునన్." అను. ౪.౨౯.

శృ.

శృంగారయోని సం. వి. న్. పుం. శృంగారమున కిష్టస్థానమైన వాఁడు, మన్మథుఁడు. "వ. ఇట్లు శృంగారయోని శృంగారరస ప్రవాహంబు మీఱఁదప్పి కప్పునట్లప్పళంబు పొత్తెంచునప్పుడు." కు. సం. ౪.౩౫.

శృంగారిలు. సం. న. క్రి. ఒప్పు. "శ. శాంతశ్వనిరూఢియు శృంగారిలు వనయము భక్తులకు." అను. ౧.౨౯.

శృంగిబేరము. సం. వి అ న. అల్లము; ఆర్ద్రకము. "గీ. రాజనలతోడ శృంగిబేరములతోడ చిఱుగడపు చెండలను తోడచేమ తోడ." భీమ. ౨.౫౬.

శే.

శేష. సం. వి. అ. పుం. స. మిగుల ప్రసిద్ధి "అ తన్నుగన్న యాదిఘాతకంబెను దానశేషఁగాంచె వభిలశృష్టిలోన." కు. సం. ౧.౭౪.

శేషాక్షతలు. సం. బగ. (అ. ఆ. అ.) అనుగ్రహించి యిచ్చిన యక్షతలు. "మ. చెలఁగన్నిర్జరదుందుభుల్ ...మరపుష్పవృష్టి గురియన్ శేషాక్షతాఘుంబుతో." కు. సం. ౧౧.౯.

శై.

శైవము. సం. వి. అ. పుం. శివుఁడే ప్రధాన దైవము అను మతము. "ద్వి. దైవంబు రుద్రుండు దానయ్యనేని శైవంబు మోక్షైకసాధనంబేని యతనికియనమునోకారాధ్యపదవి." పండి. ౧.౫౦౫. పా.

శో.

శోకించు. సం. అ. క్రి. దుఃఖించు. "మ. ...అచ్యుత ధర్మజ మహాత్మయుక్కమనకై శోకింపకిట్లుండుదున్." భార. ఆది. ౩.౧౧౯.

శోచిష్కేశుఁడు. సం. వి. అ. పుం. అగ్ని; జ్వలనుఁడు. "శా. నిష్కంప ప్రతిభానుభావుఁడు .."మహాద్రివ్" భ్రాంతిగానేప శోచిష్కేశుండు...భాస్క. యుద్ధ. ౨౦౪౧.

శ్ర.

శ్రమణి. సం. వి. ఇ. స్త్రీ. "రజికోడనుదాన్యతో శ్రమణితోడ." కాశి. ౬.౩౨౦.

శ్రవంపడు. సం. అ. క్రి. పరిశ్రమచేయు. "ద్వి. ద్రప్ప యంతయును శ్రవంపడి యిట్లు." బస. ౫ ౧౨౯ పా. "ద. మమురి యుల్లవారలు శ్రవంపడ." కావ్యా. ౩.౪౪. శ్రవములు=శ్రమములు; బొర్డ దిక్కులు. "ద్వి. వచ్చె నాదాన శ్రవములార." బస. ౬ ౧౪౬ పా.

శ్రవము = శ్రమము. సం. వి. అ. పుం. అలసట; పరిశ్రమ. "ఉపి. శ్రమముకై యేమువివిధాంబకముల నెక్కుడువెననేయంగ." భార. కర్ణ. ౨.౯౦. (ప్రాఁత ప్రతిపా.) ముద్రితము. "శ్రమమునకై యేము శరజాలంబకంబుల." దీనివలన భారతమున యతి ప్రాసస్థలములను గూడ నెట్లు పరిష్కర్తలు మార్చినదియు తెలియఁగలదు.

శ్రా.

శ్రాంతులు. సం. బగ. (అ. ఆ. అ.) శ్రాంతిఁబొందినవారు. "ద. నమిరుఁడంత శ్రాంతులకు మదంబుఁదెచ్చె." రాధామా. ౨.౩౫ పు.

శ్రీ.

శ్రీ. సం. వి. ఈ. స్త్రీ. 1. లక్ష్మి, ఇది సంజ్ఞావాచకముగుటచేఁ అచ్చ తెనుఁగునను ప్రయుక్తము. శ్రీవలఁ గౌఁగిటందనియ. తీర్చుచు. (శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుశచరిత్రము.) శ్రీవాణీగిరిజాశ్చిరాయ...భార. ఆది. ౧౧. శ్రీవాణీంద్ర... కు. సం. ౧.౧ 2. సంపద. "ఉ. శ్రీలకుఁ దానకంబగుచుఁ జెన్నలరారెడి వెండికొండపై." లీలా. ౧౧. 3. సాలెపురుగు. శ్రీకాళహస్తీశ్వరుఁడు=శ్రీకాళహస్తి క్షేత్రాధిపతి. శ్రీ-సాలె పురుగు. కాళ-పాము. హస్తి-ఏనుఁగు. ఈ మూఁడును శివ సాయుజ్యము పొఁదినస్థలము. చూ. శ్రీకాళహస్తి మాహాత్మ్యమున తొలిపద్యము. ఈ క్షేత్రనామము శ్రీకాళహస్తి యగుటచేత శ్రీ కాళహస్తీశ్వర శతకమున-శ్రీ యతి స్థానమందు నిలిచినది-తెనుఁగున శ్రీశబ్దమును విశేషముగాఁ బ్రయోగించిన కవి, ఎఱ్ఱన.

శ్రీకంఠుఁడు. సం. వి. అ. పుం. విషము కంఠమందు గలవాఁడు; శివుఁడు. "శ్రీకంఠుఁడను పుణ్యకుమ్మిదా మూఁడు లోకంబు లాయెనే తుమ్మిదా. తుమ్మెద పదము. శ్రీకంఠలోకైక లోకోద్భవ స్థానసంహారకారీ." భార. అర. ౧.౩౨౫.

శ్రీకారము. సం. వి. అ. న. శ్రీ. అను వక్షరము తెనుఁగు కావ్యములయందు ప్రారంభమున నియతముగా నుండునది. "క. శ్రీకారము శుభకరమగు శ్రీకారము సకలకార్యసిద్ధి నొసంగున్." శ్రీకారము కీర్తిదమగు శ్రీకారముఁ గృతులవాదిఁ జేకూర్పఁదగున్ (చాటువు)

శ్రీకారిము. సం. వి. అ. న. తెనుఁగు కవులు శ్రీల చెవులను శ్రీవర్ణాకారముతో పోల్చెదరు. "క పాదములా శ్రీత భాషా పాదములా సకలవస్తు సంపూర్ణాలంకారమ్ములు శ్రీవర్ణాకారమ్ములు చెవులు మకర కావ్యము పోలెన్." కు. సం. ౩.౬౭. "సీ. కల కంఠకంఠి వీనులకు శ్రీకారముల్ రక్షయంత్రములుగా వ్రాయ వచ్చు." అని. ౩.౬౯.

శ్రీఖండము. సం. వి. అ. పుం. న. చందనము. "శా. ...రేఖల్ ...శ్రీఖండముక్తాదియున్. రావాణీశ్యము." అము. ౪.౨౪౫.

శ్రీగంధము. సం.వి.అ.న. సుగంధము. చిత్తనాఁడు శ్రీగంధముఁ జెక్క. భార. అను. ౨.౩౭౯.

శ్రీగిరి. సం. వి. ఇ. పుం. శ్రీశైలము. "ద్వి. కరమొప్ప దక్షిణ శైలాన మనఁగఁబడు సర్వసర్వేశ సార్వభౌమాధ్యతఁ జేర్చు శ్రీగిరీంద్రంబు దానదియు." పండి. ౧.౯. పా.

శ్రీతులసి. సం. వి. ఇ. స్త్రీ. తులసిలో నొక భేదము. హంస. ౪.౧౨.

శ్రీనగము. సం. వి. అ. న. శ్రీపర్వతము; శ్రీశైలము. శ్రీనగోత్తుంగమణి శ్రీసంగత శ్రీమల్లికార్జున శివతాకంబై. కు. సం. ౧.౫౪. శ్రీనగ చక్రవర్తి కుటీశృంగము. శ్రీవా. ౧.

శ్రీపర్వతము. సం. వి. అ. పుం. శ్రీశైలము. "ద్వి. అట్టి శ్రీమల్లికార్జున భక్తి భద్రులను శ్రీపర్వత క్షేత్రవాసులు." పండి. ౧.౯. పా.

శ్రీపతి. సం. వి. ఇ. పుం. విష్ణువు "క. శ్రీపతివాక్పతి ముఖ్య మహోగ్రులు నేరరో వరతి వాత్మజన వ్యాపారమైన నీ నిజరూపం బిటిదని నే నిరూపింతు నవా?" శివత. ౧.

శ్రీపీఠము. సం. వి. అ. పుం. శ్రీవిద్యా చక్రపీఠము. "క. శ్రీపీఠంబున నిడుకొని శ్రీపాదుక లర్పలిచ్చి సేవించెదనే దాని పాలిఁజేసి పుణ్యం బాపాదింపంగ మల్లికార్జున దేశున్." బ. సం ౧.౧౮.

శ్రీముద్రాంకము. సం. విశే. వైష్ణవులు ధరించు శ్రీచక్ర చిహ్నము. "మ. మునుమున్ దాసమొనర్చి పుండ్రమును శ్రీముద్రాంకముల్ పూని." చంద్ర. భా. ౨ ౧౧౩

శ్రీవృక్షకము. సం. వి. అ. పుం. శ్రీవృక్షకమను సుడి గుఱ్ఱమునకుండును. "మ. చెలువంబై హలకంక కలక శ్రీవృక్షకంబెందు ...వాలలాటక్షతిమన్న బొల్లువలితిం జేరూర్చు నిష్ఠార్థముల్. హయలక్షణ విలాసము." ౩ క.

శ్రీరంగనీతులు. సం. వి. ఇ. స్త్రీ. బ. తామాచరింపక యితరులకు చెప్పెడి నీతులు. "శే గ్రంథములయందుఁ దాము శ్రీరంగ నీతులెన్నియో చెప్పెదుకుగాని యెంచిచూడ వారికాంతల దరిదని వారులేరు కన్నలనంగతి నెనెఱుంగనిదికాదు." శ్రవ. ౨ ౩౭.

శ్రీరామరక్ష. సం. విశే. (అ. ఆ. అ.) నిరపాయము, వజ్ర కవచమునకు పర్యాయము. "సీ. ఖలదురాలాప మార్గణ వజ్ర కవచంబు రణమహీస్థలిక శ్రీరామరక్ష." మను. ౮.౧౦౯. శ్రీరామోహాలాడ్డిపట్లు (సామెత) లక్ష్మీ వచ్చినవలదని మొగాలాడ్డిపట్లు మేలువచ్చిన తిరస్కరించుట. "క. శ్రీరామోహాలాడ్డిన వారి విధముగాదె నీవు వలదనుటెల్లన్." భార. ఉద్యో. ౩.౩౮౩.

శ్రీశైలము సం. వి. అ. పుం. శ్రీశైలము. ద్వాదశ జ్యోతిర్లింగములలో నొకటి, మహాప్రసిద్ధ శైవక్షేత్రము. "ద్వి. చెలువారునటి యా శ్రీశైల శిఖరకలిత త్రిలోక విఖ్యాతయశః ప్రపూర్తియా శ్రీపర్వయం భూలింగచక్రవర్తి యనమూర్తి వారి నుతజనార్తి శ్రీమల్లికార్జున లింగమూర్తి యొప్పారుచునున్నత మహిమ" పండి. ౧.౯. పా.

ష.

షండము. సం. వి. అ. పుం. న. తామరలోనగువాని సమూహము, సమూహము. "ఉ. కాండోకసేపువిల్చి దనుకోరిక రాకొమరుండు వద్మినీషండ సుగంధమారుత వశమ్మునఁ శీర..." వి. క్రి. ౩.౭౯. "సీ. కిరణంబు లోక కొన్ని తరుషండములయందు రుచ్యా." ౫.౮౬.

షట్తర్కములు. సం. వి. అ. న. బ. "ద్వి. నిష్ఠిత షట్తర్క విధులు, వ్యాఖ్యాకవిష్ట వార్తిక వాక్యతికారకులును." పండి. ౧.౯౫. "ద్వి. సకలతార్కికులను షట్తర్కవిధుల." పండి. ౧.౫౦౯. "సీ. షట్తర్కమర్మ చక్రవర్తి." నై. ౧.౧౬. తర్కశాస్త్రమున, ఆరు పదార్థములు. అవి ద్రవ్య, గుణ, కర్మ, సామాన్య, విశేష సమవాయములు. అనునవి.

షట్పదము. సం. వి. అ. పుం. తుమ్మెద. "ద్వి. విచ్చిషట్పదములఁ బెనఁగ్రోలిగ్రోలి యచ్చవానన పెలఁచుమ్మునో యనుచు." పండి. ౧.౨౬౬. "ఉ. షట్పదకింజలకములు పాయకపంక్తుల కింకులార్తుక." (నయన్య.) "పట్టు. దంటికోట్యక్షిన్ త్రిట

దలాంగ త్రికాలధిరాజతగ్ర జట్పద జటీతట నానారాట్పూజిత రామ మోక్ష రామాధ్యక్షా." (సమస్య)

షష్ఠ్యంతములు. సం. వి. అ. న. తెలుఁగు కావ్యకర్తారీలలో కృతి నాయకునకుఁ జెప్ప షష్ఠీవిభక్త్యంత పద్యములు. "గీ. రమ్య తరముగ భద్రాద్రిరామభూపు విమృ షష్ఠ్యంతములు చందమెట్టిదనిన." చంద్రహాస చరిత్ర. అవతారిక.

షడక్షరి. సం వి. ఇ. స్త్రీ. ఆఱు అక్షరములమంత్రము. ఓంకారముతో కూడిన పంచాక్షరి మంత్రము. "ప్రతిదినమును శివతత్త్వవిచారమె పరమార్థము మాకు. అతులిత వరము షడక్షరి మంత్రము. అదె జపము మాకు" (యాగంటివ తి పదములు.)

షడభిజ్ఞుఁడు. సం వి. అ. పుం బుద్ధుఁడు. "శే. వీక. యద్వయవాదిత్రయీ విదూర యనవ గీత చతుర్విధ ఖ్యాతిమార్గ, పంచబాణారి షడభిజ్ఞ పరమ పురుష, బుద్ధసంవత్సరంబరా వృద్ధియొసఁగు." నై. ౯ ౧౩౭.

షట్సామ్రాజ్యులు. సం. వి. అ పుం. ఆఱుగురు చక్రవర్తులు. "క. షట్సామ్రాజ్యాంబరయుత రాద్రకవర్గమ్ము తామరస్సరసీజా రే ముద్యా గారవరి త్రాద్రీవర రామమోక్ష రామాధ్యక్షా." (సమస్య.)

షణ్ముఖీముద్ర. సం. విశే. (అ. ఆ అ) ఒక విధమగు యోగ ముద్ర. "శే. కర్ణరోచన నా పాయుగంబుమూసి మఱఁది ప్రూమధ్యములకుఁ జూపులను మనము, నిలిపి వరనాదలింపఁ చిక్కకలఁగమట షణ్ముఖ ముద్రయందు సజనులు వత్స! వేంగ మాంబ వేంకటాచల మహాత్మ్యము." ౩, అ.

షష్టాష్టకము. సం. వి. అ న దెబ్బలాట. "ఉ . . ఇట్టి షష్టాష్టక మేలపుకొఁటకటా కటాలపితంబు వేటికన్, త్రపమాలి పొమ్మనుచుఁ బల్కినపల్కిన మానకంబునన్. వరాహ. ౫.౧౫.

స.

సంకేతించు. సం. స. క్రి. 1. పేరు; 2. ఏర్పాటు. "సంకేతించునట్లు చక్రంబు పాతాళంబునకు నరుగుఁ బ్రతిపత్మాపిక." ఉ. హరి. ౩ ౧౫౭.

సంచలియించు = సంచలించు. సం. స. క్రి. చలించు, కదలు. "ఉ. వచ్చినయట్లుఁ గాంచి మదిసంచలియింపకఁ గీర ధూమికన్." వాసి. ౮.౧౧౧.

సంశోధనము. సం. వి. అ. పుం కలఁతపెట్టుట. "గీ. కుదల యాటీదమల్ల సంశోధనమ్ము." పారి. ఉ. ౩.౩౧.

సందేహి. సం. వి. ఇ. పుం. సందేహము గలవాఁడు. "క. విట్టెడదు సందేహికి బట్టుని వైరాగ్యగుణము." అను. ౧౧౧.

సంధుక్షితము. సం. విశే. (అ. అ. అ.) బాగుగా రగుల్కొల్పఁబడినది. "క. అయ్యాగశాల రోచల ధాయ్యసంధుక్షితాగ్నితా పసహ్యాత పావ్నాయ్యసర పారధముమర అయ్యార్తే యనఁగ దిక్కులలను దాఁడంగన్." రఘు. ౩.౬౦.

సంప్రయోగము. సం. వి. అ. పుం. "గోష్ఠులయందు వాత్సీకస్యము అరేటి యన్నదికి గోష్ఠి సంప్రయోగంబునన్." ధియ. ౧.౨౬.

సంభావించు. సం. అ. క్రి. చక్కగా తలఁచు. "శా. సంభావింపఁ బయల్పడంగ దివిజాల్ సంగ్రామరంగంబున్." పార. వి. ౭.౧౭౫.

సంభారము. సం. వి. అ. పుం. చక్కగా ధరించినది. "శా. ... పావిత్ర వర్తంబునన్ సంభిన్నోదర శాతమంధవలిని వారిక సంపా సవా, సంభారంబులు పొడుములట్ల విలత నమ్రల్లోక కల్పానికి గంధి

రాంబుతరంగ సంభ్రమములన్ గల్యాణవాహాటాలను." హరి. ౭.౧౧౪.

సంభ్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి భ్రాంతి. "సంభ్రాంతిఁ దరియాపార్థి యపాస్తరణాంతరుఁ జేసెఁ జెచ్చెరన్." భార. అర. ౧.౧౬౬.

సంవసించు. సం. స. క్రి. వసించు. "సంద ప్రాద్యునుండి సవ రేయి గడచన సమ్ముఖమునఁ గొల్చి సంవసించు." పాండు. ౫.

సంవిత్ప్రదము. సం. విణ. (అ. ఆ. అ.) విజ్ఞానప్రదము. "క. గురులింగ జంగమస్థల శరణ పౌత్ర ప్రసాద సంవిత్ప్రదమున్" అను. ౨౬.

సంవ్యానము. సం. వి. అ. న. 1. ఉత్తరీయము; పయఁట. "భూతలీప్సిత శ్రీమనోహార సంవ్యానమొనాఁగ వీడగు ప్రవాహంబొప్పు గోదావరి" (గోదావరి శతకము.)

సంసత్. సం. వి త్. స్త్రీ. సభ. కొలువుకూటము "క సంసారి విశరమానవ సంసద్భవ పావక రజోహ్ధని" సైవ. ౯.౧౪౬.

సంసారము. సం. వి. అ. పుం. అలుబిడ్డలతోడి యునికి. "క. నలసారము సంసారము ఖలు దుఃఖావహము." భార. ఆది ౬.౨౪౯.

సంసారరజ్జు. సం. వి. ఉ. పుం. సంసారబంధము. "క. తును మును సంసారరజ్జు దురితవిదారా." భార. శాం. ౪.౨౫.

సంసారి. సం. వి. న్. పుం. సంసారము; భార్యాపుత్రులుగల గృహస్థు. బ. సంసారులు. "ద్వి. సంసారులను సదాచార ధూతులను హింసావరులను భాగ్యేతరాత్ములను." పండి. ౧.౩౧౩ పా. "శా. ... నీధ్యాన సంస్థాయీభావ చెందదేమిటి కయో సంసారి సర్వేశ్వరా." స. శ. ౯౩.

సంస్కారము. సం. వి. అ. పుం. పాకముచేసిన పదార్థమునకు నెరిగోచేయు సంస్కారము; శుద్ధిచేత. "హేమకుంభ బంధమెత్తి వర్ధింపగ నడగ గాంధవు గదిఁకొనుంచి శాంతిమంత్ర ఘోష సంస్కార పరిపూత వదనులైన యుభయ పంక్తులకును." హర. ౬.౧౧౯.

సంహారము. సం. వి. అ. పుం. సంహరించుట; నాశము చేయుట. "క. దుష్టోరగ సంహారమిష్ట దొడఁబడపలికెన్." భార. ఆది. ౨ ౧౩౬. "శా. అంహోమర్దనుఁడా జనార్దనుఁడు ..జగత్ సంహారోన్ముఖుఁడైన రుద్రుగతి..." జగత్సంహారము, జగత్ప్రళయము. భార. భీష్మ. ౨.౧౫౬.

సంస్కృతము. సం. వి. అ. న. సంస్కారము. "గీ. అల్ప సంస్కృత మానసులైన వారికైన మదివార్ధక్య మెడలించునట్టి శాస్త్రము." వాసి. ౧.౧౬౧.

సదస్యుఁడు. సం. వి. అ. పుం. బ. (స్యులు.) సర్పయాగ మున.) సభ్యుఁడు. "మ. సదస్యుల్ సంతసంబొంది కోరన గీర్తించిరి." భార. ఆది. ౨ ౨౩౫.

సదృక్షము. సం. విణ. (అ. ఆ. అ.) సరి సమానము. "శివ యోగి ... భిక్షము విప్రోత్తము కోటిభోజన సదృక్షంబన్న." స. శ. ౫౩.

సన్మార్గి. సం. విణ. ఇ. పుం. "మ. ప్రకృతి నమ్మంబైన సన్మార్గి యున్నటికిన్ గూటవి వంశవచ్చు విక్రుతిన్ ముమ్నుండుగా నేర్చునే." ముకు. ౩.౨౪, దశా. ౨.౧౫౫.

సన్యాసము. సం. వి. అ. పుం. సన్యాసము పుచ్చుకొనుట. "ఉ. .. సన్యాసమున్యాసమున్." పాండు. ౪.౯౯.

సపంక్తి. సం. వి. ఇ. స్త్రీ. సమానమైన పంక్తిలో కూర్చుండి భోజనము చేయుట. "క. గురుని సపంక్తి నిరుడు మల గురుని సమాసనంబునందుఁ గూర్చుండుటయున్." అను. ౪౯.

సప్తపత్త్రము. సం. వి. అ. పుం. ఏడాకులపొన్న. "మ. దళితాంభోరుహసప్తపత్త్ర మకుహాశోకానసామంబు." వి. సం. ౬.౧౧౨.

సబ్రహ్మచారి. సం. వి. న్. పుం. సహపాఠి. "గీ. సమదగణయాన సబ్రహ్మచారికూటు, వేదశాస్త్రపురాణాది విద్యలెల్ల." సైవ. ౨.౪౯.

సభాస్తారులు. సం. వి అ పుం. బ సభ్యులు; సభయందుండు వారు "శా. ... సభాస్తారులేరిఁటమెచ్చ" శాస్త్రి. ౩ ౧౪౧.

సమవేతము. సం. విణ (అ ఆ. అ.) కూడిన సంబంధము పొందినది. "క. శిష్యుఁడు మత్సమవేతుఁడు." భార. శాంతి. ౬.౩౯౫. "సమవేతాయు యుత్సవః" (గీత.)

సమశయ్య. సం. విణ. (అ. ఆ అ.) సమానముగా శయనించుట. "క. గురుని సమశయ్యనొందుట గురుపాతకమంద్రు." అను. ౪౯.

సమస్తము. సం. విణ. (అ. ఆ. అ.) సర్వము; అంతయు. నె మనమున కెట్టులట్టుల సమస్తవిధంబులు (వ్యంజనయతి) సర్వ. ౫.౧౨౪. విచ్చుమొ గ్గయిమతిపాతిపోదరు సమస్త దిశాగతు లైన యతివ్రగుల్. (స్వరయతి) అను. ౪ ౧౩౧.

సమాకర్షించు. సం. స. క్రి. మిక్కిలి యాకర్షించు. "శా. కందర్పుండమమంత్రదేవత సమాకర్షింపఁగానయ్యెడన్." ఆని. ౩.౧౪.

సమాధి. సం వి. ఇ. పుం మనోలయము. "ఉ. అజ్ఞతనప్పుడే జనిసమాధినిమగ్న." సర్వ. ౬ ౯. "గీ అని విచారించి పరమ సమాధినొంది." వా. రా. ౪.౨౪. "గీ. అధర్మసర్పించు వేళ సమాధియుండె." కాశీ. ౪.౭౨.

సమాప్తించు. సం. స. క్రి. "వ ఇట్లుసంతతంబు విధివిశేషంబు సమాప్తింపంగోరి చకోరలోచనం గడకంట వీక్షించుచు నివర్ధ్యక్షుం దిక్సహస్రాంబునకుం జని." సై. ౯ ౩౭.

సమానము. ఉభ సై. వి. సం. విణ (అ. ఆ. అ.) తుల్యము. అన్యులు నీసమానమే. భార. ఆది ౪.

సమిత్తు. సం. వి. త్. స్త్రీ. యుద్ధము, పోరు. "సమిద్దాండీవి." సైవ. ౧.౧౧౧.

సమిన్మహి. సం. విణ. యుద్ధభూమి. ఈ సమిన్మహి మసలెలయుండ దట మాధవ! పోశ్రలలెన్న. హరి. ఉ. ౧.౧౪౨.

సమీక్షణము. సం. వి. అ. న. చక్కఁగా చూచుట; వెదకుట. "ఉ. ఇందునిభాస్యలప్పుడు సమీక్షణచేసిరి రాజహంసమున్." సైవ. ౨.౪౫.

సమీక్ష్యకారి. సం. విణ. (న్. ఈ. న్.) ఏ పనియైనను చక్కఁగా యోచించిచేయువాఁడు. "వ్య. అసమీక్ష్యకారి." అసమీక్ష్యకారిత్వము పంచతంత్రములో చిఃతితంత్రము; లేక భాగము.

సమీరణిత. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా ప్రసారితమైనది. "త. సమ్మితమృదుసారభావణ సమీరణితం." భార. శాంతి. ౬.౨౭౦.

సమీరణము. సం. వి. అ. పుం. వాయువు. "త. దళో మిళిత సుగంధబంధుర సమీరణుఁడతన్ సహయాచుచుండఁగా." (వ్యంజన

యతి) భార. అర. ౪.౧౩౭. వీదురుగడిచెఁపుర సమీరము లుఱుకులు. (స్వరయతి) విరా. ౬ ౧౧౬.

సముచ్ఛ్రాయము. సం. వి. అ. పుం. మిక్కిలి పొడవు; దీర్ఘము. మూర్ధ్నసముచ్ఛ్రాయమున్. నైష. ౨ ౯౯.

సముదీర్ణము. సం వి. (అ. అ. అ) ఒప్పైనది. సముచితమైనది. "సీ. ఇది రత్నమయ సముదీర్ణమకుటము" పారి. ఉ. ౧ ౨౦

సముద్ధతము. సం. విశే. (అ అ. అ.) గురుశిక్షలేనివాడు, సీ. తన కృపాణము సముద్ధతవైరిశుద్ధాంత తాటంకముల కగ్గుఁ దలఁచుచుండ. నైష. ౧ ౯

సమున్ముఖము. సం. వి. అ. న. ఎదురుగా నిలుచుట ఆతఁడు సమున్ముఖమ్మునకు నంతటవచ్చి రంగా. ౩౪.

సమూహి=సమూహము. సం. వి. అ పుం. సుర సమూహి. కు. సం. ౨. ౨౨౫; వసు సమూహి. ౭. ౧౯౧; శారద నీరద సమూహి. ౧౦ ౩౭౫. భక్త సమూహి. బస. పుట ౫౨; ౧౧౪. ౧౨౯, ప్రమథగణ సమూహి చతుర్వేదసారము, మర్త్య సమూహి. స. శ. ౧౨. వ.

సమేతము. సం. విశే. (అ. అ. అ) (ఉభయయతి) కూడు కొన్నది. చ. స్మితముఖులైరి బ్రాహ్మణ సమేతులు" భార అర ౨.౩౭౫. "సీ. సమేతంబు వితమిత్రపీఠరమున." భార. శాం. ౬. ౨౯౪.

సమ్మతించు. సం. అ. క్రి. అంగీకరించు. "గీ. సమ్మతించియు నిల్పె నా చంద్రవదన." శివరా. ౨.

సమ్మర్దము. సం. వి. అ. పుం. 1. రాయిడి. 2. యుద్ధము. సమ్మర్దమున. పారి. ౨.౧౦౪.

సమ్మానము. సం. వి. అ. పుం. గౌరవము. మననీబందుల నీగి తేజమున సమ్మానింపు. విరా. ౭. ౭౭. సమ్మానముతోడ నన్ను సదనంబున నిల్పుమినుండు. మను. ౨.

సమ్ముఖమిచ్చు. సం. స. క్రి. (సమ్ముఖము + ఇచ్చు.) దగ్గఱకుఁ జేర్చు. ద్వి. పదమున వాకు సమ్ముఖమిచ్చి చూడు. పండి. ౧.౩౩౬.

సమ్యక్కు. సం. వి. చ్. న. సత్యవాక్కు, సమంజసము. "ద్వి. మూడు ముఖంబు సమ్యక్కుగా మొదల దాఁకిన." సవ. ౩.౧౫౨. పా.

సరటము. సం. వి. అ. పుం. తొండ. "క. సరటమంత తొరదొర దూరెన్." కేయూర. ౩.

సరస్సు. సం. వి. స్. న. కొలను. దీనికి తెలుఁగున సరము అనియు ప్రయోగములు. "సరముసవెలయు సరసీదండకు వెంకటేశ." వేం. నానా.

సరస్సు = సరము. సం. వి. స్. న. 1. కొలను. 2. జలము. "మునువసావారసంబున్ సరంబున్." విష్ణుపు. ౫.౪౪. "వికేవ మిసరంబుసరంబుల మిసరంబు." సమీర. ౪.౧౫౫.

సరిత్తు. (సం. వి. త్. న.) నది. "సీ. ...దుగ్ధ సరిత్తులును గంటి." భార. అను. ౨.౪౫౭.

సరోజయోని. సం. వి. న్. పుం. పద్మమునందు పుట్టినవాఁడు బ్రహ్మ. "ఆ. ... సురేశ్వరామాత్యనక్త్రీ విని సరోజయోని నగుచు." కు. సం. ౪.౨౭.

సర్వంకషము. సం. విశే. (అ. అ. అ.) సమస్తము గ్రహించినది "సర్వంకషప్రజ్ఞలు." పారి. ౨.౯౨.

సర్వతోముఖము. సం. వి. అ. న ఆకాశము. "కు. సర్వతోముఖ మహోపాత ప్రసారంబులన్." వసు. ౪.౧౧.

సర్వాంగీణము. సం. విశే. (అ. అ. అ.) అన్ని యవయవములు సంపూర్ణముగా గలది. "శా. సర్వాంగీణ రసామృత స్థితిని వాదా విది వాదనృతుల్." నైష. ౬.౨౧.

సహాధ్యాయుఁడు. సం. వి. అ పుం. సహపాఠి. "సహాధ్యాయుఁడు నైనవాఁడభిమతంబుగఁ దోడయి నిర్వహింపఁగన్." భార. ఆది. ౧.౧౫.

సహాయుఁడు. సం. వి. అ. పుం. తోడైనవాఁడు; స్నేహితుఁడు. "ఉ. నా కుమారి నాకుఁజెలి నాకు సహాయుఁడు" చంద్రభా. ౬వ. ౨౫.

సా.

సాక్షాత్కారము. సం వి. అ. పుం సాక్షాత్కరించు. "శా. సాక్షాత్కారము నొంది సత్వము మహీశానుండు." పార. ౪.౩౬.

సాక్షి. సం. విశే. (న్. ఈ న్) పదిని యొక కార్యమును కని గాని వినిగాని తెలిపినవాఁడు. ఈ పదము తక్కిన యర్థమును అందును ప్రయుక్తమగును. "కొలను సాక్షి." శివ. రా. ౨.

సాంత్వనము. సం వి. అ. న. ఓదార్పు, అనునయము. తెనుఁగున నోదార్పు కావ్యములకుఁజేరు సత్యభామా సాంత్వనము. "గీ. దానిపుడు సత్యభామ సాంత్వనముగోరె." ఇట్లే రాధికా సాంత్వనము

సాతత్యము. సం. వి. అ. న. సతతభావము. "శా. సాతత్యంబుగ నీవు విశ్వమున నా శబ్ద వ బోధంబుకోఁ జేతో. వృత్తులఁ గని పింతురు" మత్స్యపురాణము. ౧.౨౭.

సాత్కృతము. సం. విశే. (అ. అ. అ.) "భస్మ సాత్కృత మయి." భార. ఆది. ౬.౧౬౪.

సాధారణ్యము. సం. వి. అ. న. సాధారణత్వము. "శా. పేరుల్ చెప్పెడు వేళలన్ వరుఁడు నా పెండ్లాము నేనంచు సాధారణ్యంబుగఁ బల్కసల్లసగుమన్." (పాణిగృహీత—పెండ్లము.)

సామగ్రి. సం. వి. ఈ. స్త్రీ. ఉపకరణములు. "ద్వి. అంగళ్ల సకల సామగ్రివస్తువులు." రం. రా. అయో. ౧౪౫ పా. "శా. సామగ్రిం గ్రాచిన ... వాహ." బహు. ౩. అ.

సాలప్రాంశుఁడు. సం. వి. ఉ. పుం. మిక్కిలి పొడవైన వాఁడు. "శా. సాలప్రాంశు నిజోర్జితోత్కటవచు శక్తి కుండలో ద్యాపితున్." భార. ఆది. ౬.౩౧.

సాహసవంతుఁడు. సం. విశే. సాహసముగలవాఁడు. "సీ. ... ఇంత సాహసవంతు లేరిజగతి. (రం.) ఉషా. ౩.౬౨.

సి.

సింధువు. సం. వి. ఉ. స్త్రీ. సముద్రము. "ఉ. సింధులసుండి." (ప్రథమాంత్యతి లోపము.) చం. రా. ౭.౧౬౪.

సింధునేమి. సం. వి. ఇ. స్త్రీ. సముద్రము చక్రముగాఁగలది; భూమి నాయేలు సకలసింధు నేమికి యువరాజఁ జేయువాఁడ. సీ. శకుం. ౩.౯౨.

సింహబృహస్పతి. సం. వి. ఇ. పుం. గోదావరి పుష్కర సమయము. ద్వి అదట సింహబృహస్పతి వరుస, గోదావరినిఁ గూడు కొలఁది యాచితిని. పండి. ౨.౪౦౪. పా. గోదావరి పుష్కర సమయమున బృహస్పతి సింహరాశి యందుండును.

సీ.

సీమంతము. సం. వి. అ. పుం. సీమంతోన్నయనము. "గీ. మగధ భూపతిదేవి సీమంతమునకు." దశకు. ౭.౮.

సు.

సుఖగోష్ఠి. సం. వి. ఇ. స్త్రీ. "సీ. సుఖగోష్ఠినుండఁగ సఖుల జనులు." మొ. రా. అయో. ౩.

సుధాంశుకాంతము. సం. వి. అ. న. చంద్రకాంతము. "చ. విమలసుధాంశుకాంతమణి వేదికపై." పార. ౭.౧౨౦.

సుభగంభావుకము. సం. విశే. (అ. అ. అ.) మనోజ్ఞమైనది. "క. సుభగంభావుకరూపిత సకల పారగమునిలెన్." పారి. ౧.౨౫.

సుభటుఁడు. సం. వి. అ. పుం. రౌతు; శ్రేష్ఠుఁడైన బంటు. "క. ...సకుప్య దప్ప్రత్తగతి వీథిలో సుభటోత్తములంగళ్ల మెఱయు చుండుదు రెదమిన్." కు. సం. ౭.౧౨౦.

సుమహత్. సం. వి. త్. పు. మిక్కిలి గొప్పది. "ము. దళితాంభోరుహ సప్తపత్ర సుమహాత్కాంతాన సౌఘంబు." కు. సం. ౬.౧౧౨.

సురంగము. సం. వి. అ. న. మనోహరము, ఒప్పునది. "సురంగ మయ్యెఁబూవులు రంగవల్లి బహు సురంగ గాంగణములు." కు. సం. ౩.౭౬, ౫.౧౨౦.

సుషుమ్న. సం. వి. అ. స్త్రీ. ఒకనాడి; సుషుమ్నము—అది నెమ్మనుల్లో పాడుక. చెదలంచాలు దళ ప్రభంజనములన్ శిక్షన్ సుషుమ్నంబునన్ సుధియంబట్టి. స. శ. ౪౮.

సుహృదుఁడు. సం. వి. ద్. పుం. చెలికాఁడు. సృంజయ కేకయయదు పాంచాల రాదిగాఁగల సుహృదుల్. భార. అర. ౧.౨౪౯.

సై.

సైంధవము. సం. వి. అ. పుం. గుఱ్ఱము; సింధుదేశమునుండి తేఁబడినది. "గీ. బాంధవంబగు నిమ్మహాసైంధవంబు." మనుచ. ౪.౨౮.

సైకతలింగము. సం. వి. అ. పుం. ఇసుక లింగము. "నస్మనుల్ సైకత లింగపూజనము సల్పుతటిన్." పాండు. ౧.౧౦౮.

సో.

సోమపీథి. సం. వి. న్. పుం. సోమపానము చేసినవాఁడు. "క. వీరెల్ల సోమయాజి సోమపీథులు సేవింతురు." నైష. ౪.౩౦.

సోమవారము. సం. వి. అ. న. వారములలో నొకవారము. "గీ. అలజనయున యమునానదీ సహితుఁడైన మదనవైరికి సోమ నామంబు వెలయు నతని పేరను విశ్రుతంబైన యట్టి సోమవారము గామిత ప్రదంబు." సీమం. ౨.౫౩. టీ.

సోముఁడు. సం. వి. అ. పుం. శివుడు. ఉగ్రశంకర భక్తవత్సల —సోమ యా ముఖసీమలో. వరాహ. ౧౦.౧౦.

సోల్లుంఠము. సం. వి. అ. న. ఎత్తిపొడుపు మాటలు. "వ. నీదు వాక్యంబులు వినరాదు. కాదుకూడదని వాదున కంకోరక వచ్చిన తడవాయు నిర్భయముని సోల్లుంఠంబులాడిన." వరాహ. ౫.౧౨.

సౌ.

సౌజ్ఞాభ్యాసములు = సంజ్ఞాభ్యాసము. "క. విజ్ఞానులు మును చెప్పిన సౌజ్ఞాభ్యాసములు." వాసి. ౧౧౨.

సౌదామని. సం. వి. ఈ. స్త్రీ. మెఱుపు. సౌదామని పోలెసీదంగ దృష్టిమార్గము గడవన్. భార. ఆది. ౭.౧౮౪. సీతాదేవి సౌదామి నీలతఁగేరు. రం. రా. అరణ్య. కాండ.

స్తై.

స్తైనుఁడు. సం. వి. అ. పుం. దొంగ, దొరుఁడు. "శా. ... ఇంద్రభూవర్మ స్తైనశరీర." పారి. ౩.౫౯. వర్మ=వర్మములకు స్తైన దొంగయైనవాఁడు.

స్ఖ.

స్ఖలియించు=స్ఖలించు. సం. అ. క్రి. తొట్రుపడు; జాఱు. "వ. అంధకారమగ్నుఁడై స్ఖలియించి కూలి ప్రతోదంబిడలి." భార. అర. ౪.౬౮. "ద్వి. స్ఖలియించు కోపాగ్ని కణములఁ జేసి నలఁగదే సచ్చిదానంద సిద్ధంబు." బస. ౩.౮. పా.

స్థ.

స్థలకరణము=స్థలకరిణీకము. నాలుగైదు పల్లెలు గ్రామకరిణీకము అటువంటి గ్రామకరిణీకములుగల ౨౦,౩౦ గ్రామాల అధికారి స్థలకరణము. స్థానిక సంపుటము. ౩౭. పుట. ౨౯౭,౨౯౮. "సీ. స్థలకరణంబైన సత్యసంధస్నుండు కందర్ల రామనగారి తనయు." అధ్యాత్మ రామాయణము కరథకవి.

స్మ.

స్మరమందిరము. సం. వి. అ. న. ఆడుగుఱి స్త్రీ. రహస్య స్థానము. "క. స్మరమందిరంబు శోభాకరముగ మెఱుఁగారు వలిఁడి కంబములనఁగా. కు. సం. స్మరమందిరములు కరపుష్కరములచే మూసికొనుచు." బాల. భా. ౫.౧౩౨.

స్ఫ్య.

స్ఫ్యంబు. సం. వి. అ. న. ఖడ్గాకారమైనకాష్ఠము. (యజ్ఞము నందలి కాష్ఠము.) "సీ. ... స్ఫ్యంబులు నల్లి." వరాహ. ౫.౧౧౫.

స్వ.

స్వయంపాకము. సం. వి. అ. న. తనచే వండుకొనబడిన ఆహారము. "గీ. ధాన్యముష్టి గులామెత్తి దాన నిత్య సేకతంబున దా స్వయంపాక మాదరించి సాపాటు చేయుదురంచు నతని మొఱఁగి తన యింటికేఁగి సుష్టుగు భుజించు." ౨.౧౨౨. నైష. కుక్కు. క. ౧౮.

స్వర్పతి. సం. వి. ఇ. పుం. స్వర్గాధిపతి; ఇంద్రుఁడు. "ఉ. స్వర్పతి చిత్తవృత్తి కలుషత్వము నొందుచె." నైష. ౩.౧౪౩.

స్వా.

స్వాంత(ము). సం. వి. అ. న. మనస్సు. అమలస్వాంత తపంతల యనస్సు పారిజాతంబున్. ది. కళా. ౨.౯౮. స్వాంతశబ్దమున కన్యలో యతి. "దుస్స్వాంతుఁడు; దుర్జనుఁడు." దశకు. ౭.౧౯. హల్లుయతి.

స్రు.

స్రుక్కు. సం. వి. చ. స్త్రీ. మిల్లిగరిటెవంటి యజ్ఞోపకరణ విశేషము. "సీ. ... స్రుక్కుల నఖిల." వరాహ. ౫.౧౧౫.

హం.

హంస. సం. వి. అ. పుం. అంచ. "క. హంస క్షీరమిహాంభసి యను గతి." అను. ౩౧.

హంసతిలకము. సం. వి. అ. పుం. రాగిడిబిళ్ల. "సీ. శృంగార రాజ్యలక్ష్మీ ముడి గలిపిన శ్రీయ హంసతిలకంబుఁ గబరిఁ బూన్చి" కు. సం. ౯.౧౩.

హంసపథము. సం. వి. అ. పుం. హంసలు నివసించు చోటు. కొలను. "గీ. వారుణాముఁడు మును హంసపథము చేసె." భాం. అర ౩ ౨౨౬.

హంసుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు. "ఉ. హంసుఁడు ప్రాగ్వరప్రశిఖాగ్రవతంసతనొంది యుబ్బుచున్." హరి భూ. ౯ ౨౧౨. హం ఇందు 'వంశము' అను పదము ప్రాకరా నున్నది. ఇట్లే శ్రీనాథుఁడు హరవిలాసమున. "సంహార... వంశంబు." అని ప్రాసగా వాడియున్నాఁడు.

హంసోదకము. సం. వి. అ. పుం పగలు సూర్యకాంతి చేతప్తమై. రాత్రి చంద్రకాంతిచే చల్లనైన ఉదకములు "వ. ... అభి మత పరిమళ మిళిత హంసోదకంబుల...ఒనరి ధన్యాకంబులుగా నడిగి." కు. సం. ౭ ౭౬. "వ హంసోదకంబులఁ దర్పోదకంబులఁ దెచ్చి." ౯.౫. "సీ. ...లంగాను భృంగారుకంబున హంసోద కంబునించి." వరాహ. ౮.౧౫౬.

హా.

హాతాహతి. సం. వి. ఇ. స్త్రీ. దెబ్బలు తినుట. "హాతాహతి మూర్ఛలఁ బాతి." కు. సం. ౧౨.౧౨౯.

హారకోపులు. సం. విం. (ఇ). ఎ. ఊర్పరనికో సమానమైన కోపముగలవారు. "క. హారకోపులు శబ్దభేదులై మథటులనిన్." కు. సం. ౧౨.౨౧౩.

హారిదశ్వుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు. "క. హారి దశ్వుఁడు విక్రమించె సప్తాద్రిందరిన్." భార. ఆది. ౬.౧౭౮.

హారిన్మణి. సం. వి. ఇ. పుం. పచ్చ; మరకతము. "ఉ. శ్రీమహిళా పయోధర హారిన్మణిహారము హాస్తిపూదర పాపము." హార. ౧.౧.

హారివాణము. సం. వి. అ. పుం. తట్ట. "చ. కుంకలు, స్థాలి పంచపాత్రలు, హారివాణముల్ గరిటెదబ్బర అర్ఘ్యముల్." వ. చా. ప్ర. ప్రశ్న ౩౦౭.

హారివాసరము. సం. వి. అ. పుం. ఏకాదశి. "క. అరవయికం బునఁజేయని హారివాసరమునకునై నిరాహారఁ దునుకున్." రుక్మా. ౫.౧౮౩.

హారిహయుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు. "హారి హయుఁడేనియయ్యెనో కదా! మదనానల తాపవేదనన్." నైష. ౮.౬౫. (తిమ్మకవి పాఠము. సంశయ ప్రకయతి ఉదాహరణము.) "హారిహయుఁ డేనియయ్యె నొకో" అని ముద్రితపాఠము.

హాల్లీసకము. సం. వి. అ. న. నృత్యవిశేషము. స్త్రీలు పెక్కండ్రు చేరి మండలాకారముగా తిరుగుచు చేయునృత్యము. సీ. గగన కల్లోలిని కల్లోలమాలికా హాల్లీసకములతో నవఘటించి. నైష. ౧౩౭.

హాల్లోహలము. సం. వి. అ న. అధికము; ఉప్పొంగు; తొట్రుపాటు; కలవరము; చీకాకు. "క. హాల్లోహల కలికయుగుచు సంగన కంటె." భాగ. ౧౦. పూ. ౭౯౩. "పరిమళలహరీహాల్లోహలం." ముకుం. ౨ ౬.

హావిష్యక్కు. సం. వి. క. పుం. అగ్ని. "శా. వాక్కాంతాద్రి మతాంమేపులను దర్పారుఁడ వెంచెన్ హావిర్భుక్కాంజాప్త మధా కరుల్ పమఃకుంబూఁన్" రామా. ౫.౮౯. హ.

హాస్తిమశకాంతరము. సం. వి. అ. న. ఏనుగునకు దోమకుగల వాసి "వ అతనికిగనుబుఁ గనకాచల మిష్టకరాగసంబునీ కనిక నమ్మపాపుపతిముఁటిపఁ గఁదెను భ్రాతృలును నీ కతఁడు పురాప హరి విరహతుర పాంథజనావహరి విపతిఁక నీకు పరిమళకాంతర మెమ్మియు నెన్నిచూచినన్." కు. సం ౮.౭౨ హరి ఉ. ౫.౭౫.

హా.

హాలిహాలము=హాలాహలము. "ఉ హాలహాల దస్యంబుఁ గలశాంబుధిఁ బుట్టెనిల పాండుర జ్వాలలతోడ." నైష. ౨.౧౨౧.

హాహా. సం. అవ్య. 1. ఆశ్చర్యసూచక దెలు పుపది; 2. దుఃఖమును దెలుపునది; "హాహా పుటెములాఁగ దూఱులు హాహా పుట్టు మినారికిన్." భార. శల్య. ౨.౨౮౯.

హిం.

హింసితుఁడు. సం వి. అ. పుం హింసింపఁబడినవాఁడు "శ. ఏనువేదశాస్త్రంబుల నెఱిఁగి ద్రుపదు లిల్లు కలిపి యార్జిఘ్యచే హింసితుండనైతి" భాం. అం. ౩ ౨౮౭.

హీ.

హీనము. సం. విం. (అ. ఆ. అ) తక్కువైనది, అల్పమైనది. "ఉ. హీనములేకనీ జాగు మిద్దుకు నృరివోకని." (కళింగ చాటువు)

హుం.

హుంకృతి. సం. వి. ఇ. స్త్రీ. హుంకారము. "ఉ. ఇద్దఅహుం కృతిప్పనులు." భార. అని ౬.౨౯౭.

హూ.

హూణభాష. సం. వి. ఇ. స్త్రీ. ఇంగ్లీషు భాష "హూణ భాషకు విన్నంబు నొసఁగి యాంధ్రభాష కొక్కంత ప్రాబల్య పటిమఁగూర్చి." జాత. ౩౧.

హే.

హేల. సం. వి. అ. స్త్రీ. విలాసము. హేలాగతి—విలాసము. సంతో షముగానుండు రీతి. "శా. హేమంతంబును రాజ సేవయునన్ హేలాగతిం జైత్రుఁడున్ పామంతుండెదురన్." వి. కవిం. ౨.౧౨౮.

హేలాగతి. సం. వి. ఇ. స్త్రీ. "మ. లిపిలీలాంతవియోగ్యసంజ నిత గర్భీభూతతావజ్వరోల పదార్థిం గృశీయించుచున్న యుదఁగల్య ప్రాజ్ఞవైద్యుండు నెర్పునఁగన్ దగ్గుబలోప తాపమునుబన్ హేలా గతిందెచ్చులల్ రస సిందూరపుటుండయూ యనఁగ మార్తాం డుండు దోచన్దిటన్." లసి. ౨. అ.

హేవాకము. సం. వి. అ. పుం. ప్రౌఢిమ; తెలివి. "శా. పీర జ్యాతులై, సమస్తగతులై హేవాకులై." వి. పు. ౩.౩౩౭.



శబ్దరత్నాకరము

అనుబంధము

సంస్కృతాంధ్ర మిశ్రమపదములు; తత్సమపద రూపాంతరములు.

అ.

అంకెంబువాఁడు. రాజముద్రావారి "ద్వి. శంకర దీపించు శంకరదాసి అంకెంబువాఁడు నేనాథనాథు డు లింకదాముంచెయ్య లీల మీసగరి మంకెఁడు మంకెను బంకయ్యగారు." బస. ౨.౪౦ పా.

అంకెకాఁడు. వి. క. అంకము+కాఁడు. "గరికి కొక్క యంకకాఁడును వోరి" పండి. ౧.౧౭౬. పు.

అంగదట్టము. వి. వి శరీరముకప్పు ముదుకుంట, పావడ (క. అంగదట్టి) నాగర. మను. ౨ ౨౭. 'మోహపాంతరీయము.' ఆం. భా. ౨ ౧౫౯.

అంగమచ్చము. వి. వి. అంగ+మచ్చము అనవాలు; గుఱుతు "మార్గంబున దైత్యుని యంగమచ్చములు కన్గొని." రామ ౫ ౨౬౬.

అంగరేకు. వి. వి. చొక్కాయి; అంగరఖా; అది ధరించువారు. "సీ. పాలకవర్గంబు అంగరేకులవారు." పాండు. ౨.౧౪౫.

అండజంబుపాన్పు. హంసతూలికా తల్పము. "సీ. చిగురులం దీర్చిన సెజ్జ యందులకేఁగ నీ యండజంబు పాన్పేలవచ్చె." దశకు ౯.౭.

అంచయాన. వి. వ. హంసవంటి నడకగలది. "మత్త. అంచ యానవరించువేళ." రుక్మాం. ౪.౧౪. అంచయాన. క్షేత్ర. ౧౧౯. వ.

అంతరదామర. వి. వి. జలవల్లి, ఒకవిధమగు నాఁచు. "చ. అలరుఁ బురంబునందొగల వంతరదామరఁ గ్రాంచి గత్రుత్ర విప్పలప్పులు." అము. ౧ ౭౧; ఆం. భా. ౧ ౧౬౫.

అంతరపల్లటి(టీ). వి. వి. నడుమ పల్లటులుగొట్టు పొత్తరము; అంతరపల్లటిపరుగు. ప్రబం. ౧౮౧; ఆం. భా. ౨.౮౯. పాం. వి. ౧౪౯. ౭౯.

అంతరాక్కర. వి. వి. తెనుఁగున జాతిపద్య విశేషము. ఇది యైదు విధములు; 1. అంతరాక్కర; 2 అల్పాక్కర; 3. మధ్యాక్కర; 4. మధురాక్కర; 5. మహాక్కర. చూ. కవిజనాశ్రయము.

అర్ధాయుధము. వి. వి. ఆయుధ భేదము. "ద్వి. హరమహా శ్త్రంబను నర్ధాయుధమున పరవాదులను మృగోత్కరము గీటణఁచి." బస. ౫.౧౪౭ పా.

అడిమోహము. వి. వి. అతిమోహము; అధికప్రేమ. "ద్వి. అడిమోహమున ముద్దులాడుట గాదె." పండి. ౧ ౪౫౯. పు.

అక్షింతలు=అక్షతలు. "మ. సుందరి యక్షింతల బొట్టుపుం బనుపు మోదఁబారఁ దాల్పెఁదగన్." రుక్మా. ౪ ౮౯.

అనేక బారువ్రలు. వి. వి. అనేక బారువ్రల యెత్తు. ఇరువది మణుగులొక బారువ. "ఉ. కంకుమదంబుఁగస్తురియుఁ జాదుఁ బటీరము కప్పురంబునన్ మఁకమ పుష్పనంబునఁగు గొంకెఁగ నీరు ననేక బారువ్రల్ గొఁకక కోడెఁబుట్టుపులు మరిమి చెల్లెలికిచ్చి రిద్దఱున్." నైష. ౭.౧౧ "అనేక భారముల్" అని ముద్రితము.

అద్భుతపడు. అం. క. క్రి. ఆశ్చర్యముఁజెందు. "వ. హరిణ వ్రాలులుఁజేయు వాత్సల్యంబునకు నద్భుతంపడి." హర. ౧.౩.

అధమపాటులు. వి. వి. హీనమైన ప్రాప్తులు. "ద్వి. మాయలుపన్నక మాదిగ కొయ్యఁ జాపును దాపు మెచ్చేల నున్నాఁడు దాపును దాపు మెచ్చేల దాటితి యని నంద డించున యధమ పాటులనుగని సూరిపానమ్మగారు కోపించి." పం. ౧ ౧౩౧. పా.

అన్నువబ్రహ్మచారి వి. వి. అ. మనోహరుఁడైన బ్రహ్మచారి. "ఉ అన్నువ బ్రహ్మచారి సుఖమంబురుహంబు నమింపుఁ జాడఁ గన్." భాగ అం. ౩.౧౦౭.

అపదూఱు. వి. వి. నింద. 'అపదూఱు చేసిన' క్షేత్రయ.

అపనమ్మిక. వి. వి. 1. విశ్వాసములేకుండుట. "ద్వి. వీర శైవులనిఁజూచి వినుమునిపలికి, వీరిటి నపనమ్మికల నాడుఁద." ద్వి. హరిశ్చ. ఉ. ౧౫౨౪; 2. అనుమానము. 'క. పొమ్మికచో నుండగ నపనమ్మిక యొక్క చోటనుండు నరులకు నెప్పుడున్." హరిశ్చ. ౫.౧౩౬.

అపనెపము. వి. వి. అపనింద. "ద్వి. అటుపోయినంతలో నపనెపమాను." ద్వి. శ. పా. ౧, ఆ. ౧౯. పా.

అపపాడి. వి. వి. అన్యాయము. "అ. అపనిపరులు పరుల్కరల పాడి కొక్కటఁ దన్నఁ బొడిపోనిసఁ దరలెడిరి." మార్క. ౮.౧౧౩.

అపసడి. వి. వి. అపనింద "పలుపుల పసడి రాకుండ మెలఁగు నాకు." మంచు. ౩.౩౪.

అభిమానకర్త్రి. మి. వి. "ద్వి. అభిమానకర్త్రి జానకుల నీకును నభిమాన మెడలంగనరిద నలుకఁ కుకు." బస. ర.౧౨౪. పా.

అమరలేమ. దేవతాస్త్రీ. "శే. అమృతమథ నాశనరముల నమర లేమ పాలకడలిలో నిల్చి ధంగిపోలె." కు. సం. ౮.౧౨౭.

అరదము. వై. వి. సంస్కృత సమాసగతముగ నీ క్రింది ప్రయోగములు గలవు. 1. ఆశ్వాశ్వశర...శరకారశ భారదానేక. కు. సం ౧౧; 2. అరదాశ్వభటతతి...కు. సం. ౧౧; 3. అరదకరమతముం కు. సం. ౧౧.

అరహాము=అర్హము. "క. మరలొడి ముద్రాలెను భరసెల్లడు జెల్లిసెక్క తారాకాంతలలో పరివచ్చి సరస్వమ్మకర్హరహాము గాన అయుం దద్దాఁడాడిన మాటల్." సర. క. ౧.౧౯.

అరుహాఁడు=అర్హుఁడు. "క్ర....దక్షుం డాహాదారుస్ సధావ్యవదలకరుహుం డద్బ్రహ్మాలంబున్." కు. సం. ౨.౮౦.

అలజాతి. మి. వి. భ్రష్టుఁడు. "ద్వి. కల్లరివరి కుండు ఖలుఁడు దుర్జనుఁడు వల్లడుఁ డెలజాతి భక్తిహీనుండు." బస. ౧.౨౪. పా.

అలరుసాయకవైరి. మి. వి. పుష్పబాణునకువైరి. శివుఁడు. శివ. ౨.౨౯.

అవదాయము. మి. వి. జూదమున తప్పుగా పాచికలు వేయుట. "సీ. పలుకదురోసించి పడని పాచికలతో నవదాయమైనను వాడుగాని." ఆ. హరి. 3.౧౨౪.

అవపాడి = అపపాడి. "క. అధికారిదయము తత్త దిష్ఠముల నవపాడిచేసి వివిధధనంబుల్ పృథగరి నొక్కొక వెలుగున నదిపరిశిం చెప్పనంతరంతముఁ దెలుచెన్." దశకు. ౧౧.౧౧౬.

అవమానపాటు. మ. వి. అవమానము + పాటు; అవమానము పొందుట. "సీ. భగలచే నవమానపాటును గయ్యంబుఁ గలుగు నీ శబనప్రకారమరయ." భార. అర. ౬.౧౯౪; భార. ఉద్యో. ౪.౧౨౭.

అల్పాక్కర. మి. వి. అక్కరలలో భేదము. కవి. జ. జాత్య. ౨౯.

ఆ.

ఆలరిబ్రహ్మ. మి. వి. దుష్టుఁడగు బ్రహ్మ; ఇది మంద దైవము నంటిది. "ఉ. వాలిక లొల్లియేపురమ భామినిగా సృజియించి యున్న యయ్యాలరి బ్రహ్మచెయ్యి వరమూర్ఖముగా నదియేల యిందుదుగన్." భార. ఆది. 2.౨౧3. "ఆలరి బ్రహ్మయిండు మహిమాచల కన్యక యాశ్రమంబునన్." శివరా. 3.౧౦౪.

ఆలు. స్త్రీయందు తత్పురుషపదములకుగాని తెలుఁగు పదములకుగాని ఉత్తరపదముగా నుండును. ఇందు తత్పురుషపదములకు ఆలు చేర్చి నవి అకారాదిగా కొన్ని యీయఁబడినవి.

అపహారణురాలు. వి. దొంగతనముచేయు తృష్ణాతముగల స్త్రీ. "సీ. పరధన ద్రవ్యాపహారణురాలు." కోలంక మదనగోపాల శతకము. 32.

అభిజ్ఞురాలు. వి. తెలివిగల స్త్రీ. రాధామా. పుట. ౨౬.

కపటాత్మురాలు. నవ. ౨.౫౦. పా.

కుటిలాత్మురాలు. వ. ౬౬. పా.

గాయకురాలు. కేత్రయ. ౨౧౦.౨౧3.

చండాలురాలు. పండి. ౧.౨౮౨. పా.

తాత్పర్యురాలు. బస. ౬.౬33. పం.

దాసురాలు. వైజ. ౨.౧౧౦.

దురాత్మకురాలు. భాస్క. అయో. 3.౬2.

దురాత్మురాలు. వరాహ. ౨.౧33.

దోషాత్మురాలు. నవ ౪.౧.౨౮.

నిర్దయురాలు. కేత్ర. ౨3.౨౪. వ.

నిష్క్రియురాలు. బస. 3.౫౫. పా.

నిర్భాగ్యురాలు. వై. భార. ౪.౧౦౧.

నీచాత్మురాలు. నవ. ౨.౧32. పా.

నీతిపరురాలు. భాస్క. కిష్క. 3.౨౬.

పాతకురాలు. అం. భా. ౧౬2.

బుద్ధిమంతురాలు. కేత్ర. ౧౬. వ.

భక్తురాలు. బస 3 3౦౨ పా.

మత్తురాలు. కేత్ర. ౧౫౧.

మదాంధురాలు. చంద్రభా. ౨.౧౬౬.

మహాత్మురాలు. కృష్ణరా. ౪.౨3.

శాంతురాలు. కేత్ర. 3౫.

సరసురాలు. కేత్ర. ౧22. వ.

సర్వజ్ఞురాలు. కేత్ర. ౨3౯. వ.

సాహసురాలు. కేత్ర. ౧౮౨. వ.

సుకృతాత్మురాలు. వరాహ. ౯.౨౨.

సేవకురాలు. పాండు. ౨.౨౧౦.

ఆదికుమ్మరి. మి. వి. తొలికుమ్మరి. "ద్వి. నేకుబ్రహ్మాండ వివిధ భాండములఁగూడ వానెడు నాది కుమ్మరి యటఁడ." బస. ౪.౮౯. పా.

ఇ.

ఇతరవేల్పులు. మి. వి. తక్కిన దేవతలు. "ద్వి. శ్రీమహాదేవుఁ డన్యామంబుఉన్న నేమిహి నిటుకంటి నితర వేల్పులకు." బస. ౬.౧౬౫. పా.

ఇల్లాడి. మి. వి. ఇంటిల్లపాది; ఇంటివారందఱు. "ద్వి. శాశిరిఁ గట్టింపఁ గడఁగి యిల్లాడివోవ నీళ్లై యేమవో యిడనంచుఁ బిట్టినన్." బస. ౪.౧౧౫. పా.

ఉ.

ఉత్తమురాలు. వి. ఉత్తమ స్త్రీ. "ద్వి. ...కాంతోలెస్పెద్ద ఉత్తమురాలు తర్కోపేతగాత్రి." బస. ౫. "ఉత్తమురాలు." నిరవ. ౯.౧౨. "ఉత్తమురాలు." మానిని శతకము. ౫౫. క. ఉత్తమురాలు. కేత్రయ. ౨.౧౦. పదము.

ఉత్తరజంఁదెము. మి. వి. "ద్వి. బ్రాత్తము త్రెంబులఁ గూర్చిన యట్టి యుత్తర జందెంబు లురమున త్రెలు." ప్రభు. ౧౬3. పా.

ఉత్తరజన్నిదము. మి. వి. యజ్ఞోపవీతముపై ధరించు ముత్యాల హారము. "సీ. ఇభబంధములు తెడనెడఁగూర్చు నుతిపెండ జిలిబి యుత్తర జన్నిదములుతనర." రా. వి. 3.3౪.

ఉత్తరడొక్కారము. వి. వి. మల్లబంధ విశేషము. (సం. ఉత్తర దోకారము.) "క. డొక్కార ముత్తర డొక్కారము, శక్తి, సమునీ నము." మల్ల పురాణము. ౩.౬౯.

ఉపతాయి. వి. వి. (సం. ఉపస్థాయిన్) మల్లబంధవిశేషము. "సీ. ఉపతాయిలోఁ దనకొదవిన శీఠహస్తము చూపి త్రయక." భార. విరా. ౨౧౪.

ఉదయరాగపట్టులు. వి వి. వస్త్ర భేదము. "వ. వెలిపట్టును, పొంబట్టులును, నుదయరాగపట్టులును, నేత్రపట్టులును, వజ్ర పట్టులును." దాశ. ౩.౨౦౬.

ఎ.

ఎంతకుమతులు. వి. వి. మిక్కిలి దుష్టమతిగలవారు. "వ. ...గనుల .సత్పురుషదత్తమూర్తై తను జీవితంబు లెంతకుమతులైన మూర్తురి–వదంపడి యాయుశ్రీయు నొల్లరే." భార. ఉద్యో. ౧.౨౯౬.

ఏ.

ఏకాంగిపోరు. వి వి. ద్వంద్వయుద్ధము. "ఆ. వె. పరుల కుయ్యిగాదు ప్రార్థన చెలిగాదు స్వామిహితముగాదు వ్రతము గాదు లోకహితముగాని యేకాంగి పోరునఁ జచ్చువాని కేమి స్వర్గ మగునె." దాశ. ౬.౫౧.

ఏఁడాది. వి. వి. ఏడు+అది. సంవత్సరము పొడుగున. "ఉ. ఏఁడాది భరించె నేనిగురుఁ డాతనికేఁదగుమంత్ర మిత్తులన్." పద్మ. ౫.౧౦౦.

ఏడు దినములు. వి. వి. ఏడు రోజులు. "ఉ. ఏడు దినంబు లన్నమున కెద్దము పుట్టిన యంతమాత్రనే నేడుచుచున్నవాఁడితఁ డునీశ్వర. భీమ. ౨౧౧౬.

ఒ.

ఒజ్జశిష్యన్యాయము. వి. వి. గురుశిష్యన్యాయము. "ద్వి. జడుఁడనై యొజ్జశిష్యన్యాయమునకు నోడఁబడ నింక నీయుత్తలు మాను." పం. ౨.౫౧౭.

ఓ.

ఓటపత్రము. వి వి. ఓడిపోయినటు తెలుపునది, అపజయమును దెలుపు పత్రము. "ద్వి. శివమంత్రరేఖయు జినమంత్ర రేఖ తవిలి కావరి మధ్యంబునకైన నేటఁబోయిన వ్రతమోట పత్రంబు నేటికి నెదురెక్కుడిది నిజంబనుచు." బస. ౬.౧౫౪. పా.

ఓరాత్రి. వి. వి. ఒక రాత్రి. "శా. ఓరాత్రింగను తెప్పవేయక మహాదోషగంబునన్." కాశీ. ౫.౧౯౯.

క.

కంబసూత్రము. వి. వి. బొమ్మల నాడించుటకై బొమ్మ కట్టుఁ గట్టిన దారము. "ద్వి. కడునద్భుతంబుగఁ గంబ సూత్రంబు లది తంగ బొమ్మల నాడించువారు." పండి. ౨.౪౩౫. పా.

కంభకట్టు. వి. వి. వివాహ వేదికాదులయందు స్తంభముచుట్టు కట్టెడు వస్త్రవిశేషము. "సీ....దివ్యాంబరంబులు...కంభకట్టులు మేలుకట్టులునయ్యె." వి. సం. ౯.౩. "ద్వి. కంభకట్లను మేలుకట్లను చాలుచు గంభీర పుష్ప గారంబులందు." బసవ. ౩ పం.

కచాకరషణము = కచాకర్షణము. "వ. ...కచాకరషణ ముల్." శాక. ౧౦. ఉ. ౩.౨౯.

కతపత్రము. వి. వి. కత+పత్రము; ప్రమాణపత్రము. "సీ. కత పత్రమిదెచ్చుఁగలఁ గాంచుమపుడైనఁ గోరిక పరగాంతఁ గోరఁ దినుచు." పాండు. ౧.౬౩.

కటికచీకటి తిండికరములు. వి వి. చీకటిని వారించునవి; దంత్రికరణములు. "సీ. కటిక చీకటి తిండికరముల గిలిగింత నెవ్వఁడు లోగకన్న నవ్వఁజేయు." మకుర. ౧.౨౦.

కట్టువర్గము. వి. వి. కట్టుకొను వస్త్రములు. "ద్వి. వానికిఁ దన కట్టు వర్గంబునిచ్చి." పవ. ౧.౩౫. పా. "సీ. కట్టువర్గంబులు చుట్టుఁదనర. సమభామ వేంకటకృష్ణప్ప నాయని రాధికాపాంత్వనము." ౯. పా.

కనకదండెలు. వి. వి. వస్త్ర విశేషములు. "వ. రాయశృంగారంబులును, కనకదండెలును గచ్చిలంబులును ... అను పేర్లుగల పుట్టంబులు గట్టుకొని." దాశ. ౩.౧౭౯.

కర్మారీశ్వరము=కర్మహారీశ్వరము. "ద్వి. అతిమహిత వరి కర్మారీశ్వరమున మహిమ పుణ్యులఁజూచి యొనగినుతించుచును." "ద్వి. అక్కజంబైన కర్మారీశ్వరమున." పం. ౨.౪౭౨. పా.

కలకంఠుఁడు. వి. వి. కల+కంఠుఁడు. నీలకంఠుఁడు; శివుఁడు "కలకంఠా క్షమియింపుము." భార. అర. ౨. వి. సం. ౬.౨౯; ౧౨౧౦౩. "కలకంఠపరము నాకుఁ బగలఁ బ. మూర్పంగ శక్తి." భార. శా. ౧౧౨౧. "పోఁడిమి కలకంఠ. నామములంబొలితగున్." అం. భూ. "కలకంఠుని కాలపట్టు." భీమ. ౩.౧౩౫.

కప్పురగంధి. వి. వి. కర్పూరమువలె వాసించు స్త్రీ. "ఉ. ... వేలుపుం గప్పురగంధు లెక్కిరి భగద్గిరిశోన్నత పార్శ్వరేఖలన్." పారి.

కరదివ్వె. వి. వి. చేతిదీపము. "ద్వి. కరమునఁబూనిన ఖడ్గ ప్రకాశ మురుదుగా కరదివ్వెయై త్రోవఁజూప." ద్వి. పారిజ. ౧. భా.

కరవాలు. వి. వి. చేతికత్తి. "ద్వి శృంగారముల కీలు శివ్రకర వాలు." బస. ౫.౧౨౭.

కలుహారము=కల్హారము. "జలజాత కైరవోత్పల కలుహారాది గంధంబులు." వి. సం. ౯.౨౭౧. "మురవైరిన్ గలుహార వంత కమునంబూజించి." పద్మ. ౧౧.౪౩. "కలుహార దళనేత్ర కదగంటి చూడ్కి." ద్విపద భారతము. సం. పుల. ౨౬౩.

కలుమతములు. వి. వి. రాతితో నిర్మింపఁబడిన మఠములు "సీ. కడు నివాతములైన కలుమఠంబులయందు యతులు ప్రాణాయామ మభ్యసింప." భీమ. ౨.౪౭.

కష్టపాటు. వి. వి. కష్టదశ. "గీ. ...వజ్రనాభదైత్యుఁ డపుడు చేసిన కష్టపాటు." ప్రభా. ౧.౭౩.

కి.

కిమ్మను. వి. అ. క్రి. (కిమ్+అను.) ప్రశ్నచేయు. "ఇందు లింబుమున్ గిమ్మన నీదుమోము." మనుచ. ౩.౬.

కు.

కుర్వకము = కురువకము. రూపాంతరము. సం. వి. అ. పుం. ఎఱ్ఱగోరంట. "ఆలిఁతాశోకపల్లవముల నొక్కొన్ని కమనీయమగు కుర్వకములుపెట్టి." కు. సం. ౫.౨౩.

కొ.

కొమరుసామి రథము. వి. వి. కుక్కుటము. "సీ. కొక్కొరోకొ యని కొమరుసామి రథంబు కంఠంబు పాచి క్రొంగారమిచ్చె." భీమ. ౨.౨౮.

కొలఁది ప్రాణులు. వి. వి. కొనయూపిరి గలవారు. "క. చెక్కెరి కొలఁది ప్రాణులైన ఏడుఁగలఁగన్." క. సం. ౧౧ ౧౨౮.

కొలని మేఘము. వి. వి. వస్త్రవిశేషము. "ద్వి. కొలని మేఘము గజావళి హయావళియు వలిపెంబు." బస. ౩.౪౮. పా.

కో.

కోపకత్తె. వి. వి. కోపముగలది. "సీ. మక్షత్రియ కులంబు నిక్షత్త్రముగఁ జేయు కొనుకుఁ గాంచిన యట్టి కోపకత్తె" శ్రీరా. ౧౨౮.

కై.

కైపదము. వి. వి. సమస్య. "కైపద మిచ్చువారలును గ్రక్కునఁ బద్యము చెప్పువారలున్." భోజ. ౨.౫౦.

కైవార వాక్యములు. వి. వి. స్తోత్రముచేయు వాక్యములు. "సీ. శాంతిసేవి కైవార వాక్యంబులు పఠియించుచున్నది ప్రస్ఫులముగ." కాశి ౭ ౪౭.

కోపగాఁడు. వి. వి. కోపముగలవాఁడు. "తే. అన్న మీ తండ్రి కోపగాఁడౌనొకాఁడొ." కాశి ౪.౭౮.

క్షీ.

క్షీరోదకము పట్టు. వి. వి. వస్త్రవిశేషము. "ద్వి. గౌరిగనయము క్షీరోదకంబు పట్టును గన్నంబు పట్టును సంకుపట్టు." బస. ౩.౪౮. పా.

గ.

గండదీపము. వి. వి. మ్రొక్కుబడి నిమిత్తము పెట్టు దీపము. "సీ. బాలికా జనంబుల వేఁగింపకూడుండు వెలిఁగించిన గండదీపములుగ." కాళింది ౩ ౩౦.

గండపెండేరము వి. వి. "గండపెండేర ముఖపరిష్కారకలన." శం. రా. ౧ ౧౦.

గరుటామంతుఁడు. వి. వి. గరుత్మంతుఁడు అం. భా. ప్ర ౫౩; వేంక చిన ౨౦

గరుటాలమంతుఁడు. వి. వి. గరుటాలమంతుని గాఁగ కొత్తు యశూ. ౨ ౩.

గరుడకంబము. వి. వి. = గరుడస్తంభము. గరుడుఁ గలుగు గరుడ కంబాలుగట్టి. ఉ. రా. ౨.౨౯౭.

గరుడపచ్చ. వి. వి. మరకతము. గరుడపచ్చల చాయగల పచ్చ నైష. ౬ ౧౨౪.

గరుడసరులు. వి. వి. భూషణవిశేషము. హంస. ౪.౧౨౮.

గా.

గాడిదపిల్ల కోమలము. వి. వి. మొదట మనోహరముగా నుండి తరువాత పాడైనది; గాడిదపిల్ల పిల్లయైనపుడే చూచుట కింపుగ నుండునుగాని తరువాత గాదు. "గాడిదపిల్ల కోమలము గాదె విచారణచేసి చూచినన్." శ్రవణానందము. ౩ ౭౬.

గు.

గుజరాష్ట్రము పట్టు. వి. వి. వస్త్రవిశేషము. "ద్వి. దేవాంబరంబు పొత్తియు గుజరాష్ట్రంబు పట్టు." బస. ౩.౪౮. పా.

గో.

గోవిందగంతులు. వి. వి. గోవింద గోవింద యని గంతులు వేయుట. "ద్వి గోవింద గంతులు కొన్ని వేసెదము, అనుచు దోవతి మొలకూలు బిగించి." పర. ౩.౧౫౦ పా.

గోహత్యగాఁడు. వి. క్రి. గోహత్య చేసినవాఁడు. "సీ. సన్నిట్లుగా నిట్టి గోహత్యగానిఁ జేసినను." వరాహ. ౧౦.౬౫.

గౌ.

గౌరిగనయము. వి. వి. వస్త్రవిశేషము. "ద్వి. గౌరిగనయమును క్షీరోదకంబు పట్టును." బస. ౩.౪౮. పా.

చ.

చకారగుల్ల. దే. వి. బ. వ్రీ. చకారగుడి. చీవాట్లలోని చకారము నకు గుడియిచ్చిన చీ యగును "సీ మనువల్ల దీప మెక్కువ వెలుఁగిదు తలఁచె నెన్నడు పెరుగఁబోటు." "గీ వేఁడి జావకె త్తయినాఁడు వెన్నముద్దపలుఁడు గుణవంతుఁడౌనె చకారగుల్లకేమి గాని." ([illegible])

చముపకగంధి = చంపకగంధి. "ఉ. చముపకగంధి." విర. ౧.౧౧౪

చవుపష్టి = చౌపష్టి. "తే. ఖగములగములు చవుపష్టికళలుఁ గళలు." రుక్మ. ౫.

చి.

చిన్నిరామ. వి. వి. చిన్నభార్య "చ. అనయము మ్రొంగుచేత మహోగ్రగతిందన చిన్నిరామచంద్రుని నగుమోము దామరసిరుల్." రాఘవ. ౨ ౭. "చిన్ని రామచంద్రుఁడు, రామాయణార్థమున రాముఁడు తన చిన్నిరామ = తన చిన్నభార్య – మాద్రియని భావార్థము."

చిఱుతమారుతము. వి. వి. చిన్నగాలి. "క. ప్రగమూ యిటు లేక మధు ప్రతమూ వీటుచికమూ విరాళింపద నారుత మాలింద నమోభారుత మామోదయుతమూ చిఱుతమారుతమూ." పారం. ౨.౪౦.

చిల్లతర్కంబులాడు. దే. అ. క్రి. తగవులాడు. కు. సం. ౭ ౧౭౬.

చె.

చెలువనేత్ర విలాసము. వి. వి. స్త్రీ. కన్నుల సౌందర్యము "గీ. చెలువనేత్ర విలాసంబు చెల్లబోవ." విజ. వి. ౨. ౪.

చౌ.

చౌదళాబ్జము. వి. వి. "ద్వి. అచ్యుతుఁడా సౌదళాబ్జంబుఁ గదలివచ్చి త్రికూటంబు శిఖరమై నిలిచి." బ. క. ౧౧౩ పా.

చౌపదములు. వి. వి. "సీ. దంతి దంతములాకముగఁ ద్రిప్పుచు వాఁడుఁ జౌపదములకుఁ బిరాదమోటి." శై. ౫.

చౌపుటములు. వి. వి. "సీ. వెల్లవంగిరిఁ బొరలించు చౌపుటములో..." అని ౪.

చౌషష్టికళాసంపన్నుఁడు. వి. వి. అరువదినాలుగు కళలు నేర్చినవాఁడు. కు. సం. ౬.౧౬౯.

చౌసీతి బంధములు = చతురశీతి బంధములు. ఎనుబది నాల్గు కామశాస్త్ర గ్రథిత బంధములు "ద్వి. చిత్రితాశీతిఁ జౌసీతి బంధములు." శైవ. 3.28 ద్వి. శి. పా. ౧.౨౫ పా.

జ.

జనముద్దు. వి. వి. అందరికి మనోహరముగానుండు "ఆ. వ అప్ప మంత్రి పిల్లలఁ దలిరోనకు నన్నతోడఁ బుట్టినట్టి యాక కడుముగాన పేరు పార్వతి జనముద్దుగాఁగ బిరిగపెంపుగాఁవ ముస." సింహ. 3.౧౭

జా.

జాతినాగు. వి. వి. పాములలో భేదము. జాతినాగులు. హ్వా. ౮ ౯౮.

జాతివారు. వి. వి. దొరలు, ఇంగ్లీషువారు. "ఉ. జాతివారిపుడు ...కీచిన ...డిన్." శే. వి. ౪౮.

జావంకము. వి. వి. జావ+అంకము=జావచిహ్నము. (జావ= జాఱు, కన్నెరు) "క. వేంకయుంగట నలుకరు జావంకంబు...ను లోల పెక్కుల హాహా రావములతోడఁ జూడఁగ దీవనకడ యుంగఁ దూప్పు తెలతెలు జన్." ఉ. హరి. 3 ౮౪.

జి.

జిలుఁగు సంధ్యారాగ చీనాంబరము. వి. వి. "సీ. జిలుఁగు సంధ్యారాగ చీనాంబరముఁగట్టి ...కల్పపుఁ గెలు ...దురిమి." కాశీ 2 ౧౪౮.

జీ.

జీతనాతములు. వి. వి. జీతము; బత్తెము. "ఉ. ...బుధుల్ చెప్పిన కార్యవర్తనులు చేయుట గొల్చిన పేదసాదలన్ జప్పని జీతనాతము లొసంగుట ధర్మమయ్య పుత్రకా!" రాజవా. ౨.3౪.

జొ.

జొంజురుండల కిరాతుఁడు. వి. వి. చింపిరి జుట్టుగల కిరాతుఁడు. వరాహ. ౨ ౧౬.

డ.

డంభము. సం. దంభము. "ఉ. దంభమయాన్యదర్శన విడంబన ...కుంభదుదారకీర్తి. నృపాధిప శేఖరము." ౮౪ "సీ. డంభి...మెచ్చుటను గూడదు కృష్ణశిలిఁగి డంభంబు మిత్రవిందకడఁ జేయు." అప్ప ౨.౧౪౭.

త.

తథ్య=తథ్యము. ప్రథమార్థే ప్రత్యయలోపము "ద్వి. మృడు లింగమూర్తి దోచుడు తథ్యగాద." సం. ౨.౨౪౫ పా.

తమమయము. తమమయము. "మయట్ ప్రత్యయము తెలుఁగు పదములపై వచ్చుట తమమయము." విద్వ. ౬ ౮.

తరుణియు. వి. వి. యౌవనవతి. (సంస్కృత శబ్దముపై తెలుఁగు ప్రత్యయము) "ఉ. తరుణియు లొప్పఁగాఁడిరి." భార. సభా. ౨ ౪ "క. తరుణియు యొత్తు...తాపసి వోలెన్." కు. సం. ౮ ౬౮.

తరుషండులు. వి. వి. చెట్లగుంపు. "ప్రథమావిభక్తి ప్రత్యయ లోపము." విద్వ. ౭.౧౮౧.

తల్లి ఋణము. వి. వి మాతృ ఋణము. "ఉ. కోపము చిచ్చునం బడిన కారిరి తల్లి ఋణంబుఁ దీర్పఁగా." భీమ. ౬.౫౯.

తపనిధి=తపోనిధి "ద్వి. అత్రినవిధియును నందలయించె ద్రోణాది సంపద దొరఁగె తపస్సును దాని మాన్పడిన తపనిధ యట్లు దాశయది...మడు." బస ౪.౯౭ పా.

తపరాజము. వి. వి "ద్వి. తపరాజ మమరినుండఁగఁ గ్రోఁక యుండు ...డు ...డుడని తలచిన యట్లు." బస. ౭ ౨౦౭ పా.

తపరాజు=తపోరాజు. సైజాన్య. "ద్వి. అది దేవుని మూర్తి యగు తపరాజు పాదంబులుగడిగి ప్రాకఁచి మ్రొక్కి." బస. ౬ ౧౬౪. పా.

తి.

తిరుకాళతి. "ద్వి. వెలయుదా రన్యశబ్ద ...కాండ కాళహస్తి తిరుకాళత్తిపురి నన్నప్ప రవంద." బస. 3 22 పా.

తిరుపరంధామము. "ద్వి. తిరుపరంధామమున నగేశ్వరేశుఁ ...దుర్గ్రహ్యమై ...ప్రాణదు ...పాలుఁడు ...పెక్కుపాయుఁబులంద." బస. ౪.౧౧౭. పా.

తిరువీధి. (సం.వి) "ద్వి. కరుణ సంగమునాచి దర్పహోంగము తిరు వీధి యందలిధి ప్రయుక్తముగ, బిరుదముల్ దొడితొడి చెలంగ. బసవ తండాతండములు పిలొల్లు...యేతెంచి. బం. ౨ ౧౪౧. పా.

తే.

తేరసగణములు. త్రయోదశగణములు "ద్వి. తేరసగణముల తీర నర్చ! గారవించుచు మెచ్చి కరుణించెగాద." బస. ౬.౧౭౯ పా.

త్వ.

త్వరపడు. వి. అ. క్రి. తొందరపడు. "అభిషేకదన సంధా రాహారణములకుం ద్వరపడఁగ నృపతి." తం. రా ౧ ౧౪.

త్వరితపడు. సం. అ క్రి వేగిరపడు; త్వరితపడు. హరవి. 3.౧౮౯.

ద.

దయవాఁడు. వి. వి. దయగలవాఁడు; మంచివాఁడు. కంటివి. వారికనేక్ర నీవు దయవాఁడ నటంచును. రాధామా. ౫౮.

దర్భపోటు. వి. వి. దర్భలపోటుగలది. శ్రాద్ధములయందు భోక్తలు తిను నాహారము. "గీ. దర్భపోటులు దిని లేనివరుల మైత్రికంటె పితృశేషము భుజించి." అను. ౬.౬౯.

ది.

దినబత్తెము=దినభృత్యము. "ఉ. నీకు మొదలంటిన బత్తెము నేనొసంగెదన్." పారిజా. ౪.

దినవెచ్చము. వి. వి. దినవ్యయము. "సీ. దినవెచ్చమునకై తన మేనఁగల సొమ్ము గొదుకక లచ్చించకుండునదైన." పాండు. ౩.౧౬.

దు.

దుర్జనత. దుర్జనత్వమునకు తెనుఁగున ప్రయోగము. "ద్వి. వినఁబడె మున్నెల్ల విరి దురనత—కనుగొనఁబడియె నేఁడనుచు భూసురులు." బస. ౭.౧౫౫. పా.

దీ.

దీపగంభము. వి. వి. దీపస్తంభము. "ద్వి. దేవార్చనంబు మందిరి మీఁద వరుఁగు శ్రీవల పీఠము క్రిందను దీప గంభాల యిత్తున గంటలవెనుక గంభీరముగు గొల్చుగావెలరోన." పండి. ౧.౧౩౦. పా.

దే.

దేవాంబరము పొత్తి. వి. వి. వస్త్ర విశేషము. "ద్వి. ..ఉదయరాగంబు దేవాంబరంబు పొత్తియు." బస. ౩.౪౯. పా.

దొ.

దొడ్డ చిక్కణము. వి. వి. మిక్కిలి దట్టమైనది. "సీ. కలనమై దొడ్డ చిక్కణమును గాని." చాటుపద్య. ౧౦.

దొడ్డవయసు. వి. వి. పెద్దవయసు. "గీ. దొడ్డవయసున శాంతుఁ దొడ్డగిల్లె." భీమ. ౨.౪౬.

ధ.

ధర్మకవిలె. వి. వి. ధర్మము గొనుటకు కవిలె కెక్కినవాఁడు; దాన పాత్రుఁడు. "ద్వి. మీబంట మీదూత మీడింగరీఁడ మీబిడ్డ మీవన్న మీకవాఁడ మీదత్తి మీప్రాఁత మీధర్మకవిలె మీదాసినను గావరే దయతోడ." బస. ౪.౧౭౭. పా.

న.

నకారగుణ్ణ. దే. వి. బ. నియోగి. మీఁ; నకారగుడి. నకారమునకు గుడి యిచ్చిన 'ని' "క. అలిబిలి పలుకలవెలఁది పలుగాకి నకార గుణ్ణ పాలయిరికదే ఇలలో వైదికవిద్వ త్తిలకంబుల కేదిదారిఁ దల్పితివక్కా." (కవిగ చాటువులు.)

నా.

నాగవలి నిష్ఠురము. పెండ్లిలో నాగవల్లినాడు నిష్ఠురము తప్పక వచ్చునని మనవారు నమ్ముదురు. అంత్య నిష్ఠురము. తప్పని పని యనుట. "ఉ. తలుత్రు గల్గుటెంత మెచ్చఁదింతియు యాకఁడునైన దైవమే లోలకసింక నాగవలిలోపల నిష్ఠురమేల తక్కఁగన్." విజ. ౩.౧౫౦.

ని.

నిత్యనేమము. నిత్య నియమము. "ద్వి. నిత్యనేమం బిది నేఁటి ప్రముగ్గునకు ముత్యాల పొడిమూకు ముగ్గునవలయు." బస. ౭౩౯. పా.

నిత్యపడి. వి. వి. నిత్యమువచ్చు ప్రసాదము. "ద్వి. పెండియు నొక్కయ్య వేశ్యాలయమున నుండి దానిఁ దెల్పి బండారి నగర మున నిత్యపడి వెడిగొని వేగరమ్ము ఆనక్పడ నట్లగాకనిపోయి." బస. ౩ ౪౯. పా.

నిత్యపెండ్లికొడుకు. వి. వి. ఎల్లప్పుడు పెండ్లికొడుకువలె నుండువాఁడు. రాధామా. ౩ ౪౩. పా.

నిత్యవేయుదామరలు. వి వి. ప్రతిదినము వేయితామరపూలు. "ద్వి. వెన్నుండు దానిత్య వేయుదామరలు నున్నతిఁ బూన్పనం దొఁకటిలేకున్న." బస. ౬.౧౭౭. పా.

నిరురుతి. సం. నైఋతి. "ద్వి. నిరురుతి ధరియించి నివధియించి నిరుతి పదము తిన వెలకుగాఁబడసె." పం. ౧.౫౬. "త. నిరురుతి వారి మాయల కసిం బ్రతి మాయలొనర్చి." కు. సం.

నే.

నేత్రముపట్టు. వి. వి. వస్త్రవిశేషము. "నెలపట్టు పెలిపట్టు నేత్రంబుపట్టు." బస. ౩.౪౯. పా.

ప.

పంచకరపాట్లు. వి. వి. అధికకష్టములు; నానా బాధలు. "శే. పంచకరపాట్లు పడి తన్ను కంచి కడికి యాపదలఁ బాపి రక్షించి పట్టి తల్లి దేవతాబుద్ధి భావించి తెలియకలయు గొడుకు పంతాధి సంవృద్ధి గొనలుపాగ." కాశీ. ౪.౧౫. "శే. పంచకరపాటు బడ్డ నేపాటియైన." కాశీ. ౪ ౧౭.

పంచవన్నియ. వి. వి. సం. పంచవర్ణి; అయిదు రంగులుగలది "ద్వి. నిగ్గారు పంచవన్నియలతోఁ గూర్చి ముగ్గులుపెట్టఁ మందిర సంక్రీతి." పం. ౧.౧౬౬. పా "సీ. పంచవన్నియతోడ ప్రసన నారాచుని." భీమ. ౧.౧౧౧.

పంచాది. వి. వి. పంచ; పంచపాళి. "సీ. పంచాది యరుఁగుపై పంచాస్త్ర దాఁపక మాటల మానమిండగు చునుండె." పర. ౩. ఆ.

పట్టెవర్ధనము. వి. వి. పట్టెలవలె ధరించు నామములు. "శే. పట్టెవర్ధనము వెల్లిబొట్టు దనర." పద్మ. ౭.౧౬౭. "సీ. ఈ పట్టె వరసం బెఁటీక నుదుటికిరుగాఁ గస్తూరి దిద్దరాదె." రఘు. ౨.౧౪౯.

పతిదండము. వి. వి. భర్త ప్రార్థనము. "సీ. గీ. మాటలాడక చేరన్న మానముద్ర యైదు నిది పంచబాణుని యైదు తూపు లయ్యెఁ బతి దండముస గాఁడుకట్టు వేయ సంగనాయుణి పరి ప్రాప్త సంగమమున." కవి. క. ౩.౨౧౧.

పరియంతము=పర్యంతము. "క. ఒకుబుట్టుఁగఁ బృథ్వోత్తము పరి యంతము పెక్కు." కవి. అప్ప. ౪. ౮.

పశువంచు. వి. స. క్రి. పశు+పంచు. యజ్ఞార్థము పశువుగా నొనర్చి దంపు. "క. తనయు పశుపంచి తద్వసు గొనిపల్చెన." భార. అర. ౩.౨౧౫. "సీ. మీ యట్లు క్రూరులై కృపతులఁ జెఁబట్టి పశువంచుచుఁ బశుపతిను మేకు." కథా. ౧. "ద్వి. ...పశుపంచుచుంగఁ బంత పశుపఁచుచు గొల్లపాలు సేయు చును." ఆ. ౫.౧౨౪, ౧౫౯. పా.

పి.

పిల్లిశీలము. ద్వి. వి. కపటవర్తనము. పిల్లి యెదియు నెఱుఁగని యటులె కనులు మూసికొని ఒకచోటఁబడియుండి యింటి వారా వలకుఁ బోయినవెనుక సద్దుచేయక యింటిలోని భాండములను జక్కఁబెట్టి తన దారినిఁబోవును. "శే. శీల మఖిలంబు నిది పిల్లి శీలమనుచు." పాండు. 3.3౬. "అ. కదిసి చూడ ఘూటక ప్రస్తారద్వయంబు పింగళి బట్టంబు పిల్లిశీల మజగరోపవాస మల బక ధ్యానద్వయంబు నక్క వినయమిట్టి నయములెల్ల." వైజ. ౨.౧౯

పు.

పుక్కిటిపురాణము. ద్వి. వి. "పుక్కిటి పురాణములఁ బ్రొద్దు పుచ్చునతఁడు దాలునె పురాణములు విప్పి చదివిచెప్ప." రామలి. పుక్కిటి పురాణ కల్పనముల నొనర్చు వారుగాక—యుల్లిద లము వాస్తవ ప్రచారము పఠించు శిష్యులు. జాత. ఉ. ౨.౫౭.

పుట్టుపూర్వములు. ద్వి. వి. పూర్వ చరిత్రము. "చ. కలు వలు పేరు పేరు గొనఁగాఁ గుఱుదమ్ములు మస్తకాంబకం బులుగఁబు లింపఁగా వినుమనుల్, కమలంబుల పుట్టుపూర్వముల్ దెలియఁగఁ బంక జాతములు." అని. ౫. "శే. పోరి కదిసించి మా పుట్టు పూర్వములను దెలియఁ బనియేమి మీకు." జై. ౬.౨౩

పుడమిపుఁడు. దే. వి. రాజ; పుడమిపుఁడున్ ధనాఢ్యుఁడును ఉ. సం. ౧౧.

పుడమిఱేఁడు. ద్వి. వి. రాజు; పుడమిక మిథునంబునకుఁ జేసాచ. బస. 3.౨౪. సం. పుడమిక. హై. ౧.౫౪.

పె.

పెద్దకాలము. ద్వి. వి. దాలకాలము. "గీ. పెద్దకాలంబునకుఁ గన్న ప్రియతయున్న." భీమ. ౫.౧౫౧.

పెద్దరోగము. ద్వి. వి. కుష్ఠరోగము. అ. వేగిరంబె పెద్దరోగమునకు వరాహ. ౯.౭౯.

పెఱపురాలి. ద్వి. వి. ఇతర పురములు. "సీ. గీ. పెఱపురాల గృహాళులఁ జెండ్లియాడ భవనరాజాలు గట్టిన బానిసము." అను. ౧.౫౩.

పొ.

వాకట్టు. దే. వి. నోటిమాటను కట్టువిద్య. (వాక్స్తంభనము.) "వాకట్టు మాకట్టు వశీకరకట్టు నొట్టపొంగెనుకట్టు పొంగుల కట్టు." పల్నా ౯౩. బ్రౌ.

వాచవి. దే. వి. వాయి+చవి; నోటిరుచి. "ఉ. వాచవి లేనుగా నొదలి వాకిలి వంటరిఁ జాపు కీర్తులంద్రోచి." త్రిపు. ౬. పా. ఉ. నా. ౨.౧౧.

వాజ = ఓజ (ఓజయొక్క రూపాంతరము.) "ద్వి. వాజగాదని నీవు వద్దితివని రాజుతోఁ జెప్పి వైరము సంఘటించు." ద్వి. నా. ౯౨. పా. "క. ఈ జాద మేమెఱుంగమె వాజా మూర్ఖల దారు వాకంబు అవాజ్యజారు.వైన యింద్రునికి చీవనమిట్టి వరుల కిచ్చుల కనునే." బలరామ చరిత్ర. ౧ ౨౩౪. బ్రౌ.

వాదిడు. క. వి. వాదు+ఇడు. వాదము నిడు; వాదముచేయు "క. వాదేది 'యనంతావై వేదా' యను వేదములనువేయు విధము లన్ వాదిచి వెదకెచి నన్ను మహాదేవా! నిన్నెఱుంగ నన్నుగ్ల కలమే." శివత. ౪

వార్చు. స. క్రి. ప్రక్షాళించు. "చ. రతిమతి తల్లడిల్లినతి రాకయ వార్చుచు." కు. సం. ౪.౫౫. "ఉ. ...ఎక్కడే వారుణమందుఁ బంపు సహావాదుల సంతిపురంబు వారలన్." కు. సం. ౧౧.౫. "వ. భిక్షదాగమనంబువార్చి నియత వృత్తి నున్నవారి." భార. శాం. ౬. ఆ.

వావిరి. దే. వి. ్రముము. "క. కావున భక్తాంచదము వావిరి దీప్ప తముగాఁగ వర్ణింతు." (ఈ పదమున కిది ప్రాచీన ప్రయోగము) అను. ౨౯.

వి.

వింట. వి. విను; ఆకర్ణించుట. "క. ...వినుటకు వింట యగును." అం. భూ. ౧౫౯.

విందు = విందు. అట్లుగ నీ యసన్లయ నాయధేయములు విందుం జెప్ప నా కిర్పు.దన్ నిర్వ. ౪.౭.

వింతరాలు. దే. వి. వింతయైన స్త్రీ. "సీ. మంగాంకు వలెదిత్తు మూల్గు పుణ్యంబుల విజ్జటసుదు రెట్టి వింతరాండ్రు." భాగ. ౬.

వినుకలి. దే. వి. వినుటవలన గలుగు మోహము. "సీ. శ్రీతిని వినుకలి కేలంటెఁ గొనియున్న వెలఁదుల కేలంబు వ్రతయగాఁగ." కు. సం. ౫౭౪. "ద్వి. వినుకలి సుఖము సిరిస్ఫలి వోళ్ళసంత. పండి. ౨ ౧౭౭.

వినుకులు. ధ్వనులు "ద్వి. వినుకులు వినుకులు వినుకిడి వ్రాయ ముసుకులు ముసుకులు మూసిక తగుల ముదిలీలు ముదిలీలు మర్ప రింపంగ మురకుల మురకుల ప్రతిగారవింత తోరధారులు తోరధారులు నుప్పొంగ." పండి. ౨.౩౯౫.

విసవకట్టు. దే. వి. తోకప్పంతము. "ద్వి. విధ్వోంబరములల్ విసవ కట్టులను." పండి. ౨.౩౫౧. పా. ఆ. రామచంద్రపురిని దోమలు ముసరంగ విసవకట్టు నైకి వెదలఁ దలఁపు." చ. శా. త్రి. ౨౨౪.

వీ.

వీన్‌దోయి = వీనుదోయి. "వీన్‌దోయి సుఖ." కృష్ణరా. ౪.౫౯.

వె.

వెంగలి. వై. విం. అవివేకి. "క. వెంగలిడై తమయానను శృంగారము చేసినట్టు." అను. ౨౨౩.

వెడ్డరిమాటలు. దే. వి. బ. కఠినపు మాటలు. "క. వెడ్డరి మాటలు తమలో గొడ్డావారములు తగవసుని సర్వజ్ఞా." అను. ౯౭.

వెన్నపూస. ద్వి. వి. వెన్నముద్ద "సీ. ముగమువఁజూచిన పెద్ద పులిగఁ దోతురుగాని పిరల హృదయంబు వెన్నపూస." వ. భా. పు. ౧౨౭.

వెన్నిడు = వెన్నిచ్చు. వెనుదీయు. "క. వెన్నిడుసేధవముల మిసు" అను. ౧౧౮.

వెరవిండి = వెరవిఁడి. దే. విం. వెరవు+ఇడి. ఉపాయ హీనుఁడు. "క. ఇందియముల లేదనుటయు వెరవిండి." అం. భూ. ౧౬౩.

వెలఁది. వి. ఆఁడుది; స్త్రీ. (వెలన్+తి.) తెల్లనైన స్త్రీ. "గీ. ఈ వెలంది వైఁదురా వెలఁది." విజ. వి. ౧.౧౮౫.

వెల్లుల్లి. ద్వి వి. వెల్ల+ఉల్లి. తెల్లగడ్డ, లశునము. "శా. వెల్లుల్లిం దిలపిష్టముల్ మెసవితిన్ విశ్వేశ వర్ధింపగా" శ్రీనాథుని చాటువు.

వెలిలోపు. ద్వి. వి. బాహ్యభ్యంతరములు "క వెలిలోపు గలది తతురాఁగుఁడా." కు. సం. ౪.౧౮.

వే.

వేగపడు. దే. స. క్రి. 'వేగపడ' నిర్వ. ౭.౨౯.

వేగిరపడు. దే స. క్రి. వేగిరపడు. పారి. భూ. ర. పుట. ౧౨౨.

వేగురుంజుక్క. దే. వి. (వేగురు+చుక్క.) "ఉ. వేగురుం జుక్క మరేంద్రు దిక్కునను తోధిరె." శశాం. ౪.౧౨౬.

వేమంగులపాగ. దే. వి. (వేమంగులు+పాగ.) సహస్ర ఫణుఁడు; శేషుడు. ఇది అత్ర అని శ. ర. అనగా ప్రసిద్ధము ప్రయుక్తము గాలేదని యర్థము గాని చూ. బ్రౌ. పు. ౯౭౮.

వేయిక(గ)న్నులవాఁడు. వి. సహస్రాక్షుఁడు; దేవేంద్రుఁడు. "సీ. వేయికన్నులవాఁడు విమలవర్తనుఁడైన తతముగు నైధవమ్ముగల దీమ." విక్ర. ౬.౧౧.

వేయికన్నులవేల్పు. దే. సహస్రాక్షుఁడు; దేవేంద్రుఁడు. "గీ. మూఁడు కన్నులవానితో మోహాదించి నేఁడు జేపాంబులేఁ దయాన్నాఁడు మరుఁడు వేయికన్నులవానితో విగ్రహించి వనిత యింకేమి గానున్నవాఁడొ మరుఁడు." వైజ. ౪.౨౩. "గీ. వెలయు నల వేయుఁగన్నుల వేల్పుతూరి." యయా. ౪.౫౬.

వేయిచేతులదొరవిభుఁడు. వి. సహస్రబాహుఁడు; కార్త వీర్యార్జునుఁడు. "ఆ. ... వెలుఁగెట్టి వేయిచేతులదొరవిభుఁడు విడుచుటయును బయము వెల్లివిరిసె." అచ్చరా. యు. ౫౦౦.

వేయిచేతులవాఁడు. వి. సహస్రకిరణుఁడు; 1. సూర్యుఁడు. "గీ. వేయిచేతులవాఁడు వెలుఁగుచుండువు." ఆ. సం. దేవ. ౧౬. 2. కార్తవీర్యార్జునుఁడు. "సీ. వినుగిల్చుగాని వాఁడినాఁడ వెడి వేయిచేతుల తీసికరిఁచిన బలియు గలిగె." అచ్చ. రా. సుం. ౧౫౭.

వేయిచేతులవాఁడు. వి. సహస్రబాహుఁడు; కార్తవీర్యార్జునుఁడు. "సీ. అమరగిరి త్రైలోక్య మాక్రమించుట యుక్త- వేయి చేతులవాని వేయుటొక్కొ." సిం. నార. ౧౭.

వేయిచేతులసామి. వి. సహస్రకరుఁడు, సూర్యుఁడు. "గీ. అదరిపడఁగడంబున గాడయుఁజైన వేయిచేతుల సామిని వేఁడు గాకనుమ." అర్క. రా. యు. ౫౨౮.

వేయిమోములవాఁడు. సహస్రముఖుఁడు; శేషుఁడు. "సీ. వేయిమోములవాఁడు వినుతుత్తుఁడైనను ప్రతియగు నీకు భూధరణ త్తి!" వి క్ర. ౬.౧౧.

వేయివేలు. వి. పదిలక్షలు. మిక్కిలి. "వేయివేలుఁదలిర్చ కొప్పెడి విప్రభోజనమున్." పారి. శూ. ౭.౧౫౨.

వేరు. వి. (త. వేర్. క. బేరు) వృక్షలతాదుల మూలములు. "ఉ. పాయక వేరు వెల్లఁకియుఁబండులు కొంచలు కూరగాయలుం గోయుచు." కు. సం. ౬.౩౫.

వేరుపనస. వి. వేళ్లయందుపండ్లు పండెడుపనస. "సీ పరిపాకమున వేరు పనసపండుల తొనయుందిందరములకు విందుసేయ." భీమ. ౨.౮౪ పాంచ. ౪.౧౧.

వే. వి. క. వేలై; దాస్యము. "ఉ. పనిచిన వానివేఁగొని పైలఁడఁ జేసెన." "సీ. దేవేంద్రుఁ డిత్తుమేనివేలఁబడియుండ." "ఉ దండుగులిచ్చి వేలఁగొని దానిఁయుంతెఱలిచ్చి." కు. సం. ౪.౬౧౦.

వేలుపుగిడ్డి. వి కామధేనువు."ఉ. వేలుపుగిడ్డియుం బరుసవేదియు. గల్పకజంబు తోడరా." భీమ. ౨.౧౪౩. చూ. వేల్పుఁగిడ్డి కాశి. ౬ ౬౧.

వేలుపుజడదారి. వి. మునివాని నారదుఁడు. "వేలుపుజడదారి వింధారగించుచొ నానంద బాష్పంబు లద్దుపడును." ఉ. హరి.

వేలుపుటావు. వి. కామధేనువు "ఉ. ... నందిని యక్కువాలము చిచ్చిక బంధియున్న యది భామిని వేలుపుటావుఁ జూచితే." పారి. ౨.౯౬.

వేలుపుటేఱు. వి. సురనది; ఆకాశగంగ. "ఉ. వేలుపుటేటితో నైలబతోఁటితో." పద్మ పురాణము. ౫. ఉ.

వేల్పు. దే. వి. అమరుఁడు. ఈ క్రింది గ్రంథములో నిది సంస్కృత సమాస మధ్యమునఁ గానవచ్చుచున్నది. "గీ. కల్పితాభల రాజై వేల్పు వేల్పుపెద్ద." ఉ. నా. ౧.౩.

వేల్పుటేలికలు. దే. వి. దేవతా ప్రభువులు. "వేల్పుటేలికలు గల్గు భూభృత్తోయిల్లు గల్గు." పాండు. ౨.౧౮౮.

వేల్పువెజ్జు. దే. వి. దేవతల వైద్యుఁడు; ధన్వంతరి. "వేల్పువెజ్జులు తమతమ విద్యలెల్ల వేగ." పారి. ఉ. ౨౬౯. పా.

వేల్పువెజ్జులు. ద్వి. దే. వి. అశ్వినీ దేవతలు. "ఉ. పోదిగొనన్ మధాంతర మంతరసాయులు వేల్పువెజ్జులా పోదరులు." పాండ ౮౪.

వేవుజాము = **వేగుజాము.** తెల్లవారుజాము. "ద్వి. వేళ జాముననేగి వేవొక్క తేళ్ళ గాచించి యుదురుబ చుట్టుపల్ చేసి." బస. ౪.

వేసవి = **వేసగి.** "ద. ...లోకములోన నెట్టి వేసవి గలదయ్య." కు. సం. ౬.౧౬౮.

వై.

వైనము. దే. వి. క. వైంత్ర; ఉపాయము. "క. పురవారుఁ దంటట నగ్గిరి తరతటముఁ దమము సేయవచ్చునికీర్చన్ గిరి యతనికి మత నద్వటఁ బరితర్కుచు నిలిపె మంచి వైనము దొరికెన్." పార్వ. ౨.౧౧౧.

వ్ర.

వ్రచ్చు. దే. స. క్రి. వ్రయ్యు. 1. చీల్చు. "ఉ. వచ్చిన నీవ చూడఁగ నవార్యబలోన్నతిఁజేసి వారలన్ వ్రచ్చి వధించుదుఁగాక." భార అది ౬ ౧౯౯. "గీ. వ్రత్త మొకని కదుపు వ్రయ్యంగ నందులోఁ బసిఁడి లేకయున్నఁ బరుని బ్రదికి యరుగ నిత్తుమండి నట్టివ నితరుని వ్రత్తమిదియు కార్యవృత్తమనుచు." శియా. 3 3౨౬. 2. గోళ్లతో చీల్చు; నఖక్షతముచేయు. "సీ. నలుదలై వెలయు పార్వతిగుబ్బ మద్దలవంటి చలిగుబ్బ వెన్నుఁడు వ్రచ్చి గొందు." కుమ. ౨.౪౮౧.

వ్రయము = **వ్యయము.** ఖర్చు. "ద్వి. వ్రయమాయె నుల్లము రాజద్రోహంబు." చొక్క. పుట. ౨౫౬.

వ్రా.

వ్రాయించు. స. క్రి. వ్రాయునట్లుచేయు; లిఖింపఁజేయు "క. కడివెడు దుగ్ధము లోవలఁ దొడిఁబడ గాచిదెండు కల్లతో దంటెన నట్లిడ నెడనొక్కఁ పద్యం బడరించి మదీయ కావ్య మని వ్రాయింతున్." స. స. ౧౬.

వ్రాయిండి = **వ్రాయిఁడి.** ద్వి. విణ. వ్రాఁతరానివాఁడు; వ్రాయలేనివాఁడు."క.ఇండియనట లేవనుటయు వ్రాయిండి." అం. భూ. ౧౬౩.

స.

సంకలియ = **సంకెల.** (సం. శృంఖల.) "చ. సంకలియనుఁ దొప్పితానిఁ బలుకంబనిలేదుఁ" నిర్వ. ౭.౯౫. "జారుల పెను గాలి సంకలియ." భాస్క. యు. ౨౬౫౮.

సంతకన్ను. దే. వి నిలుకడలేని చూపు; సంతలో నొకదానిపైని దృష్టి స్థిరముగా నుండదు. "ఉత్సారా. బోరిచూచి సంతకన్ను బొంతకన్ను నింగితా కారముల్ నెఱుంగుదీవు." కు. సం. ౫.౭౯. "నత్తకన్ను—బొత్తకన్ను" అని ముద్రితము. చూ. సంతబసివి.

సంతబసివి. దే. వి. సంతలో వ్యభిచరించెడు స్త్రీ; బజారు వదఁతి. "సీ. పరగృహావాసిని పరనింద కోర్వదు పతిసంతబసివి యువ్వరిఁగాదు." పీఠి. సీ. ౨౦.

సంతొసము. వి. (సం. సంతోషమ్.) ఆనందము. "సంతొసముగ నాకలోకపతి." నిర్వ. ౭.౧౪.

సంతోసము. వై. వి. సంతోషము; "ఉ. ... ఎల్లసంతోసముగ సత్యబందు నయిదోడుల కప్పురి పుణ్యభామినుల్." శృవిం. ౧.౪౯.

సందు. దే. వి. కలయిక; వీకమునుట. "క ఈ సృష్టియుక్క లెభమే భామలకుఁ గొల్లు పెట్ట ధంగులునగుతో యా సందు తెలియఁ జెప్పను భామరవరతిలో! చిత్తమున శిఖపెనుగన్." జాబి. 3.23.

సంప్రతి. దే. వి. తెక్క పరిమాణము; పెద్దరికము. "గీ. సప్త కులఁ దిర్చి యున్న లక్షణముఁ గందు." శృష్ణ. ౨.౬౭.

సంబారము. వై. వి. ఉప్పు చింతపండులోనగు వంట దినుసులు. "సీ. శాకపాకములతో సంబారములతోడ పరిపక్వములు పెక్కుప్రియ కోడ." భీమ. ౧.౬౧.

సంబేరమిచ్చు. క్రి. వ. క్రి. "సీ. ప్రస్తుతి సేసి పెక్కు విధములు బలియుచు నరుల ప్రదేశంబునందు బోరలి." "గీ. ముత్తియంబుల పేరులు మురిసిపడఁగ పాత్రములు వీఁగు చనుదోయి యదరి యదరి సంబెరంబిచ్చె రతిసేయ శంబరారి కన్యకు నకంతు నెదుట దుఃఖార్తి యగుచు." పార. 3.౯౨,౯3. శంబరము అనగా జలము; శంబర శబ్దనర్థనము సంబెరము దని పోయినవారికి జలాంజలి నిచ్చుట యాచారము. ఇచ్చట సంబెరము యిచ్చుట అనగా జలాంజలిసై జలము నిచ్చుటయని యర్థము. "చూ. సంస్కృత కుమార సంభవము" "శ్లో. ఇతి చాపి విధాయ దీయతాం సలిల స్యాంజలిరేక ఏవనౌ అవిభజ్య పరత్ర తం మయా సహితః పాస్యతి లోకబాంధవః." ౪. స 32. శ్లో.

సంబేరముచూపు. క్రి. వ. క్రి. జలముచూపు. "ఉ. అనిశము గ్రక్కు పువ్వుముల వక్త్రు జలంబుగఁగొమ్మలెక్కి బోరనఁజెలరేఁగు పక్షిరవమూర్త రవంబుగ మీదనోలి మూగినయలిమాలికల్ విస్తృతకేశధరంబుగఁ బట్టుకుండి పేర్చున రతితోడ సంబెరము చూపు విధంబునఁ బొల్చె భూజముల్." కు. సం. ౫.౯3. "నెమ్మనంబునం జేగామనితో వర్తిల్లువార్తి సంబెరంబిచ్చి"

సడగరము. క్రి. సడిగర; కొట్లుపాటు; సంభ్రమము. "ఉ. రావకు లిచ్చినన్ సడగరంబుకు." కు. సం. ౧౧.౬.

సడ్డ. దే. వి. అక్కఱ. "క. సడ్డలు బంధవదంబులు సడ్డా చారములు." అను. ౯౭.

సజ్జపట్టు. దే. వి. శయ్యాగృహము. "సీ. ప్రాణేశునకుఁ దన ప్రాణంబు వల్లభి సన్నతోభావంబు సజ్జపట్టు." అను. ౨౨౯.

సతికడములు. దే. వి. చదురులు. చదురు; చదుగు; సటుకు; చద వడము; సటుకడము; సరకడము. సరకడముల్ పురాణములు పాంచ. ౨.౪౯.

సత్తరువు. (సం. సత్రమ్.) అన్నప్రదానగృహము. "క. చలిపందిరులును సత్తరువులు మాతులు బావులుం బుర్వందోఁటలు యయా." ౧. "సీ. తెరవాట్లుగొట్టి సత్తరువుఁ బెట్టుటకంటె వ్యాస్యమార్జితాన్న మింతైన మేలు." రామలిం. ౪.

సమ్మెట. వై. సం. చర్మయష్టి. కర్ణంబులార్యమట్టి వగిదిపలు కులు తత్పథపదములయ్యె. అం. భూ. ౨౨. సమ్మెట త్రిట లంబడిన సమ్మతి శ్రీహరికిచ్చి చెప్పె నీ వమ్మెరపోక రాకొడుకు భాగ. ౧. స్కం.

సయిదోడు = సైదోడు. "ఉ. యాదుకరి విలాసిని సైదుపుత్త్రుడు...సమస్త నిర్జర స్తోమము నాడు లక్ష్మి సయిదోడు సభో మదిజోడు." పరాశ. ౪.౧3. ప్రతి.

సరిలేము. దే. వి. కోడిపెండి. "అలిక వక్షోజసరిలేము లజ్జఁ బొంద." సైవ. ౬.౧3౬.

సలాక. వి. సం. శలాక; బంగారు లోనగువానికడ్డి. "ఉ. వసిఁడి సలాకవంటి యొక వల్లె వధూటిని గంటినప్పుడున్." (శ్రీనాథుని చాటువు)

సవారువు. (సం. సమాహారము.) కూడిక; వాదములంతటి సరి భాగ. ఉ. హరి. 3.

సా.

సాగనంపు. దే. స. క్రి. ప్రయాణము. చేయువారిని కొంత దూరము తీసికొనిపోయి విడుచు "సాగనంపితిని." శబ్దా.

సాపాటు. భోజనము. "వనులెల్లఁదీర్చి సాపాటుచేసి." చాటు. మ. పు ౫౨.

సారీఁడు. దే. వి. (సార + ఈఁడు.) సారెవాఁడు. "ఈడు గునముఁ దెల్పు సారీఁడు." అం. భూ.

సారగింపు = సారగించు. "సీ. కేరడంబులు సారగింపులు కల్పిత ప్రసంగములు నటించు నగలు." పాండు. 3 ౪3

సాహు = సాధు. వైశ్యుఁడు. "సీ. . మృత్యురూపములైన సాహులచే బుణగ్రాహియగుచు." పాండు. 3.౧౬.

సి.

సిగపట్లు. దే. వి. దెబ్బలాట, జుత్తులాత్తు పట్టుకొని దెబ్బలాడుట. "ఉ. కాసరమూసరై తుదకు గాడిదవాలకమై పెనన్ రసాతలాన "ముమూల నిలబడ్డలిద్దరు సిగపట్ల గోత్రమై చేసిరి వింత గాపురము." (చాటువు.) "గీ. . సంస్కృతము న కవితనధికుండు తెలుగు కర్థమించుకయు నెఱుంగక యర్ధానఁ గలియఁబడిన గార గమ్మసిగపట్లు కలిగె నాకు." జాత. పూ. ౪౬౯.

సిరామరక్షు. వి. శ్రీరామరక్ష; సంస్కృతము. "వయుటచేతడి యుత్తి సిరామరక్షతో గాళ్ళఁ జొక్కబొట్టిడు." రాధామా. పుట. ౬.

సీ.

సీవరించు. క్రి. శీవరిడు; కోపముతో చీత్కరించు. "గీ. సీవ రించుచు మదకరుల్." కు. సం. 3,౭.

సు.

సుంకరిమాటలు. దే. వి. కలగలుపుమాటలు. "ఉ. నీళ్ళఁజూసనిఁ మురికిమాటల నింపులాడి." అను. ౨౦౯.

సుగ్గడి. దే. వి. అమాయికత్వము; తెలివిలేమి. "ఉ. పోనపోయిన ... సుగ్గడిసైరి నీ పెుగను చూడఁగ నెట్టులనేర్తుఁ సిత్తుగా." దశకు. ౯.౪౬.

సుద్ది. వి. (సం. శుద్ధి.) శుచియగు; మలినము లేనిదియగు; బాలింత వాఁడు స్త్రీలుచేయు స్నానము. 1. "సీ. పీరాది కదుశుద్ధి చీరఁ గట్టి." దశ. ౨.౧౨. 2. "సీ. శుద్ధిగానున్నాను సద్దురాసై ప్రాలు కలిపబంగారాన కంటుగలదు." అహ. 3.౧౧౧. సుద్ది. వి. (సం. సూక్తి.) మాట; వృత్తాంతము; జనశ్రుతి. "క. సుద్దుల ముద్దుల ముద్దుల బాలుఁడు ప్రోచె." విష్ణు. ౭.౧3౯. "క.... నీకిది యొంతటి తెగువో యామద్దొంత తెలిసిన బగలిన్." శకు. 3.౯౯. ఈ సుద్దియయ్యె సమాచారము. "క. ఈ యొల్లని సుద్దు లింపెసఁగి యున్న మిసంబోలకైన బాలిక." శకు. 3.౧౧౦. ఒల్లని సుద్దులు = పనికిరాలిన మాటలు.

సున్న. వి. (సం. శూన్య.) 1. ఏమియు లేకపోవుట. "గీ. మాది వికమైన సైర్యములో సున్నలగుచు." అను. ౫ ౧౬3. "ఉ నిజ కడియున్న నాదినమా నిత్తములా స్త్రి." శకు.౪.౧౭. 2. పూర్ణసంఖ్య. "అధ్యక్షుఁడొక్కఁడున్న సంతముల్లాత్యరే తెక్కసేసిన సున్నలెక్క నట్లు సరఁదుమొక్క వెనుకనందు అల్లాత్యరే తెక్కచెంత సున్నలేగ నట్లు." (చాటువు.) 3. అనుస్వారము. "గీ. వక్షస్థలం పర్తి

పొంకంబలరించు కక్షగల సున్నపోయిన కలుకచలు గలదదలబకు." కాశీ. ౯.౬౦.

సున్నపెట్టు. దే. స. క్రి. ఖండించుట. "గీ. పాదిదివించబో కనుగట్టి సున్నపెట్టి నేను విడచెద." రాధి. ౪ ౧౦౩.

సున్నము. దే. వి. చూర్ణము; సం. సుధ. సున్నములో భేదములు, నీరు సున్నము; రాతి సున్నము; గుల్లసున్నము; పాలసున్నము తాంబూలములో నుపయుక్తమగునది "గుల్లసున్నము. అటుల పోకలుంగలుగ సంతియెలాలును సున్నపుటాకిన్." (నమున్న.)

సుబ్బనచూలు. వి. బయలుపడునట్లు చేసెడి గొల్ల. (గొల్లలు; గొల్లలుగా; అధికముగా నను నర్థమున ప్రయుక్తము.) "క రాముని స్తనకుల పాలివారలయి మోక్షము సుబ్బనచూలగాఁగ." భా. రా. యు. ౧౪౫౩. "సీ. బిలబాసు౦దలనాలేను పొలసిన చూడ్కి సుబ్బన చూలగాది." శార. విరా. ౨.౯౧. "రాచిల్కగను లకు వాదవిసుబ్బనచూలుగా నొఁకరించు పొంపురాఁడు." దా. ౩ ౧౧౭. "జరయుఁ దెర్రలను తగయును బోరయునడు ములుమునెన్నుడు సుబ్బనచూలు" హంస. ౪.౧౨౭. ('పుష్కలములు' అని భావము.) "క పొంపుర సుబ్బనచూల దెం." భాగ. ౧ ౪౨.

సుబ్బనచూలలాఁడు. స. క్రి. (సుబ్బనచూలు + అఁడు.) పెద్దగొల్లగాను. "సీ. పొఁకఁపార ముఖములు సుబ్బనచూల లాఁడి." పారి. ఉ. ౯.౭౩. "ఉ. సుబ్బనచూలలాఁడులకు నొత్తురు." రామా. ౧ ౪౫ నిర్వ ౭.౨౪.

సుబ్బు. దే. అ. క్రి. బయలుపడు. "శా. రామన్ బట్టముఁగట్టఁగా దొడరు వార్తల్ సుబ్బసంగ్రై." రామా. ౫.౨ "గీ. నీవుమాట చెప్పరాకుండ యా కథయును నీవు నాతోడుడును సుబ్బనీ మనియు." కళా. ౧ ౯౬. "క. గబ్బిమరుండొరవెఱుకక గొబ్బున నైఁబడును నీవుమానిపార్తల్ సుబ్బనగాశ్యంబెక్కుడ తబ్బిబ్బొ గా భార్గవుబిబ్బొగా." విజ. ౨.౨౦౧.

సుమాళి. దే. వి. అనేకముగలవాఁడు. "జూదరివి సుమాళివి.' ఉ. హరి. ౩. ౭.

సె.

సెరవు. వి. క. పెరవు; సహాయము. "గీ. పెరవులేని నతిని దచ్చిన ధనముఁగ." కు. సం. ౧౧.౧౬౧.

సా.

సొకనాసి. దే. వి. కేవాలయ ముఖద్వారమార్గము. సుడిమండలి ప్రదేశము. "ద్వి. తొత్తుమూకాంచు సొకనాసిమండి." "ద్వి. దాతిపోనునాథు మున్నర్పించవచ్చి చొరనడియుండె నీ సుకనాసి యందు." పండి. ౨ ౩౭౯; ౪౦౩.

సొమ్ములు. దే. వి. బ. పశువులు; మాండలీయకము. "ఉ. ప్రొద్దున పాలకుండిడికి బూదల నక్కల కప్పఁజెప్పిన దద్దల పెక్కు వచ్చికల బాయలబొమ్ముల పిల్పుచుంబులుం బొద్దులు గట్టి" మంచు. ౧ ౧౬.

సో.

సోదనదివియ = సోదనదీవె. సోదనదివియలు. విక్ర. ౧.౬౭.

సోదనదీవియ. (సం. శోధనదీపిక.) "క. సోదనదీవెగ." "ఉ. గాదినవాడనో యింకుల గాలిదకుండ నెదందవాకిలిన్ జూచిన వాఁడనో యింటిక సోదనదీవియ పుట్టుగుట్టులన్." మంచు. తెలుఁగుపాలుపు. ౧.

సోదనదీవె-సోదనదివియ. రహస్య. ప్రదేశములను చూపు దివియ "ము. కొమ్మకొమ్మ నిరంతరమున్ సోదన దీవె లెత్తుడు." ఉ. హరి. ౨ ౯౪.

సోమరిపాటు = సోమరితనము. "ధాత యధోముఖుఁడై వనంబునన్ సోమరిపాటు భీతియును జూచెనెకాని సరోజమూల మిదియుక నున్నదంచు." శ్రీరం. ౩.౧౩౦.

సోవతము. క. సోతవం బలి; ఆహారము. "ఉ. వీమఁగఁబంపు వారుకములీఁదగు నిందులనేఁకవనరెన్ గానవె సోవతంబునకు." కు. సం ౧౧.౫.

హే.

హేమాహేమీలు. దే. విు. అధికులు; గొప్పవారు. "శా. తేవాభేదములేదు నిందునధరా శాక్కింత మాత్రంబు హే, మాహేమీలు ఘటాఘటిలతిరథుల్ మాంధాతృపాలములు లేలావీ నాథిక భావముల్ తరపరాదంచున్ విశాలుండనై." పరావ. ౧౦౭.

హొ.

హొయలుకాఁడు. దే. వి. అందగాఁడు. "ఉకదనీకనగల్పు హొయలుగాని." (తం.) ఉషా. ౩.౫౨.

శ్రీ

శబ్దరత్నాకరము

అనుబంధము

అన్యదేశ్యములు

అ.

అంబారీ. వి. (హిం. అంబార్.) తొట్టి. ఏనుగు వీపుమీఁదనుండెడు తొట్టికి మాత్రమే పేరు. "గా. శ్రీరంగట్లు కరాగ్రపైడి అంబారీ మావటి కొంచు నంబారినెక్కి." రంగా ౧ ౧౬౧.

అఖాతివాసు. వి. (అఖ్తివాస్; మహా.) పెద్దతివాసీ; పెద్ద రత్నకంబళి. "గీ. ఖాతురా ఆంబుఖాన మఖాతివాసులు." రాంగ ౫.౩౫౪. (బ్రౌ. ని.)

అగాడీ. దే. వి. (హిం. అగాడీ.) గుఱ్ఱము ముందుకాళ్లకు కట్టు త్రాడు. "శా. శిరై మీరు ధనాకరీకరమహోత్సై ఆరా కొంచులంబారినెక్కి నవాబి మీరుఖుసి ప్రేమున్ రాచబిరాదీ యగాడీ రావుతులయి పునరప్పడు గడిన్ డీల్లైరిపుల్ దాటి కేజారై పోదురు కృష్ణభూపతి విజోజారాజరాజాగ్రణీ." (కళింగ చాటువులు.)

అడితి. దే. వి. (హిం. అడ్తియా.) దరుగు. ఇతరుల సరకులను అమ్మి పెట్టుటకును వారికి కావలసిన కొని పెట్టుటకును ఏర్పడిన గాదికట్లాడి. "సరుకులవల్ల దీని పుచ్చుకొను వారుకు చెప్పక నడితి పుచ్చుకొనుము." నీతి చంద్రిక వి. ౧౯౬.

అత్తరు. వి. (హిం. అతర్.) (అత్తరుల.) సుగంధ ద్రవ్యము; వాసన ద్రవ్యము. "శీ. తమపదిగను మంచి గంధంపు గోరటుక చిన్నారి యరప నుత్తరుల కుప్ప." రవి. ౫ ౧౮౯. (బ్రౌ. ని.) 'అత్ర్' 'ఒత్తర్' అనునవి పారసీ భాషా రూపములు.

అమలుదారు. వి (హిం. అమల్దార్.) రివెన్యూ వసూలు చేయు అధికారి. (బ్రౌ. ని.) "గీ. విజయనగరవీంద్రుడో విజయనగర రాజరాజాధిరాజని రాజ్యమందు మనులు మెచ్చక మల్లారు వని యొకర్తి." రఘుపతిరాయచరిత్రము.

అరతాబు. వి. అరతాళ్ల కాగితము. "సీ. ఖాదిల్లుసరి రెండు బందులు అరగొణ్ల సరతాబసంగ పోటులరుమంచు" కే ర ౫౯.

అరబంద. వి. రెండు ఖరదులు; రెండు పొరలుగల కాగితములు. "సీ. ఖరతరబంద నా బందులో నగమెచ్చ." కే. వ. ౫౯.

అరబ్బీ. దే. వి. అరేబియా దేశమందలి గుఱ్ఱము. "మ. విరుదుల్ దక్షిణ నిర్దయా హా యరబ్బి నెక్కి." రంగా. ౨.౨౧౦.

అరాబా. వి. హిం. వి. ఫిరంగిబండి. "గీ. బారుదీర్చి నరసు నరాబా తెప్పించు." "శ. ...అగ్నియ కొలువుండ యూతుయ మైన యరాబా పొంపెన్న నిశ్చరా దిక్షితిన్." రంగా ౧.౧౮౪. ౨.౨౭

అర్జి. (హిం. అర్జీ) మనవి, దరఖాస్తు. "గీ. బిరలు మన కర్జీలిడి వారికి మన పెట్టుగొనక నడిచిపోయిరి." జాత. ౩౭౬.

అల్లా. వి. తురకల దైవము. "ఉ. అల్లాచరణంబులాన." రంగా. ౨.౫౪.

అవుతుఖానా. వి ఉ. వొంకఖానా. స్నానవాటిక; తొట్టి. "వ. పుష్కరిణీ వరిలవరి గొన్న సన్నజాజి అల్లుల మల్లెపొల్లు కలుగ దప్పరంబులును దప్పరంబుల యెదుట నిద్దంపు ముద్దిదిద్దు జానెడు నవుతుఖానా నిండి దండిగ పంలరంబున మిప్పలించు గొప్ప జల యంత్రంబులును." వర్ణ. ౨.౫౭.

ఆ.

ఆన. వి. ఇది క్రీస్తు శకమునకు గుఱుతు. "ద. యిలుగార వచ్చె నాన వరుసన్నిదివందల యున్నదాకులో." వ. రా త్రి ౩౦౭. ఆన A'na meant for Anno Domini : it answers to A.D. Thus ఆన ౧౮౫౨ లో న వత్సరము (A.D. 1852.) (బ్రౌ. ని.)

ఆవర్జు. వి ఆసామీలచేరి యిచ్చిపుచ్చుకోలు లెక్క. "సీ నగదు చిట్టా వ్రాయక దాని లెక్క జమఖర్చు వెత్తోల వావర్జ వేయుదాని." కే. వ. ౭౬.

ఆసామి=ఆసామీ. "సీ. తరిపీట్లతో సావ్వ పాలుకు దిహాయ యాసామి వారితో భాషింపగ." కే. వ. ౭౭.

ఆసామీ=ఆసామి. "సీ. గాము గాడాంతో గడుసరా నెల్లంగ దొడరి యాసామితో నెనంగ." కే. వ. ౫౦.

ఇ.

ఇనాము. (హిం. ఇనామ్.) బహుమానముగా నొక వ్యక్తికి రాజు ఇచ్చిన భూమి; బహుమానము. "సీ. ఇతియయాక మరాళీలు నాయూక్షరము నామిచ్చి నడచు సన్నంపు నడలు." వరాహ. ౪ ౧౫౯. (బ్రౌ. ని.)

ఇస్త్రీ. దే. వి. చిన్న యినుప పెట్టెలో నిప్పులుంచి బట్టలమీద రాచి మడతలు చేయుట. "ఉ. ...ఇస్త్రీ యిచ్చిన దోయ మెన

భరియించి భూదానమునూలున్నైది." (తెనుగునాడు. నివిధాగ్రి త్రిశంక.)

ఈ.

ఈనాము = ఇనాము. ఈతన్నరంబులు శైలర్తు సుతంత్రు లకు శ్రోత్రియాగ్రహారంబు ధారాదత్తం. ౧౨. ధారాపూర్వకమైన వింశ్రగొంత దేవరాయులకు ధన్యములు. "సీ. రంగరాయని గారలా మొనగాంచి భూముఖముగ." (1445 క్రీ. శ.) శంభుని అధ్యక్ష రామాయణము.

ఉ.

ఉత్తర సర్కారులు. వి. బ. తెలుగు దేశము న కుత్తరముగాను, ఓఢ్ర దేశమునకు దక్షిణముగానున్న అయిదు జిల్లాలు. (గంజాము, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలు) "ఈ ఉత్తర సర్కారుల నక్కృతముపై రాజ్యహింద్రముండు." వ. రాప్ర. ౨౫.

ఉలుపా. (ఉ. ఉలుఫా, ఉల్ఫా) బహుమానము. "వ. అది మృత రండుల ప్రకారముల్లనె పీరలు భూపగారి సంపదలకే రాజాగారు ఉలుపా యొసరించిన యట్లు పింతెచేసె." శర. ౬ ౧౩౩.

ఏ.

ఏకభోగపు మిరాసి. భూమిని భరించు, ఒకనికే యుండునట్టి మిరాసి. "గీ. ..సంగురి మల్లమంత్రిచే వ్రాసి యొసఁగ గ్రామనియె వేయక్కనేక భోగపు మిరాసి." (జాగ్నశక్తి పరిణయము.) అవతారిక.

ఏకరంగి. (ఉ. ఏకరంగీ.) ఒకే రంగుగల మొకమలు. "గీ. హెమ్మ ముత్తెపు గద్దియనేకరంగి ముకుమ్మ అలకర చెయ్యాది." శశాం. ౪.౨౦౨. (వ్రా. ప్ర.)

ఏరాది. వి. గుఱ్ఱపు పిల్ల; (ఇరాను దేశపు గుఱ్ఱము.) "గీ. అరబు సున్న యుత్తమాశ్వములకు నేరాదిలే భర్తృథుని తురంగములు." రంప్రా. ౧.౪౩.

ఓ.

ఓకు. దూర్భితి; (కేరాలాపం.) "హోకువేని మరి చూస్తున్నారు బాసి దొరగారు." (ఫూకు అని ముద్రితము.) బొబ్బిలికథ. ౭౬. ౫౦. (వ్రా. ప్ర.)

క.

కంథాగాము. గుఱ్ఱము; అఫగనిస్థాన్ పైనరిహద్దుగల దేశము. ఆ దేశమునుండి వచ్చిన గుఱ్ఱము. "శా. రింఖాపాత ... ప్రేంఖ ద్వాత ... నైశ్చంఖల్య ఉపైర్వక్ర కంధాగాంబు గదల్చినాన ప్రుడు." విరం. ౪.౧౨౫.

కందాచారము. (ఉ.) (కందాహార్.) (సం. స్కంధాచారము.) సైన్యసంబంధమైన లెక్కలు వ్రాయుట. సంజయ తిమ్మరసు "కందాచార లేఖకుండై." తారా బ్రహ్మ రాజీయము. అవతారిక.

కచేరి. ఉ. (కచేహరి.) కొలువుకూటము; అధికారి. విచారణ జరిగించే యిల్లు. "త. యుపన జనాకరంపనము హైదరుబంగు కచేరి చేరి." రంగ. ౨.౬.

కచేరీ = కచేరి. అధికార వ్యవహారములు జరిగే స్థలము. "ఉ. కొత్వాలుల్ [illegible] కచేరి [illegible] భద్రధూళి బిదాతా రాజరాజాగ్రసీ." (చాటుపద్యాలు.)

కచ్చేరి(రీ) = కచేరి. "శా. ఔరంగజేబిదేగా నాకలయుంచోటి! పిల్లనుంచుమ్మ" (పాణిగృహీత.) "సీ. బొడ్డుగాంగులు చెప్పుచున్న కచ్చేరిల అందగాండ్ర సంఖ్య గొంచెమనిరి." వ. రా. ప్ర. ౨౪.

కటాయించు. స. క్రి. ఎగఁబెట్టు. ఎగవేయు; అపహరించు. "సీ. సైనికులకు రాక కటాయించి యొంగొడ్డి ముల్లె బల్కుచుండినారు." రంగా. ౨.౧౨౦.

కనాతి. హిం. కనాత్. బట్ట; కనాతిగోడ. మొ. వి. బట్టతో సేర్చబడిన గోడ ప్రాకి. అం. భా. ౯౩. ౧౫౯.

కన్నోజి. వి. కనోజి ప్రదేశపు భాష. కన్యాకుబ్జము. (ఉత్తర హిందూస్థానము.) "గీ. అశ్వతేటుగు కన్నోజి మొదలుగాఁ దెలిసి వ్రాయ." యయా. ౧ ౪౭.

కమాను. వి. ఉ కమాన్. విల్లు; ధనుస్సు. "బంగరు గట్టు కమాను పాదుపాదారి!" రం. రా ౧.౫౬. "కమానుల్ బాణల్ గట్టి." రంగా. ౧.౧౫౯.

కమ్చీ (ఉ. కమ్చి.) కొరడా; గుఱ్ఱముల కొట్టుటకు నుపయోగించు సాధనము. "శా. ..దార్థిమాధేను కమ్చీకోట్టందు జరాతు రంగలుకు కేళిసల్కు." (చాటుపద్యాలు.)

కర్తారుఁడు. వి. (అర. కర్తార్.) తురుష్కుల పెద్దఁడు; అల్లా. "సీ. అవి పాండవులకుడి యుట దక్షిణంబున గర్తారుడుండు తుర్కల మసీదు." క్రీడా. ౧౪౯. "కర్తారుండనుచున్ దురుష్కులు మొదల్లాగాఁచ్." విప్ర. ౩.౫౦. యయా. ౧.౧౬.

కలందాను. హిం. వి. (హిం. కలందాన్.) కలములుంచుకొను పెట్టె. "సీ. పదికట్టులా మొలసిడిన కలందాను పాత్రాగ్రముల ప్రలు దక్షరంబు." హంస. ౨.౨౯. "సీ. కలందాన్ని ప్టైలును." వేఁల. ౬౦. "సీ. ... తగిన పాయ్యా కలందాను చెంతనుబిల్వ." శే. వ. ౭౭.

కలము. వి. హిం. కలమ్; లేఖని; వ్రాఁత కుపయోగించు సాధనము. "సీ. ... కలమును కలము నాఁగనదర్పు." అం. భా. ౨ ౧౭౯.

కణపకలము. వి. కణపగాడ చేసిన కలము. "సీ. లేములు కది కాత్తు లెక్క పత్రము వ్రాయు మున్ను తురుష్కులు తన్నె కొక్క కణపకలంబు యోగ్యములంచు నెంచిరి వ. కణపకలంబు హస్తమున గైకొని వ్రాయమేలగన్." శే. వ. ౬౨, ౬౩.

కా.

కాగలము = కాగితము. "కాగతమునంగ." విప్ర. ౩.౨౪.

కాగితము = కాకితము. కాగజ్; పైపా భాషాపదము. సం. కాగదము. "ఉ ... పారసిభాష వ్రాసిన కన్నులపండువై తనరు కాగితమంతయి వర్ణవర్ణకుల్." ధేను. ౧.౨౩.

కాజా. వి. గుఱ్ఱమునకు పైనివేసిన జీను. "కాజాబాన్ధి ఫలితపుల కొమారురు సంబ్భాధ్ కేళిందవికొంపుచున్." రంగా. ౧.౧౫౯.

కావా. వి. (హిం. కావా.) అశ్వముండలా కారగతి. "క. అనవ మగు గిరావళి యొవలిగతిం భ్రమించు వందంబులరేన్ గావాతి గతు మారుని మాళ్ళుఆనాపథుము నికలుండలగుల్." క్రూప్రా. ౧.౪౧.

కావాకదము. వి. అశ్వమునడలాకారగతి. "శా. కేకికేక్కి గావా కదం బొలిపాలాను." (కళింగ చాటువులు.)

కి.

కిటికిటీ. వి. (ఉ. ఖిర్కీ.) గవాక్షము; దిడ్డివాకిలి "సీ. ఒకనాడు మేడపై నొంటిగా కిటికిటి తెల్లవిగిలించి తయిందువేళ." చాటు. మ పుట ౫౦. కిటికీ—అనియు వాడుక.

కితాబు. అ. కితాబ్; పుస్తకము; బిరుదు. "సీ. మెచ్చిపాద్షా కితాబిచ్చుటచే నజారత విజయానందరంగరాయ" ఆనం చరి. ౬౯.

కిముఖాబు. వి (హి. కింఖాబ్.) బంగారు పువ్వులతోగాని, వెండి పువ్వులతోగాని కుట్టిన విలువగల యొక విధమైన పట్టుబట్ట. "సీ. పులితోలు జరిగపూవుల హెచ్చు కిముఖాబు గొప్ప తనమున గొప్పుచేసి." పాండు. ౫ ౧౪౯. "వ. కంటెపూవుల కిముఖాబువంటి పారువన్ బదుగొట్టు వెడందపావడన్." మల్లు. పు. ౪.౧౯.

కు.

కుతినీ = కుత్ని. ఒక విధమగు పట్టుబట్ట. "సీ. కుతినీగుడారు... జరబాబా చందువా." లక్ష. ౩.౧౬౧ ౪.౪. "కుతినీతలాడ." ప్రబంధ. ౬౦౫.

కురిచీ(ర్చీ). వి. హిం. కుర్సీ కూర్చుండుట కుపయోగించు పీఠవిశేషము. "సీ. పట్టెవల్లె మురటీలు మేలైనట్టి కురిచీలు." లక్ష. ౧ ౬౧. "చందమామురాతి కురిచీలు." రంగా. ౨.౧౧౩.

కురిచీపీటలు. కురిచీవలె ఎత్తుగాల్ల గలపీటలు. హ్ర. వి. ౩.౭౫. "కురిచీపీటమీద కూర్చున్న బావ మామామ లొచ్చేరు మును బంపుతార." (జానపద గేయము.)

కూ.

కూచీసేయు. (హి. కూచ్.) దండయాత్ర వెడలు. "శా. ఆరాజు కూచీచేయించి నమంచిత్తాత్తబంజిత్ సేనానమేతంబుగా." రంగా. ౨.౫౯.

కూర్నిసాతు. వి. (హిం. కుర్నిశాత్.) సలాము; వందనము. "గీ. గుడిగుడీ ధూమపాన విఘూర్ణమాన లోకదృగపాంగ హైదరు జంగుగాంచి నవరుకుజరానుమించె పాన్నాదాని జాతి మూకడు కూర్నిసాతుచేసి." రంగా. ౨.౫౭.

కో.

కోజా. (హిం. ఖోజా.) షండుడు; రాణివాసపు కావలివాడు. "సీ. కొఘలు ఇరుగంగ వెనుదలారులు పట్టి ఖోజానుచేసిరో శక్ర తనము." భోజ. ౪ ౩౧౯.

కౌ.

కౌలు. (హి. కౌల్.) రాజాదులు; ప్రజలు మున్నగువారికిచ్చు నాడంబడికె; అభయపత్రము. "సీ. కౌలు సభయపత్రాలిచ్చి యులరుచుండు." అం. భా. ౨ ౧౯౯. "గీ. కౌలు గానిచె నమటయు కంటకంబె." రంగా. ౨.౧౫౫, ౧౭౧, ౨.౧౫౩.

ఖ

ఖజానా. వి. హిం. ఖజానా; ధనాగారము. "నగరాగర్భము దక్కనేయుడు ఖజానా నింపుచుండంగన్." రంగా. ౧.౧౪౧.

ఖత్తు. వి. (హి. ఖత్తు.) దస్తూరి. "వ. మదికిలేని ఖత్తు మదిఁ గూటమిరాలని పొత్తు మత్తైబన్ పెదుగని పత్తు ముక్కుడికి పెమ్మెం కిచ్చెడిసత్తు." చాటు. ౪. ౨౦౬. పా.

ఖరీదా. వి. ఖరీదా; అధికారి. "మ. ఖరదా జవాబు నెలపెన్ ఖానుండు." రంగా. ౨.౯౩.

ఖర్చు. (ఉ. ఖర్చ.) వ్యయము. "వ. అక్బర్ దఫుటకు ఖర్చు నగరి." జాన. పూ. ౪.౯౦.

ఖరాబు. విశే. (హిం. ఖరాబ్.) చెడ్డవాడు. "సీ. చలపట్టిసేయు వైరుల ఖరాబు." చాటు. మ ౧౧౩ పు. "సీ. ఖరాబు, కూళ బందెలమారి ముండటి పాపాలకుద్ది థగిడి." హంస. ౫.౧౦౩. వ్యవ. పిరావతులవలన గాలితమంతా ఖరాబైనది.

ఖా.

ఖాతిరు. (హిం. ఖాతర్.) లక్ష్యముచేయు. "శా. రాజోక్తంగా సంతోషాత్మ బిడ్డమములం ఖాతిరుకుందురో." రంగా. ౨ ౯౯.

ఖానుఁడు, ఖాను, ఖాన. వి హి. ఖాన్ తురుష్క ప్రభువు. "ఖానలు దాగఁ జీకటులు చేసె." వసు. ౧.౪౬. "అధిభూత ఖానులల్కు విస్ఫురితాయతోద్యాంత సంతతికాత్త సంతసిల్లి." నరస ౨ ౨౦. "అయిను ఖానసింగంబు సకున్." యయా. ౩ ౧. "అ మూలల్లని ఖానుఁడు." రంగ. ౨.౪౯.

ఖాన్నిఘూలు వి. ధనముగొల్లు పనులు. "త. ధయంపదఁ జెంతటిఖాన్ నిఘూలకున్." రంగా. ౨.౩౨.

ఖాన్సవాలు. ఖానుని స్వంతదిబ్బంది. "మ ఒక్కొకడే చాలున ఖాన్సహోల ధళజాల్వందించిరే." రంగా. ౨.౨౩.

ఖాణాదిను. హిం ఖానా. అశ్వదులకుఁ బెట్టెడు ఉలవలు; లోనకువాని భక్ష్యము; దాణా. 1. "తేమావిమోరాకు ఖాణాదిను పులుగుల రొదలు." రంగా. ౧.౧౫౦. 2. "దిగురు ఖాణామేటి కెన్." లాం. ౨.౧౧౪.

ఖాణము = ఖాణా. "సీ. నెత్తమ్మిమూఁడుల ఖాణంపుతురికి నడుత." ఉ. హరిశ్చ. ౩.౧౩౧. "క. దక్కొరయే ఖాణముగాఁ గలిగిన కంఖాణపుతోర." విజ. వి. ౧ ౬౨.

ఖాయము. వి. స్థిరముచేయు; ఖాయముచేయు; ఉద్యోగములో స్థిరముచేయు. "సీ. తన యీలుబడినైన తాళ్కొలికు మూర్పు లిపుడు ఖాయమొనర్చి యలయిమించె." వ. చా. ప్ర. ౧౩౩.

ఖాళీ. హి. ఖాలీ. (లి) ఉత్తది. "మల్లడీ ఖాళీచేసి యుథేచ్ఛ నేగు మని." రంగా. ౨ ౧౪౯. "కోట ఖాళీ యొనర్చుట కొటినలు." రంగా. ౨.౧౪౯.

ఖావందు. వి. హి. ఖావంద్. (ఖామందు.) "శా. మల్లడీ ఖాళీ చేసి యుథేచ్ఛనేగుమని మీ ఖావందుకున్ వ్రాయుమా." రంగా. ౨.౧౪౯, ౨.౧౭౪. "మ. అధికారంబువహించి వచ్చిన మహావాహిని ఖావందకు."

ఖాసా. అ. ఖాస్. సొంతమైనది. "సీ. సాధువిశ్వేశ్వర లక్ష్మాసయ్యంబుల నెలమిఖాసాలంకి కిచ్చినాళ్లు." చంద్ర. వి. ౧.౩౨.

ఖి.

ఖిరదాబాదా. "మ. దివాణాన గొప్పరులై ప్రత్యూరి సీమలెల్ల ఖిరదాబాదాను గావించుచున్." రంగా. ౧.౧౪౧.

ఖిరదారు. కృషి; వ్యవసాయము లెక్క. "సీ. మునవ్వంపు మునదరు మమ్ముగా ఖిరదారు నిల్పియాక్రింద బింకి యమర్చి."

ఖల్లతు. (ఖల్లత్.) "ఖాళువుర్వాడి దిన్నె తాళులెల్లను నవాగరి వేగరులకు ఖల్లతులిచ్చి." వ. ర. చుల. ౨౯౫.

ఖు.

ఖుదా. (హిం. ఖుదా.) స్వయంభువు; దేవుడు. "గీ. రాయలకో బోరి గెలువ మనకు శక్తిమిద్దిన ఖుదా యున్నవాడు." కృష్ణ. ౩.౨౬. "ఖుదా నిన్నెట్లు గాచించెడిన్." రంగా. ౨ ౨౫౨.

ఖుసి. (హి. ఖుషీ. సంతోషము.) "ఉ. ఖుసిన్ మీఱ సురధాణి యందు గొలువై కూర్చున్నచో." పార. ౧.౨౨.

ఖూ.

ఖూబు. అవ్య. (ఖూబ్.) సెబాసు; బళి. "ఉ, అప్పుగావా లెంబేల ఖూబు ఖిలుఁ దోయ్యారంబు." ప్రబంధ. ౪౯౪.

ఖే.

ఖేటించు. స. క్రి. పా. ఖేటా; విడిచిపెట్టు. "ఉ. మీరాగ ఖేటింపు దస్త్రకములఁ దప్పించవలయు." రంగా. ౨ ౧౭౪.

ఖై.

ఖైదీ = ఖైదు. వి. చెఱసాలలో నున్నవాఁడు. "ఉక్కిరిబిక్కిరి పిల్లలైల్ల మళీ ఖైదిలైరి నర్దారులున్." (సాంఘికమహ శ చాటువు.)

ఖైదు. వి. (హిం. ఖైద్.) చెఱసాల; కారాగృహము. "గీ. తాను చేసిన యట్టి నద్దమ్మునకును గర్తగా శిష్య బట్టు నొక్కనిఁ గల్ప నమ్ము చేసిరి వారికి నమ్మగారు ఖైదు శిక్షను విధియించి గలదు యును." జాత. ౫౬.౩.

గ.

గంజా = గంజాయి. (హిం. గంజా) "సీ. సారాయి గాసెం గంజా బాడుల్ దిమ్ముం చు సంగడుల్ పడి గొల్లలాడి దనము" ముకల. ౧౪౧. "గంజాకోరనము = గంజా అమ్ము అంగడి గంజా కోరనాయు." ముకల. ౩.౧౦.

గంజాయి = గంజా. గంజాయి పత్రితో చేసిన పదార్థము, బంగు. "ద్వి. గంజాయి దినెనేని కలుద్రావెనేని." ద్వి. వారిశ్చ. ౨.౧౯౯. పా. "క. గంజాయి త్రాగితురకల సంజ తులఁ గూడితల్లు దలిగొన్నావా అంతెల గడుగా! ఎక్కడి కుంజరి యూథంబు దోమకుత్తుఁ బొచ్చెన్." మనుచ. తెనాలి రామలింగని చాటువు.

గంజీఫా చీట్లు. 'గంజీఫా' అనునది; పేకాటవంటి ఒక యాట, పేక ఆటలోనుండు చీట్లకంటెను యుండు నుండును. (బ్రౌ. ని.) "పండితరాయలి అలసుగూర్చి గంజీఫా ఖేలనమ్ అను పుస్తకము వ్రాసినాఁడు."

గరీబులు. వి. (హిం. గరీబ్.) పేదవారు; వరాయివారు. "సీ. వినిట్టడల వటునల్ గరీబులు." రా. వి. ౫.౧౩. Poor; mild; humble; A stranger. (బ్రౌ. ని.)

గలబ. వి. (హిం. గలభ. గల్బా.) అల్లరి; గందరగోళము; కలత "వ. ఎల్లజనులు గూర్చుండి నిదిగల బత్తుట్టుకుండ నిదనిదంకల వరుల నిలిచి." జాన్. ౬ ౬౪, ౬.౩౦. "సీ. గలబగాకుండి చేల్పుల నొక్కనొక్కని భవరాజ నెలిసుండి యునున్నవాఁడు." ముకల. ౨.౬౧.

గలబరించు. అ. క్రి. (హిం. గలభ) = గలభరించు. "గీ. గగనయాన వేగంబున గలబరించి కదుపునించంగఁ గ్రోలిన కరుల మధుల గ్రక్కితో నాఁగ." శివరా. ౩.౯౨.

గలీబు. వి. (హిం. గలాఫ్) 1. తలగడ మొదలగువానికి తొడుగు. 2. కత్తి యొఱకు తొడుగు గాసెన గోసెన; "తేఁ బసురాకు నిద్దవు గలీబునుంచినపట్టురేకుపూండా." దశా. ౭ ౨౧౦ వెండికొండకు నీ కత్తి పెలిగలీబు గలేబు అని వ్యవ. (చాటువు) "సీ. కాశ పరూడ్యాదిక గొలుల గలీబల." అం. భా. ౨ ౨౧౫

గమ్మత్తు. వి. హిం. గమ్మత్; చమత్కారము; వేడుక. "క. గమ్మత్తు చిమ్ము నా కథఁ గ్రమ్ముఁ దెల్పెదను." సాంక. ౨.౬.

గస్తు. ఉ. నగరి శోధన; గస్తు తిరుగుట. "సీ. కదుగడిపై పలంగను చుట్టు సెల్లెడ గస్తు గ్రమ్మఱునట్లు గట్టివలచి." రంగ. ౨ ౧౯౯.

గా.

గామగానాలు = గ్రామవారి లెక్కలు. "సీ. గామ గానాలతోఁ గమకిరాజల్లంగఁ దొడరి యాసామీలతో నెనంగ." శే. వ. ౫౦.

గు.

గుడిగుడీ. వి. హుక్కా గొట్టము. "గీ. గుడిగుడీ ధూమపాన విఘూర్ణమాన చకిత దృగపాంగు హైదరు జంగు." రంగా. ౨.౯౫. "సీ. ఎలమినో పొమయాలల పెద్ద జాలిలు గుడిగుడీ లుగఁ జేసికొనెడివారు" సిం. వార ౨౦.

గుజరానుపఱచు. స. క్రి. హిం. గుజరానా; ఇచ్చు; సమర్పించు. "నజరు గుజరానుపఱచె పొన్నాకదాని జాలెము." రంగా. ౨.౯౫.

గుజరాయించు = గుజరానుపఱచు. ఇచ్చు; సమర్పించు; "అర్జుదాస్తు గుజరాయించెన్." రంగా. ౨.౧౪౬.

గుజరీ అంగడి. గుజరి, గుజరి; గుజ్రీ, బజారు. స్థలము, సాయంత్రము తెఱచు అంగడి; దొంగల బజారు. వి. శా. ౧౬౧. చుట.

గురుదా. కత్తి; ఖడ్గభేదము. "సీ. గుర్రాతి గురుదాలు గొలుపు జాన్ ముర్కాలు." ఖడ్గ. ౭౦. (బ్రౌ. ని.) శబ్దం. ౧.౯.

గులాము. వి (హిం. ఘులామ్) 1. దాసిన; దాముఁడు; దాసి గులాము సాటన్న (కాళి. శ.) "క. అత్తకు నరిచేరినను గులాము గులాము." (నూరుని చాటువు) ౨. బిచ్చము. "గీ. ధాన్యమునిప్పి గులామిత్తి దాన నిత్యమేతలంబునఁ దాన్యయంపాక మూదరించు." జైన. ౨ ౧.౨౨. "వ. అలనరో యుండు వీరు గులాములనుకున్ అనవద్దు." ౨ ౧.౨౯.

గొ.

గొంగడి = గొంగళి. (మరా. ఘొంగడ.) వి. కంబళి; ఉన్నితోనేసిన దుప్పటి. "క. గొంగడు తెరుదగ నైచము." భాగ. ౧౦. భా. ౪౩౭. "ద్వి. గొంగడి ముసుగిడికొని." ద్వి. వరద. ౫.౩౫౩. పా. "క. అంగీలు వస్త్రదంబులు...గొంగడి పరిపోలవన్న గవ్వల చెన్నా." గువ్వల చెన్నశ. ౧౦.

గౌ.

గౌరీ. వి. హిం. గౌరి; తురగల సమాధి. "శా. తీర్థక్షేత్రములను, గవిత్తొన్నరుల మా యుంటి ప్రవర్తించుఁ దిఖ్ఖాతకూని యుటంచు

ముస్నెమము సంప్రార్థించి తప్పింత రాజ తల్పించి వయోను యమ్మగని మా చిత్తంబులేకున్న గోరీకట్టించమె కాక విభ్రత కర్పిన్నేదు పేలాపురిన్.'' నాసా. ఉ. ౪.౨౦.

గోలీ. వి. తుపాకి మందు. "సీ. ఘనభేరి కాళ్వనుల్ వని గుండియలు బ్రీల బ్రాలు మంట్లకు గోలీలు చేసె." వసు. ౧.౪౭.

గోషుపేషు. (గోష్ పేష్.) పాగామీద పాగమునాటు కట్టబడిన వస్త్రము. "చ. పాగడ పేజారు చెంగలువ బొందలమేలి పుల్స్వ ఠట్టి వంపగి విరితేట మల్లెన వపాగ శిరమపు గోషుపేషుమేల్ జగిలోగడాలు." పాంచ. ౪ ౯౭.

ఘి.

ఘిరాయించు. స. క్రి. (హిం. ఘిరానా = ముట్టడించుట.) ముట్టడించు. "గీ. అపుడ రంత్ర శ్రుతి ప్రధుజాక్షి వదినికడసి కొంకక పడవాట్లు దండు వెంటగడి ఘురాయించ జైన మల్లండిటంచు సైనికులెల్ల మోహాము పొటేరపుడు." రంగా. ౩.౯.

ఘో.

ఘోషా. (హిం. గోషా.) రాణివాసము; పరులకు కానరాని కుంకుట. "శా. ఘోషాలేదట రాజరాల్ప ధరణిన్ గొంపొమ్ము సన్నంచు." నాసా. ఉ. ౧౨౦.

చ.

చందు. (హిం. చంద్.) మకరాలడైనము; చంద్రుడు. "చందు దూచి విరహాణియ కాంతుపై డగాసా యొనర్చె యుత్తరాయణము" పాంచా. ౨ ౧౦౩.

చందుగు. వి. (హిం. సందూక్.) సొమ్ములురా సగుడని దాచుకొను చిన్న పెట్టె. "కూర్పు రొక్కము సందుగుల క్రిక్కిరియం గ్రుక్కి." అం భా. ౨.౭౯౭; వీలా. ౩.౯౬; కుక్కు. ౪. ౯౧.

చ.

చబుకు. వి. (హిం. చబుక్.) కొరడా దెబ్బలు. "గీ. చబుకు పోడులు మోలకై జారొనర్చి చిత్రభా. ౪ ౬౩. వర్తన్య చబుకుల పాలు చేసి" రశా. ౪ ౧౧౭.

చా.

చాడీకోరు. వి. (హిం. చాదీఖోర్.) చాడీలు చెప్పువాడు. చాడీగొట్టు చాడీగోర్లు. (చాటువు.)

చాక్షిమా. వి. "శా ...రిగాబు చార్జిమా భేము." (కవిం గ చాటువు.)

చి.

చిల్లా. వి. రోజావారి లెక్క. "సీ. సగదు చిల్లా ప్రాయుం దసురికిజమఖర్చు." "సీ. వాడమై చెప్పేందు సగదు చిల్లా చూచి." వే. వ. ౭౬, ౭౯.

చె.

చెకుముకి తుపాకి. చెకుముకి రాయితో చేసిన తుపాకి. "చెకుముకి తుపాకి పొటను." రంగా. ౧ ౧౪౫. ఉ. చెకమక్. (బ్రా. ఇం.)

చో.

చోపుదారు. హిం. చోప్ దార్. వెండి బెత్తమువాడు. "స్ఫురదుల్ దూపుమం జోపుదారులు సకేబుల్తో చేరికే పోరు గాచికురు" శ్రీ. కృ. దా. ౨౪

జం.

జంగిలు. "మ. ...ఖానుండు దర్పించి దారుల బంచెన్... గూడంబుగా నేకి తొల్మెలిఖల్లా సలు దిక్కులారని తదాధీంతగిని స్ఫూర్తి జంగలు ఝాడీ, మయిదానులన్ దలిసి రంగా గాయనిం గాంచుమన్." రంగా. ౨ ౧౪౧.

జ.

జబరదస్తీ. బలాత్కారము. "జబరదస్తులెల్లడు ప్రాసజాలు." చాటు. మ. ౧౦౩. పుట. (బలాత్కారము చేయువారు.)

జబురుజంగు. ఒక విధము ఫిరంగి కృష్ణ. ౪ ౫౬.

జబ్బు. పె. జబున్. చే వి. రోగము; చెడిన; రోగము; బీరము; చెందిన. ఈ కార్యము జబ్బుగా ఉన్నది. రసహీనమైనదని అర్థము (బ్రా. ఇం.) "క. జబ్బుగనుండి యమునియను దెబ్బది రెండేండ్లు." వ. చా. ప్ర.

జమాఖరుచు (ర్చు). వి. (హిం. జమాఖర్చు.) "చ. కొంధవగ చంద్రసిద్ధిమల పంక్తిజమాఖరుచుల్ గణించియుంసను గాని కాలమున్ గనుం దప్పుడు తీర్చి లిఖించిన యాదిన వహి లెక్క బ్రాలకుం దెల్పగం లెక్క పరిష్కరించెన్." పాంచ. ౧.౧౪౨.

జమాబందీ. 'శా. ముందెల్లప్పటికిన్ గణింగమునకున్ మోతాదు గాంగన్ జమాబందీ చాప్డక లెక్కరూపీలు." "మ జమాబందీ విచారంబు." రంగా. ౨ ౭, ౨ ౯.

జమీదారు = జమీందారు. "మ. ..జమీదారుల్ దివాణాన కొప్పరులై." రంగా ౧ ౧౪౧.

జమీందారు = జమీదారు. "మ. .జమీన్‌దారుల్ దివాణాన కొప్పరులై ప్రభ్వర." రంగా. ౧.౧౪౧.

జముకాణము. వి. (హిం. జమ్‌ఖానా.) కూర్చుండుటకై మందమైన నూలుతో నేసి క్రింద పరచెడి ఆస్తరణ విశేషము. "సీ. ప్రథమాద్రి పథయందుం బఱచిన కెంపటు జముఖాణమునగ రాగము జనించె." మను. ౫.౪౦. జముకోళము = జముకాణము. "గీ. వీరి నీలాంబరము జముకోళముగను." ప్రబంధ. ౩౧౬.

జముదాడి. వి (హిం.) (జంధర్.) నిడుపైన పిడిగల కటారి; బాకు. "సీ. జముదాడి గల్పు నాజముదాడి యల్పమే సింగపుమెత్తి నా చేతి కత్తి." రామా. ౨ ౨౪. 'జముదాళి'—అను రూపము గలదు.

జమ్ముఖాణము = జముకాణము. "క. వినతుంటై తబ్బానన మునం జేరుత జమ్ముఖాణమునం గూర్చుండెన్." ప్రబోధ. ౪ ౧౩.

జరతారు = జలతారు. (హిం. జర్తార్.) వెండి మొదలగు వానితో మొలాము చేసిన నూలు పోగు; జరిగ. "సీ. మెఱుంగుం గుచ్చెలమీద జరతారు పనిమెఱు చెంగావి బంగారు చీరగట్టి వెడలె." పాంచ. ౧.౧౨౦

జరబాబు. (ఉ. జర్బాఫ్.) బంగారు బట్ట; నాజరా. "సీ. తక్కటి సన్నంపు జరబాబు గబ్బసంబ్ చాలం గొప్పదు జరాయాలు చారు. జరబాబు ఖండునా." ౧.౬౫. రంగ. ౧.౧[illegible]. (Gold Cloth.) ఇం. బ్రా.

జలతారు. జర్‌తార్; పె. బంగారు తీగె. జలతారి—అను రూపము గలదు. "శా. శ్రీరంజిల్ల గడానిపైఁడి జలతారి కుచ్చులి కెంపు." రంగా. ౧.౧౬౧.

జవాను. (జవాన్.) బం ట్రౌతు; (తొవరా) ఎవరి జవానులు మీరు మీ రెవరూ వంపగా వచ్చినారు; రామదాసు చరిత్ర. బ. జవాన్లు.

జవాబు. వి. (హిం. జవాబ్.) ప్రత్యుత్తరము. "ఉ. వానికచేరి ధీరత, వాని జవాబులు వాని చెద్దుముల్." రంగా ౨.౯౪. "గీ. వాడు కెదిరి కొంచింకను జవాబియఁగలఁడు." వాంక. ౧.౨౩౩. సర్కారు పారించు సరి జవాబు. చాటు. మ. ౧౦౩. పా.

జ.

జరి. పె. జర్ = బంగారము; జరీ = బంగారు సంబంధమైనది. వెండి బంగారముల తీరుతూసిన నూలిపోగు, సరిగ. "సీ. నిండు జరి చెల్ల సేటుకసైఁబ చెలంగు." కటివేల్పు శతకము. ౧౯.

జా.

జాగా. వి. (జాగహ్) స్థలము. "శా జాగాలోనుండక లేచి పొమ్మనుచు లేఖల్ వ్రాసి." రంగా. ౨.౧౫౫. (బ్రౌ. ని.

జాగీరు. వి. (జాగీర్.) "సీ. భరుసంతు దాదా బతరుల్ల ఫల లాధకారి కూరులకు జాగీరు లొసగి." వ. ర. పుట ౨౯౫. (బ్రౌ. ని.)

జానకీ త్రాడు. "జానకీ త్రాడ్ల కృశాను కీలఁ దెల్చి కలనూఁదిన తుపాకిల వారు." రంగ. ౧.౧౫౯.

జాలరు. వి. (హిం. ఝాలర్.) గొడుగు మొదలగువాని చుట్టు వ్రేలెడు జల్లిలో నగునది. "ద్వి. పైనొప్పరందుజా పటము నల్లదలఁ జానలు నవరించు జాలరుల్ మెఱయ." ద్వి. పారంగ. ౩. భా.

జి.

జినిసీ దిను. ఇం. ఒక విధమైన ఫిరంగులు. "జనిసీ దిను హా ఫిరంగులు యితమొనరించి." రంగా. ౩.౯.

జిమా = జిమ్మా. "మ. మనతోఁగూడిన కార్యమెల్ల తమ జిమ్మా యున్నదా రాత్రతం తనిధానంబును." రంగ. ౨.౭౬.

జిరాకెంప్రటంబారీ. ఎఱ్ఱని పట్టు. అంబారీ. జరాకెంపులంబారీ నెక్కి నవారి మీరు (కళింగ చాటువులు.)

జిల్లా. హిం. జిల్లా; మండలము; రాజకీయ విభాగము. "శ అనఁగ శ్రీకాకుళ రంజకమనఁగఁబరఁగు నిరువదియు రెండు జిల్లాల కరళ మీఱు రాజకార్యంబులకు నెల్ల రాజధాని." చెన్న. వి. ౧౧. పా.

జిలే. జిల్లాలు; రెండు రకాల పరిమితి. "సీ. దుగరగాలాలు పొందుగ జిలే యనసొప్ప." కే. వ. ౬౦.

జు.

జుల్మానా. అపరాధము; దండుగ. "సీ. వ్రాసి యా తరువాత వచ్చు జుల్మానాలు." "సీ. ఒదవు జుల్మానాలు మొదలుగాఁ గల వస్తు లక్షలిటిళ్లకో వారుచెవి." కే. వ. ౭౭, ౭౯.

జెం.

జెండా. (హిం. ఝండా.) ధ్వజము. "శా. జెండాపై కపిరాజు ముందు సితవాజిశ్రేణి." పాండవ విజయము.

జెజాయీలు. వి. ఒక విధమగు ఫిరంగులు. "సీ. చాల నొప్పెడు జెజాయీలవారు." రంగా. ౧.౧౫౯.

జే.

జేబు. వి. కోటు, చొక్కాయలో కుట్టియుండు సంచి. "సీ. ... ఇర్పవచ్చిన లర్చలిచ్చు జేబు." చాటు. మ. పుట. ౧౦౩.

జేరుదస్తు. (హిం. జేర్దస్త్.) దుర్బలమైన. "గీ. వారు తమ జేరు దస్తులో రారు నిజము." "సీ. జేరు థస్తునకుఁ దెచ్చినవాఁడనే గదా మరపోలకరపోల మర్పువడుల." రంగా. ౨.౩౩, ౨.౩౯.

జేర్బందు. (హిం. జేర్బంద్) నవారి గుఱ్ఱము ముఖ పట్టముననుం టంగువారుకు కట్టెడి. "శా. కట్టి జేర్బందు జరాతురా గలుగు కేతనెక్కి." (కళింగ చాటువులు.)

టా.

టాంగనా. టంగణ. వి. అశ్వములలో నొక జాతి. టాంకన్ దేశమున పుట్టిన గుఱ్ఱము. "శా. ... పిరాకి ఫారసీ దేశపున్ టాంగిస్గుఱ్ఱము నెక్కి" రంగా. ౩.౪౯

టి.

టికానా హిం. టికానా, స్థానము, ఉండేచోటు. "గీ. చదుపుల టికాన కమునలొచ్చని దుకాన మూర్త జనముల ప్రాపు." నావా. ఉ. ౪౯౪.

టో.

టోపి. (ఇం. టోపీ.) కుల్లాయి; పట్టలోనగువానితో నేర్పడిన కిరీటము. "అ. పారికదా ఐరోపపల్లంకఁ దోచిన వరము మిమ్ములగాక వలఁతి యగును పెట్టువారల పిడుగు వేసినఁ దలటోపి యాఁగునే వివేకమైన వలది." ఉ. పారి. ౪ ౧౬౬. (టోప్పి మంత్రితము.) "క. కలుఁగు మృగాశితంతు కృత చేలముతోఁ దగు రాటు టోపితో." రా. వి. ౪.౭౭. "గీ. ప్రజలు తత్తము కిటుకు, కుల్లా కుళాయి యనఁగఁ దద్భదము ..కొనఁ డోపినా పలరున థవ." అం. భా ౨.౧౫౫.

టోప్పి = టోపి. "సీ గగనంబు మీఁదికి నెగసిన భాస్కరు టోపీ మరాయి పెంద్రుకలనఁగ." (చిత్ర పరిశ్రమంద్రియము) "శా. టోపీల్వ ట్టివరాముల దొడిగ యిట్లో పొట్టకై వేసముల్." కం. గ. ౧౧ పా.

డే.

డేరా. వి ఢేరా పట మంటపము. "సీ. ... ఇర్వా పురంబులో ... నిద్దురఁబోవఁ బోరు వెలది డేరాఁ దొచ్చి బలువైన గుఱ్ఱంబు వెండి పళ్లేము పదివేలవరాల సొమ్ము దోచుకపోయిరి." చంద్ర. ర. ౧.౨౦ (బ్రౌ. ని)

డో.

డోర్యాలు. బ. (హిం. డోరియా.) చారు; కత్తిమీది చారలు. "క. తనుత్రువు గుడుమును వస్త్రము వనుత్రుగ డోర్యాలు నైదు దాయమును హేమంబును కల్పిత కలశుండను ఘనపైరుల కిరణము మిత్తి కైలాసపతి." ఖడ్గ. ౧౬.

డోలు. వి. (హిం. ఢోల్.) ఒక చర్మవాద్యము. "వ. ... ముఖ వీణె వాయి గ్రోలు డోలు ... లోనగున సంభ్యాక వాదిత్రత్రయ ప్రకంపరలు." అను. ౪. ౫. "సీ. ... కేరులు డోల్లు తప్పెటలు." అత. రా. యు. ౨౦౫. (బ్రౌ. ని.)

ఢి.

ఢిల్లి. (హిం. ఢిల్లీ.) ఢిల్లీ పట్టణము. భారతవర్ష రాజధాని. "గీ. పండువా ఢిల్లి రాదాది పట్టణములు." పాణ. ౧. "గీ. ఢిల్లి సుల్తానునకు లేదు సల్లవోష్టి." శ్రీదా.

ఢిల్లి. ఢిల్లీ ఢిల్లీ. – పల్లెకుపల్లె. "క. అల్లిటివి తోచునటి కవి తల్లజ రొవరించు గ్రంథతతి కిది పదుమా ఢిల్లీ ఢిల్లే పల్లెకు పల్లే యని చెప్పనట్టి పల్కులు వినమే." బుద్ధచరిత్ర. ౧. ౮. "సీ. ఢిల్లీ ఢిల్లియుఁ ఒల్లెయుఁ బల్లెయున్ లోకోక్తి చనుమా. తెనుంగులోను." వ. దా. త్ర. ౧౯.

త.

తక్సీరు. వి. (హిం. తక్సీర్) అపరాధము; నేరము. "గీ. మాయెడల నిట్టి తక్సీరు మాఫుచేసి" రంగా. ౨.౧౫౩.

తజవీ. (వి) జా. వి. తజ్వీజ = ఆలో చ్రా. చన మి. తజవీజ = తీర్పు, పరిష్కారము అని హిం ని తలఁపు; ఉదా. "గీ దానిఁ బట్టఁబూను తజవీజుఁగనుగాని పొవినిట్లు సేయఁజనదు నాకు." చంద్ర వి. 3.3౨. తజవీజలో మెల్ల రుజాపు చేసితిగదా నానా వగైరాల నాఁడు నాఁట రంగా. ౨ ౩౯. "ఉ రాజమాన్యహం విరులు దక్కనీలు తజవీజ కులాహిబులు." శ్రీ. కృ మూ. మాలి.

తతిమ్మా. "సీ. తను గ్రామములు వ్రాసి తరువాత నొక వింత మల్లిగైగొని తతిమ్మా లిఖించి."

తనఖా. వి. (తన్ఖా.) "సున్నరే మామిడి సుంపుల చిగురాకు గానంపు గమి తన్ఖా లొసంగి." తాలాంకనందినీ పరిణయము. వ. ర. పుట ౨౯౫.

తనాబీ. వి. తనాబి. చదరముగా ఉండు పెద్దగొయ్య దూలము "ర. తలుపులు, ద్వారబంధములుఁ బ్రాకులుఁ బెండెలు నాన మూల్ దవాబులుఁ గిటికీలు, దూలములుఁ తొంగులు" వ. దా. త్ర. 302. (బ్రా. మి.) ఇది అన్య భాషాపదముగా చూపు బడినది. పా. ౮౮.

తపాలా. వి టప్పాల్. అంచెలద్వారా జాబులంపుట. "గీ. ... ఈ తపాలాలు, పీ కిగ లిట్టి యచ్చు లిట్టి నాసేఫుఁ జీటులుఁ బుట్టఁబట్టి" వ. దా. ప్ర. ౬౫.

తబిసీళ్లు. "సీ. తబిసీళ్లతో నొవ్వ తాయాక దిహాయ యాషాది వారితో భాసిలంగ." తే. వ 22.

తమాము. హిం. తమామ్. పూర్తిగా. "ఉ. ... తమాము పెళ్లి సిర్పారొవరించి మక్కలి మరాతలందిరి చేరుమాలు" (శిష్టు కృష్ణమూర్తి మాలి.)

తలజాలు. తన్నులు. "సీ. ... తర్కారు." "సీ. తలజాలు రద్ద ఖర్చులు ధరఖ్ ఖర్చులు తొబరాతముల్ ధర్మ ఖర్చులాదిగా." తే వ. ౨౯.

తసిరీబు. తసలీపు (తస్‌లీఫ్) బహుమానము. "హైరాతములుసేయు కాలిచ్చు తసిరీబు." చాటు మ. పుట. ౧౦3. బ్రా.

తసిలీము. (హిం. తసిలీఫ్) బహుమానము. "మ. పాదుషారు తసిలీమ్మా ఇచ్చి." రంగా. ౨.౪౯. బ్రా. మి.

తా.

తాఖీదు. హిం. తాఖిద్. ఆజ్ఞాపత్రము. "ఉ. ... తగ్గతాఖీదులు వీరి పేరిట లిఖింపఁగఁ జేయుట మంచిదే గదా." రంగా. ౨.౭౯.

తాజా. (హిం. తాజా.) క్రొత్తదైనది. "మ. తాజా గులాబి బరుల్ గమి చేరత్రిత చిరి." (శలంగ చాటువులు.)

తాలీము. బహుమానము. "శా. రాజా జారుఁడు; మంత్రి విద్యయుఁడు నీ రాష్ట్రంబులో పెద్దలా కోడల్ గొండలు చేపరింప బడు సంకోచింప రివాన్ని తాలీముయరు." శలంగ చాటువులు. బ్రా.

తాపితా. (హిం. తాఫ్తా) మేలైన పట్టు. తాపిత, తాపితా, అను రెండు రూపములు గలవు. "సీ పచ్చ తాపితదట్టిఁ బిగియించు పచ్చరా చిలుక బ్రాంచిదితంక యలవరించి." చంద్రా. ౨. "ఉ. సుత్తరపు తాపితా తలక బట్టు పటుక్కునబెద నింతికిన్." (సమస్య.)

తాబందు. వి. "సీ. గాదితాబందు లాగాక నైలూటికి చెంగావి రవ కలు నింగి చెలిక." మహాలక్ష్మీ పరిణయము ౪.

తాబు. వి. తాపు గాగితము. "సీ ... తగునాల్గు బందులు తాబ సంగ. తే. వ ౫౯.

తాబేదార్లు. తాబే. ఒకరి క్రింద నుండువాఁడు. "మ. పెలుకస్ నొచ్చిన పోరఁ బల్కనని తాబేదార్లు." వ. దా. త్ర. ౨౬౨.

తాయించు = తాయించు. "సీ. ఖర్చు మొదలుగాగ గల విత తాయించి మేలైన వాని తరేలయందు"

తాళ్ళర్లు. (హిం. తావర్.) భయము. "సీ. తలపుతాళ్ళర్లలో మెలఁగఁ జేసితిగదా తకరింపు ఘూర్జరాశ్వంత పతుల." రంగా. ౨ ౩౯.

తి.

తివాసీ. రత్న కంబళము. తచ్చి విమానముల్ దీగె తివాసులు. మత్స్యశా. ౨. ౪ ౮౮ పుట. (బ్రా. మి.)

తు.

తుపాకి. క. హిం. తుఫక్కు. మందు గుండువేసి గట్టించి గాల్చు యినుప గొట్టముగల యుద్ధ సాధన విశేషము. "గీ. గుంటిక్రింది జబురు జంగి తుపాకిణా సగ్ని ప్రహారణాఖ్యలు." ఆం. భా. ౨ ౨౧౯. "వద్దు తుపాకి కిందలి రాజువంశ." విప్రనా. ౧.౯౭౯. పం. "క. కేడెము కత్తి తుపాకి పేడియ." ప్రబంధ. ౭౯౨.

తుపాకీలు = తుపాకులు. "సీ. జాతి త్రాళ్ళ కృపాణు లెలుఁ జేర్చి కేల మాఁదిన తుపాకిల వారు" రంగా. ౧.౧౫౯.

తుపాను. వి (హిం. తుఫాన్.) క. తుపాను. మహా. తుఫాన్. "ఉ. అనువుగాఁ దప్పెజయింతి పరుయూగత సక్కవి గాండముంగనుం తుపాను గంటిమంచు." (బ్రాత్తపల్లి వారి చాటువులు.)

తుపాసి. వి. సం. ద్విభాషి. హిం. దుబాసి. "బూతగొట్టుఁగల తుపాసి." ప్రబంధ. ౨.౧౬. "మన్ను తుపాసి వచ్చెరుండు." శేంక. మాన. 3౨.

తురక. తురుష్కుఁడు. "తిరుమలనున తోచ తురక దావతిగాఁడు గాచి పోవలంతి గతిరగాడు ముక్క సింహాసుగుని గోదావతికిఁబో జిక్కె." వసుమ. ౩.౨౫౨.

తురా = తురాయి. "సీ మగమానికపు తురా పాగమిగాఁ జెక్కిన తలుక రావన్నె పాగా ధరించి." రంగా. ౧.౬౫.

తురాణీలు. "పటాణులసిరాణీ తురాణీల." రంగా. ౨.౩౯.

తురాయీ = తురాయి. "శా. ఈ గోపాల విధంబు మణిస్వర్ణపు తురాయీ మేలి సర్వేశుమున్ జాగిరున్ మన పోటుజాతి సగటున్ ఝుండాన గారాకెదిన్... తా బందుమన్." ధను. ౧.౪౩.

తురికీ. టర్కీ; టర్కీ దేశపు గుఱ్ఱము. "ఉ. కిరము గాక బిల్కి తురికీ దొరకదే." ఘటికా. ౨౭౨ A Turkish Horse. (బ్రా. మి.)

తురుఫీ = తురుపు. (హి. తురఫ్.) అగ్రవర్ణము; సుభ్రపుదండు. "హాయోత్త మొక్కలెక్కిన బచ్చె దురుఫీలుగాని. రంగా.

తే.

తేజా. (హిం. తేజ్.) ఉత్తమాశ్వము; అరేబియాదేశపు గుఱ్ఱము. "ఉ. గోమటులెల్ల నర్థపులు గుఱ్ఱములెల్లను తేజాలవ్వారిన్ అల్లునికి నిచ్చె." విక్ర. ౧.౯౯. "క. తెల్లని యొక కర్తలాని తేజీ పాయమున్." నైష. ౬.౯౬. (బ్రౌ. ని.)

తై.

తైనాతి. (హిం. తయినాతి.) ఎవ్వడు కనిపెట్టుకొని యుండే బంటు. "సీ. తౌకీ బరాతముల్ తైనాతి దారానిలు నిరపాల్తాద లీన పెంచి వ్రాసి." శే. వ. ౯౧.

త్యా.

త్యాగా. వి. ...కత్తి, ఖడ్గభేదము. "సీ. ఖైదారారా త్యాగ కసుదుగలు రోగి." ఖడ్గ. ౪౯. "సీ. ఇట యరారి త్యాగకిరనైః నిదిచియు పరమూడు బాసలు సమరియుండు." ఖడ్గ. ౫౦.

త్రా.

త్రావులు. వి. (హిం. తరాయి) మిద్దె యింటికి వేసే సన్న మాలములు. "శ. కలువులు ద్వారబంధములు, త్రావులు బెండెలు వాకముల్ దవాజులు కిటికీలు మాలములు గొంకులు." శ. దా. త్రి. ౩౦౭. (బ్రౌ. ని.)

ద.

దరబారు = దర్బారు. (హిం. దర్బార్.) కొలువుకూటము; కచేరి. "సీ. పెంటబాయు గాలిచేఁ దొరపాటు పడుకూరు దరబారు పొవడ తార్ఖితార్ఖి మూరు దరబారు = మన్మథుని కొలువు కూటము." శ్రీ. కృ. మూ. (చాటువు.)

దర్బారు = దరబారు. "ఉ. దర్బారు ఘనంబు చూచి పరాక్ యని మెమ్మె సవాబుఖానుపెంపేరు బహాదరుల్." (చాటువు.)

దరివేసి. (ఉర్దూ. దర్వేష్.) ఫకీరు. "క. కందుకఁ సుండెలకుల్ గుడి నందిని శివలింగములు నొనల భూతియుఁ బెంపొందగ నాః దరివేసి మరుందిగదెదు సుకరుయ విరోధము కృష్ణా." ఛందో. ౪.౩౧. "దరివేసి పావళ్లు." చాటు. ప. ౧౧౭. పా. దారు దర్వేషు కథలు = పలుగురు ఫకీరుల కథలు.

దరీబు. (జరీబు.) రూకలు; బంగారము గలవాడు. జర్-రూకలు; బంగారము. అలకాధిపతికైన యప్పులిమ్మె దరీబు. చాటు. ప. పుట. ౧౦౩.

దవలి. వి. (హిం. దవాల్.) బిరాబుద్దీ; ముద్రిబిల్ల. "శే. రవిబిరై నట్టి కాలంపు రక్తవాను తవరు ప్రత్యేకముగ పెక్కు దవలి లోన కాయి నిండారఁటోసిన రంతములను గాజులతియరంపుగుంపు నిండారఁబెరవ్." రంగ. ౧.౧౪౧.

దవిలీ. వి. ఒక విధమైన పట్టుమాలు. "సీ. వివిధంబులగు చిత్ర విరచనలను దవిలీ మాలుపట్టె యుల్లీక పెదంగు." కళా. ౨ ౧౫; కవి. ౩.౧౯౫. (బ్రౌ. ని.)

దస్తరంబులు. (హిం. దస్తర్.) వ్రాసిన కాగితాలు కట్టలు. "బిస్తరంబుగా దస్తరంబులు వ్రాయించి." రంగరా. ౬౭. ౫౯.

దస్తా. ఇరువది నాలుగు తావుల కాగితములు. "తాలు లిక్వెలి నాల్గు దస్తా యమసంగను దసుగార్జు." శే. వ. ౫౯.

దస్తు. "మ. సరకారర్థము దస్తుచేయుఁడు." రంగా. ౧.౧౪౧. "గీ. పిస్తువడ పీడు సైకంబు దస్తుగాఁగ." ౨.౩౩.

దస్తూరి. హిం దస్తూర్; చేతి వ్రాఁత. "పారముగ వ్రాసియున్న దస్తూరిఁ జూచి." కృష్ణ ౩.౧౦౭.

దు.

దుకాణము. (హిం. దూకాన్.) అంగడి; అంగణము. "ద. తొల కరి పెట్టు తిగవలె త్రోవ దుకాణము మీఁదనున్న యా యలికుల వేణి కోనరసకూడ. శేఖ నాటకము." "గీ. చదువుల టీకాల కరుణ లొప్పని దుకాణ మూర్తి జనముల ప్రాపు." నాగా. ఉ. ౪౯౪.

దుగానా. వి. నమస్కారము. "చందు చూచి విరహాజయకాంక్షమై దుగానా యొనర్చె యుత్తరాయణమున." పాంచా. ౨.౧౦౩.

దుబాసీ = దుబాసి. "క. మూపాయిసీవారి దుబాసీ లక్ష్మణ మయూఖ్య బరగునతండు." రంగా. ౨.౬౧.

దురంగి. వి. (హిం. దోరంగి.) రెండు వన్నెలు గలిగినది. మేల్దురంగి చందువలు. శ్రీరా. ౪.౨౦౨.

దురాయి = దోహాయి; ప్రతిఘటించు శక్తి. "సీ. జగదధిష్ఠాన భాగ్యజ్యోతియగు వాఁడు ప్రత్యేకులకరు దురాయి వాఁడు." కృష్ణ. ౧.౨.

దుస్రా. దుసరా; ఇతరమైన జలరవస్తువులెల్ల దుస్రానవాలు. చాటు. ప. ౧౦౩ పుట.

దుహిలీ. వా. హస్తాభరణ విశేషము, తోరంపు వజ్రాల దుహిలీల దాలు. నవనాథ. ౧.౬౩.

దే.

దేవిడీ. వి. కోట ద్వారము. "వంతుల వంక ప్రస్తారి పార్థివ రాజులావిమ దేవిడీ చెంతకువచ్చి." చాటు. ప. పుట. ౧౦౫.

దేశాహీ. న. (దేశాయ్; మహారాష్ట్ర పదము; పెద్ద) "క. తానుం దేశాహీ పరమూవా కొరంగజేబు." ధను. ౧.౩౩.

దేశాహీ మిరాశీ. వి. దేశాయీల మిరాశీ. "క. ...తాదుల భావులవలనం గోపనల దేశాహీ మిరాశీ కను విహితంబుల్." ధను ౧.౩౮.

దేహాయ. వి. నిలకిస్తు. "సీ మురువొంది దేహాయ మొదలైన జను లెల్ల జత్త లకీళ్లతో బారుచేసి." శే. వ. ౭౭,౭౮.

దో.

దోతి. వి. (హిం. ధోతి.) దోవతి. "ఉ. ...తడి దోతులుమాపుచుఁ దాల్చి క్షాత్ర పారావళి తామ్యరై..." చంద్రభా. ౨.౧౧౪.

దోదుమ్మి. (హిం. దోదుమ్మి.) రెండంచుల కత్తి. "గీ. పెనదముక నైదు తూపుల పాదుపాపికము దోదుమ్మిగొంటి దెందమ్ము క్రుమ్మ." ఉ. రా. ౩.౪౫౬.

దోదుమ్ము (ము) = దోదుమ్మి. "సీ. కలిక పెచ్చురి గాని జలిమిఁ దాకర తేట చిలి దోదుము దారి చెదఁగఁ జూచి." చంద్రా. ౩.౧౧౭.

దౌ.

దౌలతు. దౌలత్; భాగ్యము; అధికారము. "ఉ. హీనములేకనే, జగదమిత్రలకున్ వరిపోకనే సమాధానము దూరనే, దొరకు దౌలతు యున్నఁగరాని మాటకే మానము పోనే, యొకరి మర్త్యము పెంపుల

యొార్వలేకనే చూచిన రాకుమంత సుమన్ముకుమారి జనార్దనా." (కవింగ చాటువులు.)

దౌలత్తు = దౌలతు. "క. ఐశ్వర్యము వృత్తము యగునా? శోత్రది వగ లెన్ని యుడిన దొరతా నగునా? యొత్తము బయండౌనా దౌలత్తునం దాందిరిగినను గులాము గులామే." చాటు. మ. భుల ౧౬౭.

ధ.

ధన్యాసరి. వి. తెన్నాసరి రేకమునకు సంబంధించినది. "సీ. ధన్యాసరీ వరాలాప్తాము ముంగల నోలి గన్నడు రేకలాంభారు" "శా. శిరైమించు ధన్యాసరీ వరమువాలిన్నై." (కవింగ చాటువులు) రంగ. ౧-౧౫౮.

న.

నకాసి (షీ). విశే. (హిం. నకాశీ.) నకిషీ పనిచేసినది. "చ. నకిషెం పట్టె ముంతముచు జాయ నకాషి తివాచిపై" హంస. ౧ ౬౯.

నకిషీ. వి. (హిం. నకిష్.) చెక్కడపు పని. "కంబలు నెలకేరి దంత నకిషీగల మందము." ఇందు. ౬ ౧౨౬.

నకీబు. వి. కోపుదారుడు; శస్త్రధరుడు. "ప్రాంతమునకు నంబుల పాలుశ్రుతి." వరాహ. ౧౦ ౫, ౯.౧౧౨. "పాగులవి నకీబులు ప్రాయ నెక్కడన్ యంచు." మను. ౫.౪౨. "న్పురణ దూపుమ కోపుదారుల నకీబుల్" (కవింగ చాటువులు)

నగదు. (హి. నక్వద్.) రొక్కము. "సీ. నగదుకై పనిచేసినాను యూ మద్దర తోమ్మ నాకిలని ఘాటకూలి." "గీ. కాగితము కాని రూపాయి కట్టబడదు చేయనిక వెర్పమునుచు మా నాయనమ్మ యనెడు మాటలు వినంగరాళ్ళ." మించు. ౧.౩౯. (శ్రీ. ని.)

నగారా. (హిం. నగారా.) వి. పెద్దఢంగా. "సీ. కదలిరక్ల దవ్వ దుల వాయిదినేయు గొప్ప నగారల మంజరములు." రంగ. ౧.౧౫౬

నజరు. వి. (హిం. నజర్.) కానుక. "ఉ. భానునకున్న జరుల్ నయింపుచున్" రంగ. ౨ ౯౪. "శే. నజరు గుజరానుపులచె పొన్నాకదాని జాలిత్తు." రంగ. ౨ ౯౫.

